
భక్తినివేదన

వేదాంతవారపత్రిక



సంపుటి ౬	మన్మథ — ఆషాఢము	సంచిక ౪

భక్తినివేదన

వేదాంతవారపత్రిక

సంపుటి ౮	మన్మథ ఆషాఢం	సంచిక ౮

కారయితృత్వ విచారము

విద్వాన్, విద్యాభూషణ చి. మా. వెంకటరాఘవాచార్యులు శిరోమణి.

శ్రీ అహోబిలమఠం శ్రీకార్యకర్త హైదరాబాదు.

చేతనులయొక్క ప్రథమ ప్రవృత్తి విషయములో ఈశ్వరునికింగల సంబంధమును కొంచము విచారించెదము.

చేతనులు కొన్ని కార్యములనుచేయుటకును, చేయకుండుటకును వారలకు స్వతః ప్రవృత్తికలదనియే విధినిషేధశాస్త్రములవల్ల తెలియుచున్నది. "సత్యంవద" 'స్వర్గకామోయజేత' సత్యముపలుకుము. స్వర్గము కావలసియున్నయడల యాగముచేయుము, ఇత్యాది విధిశాస్త్రములవల్లను, 'నకళంజం' భక్షయేత్ 'నహింస్యాత్సర్వా భూతాని' కళంజ (ఉల్లిగడ్డ) భక్షణము చేయకూడదు. జంతువులను హింసచేయకూడదు ఇత్యాది నిషేధశాస్త్రముల నున్ను విచారించగా జీవులకు కొంచము స్వాతంత్ర్యము కలదనియే చెప్పవలయును. లేనిచో జీవులనుగురించి దీనిని చేయుము, దీనిని చేయకుసుమా! అని విధినిషేధములు చెప్పుటకు ప్రశక్తియే లేదు.

ఇది ఇట్లుండగా, "అన్తః ప్రవిష్టశ్శాస్తా జనానాం, సర్వాత్మా, య ఆత్మానమన్తరోయమయతి ఏష త ఆత్మా అన్తర్యామ్యమృతః" పరమాత్మసర్వప్రాణివర్గముయొక్క హృదయములో ప్రవేశించి, అన్తరాత్మగానుండి జీవులను పరిపాలించుచున్నాడు. ఎవడు జనాన్తః ప్రవిష్టుడై తన ఇష్టానుసారముగా ప్రవర్తింప జేయుచున్నాడో ఆతడే నీకు అన్తరాత్మ అని కొన్ని శ్రుతులు వక్కాణించుచున్నవి.

ఈలాటి ప్రమాణములను చూడగా ఈశ్వరుడే సర్వచేతన వర్గమునున్ను బొమ్మవలె త్రిప్పి

చున్నాడనియు, జీవులకు యేలాటి స్వాతన్త్ర్యము లేదనియు తెలియుచున్నది.

ఒకేవిషయములో ఇట్లు రెండు విధములుగా కనబడుచున్న ప్రమాణములను చూడగా చేతను లయందు కనబడు కర్తృత్వము వీరలకు స్వాధీన మైనదా? లేకపరమాత్మాధీనమా? అని సందియము కలుగుచున్నది. ఈ సందేహమును పోగొట్టదలంచిన బ్రహ్మసూత్రకారులు "పరాత్తు తచ్ఛ్రుతేః" అని సూత్రమును వ్రాసినారు.

దీనికి శ్రీరామానుజులవారు (శ్రీభాష్యకారులు) సాయించిన అర్థమును విమర్శించెదము.

పరాత్ - తు - తచ్ఛ్రుతేః - అని పద విభాగము=తత్ - పూర్వములో చెప్పబడిన ఆకర్తృత్వము ఈ జీవునికి పరాత్ - పరమాత్మని వల్లనుండియే అనగా పరమాత్మాయత్తము అని అర్థము. ఎందువల్లననగా, శ్రుతేః అన్తః ప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా. య ఆత్మని తిష్ఠన్. ఇత్యాది శ్రుతులవల్ల 'ఈశ్వర స్సర్వ భూతానాం' ఇత్యాది స్మృతుల వల్లనున్ను జీవునికిం గల కర్తృత్వము పరమాత్మాధీన మనినచో, ఇట్లుచేయుము, ఇట్లుచేయకుము. ఇత్యాది విధి నిషేధ శాస్త్ర మైన యర్థ్యము వచ్చుచున్నదే - అనగా ఇందులకు మరియొక సూత్రమును వివరించుచున్నారు. సూత్రకారులు "కృతప్రయత్నా పేక్షస్తు విహిత ప్రతిషిద్ధావై యర్థ్యాదిభ్యః"

ఇందుకు శ్రీభాష్యకారులు సాయించిన అర్థమును వివరించెదము, అన్నికార్యములయందును పురుషునిచేత చేయబడిన ప్రయత్నమును ఉద్యోగమును అపేక్షించియే పరమాత్మ అతనికి అనుమతినిచ్చి, ప్రవర్తింపజేయుచున్నాడు.

పరమాత్మ లేనిచో, ఇట్టి ప్రయత్నము ఫలించదని యర్థము. ఈ సూత్రముయొక్క భావమును స్పష్టముగా విమర్శించెదము.

ఈశ్వరునికి ఉదాసీనత్వం అనుమన్తృత్వం, ప్రేరకత్వం అని మూడు ఆకారములుగలవు. జీవునియొక్క ప్రథమ ప్రవృత్తిలో ఈశ్వరుడు ఉదాసీనుడుగానే యుండగలడు.

రెండవ ప్రవృత్తియందు పరమాత్మకు అనుమన్తృత్వము కలదు. అదిలేనిచో జీవునికి ప్రవృత్తినివ్వాహమే సంభవించదు. అనగా జీవుడు మొదట స్వబుద్ధిచేత యేకర్మలో ప్రవర్తించునో ఆయాకర్మలో పరమాత్మ అనుమతిసిచ్చుచున్నాడు. గనుక జీవునికి స్వాతన్త్ర్యము సిద్ధించుచున్నది. జీవునియొక్క ద్వితీయాది ప్రవృత్తియందే అతనికి పరమాత్మాధీనమైన కర్తృత్వమని సిద్ధించుచున్నది. లోకములో జానాతి, ఇచ్ఛతి, యతతే, అని ప్రతి కార్యముల కున్ను జ్ఞానం, ఇచ్ఛా, ప్రయత్నం అని ఈమూడున్ను ఆవశ్యకములై క్రమికములైనవి.

ఒకవస్తువునుగురించి జీవునికి మొదటజ్ఞానము కలుగుచున్నది. తర్వాత దానిని పొందవలయునని ఆశకలుగును. ఇదియే ఇచ్ఛ, అనిచెప్పబడు చున్నది. పిదప, ప్రయత్నము అనగా కోరినదానిని సాధించవలయునని. ఒకవిధమైన మానసిక ప్రయత్నము కలుగుచున్నది. ఈ ప్రయత్నమున

సుసంచూచియే. ఈశ్వరుడు జీవులు చేయు వ్యాపారాదులను అనుకూలించుటయో, ప్రతి కూలించుటయో కర్మానుగుణముగా చేయ లేదు. కార్యములలో జ్ఞానేచ్ఛా, ప్రయత్న ములకు సంబంధించినంత మట్టుకు జీవునికే కర్తృ త్వము ఇందుకై పరమాత్మను అపేక్షించవలసిన అక్కరలేదు. ఇంతవరకున్న జీవులకుంగల స్వా తన్త్ర్యమును బట్టియే విధినిషేధ శాస్త్రములకు వైయర్థ్యములేదు. ఏవంకురు - ఏవంమా కురు అని శాస్త్రములు విధినిషేధములను చేయు చున్నవి. వీనిని బట్టియే ఈశుడు నిగ్రహానుగ్ర హములను చేయుచున్నాడు. ఇందులో ఈశు నికి పక్షపాతాదులు లేవని, సూత్రకారులు "వైషమ్యనైర్ఘృణ్యే న సాపేక్షత్వాత్" ఈశు నికి పక్షపాతము, నిర్దయతయులేదు. కర్మనిత్య ము గనుక జన్మాన్తర కర్మానుగుణముగా ఫల మునిచ్చుచున్నాడు. ఐతే, జీవుడు కార్యములో స్వయముగా ప్రథమములో ప్రవర్తించుచున్నా డని చెప్పుటలో ఈశుడు అనుమతినిచ్చుటలో నవసరమేమని ప్రశ్నించి, శ్రుతప్రకాశికాచా ర్యులు క్రిందిపఙ్క్తులచేత ఉత్తరమును సాయించు చున్నారు. "జీవః స్వయమేవ ఉద్యుక్తశ్చేత్ కిమనుమతిదానేనేత్యత ఆహ పరమాత్మాను మతిమితి, ఉత్తరప్రవృత్తిః ఏతదనుమతి చానే నైవ ప్రవర్తతే, ఇత్యర్థః" జీవునియొక్క రెండవ ప్రవృత్తి పరమాత్మానుమతి లేనిచో సఫలము కాదని భావము. ఇచ్చట మరియొక ప్రశ్న, అవ తరించుచున్నది. ఏషహ్యేవ సాధుకర్మ కారయతి యమేభ్యో లోకేభ్య ఉన్నినీ షతి - ఏషఏవ అసాధుకర్మ కారయతితం యమధోనినీషతిః

ఈశుడే ఎవరిని సద్గతినిపొందింప చేయతలంచి నాడో అతనిచే మంచి కర్మను చేయించుచు న్నాడు. ఎవరికి చెడుపుచేయ తలంచినాడో అత నిని క్రిందకిత్రోయుచున్నాడని రెండుశ్రుతివాక్య ములు గలవు. వీట్లనుచూడగా పరమాత్మయే సాధ్వసాధుకర్మలను చేయించుచున్నాడని తెలి యుచున్నదే, అనే ప్రశ్నకు సమాధానమును వివరిం చెదము. ఇది సర్వసాధారణమైనదికాదు. ఎట్లనగా,

ఏజీవుడు మిక్కిలి పరమాత్మకు అనుకూల ముచేయుటలో ప్రవర్తించునో, అతనిని భగవ న్తుడు అనుగ్రహముచేయుచు, తానే కల్యాణ మైనమంచి కార్యములయందుప్రవర్తింపజేయును ఎవడు భగవన్తునికి మిక్కిలి ప్రతికూలముచేయు టకు ప్రవర్తించునో, అతనిని నిగ్రహించి, తన ప్రాప్తికి విరోధియైన సాధనములయందు ప్రవ ర్తింపజేయును.

వీట్లను గీతలో - 'తేషాం సతతయుక్తానాం' అనుచోట సాధువుల విషయమై 'తానహంద్వి షతః క్రూరాన్' అనుచోట అసాధువుల విషయ మై గీతాచార్యులు వక్కాణించియున్నారు.

వీట్లకుదాహరణములను ప్రహ్లాద, రావణా దులయందు చూడగలము.

నిరతిశయసుఖము

చామర్తి కూర్మాచార్యులు
ఆంధ్రోపాధ్యాయులు - మందసా.

సచరాచరమైన యీ ప్రపంచమున ప్రతిప్రాణియు సుఖమునభిలషించును. తత్ప్రాప్తికై సాధనసాధనాంతరముల నన్వేషించుచుండును. ప్రయత్నించును. సఫలత నందలేక విఫలతనందును. తదనురోధములపై కసిదీర్చుకొననెంచును. తుదకు తనకు గల్గు విషపరిణతిని సైతము గుర్తెరుంగదు. అథవా తానందినను సుఖాభాసమాత్రమే.

నిజమగు సుఖమేది? తత్ప్రాప్తియెట్లు? సాధనమేమి?

"యదిష్టంతత్సుఖంప్రాహుః ద్వేష్యం దుఃఖమిహోచ్యతే" మ. భా. శా. ఇష్టావాప్తియే సుఖమని తెలియుచున్నది. తృషితునకు సుఖమొసంగునది నీరము. క్షుధార్తునకు సుఖమొసంగునది అన్నము. అన్న నీరములే సుఖములా?

నీటమునిగినవానిని సుఖమనుభవించుచున్నాడనియు. అజీర్ణరోగి అన్నముతిని, సుఖమనుభవించుచున్నాడనిన హర్షించరుగద? ఒకే వస్తువు ఒకనికి సుఖమును, మరియొకనికి దుఃఖమును కలుగ జేయుటచేత వస్తుగతము 'సుఖము' అనుట అవిశ్వసనీయము.

"అనుకూలవేదనీయంసుఖమ్" అను నయ్యాయిక నిర్వచనమునననుసరించి అనుకూలవేదనయే సుఖమనుట సమంజసమనిపించును. ఇయ్యది అనుభవగమ్యము. శారీరక, మానసిక భేదములు కలది. ఏతాదృశ సుఖానుభూతికి శీతోష్ణాదులు వాతపిత్తాదులు కారణములగును. కనుకనే "ప్రతీకారో వ్యాధేః సుఖమితి విపర్యస్యతి జనః" అను నానుడి వెలసినది. ఏతావతా వస్తువులు, తద్గ్రాహకములగు నింద్రియములు, ప్రధానముగు మనస్సు. ఒకదానికంటె మరియొకటి విలక్షణమైనదై సుఖమునకు ప్రధానకారణముగ తోచుచున్నది. వీటిద్వారా జీవుడు సుఖమును, దుఃఖమును, అనుభవించుచున్నాడు. ఏవం విధమగు సుఖానుభూతియును క్షణికమే. నిత్యనిరతిశయ సుఖముననుభవించుటలేదు.

అదియును సాత్విక రాజసాది భేదములచే త్రైవిధ్యము. చూ. గీ. 18 అ. శ్లో. 36, 37, 38.

ఇట్టిసుఖముననుభవించుటకు బాహ్యసాధనములు చాలవు. "నాగ్నిస్తృప్యతి కాష్టానాం" అనునట్లు పర్యాప్తములుకావు. అపితు తృష్ణావర్ధకములగుచున్నవి. తృష్ణాసంగ సముద్భవమగు సుఖము అనిత్యము. "నజాతుకామః కామానాం ఉపభోగేన శామ్యతి" యనునుకనుకనే "సంతుష్టః సతతం యోగీ" గీ. అనునట్లు తృష్ణావిరహితం కర్మనాచరించుచు నిత్యసంతుష్టుడై యుండగలడు.

మర్త్యుడెట్టిసుఖమును అభిలషించును? యువా స్యాత్సాధుయువాధ్యాయికః ఆశిష్టో ద్రఢిష్ఠోబలిష్ఠః 'తస్యేయం పృథివీ సర్వావిత్తస్య పూర్ణాస్యాత్' సఏకో మానుష ఆనందః "తైత్తిరీయోపనిషత్" ఈలక్షణములు అన్నియు కలవానికే - సుఖము ఆనందము కలుగుచున్నది.

ఇట్టి కామన పూర్తియగుట మానవునకు సాధ్యమా? అనివిచారింపదగినది. ఇంతకుదశకోటి గుణితమైన సుఖానుభూతికి అవకాశములభించుట అపేక్షణీయమేకద! ఇట్టినిరతిశయానంద ప్రదమగు సుఖమునే "యతోవాచో నివర్తంతే అప్రాప్య మనసాసహ" అని శ్రుతులు తెలుపుచున్నవి.

అట్టి సుఖమునభిలషించుట, తత్సంపాదనయు నవశ్యకర్తవ్యము.

"సుఖమాత్యంతికం యత్తత్ బుద్ధిగ్రాహ్యమతీంద్రియం" అని గీతాచార్యుడు. "కనుకనే బుద్ధౌశరణమన్విచ్ఛ" అనునాదేశము. తదాదేశానుసారము కర్మకౌశలమగు యోగమననుసరించి, ఉపాయము ఉపేయము తానయగుటచే భగవదనుగ్రహము వడయుట ఆవశ్యకమైనది. ఏతాదృశ సుఖసంపాదనకై "నాన్యః పంథాః"

ఆనాడే "సోశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితేతి" అనుశ్రుతి ననుసరించి జగద్వ్యాపార వర్జితమగు నిరతిశయ సుఖమును అనుభవించును.

భగవదనుగ్రహ సంపాదనాసాధనము లనేకములున్నను, అవిచ్ఛిన్న తైలధారావత్ స్మృతి సంతానరూపమగు భక్తిచే సులభసాధ్యమైనది.

"అనన్యాశ్చింతయంతోమాం యేజనాః పర్యుపాసతే, తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్" అని ప్రతినచేసియున్నాడు. గీతాచార్యుడు. అవిచలితానన్యభక్తిచేతనే నిరతిశయ సుఖములభించుననుట నిర్వివాదము.



భక్తుడగు మోహనుడు

శ్రీమతి తూ. వెం. చూడామణిగారు

భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోఽర్జున
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప॥

(భ. గీ. 11 అధ్యా. 54 శ్లో.

అర్జునా! ఏ మనుజు డితరచింతలేక అనన్య భక్తితో నన్నుపాసించునో యట్టివాడే నన్ను తెలిసికొనుటకును, నన్ను జూచుటకును, నాసాయుజ్యము నందుటకును అర్హు డగుచున్నాడు. కావున నన్ను బొందవలెనన్న సర్వోపాయములలోను భక్తియొక్కటియే ముఖ్యసాధన మను శ్రీకృష్ణపరమాత్మ భగవద్గీతయం దేకాదశాధ్యాయమున నుడివియుండెనుకదా! అట్టి సులభసాధ్య మగు భక్తియోగమున అజ్ఞాని యగు 'మోహను' డను భక్తు డెట్లు శ్రీకృష్ణుని గాంచి తన యిడుములగడచి మోక్షసామ్రాజ్యమునందెనో గాంచుడు—

ఒకానొకగ్రామమున భర్తృహీనయగు నొక బ్రాహ్మణ యువతి తన ఆరుసంవత్సరముల బాలునితో నొకగృహమున నివసించుచుండెను.

ఆమె నిత్యము భక్తితో భగవద్గీత నారాధించి పఠించుచుండెను. గ్రామములోని కేగ బిచ్చమెత్తికొని తనజీవితము నెటులనో గడుపుచుండెను. ఇంతలో నా బాలునికి విద్యాభ్యాసకాలము సమీపించెను.

ఆగ్రామమునకు రెండుమూడుమైళ్ళ దూరమున నొకపాఠశాల యుండెను. తల్లియామోహను డను బాలుని బడికితీసికొనివెళ్ళి యుపాధ్యాయునికి తనబీదస్థితి నంతయు తెలుప నాయుపాధ్యాయుడును జాలిగొని మోహనునకు విద్య గఱుప నారంభించెను. మోహనుడు ప్రతిదినమునను ప్రొద్దుననే లేచి బడికి వెళ్ళుటయు తిరిగి సాయంసమయమున నింటికి మరలివచ్చుటయు జరుగుచుండెడివి. కాని బడికిపోవు మార్గమున నొకపెద్దయడవి యుండెను. ఏకారణమునననో నను బడినుండివచ్చునపు డాలశ్యమైన నాయడవిని దాటుట మోహనునకు చాలకష్టముగ నుండెను. అంతనొకనా డాబాలుడు తనతల్లిని జూచి 'అమ్మా! నాకు సాయంకాలమున బడినుండి తిరిగివచ్చునపుడు అడవి యొద్ద చీకటిపడుచుండుటచే చాల భయమగుచున్నది. కావున నాకు తోడువచ్చుటకు నాకెవరును లేరా?" అని అడిగెను.

అంత నామె తన దీనస్థితి కెంతయు వగచుచు "నాయనా! తనయం దధికమగు విశ్వాసమునుంచి, తనసహాయమును నిజముగనభిలషించి పిలచిన పలికెడు గోపాలుడు తప్పక నీకు సహాయపడును. నీ వాతనిని కరుణాలాపముల బిలచిన తప్పక వచ్చును. ఆతడే నీసోదరుడు." అని పలికెను.

అంత మోహనుడు తనతల్లిమాటలనే తలచుచు మరునాటి సాయంసమయమున బడినుండి వచ్చునపు డా యడవియొద్ద భయమగుచుండుటచే నాగి "అన్నా! గోపాలకృష్ణా! నా కిచట చాలభయమగుచున్నది. నీవుతక్క నాకిట సాయపడువారు లేరు." అని ఏడ్చుచు పిలువసాగెను.

దీనులపాలిటి కల్పతరువును, అనాశ్రయుల కాశ్రయభూతుడు నై, దుఃఖితుల నూరడించు నాశ్రీకృష్ణపరమాత్మ యీనిష్కపటియు భక్తుడును, తనను నమ్మిన మోహానున కభయమొసంగకుండునా! వెంటనే యామోహానునికి "సోదరా! భయపడకుము. నే నిదే వచ్చుచున్నా" నను చల్లని మధురవాక్కు వినుపించెను. మరి కొంతవడికి శ్యామల శరీరుడును, పీతాంబరధారియు, పద్మలోచను డగు నొకబాలు డాచెట్ల గుంపులనుండి వచ్చి మోహానుని చేయిబట్టుకొని అడవిని దాటించెను. ఈ వార్త నాతి డింటికిజని తనతల్లితో చెప్పెను.

ఆమెకనులనుండి యానందాశ్రువులు రాలుచుండ నిర్మలచిత్తమున భగవానునికి నమస్కరించెను. ఇటులనే ప్రతిదినమును జరిగిపోవుచుండెను.

ఒకదినమున మోహానుని గురుని తండ్రిగారి యాబ్దికము వచ్చుటచే బడిబాలురందరును తమ గురునకు కానుకలగొంపోవుచుండిరి. మనమోహానుడును తల్లియానతిని పరిగ్రహించి, తనమిత్రు డగు గోపాలబాలు నడిగి ఒకకలశమున పాలను గొంపోయెను. కాని ధనికబాలురనుండి యుపాయనముల గొనుచుండిన గురువీ బీదబాలుని చూచుచుటగాని, యాతనినుండి యాపాల చెంబును తీసికొనుటగాని చేయకుండెను.

కొంతవడి కీ బాలునిప్రార్థనను విని, విసిగి కొనుచు, నాపాలచెంబును గృహములోనికి గొంపోయి మరియొకపాత్రమున నాపాలను బోసెను.

అది యేమి ఆశ్చర్యమోగాని, మరల నాపాత్రమున నెప్పటియట్లు పాలునిండియుండెను. అట్లెన్నిమారులు గుమ్మరించినను మరల పాలాగిన్నె యందు నిండుచునేయుండుటచే నాగురువచ్చెరువు నొంది మోహానా! నీ కీపాల నెవరొసంగిరి యని అడిగెను.

అంత నాతడు తనకథనంతయు సాంతముగ గురున కెఱింగించెను. గురువును యాపాలతో పరమాన్నమును వండించి శ్రాద్ధమున భోక్తల కొసగిన వారియానందమునకు మితిలేకుండెను.

పితరులును పాలతో తయారుచేయబడిన పరమాన్నము నారగించి తరించిరి.

సాయంకాలమున శ్రాద్ధకృత్యమునంతయు సాంతమొనరించి గురువు మోహానుని యొద్దకు వచ్చెను. "కుమారా! నేనుకూడ నీతోవచ్చిన నాగోపాలుని జూపించెదవా?" అని అడిగెను.

మోహానుడు తనగురు నానతిని తనవెంట గురునికూడ నడవికి తీసికొని వెళ్ళెను. వాడుక ప్రకారం మాబాలుడు గోపాలకృష్ణుని పిలువ నారంభించెను. ఎంతపిలిచినను గోపాలుడు రాలేదు. మోహాను డిది గాంచి "అన్నా! నీ వీనాడు నాయొద్దకు రావేమి? నీవు కనుపింపక పోయిన మాగురువు నామాట లసత్యము లందురు. కాన నీ వొకపర్యాయమును దర్శనమీయవా!" యని యేడ్వసాగెను.

అంత నాయడవినుండి "మోహానా! నీ అంతఃకరణ పరిశుద్ధమైనది. నీకు నాయం దమిత మగు భక్తియు, విశ్వాసము నుండుటచే నాదర్శనము నీ కొసంగితిని. నీగురువును నీవలె యనన్యభక్తిచే

న న్ను పాసించిన నన్ను గాంచగల్గుదు." అను మాటలు వినవచ్చెను.

అంత నాగురుడును మోహానుని భక్తి వాని వశ్యమున కచ్చెరువునంది నాటినుండియు మోహానుని కతిశ్రద్ధగ విద్యను గఱపనారంభించెను.

ఆ బాలుడును దినదినమునకు వయసుతో పాటు భగవద్భక్తియు సభివృద్ధిచెందుచుండ తన తల్లితో సుఖముండెను.

కావున భగవత్ప్రాప్తికి భక్తికన్న నన్యమగు సులభోపాయము వేరొండులేదని దృఢమగుచున్నది.

సందేహ విజ్ఞప్తి

జిజ్ఞాసువు
శ్రీమత్కాళాంబి రంగాచార్యులు.
విజయవాడ

శ్లో. జీవతో ర్వాక్యకరణాత్ ప్రత్యబ్దం పార్వణేనచ।
గయాయాంపిండదానేన త్రిభిః పుత్రస్య పుత్రతా॥
అజ్ఞశ్చేదతివేళాయామాపది బ్రహ్మవిచ్ఛయః।
సంకల్పేనవిధానేన కుర్యాచ్ఛ్రాద్ధంవపార్వణం॥

అని ప్రసిద్ధి -

ఇకను బ్రహ్మకపాల పిండప్రదానానంతరము ప్రత్యాబ్దిక శ్రాద్ధమునందు - పిండప్రదానము జేయ కూడదనియు అట్టిపిండదానము జేసిన, కర్త రౌరవ నరకము బొందుననియు, తిలదర్భాక్షతాదుల పూర్తిగావర్జింప వలయుననియు, ద్వాదశీవ్రత మునందువలెనే బదరికానిలయవాసియైన శ్రీమన్నారాయణుని స్మరించుచు తదీయారాధన రూపముగ చేయువలయుననియు మున్నగువిషయములు "వాయు" పురాణమందు గాననగును.

శ్లో॥ పితౄణామాబ్దికే ప్రాప్తే సపిండం కొరయేచ్ఛ్రుతిః
పిండదానే కృతేకర్తా రౌరవం నరకం వ్రజేత్॥
శాస్త్రసంహితయోర్దృష్ట్వా సమాలోడ్యతదుచ్యతే,
తిలదర్భాక్షతాదీని స్వరూపేణ పరిత్యజేత్॥
ద్వాదశీవ్రతవత్సర్వం యథాశక్తి సమర్పయేత్।
శ్రీమద్బదరికేత్యాది ప్రకరణాత్మ్యం తదాగ్రతః॥

గాని వాయుపురాణము ఉపపురాణములందు జేరినదని కొందరియొక్కయు, మహాపురాణముల లోని శివపురాణమునకు బదులువాయుపురాణమును జేర్చుటచే మహాపురాణమందు జేరినదని మరికొందరియొక్కయు అభిప్రాయము నైయున్నది. వాయుపురాణము "తామస" పురాణముగ పరిగణింపబడియుండెను.

శ్లో॥ తస్మాత్తామస శాస్త్రాణి స్వప్నేష్వపిన విలోకయేత్।
పురాణానియాని శ్రోత్రాణాంమతిభ్రంశం దదత్యలం॥

అని శివుడు పార్వతితో పురాణవివరణను జేయుచు జెప్పుటగాన నగును.

ఇట్టిపరిస్థితియందు కేవల "వాయు" పురాణ ప్రామాణ్యము ననుసరించి ప్రత్యాబ్దికముంచుట ప్రమాదముగాదా? అందుజెప్పబడిన "శాస్త్రసంహిత" ప్రమాణములెయ్యవి?

"శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము" వారు ప్రచురించిన విధానపుస్తకమందు — దర్భపవిత్రధారణను, విశ్వేదేవ, పితృ, విష్ణుస్థానముల నేర్పఱిచిరి. అందు ఆసన, అర్చన, వస్త్రయుగ్మ (ప్రత్యామ్నాయము) మున్నగుసమయములందు ఏ ద్రవ్యము నుపయోగింపవలయును. తిలదర్భాక్షతలు గూడవుగదా!

ఈ మున్నగువిషయములన్నియు పండితులు విచారించి సంశయనివృత్తికై శాస్త్రప్రమాణములతో నుత్తేజముగలిగింతురుగాకయని ప్రార్థించుచున్నాడను.

సగుణ - నిర్గుణోపాసనములు

(ఈమధ్య ఒక జిజ్ఞాసువు సగుణ - నిర్గుణోపాసనలలో ఏది యాచరించ వలయుననియు, వీటి కవసరమగు కుండలిని జాగరణ-షట్చక్రభేధనము- ఇత్యాదుల వివరించి తెలుపమనియు కోరిరి. ఇట్టి విషయములు పత్రికాముఖమున వివరముగ తెలుపుటకు సాధ్యమునుకాదు, న్యాయమునుకాదు. ఇవిసాక్షాదుపదేశ గ్రాహ్యములు మాత్రమే. అయినను పత్రికద్వారా తెలుపుటకు వీలగు విషయములలో కొలదిగ సంక్షేపముగ నిచ్చట తెలుప ప్రయత్నించెదను.)

సగుణ - నిర్గుణ శబ్దార్థములు - అనుభవము తెలియకపోవుటచే మాత్రమే లోకములో వీనిని గురించి వాదప్రతివాదనలు చెలరేగుచున్నవి. నిజముగ ధ్యానసిద్ధిని పొందిన వారెవరునుకూడ వీని చర్చలలోనికి దిగజాలరు. అసలు ఇవివాద ప్రతివాదమునకు అవకాశమే లేనివిషయములు. అభ్యాసము, అనుష్ఠానము అనుభవము లేని వారలు మాత్రమే యిట్టిచర్చలకు గడంగుదురు.

ఎటుల బాల్య - వృద్ధాప్యములు ఒకేవ్యక్తి యొక్క దశావిశేషములై యున్నవియో అటులనే సగుణ - నిర్గుణములు కూడ ఒకే విషయముయొక్క అవస్థావిశేషములై యున్నవి

సగుణములేని నిర్గుణములేదు. నిర్గుణములేని సగుణములేదు. ఇవి పరస్పరము భిన్నములును, బాధకములును గాక పరస్పరము సహకారులు అభివృద్ధికరములును అయి యున్నవి.

వీనిలో ఒకటి ప్రాథమికావస్థయు రెండవది అంతిమావస్థయు అనిగాని, లేక ఒకటి అభ్యాసావస్థయు రెండవది పరిపక్వావస్థయు యనిగాని లేక ఒకటి అల్పాస్థిరఫలకము రెండవది అనంత స్థిరఫలకము యనిగాని, భ్రమ జెందరాదు.

రెండునుకూడ అందరికిని, అన్నియవస్థల లోను, అనంతస్థిరఫలము నిచ్చునట్టి, పరిపక్వ- నిష్కృష్ట అవస్థావిశేషములే.

ధ్యానము-ధారణ-సమాధి అనునవి కాలపరిమితినిబట్టి వేర్కొనబడునట్టి జ్ఞానముయొక్క- రూపములే. జ్ఞానము ఏస్థితిలోనున్నను, ఏరూపములోనున్నను, ఏవ్యక్తిలోనున్నను సవిశేషమే గాని నిర్విశేషమెన్నటికిని కాదు.

జ్ఞానము గుణ్యాసూన్యము కాగలుగునని తలంచువాడు వంధ్యాపుత్రుడు మాత్రమే.

సగుణమనినను సవిశేషజ్ఞానమే. నిర్గుణమనినను సవిశేషజ్ఞానమే. కలకండను నోటిలో వేసుకున్నపుడు దానిరుచి, గట్టిదనము, పరిమళము

ఇత్యాదులు స్పష్టముగ గోచరించుచుండును. కొంత సేపుదానినే చప్పరించుచున్నచో దాని యనుభవాధిక్యతవలన మనకు దాని రుచి, యొక్కగాని, పరిమళముయొక్క వివిచ్యజ్ఞానము తగ్గును. చివరకు అసలే వానిని తెలుసుకొన జాలనిస్థితికొనికి వత్తుము. అంతమాత్రమున అట్టిస్థితిలో కలకండలో రుచిగాని గ్రహణముగాని పరిమళముగాని లేకుండపోయినవా? మనకు వివిచ్య తెలియుటలేదు. అంతియే. వానియం దాగుణములే గనుక లేకుండ పోయినచో అది కలకండగాకుండగనే యుండవలయును. ఆగుణములున్నంతవరకే అది కలకండయనబడును గదా! అటులనే భగవన్మూర్తి ధ్యానించబడునపుడు మొదట సమస్త కల్యాణగుణములతోను, దివ్యమంగళ విగ్రహముతోను వివిచ్యమనుభవించబడును. ఇదియే సగుణస్థితియనబడును. చివరకు ఆ అనుభవ పరీవాహానంద గభీరనిమగ్నస్థితిలో

"యథా ప్రియయా జాయయా సంపరిష్వక్తః
న బాహ్యం కించన వేద నాంతరం
తథా ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తః
న బాహ్యం కించన వేదనాంతరం"

అనియు

"ప్రణవో ధనుః శరో హ్యాత్మా బ్రహ్మతల్లక్ష్య ముచ్యతే
అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్తన్మయో భవేత్."

అనినటుల బాహ్యాభ్యంతర జ్ఞానశూన్యుడై అఖండైకరసజ్ఞుడై యనుభవించును. ఇదియే నిర్గుణస్థితియనబడును.

ఈ రెండుస్థితులలోనుకూడ అనుభవము అనుభవించువాడు, అనుభవింపబడువాడు అను త్రిపుటతప్పదు. అనుభవించువానియొక్కగాని అనుభవింపబడువానియొక్కగాని స్వరూపనాశనముగాని, గుణరూపరాహిత్యముగాని కలుగదు.

ఇందుగాక విపరీతమైనచో అనుభవము నశించును. లేనిచో త్రిపుట శూన్యమే యగును.

శుద్ధజ్ఞానమే ప్రీతిరూపాపన్నమైనచో భక్తి శబ్దవాచ్యమగుచున్నది. దీనినే ధ్యానము - ఉపాసన యనియందురు. ఇదియే సాధనదశలో భక్తి యనియు సాధ్యదశలో ప్రపత్తియనియు వ్యవహరించబడును.

భక్తి యనుభవదశలో మూడురకములుగ యుండును.

1. పరభక్తి - దర్శనము కోరుస్థితి.
2. పరజ్ఞానము - సంగమమును కోరుస్థితి
3. పరమాభక్తి - పునఃవిశ్లేషభీరుత్వస్థితి

పరభక్తిలో (దర్శనస్థితిలో) సగుణోపాసన. పరజ్ఞానమున (సంగమస్థితిలో) నిర్గుణోపాసన. పరమాభక్తిలో (పునః విశ్లేషభీరుత్వస్థితిలో) తిగ్గ సగుణోపాసన.

ఇక సాధ్యస్థితిలోకూడ సగుణ - నిర్గుణముల ఉపాసన మారిమారికలుగుచుండును.

కాన సగుణమునకు నిర్గుణము కారణము. నిర్గుణమునకు సగుణము కారణము యగుచుండును. ఇటుల సగుణ నిర్గుణములు రెండును పరస్పరము కార్యకారణ భావములుకలవి. అంతియెగాని ఇందులో ఒకటి ప్రాథమికావస్థయు, రెండవది పరిపక్వావస్థయు కావు.

ఫలితాంశములో గూడ రెండును సమాన ములే. మరియు రెండును ఆవశ్యకములుగాడ. అయినను ఒక తేడా మాత్రమున్నది.

సగుణోపాసన నిర్బాధకము - సులభము - సకలప్రాణి సాధారణము. అనుభవవేళలో కలుగు ఆనందము తెలియుచుండును. అభ్యాససాధ్యము.

నిర్గుణోపాసన బాధకము కష్టసాధ్యము. ప్రత్యేకవ్యక్త్యధికారికము. అనుభవవేళలో ఏదియుకూడ తెలియకుండును. స్వతఃసిద్ధించునది.

అనగా నిజమైన ప్రతిభక్తునకున్ను సగుణ నిర్గుణోపాసనములు రెండును స్వతః అంతట ఆవియే మారిమారి కలుగుచుండును. లేనిచో అట్టివాడింకను భక్తియొక్క పరాకాష్ఠస్థితిలోనికి చేరలేదనియే తెలుసుకొనవలసియుండును గాన ఇట్టిసగుణ నిర్గుణ వివాదములోనికి దిగక వీటి చింతను మాని

సత్సంగముచే ప్రాకృతిక విరాగమును పరమాత్మానురాగమును కలిగి సదాచార్యుల నాశ్రయించి ముముక్షువున కనుకూలమైన మంత్ర మంత్రార్థములను పొంది హృదయమున భగవచ్చరణశరణమునుజేసి తనహృదయము నాకర్షించిన భగవద్దివ్యమంగళ విగ్రహధ్యానమును సదా చేసుకొనుచుండవలయును.

దానిచే ప్రసన్నుడైన భగవంతుడే వీనిమోక్షమునకు వలయు కార్యముల నన్నింటిని, అనిష్టనివృత్తిని, కలుగజేసి అర్చిరాది మార్గమున తానే స్వయముగ వీనిని గొనిపోగలడు. ఇందు ఎంత మాత్రము సందియములేదు.

కుండలిజాగరణకై గాని, షట్చక్రభేధనమునకై గాని ప్రయత్నమెంతమాత్రము అవసరములేదు

అయినను ఆవిషయముల నడుగుటచే కేవలము తెలియుటకై మాత్రమే వాటిని సూత్రప్రాయముగ కొలదిగ తెలిపెదను.

భారతశాంతిపర్వము 3, 2, 1. అధ్యాయమున—

ఉత్తమమగు యోగకృత్యములు రెండు:— సగుణము - నిర్గుణము అని.

సగుణంబగు ప్రాణాయామమే మొదట యభ్యసించవలయును. లోపలికి వాయువును బీల్చునపుడును, ఆవాయువును లోపలకుంభించినపుడును మంత్రప్రతిపాదితమగు నేదేని యొక్కస్థిరబింబము మీదమనస్సు కుదురుకొని యుండవలెను. లేనిచో చాల సెబ్బర కలుగును - మనస్సునిలబడదు.

మనస్సు, ధ్యాతను, ధ్యేయమునకును, ధ్యానమునకును భేదమెల్ల నశించునట్టుల నేకాగ్రత్వము నొందుటయు నింద్రియనిగ్రహమును నిర్గుణసమాధి యనబడును. అపుడు మనస్సు తన వ్యాపారములనుండి విముక్తమై కుదురుకొని యుండును.

—♦ ప్రాణాయామసిద్ధి ♦—

రాత్రి మొదటిఝామునందు బన్నెండు విధములైన ప్రాణాయామములును, నిదురించిన పిదప రాత్రి కడపటి ఝామునందు పన్నెండు విధములైన ప్రాణాయామములును విధింపబడియున్నవి.

ఆత్మారాముడును, శ్రుత్యర్థములందు ప్రబుద్ధుడు నగువాడీ యిరువది నాలుగు విధముల చెప్పిన ప్రాణముల నిరోధించుచు బరమాత్మునియందు నాత్మను నిలుపవలయును.

శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము అను యింద్రియ విషయములనుండి యింద్రియములను మరలించి ఆ యింద్రియములన్నింటిని మనస్సునందును, మనస్సును నహంకారమునందును, అహంకారమును బుద్ధియందును, బుద్ధిని ప్రకృతియందును యిటుల ఒకదానియందొకటిని లగింపజేసి దోషరహితుడై, నిర్వికారుడై పరమాత్మను ధ్యానించుచుండవలయును.

—♦ యో గ సి ద్ధి ల క్ష ణ ము ♦—

తృప్తిగలవాడు హాయిగా నిదురించుచుండు నపుడు వానియందు గనబడు తేటదనంపు లక్షణములన్నియు సమాధియందుండు వానియందుండును. గాలిలేని స్థలమందలి దీపజ్యోతి కదలకుండగ నిశ్చలముగ యుండునటులనే యోగసిద్ధుని మనస్సు సమాధిస్థితిలోయుండును. గాలికిగాని జడివానకుగాని చలించని పాషాణమువలెనే, ఎంత అలజడి, ధ్వనులున్నను సమాధియందున్నవానిస్థితి యుండును.

నూనెతోనిండిన పాత్రను చేతిలోయుంచుకొనిన వానిని విచ్చుకత్తులతో యిరుప్రక్కల భటులు కావలియుండి ఒకబొట్టు ఒలికినచో జంపుదుమని యదల్చుచుండగా భయముతో సోపానమెక్కుచు మనస్సును చిక్కబట్టుకొని ఒక బొట్టైన నూనెను ఒలుక కుండగ ఎటుల జాగ్రత్తగ యుండునో, అటులనే సమాధియందున్నవాని మనస్సు అన్యవిషయముల మీదకు పోక కేవల పరమాత్మధ్యానమునందే నిలుకడగాని యుండును.

షట్చక్రములు - కుండలినీశక్తి

-శివసంహితలో ద్వితీయ పటల ప్రారంభమున-

శ్లో. దేహేస్మిన్ వర్తతే మేరుః సప్తద్వీప సమన్వితః
సరితః సాగరాః శైలాః క్షేత్రాణి క్షేత్రపాలకాః॥
ఋషయో మునయః సర్వే నక్షత్రాణి గ్రహాస్తథా।
పుణ్యతీర్థాని పీఠాని వర్తంతే పీఠదేవతాః ॥
సృష్టిసంహారకర్తారౌ భ్రమన్తౌ శశిభాస్కరౌ ।
నభో వాయుశ్చ వహ్నిశ్చ జలం పృథ్వీ తథైవచ॥
త్రైలోక్యే యాని భూతాని తాని సర్వాణి దేహతః।
మేరుం సంవేష్ట్య సర్వత్ర వ్యవహారః ప్రవర్తతే ॥
జానాతి యః సర్వమిదం సయోగీ నాత్ర సంశయః।
బ్రహ్మాండ సంజ్ఞకే దేహే యథాదేశం వ్యవస్థితః॥
సవివస్వరుష స్తస్మాదంకం నిర్విఘ్ననిర్గమః ।
సహస్రశీర్షా పురుషః సహస్రాక్షః సహస్రపాత్॥

భాగవతము 2-5

యస్యేహావయవైర్లోకాన్ కల్పయంతి మనీషిణః ।
కట్యాదిభి రధః సప్త సప్తోర్ధ్వం జఘనాదిభిః ॥
భూర్లోకః కల్పితః పద్భ్యాం భువర్లోకోఽస్య నాభితః।
హృదా స్వర్లోక ఉరసా మహర్లోకో మహాత్మనః ॥
గ్రీవాయాం జనలోకోఽస్య తపోలోకః స్తనద్వయాత్।
మూర్ధభిః సత్యలోకశ్చ బ్రహ్మలోకః సనాతనః ॥
తత్కట్యాం చాతలం క్లృప్తమూరుభ్యాం వితలం విభోః ।
జానుభ్యాం సుతలం శుద్ధం జంఘాభ్యాంచ తలాతలం ॥
మహాతలంతు గుల్ఫాభ్యాం ప్రపదాభ్యాం రసాతలం ।
పాతాలం పాదతలత ఇతి లోకమయః పుమాన్ ॥
కాలాత్మకస్య చ శిరో ముఖ-దేహ-బాహవః ।
హృత్కుక్షిభాగకటి పష్ఠిరహస్యదేశాః ।
ఊరూచ జానుయుగలం పిరతస్తు జంఘే ।
పాదద్వయం క్రియముఖావయవాః క్రమేణ ॥

శ్రీమద్భాగవతమున 2 వ స్కంధ 5 వ అధ్యాయమున:—

బ్రహ్మాండరూపమైనవిరాట్ శరీరముయొక్క వర్ణన కలదు.

కటిప్రదేశముపైన సప్త ఊర్ధ్వలోకములు కటిప్రదేశమునకు క్రింద సప్త అధోలోకములు కలవు.

గాయత్రీ సప్తవ్యాహృతుల తాత్పర్యమిదియే

బ్రహ్మాండమునకు మేరుపర్వతము ఆధారమై యున్నటులనే ఈ శరీరమునకున్ను మేరుదండము వెన్నెముక ఆధార భూతమైనది.

మేరుదండమున 33 ఎముక భాగముల కూర్పున్నది. ఇది ముప్పదిమూడుకోట్ల దేవత లకు ఆటపట్టు.

లేక ప్రజాపతి, ఇంద్రుడు, అష్టవసువులు, ద్వాదశాదిత్యులు, ఏకాదశ రుద్రులకు ఆటపట్టు.

ఈ మేరుదండమునకు చివరభాగము సన్ననై సూక్ష్మమై యుండును. దీనిని కందము=మూలా ధార కందము అని అందురు. ఈ కంద బహి ర్ద్వారమునందు జగదాధార మహాశక్తి ప్రతి మూర్తియైన కుండలిని యొక్క నివాసస్థానము.

శరీరమున 72 వేల నాడులున్నవి. ఇందు అత్యంత ప్రధానమైనవి 14. ఇందులో అతి ప్రధాన మైనవి 3. వీనినే, ఇడ, పింగళ సుషుమ్న అందురు. ఇడనాడి మేరుదండమునకు వామపార్శ్వమునను, పింగళనాడి మేరుదండము నకు కుడిపార్శ్వమునను అంటుకొని యున్నవి. సుషుమ్నానాడి మేరుదండము లోపలనుండి కంద భాగము నుండి కపాల ప్రదేశమున యుండు సహస్రార చక్రమువరకు వ్యాపించియున్నది.

అరటి బొందలోని పట్టాలవలెనే సుషుమ్నా నాడిలో వజ్ర - చిత్రిణీ - బ్రహ్మనాడి అను నవి ఒకదానిలోనొకటి యిమిడి యున్నవి. కుండలినీ బ్రహ్మనాడినుండి కపాలమందలి బ్రహ్మ రంధ్రము=శిఖయుంచు ప్రదేశమువరకు వెళ్ళి తిరిగి క్రిందకు వచ్చుచుండును.

ఈ నాడులు కంటికి కనుపించనంతటి అతి సూక్ష్మరూపములు గలవి. సామాన్యముగ అతీం ద్రియములనియే యనవచ్చును, గనుకనే శాస్త్రాది సాధనములచేతను ఇవి తెలియబడవు. అతీంద్రియ దృష్టులగు మహాత్ములు తమ యోగమహిమ చేత మాత్రమే వీటిని తెలుసుకొన కలుగు చున్నారు.

ఈ బ్రహ్మనాడిలో మొత్తము 6 చక్రము లున్నవి. వీని దళములు, రంగు, పేర్లు భిన్న భిన్నమైనవి.

1 మూలాధార చక్రము:—

ఇది కందప్రదేశమునకు అంటియున్న గుదము మేఢ్రములకు మధ్యనున్నది.

రక్తవర్ణము, నాలుగు దళములు. ఈ దళ ములపై వం, శం, షం, సం. అను బీజాక్షర ధ్వనులున్నవి. పృథ్వీతత్వమైనది - చతుష్కో ణము

యంత్రము రంగు పసుపు - బీజము - 'లం' వాహనము ఐరావతము, దేవత బ్రహ్మ, శక్తి

ఢాకినీ, ఈ యంత్రమును అంటిపెట్టుకొని తన తోకను తననోట కరచుకొని కుండలినీశక్తి నిద్రావస్థలోనుండును. ప్రాణాయామముచే ఈకుండలినిని మేల్కొలిపి మేరుదండమందలి బ్రహ్మనాడియందు ప్రవేశపెట్టవలెను. మూలాధార చక్రము భేధించబడి కుండలినీశక్తి ఆ చక్రము నుండి పైకివెళ్ళవలయును.

2 స్వాధిష్ఠానచక్రము:—

ఇది లింగస్థానమునకు ఎదురుగ నుండును. సింధూరవర్ణము – ఆరుదళములు గలది. దళములపై బం, భం, మం, యం, రం, లం, అను ధ్వనులున్నవి. దీని యంత్రము జలతత్త్వమైనది. చంద్రునివంటి తెలుపురంగు బీజము 'వం' దీని వాహనము మకరము – దేవత విష్ణువు – శక్తి రాకినీ.

ఈ చక్రమును భేధించుకొని కుండలనీ శక్తి పైకివెళ్ళ వలయును.

3 మణిపూరక చక్రము:—

ఇది నాభి ప్రదేశమునకు ఎదురుగ నున్నది. నీలివర్ణము పదిదళములు గలది. దళములపై డం, ఢం, ణం, తం, థం, దం, ధం, నం, పం, ఫం, అను అక్షర ధ్వనులున్నవి. దీని యంత్రము అగ్నితత్త్వమైనది. త్రికోణాత్మకము – మూడు పార్శ్వములయందు మూడు భూపురములుండును. లేతసూర్యుని రంగు – 'రం' బీజము – మేషము వాహనము – దేవత వృద్ధరుద్రుడు – శక్తి లాకినీ.

4 అనాహత చక్రము:—

ఇది హృదయ ప్రదేశమునకు ఎదురుగ నున్నది. అరుణవర్ణము ద్వాదశ దళములు గలది. దళములపై కం, ఖం, గం, ఘం, ఙం, చం, ఛం, జం, ఝం, ఞం, టం, ఠం, అక్షరముల ధ్వని కలది. దీని యంత్రము ధూమ్రవర్ణమైనది. వాయుతత్త్వమైనది. షట్కోణ యుతము. యంత్రబీజము "యం" వాహనము లేడి. దేవత ఈశానుడైన రుద్రుడు. శక్తి కాకినీ.

ఈ చక్రము నడుమ శక్తిత్రికోణమున్నది. ఇది విద్యుత్కాంతితో ప్రకాశించుచుండును. దీనినంటుకొని శివలింగమున్నది. ఇదిస్వర్ణమయ కాంతిగలది. దీనిపై ఒక కన్నమున్నది. దీనిని చేరి అష్టదళములుగల హృత్పుండరీకమున్నది. ఇందు ఉపాస్యదేవత ధ్యానించబడుచుండును. ఈ చక్రమును భేధించుకొని కుండలినీ శక్తి పైకి వెళ్ళవలయును.

5 విశుద్ధ చక్రము:—

ఇది కంఠప్రదేశముననున్నది. దీనివర్ణము ధూమ్రవర్ణము. పదునారు దళములు గలది. ఈదళములపై "అం మొదలు ఆం, ఇం, ఈం, ఉం. ఊం, ఋం, ౠం, ఌం, ౡం, ఏం, ఐం, ఒం, ఓం, ఔం, అః.

దీని యంత్రము పూర్ణచంద్రాకారమైనది. కాంతి అట్టిదే. ఇది ఆకాశతత్త్వమైనది. దీని బీజము 'హం' దీని వాహనము ఏనుగ దేవత అయిదుతలలుగల సదాశివుడు. శక్తి 'శాకినీ' దీనిని

భేధించుకొని కుండలినీశక్తి పైకి వెళ్ళవలయును.

౬ అజ్ఞా చక్రము:—

ఇది భ్రూమధ్యము నందున్నది. శ్వేతవర్ణ మైనది. రెండుదళములుగలది. దళములపై 'హం' క్షం, అను అక్షరముల ధ్వనియున్నది. విద్యు త్కాంతిగల అర్ధనారీశ్వరమయమైన లింగాకార యంత్రముగలది. యిది మహాతత్త్వముకలది. దీనిబీజము ప్రణవము. దీని వాహనము నాదము. దీనిపై బిందువుకూడకలదు. దేవత 'ఇతర' మను పేరుగల పైనతెలిపిన లింగము. శక్తిహాకిని. ఈ చక్రమును బేధించుకొని కుండలినీ శక్తిపైకి వెళ్ళవలయును.

ఈ ఆరు చక్రములకు పైన మేరుదండమునకు పైన శిరస్సున వెయ్యిదళములుగల సహస్రార చక్రమున్నది. యిందు పరమశివుడు విరాజిల్లు చున్నాడు.

ఆ పరమ శివునితో కుండలినీ శక్తియొక్క సంయోగమే లయయోగ మనబడుచున్నది.

వీనికి సూచకమే పంచోపచారపూజ - గం ధము - పృథివి; నైవేద్యము - జలము; దీపము అగ్ని; ధూపము - వాయువు; పుష్పము - ఆకా శము.

పద్మదళమనగా — నాడీసమూహములయొక్క రచనావిధానము. చక్రభేదనము=ఒకరబ్బరుగొ ట్టమునకు మధ్య దారముతో ముడివేసినచో అప్పుడచ్చట ఆ రబ్బరు గొట్టమునకు చుట్టును దళములవలె ఆకారమేర్పడును. అటులనే గొట్ట మువంటి ఈనాడికిన్ని మధ్యమధ్య కురుపులవలె యుండును. అచ్చటదళములవలె నాడికియాకార మేర్పడును. ఆ గణుపులవంటి వానినే చక్రము లందురు. వీనినుండి పైకి క్రిందకి గాలి వెళ్ళుట కూడ చాలకష్టము. ఈగణుపులవంటి ప్రదేశ మును విదళముజేసి మధ్యమార్గమును గలుగజే యుటయే చక్రభేదన మనబడును.

రంగు అనగా అచ్చట ప్రవహించు రక్తముపై ఆ యా తత్వములు ప్రతిఫలించుట వలన కలిగిన ఛాయ.

దళాక్షరములు:— మన ముచ్చరించు నపుడు ఆయాస్థానములందు ఆయాయక్షరముల ధ్వనులు ప్రతిధ్వనించును.

ఆ యా స్థానముల యందు ప్రతిధ్వనించు ధ్వనులు ఆ యా అక్షర ధ్వనులను బోలియుం డును. అందులకనియే ప్రతిధ్వని చివరను బిందువు "ం" యొక్క ధ్వని కలిసియుండును.

యంత్రములనగా- ఆయాచక్రస్థానమందలి ఆయా తత్త్వ ప్రభావముల వలన అందలినాడీ కూటము ఆ యా యంత్రా కారముగ నుండును.

యంత్రముల తత్త్వమనగా=ఆహారస్వీకరణానం తరము దానినుండి ఆయా తత్త్వముల గుణములను, ఆయా స్థానమందలి యం త్రరూపమైన నాడీకూటము తయారు చేసి గ్రహించుచున్నవి.

యంత్రములందలి తత్త్వబీజమనగా:—ఆయాస్థాన ములయందు ఆయా తత్త్వగుణముల

స్వీకరణ సమయములయందు, ఆయా యక్షరముల ధ్వనులుత్పన్న మగుచుండును.

గ్రంథులు:—నాడులయొక్క మడతలు ముడుల వలె యుండుసన్నివేశము.

బీజముల వాహనములనగా:—ఆయాస్థానములందు వాయుప్రసారము ఆయా వాహనములు గవేర్కొనబడిన జంతువుల స్వరూపము వలెను నడకవలెను యుండును. మరియు ఆయా స్థానమందలి ప్రధాన నాడీగ్రంధి వాయుపూరితమైనపుడు ఆయా జంతువుల యాకారమున యుండును అని కొందరందురు.

చక్రదేవతలు - శక్తులు అనగా:—ఇది ధ్యానమునకు ఉపాసనకు సంబంధించిన విషయము అభ్యాసకులు కుండలీజాగరణను అభ్యసించునపుడు ఆయా చక్రస్థానముల భేదించునపుడు ఉపాసించవలసిన దేవతా - శక్తివిశేషములివి. ఈ స్థానములు ఆయా చెప్పబడిన దేవతా - శక్తుల సామర్థ్య విశేషములు కలవి. మరియు ఈ దేవతా శక్తులుకొన్ని యితర గ్రంథములందు వేరువేరు విధములుగవర్ణింపబడియున్నవి.

శ్లో. శ్రీ గణేశో విధిర్విష్ణుః, శివో జీవో గురుస్తథా ।
షడేతే దేవాంశతా మేత్య మూలాధారాదిషు స్థితాః ।
శక్తిః సిద్ధిర్గణేశస్య బ్రహ్మణస్తు సరస్వతీ ।
లక్ష్మీర్నారాయణస్యాపి పార్వతీచ పినాకినః ।
అవిద్యాచైవ జీవస్య గురోర్జ్ఞానం పరాపరం ।
మోక్షబీకాత్మికా విద్యాశక్తిశ్చ పరమాత్మనః॥

అనగ మూలాధార యంత్రదేవత గణేశ్వరుడు, శక్తి - సిద్ధి - స్వాధిష్ఠాన యంత్రదేవత, బ్రహ్మ - శక్తి - సరస్వతి. మణిపూరక యంత్రదేవత విష్ణువు - శక్తి - లక్ష్మి. అనాహత యంత్రదేవత - శివుడు - శక్తి - పార్వతి. విశుద్ధ యంత్రదేవత - జీవుడు - శక్తి - అవిద్య. ఆజ్ఞాయంత్రదేవత - గురుడు - శక్తి - పరాపర జ్ఞానము. సహస్రారయంత్రదేవత- పరాత్పరుడు- పరావిద్య (మోక్షవిద్య)

కొందరు - మూలాధారమున - చంద్రుడు.
స్వాధిష్ఠానమున - బుధుడు.
మణిపూరకమున - శుక్రుడు.
అనాహతమున - సూర్యుడు.
విశుద్ధమున - కుజుడు.
ఆజ్ఞాకరిన - బృహస్పతి.
సహస్రారిన - శని. యుందురందురు.

అనగా ఆయా గ్రహములయొక్క ప్రభావము - శక్తులు ఈ స్థలములయందు కేంద్రీకృతములై యుండును. దేవీభాగవతము, లింగపురాణము, అగ్నిపురాణము, సౌంద్యలహరి, హంసోపనిషత్తు, యోగచూడామణి ఉపనిషత్తు, త్రిశిఖ బ్రాహ్మణ ఉపనిషత్తు, ధ్యానబిందు ఉపనిషత్తు, యోగశిఖోపనిషత్తు, యోగకుండల్యుపనిషత్తు లలో ఈ విషయముకలదు.

—♦ కుండలినీ జాగరణము ♦—

సమస్త జగత్తును పరాత్పరుడు తన శక్తిని ఏవిధముగా ఆదిశేషునిగ కల్పించి జగదాధార భూతుడై జగత్తును వహించుచున్నాడో అటు

లనే ఆయనయొక్క శక్తియే ఈ శరీరాధారభూతమై ప్రాణికోటి జీవితమునకు ప్రధానశక్తియై శేషుని రూపముననే సుషుమ్నానాడీ చివర ద్వారమున మూలాధారచక్రమున ప్రవేశపెట్టబడియున్నది. ఇది చుట్టచుట్టుకున్న సర్పాకారముగ యుండుటచే కుండలిని యని యనబడుచున్నది.

ఇది మాతృగర్భశిశువునందు జాగృతమై యుండును. గాని గర్భమునుండి శిశువు వెలికి వచ్చుటతోడనే నిద్రావస్థను పొందియుండును.

శ్లో. పశ్చిమాభిముఖీ యోనిగుదమేఢ్రాంతరాలగా ।
తత్ర కందం సమాఖ్యాతం తత్రాస్తి కుండలీసదా ।
సంవేష్ట్య సకలా నాడీ సార్ధత్రికుటిలాకృతిః ।
ముఖేనివేశ్య సాపుచ్ఛం సుషుమ్నా వివరే స్థితా॥

సుప్తా నాగోపమా హ్యేషా స్ఫురంతీ ప్రభయా స్వయా
అహివత్ సంధిసంస్థానా వాగ్దేవీ బీజసంజ్ఞకా॥

శ్లో. జ్ఞేయా శక్తిరియం విష్ణో నిర్భయా స్వర్ణభాస్వరా ।
సత్త్వం రజస్తమశ్చేతి గుణత్రియ ప్రసూతికా ॥

శ్లో. కందోర్ధ్వం కుండలీశక్తిః సుప్తా మోక్షాయ యోగినాం,
బంధాయ చ మూఢానాం యస్తాం వేత్తి న యోగవిత్ ॥

శ్లో సుప్తా గురుప్రసాదేన యాదా జాగర్తి కుండలీ ।
తథా సర్వాణి పద్మాని భిద్యంతే గ్రంథయోఽపి చ ।
తస్మాత్ సర్వప్రయత్నేన ప్రబోధయితు మీశ్వరం ॥
బ్రహ్మరంధ్రముఖే సుప్తాం ముద్రాభ్యాసం సమాచరేత్ ॥

కుండలినీశక్తి జాగరణకు బంధత్రయ యుక్తమైన ప్రాణాయామములు, ముద్రలు, విశుద్ధభావనలు ప్రధానములు.

కుండలినీ నాడియు దానికి సంబంధించిన నాడీకూటమున్ను జ్ఞానమునకు ప్రధాన భాగములు. ఈ కుండలిని నాడి ఎట్టివంకరయు లేకుండగ నిలువుగ తిన్నగయుండుటయే సర్వజ్ఞత్వమునకు కారణము. అపుడు సత్త్వగుణము ఉద్భవించును ఉద్రేకించును.

అట్టిస్థితిలో భూత - భవిష్యత్ - వర్తమానములయొక్క యావత్తుజ్ఞానము విశదముగ కలుగ గలదు. ఈ కుండలిని నాడియొక్క వంకరను బట్టియే జ్ఞానము సంకుచించును. అజ్ఞానము ఆవరించును. రజో - తమోగుణములు ఉద్భవించి, ఉద్రేకించుచుండును.

మాతృగర్భస్థశిశువునందు ఈ కుండలిని నాడియొక్క నిర్వక్రస్థితివలననే ఆశిశువునకు పూర్వజన్మ స్మరణాదులుండునని తెలిపెదరు. శిశువుయొక్క జననకాలమునందు శఠమనువాయువు ఆ శిశువుయొక్క పృష్టభాగమును అదిమి జననేంద్రియముద్వారా శిశువును యివతలకు నెట్టును. ఆవాయువుయొక్క తీవ్రస్పర్శవలనను, జననేంద్రియ సంకిచతము వలనను ఆశిశువుయొక్క కుండలిని వక్రత చెందును. అందుచే ఆశిశువునకు జ్ఞానము నశించి, అజ్ఞానము ఆవరించును.

ఈ కుండలిని నాడియొక్క వక్రత ననుసరించియే లోకములో జీవులయందు జ్ఞానమున తరతమభావములు, సత్త్వ రజో - తమోగుణ వృద్ధిక్షయములు కలుగుచున్నవి.

ప్రతిదినము ఉదయమున గం. 4-0 లకు లేచి కాలకృత్యముల దీర్చుకొని గం. 5-0 నుండి గం 9-0 వరకు అభ్యసించవలెను. మొదట. నేతి, ధౌతి, వస్తి మున్నగు క్రియలద్వారా శరీరమును శుద్ధము చేసుకొనవలెను.

1. భస్త్రీ ప్రాణాయామము - రెండువిధములు. 5-10. ప్రాణాయామముల వరకు.
2. శక్తిచాలనీ ముద్ర రెండువిధములున్ను, ప్రతిది 5-10. వరకు.
3. తాడనముద్ర - నాలుగు ప్రాణాయామముల యందు. 108 పర్యాయములవరకు.
4. పరిధానయుక్తిచాలనము - నాలుగు ప్రాణాయామముల యందు 108 పర్యాయముల వరకు.
5. పిమ్మట మిగిలిన సమయమునందు షడ్చక్ర భేదనము యొక్క మానసిక క్రియలు - భావనలు.

అనగా మూలాధారము మొదలుకొని ఒక్కొక్క పద్మమునే దాని దళముల సహితము స్మరించి దానిపైగల బీజాక్షరజపము - పిమ్మట దానియందలి దేవతాదర్శనము దాని ప్రార్థన - మానసికపూజ - కుండలినీ జాగరణార్థమై తత్ప్రార్థన. పిమ్మట ఆయా పైచక్రములనుకూడ అటులనే భావనచేయుచు మానసిక పూజా, జప, ప్రార్థనల జరుపవలెను.

తిరిగిసాయంకాలము గం. 4-0. నుండి రాత్రి 9-0. వరకు అభ్యాసము చేయవలెను.

1. మహాముద్ర - ఒక్కొక్క కాలుపై 5-25 పర్యాయముల వరకు.
2. మహాబంధము-ఒక్కొక్క కాలుపై 5--25 పర్యాయముల వరకు.
3. మహావేధ - రెండువిధానములు - 5-10. పర్యాయముల వరకు.
4. విపరీత కరణీముద్ర - 5-10. పర్యాయముల వరకు.
5. మిగత సమయమున ఉదయము వలెను షట్ చక్రక్రియా - భావనలు.

మానసిక పూజారాధనలపై పూర్తి విశ్వాసముంచ వలయును. జ్ఞానేశ్వరయోగి "వజ్రాసనముపై ఖేచరీముద్రను బంధత్రయముతో అభ్యసించుటవలన కుండలినీ జాగరణమగునని తెలిపెను."

ఎప్పుడైనను సరియే, ఎవరైనను సరియే ఈవిధానముల యోగ్యత - ప్రేమగల గురువుల వద్దమాత్రమే అభ్యసించ వలయును. లేనిచో ప్రాణాపాయము సంభవించును. ఈ అభ్యాసములో మధ్యమధ్య అనగా చక్రభేదన జరుగు సమయములలో రక్తవమనములు, రక్తభేది కలుగవచ్చును. గురుకటాక్షమున అవిశాంతించ గలవు.

ఇట్టి అభ్యాసముచే క్రమముగా షట్చక్రములను కుండలిని భేదించుకొని చివరకు సహస్రారమును చేరగలదు. అచ్చటికి చేరినను అది కొద్దిసేపటిలోనే తిరిగియథాస్థానమునకు క్రిందికిజారి పోవుచుండును. అటుల జారిపోవకుండగ ప్రాణ

మోసపుచ్చుటకా యని యంటే జవాబును చెప్పరు. పైగా కోపపడి బల్లపగులగ్రుద్దుదురు. సాధనచతుష్టయాదిసంపత్తి మీకు లేదుగనుక మీకు తెలియదని యందురు. గాని, యేవిధా నము నాస్తికాద్వైతమత మగుచున్నదనియు, ఆస్తికాద్వైతమతభావము కాబోదనియు "మా యావాద మసచ్ఛాస్త్రం ప్రచ్ఛన్నం బౌద్ధ ము చ్యతే" వాక్యరీతిన మాయావాద మగుచున్న దనియు, శ్రీశంకరభగవత్పాదులవా రుద్ధరించిన అద్వైతమతము కాదనియు తెలుసుకోజాలరు. ఎటులంటే—

"ఆర్తో జిజ్ఞాసి రర్థార్థీ జ్ఞానీచ భరతర్షభ" "జ్ఞానీత్వాత్మైవ మే మతం" "తేషాం జ్ఞానీ నిత్య యుక్త ఏకభక్తి ర్విశిష్యతే" "తైలధారావచ్ఛి న్నమైనభక్తి" (జ్ఞానం) యను మొదలగువాక్య ములను గ్రహించరు. జ్ఞానికైనను భక్తి యుం డే యుండవలెను.

మా నియోగి 168, 169 ప్రకటనలను చూడవలసినది,

భక్తి అనగా ప్రేమ. ప్రేమ ఎవనియందు అంటే భగవంతునియం దనవలెను. అటులైన భగవంతు డొకడు, భక్తు డొకడు అగునుగనుక ద్వైతభావ మగుచున్నది. తానేభగవంతుడనని యంటే భగవంతుడు వేరుగా లేడుగనుక అద్వై తమే కాగలదు. గాని, నాస్తికమగుచున్నది. అందుకే అద్వైతమతోద్ధారకులగు శ్రీశంకరభగ వత్పాదులవారు నాస్తికములో పడకుండగలం దులకై ద్వైతమతఖండనమేగాక నాస్తికమును కూడా ఖండించియున్నారు.

ఆయభిప్రాయమును కామరాజు కోటీశ్వర శర్మగారు గమనించి ద్వైవాద్వైతినని పత్రికల లోనున్న, గ్రంథములందునను ప్రకటించుచు న్నారని తలచి వారికి కొన్నివిషయములలో మా నియోగి ప్రకటనలను పంపుకున్నందులకు వారు జవాబులనివ్వక (నివ్వజాలక)-'రసికజన వాక్కలహము సుభాషణ మనియు, అరసికజన సంభాషణము వాక్కలహ మనియు' మా ప్రక టనలు కోటీశ్వరశర్మగారికి చేరియున్న వని తెలిసియున్నవారలు ఏమి జవాబు నిస్తి రని కోటీశ్వరశర్మగారిని అడుగగాచెప్పినారని వచ్చి మాకు వారలు చెప్పియుండిరి.

మొగ్గ అంకురించినదేగాని, స్వధర్మమును వదలి వర్తించుటచే పుష్పమై వికసించ లేదాయె. "పురత్రయే క్రీడతి యస్తు జీవః" యను వాక్య మును అబద్ధమంటావా యని యందురేమో! అబద్ధ మనజాలము. క్రీడ ఎటు లగునని యంటిని. అనగా జీవాత్మకు క్రీడగునుగాని, జీవభూతము నకు క్రీడ కాబోదు. భోగ మనవలెను. ఎటుల నిన—"సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని" భూతమును ఆత్మయు కలసి యొక టిగా నున్నది.

ఆత్మతో కూడుకుని వ్యవహరించుభూతము= జీవభూతము — భూతముతో కూడుకుని వ్యవహ రించు ఆత్మ = జీవాత్మ యగును. భాగవతం ద్వితీయములో "ద్రష్ట, దృక్కు, దృశ్యం— నీ మూటిలో నొకటిలేకున్న నొకటి కానరాదు. నీత్రితయం బెవం డెరుంగు నతడు సర్వలోకాశ యుండై యుండు" నని తెలుపుచున్నది.

ధర్మలక్షణం

శ్రీ మత్కి—శాంబి రంగాచార్యులుగారు
మైలాపురం మద్రాసు

శ్లో॥ అనిత్యాని శరీరాణి విభవో నైవశాశ్వతః
నిత్యం సన్నిహితో మృత్యుః కర్తవ్యోధర్మ
సంగ్రహః

సజీవతి గుణా యస్య ధర్మో యస్యచ జీవనమ్
గుణధర్మవిహీనస్య జీవనం నిష్ప్రయోజనమ్॥
ఆప్తద్వేషా ద్భవే న్మృత్యుః పరద్వేషా ద్ధనక్షయః
రాజద్వేషా ద్భవే న్నాశో బ్రహ్మద్వేషా త్కులక్షయః
యేషాం న విద్యా న తపో న దానం
జ్ఞానం న శీలం న గుణో న ధర్మః
తే మృత్యులోకే భువి భారభూతా
మనుష్య రూపేణ మృగా శ్చరన్తి॥

పురుషార్థములు నాలుగు. ధర్మ, అర్థ కామ మోక్షములు అందు మొదటిది "ధర్మము" తద్ద్వారా అర్థ కామ మోక్షముల సంపాదింప శక్యమగును. ధర్మమన నెద్ది? ఏమానవుడు శృతిస్మృతిచోదిత కర్మనాచరించునో వాడిహలోకమున కీర్తియు పరలోకమున నుత్తమమైన సుఖమును బొందగలడు. శ్రుతి—వేదము, స్మృతి—ధర్మశాస్త్రము, ఈ రెంటి విషయములయొక్క యర్థమును విచారించునది మీమాంస దీనినుండి ధర్మ ముత్పన్నమైనది. శ్రుతి స్మృత్యుదితమైన పరమధర్మము "ఆచారము" ఆత్మజ్ఞానము గలిగిన ద్విజుడు సదా "ఆచారమును" పరిపాలించవలయును. వేదము, స్మృతి, సదాచారము, ఆత్మజ్ఞానం యీ నాలుగును సాక్షాత్తు ధర్మముయొక్క లక్షణములు. అహింస, సత్యము, అస్తేయము (పరస్త్రీ పరధనాపేక్ష లేకుండయుండుట), శౌచము, ఇంద్రియ నిగ్రహము - యివ్వియే చాతుర్వర్ణ్యములవారు గలిగియుండుట ధర్మము

1. ధృతి (ధైర్యము-ఎట్టికష్టదశయందైనను వివేకశూన్యుడై యుండక ధైర్యముతో నుండుట), 2. క్షమా (ఓర్పు - సహనగుణము) 3. దమ, 4. అస్తేయ, 5. శౌచం (మనోవాక్కాయములచే పవిత్రత) 6. ఇంద్రియనిగ్రహము 7. ధీ, 8. విద్యా, 9. సత్యము, 10. అక్రోధము. యీ పదియు (10) ధర్మలక్షణము. ద్విజోత్తముడు మాత్రమే యీ ధర్మనిర్ణయము జేయనోపు. మూర్ఖుడు బహుశాస్త్రవేదియయ్యు పదివేల సంవత్సరములకునైనను ధర్మనిర్ణయము చేయజాలడు,

ధర్మము నెవడు హతముచేయు (చంపు)నో వాడే హతమగును. ధర్మము నెవడురక్షించునో వాడే రక్షింపబడును. అందుచే నెన్నడును ధర్మమునకు నష్టముజేయగూడదు. సదా ధర్మపరిపాలనమును జేయవలయును. ధర్మలోపమును గలిగించిన అధార్మికులైన పాపులు త్వరలో విపర్యయము బొందుదురు. విరోధియైనను వానిసద్వృత్తమును మలినమైనను బంగారమును గ్రహింపనగును. బ్రహ్మహత్య మద్యపానము, సువర్ణాదిచోరత్వము, గురుస్త్రీగమనము యీపనులు చేయువారితో సహవాసము. యీ యైదుగురు మహాపాతకు లనబడుదురు. న్యాయార్జితమైన విత్తము, నిర్మలోదకస్నానము సదా శుచిర్భూతములు. ధర్మ మెన్నడవరోధింపబడునో వర్ణవిప్లవ మెన్నడు సంభవించునో నపుడు ద్విజాతికి శస్త్రగ్రహణము ముఖ్యమని చెప్పబడియున్నది.

స్త్రీలకు యజ్ఞవ్రతోపవాసములతో నిమిత్తములేదు. పతి శుశ్రూషయుండిన నదియే స్వర్గప్రదము. సూర్యచంద్రగ్రహ తారామండలములును మేరుమందరపర్వతములును, భూమియు నొకానొకపుడు చలించినను చలించుగాక! గాని ధర్మమును, సుజనులవాక్యమును నెన్నడు జలింపనేరవు. శరీరము నిత్యమైనదికాదు. ఐశ్వర్యాదులు శాశ్వతములుకావు. ప్రతినిత్యము మృత్యువు సమీపముగా సంచరించుచున్నది. గనుక ధర్మసంగ్రహము ముఖ్యకర్తవ్యము.

పరదేశమందు విద్య మిత్రుడు గృహమందు తల్లి, వ్యాధిసమయమందు ఔషధము, చచ్చినవానికి మిత్రుడు ధర్మము. ఎచ్చట మూర్ఖుడు పూజింపబడడో యెచ్చట ధాన్యసంచయము చేయబడునో నెచ్చట దంపతుల కలహ ముండదో నచ్చటకు లక్ష్మి (ఐశ్వర్యము) స్వయముగా వచ్చి జేరును. బ్రాహ్మణులకు గురువు అగ్ని, వర్ణములందరికిని గురువు బ్రాహ్మణుడు, స్త్రీకి గురువు భర్త మాత్రమే వీరలందరకు గురువు అభ్యాగతి యని యెరుగవలయును. సత్సంగమము కేశవభక్తి, గంగాస్నానము - సారము లేని యీ సంసారములో యీ మూడుమాత్రమే సారభూతములు నదులలోకెల్ల పుణ్యమైనది గంగ; దేవతలలోకెల్ల శ్రేష్ఠుడు శ్రీహరి; వైష్ణవులలోకెల్ల ఉత్తమవైష్ణవుడు శివుడు, క్షేత్రములలోకెల్ల పుణ్యమైనది కాశి. యెటులనో నటులనే పురాణములలోకెల్ల నత్యుత్తమమైనది. శ్రీమద్భాగవతము. బ్రహ్మ శ్రీవిష్ణ్వారాధన జేయు సమయమున తన కమండలు జలముతో శ్రీవిష్ణుపాదములు కడిగిన జలము గంగానదియై దేవలోకమున బ్రవహించెను: తత్పవిత్ర శ్రీవిష్ణుపాదోదకమును పరమశివుడు తన శిరసున ధరించె తద్ జటాజూటమునుండి క్రిందకుజారి భూలోకమున గంగానదియై లోకమునంతను పవిత్రముచేయుచున్నది. క్షీణసత్త్వముగలిగిన యిక్కలికాలమున బ్రజలట్టిమహిమ కలిగిన గంగాస్నానముచే పవిత్రులగుట శ్రేయోదాయకము.

శ్లో॥ విశేషాకలికాలేచ గంగామోక్ష ప్రదానృణామ్॥
కృచ్ఛ్రాచ్ఛ క్షీణసత్వానా మనన్తః పుణ్యసంభవః
పునాతి కీర్తితా పాపం దృష్ట్వా భద్రం ప్రయచ్ఛతి
అవగాఢాచ పీతాచ పునా త్యాసప్తమం కులమ్॥

న గంగా సదృశం తీర్థం న దేవః కేశవా త్పరః
బ్రాహ్మణేభ్యః పరంనాస్తి ఏవ మాహ పితామహః॥

యావదస్థీని తిష్ఠన్తి గంగాయాం యస్య దేహినః
తావద్వర్షసహస్రాణి స్వర్గలోకే మహీయతే॥

తీర్థానాంతు పరం తీర్థం నదీనా ముత్తమా నదీ
మోక్షదా సర్వభూతానాం మహాపాతకినా మపి॥

సర్వేషాంనైవ భూతానాం పాపోపహతచేతసామ్
గతిరన్యత్ర మర్త్యానాం నాస్తి గంగా సమాగతిః॥

పవిత్రాణాం పవిత్రం యామంగళానాంచ మంగళం
మహేశ్వరశిరోభ్రష్టా సర్వపాపహరా శుభా॥

గుణధర్మములు రెండును గలిగిననే జీవింపవలెను. ఈ రెండులేని. జీవనము నిష్ప్రయోజనము. శాంతితో సమానమైన తపస్సు సంతోషముకంటె వేరైనసుఖము, ఆశకంటె మించిన వ్యాధియు, దయతో సమానమైన ధర్మమును-మరొకటిలేదు. స్వదార, భోజన ధనములందు సంతోషము (తృప్తి) యుండవలెను. గాని జప, దాన, అధ్యయనములందు మాత్రమట్టి సంతోషము (తృప్తి) యుండరాదు. ఆప్తద్వేషముచే మృత్యువును. విరోధిద్వేషముచే ధనక్షయమును రాజద్వేషముచే తన నాశనమును బ్రహ్మద్వేషముచే కులక్షయమును కలుగును.

శ్లో॥ పఠతో నాస్తి మూర్ఖత్వం జపతో నాస్తి పాతకమ్
జాగ్రతస్తు భయంనాస్తి కలహో నాస్తి మౌనినః॥

పఠన (విద్యాభ్యయనము—పురాణపఠన) వలన మూర్ఖత్వమును, జపమువలన పాతకమును, జాగ్రదవస్థయందు భయమును, మౌనమువలన కలహమును యుండనేరవు.

ఇక్కలికాలమున స్వల్పధర్మమాచరించినను విశేష ఫలము గలుగును. అను విషయమై వివాదవచ్చి తత్సందేహ నివారణార్థము మునులందరు శ్రీవేదవ్యాస మునీంద్రుని కడకేగ, వ్యాసుడు జహ్నవీజలమందు స్నానముచేయుచుండుటను జూచి వారు తీరమునకు వచ్చువరకు నిరీక్షించుచుండిరి. అంత వ్యాసుండు నీరమున మునిగిలేచి "శూద్ర స్సాధుః" అనిపలికిన వచనమును మునులాకర్ణించిరి తిరిగి జలమున మునిగిలేచి "శూద్రధన్యోసి" అనిపలికి తిరిగి మునిగిలేచి "యోషితః సాధు ధన్యాస్తాస్తాభ్యో ధన్యతరో స్తికః!! అని పలికెను. తరువాతను స్నానాదికృతక్రియుడై వ్యాసుండు నదీతీరమునకు రాగా మునులు నమస్కారముజేసిరి. మీరలు వచ్చినపని యేమనియడుగగా నమ్మునులు "కలిసాధుః శూద్రః సాధుః యోషితః సాధుః

సాధు ధన్యాశ్చ" అని తిరిగితిరిగి పలుకుటలో గలరహస్యమేమని యడుగగా వ్యాసుండిట్లని చెప్పను.

శ్లో॥ యత్కృతేదశభిర్వర్షైస్త్రేతాయాంహాయనేనతత్
ద్వాపరేతచ్చమాసేనహ్యాహోరాత్రేణ తత్కలౌ॥
తపసోబ్రహ్మచర్యస్య జపాదేశ్చ ఫలంద్విజాః
ప్రాప్నోతిపురుషస్తేన కలిస్సాధ్వితి భాషితమ్ ॥

కృతయుగమందు పదిసంవత్సరములుచేసిన తపస్సు, బ్రహ్మచర్యము, జపాదికర్మలును, అదేవిధముగ త్రేతాయుగమందొక వత్సరమును, ద్వాపరయుగమందొకమాసమును చేసినఫలమును కలియుగమందొక అహోరాత్రము జేసినమాత్రమున ఫలసిద్ధిని పొందును గనుక కలియుగమే శ్రేష్ఠమైనదని చెప్పబడెను.

శ్లో॥ ధ్యాయన్కృతేయజన్యజ్ఞైస్త్రేతాయాంద్వాపరే
ఉర్చయన్
యదాప్నోతి తదాప్నోతి కలౌ సంకీర్త్య కేశవమ్॥

కృతయుగమందు ధ్యానముచేతను, త్రేతాయుగమందు యజ్ఞములుచేయుటచేతను, ద్వాపరయుగమందు భగవదర్చనచేతను పొందిన ఫలమును కలియుగమందు కేశవకీర్తనమాత్రముననే పొందనగును. గనుక కలియుగమందల్పాయాసముచే మహాధర్మము చేసిన ఫలము జేకూరును. శ్రీమహావిష్ణువుగూడ యింతమాత్రముతో తుష్టినొందును. విప్రులు వేదవిహితకర్మలు జేయుచు నత్యంత క్లేశమున పుణ్యలోకముల జయింతురు. అట్టిద్విజశుశ్రూషచే కేవలము (మన్త్రహీనులైన) శూద్రులు సద్గతిని పొందుచున్నారు. గాన శూద్రులు ధన్యతరులు. వారికి భక్ష్యాభక్ష్య, పేయాపేయ నియమములేదు. గనుక శూద్రస్సాధుః అని చెప్పబడినది.

శ్లో॥ స్వధర్మస్యా విరోధేన నరైర్లబ్ధంధనంసదా
ప్రతిపాదనీయం పాత్రేషు యష్టవ్యంచ యథావిధి ॥

ధర్మానుకూలమైన విత్తార్జనజేసి, దానితో సత్పాత్రదానమును, యథావిధిగ యజ్ఞాగులాచరించుటయు బ్రాహ్మణుని కర్తవ్యమైయున్నది. అట్టిధనార్జనయు, పాలనమును, సత్పాత్రవినియోగమును పుణ్యలోకముల జయించుటకుం జేయు యజ్ఞయాగాదులును బహుక్లేశముచేగాని సాధింపబడనేరవు. అట్టివాటి నన్నిటినోర్చి పురుషుడు ప్రాజాపత్యాది క్రమముచే పుణ్యలోకముల జయించును. స్త్రీయన్ననో, భర్తకు త్రికరణశుద్ధిగ శుశ్రూషజేయుచు పతికి అనవరతరాలైయున్న శుభములగాంచి భర్తతో సమానముగ పుణ్యలోకములబొందును. యేమియు కష్టపడనవసరము లేకయే పురుషునితో సమానముగ పుణ్యార్జన జేసినందున "యోషితః సాధుః" అనిచెప్పబడినది. ఈ విధముగ వేదవ్యాసుండు ఒలుక మునులెల్లరు బహు సంతోషముం జెందిరి.

స్వల్పేనహి ప్రయత్నేన ధర్మస్సిధ్యతి వైకలౌ
నరైరాత్మగుణామ్భోభిః క్షాళితాఖిల కిల్బిషైః॥

కలియుగమందు స్వల్పయత్నముచేతనే ధర్మసిద్ధికలుగును. పురుషుడు ఆత్మగుణమనే జలముచే సమస్తపాపములను కడిగివేయగలడు.

శూద్రైశ్చ ద్విజశుశ్రూషా తత్పరైర్ద్విజసత్తమాః
తథాస్త్రీభి రనాయాసాత్పతి శుశ్రూషయైవహి॥

శూద్రుడు కేవలము ద్విజసేవాపరాయణత్వముచేతను స్త్రీ పతిసేవమాత్రము చేతను అనాయాసముగా సిద్ధిని పొందుచున్నారు.

తతస్త్రితయ మప్యేతన్మమ ధన్యతరం మతమ్
ధర్మసమ్పాదన క్లేశో ద్విజాతీనాం కృతాదిషు॥

కృతయుగాది మిగిలినమూడు యుగములందును బ్రాహ్మణజాతికి ధర్మసంపాదన మహాక్లేశముతో కూడుకొన్నది. కాని కలియుగమందట్లుగాదు. "స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతోభయాత్" అని గీతావచనము ఇందుచే ఈమూడును ధన్యతరములైనవి.

అత్యంత దుష్టస్య కలేరయమేకో మహాన్గుణః
కీర్తనాదేవకృష్ణస్యముక్తబన్ధః పరంవ్రజేత్ ॥

ఇట్టిఅత్యంతదుష్టమైన కలియుగమందొక మహాగుణము ఈయుగమందు కేవలకృష్ణనామసంకీర్తనచే బంధముల నుండి విముక్తుడై పరమపదస్థానమును బొందగలడు.

శ్లో॥ దైవీహ్యేషా గుణమయీ మమమాయాదురత్యయా।
మామేవయే ప్రపద్యన్తే మాయామేతాం తరంతితే॥
కామైస్తైస్తైర్హృతజ్ఞానాః ప్రపద్యన్తే ఽన్యదేవతాః
తంతంనియమ మాస్థాయ ప్రకృత్యానియతాఃస్వయా॥
అంతవత్తుఫలంతేషాం తద్భవత్యల్పమేధసామ్
దేవాన్దేవయజోయాన్తి మద్భక్తాయాన్తి మామపి॥

నాసంబంధమైన త్రిగుణాత్మకమైన ప్రకృతియనెడి యీమాయాదేవిని జయించి నిముక్తులగుట గుస్తరము. నన్నే ఎవరు శరణుజొచ్చుదురో వారు యీమాయనుండి తరింపగలరు కోరికలచే జ్ఞానము బోగొట్టబడినవారై ప్రకృతి బద్ధులై స్వల్పసుఖముల నిచ్చు యితరదేవతల నుపాసించువారన్నో అల్పమేధస్కులగుటచే వారిచ్చు నియమితఫలముల నొందుచు సంతోషమనస్కులై యట్టి దేవతాంతరముల నుపాసించెదరు. నాభక్తులన్నో నన్నే యుపాసనజేసి పునరావృత్తి రహితమైన స్థానము బొందుచున్నారు. అని శ్రీకృష్ణభగవానుని వాక్యమై యున్నది.

మరియు దురాచారుడైనప్పటికి నన్నుభజించిన రక్షించుదుననియు, నాభక్తుడెప్పటికిని నాశము నొందడనియు శ్రీకృష్ణభగవానుని ప్రతిజ్ఞావచనమునైయున్నది. మరియు పాపయోనియందు పుట్టినవారు స్త్రీలు.

అని ఉద్ధవుడు బలుక—

శ్రీకృష్ణ భగవానుడు—

శ్లో॥ ఇత్యుద్ధవవచః శ్రుత్వా ప్రభాసే ఽచిన్తయద్ధరిః
భక్తావలమ్బనార్థాయ కింవిధేయం మయేతిచ॥
స్వకీయం యద్భవే త్తేజస్తచ్చ భాగవతే ఽదధాత్।
తిరోధాయ ప్రవిష్టోఽయం శ్రీమద్భాగవతార్ణవమ్॥
తేనేయం వాఙ్మయీమూర్తిః ప్రత్యక్షా వర్తతేహరేః
సేవనాచ్ఛ్రవణాత్పాఠాద్దర్శనాత్పాపనాశనీ॥

ఇట్టిశ్రీకృష్ణ ప్రత్యక్షరూపమైన శ్రీమద్భాగవతగ్రంథమును సేవన, శ్రవణ, పఠన, దర్శన మాత్రమునసనే పాపములన్నియు నాశమగును.

శ్లో॥ సాధనాని తిరస్కృత్యకలౌ ధర్మోయమీరితః।
దుఃఖ దారిద్ర్య దౌర్భాగ్య పాపప్రక్షాళనాయచ।
కామక్రోధజయార్థంచకలౌ ధర్మోయమీరితః।
అన్యథావైష్ణవీ మాయాదేవైరపి సుదుస్త్యజా॥

కాపున యిక్కలికాలమున సాధనాంతరముల వదలి దేరికిని జయింప శక్యముగాని వైష్ణవమాయను జయించుట కిదియే సాధనము. ఇదికర్తవ్యధర్మమని చెప్పబడినది.

శ్లో॥ ధర్మేణహన్యతేవ్యాధిర్ధర్మేణా హన్యతేగ్రహాః
ధర్మేణహన్యతే శత్రుర్యతో ధర్మస్తతో జయః॥

ధర్మముచే వ్యాధిహతముకాంలగు, ధర్మముచే గ్రహాదులను పరిమార్చవచ్చును. గ్రహదోషములుగూడ బోవును. ధర్మముచే శత్రునాశనము జేయవచ్చును. ఎక్కడ ధర్మముండునో అచ్చట జయము ధ్రువము.

శ్లో॥ అచ్యుతానంత గోవిందనామోచ్చారణ భేషజాత్।
నశ్యన్తి సకలారోగాః సత్యంసత్యం వదామ్యహం॥

శ్రీపరమాత్మ నామసంకీర్తనచే యేఔషధ సేవలేకనే సర్వవిధరోగములు నశించును. ఇది ముమ్మాటికిని సత్యమని వ్యాసమునీంద్రుండు చెప్పియున్నాడు.

శ్లో॥ యత్రనిర్లిప్తభావేన సంసారే వర్తతే॥ గృహీ
ధర్మంచరతి నిష్కామం తత్రైవరమతే హరిః॥

గృహస్థు సంసారమందు నిర్లిప్తభావముతో సంచరింపుచు నిష్కామముగ ధర్మమునాచరించునో నచ్చట శ్రీమహావిష్ణువు విహారము సలుపుచుండును.

లోకంశోకహతం వీక్ష్యహాహాకార సమాకులం
అశోకం భజరే చేతస్త ద్విష్ణోః పరమం పదం॥

ఓమనసా! శోకసంతప్తమై హాహాకారముతో కూడుకొన్న యీలోకమును జూచి శోకవిహీనమైన పరమపదవాసుడైన శ్రీవిష్ణువును భజింపుము.

శ్లో॥ తత్రైవ గంగాయమునాచ వేణీగోదావరీ సిన్ధుసరస్వతీచ
సర్వాణితీర్థానివసన్తి తత్రయత్రా ద్యుతోవిష్ణుకథా
ప్రసంగః॥

యెచ్చటనైతే శ్రీమహావిష్ణువుయొక్క గొప్పనైనకథా ప్రసంగము జరుగునో నచ్చట గంగాయమునావేణీ గోదావరి సిన్ధు సర్వతీ మున్నగు సమస్తపుణ్యనదులు వాసము చేయును.

ఇట్టి ఉత్కృష్టమైన కృష్ణచరిత్రను విశదీకరించు మహాపురాణమైన శ్రీమద్భాగవతము సులభముగా బోధపరచుకొనుట కనుకూలమైన వ్యాఖ్య "వీరరాఘవీయమై" యున్నది. అట్టిప్రతులు నాగరలిపియందు ముద్రణకాలేదు తెలుగులిపియందున్న పుస్తకములు బహుశిథిలావస్థయందున్నవి గనుక భక్తులు శ్రీమద్భాగవత వీరరాఘవీయవ్యాఖ్యానముతో ముద్రించుటకు సహాయపడిన బహుశ్రేయోదాయకము ను ఇహపరసాధనమునగునని తోచెడిని.

శ్లో. ధనంపుత్రాంస్తథా దారాన్ వాహనాది యశో
గృహాన్
అసాపత్న్యంచ రాజ్యంచ దద్యాద్ భాగవతీకథా॥

భాగవతసంబంధమైన కథలు ధనపుత్రదార వాహనయశగృహ అసాపత్న్యము రాజ్యము మున్నగు నైశ్వర్యము లన్నిటిని ఇహలోకమందు యిచ్చిపరమున పునరావృత్తి రహితమైన పరమపదస్థానము నొసంగును.

శ్రీ మతేరామానుజాయ నమః

రచయిత:— శ్రీమతి టి. వె. తిరువేంగడమ్మగారు, బరంపురం.

శ్లో. అనన్యా శ్చిన్త యన్తోమాం యేజనాః పర్యుపాసతే।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం॥

పరమకృపతో కణ్ణపిరాన్ కటాక్షించిన భగవద్గీత ఐహికాముష్మిక సుఖములనిచ్చునది. ఎవరిగీత బాగుండిన వారీగీత నాదరింతురు. దీనినే భారతగ్రంధ ప్రారంభమున అర్జునిని వ్యాజముగానిడుకొని మూడు యుగములలోవలె తాను ప్రత్యక్షముగవచ్చి యుపకరించుటకు వీలులేని కలియుగములో యీగీతనాదరముతో యనుసంధానచేసి ప్రజలుతరింతురుగదాయని సాయించెను.

భారతమంతయు పదునెనిమిది పర్వములు, 18 రో॥ సమరము, 18 యక్షౌహిణీల బలగము అను యీ సంఖ్యనతిక్రమింపకయే గీతనుకూడ పదునెన్మిది యధ్యాయములతోనే ముగియింపచేసెను.

ప్రతియధ్యాయము లోనను అర్జున ఉవాచ, భగవానువాచ అనియున్నదికా? తొమ్మిదవ యధ్యాయములో మాత్రమెచ్చటను అర్జున ఉవాచ కన్పట్టదు. కృష్ణపరమాత్మ అతికృపతో

శ్లో. రాజ విద్యా రాజగుహ్యం
పవిత్రమిద ముత్తమం

... అని ప్రారంభించి అతిరహస్య విషయములను బోధించుచు ముఖ్యముగా "అనన్యాశ్చిన్తయన్తోమాం... ..." (అనన్యచిన్తతో యెవరైతే నన్ను భజించెదరో వారియోగక్షేమములనేను స్వయముగ భరించుచు తిరుగుచుందు) అని చెప్పియుండెను. ఈ విషయము నిజమేయని వ్యక్తపరచు నొకచిన్న యితిహాసముకూడ గలదు:—

నగరములలోకెల్ల జగత్ప్రసిద్ధి గాంచిన కాంచీపురమందు దేవరాజప్పెరుమాళ్ అర్చారూపియై వేంచేసి అందరకు వరప్రసాదము గావించుచుండెడివారు. ఆ నగరముననే కొంతకాలము క్రిందట వైష్ణవాగ్రేసరుడును, పరమభాగవతోత్తముడైన యొకస్వామి పై చెప్పబడిన ("అనన్యాశ్చింత... ...") శ్లోకముపై మంచివిశ్వాసముగలవారై యుండెడివారు. ఆ స్వామి ప్రతి నిత్యమును వరదుని సన్నిధికి వేంచేసి గీతాపారాయణము చేసుకొనుచు తమసంసార యాత్ర యందతినిర్భయులై యుండిరి. వరదరాజుస్వామి కూడ ఆ యా దినములకు సరిపడు సామగ్రిని యొక్కొక్కరిద్వారా వారియింటికి పంపుచుండెడివారు, ఎంతసామగ్రిలభించినను ఆ భాగవతోత్తముడు రేపటికి యనిమిగల్చకుండ నంతయు భాగవతారాధనక్రింద వినియోగపరచుచుండెడివారు.

ఈ విధముగ జరుగుచుండ యొకనాడు సామగ్రివచ్చే వేళయతిక్రమించినను యెవ్వరూనాడు పంపలేదు. అందుచే నాదంపతులు కొంచమాందోళనపడిరి. మధ్యాహ్నముకూడ కావచ్చినను సామగ్రిలభించలేదు. అంతట నావైష్ణవోత్తముడు "అయ్యో! ఇంతవరకు స్వామి సామగ్రి పంపలేదే యోగక్షేమముల విచారించెదనని చెప్పి స్వామిబొంకినాడు" అని గీతాకోశమును తీసి తొమ్మిదవ యధ్యాయమునందలి పైశ్లోకముపై మసితో గీటుగీసి స్వామిసన్నిధికి పోయి వత్తునని భార్యతో చెప్పి సన్నిధికిపోయెను.

సన్నిధికిపోయి స్వామిని సేవించునప్పటికి స్వామి తిరుముఖ మండలముపై నల్లని మసిరేఖయేర్పడి యుండెను. దానినిచూచి యాతడాయర్చకులను

పృచ్ఛచేయగా వారు నప్పటికప్పుడు కన్పడిన ఈ చిహ్నమునకు చాల తత్తరపడుచు వెంటనే అనేకవిధములైన తిరుమంజ్జన కైంకర్యములు స్వామికి చేసియు, సహస్రనామార్చనలు చేయుచున్నను లాభములేకుండ యామసిరేఖ యట్లే యుండెను. వారును స్వామికి యాగ్రహము కలిగినదేమో లేమపై యని. చాల భయపడుచుండిరి.

ఇట్లిచ్చట జరుగుచుండు సమయమున, నొక వత్సరమునకు సరిపడు గ్రాసముతో నొకగుఱ్ఱముపై నొకషాహుకారు వైష్ణవోత్తమునియింటికి వచ్చితలుపుతట్టెరి. ఆ స్వామిభార్యతలుపు తెరచి ఆతనిచూచి అయ్యా మీరెవరు? యేవ్వూరు? యేపనిపై వచ్చినారు? అని అడిగెను. ఆతడు "అమ్మా! నాపేరు వరదరాజ షాహుకారు. మీభర్తగారికి, మాకు చాల దినములనుండి ఖాతాయున్నది. ఇదిగో నీసామగ్రినితీసుకొని వారితో చెప్పుడు" అనిచెప్పి వెంటనేమెరపుమెరసి నట్లంతర్థితుడాయెను. ఈ అద్భుతమునుగాంచిన యాసాధ్వి హర్షాతిశయముచే కొంతతడవట్లే యుండి, తదుపరి తెలివొంది తీర్థమాడి భగవన్నివేదనకై కళిఘు యొనర్పప్రారంభించెను.

ఇంతలో ఆమెభర్తగారువచ్చి యింటిలో కాలుపెట్టుటకుకూడ వీలులేకుండయున్న సామగ్రినిచూచియు, యింటిపైనుండి వచ్చుధూమమునుచూచియు యాశ్చర్యపడి ఇదేమిది? ఎట్లువచ్చె? యెవరుతెచ్చిరి? ఎప్పుడువచ్చిరి యను ప్రశ్నలవర్షమును కురిపించె నా సాధ్వీమణిపై. ఆమెయు శాంతముగా జరిగినసంగతి చెప్పగనే విని ఆ వచ్చిన విలక్షణ పురుషుడు వరదుడేయని తెలుసుకొని, తా నపరాధియగుటను దర్శన భాగ్యమబ్బకపోవుటను చింతించి భార్యను ఆమె యదృష్టమునకు కొనియాడి వెంటనే శీతోదకమునుతీసి తడివస్త్రముతో నామసి గీతను జాగ్రత్తగా తుడిచివేసి సన్నిధికిపోయి స్వామినిసేవించి వత్తునని భార్యతో చెప్పి వరదరాజస్వామి సన్నిధికి వెళ్ళె నా వైష్ణవోత్తముండు.

అటులవెళ్ళి పెరుమాళ్ళను సేవించగా స్వామి శిరుముఖమునందల మెప్పటివలె దేదీప్యమానముగ మెరసిపోవుచుండెను. ఈ అద్భుతమునుచూచినవారు అమితాశ్చర్యమునుపొంది, అమితానందభరితులై రీ విషయమును తెలుసుకొని; మరియు స్వామికటాక్షమునకాశ్చర్యభూతులైరి.

దీనిని చూడ స్వామివేరు, గీతవేరు అను మూఢభావము తొలగిపోవుచున్నది. గీతవిషయములో పడిన అపచారము, స్వామివిషయములోనే యని స్పష్టమగుచున్నది. గీతగౌరవమే స్వామి గౌరవము.

"సర్వసముడు, పిపీలికాది బ్రహ్మపర్యంతము సర్వ ప్రాణులనుకాపాడువాడు ఆ పరమాత్మయే యని గీతయందలి తొమ్మిదవ యధ్యాయము చాటుచున్నది.

దివ్యదేశయాత్ర నంతను చేయలేకపోయినను కాంచీవరదరాజును స్మరించిన చాలునన్నట్లు భగవద్గీతనంతను అనుసంధానము చేయలేకపోయినను 9 వ యధ్యాయమునైనను, అదివీలుపడనిచో దానిలోని "అనన్యాశ్చింతయంతో మాం... ..." అను శ్లోకమునైనను స్మరించుకొనినయెడల సర్వశ్రేయస్కరము. ఆఖరికీకథను స్మరించినను చాలును. ఈ యుదంతము కంచిలోనేజరుగుటచే తిరిగికథకంచికి, మనమింటికి అనుట యనవసరము.

శ్లో. సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।
అహంత్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః ॥

శ్రీరామనవమీ నిర్ణయానుబంధము.

శ్రీమాన్ శ్రీమద్ తిరుమలై నల్లాన్ చక్రవర్తి సంపత్కుమార జగన్నాథ తిరువేంకటాచార్యార్ గోవిందరాజులపేట విజయవాడ 2.

శ్రీరామప్రసవసంబంధియగు చైత్రమాసము, మేషసంక్రమణము. శుక్లపక్షము, నవమి, పునర్వసువు మధ్యాహ్నకాలము కర్కాటలగ్నము అను నివియన్నియును గలసిన సమయము శ్రీరామనవమీ వ్రతాచరణమునకు విహితమైన కాలము.

ఇవియన్నియును ఒక్కసారి సమకూరవుగదా అప్పుడు కర్తవ్యమేమియనిన మేషము లేకున్నను చైత్రమాసమున్న జాలునన్నారు, అంతేగాని చైత్రములేకున్నను మేషమున్న జాలునని చెప్ప లేదు. ఇక్కడ మేషమనగా సంక్రమణమేగాని అయనముగాదని 'సంక్రమ' 'సంక్రమణ' పదముల వలననే తెలియుచున్నది గాని మేషసంక్రమణ మున్నను లేకున్నను అనుటచే ఒకప్పుడు చైత్ర శుద్ధనవమినాటికి మేషసంక్రమణముగూడ నుండ వచ్చును. అప్పుడు ఇదియున్న నెట్లని సంశయింప నక్కరలేదు. అది యున్నను లేకున్నను దాని ప్రాధాన్యములేదు. చైత్రమాసము మాత్రముండిన జాలును. అదియే ప్రాధానము. మరి మేషము ప్రాధానమేగానిచో దానినెందులకు జెప్పిరనిన దాని యవసరము బొత్తిగా లేకపోలేదు. ఉన్నం దుననే అది చెప్పబడినది. అది ఇపుడు సంక్రమణ రూపముగా లేకున్నను అయనరూపముగానున్నది గనుక అంతమాత్ర ముండిన జాలును. ఇక్కడ 'సంక్రమ' 'సంక్రమణ' పదములు సంక్రమణ పదములే యని నిశ్చయించి యిందు అట్టి సంక్రమణములేదే యనుకొనుటకన్న యీపదములను అయన పదములు అని తలంచిన దోషపరిహార మగును. మేషసంక్రమణ మొకప్పుడు లేకుండ బోవునుగాని అయన మెప్పుడును లేకుండబోదు గదా! అదియునులేని చైత్రము తులమాసమే. అదియెప్పుడును గ్రాహ్యమేగాదుగదా!

ఇక 'పునర్వసు వున్నను లేకున్నను' అను దానిని యథాశ్రుతముగా గ్రహించిన 'తిథేః పూర్వగతా ఋారా' అను వచనముచే తిథినక్షత్రము లకు జెప్పబడిన సమప్రాధాన్యము ప్రతిహత మగును. అది కాగూడదుకనుక అష్టమీవేధగల నవమిని నిషేధించిన నిషేధము ఆర్ద్రానక్షత్రవేధ గల పునర్వసువును నిషేధించు నిషేధమునకు గ్రాహకముగా గ్రహింపవలయును. ఇట్లు గ్రహించిన మేషాయనమందలి చైత్రమాస శుక్లపక్షమున పూర్వవేధారహితములగు నవమీ పునర్వసువులలో పరగతమగు దానియందు జయంతీ వ్రతము అనుష్ఠేయమని మేముముందు వ్రాసిన నిర్ణయమే సిద్ధాంతితమగుచున్నది,

"భక్తినివేదన" పత్రికానుబంధము



మన్మథ-ఆషాఢమాసము

వాసుదాసాశ్రమము

నడిగడ్డపాలెం

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘః యాజమాన్యమున

మేనెలయంతయు నిర్వహింపబడిన

—:గీతాశిక్షాశిబిర వివరములు:—

స్వస్తిశ్రీ మన్మథనామసంవత్సర వైశాఖ బహుళ దశమీ **1–5–1955** ఆదివారం ఉదయం శ్రీవాసుదాసాశ్రమమున వేంచేసియున్న శ్రీకోదండరామస్వామివారి సన్నిధిలో శ్రీశ్రీశ్రీ శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి అధ్యక్షతక్రింద శ్రీ ఉ. వే. శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యులుగారిచే ఉదయం శ్రీస్వామివారి బాలభోగానంతరం ఈ దిగువ పండితులు, విదుషీమణులతోను, కొలది శ్రోతృబృందముతోను శ్రీగీతాశిక్షాశిబిర కార్యక్రమము ప్రారంభింపబడి 28 వ తేదీతో నిర్విఘ్నముగా ముగింపబడెను.

—• కా ర్య క్ర మ ము •—

1—5—1955 మొదలు 15—5—55 వరకు

ఉదయం. గం. 7-30 నుండి 10-30 వరకు భగవద్గీత రామానుజ భాష్యము - తాత్పర్య చంద్రికావివరములతో

మధ్యాహ్ణం గం. 2-0 నుండి 4-0 వరకు దర్శనములు.
4-30 నుండి 6-0 వరకు గీతావిమర్శనము, ఉపన్యాసములు.

రాత్రి గం. 8-0 నుండి 10-0 వరకు విద్యార్థుల ఉపన్యాసములు.

16—5—55 నుండి 27—5—55 వరకు

ఉదయం పైవలెనే.

మధ్యాహ్ణం. గం. 2-0 నుండి 4-30 వరకు రామాయణోపన్యాసములు
గం. 5-0 నుండి 6- 0 వరకు గీతావిమర్శనము.

రాత్రి గం 8-0 నుండి 10- 0 వరకు గీతాప్రశ్నోత్తరావళి ప్రసచనము,

హో జ రై న పం డి తు లు—

1. శ్రీమాన్ గోవర్ధనం నరసింహాచార్యులుగారు, (ఉభయవేదాంత కాలక్షేపపరులు) గూడూరు – నైజాం.
2. ,, శ్రీమత్తిరుమల పురిఘళ్ళ వెంకటాచార్యులు అయ్యవార్లంగారు (భగవద్విషయపండితులు) మాధవరం.
3. ,, నడాధూరి గోపాలకృష్ణమాచార్యులుగారు, (సాహిత్యశిరోమణి – ఉభయవేదాంత కాలక్షేపపరులు) మంగళంపాడు.
4. ,, శేషభట్టరు రామప్పయ్యవారు, (సాహిత్యశిరోమణి – ఉండి హైస్కూలు సంస్కృత ప్రధానోపాధ్యాయులు) ద్వారకాతిరుమల.
5. ,, శ్రీరంగవరపు జోగినాథాచార్యులుగారు, (సాహిత్యశిరోమణి) సింహాచలం.
6. ,, తె. కం. రంగరామానుజాచార్యులుగారు, బి. ఏ. కోరుకొండ.
7. ,, గుదిమెళ్ళ వేంకటతాతి దేశికాచార్యులుగారు, పెద్దశ్రీరంగపురం.
8. ,, కోడూరు వెంకటాచార్యులుగారు, (సాహిత్య విద్యాప్రవీణ – వేటపాలెం-హైస్కూలు ప్రధానోపాధ్యాయులు) నడిగడ్డపాలెం.
9. ,, కోడూరు శ్రీరంగాచార్యులుగారు, (సాహిత్య విద్యాప్రవీణ) చిన్న శ్రీరంగపురం.
10. ,, పాల్వంచగోపాలకృష్ణమాచార్యులుగారు,(సాహిత్యవిద్యాప్రవీణ) శ్రీరంగపురం.

ఇందు 7, 8 వ వారు మాత్రము కొలది విఘ్నములతో నన్వయించిరి.
9 వ వారు కొద్ది కాలమే అన్వయించిరి.

స్త్రీ లు

1. శ్రీమతి మరంగంటి రంగనాయకమ్మగారు.
2. శ్రీమతి నల్లందిఘళ్ లక్ష్మీనరసమ్మగారు.
3. శ్రీమతి తె. కం. మంగమ్మగారు.

శి క్షిం ప బ డి న వి ష య ము లు

భగవద్గీత:—

మొదటి ఆరు అధ్యాయములు రామానుజ భాష్యము అచ్చుటచ్చట, తాత్పర్యచంద్రిక ద్వైతాద్వైత – వ్యాఖ్యానాంతర విశేషవివరములతో సమగ్రముగా.
ప్రశ్నోత్తరావళి ఒకటి, రెండు భాగములు పూర్తిగా.
గీతోపదేశ హారము నందలి వ్యాసములు పూర్తిగా.

దర్శనములు:—

చార్వాక – బౌద్ధ – జైన – సాంఖ్య – యోగ – న్యాయ – వైశేషిక – పూర్వమీమాంసా – ద్వైత శాంకర – భాస్కర – యాదవ దర్శనములన్నూ–శ్రీవిశిష్టాద్వైతము. యతీంద్రమతదీపిక పూర్తిగా.

రామాయణము:— ఉ ప న్యా స ము లు

1. భగవద్రామానుజులు గ్రహించిన రామాయణాష్టాదశ విశేషార్థములు.
2. రామాయణ ఆదర్శపురుషుల పవిత్రచరిత్రవలన మనముగ్రహించవలసిన ఆదర్శ ధర్మములు
3. బాలకాండ ఆధ్యాత్మిక విశేషార్థములు.
4. పాదుకా పట్టాభిషేకము:—అర్చిరాది సాదృశ్యము.
5. భరద్వాజుని తదీయారాధన వైభవము.
6. "ఇళై ప్పెరుమాళ్" గుహప్పెరుమాళ్" నామనిర్వచనము.
7. శబరి అంతిమోపాయనిష్ఠ.
8. ఆంజనేయుని ఆచార్యత్వ యోగ్యత.
9. రామసుగ్రీవ మైత్రి పరమవైదికరహస్యము (పంచసంస్కారావశ్యకత)
10. రామాయణపురుషుల నవవిధభక్తి సమన్వయము.
11. శ్రీరామ పట్టాభిషేకము

28—5—55 వ తేదీ ఉదయం గీత 13 వ అధ్యాయము మొదలు చివరివరకు భగవద్గీతయు, రావణ సంహారము మొదలు శ్రీరామ పట్టాభిషేకము వరకు రామాయణమున్నూ ఉపన్యసింపబడి పెరుమాళ్ళసన్నిధిలో శాంతి జరుపబడెను.

ఇందు గ్రామస్థులును ఆగంతుకులును సుమారు 20 మంది శ్రోతలుగా పాల్గొనిరి.

ఈ శిక్షాశిబిర నిర్వహణమునకై అవసరమగు భోజనాదివ్యయమునంతను కడుశ్రద్ధతోను భక్తితోను ఆశ్రమనిర్వాహకులగు శ్రీమాన్ కూనంనేని వెంకటప్పదాసుగారే వహించిరి.


ఈ క్రిందివారివలన యీ స్వల్పసహకారము లభించెను.

నగదురూపమున లభించిన సహాయము

	రు. అ. పై.
శ్రీ తె. కం. రంగరామానుజాచార్యులుగారు (కోరుకొండ)	50—0—0
శ్రీవానరాజు సోమరాజుగారు (రాజమండ్రి)	10—0—0
శ్రీమతి మరంగంటి రంగనాయకమ్మగారు (కోరుకొండ)	30—0—0
శ్రీ దాసరి ఆండాళ్ళమ్మగారు (విశాఖపట్టం)	10—0—0
శ్రీ నల్లందిఘళ్ లక్ష్మీనరసమ్మగారు (బందరు)	15—0—0
శ్రీ (తెనాలి)	10—0—0

బియ్యం వగైరా ఆహార పదార్థములు

శ్రీ అయినంపూడి నాగరత్తమ్మగారు (బ్రాహ్మణకోడూరు) ద్వారా బియ్యం 1 బస్తా.
శ్రీ సరస్వతమ్మగారి ద్వారా (వలివేరు) బియ్యం—1 బస్తా.
శ్రీ అన్నపూర్ణమ్మగారి ద్వారా (శ్రీరంగపురం) బియ్యం—1 బస్తా.
శ్రీమతి చుండూరు సీతారత్నమ్మగారి ద్వారా చింతపండు, మిర్చి, బెల్లం వగైరా.



శ్రీరామానుజ సిద్ధాంత సంఘము

సికిందరాబాదువారిచే మేనెలలో జరుపబడిన

వుపన్యాసముల వివరము

1–5–55 ఆదివారం రోజున సీతారాంబాగ్ వాస్తవ్యులు శ్రీకందాళ రంగాచార్యులువారు తిరుమంత్రార్థవిషయమై వుపన్యాసరూపకముగా, చక్కగా సాయించిరి. చాలమందిభక్తులు విచ్చేసి, తీర్థప్రసాదములు శ్రీవెంకటేశ్వరస్వామివారి సన్నిధిలో స్వీకరించిరి.

8–5–55 ఆదివారం రోజున పై స్వాములవారిచే ద్వయార్థసారము చక్కగా వుపన్యాసమును గావింపబడి, పై కోవెలలోనే తీర్థ ప్రసాదములు వినియోగింపబడినవి.

11–5–55 బుధవారం నాడు సనిగోల్ స్వామి శ్రీమాన్ ఉ. వే. కోయిల్ కందాళ రంగాచార్యులువారు, శ్రీమణవాళ మామునుల అవతార వైభవము, శ్రీద్వాపతి శరణాగతి బహు వివరముగా ఆనతిచ్చిరి. పై కోవెలలోనే తీర్థ ప్రసాదములు జరుపబడినవి.

22–5–55 ఆదివారం శ్రీకృష్ణ మాసతిరునక్షత్రము రోజున, శ్రీమాన్ కందాళ రంగాచార్యులువారు శ్రీకృష్ణపరమాత్మ జన్మమహాత్మ్యముతో శ్రీగీతా సారతమమైన చరమశ్లోకార్థమును బహుచక్కగా సాయించిరి. పై కోవెలలోనే తీర్థ ప్రసాదములు జరిగినవి.

నమ్మాళ్వార్ల తిరునక్షత్ర మహోత్సవము

రాజమహేంద్రవరము

4–6–1955 వ తేదీని ఈ గ్రామంలో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామివారి కోవెలలో ఇచ్చటి శ్రీయతిరాజ సేవా మహిళామండలి కార్యనిర్వాహకులైన శ్రీముదుంబై రామానుజమ్మగారు, కార్యదర్శిని శ్రీరామినేనిడి రాయలమ్మగారు (అధ్యక్షురాలు) శ్రీయరాసుబ్బాయమ్మగారును కలిసి ఇతర నగరప్రముఖ మతాభిమానులగు స్త్రీలసహకారముతో యీ ఉత్సవమును వైభవముగా జరిపించిరి. స్థానికులగు శ్రీవైష్ణవ స్వాములు పెక్కుమంది విచ్చేసి దివ్యప్రబంధానుసంధానముగావించిరి, శ్రీ. వి. ప్ర. సంఘ కార్యదర్శులైన శ్రీ ఉ. వే. శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యులుగారు శ్రీనమ్మాళ్వార్లచరిత్రను సంగ్రహముగా నుపన్యసించిరి. పై మండలివారు స్వాములను బాగుగా సత్కరించిరి. అనేకమంది తీర్థప్రసాదములను స్వీకరించి, ఉజ్జీవించిరి.

కట్నములు

తెనుకు గ్రామవాస్తవ్యులు శ్రీమాన్ కొమాండూరి సంపత్ కుమారాచార్యులుగారు తమ కుమారుని ఉపనయన సందర్భమున మనసంఘమునకు సమర్పించిన కట్నము 2—0—0

* * *

తెనుకు గ్రామకాపురస్థులు కలవగుంట శేషాచార్యులుగారు తమ మనుమరాలుని సామర్లకోట కాపురస్థులు సేనాధిపత్యం వెంకటాచార్యులుగారి కుమారునకిచ్చి జరిగించిన వివాహ సందర్భమున మనసంఘమునకు సమర్పించిన కట్నము 2—0—0

* * *

చీరాల వాస్తవ్యులు శ్రీమాన్ నేరళ్ళ జగన్నాథ గుప్తగారు తమకుమారుని ఉపనయన మహోత్సవసందర్భమున మన సంఘమునకు సమర్పించిన కట్నము 25—0—0

* * *

బరంపురం వాస్తవ్యులు పరాంకుశం పార్థసారథిగారి జ్యేష్ఠకుమారుడు అయిన బాలకృష్ణారావు యమ్. కామ్ యల్. యల్. బి. గారి వివాహ సమయమున మనసంఘమునకు సర్పించిన కట్నం. 5—0—0

* * *

విజయవాడ కాపురస్థులు శ్రీమాన్ తేలుగుంట్ల విశ్వనాథరావుగారి ద్వితీయకుమారుడు చి॥ సుందరం తిరుమలరావుకు ఏలూరు కాపురస్థులు శ్రీమాన్ తమ్మన వెంకటరత్నంగారి కుమారుడు నారాయణమూర్తిగారి అభిమాన పుత్రిక చి॥ సౌ॥ నాగలక్ష్మీకాంతామణిని యిచ్చి ఏలూరులో కన్యాదాతగారి గృహమందు జరిగించిన వివాహ సందర్భమున మనసంఘమునకు సమర్పించిన కట్నము 20—0—0

* * *

సంభావనలు

విజయనగరం వాస్తవ్యులు శ్రీమాన్ దాసరి రాఘవస్వామి తమఅక్కగారైన దాచేపల్లి సీతమ్మగారి తిరువధ్యయనము సమయమున మన సంఘమునకు సమర్పించిన సంభావన 2—0 0

* * *

మద్రాసు త్యాగరాజ నగరువాస్తవ్యులు శ్రీమాన్ కాకుల పార్థసారథి నాయుడుగారి తిరువధ్యయన సందర్భమున వారిభార్యగారైన సద్గానవాణమ్మగారు మనసంఘమునకు సమర్పించిన సంభావన 5—0—0



BHAKTINIVEDANA Vasudasasramam Nadigaddapalem
Bhakti Nivedana Regd. No. A. 195

Printed adited, and Published by Sreeman T. K. Gopalacharyalu
at Sriman Press, Nadigaddapalem, Tsunduru P. O.

భక్తినివేదన

★ (వేదాంతవారపత్రిక) ★



సంపుటి ౮	మన్మథ – శ్రావణం	సంచిక ౫

ప్రకటన

ఆధ్యాత్మిక ప్రచార సేవకులు కావలెను.

మంచి ఉత్సాహము; నిజమైన జ్ఞాన భక్తి వైరాగ్యములు; అసలైన కార్యదీక్ష; త్రికరణాత్మకమైన నిస్వార్థసేవ; కష్టసహిష్ణుత; క్రమశిక్షణ; వినయవిధేయతలు గల విద్యార్థినులైన యువకులు కావలయును.

బ్రహ్మచారులైనను సరియే లేక విధురులైనను సరియే లేక సన్యాసాశ్రమస్థులైనను సరియే, విరక్తగృహస్థులైనను సరియే!

—యోగ్యతలు - నియమములు—

1. శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘనియమముల నంగీకరించి పాటించువారలై యుండవలయును.
2. సంసారసంబంధము లేనివారలై యుండవలయును,
3. తమ జీవితమును పూర్తిగ ఆధ్యాత్మిక ప్రచారమునకే వినియోగించువారలై యుండవలయును
4. సదనుష్ఠాన తదభ్యాసములు కలవారలై యుండవలయును.
5. భిక్షాటనమున నైనను సరియే తనజీవితమును గడుపుచు ఆధ్యాత్మిక విజ్ఞానప్రచారము చేయు నిశ్చయము గలవారలై యుండవలయును.
6. అంటురోగములు గాని వ్యసనములు గాని లేనివారలై యుండవలయును.

వివరములకు:—

శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెము,
చుండూరుపోస్టు, గుంటూరు జిల్లా.

భక్తినివేదన

★ (వేదాంతవారపత్రిక) ★

సంపుటి ౮ | మన్మథ — శ్రావణం | సంచిక ౫

శ్రీహయగ్రీవాయ నమః

భవిష్యత్పురాణాన్తర్గత శ్రీవిష్ణుధర్మము

శ్రీమహాభారతాన్తర్గతమగు విష్ణుసహస్రనామము భగవద్గీతలవలె భవిష్యత్పురాణాన్తర్గతమగు నీ 'శ్రీవిష్ణుధర్మమున్ను' పూర్వాచార్యులచే ప్రఖ్యాత ప్రమాణగ్రంథముగా నంగీకరింపబడి సంప్రదాయ గ్రంథములలో నిందలి శ్లోకములు కథలును ఉదహరింపబడినవి. (పెక్కుమంది పండితులే ఈ విష్ణుధర్మ మెచ్చటిదో కూడ నెరుంగరు.) కావున నిందలి ముఖ్యవిషయములను ఆంధ్రభాషలో స్వేచ్ఛానువాదముగా ప్రకటింపదలంచితిమి.

అచ్చటచ్చట పాఠకుల ఉపయోగార్థమై ముఖ్యమగు శ్లోకములుగూడ తాత్పర్యసహితముగ నుదహరింపబడుచుండును.

సంపాదకులు.

గ్రంధావతరణము

అర్జునుని కుమారుడు అభిమన్యుడు. అతని కుమారుడు పరీక్షిత్తు. అతనికుమారుడు జనమేజయుడు. అతనికుమారుడు శతానీకుడు. ఈశతానీకుడు పట్టాభిషిక్తుడై నప్పుడు శౌనకాదిమహర్షు లెందరో గూతనిని చూడ నేతెంచిరి. శతానీకు డామహర్షులను విద్యుక్తరీతిగా సత్కరించి అతి భక్తితో నీ విధముగా ప్రశ్నించెను.

మహాత్ములారా ! భగవదనుగ్రహమునకు మించినబలము వేరొండులేదుగదా! అది సాధించ జాలనికార్యమొండుగలదా? నాప్రపితామహులీ బలముచేతనేగదా దుర్జేయులగు కౌరవవీరుల నవలీలగా జయించగలిగిరి. అట్టి పరమపురుషుని పరిపూర్ణతమావతారమగు శ్రీకృష్ణపరమాత్మ పవిత్రచరిత్రచే పవిత్రుడనుగా నెంచుచున్నాను. అతనిని జూచినకన్నులే కన్నులు. అతనికథలు వినినచెవులే చెవులు. అతనినిపూజించిన చేతులే చేతులు. అతనిచరణముల కొరగినశిరమే శిరము. అతని శుభనామమే మంత్రము. అతని యుపదేశమే శాస్త్రము, అతని సేవయే శుభకర్మ. వేయేల దేవుడన నాతడొక్కడే యనివింటు.

సర్వరత్నమయో మేరుః సర్వాశ్చర్యమయంనభః
సర్వతీర్థమయీగంగా సర్వదేవమయోహరిః॥
(వి. ధ. 1 అ 19 శ్లో.)

మేరుగిరిరత్నముల కాకరము. ఆశ్చర్యముల కాకసము తావళము. పుణ్యనదులరాశి గంగ. సకలదేవస్వరూపుడు శ్రీకృష్ణుడు.

కావున-

ఏకఃకృష్ణనమస్కారో ముక్తిరన్యదేశికః॥

ఆ దేవునికి గావించిన నమస్కారమే మోక్షమునకు రేవునుజూపును. అందువలన శ్రీకృష్ణునెట్లారాధించిన త్వరలో ప్రసన్నుడగునో దానికి సంబంధించి వ్రతములు ఉపవాసములు ఎట్లాచరించవలెనో అతనికి సంబంధించిన మంత్రము లెట్లు జపించవలెనో దయతో నాకు సెలవిండు-

ఇదివిని ఋషులందరును సంతసించి భృగునందనుడగు శౌనకుని సమగ్రముగ సమాధానమొసంగుమని ప్రేరేపించిరి.

అంత నా మహాత్ముడు భగవంతుని స్తుతించి యీగ్రంథమునందలి రహస్యములనెల్ల పూస గుచ్చినట్లు క్రమబద్ధముగా మునులెల్ల విను చుండ నుపదేశించెను.

రాజా నేనుపదేశింపనున్న ధర్మములన్నియు శ్రియఃపతినుండి బ్రహ్మయు, అతనినుండి మరీచ్యాది మహర్షులతోగూడి నాతండ్రియగుభృగువున్ను అతనినుండి నేనున్ను గ్రహించితిమి. బ్రహ్మ మొట్టమొదట తాను భగవంతునివలన నుపదేశింపబడిన యోగమునంతను యీ ముని పుంగవులకుపదేశించెను. వారది విని మహాత్మా దీర్ఘాయుష్మంతులును జితేంద్రియులునగు కృతత్రేతాది యుగములందున్న ముముక్షువులకే దుస్సాధ్యమగు నీయోగము అల్పాయుష్క-

లును అల్పబుద్ధులును నగు నీ కలికాలీనులకా సాధ్యపడునది? సంసారసాగరమును సుకరముగ దాటుటకు బలిష్టమగు నొకనావను మాకు ప్రసాదింపుమని ప్రార్థించిరి.

అంతనా బ్రహ్మ

సంసారార్ణవమగ్నానాం విషయాక్రాంతచేతసాం
విష్ణుపోతం వినానాన్యత్కించిదస్తి పరాయణమ్॥
వి. ధ. 1అ. 59 శ్లో.

సంసారమను మహాసముద్రమున మునిగి శబ్దాది విషయములకు విధేయమగు చిత్తములు కలవారలకు శ్రీమహావిష్ణువనెడు నావకంటె మరియొక గత్యంతరము లేదు, కావున

ఉత్తిష్ఠంశ్చింతయహరిం వ్రజంశ్చింతయ కేశవమ్
భుఞ్జంశ్చింతయ గోవిందం స్వపంశ్చింతయ
మాధవమ్
వి. ధ. 1అ. 60శ్లో.

నిద్రనుండి 'హరిహరి' యని యుచ్చరించుచు లెమ్ము. కేశవుని తలంచుచు నిజకార్యముల యందు ప్రవర్తింపుము. గోవిందుని ధ్యానించుచు భుజింపుము. మాధవుని తలంచుచు నిద్రింపుము. ఇట్లేకాగ్రచిత్తతతో వర్తించినచో ఘట్టుకవార్ధకము చావులనెడు. తిమింగిలములతో నిండిన యీసంసారసాగరమును సుఖముగ దాటగలరు. అనియుపదేశించెను.

—♦ ఇంద్రాంబరీషసంవాదము ♦—

అంబరీషమహారాజు సంసారవిరక్తుడై ద్వంద్వముల బారినుండి తప్పించుకొనుటకు సర్వదేవమయుడగు సర్వేశ్వరునే నిరాహారదీక్షతో ధ్యానించుట కారంభించెను. ఇట్లుపెక్కుకాలము గడచినపిదప నారాయణుడు

ప్రసన్నుడై యాతని భక్తిని పరిశీలించగోరి దేవేంద్రుని రూపముతో నాతనికి ప్రత్యక్షమయ్యెను.

దేవేంద్రుడు:—ఓ రాజసత్తమా! నీకు వరము లొసంగ నిదే వచ్చియున్నాను. నీకేమి కావలయునో కోరుకొనుము.

అంబరీషుడు:— (లేచినిలచి) మహాత్మా! స్వాగతము. ఇదుగో - నీయర్ఘ్యమునందుకొనుము. నేను తమనారాధించుటలేదు. నమస్కారము. దయచేయుము. తమనుండివరముల కోరు భక్తుల కభీష్టములొసంగ వెంటనే వేంచేయుడు.

దేవేం:—లోకమున తపమొనర్చుట వరాభిలాషచేతనేగదా! ఆ వరములిచ్చుటకు నేను వచ్చియుంటినే. నీవేలకోరవు.

అంబ:—దేవరాజా; నీవలన వరములభింపనెంచి నేనీతప మొనరించుటలేదు.

దేవేం:—మరి యీ సన్నాహమేల?

అంబ:— శ్రీమహావిష్ణువు నారాధించుటకే.

దేవేం:—ఓసీ వెర్రివాడా! నేను ముల్లోకముల కీశ్వరుడను. దేవతలందరు నాదాసులు. నాకను సన్నల వారు మెలగుచుందురు. నన్నుమించిన వరదాత యెవడు గలడు. కావలసినదేదో వెంటనే చెప్పుము.

అంబ:—మహాత్మా! నిజమే నీవంతవాడవ గుట నిజమే. కాని నిన్నింతవానినిగా జేసిన వానిని నేను ధ్యానించుచున్నాను. నీవును, నీలోకములును, నీ యైశ్వర్యములును ఎవని కుక్షింగతములో నేనా దేవదేవుని ధ్యానించుచు న్నాను, ఎవని కనురెప్పపాటు బ్రహ్మకు రాత్రిం బవళ్ళో నేనాతని ధ్యానించుచున్నాను. నీవు నేను నిలచియున్న బ్రహ్మాండముల సృష్టి స్థితి లయము లెవనికి నిత్యక్రీడలో నేనాతనిని ధ్యానిం చుచున్నాను. నిన్నేడిపించి ముక్కుకు త్రాడుగట్టి త్రిప్పిన హిరణ్యకశిపు హిరణ్యాక్షుల నెవడు సంహరించి నీవెతబాపెనో నేనాతనిని ధ్యానించు చున్నాను. నీయింటజేరి నిన్ను వెడలగొట్టిన బలి నణచి నీకొంపనిలిపిన దేవుని నే ధ్యానించుచు న్నాను.

దయతో నీవు దయచేసి నీపనిని చూచు కొమ్ము. నాపని నాకుసాగనిమ్ము. వరముల నొసంగెదనంటివే. నాకుముక్తి నీయగలవా?

దేవేం:—అందులకు జ నా ర్ద ను డు ౦ డనే యున్నాడు.

అంబ:—నన్ను చావకుండ చేయగలవా:

దేవేం:—నే నొకటి చావకుండ నుండినగదా! అదియు నాతనిపనియే.

అంబ:—నేడు చనిపోవనున్న వానిని రేపటికి నిలుపుదువా!

దేవేం:—అదియు పై ప్రకరణములోనిదేగదా!

అంబ:—నీవిచ్చిన ఐశ్వర్యము కొల్లగాకుండ జేతువా!

దేవేం:—నాయైశ్వర్యమట్లున్నగదా!

అంబ:—మరి నీవేమిజేతువయ్యా. చల్లగ వచ్చినదారి పట్టుము నీకునమస్కారము.

దేవేం:—ఏమి; నన్ను పరిహాసించుచున్నావా! చూడునిన్ను నావజ్రాయుధముచే కొండనువలె గుండపిండిచేసివేతును.

అంబ:—పిచ్చివాడా! నేనునీకేమి యపకార మొనరించితినని నిస్సంగుడనగు నాపై నీకోపమేల? నన్నేల జంపజూచెదవు.

'భవన్తి బహవో విఘ్నాః నరే శ్రేయః పరాయణే'
గోవిందభక్త్యభ్యధికం శ్రేయశ్చాన్యన్నవిద్యతే॥
వి. ధ. 2అ 27 శ్లో.

మంచిపని చేయువానికి మించిన యాటంక ములొనగూడునని మంచివారందురు. గోవిందుని ధ్యానించుటకు మించిన మంచిపని మరేదిగలదు? దేవతలకే వ్యాధియధునాతనముగాదు,సనాతనమే (నచాపివజ్రం వజ్రీవాత్వం నచాపి సురాసురాః శక్తాస్తుహన్తుమీశానే హృదయస్థే జనార్దనే॥)

నీవజ్రమేకాదు, నీవేకాదు, నీ మిత్రులగు దేవతలేకారు, నీశత్రులగు రాక్షసులేకారు, హృదయమున జనార్దనుడుండగ తలపూవునైన వాడింపజాలరు. నీవునాపై వజ్రాయుధమును విడిచినను నేను నాధ్యానమును విడువను. ఇది ముమ్మాటికిని సత్యము. నీవు నీయిచ్చవచ్చిన రీతిని చేయవచ్చు.

అని కనులమూసి గరుడధ్వజుని ధ్యానమున మునింగియుండెను. ఇంతలో నాతనిభక్తికిమెచ్చి భగవంతుడు గరుడవాహనారూఢుడై దర్శన మొసంగెను. రాజాతనినిసేవించి భక్తితో సాగిల మ్రొక్కి పులకాంచిత సర్వాంగుడై హర్షగద్గద కంఠముతో స్తుతించెను.

భగవంతుడు:—రాజా; నీతపస్సునకు ప్రసన్నుడనైతిని. నీస్తోత్రమునకు మెచ్చితిని. నీకేమి కావలయునో కోరుకొనుము.

అంబరీషుడు:—స్వామీ! నీయనుగ్రహమునా యందు నాపుట్టకతోనే యున్నదని గ్రహించితిని. లేనిచో నాకింతసిరి, నాకింతసంపద, నాకిట్టిప్రజా వశ్యత,నాకింతసంకల్పసిద్ధి,నాకింతదేహారోగ్యము నాకింత పాలన సామర్థ్యము, ఎట్లొనగూడును. కాని ప్రభూ! నాకీసంసారమొక బలిష్ఠమగు వల వలె గాన్పించుచున్నది నాకు మిక్కిలి భయ మగుచున్నది. ఈ వలనుండి యుద్ధరింపబడు జ్ఞానమును నాకుదయతో నుపదేశించి యుద్ధ రింపుము.

భగవానుడు:—

(1) మన్మనాభవ మద్భక్తోమద్యాజీ మాం నమస్కురు।
మామేవైష్యసి యుక్త్వైవ మాత్మానం మత్పరాయణః॥

(2) మద్ధ్యానవానమద్యజనాః మద్భక్తాః మత్పరాయణాః।
మమపూజాకరాశ్చైవ మయియాన్తిలయం నరాః॥

(3) సర్వభూతేషు మాం పశ్యన్ సమవస్థిత మీశ్వరం।
అసర్వంకేన చిద్వైర మేవందోషాన్ ప్రహాస్యసి॥
రాగలోభాది నాశేచ భవిత్రీ కృతకృత్యతా॥
(వి. ధ. 2 అ. 67. 70.)

(1) నన్నే పొంద దగినవాటిలో చివరఫలముగా భావించి నన్ను దలంచక నొక్కనిమిషమైనను నిలువజాలక నిరంతరము ప్రీతితో ధ్యానించుచు దానిచే కలిగిన ఆనందముతో నాకుపచారముల నొనరించుచు నిత్యము నాపూజలతో ప్రొద్దుపుచ్చు ధన్యులు నాసాయుజ్యమును బడయగలుగుదురు.

(2) కావున నీవును నాయందత్యంత ప్రీతితో నన్ను ధ్యానించుచు నన్నర్చించుచు నాకు సాష్టాంగవందన మాచరించుచు నన్నుచేర వలెనని తల్లడించుచు నున్నచో నాసాయుజ్య మును వెంటనేపొందగలవు.

(3) సర్వనియంతనగు నేను సకలభూతములలో నంతర్యామిగా నున్నానని నమ్మి ఇకనెవరితో విరోధించినను, ఎవరిని తిట్టినను ఎవరిని కొట్టినను నాతోవిరోధించినట్లు, నన్నే తిట్టి నట్లునన్నే కొట్టినట్లు భయపడుచు నెవరితో విరోధించక నెవరినితిట్టక నెవరిని కొట్టక భద్ర ముగా ప్రవర్తింతువేని రాగలోభ క్రోధాది అరిషడ్వర్గమంతయు నంతరించి కృతకృత్యు డవగుదువు.

అంబ:—స్వామీ! నేనెంత భక్తితో నిన్నారా ధించుచున్నను నామనస్సతిచంచల స్వభావము కలదగుటచే నీయందు నిలువకున్నది. నాకేమి గతియో దయతో నుపదేశింపుము.

భగవా:—అట్లగుచో

......కురుష్మద్రూపిణీం తనూం, సువర్ణరజతా
ద్యైస్త్వం శిలా మృద్దారు లేఖనైః 72.
పూజోపహారైర్వివిధైః సంపూజయ చపార్థివ।
తస్యాం చిత్తం సమావేశ్య త్యజస్వాన్యాన పాశ
యాన్ ॥ 73.
పూజితాస్సైన తేభక్త్యాధ్యాతా చైవోపకారిణీ।
వి. ధ. 2 అ. 71, 73.

బంగారు వెండి మొదలగు లోహములతో గాని రాయి మన్ను మొదలగువాటితోగాని నావంటి విగ్రహమును చేయించుము. దానిని నిత్యము వివిధమగు పూజాద్రవ్యములచే పూజించి, నివేదనలజరుపుచుండుము. దానియందేచిత్తముంచి ఇతరచింతలు విడువ ప్రయత్నింపుము. ఇట్లా విగ్రహము నీచే భక్తితో పూజింపబడి ధ్యానింపబడి నీకు మహోపకారమును గావించును.

నీవేపనిని చేయుచున్నను ఆవిగ్రహము నీచెంతనున్నట్లే భావింపుము. నిత్యమావిగ్రహమునకభిషేకము, వస్త్రాలంకారము, పుష్పసమర్పణము చందనానులేపనము, చతుర్విధ ఆహారనివేదనము మొదలగు ఉపచారములు చేయుచుండుము.

ఇంకను మనస్సా విగ్రహమున హత్తుకొన నివో గానోపకరణములతో నాగాథల గట్టిగా పాడుచుండుము. నాయవతార కథలను చదివియు, చెప్పియు చదివించియు, చెప్పించియు వినిపించుచు వినుచు కాలమును గడుపుము.

అక్షీణ రాగదోషోఽపి మత్క్రియా పరమః
పదం, పరమాప్నోతి మాభైస్త్వం మయ్యర్పిత
మనాభవ ॥
80 వి. ధ.

మయిసత్యస్య సర్వస్వ మాత్మానం యత్ర
వాస్తిచ, రాజ్యబున్ధురునర। శ్రేష్ఠనిబేద్యపృథివీం
మమ ॥
82.

తద్విఘాత పరాయేచ జహితాన్ పరిపన్థినః
క్రియాయోగం సమాస్థాయ మయ్యర్పిత మనా
భవ ॥
83.

రాగదోషము నివర్తించకున్నను నాయారాధనా విధానము నెరింగి దానియందాదరము కలవాడవై యనుష్ఠించుచున్నచో పరమపదమునందగలవు. భయపడకుము. నీమనస్సును నాయందుంచుము. క్రియాయోగము నవలంభింపుము. నిన్ను, నీసర్వస్వమును నాకర్పించుము. నీరాజ్యము నీదిగాభావింపక నాదిగాభావించి నిశ్చింతతో రాజ్యమేలుము. దానికి, విరోధుల నరికట్టుము. (క్రియాయోగమనగా భగవదారాధనావిధానము.)

అంబ:—ప్రభో! ఆ క్రియాయోగ రహస్యమును సమగ్రముగ దయతో నాకెరింగింపుము.

భగవా:—రాజా! నీపురోహితుడగు వశిష్ఠుడు నాయనుగ్రహము నెరింగి దానినంతను నీకు సవిస్తరముగా చెప్పగలవాడని చెప్పి యంతర్థానమయ్యెను

ని యో గి

170 వ ప్రకటన

శ్రీమాన్ ఘాలి అనంతనారాయణ దాసుగారు
కరేడు, (వయా) కావలి, నెల్లూరు జిల్లా.

అద్వైత భావమును భగవద్గీత సులువుగా తెలుపుటలేదు. భగవద్గీత కడపటివరకు చాలా భాగము ద్వైత భావమునే "మన్మనాభవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు" యని తెలుపుచున్నది గాని అద్వైతభావమును కొద్ది కొద్దిగా తెలుపుచున్ననూ సులువుగా అర్థమగు నటుల తెలుపుటలేదు.

ఎటులన:

1. సర్వమాత్మైవాభూత్ : అఖండము,అద్వైతం
2. ఆత్మ, అనాత్మ "ఆత్మానాత్మవివేకేన పున స్సంసారనివృత్తిః" ఇది రెండుగా జెప్పిననూ అనాత్మ యని అసత్తును చెప్పుటచే అసత్తు లేనిదగుటచే రజ్జుసర్పభ్రాంతివలె అనాత్మను లేని దని తలచి అఖండాద్వైతాత్మగానే అద్వైతులు భావించి ఆత్మసత్పదార్థమగుట చేతను పాపములను పొందునది కాకుండుట చేతను, జనన, మరణ, జర, దుఃఖ, ఆకలి, దప్పికలేని దగుటచేతను ఆత్మకంటె అన్యమై నదగు రెండనదిలేకుండుటచేతను అటులలేదని తలచిరి. గాని, యది (మాయా) ద్వైతుల భావమగుచున్నది. మిథ్యా.
3. ఆత్మానాత్మ పరాత్మల జాడలు త్రివిధమను వాక్యమునందు అనాత్మను (జగత్ శరీరము లను) పోగొట్టి ఆత్మను జీవుడనియు, పరా త్మను భగవంతుడనియు ద్వైతులు భావిం చిరి. ఇందులో అద్వైతులు శ్రు॥ "నాస్తి నాస్తి జగత్సర్వం గురుశిష్యాదికం నహి సచ్చిదానంద మాత్రోహ మనుత్పన్న మిదం జగత" జీవాత్మ పరమాత్మలు రెండని ననూ యొకటేనని మిథ్యయని దలచిరి.

శ్రు॥ "ఆత్మానంచేద్విజానీయా దయ మస్మీ తి పూరుషః కి మిచ్ఛ న్క-స్య కామాయ శరీర మనుసంజ్వరేత్ "=తన్నుతా తెలిసికొనిన పిమ్మట అంతటానిండియున్న బ్రహ్మమే తానుకాని తన కుమించిన దేదియును లేదనియు, శ్రు॥ "దేహాదీ న్యాత్మత్వే నాభిమన్యతే సోభిమాన ఆత్మనో బంధః"=దేహాదులను తననుగా భావించుటచేత ఆత్మకు బంధము ఏర్పడుచున్నది. "తన్నివృత్తి ర్మోక్షః"=తనది కాని వస్తువును తనదని యనుకో వడమే అజ్ఞానముకదా!

"రజ్జురేవేతి చాద్వైతం" "వాసుదేవ స్సర్వ మితి" "శుద్ధచైతన్య మ స్మ్యహం" "సచ్చిదా నంద మాత్రోహం" "చిదాత్మాహం పరాత్మా హం నిర్గుణోహం పరాత్పరః" "త్వమేవాహం నభేదోస్తి పూర్ణత్వాత్ పరమాత్మనః" "తత్త్వ మసి" ఇటిటిసితిలో అద్వైతభావమునందు "మస్మై

వాంతే జీవలోకే జీవభూత స్సనాతనః" "నత్వేవాహం జాతు నాసం నత్వం నేమే జనాధిపాః, నచైవ నభవిష్యామ స్సర్వే వయ మితః పరం" "వాసుదేవ స్సర్వమితి సమహాత్మా సుదుర్లభః" యనువాక్యములను ప్రమాణములుగా చెప్పినపుడు వాగర్థము మనమంతా ఒకటే అయినచో శరీరములు వేరే పోగాక! నినటె జ్ఞానముతో నుండక నే నజ్ఞుండ నెటులైతిననిన "అజ్ఞానేనావృతం జ్ఞానం" యని అజ్ఞానముచే నీజ్ఞాన మణగినదని తెలిపెను.

ఆ యజ్ఞానము నాపైనమాత్ర మెందుకు బడె నన్న, నీకు దేహాత్మబుద్ధి కలదనెను.

మనమంతా యొకటేఅయినపుడు నాకువలెనే నీకున్ను దేహ ముండియుండెనుగదా! యది నాపైనెత్తిన ఎటులపడెను? కృష్ణుడవగు నీపైన ఎటులపడకపోయెను? పోనీ, ఆ యవిద్య మనమంతా యొకటే అయినచో అజ్ఞానము తమమీద పడ లేదందువేని మామీదనుకూడా పడకూడదు గదా! లేక మామీద పడగలదంటే తమమీదనుకూడా పడవలసియుండెను. కాబట్టి ఆ దవిద్యము మీమీద పడకుండు టెటుల? మామీద పడు టెటుల?

మనమంతా ఒకటే అయితేకదా అద్వైత భావ మగునది?

అద్వైత భావమును తెలియజాలని వారలకు "క్షీరక్షీర" న్యాయంబునను, "తత్త్వమస్యాది" వాక్యములరీతినను,

జీవాత్మ పరమాత్మల కైక్య మెటుల కలుగ గలదు? పునరావృత్తిరహితశాశ్వత బ్రహ్మలోకమున కెటుల చేరగలము? పోనీ, ఆ యవిద్య మామీద ఎటుల (ఎందుకు) పడినదో, నీమీద పడకపోవుటకు కారణ మేమో చెప్పగలుగు యా కృష్ణుని వార్థ మడిగినారో లేదు.

కృష్ణుడా సంశయమును పోగొట్టెనా? అందుకు అద్వైతు లేమని గ్రహించిరో?

"వాసుదేవ స్సర్వమితి" "హీనాధిక సమాన రహితమైనదే బ్రహ్మ" అది అఖండము కాబట్టి అఖండాద్వైతాత్మ జ్ఞానముకలవారలు అద్వైతమతాంతస్థ స్మార్తులే. వాస్తవము.

—♦ అఖండము — అద్వైతులు ♦—

ఖండము = ద్వైతి, విశిష్టాద్వైతులు అని దలచుదాము పో. ద్వైతులను అవసరములేకున్ననూ, నాస్తికులు కాకుండుటకై - ద్వైతులను అవసరమని తలచి భగవద్గీతను కృష్ణగీతయని అనక భగవద్గీత యనుటచే కృష్ణుని భగవంతుడనియు కృష్ణేతరులగు బ్రహ్మ, విష్ణు, రుద్ర, మహేంద్రాది సకల జీవులను భాగవతులనియు చెప్పుచున్నందువలన ద్వైతినని కిరుటు? మా నియోగి 164 వ పత్రికటన ద 19-10-52 న నవయుగం పత్రికలో స్మార్తులు సవరణచేయించు టుత్తమమని ప్రచురింపించియుంటిని. ఇంతవరకు సవరణ చేయించుటకు పూనినవారు లేరు.

ఈలాటి ప్రశ్నలు యింకనూ చాలా కలవు. అందుచే భగవద్గీతార్థరహస్య సంశయ సంగ్రహ మని మా నియోగి 129 ది 17-2-44 ప్రకట నలో వ్రాయబడియున్నది. అది బయలుపడ కుండుటచే నాజీవితమును నేను నమ్మలేక భగవద్గీ తార్థ రహస్య సంశయ విచ్ఛేద మని మానియోగి 146/ ది 15-12-47 ప్రకటనను కూడా వ్రాసి యుంటిని. అప్పటికిన్ని బయలుపడకుండుటచే ప్రజలకు ఉచితముగా దెలుపుటకై పత్రికలలో అవకాశములు కలుగనందున ఉచితముగానిచ్చు టకై కరపత్రములుగా ప్రకటించ దలచుకొని యున్నా నను మా నియోగి 151 ప్రకటన నెల్లూ రు ప్రజాసేవ ది 25-9-52 పత్రిక 6 వ పేజీలో ప్రచురింపించియున్నది.

అంతా యొకటే అయి యున్నందు ననే "నాహం బ్రహ్మేతి జానాతి తస్య ముక్తి ర్న జాయతే" శ్రుతిరీతిన "క్షీరక్షీర" న్యాయంబున కలయిక లేనిచో అస్మదాదులమును బరమా త్మలో నైక్యము కాజాలము. వాస్తవమే.

గోడలోనిరాయి అయితేనేగాని తిరిగి పెట్టితే పట్టగలము; లేనిచో పట్టబోదు గనుక మొట్ట మొదట సృష్టికిపూర్వము నందుండిన హీనాధిక సమానరహితమైన బ్రహ్మపదార్థములోని వార లమే మనమందరమున్ను. అప్పుడు జ్ఞానానంద ములు గలిగియున్న మనపైన యీ అజ్ఞాన దుఃఖాదులు ఎటుల పడినవి అనునదే విమర్శించ తగిన ప్రశ్న.

దుఃఖముల కోర్వలేక యీ దుఃఖమెటుల పోతుందంటే 1 అజ్ఞానా దవివేకః, 2 అవివేకాదభి మానః, 3 అభిమానో రాగాదయః, 4 రాగా ద్యోకర్మాణి, 5 కర్మే శరీరపరిగ్రహః, 6 శరీరపరి గ్రహే దుఃఖః" అజ్ఞాన మెట్లా పోతుందంటే జ్ఞానముచే పోతుం దందురు. జ్ఞాన మెందు కనగిన దంటే అజ్ఞానమునలనని యందురు. విత్తుముందా, చెట్టుముందా? అన్న ట్లున్నది.

సృష్టికిపూర్వమునందున్నది సత్యజ్ఞానానందం బ్రహ్మమేగదా! యది "అజాయమానో బహు ధా విజాయతే" వాక్యరీతిన జగత్కార్యార్థమై అనేకము లాయెను. అజ్ఞానమెక్కడిదంటే "అజ్ఞా న మనాదిత్వాత్" అని దెలుపుదురు. బ్రహ్మకే అజ్ఞానము కలదా యని యంటే "పురత్రయే క్రీడ తి యస్తు జీవః తత స్తు జాతం సకలం విచిత్రం" యను వాక్యరీతి నడక.

అఖండాద్వైతాత్మ జ్ఞానములేనివారికి తెలి యదంటూ, అట్టివారికి "యతోవాచో నివర్తం తే అప్రాప్య మనసా సహ" వాక్యరీతిన గోచరిం చుట దుర్లభము గనుక, చెప్పగలవారున్ను చెప్పజాలరు.

అందువలన జీవాత్మ పరమాత్మలను క్షీరక్షీర న్యాయంబున ఐక్యమును చెప్పజాలక "వాసు దేవ స్సర్వమితి" యను వాక్యమును గమనిం చక ఎంతదూరము పొడిగించిననూ కలియజాలని పేర్లల్ లయినులవలె దెలుపుచుండెడి ద్వైత మతములను శ్రీశంకరభగవత్పాదులవారు ఖం

డించి అద్వైతమతమును ఉద్ధరించియున్న విష యము అద్వైతులు గ్రహించియే యున్నారు.

'నాద్వైతం గురుసన్నిధౌ'' వాక్యరీతిన(గురు) గరిష్ఠపదార్థ మొక టున్నదంటే కనిష్ఠపదార్థ మింకొకటియున్నట్టు లాశబ్దమువలననే దెలియు చుండుటచేత "సర్వ మాత్మైవాభూత్" యను వాక్యరీతిన రెండవపదార్థము లేదని తెలిసే ద్వైతమతములను ఖండించియుండిరి.

"జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినాం."

—నాస్తికులు - ఆస్తికులు—

దేవుడు లేడనువారలు, కలడనువారలు రెండుమార్గములు. కర్మఠులు, నిష్కామకర్మ కామ్య కర్మములను భగవంతునిచే నియోగించ బడియున్నవారలగుట గనుక భక్తు లగుదురు. వీరలందరున్ను ద్వైతమార్గస్థులే. అద్వైతుల యుద్దేశ్య ప్రకారము యీ కర్మఠులగు వైష్ణవ, శైవ, స్మార్తాదులకు సాయుజ్యపదవి లేకపోతే పోగాక! వారివారి భగవదనుగ్రహముచే కష్ట ములు తొలగును గనుక దుఃఖములపాలుగాకుం డా తప్పించుకొగలరు. అందువలన వీరలందరును ఆస్తికులేగదా! ఇది కర్మమార్గము.

నాస్తికులు దేవుడులేడనేవారలే యగుదురు. గనుక అద్వైతులే నాస్తికులు వీరికి అఖండా ద్వైతాత్మ జ్ఞానము కలిగియున్ననూ జగత్సృష్టి వ్యాపార భగవద్వైభవమును తెలిసినవారలు కానిచో నాస్తికు లగుదురు.

ఇది జ్ఞానమార్గము

అయితే కర్మఠులైననూ జ్ఞానముచే తెలిసిన వారలే అయియుండవలెను.

జ్ఞానులైననూ భగవంతుని ఆశ్రయించే వర్తించవలసి యుండును. శివ కేశ వాభేదమును దెలుపువాక్యములున్ను, సాయుజ్యం వినియో గం అను వాక్యములున్ను వైష్ణవసంధ్యావంద నములో లేవుగనుక ద్వైతమతాంతస్థ మధ్వుల కును, విశిష్టాద్వైత మతాంతస్థ వైష్ణవాదులకును సాయుజ్యపదవిని పొందుటకు హక్కు లేదనియు, వారలకు సాలోక్య సామీప్య సారూప్యము లను మూడుస్థానములవరకే పోగలహక్కు కలదనియు, తమకు సాయుజ్యపదవిని పొందుటకు హక్కు కలద నియు అద్వైతమతాంతస్థస్మార్తు లందురు గాని, తమకున్ను హక్కు లేదని అద్వైతులు తెలియజాలరు. అందుకే "అద్వైతం కేచి దిచ్ఛంతి ద్వైత మిచ్ఛంతి చాపరే, పరం తత్వం నజానాతి ద్వైతా ద్వైత వివర్జితం" యను వాక్యము దెలుపుచున్నది.

ఎందుకంటే, యీ దిగువవ్రాసియున్న విష యములలో తగుసమాధానమును జగత్సృష్టివ్యా పార భగవద్వైభవమును తెలిసిన అద్వైతులు కాకుండినచో చెప్పలేరని తలచెదను.

ఆత్మ అఖండ మయినదనియు (అద్వైతము), రెండవపదార్థ ముండుటకు చోటుకూడా లేద నియు, అనగా అంతా ఆత్మయేననియు తెలుసు కొనినవారగుటచేతనే శివకేశవులకు అభేదమును గమనించియుండుటచేత ద్వేషబుద్ధిలేనివారలై విష్ణ్వాలయములవలెనే శివాలయములనుగూడా

భావించి శివాలయములకు వెళ్ళి, శివుని దర్శించి, సేవించి వచ్చుచుండెడి స్మార్తులు మహమ్మదీయుల మసీదులలోనికిని, క్రైస్తవచర్చిలలోనికిని, వెళ్ళి, దర్శించి, సేవించ కుండుటకు కారణమును దెలుపగలిగియుండవలెను.

స్మార్తులు వెళ్ళుతామనిననూ యామహమ్మదీయ క్రైస్తవాదులు వారిదేవాలయముల లోనికి వీరిని రానివ్వరుగదా! ఆ యంతరమేమో తెలిసినవారు కాకుండిరి.

ఒకవేళ పోయిరాగలమని స్మార్తులనిననూ, వారలు రానిచ్చిననూ కడాపటికి ఎందుకు వారలను దర్శించి సేవించవలెనో యావిషయము నయినా చెప్పగలవారలై యుండవలెను.

"బ్రహ్మార్పణం బ్రహ్మహవిః బ్రహ్మాగ్నౌ బ్రహ్మణాహుతం, బ్రహ్మైవ తేన గంతవ్యం బ్రహ్మ కర్మ సమాధినా"

"భోక్తా భోగ్యం ప్రేరితారంచ మత్వా సర్వం ప్రోక్తం త్రివిధం బ్రహ్మ మేతత్"

"అన్నం బ్రహ్మ, అహంచ బ్రహ్మ, భోక్తాచ బ్రహ్మ"మని ఒకబ్రహ్మమే మూడువిధములుగానుండుటచేత దేవ, పితృశ్రాద్ధాలను పెట్టుచున్న కర్త యికను కష్టపడి నేను సంపాదించి పదార్థమును తెచ్చి భోక్తకు పెట్టలేను, నీవే నాకు పెట్టుమని భోక్తతో కర్త అనుటయు, కష్టమైననూ నీవేపెట్టవలె నేనే తినవలెనని భోక్త అనుటయు, మీరిద్దరును నన్నే తినవలెనని జెప్పుకుంటున్నారు మిమ్ముల నిద్దరిని నేనే మింగగలనని అన్న మనుచుండుటయు కలదు.

దెబ్బనుకొట్టేవాడును, తినేవాడును బ్రహ్మమేగదా! ఇప్పుడు అంతా బ్రహ్మమే అయియున్నది గనుక యీ ముగ్గురిలో ఎవడైనా యొకడు శాసకు డున్నాడా లేక యీ ముగ్గురున్ను శాసకులేనా? ఆ ముగ్గురిలో ఎవరి ఆజ్ఞకు ఎవరు లోబడియుండవలెను? ఆజ్ఞచేసినవాడు ప్రభువు, మిగత యిద్దరు బంట్లగుదురు - ఇది ద్వైతభావము.

కాదందురేని — నన్నుఒకేశంటే నిన్ను ఒరే అంటా. ఏమేయంటే ఏమిరాఅంటా. రామమ్మగారంటే, రామయ్యగారంటా. వంట, పాచిపని యిద్దరము చేయవలె. నీ ఎక్కువేమి? నా తక్కువేమి! యని భార్య భర్త ననునట్టుంటుంది.

"ఆత్మానం ద్వేధా పాతయ త్తతః పతిశ్చ పత్నీ చాభవతాం" శ్రుతి. "గురోర ప్యవలిప్తస్య కార్యాకార్య మజానతః, ఉత్పథం ప్రతిపన్నస్య పరిత్యాగో విధీయతే" స్మృతి.

శివుని నెత్తిన విష్ణు వున్నాడు, విష్ణునెత్తిన శివు డున్నాడు, అని తెలియజాలని వారలు మీవలె అటుల నంటుందురు.

"బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున! తాన్యహం వేద సర్వాణి నత్వం వేత్థ పరంతప" యని తమరు తెలిపితిరి.

"ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేర్జున తిష్ఠతి, భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా"

"తేనవినా తృణాగ్ర మపి న చలతి"

"భీషాస్మా ద్వాతః పవతి, భీషో దేతి సూర్యః, భీషాస్మా దింద్ర శ్చాగ్ని శ్చ మృత్యుర్ధావతి పంచమం" ప్రమాణములుకలవు గదా! నీవు దేవు డవు, నేను జీవుడను అనునది నిజమే. బాగానే యున్నది.

"యంత్రస్య గుణదోషేణ యంత్రిణః పురుషో త్తమ, అహం యంత్రం భవాన్ యంత్రీ మమ దోషో న విద్యతే" మ్ముల నెందుకు కష్టపెట్ట వలెనంటే,

"న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః, న కర్మఫలసంయోగం స్వభావస్తు ప్రవర్తతే" యని మీస్వభావమువలన మీరే కష్ట ములపాలైతి రని యంటివి.

అటులైతే, అజ్ఞానమును మానెత్తిన మేమే వేసుకున్నామా? నిత్య, కామ్య, కర్మలను మేమే నియమించు కున్నామా? మా అంతట మేమే పుట్టినామా?

"తథాత్మానం సృజా మ్యహం" యని తమరు దెలుపుచుంటిరి. తమరు దేవుడవే అయి తివి. మేము జీవులమని స్పష్టమేకదా! జీవునికి స్వతంత్ర మెక్కడిది? స్వతంత్రుడు దేవుడు. పర తంత్రుడు జీవుడు పోని,

3-8 "నియతం కురు కర్మ త్వం"

3-19 "తస్మా దసక్త స్సతతం కార్యం కర్మ సమాచర"

ఆసక్తత లేక ఆసక్తునివలె వర్తించు మను టెట్టిది? నిష్కామకర్మంటే ఫలితమును కోరక చేయు టంచురు. అది ఫలాసక్తతయగును. వాస్త వమే. కలిగియున్నపిల్లలుచాలు నికవద్దనిగాని, లేక అసలేవద్దనిగాని భార్యాభర్తలు కలిసినచో పిల్లలు పుట్టరా? కావలెనని కోరి కలసినపుడల్లా పిల్లలు పుట్టుచున్నారా? కృష్ణా! నీవలెనే మేమున్ను స్వతంత్రులమై పుట్టవద్దా?

నాభార్యగాని, నామొగుడుగాని, నాకొడు కుగాని, నా తలితండ్రాదులుగాని చావవలె ననియు, నాకు కష్టములు నష్టములు రావలె ననియు అస్మదాదులము కోరుకొని పుట్టితిమా? మమ్ములను గోతాములో వేసి మూతి బిగియ గట్టి రోకలితో పొడుచుచూ అర్థముగాకుండ పెడవాలున ముక్కు-పట్టుకోమని చెప్పుతావేమి? గర్భోపనిష త్తేమని దెలుపుచున్నది?

లంకలోనున్న సీతామ్మవారు నేను ఎటుల నాథర్తను చేరి సేవించుదునాయని దుఃఖించుట యును, శ్రీరామచంద్ర ప్రభువుగారు సీతచెరను తప్పించుటకు ప్రయత్నించుటయును ఆసక్తత లేక ఆసక్తులవలె దుఃఖించుటలేనా?

ఆసక్తత లేని దుఃఖమైతే కండ్లనీళ్ళు రావు. ఉమ్మితడినైనా రాచుకోవలసినదే.

"శ్రద్ధాహీనాని కర్మాణి
కృతా న్యల్పఫలాని వై"

క్రీడేనంటే అట్టివిషయములు మనకున్న క్రీడలే కాగలవా? వారలు మనకు మార్గదర్శకు లయి చూపుచున్నవారలు గనుక మాయా మానుష చరిత్రులనతగునుపో! మనము మాయా మానుషవిగ్రహులము, మనకు క్రీడకాజాలదు

భోగమే యగును. సుఖములందు సంతోషపడు చున్నాము. కష్టములందు దుఃఖములలో అల్లాడుచున్నాము. శరీర శరీరులనియు, దేహ దేహులనియు, క్షేత్ర క్షేత్రజ్ఞులనియు రెండుగా దెలుపుచూ యిందులోని క్షేత్రజ్ఞునే తిరిగి ద్రష్ట, ఉపద్రష్టలని రెండుగా దెలుపుచుండెను.

మరియు క్షర, అక్షరములను రెండుగా దెలుపుచూ "అక్షరా దపి చోత్తమః" యని మూడవవానిని మళ్ళీ చెప్పుచుండె. మొదటనే మూడుగా చెప్పకూడదా? మూ డంటే ద్వైత భావ మగునని తలచేయెడల రెండనిననూ అద్వైతమునకు విరోధమే.

"యద్యత్ స్పృశ్యతి హస్తాభ్యాం
తత్తదాత్మేతి భావయేత్"

... పశ్యతి చక్షుభ్యాం ...
... శృణ్వతి కర్ణాభ్యాం ...
"సర్వ మాత్మై వాభూత్"

పంచ పాండవులంటే మంచపుకోళ్ళవలె ముగ్గురంటూ రెండువేళ్ళనుచూపిన ట్లుంటున్నది,

9. 19 "సదసత్ చాహ మర్జున!"

13. 13. "అనాదిమ త్పరంబ్రహ్మ
న సత్తన్నాసదుచ్యతే"

13. 3 "క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి
సర్వక్షేత్రేషు భారత"

యను వాక్యరీతిని, నీశరీరమం దుండిన నీవును, నాశరీరమందుండిన నేనును, మిగతశరీరములం దుండిన సకలజీవులును క్షేత్రజ్ఞులమే కదా! అందరమును పరమాత్మ అయిననీవేకదా!

"వే దా హ ం సమతీతాని వర్తమానాని చార్జున, భవిష్యాణిచ భూతాని మాంతు వేద నకశ్చన"

"న మే విదు స్సురగణాః ప్రభవం న మహర్షయః"

యను వాక్యములచే నీకుమాత్రము సర్వము తెలిసియున్నదనిన్నీ ఇతరుల కెవ్వరికిని తెలియదనిన్నీ చెప్పుచున్నావే.

"సువర్ణ మేకం బహుభూషణాని"

బంగారమును కర్తిరించినంత మాత్రమున నీవుతప్ప ఇతరముక్కలన్ని ఇనుపవి యగునా? చందమామను ముక్కలుచేసినచో కొన్నినల్లగా బొగ్గులగునా? జీవులు=అజ్ఞులు, కించిజ్ఞులు ఎటులైరి.

"ఇచ్ఛామాత్రం ప్రభో స్సృష్టి రితి సృష్టౌ వినిశ్చితాః, కాలా త్ప్రసూతిం భూతానాం అన్యంతే కాలచిన్తకాః, భోగార్థం సృష్టిరిత్యన్యే క్రీడార్థ మితి చాపరే."

క్రీడకు, భోగమునకు అంతరము కలదు. సృష్టి రెండు విధముల నున్నది.

కంఠగతం, నాభిగతం. వేషధునివలె.

భో క్త=అనుభవము. భోగశ్చ=క్రీడ. మాం త్రికుడగు పాములవాడు పామును జూచి భయ పడునా? కరిచిననూ భయపడడుగదా! అస్మదా దులము అప్పుడు చచ్చినపామును జూచినా యింకా ప్రాణమున్నదేమో, లేచునేమో యను భయమును పొందువారలమైతిమి.

క్రీడ అనగా—నాటకములో కష్టసుఖములను అభినయించుచున్నవానివంటిది. వశీకృతమా యుడు. భోగ మనగా—కష్టసుఖములను అను భవించుచున్నవానివంటిది. మాయావశ్యుడు.

కాబట్టి జీవులు అనుభవించుచుండువారు. పరమపురుషుడు కష్టసుఖములను అనుభవించు చున్నవానివలె (కృష్ణునివలె) అభినయించు వారు. ఇది ద్వైతభావమే యగును.

సర్వజ్ఞు డగు భగవంతునితో కించిజ్జుడగు జీవుడు సము డెట్లగును? కానివో క్షీరక్షీరన్యా యంబున ఐక్య మెటుల కలుగగలదు? కాకున్న అద్వైత మెటు లగును? దేవు డగు కృష్ణునికి క్రీడ కావచ్చును. కృష్ణేతరుల మగు అస్మదా దులకు క్రీడ ఎటు లగును?

కుంటికాళ్ళవాడు కుంటిగా నడుచునేగాని, మంచికాళ్ళవానివలె ఎటుల నడువగలడు?

మంచికాళ్ళవాడు మంచిగా బాగాను నడువ గలడు. కుంటిగానున్ను అభినయించుటకు నడువ గలడు;

"గతిం ఖర ఇవాశ్వస్యా తార్క్ష్యశ్యేన పత త్రిణః"

భరతు డనెను:—

"ఆత్మా క్షేత్రజ్ఞ ఇత్యుక్తః సంయుక్తః ప్రాకృతై ర్గుణైః, తై రేవ తు వినిర్ముక్తః పర మాత్మే త్యుదాహృతః"

"ఆత్మేంద్రియమనోయుక్తం భోక్తే త్యాహు ర్మనీషిణః" యను వాక్యములరీతిన భోగము కొరకు భూతప్రకృతులతోకూడి జీవాత్మ యైనా డనిన్ని, వాటిని వదలి దూరముగా సాక్షిగా నుండినపుడు పరమాత్మగా నుంటున్నాడనిన్ని తెలుపుచుండగా భోగముకొరకు తాను స్వీకరిం చినవాటిని "నేతినేతి" వాక్యములచే నావి కావని ఎటుల తలచెను? తలచినా డంటే మరచి పోయినాడా? అజ్ఞు డగుచున్నాడుగనుక సర్వజ్ఞ త్వమును కోలుపోవును. లేక క్రీడలో తలచినా డంటే కృష్ణేతరులందరమును భోగసృష్టిలోని వారమై యున్నందున ద్వైతనడకాయె. అద్వైత మెటుల కాగలదు?

"నేతినేతి" వాక్యములచే శరీరాదులు నావి కావు నావికావు అని తలచినది—పరమాత్మా లేక జీవాత్మా? జీవాత్మయనియంటారా, ద్వైత భావమాయె. లేక పరమాత్మయే నని యంటే, యీ కనుబడు శరీరాదు లెక్కడివి?

భ్రాంతి యంటారా? ఎవనికి? పరమాత్మకే నని యందుమేని, అపచార మగును. జీవుని కందుమేని, ద్వైత మగును. అద్వైతార్థ మెట్టిది?

"పురుషస్య కర్తృత్వసుఖదుఃఖాది లక్షణ చిత్తధర్మః క్లేశరూపత్వాత్ బంధో భవతి, తన్ని రోధనం జీవన్ముక్తిః"

"ఆత్మాక్షేత్రజ్ఞ ఇత్యుక్తః సంయుక్తైః ప్రాకృతైర్గుణైః, తైరేవతు వినిర్ముక్తః పరమాత్మేత్యుదాహృతః"

"బంధాయ విషయాసక్తం నిర్మమేతి మమేతిచ, మమేతిబధ్యతే జంతుః నిర్మమేతి విముచ్యతే"

"మనయేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః, బంధాయ విషయాసక్తం ముక్తిర్నిర్విషయం మనః"

మనస్సును విషయాదులప్రక్కకు పోనివ్వక పోతే బంధమే కలుగదని తలచి "అనీశ శ్చాత్మా" వాక్యరీతిన ఆత్మకు భగవంతుడవసరము లేడనియు, భగవంతుడు లేడనియు అద్వైతులు తలచిరి.

"య ఆత్మా, అపహతపాత్మా, విజరో, విమృత్యో, విశోకో, విజిగిత్సో, అపిపాసా, సత్యకామ, సత్యసంకల్పః" శ్రుతి.

భాగవతం-"సుఖదుఃఖంబులు శరీరంబుకుంగాని ఆత్మకు లేవు. ఆత్మ నిత్యుడు" అను వాక్య రీతిన పరమాత్మ జీవాత్మ లనగా-పరమాత్మ వేఁగాక జీవాత్మయున్ను ఆత్మయే!

"ఆత్మా హ్యాకాశవత జీవై ర్ఘటాకాశై రివోదితః"

"యథాజలేజలం క్షిప్తం, క్షీరే క్షీరం ఘృతే ఘృతం, అవిశేషో భవే త్తద్వత్ జీవాత్మపర మాత్మనోః"

"పురత్రయే క్రీడతి యస్తు జీవః"

యను వాక్యములరీతిన జీవుని బద్ధుడుకాడని అఖండాద్వైతాత్మజ్ఞానము లేనందున ద్వైత, విశిష్టాద్వైతులు తెలుసుకోలేరని అద్వైతులు సమర్థించుచు-అందుకు సంచితప్రారబ్ధాది కర్మములవలన నీసంసారబంధంబు జీవునికి కలుగు చున్నదని యొప్పుకొనినయెడల దొలుత నీశ్వ రాంశాసంభూతుండగు నాతని కీసంసారబంధము కలుగనేల యని ప్రశ్న వచ్చునని తలచి, అద్వైతవాదులు "సర్వభూతేషు చాత్మానం యః పశ్యతి స పండితః" యను శ్రుతివాక్యము రీతిన ఎపుడు తనయాత్మతత్వమును బరతత్వమునుగా తెలిసికొనునో యపుడు ముక్తబంధనుడై ముక్తిని జెందు ననుసూత్ర మాతనియందు సార్థకమగు ననియు, సామాన్యమానవుని కట్టి తత్త్వగ్రహణ మలభ్యమనియు, జగన్మిథ్యయనియు భావించిరి గాని, మిథ్య లగు సగుణోపాసన లెందుకో! జీవ భ్రాంతిని విడువుమనిన దెవరినో! అద్వైతమననే మో? శ్రీశంకరభగవత్పాదులవారు చెప్పిన దేమో? చేసిన దేమో? ఆత్మను అఖండ మన నేమో తెలియజాలరు.

"సత్వా ద్రిక్తావ్యక్తావరణశక్తి రాసీత్, తత్ప్రతిబింబం తదీశ్వరచైతన్య మాసీత్"

"అవ్యక్తావరణశక్తి రాసీత్ తత్ప్రతిబింబం తజ్జీవచైతన్య మాసీత్"

యను వాక్యములరీతిన జీవేశ్వరులను కల్పితులని దెలుపుచున్నది. అందుచే స్వతస్సిద్ధముగా స్వయం(ప్రకాశము గల ఆత్మ పదార్థముకంటె అన్యమయిన దని స్పష్టమేకదా!

ఆత్మ=అధ్యాత్మ ప్రత్యగాత్మ లని దెలుపుచున్నది గనుక కల్పితు లగుటచే శాశ్వతులు కాబోరుగనుక "నహి ప్రమాణాం జంతూనాం ఉత్తరక్షణజీవితం, చరమ శ్వాస వేళాయాం యత్కృతం తత్ సదా కురు" యను వాక్యరీతిన ఇప్పుడో, ఎప్పుడో పోయేవారమే గనుక "అప్పుజేసియైన ఘృత మిచ్చు గ్రోలవలయు" నను విష్ణుపురాణవాక్యరీతిన అప్పో? సప్పో? దొంగతనమో? దొరతనమో? ఏలాగైనా సంపాదించి అనుభవించడమే ప్రాప్తకాల మున్నంత వరకు కర్తవ్యము కాగలదుగదా!

పెద్దవ్యాపారమును చేయువారు సాగినంత వరకు తెచ్చి, కట్టుట, పూయుట, మెఱుగుట, పెట్టుట, భుజించుట మొదలగు భోగములను భోగింతురు. వీలుతప్పేయెడల కొంతసొమ్మును దాచుకుని దివాలాఖారమును దాఖలు చేయును కదా! అప్పులవా రేమి బాధించిరి? సర్కారువా రేమి బాధించిరి?

చచ్చేవానికి సముద్రము మోకాలిలోతే యను సామెతను వినలేదా?

తోలుతిత్తి సిశ్వారాంశ (ఆత్మ) సంభూతుండగు నాకని కీ సంసారబంధము కలుగ నేల యను ప్రశ్నవచ్చు నను భయపడవలసిన పని లేదు. కదా!

"అస్మాన్ మాయీ సృజతే విశ్వ మేతత్తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః" తనయాత్మతత్వమును బరతత్వమునుగా దెలిసికొనన యపుడు ముక్తబంధనుడై ముక్తిని జెందుననే యెడల తెలియకున్నంతకాలమువరకు బంధములో పడియున్నవాడేకదా! క్రీడెటు లగును? తాను వేరు, తన ఆత్మవే రను నెడల దేహి, దేహముల వలె ద్వైతినని కగును. కాగంటే అజ్ఞ డెటులాయె? రజ్జుసర్పభ్రాంతి ఉపమానమునుగురించి "రజ్జు రే వేతి చాద్వైతం" రజ్జు వనుగని క్షేత్రజ్ఞుడగు బ్రహ్మ కుపమానము. కాబట్టి గనూ ఆత్మనే భోగమునుపొంది జీవుడైనా నిస్సనాళసి వచ్చుచున్నది. అది అపచారము కాబోదా?

కైవల్యోపనిషత్తు—"పురత్రయే క్రీడతి యస్తు జీవ స్తతస్తు జాతం సకలం విచిత్రం, ఆధారమానంద మఖండబోధం యస్మిన్ లయం యాతి పురత్రయంచ" వాక్యరీతిన విమర్శించగా జీవునికి భోగమగునుగాని క్రీడ కాజాలదు. ఎట్టుల నన "నానాయోనిసహస్రాణి దృష్ట్వాచైవ తతోమయా, ఆహారా వివిధా భుక్తాః పీతాశ్చ వివిధా స్తనాః. జాతస్యైవ మృతస్యైవ జన్మచైవ పునః పునః, అహో దుఃఖోదధౌ మగ్నో న పశ్యామి ప్రతిక్రియాం. యది యోన్యాం ప్రముంచామి సాంఖ్యం యోగం సమాశ్రయే, అశుభక్షయ కర్తారం ఫలముక్తిప్రదాయినం. యది యోన్యాం ప్రముంచామి తం ప్రపద్యే మహేశ్వరం, తం ప్రపద్యే భగవంతం నారాయణం దేవం."

"సోహం భగవళ్ళో చామి తం మాం భగ వాన్ శోకస్య పారం తారయతు" యని దెలుపుచుండుటచేత క్రీడ కాజాల దంటే— మాం డూక్యోపనిషత్ "ఆత్మా హ్యాకాశవ జ్జైర్ఘటాకాశై రివోదితః, ఘటాదివచ్ఛ సంఘాతై ర్జాతా వేత న్నిదర్శనం. ఘటాదిషు ప్రలీనేషు ఘటాకాశాదయో యథా, ఆకాశే సంప్రలీయంతే తద్వ జ్జీవ ఇహాత్మని."

"ఆకాశస్య న భేదోస్తి తద్వజ్జీవేషు నిర్ణయః" యని తెల్పుదురు.

మహదాకాశములోని ఘటాకాశమువలె జీవునిజెప్పేయెడల-పరమపురుషునిలో ఒకభాగము విశ్వమనియు, మిగతమూడుభాగములు విశ్వాతీతమనియు దెలిపినటులను, "బ్రహ్మా నారాయణః, శివశ్చ నారాయణః, శక్రశ్చ నారాయణః" యను వాక్యరీతిన యానారాయణుడే బ్రహ్మ, శివ, ఇంద్రాదులై నట్టును తలచేయెడల పరమపురుషుడు అజ్ఞుడు కాడు గనుక (సమష్టి) అవ్యక్త పదార్థములోనుంచి (వ్యష్టి) వ్యక్తమై వచ్చిన వీ రెవ్వరును జ్ఞానహీనులు కాగూడదు.

లీలగా వర్తించినారందామా యంటే అస్మదాది క్షేత్రజ్ఞులమున్ను నాటకములోనివారివలె వర్తించవలెనుకదా! అటుల లేదాయె. (బంగారు) (చందమామ) విభజించినట్టు చెప్పేయెడల బంగారుకమ్మిలోదే ముక్కగునెడల ఇనపది కాగూడదుగదా! మహదాకాశములోదే ఘటాకాశ మనినట్టు చెప్పక అద్దము లేక జలములలోని ప్రతిబింబమువలె చెప్పేయెడల ప్రతిబింబములు కల్పితము లేగనుక నశించునవే కాగలవు. లేక శుద్ధచైతన్యములో కలిసినట్టు నశించునదిగా జెప్పేయెడల భావిసీళ్ళలో కనుపడిన సూర్యబింబమును గాలముతో తీయుటకు భావిలో గాలమును వేయగా అచ్చట రాతికో, చెట్టుకో, గాలము పట్టుపట్టి రాక తాడు తెగి వెనుకకు వెల్లికలగా పడి, పైన జూచి ఆకాశానికి పోయి అతుకుకున్న దన్నట్టుండును. భావిలోది పైకి రానే లేదుకదా! కాబట్టి మనను ఏకపాద్విభూతిలోనికి పంపిన దెవరు? అజ్ఞానమును పైనవేసిన దెవరు? మనకు మసిబూసిన దెవరు? కర్మలచే వర్తించు మని శాసించిన దెవరు? సుఖములపాలుచేసిన దెవరు? త్రిపాద్విభూతికర్త శాసకు డగుచున్నాడు. (ఉపద్రష్టగుచున్నాడు) ద్రష్ట = పురుషః ప్రకృతిస్థోహి భుంక్తే ప్రకృతిజాన్ గుణాన్, కారణం గుణసంగోస్య సదసద్యోనిజన్మసు"యని తెలుపుచుండెను గనుక జీవునికి ద్వైతనడకే.

"నకర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః" యను వాక్యమును అబద్ధ మనవలసి వచ్చెను. అనదగునా? ద్వైతభావము కాబోదా? అద్వైతభావ మెట్టిది?

అద్వైతతత్వమును నేను ఆక్షేపించజాలను, శ్రీ శంకరభగవత్పాదులవారి అద్వైతభావము బాగానే యున్నది. మీరలు గ్రహించజాలరైతిరి.

ప్రత్యగాత్మను (స్వయంప్రకాశముగల పరమాత్మవలెనే)ప్రకాశము కలదనియు, యీప్రత్యగాత్మ పరమాత్మలో క్షీరక్షీరన్యాయంబున కలియగలదనియు ఐక్యమును చెప్పుదురు. "సర్వమాత్రె వాభూత్" యను వాక్య మనుసరించి సర్వమూ పరమాత్మయే అయియుండగా యీ ప్రత్యగాత్మ ఎక్కడిదది? ఇది యుండుటకు చోటెక్కడ? "ఏక మే వాద్వితీయం బ్రహ్మ, నేహ నా నా_స్తి కించన" ప్రతిబింబనుంటే కల్పిత మగునుకదా! సత్యపదార్థ మెటుల కాగలదు? పోనీ, ప్రతిబింబం భావినుండి గాలముతో తీసిన ట్టుంటుంది.

"మరు, శుక్తి, స్థాణు, స్ఫటిక=జల, రౌప్య, పురుష, రేఖాదివతు,

కుందేటికొమ్ము, వంధ్యాపుత్రుడు, గంధర్వ నగరం.

ద్వాదశాక్షరి = యీవృత్తబట్టబయలేమీ లేదు.

పంచదశాక్షరి = కలలో తోచే శరీరా లేలాగో అలాగేను.

షోడశాక్షరి = మూలం లేని యీగు రైరిగే శక్తి మేమి లేదు.

"నారాయణా బ్రహ్మ జాయతే" చచ్చును.

"బ్రహ్మ నారాయణః" జ్ఞా లెటు లైరి? జాగ్ర = యథా మాయామయో జీవో;స్వప్న= యథా స్వప్నమయో జీవో జాయతే మ్రియతే పిచ; సుషుప్తి = ? మొదలగు ఉపమానము లన్నియు రజ్జుసర్పభ్రాంతివంటివే. ఆ భ్రమను పొందినవా డెవ డనిన జవాబులు చెప్పజాలనివే. జగన్మిథ్య యని నటుల దెల్పుదురేగాని జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలలో సహా భయముచే గుండె చెదరి చచ్చినవారెందరో కలరు – "సింహస్వప్నం" – శరీరమును విడిచి (చచ్చి) పోయిన వాడు శరీరే (ఆత్మయే) కదా! క్షేత్రజ్ఞుడే!

కొందరద్వైతులు తానేభగవంతుడనని తెలుసుకున్నవానికి భగవంతునితోగాని, భక్తితోగాని, భాగవతునితోగాని, భక్తునితోగాని యవసరము లేదనుమాట దృఢముగా చెప్పుచూ తానే భగవంతుడనని దెలుసుకున్న జ్ఞానికైననూ భక్తికలిగే యుండు నని యందురు.

మా నియోగి 1 బి, 122 ప్రకటనలను చూడవలసినది.

తనయందే తనకు భక్తియున్నదంటే తన కాళ్ళకు తాను మ్రొక్కుకున్నట్టుకాదా! తన ఆత్మనే స్తుతిచేసుకున్నట్టుకాదా! యని యంటే లోకులకొరకు భక్తునివలె కానంబడుచుండుటే గాని (భక్తి అనగా నెట్టిదో తెలుసుకోలేక "సమాధిసమవిజ్ఞేయ భక్తి రిత్యభిధీయతే" "స్వస్వరూపానుసంధానం భక్తిరిత్యభిధీయతే" యను వాక్యములరీతిన సమాధిలోనుండుటే భక్తి అనునట్టివాక్య మని యందురు) భక్తితో గాని, భగవంతునితోగాని వానికి కావలసిన దేమియు లే దందురు. అయితే లోకమును

మోసపుచ్చుటకా యని యంటే జవాబును చెప్పరు. పైగా కోపపడి బల్లపగుల గుద్దుదురు. సాధనచతుష్టయాదిసంపత్తి మీకు లేదుగనుక మీకు తెలియదని యందురు. గాని, యావిధానము నాస్తికాద్వైతమత మగుచున్నదనియు, ఆస్తికాద్వైతమతభావము కాబోదనియు "మాయావాద మసచ్ఛాస్త్రం ప్రచ్ఛన్నం బౌద్ధ ముచ్యతే" వాక్యరీతిన మాయావాద మగుచున్నదనియు, శ్రీశంకరభగవత్పాదులవా రుద్ధరించిన అద్వైతమతము కాదనియు తెలుసుకోజాలరు. ఎటులంటే—

"ఆర్తో జిజ్ఞాసి రర్థార్థీ జ్ఞానీచ భరతర్షభ" "జ్ఞానీత్వాత్మైవ మే మతం" "తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తి ర్విశిష్యతే" "తైలధారావచ్ఛిన్నమైనభక్తి" (జ్ఞానం) యను మొదలగువాక్యములను గ్రహించరు. జ్ఞానికైనను భక్తి యుండే యుండవలెను.

మా నియోగి 168, 169 ప్రకటనలను చూడవలసినది,

భక్తి అనగా ప్రేమ. ప్రేమ ఎవనియందు అంటే భగవంతునియం దనవలెను. అటులైన భగవంతు డొకడు, భక్తు డొకడు అగునుగనుక ద్వైతభావ మగుచున్నది. తానేభగవంతుడనని యంటే భగవంతుడు వేరుగా లేడుగనుక అద్వైతమే కాగలదు. గాని, నాస్తికమగుచున్నది. అందుకే అద్వైతమతోద్ధారకులగు శ్రీశంకరభగవత్పాదులవారు నాస్తికములో పడకుండగలందులకై ద్వైతమతఖండనమేగాక నాస్తికమును కూడా ఖండించియున్నారు.

ఆయభిప్రాయమును కామరాజు కోటీశ్వరశర్మగారు గమనించి ద్వైతాద్వైతినని పత్రికలలోనున్న, గ్రంథములందునను ప్రకటించుచున్నారని తలచి వారికి కొన్నివిషయములలో మా నియోగి ప్రకటనలను పంపుకున్నందులకు వారు జవాబులనివ్వక (నివ్వజాలక)-'రసికజన వాక్కలహము సుభాషణ మనియు, అరసికజన సంభాషణము వాక్కలహ మనియు' మా ప్రకటనలు కోటీశ్వరశర్మగారికి చేరియున్న వని తెలిసియున్నవారలు ఏమి జవాబు నిస్తి రని కోటీశ్వరశర్మగారిని అడుగగా చెప్పినారని వచ్చి మాకు వారలు చెప్పియుండిరి.

మొగ్గ అంకురించినదేగాని, స్వధర్మమును వదలి వర్తించుటచే పుష్పమై వికసించ లేదాయె. "పురత్రయే క్రీడతి యస్తు జీవః" యను వాక్యమును అబద్ధమంటావా యని యందురేమో! అబద్ధ మనజాలము. క్రీడ ఎటు లగునని యంటిని. అనగా జీవాత్మకు క్రీడగునుగాని, జీవభూతమునకు క్రీడ కాబోదు. భోగ మనవలెను. ఎటులనిన—"సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని" భూతమును ఆత్మయు కలసి యొకటిగా నున్నది.

ఆత్మతో కూడుకుని వ్యవహరించుభూతము= జీవభూతము — భూతముతో కూడుకుని వ్యవహరించు ఆత్మ = జీవాత్మ యగును. భాగవతం ద్వితీయములో "ద్రష్ట, దృక్కు, దృశ్యం— నీ మూటిలో నొకటిలేకున్న నొకటి కానరాదు. నీత్రితయం బెవం డెరుంగు నతడు సర్వలోకాశ్రయుండై యుండు" నని తెలుపుచున్నది.

"3–1=1 శే.

మూడుమూడుగానున్ననూ యొకటే.

"అధిష్ఠానం తథా కర్తా కరణంచ పృథగ్విధం, వివిధాచ పృథక్చేష్టా దైవం చాత్రతు పంచమం" యీ అయిదుల్లో ఏదిలేకపోయినా వ్యవహారమునకు భంగమే. కాబట్టి ప్రతిబింబము కూడా నశించునది కాదు. (అధికారపదవి గల పురుషునివలె) శరీరము, శరీరి, అధికారము "త్రిషు ధామసు యద్భోజ్యం భోక్తా భోగశ్చ యద్భవేత్, తేభ్యో విలక్షణ స్సాక్షీ చిన్మాత్రోహం సదాశివః" "మయ్యేవ సకలం జాతం మయి సర్వం ప్రతిష్ఠితం."

జగద్వ్యాపారనిమిత్తమై "తా సనేకముగా, ఆ యనేకములు తానుగాక ముక్కుకు త్రాళ్ళు పొడిచిన పశువులంబోలి ప్రజాపతులనుసహా విశ్వసృష్టినామంబుల నియంత్రితులను జేసి బంధించి అహంకారము లొదిలి తపించునపుడు తిరిగి ముక్తులనుగా జేయుచు తానన్నియు గుర్తెరిగి పరులకు లక్షితంబుగాక తనకు లక్షితంబైనట్టి తత్వముతో క్రీడించుచుండె. "యామాసామాయ" "గౌడపాదీయకారికా" 25, 26, 31, అనంతం 9 = 4, 5. "మయా తత మిదం సర్వం జగదవ్యక్తమూర్తినా, మత్‌స్థాని సర్వభూతాని న చాహం తే ష్వవస్థితః" "నచ మత్‌స్థాని భూతాని పశ్య మే యోగ మైశ్వరం, భూతభృన్నచ భూతస్థో మమాత్మా భూతభావనః" "మమ మాయా దురత్యయ" "నెరినిజతత్వము నెరికి నిర్ణయమొందగనీడు, మేరువునుబోలె కొందరికి దయాకృతిజూపు, జూపి తన్నెరిగితిమన్న మాయ ఘటించు అహంకృతి బాసి భక్తిమై సరమరలేనివానికి నిరంతరముగా గనుపట్టు భూవరా!"

"నీగృహాంగణభూమి నిటలంబుమోవంగ మోదించి నిత్యంబు మ్రొక్కడేని, నీమంగళస్తవనికరవరంబులు పలుమారు నాలుకబలుకడేని, నీయధీనంబుగా నిఖిలకృత్యంబులు ప్రియభావమున సమర్పింపడేని, నీపదాబ్జంబుల నిర్మలహృదయుడై చింతించి మక్కువ జిక్కడేని, నిన్ను చెవులార వినడేని నీకుసేవజేయ రాడేని బ్రహ్మంబు జెంద గలడె? యోగియైన తపోవ్రతయోగియైన, వేదియైన మహా తత్వవేదియైన."

"మమమాయా దురత్యయా" యని జెప్పి, "మా మేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతి తే"

"సీ॥ నీభక్తు లగువారు నీకు రూపము దెల్పి బొగడుచుందురు ప్రేమ లతిశయిల్ల (యది ద్వైతభావ మాయె), నీకు రూపముయొకటి బలుకుదమంటినా సకలరూపములు నీవెయై గాన బడును, సకలము నీవని జెప్పుదమంటినా నాకు స్థానములేకపోవుచుండె, నేనె నీ నని బలుకుదమంటినా అజ్ఞానమునకు నేను లోబడుట యెట్లో (నాస్తికుండను కావలసి యొచ్చె), నేను నీవును యొకటిగా జూడకున్న, ఐక్యమున కవకాశముండ దయ్యె, నీవు నేనును కలసి యొకటైన భావ, మెద్దో దెల్పు మోదేవ! దేవేశ! దేవదేవ!"

"సీ॥ నీ వీక్షణములేక కదలదు నెద్దియు కదలి నహో నది స్వతంత్రమగును, నీవు యంత్రికుడవు నే నెంత్ర టంచును దలచి యుందుము మేము దేవదేవ!, మీకర్మము మీది నే నేమి చేసితి మీకు యపకారి కాదు నేను, యనుచు దెలిపితివి గాని "తేనవినా తృణాగ్ర మపి న చలతి" యనుట యెట్లు, సకలంబు నీవయై నీవు సకలముగాక వెలుగుట నీమాయ నడకయయ్యె, దెలుపకు న్నను సందేహ మొదలదయ్యె, గాన బోధించు మో రామ! దేవ శరణు."

విశిష్టాద్వైత మన వైష్ణవులదని భావించుట కాదు. భగవతత్వమునందుగల వైభవనడకను తెలిసిన అద్వైతమతమని గమనించవలెను.

విశిష్ట అద్వైతము=విశిష్టాద్వైతము.


"ఏవాఏతదక్షరం గార్గ్య విదిత్వాస్మాల్లోకా త్ప్రైతి సకృపణః" యను శ్రుతివాక్యము.

అక్షరపదార్థముయొక్క వైభవమును తెలుసు కోకనే సాయుజ్య (ఐక్యము) పదవిని పొంద కోరువారు అనగా యేలాటిసంశయములను తీర్చగల భగవదనుగ్రహమును పొందజాలనివారు గమ్యస్థానమునకు చేరినను, పునరావృత్తిరహిత శాశ్వతబ్రహ్మలోక నివాసమునకు జేరి, "సమోదతే మోదనీయంహి లబ్ధ్వా" యనుశ్రుతివాక్య రీతిన పరమానందముతో కూడిన పరమాత్మతో కలసి పరమానందమును పొందజాలరని వేదమే తెలుపుచున్నది.

పండితులు పై సంశయములను దీర్పించుదు రని కోరుచున్నాను.

ఎవరును దెలుపకపోయినను కోరేవారికి మా నియోగి ప్రకటనలే తీర్చగలవు.

జగత్సృష్టి వ్యాపారకభగవద్వైభవమును తెలుసుకోలేని అఖండాద్వైతాత్మజ్ఞానము కలవార లైనందుననే కర్మఠులగు భారతీయులు అస్పృశ్యతా నివారణాది విధివిరుద్ధధర్మములకు పాలై భరతఖండమును భారతీయులును యిప్పుడు భ్రష్టులై యుంటున్నారని సర్వులును తెలుసుకో వలసినది.



ఈ వ్యాసమునందలి భావముల బాధ్యత లన్నియు వ్యాసకర్తగారివే గాని, సంపాదకుల కే మాత్రమును సంబంధము లేదు.

శ్రీపాదతీర్థమును మూడుపర్యాయములు తీసుకొనుట హెచ్చుమంది యాచారము. రెండుపర్యాయములు తీసుకొనుట కొందరి యాచారముగ నున్నది. ఇపుడు రెండుపర్యాయములు తీసుకొనుటలో గల ప్రమాణ శ్లోకముల నీ క్రింద నిచ్చుచున్నాము.

శ్రీపాద తీర్థ స్వీకరణ ప్రమాణాని

శ్రీ అహిర్బుధ్న్య సంహితాయాం

శ్లోకములు	తాత్పర్యము
భగవద్భక్త పాదాంభో జని సంస్పృష్టవారితు దివసే దివసే సేవ్యం ద్వేధా విష్ణుపదాశ్రయైః.	శ్రీవిష్ణుపదపద్మముల నాశ్రయించిన శ్రీవైష్ణవులెల్ల రను ప్రతినిత్యము స్వాచార్యులయొక్కయు, తత్సమాన భాగవతోత్తముల యొక్కయు శ్రీపాదతీర్థము రెండేసి పర్యాయములు తీసుకొనుచుండవలెను.
విష్ణుపాదాబ్జసంసక్తమానసానాం మహాత్మనాం పాదవారి ద్విధాపేయం సాత్వికై ర్వీతకల్మషైః.	కర్మవినిర్ముక్తులు కోదలచు సత్పురుషులు శ్రీవైష్ణవు లగు మహాత్ముల శ్రీపాదతీర్థమును రెండేసిపర్యాయములు లుచొప్పున ప్రతినిత్యమును తీసుకొనుచుండవలయును.

విష్వక్సేన సంహితాయాం

శ్రియఃపతి పదాంభోజసంగినా మమలాత్మనాం అంఘ్రిసంస్పృష్టసలిలం ప్రత్యహం ద్విఃపిబేత్సుధీః	బుద్ధిమంతులు శ్రీమన్నారాయణుని పదపద్మముల నాశ్రయించిన పరమైకాంతులయొక్క శ్రీపాదతీర్థమును ప్రతినిత్యము రెండేసి పర్యాయములు చొప్పున తీసుకొను చుండవలెను.
పద్మనాభప్రియాంఘ్ర్యంభో జని సంబంధిజీవనం పేయమేవ ద్విధా ప్రోక్తం పరమైకాంతినిష్ఠితైః	పరమైకాంతులగు శ్రీవైష్ణవులందరును శ్రీమహావిష్ణు భక్తులయొక్క శ్రీపాదతీర్థమును ప్రతినిత్యము రెండేసి పర్యాయములు తీసుకొనుచుండవలెను.
పారాశర్యప్రభృతయో నారదాదముఖేరితం త్రేధా తు కమలానాథ పాదవారిని షేవణం	శ్రీమన్నారాయణుని శ్రీపాదతీర్థమును ముమ్మారు తీసుకొనవలయునని నారదాదులు తెలిపిరి. దీనిని వ్యాస మహర్షి మున్నగువారలు
శ్రుత్వా తథైవానుష్ఠానంచక్రు రాత్మహితైషిణా త్రేధా చతుర్ధా దశధా పంచధా సప్తధాతథా	విని వారందరు తమ యాత్మోజ్జీవనము నిమిత్తమై ముమ్మారు - నాలుగుమారులు - అయిదుమారులు - ఏడు మారులు - పదిమారులు యిటుల స్వీకరించిరి.
ఏవం నిశ్చిత్య మనసా ద్విః పిబేత్ ప్రత్యహం సుధీః॥	ఈ విషయమును మనసా విశ్వసించి బుద్ధిమంతుడు ప్రతినిత్యము రెండేసి పర్యాయములు చొప్పున శ్రీపాద తీర్థమును తీసుకొనుచుండవలయును.

శ్రీ రామాయణము

శ్రీరామాయణమునకు మూడుదృక్పథములు గలవు. ఇది ఇతిహాసము, కావ్యము, వేదోపబృంహణము. ఇతిహా=పూర్వవృత్తం, ఆస్తే అస్మిన్నితి=ఇతిహాసః – అనగా వెనుకజరిగిన చరిత్రను చెప్పెడుగ్రంథము. కావున ఇందలికథలనే ప్రధానముగా గ్రహించుట ఒకదృక్పథము. ఇది కేవలము పామరప్రపంచమునకును చారిత్రిక విమర్శకులకును ఉపయోగించు విధానము. ఇది ఇతిహాస దృక్పథము.

రెండవది కావ్యము. కావ్యము కాంతాసమ్మితము. అనగా – భార్య భర్తతో 'ఇది నాకు యిష్టము, దీనిని తెచ్చియిమ్ము' అనిచెప్పకయే తన హావభావములు అలంకారములు వ్యంగ్యోక్తులు మొదలగువాటిచేతను అన్యాపదేశములచేతను భర్తమనస్సునాకర్షించి తనయభీష్టమును సాధించుకొనురీతిని కావ్యమున్ను అర్థాలంకారములు, శబ్దాలంకారములు, వ్యంగ్యార్థములు మొదలగు వాటితో పాఠకుని కర్తవ్యాభిముఖునిగావించును. కావున రామాయణపాత్రలందరివలనను మనము గ్రహించదగిన పెక్కు మానవసామాన్యధర్మము లీకావ్యమునందు గలవు. ఇది కావ్యదృక్పథము.

ఇక మూడవది ఉపబృంహణదృక్పథము. ఉపబృంహణ మనగా – ఉపనిషదర్థములను సుబోధకముగా నుదాహరణములతో బోధించుట.

"ఇతిహాస పురాణాభ్యాం వేదార్థోపబృంహణమ్" అనగా ఉపనిషత్తులయందలి యర్థమును ఇతిహాసములు పురాణములద్వారా వివరించవలెను. కావున ఎట్టివేదాంతార్థముల నీ కావ్యము యెట్లువివరించుచున్నది అను దృష్టితో రామాయణము నారయుట ఉపబృంహణ దృక్పథము.

ఈ మూడు దృక్పథములను సమష్టిగను వ్యష్టిగను వ్యాసరూపమున క్రమముగ నీ పత్రికయందు వివరింప దలంచుచున్నాము.

ఇతిహాసదృక్పథము

బాలకాండము

— రామాయణావతరణము —

ఒకనాడు నారదుడు యదృచ్ఛగా వాల్మీకి యాశ్రమమునకు విచ్చేసెను. వాల్మీకి యాతనిని సమ్మానించి "యీలోకమున నిక్కాలమున సకలసద్గుణరాశియగు మానవుడెవ్వ"డని ప్రశ్నించెను. "అట్టివాడు ఇక్ష్వాకువంశమున దశరథ చక్రవర్తికి జనించిన శ్రీరామచంద్రుడే"యని యాయన సెలవిచ్చెను. వాల్మీకి ఆ శ్రీరామచంద్రుని చరిత్రమును తనకు సెలవీయుమని నార

దుని ప్రార్థింప నాతఁడాతని కా చరిత్రమునంతను సంగ్రహముగ సెలవిచ్చి తనదారిని వెడలిపోయెను.

వాల్మీకి నారదుని పూజించి సాగనంపి తన శిష్యుడగు భరద్వాజునితో మాధ్యాహ్నిక కృత్యముల నిర్వహించుకొనుటకై తమసానదీతీరమున కేగెను. అప్పటి కింకను స్నానసమయము కాకపోవుటచే నటునిటు పర్యటింపదొడంగెను. అంత నచ్చట నొకబోయవాడు మిథునముగా సంచరించు కొంగలలో మొగపక్షిని చంపివేసెను. అది భూమిపై బడి విలవిలకొట్టుకొనుట వాల్మీకి కంటబడెను. దయామయుడగు నాఋషి కోపావేశమున “నీ వచిరకాలమున మరణింతువుగాక!” యని శపింప నది శ్లోకరూపమున వెలువడెను. అంత నాముని మహాశ్చర్యముతో నాశ్లోకమును తనశిష్యునకు చెప్పి దానిని స్మరించుకొనుచునే స్నానాద్యనుష్ఠానములను నిర్వహించుకొని పర్ణశాలకేగెను. ఆహ్నికకృత్యముల నెట్లో యొక విధమున నిర్వహించుకొని సావకాశముగ కూర్చుని నీశ్లోకావిర్భావమునుగూర్చి యాశ్చర్యముతో నాలోచించుచుండగ చతుర్ముఖు డట సాక్షాత్కరించి యాతనిచే సమ్మానింపబడి ఆశ్లోక మట్లు తనసంకల్పముచేతనే ప్రవర్తించినదనియు, నారదునివలన యాతఁడు వినిన రామాయణము నంతను అట్టివృత్తములతో సమగ్రముగ రచింపుమనియు ఆనతిచ్చెను. అట్లు రచించుటలో రామాయణపురుషుల సదస్యవృత్తాంతములుగాని రహస్యవృత్తాంతములుగాని ఆతనికి కరతలామలకములై గోచరించుననియు, ఆతనికావ్యమున లేశమైన నసత్యమున కవకాశ ముండదనియు నాప్రబంధ మెంతకాలము లోకమున వ్యాపించియుండునో అంతవరకు నాతడు బ్రహ్మలోకమున నివసించుననియు వరమిచ్చి వేంచేసెను. వాల్మీకి యాతనియాజ్ఞను శిరసావహించి ఈకావ్యమును రచించెను.

—♦ బాలకాండము ♦—

సరయూనదీ తీరమున కోసలదేశ మొండుండెను. అందు జగద్విఖ్యాతమై, మనువుచే నిర్మించబడిన అయోధ్యయను సువిశాలమైన పట్టణమొకటి కలదు. ఆపట్టణమంతయు సమస్త నాగరిక పరికరములతో నలరారుచుండెను. ఆపట్టణము నిక్ష్వాకుకులభూషణుడగు దశరథుడను రాజోత్తముడు న్యాయమార్గమున పాలించుచుండెను. ఆతని సమయమున నాపట్టణమందు ధనవిహీనులుగాని, విద్యావిహీనులుగాని, నాస్తికులుగాని, అనాగరికులుగాని లేకుండిరి. ఎవరి వర్ణాశ్రమధర్మములను వారు పాలించుచుండిరి. ఈ రాజునకు ధృష్టి, జయంతుడు, విజయుడు, సిద్ధార్థుడు, అర్థసాధకుడు, అశోకుడు, మంత్రిపాలుడు, సుమంత్రుడను నెనమండ్రుగురు లౌకికమంత్రు లుండిరి. ఈ సుమంత్రుడే యాతని సారథ్యమును గూడ జేయుచుండెను. వసిష్ఠుడు, వామదేవుడు, సుయజ్ఞుడు, జాబాలి, కాశ్యపుడు, అనువారు వేదవేదాంతపారంగతులగు వైదికమంత్రులగు మునిపుంగవులు. అందు వసిష్ఠుడు, వామదేవుడును రాజున కిష్టులగు ఋత్విక్కులు.

వీరిలో వసిష్ఠుడు కులగురువును, పురోహితుడు గనుకూడ నుండెను.

దశరథుడు తన కఱువదివేల సంవత్సరముల వయస్సున్నను మూడువందలకు మించిన భార్య లున్నను పుత్రులు లేకపోవుటచే మిక్కిలి చింతిం చుచు సుమంత్రునితో నాలోచించెను. ఆతడు పూర్వము దశరథునకు పుత్రోత్పత్తినిగూర్చి సనత్కుమారుడు ఋషులతో జెప్పిన విధానము నీవిధముగ నుపదేశించెను.

"కాశ్యపునికుమారు డగు విభండకునకు ఋష్య శృంగుడను పుత్రుడు గలడు. ఆతడు తనతండ్రిని, అతనిశుశ్రూషను దప్ప వేఱొండు దేనినిగాని యెఱుగకుండెను. ఆసమయమున నంగదేశము లను రోమపాదు డేలుచుండెను. దశరథు డాతనికి శాంత యను తనయౌరసపుత్రికను దత్తత చేసెను. ఒకసమయమున నాతని యధర్మపరిపా లనముచే ఘోరమగు అనావృష్టి ప్రబలెను. తత్పరిహారమునకై ఋష్యశృంగుని రప్పించుమని పెద్దలానతిచ్చిరి. అందులకు రోమపాదుడు నిపు ణులగు గణికలనాపంపెను. వారు తమయౌవ నముచేతను, గానన్యైపుణ్యముచేతను, మిష్టాన్న ప్రదానముచేతను స్త్రీపురుషవిభాగ మెఱుంగని యాఋష్యశృంగుని లోబరచుకొని పట్టణము నకు దోడితెచ్చిరి. వెంటనే సువృష్టిలంభించెను. రోమపాదుడు ఋష్యశృంగునకు శాంతనిచ్చి వివాహముచేసి తన పట్టణమున నుంచుకొనెను. ఆతనిని రప్పించి పుత్రకామేష్టిసల్పిన నీకు నలు గురు పుత్రులు జన్మింతురు" అని చెప్పెను.

దశరథు డందులకు మిక్కిలిసంతసించి తనమం త్రులనందరను పిలిపించి వసిష్ఠుని పురస్కరించు కొని ఋష్యశృంగుని సహాయముతో ముమ్మొం దశ్వమేధమును, పిమ్మట పుత్రకామేష్టిని చేయ నిశ్చయించెను. ఋష్యశృంగుడు సగౌరవముగ రప్పించబడెను. వసంతఋతు వాసన్నమయ్యెను. సమర్థులగు నంగరక్షకులతో గుఱ్ఱము విడువ బడెను. ఒక సంవత్సరమునకు నిర్విఘ్నముగ నాయశ్వము తిరిగి వచ్చులోపున సరయూనది కుత్తరతీరమున కుల్రకమముగ విడిదిగృహము లేర్పరుపబడెను. ఆ ప్తబంధు మిత్రాదులందఱు రప్పింపబడిరి. యజ్ఞసంభారములన్నియు సంపా దింపబడెను. శుభశోభనేముహూర్తే వసిష్ఠ ప్రముఖులగు మునిపుంగవులతో దశరథచక్రవర్తి ఋష్యశృంగుని పురస్కరించుకొని యజ్ఞవాటి కను ప్రవేశించి పుత్రకామేష్టిని ప్రారంభించెను. ఋత్విక్కులును, ఆగంతుకులును, నాగరులును, జానపదులును లెస్సగ సత్కరింపబడిరి. బ్రహ్మ విష్ణు మహేశ్వర ప్రముఖ దేవబృందమంతయు తమతమ హవిర్భాగములను స్వయముగ పరిగ్ర హించుటకై యజ్ఞమంటపమునకు విచ్చేసిరి. అదే సమయమున బ్రహ్మాదిదేవతలందరును తమను రావణబారినుండి తప్పింపు మని శ్రీమహావిష్ణు వును శరణుజొచ్చిరి. అంత నాతడే దశరథచక్ర వర్తికి పుత్రుడనై జన్మింతుననియు, దేవతలంద ఱును తమతమ యంశలతో తనసహాయార్థమై మహాశూరులగువారలను వానరాది రూపము లతో పుట్టింపుమనియు నాదేశించెను. దేవతలం దఱును నిందుల కియ్యకొని తమయజ్ఞభాగముల

గ్రహించి తమతమ వసతుల కేగిరి. ఇంతలో నగ్నివేదికనుండి యగ్నిహోత్రుడు దివ్యాభరణ భూషితుడై పాయసపూర్ణమగు స్వర్ణపాత్రతో నావిర్భవించి దానిని దశరథునకు సంతానార్థమై యాతని భార్యలకొసంగుమని యందించి యంతర్ధానమయ్యెను. దశరథుడు మహానందముతో దానినందుకొని సగము కౌసల్యకును, నాల్గవ భాగము సుమిత్రకును నొసంగి మిగిలిన నాల్గవ భాగమును రెండుభాగము లొనరించి తిరిగి సుమిత్రకొకభాగమును, కైకకొకభాగమునొసంగెను. పిమ్మట నొక సంవత్సరము కడచిన పిదప చైత్ర శుద్ధనవమినాటి పునర్వసునక్షత్రమున కర్కాటక లగ్నమందు సకలశుభగ్రహసంపత్తితో కౌసల్యకు పుత్రుడు జనించెను. పిమ్మట పుష్యమియందు కైకేయి కొకపుత్రుడును, ఆశ్లేషనక్షత్రమున సుమిత్ర కిద్దఱు పుత్రులును జన్మించిరి. ఆసమయమున నాకసమున దుందుభులు మ్రోగెను. పుష్పవృష్టికురిసెను. గంధర్వులు నృత్యముచేసిరి. దశరథుడుమిక్కిలిసంతసించి పుత్రులకు జాతకర్మలనుగావించి, బ్రాహ్మణులకనేకదానములు గావించెను. పదునొకండవదినముగకులగురువైన వసిష్ఠ మహర్షి వారికి క్రమముగ రామ, భరత, లక్ష్మణ, శత్రుఘ్నులని నామములనుంచెను. సకాలమున వారి కక్షరాభ్యాసమును, పిమ్మట ఉపనయనమును గావించి వారిని వేదవేదాంగపారంగతులనేగాక రాజవిద్యానిష్ణాతులనుగూడ గావించెను. లక్ష్మణుడు శ్రీరామచంద్రుని, శత్రుఘ్నుడు భరతుని ప్రేమించి నీడవలె ననుగమించుచుండిరి. ఇట్లీ బిడ్డలు నలుగురును దినదినాభివృద్ధినిగాంచుచు ప్రజల యభిమానమును చూరగొనుచుండిరి.

శ్రీరామచంద్రు డవతరించుతరికి శ్రీమన్నారాయణునియాజ్ఞానుసారముగ ఋషులు, సిద్ధులు, విద్యాధరులు, ఉరగులు, చారణులు మొదలగువారు ముఖ్యులగు అప్సరసలయందును, గంధర్వస్త్రీలయందును, యక్ష పన్నగ కన్యలయందును, కిన్నర వానరాదిస్త్రీలయందును అప్రమేయ బల పరాక్రమములు గల వానరులను సృజించిరి. అందు దేవేంద్రుడు వాలిని, సూర్యుడు సుగ్రీవుని, బృహస్పతి తారుని, కుబేరుడు గంధమాదనుని, విశ్వకర్మ నళుని, అగ్ని నీలుని, అశ్వినీకుమారులు మైందద్వివిదులను, వరుణుడు సుషేణుని, పర్జన్యుడు శరభుని, వాయువు ఆంజనేయులను పుట్టించిరి. జాంబవంతు డింతకెన్నడో పూర్వమే బ్రహ్మ ఆవలించగా నాతనినోటినుండి ఆవిర్భవించెను. వీరందరును కామరూపులు. తమతమ తండ్రుల శక్తిసామర్థ్యములనన్నిటిని కలవారు. కొండలను పిండిచేయు బలము కలవారు. సింహశార్దూల గజాది మృగముల నవలీలగా బంధించు ధైర్యసాహసములు వీరికి మెండు. వీరిలో కొందరు సూర్యసుతు డగు సుగ్రీవుని, మరికొందరు ఇంద్రపుత్రుడగు వాలిని ఆశ్రయించుకొని యుండిరి. మరికొందరు నలుని, నీలుని, హనుమంతుని ఆశ్రయించియుండిరి.

(సశేషం)

దర్శనములు

ఉత్పత్తి

బ్రహ్మాదిపిపీలికాపర్యంతము సుఖాభిలాష స్వాభావికము. ఇది యెంత స్వాభావికమో ఆ సుఖము దుఃఖమిశ్రమమైయుండుటయు అంతియ స్వాభావికము. దుఃఖ మనగా వాస్తవసుఖమును వాస్తవముగను, పరిపూర్ణముగను అనుభవింపకుండ నాటంకపఱచు బంధమే. ఇట్టిబంధమునుండి విడువబడుటయే మోక్షము అని కొందరందురు. మురికిని కడిగివేసినచో మాణిక్యము స్వయముగ ప్రకాశించునట్లును, ఆవరణతొలగినచో దీపము తనంతనే ప్రకాశించునట్లును ప్రతిబంధకము పోయినచో నాత్మయు స్వయముగ ప్రకాశించునుగాన అదియే మోక్షమని కొందరు పేర్కొందురు. అంతమాత్రమే కాదు; తనతల్లిపాలను తాను త్రాగి సుఖించుయోగ్యతయున్నను మనచే బంధింపబడియున్న దూడ తనమెడకొలిక విడిచినతోడనే నిరాఘాటముగా తనతల్లిపాలను త్రాగి సుఖించునట్లు, జీవుడును కర్మరూపమైన బంధవిముక్తి కలిగినతోడనే పరమపురుషుని సాయుజ్యమును పొంది నిత్యనిరతిశయసుఖము ననుభవించును. ఇదియే మోక్షమని మరికొందరు వక్కాణింతురు.

ఎట్లైనను బంధమును బరిహరించుకొని ఆనందము ననుభవించుట (లేక దుఃఖమును బాపుకొనుట) మిక్కిలి యావశ్యకముగాన బంధాత్మకమైన దుఃఖ మిదియనియు మోక్షాత్మకమైనసుఖమిట్టిదనియు నెఱుంగుట మిక్కిలి యావశ్యకము. కాని 'ద్విష్టత్వమిష్టత్వ మవ్యవస్థ' మ్మని శ్రీహర్షుడు నైషధమున జెప్పినట్లే సుఖత్వ దుఃఖత్వములు నియతములుగా నుండునవి కావు. ఒకని కిష్టమైనది వేరొకని కనిష్ట మగును. ఒకనికే ఒక కాలమునందిష్టమైనది మరియొక కాలమునం దనిష్టమగును. ఇది వారివారి తెలివియందలి తారతమ్యమునుబట్టియు ప్రధానముగా వాసనాభేదములనుబట్టియు నుండును. కావున సర్వసాధారణమైన సుఖదుఃఖములను నిర్ణయించుట దుశ్శకము.

పూర్వము ప్రజ్ఞావంతులు తమతమబుద్ధిబలముచే ప్రమాణముల నేర్పరచుకొని 'ప్రమాణాధీనో ప్రమేయనిశ్చయః' అను నటుల ప్రమేయములను పరిశీలించి తత్త్వనిర్ణయము గావించి బంధమోక్షములనుగూర్చి తమతమసిద్ధాంతములను సర్వశూన్యవాదము, దేహాత్మవాదము, ప్రకృతికారణవాదము, పరమాణుకారణవాదము, పరిణామవాదము, వివర్తవాదము, ఉపాధివాదము మొదలైన పెక్కువాదములపేరులతో

ప్రకాశింపజేసిరి. దీనిచే తత్త్వశాస్త్రప్రపంచ మతి విస్తరమై దురవగాహమైనది.

—♦ ప్రమాణములు - వాటివిభాగములు ♦—

నిజమారయ తత్త్వశాస్త్ర ప్రవేశమునకు ప్రమాణప్రమేయపరిజ్ఞాన మత్యావశ్యకము. ఎట్లనగా-

పదార్థజాతమంతయు ప్రమాణము - ప్రమేయము అని రెండు విధములు. ప్రమేయములనగా తెలియదగినవి. వాటి నిజస్వరూపము నెఱుంగుటకు సాధనములే ప్రమాణములు. ఇవి పెక్కువిధములుగా నున్నవి.

లోకమున సకలవ్యవహారములకును కారణము బుద్ధియే. ఆ బుద్ధి స్మృతి - అనుభవము అని రెండువిధములు.

చక్షురాదిజ్ఞానేంద్రియములచే వస్తువుయొక్క అనుభవము కలుగును. దానిచే నాత్మయందొకసంస్కార ముదయించును. 'సదృశాదృష్ట చింతాద్యాః స్సంస్కారోద్బోధ హేతవః' అనునట్లు పోలియుండు పదార్థము, అదృష్టము, ఆలోచన యనునవి యీ సంస్కారమును మేలుకొలుపు సాధనములు. వీటిచే మేల్కొల్పబడిన సంస్కారము స్మృతిని కలిగించును. ఇది యొక జ్ఞానవిశేషమే. అనుభవముకూడ నొకజ్ఞానవిశేషము. ఈ యనుభవము యథార్థమును కావచ్చును; అయథార్థమును కావచ్చును వెండిని జూచి 'ఇది వెండియే' యనుకొనుట యథార్థానుభవము - ఇదియే ప్రమ; ఇదియే ప్రమితియును. తాడును జూచి పా మనుకొనుట అయథార్థానుభవము - ఇదియే భ్రమ.

పైవాదు లంగీకరించిన ప్రమాణములు-ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శబ్దము, అర్థాపత్తి, అనుపలబ్ధి, సంభవము, ఐతిహ్యము అని ఎనిమిదివిధములు. ఇందు ప్రత్యక్ష మొక్కటియే ప్రమాణ మని చార్వాకులును; అనుమానముతో జేర్చి రెండని బౌద్ధ, వైశేషికులును; శబ్దముతో కలిసి మూడని సాంఖ్య, ద్వైత, విశిష్టాద్వైతులును; ఉపమానముతో నాల్గని నైయ్యాయికులును; అర్థాపత్తితో నైదని ప్రాభాకరులును, అనుపలబ్ధితో నాఱని యద్వైతులును, సంభవఐతిహ్యములతో నెనిమిది యని పౌరాణికులును అంగీకరించుచున్నారు.

—♦ ప్రమాణముల స్వరూపనిష్కర్ష ♦—

ప్రత్యక్షము:—

ఇంద్రియములకును విషయములకును గలుగు సంబంధమువలన బుట్టినట్టి జ్ఞానమునకు ప్రత్యక్ష మని పేరు.

ఇట్టి ప్రత్యక్షజ్ఞానమును కలిగించు ప్రమాణముకూడ ప్రత్యక్షమే. కన్ను, త్వక్కు, చెవి, నాలుక, ముక్కు, మనస్సు అను నింద్రియములాఱును ప్రత్యక్షప్రమాణము లనబడును. ఇవి యాఱువిధములగుటచే వీటివలన బుట్టు ప్రత్యక్షముకూడ చాక్షుషము, త్వాచము, శ్రావణము, రాసనము, ఘ్రాణము, మానసము అని యాఱు విధములై యున్నది.

అనుమానము:—

ప్రత్యక్షసిద్ధమైన విషయములనుబట్టి కనుపించక దూరమున నుండు విషయములను తెలుసుకొను ప్రమాణములలో అనుమాన మొకటి. దీనివలన పుట్టు జ్ఞానమునకు 'అనుమితి' యని పేరు. కొండపై పొగనుచూడగనే యచ్చట నిప్పుకలదని తెలివి కలుగును. ఇదియే యనుమితి. ఈ యనుమితికి వ్యాపకము, వ్యాప్యము, వ్యాప్తి యని మూడుముఖ్యాంగము లుండవలెను. అగ్ని వ్యాపకము, పొగ వ్యాప్యము, 'పొగయుండు చోట నెల్లను నిప్పుండును' అని వ్యాప్యమునకు వ్యాపకముతోడి నియతసంబధము వ్యాప్తి యన బడును (నియత మనగా ఎన్నడును తప్పని సంబంధము). ఈ వ్యాప్తిజ్ఞానము కలుగవలె ననిన యీ నిప్పు పొగలకు గల నియతసంబంధమును పలుమారు చూడవలెను. కనుక వ్యాప్తిజ్ఞానము ప్రత్యక్షసిద్ధము. పొగను చూచినవాడెల్ల నిప్పున్న దని యెఱుంగడు. కనుక కొండపై పొగ యున్నదని తెలిసినంతమాత్రముచే నందు నిప్పున్న దనెడి యనుమితి గలుగదు. పొగయున్నచో నెల్ల నిప్పుండు నను వ్యాప్తిని తెలిసినవాడే కొండమీద పొగను చూడగా నందు నిప్పుకూడ నున్నదని యూహించును. కావున కొండమీద నిప్పున్న దనెడి యనుమితి – అందు కేవలము పొగ యున్న దని తెలియుటమాత్రముచే గలుగక ఆ పొగ అగ్నివ్యాప్యమైనది (అనగా – నిప్పులేని చోట నుండనిది) అనియు, అట్టిపొగ ఆ పర్వతముపై నున్నదనియు తెలియుటచేతనే కలుగు చున్నది. ఇట్లు తెలియుటయే పరామర్శ యన బడును. ఇచ్చట కొండ పక్షమనియు, కొండపై పొగయుండుట పక్షధర్మ మనియు, అట్లెరుంగుట 'పక్షధర్మతాజ్ఞాన' మనియు చెప్పబడును. కేవల పక్షధర్మతను తెలియుటచే ననుమితి కలుగదు. వ్యాప్తితోగూడిన పక్షధర్మతను (నిప్పులేని చోట నుండని పొగ యీకొండపై గలదు అని) తెలియుటయే అనుమితినికలిగించునుగాన వ్యాప్తి విశిష్టపక్షధర్మతాజ్ఞానమే అనుమితికి సాధన మగును. దీనికే పరామర్శ యని పేరు. దీనిచేతనే "కొండపై నిప్పు కలదు" అనెడిజ్ఞానము (అనుమితి) పుట్టును.

శబ్దము:—

అర్థజ్ఞానమును కలిగించు అక్షరముగాని, అక్షర సముదాయముగాని పద మనబడును. పదము శక్తిచేతను, లక్షణచేతను అర్థజ్ఞానమును కలిగించును. ఘటము అను పదము శక్తిచేత ఘటజ్ఞానమును కలిగించుచున్నది. 'గంగలో గొల్లపల్లె కలదు' అను వాక్యమునందలి గంగా పదము లక్షణచే 'గంగాతీరము' అనెడు జ్ఞానమును కలిగించుచున్నది. ఆలంకారికులు వ్యంజనావృత్తిచేకూడ కొన్నిపదములు అర్థజ్ఞానమును కలిగించు నందురు. కాంత నాయకునితో "నీవు వెళ్ళదలంచినచో వెళ్ళుము, నే నచ్చటనే పుట్టెదను" అనుటచే నీవు వెళ్ళవలదు అనెడు అర్థము వ్యంజనావృత్తిచే తెలుపబడు చున్నది. కావున పదములు శక్తములు, లాక్షణికములు,

వ్యంజకము లని మూడువిధములు. అర్థములను బోధించు పదముల వ్యాపారములును శక్తి, లక్షణా, వ్యంజనా యని మూడువిధములు. వాటిచే బోధింపబడు అర్థములును శక్యార్థము, లక్ష్యార్థము, వ్యంగ్యార్థము అని మూడువిధములు. ఇట్టిపదములసమూహము వాక్య మనబడును. ఆప్తునిచే నుచ్చరింపబడు నిట్టివాక్యమే శబ్ద మనబడును. ఆప్తు డనగా చూచినది చూచినట్లును; వినినది వినినట్లును హితమునుగోరి చెప్పువాడు. ఇట్టివాక్యములచే కలిగెడు జ్ఞానమునకు శాబ్ద మని పేరు. దీనికి కరణమైనది శబ్దముగాన నదియే శబ్దప్రమాణ మనబడును.

ఉపమానము:—

గవయ శబ్దమున కర్థము నెఱుంగని యొక డడవియందుండెడి యొకనివలన 'అది గోవువలె నుండు' నని వినును. ఒకానొకసమయమున వానికా గవయమును జూచుట తటస్థించును. అది గోవువలెనే యున్నదని తెలుసుకొనును. ఈ గోసాదృశ్యజ్ఞానముచే నిదివరలో నాటవికుడు జెప్పినమాటను తలంచుకొని 'ఇది గవయము' అని నిశ్చయించుకొనును. దీనికే ఉపమితి యని పేరు. దీనిని బుట్టించునది గోసాదృశ్యజ్ఞానమే గాన నదియే దీనికి కరణము. ఇట్లుపమితికి కరణమైన సాదృశ్యజ్ఞానమున కుపమాన మని పేరు.

అనుపలబ్ధి:—

అభావప్రత్యక్షమునకు కరణమైనది యనుపలబ్ధి. అభావ మనగా లేకుండుట. ఆ లేమిని యింద్రియములచే నెఱుంగుటయే అభావప్రత్యక్షము. ఒక డొకబాలునితో 'గదిలోని కలము నిట్లు తెమ్ము' అనును. ఆ బాలు డది యచ్చట లే దనును. 'తిన్నగా చూచి చెప్పుము' అని తిరిగి పంపును. వాడు 'బాగుగా చూచితిని, లేదు' అనును. కావున లేకపోవుటయు బాగుగా చూడబడవలెనుగాన అభావముకూడ ప్రత్యక్షమగును. దీనికి కరణము అనుపలబ్ధి. అనుపలబ్ధి యనగా కాన్పించకపోవుట. ఏ వస్తువుయొక్క అభావము తెలియబడవలెనో ఆ వస్తువుయొక్క ఉపలబ్ధి (అనగా ప్రత్యక్షము) ఉండరాదు. ఇదియే అనుపలబ్ధి. ఘటము కాన్పించుచున్నచో నచ్చట ఘటాభావ మెట్లు కాన్పించును? కావున ఘటాభావప్రత్యక్షమునకు ఘటానుపలబ్ధి (ఘటము కాన్పింపకుండుట) కారణము. కావున అనుపలబ్ధి ప్రమాణమైనది.

అర్థాపత్తి:—

ఏది లేనిచో నేది కుదురదో దానిచే దానిని కల్పించుకొందుము. భోజనముచేయనిచో బలిసియుండుట కుదురదు గాన బలిసియుండుటచే భోజనమును కల్పించుకొందుము. 'దేవదత్తుడు

పగలు తినకున్నను బలిసియున్నాడు' అనినచో రాత్రి తినుచుండును అని కల్పించుకొందుము. ఇచ్చట రాత్రిభోజనము ఉపపాదకము. బలిసియుండుట ఉపపాద్యము. ఉపపాద్యజ్ఞానముచే ఉపపాదకము కల్పితమగుచున్నది. ఈ యుపపాదక కల్పనమే యర్థాపత్తిప్రమాణము. దీనికి ఉపపాద్యజ్ఞానము కరణముగాన నిది యర్థాపత్తి ప్రమాణ మగును (మొదటి యర్థాపత్తి ఫల మనియు, రెండవయర్థాపత్తి దానికి కరణమైన ప్రమాణ మనియు తెలియవలెను).

సంభవము:—

నూఱున్నచో నేబది యుండు నని తెలియుట.

ఐతిహ్యము:—

'ఈ వటవృక్షమున దయ్య మున్న దట' అని 'అట యట' యని ప్రయోగించబడుచు మూల వక్త తెలియరాని పరంపరగా వచ్చుమాట.

ఇట్లు ప్రమాణములు పెక్కులున్నను ప్రత్యక్షానుమానశబ్దములు మూడే బహువాదిసమ్మతములగు ముఖ్యప్రమాణములు.

—♦ దర్శనావిర్భావము—వాటివిభాగము ♦—

వెనుక జెప్పినట్లు ఈ ప్రమాణములను గొని ప్రమేయములను పరిశీలించి బహుప్రకారముల తత్త్వనిర్ణయముచేయు దర్శనములు మనభరతఖండమున పెక్కులు పొడచూపినవి. అవి యివి, యిన్ని యని నిర్ణయించుట యశక్యము. కొందరీ దర్శనములు ఆరందురు. మరికొందరు పన్నెండందురు. ఇవి వైదికములనియు, అవైదికములనియు రెండు విధములు. అందు వైదికములు సాంఖ్యము, యోగము, న్యాయము, వైశేషికము, పూర్వమీమాంస, ఉత్తరమీమాంస యని యాఱువిధములు. అవైదికములు వైభాషికము, సౌత్రాంతికము, యోగాచారము, మాధ్యమికము, జైనము, చార్వాకము అని యాఱు విధములు. (ఈ యవైదిక దర్శనములలో మొదటినాలుగింటికిని బౌద్ధదర్శన మని పేరు).

ఈదర్శనములలో పూర్వోత్తరమీమాంసలు రెండును వేదములను ప్రబలప్రమాణముగా నంగీకరించును. ఇం దుత్తరమీమాంస ద్వైతము అద్వైతము విశిష్టాద్వైతము అని మూడువిధములు. చార్వాక, బౌద్ధ, జైనులు ముగ్గురును వేదమున కసలే ప్రామాణ్యము నంగీకరింపరు. సాంఖ్యులు, యోగులు, నైయాయికులు, వైశేషికులు వేదములపట్ల నుదాసీనులై తమ కనుకూలమగునంతమాత్రము ప్రమాణముగా పరిగ్రహింతురు. వీరిలో వేదమును ప్రమాణ మనువారు శ్రుతి కనుకూలమగు తర్కమును మాత్రమే ప్రమాణముగా నంగీకరింతురు. రెండవవారు వేదప్రామాణ్యమును బొత్తుగా నిరాకరింతురు. మూడవవారు తర్కమున కనుకూలించు వేదమునుమాత్రమే ప్రమాణముగా నంగీకరింతురు.

ఇది వైదికావైదిక దర్శన విభాగము.

కేవల వైదికదర్శనవిభాగము మరియొకరీతి గాకూడ నుండును.

ఈశ్వరు నంగీకరింపక కేవల ప్రకృతియే జగత్కారణ మనువారు సాంఖ్యులు, యోగులు (యోగు లీశ్వరు నంగీకరించియు నాత డస్వతంత్రు డనుటచే నిరీశ్వరకల్పులే యగుదురు).

ఈశ్వరుని నిమిత్తకారణముగా మాత్ర మంగీకరించి జగత్తునకు పరమాణువులే కారణము లనువారు నైయాయికులును, వైశేషికులును, [illegible] కరించి ఈశ్వరు నంగీకరింపక ఫలప్రదమున్ను, జగన్నియామకమున్ను అపూర్వ మనబడు కర్మల నాచరించుటచే నుత్పన్నమైన పుణ్యవిశేషమే యనువారు పూర్వమీమాంసకులు.

వేదమును సమగ్రముగా ప్రమాణముగా నంగీకరించి ఈశ్వరు డున్నాడనియు నిమిత్తోపాదాన సహకారి కారణములనెడు త్రివిధకారణము లాతడే యనియు నంగీకరించునది ఉత్తరమీమాంసా దర్శనము.

ఇట్టి వైదిక దర్శనములే ముఖ్యమైనవిగాన నవియే యెఱుంగదగినవైనను అవైదిక దర్శనములు కూడ తప్పక నెఱుంగదగినవియే యని శ్రీభాష్యకారులు భాష్యమున ద్వితీయాధ్యాయ ద్వితీయ పాద ప్రారంభమున సెలవిచ్చిరి.

“ఇదానీం స్వపక్షస్థాపనాయ పరపక్షాః ప్రతిక్షిప్యన్తే. ఇతరథా కస్యచి న్మందధియః ఏషాం పక్షాణాం యుక్త్యాభాసమూల [illegible] ప్రామాణికత్వశంకయా వైదికపక్షే కించి చ్ఛ్రద్ధావైకల్యం జాయేతాపి. [illegible] పాయ అనంతరపాదః [illegible] అనగా — [illegible] న్నాము. [illegible] ఆపాతములు దుర్బలయుక్తిమూలము లనియెఱుంగక ప్రామాణికములే యని భ్రమించి వైదిక పక్షములపట్ల శ్రద్ధను వీడిన వీడవచ్చును. కావున నికముందు పాదమంతయు పరపక్షముల నిరాకరించుటకే ప్రవర్తించుచున్నది.

మరియు ఆచార్యులు [illegible] యారు గ్రంథములలో ‘[illegible]’ అనియు నుండుటచే [illegible] పరమతముల నెఱుంగవలెను.

కావున నికముందు చార్వాకదర్శనముతో నారంభించి శ్రీవిశిష్టాద్వైత దర్శనముతో ముగించుచు ఆదర్శనములను యథోచితముగ క్రమముగ వివరించగలము. (సశేషము)

—: వి న తి :—

ఇప్పటికి మన సంఘము ద్వారా బదరీనారాయణమున కట్టించిన ఈ ధర్మశాల మందిరమునకు 19 గదులకు మాత్రమే డబ్బు వచ్చినది. మిగిలిన 6 గదులకు దాతలేర్పడవలసియున్నది.

గాన తాము తమ బంధుమిత్రులతో ఆలోచించి [illegible] పూర్తి యగుటకును కోరిక పూర్తియగుటకును తోడ్పడగోరుచున్నాము.

విరాళమిచ్చినవారి పేరు గోడపై చెక్కించి ఆ గది నొసంగబడును [illegible]

ఇట్లు

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము

[illegible]


[illegible]




శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము వారిచే నిర్మింపబడనున్న

బదరీనారాయణ మందిరి

శ్రీఅష్టాక్షరీ మందిరపు ప్లాను







మన్మథ - శ్రావణము
శ్రీవాసుదాసాశ్రమం
నడిగడ్డపాలెం

శ్రీమతే రామానుజాయ నమః

బదరీ-నారాయణమున

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘముచే క్రిందటి సంవత్సరమున శ్రీమదష్టాక్షరి కోటిహవన మహాక్రతువు జరుపబడినపుడు శ్రీ - భూ - గోదా సమేత రామానుజస్వామి సహిత శ్రీనివాసపెరుమాళ్ళు ప్రతిష్ఠించ బడినసంగతి మీకందరికిని తెలిసినదియే గదా! ఆ పెరుమాళ్ళు యిప్పుడు తాత్కాలికముగ అచ్చట రీవావారి రామానుజకూటములో నుంచబడి ఆరాధింపబడుచున్నారు.

మన సంఘము తరపున కట్టదలచిన శ్రీమదష్టాక్షరి మందిరమునకు ప్లానులు తయారైనవి. వాటి ఎస్టిమేటు నిర్ణయమునకై బదరినారాయణమునకును, ఉత్తరప్రదేశ్ రాజధానియగు లక్నోకును పంపబడినవి. అవివచ్చిన తోడనే టెండర్లుపిలువబడి, వచ్చిన టెండర్లలో యోగ్యులైనవారలకు కట్టుబడికై వప్పగించబడును. మన సంఘము తరపున బాధ్యతగలిగినట్టియు, వ్యవహార కుశలతకలిగినట్టియు యిద్దరు వ్యక్తులను కూడ అచ్చటికి ఈ కట్టుబడి దగ్గర యుండి పనిచేయించు నిమిత్తమై పంపుటకు నిర్ణయించబడినది.

ఈ మందిరమున 24 గదులను నిర్మించదలచు కొంటిమి. ఇప్పటికి 18 గురు మాత్రమే 18 గదులకు వాగ్దానము జేసిరి. మరియు చాలవరకు సొమ్మును కూడ చెల్లించిరి. ఆవివరములు వైశాఖ మాస భక్తినివేదన పత్రికలో తెలిపియున్నాము.

ఈమధ్య విజయవాడ వాస్తవ్యులగు శ్రీమదిత్యాది శ్రీమాన్ కొంపెల్ల శేషాచార్యులుగారు, రిటైర్డు డిప్యూటీ కలెక్టరుగారు ఒక గదిని కట్టించుటకు వాగ్దానమొనర్చిరి.

ఇక అయిదు గదులకు మాత్రం వాగ్దానములు జరుగవలసి యున్నది. ఇదివరలో ఈ అయిదు గదులకు కూడ వాగ్దానములు జరిగినవిగాని వారి కీమధ్య వ్రాసిన జాబులకు సమాధానములు రాకుండుటచే వారివాగ్దానము విషయమై శంకించవలసి వచ్చుచున్నది.

ఎవరు ముందు సొమ్ము చెల్లింతురో వారల పేరులనే రిజిష్టరు చేసుకొన నిర్ణయించు కొంటిమి. గాన యిదివరలో వాగ్దానముల జేసినవారలుగాని లేక నూతనముగ తమతమ పేరులతో గదుల నిర్మించగోరువారు గాని సొమ్మును త్వరలో పంపించగోరెదము.

—♦ మరియు ♦—

ఈ పెరుమాళ్ళ నిత్యనైమిత్తికాది అర్చన ఆరాధనలకై ఒక లక్షరూపాయలశాశ్వతనిధిని ఏర్పాటు చేయవలసియున్నది. ఇందులకై రూ 26 నుండి 58 లేక 116 లేక 275 లు ఇటుల తరగతులు నిర్ణయించబడియున్నవి. ఇంతవరకు రెండువేలు రూపాయలవరకు మాత్రమే ఈ నిధికి వసూలైనవి. ఇంకను వాగ్దత్తమైనవి చాలగవు. దయయుంచి దాతలందరు తమతమ వాగ్దానముల వీలైనంత త్వరలో సొమ్మును యిచ్చుటకు పంపుటద్వారా పూర్తి చేయగోరుచున్నాము. ఇదివరలో వాగ్దానముల జేయనివారును తమతము ఉత్సాహ - శక్తి - అవకాశముల ననుసరించి శాశ్వతమూలనిధికి విరాళముల పంపగోరుచున్నారము.

శాశ్వతనిధికి సమర్పించ వీలులేనివారు తాత్కాలిక పూజలకైనను విరాళముల పంపగోరుచున్నాము. ఒకరి

గోత్రనామములతో ఒకరోజుపూజ జరిపించ దలచినచో తాత్కాలిక విరాళముక్రింద సాలు 1 కి రూ 11 చొ॥ యివ్వవచ్చును. ప్రతిసంవత్సరము యిటుల రూ 11 చొ॥ సమర్పించ నవసరము లేకుండగ తమగోత్రనామములతో సాలు 1 కి ఒకరోజు చొప్పున శాశ్వతముగ ఆచంద్రార్కముగ అర్చన – ఆరాధనలు జరిపించ గోరినచో, ఒకే పర్యాయము రూ 275 లు చెల్లించినచో ఇక మరెపుడును ఏమియు చెల్లించ నవసరముండదు.

గాన దాతలు తమ కుచితమని తోచినతరగతిగ విరాళముల సమర్పించ గోరుచున్నారము.

ఇంతిమొత్తమును ఒకేపర్యాయము ఈయలేనివారు సాలు ఒక్కింటికి రూ 53 చొప్పున వరుసగ అయిదు సంవత్సరములలో నైనను సమర్పించవచ్చును. అందుల కును అవకాశము లేనివారు రూ 100, లేక 53 లేక 26 లు ఒకపర్యాయము సమర్పించినచో యికమీద వారు తిర్గి ఏమియు సమర్పించనవసరములేకుండగ ఈసొమ్ములు బ్యాంకిలో వేసి వీనివడ్డీతో ఆయాతిథ్యాదులు [illegible] కొంత మంది పూజలను కలిపి, వారందరిగోత్రనామములతో ను పూజలు జరుపబడి అందరికిని పోస్టులో ప్రసాదములు పంపబడును.

ఇపుడు బదరిలో మనపెరుమాళ్ళను ఆరాధించుచుం డుటకై రీవానివాసియు అచ్చటి రాజగురువుల లక్ష్మణ బాగ్‌లోని అర్చకుడగు శ్రీమాన్ జానకి ప్రపన్నాచార్యులుగారిని యిచ్చటకు తీసుకొనివచ్చి కొలదిగ ముఖ్య విషయములనేర్పి బదరికి పంపితిమి. ఈయన గత మే 12 వ తేదీకి అచ్చటకు చేరి పెరుమాళ్ళ అర్చనను జేయుచున్నారు. వీరుగాక మరొకరిని పరిచారకత్వము కున్ను, ఇంకొకరిని పాచకత్వమునకున్ను అచ్చటనే ఏర్పాటుచేయడమైనది. అర్చనారాధనములన్నియు బదరిలోనే స్థిరనివాసిగ వేంచేసియున్న శ్రీత్రిదండి వేదాంత రామానుజజీయర్‌స్వామివారి పర్యవేక్షణక్రింద చక్కగ జరుగుచున్నవి.

ఇంతవరకు నిత్యపూజలకై సొమ్ము చెల్లించినవారల గోత్రనామములతో ఈ పూజలు జరుగుట ప్రారంభమైనది. త్వరలోనే పూజ జరిగిన ప్రసాదము ఆపూజలకు సొమ్ము చెల్లించియున్న వారలకు పోస్టులో పంపబడ గలదు.

బదరీనారాయణమున అష్టాక్షరీ మందిర

శ్రీనివాస రామానుజుల వారి కైంకర్య శాశ్వతనిధికై

విరాళముల నొసంగిన దాతల నామములు

108-0-0 శ్రీమతి చిలకపాటి రంగనాయకమ్మగారు, కొర్నిపాడు.
26-0-0 శ్రీ [illegible] రంగన్నగారు, గునుపూడి.
100-0-0 శ్రీమతి కె. కనకవల్లితాయారమ్మగారు, దొడ్డిపట్ల.
100-0-0 శ్రీమాన్ పూలపల్లి రామానుజాచార్యులుగారు, పుల్లంపర్రు.
25-0-0 శ్రీమతి దేవినేని సౌభాగ్యమ్మగారు, ముసునూరు.
200-0-0 శ్రీమాన్ డాక్టర్ ఏ. సి. కృష్ణమాచార్యులుగారు, రాజమండ్రి.
26-0-0 శ్రీరాజా ఇనుగంటి వెంకటనరసింహారావుగారిధర్మపత్ని శ్రీలక్ష్మీవెంకాయమ్మగారు, [చాటాప్రోలు]యి.
26-0-0 శ్రీఅడపా రంగయ్యగారు, నరసన్నపాలెం.
26-0-0 శ్రీవాసిరెడ్డి సంజీవయ్యగారు, కలకోట.
26-0-0 శ్రీచేడె రాజయ్యగారు, కలకోట.
26-0-0 శ్రీకన్నాటి వీరయ్యగారి కుమారుడు లక్ష్మయ్యగారు, కలకోట.
26-0-0 శ్రీబండారు జగ్గయ్యగారి కుమారుడు నరసింహంగారు, కలకోట.
26-0-0 శ్రీమతి పైడిపల్లి వెంకటరామయ్యగారి భార్య రాజమ్మగారు, కలకోట.
26-0-0 శ్రీమతి మంగిన పేరిందేవి తాయారమ్మగారు, నరసాపురం.

బదరీనారాయణమున అష్టాక్షరీ మందిర శ్రీనివాస రామానుజులవారి

తాత్కాలిక పూజల నిమిత్తము

విరాళముల నొసంగిన దాతలనామములు

రు. 11-0-0 శ్రీ తడవర్తి భాస్కర నారాయణగారు, ధూళిపూడి.
11-0-0 ,, తడవర్తి రామమోహనరావుగారు, రేపల్లె.
11-0-0 ,, చావలి.
11-0-0 శ్రీమతి కర్రి వెంకమ్మగారు, C/o శ్రీకర్రి రామిరెడ్డిగారు, అర్తమూరు.
11-0-0 శ్రీ బండారుపల్లి రామయ్యగారు, తిమ్మరాజుపాలెం, గర్నెపూడి పోస్టు.
11-0-0 ,, శ్రీవాసుదాసుగారి పేరిట శ్రీకూసం సేని వెంకటప్పదాసుగారు, శ్రీవాసుదాసాశ్రమం, నడిగడపాలెం, చుండూరు పోస్టు.
11-0-0 ,, గుడేటి వీరయ్యగారి కుమార్తసుబ్బారెడ్డి, వీరిసతీమణి సీతారామమ్మగార్లు, చుండూరు.
11-0-0 ,, మాతంశెట్టి సీతారామయ్య, వీరిసతీమణి రాధాదేవిగార్లు, విజయవాడ.
11-0-0 ,, కేతేపల్లి సీతమ్మగారు, మైలవరం.
11-0-0 ,, పొట్లిగుత్తప్ప వెంటప్పయ్యగారు, మైలవరం.
11-0-0 ,, దారా అప్పయ్యగారి కుమారుడు సత్యనారాయణగారు, తిరువూరు.
11-0-0 ,, దారా లక్ష్మీనారాయణగారు, తిరువూరు.
11-0-0 ,, దారా పూర్ణచంద్రరావుగారు, తిరువూరు.
11-0-0 ,, కోరుకొండ వెంకటాద్రియ్యగారు, తిరువూరు.
11-0-0 ,, కంచర్ల ముత్తయ్య, దూపగుంట్ల జ్వాలానరసింహంగార్లు, తిరువూరు.
11-0-0 ,, గుండా సుందరరాములుగారు, తిరువూరు.
11-0,0 ,, దారా సీతమ్మ, కేతేపల్లి నరసమ్మగార్లు, తిరువూరు.
11-0-0 ,, కొల్లా పిచ్చయ్యగారి కుమారుడు రామారావుగారు, గంపలగూడెం.
11-0-0 ,, పైడిపల్లి కృష్ణయ్యగారి కుమారుడు రాజయ్యగారు, కలకోట.
11-0-0 ,, అద్దంకి రామానుజాచార్యులుగారు, కౌనుమోలు.
11-0-0 ,, తట్టా సీతారామాచార్యులుగారు, ముక్తిపల్లి అగ్రహారం.
11-0-0 ,, మాజేటి నాగభూషణంగారు, విజయవాడ.
11-0-0 ,, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, సుబ్బారావుగార్లు, విజయవాడ.
11-0-0 ,, డోకుపర్తి వీరరాఘవులుగారు, విజయవాడ.
11-0-0 శ్రీమతి పేర్ల నాగరత్నమ్మగారు, విజయవాడ.
11-0-0 శ్రీమతి బెదిలి పుల్లమ్మగారు, విజయవాడ.

శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి

పరిచార విశేషములు

శ్రీజీయర్ స్వామివారు ఈ నెలప్రారంభములో శ్రీవాసుదాసాశ్రమమునుండి విజయవాడ విచ్చేసి అచ్చట ఒకవారమురోజు లుండిరి. ప్రతిదినము నిడుముక్కలవారి రామానుజకూటములో ఉదయమున సాయంకాలమున కాలక్షేపములు జరిగినవి.

ఒకనాడు క్రొత్తగుళ్ళలో బహిరంగసభ ఏర్పాటు చేయబడినది. బదరి క్రతువును గురించి జీయర స్వామివా రుపన్యసించిరి. కవిరత్న శ్రీమాన్ గుదిమెళ్ళ రామానుజాచార్యులుగారు "ధనుర్దాసు" ను గురించి పద్యాత్మకముగ నుపన్యసించిరి.

స్థానికమైన శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘ శాఖ యొక్క కార్యవర్గ సమావేశము జరిగినది. శ్రీ సీతారామమందిరమును గురించియు, బదరీనారాయణమందలి శ్రీ శ్రీనివాస రామానుజ స్వామివార్ల ఆరాధన యేర్పాటును గురించియు తీర్మానములు జరిగినవి.

బదరిలో కట్టదలచిన 'శ్రీమదష్టాక్షరి' మందిరముయొక్క ప్లానులు సరిచేయబడి అంగీకరించబడినవి. ఎస్టిమేటునువేయించి టెండర్లను పిలుచుటకు నిర్ణయించబడినది.

పిమ్మట జీయర్ స్వామివారు కానుమోలు, నరసింగపాలెము, పుట్టగుంట విచ్చేసిరి.

కానుమోలులోని శ్రీ కోదండ రామస్వామివారి కోవెల దివ్యదేశము చేయబడి చాల సుందరముగ విరాజిల్లుచున్నది. ధర్మకర్తగారగు శ్రీమదిత్యాది శ్రీమాన్ అద్దంకి రామానుజాచార్యులయ్యవార్లంగారు చాల భక్తిశ్రద్ధలతో చక్కని ఏర్పాటులజేసిరి. వారి కుమారులగు శ్రీమాన్ రంగాచార్యులు బి. ఏ. గారు తా మేర్పాటుచేసిన 'నవగురుకులము'నకు శ్రీజీయర్ స్వామిని తీసుకొని వెళ్ళి, అచ్చటి విద్యార్థులచేత సముచితముగ ఆసనములు వేయుట, భజనచేయుట మున్నగు కార్యక్రమముల ప్రదర్శింపజేసిరి.

వీరి యోగవిద్యాబోధనాపద్ధతి చాలబాగున్నది. మిక్కిలి ఆదర్శప్రాయమై యున్నది. ప్రజలు, ప్రభుత్వము వీరికి తగిన ప్రోత్సాహమిచ్చి ఈ విద్యాలయము నభివృద్ధి పరచవలసియున్నది. శ్రీజీయర్ స్వామి వీరికృషికి చాల మెచ్చుకొనిరి.

అచ్చటనుండి తిరిగి విజయవాడ మీదుగ శ్రీజీయర్‌స్వామి తిరుపతికి విచ్చేసిరి.

తిరుపతిలో రెండురోజు లుండిరి. రెండురోజులున్నూ బహిరంగసభలు ఏర్పాటు చేయబడినవి. అందు శ్రీమదిత్యాది శ్రీమాన్ నల్లాని చక్రవర్తుల సంపత్కుమార రాఘవాచార్యులయ్యవార్లంగారు పాల్గొనిరి.

డాక్టరు కా. శ్రీరంగాచార్యులుగారు చాల శ్రద్ధాభక్తులతో పరిచార కార్యక్రమమును నిర్వహించిరి. శ్రీమతి వారా సీతమ్మ మున్నగువారు చాల ఆదరించిరి.

పిమ్మట శ్రీజీయర్ స్వామివారు గంపలగూడెమునకు వేంచేసిరి. శ్రీసీతారామస్వామివారికోవెలలో బసఏర్పాటుచేయబడెను. అర్చకులగు శ్రీమదిత్యాది శ్రీమాన్ దేవయజనం నరసింహాచార్యులుగారు కడు భక్తిశ్రద్ధలతో చక్కని ఏర్పాటుగావించిరి. వైశ్యులు శ్రీకృష్ణమూర్తిగారు చక్కగ ఆదరించి, బహిరంగసభను కూడ నేర్పాటుచేసిరి. అందు శ్రీజీయర్ స్వామి వారుపన్యసించిరి.

అచ్చటనుండి శ్రీజీయర్ స్వామివారు కలకోటకు విచ్చేసిరి. అచ్చట కరణంగారగు శ్రీమాన్ పలివేల శేషగిరిరావుగారున్ను, గ్రామపెద్దలగు శ్రీమాన్ రాజయ్యగారున్ను చాలచక్కని ఏర్పాటును గావించిరి. జీయర్ స్వామివారిచ్చట ఒక వారము రోజులుండిరి. ప్రతినిత్యము ఉదయమునను,సాయంకాలమునను, బహిరంగసభ లేర్పాటు చేయబడెను. వానిలో శ్రీజీయర్ స్వామివారు ఆప్రాంతములో వ్యాప్తిలోయున్న అవైదిక అసత్సాంప్రదాయములలోని దోషములను,దుర్నీతిని నిరసించుచు, వైదికము, సనాతన శిష్ట సాంప్రదాయమగు, శ్రీవిశిష్టాద్వైత ప్రాశస్త్యమును బోధించిరి. ఆ గ్రామస్థులున్ను, ఆ చుట్టుప్రక్కల గ్రామములవారున్ను ఈ సభలలో పాల్గొనిరి. ఈసభలు చాల జయప్రదముగ జరిగినవి. శ్రీమాన్ కరణంగారున్ను, శ్రీమాన్ రాజయ్యగారున్ను. బదరికైంకర్యమునకై చాల శ్రద్ధతో పనిచేయుచున్నారు.

పిమ్మట శ్రీజీయర్ స్వామివారు చాతుర్మాస దీక్షకై శ్రీవాసుదాసాశ్రమమునకు విచ్చేసిరి.

ఒ క భ క్తు రా లు

కృష్ణాజిల్లా ముదునూరు అను గ్రామమున శ్రీమతి నాదెళ్ళ శాంతమ్మ యను పరమ భక్తురాలుండెడిది. ఈమె ఈజ్యేష్ఠ బ॥ ౭ మి రోజున స్వాచార్య తిరువడిఘళ్ళను చేరెను. ఈమె కమ్మకులస్థురాలు. సుమారు 90 సంవత్సరముల వయస్సుగల ముదుసలి. ఈమె తన చిన్నతనమునందే అప్పికట్లలో వేంచేసి యుండే శ్రీమదిత్యాది శ్రీమాన్ తిరుమల పురిఘళ్ళ నరసింహాచార్యులయ్యవార్లంగారి వల్ల పంచసంస్కారములను పొంది తదాది జ్ఞానభక్తివైరాగ్యములతోను సదనుష్ఠానముతోను విరాజిల్లిన పరమైకాంతురాలు. ఈమె అక్షరాస్యురాలుగాని విజ్ఞాని. చాల చక్కటి ప్రచారము చేయుచుండెడిది ఈమె ప్రబోధనల వలన చాలమంది కమ్మవారు స్త్రీపురుషులు పంచసంస్కారముల్తై ఉజ్జీవించిరి. ఈమె కడుబీదరాలు. అయినప్పటికి ఎన్నో ఉద్భుతమైన పెద్దపెద్ద కైంకర్యములను చివరివరకు చేయుచునే యుండెడిది.

శ్రీమదష్టాక్షరి కోటిహవన మహాక్రతువునకై ఎంతో శ్రమపడి విరాళముల వసూలు చేసిపంపినది. తన అంత్యదశలో కూడ రూ 10-0-0 లను, ఒకపాలతప్పాలను; కొలది బియ్యమును జాగ్రత్తపరచి ఒక భక్తునిచేతికి వప్పగించి వీటిని తన ఉత్తరక్రియల సమయమున శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి సన్నిధికి జేర్చి తదీయారాధన జరిపించవలసినదిగ కోరి ఆ భక్తునిచే అటుల జరిగించునటుల ప్రమాణము చేయించుకొని నారాయణ స్మరణ జేయుచు ప్రాణము విడిచినది. ఈమె కడు ధన్యాత్మురాలు, ఆదర్శప్రాయురాలు. శ్రియఃపతి ఈమెకు తనశాశ్వత నిత్యసాయుజ్యమునను గ్రహించుగాక!

—♦ బెంగుళూరు ♦—

శ్రీ మన్మథ సంవత్సర చైత్రమాసము మొదలు బెంగళూరుసిటీ, శేషాద్రిపురం, శ్రీరాములవారిసన్నిధియందు శ్రీమదిత్యాది శ్రీమాన్ ఆగమశిరోమణి పాంచరాత్రఆగమవిద్వాన్ ఎం. ఆర్. సంపత్కుమార భట్టర్ స్వామివారు శ్రీమద్వాల్మీకి రామాయణ కాలక్షేపము ప్రారంభించి ది 7-7-55. గురువారం రోజున శ్రీరామపట్టాభిషేక మహోత్సవమును అత్యంత వైభవముగా జరిపించిరి.

వీరుగొప్పపండితులు. జ్ఞానానుష్ఠానపరులు. మంచివక్తలు శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంతమును కడు నేర్పుతో చాల ప్రచారము జేయుచున్న ప్రముఖులు. ప్రచారకార్యక్రమములందు వీరియుత్సాహము వర్ణనాతీతము.

—♦ మచిలీపట్టణము ♦—

శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంత ప్రవర్తకసంఘము ఉపాధ్యక్షులు శ్రీ పోతిరెడ్డి సుబ్బారావు నాయుడు గారి యాజమాన్యమున శ్రీనమ్మాళ్వార్ల తిరునక్షత్రోత్సవము బందరు రుస్తుంబాదాలోని శ్రీ భద్రాద్రిరాములవారి కోవెలలో ది 31-5-55 మంగళవారము మొదలు అయిదుదినములు అత్యంత వైభవోపేతముగా జరుపబడెను.

ప్రతిదినము స్వామిసన్నిధిలో సేవాకాలము ఉపన్యాసములు ప్రబంధకాలక్షేపములు పండితులచే జరుపబడెను.

—♦ శికింద్రాబాదు ♦—

ఈపట్టణమున నూతనముగా యేర్పాటుచేయబడిన శ్రీరామానుజ సిద్ధాంత సంఘమువారి యాజమాన్యమున ది 3-6-55 తేదీన శ్రీనమ్మాళ్వారుల తిరునక్షత్రఉత్సవముమిక్కిలి వైభవముగా జరిగినది. భక్తులగు శ్రీ [illegible] పాల్గొని భగవత్కృపకు పాత్రులైరి. ఈసంఘమువారి యాజమాన్యమున సద్గురులగు పండితులచే [illegible] 1-2-12-19-21-26 తేదిలయందు సాంప్రదాయిక ఉపన్యాసములు జరుపబడినవి. ప్రతిఆదివారమునను ఉపన్యాసములు భగవద్గ్రంథ కాలక్షేపములు జరుపబడుచుండును.

బందరు. —♦ శ్రీ పెరియాళ్వారుల తిరునక్షత్రోత్సవముల రిపోర్టు ♦—

శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంత ప్రవర్తక సంఘయాజమాన్యమున సంఘసభ్యులు. కీర్తిశేషులు కంతేటి బాపనయ్యగారి దత్తతకుమారుడు శ్రీ లక్ష్మణరావు బి. ఎ. ఈ పెరియాళ్వారుల జన్మదినోత్సవములను బందరు రుస్తుంబాదాలో వేంచేసి యున్న శ్రీ భద్రాద్రిరాములవారి ఆలయములో ది 28-6-55 మంగళవారము ప్రభృతి మూడుదినములు వరుసగా జరిపించిరి. ప్రతిరోజు సా॥ 6 గం॥ నుండి గం- 8 ల వరకు విదుషీమణులచే గానము, పండితుల ఉపన్యాసములున్నూ జరుపబడెను. గం॥ 8 ల నుండి గం॥ 9-30 ల వరకు శ్రీరాములవారిసన్నిధిలో అర్చనానుష్టానములు దివ్యప్రబంధ తిరువాయ్ మొళిసేవ మంగళాశాసనములు, తీర్థప్రసాద వినియోగములు జరుపబడెను. భాగవతోత్తములు, భక్తాగ్రేసరులు మహాశయులునగు శ్రీ [illegible] ఈ ఉత్సవములో పాల్గొని శ్రియఃపతియొక్కయు శ్రీ పెరియాళ్వార్ల యొక్కయు కటాక్షమునకు పాత్రులైరి.

—♦ శ్రీమాన్ అంగలూరి రాఘవాచార్య స్వామివారు ♦—

శ్రీమాన్ అంగలూరి వీరరాఘవాచార్య స్వామివారు యీ జ్యేష్ఠబహుళతదియ (ది 8-6-55) నాడు మంగళగిరిలో పరమపదించిరని తెలుపుటకు చాలవిచారించుచున్నాము. వీరు మనసంఘ విద్వత్పరిషత్తులోని పండితపుంగవులు. వీరి సౌజన్యము, సౌశీల్యము వర్ణనాతీతము. వీరు నిజమైనజ్ఞానానుష్ఠానములుగలవారు. వీరుమనసంఘముయొక్క అన్నివిధములైన కార్యక్రమములయందును యెంతో ఆసక్తితో పాల్గొని ప్రచారముగావించుచుండిరి. ఇచ్చటి శ్రీవైష్ణవలోకమునను వెలితి పరచుచు అతి చిరుతప్రాయముననే వీరి నీ లీలావిభూతినుంచి నిత్యవిభూతికి సర్వేశ్వరుడేల గొనిపోయెనో! ఆయనసంకల్ప మగమ్యగోచరముగదా!

వీరికి శ్రియఃపతి తనసాయుజ్యమును ప్రసాదించుగాక.

ఇట్లు :— సంపాదకులు

వినతి

ఈ శ్రావణ శు. ౪. శనివారము (ది 23 - 7 - 55 తేదీ) దినమున సర్వ చేతనోజ్జీవనార్థమై ప్రపత్తిమార్గ పరమ ప్రచారకురాలై యవతరించి ధనుర్మాస వ్రతమాహాత్మ్యమును స్వానుభవపూర్వకముగ ప్రదర్శించిన మనభాగ్యరాశి గోదాదేవియొక్క తిరునక్షత్రోత్సవమైయున్నది.

వైష్ణవులైన ప్రతివారును ఈ తిరునక్షత్రోత్సవమును మహావైభవముతో తప్పక నాచరించ వలసియున్నది.

ఆనాడు శ్రీఆండాళుదేవికి పెమాళ్ళతోసహా తిరుమంజనమును సమర్పించి, తులసీ - పుష్పములతో శ్రీ గోదాష్టోత్తర శతనామములతోను పూజను జరిపించి, తిరుప్పావై ప్రబంధమును గోష్ఠిగ సేవకాలమొనరించి, పాయసము, అపూపములు (అప్పములు.) విశేషాగగింపుగా చేయవలసినది.

పిమ్మట గోదాదేవి చరిత్రను స్మరించి, ఆమె అనుసరించి - యుపదేశించిన మార్గమును నానను కూడ అనుసరించి, ఆమె సన్నిధికి చేరుదుముగాకయని దీక్షను వహించి తదాది అందుకై ప్రయత్నించవలెను.

ఆదినం మధ్యాహ్నమున బహిరంగసభల జరిపి ఆండాళును గురించి ఉపన్యాసముల జరిపించవలసినది. అవకాశమున్నవారు ముత్తైదువులకు పసుపు, కుంకుమ, రవికల గుడ్డలు, పండ్లు పంచిపెట్టవలసినది.

☞ గోదాష్టోత్తర శతనామావళి - స్తోత్రముకలిపి వలయువారు 0-3-0 లు తపాలబిళ్లలను యిచ్చుటికి పంపినచో బడయగలరు.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము - నడిగడ్డపాలెం.
చుండూరుపోస్టు - గుంటూరుజిల్లా.

విశాఖపట్టణము

విశాఖపట్టణమున శ్రీఉడయవరుల ఉత్సవమును స్థానిక శ్రీయతిరాజ మహిళా మండలి వారున్ను, శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము వారున్ను అత్యంతోత్సాహముతో మిక్కిలి వైభవముగా జరిపిరి.

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ రామ సేవ

శ్రీవాసుదాసస్వామివారి పరమపదోత్సవము

శ్రీవాసుదాసాశ్రమం - నడిగడ్డపాలెం.



స్వస్తిశ్రీ మన్మథ సం॥ ర శ్రావణ శు ౧౨-౧౩-౧౪ ఆది, సోమ, మంగళ వారము (1955 జులై 31, ఆగస్టు 1-2 తేదు) లందు జరుగును. శ్రీవారి పాదాశ్రితులు, నభిమానులు తప్పక విజయము చేసి యీ తిరుత్కైంకర్యమున పాల్గొన ప్రార్థించుచున్నాము.

శ్రీవాసుదాసాశ్రమం,
నడిగడ్డపాలెం
(వయా) చుండూరు గుంటూరుజిల్లా.

ఇట్లు
విన్నవించు భాగవత దాసుడు
కూనంనేని వెంకటప్ప దాసు.

శ్రీ సూర్య ముద్రణాలయము నడిగడ్డపాలెం

కట్నములు

ఊరవరం వాస్తవ్యులు శ్రీమాన్ పాలూరి వెంకటాచార్యులుగారు ది 9-6-55 వ తేదీన తమకుమార్తె చి. సౌ. లక్ష్మితాయారమ్మను కొడవటిగంటి శ్రీనివాసాచార్యులుకు యిచ్చిజరిపించిన వివాహసందర్భమున మనసంఘమునకు సమర్పించిన కట్నము రు 2-0-0

* * *

విజయనగరం, శ్రీమాన్ నాగులకొండ వెంకటసూర్య నారాయణమూర్తి, ఆండాళ్ళమ్మగార్ల కుమార్తె చి. సౌ. సీతాపిరాట్టి (శ్రీమరాణి) వివాహసమయమున సమర్పించిన కట్నము రు 5-0-0

తమ మనుమడు చిరంజీవి శ్రీరంగ బారసాల సందర్భమున సమర్పించినది రు 2-0-0

* * *

రాజమండ్రి, శ్రీయతిరాజ సేవా మహిళా మండలివారు, నమ్మాళ్వార్ల తిరునక్షత్ర సందర్భమున సమర్పించినది రు 4-0-0

* * *

తణుకు, శ్రీమాన్ కలవగుంట శేషాచార్యులు గారు తమసోదరిని సామర్లకోట వాస్తవ్యులు శ్రీమాన్ సేనాపత్యం వేంకటాచార్యులుగారి కుమారుని కిచ్చి జరిపించిన వివాహసమయమున మనసంఘమునకు సమర్పించినకట్నము రు 2-0-0

* * *

మార్కాపురం, శ్రీమాన్ రాచమడుగు బాలరత్తయ్యగారి కుమారుడు చిరంజీవి లిరుమన్నారాయణమూర్తి బారసాల సందర్భమున సమర్పించిన కట్నము రు 2-0-0

* * *

పాలకొల్లు, శ్రీమాన్ పాలకుర్తి వరదరాజులుగారు తమమనుమడు చిరంజీవి వెంకటనాగరామకృష్ణ బారసాల మహోత్సవమున ది. 22-6-55 న సంఘమునకు సమర్పించినది 2-0-0

* * *

పెన్నాడ అగ్రహారం వాస్తవ్యులు, శ్రీమాన్ స. చ. సింగరాచార్యులుగారి సోదరులు శ్రీనివాసాచార్యులుగారికి, వేటపాలెం వాస్తవ్యులు శ్రీమాన్ అ. తి. శ్రీనివాసతాతాచార్యుల అయ్యావార్లంగారి ద్వితీయపుత్రిక చి. సౌ. ఆండాళును యిచ్చి జరిపించిన వివాహసందర్భమున ఉభయులు సంఘమునకు శ్రీ కుందూరు సింగరాచార్యులుగారి ద్వారా సమర్పించిన కట్నము రు 5-0-0

* * *

మార్కాపురం, శ్రీ యక్కల చినవీరయ్యగారు తమ పంచసంస్కార సమయమున సమర్పించిన కట్నము రు 1-0-0

* * *

మార్కాపురం, శ్రీమతి పమిడిమర్రి లింగమ్మగారు తమపంచసంస్కార సమయమున సమర్పించిన కట్నము రు 1-0-0

* * *

సంభావన

రాజమండ్రి, కర్రల అడితీకామందు చిరంజీవి నున్న రామారావుగారు తమతండ్రిగారైన సీతారామయ్యగారి పరమపదోత్సవ సందర్భమున మనసంఘమునకు సమర్పించిన సంభావన 5-0-0

కట్నములు

ది 16-6-55 వ తేదీని మనసంఘ కార్యదర్శిగారైన శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యులుగారు సింహాచలం వేంచేసినప్పుడు ఆదేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారును పండితులును అచ్చటిదేవస్థానం ఆగమపాఠశాలలో వీరిచే గీతోపన్యాసమును గావింపజేసిరి. గ్రామస్థులగు పండితులు, ఉద్యోగులు, విద్యార్థులు వగైరా యావన్మందియు విచ్చేసి విని యానందించిరి. ఆసమయమున శ్రీఆఫీసరువారు దేవస్థానం తరఫున మన సంఘమునకు రు. 25—0—0 లు కట్నముగా సమర్పించిరి.

ఈఆఫీసరుగారు మంచి ఆస్తికులు, ప్రాచీనార్యవిద్యాభిమానులు. ఆదర్శప్రాయమైన ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు అనుట అతిశయోక్తి కాదు. పండితులన్న వీరికి పరమభక్తి. ప్రాచీనాచారములను పాలించుటలో బద్ధకంకణులు. ఉపన్యాసానంతమున వీరు తమ దేవస్థానములో శ్రీస్వామివారి సన్నిధిలో అన్నిపారాయణాలతోపాటు భగవద్గీతాపారాయణము లేకుండుట గొప్పలోటని గ్రహించి దానినేర్పాటుచేయ సంకల్పించిరి. వీరిచే శ్రీయఃపతి యిట్టి సత్కార్యముల నాచరింప జేయుచు ఆయురారోగ్యైశ్వర్యముల నిచ్చి ప్రోచుగాక!

చావలి శ్రీయతిరాజసేవా మహిళామండలి వార్షికోత్సవ సందర్భమున శ్రీశ్రీశ్రీ శ్రీమన్నారాయణరామానుజ జీయర్ స్వామివారు గావించిన నామకరణ మహోత్సవ సందర్భమున ఈ క్రిందివారు మనసంఘమునకు సమర్పించినకట్నముల వివరము:—

గాజుల సుబ్బారావుగారి కుమార్తె శ్రీమన్నారాయణగారు — రు 2-0-0

శ్రీగాజుల నాగేశ్వరరావుగారి 3 వ కుమార్తె బదరీనారాయణగారు — రు 1-0-0

శ్రీగాజుల తాతయ్యగారి 2 వ కుమార్తె లక్ష్మీనారాయణగారు — రు 2 0 0

శ్రీమాన్ విష్ణుమొలకల వీరరాఘవయ్యగారు తమద్వితీయ కుమారుడు చిరంజీవి శ్రీ వెంకటేశ్వరరావు వివాహసమయమున మనసంఘమునకు సమర్పించిన కట్నము — రు 5-0-0

Regd. No. A. 195
BHAKTINIVEDANA Nadigaddapalem, (Via) Tsunduru.

TIRUPATI

Printed, Edited and Published by Sreeman T. K. Gopalacharyulu
at Sriman Press, Nadigaddapalem, Tsunduru P. O.

భక్తినివేదన

★ (వేదాంతవారపత్రిక) ★



సంపుటి ౧	మన్మథ – శ్రావణం	సంచిక ౫

ప్రకటన

ఆధ్యాత్మిక ప్రచార సేవకులు కావలెను.

మంచి ఉత్సాహము; నిజమైన జ్ఞాన భక్తి వైరాగ్యములు; అసలైన కార్యదీక్ష; త్రికరణాత్మకమైన నిస్స్వార్థసేవ; కష్టసహిష్ణుత; క్రమశిక్షణ; వినయవిధేయతలు గల విద్యాధికులైన యువకులు కావలయును.

బ్రహ్మచారులైనను సరియే లేక విధురులైనను సరియే లేక సన్న్యాసాశ్రమస్థులైనను సరియే, విరక్తగృహస్థులైనను సరియే!

—• యోగ్యతలు - నియమములు •—

1. శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘనియమముల నంగీకరించి పాటించువారలై యుండవలయును.

2. సంసారసంబంధము లేనివారలై యుండవలయును,

3. తమ జీవితమును పూర్తిగ ఆధ్యాత్మిక ప్రచారమునకే వినియోగించువారలై యుండవలయును

4. సదనుష్ఠాన తదభ్యాసములు కలవారలై యుండవలయును.

5. భిక్షాటనమున నైనను సరియే తనజీవితమును గడుపుచు ఆధ్యాత్మిక విజ్ఞానప్రచారము చేయు నిశ్చయము గలవారలై యుండవలయును.

6. అంటురోగములు గాని వ్యసనములు గాని లేనివారలై యుండవలయును.

వివరములకు:—

శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెము,

చుండూరుపోస్టు, గుంటూరు జిల్లా.

భక్తినివేదన

★ (వేదాంతవారపత్రిక) ★

సంపుటి ౮	మన్మథ — శ్రావణం	సంచిక ౫

శ్రీహయగ్రీవాయ నమః

భవిష్యత్పురాణాన్తర్గత శ్రీవిష్ణుధర్మము

శ్రీమహాభారతాన్తర్గతమగు విష్ణుసహస్రనామము భగవద్గీతలవలె భవిష్యత్పురాణాన్తర్గతమగు నీ 'శ్రీవిష్ణుధర్మమున్ను' పూర్వాచార్యులచే ప్రఖ్యాత ప్రమాణగ్రంథముగా నంగీకరింపబడి సంప్రదాయ గ్రంథములలో నిందలి శ్లోకములు కథలును ఉదహరింపబడినవి. (పెక్కుమంది పండితులే ఈ విష్ణుధర్మ మెచ్చటిదోకూడ నెరుంగరు.) కావున నిందలి ముఖ్యవిషయములను ఆంధ్రభాషలో స్వేచ్ఛానువాదముగా ప్రకటింపదలంచితిమి.

అచ్చటచ్చట పాఠకుల ఉపయోగార్థమై ముఖ్యమగు శ్లోకములుగూడ తాత్పర్యసహితముగ నుదహరింపబడుచుండును.

సంపాదకులు.

గ్రంధావతరణము

అర్జునుని కుమారుడు అభిమన్యుడు. ఆతని కుమారుడు పరీక్షిత్తు. ఆతనికుమారుడు జనమేజయుడు. ఆతనికుమారుడు శతానీకుడు. ఈశతానీకుడు పట్టాభిషిక్తుడైనప్పుడు శౌనకాదిమహర్షులెందరో యాతనిని చూడ నేతెంచిరి. శతానీకుడామహర్షులను విద్యుక్తరీతిగా సత్కరించి అతి భక్తితో నీ విధముగా ప్రశ్నించెను.

మహాత్ములారా! భగవదనుగ్రహమునకు మించినబలము వేరొండులేదుగదా? అది సాధించజాలనికార్యమెండుగలదా? నాప్రపితామహులీ బలముచేతనేగదా దుర్జేయులగు కౌరవవీరుల నవలీలగా జయించగలిగిరి. అట్టి పరమపురుషుని పరిపూర్ణతమావతారమగు శ్రీకృష్ణపరమాత్మ పవిత్రచరిత్రచే పవిత్రుడనుగా నెంచుచున్నాను. ఆతనిని జూచినకన్నులే కన్నులు. ఆతనికథలు వినినచెవులే చెవులు. ఆతనినిపూజించిన చేతులే చేతులు. ఆతనిచరణముల కొరగినశిరమే శిరము. ఆతని శుభనామమే మంత్రము. ఆతని యుపదేశమే శాస్త్రము, ఆతని సేవయే శుభకర్మ. వేయేల దేవుడన నాతడొక్కడే యనివింటి.

సర్వరత్నమయోమేరుః సర్వాశ్చర్యమయంనభః
సర్వతీర్థమయీగంగా సర్వదేవమయోహరిః॥

(వి. ధ. 1 అ 19 శ్లో.)

మేరుగిరిరత్నముల కాకరము, ఆశ్చర్యముల కాకరము ఆకాశము, పుణ్యనదులరాశి గంగ, సకలదేవస్వరూపుడు శ్రీకృష్ణుడు.

కావున—

ఏకఃకృష్ణనమస్కారో ముక్తితీరస్య దేశికః॥

ఆ దేవునికి గావించిన నమస్కారమే మోక్షమునకు రేవుచూపును. అందువలన శ్రీకృష్ణునెట్లారాధించిన త్వరలో ప్రసన్నుడగునో దానికి సంబంధించి వ్రతములు ఉపవాసములు ఎట్లాచరించవలెనో ఆతనికి సంబంధించిన మంత్రములెట్లు జపించవలెనో దయతోనాకు సెలవిండు—

ఇదివిని ఋషులందరును సంతసించి భృగునందనుడగు శౌనకుని సమగ్రముగ సమాధానమొసంగుమని ప్రేరేపించిరి.

అంత నా మహాత్ముడు భగవంతుని స్తుతించి యాగ్రంథమునందలి రహస్యములనెల్ల పూసగుచ్చినట్లు క్రమబద్ధముగా మునులెల్ల వినుచుండ నుపదేశించెను.

రాజా నేనుపదేశింపనున్న ధర్మములన్నియు శ్రియఃపతినుండి బ్రహ్మయు, ఆతనినుండి మరీచ్యాది మహర్షులతోగూడి నాతండ్రియగుభృగువున్ను ఆతనినుండి నేనున్ను గ్రహించితిమి. బ్రహ్మ మొట్టమొదట తాను భగవంతునివలన నుపదేశింపబడిన యోగమునంతను యీ మునిపుంగవులకుపదేశించెను. వారది విని మహాత్మా దీర్ఘాయుష్మంతులును జితేంద్రియులునగు కృతత్రేతాది యుగములందున్న మాముక్షువులకే దుస్సాధ్యమగు నీయోగము అల్పాయుష్కు-

లును అల్పబుద్ధులును నగు నీ కలికాలీనులకా సాధ్యపడునది? సంసారసాగరమును సుకరముగ దాటుటకు బలిష్టమగు నొకనావను మాకు ప్రసాదింపుమని ప్రార్థించిరి.

అంతనా బ్రహ్మ

సంసారార్ణవమగ్నానాం విషయాక్రాంతచేతసాం
విష్ణుపోతం వినానాన్యత్కించిదస్తి పరాయణమ్॥
వి. ధ. 1అ. 59 శ్లో.

సంసారమను మహాసముద్రమున మునిగి శబ్దాది విషయములకు విధేయమగు చిత్తములు కలవారలకు శ్రీమహావిష్ణువనెడు నావకంటె మరియొక గత్యంతరము లేదు, కావున

ఉత్తిష్ఠంశ్చింతయహరిం వ్రజంశ్చింతయ కేశవమ్
భుఞ్జంశ్చింతయ గోవిందం స్వపంశ్చింతయ మాధవమ్
వి. ధ. 1అ. 60శ్లో.

నిద్రనుండి 'హరిహరి' యని యుచ్చరించుచు లెండు. కేశవుని తలంచుచు నిజకార్యముల యందు ప్రవర్తింపుడు. గోవిందుని ధ్యానించుచు భుజింపుడు. మాధవుని తలంచుచు నిద్రింపుడు. ఇట్లేకాగ్రచిత్తతతో వర్తించినచో పుట్టుక వార్ధకము చావులనెడు. తిమింగిలములతో నిండిన యీసంసారసాగరమును సుఖముగ దాటగలరు. అనియుపదేశించెను.

—♦ ఇంద్రాంబరీషసంవాదము ♦—

అంబరీషమహారాజు సంసారవిరక్తుడై ద్వంద్వముల బారినుండి తప్పించుకొనుటకు సర్వదేవమయుడగు సర్వేశ్వరునే నిరాహార దీక్షతో ధ్యానించుట కారంభించెను. ఇట్లుపెక్కుకాలము గడచినపిదప నారాయణుడు

ప్రసన్నుడై యాతని భక్తిని పరిశీలించగోరి దేవేంద్రుని రూపముతో నాతనికి ప్రత్యక్షమయ్యెను.

దేవేంద్రుడు:—ఓ రాజసత్తమా! నీకు వరము లొసంగ నిదే వచ్చియున్నాను. నీకేమి కావలయునో కోరుకొనుము.

అంబరీషుడు:— (లేచినిలచి) మహాత్మా! స్వాగతము. ఇదుగో - నీయర్ఘ్యమునందుకొనుడు. నేను తమనారాధించుటలేదు. నమస్కారము. దయచేయుడు. తమనుండివరముల కోరు భక్తుల కభీష్టములొసంగ వెంటనే వేంచేయుడు.

దేవేం:—లోకమున తపమొనర్చుట వరాభిలాషచేతనేగదా! ఆ వరములిచ్చుటకు నేను వచ్చియుంటినే. నీవేలకోరవు.

అంబ:—దేవరాజా; నీవలన వరములభింప నెంచి నేనీతప మొనరించుటలేదు.

దేవేం:—మరి యీ సన్నాహమేల?

అంబ:— శ్రీమహావిష్ణువు నారాధించుటకే.

దేవేం:—ఓసీ వెర్రివాడా! నేను ముల్లోకముల కీశ్వరుడను. దేవతలందరు నాదాసులు. నాకను సన్నల వారు మెలగుచుందురు. నన్ను మించిన వరదాత యెవడు గలడు. కావలసినదేదో వెంటనే చెప్పుము.

అంబ:—మహాత్మా! నిజమే నీవంతవాడవ గుట నిజమే. కాని నిన్నింతవానినిగా జేసిన వానిని నేను ధ్యానించుచున్నాను. నీవును, నీలోకములును, నీ యైశ్వర్యములును ఎవని కుక్షింగతములో నేనా దేవదేవుని ధ్యానించుచు న్నాను, ఎవని కనురెప్పపాటు బ్రహ్మకు రాత్రిం బవళ్ళో నేనాతని ధ్యానించుచున్నాను. నీవు నేను నిలచియున్న బ్రహ్మాండముల సృష్టి స్థితి లయము లెవనికి నిత్యక్రీడలో నేనాతనిని ధ్యానిం చుచున్నాను. నిన్నేడిపించి ముక్కుకుత్తాడుగట్టి త్రిప్పిన హిరణ్యకశిపు హిరణ్యాక్షుల నెవడు సంహరించి నీవెతబాపెనో నేనాతనిని ధ్యానించు చున్నాను. నీయింటజేరి నిన్నువెడలగొట్టిన బలి నణచి నీకొంపనిలిపిన దేవుని నే ధ్యానించుచు న్నాను.

దయతో నీవు దయచేసి నీపనిని చూచు కొమ్ము. నాపని నాకుసాగనిమ్ము. వరముల నొసంగెదనంటివే. నాకుముక్తినీయగలవా?

దేవేం:—అందులకు జ నా ర్ద ను డు ం డనే యున్నాడు.

అంబ:—నన్నుచావకుండ చేయగలవా:

దేవేం:—నే నొకటి చావకుండ నుండినగదా! అదియు నాతనిపనియే.

అంబ:—నేడు చనిపోవనున్న వానిని రేపటికి నిలుపుదువా!

దేవేం:—అదియు పైప్రకరణములోనిదేగదా!

అంబ:—నీవిచ్చిన ఐశ్వర్యము కొల్లగానుండ జేతువా!

దేవేం:—నాయైశ్వర్యమట్లున్నగదా!

అంబ:—మరి నీవేమిజేతువయ్యా. చల్లగ వచ్చినదారి పట్టుము నీకునమస్కారము.

దేవేం:—ఏమి; నన్ను పరిహసించుచున్నావా! చూడునిన్ను నావజ్రాయుధముచే కొండనువలె గుండపిండిచేసివేతును.

అంబ:—పిచ్చివాడా! నేనునీకేమి యపకార మొనరించితినని నిస్సంగుడనగు నాపై నీకోపమేల? నన్నేల జంపజూచెదవు.

'భవన్తి బహవో విఘ్నాః నరే శ్రేయః పరాయణే'
గోవిందభక్త్యభ్యధికం శ్రేయశ్చాన్యన్నవిద్యతే॥
వి. ధ. 2అ 27 శ్లో.

మంచిపని చేయువానికి మించిన యాటంక ములొనగూడునని మంచివారందురు. గోవిందుని ధ్యానించుటకు మించిన మంచిపని మరేదిగలదు? దేవతలకే వ్యాధియధునాతననుగాదు,సనాతనమే (నచాపివజ్రం వజ్రీవాత్వం నచాపి సురాసురాః శక్తాస్తుహన్తుమీశానే హృదయస్థే జనార్దనే॥)

నీవజ్రమేకాదు, నీవేకాదు, నీ మిత్రులగు దేవతలేకారు, నీశత్రులగు రాక్షసులేకారు, హృదయమున జనార్దనుడుండగ తలపూవునైన వాడింపజాలరు. నీవునాపై వజ్రాయుధమును విడిచినను నేను నాధ్యానమును విడువను. ఇది ముమ్మాటికిని సత్యము. నీవు నీయిచ్చవచ్చిన రీతిని చేయవచ్చు.

అని కనులమూసి గరుడధ్వజుని ధ్యానమున మునింగియుండెను. ఇంతలో నాతనిభక్తికిమెచ్చి భగవంతుడు గరుడవాహనారూఢుడై దర్శన మొసంగెను. రాజాతనినిసేవించి భక్తితో సాగిల మ్రొక్కి పులకాంచిత సర్వాంగుడై హర్షగద్గద కంఠముతో స్తుతించెను.

భగవంతుడు:—రాజా; నీతపస్సునకు ప్రసన్నుడనైతిని. నీస్తోత్రమునకు మెచ్చితిని. నీకేమి కావలయునో కోరుకొనుము.

అంబరీషుడు:—స్వామీ! నీయనుగ్రహమునా యందు నాపుట్టకతోనే యున్నదని గ్రహించితిని. లేనిచో నాకింతసిరి, నాకింతసంపద, నాకిట్టి ప్రజా వశ్యత,నాకింతసంకల్పసిద్ధి,నాకింత దేహారోగ్యము నాకింత పాలన సామర్థ్యము, ఎట్లొనగూడును. కాని ప్రభూ! నాకీసంసారమొక బలిష్ఠనుగు వల వలె గాన్పించుచున్నది నాకు మిక్కిలి భయ మగుచున్నది. ఈ వలనుండి యుద్ధరింపబడు జ్ఞానమును నాకుదయతో నుపదేశించి యుద్ధ రింపుము.

భగవానుడు:—

(1) మన్మనాభవ మద్భక్తోమద్యాజీ మాం నమస్కురు।
మామేవైష్యసి యుక్త్వైవ మాత్మానం మత్పరాయణః॥

(2) మద్ధ్యానామద్యజనాః మద్భక్తాః మత్పరాయణాః।
మనుపూజాకరాశ్చైవ మయియాంతిలయం నరాః॥

(3) సర్వభూతేషు మాం పశ్యన్ సమవస్థిత మీశ్వరం।
అసర్వం కేన చిద్ద్వేష మేవందోషాన్ ప్రహాస్యసి॥
రాగలోభాది నాశేచ భవిష్యతి కృతకృత్యతా॥
(వి. ధ. 2 అ. 67. 70.)

(1) నన్నే పొందదగినవాటిలో పరమఫలముగా భావించి నన్ను దలంచక క్షణమాత్రమైనను నిలువజాలక నిరంతరము ప్రీతితో ధ్యానించుచు దానిచే కలిగిన ఆనందముతో నాకుపచారముల నాచరించుచు నిత్యము నాపూజలతో ప్రొద్దుపుచ్చు ధన్యులు నాసా యుజ్యమును బడయగలుగుదురు.

(2) కావున నీవును నాయందత్యంత ప్రీతితో నన్ను ధ్యానించుచు నన్నర్చించుచు నాకు సాష్టాంగవందన మాచరించుచు నన్నుచేర వలెనని తల్లడించుచు నున్నచో నాసాయుజ్య మును వెంటనేపొందగలవు.

(3) సర్వనియంతనగు నేను సకలభూతములలో నంతర్యామిగా నున్నానని నమ్మి ఇక నెవరితో విరోధించినను. ఎవరిని తిట్టినను ఎవరిని కొట్టినను నాతోవిరోధించినట్లు, నన్నే తిట్టి నట్లునన్నే కొట్టినట్లు భయపడుచు నెవరితో విరోధించక నెవరినితిట్టక నెవరిని కొట్టక భద్ర ముగా ప్రవర్తింతువేని రాగలోభ క్రోధాది అరిషడ్వర్గమంతియు నంతరించి కృతకృత్యు డవగుదువు.

అంబ:—స్వామీ! నేనెంత భక్తితో నిన్నారా ధించుచున్నను నాచునస్సతిచంచల స్వభావము కలదగుటచే నీయందు నిలువకున్నది. నాకేమి గతియో దయతో నుపదేశింపుము.

భగవా:—అట్లగుచో

... ...కురుమద్రూపిణీం తనూం, సువర్ణరజితా
ద్యైస్త్వం శిలా మృద్దారు లేఖనైః 72.
పూజోపహారైర్వివిధైః సంపూజయ చపార్థివ ।
తస్యాం చిత్తం సమావేశ్య త్యజస్వాన్యాన పాశ్ర
యాన్ ॥ 73.
పూజితాసైన తేభక్త్యాధ్యాతా చైవోపకారిణీ ।
వి. ధ. 2 అ. 71, 73.

బంగారు వెండి మొదలగు లోహములతో గాని రాయి మన్ను మొదలగువాటితోగాని నావంటి విగ్రహమును చేయించుము. దానిని నిత్యము వివిధమగు పూజాద్రవ్యములచే పూజించి, నివేదనలజరుపుచుండుము. దానియందేచిత్తముంచి ఇతరచింతలు విడువ ప్రయత్నింపుము. ఇట్లా విగ్రహము నీచే భక్తితో పూజింపబడి ధ్యానింపబడి నీకు మహోపకారమును గావించును.

నీవేపనిని చేయుచున్నను ఆవిగ్రహము నీచెంతనున్నట్లే భావింపుము. నిత్యమావిగ్రహమున కభిషేకము, వస్త్రాలంకారము, పుష్పసమర్పణము చందనానులేపనము, చతుర్విధ ఆహారనివేదనము మొదలగు ఉపచారములు చేయుచుండుము.

ఇంకను మనసా విగ్రహమున హత్తుకొనని వో గానోపకరణములతో నాగాథల గట్టిగా పాడుచుండుము. నాయవతార కథలను చదివియు, చెప్పియు చదివించియు, చెప్పించియు వినిపించుచు వినుచు కాలమును గడుపుము.

అక్షీణ రాగదోషోఽపి మత్క్రియా పరమః
పదం, పరమాప్నోతి మాభైస్త్వం మయ్యర్పిత
మనాభవ ॥
80 వి. ధ.

మయిసత్యస్య సర్వస్య మాత్మానం యత్త
వాస్తిచ, రాజ్యంకురునర । శ్రేష్ఠనిబేద్యపృథివీం
మమ ॥
82.

తద్విఘాత పరాయేచ జహితాన్ పరిపన్థినః
క్రియాయోగం సమాస్థాయ మయ్యర్పిత మనా
భవ ॥
83.

రాగదోషము నివర్తించకున్నను నాయారాధనా విధానము నెరింగి దానియందాదరము కలవాడవై యనుష్ఠించుచున్నచో పరమపదమునందగలవు. భయపడకుము. నీమనస్సును నాయందుంచుము. క్రియాయోగము నవలంభింపుము. నిన్ను, నీసర్వస్వమును నాకర్పించుము. నీరాజ్యము నీదిగాభావింపక నాదిగాభావించి నిశ్చింతతో రాజ్యమేలుము. దానికి విరోధుల సరికట్టుము. (క్రియాయోగమనగా భగవదారాధనావిధానము.)

అంబ:—ప్రభో! ఆ క్రియాయోగ రహస్యమును సమగ్రముగ దయతో నాకెరింగింపుము.

భగవా:—రాజా! నీపురోహితుడగు వశిష్ఠుడు నాయనుగ్రహము నెరింగి దానినంతను నీకు సవిస్తరముగా చెప్పగలవాడని చెప్పి యంతర్ధానమయ్యెను.

*

నియోగి

170 వ ప్రకటన

శ్రీమాన్ ఘాలి అనంతనారాయణ దాసుగారు
కరేడు, (వయా) కావలి, నెల్లూరు జిల్లా.

అద్వైత భావమును భగవద్గీత సుళువుగా దెలుపుటలేదు. భగవద్గీత కడపటివరకు చాలా భాగము ద్వైత భావమునే "మన్మనాభవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు" యని దెలుపుచున్నది గాని అద్వైతభావమును కొద్ది కొద్దిగా దెలుపుచున్ననూ సుళువుగా అర్థమగు నటుల దెలుపుటలేదు.

ఎటులన:

1. సర్వమాత్మైవాభూత్ : అఖండము,అద్వైతం
2. ఆత్మ, అనాత్మ "ఆత్మానాత్మవివేకేన పునస్సంసారనివృత్తిః" ఇది రెండుగా జెప్పిననూ అనాత్మ యని అసత్తును చెప్పుటచే అసత్తు లేనిదగుటచే రజ్జుసర్పభ్రాంతివలె అనాత్మను లేని దని తలచి అఖండాద్వైతాత్మగానే అద్వైతులు భావించి ఆత్మసత్పదార్థమగుట చేతను పాపములను పొందునది కాకుండుట చేతనూ, జనన, మరణ, జర, దుఃఖ, ఆకలి, దప్పిక లేని దగుటచేతను ఆత్మకంటె అన్యమైనదగు రెండవదిలేకుండుటచేతను అటులలేదని తలచిరి. గాని, యది (మాయా) ద్వైతుల భావనగుచున్నది. మిథ్యా.
3. ఆత్మానాత్మ పరాత్మల జాడలు త్రివిధమను వాక్యమునందు అనాత్మను (జగత్ శరీరములను) పోగొట్టి ఆత్మను జీవుడనియు, పరాత్మను భగవంతుడనియు ద్వైతులు భావించిరి. ఇందులో అద్వైతులు శ్రు॥ "నాస్తి నాస్తి జగత్సర్వం గురు శిష్యాదికం నహి సచ్చిదానంద మాత్రోఽహ మనుత్పన్నమిదం జగత్" జీవాత్మ పరమాత్మలు రెండని ననూ యొకటేనని మిథ్యయని దలచిరి.

శ్రు॥ "ఆత్మానంచేద్విజానీయా దయ మస్మీతి పూరుషః కి మిచ్ఛ న్కస్య కామాయ శరీర మనుసంజ్వరేత్"=తన్నుతా తెలిసికొనిన పిమ్మట అంతటానిండియున్న బ్రహ్మమే తానుకాని తన కుమించిన దేదియును లేదనియు, శ్రు॥ "దేహాదీన్యాత్మత్వే నాభిమన్యతే సోభిమాన ఆత్మనో బంధః"= దేహాదులను తననుగా భావించుటచేత ఆత్మకు బంధము ఏర్పడుచున్నది. "తన్నివృత్తిర్మోక్షః"=తనది కాని వస్తువును తనదని యనుకోవడమే అజ్ఞానముకదా!

"రజ్జురేవేతి చాద్వైతం" "వాసుదేవ స్సర్వమితి" "శుద్ధచైతన్య మస్మ్యహం" "సచ్చిదానంద మాత్రోఽహం" "చిదాత్మాహం పరాత్మాహం నిర్గుణోఽహం పరాత్పరః" "త్వమేవాహం నభేదోఽస్తి పూర్ణత్వాత్ పరమాత్మనః" "తత్వమసి" ఇటువంటిస్థితిలో అద్వైతభావమునందు "మమై

డించి అద్వైతమతమును ఉద్ధరించియున్న విష యము అద్వైతులు గ్రహించియే యున్నారు.

'నాద్వైతం గురుసన్నిధౌ' వాక్యరీతిన(గురు) గరిష్ఠపదార్థ మొక టున్నదంటే కనిష్ఠపదార్థ మింకొకటియున్నట్టు లాశబ్దమువలననే దెలియు చుండుటచేత "సర్వ మాత్మైవాభూత్" యను వాక్యరీతిన రెండవపదార్థము లేదని తెలిసే ద్వైతమతములను ఖండించియుండిరి.

"జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినాం."

—♦ నాస్తికులు - ఆస్తికులు ♦—

దేవుడు లేడనువారలు, కలడనువారలు రెండుమార్గములు. కర్మఠులు, నిష్కామకర్మ కామ్య కర్మములను భగవంతునిచే నియోగించ బడియున్నవారలగును గనుక భక్తు లగుదురు. వీరలందరున్ను ద్వైతమార్గస్థులే. అద్వైతుల యుద్దేశ్య ప్రకారము యీ కర్మఠులగు వైష్ణవ, శైవ, స్మార్తాదులకు సాయుజ్యపదవి లేకపోతే పోగాక! వారివారి భగవదనుగ్రహముచే కష్ట ములు తొలగును గనుక దుఃఖములపాలుగాకుం డా తప్పించుకొనగలరు. అందువలన వీరలందరును ఆస్తికులేగదా! ఇది కర్మమార్గము.

నాస్తికులు దేవుడు లేడనేవారలే యగుదురు. గనుక అద్వైతులే నాస్తికులు వీరికి అఖండా ద్వైతాత్మజ్ఞానము కలిగియున్ననూ జగత్సృష్టి వ్యాపార భగవద్వైభవమును తెలిసినవారలు కానిచో నాస్తిక లగుదురు.

ఇది జ్ఞానమార్గము

అయితే కర్మఠులైననూ జ్ఞానముచే తెలిసిన వారలే అయియుండవలెను.

జ్ఞానులైననూ భగవంతుని ఆశ్రయించే వర్తించవలసి యుండును. శివ కేశ వాభేదమును దెలుపువాక్యములున్ను, సాయుజ్యం వినియో గం అను వాక్యములున్ను వైష్ణవసంధ్యావంద నములో లేవుగనుక ద్వైతమతాంతస్థ మధ్వుల కును, విశిష్టాద్వైత మతాంతస్థ వైష్ణవాదులకును సాయుజ్యపదవిని పొందుటకు హక్కులేదనియు, వారలకు సాలోక్య సామీప్య సారూప్యము లను మూడుస్థానములవరకే పోగలహక్కుకలదనియు, తమకు సాయుజ్యపదవిని పొందుటకు హక్కుకలద నియు అద్వైతమతాంతస్థస్మార్తు లందురు గాని, తమకున్ను హక్కులేదని అద్వైతులు తెలియజాలరు. అందుకే "అద్వైతం కేచి దిచ్ఛంతి ద్వైత మిచ్ఛంతి చాపరే, పరం తత్వం నజానాతి ద్వైతా ద్వైత వివర్జితం" యను వాక్యము దెలుపుచున్నది.

ఎందుకంటే, యీ దిగువవ్రాసియున్న విష యములలో తగుసమాధానమును జగత్సృష్టివ్యా పార భగవద్వైభవమును తెలిసిన అద్వైతులు కాకుండినచో చెప్పలేరని తలచెదను.

ఆత్మ అఖండ మయినదనియు (అద్వైతము), రెండవపదార్థ ముండుటకు చోటుకూడా లేద నియు, అనగా అంతా ఆత్మయేననియు తెలుసు కొనినవా రగుటచేతనే శివకేశవులకు అభేదమును గమనించియుండుటచేత ద్వేషబుద్ధిలేనివారలై విష్ణ్వాలయములవలెనే శివాలయములనుగూడా

భావించి శివాలయములకు వెళ్ళి, శివుని దర్శించి, సేవించి వచ్చుచుండెడి స్మార్తులు మహమ్మదీయుల మసీదులలోనికిని, క్రైస్తవచర్చిలలోనికిని, వెళ్ళి, దర్శించి, సేవించ కుండుటకు కారణమును తెలుపగలిగియుండవలెను.

స్మార్తులు వెళ్ళుతామనిననూ యీమహమ్మదీయ క్రైస్తవాదులు వారిదేవాలయముల లోనికి వీరిని రానివ్వరుగదా! ఆ యంతరమేమో తెలిసినవారు కాకుండిరి.

ఒకవేళ పోయిరాగలమని స్మార్తులనిననూ, వారలు రానిచ్చిననూ కడాపటికి ఎందుకు వారలను దర్శించి సేవించవలెనో యీవిషయము నయినా చెప్పగలవారలై యుండవలెను.

"బ్రహ్మార్పణం బ్రహ్మహవిః బ్రహ్మాగ్నౌ బ్రహ్మణాహుతం, బ్రహ్మైవ తేన గంతవ్యం బ్రహ్మకర్మ సమాధినా"

"భోక్తా భోగ్యం ప్రేరితారంచ మత్వా సర్వం ప్రోక్తం త్రివిధం బ్రహ్మ మేతత్"

"అన్నం బ్రహ్మ, అహంచ బ్రహ్మ, భోక్తాచ బ్రహ్మ"మని ఒకబ్రహ్మమే మూడువిధములుగానుండుటచేత దేవ, పితృశ్రాద్ధాలను పెట్టుచున్న కర్త యికను కష్టపడి నేను సంపాదించి పదార్థమును తెచ్చి భోక్తకు పెట్టలేను, నీవే నాకు పెట్టుమని భోక్తతో కర్త అనుటయు, కష్టమైననూ నీవేపెట్టవలె నేనే తినవలెనని భోక్త అనుటయు, మీరిద్దరును నన్నే తినవలెనని చెప్పుకుంటున్నారు మిమ్ముల నిద్దరిని నేనే మ్రింగగలనని అన్న మనుచుండుటయు కలదు.

దెబ్బనుకొట్టేవాడును, తినేవాడును బ్రహ్మమేగదా! ఇప్పుడు అంతా బ్రహ్మమే అయి యున్నది గనుక యీ ముగ్గురిలో ఎవడైనా యొకడు శాసకు డున్నాడా లేక యీ ముగ్గురున్ను శాసకులేనా? ఆ ముగ్గురిలో ఎవరి ఆజ్ఞకు ఎవరు లోబడియుండవలెను? ఆజ్ఞచేసినవాడు ప్రభువు, మిగత యిద్దరు బంట్లగుదురు - ఇది ద్వైతభావము.

కాదందురేని — నన్నుఒరేంటే నిన్ను ఒరే అంటా, ఏమేయంటే ఏమిరాఅంటా. రామమ్మగారంటే, రామయ్యగారంటా. వంట, పాచిపని యిద్దరము చేయవలె. నీ ఎక్కువేమి? నా తక్కువేమి! యని భార్య భర్త ననునట్లుంటుంది.

"ఆత్మానం ద్వేధా పాతయ త్తతః పతిశ్చ పత్నీ చాభవతాం" శ్రుతి. "గురోర ప్యవలిప్తస్య కార్యాకార్య మజానతః, ఉత్పథం ప్రతిపన్నస్య పరిత్యాగో విధీయతే" స్మృతి.

శివుని నెత్తిన విష్ణు వున్నాడు, విష్ణునెత్తిన శివు డున్నాడు అని తెలియజాలని వారలు మీావలె అటుల నంటుందురు.

"బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున! తాన్యహం వేద సర్వాణి నత్వం వేత్థ పరంతప" యని తమరు తెలిపితిరి.

"ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేర్జున తిష్ఠతి, భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా"

"తేనవినా తృణాగ్ర మపి న చలతి"

"భీషాస్మా ద్వాతః పవతి, భీషోదేతి సూర్యః, భీషాస్మా దింద్ర శ్చాగ్ని శ్చ మృత్యుర్ధావతి పంచమం" ప్రమాణములుకలవు గదా! నీవు దేవు డవు, నేను జీవుడను అనునది నిజమే. బాగానే యున్నది.

"యంత్రస్య గుణదోషేణ యంత్రిణః పురుషోత్తమ, అహం యంత్రం భవాన్ యంత్రీ మమ దోషో న విద్యతే" మ్ముల నెందుకు కష్టపెట్ట వలెనంటే,

"న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః, న కర్మఫలసంయోగం స్వభావస్తు ప్రవర్తతే" యని మీస్వభావమువలన మీరే కష్టములపాలైతి రని యంటివి.

అటులైతే, అజ్ఞానమును మానెత్తిన మేమే వేసుకున్నామా? నిత్య, కామ్య, కర్మలను మేమే నియమించు కున్నామా? మా అంతట మేమే పుట్టినామా?

"తథాత్మానం సృజా మ్యహం" యని తమరు దెలుపుచుంటిరి. తమరు దేవుడవే అయితివి. మేము జీవులమని స్పష్టమేకదా! జీవునికి స్వతంత్ర మెక్కడిది? స్వతంత్రుడు దేవుడు. పరతంత్రుడు జీవుడు పోనీ,

3-8 "నియతం కురు కర్మ త్వం"

3-19 "తస్మా దసక్త స్సతతం కార్యం కర్మ సమాచర"

ఆసక్తత లేక ఆసక్తునివలె వర్తించు మను టెట్టిది? నిష్కామకర్మంటే ఫలితమును కోరక చేయు టందురు. అది ఫలాసక్తతయగును. వాస్తవమే. కలిగియున్నపిల్లలుచాలు నికవద్దనిగాని, లేక అసలేవద్దనిగాని భార్యాభర్తలు కలిసినచో పిల్లలు పుట్టరా? కావలెనని కోరి కలసినపుడల్లా పిల్లలు పుట్టుచున్నారా? కృష్ణా! నీవలెనే మేమున్ను స్వతంత్రులమై పుట్టవద్దా?

నాభార్యగాని, నామొగుడుగాని, నాకొడుకుగాని, నా తలితండ్రాదులుగాని చావవలెననియు, నాకు కష్టములు నష్టములు రావలెననియు అస్మదాదులము కోరుకొని పుట్టితిమా? మమ్ములను గోతాములో వేసి మూతి బిగియగట్టి రోకలితో పొడుచుచూ అర్థముకాకుండ పెడవాలున ముక్కుపట్టుకొమని చెప్పుతావేమి? గర్భోపనిష త్తేమని దెలుపుచున్నది?

లంకలోనున్న సీతామ్మవారు నేను ఎటుల నాభర్తను చేరి సేవించుదునాయని దుఃఖించుటయును, శ్రీరామచంద్ర ప్రభువుగారు సీతచెరను తప్పించుటకు ప్రయత్నించుటయును ఆసక్తత లేక ఆసక్తులవలె దుఃఖించుటలేనా?

ఆసక్తత లేని దుఃఖమైతే కండ్లనీళ్ళు రావు. ఉమ్మితడినైనా రాచుకోవలసినదే.

"శ్రద్ధాహీనాని కర్మాణి
కృతా న్యల్పఫలాని వై"

క్రీడనంటే అట్టివిషయములు మనకున్న క్రీడలే కాగలవా? వారలు మనకు మార్గదర్శకులయి చూపుచున్నవారలు గనుక మాయామానుష చరిత్రు లనతగునుపో! మనము మాయామానుషవిగ్రహులము. మనకు క్రీడకాజాలదు.

భోగమే యగును. సుఖములందు సంతోషపడు చున్నాము. కష్టములందు దుఃఖములలో అల్లా డుచున్నాము. శరీర శరీరులనియు, దేహ దేహులనియు, క్షేత్ర క్షేత్రజ్ఞులనియు రెండుగా దెలుపుచూ యిందులోని క్షేత్రజ్ఞునే తిరిగి ద్రష్ట, ఉపద్రష్టలని రెండుగా దెలుపుచుండెను.

మరియు క్షర, అక్షరములను రెండుగా దెలుపుచూ "అక్షరా దపి చోత్తమః" యని మూడవవానిని మళ్ళీ చెప్పుచుండె. మొదటనే మూడుగా చెప్పకూడదా? మూ డంటే ద్వైత భావ మగునని తలచేయెడల రెండనిననూ అద్వైతమునకు విరోధమే.

"యద్యత్ స్పృశ్యతి హస్తాభ్యాం
తత్తదాత్మేతి భావయేత్"

... పశ్యతి చక్షుభ్యాం ...
... శృణ్వతి కర్ణాభ్యాం ...
"సర్వ మాత్మైవాభూత్"

పంచపాండవులంటే మంచపుకోళ్ళవలె ముగ్గు రంటూ రెండువేళ్ళనుచూపిన ట్లుంటున్నది.

9. 19 "సదసత్ చాహ మర్జున!"

13. 13. "అనాదిమ త్పరంబ్రహ్మ
న స త్త న్నాసదుచ్యతే"

13. 3 "క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి
సర్వక్షేత్రేషు భారత"

యను వాక్యరీతిని, నీశరీరమం దుండిన నీవును, నాశరీరమందుండిన నేనును, మిగతశరీర ములం దుండిన సకలజీవులును క్షేత్రజ్ఞులమే కదా! అందరమును పరమాత్మ అయిననీవేకదా!

"వేదాహం సమతీతాని వర్తమానాని చార్జున, భవిష్యాణిచ భూతాని మాంతు వేద నకశ్చన"

"న మే విదు స్సురగణాః ప్రభవం న మహ ర్షయః"

యను వాక్యములచే నీకుమాత్రము సర్వము తెలిసియున్నదనిన్నీ ఇతరుల కెవ్వరికిని తెలియ దనిన్నీ చెప్పుచున్నావే.

"సువర్ణ మేకం బహుభూషణాని"

బంగారమును కర్తిరించినంత మాత్రమున నీవుతప్ప ఇతరముక్కలన్ని ఇనుపవి యగునా? చందమామను ముక్కలుచేసినచో కొన్నినల్లగా బొగ్గులగునా? జీవులు=అజ్ఞులు, కించిజ్ఞులు ఎటు లైరి.

"ఇచ్ఛామాత్రం ప్రభో స్సృష్టి రితి సృష్టౌ వినిశ్చితాః, కాలా త్ప్రసూతిం భూతానాం అన్యంతే కాలచిన్తకాః, భోగార్థం సృష్టిరి త్యన్యే క్రీడార్థ మితి చాపరే."

క్రీడకు, భోగమునకు అంతరము కలదు. సృష్టి రెండు విధముల నున్నది.

కంఠగతం, నాభిగతం. వేమననివలె.

భోక్త=అనుభవము. భోగశ్చ=క్రీడ. మాంత్రికుడగు పాములవాడు పామును జూచి భయపడునా? కరిచిననూ భయపడడుగదా! అస్మదాదులము అప్పుడు చచ్చినపామును జూచినా యింకా ప్రాణమున్నదేమో, లేచునేమో యను భయమును పొందువారలమైతిమి.

క్రీడ అనగా—నాటకములో కష్టసుఖములను అభినయించుచున్న వానివంటిది. వశీకృతమాయుడు. భోగ మనగా—కష్టసుఖములను అనుభవించుచున్న వానివంటిది. మాయావశ్యుడు.

కాబట్టి జీవులు అనుభవించుచుండువారు. పరమపురుషుడు కష్టసుఖములను అనుభవించుచున్నవానివలె (కృష్ణునివలె) అభినయించువారు. ఇది ద్వైతభావమే యగును.

సర్వజ్ఞు డగు భగవంతునితో కించిద్జ్ఞుడగు జీవుడు సమ డెట్లగును? కానివో క్షీరక్షీరన్యాయంబున ఐక్య మెటుల కలుగగలదు? కానున్న అద్వైత మెటు లగును? దేవు డగు కృష్ణునికి క్రీడ కావచ్చును. కృష్ణేతరుల మగు అస్మదాదులకు క్రీడ ఎటు లగును?

కుంటికాళ్ళవాడు కుంటిగా నడుచునేగాని, మంచికాళ్ళవానివలె ఎటుల నడువగలడు?

మంచికాళ్ళవాడు మంచిగా బాగాను నడువగలడు. కుంటిగానున్ను అభినయించుటకు నడువగలడు;

"గతిం ఖర ఇవాశ్వస్యా తార్క్ష్యశ్యేన పతత్రిణః"

. భరతు డనెను:—

"ఆత్మా క్షేత్రజ్ఞ ఇత్యుక్తః సంయుక్తైః ప్రాకృతై ర్గుణైః, తై రేవ తు వినిర్ముక్తః పరమాత్మే త్యుదాహృతః"

"ఆత్మేంద్రియమనోయుక్తం భోక్తే త్యాహుర్మనీషిణః" యను వాక్యములరీతిన భోగము కొరకు భూతప్రకృతులతోకూడి జీవాత్మ యైనాడనిన్ని, వాటిని వదలి దూరముగా సాక్షిగా నుండినపుడు పరమాత్మగా నుంటున్నాడనిన్ని తెలుపుచుండగా భోగముకొరకు తాను స్వీకరించినవాటిని "నేతినేతి" వాక్యములచే నావి కావని ఎటుల తలచెను? తలచినా డంటే మరచిపోయినాడా? అజ్ఞు డగుచున్నాడుగనుక సర్వజ్ఞత్వమును కోలుపోవును. లేక క్రీడలో తలచినా డంటే కృష్ణేతరులందరమును భోగసృష్టిలోనివారమై యున్నందున ద్వైతనడకాయె. అద్వైత మెటుల కాగలదు?

"నేతినేతి" వాక్యములచే శరీరాదులు నావి కావు నావికావు అని తలచినది—పరమాత్మా లేక జీవాత్మా? జీవాత్మయనియంటారా, ద్వైతభావమాయె. లేక పరమాత్మయే నని యంటే, యీ కనుబడు శరీరాదు లెక్కడివి?

భ్రాంతి యంటారా? ఎవనికి? పరమాత్మ కే నని యందుమేని, అపచార మగును. జీవుని కందుమేని, ద్వైత మగును, అద్వైతార్థ మెట్టిది?

"పురుషస్య కర్తృత్వసుఖదుఃఖాది లక్షణ చిత్తధర్మః క్లేశరూపత్వాత్ బంధో భవతి, తన్ని రోధనం జీవన్ముక్తిః"

"ఆత్మాక్షేత్రజ్ఞ ఇత్యుక్తః సంయుక్తైః ప్రాకృతైర్గుణైః, తైరేవతు వినిర్ముక్తః పరమాత్మేత్యుదాహృతః"

"బంధాయ విషయాసక్తం నిర్మమేతి మమేతిచ, మమేతిబధ్యతే జంతుః నిర్మమేతి విముచ్యతే"

"మనయేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః, బంధాయ విషయాసక్తం ముక్తిర్నిర్విషయం మనః"

మనస్సును విషయాదులప్రక్కకు పోనివ్వక పోతే బంధమే కలుగదని తలచి "అనీశ శ్చాత్మా" వాక్యరీతిన ఆత్మకు భగవంతు డవసరము లేడనియు, భగవంతుడు లేడనియూ అద్వైతులు తలచిరి.

"య ఆత్మా, అపహతపాప్మా, విజరో, విమృత్యో, విశోకో, విజిఘత్సో, అపిపాసా, సత్యకామ, సత్యసంకల్పః" శ్రుతి.

భాగవతం—"సుఖదుఃఖంబులు శరీరంబునకుంగాని ఆత్మకు లేవు, ఆత్మ నిత్యుడు" అను వాక్య రీతన పరమాత్మ జీవాత్మ లనగా—పరమాత్మ యేగాక జీవాత్మయున్ను ఆత్మయే!

"ఆత్మా హ్యాకాశవత్ జీవై ర్ఘటాకాశై రివోదితః"

"యథాజలేజలం క్షిప్తం, క్షీరే క్షీరం ఘృతే ఘృతం, అవిశేషో భవే త్తద్వత్ జీవాత్మపరమాత్మనోః"

"పురత్రయే క్రీడతి యస్తు జీవః"

యను వాక్యములరీతిన జీవుని బద్ధుడుకాడని అఖండాద్వైతాత్మజ్ఞానము లేనందున ద్వైత, విశిష్టాద్వైతులు తెలుసుకోలేరని అద్వైతులు సమర్థించుచు—అందుకు సంచితప్రారబ్ధాది కర్మములవలన నీసంసారబంధంబు జీవునికి కలుగుచున్నదని యొప్పుకొనినయెడల దొలుత నీశ్వరాంశాసంభూతుండగు నాతని కీసంసారబంధము కలుగనేల యని ప్రశ్న వచ్చునని తలచి, అద్వైతవాదులు "సర్వభూతేషు చాత్మానం యః పశ్యతి స పండితః" యను శ్రుతివాక్యము రీతిన ఎప్పుడు తనయాత్మతత్వమును బరతత్వమునుగా తెలిసికొనునో యప్పుడు ముక్తబంధనుడై ముక్తిని జెందు ననుసూత్ర మాతనియందు సార్థకమగు ననియు, సామాన్యమానవున కట్టి తత్త్వగ్రహణ మలభ్యమనియు, జగన్మిథ్యయనియు భావించిరి గాని, మిథ్య లగు సగుణోపాసన లెందుకో! జీవ భ్రాంతిని విడువుమనిన దెవరినో! అద్వైతమననేమో! శ్రీశంకరభగవత్పాదులవారు చెప్పినదేమో! చేసిన దేమో! ఆత్మను అఖండ మన నేమో తెలియజాలరు.

"సత్వా ద్రిక్తావ్యక్తావరణశక్తి రాసీత్, తత్ప్రతిబింబం తదీశ్వరచైతన్య మాసీత్"

"అవ్యక్తావరణశక్తి రాసీత్ తత్ప్రతిబింబం తజ్జీవచైతన్య మాసీత్"

యను వాక్యములరీతిన జీవేశ్వరులను కల్పితులని దెలుపుచున్నది. అందుచే స్వతస్సిద్ధముగా స్వయంప్రకాశము గల ఆత్మ పదార్థముకంటె అన్యమయిన దని స్పష్టమేకదా!

ఆత్మ=అధ్యాత్మ ప్రత్యగాత్మ లని దెలుపుచున్నది గనుక కల్పితు లగుటచే శాశ్వతులు కాబోరుగనుక "నహి ప్రమాణాం జంతూనాం ఉత్తరక్షణజీవితం, చరమ శ్వాస వేళాయాం యత్కృతం తత్ సదా కురు" యను వాక్యరీతిన ఇప్పుడో, ఎప్పుడో పోయేవారలే గనుక "అప్పుజేసియైన ఘృత మిచ్చు గ్రోలవలయు" నను విష్ణుపురాణవాక్యరీతిన అప్పో? సప్పో? దొంగతనమో? దొరతనమో? ఏలాగైనా సంపాదించి అనుభవించడమే ప్రాప్తకాల మున్నంత వరకు కర్తవ్యము కాగలదుగదా!

పెద్దవ్యాపారమును చేయువారు సాగినంత వరకు తెచ్చి, కట్టుట, పూయుట, మెరుగుట, పెట్టుట, భుజించుట మొదలగు భోగములను భోగింతురు. వీలుతప్పెయెడల కొంతసొమ్మును దాచుకుని దివాలాపారమును దాఖలు చేయును కదా! అప్పులవా రేమి బాధించిరి? సర్కారువా రేమి బాధించిరి?

చచ్చేవానికి సముద్రము మోకాలిలోతే యను సామెతను వినలేదా?

తొలుత నీశ్వరాంశ (ఆత్మ) సంభూతుండగు నాతని కీ సంసారబంధము కలుగ నేల యను ప్రశ్నవచ్చు నను భయపడవలసిన పని లేదు. కదా!

"అస్మిన్ మాయీ సృజతే విశ్వ మేతత్తచ్చాన్యో మాయయా సన్నిరుద్ధః" తనయాత్మ తత్వమును బరతత్వమునుగా దెలిసికొనన యపుడు ముక్తబంధనుడై ముక్తిని జెందుననే యెడల తెలియకున్నంతకాలమువరకు బంధములో పడియున్నవాడేకదా! క్లేశాటు లగును? తాను వేరు, తన ఆత్మవే రను నెడల దేహి, దేహముల వలె ద్వైతనడ కగును. కాదంటే అజ్ఞు డెటులాయె? రజ్జుసర్పభ్రాంతి ఉపమానమునుగురించి "రజ్జు రే వేతి చాద్వైతం" రజ్జు వనునది జ్ఞేత జ్ఞుడగు బ్రహ్మ కుపమానము. కాబట్టి యా ఆత్మనే భ్రమనుపొంది జీవుడైనా ...వలసి వచ్చుచున్నది. అది అపచారము కాబోదా?

కైవల్యోపనిషత్తు—"పురత్రయే క్రీడతి యస్తు జీవ స్తతస్తు జాతం సకలం విచిత్రం, ఆధార మానంద మఖండబోధం యస్మిన్ లయం యాతి పురత్రయంచ" వాక్యరీతిన విమర్శించగా జీవునికి భోగమగునుగాని క్రీడ కాజాలదు. ఎటులనన "నానాయోనిసహస్రాణి దృష్ట్వాచైవ కుత్సితో మయా, ఆహారా వివిధా భుక్తాః పీతాశ్చ వివిధా స్తనాః, జాతస్యైవ మృతస్యైవ జీవచ్చైన పునః పునః, అహో దుఃఖోదధౌ మగ్నో న పశ్యామి ప్రతిక్రియాం. యది యోన్యాం ప్రముంచామి సాంఖ్యం యోగం సమాశ్రయే, అశుభక్షయ కర్తారం ఫలముక్తిప్రదాయినం. యది యోన్యాం ప్రముంచామి తం ప్రపద్యే మహేశ్వరం, తం ప్రపద్యే భగవంతం నారాయణం దేవం."

మోసపుచ్చుటకా యని యంటే జవాబును చెప్పరు. పైగా కోపపడి బల్లపగుల గ్రుద్దుదురు. సాధనచతుష్టయాదిసంపత్తి మీకు లేదుగనుక మీకు తెలియదని యందురు. గాని, యావిధానము నాస్తికాద్వైతమత మగుచున్నదనియు, ఆస్తికాద్వైతమతభావము కాబోదనియు "మాయావాద మసచ్ఛాస్త్రం ప్రచ్ఛన్నం బౌద్ధ ముచ్యతే" వాక్యరీతిన మాయావాద మగుచున్నదనియు, శ్రీశంకరభగవత్పాదులవా రుద్ధరించిన అద్వైతమతము కాదనియు తెలుసుకోజాలరు. ఎటులంటే—

"ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీచ భరతర్షభ" "జ్ఞానీత్వాత్మైవ మే మతం" "తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తి ర్విశిష్యతే" "తైలధారావచ్ఛిన్నమైనభక్తి" (జ్ఞానం) యను మొదలగువాక్యములను గ్రహించరు. జ్ఞానికైనను భక్తి యుండే యుండవలెను.

మా నియోగి 168, 169 ప్రకటనలను చూడవలసినది,

భక్తి అనగా ప్రేమ. ప్రేమ ఎవనియందు అంటే భగవంతునియం దనవలెను. అటులైన భగవంతు డొకడు, భక్తు డొకడు అగునుగనుక ద్వైతభావ మగుచున్నది. తానేభగవంతుడనని యంటే భగవంతుడు వేరుగా లేడుగనుక అద్వైతమే కాగలదు. గాని, నాస్తికమగుచున్నది. అందుకే అద్వైతమతోద్ధారకులగు శ్రీశంకరభగవత్పాదులవారు నాస్తికములో పడకుండగలందులకై ద్వైతమతఖండనమేగాక నాస్తికమును కూడా ఖండించియున్నారు.

ఆయభిప్రాయమును కామరాజు కోటీశ్వరశర్మగారు గమనించి ద్వైతాద్వైతినని పత్రికలలోనున్ను, గ్రంథములందునను ప్రకటించుచున్నారని తలచి వారికి కొన్నివిషయములలో మా నియోగి ప్రకటనలను పంపుకున్నందులకు వారు జవాబులనివ్వక (నివ్వజాలక)-'రసికజన వాక్కలహము సుభాషణ మనియు, అరసికజన సంభాషణము వాక్కలహ మనియు' మా ప్రకటనలు కోటీశ్వరశర్మగారికి చేరియున్న వని తెలిసియున్నవారలు ఏమి జవాబు నిస్తి రని కోటీశ్వరశర్మగారిని అడుగగాచెప్పినారని వచ్చి మాకు వారలు చెప్పియుండిరి.

మొగ్గ అంకురించినదేగాని, స్వధర్మమును వదలి వర్తించుటచే పుష్పమై వికసించ లేదాయె. "పురత్రయే క్రీడతి యస్తు జీవః" యను వాక్యమును అబద్ధమంటావా యని యందురేమో! అబద్ధ మనజాలము. క్రీడ ఎటు లగునని యంటివేని. అనగా జీవాత్మకు క్రీడగునుగాని, జీవభూతమునకు క్రీడ కాబోదు. భోగ మనవలెను. ఎటులనిన—"సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని" భూతమును ఆత్మయు కలసి యొకటిగా నున్నది.

ఆత్మతో కూడుకుని వ్యవహరించుభూతము= జీవభూతము — భూతముతో కూడుకుని వ్యవహరించు ఆత్మ = జీవాత్మ యగును. భాగవతం ద్వితీయములో "ద్రష్ట, దృక్కు, దృశ్యం— నీ మూటిలో నొకటిలేకున్న నొకటి కానరాదు. నీత్రితయం బెవం డెరుంగు నతడు సర్వలోకాశ్రయుండై యుండు" నని తెలుపుచున్నది.

ప్రత్యగాత్మను (స్వయంప్రకాశముగల పరమాత్మవలెనే)ప్రకాశము కలదనియు, యీప్రత్యగాత్మ పరమాత్మలో క్షీరక్షీరన్యాయంబున కలియగలదనియు ఐక్యమును చెప్పుదురు. "సర్వమాత్రై వాభూత్" యను వాక్య మనుసరించి సర్వమూ పరమాత్మయే అయియుండగా యీ ప్రత్యగాత్మ ఎక్కడిది? ఇది యుండుటకు చోటెక్కడ? "ఏక మే వాద్వితీయం బ్రహ్మ, నేహ నా నా స్తి కించన" ప్రతిబింబమంటే కల్పిత మగునుకదా! సత్యపదార్థ మెటుల కాగలదు? పోనీ, ప్రతిబింబం భావినుండి గాలముతో తీసిన ట్లుంటుంది.

"మరు, శుక్తి, స్థాణు, స్ఫటిక=జల, రౌప్య, పురుష, రేఖాదివతు,

కుందేటికొమ్ము, వంధ్యాపుత్రుడు, గంధర్వ నగరం.

ద్వాదశాక్షరి = యీవృత్తబట్టబయలేమీ లేదు.

పంచదశాక్షరి = కలలో తోచే శరీరా లేలాగో అలాగేను.

షోడశాక్షరి = మూలం లేని యీగు ర్తెరిగే శరీర మేమి లేదు.

"నారాయణా బ్రహ్మ జాయతే" చచ్చును.

"బ్రహ్మ నారాయణః" ఇజ్ఞు లెటు లైరి?

జాగ్ర = యథా మాయామయో జీవో;స్వప్న= యథాస్వప్నమయోజీవో జాయతే మ్రియతే విచ; సుషుప్తి = ? మొదలగు ఉపమానము లన్నియు రజ్జుసర్పభ్రాంతివంటివే. ఆ భ్రమను పొందినవా డెవ డనిన జవాబులు చెప్పజాలనివే. జగన్మిథ్య యని నటుల దెల్పుదురేగాని జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలలో సహా భయముచే గుండె చెదరి చచ్చినవారెందరో కలరు - "సింహాస్వప్నం" - శరీరమును విడిచి (చచ్చి) పోయిన వాడు శరీరే (ఆత్మయే) కదా! క్షేత్రజ్ఞుడే!

కొందరద్వైతులు తానేభగవంతుడనని తెలుసుకున్నవానికి భగవంతునితోగాని, భక్తితోగాని, భాగవతునితోగాని, భక్తునితోగాని యవసరము లేదనుమాట దృఢముగా చెప్పుచూ తానే భగవంతుడనని దెలుసుకున్న జ్ఞానికైనమా భక్తికలిగే యుండు నని యందురు.

మా నియోగి 1 బి, 122 ప్రకటనలను చూడవలసినది.

తనయందే తనకు భక్తియున్నదంటే తన కాళ్ళకు తాను మ్రొక్కుకున్నట్టుకాదా! తన ఆత్మనే స్తుతిచేసుకున్నట్టుకాదా! యని యంటే లోకులకొరకు భక్తునివలె కానంబడుచుండుటే గాని (భక్తి అనగా నెట్టిదో తెలుసుకోలేక "సమాధిసమవిజ్ఞేయ భక్తి రి త్యభిధీయతే" "స్వస్వరూపానుసంధానం భక్తిరి త్యభిధీయతే" యను వాక్యములరీతిన సమాధిలోనుండుటే భక్తి అనునట్టివాక్య మని యందురు) భక్తితోగాని, భగవంతునితోగాని వానికి కావలసిన దేమియు లే దంటురు. అయితే లోకమును

మోసపుచ్చుటకా యని యంటే జవాబును చెప్పరు. పైగా కోపపడి బల్లపగుల గ్రుద్దుదురు. సాధనచతుష్టయాదిసంపత్తి మీకు లేదుగనుక మీకు తెలియదని యందురు. గాని, యావిధానము నాస్తికాద్వైతమత మగుచున్నదనియు, ఆస్తికాద్వైతమతభావము కాబోదనియు "మాయావాద మసచ్ఛాస్త్రం ప్రచ్ఛన్నం బౌద్ధ ముచ్యతే" వాక్యరీతిన మాయావాద మగుచున్నదనియు, శ్రీశంకరభగవత్పాదులవా రుద్ధరించిన అద్వైతమతము కాదనియు తెలుసుకోజాలరు. ఎటులంటే—

"ఆర్తో జిజ్ఞాసి రర్థార్థీ జ్ఞానీచ భరతర్షభ" "జ్ఞానీత్వాత్మైవ మే మతం" "తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తి ర్విశిష్యతే" "తైలధారావచ్ఛిన్నమైనభక్తి" (జ్ఞానం) యను మొదలగువాక్యములను గ్రహించరు. జ్ఞానికైనను భక్తి యుండే యుండవలెను.

మా నియోగి 168, 169 ప్రకటనలను చూడవలసినది,

భక్తి అనగా ప్రేమ. ప్రేమ ఎవనియందు అంటే భగవంతునియం దనవలెను. అటులైన భగవంతు డొకడు, భక్తు డొకడు అగునుగనుక ద్వైతభావ మగుచున్నది. తానేభగవంతుడనని యంటే భగవంతుడు వేరుగా లేడుగనుక అద్వైతమే కాగలదు. గాని, నాస్తికమగుచున్నది. అందుకే అద్వైతమతోద్ధారకులగు శ్రీశంకరభగవత్పాదులవారు నాస్తికములో పడకుండగలందులకై ద్వైతమతఖండనమేగాక నాస్తికమును కూడా ఖండించియున్నారు.

ఆయభిప్రాయమును కామరాజు కోటీశ్వరశర్మగారు గమనించి ద్వైతాద్వైతినని పత్రికలలోనున్ను, గ్రంథములందునను ప్రకటించుచున్నారని తలచి వారికి కొన్నివిషయములలో మా నియోగి ప్రకటనలను పంపుకున్నందులకు వారు జవాబులనివ్వక (నివ్వజాలక)-'రసికజన వాక్కలహము సుభాషణ మనియు, అరసికజన సంభాషణము వాక్కలహ మనియు' మా ప్రకటనలు కోటీశ్వరశర్మగారికి చేరియున్న వని తెలిసియున్నవారలు ఏమి జవాబు నిస్తి రని కోటీశ్వరశర్మగారిని అడుగగాచెప్పినారని వచ్చి మాకు వారలు చెప్పియుండిరి.

మొగ్గ అంకురించినదేగాని, స్వధర్మమును వదలి వర్తించుటచే పుష్పమై వికసించ లేదాయె. "పురత్రయే క్రీడతి యస్తు జీవః" యను వాక్యమును అబద్ధమంటావా యని యందురేమో! అబద్ధ మనజాలము. క్రీడ ఎటు లగునని యంటేని. అనగా జీవాత్మకు క్రీడగునుగాని, జీవభూతమునకు క్రీడ కాబోదు. భోగ మనవలెను. ఎటులనిన—"సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని" భూతమును ఆత్మయు కలసి యొకటిగా నున్నది.

ఆత్మతో కూడుకుని వ్యవహరించుభూతము= జీవభూతము — భూతముతో కూడుకుని వ్యవహరించు ఆత్మ = జీవాత్మ యగును. భాగవతం ద్వితీయములో "ద్రష్ట, దృక్కు, దృశ్యం— నీ మూటిలో నొకటి లేకున్న నొకటి కానరాదు. నీ త్రితయం బెవం డెరుంగు నతడు సర్వలోకాశ్రయుండై యుండు" నని తెలుపుచునన్నది.

"3–1=1 లే.

మూడుమూడుగానున్ననూ యొకటే.

"అధిష్ఠానం తథా కర్తా కరణంచ పృగ్విధం, వివిధాచ పృథక్చేష్టా దైవం చాత్రతు పంచమం" యీ అయిదులో ఏదిలేకపోయినా వ్యవహారమునకు భంగమే. కాబట్టి ప్రతిబింబము కూడా నశించునది కాదు. (అధికారపదవి గల పురుషునివలె) శరీరము, శరీరి, అధికారము "త్రిషు ధామసు యద్భోజ్యం భోక్తా భోగశ్చ యద్భవేత్, తేభ్యో విలక్షణ స్సాక్షీ చిన్మాత్రోహం సదాశివః" "మయేవ సకలం జాతం మయి సర్వం ప్రతిష్ఠితం."

జగద్వ్యాపారనిమిత్తమై "తా నవేకములై, ఆ యనేకములు తానుగాక ముక్కుకు (త్రాళ్ళు పొడిచిన పశువులంబోలి ప్రజాపతులనుసహా విశ్వసృష్ణామంబుల నియంత్రితులను జేసి బంధించి అహంకారపు లోదిలి తపించునపుడు తిరిగి ముక్తులనుగా జేయుచు తానన్నియు గు ర్తెరిగి పరులకు లక్షితంబుగాక తనకు లక్షితంబైనట్టి తత్వముతో క్రీడించుచుండె. "యామాసామాయ" "గౌడపాదీయకారికా" 25, 26, 31, అనంతం ~~= 4, 5. "మయా తత మిదం సర్వం జగదవ్యక్తమూర్తినా, మత్స్థాని సర్వభూతాని న చాహం తే ష్వవస్థితః" "నచ మత్స్థాని భూతాని పశ్య మే యోగ మైశ్వరం, భూతభృన్నచ భూతస్థో మమాత్మా భూతభావనః" "మమ మాయా దురత్యయ" "నెరినిజతత్వము నేరికి నిర్ణయమొందగనీడు, మేరువునుబోలె కొందరికి దయాకృతిజూపు, జూపి తన్నెరిగితిమన్న మాయ ఘటించు అహంకృతి బాసి భక్తిమై నరమరలేనివానికి నిరంతరముగా గనుపట్టు భూవరా!"

"నీగృహాంగణభూమి నిటలంబు మోవంగ మోదించి నిత్యంబు మ్రొక్కడేని, నీమంగళస్తవనికరవరంబులు పలుమారు నాలుకబలుకడేని, నీయధీనంబుగా నిఖిలకృత్యంబులు ప్రియభావమున సమర్పింపడేని, నీపదాబ్జంబుల నిర్మలహృదయుడై చింతించి మక్కువ జిక్కడేని, నిన్ను చెవులార వినడేని నీకు సేవజేయ రాడేని బ్రహ్మంబు జెందగలడె? యోగియైన తపోవ్రతయోగియైన, వేదియైన మహా తత్వవేదియైన."

"మమమాయా దురత్యయా" యని జెప్పి, "మా మేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతి తే"

"సీ॥ నీభక్తు లగువారు నీకు రూపము దెల్పి బొగడుచుందురు ప్రేమ లతిశయిల్ల (యది ద్వైతభావ మాయె), నీకు రూపముయొకటి బలుకుదమంటినా సకలరూపములు నీవెయై గానబడును, సకలము నీవని జెప్పుదమంటినా నాకు స్థానములేకపోవుచుండె, నేనె నీ వని బలుకుదమంటినా అజ్ఞానమునకు నేను లోబడుటయొగ్గొ (నా స్తిత్వం డను కావలసియొచ్చె), నేను నీవును యొకటిగా జూడనున్న, ఐక్యమున కవకాశముండ దయ్యె, నీవు నేనును కలసి యొకటైన భావ, మెద్దొ దెల్పు మోదేవ! దేవేశ! దేవదేవ!"

"సీ॥ నీ వీక్షణము లేక కదలదు నెద్దియు కదలి నహో నది స్వతంత్రమగును, నీవు యంత్రికుడవు నే నెంత్ర టంచును దలచి యుందుము మేము దేవదేవ!, మీకర్మము మీది నే నేమి చేసితి మీకు యపకారి కాదు నేను, యనుచు దెలిపితివి గాని "తేనవినా తృణాగ్ర మపి న చలతి" యనుట యెట్లు, సకలంబు నీవయై నీవు సకలముగాక వెలుగుట నీమాయ నడకయయ్యె, దెలుపకు న్నను సందేహ మొదలదయ్యె, గాన బోధించు మో రామ! దేవ శరణు."

విశిష్టాద్వైత మన వైష్ణవులదని భావించుట కాదు. భగవతత్త్వమునందుగల వైభవనడకను తెలిసిన అద్వైతమతమని గమనించవలెను.

విశిష్ట అద్వైతము=విశిష్టాద్వైతము.


"ఏవాఏతదక్షరం గార్గ్య విదిత్వాస్మాల్లోకా త్ప్రైతి సకృపణః" యను శ్రుతివాక్యము.

అక్షరపదార్థముయొక్క వైభవమును తెలుసు కోకనే సాయుజ్య (ఐక్యము) పదవిని పొంద కోరువారు అనగా యేలాటిసంశయములను తీర్చగల భగవదనుగ్రహమును పొందజాలనివారు గమ్యస్థానమునకు చేరినను, పునరావృత్తి రహిత శాశ్వతబ్రహ్మలోక నివాసమునకు జేరి, "సమోదతే మోదనీయంహి లబ్ధ్వా" యను శ్రుతివాక్య రీతిన పరమానందముతో కూడిన పరమాత్మతో కలసి పరమానందమును పొందజాలరని వేదమే తెలుపుచున్నది.

పండితులు పై సంశయములను దీర్పించుదు రని కోరుచున్నాను.

ఎవరును దెలుపకపోయినను కోరేవారికి మా నియోగి ప్రకటనలే తీర్చగలవు.

జగత్సృష్టి వ్యాపార భగవద్వైభవమును తెలుసుకోలేని అఖండాద్వైతాత్మజ్ఞానము కలవారలై నందుననే కర్మఠులగు భారతీయులు అస్పృశ్యతా నివారణాది విధివిరుద్ధధర్మములకు పాలై భరతఖండమును భారతీయులును యిప్పుడు భ్రష్టులై యుంటున్నా రని సర్వులును తెలుసుకోవలసినది.



☞ ఈ వ్యాసమునందలి భావముల బాధ్యత లన్నియు వ్యాసకర్తగారివే గాని, సంపాదకులకే మాత్రమును సంబంధము లేదు.

శ్రీపాదతీర్థమును మూడుపర్యాయములు తీసుకొనుట హెచ్చుమంది యాచారము. రెండుపర్యాయములు తీసుకొనుట కొందరి యాచారముగ నున్నది. ఇపుడు రెండుపర్యాయములు తీసుకొనుటలో గల ప్రమాణ శ్లోకముల నీ క్రింద నిచ్చుచున్నాము.

శ్రీపాద తీర్థ స్వీకరణ ప్రమాణాని

శ్రీ అహిర్బుధ్న్య సంహితాయాం

శ్లోకములు	తాత్పర్యము
భగవద్భక్త పాదాంభో జని సంస్పృష్టవారిణు దివసే దివసే సేవ్యం ద్వేధా విష్ణుపదాశ్రయైః.	శ్రీవిష్ణుపదపద్మముల నాశ్రయించిన శ్రీవైష్ణవులెల్లరను ప్రతినిత్యము స్వాచార్యులయొక్కయు, తత్సమాన భాగవతోత్తముల యొక్కయు శ్రీపాదతీర్థము రెండుసేసి పర్యాయములు తీసుకొనుచుండవలెను.
విష్ణుపాదాబ్జసంసక్తమానసానాం మహాత్మనాం పాదవారి ద్విధాపేయం సాత్త్వికైః క్రతుకల్మషైః.	కర్మనిర్ముక్తులు కొదలచు సత్పురుషులు శ్రీవైష్ణవులగు మహాత్ముల శ్రీపాదతీర్థమును రెండుసేసిపర్యాయములు లుచొప్పున ప్రతినిత్యమును తీసుకొనుచుండవలయును.

విష్వక్సేన సంహితాయాం

శ్లోకములు	తాత్పర్యము
శ్రియఃపతి పదాంభోజసంగినా మమలాత్మనాం అంఘ్రిసంస్పృష్టసలిలం ప్రత్యహం ద్విఃపిబేత్సుధీః	బుద్ధిమంతులు శ్రీమన్నారాయణుని పదపద్మముల నాశ్రయించిన పరమైకాంతులయొక్క శ్రీపాదతీర్థమును ప్రతినిత్యము రెండుసేసి పర్యాయములు చొప్పున తీసుకొనుచుండవలెను.
పద్మనాభప్రియాంఘ్ర్యంభో జని సంబంధిజీవనం పేయమేవ ద్విధా ప్రోక్తం పరమైకాంతినిష్ఠితైః	పరమైకాంతులగు శ్రీవైష్ణవులందరును శ్రీమహావిష్ణుభక్తులయొక్క శ్రీపాదతీర్థమును ప్రతినిత్యము రెండుసేసి పర్యాయములు తీసుకొనుచుండవలెను.
పారాశర్యప్రభృతయో నారదాదిముఖేరితం త్రేధా తు కమలానాథ పాదవారినిషేవణం	శ్రీమన్నారాయణుని శ్రీపాదతీర్థమును మువ్మారు తీసుకొనవలయునని నారదాదులు తెలిపిరి. దీనిని వ్యాస మహర్షి మున్నగువారలు
శ్రుత్వా తథైవానుష్ఠానంచక్రురాత్మహితైషిణః త్రిధా చతుర్ధా దశధా పంచధా సప్తధాతథా	విని వారందరు తమ యాత్మోజ్జీవనము నిమిత్తమై మువ్మారు - నాలుగుమారులు - అయిదుమారులు - ఏడుమారులు - పదిమారులు యిటుల స్వీకరించిరి.
ఏవం నిశ్చిత్య మనసా ద్విః పిబేత్ ప్రత్యహం సుధీః॥	ఈ విషయమును మనసా విశ్వసించి బుద్ధిమంతుడు ప్రతినిత్యము రెండుసేసి పర్యాయములు చొప్పున శ్రీపాద తీర్థమును తీసుకొనుచుండవలయును.

శ్రీ రామాయణము

శ్రీరామాయణమునకు మూడుదృక్పథములు గలవు. ఇది ఇతిహాసము, కావ్యము, వేదోపబృంహణము. ఇతిహా=పూర్వవృత్తం, ఆస్తే అస్మిన్నితి=ఇతిహాసః - అనగా వెనుకజరిగిన చరిత్రను చెప్పెడుగ్రంథము. కావున ఇందలికథలనే ప్రధానముగా గ్రహించుట ఒకదృక్పథము. ఇది కేవలము పామరప్రపంచమునకును చారిత్రిక విమర్శకులకును ఉపయోగించు విధానము. ఇది ఇతిహాస దృక్పథము.

రెండవది కావ్యము. కావ్యము కాంతాసమ్మితము. అనగా - భార్య భర్తతో 'ఇది నాకు యిష్టము, దీనిని తెచ్చియిమ్ము' అని చెప్పకయే తన హావభావములు అలంకారములు వ్యంగ్యోక్తులు మొదలగువాటిచేతను అన్యాపదేశములచేతను భర్తమనస్సునాకర్షించి తనయభీష్టమును సాధించుకొనురీతిని కావ్యమున్ను అర్థాలంకారములు, శబ్దాలంకారములు, వ్యంగ్యార్థములు మొదలగు వాటితో పాఠకుని కర్తవ్యాభిముఖునిగావించును. కావున రామాయణపాత్ర లందరివలనను మనము గ్రహించదగిన పెక్కు మానవసామాన్యధర్మము లీకావ్యమునందు గలవు. ఇది కావ్యదృక్పథము.

ఇక మూడవది ఉపబృంహణదృక్పథము. ఉపబృంహణ మనగా - ఉపనిషదర్థములను సుబోధకముగా నుదాహరణములతో బోధించుట.

“ఇతిహాస పురాణాభ్యాం వేదార్థోపబృంహణమ్” అనగా ఉపనిషత్తులయందలి యర్థమును ఇతిహాసములు పురాణములద్వారా వివరించవలెను. కావున ఎట్టివేదాంతార్థముల నీ కావ్యము యెట్లువివరించుచున్నది అను దృష్టితో రామాయణము నారయుట ఉపబృంహణ దృక్పథము.

ఈ మూడు దృక్పథములను సమష్టిగను వ్యష్టిగను వ్యాసరూపమున క్రమముగ నీ పత్రికయందు వివరింప దలంచుచున్నాము.

ఇతిహాస దృక్పథము

బాలకాండము

— రామాయణావతరణము —

ఒకనాడు నారదుడు యదృచ్ఛగా వాల్మీకి యాశ్రమమునకు విచ్చేసెను. వాల్మీకాతనిని సమ్మానించి “యీలోకమున నిక్కాలమున సకలసద్గుణరాశియగు మానవుడెవ్వ”డని ప్రశ్నించెను. “అట్టివాడు ఇక్ష్వాకువంశమున దశరథ చక్రవర్తికి జనించిన శ్రీరామచంద్రుడే”యని యాయన సెలవిచ్చెను. వాల్మీకి ఆ శ్రీరామచంద్రుని చరిత్రమును తనకు సెలవీయుమని నార

దుని ప్రార్థింప నాతడాతనికా చరిత్రమునంతను సంగ్రహముగ సెలవిచ్చి తనదారిని వెడలిపోయెను.

వాల్మీకి నారదుని పూజించి సాగనంపి తన శిష్యుడగు భరద్వాజునితో మాధ్యాహ్నిక కృత్యముల నిర్వహించుకొనుటకై తమసానదీతీరమున కేగెను. అప్పటి కింకను స్నానసమయము కాకపోవుటచే నటునిటు పర్యటింపదొడంగెను. అంత నచ్చట నొకబోయవాడు మిథునముగా సంచరించు కొంగలలో మొగపక్షిని చంపివేసెను. అది భూమిపై బడి విలవిలకొట్టుకొనుట వాల్మీకి కంటబడెను. దయామయుడగు నాఋషి కోపావేశమున "నీ వచిరకాలమున మరణింతువుగాక!" యని శపింప నది శ్లోకరూపమున వెలువడెను. అంత నాముని మహాశ్చర్యముతో నాశ్లోకమును తనశిష్యునకు చెప్పి దానిని స్మరించుకొనుచునే స్నానాద్యనుష్ఠానములను నిర్వహించుకొని పర్ణశాలకేగెను. ఆహ్నికకృత్యముల నెట్లో యొకవిధమున నిర్వహించుకొని సావకాశముగ కూర్చుని నీశ్లోకావిర్భావమునుగూర్చి యాశ్చర్యముతో నాలోచించుచుండగ చతుర్ముఖుడట సాక్షాత్కరించి యాతనిచే సమ్మానింపబడి యాశ్లోకమ్ము తనసంకల్పముచేతనే ప్రవర్తించినదనియు, నారదునివలన యాతడు వినిన రామాయణమునంతను అట్టివృత్తములతో సమగ్రముగ రచింపుమనియు ఆనతిచ్చెను. అట్లు రచించుటలో రామాయణపురుషుల సదస్యవృత్తాంతములుగాని రహస్యవృత్తాంతములుగాని ఆతనికి కరతలామలకములై గోచరించుననియు, ఆతనికావ్యమున లేశమైన నసత్యమున కవకాశ ముండదనియు నాప్రబంధ మెంతకాలము లోకమున వ్యాపించియుండునో అంతవరకు నాతడు బ్రహ్మలోకమున నివసించుననియు వరమిచ్చి వేంచేసెను. వాల్మీకి యాతనియాజ్ఞను శిరసావహించి ఈకావ్యమును రచించెను.

—◆ బాలకాండము ◆—

సరయూనదీ తీరమున కోసలదేశ మొండుండెను. అందు జగద్విఖ్యాతమై, మనువుచే నిర్మించబడిన అయోధ్యయను సువిశాలమైన పట్టణ మొకటి కలదు. ఆపట్టణమంతయు సమస్త నాగరిక సౌకర్యములతో నలరారుచుండెను. ఆపట్టణము నిక్ష్వాకుకులభూషణుడగు దశరథుడను రాజోత్తముడు న్యాయమార్గమున పాలించుచుండెను. ఆతని సమయమున నాపట్టణమందు ధనవిహీనులుగాని, విద్యావిహీనులుగాని, నాస్తికులుగాని, అనాగరికులుగాని లేకుండిరి. ఎవరి వర్ణాశ్రమధర్మములను వారు పాలించుచుండిరి. ఈ రాజునకు ధృష్టి, జయంతుడు, విజయుడు, సిద్ధార్థుడు, అర్థసాధకుడు, అశోకుడు, మంత్రపాలుడు, సుమంత్రుడను నెనమండ్రుగురు లౌకిక మంత్రులుండిరి. ఈ సుమంత్రుడే యాతని సారథ్యమును గూడ జేయుచుండెను. వసిష్ఠుడు, వామదేవుడు, సుయజ్ఞుడు, జాబాలి, కాశ్యపుడు, అనువారు వేదవేదాంతపారంగతులగు వైదిక మంత్రులగు మునిపుంగవులు. అందు వసిష్ఠుడు, వామదేవుడును రాజన కిష్టులగు ఋత్విక్కులు.

వీరిలో వసిష్ఠుడు కులగురువును, పురోహితుడు గనుకూడ నుండెను.

దశరథుడు తన కఱువదివేల సంవత్సరముల వయస్సున్నను మూడువందలకు మించిన భార్యలున్నను పుత్రులు లేకపోవుటచే మిక్కిలి చింతించుచు సుమంత్రునితో నాలోచించెను. ఆతడు పూర్వము దశరథునకు పుత్రోత్పత్తినిగూర్చి సనత్కుమారుడు ఋషులతో జెప్పిన విధానము నీవిధముగ నుపదేశించెను.

"కాశ్యపునికుమారుడగు విభండకునకు ఋష్యశృంగుడను పుత్రుడు గలడు. ఆతడు తనతండ్రిని, అగ్నిశుశ్రూషను దప్ప వేఱొండు దేనినిగాని యెఱుగకుండెను. ఆసమయమున నంగదేశములను రోమపాదు డేలుచుండెను. దశరథు డాతనికి శాంత యను తనయౌరసపుత్రికను దత్తత చేసెను. ఒకసమయమున నాతని యధర్మపరిపాలనముచే ఘోరమగు అనావృష్టి ప్రబలెను. తత్పరిహారమునకై ఋష్యశృంగుని రప్పించుమని పెద్దలాసతిచ్చిరి. అందులకు రోమపాదుడు నిపుణులగు గణికలనాపరికంపెను. వారు తమయౌవనముచేతను, గానన్యైపుణ్యముచేతను, మిష్టాన్న ప్రదానముచేతను స్త్రీపురుషవిభాగ మెఱుంగని యాఋష్యశృంగుని లోబరచుకొని పట్టణమునకు దోడితెచ్చిరి. వెంటనే సువృష్టిలంభించెను. రోమపాదుడు ఋష్యశృంగునకు శాంతనిచ్చి వివాహముచేసి తన పట్టణమున నుంచుకొనెను. ఆతనిని రప్పించి పుత్రకామేష్టిసల్పిన నీకు నలుగురు పుత్రులు జన్మింతురు" అని చెప్పెను.

దశరథు డందులకు మిక్కిలిసంతసించి తనమంత్రులనందరను పిలిపించి వసిష్ఠుని పురస్కరించుకొని ఋష్యశృంగుని సహాయముతో మున్ముందశ్వమేధమును, పిమ్మట పుత్రకామేష్టిని చేయ నిశ్చయించెను. ఋష్యశృంగుడు సగౌరవముగ రప్పించబడెను. వసంతఋతు వాసన్నమయ్యెను. సమర్థులగు నంగరక్షకులతో గుఱ్ఱము విడువబడెను. ఒక సంవత్సరమునకు నిర్విఘ్నముగ నాయశ్వము తిరిగి వచ్చులోపున సరయూనది కుత్తరతీరమున కులక్రమముగ విడిదిగృహము లేర్పరుపబడెను. ఆప్తబంధు మిత్రాదులందఱు రప్పింపబడిరి. యజ్ఞసంబారములన్నియు సంపాదింపబడెను. శుభశోభనేముహూర్తే వసిష్ఠ ప్రముఖులగు మునిపుంగవులతో దశరథచక్రవర్తి ఋష్యశృంగుని పురస్కరించుకొని యజ్ఞవాటికను ప్రవేశించి పుత్రకామేష్టిని ప్రారంభించెను. ఋత్విక్కులును, ఆగంతుకులును, నాగరులును, జానపదులును లెస్సగ సత్కరింపబడిరి. బ్రహ్మ విష్ణు మహేశ్వర ప్రముఖ దేవబృందమంతయు తమతమ హవిర్భాగములను స్వయముగ పరిగ్రహించుటకై యజ్ఞమంటపమునకు విచ్చేసిరి. అదే సమయమున బ్రహ్మాదిదేవతలందరును తమను రావణబారినుండి తప్పింపుమని శ్రీమహావిష్ణువును శరణుజొచ్చిరి. అంత నాతడే దశరథచక్రవర్తికి పుత్రుడనై జన్మింతుననియు, దేవతలందఱును తమతమ యంశలతో తనసహాయార్థమై మహాశూరులగువారలను వానరాది రూపములతో పుట్టింపుమనియు నాదేశించెను. దేవతలందఱును నిందుల కియ్యకొని తమయజ్ఞభాగముల

గ్రహించి తమతమ వసతుల కేగిరి. ఇంతలో నగ్ని వేదికనుండి యగ్నిహోత్రుడు దివ్యాభరణ భూషితుడై పాయసపూర్ణమగు స్వర్ణపాత్రతో నావిర్భవించి దానిని దశరథునకు సంతానార్థమై యాతని భార్యలకొసంగుమని యందించి యంతర్థానమయ్యెను. దశరథుడు మహానందముతో దానినందుకొని సగము కౌసల్యకును, నాల్గవ భాగము సుమిత్రకును నొసంగి మిగిలిన నాల్గవ భాగమును రెండుభాగము లొనరించి తిరిగి సుమిత్రకొకభాగమును, కైకకొకభాగమునొసంగెను. పిమ్మట నొక సంవత్సరము కడచిన పిదప చైత్ర శుద్ధనవమినాటి పునర్వసునక్షత్రమున కర్కాటక లగ్నమందు సకలశుభగ్రహసంపత్తితో కౌసల్యకు పుత్రుడు జనించెను. పిమ్మట పుష్యమి యందు కైకేయి కొకపుత్రుడును, ఆశ్లేషనక్షత్రమున సుమిత్ర కిద్దఱు పుత్రులును జన్మించిరి. ఆసమయమున నాకసమున దుందుభులు మ్రోగెను. పుష్పవృష్టికురిసెను. గంధర్వులు నృత్యముచేసిరి. దశరథుడుమిక్కిలిసంతసించి పుత్రులకు జాతకర్మలనుగావించి, బ్రాహ్మణులకనేకదానములు గావించెను. పదునొకండవదినమున గురువగు వసిష్ఠ మహర్షి వారికి క్రమముగ రామ భరత, లక్ష్మణ, శత్రుఘ్ను లని నామములనుంచెను. సకాలమున వారి కక్షరాభ్యాసమును, పిమ్మట ఉపనయనమును గావించి వారిని వేదవేదాంగపారంగతులనేగాక రాజవిద్యా నిష్ణాతులనుగూడ గావించెను. లక్ష్మణుడు శ్రీరామచంద్రుని, శత్రుఘ్నుడు భరతుని ప్రేమించి నీడవలె ననుగమించుచుండిరి. ఇట్లీ బిడ్డలు నలుగురును దినదినాభివృద్ధినిగాంచుచు ప్రజల యభిమానమును చూరగొనుచుండిరి.

శ్రీరామచంద్రు డవతరించుతరికి శ్రీమన్నారాయణునియాజ్ఞానుసారముగ ఋషులు, సిద్ధులు, విద్యాధరులు, ఉరగులు, చారణులు మొదలగువారు ముఖ్యులగు అప్సరసలయందును, గంధర్వస్త్రీలయందును, యక్ష పన్నగ కన్యలయందును, కిన్నర వానరాదిస్త్రీలయందును అప్రమేయ బలపరాక్రమములు గల వానరులను సృజించిరి. అందు దేవేంద్రుడు వాలిని, సూర్యుడు సుగ్రీవుని, బృహస్పతి తారుని, కుబేరుడు గంధమాదనుని, విశ్వకర్మ నళుని, అగ్ని నీలుని, అశ్వినీకుమారులు మైంధద్వివిదులను, వరుణుడు సుషేణుని, పర్జన్యుడు శరభుని, వాయువు ఆంజనేయులను పుట్టించిరి. జాంబవంతు డింతకెన్నడో పూర్వమే బ్రహ్మ ఆవలించగా నాతనినోటినుండి ఆవిర్భవించెను. వీరందఱును కామరూపులు. తమతమ తండ్రుల శక్తిసామర్థ్యములనన్నిటిని కలవారు. కొండలను పిండిచేయు బలము కలవారు. సింహశార్దూల గజాది మృగముల నవలీలగా బంధించు ధైర్యసాహసములు వీరికి మెండు. వీరిలో కొందరు సూర్యసుతు డగు సుగ్రీవుని, మరికొందరు ఇంద్రపుత్రుడగు వాలిని ఆశ్రయించుకొని యుండిరి. మరికొందరు నలుని, నీలుని, హనుమంతుని ఆశ్రయించియుండిరి.

(సశేషం)

దర్శనములు

ఉత్పత్తి

బ్రహ్మాదిపిపీలికాపర్యంతము సుఖాభిలాష స్వాభావికము. ఇది యెంత స్వాభావికమో ఆ సుఖము దుఃఖమిశ్రమమైయుండుటయు అంతియ స్వాభావికము. దుఃఖ మనగా వాస్తవసుఖమును వాస్తవముగను, పరిపూర్ణముగను అనుభవింపకుండ నాటంకపఱచు బంధమే. ఇట్టిబంధము నుండి విడువబడుటయే మోక్షము అని కొందర ందురు. సురికిని కడిగి చేసినచో మాణిక్యము స్వయముగ ప్రకాశించునట్లును, ఆవరణతొలగినచో దీపము తనంతనే ప్రకాశించునట్లును ప్రతిబంధకము పోయినచో నాత్మయు స్వయముగ ప్రకాశించునుగాన అదియే మోక్షమని కొందరు పేర్కొందురు. అంతమాత్రమే కాదు; తనతల్లి పాలను తాను త్రాగి సుఖించుయోగ్యత యున్నను మనచే బంధింపబడియున్న దూడ తనమెడకొలిక విడిచినతోడనే నిరాఘాటముగా తనతల్లిపాలను త్రాగి సుఖించునట్లు, జీవుడును కర్మరూపమైన బంధవిముక్తి కలిగినతోడనే పరమపురుషుని సాయుజ్యమును పొంది నిత్యనిరతిశయసుఖము ననుభవించును. ఇదియే మోక్షమని మరికొందరు వక్కాణింతురు.

ఎట్లైనను బంధమును బరిహరించుకొని ఆనందము ననుభవించుట (లేక దుఃఖమును బాపుకొనుట) మిక్కిలి యావశ్యకముగాన బంధాత్మకమైన దుఃఖ మిదియనియు మోక్షాత్మకమైనసుఖ మిట్టిదనియు నెఱుంగుట మిక్కిలి యావశ్యకము. కాని 'ద్విష్టత్వమిష్టత్వ మపవ్యస్థ' మ్మని శ్రీహర్షుడు నైషధమున జెప్పినట్లు సుఖత్వ దుఃఖత్వములు నియతములుగా నుండునవి కావు. ఒకని కిష్టమైనది వేరొకని కనిష్ట మగును. ఒకనికే ఒక కాలమునందిష్టమైనది మఱియొకకాలమునం దనిష్ట మగును. ఇది వారివారి తెలివియందలి తారతమ్యమునుబట్టియు ప్రధానముగా వాసనాభేదములనుబట్టియు నుండును. కావున సర్వసాధారణమైన సుఖదుఃఖములను నిర్ణయించుట దుశ్శకము.

పూర్వము ప్రజ్ఞావంతులు తమతమబుద్ధిబలముచే ప్రమాణముల నేర్పరచుకొని 'ప్రమాణాధీనో ప్రమేయనిశ్చయః' అను నటుల ప్రమేయములను పరిశీలించి తత్త్వనిర్ణయము గావించి బంధమోక్షములనుగూర్చి తమతమసిద్ధాంతములను సర్వశూన్యవాదము, దేహాత్మవాదము, ప్రకృతికారణవాదము, పరమాణుకారణవాదము, పరిణామవాదము, వివర్తవాదము, ఉపాధివాదము మొదలైన పెక్కువాదముల పేరులతో

ప్రకాశింపజేసిరి. దీనిచే తత్త్వశాస్త్రప్రపంచ మతి విస్తరమై దురవగాహమైనది.

—♦ ప్రమాణములు - వాటివిభాగములు ♦—

నిజమారయ తత్త్వశాస్త్ర ప్రవేశమునకు ప్రమాణప్రమేయపరిజ్ఞాన మత్యావశ్యకము. ఎట్లనగా—

పదార్థజాతమంతయు ప్రమాణము - ప్రమేయము అని రెండు విధములు. ప్రమేయములనగా తెలియదగినవి. వాటి నిజస్వరూపము నెఱుంగుటకు సాధనములే ప్రమాణములు. ఇవి పెక్కువిధములుగా నున్నవి.

లోకమున సకలవ్యవహారములకును కారణము బుద్ధియే. ఆ బుద్ధి స్మృతి - అనుభవము అని రెండువిధములు.

చక్షురాదిజ్ఞానేంద్రియములచే వస్తువుయొక్క అనుభవము కలుగును. దానిచే నాత్మయం దొకసంస్కార ముదయించును. 'సదృశాదృష్ట చింతాద్యా స్సంస్కారోద్బోధ హేతవః' అనునట్లు పోలియుండు పదార్థము, అదృష్టము, ఆలోచన యనునవి యీ సంస్కారమును మేలుకొలుపు సాధనములు. వీటిచే మేల్కొల్పబడిన సంస్కారము స్మృతిని కలిగించును. ఇది యొక జ్ఞానవిశేషమే. అనుభవముకూడ నొకజ్ఞానవిశేషమే. ఈ యనుభవము యథార్థమును కావచ్చును; అయథార్థమును కావచ్చును వెండిని జూచి 'ఇది వెండియే' యనుకొనుట యథార్థానుభవము - ఇదియే ప్రమ; ఇదియే ప్రమితియును. తాడును జూచి పా మనుకొనుట అయథార్థానుభవము - ఇదియే భ్రమ.

పైవారు లంగీకరించిన ప్రమాణములు-ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శబ్దము, అర్థాపత్తి, అనుపలబ్ధి, సంభవము, ఐతిహ్యము అని ఎనిమిదివిధములు. ఇందు ప్రత్యక్ష మొక్కటియే ప్రమాణ మని చార్వాకులును; అనుమానముతో జేర్చి రెండని బౌద్ధ, వైశేషికులును; శబ్దముతోకలిసి మూడని సాంఖ్య, ద్వైత, విశిష్టాద్వైతులును; ఉపమానముతోనాల్గని నైయ్యాయికులును; అర్థాపత్తితో నైదని ప్రాభాకరులును, అనుపలబ్ధితో నాఱని యద్వైతులును, సంభవఐతిహ్యములతో నెనిమిది యని పౌరాణికులును అంగీకరించుచున్నారు.

—♦ ప్రమాణముల స్వరూపనిష్కర్ష ♦—

ప్రత్యక్షము:—

ఇంద్రియములకును విషయములకును గలుగు సంబంధమువలన బుట్టినట్టి జ్ఞానమునకు ప్రత్యక్ష మని పేరు.

ఇట్టి ప్రత్యక్షజ్ఞానమును కలిగించు ప్రమాణముకూడ ప్రత్యక్షమే. కన్ను, త్వక్కు, చెవి, నాలుక, ముక్కు, మనస్సు అను నింద్రియములాఱును ప్రత్యక్షప్రమాణము లనబడును. ఇవి యాఱువిధములగుటచే వీటివలన బుట్టు ప్రత్యక్షముకూడ చాక్షుషము, త్వాచము, శ్రావణము, రాసనము, ఘ్రాణము, మానసము అని యాఱు విధములై యున్నది.

అనుమానము:—

ప్రత్యక్షసిద్ధమైన విషయములనుబట్టి కనుపించక దూరమున నుండు విషయములను తెలుసుకొను ప్రమాణములలో అనుమాన మొకటి. దీనివలన పుట్టు జ్ఞానమునకు 'అనుమితి' యని పేరు. కొండపై పొగనుచూడగనే యచ్చట నిప్పుకలదని తెలివి కలుగును. ఇదియే యనుమితి. ఈ యనుమితికి వ్యాపకము, వ్యాప్యము, వ్యాప్తి యని మూడుముఖ్యాంగము లుండవలెను. అగ్ని వ్యాపకము, పొగ వ్యాప్యము, 'పొగయుండు చోట నెల్లను నిప్పుండును' అని వ్యాప్యమునకు వ్యాపకముతోడి నియతసంబధము వ్యాప్తి యన బడును (నియత మనగా ఎన్నడును తప్పని సంబంధము). ఈ వ్యాప్తిజ్ఞానము కలుగవలె ననిన యీ నిప్పు పొగలకు గల నియతసంబంధమును పలుమారు చూడవలెను. కనుక వ్యాప్తిజ్ఞానము ప్రత్యక్షసిద్ధము. పొగను చూచినవాడెల్ల నిప్పున్న దని యెఱుంగడు. కనుక కొండపై పొగ యున్నదని తెలిసినంతమాత్రముచే నందు నిప్పున్న దనెడి యనుమితి గలుగదు. పొగయున్నచో నెల్ల నిప్పుండు నను వ్యాప్తిని తెలిసినవాడే కొండమీద పొగను చూడగా నందు నిప్పుకూడ నున్నదని యూహించును. కావున కొండమీద నిప్పున్నదనెడి యనుమితి – అందు కేవలము పొగ యున్న దని తెలియుటమాత్రముచే గలుగక ఆ పొగ అగ్నివ్యాప్యమైనది (అనగా – నిప్పులేని చోట నుండనిది) అనియు, అట్టిపొగ ఆ పర్వతముపై నున్నదనియు తెలియుటచేతనే కలుగుచున్నది. ఇట్లు తెలియుటయే పరామర్శ యన బడును. ఇచ్చట కొండ పక్షమనియు, కొండపై పొగయుండుట పక్షధర్మ మనియు, అట్లెరుంగుట 'పక్షధర్మతాజ్ఞాన' మనియు చెప్పబడును. కేవల పక్షధర్మతను తెలియుటచే ననుమితి కలుగదు. వ్యాప్తితోగూడిన పక్షధర్మతను (నిప్పులేని చోట నుండని పొగ యీకొండపై గలదు అని) తెలియుటయే అనుమితినికలిగించునుగాన వ్యాప్తివిశిష్టపక్షధర్మతాజ్ఞానమే అనుమితికి సాధన మగును. దీనికే పరామర్శ యని పేరు. దీనిచేతనే "కొండపై నిప్పు కలదు" అనెడిజ్ఞానము (అనుమితి) పుట్టును.

శబ్దము:—

అర్థజ్ఞానమును కలిగించు అక్షరముగాని, అక్షర సముదాయముగాని పద మనబడును. పదము శక్తిచేతను, లక్షణచేతను అర్థజ్ఞానమును కలిగించును. ఘటము అను పదము శక్తిచేత ఘటజ్ఞానమును కలిగించుచున్నది. 'గంగలో గొల్లపల్లె కలదు' అను వాక్యమునందలి గంగా పదము లక్షణచే 'గంగాతీరము' అనెడు జ్ఞానమును కలిగించుచున్నది. ఆలంకారికులు వ్యంజనావృత్తిచేకూడ కొన్నిపదములు అర్థజ్ఞానమును కలిగించు నందురు. కాంత నాయకునితో "నీవు వెళ్ళదలంచినచో వెళ్ళుము, నే నచ్చటనే పుట్టెదను" అనుటచే నీవు వెళ్ళవలదు అనెడు అర్థము వ్యంజనావృత్తిచే తెలుపబడుచున్నది. కావున పదములు శక్తములు, లాక్షణికములు,

వ్యంజకము లని మూడువిధములు. అర్థములను బోధించు పదముల వ్యాపారములును శక్తి, లక్షణా, వ్యంజనా యని మూడువిధములు. వాటిచే బోధింపబడు అర్థములును శక్యార్థము, లక్ష్యార్థము, వ్యంగ్యార్థము అని మూడువిధములు. ఇట్టిపదములసమూహము వాక్య మనబడును. ఆప్తునిచే నుచ్చరించబడు నిట్టివాక్యమే శబ్ద మనబడును. ఆప్తు డనగా చూచినది చూచినట్లును, వినినది వినినట్లును హితమునుగోరి చెప్పువాడు. ఇట్టివాక్యములచే కలిగెడు జ్ఞానమునకు శాబ్ద మని పేరు. దీనికి కరణమైనది శబ్దముగాన నదియే శబ్దప్రమాణ మనబడును.

ఉపమానము:—

గవయ శబ్దమున కర్థము నెఱుంగని యొక డడవియం దుండెడి యొకనివలన 'అది గోవువలె నుండు' నని వినును. ఒకానొకసమయమున వానికా గవయమును జూచుట తటస్థించును. అది గోవువలెనే యున్నదని తెలుసుకొనును. ఈ గోసాదృశ్యజ్ఞానముచే నిదివరలో నాటవికుడు జెప్పినమాటను తలంచుకొని 'ఇది గవయము' అని నిశ్చయించుకొనును. దీనికే ఉపమితి యని పేరు. దీనిని బుట్టించునది గోసాదృశ్యజ్ఞానమే గాన నదియే దీనికి కరణము. ఇట్లుపమితికి కరణమైన సాదృశ్యజ్ఞానమున కుపమాన మని పేరు.

అనుపలబ్ధి:—

అభావప్రత్యక్షమునకు కరణమైనది యనుపలబ్ధి. అభావ మనగా లేకుండుట. ఆ లేమిని యింద్రియములచే నెఱుంగుటయే అభావప్రత్యక్షము. ఒక డొకబాలునితో 'గదిలోని కలము నిట్లు తెమ్ము' అనును. ఆ బాలు డది యచ్చట లేదనును. 'తిన్నగా చూచి చెప్పుము' అని తిరిగి పంపును. వాడు 'బాగుగా చూచితిని, లేదు' అనును. కావున లేకపోవుటయు బాగుగా చూడబడవలెనుగాన అభావముకూడ ప్రత్యక్షమగును. దీనికి కరణము అనుపలబ్ధి. అనుపలబ్ధి యనగా కాన్పించకపోవుట. ఏ వస్తువుయొక్క అభావము తెలియబడవలెనో ఆ వస్తువుయొక్క ఉపలబ్ధి (అనగా ప్రత్యక్షము) ఉండరాదు. ఇదియే అనుపలబ్ధి. ఘటము కాన్పించుచున్నచో నచ్చట ఘటాభావ మెట్లు కాన్పించును? కావున ఘటాభావప్రత్యక్షమునకు ఘటానుపలబ్ధి (ఘటము కాన్పింపకుండుట) కారణము. కావున అనుపలబ్ధి ప్రమాణమైనది.

అర్థాపత్తి:—

ఏది లేనిచో నేది కుదురదో దానిచే దానిని కల్పించుకొందుము. భోజనముచేయనిచో బలిసి యుండుట కుదురదు గాన బలిసియుండుటచే భోజనమును కల్పించుకొందుము. 'దేవదత్తుడు

పగలు తినకున్నను బలిసియున్నాడు' అనినచో రాత్రి తినుచుండును అని కల్పించుకొందుము. ఇచ్చట రాత్రిభోజనము ఉపపాదకము. బలిసి యుండుట ఉపపాద్యము. ఉపపాద్యజ్ఞానముచే ఉపపాదకము కల్పితమగుచున్నది. ఈ యుపపాదక కల్పనమే యర్థాపత్తిప్రమాణము. దీనికి ఉపపాద్యజ్ఞానము కరణముగాన నిది యర్థాపత్తి ప్రమాణ మగును (మొదటి యర్థాపత్తి ఫల మనియు, రెండవయర్థాపత్తి దానికి కరణమైన ప్రమాణ మనియు తెలియవలెను).

సంభవము:—

నూఱున్నచో నేబది యుండు నని తెలియుట.

ఐతిహ్యము:—

'ఈ వటవృక్షమున దయ్య మున్న దట' అని 'అట యట' యని ప్రయోగించబడుచు మూలవక్త తెలియరాని పరంపరగా వచ్చుమాట.

ఇట్లు ప్రమాణములు పెక్కులున్నను ప్రత్యక్షానుమానశబ్దములు మూడే బహుజనసమ్మతములగు ముఖ్యప్రమాణములు.

—◆ దర్శనావిర్భావము—వాటివిభాగము ◆—

వెనుక జెప్పినట్లు ఈ ప్రమాణములను గొని ప్రమేయములను పరిశీలించి బహుప్రకారముల తత్త్వనిర్ణయముచేయు దర్శనములు మనభరతఖండమున పెక్కులు పొడచూపినవి. అవి యివి, యిన్ని యని నిర్ణయించుట యశక్యము. కొంద రీ దర్శనములు ఆరందురు. మరికొందరు పన్నెండందురు. ఇవి వైదికములనియు, అవైదికములనియు రెండు విధములు. అందు వైదికములు సాంఖ్యము, యోగము, న్యాయము, వైశేషికము, పూర్వమీమాంస, ఉత్తరమీమాంస యని యాఱువిధములు. అవైదికములు వైభాషికము, సౌత్రాంతికము, యోగాచారము, మాధ్యమికము, జైనము, చార్వాకము అని యాఱు విధములు. (ఈ యవైదిక దర్శనములలో మొదటినాలుగింటికిని బౌద్ధదర్శన మని పేరు).

ఈ దర్శనములలో పూర్వోత్తరమీమాంసలు రెండును వేదములను ప్రబలప్రమాణముగా నంగీకరించును. ఇందు ఉత్తరమీమాంస ద్వైతము అద్వైతము విశిష్టాద్వైతము అని మూడువిధములు. చార్వాక, బౌద్ధ, జైనులు ముగ్గురును వేదమున కసలే ప్రామాణ్యము నంగీకరింపరు. సాంఖ్యులు, యోగులు, నైయాయికులు, వైశేషికులు వేదములయెడ్ల నుదాసీనులై తమ కనుకూలమగునంతమాత్రము ప్రమాణముగా పరిగ్రహింతురు. వీరిలో వేదమును ప్రమాణ మనువారు శ్రుతి కనుకూలమగు తర్కమును మాత్రమే ప్రమాణముగా నంగీకరింతురు. రెండవవారు వేదప్రామాణ్యమును బొత్తుగా నిరాకరింతురు. మూడవవారు తర్కమున కనుకూలించు వేదమునుమాత్రమే ప్రమాణముగా నంగీకరింతురు.

ఇది వైదికావైదిక దర్శన విభాగము.

కేవల వైదికదర్శనవిభాగము మరియొకరీతి గాకూడ నుండును.

ఈశ్వరు నంగీకరింపక కేవలప్రకృతియే జగత్కారణ మనువారు సాంఖ్యులు, యోగులు (యోగు లీశ్వరు నంగీకరించియు నాత డస్వతంత్రుడనుటచే నిరీశ్వరకల్పమే యగును).

ఈశ్వరుని నిమిత్తకారణముగామాత్ర మంగీకరించి జగత్తునకు పరమాణువులే కారణమనువారు నైయాయికులును, వైశేషికులును, వేదమునంతలి పూర్వభాగమునుమాత్రమే ప్రమాణముగా నంగీకరించి ఈశ్వరు నంగీకరింపక ఫలప్రదమున్ను, జగన్నియామకమున్ను అపూర్వ మనబడు కర్మల నాచరించుటచే నుత్పన్నమైన పుణ్యవిశేషమే యనువారు పూర్వమీమాంసకులు.

వేదమును సమగ్రముగా ప్రమాణముగా నంగీకరించి ఈశ్వరు డున్నాడనియు నిమిత్తోపాదాన సహకారి కారణములనెడు త్రివిధకారణము లాతడే యనియు నంగీకరించునది ఉత్తరమీమాంసా దర్శనము.

ఇట్టి వైదిక దర్శనములే ముఖ్యమైనవిగాన నవియే యెఱుంగదగినవైనను అవైదికదర్శనములు కూడ తప్పక నెఱుంగదగినవియే యని శ్రీభాష్యకారులు భాష్యమున ద్వితీయాధ్యాయ ద్వితీయ పాదప్రారంభమున సెలవిచ్చిరి.

"ఇదానీం స్వపక్షరక్షణాయ పరపక్షాః ప్రతిక్షిప్యన్తే. ఇతరథా కస్యచి న్మందధియః ఏషాం పక్షాణాం యుక్త్యాభాసమూలతా మజానతః ప్రామాణికత్వశంకయా వైదికపక్షే కించి చ్ఛ్రద్ధావైకల్యం జాయేతాపి. అతః పరపక్షప్రతిక్షేపాయ అనంతరపాదః ప్రవర్తతే" అని శ్రీభాష్యకారిశ్రీసూక్తి. అనగా — ఇప్పుడు మనపక్షమును కాపాడుకొనుటకై పరపక్షములను నిరాకరించుచున్నాము. అట్లు చేయనిచో మందాధికారులు ఆపక్షములు దుర్బలయుక్తిమూలము లనియెఱుంగక ప్రామాణికములే యని భ్రమించి వైదిక పక్షములపట్ల శ్రద్ధను వీడిన వీడవచ్చును. కావున నికముందు పాదమంతయు పరపక్షముల నిరాకరించుటకే ప్రవర్తించుచున్నది.

మరియు ఆచార్యుల కుండవలసిన ముప్పది యారు గుణములలో 'స్వపరసమయవిత్త్వం' అనియు నుండుటచే తనమతముతోపాటు పరమతముల నెఱుంగవలెను.

కావున నికముందు చార్వాకదర్శనముతో నారంభించి శ్రీవిశిష్టాద్వైత దర్శనముతో ముగించుచు ఆదర్శనములను యథోచితముగ క్రమముగ వివరించగలము. (సశేషం)

—: ఓం :—

[illegible] మంగళవారము 19 గంటలకు [illegible]

[illegible]

కావున [illegible]

[illegible]

[illegible]

ఇట్లు,

శ్రీ [illegible]

[illegible]

[illegible]

"భక్తినివేదన" పత్రికానుబంధము



మన్మథ - శ్రావణము
శ్రీవాసుదాసాశ్రమం
నడిగడ్డపాలెం

శ్రీమతే రామానుజాయ నమః

బదరినారాయణమున

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘముచే క్రిందటి సంవత్సరమున శ్రీమదష్టాక్షరి కోటిహవన మహాక్రతువు జరుపబడినపుడు శ్రీ - భూ - గోదా సమేత రామానుజస్వామి సహిత శ్రీనివాసపెరుమాళ్ళు ప్రతిష్ఠించ బడినసంగతి మీకందరికిని తెలిసినదియే గదా! ఆ పెరుమాళ్ళు యిప్పుడు తాత్కాలికముగ అచ్చట శ్రీవావారి రామానుజకూటములో నుంచబడి ఆరాధించబడుచున్నారు.

మన సంఘము తరపున కట్టదలచిన శ్రీమదష్టాక్షరి మందిరముల ప్లానులు తయారైనవి. వాటిని ఎస్టిమేటులు నిర్ణయమునకై బదరినారాయణమునకును, ఉత్తరప్రదేశ్ రాజధానియగు లక్నోకును పంపబడినవి. అవివచ్చిన తోడనే టెండర్లుపిలువబడి, వచ్చిన టెండర్లలో యోగ్యులైనవారలకు కట్టుబడికై వప్పగింపబడును. మన సంఘము తరపున బాధ్యతగలిగినట్టియు, వ్యవహార కుశలతకలిగినట్టియు యిద్దరు వ్యక్తులను కూడ అచ్చటికి ఈ కట్టుబడి దగ్గర యుండి పనిచేయించు నిమిత్తమై పంపుటకు నిర్ణయించబడినది.

ఈ మందిరమున 24 గదులను నిర్మించదలచు కొంటిమి. ఇప్పటికి 18 గురు మాత్రమే 18 గదులకు వాగ్దానము జేసిరి. మరియు చాలవరకు సొమ్మును కూడ చెల్లించిరి. ఆవివరములు వైశాఖ మాస భక్తినివేదన పత్రికలో తెలిపియున్నాము.

ఈమధ్య విజయవాడ వాస్తవ్యులగు శ్రీమన్నిత్యాది శ్రీమాన్ కొంపెల్ల శేషాచార్యుగారు, రిటైర్డు డిప్యూటి కలెక్టరుగారు ఒక గదిని కట్టించుటకు వాగ్దాన మొనర్చిరి.

ఇక అయిదు గదులకు మాత్రం వాగ్దానములు జరుగవలసి యున్నది. ఇదివరలో ఈ అయిదు గదులకు కూడ వాగ్దానములు జరిగినవిగాని వారి కీమధ్య వ్రాసిన జాబులకు సమాధానములు రాకుండుటచే వారివాగ్దానము విషయమై శంకించవలసి వచ్చుచున్నది.

ఎవరు ముందు సొమ్ము చెల్లింతురో వారలపేరులనే లిస్టును చేసుకొన నిర్ణయించు కుంటిమి. గాన యిదివరలో వాగ్దానముల జేసినవారలుగాని లేక నూతనముగ లిమతిమ పేరులలో గదుల నిర్మించగోరువారు గాని సొమ్మును త్వరలో పంపించగోరెదము.

—♦ మరియు ♦—

ఈ పెరుమాళ్ళ నిత్యనైమిత్తికాది అర్చన ఆరాధనలకై ఒక లక్షరూపాయలశాశ్వతనిధిని ఏర్పాటు చేయవలసియున్నది. ఇందులకై రూ 26 నుండి 58 లేక 116 లేక 275 లు ఇటుల తరగతులు నిర్ణయించబడియున్నవి. ఇంతవరకు రెండువేలు రూపాయలవరకు మాత్రమే ఈ నిధికి వసూలైనవి. ఇంకను వాగ్దత్తమైనవి చాలగవు. దయయుంచి దాతలందరు తమతమ వాగ్దానముల పీలైనంత త్వరలో సొమ్మును యిచ్చుటకు పంపుటద్వారా పూర్తి చేయగోరుచున్నాము. ఇదివరలో వాగ్దానముల చేయనివారును తమతమ ఉత్సాహ - శక్తి - అవకాశముల ననుసరించి శాశ్వతమూలనిధికి విరాళముల పంపగోరుచున్నారము.

శాశ్వతనిధికి సమర్పించ వీలులేనివారు తాత్కాలిక పూజలకైనను విరాళముల పంపగోరుచున్నాము. ఒకరి

గోత్రనామములతో ఒకరోజుపూజ జరిపించ దలచినచో తాత్కాలిక విరాళముక్రింద సాలు 1 కి రూ 11 చొ॥ యివ్వవచ్చును. ప్రతిసంవత్సరము యిట్లు రూ 11 చొ॥ సమర్పించ నవసరము లేకుండగ తమగోత్రనామములతో సాలు 1 కి ఒకరోజు చొప్పున శాశ్వతముగ ఆచంద్రార్కముగ అర్చన - ఆరాధనలు జరిపించ గోరినచో, ఒకే పర్యాయము రూ 275 లు చెల్లించినచో ఇక మరెప్పుడును ఏమియు చెల్లించ నవసరముండదు.

గాన దాతలు తమ కుచితమని తోచినతరగతిగ విరాళముల సమర్పించ గోరుచున్నారము.

ఇంత మొత్తమును ఒకేపర్యాయము ఈయలేనివారు సాలు ఒక్కింటికి రూ 58 చొప్పున వరుసగ అయిదు సంవత్సరములలో నైనను సమర్పించవచ్చును. అందుల కును అవకాశము లేనివారు రూ 100, లేక 58 లేక 26 లు ఒకపర్యాయము సమర్పించినచో యికమీద వారు తిర్గి ఏమియు సమర్పించనవసరము లేకుండగ ఈసొమ్ములు బ్యాంకిలోవేసి వీనివడ్డీతో ఆయానిర్ణిష్ట దినమున, కొంత మంది పూజలను కలిపి, వారందరిగోత్రనామములతో ను పూజలు జరుపబడి అందరికిని పోస్టులో ప్రసాదములు పంపబడును.

ఇపుడు బదరిలో మనపెరుమాళ్ళను ఆరాధించుచుండుటకై రీవానివాసియు అచ్చటి రాజగురువుల లక్ష్మణ బాగ్ లోని అర్చకుడగు శ్రీమాన్ జానకి ప్రపన్నాచార్యులుగారిని యిచ్చటకు తీసుకొనివచ్చి కొలదిగ ముఖ్య విషయములనేర్పి బదరికి పంపితిమి. ఈయన గత మే 12 వ తేదికి అచ్చటకు చేరి పెరుమాళ్ళ అర్చనను జేయుచున్నారు. వీరుగాక మరొకరిని పరిచారకత్వమునకును, ఇంకొకరిని పాచకత్వమునకును అచ్చటనే ఏర్పాటుచేయడమైనది. అర్చనారాధనములన్నియు బదరిలోనే స్థిరనివాసిగ వెంచేసియున్న శ్రీత్రిదండి వేదాంత రామానుజజీయర్ స్వామివారి పర్యవేక్షణక్రింద చక్కగ జరుగుచున్నవి.

ఇంతవరకు నిత్యపూజలకై సొమ్ము చెల్లించినవారల గోత్రనామములతో ఈ పూజలు జరుగుట ప్రారంభమైనది. త్వరలోనే పూజ జరిగిన ప్రసాదము ఆపూజలకు సొమ్ము చెల్లించియున్న వారలకు పోస్టులో పంపబడ గలదు.

బదరీనారాయణమున అష్టాక్షరీ మందిర

శ్రీనివాస రామానుజుల వారి కైంకర్య శాశ్వతనిధికై

విరాళముల నొసంగిన దాతల నామములు

108-0-0 శ్రీమతి చిలుకపాటి రంగనాయకమ్మగారు, కొర్నిపాడు.
26-0-0 శ్రీ [illegible] రంగన్నగారు, గునుపూడి.
100-0-0 శ్రీమతి కె. కనకవల్లితాయారమ్మగారు, దొడ్డిపట్ల.
100-0-0 శ్రీమాన్ పూలపల్లి రామానుజాచార్యులుగారు, పుల్లంపర్రు.
25-0-0 శ్రీమతి దేవినేని సౌభాగ్యమ్మగారు, ముసునూరు.
200-0-0 శ్రీమాన్ డాక్టర్ ఏ. సి. కృష్ణమాచార్యులుగారు, రాజమండ్రి.
26-0-0 శ్రీరాజా ఇనుగంటి వెంకటనరసింహారావుగారిధర్మపత్ని శ్రీలక్ష్మీవెంకాయమ్మగారు, [చాట్రాయి.
26-0-0 శ్రీఅడపా రంగయ్యగారు, నరసన్నపాలెం.
26-0-0 శ్రీవాపిరెడ్డి సంజీవయ్యగారు, కలకోట.
26-0-0 శ్రీచేడె రాజయ్యగారు, కలకోట.
26-0-0 శ్రీకన్నాటి వీరయ్యగారి కుమారుడు లక్ష్మయ్యగారు, కలకోట.
26-0-0 శ్రీబండారు జగ్గయ్యగారి కుమారుడు నరసింహంగారు, కలకోట.
26-0-0 శ్రీమతి పైడిపల్లి వెంకటరామయ్యగారి భార్య రాజమ్మగారు, కలకోట.
26-0-0 శ్రీమతి మంగెన పేరిందేవి తాయారమ్మగారు, నరసాపురం.

బదరీనారాయణమున అష్టాక్షరీ మందిర శ్రీనివాస రామానుజులవారి

తాత్కాలిక పూజల నిమిత్తము

విరాళముల నొసంగిన దాతలనామములు

రు. 11-0-0 శ్రీ తడవర్తి భాస్కర నారాయణగారు, ధూళిపూడి.

11-0-0 ,, తడవర్తి రామమోహనరావుగారు, రేపల్లె.

11-0-0 ,, చావలి.

11-0-0 శ్రీమతి కర్రి వెంకమ్మగారు, C/o శ్రీ కర్రి రామిరెడ్డిగారు, అర్తమూరు.

11-0-0 శ్రీ బండారుపల్లి రామయ్యగారు, తిమ్మరాజుపాలెం. గర్నెపూడి పోస్టు.

11-0-0 ,, శ్రీవాసుదాసుగారి పేరిట శ్రీకూనం నేని వెంకటప్పదాసుగారు, శ్రీవాసుదాసాశ్రమం, నడిగడపాలెం, చుండూరు పోస్టు.

11-0-0 ,, గుజ్జేటి వీరయ్యగారి కుమార్తెసుబ్బారెడ్డి, వీరిసతీమణి సీతారామమ్మగార్లు, చుండూరు.

11-0-0 ,, మాతంశెట్టి సీతారామయ్య, వీరిసతీమణి రాధాదేవిగార్లు, విజయవాడ.

11-0-0 ,, కేతేపల్లి సీతమ్మగారు, మైలవరం.

11-0-0 ,, పొట్లగుల్ల్యపు వెంటప్పయ్యగారు. మైలవరం.

11-0-0 ,, దారా అప్పయ్యగారి కుమారుడు సత్యనారాయణగారు, తిరువూరు.

11-0-0 ,, దారా లక్ష్మీనారాయణగారు, తిరువూరు.

11-0-0 ,, దారా పూర్ణచంద్రరావుగారు, తిరువూరు.

11-0-0 ,, కోరుకొండ వెంకటాద్రియ్యగారు, తిరువూరు.

11-0-0 ,, కంచర్ల ముత్తయ్య, దూపగుంట్ల జ్వాలానరసింహంగార్లు, తిరువూరు.

11-0-0 ,, గుండా సుందరరాములుగారు, తిరువూరు.

11-0,0 ,, దారా సీతమ్మ, కేతేపల్లి నరసమ్మగార్లు, తిరువూరు.

11-0-0 ,, కొల్లా పిచ్చయ్యగారి కుమారుడు రామారావుగారు, గంపలగూడెం.

11-0-0 ,, పైడిపల్లి కృష్ణయ్యగారి కుమారుడు రాజయ్యగారు, కలకోట.

11-0-0 ,, అద్దంకి రామానుజాచార్యులుగారు, కొనుమోలు.

11-0-0 ,, తట్టా సీతారామాచార్యులుగారు, ముక్తిపల్లి అగ్రహారం.

11-0-0 ,, మాజేటి నాగభూషణంగారు, విజయవాడ.

11-0-0 ,, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, సుబ్బారావుగార్లు, విజయవాడ.

11-0-0 ,, డోకుపర్తి వీరరాఘవులుగారు, విజయవాడ.

11-0-0 శ్రీమతి పేర్ల నాగరత్నమ్మగారు, విజయవాడ.

11-0-0 శ్రీమతి బెదిలి పుల్లమ్మగారు, విజయవాడ.

శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి

ప్రచార విశేషములు

శ్రీజీయర్ స్వామివారు ఈ నెలప్రారంభములో శ్రీవాసుదాసాశ్రమమునుండి విజయవాడ విచ్చేసి అచ్చట ఒకవారమురోజు లుండిరి. ప్రతిదినము నిడుముక్కలవారి రామానుజకూటములో ఉదయమున సాయంకాలమున కాలక్షేపములు జరిగినవి.

ఒకనాడు క్రొత్తగుళ్ళలో బహిరంగసభ ఏర్పాటు చేయబడినది. బదరి క్రతువును గురించి జీయర స్వామివారుపన్యసించిరి. కవిరత్న శ్రీమాన్ గుదిమెళ్ళ రామానుజాచార్యులుగారు "ధనుర్మాసము"ను గురించి పద్యాత్మకముగ నుపన్యసించిరి

స్థానికమైన శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘ శాఖ యొక్క కార్యవర్గ సమావేశము జరిగినది. శ్రీ సీతారామమందిరమును గురించియు, బదరి నారాయణమందలి శ్రీ శ్రీనివాస రామానుజ స్వామివార్ల ఆరాధన యేర్పాటును గురించియు తీర్మానములు జరిగినవి.

బదరిలో కట్టదలచిన 'శ్రీమదష్టాక్షరి' మందిరము యొక్క ప్లానులు సరిచేయబడి అంగీకరించబడినవి. ఎస్టిమేటును వేయించి టెండర్లను పిలుమటకు నిర్ణయించబడినది.

పిమ్మట జీయర్ స్వామివారు కానుమోలు, నరసింగపాలెము, పుట్టగుంట విచ్చేసిరి.

కానుమోలులోని శ్రీ కోదండ రామస్వామి వారి కోవెల దివ్యదేశము చేయబడి చాల సుందరముగ విరాజిల్లుచున్నవి. ధర్మకర్తగారగు శ్రీమదిత్యాది శ్రీమాన్ అద్దంకి రామానుజాచార్యులయ్యవార్లంగారు చాల భక్తిశ్రద్ధలతో చక్కని ఏర్పాటులజేసిరి. వారి కుమారులగు శ్రీమాన్ రంగాచార్యులు బి. ఏ. గారు తామేర్పాటుచేసిన 'నవగురుకులము'నకు శ్రీజీయర్ స్వామిని తీసుకొని వెళ్ళి, అచ్చటి విద్యార్థులచే సమష్టిగ ఆసనములు వేయుట, భజనచేయుట మున్నగు కార్యక్రమముల ప్రదర్శింప జేసిరి.

వీరి యోగవిద్యాబోధనాపద్ధతి చాలబాగున్నది. మిక్కిలి ఆకర్షణీయమై యున్నది. ప్రజలు, ప్రభుత్వము వీరికి తగిన ప్రోత్సాహమిచ్చి ఈ విద్యాలయము నభివృద్ధి పరచవలసియున్నది. శ్రీజీయర్ స్వామి వీరికృషికి చాల మెచ్చుకొనిరి.

అచ్చటనుండి తిరిగి విజయవాడ మీదుగా శ్రీజీయర్ స్వామి తిరుపూరు విచ్చేసిరి.

తిరుపూరులో రెండురోజు లుండిరి. రెండు రోజులున్నూ బహిరంగసభలు ఏర్పాటు చేయబడినవి. అందు శ్రీమదిత్యాది శ్రీమాన్ నల్లాని చక్రవర్తుల సంపత్కుమార రాఘవాచార్యులయ్యవార్లంగారు పాల్గొనిరి.

డాక్టరు కో శ్రీరంగాచార్యులుగారు చాల శ్రద్ధాభక్తులతో ప్రచార కార్యక్రమమును నిర్వహించిరి. శ్రీమతి దారా సీతమ్మ మున్నగువారు చాల ఆదరించిరి.

పిమ్మట శ్రీజీయర్ స్వామివారు గంపలగూడెమునకు వేంచేసిరి. శ్రీసీతారామస్వామివారికోవిలలో బసఏర్పాటుచేయబడెను. అర్చకులగు శ్రీమదిత్యాది శ్రీమాన్ దేవయజనం నరసింహాచార్యులుగారు కడు భక్తిశ్రద్ధలతో చక్కని ఏర్పాటుగావించిరి. వైశ్యులు శ్రీకృష్ణమూర్తిగారు చక్కగ ఆదరించి, బహిరంగసభను కూడ నేర్పాటుచేసిరి. అందు శ్రీజీయర్ స్వామి వారుపన్యసించిరి.

అచ్చటనుండి శ్రీజీయర్ స్వామివారు కలకోటకు విచ్చేసిరి. అచ్చట కరణంగారగు శ్రీమాన్ పలివేల శేషగిరిరావుగారున్ను, గ్రామపెద్దలగు శ్రీమాన్ రాజయ్యగారున్ను చాలచక్కని ఏర్పాటును గావించిరి. జీయర్ స్వామివారిచ్చట ఒక వారము రోజులుండిరి. ప్రతినిత్యము ఉదయమునను,సాయంకాలమునను, బహిరంగసభ లేర్పాటు చేయబడెను. వానిలో శ్రీజీయర్ స్వామివారు ఆప్రాంతములో వ్యాప్తిలోయున్న అవైదిక అసత్సాంప్రదాయములలోని దోషములను,యుక్తిని నిరసించుచు, వైదికము, సనాతన శిష్ట సాంప్రదాయమగు, శ్రీవిశిష్టాద్వైత ప్రాశస్త్యమును బోధించిరి. ఆ గ్రామస్థులున్ను, ఆ చుట్టు ప్రక్కల గ్రామములవారున్ను ఈ సభలలో పాల్గొనిరి. ఈసభలు చాల జయప్రదముగ జరిగినవి. శ్రీమాన్ కరణంగారున్ను, శ్రీమాన్ రాజయ్యగారున్ను, బదరికైంకర్యమునకై చాల శ్రద్ధతో పనిచేయుచున్నారు.

పిమ్మట శ్రీజీయర్ స్వామివారు చాతుర్మాస దీక్షకై శ్రీవాసుదాసాశ్రమమునకు విచ్చేసిరి.



ఒక భక్తురాలు

కృష్ణాజిల్లా ముసునూరు అను గ్రామమున శ్రీమతి నాదెళ్ళ శాంతమ్మ యను పరమ భక్తురాలుండెడిది. ఈమె ఈజ్యేష్ఠ బ॥ ౭ మి రోజున స్వాచార్య తిరువడిఘళ్ళను చేరెను. ఈమె కమ్మకులస్థురాలు. సుమారు 90 సంవత్సరముల వయస్సుగల ముదుసలి. ఈమె తన చిన్నతనమునందే అప్పికట్లలో వేంచేసి యుండే శ్రీమదిత్యాది శ్రీమాన్ తిరుమల పురిఘళ్ళ నరసింహాచార్యులయ్యవార్లంగారి వల్ల పంచసంస్కారములను పొంది తదాది జ్ఞానభక్తి వైరాగ్యములతోను సదనుష్ఠానముతోను విరాజిల్లిన పరమైకాంతురాలు. ఈమె అక్షరాస్యురాలుగాని విజ్ఞాని. చాల చక్కటి ప్రచారము చేయుచుండెడిది ఈమె ప్రబోధనల వలన చాలమంది కమ్మవారు స్త్రీపురుషులు పంచసంస్కారములై ఉజ్జీవించిరి. ఈమె కడుబీదరాలు. అయినప్పటికి ఎన్నో అద్భుతమైన పెద్దపెద్దకైంకర్యములను చివరివరకు చేయుచునే యుండెడిది.

శ్రీమదష్టాక్షరి కోటిహావన మహాక్రతువునకై ఎంతో శ్రమపడి విరాళముల వసూలు చేసిపంపినది. తన అంత్యదశలో కూడ రూ 10–0–0 లను, ఒకపాలతప్పాలను; కొలది బియ్యమును జాగ్రత్తపరచి ఒక భక్తునిచేతికి వప్పగించి వీటిని తన ఉత్తరక్రియల సమయమున శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి సన్నిధికి జేర్చి తదీయారాధన జరిపించవలసినదిగ కోరి ఆ భక్తునిచే అటుల జరిగించునటుల ప్రమాణము చేయించుకొని నారాయణ స్మరణ జేయుచు ప్రాణము విడిచినది. ఈమె కడు ధన్యాత్మురాలు, ఆదర్శప్రాయురాలు. శ్రియఃపతి ఈమెకు తనశాశ్వత నిత్యసాయుజ్యమునను గ్రహించుగాక!

బెంగుళూరు

శ్రీ మన్మథ సంవత్సర చైత్రమాసము మొదలు బెంగళూరుసిటీ, శేషాద్రిపురం, శ్రీరాములవారిసన్నిధియందు శ్రీమదిత్యాది శ్రీమాన్ ఆగమశిరోమణి పాంచరాత్రఆగమవిద్వాన్ ఎం. ఆర్. సంపత్కుమార భట్టర్ స్వామివారు శ్రీమద్వాల్మీకి రామాయణ కాలక్షేపము ప్రారంభించి ది 7-7-55. గురువారం రోజున శ్రీరామపట్టాభిషేక మహోత్సవమును అత్యంత వైభవముగా జరిపించిరి.

వీరుగొప్పపండితులు. జ్ఞానానుష్ఠానపరులు. మంచివక్తలు శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంతమును కడునేర్పుతో చాల ప్రచారము జేయుచున్న ప్రముఖులు. ప్రచారకార్యక్రమములందు వీరియుత్సాహము వర్ణనాతీతము.

మచిలీపట్టణము

శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంత ప్రవర్తకసంఘము ఉపాధ్యక్షులు శ్రీ పోతిరెడ్డి సుబ్బారావు నాయుడు గారి యాజమాన్యమున శ్రీనమ్మాళ్వార్ల తిరునక్షత్రోత్సవము బందరు రుస్తుంబాదాలోని శ్రీ భద్రాద్రిరాములవారి కోవెలలో ది 31-5-55 మంగళవారము మొదలు అయిదుదినములు అత్యంత వైభవోపేతముగా జరుపబడెను.

ప్రతిదినము స్వామిసన్నిధిలో సేవాకాలము ఉపన్యాసములు ప్రబంధకాలక్షేపములు పండితులచే జరుపబడెను.

శికింద్రాబాదు

ఈపట్టణమున నూతనముగా యేర్పాటుచేయబడిన శ్రీరామానుజ సిద్ధాంత సంఘమువారి యాజమాన్యమున ది 3-6-55 తేదీన శ్రీనమ్మాళ్వారుల తిరునక్షత్రఉత్సవముమిక్కిలి వైభవముగా జరిగినది. భక్తులగు శ్రీ పురప్రముఖులెందరో పాల్గొని భగవత్కృపకు పాత్రులైరి. ఈసంఘమువారి యాజమాన్యమున సమర్థులగు పండితులచే జూన్ నెల 1-2-12-19-21-26 తేదులయందు సాంప్రదాయిక ఉపన్యాసములు జరుపబడినవి. ప్రతిఆదివారమునను ఉపన్యాసములు భగవద్గ్రంథ కాలక్షేపములు జరుపబడుచుండును.

బందరు. శ్రీ పెరియాళ్వారుల తిరునక్షత్రోత్సవముల రిపోర్టు

శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంత ప్రవర్తక సంఘయాజమాన్యమున సంఘసభ్యులు. కీర్తిశేషులు కంతేటి బాపనయ్యగారి దత్తకుమారుడు శ్రీ లక్ష్మణరావు బి. ఎ. ఈపెరియాళ్వారుల జన్మదినోత్సవములను బందరు రుస్తుంబాదాలో వేంచేసియున్న శ్రీ భద్రాద్రిరాములవారి ఆలయములో ది 28-6-55 మంగళవారము ప్రభృతి మూడుదినములు వరుసగా జరిపించిరి. ప్రతిరోజు సా॥ 6 గం॥ నుండి గం- 8 ల వరకు విదుషీమణులచే గానము, పండితుల ఉపన్యాసములున్నూ జరుపబడెను. గం॥ 8 ల నుండి గం॥ 9-30 ల వరకు శ్రీరాములవారిసన్నిధిలో అర్చనానుష్ఠానములు దివ్యప్రబంధ తిరువాయ్‌మొళిసేవ మంగళాశాసనములు,తీర్థప్రసాద వినియోగములు జరుపబడెను. భాగవతోత్తములు, భక్తాగ్రేసరులు మహాశయులునగు శ్రీ పురప్రముఖులెల్లరును ఈ ఉత్సవములో పాల్గొని శ్రియఃపతియొక్కయు శ్రీ పెరియాళ్వార్ల యొక్కయు కటాక్షమునకు పాత్రులైరి.

శ్రీమాన్ అంగలూరి రాఘవాచార్య స్వామివారు

శ్రీమాన్ అంగలూరి వీరరాఘవాచార్య స్వామివారు యీజ్యేష్ఠబహుళతదియ (ది 8-6-55) తేదీ మంగళగిరిలో పరమపదించిరని తెలుపుటకు చాలవిచారించుచున్నాము. వీరు మనసంఘ విద్వత్పరిషత్తులోని పండితపుంగవులు. వీరి సౌజన్యము, సౌశీల్యము వర్ణనాతీతము. వీరు నిజమైనజ్ఞానానుష్ఠానములుగలవారు. వీరుమనసంఘముయొక్క అన్నివిధములైన కార్యక్రమములయందును యెంతో ఆసక్తితో పాల్గొని ప్రచారముగావించుచుండిరి. ఇచ్చటి శ్రీవైష్ణవలోకమును వెలితి పరచుచు అతి చిరుతప్రాయముననే వీరి నీ లీలావిభూతినుంచి నిత్యవిభూతికి సర్వేశ్వరుడేల గొనిపోయెనో! ఆయనసంకల్ప మగమ్యగోచరముగదా!

వీరికి శ్రియఃపతి తనసాయుజ్యమును ప్రసాదించుగాక.

ఇట్లు :— సంపాదకులు

వి న తి

ఈ శ్రావణ శు. ८. శనివారము (ది 23 - 7 - 55 తేదీ) దినమున సర్వ చేతనోజ్జీవనార్థమై ప్రపత్తిమార్గ పరమ ప్రచారకురాలై యవతరించి ధనుర్మాస వ్రతమాహాత్మ్యమును స్వానుభవపూర్వకముగ ప్రదర్శించిన మనభాగ్యరాశి గోదాదేవియొక్క తిరునక్షత్రోత్సవమైయున్నది.

వైష్ణవులైన ప్రతివారును ఈ తిరునక్షత్రోత్సవమును మహావైభవముతో తప్పక నాచరించ వలసియున్నది.

ఆనాడు శ్రీఅండాళుదేవికి పెరుమాళ్ళతోసహా తిరుమంజనమును సమర్పించి, తులసి - పుష్పములతో శ్రీ గోదాష్టోత్తర శతనామములతోను పూజను జరిపించి, తిరుప్పావై ప్రబంధమును గోష్ఠిగ సేవకాలమొనరించి, పాయసము, అపూపములు (అప్పములు.) విశేషారగింపుగా చేయవలసినది.

పిమ్మట గోదాదేవి చరిత్రను పఠించి, ఆమె అనుష్ఠించి - యుపదేశించిన మార్గమును మనము కూడ అనుష్ఠించి, ఆమె సన్నిధికి చేరుదుముగాకయని దీక్షను వహించి తదాది అందులకె ప్రయత్నించవలెను.

ఆదినం మధ్యాహ్నమున బహిరంగసభల జరిపి ఆండాళును గురించి ఉపన్యాసముల జరిపించవలసినది. అవకాశమున్నవారు ముత్తైదువులకు పసుపు, కుంకుమ, రవికల గుడ్డలు, పండ్లు పంచిపెట్టవలసినది.

గోదాష్టోత్తర శతనామావళి - స్తోత్రముకలిపి వలయువారు 0-3-0 లు తపాలబిళ్లలను యిచ్చుటకి పంపినచో బడయగలరు.

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము - నడిగడ్డపాలెం,
చుండూరుపోస్టు - గుంటూరుజిల్లా.

వి శా ఖ ప ట్ట ణ ము

విశాఖపట్టణమున శ్రీఉడయవరుల ఉత్సవమును స్థానిక శ్రీయతిరాజ మహిళా మండలి వారున్ను, శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము వారున్ను అత్యంతోత్సాహముతో మిక్కిలి వైభవముగా జరిపిరి.

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ రామ సేవ

శ్రీవాసుదాసస్వామివారి పరమపదోత్సవము

శ్రీవాసుదాసాశ్రమం - నడిగడ్డపాలెం.



స్వస్తిశ్రీ మన్మథ సం॥ ర శ్రావణ శు ౧౨-౧౩-౧౪ ఆది, సోమ, మంగళ వారము (1955 జులై 31, ఆగస్టు 1-2 తేదు) లందు జరుగును. శ్రీవారి పాదాశ్రితులు, నభిమానులు తప్పక విజయము చేసి యీతత్కైంకర్యమున పాల్గొన ప్రార్థించుచున్నాము.

శ్రీవాసుదాసాశ్రమం,
నడిగడ్డపాలెం
(వయా) చుండూరు గుంటూరుజిల్లా.

ఇట్లు
విన్నవించు భాగవత దాసుడు
కూనంనేని వెంకటప్ప దాసు.

శ్రీమాన్ ముద్రణాలయము నడిగడ్డపాలెం

కట్నములు

ఊరవరం వాస్తవ్యులు శ్రీమాన్ పాలూరి వెంకటాచార్యులుగారు ది 9-6-55 వ తేదీన తమకుమార్తె చి. సౌ. లక్ష్మీతాయారమ్మను కొడవటిగంటి శ్రీనివాసాచార్యులుకు యిచ్చిజరిపించిన వివాహసందర్భమున మనసంఘమునకు సమర్పించిన కట్నము రు 2-0-0

* * *

విజయనగరం, శ్రీమాన్ నాగులకొండ వెంకటసూర్య నారాయణమూర్తి, ఆండాళ్ళమ్మగార్ల కుమార్తె చి. సౌ. సీతాపిరాట్టి (శ్రీమరాణి) వివాహసమయమున సమర్పించిన కట్నము రు 5-0-0

తమ మనుమడు చిరంజీవి శ్రీరంగ బారసాల సందర్భమున సమర్పించినది రు 2-0-0

* * *

రాజమండ్రి, శ్రీయతిరాజ సేవా మహిళా మండలివారు, నమ్మాళ్వార్ల తిరునక్షత్ర సందర్భమున సమర్పించినది రు 4-0-0

* * *

తణుకు, శ్రీమాన్ కలవగుంట శేషాచార్యులు గారు తమస్త్రీని సామర్లకోట వాస్తవ్యులు శ్రీమాన్ సేనాపత్యం వేంకటాచార్యులుగారి కుమారుని కిచ్చి జరిపించిన వివాహసమయమున మనసంఘమునకు సమర్పించినకట్నము రు 2-0-0

* * *

మార్కాపురం, శ్రీమాన్ రాచమడుగు బాల రత్తయ్యగారి కుమారుడు చిరంజీవి తిరుమన్నారాయణమూర్తి బారసాల సందర్భమున సమర్పించిన కట్నము రు 2-0-0

* * *

పాలకొల్లు, శ్రీమాన్ పాలకుర్తి వరదరాజులుగారు తమమనుమడు చిరంజీవి వెంకటనాగ రామకృష్ణ బారసాల మహోత్సవమున ది 22-6-55 న సంఘమునకు సమర్పించినది 2-0-0

* * *

పెన్నాడ అగ్రహారం వాస్తవులు, శ్రీమాన్ స. చ. సింగరాచార్యులుగారి సోదరులు శ్రీనివాసాచార్యులుగారికి, వేటపాలెం వాస్తవ్యులు శ్రీమాన్ అ. తి. శ్రీనివాసతాతాచార్యుల అయ్యవార్లంగారి ద్వితీయపుత్రిక చి. సౌ. ఆండాళును యిచ్చి జరిపించిన వివాహసందర్భమున ఉభయులు సంఘమునకు శ్రీ కుందూరు సింగరాచార్యులుగారి ద్వారా సమర్పించిన కట్నము రు 5-0-0

* * *

మార్కాపురం, శ్రీ యక్కల చినవీరయ్యగారు తమ పంచసంస్కార సమయమున సమర్పించిన కట్నము రు 1-0-0

* * *

మార్కాపురం, శ్రీమతి పమిడిమర్రి లింగమ్మగారు తమపంచసంస్కార సమయమున సమర్పించిన కట్నము రు 1-0-0

* * *

సంభావన

రాజమండ్రి, కర్రల అడితీకామందు చిరంజీవి నున్న రామారావుగారు తమతండ్రిగారైన సీతారామయ్యగారి పరమపదోత్సవ సందర్భమున మనసంఘమునకు సమర్పించిన సంభావన 5-0-0

కట్నములు

ది 16-6-55 వ తేదీని మనసంఘ కార్యదర్శిగారైన శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యులుగారు సింహాచలం వెంచేసినప్పుడు ఆ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారును పండితులును అచ్చటి దేవస్థానం ఆగమపాఠశాలలో వీరిచే గీతోపన్యాసమును గావింప జేసిరి. గ్రామస్థులగు పండితులు, ఉద్యోగులు, విద్యార్థులు వగైరా యావన్మందియు విచ్చేసి విని యానందించిరి. ఆసమయమున శ్రీఆఫీసరువారు దేవస్థానం తరఫున మన సంఘమునకు రు. 25—0—0 లు కట్నముగా సమర్పించిరి.

ఈ ఆఫీసరుగారు మంచి ఆస్తికులు, ప్రాచీనార్యవిద్యాభిమానులు. ఆదర్శప్రాయమైన ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు అనుట అతిశయోక్తి కాదు. పండితులన్న వీరి కపారభక్తి. ప్రాచీనాచారములను పాలించుటలో బద్ధకంకణులు. ఉపన్యాసాంతమున వీరు తమ దేవస్థానములో శ్రీస్వామివారి సన్నిధిలో అన్ని పారాయణలతో పాటు భగవద్గీతాపారాయణ లేకుండుట గొప్పలోటని గ్రహించి దానినేర్పాటుచేయ సంకల్పించిరి. వీరిచే శ్రీయఃపతి యిట్టి సత్కార్యముల నాచరింప జేయుచు ఆరోగ్యైశ్వర్యముల నిచ్చి బ్రోచుగాక!

చావలి శ్రీయతిరాజసేవా మహిళామండలి వార్షికోత్సవ సందర్భమున శ్రీశ్రీశ్రీ శ్రీమన్నారాయణరామానుజ జీయర్ స్వామివారు గావించిన నామకరణ మహోత్సవ సందర్భమున ఈ క్రిందివారు మనసంఘమునకు సమర్పించినకట్నముల వివరము:—

శ్రీగాజుల సుబ్బారావుగారి కుమార్తె శ్రీమన్నారాయణగారు రు 2-0-0

శ్రీగాజుల నాగేశ్వరరావుగారి 3 వ కుమార్తె బడకినారాయణగారు రు 1-0-0

శ్రీగాజుల తాతియ్యగారి 2 వ కుమార్తె లక్ష్మీనారాయణగారు రు 2-0-0

శ్రీమాన్ విష్ణుమొలకల వీరరాఘవయ్యగారు తమద్వితీయ కుమారుడు చిరంజీవి శ్రీవెంకటేశ్వరరావు వివాహసమయమున మనసంఘమునకు సమర్పించిన కట్నము రు 5-0-0

Regd. No. A. 195
BHAKTINIVEDANA Nadigaddapalem, (Via) Tsunduru.

TIRUPATI
Chittoor dt.

Printed, Edited and Published by Sreeman T. K. Gopalacharyulu
at Sriman Press, Nadigaddapalem. Tsunduru P. O.



సంపుటి ౮	మన్మథ – అధిక శ్రావణము	సంచిక ౬

శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘమువారి
ప్రచురణములు

ముకుందమాల	0-2-0
స్తోత్రరత్నము	0-2-0
శుక్రవారోత్సవము	0-2-0
శ్రీలక్ష్మీస్తవము	0-2-0
ప్రాతర్నిత్యానుసంధేయము	0-3-0
శ్రీవిష్ణుసహస్రనామస్తోత్రం	0-[illegible]-0
శ్రీవిష్ణుసహస్రనామావళి కృష్ణ, రామ, లక్ష్మీ అష్టోత్తర శతనామములతో సహా	0-3-0
రామాష్టోత్తర శతనామావళి	0-2-0
కృష్ణాష్టోత్తర శతనామావళి	0-2-0
లక్ష్మీ-అష్టోత్తర శతనామావళి	0-2-0
గోదాష్టోత్తర శతనామావళి	0-2-0
శఠకోపాష్టోత్తర శతనామావళి	0-2-0
రామానుజాష్టోత్తర శతనామావళి	0-2-0
భజయతిరాజస్తోత్రము మూలము	0-1-0
అర్థంతో	0-4-0
గోదాచతుశ్శ్లోకి టీకాతాత్పర్యము	0-2-0
అష్టశ్లోకి టీకాతాత్పర్యము	0-4-0
రామానుజకీర్తనలు	2-0-0
శ్రీయతిరాజకీర్తనలు	0-4-0
శ్రీ విష్ణు సహస్రనామవైభవము	0-3-0
ప్రపన్న సంధ్యానుష్ఠానము	0-2-0
గురుపరంపరాది	0-2-0
ప్రపన్నతిరువారాధనక్రమము పెద్దది	0-4-0
చిన్నది	0-2-0
భగవద్గీత తాత్పర్యముతో	1-8-0
గీతాప్రశ్నోత్తరావళి ఒకటవ భాగము	1-0-0
రెండవ భాగము	1-0-0
నూట ఎనిమిది దివ్యతిరుపతులు	0-1-0
[illegible]	0-8-0
[illegible]	0-8-0
పెద్దనిత్యానుసంధేయము	3-0-0
చిన్న నిత్యానుసంధానం (తిరుప్పావై)	0-4-0
చిన్నస్తోత్రపాఠములు	0-1-0
తిరుప్పావై టీకాతాత్పర్యముతో	0-10-0
ముముక్షుప్పడి (మూలం)	0-2-0
ముముక్షుప్పడి (వ్యాఖ్యానువాదముతో సహా)	1-4-0
సారసంగ్రహము	0-6-0
తనిప్రణవము	0-8-0
నిగమనప్పడి	0-8-0
అర్థపంచకము	0-12-0
శ్రీమన్మంత్రత్రయార్థ వివరణము	0-12-0
ద్వయమంత్రార్థ ప్రకాశిక	0-4-0
చరమార్థదీపిక	0-4-0

సంస్కృత గ్రంథములు

హనుమద్వైభవము	0-8-0
రంగరాజవైభవము	0-6-0
రంగనాయకీవైభవము	0-6-0
శ్రీవిష్ణుపాదాదికేశాంతస్తుతి	0-2-0

సంహితలు

శ్రీపురుషోత్తమ సంహిత	2-0-0
శ్రీపరమపురుష సంహిత	2-0-0
కపింజలసంహిత	2-0-0

భక్తినివేదన

★ (వేదాంతపత్రిక) ★

సంపుటి ౮ | మన్మథ – అధిక భాద్రపదము | సంచిక ౬

శ్రీభాష్యకార పద్యపుష్పపంచకము

కవిభూషణ, కాలక్షేపకంఠీరవ, పౌరాణికకోకిల, భాషాప్రవీణ, విద్యాప్రవీణ
అద్దంకి వేంకటరంగాచార్యులుగారు, పులిగడ్డవారివీధి, కొత్తపేట, విజయనగరం.

ధాతలు, ద్రావిడవేద శాఖలు, నిగమార్థపుంజరంజిత ధీసం
ధాతలు, పావనమోక్షవిధాతలు, నాళ్వార్లు వారిదాసుడ నగుదున్॥

ఆసేతుశీతాచలాంతర్గతాఖిల, మతఖండనుండు రామానుజుండు
షణ్మతస్థాపనాచార్య శంకరభాష్య, సూత్రపరిష్కర్త సూత్రధారి
కృష్ణాదీశభక్తుల పేరులుంచినపోషి, మనపుణ్యమూర్తి యోగమహనీయుండు
లసదూర్ధ్వపుండ్రవిలాసుండు యతిలోక, పతియు యాదవగర్వభంజకుండు
యామునాచార్యవర్యుని యభిమతంబు, దీర్చియున్నట్టి జెగజెట్టి ధీరవరుడు
దేశికుండును మంత్రోపదేశికుండు, నైన రామానుజాచార్యు నభినుతింతు॥

ముద్దుమొగంబును బాగుగ, దిద్దినపుండ్రంబు మంచితీయనిపలుకున్
నిద్దపు తెల్లనిజందెము, తద్దయుదాల్చిన త్రిదండధారిని గొల్తున్॥

పాషండతరుషండ వనవహ్ని యెవ్వాడు, చార్వాకశైలవజ్రం బెవండు
బౌద్ధాంధకారదివాకరు డెవ్వాడు, జైనమత్తేభపంచాస్యు డెవడు
మాయావిఫణిగరుత్మంతుండు నెవ్వాడు, ఆ త్రయీవిద్యయం దధిపు డెవడు
అల రంగనాథజయధ్వజ మెవ్వాడు, రాజితయతిలోకరా జెవండు
ఘనతరోజ్వల శ్రీభాష్యకారు డెవడు, భవ్యతిరుమంత్రవివరణప్రాజ్ఞు డెవడు
పరమపావన శేషాంశభవు డెవండు, అట్టి రామానుజాచార్యు నభినుతింతు॥

ఎంబెరుమానారు నంబుజసంకాశ, వదనంబు పరికింతు వాంఛదీర
రామానుజాచార్యు రజితోపమాన యజ్ఞోపవీతము జూతు వాఫ్రుదీర
యతిరాజవిరచిత వితతప్రబంధంబు, వీనుల విందును వేడ్కదీర
భాష్యకారార్య శ్రీభాష్యంబు గన్గొంచు, సువిమలభక్తితో సొంపుమీర
ఉడయవరు నూర్ధ్వపుండ్రంబు దడయకుండ, గాంచి సుఖియింతు కన్నుల గరువుదీర
త్రిమతవిస్తారు గంభీరు త్రియుగదూరు, నభినుతించెద సతతంబు శుభము లొదవ॥

బాగుపడుటకు మొదటి మెట్టు

జిజ్ఞాసువు:– శ్రీనల్లాని చక్రవర్తుల ఆండాళమ్మగారు

ప్రశ్న:– బాగుపడదలచిన మానవులు మొదట నభ్యసించవలసినది యేది?

సమాధానము:– శ్రీ ....

అమ్మా! నీప్రశ్న చాలమంచిదమ్మ. బాగుపడదలచిన వ్యక్తికి 'నేను బాగుపడవలెను' అని యపేక్షయున్నచో చాలును. తనయిచ్ఛ, తనప్రయత్నము, తనయనుష్ఠానము వీటితోపాటు భగవత్సంకల్పముకూడ సహకరించినచో ఆక్షణముననో లేక మరుక్షణముననో ఆజన్మలోనో లేక మరుజన్మలోనో కొన్ని జన్మలకుపిమ్మటనో తప్పక బాగుపడగలడు. భగవంతుడు సర్వజ్ఞుడు, సిద్ధోపాయ భూతుడు. ఐనను ఆయనకు మనమడ్డుపడకుండనుండవలయునుగదా! అనుకూలసంకల్పము, ప్రతికూల వర్జనము, రక్షకత్వమందు విశ్వాసము, రక్షకునిగా వరించుట, ఆత్మసమర్పణము, నిర్వేదము అనునవి పూర్తిగమనయందున్నప్పుడే మన మాయన సంకల్పమునకు విరోధులముకాకుండుట తటస్థించును. సూర్యుడంతటను ప్రకాశించుచునేయుండును–కాని, మనము చుట్టును గోడలు కట్టుకొని అతనిదృష్టినుండి తప్పించుకొనినచో మనకు చీకటియేగాని అతనికాంతిని మన మనుభవించగలమా! అతని కాంతిని యనుభవించవలెననిన మనయడ్డును తొలగించుకొనుటకంటె వేరుగా మనముచేయవలసిన దేమున్నది? వాయువంతటను వీచుచున్నను మనము ముసుగు వైచుకొని కూర్చున్నచో ఉక్కిరిబిక్కిరియగుదుమేగాని ఆ వాయుస్పర్శము ననుభవింపజాలముగదా! ఆ వాయుస్పర్శము ననుభవింపవలెననిన ఆ ముసుగు తీయుటకంటె మనమువేరుగ నేమియుచేయనవసరము లేదుగదా!

అటులనే పైన తెలిపిన అనుకూల సంకల్పాది ఆరుగుణములను అలవరచుకొనగలిగినచో సర్వసాధారణమగు భగవదనుగ్రహాదులు మనపై ప్రసరించియే తీరును. అవిలేనిచో నాతని యనుగ్రహ ముండజాలదు. ఈయారికి ఆ యారెంతయో ఆ యారికి యీ యారంతయేగదా!

ఇట్టి యారుగుణముల నలవరచుకొన గలుగుటకు మన ప్రథమ కర్తవ్యమేమి?

శ్రీ భరతుడు శ్రీరామచంద్రుని కైంకర్యమును బడయుట కేమిజేసెనో మనకు నదియే శరణ్యము.

శ్రీరామచంద్రు డడవికేగిన పిమ్మట భరతుడయోధ్యకేతెంచి యన్నను గానక మిక్కిలి విలపించెను. మానవుల దుఃఖములను జూచి కంటతడిబెట్టువాడు, సర్వభూతసుహృత్తు, ఆబాలగోపాలముచే ప్రశంసింపబడిన కల్యాణగుణాకరుడు అట్టివాడేల నడవుల నిడుముల బడవలెను? దీనికి నిదానమేమి?

శ్లో. న మందరాయాః న చ మాతు రస్యాః
న చాపి రాజ్ఞో న చ రాఘవస్య
మత్పాప మే వాస్య నిదాన మాసీత్
వనప్రవేశే రఘునందనస్య॥

జగదానందమూర్తి పావనస్ఫూర్తి యగు శ్రీరామచంద్రమూర్తి వనమునకు వెళ్ళవలసివచ్చుటలో జన్మస్థానము తెలియని జ్ఞాతి దాసియు, స్వరూపముచేతను స్వభావముచేతను ఉపదేశములచేతను త్రివక్రములుగల మందబుద్ధియగు మందరది నేరముకాదు. దాసికి తనయజమానునిడచ్చుదశ నాశించుట యనుచితము కాదుగదా!

కేకయరాజపుత్రియు, దశరథచక్రవర్తిప్రియ ప్రేయసియు, మహాప్రాజ్ఞయు నగు కైకయిరాజ్ఞి ఇట్టి మహారాజ్యకార్యమునందు దాసితోత్తమాటనా తలను డాల్చుట. యుక్తాయుక్తమును తా నాలోచింప వలదా? దాని మాటలు వినుట తగునా? గాన శ్రీరాముని వనప్రవేశమునకు మందర యెంతమాత్రము దోషి కానేరదు.

ఇది కేవలము నాతల్లియగు కైకయి స్వయముగ జేసిన దుష్కర్మఫలితమే!

అయ్యో! తల్లి నేల వ్యర్థముగ దూషించుచున్నాను? వ్రతములు, తపములు, ఉపవాసములు, యజ్ఞములు, దానములు, ధర్మములు జేసిజేసి ద్వాదశమాసములు మోసిమోసి, కనిన్నిద్రాహారములు, విలాసవిహారములు ఆవంతయు లేకుండగ రాత్రింబవళ్ళు కష్టపడి పెంచి పెద్దజేసిన తల్లి తనపుత్రునివైభవమును జూడగోరుట తప్పా? ఇది స్త్రీకి సహజమగు స్వభావమే గదా! కావున శ్రీరాముని వనప్రవేశమునకు తల్లియగు కైకేయి యెంతమాత్రమును నేరముకాదు.

ఇక దీనికికారణము నాతండ్రియే. తానుపెద్దవాడు, అనుభవజ్ఞుడు, బాధ్యతకలవాడు. ఆతని యాజ్ఞకు ఎదురుచెప్పువారెవడు? అట్టివాడేగదా! నా జీవితరాముని, శ్రీరాముని, సీతారాముని విపినముల కనిపినవాడు. కావున యీనేర మాతనిదే యగుట నిస్సంశయము.

ఆహా! నాబుద్ధి రానురాను మొద్దుబారుచున్నదే! సంతానముకొరకు సతతము పరితపించి, ఒకటికాదు రెండుకాదు మూడు వివాహములు జేసుకొని, అరువదివేలేండ్లమహన్నిశము ప్రజాపాలనకై యలమటించిన నాతండ్రితప్పిందేమున్నది? ముదుసలియైన తండ్రి ముచ్చటైన మూడవభార్యమాటను మన్నించుట దోషమా? శంబరునితో పోరుతరి రణరంగమున రథమును నడిపించిన వీరపత్ని విన్నపమును వినుట న్యాయవిరుద్ధమా? రథచక్రమునునిలిపి ప్రాణచక్రమునుప్రసాదించిన పరమసాధ్వియొక్క వరమును మన్నించుట పాపకార్యమా? మురిపెంపు ముద్దుభార్య ముద్దుచెల్లించుట ధర్మత్యాగమా? వలపుటాలియొక్క వాంఛను పూర్తిచేయుట లోకవిరుద్ధమా? గాన శ్రీరాముని విపినప్రవేశమున నాతండ్రినేర మెంతమాత్రమును లేదు.

ఇందుల కిక ముఖ్యనేరస్థుడు స్వయముగ రాఘవుడే! దాసియగు మందర ప్రేరేపించినదేయనుము, స్త్రీబుద్ధిచే కైకయి వరమడిగినదేయనుము, ధర్మభీరువగుటచే ముదుసలి దశరథుడు అంగీకరించెనే

యనుము. తాను స్వయముగ గుణవంతుడే, వీర్యవంతుడే, ధర్మజ్ఞుడే, కృతజ్ఞుడే, దృఢవ్రతుడే, చారిత్రయుక్తుడే, సర్వభూతహితుడే, విద్వాంసుడే, సమర్థుడే, జితక్రోధుడే, అసూయావిరహితుడే – ఇట్టి సకలగుణాభిరాముడగు శ్రీరాముడు యీవిషయమున యుక్తాయుక్తములు, ఉచితానుచితములు, న్యాయాన్యాయములు, ధర్మాధర్మములు, కర్తవ్యాకర్తవ్యములు నాలోచింపవలదా!

తినకై యక్కరలేనప్పటికిన్ని ప్రజలకై దాసజనులకై లోకకల్యాణమునకై విచారింపవలదా!

ఎప్పుడో ఎక్కడనో ఎందులకో శంబరునితో యుద్ధము వచ్చినదా? కైకేయి సహాయముచేసినదా? మూడవపెళ్ళికొడుకు ముసలిమగడు వరములిచ్చెనా? అవి యిప్పు డీవిధముగ కోరబడెనా? ముసలివా డంగీకరించెనా? తగుదునమ్మాయని తాను అడవికి బయలుదేరెనా?

అయ్యో! అయ్యో! చేతినిండ డబ్బుతీసుకొని కాగితమునిండ తెగవ్రాసి అణాబిళ్ళనిండ సంతకముచేసి యిచ్చిన ప్రోనోటునకే మూడేండ్లకు కాలదోషము బట్టునే; రిజిస్ట్రారుయెదుట యిద్దరు సాక్షులతో నూటికి మూడురూకల వంతున చెల్లించి రిజిష్టరుచేసియిచ్చిన తనఖాపత్రమే పదిరెండువత్సరములకు పాతబడి కాలదోషముబట్టునే; అనుభవమున్న ఆస్తికే అరువది వత్సరములకు కాలదోష మున్నప్పుడు ముద్దుచే, మోహమాటముచే, మతిభ్రమణచే, ప్రాణపోకడభయముచే, ప్రేయసీప్రియకటాక్షవీక్షణచే మూడుకాళ్ళ ముసలివాడు అనిన ముక్కలకు కాలదోషమే లేదా! శ్రీరాముడు పిత్రాజ్ఞాపరిపాలనాధర్మమునే తలబోసెనుగాని మాతృప్రాణత్రాణ ధర్మమును తలపోయడాయెనే. పితృవాగ్దాననిర్వహణ న్యాయమునే విచారించెనుగాని భ్రాతృప్రేమబంధనావిచ్ఛేద న్యాయమును విచారించడాయెనే. పితృగౌరవ సంస్థాపనవిషయమునే పాటించెనుగాని, ప్రజాపరిపాలనా పోషక విషయమును పాటించడాయెనే.

అయ్యో! అయ్యో! ఎంతమాట అంటిని, ఎంతమాట అంటిని! పాపాత్ముడ, బుద్ధిహీనుడ, అమర్యాదుడ, క్షుద్రుడ, నీచుడ శ్రీరామచంద్రమూర్తి నేనా దోషియనుచుంటిని? నాయారాధ్యదేవత నేనా అపరాధియంటిని? నాపరమధ్యేయమూర్తి నేనా పాపియంటిని? నాసర్వస్వామినేనా సహనరహితు డంటిని? మహాపాపిని, మహాపాపిని, శ్రీరామచంద్రుని విపినప్రవేశమునకు ఆయన ఎంతమాత్రమును నేరస్థుడు కాడు.

ఆ, ఆ! ఇప్పుడు తెలిసినది, ఇప్పుడు తెలిసినది. దీని కంతకు మూలకందము, అసలగు కారణము నేనే, నేనే, నేనే; ముమ్మాటికి నేనే.

నేను అను నొకవ్యక్తి ఆమెకు జన్మించియుండనిచో కైకేయికి నాపై యిట్టి ప్రేమ యుండదు కదా! మందర కిట్టి దురాశ జనించియుండదుగదా! ఆ యత్యాశ, ఆ యీర్ష్యాగ్ని, ఆ యహంకారమమకారములు నుదయించుటకు కారణము నేను కైకేయియందు జనించుటయేగదా! నా పుట్టుకవలన మందర కీ దుర్బుద్ధి పుట్టినది. అది కైకకు దుర్బోధన గావించినది. ఈవిధముగ మా వంశమును భ్రష్టుపరచినది.

ఈదుర్బోధనచే కైకయికి రాజమాతను కావలెనను కుత్సితకామ ముద్భవించెను. అది అంకురితమై, కోరకితమై, పల్లవితమై, పుష్పితమై, ఫలవంతమై యట్టివిషఫలముల నిచ్చెను. దీనియనుభవఫలమే కైకయి పైశాచికపట్టుదలకు ఆకరమయ్యెను. దానివలన ధర్మాధర్మములను విచారించి కనుగొనజాలని కామబద్ధుడగు దశరథుడు బద్ధుడాయెను.

జ్ఞానవైరాగ్యాభిరాముడగు శ్రీరాముడు, ఇదే మిషగ గొని నాపాపకర్మను నన్నే యనుభవించుమని దీనినంతను నానెత్తినిగొట్టి కైంకర్యవిలక్షణుడైన లక్ష్మణునితోను, మాతయైన సీతతోను కాననములకు జనియెను.

అయ్యో! నేను జన్మించకుండిన యింతప్రళయము తటస్థించియుండదుగదా! ఈప్రసంగమే ప్రసక్తించియుండదుగదా! మందర కీదుర్బుద్ధి పుట్టియుండదుగదా! కైకయి కీయాశ యంకురించియుండదుగదా! దశరథున కీ వివేకవిహీనత ఘటించియుండదుగదా! శ్రీరామున కీ వైరాగ్యము ననుష్ఠించు నవకాశము చిక్కెడిదికాదుగదా! ఇంతకు నాదౌర్భాగ్య మిట్లుండగా ఇంకొకవిధముగ నెట్లు జరుగును? దీనికంతకు నిమిత్తము నాపాపముగాక మరేమి?

కావున నేనే శ్రీరామునిసన్నిధికి నెళ్ళి క్షమాపణగోరి అతని యనుగ్రహముచే నా యీ పాపమును క్షమింపజేసుకొందును – అని తలంచి, భరతుడు శ్రీరామునిసన్నిధికి జని అచ్చట శ్రీరాముని ప్రార్థించి, ప్రార్థించి చివరకు ఆయన కటాక్షరూపమగు పాదుకలను తాను పొందెను.

కనుక బాగుపడగోరు వానికి ప్రథమ కర్తవ్యము తనతప్పులను తాను తెలుసుకొనుట. ఏకాలములోనైనను సరియే, ఏదేశములోనైనను సరియే, ఏస్థితిలోనైననుసరియే – ఎట్టిదుఃఖము కలిగినను, ఎట్టికష్టముసంభవించినను, ఎట్టి ఆపద కలిగినను, ఎట్టి మనోవికలత ఘటిల్లినను, ఎట్టి నింద తటస్థించినను, ఎట్టి యవమానము అనుభవించవలసి వచ్చినను, ఎట్టి బాధ యెదురైనను అందులకై నెవ్వరిని దూషించరాదు, నిందించరాదు, బాధించరాదు. ఆ నేర మెవ్వరియందును మోపరాదు. అందులకు తనపాపకర్మయే కారణమని తలంచుకొనవలెను. కేవలము తలంచుట మాత్రమే కాదు, త్రికరణములతో నమ్మియుండవలెను.

ఇటుల తన తప్పును తాను ముందుగ తెలుసుకొనిన పిమ్మట దానిని బహిరంగముగ నొప్పుకొని తద్దోష నివృత్తికై భగవంతుని ప్రార్థించవలయును. ప్రార్థనచే ప్రసన్నుడైన భగవంతుడు తప్పక మనలను క్షమించగలడు.

మనకులపతియగు నమ్మాళ్వారుల యనుష్ఠానము గూడ ఈ రీతిదే.

... ... కణ్ణనై నెడుమాలైక్కండు!
కొడియ వల్వినైయేన్ తిఱం కూఱుమిన్ వేఱు
కొండే॥

'ఆశ్రిత వ్యామోహుడును, మహామహిమాన్వితుడైన సర్వేశ్వరునితో ఏకాంతమున మిక్కిలి

క్రూరమైన పాపముగల నాస్థితిని తెలుపుడు' అని యనుసంధించిరి.

మరియు—

ఏ పావం పరమే యేఙ్గిలకుం! ఈపావం శెయ్ దరుళాలళిప్పారార్! మాపావంవిడ వరర్కు- పిచ్చైపెయ్! కోపాలక్కోళరియే అన్దియే॥

అనగా రుద్రునియొక్క బ్రహ్మహత్యారూప మహా పాపమును పోగొట్టి, ఆశ్రిత రక్షణకై శ్రీకృష్ణుడై యవతరించిన నాస్వామితప్ప మరి యెవ్వరు ఈ లోకములను కాపాడగలరు? ఈ సత్యమును చేతిమీదుగానే అందరకు తెలిసినదే యైనను ఈవిషయమును నేను తిరిగి నోటితో చెప్పవలసివచ్చినదే! ఇందులకు కారణము నా పాపమే తప్ప లోకులయజ్ఞానము కాదు – అని యనుసంధించిరి.

దర్శనస్థాపకాచార్య వర్యులైన శ్రీరామానుజాచార్యులవారు కూడా యిటులనే ప్రార్థించి యుండిరి:-

మనోవాక్కాయై రనాది కాల ప్రవృత్త అనంత అకృత్యకరణ, కృత్యాకరణ భగవదపచార భాగవతాపచార అసహ్యాపచార రూప నానావిధ అనంతాపచారాన్ ... ... అశేషతః క్షమస్వ-(శ. గద్య)

సంసారదోషగంధరహితులు, నిత్యసూరులు, చేతనసముద్ధరణైకదీక్షితులు, అవతారమూర్తులు అగు భగవద్రామానుజుల వారు మనమందర మాచరించిన, ఆచరించుచున్న, ఆచరించబోవు అపరాధము లన్నింటిని తమపై ఆరోపించుకొని తత్ క్షమాపణకై శ్రియఃపతికి అంజలిని కీలించి అర్థించుచున్నారు.

సాంప్రదాయవ్యవస్థాపకు లగు శ్రీమణవాళ మామునులుకూడా యిటులనే అనుష్ఠించిరి.

శ్లో॥ అల్పాపి మే న భవదీయపదాబ్జభక్తిః
శబ్దాదిభోగరుచి రన్వహమేధతేహా
మత్పాప మేవహి నిదాన మముష్యనాన్యత్
తద్వార యార్య! యతిరాజ! దయైకసిన్ధో!

దయాసముద్రుడ వగు ఓ యతిరాజా!

నీ పాదపద్మములయందు నాకు స్వల్పమైనను భక్తి లేదు. పైగా శబ్దాది విషయానుభవముల యందు ఆసక్తి ఆనాటి కానాడు వృద్ధియగుచున్నది. దీని కంతకు కారణము నీయందు దయ లోపించి కాదు. నాపాపముమాత్రమే యిందులకు కారణము. నీవు యతిరాజువుకదా, నా యీపాపమును నశింపజేయుమా – అని మనవాళమామునులు ప్రార్థించిరి.

కాన బాగుపడదలచిన ప్రతివాడును మొట్టమొదట తన తప్పును తాను తెలుసుకొని తన మంచి చెడ్డలకై ఒరుల నిందించక ఒరులు కారణమని యనుకొనకుండగ అన్నింటికి తనపాపమే కారణమని నమ్మి పిమ్మట తన్నివారణకై, తన యుజ్జీవనమునకై భగవంతుని శరణుజొచ్చి ప్రార్థించినవో తప్పక బాగుపడును. తాను తరించును. ఇతరులను తరింపజేయజాలును.

శ్రీ హయగ్రీవాయ నమః

భవిష్యత్పురాణాన్తర్గత

శ్రీవిష్ణుధర్మము

[గతసంచిక తరువాయి]

ఇట్లాదేశింపబడి యంబరీషు డొకనాడు తన పురోహితుడగు వసిష్ఠునకు ప్రణమిల్లి సవినయముగా 'భగవదారాధనావిధానమును సవిస్తరముగా జెప్పు' మని ప్రార్థించెను అది విని వసిష్ఠుడు ప్రసన్నుడై 'రాజా! భగవదనుగ్రహముచే నా కంతయు కరతలామలకమువలె గోచరించుచున్నది. నీ కంతయు పూసగ్రుచ్చినట్లు చెప్పగలను. సావధానముగా వినుము.'

పూర్వము ప్రహ్లాదు డొకనాడు తనగురువైన శుక్రాచార్యులను 'స్వామీ! నాతండ్రిని సంహరించుట కవతరించిన నృసింహస్వామి శరీరమున ముల్లోకములను, బ్రహ్మను, రుద్రుని, చంద్రుని, అష్టవసువులను, ద్వాదశాదిత్యులను ఇంకను అనేకాశ్చర్యములను గాంచి, నాటినుండియు నే నాయన నారాధింపగోరుచున్నాను. నేను తమభక్తుడను. మీకు నాయందు ప్రేమయున్నచో నే నాతని నెట్లారాధించవలెనో సెలవిండు' అని ప్రార్థించెను. అందులకు శుక్రాచార్యులు ప్రసన్నులై యిట్లు చెప్పదొడంగెను. 'నాయనా! నీవు భగవద్భక్తుడవు. భక్తుడు కానిచో భగవంతుని వాస్తవముగ నెఱుంగగలడా? చూడగలడా? స్తుతించగలడా! ఋషికానివానిబుద్ధి యెన్నడును నారాయణున కభిముఖము కానేరదు. గోవిందుని, ఆతనిభక్తులను, ఆతనిగాథలను ద్వేషించువాడు నిజముగ రాక్షసాంశసంభూతుడే. నరులకు పాపమంతయు క్షీణించినగాని నీవలె నారాయణునియందు శ్రద్ధ కలుగనేరదు.

శ్లో. భ్రామ్యతా మత్ర సంసారే నరాణాం కర్మదుర్గమే। హస్తావలమ్బనో హ్యేకో భక్తిక్రీతో జనార్దనః॥ (శ్రీ వి. ధ. 3 అ. 23 శ్లో.)

పుణ్యాపాపకర్మలచే దుర్గమమైన సంసారమున సంచరించునరులకు భక్తికి భవ్యుడగు భగవానుడే చేయూత యగుచున్నాడు. కావున నీవు తప్పక భక్తితో నాతని నారాధించి యాతనియనుగ్రహపాత్రుడ వగుము' అని ప్రోత్సహించెను.

అది విని ప్రహ్లాదుడు, అయినచో గురువుంగవా! భాగవతులలక్షణము లెవ్వి? వా రేమిచేయవలెను? నాకు సవిస్తరముగా చెప్పుడని ప్రార్థింప నా శుక్రుడు భాగవతలక్షణము నిట్లుపదేశించెను.

—♦ భాగవతలక్షణము ♦—

శ్లో. కర్మణా మనసా వాచా ప్రాణినాం యో నసూయకః। భావసక్తశ్చ గోవిందే దైత్య! భాగవతో హి సః॥ యో బ్రాహ్మణాంశ్చ దేవాంశ్చ నిత్యమేవ నమస్యతి। న చ ద్రోగ్ధా పరస్వాదే ర్దైత్య! భాగవతో హి సః॥ దేవం మనుష్య మన్యం వా పశుపక్షి పిపీలికాః। తరుపాషాణకాష్ఠాదీన్ భూమ్యమ్బు

గగనం దిశః ఆత్మాన శ్చాపి దేవేశా వ్వ్యతిరిక్తం జనార్దనాత్। యో న జానాతి జానీమ్వేతం స్త్రై భాగవతం నరస్య। సర్వం భగవతో భాగోయమ్యాభతం భవ్యసంస్థితం। ఇతి వైయో విజానాతి స తు భాగవతో నరః॥ భవభీతిం హార త్యేషః భక్తి భావేన భావితః। భగవానితి యద్భావః స తు భాగవతో నరః॥ భావ న్న కురుతే యస్తు సర్వభూతేషు పాతకం। కర్మణా మనసా వాచా స తు భాగవతో నరః॥ బాహ్యార్థ నిరపేక్షో యః భక్త్యా భగవతః క్రియాం। భావేన నిష్పాదయతి జ్ఞేయో భాగవతో హి సః॥

శ్రీ. వి. ధ. 93. 26. శ్లో.

భగవంతునియందు తన చిత్తమును దృఢముగా లగ్నముజేసి మనోవాక్కాయములచే నే ప్రాణులయెడలను అసూయపడనివాడును, వేద వేదాంతనిష్ణాతులగు ముముక్షువులను శ్రీమన్నారాయణుని అవతారవిశేషములను తత్సంబంధులను నిత్యము నమస్కరించు వాడును, పరుల సొత్తుల నాశించి వారికి ద్రోహమును చేయని వాడును, దేవతాంతరములను మనుష్యులను పశువులను పక్షులను పిపీలికములను చెట్లను రాళ్ళను కర్రలను పృథివ్యాది పంచభూతములను తనను పరమాత్మను శరీరమునలె పరతంత్రులనిగాక స్వతంత్రులని భ్రమించనివాడును, భూత భవిష్య ద్వర్తమాన పదార్థజాతమంతయు భగవదంశగా భావించువాడును, భక్తితో భావింపబడినవాడై భగవంతుడు భవభీతిని బాపునని భావించువాడును, ఇట్లు భావించుచు మనోవాక్కాయములచే నేభూతములనుగాని హింసించనివాడును, సాంసారిక భోగ భాగ్యముల నపేక్షించక భక్తితో భగవత్కైంకర్యమును కేవల కైంకర్యబుద్ధితో నాచరించువాడును భాగవతోత్తముడుగా పరిగణింపబడును.

—॥ భాగవతులవైభవము ॥—

సర్వదేవమయుడు సర్వేశ్వరుడుగాపున ఆతనిలో నందరు దేవతలు నంతర్యామితులైనట్లే ఆతని భోగములలో నందరిభోగములును నంతర్భూతము లయ్యే యున్నవి.

కావున భక్తుడు లభించు ఆనందమును లెస్సగా పెక్కుసంవత్సరములు తపించినవాడుగాని, విరివిగా దానములు దక్షిణలు నిచ్చి యనేక యజ్ఞములు చేసినవాడుగాని పొందనేరడు.

యోగచ్యుతులైన భాగవతులే దేవేంద్రుని నీచముగా చూతురని చెప్పుచుండ నిక యోగ పారంగతులసంగతి చెప్ప నేల?

సర్వేశ్వరుని సర్వవిధముల భక్తితో భావించువాడు కృతార్థుడేగాన 'ఆహా! మనకులము నంతను పావనముచేయు నీ మహనీయుడు మన వంశమున నావిర్భవించినాడే!' యని శ్లాఘింపబడుచున్నాడు. తాను ప్రేమతో ధ్యానించు విగ్రహమును లోహములతో చేయించి సుందిరమున ప్రతిష్ఠించువాడు పాపములబారినుండి తప్పించుకొని విష్ణుసాలోక్యమును బడయుచున్నాడు.

శ్లో॥ యః కశ్చి దాలయం భక్త్యా విష్ణోః కారయతి స్థిరం, స సప్తపురుషం లోకం విష్ణో ర్నయతి మానవః॥

భక్తితో భగవంతుని మందిరమును నిర్మించిన మానవుడు తనయేడువంశములవారిని పరమ పదమునకు గొనిపో గలుగుచున్నాడు.

శ్లో॥ యావ త్స్వబ్దాని దేవార్చాః హరే స్తిష్ఠన్తి మందిరే। తావ ద్వర్షసహస్రాణి విష్ణులోకే మహీయతే॥ శ్రీ వి. ధ. 43శ్లో.

తనయింట యెన్నిసంవత్సరములు విగ్రహముల నుంచి పూజించుచున్నాడో! అన్నివేల యేండ్లు శ్రీవిష్ణులోకమున పూజింప బడు చున్నాడు.

శ్లో॥ పుష్పాణి చ సుగంధీని మనోజ్ఞాని చ యః పుమాన్। ప్రయచ్ఛతి హృషీకేశే స భాగవతసత్తమః॥ ధూపాం శ్చ వివిధాం స్తాం స్తాన్ గన్ధాఢ్య శ్చానులేపనం। దీపాన్ బల్యుపహారాం శ్చ యచ్చాభీష్ట మథాత్మనః॥ నర స్సో ఽనుదినం యజ్ఞం కరో త్యారాధనం హరేః॥ శ్రీవి.ధ. 45శ్లో.

పరిమళించు సుందరములగు పుష్పములను, వివిధములగు ధూపములను, ఘుమఘుమలాడు చందనమును, దీపములను, పూజలను, తనకు మిక్కిలి యిష్టమగు నివేదనలను భక్తితో భగవంతునకు సమర్పించవలెను.

ఇట్లు నిత్యము సమర్పించుచు శ్రియఃపతి నారాధించినవాడు నిత్యము యజ్ఞమును చేయుచున్నట్లే భావించబడును.

ధనాఢ్యులు మిక్కిలిరొక్కము వెచ్చించి నానావిధోపకరణములతో యజ్ఞములు గావించినను భక్తులు గడ్డిపరకలతో పూజించి లభించు ఫలమును బడయనే జాలరు.

మధురములగు గాథల ననుసంధించియు, పాటలు పాడియు, మేళములు వాయింపజేసియు, బ్రహ్మజ్ఞులకు తదీయారాధన గావించియు పెక్కుమంది మహాత్ములు తరించిరిగాన, ప్రహ్లాద! నీవును అట్లుజేసినచో ద్వంద్వములబారినుండి తప్పించుకొని ముక్తిని బడయగల్గుదువు" అని శుక్రుడు ప్రహ్లాదున కుపదేశించెనని వసిష్ఠమహర్షి అంబరీషున కుపదేశించెను. (సశేషం)

శ్రీ సూక్తులు

తమ ఆచార్యుల యందు ప్రావణ్యము లేనివారు శ్రియఃపతి యందు భక్తి చేసినను పరమ పదమును లభించజాలరు.

*   *   *

జ్ఞానానుష్ఠానములు చక్కగాగల ఆచార్యులను ఆశ్రయించినయెడల శ్రియఃపతియే స్వయముగ పరమ పదమును గృపజేయును.

ద ర్శ న ము లు

[గతసంచిక తరువాయి]

చార్వాకదర్శనము

దీనికి అక్రియావాదము, అజ్ఞానవాదము, నాస్తికవాదము, బార్హస్పత్యము, లోకాయతము, చార్వాకము అని పర్యాయనామధేయములు గలవు.

అక్రియావాదము:—

వీరు దేహముకంటె వేరుగా నాత్మ నంగీకరింపరు. దేహము స్థిరము. స్థిరమగు జీవుడు లేనిచో ఇహపరభోగసాధనములగు క్రియ లనావశ్యకములుగాన నిది యక్రియావాద మనబడును.

నాస్తికవాదము:—

ప్రత్యక్షము కానిదానిని వీ రంగీకరింపరు. కావున దేవతలు, వా రుండు లోకములు, వారి భోగములు, వాటిని లభించుట కాచరించు ధర్మములు, వాటి ననుభవించు నిత్యమైన జీవులు మొదలగు నతీంద్రియములును, శబ్దైకప్రమాణగమ్యములైనవాటిని వీ రంగీకరింపరు గాన నిది నాస్తికవాద మనబడును.

అజ్ఞానవాదము:—

సంసారమున కలుగు సమస్తదుఃఖములకును మూలము వాటి జ్ఞానముతో కూడుకొని యున్న ఆత్మయే యగుచున్నది. కావున ఆత్మయే లేదనుట మంచిది. ఆత్మ లేనిచో ఆ దుఃఖజ్ఞానమేయుండదు. అందుచే వారు జ్ఞానమును నిరాకరించి యజ్ఞానమును ప్రశంసింతురు. కావున నిది యజ్ఞానవాద మనబడును.

బార్హస్పత్యము:—

ఈ వాదమునకు ప్రవర్తకుడు బృహస్పతి. ఈతడు ప్రబలతర ఆసురప్రకృతులను వంచించుటకై భగవంతునిచే ప్రోత్సాహింపబడి యీ మతము ప్రవర్తింపజేసె నని యితిహాసకారు లందురు. కావుననే దీనికి బార్హస్పత్యమని పేరు.

చార్వాకము:—

దీనికి ప్రథమప్రవర్తకాచార్యుడు చార్వాకుడుగాన దీనికి చార్వాక మని పేరు గలిగెను.

లోకాయతము:—

ఇందు లోకాభిమత మగు నర్థ కామములు మాత్రమే పురుషార్థము లని యంగీకరింపబడి యలౌకికార్థము లన్నియు నిరాకరింపబడుటచే లోకమున హెచ్చుగ వ్యాపించియున్నది. అందులకే దీనికి లోకాయత మని పే రుంచబడెను.

పూర్వాచార్యులు సౌకర్యార్థమై యీ సంప్రదాయ సిద్ధాంతముల నొక శ్లోకమున పొందుపరచిరి.

శ్లో॥ భుఙ్క్తే వేత్తి చ దేహ ఏవ స మహాభూతాని తేష్వేవ ధీః। కిణ్వాదౌ మదశక్తివత్క్రతుఫలం భోక్తా న కోఽపి స్థిరః। దగ్ధః కిం పునరభ్యుపైతి నియమో న క్వాపి జీవేచ్ఛుఖం। యావజ్జీవతి; దైవతం నరపతిః న్యాయో బలం కేవలం॥

యతి. విజ.

—♦ వివరణము ♦—

వీరికి ప్రత్యక్ష మొక్కటే ప్రమాణము గాన వీరు కాల్పించునట్టి పృథివ్యప్తేజోవాయువు లనెడి నాలుగుభూతములనే యంగీకరించు చున్నారు. ఈ నాలుగు భూతములును కూడి దేహముగా పరిణమించుచున్నది. ఈ పరిణామమగు దేహమే భోగముల ననుభవించుచున్నది. విషయముల నెఱుంగుచున్నది. జ్ఞానము లీ భూతమునకు ప్రత్యేకము లేకున్నను గంజాయి మొదలగు మాదకద్రవ్యములయందు పరస్పరసమ్మేళనముచే మదశక్తి యుద్భవించినట్లును, ఆకు చెక్క సున్నములలో ప్రత్యేకము దేనియందుగాని లేని యెరుపు మూడిటి సమ్మేళనచే పుట్టినట్లును, ఈ నాలుగుభూతములును చేరినప్పుడీ చైతన్య ముద్భవించుచున్నది. ఈనాలుగుభూతములు విడినప్పుడు ఆత్మనాశమును, చైతన్య (జ్ఞాన) నాశమును కలుగుచున్నవి. ఈ సిద్ధాంత మనాది. కావుననే శ్రోత్రియుల శ్రుతియందును సూచింపబడియున్నది. "తదిహ విజ్ఞానఘనఏవ. ప్రజ్ఞానఘనఏవ. ఏతేభ్యో భూతేభ్య స్సముత్థాయ తాన్యే వానువినశ్యతి, నప్రేత్య సంజ్ఞాస్తి" అని జ్ఞానైకస్వరూపు డని చెప్పబడు జీవు డీ భూతములసంఘాతమువలననే యుత్పన్నమై వాటితోపాటు నశించుచున్నాడు. కావుననే మృతిచెందిన వానికి జ్ఞాన ముండదు.

ఈదేహమే చైతన్యమున కాశ్రయము. గాన నిదియే యాత్మ యనబడును. శ్రీరామునాచార్యులవారు పూర్వపక్షమతముల నుపన్యసించుచు యీమతము ననువదించు సమయమున 'దేహ మే వాత్మానమ్ ప్రత్యక్షత్వ ప్రతిపద్యామహే. అహం జానా మీతి జ్ఞాతా హ్యాత్మా ఽహమితి చకాస్తి. దేహ శ్చాహంకారగోచరః. స్థూలో ఽహం కృశో ఽహ మితి దర్శనాత్. దేహస్యైవ స్థౌల్యాది యోగః. అతః తత్సమానాధికరణతయా అయ మహంకారః శరీరాలంబన ఇత్యవశ్యాశ్రయణీయః.'

'నే నెఱుంగుచున్నా' నని తెలుసుకొనువాడుగా ప్రత్యక్షముగా ప్రకాశించు 'అహం' పదార్థమేగదా ఆత్మ. అహంపదార్థము దేహ మనుటలో సందేహ మేమున్నది? 'నేను బలిసితిని నేను చిక్కితిని' యనెడి యనుభవములలో బలియుటకు చిక్కుటకు పాల్పడిన నేను అనబడునది దేహ మనుట నిర్వివాదముగదా!' అని నాయించిరి. కావున దేహముకంటె వేరగు నిత్యమైన ఆత్మ కానరాదు.

శ్లో॥ యన్నాస్త్యేవ తదస్తి వస్త్వితి మృషా జల్పద్భిరేవాస్తికైః వాచాలైర్బహుభిశ్చ సత్యవచసో నిన్ద్యాః కృతా నాస్తికాః। అంహో! పశ్యత తత్త్వతో యది పున శ్ఛిన్నాదితో వర్ష్మణో। దృష్టః కిం పరిణామరూపితచితేః జీవః పృథక్కైరపి? ప్ర. చం.

నిజమారయ నిజమును పల్కువారు మా నాస్తికులే. అయినను బొత్తుగాలేని ఆత్మను 'ఉన్నది ఉన్నది' యని పట్టి యబద్ధములనే పలుకు వదరుపోతులగు ఆస్తికులు పదిమందిమి కలముగదా యని మమ్ము మాటిమాటికి నిందించుచుందురు. అయ్యో! చూడుడు – నిజముగ నీ దేహమును చీల్చి లోన వెదికినచో మే మన్న భూతసంఘాతముచే నిష్పన్నమగు చైతన్యము కంటె వేరుగా జీవు నెవ్వడైనను గాంచుచున్నాడా?

కావున:—

శ్లో॥ స్వర్గానుభూతి ర్మృష్టాన్నైః ద్వ్యష్టవర్షవధూగమః। సూక్ష్మవస్త్ర సుగంధ స్రక్చందనాదినిషేవణం॥ నరకానుభవో వైరిశస్త్రవ్యాధ్యా ద్యుపద్రవః। మోక్షస్తు ప్రాణసఞ్జ్ఞస్య వాయో ర్దేహా న్నివర్తనమ్॥ అత స్తదర్థం నాయాసం కర్తు మర్హతి పణ్డితః। న స్వర్గో నాపవర్గో వా నైవాత్మా పారలౌకికః॥ నైవ వర్ణాశ్రమాదీనాం క్రియాశ్చ ఫలదాయికాః। అగ్నిహోత్రం త్రయో వేదాః త్రిదణ్డం భస్మగుణ్ఠనం॥ బుద్ధిపౌరుషహీనానాం జీవికా ధాతృనిర్మితా। పశు శ్చేన్నిహత స్స్వర్గం జ్యోతిష్టోమే గమిష్యతి। స్వపితా యజమానేన తత్ర కస్మా న్న హింస్యతే। మృతానా మపి జన్తూనాం శ్రాద్ధంచే త్తృప్తి కారణం॥ గచ్ఛతా మిహ జన్తూనాం వ్యర్థం పాథేయకల్పనమ్। స్వర్గస్థితా యదా తృప్తిం గచ్ఛేయుస్తత్ర దానతః॥ ప్రాసాద స్యోపరిస్థానా మత్ర కస్మా న్న దీయతే॥ స. సి. సం.

షడ్రసోపేతముగ భుజించి చీనిచీనాంబరముల ధరించి చందనమునలదికొని పుష్పమాలలు ధరించి పదహారు సంవత్సరముల వయస్సుగల స్త్రీని పెండ్లాడి సుఖించుటయే స్వర్గానుభవము. శత్రువులవలనను, శస్త్రములవలనను, రోగముల మూలమునను, మనోవ్యథలవలనను బాధింపబడుటయే నరకము. ప్రాణమనబడు వాయువు దేహమునుండి లేచిపోవుటయే మోక్షము. ఇట్టి మోక్షమునకై యాతత్త్వము నెఱింగిన ప్రాజ్ఞుడు ప్రాకులాడడు. స్వర్గమూ లేదు నరకమూ లేదు, పరలోకసుఖదుఃఖము లనుభవించు ఆత్మా లేదు. వర్ణమూ లేదు, ఆశ్రమమూ లేదు. వర్ణాశ్రమ ధర్మములూ లేవు. ఈ అగ్నిహోత్రములనీ వేదములనీ త్రిదండములనీ బూడిద పూసుకొనుట యనీ వీటినన్నిటిని బుద్ధిబలము పౌరుషము లేని వారలు బ్రతుకుటకై బ్రహ్మ కల్పించినవాం గానూ తప్ప మఱేమీ లేదు. జ్యోతిష్టోమమునట. అందు పశువును చంపవలెనట. అది స్వర్గమునకు పోవునట. పాపము! అదియే నిజమయినచో ఆ

యజమాని తనతండ్రినే యేల ఆ యజ్ఞమున బలి యీయరాదు? చచ్చినవారికి శ్రాద్ధము తృప్తి నొసంగు నట. అయినచో నిక గ్రామాంతరమున కేగువారికి దారిభత్య మేల? ఆ శ్రాద్ధమున బ్రాహ్మణులు మెక్కి.న స్వర్గస్థులగు పితరుల కడుపులే నిండినచో మేడపైనున్నవాడిపేరు జెప్పి క్రింద ఒకనికి పెట్టి చూడరాదా?

శ్లో॥ భస్మీ భూతస్య దేహస్య పునరాగమనం కుతః? యది గచ్ఛే త్పరం లోకం దేహా దేష వినిర్గతః॥ కస్మా ద్భూయో న చాయాతి బంధు స్నేహసమాకులః॥ స. సి. సం.

బూడిదయగు దేహ మేక, తిరిగి నచ్చుట యేడ? ఈ జీవు డీదేహమును విడిచి పరలోకమున కేగినచో తనభార్యాపుత్రాదులఘోషకు జాలి పడి తిరిగి రా డేమి?

కావున నీ క్రియాకలాపమంతయు బ్రాహ్మణులు తమ బ్రతుకుతెరువునకై కల్పించినది మాత్రమే. వీరిసిద్ధాంతమున అర్థ కామములు రెండే పురుషార్థములు. కావున శక్తికొలది ధన మార్జించి యిచ్చవచ్చిన ట్లనుభవించవలెను. ప్రవర్తకమగునట్టిగాని, నివర్తక మగునట్టిగాని నియమ మొక్కటియు లేదు.

శ్లో॥ తుల్యత్వే వపుషాం ముఖాద్యవయవైః వర్ణక్రమః కీదృశః? యోషేయం వసు చాపరస్య తదముం భేదం న విద్మో వయం। హింసాయా మథవా యథేష్టగమనే స్త్రీణాం, పరస్వగ్రహే। కార్యాకార్యవిచారణా హి యదమీ నిష్టౌరుషాః కుర్వతే॥ ప్ర. చం.

అందరకును ముఖము, తల, కాలుసేతులు మొదలగు అవయవములు సమముగనే యుండగా నీ వర్ణభేదమేల? ఈ స్త్రీ వీనిది, యీధనము వానిది యనెడు భేదమును మే మెఱుంగనే యెఱుంగము. ఒకనిని హింసించవచ్చునా? కూడదా? ఒక స్త్రీని పొందవచ్చునా? కూడదా? ఒకనిధనము హరించ వచ్చునా? కూడదా? యనెడు విచారణ చేతకాని వారు చేయునది.

ఇక నీ యాస్తికులు 'అదృష్ట మదృష్ట' మని యేమో వదరుచుందురు. ఇది యెంత అక్రమమో చూడుడు—

శ్లో॥ ప్రత్యక్షగమ్యమే వాస్తి నాస్త్యదృష్ట మదృష్టతః। అదృష్టవాదిభిశ్చాపి నాదృష్టం దృష్ట ముచ్యతే॥ క్వాపి దృష్ట మదృష్టంచే దదృష్టం బ్రువతే కథం। నిత్యాదృష్టం కథం సత్స్యాత్ శశశృంగాదిసన్నిభమ్॥ న కల్ప్యౌ సుఖదుఃఖాభ్యాం ధర్మాధర్మౌ పరై రిహ। స్వభావేన సుఖీ దుఃఖీ భవే న్నాన్య ద్ధి కారణమ్। శిఖిన శ్చిత్రయే త్కో-వా కోకిలాన్ కః ప్రకూజయేత్। స్వభావవ్యతిరేకేణ విద్యతే నాస్య కారణమ్॥ స. సి. సం.

ఇంద్రియములకు గోచరించునది మాత్రమే కలదు. గోచరించనిది లేనే లేదు. ఏల? కాన్పించుట లేదు గాన. అదృష్టము నంగీకరించువారు ఆ యదృష్ట మెచ్చటనైనను, ఎప్పుడైనను, ఎవరికైనను కాన్పించునందురా? కాన్పించదందురా? కాన్పించు నన్నచో దానిని దృష్ట మనవలెను. గాని అదృష్ట మందు రేల? ఎన్నడును ఎచ్చటను ఎవ్వరికిని కాన్పించ దందురా? అట్లగుచో

[illegible] దానిని అసత్తు (లేనిది) అన వలెనుగాని. 'సత్తు' (ఉండునది) అననేల? అదృష్ట మనగా పుణ్యపాపములు. వాటిఫలములే సుఖ దుఃఖములు. లోకమున కొందరు సుఖించుట, కొందరు దుఃఖించుట జూచుచున్నాము గాన అదృష్ట మనబడు పుణ్యపాపములు కల్పించు కొనవలెనుగదా? అట్లు సుఖించుటకును దుఃఖిం చుటకును కారణము [illegible]మేగాని, వేరొండుగాదు. [illegible] కన్ని రంగు [illegible] మధుర [illegible] అనినచో [illegible] గదా! [illegible] అదృష్ట మనుట కల్ల. పారలౌకికసుఖమును గోరి దేహ మును శుష్కింపజేసికొనుట మూర్ఖతయే.

సాంసారికసుఖములు దుఃఖ మిశ్రితములు, అందును సుఖ మల్పము, దుఃఖ మపారము. ఇది యనుభవసిద్ధమే గాన అనుభవజ్ఞులగు పెద్దలు సాంసారికసుఖమును పరిత్యజించుమని ఉపదేశించు చున్నారు – అనినచో నదియు మూర్ఖతయే.

శ్లో॥ త్యాజ్యం సుఖం విషయసఙ్గమ జన్మ పుంసాం దుఃఖోపసృష్టమితి మూర్ఖవిచార ణైషా। వ్రీహీన్ జిహాసతి సితోత్తమ తణ్డులా ఢ్యాన్। కో నామ భోః తుషకణోపహితాన్ హితార్థీ॥ ప్ర. చం.

సాంసారిక భోగానుభవములు దుఃఖ బహు ళములు గాన వాటిని విడిచిపెట్టవలె ననుట మూర్ఖతయే. హితమును గోరువాడు తెల్లని ఉత్తమ బియ్యముతో నిండియున్న ధాన్యమును పొల్లుతో కూడియున్న వని పారబోయ నెంచు చెనటి యెండైన గలడే?

కావున దుఃఖభయముచే ననుకూలమగు సుఖ మును విడువరాదు. మృగములున్న వని వ్యవసా యమునుమానుకొందురా? భిక్షుకులు కలరని అన్న మును వండుకొనరా? ఒకపిడికెపంద ప్రత్యక్షమగు సుఖమును అల్పదుఃఖభీతిచే విడిచినచో నతడు పశువువలె మూర్ఖు డనియే భావింపవలెను.

వీరు అనుమానమునకు ప్రామాణ్యము నంగీ కరింపరు.

ఏలననగా, వ్యాప్తిజ్ఞానమున కుపాయమేమి? వహ్ని ధూమములకు అవినాభావమును పలు మారు జూచుటయేగదా! ఈ చూచుట ఎదుట నున్న వహ్నిధూమములకు సిద్ధించినను, భూత భవిష్యత్తులగు వహ్నిధూమములకు సిద్ధించదు గదా! అట్టిచో నిఖిల వహ్ని ధూమము లకును వ్యాప్తిజ్ఞాన మెట్లు సిద్ధించును? అది లేనిచో అనుమితి యెట్లు పుట్టును?

అయినచో ధూమమును జూచి బుద్ధిమంతు లేల నిప్పున్న దని నిశ్చయించి దానికొఱకై యేగుచున్నారు? అనినచో – దానికి కారణము ప్రత్యక్ష మనియో, భ్రాంతి యనియో చెప్ప వలెను. భ్రాంతిచే ప్రవర్తించి వెళ్ళినచో ఫల సిద్ధి యెట్లు? అన్నచో మణిమంత్రౌషధాదులవలె ఫలసిద్ధి యాదృచ్ఛిక మని చెప్పవలెను.

(సశేషం)

"భక్తినివేదన" పత్రికానుబంధము



మన్మథ - అధికభాద్రపదము
శ్రీవాసుదాసాశ్రమం
నడిగడ్డపాలెం

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెము

శ్రావణ శు ౧౩ శి ఆదివారము 31-7-55 తేది లగాయతు మూడుదినములు గుంటూరుజిల్లా నడిగడ్డపాలెము నందున్న శ్రీ వాసుదాసాశ్రమమున కీ. శే. ఆంధ్రవాల్మీకి వావిలకొలను సుబ్బారావుగారను పూర్వనామము గల శ్రీ వాసుదాసుగారి పరమపదోత్సవము అత్యంత వైభవముగా జరిగినది. శ్రీవారి శిష్యులగు శ్రీమాన్ కూనంనేని వెంకటప్పయ్యదాసుగారు ఈ ఉత్సవమును అమితశ్రద్ధగా చాల చక్కగ జరిపించిరి.

శ్రీశ్రీశ్రీ శ్రీమన్నారాయణ రామానుజజీయరుస్వామి వారు కూడ చాతుర్మాస్యదీక్షకై ఈఆశ్రమములోనే వేంచేసియున్నారు. వారు ఈ మూడుదినములును తిరునామ వైభవమును, శ్రీరామ-కృష్ణ-హరినామములయొక్క ప్రభావములను ఉపన్యసించిరి. చాల భక్తబృందము యిందు పాల్గొని యానందించిరి.

ఒంగోలు

ఉపన్యాసకేసరి సుబోధకసుధీమణి శ్రీ.ఉ.వే శ్రీమాన్ కో. కం. రంగాచార్య స్వామివారు ఒంగోలుశాఖవారి ప్రార్థనచే అచ్చట భగవద్విషయమును కాలక్షేపము జేయుచున్నారు. ఒంగోలులోని భక్తబృందము యొక్క ఆసక్తి, ఆదర సత్కారముల గురించి చెప్పవలసినదేమున్నది! వారి శ్రీవైష్ణవశ్రీ నిత్యశ్రీ ర్నిత్యమంగళప్రద మైనది.

"రామానుజార్యదివ్యాజ్ఞా వర్ధతా మభివర్ధతాం"

మద్రాసు

శ్రీ విశిష్టాద్వైతప్రచారకసంఘము యొక్క ప్రధాన కార్యదర్శులగు శ్రీ ఉ. వే. శ్రీమాన్ పండిత తె. కం. గోపాలాచార్యస్వామివారు మద్రాసు శాఖా సంఘము యొక్క ప్రార్థన ననుసరించి ది 24-7-55 తేదీనుండి మద్రాసులో ప్రచారార్థమై యున్నారు. వీరు సంఘకార్యాలయమగు 107, వరదాముత్తియప్పన్‌వీధిలోని గీతామందిరమున ప్రతిదినము సాయంకాలమున గం 6-0 నుండి గం 7-30 వరకు భగవద్గీతను ఉపన్యసించుచున్నారు. మరియు ప్రతిదినము ఉదయమున గం 8-0 మొదలు 9-0 వరకున్ను మధ్యాహ్నము గం 3-0 మొదలు గం4-30 వరకున్ను తిరువళిక్కేణిలో శ్రీ వానమామలై మఠమున భగవద్విషయము, భగవద్గీతలను కాలక్షేపము జేయుచున్నారు.

సికింద్రాబాదు

నాంసేడు భూవైకుంఠ మఠముయొక్క అధీశ్వరులగు శ్రీ 1008 స్వామి దాశరథి జీ మహరాజ్ గారి సంకల్పానుసారముగ విశ్వశాంతినుద్దేశించి 25-8-55 తేదీనుండి అష్టోత్తరశత శ్రీమద్భాగవత సప్తాహమహాయజ్ఞము జరుపుటకు నిశ్చయింపబడి ఏర్పాట్లు జరుగుచున్నవి.

కురుక్షేత్రము

గతసూర్యగ్రహణ సమయమున కురుక్షేత్రమున శ్రీవైష్ణవాచార్యులయొక్క సమావేశమొకటి ఏర్పాటుచేయబడి అతివైభవముగా జరుపబడెను.

మధుర-గోరక్షార్థ విరాట్ సమ్మేళనము

గతసంవత్సరము శ్రీకృష్ణజన్మాష్టమినాడు మధురాపట్టణమున గోహత్యా నిరోధమునకై ఆందోళన ప్రారంభమాయెను. భగవంతునియొక్క పరమకృపావిశేషముచే మధుర, పంజాబు, అజ్మీరులయందు గోహత్య నిరోధింపబడెను. ఉత్తరప్రదేశ ప్రభుత్వముకూడ యిందులకు సంబంధించిన చట్టమును తయారుజేసెను.

తిరిగి ఈ సంవత్సరమున ఆగష్టు 10, 11 తేదీలలో మధుర పట్టణముననే ఇంతవరకు జరిగిన సత్ఫలితమునకై ఆనందోత్సవమును జరుపుటకును, భవిష్యత్కార్యక్రమమును నిర్ణయించుటకును సమావేశము నేర్పాటు చేయనిశ్చయింపబడెను. ఈ సమావేశమున గోరక్షాచిత్ర ప్రదర్శిని, గోగ్రాసయజ్ఞము, గోరక్షావిద్వత్ పరిషత్, గోరక్షాకవిసమ్మేళనము, జనలోకసభ ఇత్యాది కార్యక్రమములు జరుపుటకు ఏర్పాటుచేయబడినవి.

శ్రీయతిరాజసేవా మహిళామండలి
రా జ మం డ్రి

ఈ గ్రామమున సుమారు 5సంవత్సరముల క్రిందటనే స్థాపించబడిన శ్రీయతిరాజసేవామహిళామండలికి అధ్యక్షురాలైన శ్రీమతి రామినీడి రాయలమ్మగారున్ను, కార్యదర్శినియైన శ్రీమతి ముడుంబై రామానుజమ్మ గారున్ను ఇతర భక్తాగ్రేసరుల సహాయసంపత్తులతో కడుశ్రద్ధతో శ్రీవేణుగోపాల స్వామివారిసన్నిధిలో కార్యక్రమముల నన్నిటిని కడుంగడుశ్రద్ధతో నిర్వహించుచు పెక్కుస్త్రీలకు భక్తిరేఖల నంకురింపజేసి వృద్ధిని పొందించుచున్నారు. శ్రీ. ఉ. వే. శ్రీమాన్ శ్రీమత్తిరుమల పురిఘళ్ళ వెంకటాచార్యుల అయ్యవార్లంగారు వీరికి అన్ని కార్యక్రమములలోను కుడిభుజమువలె తోడై నిర్విఘ్నముగా సాగించుచున్నారు అని తెలుపుట కెంతయు సంతసించుచున్నాము.

—సంపాదకులు.

సంస్కృతవిద్యాలయమునిమిత్తమై మూడున్నరలక్షలరూపాయల దానము

మధ్యభారతప్రదేశమున రాయపూర్ అనుపట్టణమున తూధాదారీ మఠమను పేర ఒక సుప్రసిద్ధ శ్రీవైష్ణవ మఠము గలదు. ఈ మఠము యొక్క ప్రస్తుత మహాంతు యగు శ్రీస్వామీ శ్రీవైష్ణవదాస్ అనువారు తమ మఠాదాయమునుండి మూడున్నర లక్షల రూపాయలను సంస్కృతవిద్యాలయమును ప్రారంభించి నడుపుటకు మధ్యభారతప్రదేశ ప్రభుత్వమునకు దానమిచ్చెను. ఈ దానమును ప్రధానమంత్రియగు శ్రీరవిశంకర జీ శుక్లగారు ఆనందముతో స్వీకరించిరి. ఈ విద్యాలయమునకు శ్రీతూధాదారీ సంస్కృత మహావిద్యాలయ మని పేరు పెట్టబడెను.

ఈ మహాంతు గారి ఈ సత్కార్యము అత్యంతము ప్రశంసనీయము, ఆదర్శప్రాయము. మనప్రాంతమునందు మఠములుగాని, వాని ఆదాయమునకుగాని లోటు లేదు. గాని ఔదార్యము మాత్రము లోటుగా యున్నదనక తప్పదు. స్వతః లేకపోయినను కాలప్రభావమును బట్టియైనను బలాత్కారమురాకముందే మఠాధిపతులు మేలుకొని తమ రాబడులను, నిల్వలను ఇట్లు సద్వినియోగ మొనర్తురుగాక!

చిత్తూరు-వరలక్ష్మీ పూజోత్సవములు

చిత్తూరులో ఆంజనేయోపాసకులగు శ్రీమాన్ డి. వేణుగోపాలదాసుగారు (బజారువీధి, గ్రీమ్సుపేట) ది 5-8-55 తేదీనుండి వరుసగ మూడుదినములు అతి వైభవముగా శ్రీవరలక్ష్మీ పూజోత్సవములను చాల వైభవముగ జరిపిరి. ఈ ఉత్సవము మూడుదినములును ప్రతిదినము సాయంకాలములయందు మైసూరు ఆస్థానవిద్వాంసులగు ఆగమశిరోమణి, పాంచరాత్రాగమిక విద్వాన్ ఎం. ఆర్. సంపత్కుమార భట్టరుస్వామివారు మొదటినాడు శ్రీలక్ష్మీ ప్రభావము, రెండవనాడు శ్రీరామనామ ప్రభావము, మూడవనాడు "శ్రీశైలయిరుందవశేత్తం" అనువిషయముల గురించి అద్భుతముగ నుపన్యసించిరి. వందలకొలది భక్తులిందు పాల్గొని ఆనందించిరి.

శ్రీఆండాళ్ల తిరునక్షత్రోత్సవము

మచిలీపట్టణం శ్రీయతిరాజసేవా మహిళామండలి యాజమాన్యమున సంఘకార్యదర్శిగారైన శ్రీకంతేటి రామయ్యగారి భార్యా శ్రీమతి తాయారమ్మగారు శ్రీరాములవారి కోవెలలో ది 19-7-55 మొదలు వరుసగా ఐదురోజులు శ్రీ ఆండాళ్ తిరునక్షత్ర మహోత్సవము అత్యంత వైభవోపేతముగా జరిపించిరి. ప్రతిదినం సాయంత్రం 4 గంటల నుండి 7 గంటలవరకు విదుషీమణుల, పండితుల ఉపన్యాసములున్ను, 7 గంటలనుండి అర్చనానుష్ఠానములు, తిరువాయిమొడిసేవ, మంగళాశాసనము, తీర్థ ప్రసాదవినియోగములు జరుగుచుండెడివి. సంఘసభ్యులు, భక్తులు చాలమంది యీ ఉత్సవములలో పాల్గొని శ్రీఆండాళుదేవి కరుణాకటాక్షమునకు పాత్రులైరి.

శ్రీమతి తట్టా ఆండాళమ్మగారు, నల్లంఘుళ్ లక్ష్మీనరసమ్మగారు, శ్రీమతి సీతమ్మగారు, కొప్పర్తి యతిరాజమ్మగారు, కంతేటి సరోజినిగారు, కంతేటి రంగనాయకమ్మగారు, తటవర్తి చిట్టెమ్మగారు, శ్రీ ఉ. వే. శ్రీమాన్ వేదాల రంగాచార్యులుగారు, చ. వెం. నరసింహాచార్యులుగారు, మరింగంటి లక్ష్మీనరసింహాచార్యులుగారు మున్నగువారు తమ ఉపన్యాసములచే నెల్లర నానందింపజేసిరి.

సికింద్రాబాదు

శ్రీమదష్టాక్షరి ద్వితీయమహాక్రతువు

ది 25-7-55 మొదలు ది 31-7-55 వరకు అయిదురోజులు ఇచ్చటి శ్రీరామానుజ సిద్ధాంత సంఘ యాజమాన్యమున శ్రీమదష్టాక్షరి మహాక్రతువు భక్తబృందముచే అతి వైభవముగా జరుపబడినది.

మామూలుప్రకారముగ శ్రీరామానుజసిద్ధాంత సంఘముచే ఈ నెలలో శ్రీవెంకటేశ్వరస్వామివారి దేవాలయములో ఈ క్రిందిఉపన్యాసములు జరిపించబడినవి.

3-7-55 న శ్రీమాన్ పి. వేదాంతాచార్యులు గారు నాథమునుల వైభవమునుగూర్చి

10-7-55, 11-7-55 తేదీలలో శ్రీమాన్ వేదాల తిరువేంగళాచార్యులవారు (గుంటూరు) పాంచరాత్రవైభవము

17-7-55 న శ్రీమాన్ మరింగంటి శ్రీరంగాచార్యులు గారు భక్తిప్రభావమునుగూర్చి

24-7-55 న శ్రీమాన్ యాదగిరిగుట్ట వంగీపురం నరసింహాచార్యులుగారు పురుషాకారప్రభావమునుగూర్చి

31-7-55 న వానమామల శ్రీ పక్షిరాజఅయ్యంగారు శ్రీనివాస పెరుమాళ్ళ వైభవమునుగూర్చి

అతివిపులముగా అందరికి తెలియునట్లు ఉపన్యసించిరి.

శ్రీమతే రామానుజాయ నమః

అధిక భాద్రపదము—పురుషోత్తమ మాసము

జి. 18-8-55 తేది గురువారము నుండియు అధికభాద్రపదమాసము ప్రారంభము కానున్నది. దీనిని మలమాసమనియు, పురుషోత్తమమాసమనియు అందురు. మలమాసదృష్ట్యా ఐహికము లగు శుభకార్యాదుల కిది యెంతనింద్యమైనదో 'పురుషోత్తమ' మాసదృష్ట్యా దీని కంత ఆధిక్యత, గౌరవము, పవిత్రత, మహిమయు గలవు.

శ్లో॥ అహ వే వాస్య సంజాతః స్వామీ చ మధుసూదనః
ఏతన్నామ్నా జగత్సర్వం పవిత్రం చ భవిష్యతి॥
మత్సాదృశ్య ముపాగమ్య మాసానా మధిపో భవేత్।
జగత్పూజ్యో జగద్వంద్యో మాసో ఒయం తు భవిష్యతి॥
పూజకానాం చ సర్వేషాం దుఃఖదారిద్ర్యఖండనః॥
యే నాహ మర్చితో భక్త్యా మాసే ఒస్మిన్ పురుషోత్తమే।
ధనపుత్రసుఖం భుక్త్వా పశ్చాత్ గోలోకవాసభాక్॥

ఈ మాసము విష్ణుదేవతాకమై భగవత్సంబంధమైనదియు, ఆయనయొక్క సాదృశ్యమును గలదియు నగుటచే మహాపవిత్రమైనది. గనుకనే మాసములకు ఇది అధిపతియు, పూజ్యమైనదియు, వందనీయమును, దుఃఖదారిద్ర్యములను నశింపజేయునదియు అయినది. ఇది ఇహలోకమున వలయు ధనము - పుత్రులు - సుఖము మున్నగువానిని, పిమ్మట ఈదేహాంతమున గోలోకవాసానందమును ప్రసాదించునదియు అయియున్నది.

"శ్లో॥ గోవర్ధనధరం వందే గోపాలం గోపరూపిణం
గోకులోత్సవ మీశానం గోవిందం గోపికాప్రియం॥"

కౌండిన్యేన పురా ప్రోక్త మిమం మంత్రం పునః పునః
జప న్మాసం నయేత్ భక్త్యా పురుషోత్తమ మాప్నుయాత్॥
ధ్యాయే న్నవఘనశ్యామం ద్విభుజం మురళీధరం
లసత్పీతపటం రమ్యం సరాధం పురుషోత్తమం॥

పూర్వము ఈ మాసమునందు కౌండిన్యమహర్షి పైన తెలిపిన "గోవర్ధనధరం" అను మంత్రమును జపించి మంత్రాధిష్ఠితదైవమగు శ్రీకృష్ణపరమాత్మను ధ్యానించి తరించె నని తెలుపబడియున్నది.

గాన భక్తులందరు ఈ సదవకాశము నుపయోగించుకొని తరించవలసినది. విశేషించి ఈమాసమున నియమయుక్తముగ భగవద్గీతాపఠనము, లక్షతులసిఅర్చనలు, భగవన్నామజపము, భగవన్నామసంకీర్తనములు, ఏకాహసప్తాహములు, గోరక్షణదానములు, దరిద్రదామోదర సేవలు, విద్యాసంస్థలదానములు ఇత్యాదుల జేయుట శ్రేయస్కరము.

ఈ మాసముదినములు ఆహార విహార నియమములను పాటించుట ఉచితము.

శ్రీమతే రామానుజాయ నమః

బ ద రి నా రా య ణ ము నం ద లి

శ్రీనివాసరామానుజ కైంకర్యము

తేశారార్ కడియారాయ్ ఉపదేశిత్తార్ మున్నే
ఏరార్ ఎతిరాశర్ ఇన్నరుళాల్. పారులగిల్
ఆశైయుడై యోర్క్కెల్లాం ఆరియర్గాళ్
కూరుమెన్ఱు, పేశ వరంబరుత్తార్ పిన్!

(ఉపదేశరత్నమాలై 37)

పూర్వాచార్యులు ఒకసంవత్సరమో, కనీసము ఆరుమాసములో అన్నివిధముల పరీక్షించి తగిన వైలక్షణ్యము కలిగి యున్న చేతనునికి మాత్రమే ఉపదేశించుచు అటుపిమ్మట మాత్రమే అష్టాక్షరి మంత్రమును ఉపదేశించుచు వచ్చిరి. భగవద్రామానుజస్వామివారు మన దక్షతను జూచి తమ నిర్హేతుక కృపచే అపేక్షగల చేతనుల కందరికిని కూడ, ఆచార్యులారా! తదితర విశేష నియమముల వేనిని జూడక, ఆ అష్టాక్షరి మంత్రమును ఉపదేశింపుడని ఆజ్ఞయిచ్చి పూర్వపు నియమములను రద్దుపరచివైచిరి.

ఎంబెరుమానార్ దరిశన మెన్ఱే యిదుక్కు,
నంబెరుమాళ్ పేరిట్టు నాట్టివైత్తార్, అంబువియోర్
ఇంద దరిశనత్తై యెంబెరుమానార్ వళర్త
అంద చ్చెయల్ అఱిగైక్కా. (ఉపదేశరత్నమాలై 38)

భగవద్రామానుజస్వామివారు సకలచేతనులు ఉజ్జీవింప వలయునను పరమకృపచే ఈసిద్ధాంతమును ఈ విధముగ అభివృద్ధి పరచుట వలన ఈ సిద్ధాంతమునకు 'ఎంబెరుమానార్ దర్శనము' 'రామానుజ మతము' అని నంబెరుమాళ్లు దివ్యనామమును ప్రసాదించిరి.

అనంతమగు ఆనంద సౌఖ్యముల శాశ్వతముగ నిచ్చునట్టి శ్రీమదష్టాక్షరి మహామంత్రమును మనకనుగ్రహించిన వారు భగవద్రామానుజ స్వామివారు. భగవద్రామానుజులవా రనుగ్రహించి యుండనిచో మనకు అష్టాక్షరి మంత్రము లభించియుండెడిది కాదు. గాన వారి యారాధనము ఆసేతుహిమాచలము పర్యంతము చేయుట ప్రతి మానవునికి కర్తవ్యము. ఆ అష్టాక్షరి మంత్ర మావిర్భవించిన హిమాచలమునందలి బదరినారాయణమున భగవద్రామానుజస్వామివారి ప్రతిష్ఠ కలియుగనాయకుడగు వేంకటనాయకునితో కూడ ది 12-8-54 తేదీని మన సంఘముచే జరుపబడినది. సంఘమునకు మీరందరు కలసినచో కదా! బదరినారాయణమందలి ఈ స్వామివారి యొక్క అర్చనారాధనాదికములు శాశ్వతముగ జరుపవలసిన భారము శ్రీశాలివాహనరాత్రిని జరిపించిన మీ యందరిదియే కదా! సంవత్సరమునకు ఒకరోజు చొప్పున ఆచంద్రార్కము శాశ్వతముగ మీ గోత్రనామములతో శ్రీస్వామివారి అర్చనారాధనాదికములు జరుగుటకు ఒకపర్యాయము శాశ్వత మూలనిధి క్రింద రూ 275-0-0 లు సమర్పింపవలెను. (తాత్కాలికముగ ఒకపర్యాయము మాత్రమే యైనచో రూ 11-0-0 లు మాత్రమే.) లేక

సంవత్సరమునకు ఒకరోజు చొప్పున ఆచంద్రార్కము శాశ్వతముగ మీ గోత్రనామములతో శ్రీస్వామివారికి రాజభోగముతోనో లేక బాలభోగముతోనో అర్చనారాధనాదికములు జరుగుటకు ఒకపర్యాయము శాశ్వత మూలనిధి క్రింద రూ 101-0-0 లు గాని, లేక 51-0-0 గాని, లేక 26-0-0 లు గాని తమ తమ శక్తి ననుసరించి సమర్పింపవలెను.

ఈసొమ్మును ఒకపర్యాయము యిచ్చినచో తిర్గి మరి ఈయనవసరము లేదు. ప్రతిసంవత్సరము ఈ యిచ్చిన దాతల గోత్రనామములతో ఒకరోజున ఆయా నిర్దిష్ట విధానమున శ్రీస్వామివారి అర్చనారాధనాదికములు జరుపబడి ఆదాతలకు శ్రీస్వామివారి ప్రసాదము పోస్టులో శాశ్వతముగ పంపబడుచుండగలదు.

కావున భక్తులారా! స్వ-పర హస్తముల ద్వారా మీమీ పేర్లతో ఈశాశ్వత మూల నిధని ఏర్పాటు చేయ వలసినదిగ గోరుచున్నారము.

సొమ్ము ఈ క్రింది చిరునామాకు పంపినచో రశీదు పంపబడును.

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము,
శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెము,
(వయా) చుండూరు, గుంటూరు జిల్లా.

మనవి:— సొమ్ము నిచ్చిన వారి పేర్లు ఈ పత్రికలో ప్రచురింప బడుచుండగలవు.

బదరీనారాయణమున అష్టాక్షరీ మందిర

శ్రీనివాస రామానుజుల వారి కైంకర్య శాశ్వతనిధికై

విరాళముల నొసంగిన దాతల నామములు

1[illegible]-0-0 శ్రీమాన్ [illegible] వేణుగోపాలాచార్యులు గారి భార్య శ్రీమతి [illegible]నాయకమ్మ గారు బచ్చుపేట, బందరు.

58-0-0 శ్రీమాన్ [illegible]శెట్టి గజేంద్రవరాహులుగారి భార్య శ్రీమతి [illegible]మ్మగారు, బందరు.

116-0-0 శ్రీమతి [illegible]శెట్టివారి [illegible]మ్మగారు, నరసాపురం.

101-0-0 శ్రీమతి [illegible] కనకమ్మగారు, నరసాపురం.

25-0-0 శ్రీమతి [illegible] పేరిందేవి తాయారమ్మగారు, నరసాపురం.

51-0-0 శ్రీమతి ఉప్పలపాటి [illegible]మలమ్మగారు, గురజ.

10[illegible]-0-0 శ్రీమతి [illegible] వెంకటసుబ్బయ్య గారి భార్య శాంతమ్మగారు, [illegible]పల్లి.

125-0-0 శ్రీమతి [illegible], కలకోట (వీరు వాగ్దానము చేసిన రు 275-0-0 లలోనివి యిచ్చినవి)

* 100-0-0 శ్రీమతి మంగిన పేరిందేవి తాయారమ్మగారు, నరసాపురం.

* శ్రావణసంచికలో వీరు రు 20-0-0 లు యిచ్చినట్లు పొరపాటున వేయడమైనది గాన సవరించుకొనవలెను.

బదరీనారాయణమున అష్టాక్షరీ మందిర శ్రీనివాస రామానుజులవారి

తాత్కాలిక పూజల నిమిత్తము

విరాళముల నొసంగిన దాతలనామములు

11-0-0 శ్రీమాన్ బచ్చు శ్రీరాములు, [illegible]గారు, విజయవాడ.

11-0-0 ,, కపిలవాయి వెంకయ్యగారు, విజయవాడ.

11-0-0 ,, [illegible] ఆదెయ్యగారి [illegible] రామయ్యగారు, [illegible].

11,0-0 ,, పువ్వాడ పుల్లయ్యగారు, [illegible]గారు, విజయవాడ.

11-0-0 ,, [illegible] [illegible]రెడ్డిగారి భార్య శేషమ్మగారు, చుండూరు.

* 11-0-0 ,, కంచర్ల లక్ష్మీనారాయణగారు, [illegible].

* యీ పేరు పొరపాటుగ శ్రావణసంచికలో [illegible] లక్ష్మీనారాయణగారు, అని వేయబడినదిగాన సవరించుకొనవలెను.

కట్నములు

ఆగమ శిరోమణి పాంచరాత్రాగమిక విద్వాన్ యం. ఆర్. సంపత్కుమార భట్టర్ స్వామివారు బెంగుళూరు శేషాద్రి పురములోని శ్రీరామాలయమున శ్రీరామాయణ కాలక్షేపము జరిపి ది 7-7-55 గురువారం రోజున శ్రీరామ పట్టాభిషేకమును జరిపిన సందర్భమున మన సంఘమునకు సమర్పించిన కట్నము రు 19-0-0 లు.

బెంగుళూరు

పంచమ శుక్రవారోత్సవ కైంకర్యము

శుక్రవారోత్సవ కైంకర్య మహిళలు గారు పంచమ వార్షికోత్సవమును ఆషాఢమాసములో ది 22-7-55 శుక్రవారము శ్రీ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామివారి సన్నిధిలో వేంచేసియున్న శ్రీ మహాలక్ష్మీ మన్న తాయార్లకు శౌరి తిరుమంజనములను, శ్రీ పెరుమాళ్ళకు నూతన వస్త్రాలంకారములను సమర్పించిరి. అసాయంకాలము గం 4 లకు కైంకర్యస్థ మహిళలు తాయార్ల సన్నిధిలో అభ్యర్థులైన పెరియపిరాట్టి సమానులగు శ్రీమత్తిరుమల పెద్దింటి తిరువేంగడ తాయారమ్మగారు పెరియాళ్వార్లకు కుమార్తెగా అవతరించిన ఆండాళ్ళుగారు పెరియపిరాట్టికి "ఉయర్ తోళ్" అనగా ప్రార్థన యని వారు పాడిన "నాచ్చియార్ తిరుమొళి" లోని 11 పాట్టుల సారము చెప్పిరి. పెరియపిరాట్టియారునకు జీవులపై వాత్సల్యాపార కరుణా కటాక్షముచే జీవుల విషయములో చేసిన పురుషకారమును కిరణ కళేబరము లున్నను పరమపదమందు వేంచేసియున్న ఆ కీర్తిని సేవించలేకపోయి రని వ్యూహ విభవావతారములైన ప్రకారము వివరించిరి. వీటికి అప్పనివారు కూడ సేవించుటకుగాను అర్చారూపములో సర్వసులభుడై "కణ్ణవర్కుమ్ మణ్ణవర్కుమ్" దేవ భూలోకస్థులు సేవించేట్లుగా అనేక దివ్యదేశములలో వేంచేసియున్న అర్చావైభవము నతిమధురముగ పాయించిరి.

పెరుమాళ్ళ సన్నిధానము "కణ్ణిరుణ్ణాన్" "అడియేన్" పిరాట్టి సన్నిధిలో శ్రీగుణరత్నకోశము, లక్ష్మీస్తుతుల ననుసంధానము చేసి మంగళాశాసనా నంతర తీర్థ ప్రసాద స్వీకారోజ్జీవన చేసిరి.

ఈ ప్రకారముగ లక్ష్మీ శాత్రమరా శుక్రవారము పెరుమాళ్ళ శుక్రవార "వుంజలి" తో నతి వైభవముగా సేవించిరి.

శుక్రవార పంచమ వార్షికమహిళలు భక్తినివేదనపత్రికకు కట్నముగా రు 2-0-0 లు సమర్పించిరి.

*　*　*

పల్నాపురం తాలూకా మత్స్యపురి కాపురస్థులు (ప్రస్తుతం నరసాపురం వాస్తవ్యులు వేదాల కోనమాచార్యులు గారు తమ కుమారుని ఉపనయన మహోత్సవ సందర్భమున మనసంఘమునకు సమర్పించినది రు 2-0-0.

*　*　*

శ్రీమాన్ మరువాడ జగన్నాథంగారిద్వారా గంటి సర్వేశ్వరరావు, గంటి జగన్నాథరావు అనే విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణు లయినందున సమర్పించినది రు 1-0-0.

*　*　*

నైజాం, వరంగల తాలూకా, కొడవటంచ వాస్తవ్యులు శ్రీమాన్ టి. నరసింహ రంగాచార్యులుగారు తమ యింట్లో నవగ్రహ శాంతి సందర్భమున సమర్పించినది రు 2-0-0.

*　*　*

విజయవాడ, గవర్నరుపేటలోని శ్రీ యతిరాజ సేవా మహిళామండలి వారు శ్రీ ఆండాళ్ళ ఉత్సవ సందర్భమున సమర్పించినది రు 1-0-0

*　*　*

బేతపోలు గ్రామములో శ్రీమాన్ బోయిన సీతారామానుజ దాసుగారిచే రామానుజకూటంలో నున్న శ్రీచక్రవర్తి తిరుమఘువాన్ సన్నిధిలో శ్రీవాత్సరవాహాంస పరివ్రాజకాచార్య శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామివారి తిరునక్షత్రి మహోత్సవము జరుపబడి సంఘమునకు సమర్పించబడినది రు 2-0-0.

*　*　*

మద్రాసు (వైట్ హౌస్, మైలాపూర్) వాస్తవ్యులు శ్రీమాన్ యస్. కె. రంగాచార్యులుగారు ది 7-8-55 న తమ చతుర్థ దౌహిత్రి చి. వేంకటశేష అరవిందవల్లి తాయారు బాలసారె (నామకరణ) మహోత్సవ సందర్భమున సమర్పించినది రు 2-0-0.

చావలి యతిరాజసేవా మహిళామండలి వారు శ్రావణ పూర్ణిమనాడు శ్రీ శ్రీ శ్రీమన్నారాయణ జీయర్ స్వామి వారి తిరునక్షత్ర మహోత్సవము సమిష్టిగా జరిపి శ్రీవారి శిష్యులు సమర్పించినది రు 2-0-0.

* * *

గంపలగుంట వాస్తవ్యులు శ్రీమాన్ దండమూడి సుబ్బారావుగారి కుమార్తె వీరభద్రరావుగారి వివాహ సమయమున చేసిన సంఘమునకు సమర్పించినది రు 5-0-0.

సంభావనలు

మంగళగిరి వాస్తవ్యులు పూసపాటి శ్రీరామానుజాచార్యులుగారు, తమ తండ్రిగారు ది 15-3-55 న పరమపదించిన సందర్భమున 13 వ నాటి గోష్ఠి సందర్భమున సమర్పించినది రు 3-0-0.

♦ ♦ ♦

కొండపటూరు వాస్తవ్యులు శ్రీమాన్ యాదగిరి నరసింహా రామయ్య గారి పరమపదోత్సవ సందర్భమున వారి కుమారులు శ్రీమాన్ యాదగిరి వేంకటయ్యగారు సమర్పించిన సంభావన రు 0-8-0 లు.

♦ ♦ ♦

రాజమండ్రి ముదుంబై రంగనాయకమ్మగారి సంవత్సరీక సందర్భమున వారి దత్తపుత్రులు రామానుజాచార్యులు గారు సమర్పించినది రు 4-0-0 లు.

శ్రీహస్తగిరి చెల్లమల కాపురస్తులు శ్రీమాన్ గందూరి తిరుమలరావుగారు తమ తండ్రిగారైన నారాయణదాసు గారి సంవత్సరీక సందర్భమున తిరువాయిమొళి సేవాకాలము జరిపించి మన సంఘమునకు సమర్పించినది రు 1-0-0.

♦ ♦ ♦

మద్రాసు, శ్రీమతి గొల్లపూడి కనకవల్లి తాయారమ్మగారు తమ భర్త సూర్యనారాయణ శ్రేష్ఠిగారు ది 26-3-55 న పరమపదించిన సందర్భమున సమర్పించినది రు 5-0-0 లు.

♦ ♦ ♦

మునుగనూరు వాస్తవ్యులు శ్రీమతి నాదెళ్ళ కాంతమ్మగారు పరమపదించిన సందర్భములో కోలవెన్ను శ్రీ యతిరాజ మహిళామండలి వారు శ్రీమతి యలమంచిలి భగవన్నాథం గారి ఇంటివద్ద తదీయారాధన సమయమందు సమర్పించినది రు 2-0-0 లు.

పైసాఫండు

గొల్లప్రోలు వాస్తవ్యులు శ్రీమాన్ ప్రతివాది భయంకరం వెంకటాచార్యులు గారు సమర్పించినది రు 1-0-0.

♦ ♦ ♦

ఖమ్మంమెట్టు, మామిళ్ళగూడెం వాస్తవ్యులు శ్రీమాన్ గోవర్ధనం శ్రీనివాసాచార్యులు గారు జయ, మన్మథ సంవత్సరములకుగాను సమర్పించిన పైసాఫండు రు 10-0-0.

గీతాపరీక్షలు

శ్రీ కృష్ణచైతన్య పరిచారక సంఘము వారిచే స్త్రీలకు-పురుషులకు అందరకు కూడ యేర్పరచబడిన గీతా పరీక్షలు యీసంవత్సరం సెప్టెంబరు 18 వ తేదీ ఆదివారం జరుపబడును. గీతా ప్రశ్నోత్తరావళి వ భాగములోని 7, 8, 9 అధ్యాయముల ప్రశ్నోత్తరములు; తాత్పర్యముతో గీతలోని యీ క్రింది శ్లోకములు కంఠస్థ పరచవలసియుండును.

7 వ అధ్యాయము — శ్లో. 2, 4 నుంచి 7, 15 నుంచి 23, 26, 29.
8 వ అధ్యాయము — శ్లో. 3 నుంచి 7, 10, 13 నుంచి 16, 24 నుంచి 28.
9 వ అధ్యాయము — శ్లో. 1, 2, 4, 7, 9, 11 నుంచి 14, 20 నుంచి 23, 26 నుంచి 34.

ఆగష్టు నెలాఖరులోగా రు 0-8-0 లు పరీక్షా రుసుముతో దరఖాస్తులు పంపించవలెను.

శ్రీ కృష్ణచైతన్య పరిచారక సంఘము, శ్రీ వాసుదాసాశ్రమము,
నడిగడ్డపాలెం చుండూరుపోస్టు, గుంటూరు జిల్లా.

గీతోపదేశహారము	1-8-0
శఠకోపగీతామృతము	1-2-0
సప్తగాథావ్యాఖ్యానము	1-2-0
శ్రీమద్రామానుజీయము	1-0-0
శ్రీవిశిష్టాద్వైతవైభవము	1-0-0
శరద్రాత్రి	1-0-0
శబరి	1-0-0
తత్త్వనిర్ణయము	0-8-0
కృష్ణకథా రహస్యము	0-6-0
సుదర్శనవైభవము	0-4-0
గోపాల దండకము	0-4-0
శ్రీరామతత్త్వము—మానవత్వము	0-2-0
పండిత ఉపన్యాసార సంగ్రహము	0-2-0
పూర్వమీమాంసాదర్శనము	0-[illegible]-0
శ్రీరామాయణ కథలు	0-2-0
రామాయణ గానము	2-0-0
గీతార్థసంగ్రహము తాత్పర్యముతో	0-2-0
గోదాకళ్యాణము శ్లోకములు తాత్పర్యము	0-6-0
బ్రాహ్మణుల నేరమేమి?	0-1-0
గీతాసందేశం పద్యములు	0-8-0
జీవాత్మతత్త్వము	0-1-0
బ్రహ్మకపాల శ్రాద్ధానంతర పిండప్రదాన విధానము	0-2-0
బదరీమాహాత్మ్యము	0-4-0
బదరీమాహాత్మ్యవైభవము ఆంధ్రానువాదము	0-8-0
విభీషణశరణాగతి	3-0-0
పండితగోష్ఠి	1-0-0
శ్రీరామానుజ చరిత్ర	0-2-0
మాంసవి పద్యములు	0-12-0
రామానుజ గురువరణము	0-12-0
సంధ్యావందనం - త్రికాలములది (శ్రీకృష్ణయజుర్వేదీయము)	0-1-0

పటములు

మూడురంగులలో, చాల అందమైనవి

స్వరూపములు (తెంగల తిరుమణి లేక వడగల తిరుమణికాపు, శంఖుచక్రములు - గరుడ హనుమద్విశిష్టములు) 22 అం. 8 అం. రు 0-8-0 20 అం. 8 అం. రు 0-4-0 10 అం. 4 అం. రు 0-2-0

రామానుజ, ఆండాళ్ళు, మనవాళమామునులు, యతిరాజసంపత్కుమారులు, వేదాంత దేశికులు, నమ్మాళ్వార్లు, శ్రీకృష్ణసారథ్యం, శేషశాయి (రంగమన్నారు), గరుడాళ్వారు - గోదా సహిత శ్రీరంగనాయకులు ఒక్కొక్కటి రు 0—4—0

—♦ కార్డుసైజు పటములు - చాల అందమైనవి ♦—

గోదాదేవి, నమ్మాళ్వార్లు, యతిరాజులు, వేదాంతదేశికులు, మనవాళమామునులు, శ్రీవేంకటేశ్వరులు ఒకొక్కటి రు 0—1—0 బదరీపంచాయతనం రు 0—3—0

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము, శ్రీవాసుదాసాశ్రమం, నడిగడ్డపాలెం.
చుండూరుపోస్టు - గుంటూరుజిల్లా.


శ్రీ [illegible]


చంద్రదర్శన మహోత్సవము

[illegible] శ్రీ [illegible], యం. ఏ. బి. ఎల్. [illegible] [illegible] అయ్యంగారు [illegible] అనేకులు తెలియుదురు [illegible] వచ్చును. వీరు శ్రీవైష్ణవశిఖామణి శ్రీసనాతన ధర్మమునకు ప్రదీపమువంటివారు. వీరికి [illegible] సత్పురుషులు [illegible] జయనామసంవత్సరములో 81 వ వయస్సు ప్రారంభమైనది. అప్పటినుండి "సహస్రచంద్రదర్శన మహోత్సవము" చాలా వైభవముగా జరిగినది. యీమహోత్సవము యథాశాస్త్రం హోమ పట్టాభిషేక బ్రాహ్మణ భోజనాదులతో జరిగినది. అనేక బ్రాహ్మణులకు వస్త్రాదులను, సంభావనగా యథాయోగ్యం [illegible] సమర్పించుకున్నారు. ఆసమయములో గద్వాలసంస్థానం ధర్మాధికారిగానుండిన విద్వాన్ చిలుకూరు [illegible] వెంకటనారాయణాచార్యులు శిరోమణి శ్రీ అహోబిలమఠం శ్రీకార్యకర్తగారు శ్రీమాన్ అయ్యంగారు గారికి సంస్కృతభాషలో ఒక అభినందనపత్రము వ్రాసి సమర్పించినారు. ఆసమయములో శ్రీ[illegible] పూర్వం శ్రీగద్వాల మహారాణీగారు [illegible] వ్రాసి ఇచ్చి [illegible] (విద్యాభూషణ) అనుబిరుదమును శ్రీమాన్ అయ్యంగారు గారు సభలో వినిపించి వీరి [illegible]నమును, వీరు గద్వాలసంస్థానములో ధర్మాధికారిగానుండి చేసినకృషిని ప్రజలకు తెలియజేసినారు. తాంబూల ఫలాదులతో సభ ముగిసినది. ఆసమయములో మన భక్తినివేదన పత్రికకు రు 2-0-0 లు సంభావన సమర్పించుకున్నారు.

Regd. No. A 195
BHAKTINIVEDANA Nadigaddapalem, (Via) Tsunduru.

శ్రీమాన్
To Sri Venkateswara Oriental Library
Tirupati
Chittoor Dt.





Printed, Edited and Published by Sreeman T. K. Gopalacharyulu
at Sriman Press, Nadigaddapalem, Tsunduru P. O.

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము.

శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరుపోస్టు — గుంటూరుజిల్లా.

—మావద్ద దొరకు గ్రంథములు వగైరాలు—

చిన్న స్తోత్రపాఠములు.	0-4-0
ముకుందమాల (మూలం)	0-2-0
స్తోత్రరత్నము ,,	0-2-0
శుక్ర వారోత్సవము	0-2-0
శ్రీలక్ష్మీస్తవము (తాత్పర్యముతో)	0-2-0
ప్రాతర్నిత్యానుసంధేయము (మూలం)	0-1-0
శ్రీవిష్ణుసహస్రనామవైభవము	0-3-0
శ్రీవిష్ణుసహస్రనామస్తోత్రము	0-2-0
శ్రీవిష్ణుసహస్రనామావళి (శ్రీకృష్ణ, రామ, లక్ష్మీ, అష్టోత్తర శతనామములతో సహా)	0-3-0
రామాష్టోత్తరశతనామావళి	0-2-0
కృష్ణాష్టోత్తర శతనామావళి	0-2-0
లక్ష్మీ అష్టోత్తరశతనామావళి	0-2-0
గోదాష్టోత్తర శతనామావళి	0-2-0
శఠకోపాష్టోత్తర శతనామావళి	0-2-0
రామానుజాష్టోత్తర శతనామావళి	0-2-0
భజయతిరాజస్తోత్రము మూలము	0-1-0
,, ,, అర్థంతో	0-4-0
గోదా చతుశ్శ్లోకి టీకాతాత్పర్యము	0-2-0
అష్టశ్లోకి టీకాతాత్పర్యము	0-4-0
రామానుజకీర్తనలు	2-0-0
శ్రీయతిరాజకీర్తనలు	0-4-0
ప్రపన్న సంధ్యానుష్ఠానము	0-2-0
సంధ్యావందనము - త్రికాలములది (శ్రీకృష్ణయజుర్వేదీయము)	0-1-0
గురుపరంపరాది	0-2-0
ప్రపన్న తిరువారాధన క్రమము పెద్దది	0-4-0
,, ,, చిన్నది	0-2-0
భగవద్గీత తాత్పర్యముతో	1-8-0
గీతాప్రశ్నోత్తరావళి ఒకటవ భాగము	1-0-0
,, రెండవ భాగము	1-0-0
గీతోపదేశ సారము—(ప్రముఖ వ్యాసములు)	1-8-0

గీతార్థసంగ్రహము తాత్పర్యముతో	0-2-0
నూటయెనిమిది దివ్యతిరుపతులు	0-1-0
పూర్ణ శంగోలం	0-8-0
తిరుప్పల్లాండు	0-8-0
* పెద్దనిత్యాను సంధేయము	3-0-0
* పెద్దనిత్యాను సంధానము (టీకాతాత్పర్యములతో)	10-0-0
* చిన్న నిత్యానుసంధానం (తిరుప్పావై)	0-4-0
* తిరువాయిమొళ్ళి మూలం	2-0-0
* తిరువాయిమొళ్ళి టీకాతాత్పర్యం	10-0-0
శఠకోపగీతామృతము (ఆంధ్రపద్యములు)	1-2-0
తిరుప్పావై టీకాతాత్పర్యముతో	0-10-0
ముముక్షుపడి (మూలం)	0-2-0
ముముక్షుప్పడి (ఆంధ్రానువాదంతో సహా)	1-4-0
సారసంగ్రహము ,, ,,	0-6-0
తనిప్రణవము ,, ,,	0-8-0
నిగమనప్పడి ,, ,,	0-8-0
అర్థపంచకము ,, ,,	0-12-0
శ్రీమన్మంత్రత్రయార్థ వివరణము	0-12-0
ఆచార్యసూక్తిముక్తావళి	4-0-0
సంహితలు	
శ్రీపురుషోత్తమ సంహిత	2-0-0
శ్రీపరమపురుష సంహిత	2-0-0
కపింజల సంహిత	2-0-0
సప్తగాథావ్యాఖ్యానము	1-2-0
శ్రీమద్రామానుజీయము	1-0-0
తత్త్వనిర్ణయము	0-8-0
కృష్ణకథారహస్యము	0-6-0
గోపాల దండకము	0-4-0
[illegible]	0-2-0
పండిత ఉపన్యాససార సంగ్రహము	0-2-0
[illegible] వర్ణనము	0-2-0

శ్రీమతే రామానుజాయ నమః

అర్థపంచకము

పరిచయము

మానవ మాత్రుడైన ప్రతివానికిని వాని జీవితములో ఎపుడో యొకప్పుడు మన మెవరము? ఎచ్చటనుండి యిచ్చటకు వచ్చితిమి? తిరిగి యిచ్చటనుండి ఎచ్చటికి పోవుదుము? మనము కోరిన సుఖ దుఃఖములు మనకు ఏల కలుగుట లేదు? మనము కోరని సుఖ- దుఃఖములు అవంతట అవియే మనకు ఎటుల కలుగుచున్నవి? ఇటుల మనలను ఈ జగత్తును శాసించుచు నడిపించుచున్న శక్తి విశేష మేది అను జిజ్ఞాస కలుగక మానదు.

ఎంత దరిద్రుడేగాని, ఎంతటి మహారాజాధిరాజేగాని, తన ప్రస్తుతస్థితికి తృప్తిపడియుండ జాలడు. అంతకంటె అధికమైన ఆనంద స్థితిని కావలెనని గోరుచుండును.

ఎంతటి నాస్తికుడేగాని, ఎంతటి ఆస్తికాగ్రేసరుడేగాని, ఎంతటి రక్తుడేగాని, ఎంతటి విరక్తుడేగాని తన జీవితములో ఎపుడో యొకప్పుడు ఈ దేహమును, ఈ ప్రకృతి పరిసరములను విడిచి పోగోరును. ఇందులకు ప్రధానమైన కారణమేది?

ఈ కారణములను తెలుపునదియే మతమనబడును. గనుకనే మానవ మాత్రునికెల్ల మతమనునది అత్యంతావశ్యకమై యున్నది.

పంచభూతములలో కనీసము ఏ ఒకదానినైనను ఆహారముగ గ్రహించకుండగ ఈ శరీర మనునది ఎటుల ఒక క్షణమైనను యుండజాలదో, అదే విధముగ శరీరాంతర్వర్తియైన ఆత్మ యను నది కూడ ఈ మతవిషయక జ్ఞానము లేనిచో ఒక క్షణమైనను యుండజాలదు.

శరీరము నిలబడి యుండుటకున్ను, అభివృద్ధి జెందుటకున్ను, పాంచభౌతిక ఆహారమెటుల ఆవశ్యకమో; అటులనే ఆత్మ నిలకడకలిగి యుండుటకున్ను, అభివృద్ధిజెందుటకున్ను ఈ మతమను నది ఆవశ్యకము.

దుష్ట- దూషిత పదార్థములను ఆహారముగ గైకొనుటచే శరీరము ఎటుల చెడిపోయి పాడగునో; అటుల దుష్ట- దూషిత మతములను నవలంబించుటచే ఆత్మకూడ అటులనే చెడిపోవును. అభివృద్ధి జెందజాలదు. ఉజ్జీవించజాలదు.

శరీరమునకు ఆహారము యోగ్యరూపములైన పంచభూతములు అయినటులనే, ఆత్మకు ఆహారము యోగ్యరూపములైన పంచజ్ఞానములు అగుచున్నవి.

లౌకికమేగాని పారలౌకికమేగాని ఏ పురుషార్థమును కూడ ఏ మానవుడు పంచవిధ జ్ఞానములు లేనిదే పొందజాలడు.

పునరావృత్తిరహితమైన, జన్మ - జర- వ్యాధి - మరణాది దుఃఖరహితమైన, నిత్యమైన, నిరవచ్ఛిన్నమైన, నిరవద్యమైన, నిరుపమానమైన, నిస్సమాభ్యధికమైన, నిస్సీమమైన, నిరతిశయమైన ఆనందమును పొందగోరుటలో అందుల కుపయోగించు యోగ్యరూపములైన పంచవిధ జ్ఞానములు

అత్యావశ్యకము లనుట నిర్వివాదము. ఈ పంచవిధ జ్ఞానములు లేనిదే ఎవడూ అట్టి ఆనందస్థితిని పొందనేరడు.

ఆత్మను సంబంధించిన ఈ పంచవిధ జ్ఞానము లేవియనగా:-

(1) తానెవరు? తనస్వరూప స్వభావములెట్టివి?

(2) తన కే విధముగ జన్మ - జర - వ్యాధి - మరణాదులను; సుఖ - దుఃఖాదులను కలిగించుచు శాసించువారెవరు? వారి స్వరూప స్వభావము లెట్టివి?

(3) తాను ఆశించునట్టి ఆనందస్థితియొక్క స్వరూప - స్వభావములెట్టివి?

(4) అట్టి ఆనందమును పొందుట కుపాయమేమి? దాని స్వరూప స్వభావము లెట్టివి?

(5) ఇపుడే యేల తానట్టి యానందమును అనుభవించుటలేదు. ఇందులకు ఆటంకభూతములైనవేవి? వాటి స్వరూప - స్వభావము లెట్టివి?

ఈ అయిదు విధములైన జిజ్ఞాస్య జ్ఞానములను గూర్చినరహస్యమును భగవన్నిర్హేతుక జాయమాన కటాక్షవిశేషముచే పరవరతత్వ పరమార్థ జ్ఞానసంపన్నులైన పరమకారుణికులైన పిళ్ళైలోకాచార్యులు వారు "అర్థపంచక"మను దివ్యనామముతో ద్రావిడభాషా రూపమును సాయించినారు. ఇది అతిసంగ్రహముగ సూత్రరూపములో 52 సూత్రములలో వివరించబడి యున్నది. ఇందు చివరి సూత్రములో బాగుపడదలచిన మానవుడు నడుచుకొన వలసిన విధానము కూడ వివరించబడినది. ఈ గ్రంథమును శ్రద్ధగ శ్రవణము గావించి, విశ్వాసముతో మననము జేసి, భక్తితో అనుష్ఠించువారలు తప్పక ఉజ్జీవించగలరు. ఇది ముమ్మాటికి సత్యము.

ఇది అతి ప్రధాన విషయమును దెలుపున దగుటచే మిక్కిలి గౌరవనీయమైన గోపన గ్రంథము.

అందుచే ఇది సద్గురువువలన చక్కగ ఉపదేశింపబడినగాని ఫలప్రదాయి కాజాలదు.

ఉపదిష్టులగు ఆంధ్రుల ఉపయోగము నిమిత్తమై ఇది ఆంధ్రమున అనువదించబడినది.

అనువాదములో అసలుభాషయొక్క ఛాయయేగాని భావపరిపూర్ణత యుండజాలదు. అందుచే మూలముకూడ చేర్చి ప్రచురించబడినది.

ఇందు ప్రమాణములుగ నీయబడిన పాశురములు ప్రస్తావన గ్రహణమునకై పూర్తివివరణ ముతో చివర ఉల్లేఖించబడినవి.

అనువాద ప్రచురణములలోని లోపముల సహృదయులు దయతో తెలిపినచో ద్వితీయ ముద్రణమున సవరింపబడగలవు.

ఇట్లు,

భగవద్భాగవతదాసుడు,


"శ్రీమన్నారాయణ"

శ్రీకృష్ణ పరమాత్మనే నమః

శ్రీమతే రామానుజాయ నమః

అస్మద్గురుభ్యో నమః

శ్రీపిళ్ళై లోకాచార్యులు వారు సాయించిన ద్రావిడమూలము



ద్రావిడము

1. సంసారియాన చేతననుక్కు తత్త్వజ్ఞానం పిఱందు ఉజ్జీవిక్కుంబోదు, అర్థపంచక జ్ఞానం ఉండాగవేణుం.

2. అర్థపంచకమావదు స్వస్వరూప, పరస్వరూప, పురుషార్థస్వరూప, ఉపాయస్వరూప, విరోధిస్వరూపంగళై ఉళ్ళపడి యఱిగై.

3. ఇవత్తిల్ ఒరోరువిషయందాన్ అంజు పడి పట్టిరుక్కుం.

4. స్వస్వరూపమెన్నిఱదు ఆత్మ స్వరూపత్తై

5. ఆత్మస్వరూపందాన్ :- నిత్యర్ - ముక్తర్ - బద్ధర్ - కేవలర్ - ముముక్షుక్కళ్ ఎన్ఱు ఐందు.

ఆంధ్రము

1. సంసారియైన చేతనునికి తత్త్వజ్ఞానము పుట్టి ఉజ్జీవించునపుడు అర్థపంచక జ్ఞానము ఉండవలయును.

2. అర్థపంచకమనగా:— స్వస్వరూప, పరస్వరూప, పురుషార్థస్వరూప, ఉపాయస్వరూప, విరోధిస్వరూపములనుఉన్నవి వున్నట్లుగా తెలిసికొనుట.

3. వీనియందు ఒక్కొక్కవిషయము అయిదేసి విధములుగ ఉండును.

4. స్వస్వరూపమనునది జీవాత్మస్వరూపమును.

5. ఆత్మస్వరూప మనునది :— నిత్యులు, ముక్తులు, బద్ధులు, కేవలరు, ముముక్షువులు, అని అయిదు విధములు.

-: ద్రావిడము :-

6. పరస్వరూప మెన్గిఱదు – పరత్వం – వ్యూహం – విభవం – అంతర్యామిత్వం – అర్చావతారం – ఎన్ఱు ఐందు.

7. పురుషార్థస్వరూపం ఎన్గిఱదు– పురుషనాలే అర్థిక్కప్పడుమదు పురుషార్థం.

8. అంద పురుషార్థందాన్ – ధర్మ – అర్థ కామ – ఆత్మానుభవం – భగవదనుభవం ఎన్ఱు ఐందు.

9. ఉపాయస్వరూపం ఎన్గిఱదు – కర్మ – జ్ఞాన –భక్తి – ప్రపత్తి – ఆచార్యాభిమానం ఎన్ఱు ఐందు.

10. విరోధిస్వరూపం ఎన్గిఱదు – స్వరూప విరోధి – పరత్వవిరోధి – పురుషార్థ విరోధి – ఉపాయవిరోధి – ప్రాప్తి విరోధి – ఎన్ఱు ఐందు.

11. ఇవత్తిల్, నిత్యరావార్ – ఒరునాళుం సంసార సంబంధమాగిఱ అవద్యమిన్ఱిక్కే నిరవద్యరాయ్, భగవదనుభవానుకూల్యైక భోగరాయ్. (వానిళవరశు వైకుందక్కుట్టన్ వాసుదేవన్) ఎన్గిఱ శ్రీవైకుంఠనాథనుక్కు (విణ్ణాట్టువర్ మూదువర్) ఎన్గిఱ పశియే పట్టం కట్టుకైక్కు ఉరియరాం బడి మూప్పరాన మంత్రిగళాయ్

-: ఆంధ్రము :-

6. పరస్వరూపమనునది:– పరత్వము, వ్యూహము, విభవము, అంతర్యామిత్వము, అర్చావతారము, అని ఐదు విధములు.

7. పురుషార్థస్వరూపమనునది– పురుషునిచే కోరబడునది పురుషార్థము.

8. ఆ పురుషార్థము ధర్మము – అర్థము – కామము – ఆత్మానుభవము – భగవదనుభవము అని అయిదు విధములు.

9. ఉపాయ స్వరూపమనునది – కర్మము– జ్ఞానము – భక్తి – ప్రపత్తి – ఆచార్యాభిమానము అనిఅయిదు విధములు.

10. విరోధి స్వరూపమనునది స్వరూప విరోధి–పరత్వవిరోధి–పురుషార్థవిరోధి – ఉపాయ విరోధి – ప్రాప్తివిరోధి అని అయిదు విధములు.

11. వీనిలోనిత్యులనగా:– ఒక్కనాడుకూడ సంసార సంబంధ మను దోషము లేకుండుటచే నిర్దోషులై, భగవంతుని అనుభవించుటకు అనుకూలమై యుండుటయే ప్రధానభోగముగా గలవారలై, (వైకుంఠ మండలి యువకరాజైన వైకుంఠబాలనాథుడు, వాసుదేవుడు) అనునట్టి శ్రీవైకుంఠనాథునికి (వైకుంఠమును ఏలుకొను నిత్యసూరులు) అను

-: ద్రావిడము :- -: ఆంధ్రము :-

ఈశ్వర నియోగాత్ సృష్టి - స్థితి - సంహారంగళై పణ్ణవుం శక్తరాయ్, పర - వ్యూహాది సర్వావస్థైగళిలుం, తొండరంమ అడిమై శెయ్యక్ కడవరాయ్ కోయిల్ కాల్ దేయ్‌వంగళాన సేనై ముదలియార్ తుడక్కమాన అమరర్‌గళ్.

నటుల కష్టముకట్టుటకు ప్రధానమైనవారలై యున్నట్టి ప్రధానమంత్రులై సర్వేశ్వరుని ఆజ్ఞచే సృష్టి - స్థితి - సంహారముల చేయుటకుకూడ శక్తిమంతులై పర - వ్యూహాది సమస్త స్థితుల యందును వెంటనంటియుండి కైంకర్యమును జేయదగిన వారలై కోవిలను కాపాడు దేవతలైన విష్వక్సేనాద్యాళ్లు మొదలగు నిత్యసూరులు.

12. ముక్తరావార్ - భగవత్ప్రసాదత్తాలే ప్రకృతి - సంబంధత్తాల్ వంద క్లేశ మలంగళెల్లాం కళ్లిందు, భగవత్స్వరూప - రూప - గుణ - విభవంగళై అనుభవిత్తు, అనుభవజనిత ప్రీతి ఉళ్లడంగామైయాలే వాయారప్పుగళ్దు, మీట్చియిన్రి, వైకుందమాననగరత్తిలే కళిత్తు ఆనందిక్కిర మునివర్‌గళ్.

12. ముక్తులనగా:— భగవదనుగ్రహముచే ప్రకృతి సంబంధమువలన వచ్చిన కష్టములనెడు - దోషములన్నియు పోయి, భగవంతునియొక్క దివ్యాత్మ స్వరూపమును - దివ్యమంగళ విగ్రహమును - కళ్యాణ గుణములను - వైభవములను అనుభవించి ఆయనుభవముచే కలిగిన ప్రీతి లోపల అణగియుండకపోవుటచే నోటూరా స్తుతించి, మరలిరానివైకుంఠమనెడు నగరమున గర్వించి ఆనందించునట్టి మననశీలురు.

13. బద్ధరావార్ - పాంచభౌతికమాయ్, అనిత్యమాయ్, సుఖదుఃఖానుభవపరికరమాయ్, ఆత్మవిశ్లేషత్తిల్ దర్శన - స్పర్శన - యోగ్య మిల్లాదపడి అశుద్ధాస్పదమాయ్ అజ్ఞాన - అన్యథా జ్ఞాన - విపరీతజ్ఞాన - జనకమాన స్వదేహమే ఆత్మావాగవుం; శబ్దాదివిష

13. బద్ధులనగా:—పృథివి-జలము - తేజస్సు వాయువు- ఆకాశము అను అయిదు భూతములచే నిర్మితమై, అనిత్యమై, సుఖము, దుఃఖము అనువాని ననుభవించుటకు సాధనమై, జీవాత్మయొక్క ఎడబాటునందు చూచుటకు గాని స్పృశించుటకుగాని యోగ్యత

-: ద్రావిడము :-

యానుభవజనితమాన స్వదేహపోషణమే పురుషార్థమాగవుం శబ్దాది విషయలాభత్తుక్కు ఉఱుప్పాగవర్ణాశ్రమ ధర్మంగళై అళ్ళియ మాఱియుం; అసేవ్యసేవై పణ్ణియుం; భూతహింసై పణ్ణియుం; పరదార - పరద్రవ్యాపహారం పణ్ణియుం సంసారవర్ధకరాయ్ భగవద్విముఖరాన చేతనర్॥

-: ఆంధ్రము :-

లేనందునటుల అపవిత్రతకు స్థానమై అజ్ఞానము - (అసలు తెలుసుకొన లేక పోవుట) అన్యథాజ్ఞానము (ఒకదానిని మఱొకదానినిగా తెలుసుకొనుట=తామునుసర్వమనుకొనుట) విపరీత జ్ఞానము (విరుద్ధముగా తెలుసుకొనుట= దుఃఖమును సుఖ మనుకొనుట) అనువానిని కలిగింపజేయు తనదేహమే జీవాత్మ అనుదానినిగను, శబ్దము మొదలైన విషయముల యొక్క అనుభవముచే కలిగిన తనదేహపోషణమునే పురుషార్థముగను; శబ్దము మొదలైన విషయములపొందుటకు తగినటుల వర్ణాశ్రమ ధర్మములను నశింపజేసియు; సేవించ కూడనివారలనుసేవించియు; ప్రాణులను హింసించియు; ఇతరుల స్త్రీలను, ఇతరుల ద్రవ్యమును అపహరించియు; సంసారమును వృద్ధిపరచు వారలై భగవంతునికి విముఖులై యుండు చేతనులు -

14. కేవలనానాన్ - తనియిడత్తిలే మిగవుం క్షుత్పిపాసైగళాలే నలివు పట్టవన్ భక్ష్యాభక్ష్య - వివేకం పణ్ణమాట్టాదే తన్నుడంబై త్తానే జీవిత్తు ప్రసన్ననామాపోలే; సంసార దావాగ్నియాలే తప్తనానవన్, సంసార దుఃఖ నివృత్తిక్కు ఉఱుప్పాక శాస్త్రజన్య జ్ఞానత్తాలే ప్రకృతి - ఆత్మ - వివేకం

14. కేవలుడనగా - ఏకాంత ప్రదేశమున మిక్కిలి ఆకలిదప్పులచేబాధపడువాడు, తినతగిన దానియొక్కయు - తినతగని దానియొక్కయు జ్ఞానమును విమర్శించి తెలుసుకొన జాలనివాడై తనశరీరమును తానే అనుభవించి తృప్తిపడగు నటుల; సంసారమను దవానలముచే తపించిన వాడు, సంసారముయొక్క దుఃఖమును

-: ద్రావిడము :-

పణ్ణి, ప్రకృతి దుఃఖాశ్రయ మాయ్ హేయపదార్థ - సముదాయ మాయ్ యిరుక్కిఱ ఆకారత్తైయుం, ఆత్మా - ప్రకృతేః పరనాయ్, పంచవింశకనాయ్, స్వయం ప్రకాశనాయ్, స్వతః సుఖియాయ్, నిత్యనాయ్, అప్రాకృతనాయ్, ఇరుక్కిఱ ఆకారత్తైయుం అనుసంధిత్తు మున్బు తాన్ పట్ట దుఃఖత్తిల్ ఘనత్తాలే, ఇవ్వల్పరసత్తిలే కాల్ తాழ்ందు, ఉణర్ - ముழு - నలమాన పరమాత్మవివేకం పణ్ణమాట్టాదే; అముద వెళ్ళత్తానాం శిఱప్పువిట్టు, అవ్వాత్మప్రాప్తిక్కు సాధనమాన జ్ఞానయోగత్తిలే నిష్ఠనా , యోగఫలమాన ఆత్మానుభవ మాత్రత్తైయే పురుషార్థమాగ అనుభవిత్తు పిన్బు సంసార సంబంధముం, భగవత్ప్రాప్తియుం అత్తు యావదాత్మభావి- అశరీరియాయ్ కొండు తిరివాన్ ఒరువన్.

-: ఆంధ్రము :-

పోగొట్టుకొనుటకు తగినట్టుల, శాస్త్రములవలన కలిగిన జ్ఞానముచే ప్రకృతియొక్కయు ఆత్మయొక్కయు వివేచన జేసి, ప్రకృతి - దుఃఖమునకాశ్రయమై నీచమైన పదార్థముల సముదాయమై - యున్నదను స్వరూపమును, జీవాత్మ యనునది - ప్రకృతికి అతీతుడై ఇరువదైదవ తత్త్వమై స్వయముగా ప్రకాశించువాడై, స్వతః సుఖియై, నిత్యుడై, ప్రాకృతిక స్వరూప స్వభావముల కంటె భిన్నస్వరూప స్వభావముల గలవాడై, ఉండునట్టి వాడు అను స్వరూపమును అనుసంధించి, ఇదివరలో తాను పడిన దుఃఖాధిక్యతచే, ఈస్వల్పానంద రసమున మునిగిపోయి పరిపూర్ణజ్ఞానానందాత్మకమైన పరమాత్మ యొక్క వివేచన జేయజాలనివాడై; అమృత ప్రవాహ రూపమైన ముక్తిని విడిచి, ఈజీవాత్మ ప్రాప్తికి సాధనమైన జ్ఞానయోగమందే నిష్ఠగలవాడై; ఈ యోగము యొక్క ఫలరూపమైనజీవాత్మానుభవముమాత్రమునే పురుషార్థముగ అనుభవించి; పిమ్మట సంసారసంబంధమును; భగవత్ప్రాప్తినిన్ని పోగొట్టుకొని; జీవాత్మ యనునది యున్నంత వరకు శరీర రహితుడై తిరుగునట్టి వాడొకడు.

-: ద్రావిడము	-: ఆంధ్రము :-
15. మోక్షత్తిలే ఇచ్ఛైయుడైయవర్గళుక్కు ముముక్షుక్కళ్ ఎన్ఱు పేరాగక్కడవదు.	15. మోక్షమునందు ఇచ్ఛ గలవారలకు ముముక్షువులు అని పేరై యున్నది.
16. ఇదుదాన్ ముముక్షుక్కళాయ్- ఉపాసకరాయ్ ఇరుప్పారుం; ముముక్షుక్కళాయ్ - ప్రపన్నరాయ్ యిరుప్పారుమాయ్ ఇరండుపడి పట్టిరుక్కుం.	16. ఇది ముముక్షువులై _ ఉపాసకులై ఉండువారున్ను; ముముక్షువులై - ప్రపన్నులై ఉండువారున్నూ అని రెండు విధములుగ ఉన్నది
17. ఈశ్వర విషయత్తిల్ పరత్వమావదు- పరమపదత్తిలే (అవాక్యనాదరః) ఎన్ఱు ఎఴుందరుళి యిరుక్కిఱ (ఆదియంశోది) ఉరువాన పరవాసుదేవర్.	17. ఈశ్వరుని విషయమున పరత్వమనగా- పరమ పదమున (మాటలాడ నవసరము లేనివాడు - ఆదరణ కలిగి యుండనవసరములేవాడు) అని వేంచేశి యుండునట్టి (మూలకారణమైన సుందరమైన జ్యోతి) స్వరూపుడైన పరవాసుదేవులు
18. వ్యూహమావదు - సృష్టి - స్థితి - సంహార కర్తాక్కళాన సంకర్షణ - ప్రద్యుమ్న - అనిరుద్ధర్గళ్.	18. వ్యూహమనగా:- సృష్టికి - రక్షణకు- సంహారములకు కర్తలైన సంకర్షణుడు, ప్రద్యుమ్నుడు - అనిరుద్ధుడు - అను వారలు.
19. విభవమావదు - రామ, కృష్ణాద్యవతారంగళ్.	19. విభవమనగా;- రాముడు - కృష్ణుడు మొదలైన అవతారములు.
20. అంతర్యామిత్వం ఇరండుపడి పట్టిరుక్కుం.	20. అంతర్యామిత్వము రెండు ప్రకారములై యుండును.
21. అదావదు - (అడియేనుళ్ళాన్) ఎన్ఱుం (వినదావి) ఎన్ఱుం (ఎన్నుయిర్) ఎన్ఱుం, శొల్లుగిఱ పడియే ఆత్మావుక్కుళ్ళుం, (పోదిల్ కమలమెన్నెఞ్జం పుగుందు)	21. అదేదనగా — (దాసునియొక్కలోపల యున్నవాడు) అనియు, (నాయొక్క ఆత్మ) అనియు, (నాయొక్క ప్రాణము) అనియు, చెప్పినట్టుల, జీవాత్మలో

-: ద్రావిడము :-

ఎన్నుం, (అరవింద పావైయుం తానుం అగమ్బడి వందు పుగుందు) ఎన్నుం, (పుందియిల్ పుగుందు తన్బాల్ ఆదరం పెరుగ వైత్త వఴగన్) ఎన్నుం, (ఉళ్ళువార్ ఉళ్ళత్తెల్లాం ఉడనిరుం దఱుది) ఎన్నుం, శొల్లుగిఱపడియే, లక్ష్మీ సహితనాయ్, విలక్షణ విగ్రహనాయ్ కొండు, హృదయ - కమలత్తుక్కుళ్లే సకల - ప్రవృత్తి -నివృత్తిగళైయుం, సదావలోకనం పణ్ణిక్కొండు, ఎఴుందరుళి యిరుక్కుం యిరుప్పు.

-: ఆంధ్రము :-

నున్ను (తగిన కాలమందు వికసించిన పద్మమువంటి నాయొక్క మనస్సున ప్రవేశించి) అనియు, (పద్మపుత్రికయైన లక్ష్మీదేవియు, తానున్ను, దాసవర్గ సహితముగా వచ్చి ప్రవేశించి) అనియు (హృదయములో ప్రవేశించి తనపట్ల ఆదరణను వృద్ధిపరచిన సుందరుడు) అనియు, (సమనస్కులైనవారి హృదయమునందంతటను కలిసియుండి తెలుసుకొనుచు) అనియు, చెప్పినటుల లక్ష్మీసహితుడై, విలక్షణమైన ఆకారముకలవాడై, హృదయ కమలములో, సమస్తమైన ప్రవృత్తి - నివృత్తులను, సర్వదా చూచుకొనుచు, వేంచేశియుండునట్టి ఉనికి.

22. అర్చావతార మావదు :— (తమరు గందదు ఎవ్వురువం అవ్వురువం తానే, తమరు గందదు ఎప్పేర్ మత్తప్పేర్) ఎన్గిఱ పడియే. తనక్కెన్న వోరురువుం, ఒరుపెయరుం అన్ఱిక్కే, ఆశ్రితర్ ఉగంద వడివే వడివాగవుం, అవర్గళ్ ఇట్టదువే పేరాగవుం, సర్వజ్ఞనాయ్ ఇరుక్కచ్చెయ్దే అజ్ఞనైప్పోలేయుం, సర్వశక్తనాయ్ ఇరుక్కచ్చెయ్దే అశక్తనైప్పోలేయుం, అవాప్త - సమస్త కామనాయ్యిరుక్కచ్చెయ్దే సాపేక్షనైప్పోలేయుం, రక్షకనాయ్ ఇరుక్క-

22, అర్చావతారమనగా - (భక్తులకభీష్టమైనది ఏస్వరూపమో ఆస్వరూపమునే తాను ధరించినవాడై, భక్తుల కభీష్టమైనది ఏపేరో ఆపేరునే తాను పేరుగ గలవాడై) అనునటుల, తనకు అనదగిన ఒక రూపమున్ను, ఒకపేరున్ను లేకుండగా, తననాశ్రయించిన వారలు సంతోషించు స్వరూపమే తనకుస్వరూపముగాను, వారలుఉంచినదే తనకుపేరుగాను, తాను సర్వజ్ఞుడై ఉంటూన్నప్పటికి అజ్ఞానుడు వలెను, సర్వశక్తుడై ఉంటూన్నప్పటికి అశక్తుడువలెను, సమస్త

-: ద్రావిడము:-

చ్చేయ్దేయుం, రక్ష్యం పోదేయుం, స్వస్వామి భావత్తై మారాడిక్కొండు కణ్ణుక్కు విషయమాంబడి సర్వసులభ-నాయ్క్కొండు, కోయిల్ గళిలుం, గృహంగళిలుం; దేశకాలావధి యన్నిక్కే ఎళ్లాందరుక్కి యిరుక్కుంనిలై.

23. పురుషార్థంగళిల్ ధర్మమావదు-ప్రాణి రక్షణత్తుక్కు ఉరుప్పాగ ప్పణ్ణుం వృత్తివిశేషంగళ్,

24. అర్థమావదు - వర్ణాశ్రమాను రూపమాగ ధనధాన్యాదిగళై సంగ్రహిత్తు, దేవతాది విషయంగళిలుం, తృకమాన కర్మంగళిలుం, ప్రాణగ విషయమాగవుం, ఉత్కృష్టమాన దేశ - కాల - పాత్రంగళై అఱిందు, ధర్మ బుద్ధ్యావ్యయిక్కై.

25. కామమావదు-:-ఐహ - లౌకికమాయుం, పారలౌకికమాయుం, ద్వివిధమాయిరుక్కుం.

-: ఆంధ్రము :-

కోరికలుతీరినవాడేఅయినప్పటికి ఇంకను ఏకోరిక గలవానివలెను, అందరిని తానే రక్షించువాడైనప్పటికి ఇతరులచే తానే రక్షించబడవలసిన వాడువలెను, 'స్వత్తు - స్వామి'-అనుభావమును తల్లక్రిందులుగ మార్చుకొని కంటికి కనుపించునటుల సర్వులకు సులభుడైయుంటూ దేవాలయములయందును, గృహములయందును, దేశము యొక్కయు - కాలము యొక్కయు పరిమితి లేకుండగ వేంచేశియుండునట్టి ఉనికి.

23. పురుషార్థములయందు ధర్మమనగా - ప్రాణుల రక్షణకు ఉపయుక్తమగు వ్యాపారవిశేషములు,

24. అర్థమనగా:- వర్ణాశ్రమములకు తగినటుల ధనధాన్యాదులను సంపాదించి, దేవతాదుల విషయమునను పితృదేవతాదుల సంబంధమైన కర్మలయందును, జీవకోటుల విషయమునను, శ్రేష్ఠమైన దేశ - కాల - పాత్రలను తెలుసుకొని, ధర్మబుద్ధితో ఖర్చుచేయుట.

25. కామమనగా:- ఇహాలోకమునకు సంబంధించినదిగను, పరలోకమునకు సంబంధించినదిగను, రెండు విధములుగ నుండును.

-: ద్రావిడము :-

26. ఇహలోకత్తిల్ కామమావదు - పితృ - మాతృ - రత్న - ధన - ధాన్య - వస్త్ర - అన్నపాన - పుత్ర - మిత్ర- కళత్ర - పశు-గృహ-క్షేత్ర - చందన - కుసుమ - తాంబూలాది పదార్థంగళిల్ శబ్దాది - విషయానుభవత్తాల్ వంద సుఖవిశేషంగళ్.

27. పరలోకత్తిల్ కామమావదు - ఇదిల్ విలక్షణమాయ్, తేజోరూప మాన - స్వర్గాదిలోకంగళిలే శెన్ఱు, పశి-దాహగ శోక - మోహ - జరా - మరణాది గళ్ ఇన్ఱిక్కే, అర్జితపుణ్యాత్తుక్కు ఈడాగ అమృతపానం పణ్ణి, అప్సరస్సుక్కళోడే శబ్దాదివిషయానుభవం పణ్ణుగై.

28. ఆత్మానుభవమావదు:- దుఃఖనివృత్తి మాత్రమాన కేవలాత్మానుభవమాత్రత్తైయుం మోక్షమెన్ఱు శొల్లువర్గళ్.

29. ఇని భగవదనుభవరూపమాన పరమ పురుషార్థలక్షణ మోక్షమావదు:- ప్రారబ్ధకర్మ శేషమాయ్, అవశ్యమను

-: ఆంధ్రము :-

26. ఇహలోకమునకు సంబంధించిన కామమనగా:—తండ్రి - తల్లి - రత్నములు - ధనము - ధాన్యము - వస్త్రము - అన్నపానములు - పుత్రులు - మిత్రులు - భార్య - పశువులు - గృహము - పొలములు - చందనము- పుష్పములు - తాంబూలము మున్నగు పదార్థముల యందు శబ్దాది విషయముల ననుభవించుటచే కలిగిన సుఖవిశేషములు.

27. పరలోకమునకు సంబంధించిన కామమనగా:— ఇహలోక కామముకంటె విలక్షణమై, తేజోరూపమైన స్వర్గాది లోకములకు వెళ్ళి, ఆకలి, దప్పులు, దుఃఖము, మోహము, ముదిమి, మరణము మున్నగునవి లేకుండగ, సంపాదించిన పుణ్యమునకు తగినట్లుగా అమృతమును త్రాగి, అప్సరసలతో శబ్దాది విషయముల ననుభవించుట.

28. ఆత్మానుభవమనగా:— దుఃఖము లేకుండ పోవుట మాత్రమేయైన కేవల స్వాత్మానుభవముమాత్రమును కూడ మోక్షమని చెప్పుదురు.

29. ఇకను భగవంతుని యొక్క అనుభవ రూపమైన పరమ పురుషార్థ లక్షణమైన మోక్షమనగా - ప్రారబ్ధకర్మయొక్క-

-: ద్రావిడము :-

భావ్యమాన పుణ్య - పాపంగళ్ నశిత్తు; (అస్తి - జాయతే - పరిణమతే- వివర్ధతే - అపక్షీయతే - వినశ్యతే) ఎన్గిఱపడియే షడ్భావ వికారాస్పదమాయ్, తాపత్రయాశ్రయ మాయ్, భగవత్స్వరూపత్తై మఱైప్పిత్తు; విపరీత జ్ఞానత్తై జనిపిక్కక్కడవదాయ్, సంసార వర్ధకమాన స్థూలశరీరత్తై యుపేక్షైయోడే పోగట్టి సుషుమ్నానాడియాలే శిరః కపాలత్తై భేదిత్తు; పురప్పట్టు; సూక్ష్మ శరీరత్తోడే వాసనైఅవర్ఘపెత్తు, (మన్నుం కడుం కదిరోన్ - మండలత్తిన్ - నన్నడువుళ్ అన్నదోర్ ఎల్లైయిన్ - ఊడుపోయ్) సూక్ష్మశరీరత్తైయుం - వాసనారేణువైయుం, విరజా స్నానత్తాలే కళైత్తు, సకలతాపంగళుం ఆఱుంబడి అమానవ - కర-స్పర్శముం పెత్తు, శుద్ధ సత్వాత్మకమాయ్, పంచోపనిషన్మయ మాయ్. జ్ఞానానంద జనకమాయ్, భగవదనుభవైక పరికరమాయ్ మొళిక్కొండ శోదియుమాయ్, ఇరుక్కిఱ అప్రాకృత విగ్రహత్తై పెత్తు. (ముడియుడై వానవర్ ముఱై ముఱై ఎదిర్కొళ్ళ) నిరతిశయానందమాన తిరుమామణి మండపత్తై ప్రాపిత్తు; లక్ష్మీ సహితనాయ్, భూమీ- నీళా - నాయకనాయ్, విల

-: ఆంధ్రము :-

శేషమైనట్టి, తప్పనిసరిగా అనుభవించవలసినట్టి పుణ్య - పాపములు నశించగా (ఉన్నది. పుట్టుచున్నది. పరిణమించుచున్నది. వృద్ధి పొందుచున్నది. క్షీణించుచున్నది. నశించుచున్నది.) అనునటుల ఆరువిధములైన వికారములకు స్థానమై, ఆధ్యాత్మిక- ఆధిభౌతిక- ఆధిదైవికము లను మూడువిధములైన తాపములకు ఆశ్రయమై, భగవంతుని స్వరూపమును మరచునటుల జేసి, దేహమే ఆత్మ యనునట్టి విపరీతజ్ఞానమును పుట్టింపజాలినదై, సంసారమును వృద్ధిపరచునట్టి స్థూల శరీరమును, ఉపేక్షించుట ద్వారా పోగొట్టుకొని; సుషుమ్నానాడిద్వారా శిరస్సునందలి కపాలమును భేదించుకొని, బయలు వెడలి; సూక్ష్మ శరీరముతో, పరమపదమునకు వెళ్ళు అర్చిరాది మార్గమును పొంది; నిత్యమైన, తీక్ష్ణమైన సూర్యునియొక్క మండలము నందలి విలక్షణమైన మధ్య ప్రదేశమున యున్న ఆ అద్వితీయ ద్వారము గుండా పోయి సూక్ష్మ శరీరమును (ఇంద్రియములు - ప్రాణముతో కూడుకున్నది) కర్మవాసనారేణువులను విరజా స్నానము చే నశింపజేసుకొని, తన సమస్త తాపములు పోవునటుల అమానవ - కర -

-: ద్రావిడము :-

క్షణ విగ్రహాయుక్తనాయ్;
కుఱ్ఱమిత్తేవర్‌కుఱ్ఱంగళ్ కైదొఱ్ఱుచ్చోతి
వెళ్ళత్తినుళ్ళే యెఱ్ఱు వదో రురువాన
శ్రీవైకుంఠనాథనై నిత్యానుభవం పణ్ణి;
నిత్యకింకర స్వభావనాగై.

-: ఆంధ్రము :-

స్పర్శను పొంది; శుద్ధ సత్త్వాత్మకమై పంచోప నిషన్మయమై జ్ఞానానందముల కలిగించునదై, భగవంతుని ననుభవించుటకు ప్రధాన సాధనమై, ప్రకాశించుచు తేజోరూపమై ఉండునట్టి అప్రాకృత శరీరమును పొంది, (కిరీటములుగల నిత్యసూరులు క్రమ క్రమముగా ఎదురురాగా) నిరతిశయానందమై, తిరుమామణి మండపమునకు చేర్చబడినవాడై; లక్ష్మీదేవితో కూడుకున్నవాడై - భూదేవి, నీళాదేవులకు నాయకుడై విలక్షణమైన దివ్యమంగళ విగ్రహముతో కూడుకున్నవాడై, శ్లాఘ్యులైన నిత్య సూరుల యొక్క గోష్ఠి హస్తావలంబన మిచ్చుచుండ తేజః ప్రవాహములో ప్రకాశించుచున్న అద్వితీయ స్వరూపుడైన శ్రీ వైకుంఠ నాథుని నిత్యము అనుభవించుచు; ఎల్లప్పుడు కింకరుడై యుండు స్వభావము గలవాడై యుండుట.

-: ద్రావిడము :-

30. ఉపాయంగళిల్ కర్మయోగమావదు— యజ్ఞ - దాన - తపో - ధ్యాన - సంధ్యావందన - పంచమహా యజ్ఞ - అగ్నిహోత్ర - తీర్థయాత్ర - పుణ్య క్షేత్రవాస - కృచ్ఛ్ర - చాంద్రాయణ - పుణ్యనదీ స్నాన-వ్రత-చాతుర్మాస్య -ఫలమూలాశన-శాస్త్రాభ్యాస- సమా

-: ఆంధ్రము :-

30. ఉపాయములలో కర్మయోగమనగా– యజ్ఞము– దానము - తపస్సు - ధ్యానము - సంధ్యావందనములు - పంచమహాయజ్ఞములు - అగ్నిహోత్రాచరణము – తీర్థయాత్ర - పుణ్యక్షేత్రములయందు నివాసము–కృచ్ఛ్రములు– చాంద్రాయణ వ్రతము - పుణ్యనదుల

-: ద్రావిడము:-

రాధన జప - తర్పణాది కర్మానుష్ఠానత్తాల్ వందకాశోషయనత్తాలే పాపనాశంపిఱందు, అత్తాలే ఇంద్రియ ద్వారా ప్రసరిక్కుం ధర్మభూత జ్ఞానత్తుక్కు శబ్దాదిగళ్ విషయమల్లామైయాలే విషయసాపేక్షై పిఱుందయము - నియమ- ఆసన - ప్రాణాయామ-ప్రత్యాహార- ధ్యాన - ధారణ - సమాధిరూపమాన అష్టాంగయోగ క్రమత్తాలే యోగాభ్యాస - కాలత్తళవుం జ్ఞానత్తుక్కు ఆత్మావై విషయమాక్కుగై

31. ఇదుదాన్ జ్ఞానయోగత్తుక్కు సహకారియాయ్ ఐశ్వర్యత్తుక్కు ప్రధానసాధనముమాయ్ యిరుక్కుం.

32. జ్ఞానయోగ మావదు:- ఇప్పడియోగ జన్యమాన జ్ఞానత్తుక్కు హృదయకమలం - ఆదిత్యమండలం, తొడక్కమాన స్థలవిశేషంగళిల్ ఎழுందరుళి యిరుక్కిఱ సర్వేశ్వరనై విషయమాక్కి- అవ్విషయం తన్నై - శంఖ - చక్ర -

-: ఆంధ్రము :-

యందు స్నానము - వ్రతములు - చాతుర్మాస్యములు - కందమూల ఫలముల ఆహారముగ గొనుట- శాస్త్రముల నభ్యసించుట - సంతర్పణలు చేయుట - జపము - తర్పణము - మున్నగు కర్మల నాచరించుట వలన కలిగిన శరీరశోషణము ద్వారా పాపము నశించి, తద్వారా, ఇంద్రియముల ద్వారా ప్రసరించు ధర్మ భూతజ్ఞానమునకు శబ్దాదులు విషయములు గాకుండుటచే, వియములందపేక్షకలిగి యమము - నియమము - ఆసనములు ప్రాణాయామము - ప్రత్యాహారము - ధ్యానము-ధారణము-సమాధి యనునట్టి అష్టాంగయోగమననుసరించి యోగాభ్యాసము సిద్ధించువరకు, జ్ఞానమునకు ఆత్మను విషయముగా జేయుట.

31. ఈ కర్మయోగము జ్ఞాన యోగమునకుసహకారియై, ఐశ్వర్యమునకు ప్రధానసాధనమైయుండును.

32. జ్ఞానయోగమనగా - ఈ విధముగా అష్టాంగయోగము వలన కలిగిన జ్ఞానమునకు, హృదయ- పద్మము - సూర్యమండలము మొదలగు విశేష స్థలములందు వేంచేశి యున్న సర్వేశ్వరుని విషయముగా చేసుకొని ఆసర్వేశ్వరుని

-: ద్రావిడము :-

గదా ధరమాయ్, పీతాంబర యుక్తమాయ్, కిరీటాది నూపురాంత దివ్య భూషణాలంకృతమాయ్, లక్ష్మీ సహిత-మాగవుంఅనుభవిత్తు యోగాభ్యాస - క్రమత్తాలే అనుభవకాలత్తై పెరుక్కి- అనవరత భావనారూపమాక్కుగై,

33. ఇదుదాన్ భక్తియోగత్తుక్కు సహకారియాయ్, కైవల్య మోక్షత్తుక్కుం ప్రధానసాధనమాయ్ ఇరుక్కుం.

34. భక్తియోగమావదు:— ఇప్పడి తైలధారావచ్ఛిన్న - స్మృతి - సంతానరూపమాన అనుభవం, ప్రీతిరూపాపన్నమాక్కుగైయుం.

35. అదుతన్నైయఱియపార్త్తాల్, ప్రారబ్ధకర్మం కళ్గైయుం సాధన సాధ్యంగళై అనుసంధిత్తు, అదినుడైయసంకోచ - వికాస - మామ్బడి పరిణమిప్పిక్కైయుం.

-: ఆంధ్రము :-

- శంఖచక్ర - గదా ధరునిగాను పీతాంబరమును ధరించి యున్నవానిగను, కిరీటము మొదలు అందెలు (కాళ్ళకు ధరించు ఆభరణము) వరకు గల దివ్యమైన అలంకారములచే అలంకరించ బడియున్న వానినిగను, లక్ష్మీదేవితో కూడుకున్న వానినిగను అనుభవించి, యోగాభ్యాస క్రమము వలన ఆ అనుభవ కాలమును అభివృద్ధిపరచి, అనవరత భావనారూపముగా జేయుట-

33. ఈ జ్ఞానయోగము, భక్తియోగమునకు, సహాయపడునదై, కైవల్యమను మోక్షమునకును ప్రధానమైన సాధనమైయుండును.

34. భక్తియోగమనగా — ఈ విధముగా తైలధారవలెవిడిపోవనట్టి భగవత్స్మరణముయొక్క పరంపరాను రూపమైన భగవదనుభవమును ప్రీతిరూపాపన్నమైన దానినిగా జేయుటయును.

35. ఇట్టి భక్తియోగమును చక్కగా ఆలోచించి జూచినచో - ప్రారబ్ధకర్మమును నశింప జేయుటయున్ను సాధనములను - సాధ్యములను అనుసంధించి దానియొక్క సంకోచము వికాసముగా అగునటుల పరిణమింపజేయుటయున్ను ఇదియే సాధనరూపముగా అనుసంధించ

-: ద్రావిడము :-

-: ఆంధ్రము :-

బడినప్పుడు సంకోచము కలుగునటులను, ఇదియే సాధ్యరూపముగా అనుసంధించ బడినప్పుడు వికాసము కలుగునటులను, పరిణమింప జేయుట కలుగును.

36. ప్రపత్త్యుపాయమావదు:—ఇప్పడి కర్మ – జ్ఞాన – సహకృత్తైయాన భక్తియోగత్తిల్ అశక్తర్క్కుం, అప్రాప్తర్క్కుం, సుకరముమాయ్, శీఘ్రఫలప్రదముమాయ్ ఉపాయం సకృత్తాగైయాలే – ఉపాయానుష్ఠాన– సమనంతరం – ఉండాగక్కడవదాన భగవద్విషయానుభవంగళ్ ఎల్లాం ప్రాప్యకోటి – ఘటితంగళ్ ఆగైయాలే, స్వరూపానురూపమాయ్ ఇరుక్కుం,

36. ప్రపత్త్యుపాయ మనగా:— ఈ విధముగా కర్మ – జ్ఞాన సహకృతమైన భక్తియోగాచరణమునకు శక్తిలేనివారలకున్ను యోగ్యత లేనివారలకున్ను, సులభముగా ఆచరించ తగినదై, శీఘ్రముగా ఫలమునిచ్చునట్టిదై, ఈఉపాయము ఒకపర్యాయము ఆచరించినమాత్రముననే ఫలకారి యైనదగుటచే ఉపాయానుష్ఠాన సమనంతరము కలుగజాలిన భగవద్విషయానుభవములన్నియు ప్రాప్యకోటి యందు చేరియున్నవగుటచేతను; ఈ ఉపాయము ఈ చేతనుని స్వరూపమునకు మిక్కిలి తగినదై యుండును.

37. ఇదుదాన్ – ఆర్తరూపప్రపత్తియెన్ఱుం ఇరండుపడి పట్టియిరుక్కుం,

37. ఈ ప్రపత్తియనునది – ఆర్తరూప ప్రపత్తి యనియు, దృప్తరూప ప్రపత్తి అనియు రెండు విధములై యుండును.

38. ఆర్తరూప – ప్రపత్తియావతు – నిర్హేతుక – భగవత్ – కటాక్ష–మడియాగ శాస్త్రాభ్యాసత్తాలుం, సదాచార్యోపదేశత్తాలుం, యథాజ్ఞానం పిఱందవారే

38. ఆర్తరూప ప్రపత్తియనగా – నిర్హేతుకముగ కలిగిన భగవంతుని కటాక్ష కారణమున శాస్త్రాభ్యాసము వలనను, సదాచార్యోపదేశము వలనను, యథా

-: ద్రావిడము :-

భగవదనుభవత్తుక్కు విరోధియాన
దేహసంబంధముం, దేశసంబంధముం,
దేశికరుడైయ – సహవాసముం దుస్స
హమాయ్: భగవదనుభవత్తుక్కు
ఏకాంతమాంబడి విలక్షణమాన దేహ
త్తైయుం, దేశత్తైయుం, దేశికరైయుం,
ప్రాప్తిక్కైయిల్ త్వరైవిఞ్జి.
("ఓయుమూప్పుపిఱప్పిఱప్పు పిణివయు
మాయ్ శెయ్వాన్ తిరువేంగడత్తాయ్")
ఆగ్రైయాలే.
("తిరువేంగడత్తానే పుగలొన్ఱిల్లా వడి
యేన్")
"వేంగడత్తుఱై వార్క్కునమః"
ఎన్ఱు పూర్ణప్రపత్తి పణ్ణి,
("పలనీ కాట్టి పడుప్పాయో")
("ఇన్నుం కెడుప్పాయో")
"ఇక్కరై ఏఱి ఇళైత్తిరుందేన్"
"ఇని అడైయ వఱుళాయ్"
"తిరువాణై నిన్నాణై కండాయ్"
"ఇని నాన్ పోగలొట్టేన్"
ఎన్ఱు తడుత్తుం వళైత్తుం పెఱుగై.

-: ఆంధ్రము :-

రజ్ఞానము కలిగిన వెంటనే, భగవదను
భవమునకు, విరుద్ధముగ యుండిన
ఈ పాంచభౌతిక దేహముతోగల
సంబంధమున్ను ఈ ప్రాకృతదేశంతో
గల సంబంధమున్ను, ఇచ్చటి ఉపదేశ
కులతోకల సహవాసమున్ను, సహించ
జాలనివాడై భగవంతుని అనుభవ
మునకు (ప్రధానమైనట్టి) పూర్తిగ
యనుకూలమైన అప్రాకృతమైనవిలక్షణ
దేహమున్ను, అప్రాకృత దేశము, ఉప
దేశకులను లభించుటకై తొందర అధి
కమై, (బలహీనిని కలిగించు స్వభావ
ముగల వార్థక్యమును, జన్మమును,
మరణమును, వ్యాధిని నశించునటుల
చేయువాడు వేంకటాద్రియందు వేం
చేసియున్న శ్రీకృష్ణుడు)
గనుక
("ఓతిరువేంగడ ముడియానే! నీకంటె
వేరుపాయమొకటియు లేనట్టిదాసుడను)
"వేంకటాద్రియందు వేంచేసి యున్న
స్వామికినమస్కారము" అని పూర్తిగ
ప్రపత్తిని జేసి ("ప్రాకృత విషయముల
ననేకముల జూపించి బాధించెదవా")
("ఇంకనువిషయముల ననుభవింపజేసి
నన్ను పాడు జేసెదవా") "ఈ సంసార
మను ఒడ్డును చేరి శ్రమచెందితిని
ఇక పూర్తిగా కటాక్షించుమా"
"లక్ష్మీదేవితో ఒట్టు, నీతో ఒట్టుసుమా"
"ఇక నేను విడిచి పోనివ్వను".
అని నిర్బంధించియు, బలాత్కరించియు
సర్వేశ్వరుని పొందుట –

-: ద్రావిడము :-

39. దృష్టరూప ప్రపత్తియావతు - శరీరాంతర - ప్రాప్తి యిలుం - స్వర్గనరకానుభవం గళిలుం - విరక్తియుం, భీతియుం పిఱందు అదినుడైయ నివృత్తిక్కుం - భగవత్ప్రాప్తిక్కుం ఉఱుప్పాగ సదాచార్యోపదేశ - క్రమత్తాలే ఉపాయస్వీకారం పణ్ణి, విపరీతప్రవృత్తి - నివృత్తరాయ్, వేదవిహితమాన వర్ణాశ్రమానుష్ఠానముం, భగవద్భాగవత కైంకర్యముం, మానస - వాచిక కాయకంగళాలే, యథాబలంఅనుష్ఠిత్తు; ఈశ్వరన్ - శేషియాయ్, నియంతవాయ్, స్వామియాయ్, శరీరియాయ్, వ్యాపకనాయ్, ధారకనాయ్, రక్షకనాయ్, భోక్తావాయ్, సర్వజ్ఞనాయ్, సర్వశక్తియాయ్, సర్వసంపూర్ణనాయ్, అవాప్తసమస్త కామనాయ్ యిఱుక్కిఱ వాకారత్తైయుం,

తాన్ అవనుక్కు శేషమాయ్, నియామ్యమాయ్, స్వమ్మాయ్, శరీరమాయ్, వ్యాప్యమాయ్, ధార్యమాయ్, రక్ష్యమాయ్, భోగ్యమాయ్, అజ్ఞనాయ్, అశక్తనాయ్, అపూర్ణనాయ్, సాపేక్షనాయ్ యిరుక్కిఱ వాకారత్తైయుం అనుసంధిత్తుక్కొండు.

("కళైవాయ్ తుంబం కళై యాదొ[ழி]

-: ఆంధ్రము :-

39. దృష్టరూప ప్రపత్తి యనగా:- ఇప్పుడున్న ఈ శరీరమేగాక యింకను కొన్ని శరీరముల లభించుటలోను, స్వర్గ, నరకానుభవముల యందును, విరక్తియు భీతియు కలిగి, వానియొక్క నివారణకున్ను, భగవత్ప్రాప్తికిన్ని తగినటుల సదాచార్యుల ఉపదేశ క్రమానుసారముగ ఉపాయమును చెట్టబట్టి, తద్విపరీతమైన ప్రవృత్తులనుండి నివృత్తులై, వేదముచే విధించబడిన తమ తమ బ్రాహ్మణాది వర్ణములకు - బ్రహ్మచర్యాది ఆశ్రమములకు యోగ్యమైన అనుష్ఠానమును, భగవత్ - భాగవత కైంకర్యమును, మనస్సు - వాక్కు - శరీరములచే తమశక్త్యానుసారముగ అనుష్ఠించి, సర్వేశ్వరు - శేషియై, నియంతయై, స్వామియై, శరీరియై, వ్యాపకుడై; ధారకుడై, రక్షకుడై, భోక్తయై, సర్వజ్ఞుడై, సర్వశక్తుడై, సర్వసంపూర్ణుడై, అవాప్తసమస్తకాముడై

యుండునట్టి స్వరూపమును;

తాను (జీవుడు) ఆ సర్వేశ్వరునికి శేషభూతుడై, నియామ్యుడై, సొత్తై, శరీరమై, వ్యాప్యుడై, ధరించబడువాడై, రక్షించబడువాడై, భోగ్యమై, అజ్ఞానుడై, అశక్తుడై, అపూర్ణుడై, యితరుల

-: ద్రావిడము :-

వాయ్ కళైకణ్ ఉత్తిలేన్" ఎన్ఱుఉపాయత్తిల్ సర్వభరంగళైయుం అవన్ పక్కలిలే పుగట్టు నిర్భరనాయ్ యిరుక్కై.

40. ఆచార్యాభిమానమావదు;— ఇవై యొన్ఱుక్కుం శక్తనన్ఱిక్కే యిరుప్పాన్ ఒరువనై కుఱిత్తు, ఇవనుడైయ విర్రూపైయుం, ఇవనైప్పెత్తాల్ ఈశ్వరనుక్కుండాన ప్రీతియైయుం అనుసంధిత్తు, స్తనంధయప్రజైక్కువ్యాధియుండానాల్ అతుతన్ కుడైయాగ నినైత్తు, ఔషధ సేవైయై పణ్ణుం మాతావైప్పోలే, ఇవనుక్కాగ తాన్ ఉపాయానుష్ఠానం పణ్ణి రక్షిక్కవల్ల పరమదయాళువాన మహాభాగవతన్ అభిమానత్తిలేఒదుంగి, (వల్ల పరిసు వరివిప్పరేల్ అదుకాండుం) ఎన్ఱు శొల్లిగిఱపడియే సకలప్రవృత్తి నివృత్తిగళైయుం అవనిట్ట వక్షాక్కాకుగై.

-: ఆంధ్రము :-

అపేక్షగలవాడై, యుండునట్టి స్వరూపమును అనుసంధించుకొనుచు (నాదుఃఖములను నశింపజేయుము, లేక నశింపజేయకుము, నశింప జేయు ఉపాయము నీవుతప్ప మరియేదియు లేనివాడను) అని ఉపాయమందలి సమస్త భారములను ఆ సర్వేశ్వరుని పట్లనే యుంచి తాను నిర్భరుడై యుండుట.

40. ఆచార్యాభిమాన మనగా:— పైన తెలిపిన నాలుగు విధములైన ఉపాయములలో దేని నవలంబించుటకున్ను శక్తి లేనివాడై యుండునట్టి వానిని ఉద్దేశించి వీనియొక్క దుఃఖమును, వీనిని లభించినచో సర్వేశ్వరునకు కలుగు ప్రీతిని అనుసంధించుకొని, పాలుత్రాగు చంటి బిడ్డనికి వ్యాధి సంభవించినచో, అది తన తప్పుగ తలచి, ఔషధమును సేవించు తల్లివలె; ఈ చేతనుని కొరకై తాను ఉపాయానుష్ఠానమును జేసి రక్షించతగినపరమదయాళువైన మహాభాగవతోత్తముని అభిమానములో ఒదిగి యుండి (తగు విధమున రప్పించినపుడు అదే మనకు రక్షక మగును సుమా!) అని చెప్పినటుల సమస్త ప్రవృత్తి - నివృత్తులను ఆ ఆచార్యుల సంకల్పానుసారముగ కలిగియుండుట.

-: ద్రావిడము :-

41. ఎంపెరుమాన్ తనిత్తు నిత్యసిద్ధప్రాప్య నాగా నిర్కచ్చెయ్‌దే, సకల దేవతాం తర్యామియాయ్ క్కొండు ప్రాప్య నాగిఱాప్పోలే, ఇవ్వాచార్యాభిమాన ముం తనియే ఉపాయమాగా నిఱ్క చ్చెయ్‌దేయుం ఎల్లా వుపాయంగ ళుక్కుం సహకారియాయ్, స్వతం త్రిముమాగా యిరుక్కుం.

42. విరోధివర్గత్తిల్ :–స్వరూప విరోధియా వదు – దేహాత్మాభిమానముం, అన్య శేషత్వముం, స్వాతంత్ర్యముం.

43. పరత్వవిరోధియావతు:– దేవతాంతర పరత్వ– ప్రతిపత్తియుం, సమత్వప్రతి పత్తియుం.
క్షుద్రదేవతా విషయత్తిల్ శక్తియోగ ప్రతిపత్తియుం, అవతార విషయత్తిల్ మానుషప్రతిపత్తియుం అర్చావతార విషయత్తిల్ అశక్తియోగ ప్రతిపత్తి యుం.

44. పురుషార్థవిరోధి యావదు:– పురుషా ర్థాంతరం – గళిల్ ఇచ్ఛైయుం,

-: ఆంధ్రము :-

41. సర్వేశ్వరుడు ప్రత్యేకముగా నిత్యుడై సిద్ధిరూపుడైన – ప్రాప్యుడై యుంటూ యున్నప్పటికిన్ని సమస్త దేవతలకు అంతర్యామియై యుండి ప్రాప్యుడగు చున్నటులనే, ఈ ఆచార్యాభిమానము కూడ ప్రత్యేకము ఉపాయముగా యుంటూ యున్నప్పటికిన్ని, అన్ని ఉపాయములకు సహకారియై, స్వతంత్ర మైనదై యుండును.

42. విరోధి వర్గమున – స్వరూపవిరోధి యనగా – దేహమే ఆత్మయను అభి మానమున్ను, ఇతరులకు శేష భూ తుడై యుండుట యున్ను – తనకు తాను స్వాతంత్ర్యము వహించి యుండుట యున్ను,

43. పరత్వ విరోధియనగా– సర్వేశ్వరుని కంటె యితరులైన దేవతలు కూడ గొప్పవార లనుకొనుటయు, సర్వేశ్వ రునితో సమాను లనుకొనుటయు, క్షుద్రులైన దేవతలను సర్వేశ్వరునంత శక్తిగలవారని తలంచుటయు, భగవం తుని అవతారములను మనుష్యులని తలంచుట యున్ను, అర్చావతారము అను శక్తి లేనివని తలంచుటయున్ను.

44. పురుషార్థ విరోధి యనగా– ఇతరమైన పురుషార్థములయందు కోరికయు, తన

-: ద్రావిడము :-

తానుగంద భగవత్కైంకర్యం గళిల్ ఇచ్ఛైయుం;

-: ఆంధ్రము :-

క్లిష్టమైన భగవత్కైంకర్యముల యందు కోరికయున్ను;

45. ఉపాయవిరోధియావతు:— ఉపాయాంతర వైలక్షణ్య-ప్రతిపత్తియుం, ఉపాయలాఘవముం, ఉపేయ గౌరవముం, విరోధి బాహుళ్యముం,

45. ఉపాయవిరోధి యనగా:- ఇతర వుపాయములను, తానవలంబించిన భగవంతుడను ఉపాయముకంటె విలక్షణమైన వానినిగ తలంచుటయున్ను, తానవలంబించిన ఉపాయమును తక్కువైనదానినిగ తలంచుట యున్ను, ఉపాయముకంటె ఉపేయము గొప్పది యనుకొనుటయున్ను, విరోధులనధికముగ కలిగియుండుట యున్ను;

46. ప్రాప్తివిరోధియావదు—ప్రారబ్ధశరీరసంబంధమాయ్, అనుతాపశూన్యమాయ్ గురువాయ్, స్థిరమాయ్, ఇరుందుళ్ళ భగవదపచార, భాగవతాపచార, అసహ్యాపచారంగళుం.

46. ప్రాప్తివిరోధియనగా:— ప్రారబ్ధ శరీరమువలనకలిగినవై, అనుతాపములేనివై, గొప్పవై, స్థిరములైనవై యుండు భగవదపచార - భాగవతాపచార - అసహ్యాపచారములున్ను;

47. ఇవై ఎల్లాత్తుక్కుం విరోధియెన్ఱు పేరాగక్కడవదు.

47. వీటన్నింటికిన్ని 'విరోధములు' అని పేరై యుండును.

48. అన్నదోషం జ్ఞాన విరోధియాగక్కడవదు.

48. అన్నము వలన కలిగిన దోషము జ్ఞానమునకు విరోధియగును. (అనగా మంచి జ్ఞానమును కలుగనివ్వదు)

49. సహవాసదోషం భోగవిరోధియాగక్కడవదు.

49. సహవాసము వలన కలిగిన దోషము భగవదనుభవమును కలుగనివ్వక విరోధియగును.

-: ద్రావిడము:-

50, అభిమానం స్వరూప విరోధియాగక్కడవదు.

51. ఇప్పడి అర్థపంచకజ్ఞానం పిఱందు, ముముక్షువాయ్, సంసారత్తిలే వర్తిక్కిర, చేతననుక్కు మోక్షసిద్ధియళవుం, సంసారం మేలిడాదపడి కాలక్షేపం పణ్ణుం క్రమం:—
వర్ణాశ్రమాను రూపమాగవుం, వైష్ణవత్వాను రూపమాగవుం, అశనాచ్ఛాదనంగళై సంపాదిత్తు, (యదన్నః పురుషో భవతి, తదన్నాః తస్య దేవతాః) ఎన్గిఱపడియే, సకల పదార్థంగళైయుం భగవద్విషయత్తిలే నివేదిత్తు. యథాబలం భాగవత కించిత్కారముం పణ్ణి, దేహధారణ మాత్రత్తైయుం ప్రసాద ప్రతిపత్తియోడే జీవిక్కైయుం, వరుందియుం తత్త్వజ్ఞానం పిఱప్పిత్త ఆచార్యన్ సన్నిధియిలే కించిత్కారత్తోడే అవనుక్కభిమతమాగ వర్తిక్కైయుం ఈశ్వరన్ సన్నిధియిలే తన్నుడైయ నీచత్వత్తైయే అనుసంధిక్కైయుం, ఆచార్యన్ సన్నిధియిల్ తన్నుడైయ అజ్ఞత్తైయై అనుసంధిక్కైయుం, శ్రీవైష్ణవ సన్నిధియిల్ తన్నుడైయ పారతంత్ర్యత్తై అనుసంధిక్కైయుం సంసారిగళ్ మున్నిల్ తన్నుడై వ్యావృత్తియై

-: ఆంధ్రము :-

50. దేహాత్మాభిమానము స్వస్వరూపజ్ఞానమును కలుగనివ్వకుండగ విరోధియగును.

51. ఈ విధముగా అర్థపంచక జ్ఞానము కలిగి, ముముక్షువై, సంసారమునయుండు చేతనునికి మోక్షము సిద్ధించువరకు, సంసారము మీదపడకుండగ కాలక్షేపము చేయు క్రమము:— తమ తమ వర్ణాశ్రమములకు తగినటులను, వైష్ణవత్వమునకు తగినటులను, భోజన-భాజనాదులసంపా- దించుకొని. (పురుషుడు దేనిని తనకన్నముగ సంపాదించునో వాని యిష్టదైవములు వానినే తమకన్నముగ నంగీకరింతురు.) అనునటుల సమస్తపదార్థములను భగవంతునికి నివేదన జేసి, తన శక్త్యనుసారము భగవద్భక్తులకు కైంకర్యముజేశి, కేవలము దేహధారణమును భగవదనుగ్రహమను జ్ఞానముతో జీవించుటయున్న, శ్రమగ యున్నను, తత్త్వజ్ఞానమును కలిగింపజేసిన ఆచార్యుల సన్నిధియందు కైంకర్యముతోసహా ఆయనకు యిష్టమైనటుల నడుచుకొనుట యున్న, సర్వేశ్వరుని సన్నిధియందు తనయొక్క నైచ్యమును అనుసంధించుకొనుట యున్న, ఆచార్యుల సన్నిధియందు తనయొక్క అజ్ఞానమును అనుసంధిం

-: ద్రావిడము :-

అనుసంధిక్కైయుం, ప్రాప్యత్తిల్ త్వరైయుం, ప్రాపకత్తిల్ అధ్యవసాయముం విరోధియిల్ భయముం, దేహత్తిల్ అరుచియుం, ఆర్తియుం, స్వరూపత్తిల్ ఉణర్త్తియుం, స్వరక్షణత్తిల్ అశక్తియుం, ఉద్దేశ్య విషయత్తిల్ గౌరవముం, ఉపకార విషయత్తిల్ కృతజ్ఞతైయుం, ఉత్తారక ప్రతిపత్తియుం, అనువర్తిక్కైయుం వేణుం.

52. ఇప్పడి జ్ఞానానుష్ఠానంగళై కూడి వర్తిక్కుమవన్ ఈశ్వరనుక్కు పిరాట్టిమారిలుం, నిత్యముక్తరిలుం, అత్యంతాభిమతవిషయమాగక్కడవన్

-: ఆంధ్రము :-

చుటయున్ను; శ్రీవైష్ణవుల సన్నిధియందు తనయొక్క పారతంత్ర్యమును అనుసంధించుటయున్ను, సంసారుల ఎదుట తనయొక్క భిన్నత్వమును అనుసంధించుటయున్ను, ప్రాప్యమందు త్వరయున్ను ప్రాపకమునందు నిశ్చలమైన విశ్వాసమున్ను, విరోధములందు భయమున్ను. దేహమందు రుచిలేకుండుటయున్ను, భగవద్విషయమునకు ఆర్తియు, తనస్వరూపమున జాగ్రత్తయు, తనరక్షణయందు అశక్తియున్ను, ఉద్దేశ్య విషయమున గౌరవమున్ను, ఉపకార విషయమున కృతజ్ఞత యున్ను, ఉత్తారకుల తెలిసికొనుటయున్ను, వారిని అనుసరించి యుండుటయున్ను ఉండవలెను.

52. ఈ విధముగ జ్ఞానానుష్ఠానములతో కూడుకొని యుండువాడు సర్వేశ్వరునికి పిరాట్టిమారుల కంటెను, నిత్యులు ముక్తులు కంటెను, అత్యంతము యిష్టుడు కాగలుగును.

శ్రీ పిళ్ళైలోకాచార్యుల తిరువడిగళే శరణం.

శ్రీ

11. సూత్రమున.

పెరియాళ్వార్ తిరుమొழి. 3. ౬. 3.

వానిళ వరశు, వైకుందక్కుట్టన్, వాసుదేవన్, మదురమన్నన్, నన్దర్
కోనిళ వరశు, కోవలర్కుట్టన్, కోవిన్దన్, కుழల్ కొండూదిన, పోదు,
వానిళం, పడియర్, వన్దు, నన్దిడ్డ్, మనముఉరుకి, మలర్కణ్గళ్, పనిప్ప
త్తేనళవు శేరి కూన్దలవిழ చ్చెన్ని వేర్ప, చ్చెవి, శేర్త్తు, నిన్ఱనరే॥

వాన్ = పరమపదమునకు;
ఇళ + అరశు = యౌవ్వనవంతుడైనరాజై;
వైకుంద = వైకుంఠవాసుల
కుట్టన్ = చిన్నపిల్లవాడై;
వాసుదేవన్ = వసుదేవుని కుమారుడై;
మతురై = మధురాపట్టణమునకు;
మన్నన్ = రాజై;
నందర్ కోన్ = నందగోపుని కొడుకై;
ఇళవరశు = చిన్నరాజై;
కోవలర్ = గోపకుల;
కుట్టన్ = చిన్నబాలుడై;
కోవింటన్ = గో, గోపకులగాచువాడై
కుழల్ + కొడి = వేణువునుధరించి
ఊదినపోదు = ఊదినప్పుడు

వాన్ = దేవలోకమున
యిళ = యౌవ్వనవంతలైన
పడియర్ = స్త్రీలు
వందు + వందు + ఈండి = గుంపులుగవచ్చిచేరి
మనం = మనస్సు.
ఉరుకి = కరిగి
మలర్ = పద్మములవంటి
కిణ్గళ్ = నేత్రములు
పనిప్ప = ఆనందబాష్పములు రాల్చగ
తేన్ + అళవు = తేనెతోకూడిన
శేఱి = చెదరిన
కూందల్ = కుంతలములు
అవిழ = విడిపోయి వ్యాపించగా
శెన్ని = నుదుట
వేర్ప = చమటబట్టగా
శెవిశేర్త్తు = చెవియొగ్గి
నిన్ఱనర్ = నిలచియున్నారు.

తాత్పర్యము.

పరమపదయువకరాజగు వైకుంఠవాసుడు వసుదేవునికి కుమారునిగను, నంద గోపుని బాలుడుగను, శ్రీకృష్ణుడై అవతరించి గోవర్ధనపర్వతమెత్తి గో - గోపకుల రక్షించి వేణు నాదము చేయుచుండగా, దేవతాస్త్రీలుకూడ ఆనంద బాష్పముల రాల్చుచు శిరోజములు విడివడునటుల, నుదుట చెమటబట్టునటుల పరుగు పరుగున వచ్చి నిలబడి వినుచున్నారు.

11. సూత్రమున.

తిరువిరుత్తం ౬. పా.

<u>విణ్ణాట్టువర్ మూదువర్.</u>

పా. శెళునీర్ తడత్తుక్కయల్ మిళిర్న్దాలొప్ప, శెయ్యరిక్కణ్
అళునీర్ తుళుమ్బ వలమరుగిన్ఱన వాళియరో
ముళునీర్ ముకిల్వణ్ణన్ కణ్ణన్ <u>విణ్ణాట్టువర్ మూదువరామ్.</u>
తొళునీరిణై యడిక్కే అన్బుశూట్టియ శూళ్ కుళఱ్కే.

ముళునీర్ = పూర్తిగ నీటితోయున్న
ముకిల్ = మేఘమువంటి
వణ్ణన్ = వర్ణముగల
కణ్ణన్ = శ్రీకృష్ణునియొక్క
విణ్ణాట్టువర్ = వైకుంఠము నేలు
మూదువరామ్ = నిత్యసూరులు
తొళు = నమస్కరించునట్టి.
నీర్ = స్వభావముగల
ఇణైఅడిక్కే = పాదద్వంద్వమున
అంబు = ప్రీతిని
శూట్టియ = చుట్టబెట్టిన
శూళ్ = దట్టమైన
కుళఱ్కే = కొప్పుగల ఆళ్వారు నాయకికి
శెళు = రమణీయమైన
నీరు = నీరుగల
తడత్తు = తటాకమునందు
కయల్ = మత్స్యములు,
మిళిర్ందాల్ ఒప్ప = తుళ్ళునటులనున్న
శె = ఎఱ్ఱనైన,
అరి = రేఖలుకల
కణ్ = నేత్రములు
అళు = ప్రేమతోకలిగినఏడ్పువలన గలిగిన
నీర్ = కంటినీరు.
తుళుంబు = నిండి
అలమరుకిన్ఱన = తత్తరబడుచున్నవి
వాళియరో = మంగళమగుగాక-

తాత్పర్యము.

వైకుంఠ వాసులగు నిత్య సూరులు నమస్కరించు నీలమేఘ వర్ణుడైన శ్రీకృష్ణుని పాదద్వంద్వమును ప్రీతితో ధ్యానించుచు, వారి సాక్షాద్దర్శనము కలుగక పోవుటచే మిక్కిలియు దుఃఖించుచుండగా, చెలికత్తెలు వారిభగవత్ప్రీతికి మంగళాశాసనము చేయుచున్నారు.

17. సూత్రము న.

శ్రుతి. "అవాకీ అనాదరః"

తాత్పర్యము

అవాప్త సమస్త పరిపూర్ణకాముడగుటచే, ఎవరివలనను, ఎప్పటికిన్ని తనకు ఏవిషయమునను ఎట్టిసహాయము అవసరములేనందున సర్వేశ్వరుడు ఎవరితోను మాటలాడుట అవసరములేకుండ యుండును. ఎవరిపైనను తనకు సహాయము నిమిత్తమైన ఎట్టిఆదరణను లేకుండయుండును.

17. సూత్రము న.

తిరువాయ్ మొళి. ౩. ౫. ౫.

ఆదియంశోది

పా. శాదుశనత్తైనలియుం కంజనై చ్చాదిప్పదఱ్కు—
ఆదియం శోది యురువై యఙ్గు వైత్తింగు ప్పిఱన్ద
వేదముదల్వానై ప్పాడి వీదిగళ్ తోఱుం తుళ్ళాదార్
ఓదియుణర్ంద వన్మున్నా వెన్శెవిప్పార్ మనిశరే॥

శాదుశనత్తై = సజ్జనులను
నలియుం = బాధించుచున్న
కంజనై = కంసుని
శాదిప్పతఱ్కు = శిక్షించుటకు
ఆది = సర్వ ప్రధానమైన
అం = అప్రాకృతమైన
శోది = తేజోరూపమైన
ఉరువై = దివ్యమంగళ విగ్రహమును
అంగు = ఆపరమపదమున
వైత్తు = ఉంచి
ఇంగు = ఈ భూలోకమున
పిఱంద = శ్రీకృష్ణుడై అవతరించిన
వేదముదల్వనై = వేదప్రతిపాద్యుని
పాడి = గానముజేసి
వీదిగళ్తోఱుం = ప్రతివీధిలోను
తుళ్ళాదార్ = నృత్యముజేయనివారలు
ఓది = అధ్యయనము జేసి
ఉణర్ందవన్ మున్నా = జ్ఞానులైనవారియెదుట
ఎన్శెవిప్పార్ = ఏమిజపించగలరు
మనిశరే = అట్టివారుమానవులేనా?

తాత్పర్యము.

మానవుడై నందులకు సజ్జనకంటకుడైన కంసాదుల సంహారమునకై శ్రీకృష్ణుడై తరించిన పరమపదనాథుని భక్తిపరవశతచే పాడుచు నృత్యము చేయుటయేగాని అధ్యయన జపాదులు మాత్రమే కాదుసుమా!

21 సూత్రమున.

తిరువాయ్ మొళి. ౮. ౮. ౨.

అడియేనుళ్ళాన్.

పా. అడియేనుళ్ళాన్ ఉడలుళ్ళాన్ అండత్తకత్తాన్ పుఱత్తుళ్ళాన్।
పడియేయిదు వెన్ఱు ఉరైక్కలాంబడియ నల్లన్ పరంపరన్।
కడిశేర్ నాత్తత్తుళ్ళాలై యిన్బ తున్బక్కళి నేర్మై।
ఒడియా విన్బ ప్పెరుమైయోన్ నుణర్విల్ ఉంబరొరువనే॥

అండత్తు = అండాంతర్వర్తులైన సమస్తమందు
అకత్తాన్ = అంర్యామియై యున్నట్టియు
పుఱత్తు = అండాత్ బహిర్భూత సకలమందు
ఉళ్ళాన్ = అంతర్యామియైయున్నట్టియు
పడియే = ఆయన స్థితి
ఇదు = ఇట్టిది
ఎన్ఱు = అని
ఉరైక్కలాంబడియన్ = చెప్పజాలినరీతినిగలవాడు
అల్లన్ = కాడు
పరంపరన్ = పరాత్పరుడైనవాడు
కడిశేర్ = శ్లాఘ్యతగల
నాత్తం = పరిమళముగల
తుళ్ళాలై = తేసెయనుభవముగల
తున్బక్కళి = దుఃఖరహితమైన
ఇన్బం = ఆనందముయొక్క
నేర్మై = సారాంశ భూతుడున్ను
ఒడియా = విచ్ఛేదరహితమైన
ఇన్బ ప్పెరుమైయోన్ = ఆనందాతిశయముగల వాడున్ను
ఉణర్విల్ = జ్ఞానమందు
ఉంబర్ = గొప్పవాడున్ను
ఒరువన్ = అద్వితీయుడున్ను అయినసర్వేశ్వరుడు
అడియేన్ = దాసునియొక్క
ఉళ్ళాన్ = హృదయమందున్నాడు
ఉడలుళ్ళాన్ = శరీరమందున్నాడు

తాత్పర్యము.

సమస్త అండములలోను లోపల-బయటను కూడ సర్వగతుడై వ్యాపించి యున్నట్టియు, నిరుపమానుడైనట్టియు, పరాత్పరుడైనట్టియు సర్వేశ్వరుడునిరతిశయానందయుక్తుడై నాహృదయము నందును, శరీరమునందునుకూడ వాసమును జేయుచున్నాడు.

21 సూత్రమున.

తిరువాయ్ మొళ్ళి. ౮. ౩. ౭.

ఎన్నదావి

ఎన్నతావి మేలైయాయ్ ఏర్కొళేళులకముం।
తున్ని ముత్తుమావినిన్ఱ శోతిఙానమూర్తియాయ్।
ఉన్న తెన్నతావియుం ఎన్నతున్నతావియుం।
ఇన్నవణ్ణమేనిన్ఱాయ్ ఎన్ఱురైక్కవల్లనే॥

ఎన్నతు = నా యొక్క
ఆవి = ఆత్మయొక్క
మేలైయాయ్ = మీద నివసించువాడవై
ఏర్కొళ్ = ఉజ్వలమైన
ఏళులకముం = ఏడులోకములను
తున్ని = వ్యాపించి
ముత్తుమావినిన్ఱ = అన్నింటిలోను ఆత్మరూపుడవైయున్న
శోతి = ప్రకాశించుచున్న
ఙానమూర్తియాయ్ = జ్ఞానస్వరూపుడవైన ఓ శ్రియఃపతీ
ఉన్నతు = నీయాధీనమున
ఎన్నతావియుం = నా ప్రాణమున్ను
ఎన్నతు = నా యాధీనమున
ఉన్నతావియుం = నీ ప్రాణమున్ను
ఇన్నవణ్ణమే = ఈవిధముగ యున్నవాడవై
నిన్ఱాయ్ = ఉన్నావు
ఎన్ఱు = అని
ఉరైక్క వల్లనే = చెప్పశక్తిమంతుడనుగాను

తాత్పర్యము.

నాకు ఆత్మభూతుడవై సమస్తలోకములకు ఆత్మగ వ్యాపించియు యున్న తేజోరూపుడవై జ్ఞానస్వరూపుడవైన ఓ శ్రియఃపతీ! నిన్ను వదలి నేను జీవించ జాలను. నన్ను వదలి జీవించజాలవు. ఇట్టినిన్ను నేను వర్ణించ సమర్థుడనుగాను.

21. సూత్రిమున

తిరువాయ్‌మొழி. ౧౦. ౧౦. ౬.

"ఎన్నదావి"

ఎనక్కారావముతాయ్ ఎనదావియై యిన్నుయిరై
మనక్కారామైమన్ని యుండిట్టాయ్ యినియుండొழியాయ్
పునక్కాయానిఱత్త పుండరీకక్కణ్ శెంగనివాయ్
ఉనక్కేఱ్కుం కోల మలర్ ప్పావైక్కు అన్పా ఎన్నంబేయో॥

ఎనక్కు = నాకు
ఆరావముతాయ్ = అతృప్తామృతస్వరూపుడవై
ఎనదు ఆవియై = నా శరీరమును
ఇన్నుయిరై = ఇందలి ఆత్మను
మనక్కు = మనస్సునకు
ఆరామై = తృప్తిలేనటుల
మన్ని = అమరియుండి
ఉండిట్టాయ్ = అనుభవించితివి
యిని = ఇంకను
ఉండొழியాయ్ = అనుభవించుమా
పునక్కాయ = రెల్లుపుష్పముయొక్క
నిఱత్త = వర్ణముగలిగి
పుండరీక = పద్మములవంటి
కణ్ = నేత్రములు గలిగి
శెంకని = ఎఱ్ఱని దొండపండువంటి
వాయ్ = అధరోష్ఠముగలిగి
ఉనక్కేఱ్కుం = నీకు తగియున్న
కోల = సుందరమైన
మలర్‌పావైక్కు = పద్మపుత్రికయైన లక్ష్మికి
అన్పా = ప్రియుడవై
ఎన్నంబేయో = నాయందుప్రీతికలిగియుంటివే

తాత్పర్యము

శ్రీదేవియందును, నాయందును మిక్కిలి ప్రేమగలవాడవై ఆమెతోకూడ నాశరీరమందును, ఆత్మయందును కూడ నిత్యనివాసము జేయుచున్న ఓ శ్రియః పతీ! ఇకమీదకూడ నన్ను విడువకుండగ యిటులనే యుండుమా!

21. సూత్రమున

"ఎన్నుయిర్"

ఇన్నుయిర్ చ్చేవలుం నీరుం కూవిక్కొండింగె త్తనై।
ఎన్నుయిర్ నోవ మిళ్త్తేల్మిన్ కుయిల్ పేడై కాళ్।
ఎన్నుయిర్ క్కణ్ణపిరానై నీర్ వరక్కూవుకిలీర్।
ఎన్నుయిర్ కూవిక్కొడుప్పార్క్కుం ఇత్తనై వేండుమో॥

కుయిల్ పేడై కాళ్ = ఓ ఆడకోకిలలారా!
ఇన్ ఉయిర్ = మిక్కిలిప్రాణభూతములైన
శేవలుం = మీ మొగపక్షియు
నీరుం = మీరున్ను
కూవిక్కొండు = కూయుచు
ఇంగు = ఇచ్చట
ఎత్తనై = ఎంతగనో
ఎన్ ఉయిర్ = నా ప్రాణములు
నోవ = బాధపడునటుల
మిళ్త్తేల్మిన్ = ధ్వనిచేయకుడు
ఎన్ ఉయిర్ = నాకాత్మభూతుడైన
కణ్ణప్పిరానై = శ్రీకృష్ణుని
నీర్ = మీరు
వరక్కూవుకిలీర్ = వచ్చునటుల పిలువజాలకున్నారు
ఎన్ ఉయిర్ = నా ప్రాణములను
కూవి = అపహరించి
కొడుప్పార్క్కుం = ఇచ్చువారికిని
ఇత్తనై = ఇంతఅట్టహాసము
వేండుమో = కావలయునా?

తాత్పర్యము

ఓ ఆడ కోకిలలార! మీరు మీమొగపక్షులతో కలిసి ఆనందముతో కూయుచున్న ధ్వనులు నన్ను మిక్కిలియు బాధించుచున్నవి- నన్ను నాకాత్మయగు శ్రీకృష్ణునితో చేర్చజాలని మీకింత అట్టహాస ధ్వనులు బాగుండలేదు.

21. సూత్రమున

పెరియాళ్వార్ తిరుమొళి ౫. ౨. ౧౦.

"అరవిందప్పావైయుం తానుం అగంబడి వందు పుగుందు"

పా. అరవత్త మళియినోడు మర్రుగియ పార్కడలోడుం।
అరవిందప్పావైయుం తానుం అగంబడి వన్దు పుగున్దు।
పరవైత్తిరై పల మోద ప్పళ్ళికొళ్ గిన్న పిరానై।
పరవుకిన్రాన్ విట్టుశిత్తన్ పట్టినం కావల్ పొరుట్టే॥

అరవత్తు = ఆదిశేషుడను
అమళియినోడుం = పడకతోను
అర్రుకియ = అందమైన
పార్కడలోడుం = పాలసముద్రముతోను
అరవింద పావైయుం = పద్మనివాసిని యగులక్ష్మీ దేవితోను
తనుం = స్వయముగ తానున్ను
అకంబడి = దాసులతో కూడ
వందు = వచ్చి
పుగుందు = నామనస్సులోకి ప్రవేశించి
పరవైత్తిరై = సముద్రపు అలలు
పల = అనేకములు
మోద = ధ్వనించుచుండగ
పళ్ళికొళ్కిన్ర = పవళించియున్న
పిరానై = ఉపకారుడైన సర్వేశ్వరుని
విట్టుశిత్తన్ = పెరియాళ్వార్లు
పట్టినం = తమశరీరమును
కావల్ పొరుట్టు = రక్షపెట్టునిమిత్తమై
పరవుకిన్రాన్ = మంగళాశాసనము చేయుచున్నారు

తాత్పర్యము.

పెరియాళ్వార్ల భక్తికి మెచ్చి సర్వేశ్వరుడు తనపడకయగు ఆదిశేషునితోను, పాల సముద్రముతోను, లక్ష్మీపిరాట్టితోను, దాసవర్గముతోను, వచ్చి వారిహృదయమున స్థిర నివాసముగ వసించగా ఈఉపకారమునకు మరింత ప్రీతులై పెరియాళ్వార్లు పెరుమాళ్లను యిటులవహించిన తమ శరీరమునకు పల్లాండు పాడుచున్నారు.

21. సూత్రమున.

మొ॥— తిరుమాలై. ౧౬. పా.

పుందియిల్ పుగుందు తన్బాల్ ఆదరం పెరుగవైత్త అళ్గన్

పా. శూదనాయ్ కళ్వనాగి త్తూర్తరో డిశైన్ద కాలం
మాదరార్ కయల్కళెన్నుం వలైయుళ్ పట్టళ్లున్దు వేన్నై.
పోదరే ఎన్ఱు శొల్లి పున్దియిల్ పుగున్దు తన్బాల్
ఆదరం పెరుగవైత్త అళ్గన్ నూర రజ్గమన్ఱే॥

శూదనాయ్ = నాస్తికుడనై
కళ్వనాగి = ఆత్మాపహారినై
తూర్తరోడు = ధూర్తులతో
ఇశైందకాలం = చేరి తిరుగుసమయమున
మాదరార్ = స్త్రీలయొక్క
కయల్కళెన్నుం = నేత్రములను
వలైయుళ్ = వలలో
పట్టు = పడి
అళ్లుందువేనై = మునిగియున్న నన్ను
పోదరే = దగ్గఱకురండీ
ఎన్ఱు = అని
శొల్లి = చెప్పి
పుందియిల్ = మనస్సున
పుగుందు = ప్రవేశించి
తన్బాల్ = తనపట్ల
ఆదరం = ఆదరణను
పెరుగవైత్త = పెంపొందించిన
అళ్గన్ = సుందరుడైనస్వామి
ఊర్ = వేంచేశియున్న ఊరు
అరంగం అన్ఱే = శ్రీరంగమేకదా!

తాత్పర్యము

నేను భగవంతుని, వేదశాస్త్రములను, లేవని పలుకుచు, దేహామే ఆత్మయని తలచి, దుష్టులతో స్నేహాము కలవాడనై స్త్రీలోలుడనై తిరుగుచుండగా, నాయందు దయతలచి తన దివ్య సుందర విగ్రహామును నాకుజూపించి నన్నాకర్షించి నామనస్సున ప్రవేశించి తనపైనాకు భక్తిని అభివృద్ధిపరచిన సుందరమైన స్వామి శ్రీరంగమున వేంచేశియున్నాడు.

22. సూత్రము న

ఇయర్పా ౧. తిరువన్దాది. ౭౭ పా.

తమరు గందదు ఎవ్వురువం అవ్వురువం తానే
తమరుగందదు ఏప్పేర్ మత్తప్పేర్॥
తమరుగందదెవ్వణ్ణం శిన్ది త్తిమైయా తిరుప్పరే
అవ్వణ్ణమాళ్లి యానామ్॥

ఆళ్లియాన్ = చక్రధరుడైన సర్వేశ్వరుడు
తమర్ — తమభక్తులు
ఉకందదు = సంతోషించునది
ఎవ్వురువం = ఏవిగ్రహ స్వరూపమో
అవ్వురువం = అట్టిస్వరూపము
తానే = స్వయముగానే
ఆం = అగును
తమర్ = తమభక్తులు
ఉకందదు = సంతోషించునట్టిది
ఎప్పేర్ = ఏ తిరునామమో
మత్తు = మరియు
అప్పేర్ = ఆ తిరునామము
ఆం = ధరించినవాడగును
తమర్ = తమభక్తులు
ఉకందదు = సంతోషించునట్టి
ఎవ్వణ్ణం = ఏవిధానమున
శిందిత్తు = ధ్యానించుచు
ఇమైయాత + ఇరుప్పరే = ఏకాగ్రచిత్తులై యుందురో
అవ్వణ్ణం = ఆ విధానముగనే
తాం = తానుస్వయముగ
ఆం = అగును

తాత్పర్యము

తమభక్తులు ఏస్వరూపమును ఏనామమును ఏవిధానమును కోరుదురో సర్వేశ్వరుడు తానే స్వయముగ భక్తులను సంతోషపెట్టుటకై ఆస్వరూప - నామ - విధానముల దాల్చి వర్తించుచుండును.

29. సూత్రమున

ఇయర్పా. పెరియ తిరుమడల్. ౧౭. పా.

ఉళ్దెన్నిల్ మన్నుం కడుం కదిరోన్ మండలత్తి నన్నడువుళ్
అన్నదోర్ ఎల్లైయిన్ ఊడు పోయ్ - వీడెన్నుం
తొన్నెరిక్కణ్ శెన్నారై చ్చొల్లు మిన్గళ్॥

ఉళతు = మోక్షమనునది ఉన్నది
ఎనిల్ = అనినచో
మన్నుం = నిత్యమై
కడుం = తీక్ష్ణమైన
కదిరోన్ = సూర్యునియొక్క
మండలత్తిన్ = మండలమందలి
నల్ = విలక్షణమైన
నడువుళ్ = మధ్యమందున్న
అన్నదు = అటువంటి
ఒర్ = అద్వితీయమైన
ఎల్లైయిల్ = హద్దు (ద్వారము) యొక్క
ఊడు = మధ్యనుండి
పోయ్ = వెళ్లి
వీడుఎన్నుం = మోక్షము అను
తొల్ = అనాదియైన
నెరిక్కణ్ = ప్రాప్యమైన దేశమునకు
శెన్నారై = వెళ్ళినవారిని
శొలుమిన్గళ్ = చెప్పండి.

తాత్పర్యము.

పురుషార్థములలో నాలుగవ పురుషార్థముగ మోక్షమున్నదనియు, అదినిత్యమైనదనియు దానిని ముక్తులు సూర్యమండలముద్వారా భేదించుకొని మధ్యనుండి పోవుదురని చెప్పుదురే. అట్టిదో అనుభవించినవారెవరైన చెప్పిరాయని తిరుమంగై యాళ్వార్లు ప్రశ్నించుచున్నారు.

29. సూత్రము న

తిరువాయ్ మొழி. ౧౦. ౯. ౮.

ముడియుడై వానవర్గళ్ ముఱై ముఱై ఎదిర్కొళ్ళ

పా. కుడియడియార్ ఇవర్ కోవిందం తనక్కెన్ఱు।
ముడియుడై వానవర్ ముఱై ముఱై యెదిర్కొళ్ళ।
కొడి యణినెడు మదిళ్ కోపురం కుఱుగినర్।
వడివుడై మాదవన్ వైకుందం పుగవే॥

ఇవర్ = వీరు
కోవిందంతనక్కు = శ్రీకృష్ణునికి
కుడి + అడియార్ = వంశపరంపరాదాసులు
ఎన్ఱు = అని
ముడియుడై = కిరీటముగల
వానవర్ = నిత్యసూరులు
ముఱై ముఱై = క్రమ క్రమముగా
ఎదిర్కొళ్ళ = ఎదురువెళ్ళిస్వాగత మిచ్చుచుండగా
వడివు + ఉడై = శరీరసౌందర్యము విజృంభించిన
మాదవన్ = శ్రియఃపతి యొక్క
వైకుందం = శ్రీవైకుంఠమును
పుగ = ప్రవేశించుటకై
కొడి = ధ్వజములచే
అణి = అలంకృతమైన
నెడు = దీర్ఘమైన
మదిళ్ = ప్రాకారములుగల
కోపురం = గోపురములను
కుఱుగినర్ = సమీపించిరి

తాత్పర్యము

ముక్తులు వైకుంఠమునకు వెళ్ళుసమయమున నిత్యసూరులు వీరిని క్రమప్రకారముగ ఎదుర్కొనిస్వాగతముల నిచ్చుచు ధ్వజములతో ప్రకాశించు గోపురము వద్దకు తీసుకొనివెళ్లిరి

29. సూత్రము: స

తిరువాయ్ మొళి. ౨. ౯. ౧౦.

ఒళిక్కొండ శోదియుమాయ్.

కళిప్పుంకవర్వు మత్తు ప్పిఱప్పు ప్పిణిమూప్పిఱప్పత్తు।
ఒళిక్కొండ శోతియుమాయ్ ఉడన్ కూడువ తెన్రుకొలో।
తుళిక్కిన్ఱ వానిన్నిలం శుడరాళి శంగేంది।
అళిక్కిన్ఱ మాయప్పిరాన్ అడియార్కళ్ కుళ్ంగళై యే॥

కళిప్పుం = విషయానందమును	శుడర్ = ఉజ్వలమైన
కవర్వుం = దుఃఖమును	ఆళి = చక్రమును
అత్తు = పోగొట్టుకొని	శంఖు = శంఖమును
పిఱప్పు = జన్మమును	ఏంది = ధరించి
పిణి = వ్యాధినిని	అళిక్కిన్ఱ = రక్షించుచున్న
మూప్పు = ముదిమిని	మాయప్పిరాన్ = ఆశ్చర్యభూతుడైన సర్వేశ్వరుని యొక్క
ఇఱప్పు = మరణమును	అడియార్కళ్ = దాసులయొక్క
అత్తు = పోగొట్టుకొని	కుళాంగళై = సమూహములను
ఒళిక్కొండ = ప్రకాశించుచున్న	ఉడన్ = ఒద్దికతో
శోతియుమాయ్ = తేజోవిగ్రహముగలవాడనై	కూడువదు = చేరునది
తుళిక్కిన్ఱ = వర్షించుచున్న	ఎన్రుకొలో = ఎప్పుడో
వాన్ = ఆకాశమును	
ఇన్నిలం = ఈ భూమినిన్ని	

తాత్పర్యము

సుఖ – దుఃఖ – జన్మ – రోగ – జరా – మరణాదులు లేకుండగ అప్రాకృత దివ్య మంగళ విగ్రహ యుక్తుడనై శంఖచక్రధరుడై లోకరక్షకుడైన సర్వేశ్వరుని భక్తుల గోష్ఠి తోజేరి ఎపుడు ఆనందించ గలనా యని నమ్మాళ్వార్లు ఆర్తిపడుచున్నారు.

29. సూ త్ర ము న.

తి రు వా య్ మొ ళ్లి. ౭. ౭. ౧౦.

కుళ్లి మిత్తేవర్ కుళ్లంగళ్ కైతొళ్లి.

కళియ మిక్కతోర్ కాదలివళెన్ఱు అన్నైకాణకొడాళ్।
వళువిల్ కీర్త్తి తిరుక్కుఱుంగుడి నంబియైనాన్ కండపిన్॥
కుళుమి త్తేవర్ కుళాంగళ్ కైతొళ చ్చోతివెళ్ళ త్తినుళ్ళే।
ఎళువతోరురు వెన్నెఞ్జుళ్ ఎళుమారొక్కుం అఱివరితే॥

ఇవళ్ = ఈమె
కళియమిక్కతు = మిక్కిలి అతిశయించిన
ఓర్ = అద్వితీయమైన
కాదల్ = ప్రేమకలది
ఎన్ఱు = అని
అన్నై = తల్లి
కాణకొడాళ్ = (దేనిని) చూడనివ్వదు
వళువు + ఇల్ = నాశనములేని
కీర్త్తి = కీర్తిగల
తిరుక్కుఱుంగుడి నంబియై = తిరుక్కుఱుంగుడిలోనున్న సుందరపరిపూర్ణస్వామిని
నాన్ = నేను

కండపిన్ = సేవించినపిమ్మట
కుళుమి = గుంపులుగనున్న
తేవర్కుళాంగళ్ = దేవతా సమూహములు
కైతొళ = ఆశ్రయించుచుండ
చోతివెళ్ళత్తినుళ్ళే = కాంతి ప్రవాహమధ్యమందు
ఎళువదు = ప్రకాశించుచున్న
ఓర్ = విలక్షణమైన
ఉరు = దివ్యమంగళ విగ్రహము
ఎన్నెంజుళ్ = నామనస్సునందు
ఎళుం = ప్రకాశించుచున్నది
ఆరుక్కుం = ఎవరికిన్ని
అఱివరితే = తెలిసికొన శక్యముకాదు

తా త్ప ర్య ము

ఆళ్వారునాయకిని తల్లిగారి నిర్బంధమును గూర్చి చెలులతో చెప్పుచున్నారు. ఓయీ చెలులారా! నేను ఏదో విలక్షణమైన ప్రేమపిచ్చిలో పడియున్నానని భయపడి తల్లిగారు నన్ను ఎచ్చటికి కదలనివ్వరు దేనిని చూడనివ్వరు. నిత్యసూరులు గుంపులు గుంపులుగ జేరి నిత్యము సేవించుచుండగా తేజోప్రవాహమధ్యమందు ఉజ్వలుడై ప్రకాశించుచుండెడి దివ్యమంగళవిగ్రహయుక్తుడైన తిరుక్కురుం గుడిలోని సుందరపరిపూర్ణుని నేను సేవించిన పిమ్మట ఇక ఆ రూపము నామనస్సునుండి పోవుటలేదు. భక్తిలేనివారికి ఈ విషయము తెలియజాలదు.

29. సూత్రము న

తిరువాయ్ మొళి. ౫. ౫. ౧౦.

<u>కుళుమిత్తేవర్ కుళాంగళ్.</u>

కళియమిక్కొడోర్ కాదలళివళెన్నై కాణకొడాళ్।
వళివిల్ కీర్తి త్తిరుక్కుఱుంగుడి నంబియై నాన్ కండపిన్।
కుళుమిత్తేవర్ కుళాంగళ్కై తొళచ్చోతి వెళ్ళత్తినుళ్ళే।
ఎళువదోరురువెన్నెంజుళ్ళెళు మాఱ్క్కుమఱివరిదే॥

కళియమిక్కొతు = మిక్కిలి వృద్ధిబొందిన
ఓళ్ = అద్వితీయమైన
కాతల్ = ప్రేమవగలది
ఇవళ్ = ఈమె
ఎన్ఱు = అని
ఎన్నై = నన్ను
కాణకొడాళ్ = చూడనివ్వకు
వళువు + ఇల్ = నాళనములేని
కీర్తి = కీర్తిగల
తిరుక్కుఱుంగుడినంబియై = తిరుక్కురుంగుడియందు వేంచేశియున్న సుందరపరిపూర్ణుని
నాన్ = నేను
కండపిన్ = దర్శించినపిమ్మట
కుళుమి = గుంపులుగజేరిన
దేవర్ కుళాంగల్ = దేవతాసమూహములు
కైతొళ = చేతులెత్తిసేవించునటుల
చోతివెళ్ళతిన్ ఉళ్ళే = తేజోప్రవాహమున
ఎళువతు = ప్రకాశించుచున్న
ఓర్ = అద్వితీయమైన
ఉరు = దివ్యమంగళవిగ్రహము
ఎన్నెంజుళ్ = నామనస్సున
ఎళుం = ప్రకాశించుచున్నది
ఆర్క్కుం = భక్తిలేనియితరులకు
అఱివరితు = తెలిసికొనశక్యముకాదు

తాత్పర్యము

ఆళ్వారునాయికకు భగవత్ప్రీతి హెచ్చినదని తల్లిగారు ఆమెను వీధిలోనికి కూడవెళ్ళనిచ్చుటలేనప్పుడు, ఆతిరుక్కురుంగుడి సుందరపరిపూర్ణుడు దివ్యదీప్తప్రకాశమానవిగ్రహుడై నిత్యసూరి సేవితుడై నామనస్సులోనే సాక్షాత్కరించుచున్నాడు. భక్తిలేకపోవుటచే మీకు కనుపించుటలేదు, అని అనుచున్నారు.

38 సూత్రమున

తిరువాయ్మొ ౨. ౩. ౩. ౯.

ఓయు మూప్పు పిఱ పిఱప్పు పిణి

వీయుమాఱు శెయ్వాన్ తిరువేంగడత్తాయన్ నాళ్ మలరాం అడిత్తామరై,
వాయుళ్ళుం మనత్తుళ్ళుం వైప్పార్గట్కే॥

నాళ్ + మలర్ + అం = నద్యోవికసితమైన
అడి + త్తామరై = పాదపద్మములను
వాయుళ్ళుం = వాక్కునందును
మనత్తుళ్ళుం = మనస్సునందును
వైప్పార్ కట్కు = ఉంచుకొనువారలకు
తిరువేంగడత్తు = తిరుపతి యందువేంచేసియుండు
ఆయన్ = శ్రీకృష్ణుడు
ఓయుం = బలహానిని కలిగించు
మూప్పు = ముసలి తనమును
పిఱప్పు = పుట్టుకను
ఇఱప్పు = మరణమును
పిణి = వ్యాధులను
వీయుమాఱు = నశించునటుల
శెయ్వాన్ = చేయును

తాత్పర్యము

తిరువేంగడ ముడియానుని మనోవాక్కాయములచేఆశ్రయించిన వారలకు సాంసారిక జన్మ జరామరణ వ్యాధి దుఃఖములు అవంతట అవియే నశించును.

38 సూ త్ర ము న

తి రు వా య్ మొ ళి. ౬. ౧౦. ౧౦.

తిరువేంగడత్తానే, పుగలొన్రిల్లా వడియేన్,

అగలగిల్లేన్ ఇఱైయుమెన్రు అలర్ మేల్ మంగై యుఱైమార్ బా!
నిగరిల్ పుగళాయ్ ఉలగమూన్రుడై యాయ్ ఎన్నైయాళ్వానే!
నిగరిల్ అమరర్ మునిక్కణంగళ్ విరుమ్బుం తిరువేంగడత్తానే!
పుగలొన్రు యిల్లా వడియేన్ ఉన్నడిక్కీళ్ అమర్ందుపుగుందేనే॥

ఇఱైయుం = క్షణమాత్రమైనను
అగల + కిల్లేన్ = విశ్లేషించి + ఉండజాలను,
ఎన్రు = అనునట్టి
అలర్ మేల్ = పద్మము మీదవసించు
మంగై = లక్ష్మీదేవి
ఉఱై = నిత్యనివాసముజేయు
మార్ బా = వక్షస్థలముగలవాడా!
నిగర + ఇల్ = సాటి లేని
పుగళాయ్ = కల్యాణగుణములుగలవాడా!
ఉలగం మూన్రుం = లోకత్రయమును
ఉడైయాయ్ = గలవాడా!
ఎన్నై = నన్ను
ఆళ్వానే = ఏలుకొనువాడా!
నిగరిల్ = సాటిలేని
అమరర్ = దేవతలున్ను
మునిక్కణంగళ్ = మునిగణములున్ను
విరుంబుం = ఆదరించునట్టి
తిరువేంగడత్తానే = శ్రీవేంకటాచలపతీ
పుగల్ = రక్షణోపాయము
ఒన్రు = ఒకటికూడా (ఏదియు)
ఇల్లా = లేనట్టి
అడియేన్ = దాసుడను
ఉన్ అడి కీళ్ = నీపాదములక్రింద
అమర్ందు = రేఖలవలె అమరియుండి
పుగుందేన్ = ప్రవేశించితిని (ఆశ్రయించితిని)

తా త్ప ర్య ము

లక్ష్మీదేవి నిత్యవాసము జేయువక్షస్థలముగలవాడా! కల్యాణ గుణవిశిష్టుడవైన జగత్కారణుడా! దేవాదిదేవుడవైన ఓ తిరువేంగడముడియానే! నీవుతప్ప యితరరక్షణోపాయములు వేనిని లేని అగతికుడను. నీపాదములశరణు జొచ్చుచున్నాను. రక్షించుమా!

38. సూత్రిమున

తిరువాయ్ మొழி. 3. 3. ౬.

వేంగడత్తుఱై వార్కు నమః.

పా. వేంగడంగళ్ మెయ్మేల్ వినై ముత్తవుం।
తాంగళ్ తంగళ్కు నల్లనవే శెయ్వార్।
వేంగడత్తుఱై వార్కు నమోవెన్న।
లాంగడమై అదు శుమందార్గట్కే॥

వేంగడత్తు = తిరుమలయందు
ఉఱై వార్కు = నిత్యవాసముచేయుస్వామికి
నమః = నమస్కారము
ఎన్నలాం = అనుటయే
కడమై = (చేతనునికి) చేయవలశినకృత్యము
అదు = అట్టికృత్యమును
శుమందార్కట్కే = వహించినవారలకు
కడంగళ్ = ఋణరూపమైన పూర్వపుపాపములున్ను
మేల్వినై = ముందురాబోవు పాపములు
ముత్తవుం = సమస్తపాపములు
వేం = నశించును
మెయ్ = సత్యము
తాంగళ్ = ఇట్టిభగవదాశ్రితులు
తంగళ్కు = తమకు
నల్లనవే = మంచిపనులనే
శెయ్వార్ = చేసికొందురు

తాత్పర్యము

తిరువేంగడముడియానునకు దాసుడననుచు నమస్కరించినచాలును. అట్టివారి పాపము లన్నియు నశించగలవు. వారు ఉజ్జీవించగలరు.

38. సూత్రమున

తిరువాయ్ మొఴి. ౬. ౯. ౯.

పలనీ కాట్టి పడుప్పాయో.

అవితిగైక్క-వైవర్ కుమక్కుం శిత్తిన్బమ్।
పావియేనై పలనీకాట్టిప్పడుప్పాయో।
తావి వైయ్యంకొండ తడన్దామరైకళ్కే।
కూవిక్కొళ్ళుం కాలం ఇన్నముంకురుగాదో॥

అవి = మనస్సు
తిగైక్క = భ్రమించునటులను
ఐవర్ = పంచేంద్రియములు
కుమక్కుం = బాధించునట్టులను
శిత్తు = స్వల్పములైన
ఇంబం = సుఖములను
పల = అనేకములను
నీ = నీవు
కాట్టి = చూపించి
పావియేనై = పాపిష్ఠుడనైననన్ను
పడుప్పాయో = పాడుజేసెదవా
తావి = కొలిచి
వైయ్యం = భూమిని
కొండ = స్వీకరించిన
తడం = విశాలమైన
తామరైకళ్కే = పాదపద్మములవద్దకు
కూవిక్కొళ్ళుం = పిలిపించుకొను
కాలం = కాలము
ఇన్నముం = ఇంకను
కురుగాదో = సమీపించలేదా

తాత్పర్యము

మనస్సు నాకర్షించు ఈ సాంసారిక సుఖభ్రాంతులలో నన్నుయింకనుఉంచితివే, నీపాద పద్మములవద్దకు వెంటనే చేర్చుకొనుమా! ఆలసించకుమా! అని నమ్మాళ్వార్లు సర్వేశ్వరుని ప్రార్థించుచున్నారు.

38. సూత్రమున

తిరువాయ్మొళి. ౬. ౯. ౮.

ఇన్నంకెడుప్పాయో.

పా. అఱివిలేనుక్కరుళా యఱివారుయిరానాయ్।
వెఱికొళ్ శోదిమూర్త్తి యడియేనెడుమాలే।
కిఱిశెయ్దెన్నై పురత్తిట్టిన్నమ్ కెడుప్పాయో।
పిఱిదొన్ఱఱియా వడియే నావితికైక్కవే॥

అఱివు = జ్ఞానమును
ఇలేన్ = లేనివాడను
ఎనక్కు = నాకు
అరుళాయ్ = నీకటాక్షమునుకృపజేయుమా
అఱివార్ = జ్ఞానవంతులను
ఉయిరు ఆనాయ్ = ఆత్మగాగలవాడా!
వెఱికొళ్ = పరిమళించు
శోదిమూర్త్తి = తేజోస్వరూపుడా!
అడియేన్ = దాసునియందు
నెడుమాలే = దీర్ఘవ్యామోహముగలవాడా!
కిఱిశెయ్దు = ఏదో ఉపాయమునుజేసి
ఎన్నై = నన్ను
పురత్తిట్టు = బ్రిహ్మవిషయప్రవణునిజేసి
ఇన్నం = ను
కెడుప్పాయో = చెడగొట్టెదవా!
అడియేన్ = దాసునియొక్క
ఆవి = మనస్సు
తికైక్క = భ్రమించుటకు
పిఱిదు = నీకంటె యితరమైన ఉపాయమును
ఒన్ఱు = ఒకదానిని
అఱియాన్ = ఎఱుగను

తాత్పర్యము

ఓశ్రియఃపతి! నిన్నుతప్ప మఱేయుపాయమును ఎఱుగను. నిన్ను ఆకర్షించుటకున్ను ఎట్టి జ్ఞానమును లేనివాడను. బాహ్యవిషయములలో పడవేయకుండగ కేవల నీనిర్హేతుక కటాక్షముచేతనే దాసుని రక్షించుమా.

38. సూత్రము న

పెరియాళ్వార్ తిరుమొళి. ౫. ౩. ౭.

<u>ఇక్కరై ఏఱి ఇళై త్తిరుందేన్.</u>

పా. అక్కరై యెన్ను మనత్తక్కడలుల్ అళ్ంది యున్ పేరరుళాల్।
ఇక్కరై యేఱి యిళై త్తిరుందేనై యంజే లెన్ఱు కైకవియాయ్।
శక్కరముం తడక్కైకళుం కణ్గళుం పీదకవాడై యుడుం।
శెక్కర్ నిఱత్తు చ్చివప్పుడై యాయ్ తిరుమాలిరుంశోలై యెందాయ్॥

తాత్పర్యము

తా. ఓ స్వామీ! నీపరమ కృపవలన హద్దులేని మనస్సనే సముద్రమును నశింపజేసి ఈ దాసుని దిద్ది ప్రకాశింపజేసి చక్రము, ఆజానువిలంబి చతుర్బాహువులు, తామర రేకుల వలె విశాలమైన నేత్రములు, దివ్యపీతాంబరముతో తిరుమాలిరుంజోలై యను దివ్య దేశములో వేంచేసియున్న నాతండ్రీ! నిత్యకైంకర్యమును కటాక్షింపుమా!

38. సూత్రము న

తిరువాయ్మొళి, ౧౦. ౧౦. ౭

తిరువాణై నిన్నాణై కండాయ్.

పా. మాయం శెయ్యేల్ ఎన్నై ఉన్ తిరుమార్వత్తు మాలై నంగై।
వాశంశెయ్ పూంగుళలాళ్ తిరువాణై నిన్నాణై కండాయ్।
నేశంశెయ్దు ఉన్నోడెన్నై ఉయిర్ వేఱిన్ఱి యొన్ఱాగవే।
కూశంశెయ్యాదు కొండాయ్ ఎన్నై క్కూవిక్కొళ్ళాయ్ వందన్దో॥

ఎన్నై = నన్ను
మాయంశెయ్యేల్ = మోసపుచ్చకుమా
ఉన్ = నీయొక్క
తిరుమార్వత్తు = దివ్యమైన వక్షస్థలమునకు
మాలై = మాలికవంటిదై
నంగై = పూర్ణురాలై
వాశంశెయ్ = పరిమళమును కలిగించు
పూ = రమ్యమైన
కుళల్ + ఆళ్ = శిరోజములుగల
తిరు = లక్ష్మీదేవితో
ఆణై = ఒట్టు (శపథము)
నిన్ = నీతో
కండాయ్ = చూడుమా (సుమా)

నేశంశెయ్దు = స్నేహముజేసి
ఉన్నోడు = నీతో
ఎన్నై = నన్ను
ఉయిర్ వేఱు ఇన్ఱి = ఆత్మ భేదము లేకుండునటుల
ఒన్ఱాగవే = ఒకటియే యగునటుల
కూశం శెయ్యాదు = సంకోచించకుండగ
కొండాయ్ = స్వీకరించితివి
ఎన్నై = నన్ను
వందు = నీవేవచ్చి
కూవిక్కొళ్ళాయ్ = పిలిపించుకొనుమా
అందో = అయ్యో (నీవేచేయుపనికి నేను నిర్బంధించుచున్నానే)

తాత్పర్యము

ఓ శ్రియఃపతి! ఇంతవరకు నన్ను నీదాసునిగ స్వీకరించి నాకుసాక్షాత్కరించి నన్ను కటాక్షించితివి. ఇకమీందకూడ నన్ను నీవువిడువకుండ నిత్యకైంకర్యమిచ్చి కటాక్షించుమా. నీతోడను లక్ష్మీదేవితోడను ఒట్టుపెట్టుచున్నాను.

౩౮. సూత్రము ౫

తిరువాయ్ మొళి. ౧౦. ౧౦. ౧.

ఇనినాన్ పోగలొట్టేన్

పా. మునియే నాన్ముగనే ముక్కణ్ణప్పా ఎన్ పొల్లా
కనివాయ్ తామరై కణ్ కరుమాణిక్కమే ఎన్ కళ్వా!
తనియేన్ ఆరుయిరే ఎన్ తలైమిశైయాయ్ వందిట్టు
ఇనినాన్ పోగలొట్టేన్ ఒన్ఱుం మాయం శెయ్యేల్ ఎన్నైయే॥

మునియే = సంకల్పముగలవాడవై
నాన్ముగనే = చతుర్ముఖరూపుడవై
ముక్కణ్ణప్పా = త్రినేత్రరూపుడవై
ఎన్ = నాయొక్క
పొల్లా = అనుభవించబడనట్టి
కని = దొండపండువంటి
వాయ్ = అధరోష్ఠమున్న
తామరై = తామరరేకులవంటి
కణ్ = నేత్రములున్న
కరుమాణిక్కమే = నీలమాణిక్యశరీరవర్ణుడా
ఎన్ = నాయొక్క
కళ్వా = అపహారకుడా!

తనియేన్ = ఒంటరియైన నాయొక్క
ఆరు ఉయిరే = పరిపూర్ణ ప్రాణభూతుడా!
ఎన్ = నాయొక్క
తలై మిశైయాయ్ = తలకుమీదుగా
వందిట్టు = నీవు సాక్షాత్కరించితివి
ఇని = ఇకమీద
నాన్ = నేను
పోగల్ ఒట్టేన్ = (నిన్ను) పోనివ్వను
ఒన్ఱుం = ఏవిధముగను
ఎన్నై = నన్ను
మాయం = మోసమును
శెయ్యేల్ = చేయకుమా.

తాత్పర్యము

ఓ బ్రహ్మ రుద్రాదుల కంతర్యామియైనవాడా! నీ దివ్యమంగళ విగ్రహముతో నాకు సాక్షాత్కరించి నన్ను ఆకర్షించితివి. ఇక నిన్ను వదలను. నన్నురక్షించుమా!

39. సూత్రమునన

తిరువాయ్ మొళి. ౫. ౮. ౮.

క్ళైవాయ్ తుంబం క్ళైయాదొ్ళివాయ్

పా. క్ళైవాయ్ తుబం క్ళైయాదొ్ళివాయ్క్ళైగణ్ మత్తిలేన్
వళ్వాయ్నేమిప్పడయాయ్ కుడైన్దక్కిడంద మామాయా!
తళ్రా వుడలమెనదావి శరిన్దు పోమ్బొదు
ఇళైయాదునదాళొరుఙ్గ ప్పిడుత్తుప్పోదవిళనీయే॥

తుంబం = దుఃఖములను
క్ళైవాయ్ = పోగొట్టుమా
క్ళైయాద ఒళివాయ్ = లేకపోగొట్టుటమానివేయుమా
క్ళైగణ్ = రక్షకులను
మత్తు = మరెవరిని
ఇలేన్ = లేనివాడను
వళ్వాయ్నేమిప్పడైయాయ్ = చుట్టును అంచులుగల సుదర్శనాయుధమును ధరించినవాడా!
కుడైందక్కిడంద = కుంభకోణమునపవళించియున్న
మా మాయా = అద్భుతసుందరాంగుడా!
దళరా = తల్లడించు
ఉడలం = శరీరమునుండి
ఎనదు = నాయొక్క
అవి = ప్రాణము
శరిందుపోంబోదు = చెదిరిపోవునపుడు
ఇళైయాదు = శ్రమపడకుండగ
ఉన = తాళ్ = నీపాదములను
ఒరుంగ = ఉపాయోపేయములుగ
పిడుత్తుప్పోత = ఆశ్రయించునటుల
నీ = నీవు
ఇళ = సంకల్పించుమా।

తాత్పర్యము

ఓ చక్రధారీ! కుంభకోణమందుపవళించియున్న సుందరాంగుడా! నీవు నాదుఃఖములను పోగొట్టినను సరే, లేక పోయినను సరే, నా ప్రాణములు శరీరమును విడుచునపుడు నిన్ను స్థిరముగ ధ్యానించునటుల మాత్రము కటాక్షించుమా!

40. మూత్తిమః న

నాచ్చియార్ తిరుమొళ్ళి. ౧౧. ౧౦.

వల్లపరిశు వరువిప్పరేల్ అదు కాంకుం.

శా. నల్లవెన్ తోழி నాకణైమిశై నంబరర్।
శెల్వర్ పెరియర్ శిఱుమానిడవర్ నాంశెయ్వ తెన్।
విల్లిపుత్తువై విట్టుశిత్తర్ తంగళ్ తేవరై।
వల్ల పరిశు వరువిప్పరేల్ అదుకాండుమే।

నల్ల ఎన్ తోழி = నామంచిచెలి!
నాకణైమిశై = ఆదిశేషునిపై యోగనిద్రజేయు
నంబరర్ = మనపరాత్పరుడు
శెల్వర్ = శ్రియఃపతియునైన
పెరియర్ = సర్వేశ్వరునికి
శిఱుమానిడవర్ = క్షుద్రమానవులమైన
నాం = మనము
శెయ్వతు = కటాక్షపాత్రులగుటకుచేయునట్టికార్యము
ఎన్ = ఏమున్నది
విల్లిపుత్తువై = శ్రీవిల్లిపుత్తూరునందువేంచేసియున్న
విట్టుశిత్తర్ = పెరియాళ్వార్లు
తంగళ్ = తమయొక్క
తేవరై = దేవుని
వల్లపరిశు = తగినట్టుల
వరువిప్పరేల్ = రప్పించినచో
అదు = అట్టివారికటాక్షమే
కాండుమే = మనకురక్షకమగునుసుమా.

తాత్పర్యము

శ్రియఃపతి కటాక్షమునకెట్టుల పాత్రుల మగుదుమూ యని చింతించు చెలికి శ్రీగోదాదేవిధైర్యము చెప్పుచున్నారు. శేషశాయియు, పరాత్పరుడును, శ్రియఃపతియైన సర్వేశ్వరుని క్షుద్రులమైన మనమెట్టుల యాకర్షింపగలము గాని. తండ్రిగారైన పెరియాళ్వార్ల సంబంధముచే కలిగిన భగవత్కటాక్షముచే మనము తరించగలము సుమా!

శ్రీరామాయణ తిథులు 0-2-0
రామాయణ గానము(వం. రంగాచార్యవిరచితం) 2-0-0
గోదాకళ్యాణము శ్లోకములు తాత్పర్యము 0-6-0
బ్రాహ్మణుల నేరమేమి 0-1-0
జీవాత్మతత్వము 0-1-0
బ్రహ్మకపాల శ్రాద్ధానంతరపిండప్రదాన విధానము 0-2-0
బదరీమహాత్మ్యము 0-4-0
బదరీమహాత్మ్యవైభవము ఆంధ్రానువాదము 0-8-0
విభీషణశరణాగతి (మందరవ్యాఖానముతో) 3-0-0
శ్రీరామానుజచరిత్ర 0-2-0
రామానుజ గురువరణము 0-12-0
శ్రీవాసుదాస జీవితనాటకము 1-0-0
భక్తరఘునాథ 0-6-0
శ్రీభక్తకల్ప ద్రుమశతకము 0-4-0
కుమారీహితచర్య 0-4-0
గురుపూజా విధానము 0-8-0
శ్రీవాసుదాసుస్తవము 0-3-0
శ్రీహరినామ మహిమాశతకము (తెలుగుతాత్పర్యముతో) 0-2-0
గోవింద దామోదర స్తోత్రము (తెలుగుతాత్పర్యముతో) 0-2-0
పతీహితచర్య 0-8-0
గోదాచతుశ్లోకి 0-2-0 82 వార్తలు 0-2-0
భగవద్గీతాగీతము 0-8-0 రామానుజదర్శనము 0-12-0
తిరుప్పావైమువ్వాయిరప్పడి 2-8-0
స్తుతిమాలికా 0-8-0
శ్రీమంగళాద్రి నృసింహస్తోత్రం 0-3-0
సప్తఋషీవ్యాఖ్యానము 0-2-0
* శ్రీవచనభూషణం సారసంగ్రహము 1-8-0
* శ్రీవిష్ణుపురాణం (సంస్కృత మూలం) 3-0-0

సంస్కృత గ్రంథములు

కొండూరి విద్వాన్ రామానుజాచార్యులవారి విరచితములు

శ్రీవిశిష్టాద్వైతవైభవము(తాత్పర్యముతో) 1-0-0
హనుమద్వైభవము 0-8-0
రంగరాజ వైభవము 0-6-0
రంగనాయకీ వైభవము 0-6-0
శ్రీవిష్ణుపాదాది కేశాంతస్తుతి 0-2-0
సుదర్శన వైభవము 0-4-0

శ్రీమాడా భట్టరు అప్పలాచార్యులవారి విరచితములు

వేదాచారనిర్ణయము 0-8-0 అరషాచారవిచారిణీ 0-6-0

పటములు

మూడురంగులలో, చాల అందమైనవి.

స్వరూపములు (తెంగల తిరుమణికాపు లేక వడగల తిరుమణికాపు, శంఖుచక్రములు - గరుడ హనుమద్విశిష్టములు)

22అం. 8అం. 0-12-0 20అం. 8అం. 0-8-0
10అం. 4అం. 0-2-0

రామానుజ 14అం. 10అం.
ఆండాళ్ళు ,,
మనవాళమామునులు ,,
యతిరాజసంపత్కుమారులు ,,
వేదాంతదేశికులు ,,
నమ్మాళ్వారులు ,,
శ్రీకృష్ణసారథ్యం ,,
శేషశాయి (రంగమన్నారు) ,,
గరుడాళ్వారు-గోదాసహిత శ్రీరంగనాయకులు ,,

పై 9 పటములలో ఏ ఒక్కటైనను 0-4-0

కార్డుసైజుపటములు-చాల అందమైనవి.

గోదాదేవి 0-1-0 వేదాంతదేశికులు 0-1-0
నమ్మాళ్వార్లు 0-1-0 మనవాళమామునులు 0-1-0
యతిరాజులు 0-1-0 శ్రీ వెంకటేశ్వరులు 0-1-0
బదరీపంచాయతనం 0-3-0

పరా:— ఒకరూపాయిలోపు పుస్తకములు వి.పి.పి. గా పంపబడవు. ముందుగనే సొమ్ముపంపినచో మాత్రమే బుక్కుపోస్టుగా పంపబడును. ఒకేపర్యాయము అయిదు రూపాయలకు మించిన ఖరీదుగల పుస్తకములు తెప్పించుకొను వారలకు రూపాయి 1కి రెండణాల వంతునను; ఒకే పర్యాయము పది రూపాయిలకు మించిన ఖరీదుగల పుస్తకములు తెప్పించుకొను వారలకు రూపాయి ఒక్కింటికి నాలుగణాల వంతునను కమీషనివ్వబడును. (* ఈచిహ్నము గల వానికి కమీషనేమియు ఈయ బడదు.) తెప్పించుకొనువారే పోస్టుఖర్చులు, ప్యాకింగు ఖర్చులు భరించవలయును.

శ్రీ యం. వి. వి. కె. రంగాచార్యుల వారి ఇంగ్లీషు గ్రంథములు. ఇందు పెక్కు గ్రంథములు గవర్నమెంటుచే ఆమోదింపబడి సన్మానింపబడినవి.

1. The World-Song
   Scientific Translation of Gita
   verse by verse P. P. 103 — 1-0-0
   శ్రీమద్భగవద్గీత ప్రతిశ్లోకమునకును అధునిక విజ్ఞానానుసారముగ ననువాదము.

2. The Twilight Song
   Aspects of Humanism in the
   Bhagavad Gita Ch. 12. P. P. 100 1-0-0
   (సంధ్యాగీతము) మానవ తత్త్వజ్ఞానానుసర వ్యాసములు.

3. The Dance of Atoms and the Song
   of Gods, C. 12 P. P 200 — Rs 3-0-0
   పరమాణువుల నృత్యము-దివ్యగీతము.

4. Twilight of Faith and Reason
   P. P. 225 Rs 4-0-0
   సంధ్యాసమయ విశ్వాసవిజ్ఞానము:-
   ఆళవందారు (యామునాచార్య)
   కృతిస్తోత్రరత్నమునకు ఆంగ్లాను
   వాదము (సబహుళవ్యాఖ్య)

5. Thorough-fare in Thought-Trafiic.
   Ch. 40- P. P. 425. Rs. 5-0-0
   భావవాహిన్యపు రాజబాట

6. Ground work in Diolectics
   Ch. 18. P. P. 200 Rs 3-0-0
   తాత్త్వికతర్కప్రబోధ

7. Mukundamala P. P. 160 Rs 2-0-0
   (ముకుందమాల) సవ్యాఖ్యా, నవీన భావప్రబోధకము అచ్చులోనున్నది. త్వరలో వెలువడును.

In the tempule of Truth	I-0-0
The twilight of Humanism	0-2 0
Twilight in India	0-8-0
The Twilight Quest	0-8-0

ఈ పై 11గ్రంథములు ఒకేమారు కొనువారికి సగము ధరలకు యివ్వబడును.

* * *

మంచి యజ్ఞోపవీతములు:- మాఆశ్రమములో, శ్రీరంగము, గుడివాడ, పాలపర్రు, అర్తమూరు, దేవాలయ కైంకర్య పరులచేతను శాస్త్రోక్తముగ తయారుచేయబడి, వేద పండితులచే ప్రతిష్ఠ చేయబడినవి.

మొదటిరకమువి	రెండుముడులవి,	0-5-0
రెండవరకమువి	,,	0-4-0
మూడవరకమువి	,,	0-3-0


(25 జతలకు తక్కువైనచో పోస్టులో పంపుటకువీలులేదు) పోస్టుఖర్చులు వేరు.

♦ శ్రీచూర్ణము ♦

మంచి పచ్చిపసుపుతో, ఆశ్రమముతోటలోని నిమ్మకాయలతో, శాస్త్రోక్తముగ ఆశ్రమవాసులచే తయారు చేయబడి, పండితులచే యథావిధిగ ప్రతిష్ఠ గావించబడినది. సుమారు తులం తూకం గలపొట్లము 1కి 0-1-0 (25 పొట్లములకు తక్కువైనచో పోస్టులో పంపుటకు వీలుపడదు.) పోస్టుఖర్చులు వేరు.

శ్రీ కవిరత్నగుదిమెళ్ళ రామానుజాచార్యుల వారి విరచితములు.

మురళీధరవిలాసము	0-8-0	విద్యావిలాసము	1-0-0
ఆచార్యసంభావన	1-0-0	మాండవి	0-8-0
శబరి	0-8-0	ఋష్యమూకము	0-8-0
శరద్రాత్రి	0-8-0	ధనుర్దాసు	0-8-0
గీతాసందేశము	0-8-0	రఘుకులేంద్రస్తుతి	0-8-0
శ్రీకాకుళస్వామి		పండితగోష్ఠి	1-0-0
శతకము	0-8-0	ద్వయమంత్రార్థము	0-4-0
గురుప్రభ	0-8-0	అష్టాక్షరి	0-4-0
చరమార్థదీపిక	0-8-0	బదరీయాత్ర	0-4-0
యతిరాజవిజయము	0-8-0	నటన	0-8-0
పల్లాండువైభవము	0-4-0	శ్రీదేవి	0-8-0
కవితావిలాసము	0-8-0	హృదయసందేశము	0-8-0
కవితానిలయము	0-8-0	పూలచెండు	0-8-0
ఆర్తప్రపత్తి			0-8-0



శ్రీ హరే రామానుజాయ నమః

హరే రామ హరే రామ రామ రామ హరే హరే
హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే

శ్రీహరినామ సంకీర్తన మహోత్సవము

(ప్రారంభము 16-10-55—సమాప్తి 1-2-1956)

స్థలము:— భక్తులందరి గృహములలోను—

ఇంతవరకు మన సంఘము ద్వారా సమష్టి రూపమున అందరు ఏకత్ర కలిసి జరుపుచుండిన కార్యక్రమము లనేకములు వైభవముగా జరుపబడినవి. ఇప్పుడు ఎవరిమటుకు వారే తమతమ స్వస్థలముల లోనే యుండి ప్రత్యేక ప్రత్యేకముగ జరుపవలె నన్న క్రొత్త కార్యక్రమము జరుపుటకు సంకల్పించ బడినది. ఈ కార్యక్రమములో వర్ణ-ఆశ్రమ-జాతి-లింగ-వయో భేదములు లేకుండగ అందరున్ను బుద్ధి కలుగచేసి వహించి ఈ కార్యక్రమము నెరవేర్ప వలసి యున్నది.

దీని మహాత్మ్యము:—

శ్లో॥ హరేర్నామ హరేర్నామ హరేర్నామైవ కేవలం।
కలౌ నాస్త్యేవ నాస్త్యేవ నాస్త్యేవ గతి రన్యథా॥

అని కలియుగములో శ్రేయః ప్రాప్తికై హరినామ సంకీర్తనము తప్ప వేరు గతిలేదు. దీని కంటె సులభమును, సుగమమును, సార్వజనీనమును, సర్వసంకష్టహరము అగు సాధనము మరొకటి లేదు. ఇది భక్తి-ముక్తి ప్రదము. ఈవిషయమున మత భేదముగాని, సాంప్రదాయ భేదముగాని, సందేహ బీజములుగాని ఏవియు లేవు.

ఈవిషయము సకల ఋషి, ముని, మహాత్మ, భక్తజన సమ్మతమై యున్నది.

ఈ విధానము చేతనున్న ఆధ్యాత్మిక - ఆధిదైవిక - ఆధిభౌతిక బాధల నన్నిటిని నశింపజేసి చేర సౌభాగ్యమును, ఆధ్యాత్మికోన్నతిని, అఖిలాభ్యుదయములను అభివృద్ధి పరచగలదు. సాంఘిక-ఆర్థిక-రాజకీయ-ఆధ్యాత్మిక శ్రేయస్సుల నన్నిటిని సాధనచేయగలదు. వ్యక్తిగతముగ నా సంకల్పములు నెరవేర్చి సకల సంపదలను చేకూర్చగలదు.

ఈ సకలజన సంకీర్తన విధానము కలి సంతరణోపనిషత్తునందు ప్రత్యేకించి కలికాల సాధనోపాయముగ ప్రతిపాదింపబడి యున్నది.

కార్యవిధానము

1 "హరేరామహరేరామ రామరామహరేహరే
హరేకృష్ణహరేకృష్ణ కృష్ణకృష్ణహరేహరే"

అను ద్వాత్రింశదక్షర మంత్రమును ఎవరి మటుకువారు తమ తమ స్వస్థలములలోనే యుండి ఈ మన్మథ సంవత్సర ఆశ్వయుజ శు ౧ ఆదివారము లగాయతు ఈ పుష్య బ, ౭. మంగళవారము వరకు - ది. 16-10-1955 మొదలు 31-1-1956 వరకు 108 రోజులలో మొత్తము పదునారు కోట్ల పర్యాయములు ప్ర

శ్చరణ చేయవలయును. అనగా ప్రతి వ్యక్తియు ఎవరిమటుకు వారు రోజు ఒకటికి 108 పర్యాయములకు తక్కువ గాకుండునటులను, 1008 పర్యాయములుగాని, యింకను అధికము గాని ఓపిక-ఉత్సాహము-సావకాశము ననుసరించి మొత్తం 108 దినములు వరుసగ జపము చేయవలయును.

(రోజు 1కి 1008 పర్యాయములు చేయుటయే ముఖ్యపక్షము)

(2) ఈ మంత్రజపమును, జపకర్తయొక్కయు ధర్మముయొక్కయు, విశ్వముయొక్కయు, అందరి యొక్కయు, జనతా జనార్ధనుని యొక్క కల్యాణము నిమిత్తమైన భాగవద్భాగవదాజ్ఞా రూపమున, కృష్ణార్పణ బుద్ధ్యా, నిష్కామ బుద్ధితో చేయవలయును.

"చతుస్సాగర పర్యంతం గోబ్రాహ్మణేభ్య శ్శుభం భవతు. సర్వే జనాస్సుఖినో భవంతు"

"అని సంకల్పించి దీక్షవహించ వలెను. ప్రతి దినము జప ప్రారంభాంతములందును యిటులనే సంకల్పముచేసి జరిపించుచుండవలెను. జపాంతమున:-

"సర్వం శ్రీకృష్ణార్పణ మస్తు"
యని నీటిని వదలిపెట్టవలెను.

(3) ఈ జపమును బ్రాహ్మణులు-బ్రాహ్మణేతరులును; ఉపనీతులు - అనుపనీతులును; అన్ని వర్ణస్థులును-అన్నిమతస్థులును, అన్ని సాంప్రదాయస్థులును, అన్ని వర్గములవారును, అన్నిఆశ్రమస్థులును; స్త్రీలు-పురుషులు-బాలురు-వృద్ధులు-యువకులు అందరును జేయవచ్చును.

ఇది వరలో ఈ మంత్రమును ఎవరైన పెద్దల వద్ద ఉపదేశమును పొందియున్న మంచిదియే. లేనియెడల యిప్పు డెవరైన పెద్దల వద్ద ఉపదేశమును పొంది జేయుటయు మంచిదియే. యిది వరలో ఎవరి వద్దను ఉపదేశమై యుండక యిప్పడగుటకు కూడ వీలు లేనివారలు తామే స్వయముగ యీ మంత్రమును వల్లించుకొని జప మాచరించ వచ్చును. నామ సంకీర్తనాత్మకముగ జపమును జేయవచ్చును.

(4) మంత్ర జపమును లెక్కించుట ఏదో రకమైన జపమాలిక ద్వారాగాని లేక వ్రేళ్ళపై గాని లేక తమ కనువైన మరొక విధముగా గాని జేయ వచ్చును.

(5) ఈజపము ప్రతిదినము ఉదయముననే జేయుచుండుట సర్వశ్రేష్ఠమైనది. అటుల సావకాశము లేనివారు మధ్యాహ్న సాయంకాలములయందు గాని ఈ మంత్రమును జపించుటకు వీలుగా యుండు ఎట్టి స్థితులలోనైనను సరియే నిలుచునిగాని కూర్చునిగాని ఉదయము మొదలుకొని రాత్రి పరుండు వరకు అవకాశము దొరకినపుడెల్ల జపముచేయవచ్చును.

(6) జపము చేయు నపుడు అక్షరములను తప్పులు లేకుండగ స్పష్టముగ ఉచ్చరించుచు మనస్సున భగవంతుని, తమ కిష్టము-అలవాటైన రూపముతో దర్శించు కొనుచుండవలయును.

(7) అస్వస్థత-అనారోగ్య కారణముల వలన గాని, ఏదైన పనుల తొందర వలన గాని మధ్యలో జపము చేయుటకు వీలుపడనిచో ప్రత్యవాయ మేమియు లేదు. తిరిగి స్వస్థత చేకూరిన పిమ్మటగాని, ఆ తొందరపని అయిపోయిన తరువాత గాని తిరిగి జపమును ప్రారంభించి నిలిచిపోయిన సంఖ్యను క్రమముగా పూర్తి జేసుకొన

వచ్చును. ఎపుడు ప్రారంభించి ఎపుడు ఆపు జేసినను ప్రాయశ్చిత్తముగాని ప్రత్యవాయము గాని లేదు. అయినను ఇది యొక దీక్షా రూప మైనది గాన విఘ్నములు లేకుండగ అవిచ్ఛిన్న ముగ ప్రారంభమునుంచి చివరవరకు పూర్తి చేయుట చాల మంచిది.

(8) పురుడు-మైలలువచ్చినపుడును జపమును మాన నవసరము లేదు. జపమును మానసికముగ చేయుచుండ వచ్చును.

(9) స్త్రీలు బహిష్టు అయిన రోజులలో కూడ జపమును మానవలసినది లేదు. మానసికముగ జపము చేయుచుండవచ్చును. (గాని పురుడు-మైల-బహిష్టు యిత్యాది అశౌచ సమయముల యందు తులసిమాలికను లెక్కకై వాడరాదు.)

(పై సమయములందలి జప సంఖ్యను దీక్షా స్వీకృత సంఖ్యలో గణించకుండుట మంచిది-)

(10) ఈ మంత్రముగాక తదితర మంత్రము లేవైన యిదివరలో జపించు నలవాటు గలవారు, ఉద్దేశములు గలవారు, ఆయా మంత్రములను గూడ జపించు కొనవచ్చును. ప్రపన్నులైన వారికి కూడ యీనామము జపముచేయుటలో నిషేధ మేమియు లేదు. తప్పక అట్టివారు కూడ దీనిని చేయ వచ్చును. తమ అష్టాక్షరి -ద్వయ మంత్రాను సంధానముల పిమ్మట ఈ నామ జప మును చేయవలయును.

(11) ప్రతిదినము నిర్ణీతజపము పూర్తియైన పిమ్మట:- "సర్వం శ్రీకృష్ణార్పణ మస్తు" అని సాత్విక త్యాగమును చేయుచుండ వలయును.

(12) జపమును ప్రారంభించువారు ప్రారం భించిన వెంటనే తమపేరు, పూర్తి విలాసము లతో రోజున కెంతెంత చొప్పున-మొత్తము ఎంతజపము చేయ సంకల్పించినదియు మాకు సూచించ వలసినదిగ కోరుచున్నాము. తిరిగి ప్రతినెలకు తెలుపుచుండిన మంచిది. ఉత్సాహ ముగా నుండును. పత్రికలో గ్రామ వారీగా వేసినచో ఇతరులకు కూడా ఉత్సాహముగా నుండును. పుష్య బ. ౮. (1-2-56.) నాటికి జప మును పూర్తిజేసిన పిమ్మట మొత్తము తామెంత జపమును జేసినదియు మాకు తెలుప గోరుచున్నాము.

(13) జపమును జేసినవారు జపసంఖ్యను మాకు తెలుపుటచే జపమహాత్మ్యములో గాని శక్తిలో గాని ఎట్టి లోపమురాదు. గాన మాకు తెలుపుటలో ఎట్టి సంకోచమును చెందనవసరము లేదు. తప్పక తెలుప గోరెదము-

(14) "హరే రామ హరే రామ।
రామ రామ హరే హరే।
హరే కృష్ణ హరే కృష్ణ।
కృష్ణ కృష్ణ హరే హరే॥"

ఈ మొత్తము 32 అక్షరములను ఒకమారు పూర్తిగా ఉచ్చరించుట, ఒక ఆవృత్తిక్రింద లెక్కపెట్టవలెను. ఇటుల 108 పర్యాయములు ఆవృత్తు లుచ్చరించుటకు 10 నిమిషములుపట్టును. యందు 8 పర్యాయములను అస్పష్టోచ్చారణాది పొరపాట్లక్రింద తగ్గించుకొని 100 పర్యాయముల క్రింద లెక్క కట్టుకొన వలయును. అనవసర దీర్ఘములుగాని, కుదింపులు గాని, అపస్వరములు గాని, మిక్కిలి నెమ్మదిగా గాని, లేక మిక్కిలి తొందరగా గాని లేకుండ ఈ మంత్రమును జపించ వలెను. ఇటుల 100ల పర్యాయములు జపించుటకు రెండుగంటల కాలము కంటెను హెచ్చు పట్టదు. ఇంతకాలము ఒకే పర్యాయము

యిందులకై వినియోగించు నవకాశము లేని వారు రోజు మొత్తములో అప్పుడప్పుడు చేయ వచ్చును.

(15) ఇంటిలో నైనను గాని గుడిలో అంత మండపములో జపమును చేయవచ్చును. విద్యార్థులు-ఉద్యోగస్థులు అందరు జేయవచ్చును.

(16) ఏరోజు పూర్తిచేసిన జపసంఖ్యను ఆ రోజున ఒక కాగితముపై గుర్తు వ్రాసుకొని చివరిరోజునకు మొత్తమును కూడి మాకు తెలుప వలసినది.

(17) దీనికి హోమము గాని, తర్పణము గాని లేదు. గాని జపమంతయు పూర్తి అయినపిమ్మట తులసితో గాని, పుష్పములతో గాని భగవంతునికి సహస్ర నామార్చనను చేయవలసినది. మరియు పూర్తి చేసిన జపసంఖ్యను బట్టి పదివేల జపసంఖ్యకు ఒక బ్రాహ్మణునికి చొప్పున అన్న దానమును మాత్రము జరిపించ వలసినది. ఇది గాక తమ శక్తి-ఉత్సాహ-అవకాశముల ననుసరించి పేదలకు అన్నసంతర్పణము, భూతబలియు, (పశువులకు-పక్షులకు-జంతువులకు ఆహారమిడుట) జరిపించ వలసినది.

(18) ఆఖరి దినమున జపము పూర్తియైన పిమ్మట ఉదయమున గాని, మధ్యాహ్నమున గాని, రాత్రిగాని బంధుమిత్రాదులతో కలసి [illegible] గావించి సమష్టిభజనను జరిపించవలెను.

(19) అవకాశమున్నవారు పుష్య బ. [illegible] వారము (1-2-1956 తేదీని.) ఉదయముననే అందరు కలసి నదికిగాని చెరువునకుగాని సమష్టి భజనతో వెళ్ళి అవభృథ స్నానమాచరించ వలసినది. అవకాశము లేనివారు ఇదిచేయక పోయినను ప్రత్యవాయము లేదు.

ఈ క్రతువును ప్రజలు జరిపించుటకు ధనము గాని, శ్రోత్రియ జ్ఞానముగాని, శక్తిగాని, కాలము గాని, సంపద గాని, సహాయము గాని ఏమియు అవసరము లేదు. మనస్సున యిచ్ఛ యున్న చాలును. ఇట్టి ప్రయాసలేని [illegible] ఫలములు అనంతములు! అనిర్వచనీయము!! ఏమా యసమాన్యమైన కాలములో ఈ మాత్రము కాలమును మనకై, దేశమునకై, ప్రపంచమునకై, ధర్మమునకై వినియోగించుట, లేక త్యాగము చేయుట న్యాయముకదా. ఇది మన విధి కదా. గాన అందరును పాల్గొని దీనిని నిర్విఘ్నముగను వైభవముగను జరుప గోరుచున్నాము.

ఇట్లు,

శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి,
అధ్యక్షులు.

తె. కం. గోపాలాచార్యులు,
కార్యదర్శి.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము.

కార్యాలయము:- శ్రీ వాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరుపోస్టు - గుంటూరుజిల్లా.

మరొ:- ఇంకే విషయమును గూర్చియైనను జవాబు పడయగోరువారు రిప్లయికార్డు గాని, లేక తగు పోస్టుబిళ్ళలు గాని పంపవలయును. [illegible] ఏరోజునుంచియైనను దీక్ష ప్రారంభించ వచ్చును.

దయ చేసి ఈ కార్యక్రమమును తమ బంధు మిత్రులకు గూడ జూపించి, వారిని కూడ ఈ క్రతువునందు దీక్షితులగుటకు ప్రోత్సహింపుడు. "ఏకస్స్వాదు న భుంజీత"



ఓం



శ్రీవిశిష్టాద్వైతప్రచారకసంఘము. Sri Visishtadwaitha Pracharaka Sangha

శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెము,
(వయా) చుండూరు, గుంటూరు జిల్లా.

SRI VASUDASA ASRAMAM, NADIGADDAPA
(VIA) TSUNDURU - GUNTURU DT.

శ్రీ ....

విషయము:— శ్రీహరినామ సంకీర్తన మహాక్రతువు.

తేది 16-10-55 మొ, 1-2-56 వరకు [illegible]

కర్తవ్యము- నామసంకీర్తన రూపజపము.

మంత్రము. { హరేరామ హరేరామ రామరామ హరేహరే ।
హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే ॥

స్థలము? మీ మీ గృహములయందే! ఋత్విజులు? మీరందరును.

ఇది మీ క్రతువు – మన క్రతువు – అందరి క్రతువు.

శ్రీమాన్ శ్రీ త్రిదండి
శ్రీమన్నారాయణ రామానుజజీయరు స్వామి
వారు, మంగళాశాసనపూర్వకముగ మీకు
తెలుపగోరిన విషయ మేమనగా:—

అయ్యా!

"శ్రీహరినామ సంకీర్తన మహాక్రతువు"ను గూర్చిన కార్యక్రమ కరపత్రమును మీకు పంపి యున్నాము. దీనిని మీ బంధు మిత్రులకు జూపి బాగుగ ప్రచారము చేయ వలసినదిగ గోరుచున్నాము. ఈ కార్యక్రమము, వర్ణ-ఆశ్రమ మత-కుల-సాంప్రదాయములకు అతీతమైనదియు, సర్వజన సామాన్యమైన దనియు మా విశ్వాసము.

ఈ కార్యక్రమము ద్వారా లోకములో:—

1. ఆస్తికత, 2. విశ్వశాంతి,
3. మతసామరస్యము, 4. ఐకమత్యము,
5. అభ్యుదయము, 6వర్గవిద్వేషవినాశము
7. ధర్మ-నీతి-నిరతి, 8. ఐహికాముష్మికసౌఖ్యము
9. పతితజనోద్ధరణ.

వీనియందు శ్రద్ధయు, వీని ప్రచారమున్ను, వీని యభివృద్ధియు కలుగ గలవని మానమ్మకి.

ఈ యభిప్రాయములతో తాముకూడ ఏకీభ వింతురని నమ్ముచున్నాము.

ఈ కార్యక్రమ సఫలతకు తమ సహాయ

1, దయయుంచి ఈ కార్యక్రమమును తమ ప్రాంతమందు విరివిగ ప్రచారము జేసియు,

2. తాము కూడ స్వయముగ ఈ కార్యక్రమములో పాల్గొనియు-

3. ఇతరులను కూడ ఈకార్య క్రమములో పాల్గొనుటకై స్వయముగ ప్రోత్సహించియు- ఈ కార్యక్రమమును సఫలపరుపగోరుచున్నాము.

తాము తమప్రాంతములో రోజు 1కి 1008 పర్యాయములకు తక్కువగాకుండగ 108 రోజులు తప్పకుండగ ఈ మంత్రజపమును చేయగలిగిన వారిని కనీసము 3 మందినైనను మరియు రోజు 1కి 108 పర్యాయములకు తగ్గకుండగ 108 రోజులు జపముచేయు దీక్షితులను కనీసము 10 మందినైనను(స్త్రీలైననుసరియే-పురుషులైనను సరియే, బాలురైననుసరియే-వృద్ధులైననుసరియే, బ్రాహ్మణులైననుసరియే-బ్రాహ్మణేతరులైనను సరియే,) తాము తమప్రాంతమందు చేర్పించ వలెనని కోరుచున్నాము.

విద్యార్థులను, ఉద్యోగస్థులను, రైతులను, ఈ కార్యక్రమమున పాల్గొనుటకై హెచ్చుగా ప్రోత్సహించ వలసినది. ఎంతగ అవిరామకార్య క్రమము కలవారైనను కూడ ఉదయమున కొన్ని నిమిషములు - సాయంకాలమున కొన్ని నిమిష ములు పాఠశాలలకు-కార్యాలయములకు - బజా రులకు రాకపోకల సమయములు, స్త్రీలు తమ గృహకృత్యకార్యముల నిర్వహించుకొనుచు, ఆ యా సమయములను, ఈ నామ సంకీర్తనమునకు వినియోగించు చుండిన చాలునుకదా.

ఆత్మోజ్జీవనము కొరకును, దేశ కల్యాణము కొరకును ఈ మాత్ర స్వల్ప కార్యము నైనను వినియోగించజాలరా?

ప్రధానముగ పామరజనులను, పాటకపుజను లను, కూలినాలి జేసుకొనిజీవించుజనులను, వెను కబడిన జాతి జనులమనుకొను వారలను ఈక్రతు దీక్షయం దన్వయింప జేయవలసినదిగ గోరు చున్నాము-

ఈకాగితములు మీకందని వంటన మీ ప్రాంతమందు కనీసము పది గ్రామముల కైనను మీరే స్వయముగా పోయి అచ్చటివారిని ఈ క్రతువున దీక్షితులుగ నుండుటకై ప్రోత్సహించ వలసినది. తాముస్వయముగ ఈ నామసంకీర్తన రూప జపము చేయుచు, యితరులచే అటుల చేయించుట కూడ యింకను అధిక ఫలమును చేకూర్చగలదు.

మరియు జపప్రారంభ దివసమగు 16-10-55 తేదికి ముందురోజున తిర్గి మీ రొక పర్యాయము మీరు ప్రోత్సహించిన దీక్షితుల నందరిని కలుసు కొని జప ప్రారంభమునకు ప్రోత్సహించుట మంచిది.

మరియు జపము జరుగుచుండు రోజులలో వారమున కొక పర్యాయమో, పక్షమున కొక పర్యాయమో, లేక కనీసము నెలకొక పర్యా యమో తిర్గి ఆ అందరు దగ్గరకు మీరు వెళ్ళి వారందరు దీక్షను శ్రద్ధగ సాగించు చుండవలసి నదిగ వారిని ప్రోత్సహించు చుండవలసినది-

మరియు దీక్షపూర్తియైన పిమ్మట ప్రతి వకరి వద్దకు వెళ్ళి వారివారి జపసంఖ్యను వ్రాసుకొని వారి యనుభవమును తెలుసుకొని దానిని మాకు తెలిపినచో పత్రికలలో ప్రచురింప ప్రయత్నించ గలము.

ఇందు విషయమై తిర్గి తమకువ్రాయుట కవ కాశము లేదు. ఇదియే ఆఖరి వినతిగ భావించ వలసినది.

మీ అమూల్య సహాయ సలహాలను తెలుప వలసినది. ఇష్టమున్నవారు జపమును ఈరోజునుం డియే ప్రారంభించినను ప్రారంభించ వచ్చును.

మొత్తము మనిషి ఒక్కింటికి ఒక లక్షపర్యా యములు ఈ మంత్ర జపమును పూర్తి చేసినచో చాల మంచిది.

ఇట్లు,

బుధజనవిధేయుడు, తె. కం. గోపాలాచార్యులు, కార్యదర్శి. శ్రీ. వి. ప్ర. సంఘము.

దీక్షాంత సూచనా పత్రము.

శ్రీ హరినామ సంకీర్తన మహాక్రతువు.

దీక్షాంత తేది 1-2-56. స్థలము? మీ మీ గృహములయందే! ఋత్విక్కులు? మీరందరును.

కార్యాలయము:— శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెము, (వయా) చుండూరు, గుంటూరుజిల్లా.

అయ్యా!

శ్రేయఃపతి కటాక్షముచే నేను ది .... తేదీ ప్రారంభించి .... తేదీవరకు ...... రోజులు శ్రీ హరినామ సంకీర్తన మహాక్రతువును మొత్తము .... 'హరే రామ' మంత్ర జప పూర్వకముగా విశ్వకల్యాణము నిమిత్తమై శ్రీకృష్ణార్పణబుద్ధ్యా పూర్తిచేయగలిగితిని- సర్వం శ్రీకృష్ణార్పణమస్తు.

మొత్తము చేసిన జపసంఖ్య	సంతకము	చిరునామా	వయస్సు	వర్ణము	వృత్తి

గమనిక:— సంతకములకు ఈ కాగితము సరిపోవనిచో తెల్ల కాగితమును జత చేయవలసినది. దీక్షాంతమున దయచేసి తిరిగి పోస్టుద్వారా మాకు పంపగోరుచున్నాము.

దీక్షా ప్రారంభ సూచనా పత్రము.

శ్రీ హరినామ సంకీర్తన మహాక్రతువు.

ప్రారంభము తేది 16-10-55. స్థలము? మీ మీ గృహములయందే! ఋత్విక్కులు? మీరందరును.

కార్యాలయము:— శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెము, (వయా) చుండూరు, గుంటూరుజిల్లా.

అయ్యా!

నేను శ్రీహరినామ సంకీర్తన మహాక్రతువున ది .... తేదీ నుండియు దీక్షను వహించుచున్నాను. ప్రతి దినముకూడ హరే రామ మంత్రమును నియమప్రకారము మొత్తము 108 రోజులు విశ్వ కల్యాణమునకై శ్రీకృష్ణార్పణబుద్ధ్యా జపమును సలుపుచుండుటకు ప్రతిన బూనుచున్నాను.

రోజు 1కి చేయవలచిన జపసంఖ్య	సంతకము-	చిరునామా	వయస్సు	వర్ణము	వృత్తి

శ్రీమతే రామానుజాయ నమః

మీరు బదరినారాయణమున ప్రతిష్ఠింపబడిన శ్రీనివాస-రామానుజ స్వామివారి, కైంకర్యమును జేసినారా? చేసినవారికి కృతజ్ఞులము.

ఇంతవరకు చేయనివారు ఒక క్షణకాలము, స్థిమితమైన మనస్సుతో ఆలోచించుడు, ఏలచేయవలెను?

మనము పుట్టుకతోనే మూడు ఋణములతో బుట్టుచున్నాము. అందు ముఖ్యమైనవి పితృ-ఋణము; దేవ-ఋణము; ఋషి-ఋణము. ఇత్యాదులు.

పితృ-ఋణమును వంశ మభివృద్ధి పరచుట ద్వారాను, వారల యాజ్ఞానుసారము వర్తించుచు వారి ఊర్ధ్వదైహిక క్రియల చక్కగా నెరవేర్చుట ద్వారాను దీర్చుచున్నాము.

దేవఋణమును యజ్ఞ-దాన-తపస్సులద్వారా వారి యారాధనమును గావించుచు వారి విభూతివ్యాప్తిని గలిగించుట ద్వారాను దీర్చుచున్నాము.

ఋషి-ఋణమును వేద-వేదాంత-వేదాంగ-అధ్యయన-అధ్యాపనములద్వారా జ్ఞాన-భక్తి-వైరాగ్యముల వ్యాప్తినిగలిగించుటద్వారాను దీర్చుచున్నాము.

వీటన్నిటికంటెను ప్రధానముగ దీర్చవలసిన ఋణ మింకొకటియున్నది.

అది యేది??? ఆచార్య ఋణము.

"తస్మిన్ గురు రితి పదం భాతి నాన్యత్ర" అను న్యాయానుసారముగ మనకందరకు ప్రధాన - పరమాచార్యులు భగవద్రామానుజులే కదా! వీరి సంబంధము చేతనేగదా మనకు మన యాచార్యులయందు ప్రతిపత్తియును, మనయాచార్యులకు మనయందుకటాక్షమును కలుగుచున్నవి-

భగవద్రామానుజులవారు అందరికిని గూడ పరమాచార్యు లెటులైరి? మంత్రరాజమగు అష్టాక్షరి మంత్రరాజమును వెదజల్లుట వలన నైరి.

ఇట్టి వీరి ఋణమును తీర్చుట యెటుల?

"రామానుజార్య దివ్యాజ్ఞా వర్ధతా మభివర్ధతాం"

"శ్రీరామానుజార్య దివ్యాజ్ఞా వర్ధతా మభివర్ధతాం"

అనుచు ఆసేతు శీతాచల పర్యంతము మంత్రి మంత్రార్థ నుష్ఠానముల వ్యాపింప జేయుట వలన మాత్రమే భగవద్రామానుజులవారి ఋణమును దీర్చ ప్రయత్నించగలము.

ఈ మహదాశయ పరిపాలన కయ్యే మన సంఘముద్వారా ది 12-8-1954 తేదీని శీతాచల మండలి బదరినారాయణమున భగవద్రామానుజుల వారి ప్రతిష్ఠ జరుపబడినది.

"బ్రహ్మణి శ్రీనివాసే భవతు మమ పరస్మిన్ శేముషీ భక్తిరూపా" అని భగవద్రామానుజుల వారు సాయించుటచే వీరితోపాటు శ్రీనివాసపెరుమాళ్ళ ప్రతిష్ఠయు కూడ నచ్చట జరుపబడినది.

ఇక వీరి కచ్చట కోవిలను నిర్మింప వలసియున్నది. మరియు రామానుజకూట మను పేరుతో (అష్టాక్షరిమందిరమును) నిర్మింపవలసి యున్నది. మరియు వీరి నిత్య-నైమిత్తికారాధనముల శాశ్వతముగ జరుగుచుండుటకు ఏర్పాట్లు చేయవలసి యున్నది.

ఇందులకై యిప్పటికి సుమారు ఇరువది వేల రూపాయలు మాత్రమే వసూలైనవి. ఇంకను కనీసము ఒక లక్ష యాబదివేల రూపాయలైనను కావలసియున్నవి. చిన్నలు-పెద్దలు అందరు యథాశక్తిని ఈ మహత్తర కార్యమున పాల్గొనుటకై ఏర్పాట్లు చేయబడినవి.

శ్రీ శ్రీనివాస రామానుజస్వామివార్ల కోవిల నిర్మాణమునకై మీ యుత్సాహమును బట్టి ఎంత సమర్పించినను సమర్పించవచ్చును.

రామానుజకూటమున ఒకగదిని మీ పేరుతో కట్టించుటకు రెండువేల రూపాయలని నిర్ణయింపబడినది-శ్రీ స్వామివార్లకు మీ గోత్రనామములతో ఒకరోజున అర్చనారాధనములు జరుగుటకు కనీస మూలధనము రు 275-0-0 లు అని ఏర్పాటు చేయబడినది.

అందులకు శక్తిలేనివారు రు 116-0-0 లను, అందులకును యవకాశము లేనివారు రు 58-0-0 లను, అందులకును గూడ నవకాశము లేనివారు రు 26-0-0 లను కూడ సమర్పింప వచ్చును.

ఇవి మూలధన విరాళములు. ఈ సొమ్మును బ్యాంకిలోవైచి దీని మీదవచ్చు వడ్డీ మాత్రమే ప్రతి సంవత్సరము ఉపయోగింప బడుచుండును.

ఇందులకును యవకాశము లేనివారు ఒకరోజున తాత్కాలిక పూజకు రు 11-0-0 ను సమర్పించ వచ్చును. వీరందరికిని కూడ ప్రసాదము పంపబడును.

గాన భక్తులారా! మీ బాధ్యతను నిర్వహించుటకు త్వరపడుడు. మీ విరాళ కైంకర్యమును పంపుడు.

వరా:- మాఅచ్చురశీదు పంపబడినదిమాత్రమే మాకు అందినదని తలచ వలసినది. మా అచ్చు రశీదు మీకు ముట్టనిచో, మీ విరాళము మా కందలేదన్న మాటే.

...ణమున అష్టాక్షరీ మందిర శ్రీ...

...కై విరాళములనొసంగిన దాతల నామములు. —

...గారు ఆనే హరిబాబుగారు శాశ్వతనిధికి ...

...0.



...మ్మగారు కొత్తకోట.

... C/o కె. ఆర్. నాయుడుగారు వాల్తేరు.

బదరీనారాయణమున అష్టాక్షరీమందిర శ్రీనివాస రామానుజులవారి

—♦ తాత్కాలిక పూజలనిమిత్తము విరాళముల నొసంగిన దాతల నామములు. ♦—

11-0-0 గుత్తా వెంకుబాయమ్మ గారు ఉనికిలి.

11-0-0 చింతపల్లి దమయంతమ్మగారు ,,

10-0-0 పాపాయమ్మగారు. 12, సౌత్ మాడాస్ట్రీటు తిరువళిక్కేణి మద్రాసు.

6-12-0 ఏనుల నాగిరెడ్డిగారు కరకల, ఉప్పరపాలెం.

విశాఖపట్టణము

ఇచ్చటి శ్రీయతిరాజ మహిళా మండలివారు చాల ఉత్సాహముగా కార్యక్రమమును జరుపుచున్నారు. శ్రీమతి గుండా లక్ష్మీనరసమ్మగారు భగవద్విషయ కాలక్షేపమును సాయించు చాత్తుమొరను జరిపించినారు.

శ్రీమతి చూడామణిగారు భగవద్గీతను కాలక్షేపమును సాయించుచున్నారు.

శ్రీమతి వాసరి ఆండాళమ్మగారు, శ్రీమతి కె. ధనమ్మ గారు యితర సభ్యురాండ్రతో కలసి అతి విలక్షణముగా కాలక్షేపాదులను, శుక్రవార - ఏకాదశి ఉత్సవములను జరుపుచున్నారు.

మద్రాసు

శ్రీ.వి.ప్ర. సంఘ ప్రధానకార్యదర్శిగారగు శ్రీ.ఉ.వే. శ్రీమాన్ తె. కం. గోపాలాచార్య స్వామివారు.మద్రాసు తిరువళిక్కేణిలోని వానమామలై మఠమున ఉదయమున భగవద్విషయమును, మధ్యాహ్నమున గీతా భాష్యమును కాలక్షేపములు సాయించుచున్నారు. మరియు సాయంకాలము గీతామందిరమున, భగవద్గీతో పన్యాసములను సాయించుచున్నారు.

నంగోలు

ఉపన్యాస కేసరి, సుబోధక సుధీమణి కోకం రంగాచార్యులుగారు నంగోలులో భగవద్విషయ కాలక్షేపమును సాయించుచున్నారు.

హైదరాబాదు

శ్రీపరమహంస పరివ్రాజకాచార్య శ్రీమదుభయ వేదాంత ప్రవర్తక శ్రీమాన్ వానమామలై రామానుజ జీయరుస్వామి వారు, హైదరాబాదులో నూతనముగ నిర్మించిన తిరుమలై తిరుపతి దేవస్థాన భవనమునకు 21-9-55 తేది సాయంకాలమున వేంచేసి ఒకవారము రోజులు యుండుటకు శ్రీవారి శిష్యులగు శ్రీమాన్ము. సౌందరరాజయ్యంగారు ఏర్పాటుచేసిరి. ఆ వారము రోజులు అచ్చట పండిత సభలు కూడ ఏర్పాటు చేయబడినవి.

శ్రీ వారిచే ఆభవనమున వేదములు-ప్రబంధములు-సంస్కృత-హిందీ-ఉచిత రాత్రి తరగతులు ఉచిత పఠనాలయము గ్రంథాలయము ప్రారంభింప బడును.

తెనాలి

తెనాలిపట్టణమునందు "శ్రీ వైష్ణవసంఘ"మను పేరుతో ఒక సంస్థ స్థాపింపబడినది. ఈ సంఘమునకు:-

1. శ్రీమాన్ కందాళై పార్థసారథి అయ్యంగారు [illegible] అధ్యక్షులు.
2. ,, [illegible] వెంకటాచార్యులు గారు. ఉపాధ్యక్షులుగను-
3. ,, కందాళ వెంకట రాఘవాచార్యులు గారు మునిసిపల్ డాక్టరు, ఉపాధ్యక్షులుగను-
4. ,, నల్లాన్ చక్రవర్తుల రాఘవాచార్యులుగారు [illegible] ప్రధాన కార్యదర్శి.
5. ,, నల్లాన్ చక్రవర్తుల పట్టాభిరామాచార్యులు గారు. గణితశాస్త్ర లెక్చరరు-
6. ,, అరకల్లి శ్రీరంగనాయకాచార్యులు గారు-
7. ,, ప్ర. భ. రంగనాథాచార్యులు గారు.

ఈ ముగ్గురు సహాయకార్యదర్శులు.

మరికొందరు ప్రముఖులను సభ్యులుగను ఎన్నుకొని కార్యనిర్వాహకవర్గముగ ఏర్పాటు చేయబడినది.

ఈ సంఘము మంచి ఉత్సాహముతో పనిచేయుచున్న దని తెలుపుట కెంతయు ఆనందించుచున్నాము.

కార్యదర్శి, శ్రీ. వై. ప్ర. సంఘం.

[illegible]

[illegible] సుష్టానముల వ్యాపింప [illegible] ప్రయత్నించగలము. [illegible] ది 12-8-1954 తేదీని [illegible] జరుపబడినది. [illegible]

విజయవాడ

పురుషోత్తమమాస (అధికమాస) ప్రయుక్తముగ విజయవాడలో శ్రీ మాదంశెట్టి శీతారామయ్య రాధాదేవి దంపతులు ఏకాహమును మహావైభవముగ జరిపిరి.

కట్నములు.

శ్రీ మాదంశెట్టి శీతారామయ్య గారు కోదండరామస్వామివారి సన్నిధియందు పురుషోత్తమమాసములో జరిపిన ఏకాహ సందర్భమున మన సంఘమునకు సమర్పించిన కట్నము రు 1-0-0.

చావలి యతిరాజ మహిళామండలి వారు శ్రీకృష్ణ జయంతి జరుపు సందర్భమున గాజుల తాతయ్యగారి భార్య శేషమ్మగారు సమర్పించిన కట్నం రు 1-0-0.

Regd. No. A. 195
BHAKTINIVEDANA Nadigaddapalem,

శ్రీమాన్

Printed, Edited and Published by Sreeman T. K. Gopalacharyulu
at Sriman Press, Nadigaddapalem, Tsunduru P. O.

భక్తినివేదన

★ (వేదాంతపత్రిక) ★

నిగమనప్పడి



సంపుటి ౮	మన్మథ – ఆశ్వయుజము	సంచిక ౮

విశిష్టాద్వైత ప్రచారక సంఘము.

శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరుపోస్టు — గుంటూరుజిల్లా.

—♦ మావద్ద దొరకు గ్రంథములు వగైరాలు ♦—



చిన్న స్తోత్రపాఠములు.	0-4-0
ముకుందమాల (మూలం)	0-2-0
స్తోత్రరత్నము ,,	0-2-0
శుక్ర వారోత్సవము	0-2-0
శ్రీలక్ష్మీస్తవము (తాత్పర్యముతో)	0-2-0
ప్రాతర్నిత్యానుసంధేయము (మూలం)	0-1-0
శ్రీవిష్ణుసహస్రనామవైభవము	0-8-0
శ్రీవిష్ణుసహస్రనామస్తోత్రము	0-2-0
శ్రీవిష్ణుసహస్రనామావళి (శ్రీకృష్ణ, రామ, లక్ష్మీ, అష్టోత్తర శతనామములతో సహా)	0-8-0
రామాష్టోత్తర శతనామావళి	0-2-0
కృష్ణాష్టోత్తర శతనామావళి	0-2-0
లక్ష్మీ అష్టోత్తరశతనామావళి	0-2-0
గోదాష్టోత్తర శతనామావళి	0-2-0
శఠకోపాష్టోత్తర శతనామావళి	0-2-0
రామానుజాష్టోత్తర శతనామావళి	0-2-0
భజయతిరాజస్తోత్రము మూలము	0-1-0
,, ,, అర్థంతో	0-4-0
గోదా చతుశ్శ్లోకి టీకాతాత్పర్యము	0-2-0
అష్టశ్లోకి టీకాతాత్పర్యము	0-4-0
రామానుజకీర్తనలు	2-0-0
శ్రీయతిరాజకీర్తనలు	0-4-0
ప్రపన్న సంధ్యానుష్ఠానము	0-2-0
సంధ్యావందనము - త్రికాలములది (శ్రీకృష్ణయజుర్వేదీయము)	0-1-0
గురుపరంపరాది	0-2-0
ప్రపన్న తిరువారాధన క్రమము పెద్దది	0-4-0
,, ,, చిన్నది	0-2-0
భగవద్గీత తాత్పర్యముతో	1-8-0
గీతాప్రశ్నోత్తరావళి ఒకటవ భాగము	1-0-0
,, రెండవ భాగము	1-0-0
గీతోపదేశ హారము—(శ్రీముఖవ్యాసములు)	1-8-0
గీతార్థసంగ్రహము తాత్పర్యముతో	0-2-0
నూటయెనిమిది దివ్యతిరుపతులు	0-1-0
పూర్ణ శంగోలం	0-8-0
తిరుప్పల్లాండు	0-8-0
* పెద్దనిత్యానుసంధేయము	3-0-0
* పెద్దనిత్యానుసంధానము (టీకాతాత్పర్యములతో)	10-0-0
* చిన్న నిత్యానుసంధానం (తిరుప్పావై)	0-4-0
* తిరువాయిమొళ్ళిమూలం	2-0-0
* తిరువాయిమొళ్ళి టీకాతాత్పర్యం	10-0-0
శఠకోపగీతామృతము (ఆంధ్రపద్యములు)	1-2-0
తిరుప్పావై టీకాతాత్పర్యముతో	0-10-0
ముముక్షుపడి (మూలం)	0-2-0
ముముక్షుప్పడి (ఆంధ్రానువాదంతో సహా)	1-4-0
సారసంగ్రహము ,, ,,	0-6-0
తనిప్రణవము ,, ,,	0-8-0
నిగమనప్పడి ,, ,,	0-8-0
అర్థపంచకము ,, ,,	0-12-0
శ్రీమన్మంత్రత్రయార్థ వివరణము	0-12-0
* ఆచార్యసూక్తిముక్తావళి	4-0-0

సంహితలు




శ్రీపురుషోత్తమ సంహిత	
శ్రీపరమపురుష సంహిత	2-0-0
కపింజల సంహిత	2-0-0
సప్తగాథావ్యాఖ్యానము	1-2-0
శ్రీమద్రామానుజీయము	1-0-0
తత్త్వనిర్ణయము	0-8-0
కృష్ణకథా రహస్యము	0-6-0
గోపాల దండకము	0-4-0
శ్రీరామ తత్త్వము-మానవత్వము	0-2-0
పండిత ఉపన్యాససార సంగ్రహము	0-2-0
పూర్వమీమాంసా దర్పణము	0-2-0



శ్లో. శ్రీమత్కృష్ణ సమాహ్వాయ
నమో యామున సూనవే।
యత్కటాక్షైక లక్ష్యాణాం
సులభః శ్రీధర స్సదా॥

శ్రీ పెరియ వాచ్చాంబిళ్ళై తిరువడిగళే శరణమ్.

శ్రీరస్తు

శ్రీమతే రామానుజాయ నమః

పరమ దయామయులైన

శ్రీ పెరియ వాచ్చాం పిళ్ళైగారు సాయించిన

నిగమనప్పడి.

ద్రావిడ మూలము - ఆంధ్రానువాదము

విశేష వివరణ సహితము.



విశేషతి

"శ్రీమన్నారాయణ"

—: ప్రచురణ కర్తలు :—

శ్రీ యతిరాజ సేవా మహిళా మండలి.

ఆలమూరు - (వయా) మండపేట. తూ. గో. జిల్లా.

.... ప్రకాశకులు ....

భక్తి "నివేదన"

పత్రికా కార్యాలయము-

విజయవాడ

— శ్రీ —

నిగమన పద్ధతి

ప్రథమ ముద్రణము— 1958 – 1000. ప్రతులు—

వెల. రూ. 0-8-0 .

విష్వక్సేనులు

శ్రీ శఠకోపసూరి

నాథమునులు

ఉయ్యక్కొండారు

మణక్కాల్నంబి

ఆళవందార్లు

పెరియనంబి

ఎంబెరుమానార్లు

ఎంబార్లు

శ్రీ పరాశరభట్టరు

నంజీయరు

నంపిళ్ళై

పెరియవాచ్చాంపిళ్ళై

వడక్కుతిరువీధిప్పిళ్ళై

పిళ్ళైలోకాచారియర్
(అష్టాదశరహస్యగ్రంథకర్త)
తిరువాయ్మొళిప్పిళ్ళై

మణవాళమామునులు

స్వాచార్యులు

శ్రీమతే రామానుజాయ నమః

ప్రారంభాను సంధేయ తనియలు

శ్లో॥ శ్రీశైలేశ దయాపాత్రం ధీభక్త్యాదిగుణార్ణవం।
యతీంద్రప్రవణం వందే రమ్యజామాతరం మునిం॥

శ్లో॥ లక్ష్మీనాథసమారంభాం నాథయామునమధ్యమాం।
అస్మదాచార్యపర్యంతాం వందే గురు పరంపరాం॥

శ్లో॥ యోనిత్యమచ్యుతపదాంబుజ యుగ్మరుక్మ। వ్యామోహతస్తదితరాణి తృణాయ మేనే।
అస్మద్గురోర్భగవతోఽస్య దయైకసింధోః। రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే॥

శ్లో॥ మాతా పితా యువతయస్తనయా విభూతిః। సర్వం యదేవ నియమేన మదన్వయానాం।
ఆద్యస్య నః కులపతేర్వకుళాభిరామం। శ్రీమత్తదంఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా॥

శ్లో॥ భూతం సరశ్చ మహదాహ్వయ భట్టనాథ। శ్రీ భక్తిసారకులశేఖర యోగివాహాన్,
భక్తాంఘ్రిరేణు పరకాలయతీంద్రమిశ్రాన్। శ్రీమత్ పరాంకుశమునిం ప్రణతోస్మి నిత్యం

శ్లో॥ లోకగురుం గురుభిస్సహ పూర్వైః। కూరకులోత్తమదాస ముదారం,
శ్రీ నగపత్యభిరామ వరేశౌ। దీప్రశయాన గురుం చ భజే ఽహం॥

శ్లో॥ లోకాచార్యాయ గురవే కృష్ణపాదస్య సూనవే। సంసారభోగి సందష్ట జీవజీవాతవే నమః॥

శ్లో॥ లోకాచార్యకృపాపాత్రం। కౌండిన్యకులభూషణం।
సమస్తాత్మ గుణావాసం। వందే కూరకులోత్తమం॥

శ్లో॥ నమ శ్శ్రీశైలనాథాయ కుంతీనగరజన్మనే। ప్రసాదలబ్ధ పరమ ప్రాప్యకైంకర్యశాలినే॥

శ్లో॥ లోకాచార్య పదాంభోజ। రాజహంసాయితాంతరం।
జ్ఞానవైరాగ్యజలధిం। వందే సౌమ్యవరంగురుం॥

శ్లో॥ శ్రీ జిహ్వావదీశ దాస। మమల మశేషశాస్త్రవిదం।
సుందర వరగురు కరుణా కందళిత జ్ఞానమందిరం కలయే॥

(సాంప్రదాయాను సారముగ స్వాచార్య పర్యంత తనయాను సంధానము.)

-:శాత్తుతనియలు - సమాప్త్యను సంధేయములు:-

కోయిలుల కాశిరియన్ కూరకులోత్తమ తాతర్। తీతిల్ తిరుమలై యాళ్వార్ శెఙ్గుంకురనై మణవాళర్। ఓతరియ పుకళ్ తిరునావుడైయ పిరాన్ తాతరుడన్। పోత మణవాళముని పొన్నడికళ్ పోత్తువనే॥

వాళ్ఇయులకాశిరియన్ వాళ్ఇ ముడుంబై మన్నుకులం। వాళ్ఇ ముడుంబై యెన్ను మానకరం। వాళ్ఇ మనం శూళ్ంద పేరింబమల్కు మికునల్లార్। ఇనం శూళ్ందిరుక్కుం ఇరుప్పు॥

ఓతుముడుంబై యులకాశిరియ నరుళ్। ఏను మఱవాత వెంబెరుమాన్ - నీతి
వళ్ఇవాచ్చిఱు నల్లూర్ మామఱై యోన్ పాతం। తొళుర్వార్క్కు-వారా తుయర్॥

-: ద్రావిడము :-

ఎన్నుం; ఇరండుపదమాయ్, మేల్-ఆయ ఎన్ను చతుర్థియాయ్ ఇరుక్కుం.

-: ఆంధ్రము :-

అనియు, ఆయన - అనియు, రెండు పదములు గలదై, దానిపై - ఆయ, అను చతుర్థీవిభక్తి గలదై యున్నది.

ఎంబెరుమానుడైయ సర్వరక్షకత్వముం, సమస్త కల్యాణ గుణాత్మకత్వముం, సర్వ శేషిత్వముం, శ్రియః పతిత్వముం, ఇవై అకారార్థమ్

7. సర్వేశ్వరుని యొక్క సర్వరక్షకత్వమున్ను, సమస్త కల్యాణ గుణాత్మ కత్వమున్ను, సర్వశేషిత్వమున్ను, శ్రియః పతిత్వమున్ను, ఇవి అకారము యొక్క అర్థములు.

3. అన్యశేషత్వ నివృత్తియుం, భగవదనన్యార్హ శేషత్వముం ఇవై ఉకారార్థం.

8. అన్య శేషత్వ నివృత్తియున్ను, భగవద నన్యార్హ శేషత్వమున్ను, అనునవి ఉకారము యొక్క అర్థములు.

9. ఆత్మావినుడైయ - జ్ఞానానందత్వముం, నిత్య త్వముం, అణుత్వముం, ఏకరూపత్వముం, స్వస్మై స్వయం ప్రకాశత్వముం, ప్రకృతేః పరత్వముం, ఇవై మకారార్థం.

9. ఆత్మయొక్క జ్ఞాన - ఆనందత్వమున్ను, జ్ఞాన గుణ కత్వమున్ను నిత్యత్వమున్ను, అణుత్వ మున్ను, ఏకరూపత్వమున్ను, స్వస్మై స్వయం ప్రకాశత్వమున్ను, ప్రకృతికంటె పరత్వమున్ను, అను నివి మకారము యొక్క అర్థములు.

10. స్వాహంకార - మమకార నివృత్తియుం, నివృత్తమాన స్వరూపత్తినుడైయ అత్యంత పారతంత్ర్యముం పారతంత్ర్య పరా - కాష్ఠైయాన - తదీయ శేషత్వముం, పర తంత్రనుక్కు అనురూపమాన ఉపాయత్వ ముం, ఇవై నమశ్శబ్దార్థం.

10. స్వాహంకార - మమకారముల నివృత్తి యున్ను, నివృతమైన స్వరూపము యొక్క అత్యంత పారతంత్ర్యమున్ను, పారతం త్ర్యము యొక్క చివర హద్దు అయిన భాగ వత శేషత్వమున్ను, పరతంత్రుడైన వానికి తగియున్నట్టి ఉపాయత్వమున్ను, ఇవి నమ శ్శబ్దము యొక్క అర్థములు.

11. చేతనాచేతనంగళినుడైయ నిత్యత్వముం అవత్తినుడైయ సమూహత్వముం, సమూహాసంఖ్యాతత్వముం ఇవై నార శబ్దార్థం.

11. చేతన - అచేతనముల యొక్క నిత్యత్వ మున్ను; వానియొక్క సమూహత్వమున్ను. సమూహముల యొక్క అసంఖ్యాతత్వ మున్ను ఇవి నార శబ్దముయొక్క అర్థములు.

12 ఈశ్వరనుడైయ, ధారకత్వముం, వ్యాప కత్వముం, నియన్తృత్వముం, సర్వవిధ బంధుత్వముం, ప్రాప్యత్వముం, ప్రాప కత్వముం, సకల జగత్కారణత్వముం ఇవై ఆయన శబ్దార్థం.

12. సర్వేశ్వరుని యొక్క ధారకత్వమున్ను, వ్యాపకత్వమున్ను నియంతృత్వమున్ను, సర్వవిధ బంధుత్వమున్ను, ప్రాప్యత్వ మున్ను, ప్రాపకత్వమున్ను, సకల జగ త్కారణత్వమున్ను, అయన శబ్దార్థములు

-: ద్రావిడము :-	-: ఆంధ్రము :-
13. నిత్యకైంకర్య ప్రార్థనై ఆయ శబ్దార్థం.	13. నిత్యమైన కైంకర్యమును ప్రార్థించుట ఆయ అను చతుర్థి విభక్తియొక్క అర్థము.
14. ఎంబెరుమానై యొழிయ, రక్షకాంతర ప్రతిపత్తి నడైయాడిత్తాగిల్ అకారార్థం నెంజిల్ పట్టదిల్లై యాగక్కడవదు.	14. సర్వేశ్వరునికంటె ఇతరులు రక్షకులను బుద్ధి కలిగి యున్నచో, అకారముయొక్క అర్థము మనస్సునకు పట్టనిదియే అగుచున్నది.
15. అన్యశేషత్వం నడై యాడిత్తాగిల్ ఉకారార్థం నెంజిల్ పట్టదిల్లై యాగక్కడవదు.	15. అన్యశేషత్వబుద్ధి కలిగి యున్నచో, ఉకారము యొక్క అర్థము మనస్సునకు పట్టనిదియే అగుచున్నది.
16. అనాత్మవాన దేహత్తిల్ ఆత్మబుద్ధి నడైయాడిత్తాగిల్ - మకారార్థం నెంజిల్ పట్టదిల్లై యాగక్కడవదు.	16. ఆత్మ కానట్టి దేహమున ఆత్మ యను బుద్ధి కలిగినచో మకారము యొక్క అర్థము మనస్సునకు పట్టనిదియే అగుచున్నది.
17. స్వస్వాతంత్ర్యముం, స్వరక్షణ ప్రతిపత్తియుం, శ్రీవైష్ణవ సమబుద్ధియుం, ఉపాయాంతరముగ నడైయాడిత్తాగిల్ నమశ్శబ్దార్థం నెంజిల్ పట్టదిల్లై యాగక్కడవదు.	17. స్వస్వాతంత్ర్యమున్ను స్వరక్షణ ప్రతిపత్తియున్ను, శ్రీవైష్ణవ సమబుద్ధియున్ను, ఇతరములు ఉపాయములను బుద్ధియున్ను కలిగియున్నచో నమః శబ్దము యొక్క అర్థము మనస్సునకు పట్టనిదియే అగుచున్నది.
18. ఈశ్వర శరీర భూతరాన చేతనాచేతనంగళోడే రాగద్వేషం నడైయాడిత్తాగిల్, నార-శబ్దార్థం నెంజిల్ పట్టదిల్లై యాగక్కడవదు.	18. సర్వేశ్వరునికి శరీరభూతులైన చేతనాచేతనములతో రాగముగాని ద్వేషముగాని కలిగి యున్నచో, నార శబ్దము యొక్క అర్థము మనస్సునకు పట్టనిదియే అగుచున్నది.
19. అబంధుక్కళ్ పక్కలిలే బంధుత్వప్రతిపత్తి నడైయాడిత్తాగిల్ అయన- శబ్దార్థం నెంజిల్ పట్టదిల్లై యాగక్కడవదు.	19. బాంధవులు కానివారలపట్ల బంధుత్వబుద్ధి కలిగి యున్నచో, అయన - శబ్దము యొక్క అర్థము మనస్సునకు పట్టనిదియే అగుచున్నది.
20. అభోగ్యమాన శబ్దాది విషయంగళిలే- భోగ్యతా బుద్ధి నడైయాడిత్తాగిల్, అయన శబ్దార్థం, నెంజిల్ పట్టదిల్లై యాగక్కడవదు.	20. భోగ్యములు కానట్టి శబ్దాది విషయముల యందు - భోగ్యతా బుద్ధికలిగి యున్నచో, అయన - శబ్దము యొక్క అర్థము మనస్సునకు పట్టనిదియే అగుచున్నది.

:- ద్రావిడము :-

21. తిరుమంత్రత్తుక్కు తాత్పర్యార్థం ఏదు? వాక్యార్థం ఏదు? ప్రధానార్థం ఏదు? అనుసంధానార్థం ఏదు ఎన్నిల్?

22. తాత్పర్యార్థం సకల వేదశాస్త్ర రుచి పరిగృహీతం

23. వాక్యార్థం ప్రాప్యస్వరూప నిరూపణం.

24. ప్రధానార్థం ఆత్మస్వరూప నిరూపణం.

25. అనుసంధానార్థం సంబంధానుసంధానం.

26. సంబంధం ఏదు ఎన్నిల్? అకార పదత్తాలే పితాపుత్ర సంబంధం శొల్లి, అవ - రక్షణే, ఎన్గిఱ ధాతువినాలే రక్ష్యరక్షక సంబంధం శొల్లి, లుప్త చతుర్థియాలే శేషి శేష సంబంధం శొల్లి, ఉకార పదత్తాలే భర్తృ భార్యా సంబంధం శొల్లి, మకార పదత్తాలే జ్ఞాతృ జ్ఞేయ సంబంధం శొల్లి, నమః పదత్తాలే స్వస్వామి సంబంధం శొల్లి, నార పదత్తాలే శరీర-శరీరి సంబంధం శొల్లి, అయన పదత్తాలే ఆధార ఆధేయ సంబంధం శొల్లి, ఆయ పదత్తాలే భోక్తృ భోగ్య సంబంధం శొల్లి, ఆగ తిరుమంత్రత్తాల్ నవవిధ సంబంధం శొల్లి, త్తైక్కట్టుగిఱదు.

-: ఆంధ్రము :-

21. తిరుమంత్రమునకు తాత్పర్యార్థము ఏమి? వాక్యార్థము ఏమి? ప్రధానమైన అర్థము ఏమి? అనుసంధించుకొన వలసిన అర్థము ఏమి? అనినచో,

22. తాత్పర్యార్థము సకలమైన వేదశాస్త్రముల యందలి రుచిచే పరిగ్రహింపబడుట.

23. వాక్యార్థము - ప్రాప్యము యొక్క స్వరూపమును నిరూపించుట.

24. ప్రధానమైన అర్థము - ఆత్మయొక్క స్వరూపమును నిరూపించుట.

25. అనుసంధించుకొన వలసిన అర్థము - సంబంధమును అనుసంధించు కొనుట.

26. సంబధము ఏమి అనగా - అకార పదముచే పితాపుత్ర సంబంధమును చెప్పి, అవ - రక్షణే, అనునట్టి ధాతువుచే రక్ష్య రక్షక సంబంధమును చెప్పి, లుప్త చతుర్థి విభక్తి చేత శేషి శేష సంబంధమును చెప్పి ఉకార పదముచే భర్తృభార్యా సంబంధమును చెప్పి, మకార పదముచే జ్ఞాతృ జ్ఞేయ సంబంధమును చెప్పి, నమః పదముచే స్వస్వామి సంబంధమును చెప్పి, నార పదముచే శరీరి శరీర సంబంధమును చెప్పి అయన పదముచే ఆధార - ఆధేయ సంబంధమును చెప్పి, ఆయ పదముచే, భోక్తృ - భోగ్యత్వ సంబంధమును చెప్పి ఈవిధముగా తిరుమంత్రముచే నవవిధ సంబంధములున్ను చెప్పబడుచున్నవి.

పిళ్ళైలోకాచార్యర్ తిరువడిగళే శరణం

తిరుమంత్ర ప్రకరణము సమాప్తము.





ద్వయ ప్రకరణము



-: ద్రావిడము :-

27. ద్వయం - ఇరండు వాక్యమాయ్, ఆరు పదమాయ్, పత్తర్థమాయ్, ఇరుపత్తైంజు తిరువక్షరమాయ్, ఇరుక్కుం.

28. అదిల్ పూర్వవాక్యం - పదినంజు తిరువక్షరమాయ్, ఉత్తరవాక్యం పత్తు తిరువక్షరమాయ్, ఇరుక్కుం.

29. ఎంగనే యెన్నిల్ - శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే - ఎన్నుం; శ్రీమతే నారాయణాయ నమః - ఎన్నుం; ఇరండు వాక్యమాయ్ ఇరుక్కుం.

30. శ్రీమన్నారాయణ చరణౌ - ఎన్నుం; శరణం - ఎన్నుం; ప్రపద్యే - ఎన్నుం; శ్రీమతే - ఎన్నుం; నారాయణాయ - ఎన్నుం; నమః - ఎన్నుం; ఆరుపదమాయ్; శ్రీ - ఎన్నుం; మన్ - ఎన్నుం; నారాయణ ఎన్నుం; చరణౌ - ఎన్నుం; శరణం - ఎన్నుం; ప్రపద్యే ఎన్నుం; శ్రీమతే - ఎన్నుం; నారాయణ- ఎన్నుం; ఆయ - ఎన్నుం; నమః - ఎన్నుం; పత్తర్థమాయ్ ఇరుక్కుం.

31. శ్రీ - ఎన్గైయాలే - ఎంబెరుమానుక్కు మరక్క వొణ్ణాద పెరియ పిరాట్టియారు డైయ పురుషకారత్వం శొల్లి మన్- ఎన్గైయాలే - అప్పురుషకారిత్తినుడైయ నిత్యయోగం శొల్లి, నారాయణ - ఎన్గైయాలే - ఇప్పడి పురుషకారభూతైయాన - పెరియ పిరాట్టియార్ - తాన్ కుడైచ్చొల్లిలుం - "ఎన్నుడియార్ అదు

-: ఆంధ్రము :-

27. ద్వయము - రెండువాక్యములు కలదై, ఆరుపదములను కలదై, పదిఅర్థములను కలదై, ఇరువది అయిదు దివ్యమైన అక్షరములను కలదై ఉన్నది.

28. అందు పూర్వవాక్యము, పదునైదు దివ్యమైన అక్షరములను కలదై, ఉత్తరవాక్యము పది దివ్యమైన అక్షరములనుగలదై ఉన్నది

29. ఎటులననగా - శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే - అనియు; శ్రీమతే నారాయణాయ నమః - అనియు రెండు వాక్యములను కలదై యున్నది.

30. శ్రీమన్నారాయణ చరణౌ - అనియు, శరణం అనియు; ప్రపద్యే - అనియు, శ్రీమతే అనియు, నారాయణాయ అనియు; నమః - అనియు; ఆరుపదములను కలదై; శ్రీ - అనియు; మన్ - అనియు, నారాయణ అనియు, చరణౌ - అనియు. శరణం అనియు, ప్రపద్యే - అనియు, శ్రీమతే- అనియు, నారాయణ: అనియు; ఆయ; అనియు; నమః - అనియు, పదిఅర్థములను కలదై ఉన్నది.

31. శ్రీ - అనుటచే - సర్వేశ్వరునకే మరుపుశక్యముగానట్టి లక్ష్మీదేవియొక్క పురుషకారత్వమును చెప్పి, మన్ - అనుటచే అట్టి పురుషకారము యొక్క నిత్యయోగమును చెప్పి, నారాయణ - అనుటచే ఈ విధముగ పురుషకారభూతురాలైన లక్ష్మీదేవియే తాను చేతనుల లోటుపాటులను తెలిసి నప్పటికిన్ని

[illegible], శెయ్‌దారేల్ నన్ఱుశెయ్‌దార్" [illegible]బడి యాన వాత్సల్యాది గుణ[illegible]ం శొల్లి, చరణౌ - ఎన్‌గైయాలే - గుణంగళుక్కుం పెరియ పిరాట్టియారుక్కుం ఆశ్రయణీయమాన విలక్షణవిగ్రహ యోగం శొల్లి, శరణం - ఎన్‌గైయాలే అవ్విగ్రహమే ఉపాయం ఎన్నుమిడం శొల్లి, ప్రపద్యే - ఎన్‌గైయాలే - ఉపాయ స్వీకారం పణ్ణిన - అధికారినుడైయ అధ్యవసాయం శొల్లి, శ్రీమతే - ఎన్‌గైయాలే మిథునమే ప్రాప్యం ఎన్నుమిడం శొల్లి, నారాయణ - ఎన్‌గైయాలే - ఎంబెరుమానుడైయ సర్వస్వామిత్వం శొల్లి, ఆయ- ఎన్‌గైయాలే - అవన్ తిరువడిగళిలే పణ్ణుం వృత్తి విశేషం శొల్లి, నమః - ఎన్‌గైయాలే అవ్వృత్తిక్కు విరోధియాన స్వాహంకార మమకార నివృత్తియై చొల్లి, తలైక్కట్టుగిఱదు.

32. ద్వయత్తుక్కు తాత్పర్యార్థ మేదు? వాక్యార్థ మేదు? ప్రధానార్థమేదు? అనుసంధానార్థమేదు? ఎన్నిల్ - తాత్పర్యార్థం ఆచార్యరుచి పరిగృహీతం; వాక్యార్థం- ప్రాపక స్వరూప నిరూపణం, ప్రధానార్థం మిథున కైంకర్యం, అనుసంధానార్థం - స్వదోషానుసంధానం; శొల్లి తలైక్కట్టుగిఱదు.

"నా దాసులు అటుల చేయరు, చేసినచో మంచినే చేసినవారైరి" అనునట్లు వాత్సల్యాది గుణయోగమును చెప్పి, చరణౌ - అనుటచే - ఆ గుణములకును శ్రీలక్ష్మీదేవి వారికిన్ని ఆశ్రయణీయమైనట్టి విలక్షణమైన దివ్యమంగళ విగ్రహమును కలిగియుండుటను చెప్పి, శరణం - అనుటచే ఆ విగ్రహమే ఉపాయము అను విషయమును చెప్పి, ప్రపద్యే - అనుటచే - ఉపాయముగ అధ్యవసించి యున్న అధికారియొక్క నిశ్చిత విశ్వాస జ్ఞానమును చెప్పి, శ్రీమతే - అనుటచే మిథునమే ప్రాప్యము అను విషయమును చెప్పి, నారాయణ అనుటచే సర్వేశ్వరుని యొక్క సర్వస్వామిత్వమును చెప్పి. ఆయ - అనుటచే ఆయనయొక్క శ్రీపాదముల యందు చేయు వృత్తి విశేషమును చెప్పి, నమః - అనుటచే అట్టి వృత్తికి విరోధియైనట్టి స్వాహంకారము యొక్కయు మమకారము యొక్కయు నివృత్తిని చెప్పి, ముగించుచున్నది.

32. ద్వయమునకు తాత్పర్యార్థము ఏమి? వాక్యార్థము ఏమి? ప్రధానమైన అర్థము ఏమి? అనుసంధించుకొనవలసిన అర్థము ఏమి? అనినచో:- తాత్పర్యము-ఆచార్యుల యందలి రుచిచే పరిగ్రహింప బడుట; వాక్యార్థము - ఉపాయ స్వరూపమును నిరూపించుట; ప్రధానమైన అర్థము, శ్రీ - శ్రియఃపతుల కైంకర్యము; అనుసంధించుకొనబడవలసిన అర్థము - తనయొక్క దోషములను అనుసంధించుకొనుట; అని చెప్పి ముగించుచున్నది.

ద్వయమంత్ర ప్రకరణం సమాప్తమ్



శ్రీ చరమశ్లోక ప్రకరణము



:– ద్రావిడము :–

33. చరమశ్లోకం– ఇరండు వాక్యమాయ్, పదినోరు పదమాయ్, ముప్పత్తిరండు తిరువక్షరమాయ్, ఇరుక్కుం.

34. ఎంగనే ఎన్నిల్– "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ"; "అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః"; ఎన్నుం ఇరండు వాక్యమాయ్ ఇరుక్కుం.

35. సర్వధర్మాన్– ఎన్నుం; పరిత్యజ్య ఎన్నుం; మాం ఎన్నుం; ఏకం– ఎన్నుం; శరణం ఎన్నుం; వ్రజ ఎన్నుం; అహం–ఎన్నుం; త్వా– ఎన్నుం; సర్వపాపేభ్యః– ఎన్నుం; మోక్షయిష్యామి ఎన్నుం; మాశుచః– ఎన్నుం; పదినోరు పదమాయ్ ఇరుక్కుం.

36. సర్వధర్మాన్– ఎన్గైయాలే, ఇతరోపాయంగళై చ్చొల్లి; పరిత్యజ్య– ఎన్గైయాలే, ఇతరోపాయ నివృత్తియై చ్చొల్లి; మాం– ఎన్గైయాలే, సమ్యగ్జ్ఞాన వుపాయం శొల్లి; ఏక– ఎన్గైయాలే ఉపాయ నైరపేక్ష్యం శొల్లి; శరణం– ఎన్గైయాలే, ఉపాయత్వం శొల్లి, వ్రజ– ఎన్గైయాలే, ఉపాయస్వీకారం శొల్లి; అహం– ఎన్గైయాలే, తన్నుడైయ సర్వశక్తిత్వం శొల్లి; త్వా–ఎన్గైయాలే, ఉపాయ స్వీకారం పణ్ణిన అధికారి స్వరూపం శొల్లి; సర్వపాపేభ్యః– ఎన్గైయాలే, ప్రాప్య ప్రతిబంధకంగళై చ్చొల్లి; మోక్షయిష్యామి– ఎన్గైయాలే, ప్రాప్యప్రతి

–: ఆంధ్రము :–

33. చరమశ్లోకము– రెండువాక్యములు కలదై, పదునొకండు పదములను కలదై, ముప్పది రెండు దివ్యాక్షరములను కలదై ఉన్నది.

34. ఎట్లనగా– "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ"; "అహంత్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః" అనియు రెండువాక్యములను కలదై ఉన్నది.

35. సర్వధర్మాన్ అనియు; పరిత్యజ్య అనియు, మాం– అనియు; ఏకం– అనియు; శరణం– అనియు; వ్రజ– అనియు; అహం–అనియు; త్వా– అనియు; సర్వపాపేభ్యః– అనియు, మోక్షయిష్యామి– అనియు; మాశుచః– అనియు; పదునొకండు పదములను కలదై ఉన్నది.

36. సర్వధర్మాన్– అనుటచే, ఇతరములైన ఉపాయములను చెప్పి పరిత్యజ్య అనుటచే ఇతరోపాయముల నివృత్తిని చెప్పి; మాం అనుటచే, సమ్యగ్జ్ఞాన విశిష్టమైన ఉపాయమును చెప్పి; ఏకం– అనుటచే, ఉపాయము యొక్క నిరపేక్షస్వరూపమును చెప్పి; శరణం– అనుటచే, ఉపాయమగుటను చెప్పి; వ్రజ– అనుటచే, ఉపాయము యొక్క స్వీకారమును చెప్పి; అహం– అనుటచే, తనయొక్క సర్వశక్తిత్వమును చెప్పి; త్వా– అనుటచే, ఉపాయమును అవలంబించిన అధికారియొక్క స్వరూపమును చెప్పి; సర్వపాపేభ్యః– అనుటచే ప్రాప్యమునకు ప్రతిబంధకములైన వాటిని చెప్పి,

-: ద్రావిడము :-	-: ఆంధ్రము :-
బాధకనివృత్తియై చొల్లి; మాశుచః- ఎన్గైయాలే నిర్భరత్వానుసంధానః శొల్లి, త్తలైకట్టుగిఱదు.	మోక్షయిష్యామి- అనుటచే ప్రాప్యములకు ప్రతిబంధకములైన వాటియొక్క నివృత్తిని చెప్పి, మాశుచః- అనుటచే నిర్భరత్వము అనుసంధించుకొన వలసిన విధానము చెప్పి ముగించుచున్నది.
37. చరమ శ్లోకత్తుక్కు తాత్పర్యార్థం ఏదు? వాక్యార్థం ఏదు? ప్రధానార్థం ఏదు? అనుసంధానార్థం ఏదు? ఎన్నిల్	37. చరమ శ్లోకమునకు తాత్పర్యార్థము ఏమి? ప్రధానార్థము ఏమి? అనుసంధించుకొన వలసిన అర్థము ఏమి? అనినచో!
38. తాత్పర్యార్థం- శరణ్యరుచి పరిగృహీతం.	38. తాత్పర్యార్థము- శరణ్యుని యందలి రుచిచే పరిగ్రహింప బడుట.
39. వాక్యార్థం- ప్రాపకస్వరూప నిరూపణం.	39. వాక్యార్థము- ప్రాపకునియొక్క స్వరూపమును నిరూపించుట.
40. ప్రధానార్థం- ఈశ్వరస్వరూప నిరూపణం.	40. ప్రధానమైన అర్థము- ఈశ్వరునియొక్క స్వరూపమును నిరూపించుట.
41. అనుసంధానార్థం- నిర్భరత్వానుసంధానం శొల్లి త్తలైకట్టుగిఱదు.	41. అనుసంధించుకొనవలసిన అర్థము- నిర్భరుడనని అనుసంధించు కొనుట, అని చెప్పి ముగించుచున్నది.

చరమశ్లోక ప్రకరణము సమాప్తము.

పెరియవాచ్చాంబిళ్ళై తిరువడిగళే శరణం.

నిగమనప్పడి సమాప్తము.

(ఈ ప్రకరణమున సూత్రములు. 9. మొత్తము సూత్రములు—41.)



నిగమనప్పడి విశేషవివరణము.

-:తిరుమంత్రము:-

తిరుమంత్రం

"ఓం నమో నారాయణాయ"

ఇది వాక్యముగ విడతీసినచో—ఒకటే వాక్యముగలది

ఇది పదములుగ విడతీసినచో—మూడుపదములను గలది.

ఇది అక్షరములుగ విడతీసినచో—ఎనిమిది అక్షరములను గలది.

ఓం, అను మొదటిపదమును (ఇదియే మొదటి అక్షరముకూడ) విడతీసినచో అ + ఉ + మ = అని మూడు అక్షరములుగలదిగ ఉండును. మూడు అక్షరములున్ను మూడు అర్థములను తెలుపును.

నమః, అనురెండవ పదమును విడతీసినచో న + మః = అని రెండు అక్షరములు గలదిగ ఉండును. రెండు అక్షరములున్ను రెండు అర్థములను కలసి తెలుపును.

నారాయణాయ, అను మూడవ పదమును విడతీసినచో నార + అయన + ఆయ = అని మూడు వేరువేరు అర్థములనిచ్చు పదములై, మూడుఅర్థములను తెలుపును.

గాన ఈ మంత్రమును ఏడు భాగములుగ విభాగించి ఏడు అర్థములను తెలిసికొనవలసి యున్నది.

—: ప్రతి పదార్థము :—

1. అ = సర్వరక్షకుడును, సమస్తకల్యాణ గుణాత్మకుడును, సర్వశేషియు అగు శ్రియఃపతికి
2. ఉ = మాత్రమే అనన్యార్హశేష భూతమై,
3. మ = జ్ఞానానంద స్వరూపమై, జ్ఞానగుణకమై, నిత్యమై, అణువై, ఏకరూపమై, స్వస్మైస్వయం ప్రకాశకమై, ప్రకృతి కంటె అతిరిక్తమైన, జీవుడనైన నేను.
4. నమః = అహంకార - మమకార రహితుడనై, భగవద్భాగవత పరతంత్రుడనై, భగవద్భాగవతశేషభూతుడనై, తదేకోపాయభూతుడనై,
5. నార = నిత్యములైన చేతనా చేతనముల సమూహగణమునకు,
6. అయన = ధారకుడై, వ్యాపకుడై, నియంతయై సర్వవిధబంధువై ప్రాప్యమై ప్రాపకుడై, సకల జగత్కారణుడైన సర్వశేషికి,
7. ఆయ = నిత్యకైంకర్యమును చేయుచుందునుగాక.

—: తాత్పర్యము :—

సర్వేశ్వరునికే శేషభూతమైన నేను నాకు దాసుడను గాకుండ నుందునుగాక

సర్వశేషియైన నారాయణునకే అన్నికైంకర్యములను చేయుచుందునుగాక.

—: ప్రయోజనము :—

అకారార్థము—సర్వేశ్వరుడే రక్షకుడు, తదితరులుగాని తానుగాని తనకు రక్షకులుకారు అని తెలుపుచున్నది.

ఉకారార్థము—సర్వేశ్వరునికి మాత్రమే మనము శేషభూతులము, తదితరులకుగాని మనకుగాని మనము శేషభూతులముకాము అని తెలుపుచున్నది.

మకారార్థము—జ్ఞాన విహీనమైనది దేహము. జ్ఞానముకలది ఆత్మ. గాన దేహము కంటె ఆత్మవేరైనది, అనితెలుపుచున్నది.

నమశ్శబ్దార్థము—నేనుపరతంత్రుడనేకాని స్వతంత్రుడనుకాను. భగవంతుడే నాకు రక్షకుడుకాని తదితరు లెవ్వరునుకారు. నేను శ్రీవైష్ణవులకు దాసుడనేకాని వారికంటె అధికుడనుగాని లేక వారితో సమానమైనవాడినిగాని ఎన్నటికిని కాను.

భగవంతుడే నాకు ఉపాయభూతుడు. మరెవ్వరునుకారు. అనితెలుపుచున్నది.

నారశబ్దార్థము—చేతనములు అచేతనములు అన్నియు సర్వేశ్వరునికి శరీరభూతములు. కాన వానితో రాగద్వేషములను కలిగియుండకూడదు అనితెలుపుచున్నది.

అయనశబ్దార్థము—ఈదేహబంధువులందరును నిజమైనబంధువులుకారు, సర్వేశ్వరుడు ఒక్కడు మాత్రమే నిజమైన బంధువు అని తెలుపుచున్నది.

ఆయ శబ్దార్థము—శబ్దాది విషయములు మనకు భోగ్యములుకావు. గాన వానియందు భోగ్యతాబుద్ధి కూడదుఅని తెలుపుచున్నది.

సూచన:—ఈశబ్దములు తెలుపునట్టి అర్థములను స్మరించుచు మననముచేయుచో, ఈఅర్థములకు వ్యతిరేకములై ప్రకృతి సంబంధమువలన కలుగునట్టి ఆయాదోషములు నశించగలవు. తద్ద్వారా పరమాత్మునియందు అనురక్తియు తదితరములయందు విరక్తియు కలుగగలవు.

—: తిరుమంత్రమున తెలుపబడిన జీవపరమాత్మలకు గల నవవిధ సంబంధములు :—

శ్లో॥ పితా చ రక్షక శ్శేషీ భర్తా జ్ఞేయో రమాపతిః
స్వామ్యాధారో మమాత్మా చ భోక్తా చైవ మనూదితః॥

(1) అ కారముచే—పితాపుత్ర సంబంధము
(2) అవ - రక్షణే అను ధాతువుచే—రక్ష్య రక్షక సంబంధము,
(3) లుప్త చతుర్థిచే—శేషి శేష సంబంధము,
(4) ఉ కారముచే—భర్తృ భార్యా సంబంధము
(5) మ కారముచే—జ్ఞాతృ జ్ఞేయ సంబంధము
(6) నమః పదముచే—స్వ స్వామి సంబంధము
(7) నార పదముచే—శరీరి శరీర సంబంధము
(8) అయన పదముచే....ఆధార ఆధేయ సంబంధము
(9) ఆయ పదముచే... భోక్తృ భోగ్య సంబంధము

సర్వేశ్వరుడుమనకు తండ్రి,	రక్షకుడు;	శేషి;	భర్త,	జ్ఞాత,	స్వామి,	ఆత్మ,	ఆధారము,	భోక్త
మనము ఆయనకు పుత్రులము;	రక్ష్యులము;	శేషభూతులము;	భార్యలము,	జ్ఞేయము,	సొమ్ము,	శరీరము,	ఆధేయము,	భోగ్యులము

-: ద్వయము :-

ద్వయ మంత్రము

శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే
శ్రీమతే నారాయణాయ నమః

ఇది వాక్యములుగ విడదీసినచో - రెండు వాక్యములను గలది.

ఇది పదములుగ విడదీసినచో - ఆరు పదములను గలది.

ఇది అక్షరములుగ విడదీసినచో—ఇరువదైదు అక్షరములను గలది.

ఇది అర్థమునకు వీలగు వ్యస్తపదములుగ విడదీసినచో పది పదములను గలది.

"శ్రీమన్నారాయణ చరణౌ" అను మొదటిపదమును విడదీసినచో శ్రీ + మన్ + నారాయణ + చరణౌ అను నాలుగు పదములుగ విడిపోయి నాలుగు అర్థములను తెలుపును.

రెండవ వాక్యములోని 'నారాయణాయ' అను పదమును విడదీసినచో 'నారాయణ + ఆయ' అను రెండు పదములుగ విడిపోయి రెండు అర్థములను తెలుపును.

(1) శ్రీ = చేతనులచే ఆశ్రయింపబడి, తాను సర్వేశ్వరుని ఆశ్రయించి పురుషకారమును జేయు లక్ష్మీదేవితోసహా.
(2) మన్ = నిత్యమును గలసియుండునట్టి.
(3) నారాయణ = వాత్సల్యాదిగుణములుగల సర్వేశ్వరునియొక్క.
(4) చరణౌ = విలక్షణ విగ్రహయుక్తమైన శ్రీపాదములను
(5) శరణం = ఉపాయముగా.
(6) ప్రపద్యే = అధ్యవసించుచున్నాను.
(7) శ్రీమతే = లక్ష్మీదేవితో కూడుకొని ప్రాప్యమైయున్న
(8) నారాయణ = సర్వస్వామియైన సర్వేశ్వరుని,
(9) ఆయ = కైంకర్యము కొరకై
(10) నమః = అహంకార - మమకార రహితుడనై యుండును.

తాత్పర్యము

శ్రియఃపతియై సర్వసులభుడైన నారాయణుని శ్రీపాదములనే అభిమత సిద్ధికిన్ని, తద్విరోధినివృత్తికిన్ని, ఉపాయముగా ఆశ్రయించుచున్నాను.
శ్రియఃపతియై సర్వస్వామియైన నారాయణుని నిత్యకైంకర్యమును అహంకార మమకార రహితుడనై చేయుచుందునుగాక.

—: చరమశ్లోకము :—

చరమశ్లోకము

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః॥

ఇది వాక్యములుగ విడతీసినచో—రెండువాక్యములను గలది
ఇది పదములుగ విడతీసినచో—పదునొకండు పదములను గలది
ఇది అక్షరములుగ విడతీసినచో—ముప్పది రెండు అక్షరములను గలది

(1) సర్వధర్మాన్ = ఇతరోపాయముల నన్నింటిని,
(2) పరిత్యజ్య = పూర్తిగ విడచిపెట్టి,
(3) మాం = సంపూర్ణమైన ఉపాయభూతుడనైన నన్ను
(4) ఏకం = ఇతరోపాయ నిరపేక్షుడనైన
(5) శరణం = ఉపాయముగా.
(6) వ్రజ = ఆశ్రయించుమా,
(7) అహం = సర్వశక్తిమంతుడనైన నేను,
(8) త్వా = నన్నే ఉపాయముగా ఆశ్రయించిన నిన్ను
(9) సర్వపాపేభ్యః = మత్ప్రాప్తి ప్రతిబంధకములైన సమస్తమునుండియు
(10) మోక్షయిష్యామి = విడివడునటుల జేయుదును,
(11) మాశుచః = దుఃఖించక నిర్భరుడవై యుండుమా.

తాత్పర్యము

ఇతరోపాయముల నన్నింటిని సవాసనగ విడచి,
నన్నే ఇతరోపాయ నిరపేక్షునిగా నమ్మి యుండుమా।
సర్వశక్తి మంతుడనైన నేను నిన్ను అన్ని ప్రతిబాధకముల నుండియు,
విడిపింతును. దుఃఖించకుమా.

తిరుమంత్రము	ద్వయము	చరమశ్లోకము
శబ్దార్థము—సకలవేదసారసంగ్రహము	ఆచార్యరుచిపరిగృహీతము	భగవద్రుచిపరిగృహీతము
వాక్యార్థము—ప్రాప్యస్వరూపనిరూపణము	ప్రాపకస్వరూపనిరూపణము	ప్రాపకస్వరూపనిరూపణము
ప్రధానార్థము—ఆత్మస్వరూపనిరూపణము	మిథునకైంకర్యము	ఈశ్వరస్వరూపనిరూపణము
అనుసంధానార్థము—సంబంధానుసంధానము	స్వదోషానుసంధానము	నిర్భరత్వానుసంధానము

—: నా రా య ణ ప ద ము :—

ఇది తిరుమంత్రములో ఒకపర్యాయమున్ను, ద్వయమంత్రములో పూర్వవాక్యమున ఒకపర్యాయమున్ను, ఉత్తర వాక్యములో ఒకపర్యాయమున్ను, మొత్తము మూడు పర్యాయములు మంత్రత్రయమున నారాయణపదము ప్రయోగింపబడుచున్నది మూడుస్థలముల యందును మూడువిధములుగ నారాయణుని భావింపవలయును.

తిరుమంత్రమునకు ద్వయము వ్యాఖ్యానరూపమైనది. అందుచే తిరుమంత్రములోని నారాయణ పదములో తెలుప బడిన అర్థమును ద్వయములోని రెండు నారాయణపదములను వివరముగ వ్యాఖ్యానరూపమున తెలుపుచున్నవి.

—: తిరుమంత్రములోని నారాయణపదము :—

నారాః అయనం యస్యసః = నారాయణః అని సర్వేశ్వరుని అంతర్వ్యాప్తిని, ప్రాపకస్వరూపమును (అంతరాత్మత్వమును, ఉపాయపరిపూర్తిని) మరియు నారాణాం అయనం = నారాయణః అని సర్వేశ్వరుని బహిర్వ్యాప్తిని, ప్రాప్యస్వరూపమును, (నియంతృత్వమును ఉపేయత్వమును) తెలుపుచున్నది.

దీనివలన భగవంతునియొక్క రక్షకత్వ - కారణత్వములున్ను, తత్ప్రయుక్తములైన సర్వజ్ఞత్వ - సర్వశక్తిత్వాది కల్యాణగుణయోగము తెలుపబడుచున్నది.

గాని ఇందు ప్రాపకత్వ - రక్షకత్వములకు అవసరమైనట్టి లక్ష్మీవిశిష్టత్వము గాని విలక్షణ విగ్రహయుక్తత్వము గాని శబ్దతః తెలుపబడుటలేదు.

—: ద్వయముయొక్క పూర్వవాక్యములోని నారాయణపదము :—

ఇది శ్రీమత్పదయుక్తము, చరణపదయుక్తము అగుటచే సర్వేశ్వరుని ప్రాపకత్వ స్వరూపమును, అందులకు అవసరమగు లక్ష్మీవిశిష్టత్వము - విలక్షణ విగ్రహయుక్తత్వములను, శబ్దతః తెలుపుచున్నది, మరియు ప్రాపకత్వానుకూలమైన వాత్సల్యాది గుణయుక్తతను తెలుపుచున్నది.

—: ద్వయముయొక్క ఉత్తరవాక్యములోని నారాయణ పదము :—

ఇది (శేషే) చతుర్థీ విభక్తి యుక్తమైనదగుటచే శేషత్వ ప్రతిసంబంధమైన శేషిత్వరూప ప్రాప్యస్వరూపమును అందులకు అవసరమగు లక్ష్మీవిశిష్టత్వమును. శబ్దతః తెలుపుచున్నది.

నమః పదము :-

ఇది తిరుమంత్రములో ఒకపర్యాయమున్ను, ద్వయములో ఉత్తరవాక్యమున ఒకపర్యాయమున్ను స్మరింపబడుచున్నది.

రెండుస్థలములయందును అనుసంధించుకొనవలసిన విశేష విధానము లేవియనగా:—

—: తిరుమంత్రములోని నమః పదము :—

ఇది అహంకార-మమకార రాహిత్యతను, ఇతర శేషత్వ నివృత్తిని, స్వరూప-ఉపాయ-ప్రాప్యములకు విరోధములైన వాటిని పోగొట్టు భగవద్భాగవతాచార్య శేషత్వమును, తదనుకూల స్వరూప-ఉపాయ-ప్రాప్యములను, అచేతనమువలె తదేకోపాయత్వనిష్ఠను తెలుపుచున్నది.

—: ద్వయములోని నమః పదము :—

ఇదికూడ పైవిషయములను తెలుపుచు, మరియు కైంకర్యసమయమందలి స్వభోగ్యతాబుద్ధిని తత్ప్రియుక్త కర్మ-అవిద్య-ప్రకృతి సంబంధములను విరోధులయొక్క నాశనమును, శేషత్వ-కైంకర్య ప్రతిసంబంధి కేవల నారాయణుడుగాక లక్ష్మీవిశిష్టనారాయణుడు అని శేషత్వముయొక్క కాష్ఠాదశను వివరించుచున్నది.

-: చతుర్థీ విభక్తి :-

(ఆయ అను చతుర్థీ విభక్తి ప్రత్యయము)

ఇది తిరుమంత్రములో ఒకపర్యాయమున్ను, ద్వయములో ఒకపర్యాయమున్ను నారాయణ పదోత్తరముల యందు స్మరింపబడుచున్నది.

రెండుస్థలములయందును అనుసంధించుకొనవలసిన విశేష విధానము లేవియనగా:—

— తిరుమంత్రములోని చతుర్థీ విభక్తి :—

ఇది చేతనుడు నారాయణుని విషయమై స్వరూపప్రయుక్తమై, సర్వదేశ-సర్వకాల-సర్వావస్థలయందును అనువర్తించు, సర్వవిధకైంకర్యములను గూర్చి చేయుప్రార్థనను తెలుపుచున్నది.

—: ద్వయములోని చతుర్థీ విభక్తి :—

ఇది పైనతెలిపిన ప్రార్థన కేవల నారాయణుని విషయమైయ్యే కాదు. అది లక్ష్మీవిశిష్టనారాయణుని విషయమైయుండవలెనని శబ్దతః కూడ నిష్కర్షించుచు. దానియొక్క నిత్యత్వమును తెలుపుచున్నది.

శ్రీ శ్రీ శ్రీ

-: శ్రీ మత్పదము :-

ఇది ద్వయమంత్రములో పూర్వవాక్యమున ఒక పర్యాయమున్ను; ఉత్తరవాక్యములో రెండవ పర్యాయమున్ను స్మరింపబడుచున్నది. రెండు స్థలములయందును అనుసంధింపవలసిన విధానము లేనియెడల:-

తిరుమంత్రములోని అర్థమునే ద్వయమంత్రము వివరించుచున్నది. గాన ఆ మంత్రములోని ప్రణవాంతర్గత మగు అకారముచేతను, నారాయణపదముచేతను, అర్థతః తెలుపబడిన నారాయణునికి గల విలక్షణ లక్ష్మీసంబంధమునే ద్వయములోని ఈరెండు శ్రీమత్పదములు తెలుపుచున్నవి.

తిరుమంత్రములో, చేతనునికి పరమపురుషార్థము నారాయణుని కైంకర్యము అనియు; అట్టి కైంకర్యమును స్వీకరించువాడు కేవల నారాయణుడుగాక శ్రీమన్నారాయణుడు అనియు; అర్థతః తెలుపబడినది. అలక్ష్మీ-నారాయణులకుగల సంబంధముగాని, ఆసంబంధముయొక్క స్వరూప-స్థితులుగాని, అట్టి కైంకర్యమును సంఘటింపజేయునట్టియు, స్వీకరించు నట్టియు, లక్ష్మీనారాయణుల యొక్క స్వరూప స్వభావములుగాని, ఈకైంకర్యమును చేయు చేతనునియొక్క మనోభావముండ వలసిన విధానముగాని తిరుమంత్రములో తెలుపబడ లేదు.

ఇవన్నియు ద్వయమంత్రములోని రెండు శ్రీమత్పదములచేతను వివరముగ తెలుపబడినవి.

ద్వయమంత్రములోని మొదటి శ్రీమత్పదము.

చేతనులయొక్క అనిష్టనివృత్తిని ఇష్టప్రాప్తిని కలిగించునట్టి ఉపాయభూతుడు నారాయణుడు. ఆయన సహాయాంతర నిరపేక్షకుడును, నిరంకుశ స్వతంత్రుడును, చేతనుల ఉజ్జీవకుడును అయియున్నాడు.

ఈయనచే సాపరాధులగు చేతనులు రక్షింపబడవలసినపుడు చేతనులను ప్రోత్సహించగలిగి, వారల భయమును పోగొట్టి భగవదభిముఖులుగ చేసినట్టి స్థితిలోకూడ వీరల నుపేక్షించజాలనట్టి నిరుపాధిక సంబంధమును వీరలతో కలిగియుండి;

భగవంతునిచే వీరల యపరాధములను క్షమింపజేసి వీరలను రక్షింపచేయకలిగిన సంబంధమును భగవంతునితో కలిగియుండి అనువగునట్టి, అవసరమగునట్టి పరిపూర్ణపురుషకార భూతురాలగు శ్రీలక్ష్మీదేవిని,

ఈమెతనయొక్క స్వరూప-స్వభావముల ననుసరించియు. ఈశ్వర-చేతనులయొక్క స్వరూప-స్వభావముల ననుసరించియు సిద్ధించిన శ్రీలక్ష్మీ-భగవానులయొక్క నిత్యసంబంధమును ఈ మొదటి శ్రీ మత్పదము తెలుపుచున్నది.

ద్వయమంత్రములోని రెండవ శ్రీమత్పదము.

చేతనులకు పరమపురుషార్థము నారాయణుని కైంకర్యము-

ఈకైంకర్యము స్వీకరించువాడు కేవలము బ్రహ్మచారి నారాయణుడు గాక శ్రీదేవితో కూడుకున్న నారాయణుడనియు, గాన నారాయణునితో పాటుగ శ్రీలక్ష్మీదేవి కూడ కైంకర్య ప్రతి సంబంధము ద్వారా ప్రాప్యభూతురాలనియు:

చేతనులకు యిట్టి వీరిద్దరియొక్క కైంకర్యమే స్వరూప ప్రాప్తమైనదనియు, ఈకైంకర్యమును ఈచేతనుల

[illegible]

[illegible]

[illegible]

[illegible] తెలుపుచున్నది.

[illegible]

సర్వం శ్రీకృష్ణార్పణమస్తు



శ్రీరామాయణ తనియలు 0-2-0
రామాయణ గానము(వం. రంగాచార్యవిరచితం) 2-0-0
గోదాకళ్యాణము శ్లోకములు తాత్పర్యము 0-6-0
బ్రాహ్మణుల నేరమేమి 0-1-0
జీవాత్మతత్త్వము 0-1-0
శ్రీవైష్ణవుల శ్రాద్ధానంతరపిండప్రదాన విధానము 0-2-0
బదరీమహాత్మ్యము 0-4-0
బదరీమహాత్మ్యవైభవము ఆంధ్రానువాదము 0-8-0
విభీషణశరణాగతి (సుందరవ్యాఖ్యానముతో) 3-0-0
శ్రీరామానుజచరిత్ర 0-2-0
రామానుజ గురువరణము 0-12-0
శ్రీవాసుదాస జీవితనాటకము 1-0-0
భక్తరఘునాథ 0-6-0
శ్రీభక్తకల్పద్రుమశతకము 0-4-0
కుమారీహితచర్య 0-4-0
గురుపూజా విధానము 0-3-0
శ్రీవాసుదాసుస్తవము 0-3-0
శ్రీహరినామ మహిమాశతకము (తెలుగుతాత్పర్యముతో) 0-2-0
గోవింద దామోదర స్తోత్రము (తెలుగుతాత్పర్యముతో) 0-2-0
పతీహితచర్య 0-3-0
గోదాచతుశ్శ్లోకి 0-2-0 82 వార్తలు 0-2-0
భగవద్గీతాగీతము 0-3-0 రామానుజవర్ధనము 0-12-0
తిరుప్పావై నలువాయిరప్పడి 2-8-0
స్తుతిమాలికా 0-8-0
శ్రీమంగళాద్రి నృసింహస్తోత్రం 0-3-0
*సక్తుముష్టివ్యాఖ్యానము 0-2-0
* శ్రీవచనభూషణం సారసంగ్రహము 1-8-0
* శ్రీవిష్ణుపురాణం (సంస్కృత మూలం) 3-0-0

సంస్కృత గ్రంథములు

కొండూరి విద్వాన్ రామానుజాచార్యులవారి విరచితములు

శ్రీవిశిష్టాద్వైతవైభవము(తాత్పర్యముతో) 1-0-0
హనుమద్వైభవము 0-8-0
రంగరాజ వైభవము 0-6-0
రంగనాయకీ వైభవము 0-6-0
శ్రీవిష్ణుపాదాది కేశాంతస్తుతి 0-2-0
సుదర్శన వైభవము 0-4-0

శ్రీమాన్ భట్టర్ అప్పలాచార్యులవారి విరచితములు

వేదాంతసిద్ధాంతము 0-8-0 అరసాచారవిచారిణీ 0-6-0

పటములు

మూడురంగులలో, చాల అందమైనవి.

స్వరూపములు (తెంగల తిరుమణికాప్పు లేక వడగల తిరుమణికాప్పు, శంఖచక్రములు - గరుడ హనుమద్విశిష్టములు)

22అం. 8అం. 0-12-0 20అం. 8అం. 0-8-0
10అం. 4అం. 0-2-0

రామానుజ 14అం. 10అం.
ఆళవందార్ ,,
మనవాళమామునులు ,,
యతిరాజసంపత్కుమారులు ,,
వేదాంతదేశికులు ,,
నమ్మాళ్వారులు ,,
శ్రీకృష్ణసారథ్యం ,,
శేషశాయి (రంగనాథుడు) ,,
గరుడాళ్వారు-గోదాసహిత శ్రీరంగనాయకులు } ,,

పై 9 పటములలో ఏ ఒక్కటైనను 0-4-0

కాగితపు సైజు పటములు-చాల అందమైనవి.

గోదాదేవి	0-1-0	వేదాంతదేశికులు	0-1-0
నమ్మాళ్వార్లు	0-1-0	మనవాళమామునులు	0-1-0
యతిరాజులు	0-1-0	శ్రీ వెంకటేశ్వరులు	0-1-0
బదరీపంచాయతనం			0-3-0

మరి:- ఒకరూపాయిలోపు పుస్తకములు వి.పి.పి. గా పంపబడవు. ముందుగనే సొమ్ము పంపినచో పుస్తకములు బుక్కుపోస్టుగా పంపబడును. ఒకేపర్యాయము అయిదు రూపాయలకు మించిన ఖరీదుగల పుస్తకములు తెప్పించుకొను వారలకు రూపాయి 1కి రెండణాల వంతునను; ఒకే పర్యాయము పది రూపాయిలకు మించిన ఖరీదుగల పుస్తకములు తెప్పించుకొను వారలకు రూపాయి ఒక్కింటికి నాలుగణాల వంతునను కమీషనివ్వబడును. (* ఈచిహ్నము గల వారికి కమీషను లేమియు ఈయ బడదు.) తెప్పించుకొనువారే పోస్టుఖర్చులు, ప్యాకింగు ఖర్చులు భరించవలయును.

శ్రీ యం. వి. వి. కె. రంగాచార్యుల వారి ఇంగ్లీషు గ్రంథములు. ఇందు పెక్కు గ్రంథములు గవర్నమెంటుచే ఆమోదింపబడి సన్మానింపబడినవి.

1. The World-Song
Scientific Translation of Gita verse by vesse P. P. 103 1-0-0
శ్రీమద్భగవద్గీత ప్రతిశ్లోకమునకును అధునిక విజ్ఞానానుసారముగ ననువాదము.

2. The Twilight Song
Aspects of Humanism in the Bhagavad Gita Ch. 12. P. P. 100 1-0-0
(సంధ్యాగీతము) మానవ తత్త్వజ్ఞానానుసర వ్యాసములు.

3. The Dance of Atoms and the Song of Gods, C. 12 P. P 200 Rs 3-0-0
పరమాణువుల నృత్యము—దివ్యగీతము.

4. Twilight of Faith and Resson P. P. 225 Rs 4-0-0
సంధ్యాసమయ విశ్వాసవిజ్ఞానము:-
ఆళవందారు (యామునాచార్య) స్తోత్రరత్నమునకు ఆంగ్లాను వాదము (సభాష్యవ్యాఖ్య)

5. Thorough-fare in Thought-Traffic. Ch. 40. P. P. 425. Rs. 5-0-0
భావవాణిజ్యపు రాజబాట

6. Ground work in Diolectics Ch. 18. P. P. 200 Rs 3-0-0
తాత్త్వికతర్కప్రబోధ

7. Mukundamala P. P. 160 Rs 2-0-0
(ముకుందమాల) సవ్యాఖ్యా, నవీన భావప్రబోధకము అచ్చులోనున్నది. త్వరలో వెలువడును.

In the tempule of Truth I-0-0
The twilight of Humanism 0-2 0
Twilight in India 0-8-0
The Twilight Quest 0-8-0

ఈ పై 11 గ్రంథములు ఒకేమారు కొనువారికి సగము ధరలకు యివ్వబడును.

* * *

మంచి యజ్ఞోపవీతములు:- నూతనముగ శ్రీరంగము, గుడివాడ, పాలపర్రు, అర్తమూరు, దేవాలయ కైంకర్య పరులచేతను శాస్త్రోక్తముగ తయారుచేయబడి, వేద పండితులచే ప్రతిష్ఠ చేయబడినవి.

మొదటిరకము జత	రెండు పురులవి,	0-5-0
రెండవరకము జత	,,	0-4-0
మూడవరకము జత	,,	0-3-0

(25 జతలకు తక్కువైనచో పోస్టులో పంపుటకువీలులేదు) పోస్టుఖర్చులు వేరు.

♦ శ్రీచూర్ణము ♦

మంచి పచ్చిపసుపుతో, ఆశ్రమపుతోటలోని నిమ్మకాయలలో, శాస్త్రోక్తముగ ఆశ్రమవాసులచే తయారు చేయబడి, పండితులచే యథావిధిగ ప్రతిష్ఠ గావింపబడినది. మూడుతులముల పొట్లము 1కి 0-1-0 (25 పొట్లములకు తక్కువైనచో పోస్టులోపంపుటకు వీలుపడదు.) పోస్టుఖర్చులువేరు.

శ్రీ కవిరత్న గుదిమెళ్ళ రామానుజాచార్యుల వారి విరచితములు.

సుగ్రీవవిలాసము	0-8-0	విద్యావిలాసము	1-0-0
ఆచార్యసంభావన	1-0-0	మాండవి	0-8-0
శబరి	0-8-0	ఋష్యమూకము	0-8-0
నవరాత్రి	0-8-0	ధనుర్దాసు	0-8-0
గీతాసందేశము	0-8-0	రఘువీరేంద్రస్తుతి	0-8-0
శ్రీకాకుళస్వామి		పండితగోష్ఠి	1-0-0
శతకము	0-8-0	ద్వయమంత్రార్థము	0-4-0
గురుప్రభ	0-8-0	అష్టాక్షరి	0-4-0
చరమార్థదీపిక	0-8-0	బదరీయాత్ర	0-4-0
యతిరాజవిజయము	0-8-0	నటన	0-8-0
పల్లాండువైభవము	0-4-0	శ్రీసేవి	0-8-0
కవితావిలాసము	0-8-0	హృదయసందేశము	0-8-0
కవితానిలయము	0-8-0	పూలచెండు	0-8-0
ఆర్తప్రపత్తి			0-8-0

"భక్తినివేదన" పత్రికానుబంధము



మన్మథ - ఆశ్వయుజము

వాసుదాసాశ్రమం,

పసిగడ్డపాలెం,

బదరినారాయణమున

శ్రీ శ్రీనివాస రామానుజ స్వామివారి కైంకర్యము,

బ్రహ్మకపాలమున పితరులకు పిండప్రదానమును జేయగోరువారికి,

హెచ్చరిక.

బదరి నారాయణమునకు స్వయముగ వెళ్ళి బ్రహ్మకపాలమున తమ పితరులకు పిండ ప్రదానమును జేయ నవకాశము లేనట్టియు, కామ్యార్థులు, చేయునట్టియు కొందరు మాకు యిటుల సూచించిరి.

"మాకు బదరినారాయణమున ప్రతిష్ఠింపబడిన శ్రీ శ్రీనివాస రామానుజ స్వామి వారి శాశ్వత కైంకర్యమును చేయవలయునని యున్నది. మరియు దానితో బాటుగనే, ఈ కోవెలయొక్క అర్చకాధ్యక్షకాది స్వాములచ్చట యుందురు గాన వారి ద్వారా మా పితరుల నక్షత్రాలకు బ్రహ్మకపాలమున పిండప్రదానమును, ప్రతి సంవత్సరము ఆ యా నిర్దిష్టతిథులయందు భగవద్భాగవత తదీయారాధనమును శాశ్వతముగ జరిగించు చుండు ఏర్పాటులను చేయవలసినది."

అని యీవిధముగ వ్రాయుచున్నారు. వీరి ఈ సూచనను గురించి బాగుగ ఆలోచించిన మీదట దీనిని యంగీకరించుచు, అందులకై ఈ క్రింది విధానము నిర్ణయింపబడినది.

1. ప్రతి సంవత్సరము-వైశాఖపూర్ణిమ మొదలు కార్తీక పౌర్ణమివరకు మధ్యనున్న తిథులలో మాత్రము, దాతలు నిర్ణయించు తిథులలో; వారునిర్దేశించిన గోత్రనామములతో బదరి నారాయణమందలి శ్రీ శ్రీనివాస రామానుజస్వామివార్ల నిర్దిష్టవిశేష అర్చనారాధనాదికములు జరుపబడి, బ్రహ్మకపాలమున శ్రీ వైష్ణవస్వాములచే పిండప్రదానము జరుపబడి, భగవద్భాగవత తదీయారాధనము జరుపబడి, ప్రసాదము దాతలకు పోస్టులో పంపబడుచుండగలదు.

2. ఇందులకు క్రింది విధముగ ఖర్చు అగును:-

శ్రీ శ్రీనివాస రామానుజ స్వామివారికి తిరుమంజన - అలంకారములకును-	రు 4-0-0
సహస్ర నామార్చనకు-	,, 5-0-0
స్వాములకు తదీయారాధనకు-	,, 9-0-0
పిండప్రదాన ప్రసాదమునకు-	,, 2-0-0
పిండప్రదాన ద్రవ్యాదులకు-	,, 2-0-0
పిండప్రదానము చేయుస్వామికి-వగైరా.	,, 2-0-0
ప్రసాదము దాతలకు పంపుటకు-వగైరా.	,, 1-0-0
	25-0-0

3. ఈ ఏర్పాటు ప్రకారము శాశ్వతముగ జరుపగోరువారు ఒకేసారి వ్యయము రు 750-0-0 ఈ మా కార్యాలయమున చెల్లించి రశీదును పొందవలయును. తాత్కాలికముగ జరుపగోరినవారు రు 25-0-0 లను పంపి రశీదును పొందవలెను.

4. తాత్కాలికముగ జేయదలచువారు నిర్దిష్టతిథికి ఒకనెల ముందుగా మాకు తెలుపవలయును.

5. ప్రస్తుత మచ్చట నిత్యానుసంధానము వచ్చిన శ్రీవైష్ణవస్వాములు మాత్రమే యున్నారు. వీలైనంతవరకు వచ్చేసంవత్సరమున తిరువాయ్ మొళి వచ్చిన స్వాముల నచ్చట నేర్పాటుచేయవలెనని ఆశించుచున్నాము. గాన ప్రస్తుతము అచ్చట అధ్యయనపు యేర్పాటుల చేయజాలము, (అధ్యాపకుల నేర్పాటుచేసిన పిమ్మట అధ్యయనము చేయించుట కగు వ్యయము తెలుపబడగలదు.)

6. పిండప్రదాన సమయమున దానాదుల చేయదలచిన వారు తమ యిచ్ఛానుసారముగ చేయవచ్చును, అందులకు అవసరమగు ధనమును ముందుగ పంపినచో ఏర్పాటులు చేయబడును. (అచ్చట భూదానము, ఉన్నివస్త్రదానము విశేషమని తెలుపుదురు.)

యజుర్వేదీయ కలిసంతారణోపనిషత్.

హరిః ఓం. ద్వాపరాంతే నారదో బ్రహ్మాణం జగామ కథం భగవన్ గాం పర్యటన్ కలిం సంతరేయమితి స హోవాచ బ్రహ్మా సాధు పృష్టోఽస్మి సర్వశ్రుతిరహస్యం గోప్యం తచ్ఛృణు యేన కలిసంసారం తరిష్యసి భగవత ఆదిపురుషస్య నారాయణస్య నామోచ్చారణమాత్రేణ నిర్ధూతకలిర్భవతి నారదః పునః పప్రచ్ఛ తన్నామ కిమితి స హోవాచ హిరణ్యగర్భః. హరేరామ హరేరామ రామరామ హరేహరే. హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే. ఇతి షోడశకం నామ్నాం కలికల్మష నాశనమ్ నాతః పరతరోపాయ స్సర్వవేదేషు దృశ్యతే ఇతి. షోడశకలావృతస్య జీవ స్యావరణవినాశనమ్. తతః ప్రకాశతే పరం బ్రహ్మ మేఘాపాయే రవిరశ్మి మండలీ వేతి పునర్నారదః పప్రచ్ఛ భగవన్కోఽస్య విధిరితి తం హోవాచ నాస్య విధిరితి సర్వదా శుచిరశుచిర్వా పఠన్ బ్రాహ్మణ స్సలోకతాం సమీపతాం సరూపతాం సాయుజ్యతా మేతి యదాఽస్య షోడశికస్య సార్ధత్రికోటి ర్జపతి తదా బ్రహ్మహత్యాం తరతి తరతి వీరహత్యాం స్వర్ణస్తేయాత్పూతో భవతి వృషలీగమనా త్పూతో భవతి పితృదేవ మనుష్యాణామపకారాత్పూతో భవతి సర్వధర్మపరిత్యాగపాపా త్సద్యశ్శుచితామాప్నుయాత్ సద్యో ముచ్యతే సద్యోముచ్యత ఇత్యుపనిషత్. ఇతి కలిసంతారణోపనిష త్సమాప్తా.

ఓం తత్సత్.

అర్థము.

యజుర్వేదాంతర్గత కలిసంతరణోపనిషత్తు.

ద్వాపర యుగాంతమున నారదుడు బ్రహ్మవద్దకు వెళ్లి "ఓ స్వామి, నేను భూమిపై సంచరించుచు కలిని దాటుట యెట్లు" అని యడిగెను. "మంచి విషయము నడిగితివి, సర్వ శ్రుతులలోను రహస్యముగ దాచబడియున్నదానిని చెప్పెదను వినుము. దీనిచే కలిని దాటగలవని" బ్రహ్మ యిట్లు తెలిపెను. "భగవంతుడైన ఆదిపురుషుడగు నారాయణుని యొక్క నామోచ్చారణ మాత్రమునను కలి నశించగలదు" "అట్టి నామ మేది" యని నారదుడు తిరిగి యడిగెను. "హరే రామ హరే రామ రామ రామ హరే హరే హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే" అను పదునారు నామములుగల్గి యున్న మంత్రము కలికల్మషమును నశింపజేయగలదు. ఇంతకంటెను మరే యుపాయము ఏవేదములోను లేదు. ఇది షోడశ కళావిశిష్టుడగు జీవునియొక్క ఆవరణను నశింపజేయును. పిమ్మట మేఘము పోయిన తరువాత సూర్యుని కిరణమండలము వలెనే పరబ్రహ్మము ప్రకాశించునని" బ్రహ్మ తెలిపెను.

"ఓ పూజ్యుడా, దీని యనుష్ఠాన విధి ఎట్టుల" నని తిరిగి నారదు డడిగెను. "దీని యనుష్ఠానమునకై ప్రత్యేక విధి యేదియు లేదు. శుచిగానున్నను, అశుచిగానున్నను ఎల్లప్పుడు దీనిని పఠించువాడు ఆ పరబ్రహ్మముయొక్క సాలోక్య, సామీప్య, సారూప్య, సాయుజ్యములను పొందగలడు. పదునారు నామములుగల దీనిని మూడున్నర కోట్లు జపము చేసినచో బ్రహ్మహత్యా దోషము, వీరహత్యా దోషము, స్వర్ణాపహార దోషము, వృషలీ స్త్రీగమన దోషము నశించును. పితృదేవమనుష్యులకు చేసిన యపకారము నుండి విముక్తుడగును. ధర్మభ్రష్టతవలన కలిగిన అన్నిపాపముల నుండియు వెంటనే విముక్తుడై శుచిత్వము నొందును. ఇది ముమ్మాటికిని సత్యము. ఇది వేదవాక్యము. శ్రీ

శ్రీ హరినామ సంకీర్తన మహాక్రతువు.

ప్రారంభము- 16-10-55. సమాప్తి- 1-2-1956.

హెచ్చరిక

భక్త సోదరులారా!

[illegible] కావలసి యున్నది. [illegible] కొరకు మున్నది గాని [illegible] గాని ఆముష్మిక దృష్టియు నుంచవలసియున్నది. [illegible] కలసి యున్నది. సత్యము- [illegible] ఆక్రమించుచున్నది. శాంతి సౌఖ్యములకు [illegible] అధర్మమభివృద్ధి జెందుచున్నది.

[illegible]

[illegible]

[illegible]

[illegible] అందులకు ప్రోద్బలకము [illegible]

[illegible] లేదు.

[illegible]

[illegible] సోదరీ మణులారా!

[illegible]

విశ్వశాంతిలోనే వ్యక్తిశాంతి యిమిడియున్నది సుమా!! జగత్కల్యాణములోనే జనుని కల్యాణము ఆధారపడియున్నది సుమా!! లోకసౌఖ్యములోనే లోకుని సౌఖ్యము సుస్థిరమై యున్నది సుమా!!

[illegible] వ్యవహారములలో [illegible] అవసరము [illegible] జేసుకొనుచునే [illegible] రోజు 16 108 [illegible] 108 రోజులు [illegible] చాల సంతోషము. [illegible] లేదా! [illegible] శక్తి ననుసరించి [illegible] అనుభ[illegible].

సోదర సోదరీ మణులారా! నిజశ్రేయస్సునకై దేశ శ్రేయస్సునకై ధర్మరక్షణకై అధర్మనాశనమునకై, ఈ మాత్రమైనను చేయలేరా? చేయగలరు చేయగలరు.

లెండు లెండు నేటినుండియే దీక్ష వహించుడు. మీకు శుభముగుగాక. మీ దీక్ష నిర్విఘ్నముగను ధర్మముసుస్థిరముగను యభివృద్ధిజెందుగాక అధర్మముపూర్తిగ నశించుగాక.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

హరే రామ హరే రామ రామ రామ హరే హరే।

హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే॥

భక్తినివేదన


★ (వేదాంతపత్రిక) ★




సంపాదకులు:- టి. కె. గోపాలాచార్యులు, | సాలుచందా రూ 5-(1-0)

श्रीमते रामानुजाय नमः







श्रीविशिष्टाद्वैतप्रचारकसंघः



कार्यालयः ★ विजयवाडा ★ आन्ध्रप्रान्तः

SOLE PUBLISHERS R. F. & SONS, MADRAS
ETHIRAJULAVARU.

भगवद्रामानुजाचार्यस्वामीजी अष्टाक्षरिमन्दिर, बदरीनारायण.

श्रीरंगं करिशैल मंजनगिरिं तार्क्ष्याद्रि सिंहाचलौ ।
श्रीकूर्मं पुरुषोत्तमं च बदरीनारायणं नैमिशं ।
श्रीमद्वारावति प्रयाग मथुरायोध्या गया पुष्करं ।
सालग्रामगिरिं निषेव्य रमते रामानुजोयं मुनिः ॥

श्री

"భక్తినివేదన" వేదాంతపత్రిక

కార్యాలయము.– శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరు పోస్టు, గుంటూరు జిల్లా,

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము
ప్రధాన కార్యస్థానము
27, వరదాముత్తియప్పన్ వీధి మద్రాసు - 1

శ్రీమాన్ ముద్రణాలయము
శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం,
చుండూరు పోస్టు, గుంటూరు జిల్లా.

1956 ఏప్రిల్ 12 తే॥ మొ॥ దుర్ముఖి-చైత్రమాసము మే 10 తే॥ వరకు.

పంగుని మాసము 30 మొదలు చిత్తిరై మాసము 28 వరకు

ఆది రా. కా. సా. 4-30 ముహూర్త రా. 4-24	విశేషములు 12 తెలుగు సంవత్సరాది. 13 మేషసంక్రమణం హరిద్వారకుంభ మేళం.	15 పంచమి రా. 12-1 రోహిణి ఉ. 8-37 వ.ప. 1-52ల3-22	22 ద్వాదశి ఉ. 9-0 ఉ. ఫ. రా. 9-32 వ.ఉ. 6-18, తె.5-52	29 షష్ఠి ప. 10-14 మూల తె. 5-19 వ.ప. 11-43ల 1-29	6 ఏకాదశి రా. 9-21 పూ.భా.సా.6-27.వ రా. 4-23 సర్వేషాం	
సోమ రా. కా. ఉ. 7-30 ముహూర్త మ. 12-24 పుర: మ. 2-48	16 శ్రీరామానుజ తిరునక్షత్రము. 19 శ్రీరామనవమి.	16 షష్ఠి రా. 9-57. మృ ఉ. 7-8 ఆర్ద్ర 5-3 వ.ప. 2-59ల 4-29కు	23 త్రయోదశి ఉ. 7-45 హస్త రా. 9-16 శేష. వ.ఉ. 7-28 కు	30 పంచమి ప. 12-8 పూషా పూర్తి వ.ప. 4-1ల 5-48కు	7 ద్వాదశి రా, 9-25 ఉ, భా. సా. 7-16 శే. వ. ఉ. 6-2 కు	
మంగళ రా. కా. సా. 3-0 ముహూర్త ఉ. 8-24 పుర: ఉ. 10-48	21 ఏకాదశి (సర్వేషాం) 3 వాస్తుకర్తరీ (ప్రవేశం) 6 ఏకాదశి (సర్వేషాం)	17 సప్తమి సా. 6-59 పున రా. 3-49 వ.ప. 4-41ల6-10కు	24 చతుర్దశి ఉ. 6-56 చిత్త రా. 9-24 శేష వ.ఉ.5-54. 6-9ల 4-51	మే 1 షష్ఠి ప. 2-11 పూ. షా. ఉ. 8-2 వ. ప. 4-54ల 6-40	8 త్రయోదశి రా.8-59 రేవతి 7-35 వ.ఉ. 7-26ల 9-3కు	
బుధ రా. కా. మ. 12-0 ముహూర్త మ. 11-36		18 అష్టమి సా. 5-2 పుష్య రా. 2-8 వ.ప. 11-14ల12-43	25 పూర్ణిమఉ.6-37 స్వాతి రా. 10-4 వ.రా. 3-57ల 5-33	2 సప్తమి ప. 4-12 ఉ. షా. ప. 10-33 వ. ప. 3-3ల 4-49కు	9 చతుర్దశి రా. 8-6 అశ్వని సా, 7-36 వ.ప. 3-27ల 5-3కు	
గురు రా. కా. మ. 1-30 ముహూర్త ఉ. 10-0 పుర: మ. 2-48	12 చైత్ర.శు.పా.ఉ. 7-40 అశ్వని ప. 11-37 వ.ప 7-40ల 9-15కు వ. 8-58 ల 10-13కు	19 నవమి ప. 2-41 ఆశ్లేష రా. 12-35 వ. ప. 2-6ల 3-35కు	26 కృ.పాడ్యమి ఉ. 6-49 విశాఖ రా. 11-13 వ.రా. 3-30ల 5-22	3 అష్టమి సా. 6-4 శ్రవణం ప. 1-7 వ.సా. 5-29ల 7-14	10 అమా. సా.6-46 భరణి సా. 6-51 శేష.వ..ఉ. 6-22కు	
శుక్ర రా. కా. ఉ. 10-30 ముహూర్త ఉ. 8-24 పుర: మ. 12-24	13 విదియ 6-7తదియ 4-37 భరణి ప. 10-13 వ.రా 10-27ల11-59	20 దశమి ప 12-32 మఖ రా. 11-17 వ.ప 11-56ల1-27కు	27 విదియ ఉ. 7-31 అనూ రా. 12-55 వర్జంలేదు.	4 నవమి సా, 7-37 ధనిష్ట 3-19 వ.రా. 11-3ల12-46	సూ. ఉ. అ. ఏప్రి 12. 6-8-6-34 21. 5-54-6-34 28. 5-52-6-35 మే 5. 5-48-6-38 10. 5-46-6-39	
శని రా. కా. ఉ. 9-0 ముహూర్త ఉ. 6-0	14 చవితి రా. 2-35 కృత్తిక ఉ. 9-53 వ.రా. 1-4ల2-55కు	21 ఏకాదశి ప. 10-28 పూ.భా. ప. 10-14 వ. ఉ 6-56ల8-28కు	28 తదియ ఉ. 8-40 జ్యేష్ఠ రా. 2-57 వ. ఉ.5-57ల8-41కు	5 దశమి రా. 8-43 శ. భి. సా. 5-6 వ.రా. 11-52ల1-34		

“[illegible] వేదన” వేదాంత పత్రిక

కార్యాలయము:- శ్రీ వాసుదాసాశ్రమము. వడిగడ్డపాలెం. చుండూరు పోస్టు, గుంటూరు జిల్లా.

శ్రీ [illegible] ప్రచారక సంఘము [illegible] [illegible] - 1	శ్రీ మాన్ ముద్రణాలయము శ్రీ వాసుదాసాశ్రమము, వడిగడ్డపాలెం, చుండూరు పోస్టు, గుంటూరు జిల్లా.

1 [illegible] మార్చి 2 తే॥ మొ॥ మన్మథ - ఫాల్గుణ మాసము మార్చి 31 తే॥ వరకు

[illegible] మాసము 19 మొదలు పంగుని మీనమాసము 19 వరకు

ఆది [illegible]	**31** [illegible] హ. ప. 1-24 [illegible] ప. 1-22 [illegible] 39కు	**3** విదియ రా. 12-57 ఉ. భా. తె. 6-22 వ.ప. 2-44ల4-28కు	**10** నవమి రా. 10-12 మృగశిర ఉ. 8-24 వ.ప. 4-25ల5-57కు	**17** కృ.పా.ఉ.6-27(పి. వి.రా.4-26)హ.రా. 8-42 శే.వ.ఉ.6-25 వ.రా.4-22ల5-54కు	**24** నవమి రా. 3-8 పూ. షా. రా. 11-1 వ.ఉ. 7-33ల9-36కు
సోమ [illegible] ఉ. 7-5[illegible] [illegible] ప. 1-24 [illegible] 2-1[illegible]	పండుగలు 11 [illegible] తిరునక్షత్రం.	**4** తదియ రా. 1-47 రేవతి పూర్తి వ.సా. 7-3ల8-45కు	**11** దశమి రా. 8-14 ఆ. ఉ. 7-18 పున. తె. 6-4 వ. 6-41ల8-12	**18** తదియ రా. 2-50 చిత్త సా. 7-40 వ.రా. 1-2ల 2-17కు	**25** దశమి రా. 4-49 ఉ.షా.రా.1-11 వ.ఉ. 7-38ల9-21కు
మంగళ రా. కా. [illegible] 3-[illegible] [illegible] ఉ. [illegible]-24 [illegible] ఉ. 10-45	12 కన్యావామే కావడి. 14 మీనసంక్రమణం 16 శ్రీరంగనాచియా ర్ తిరునక్షత్రం.	**5** చవితి రా. 2-27 రేవతి ఉ. 7-46 వ.రా.4-39ల6-19కు	**12** ఏకాదశి సా. 6-2 పుష్యమి రా. 4-30 వ.ప. 1-33ల 3-3 కు	**19** చవితి రా. 1-44 స్వాతి సా. 7-8 వ.రా.12-42ల2-17	**26** ఏకాదశి పూర్తి శ్రవణం రా.3-37 శే. వ. ఉ. 7-20 కు
బుధ రా. కా. [illegible] 12-[illegible] [illegible] 11-30	27 కన్యావామే కావడి.	**6** పంచమి రా. 2-32 అశ్వని ఉ. 8-51 వ.సా. 6-40ల 8-18	**13** ద్వాదశి ప.3-40ఆశ్లే రా.2-48 వ.ప.4-22 5-51కు తిథిద్వయం.	**20** పంచమి రా. 1-1 విశాఖ సా. 6-57 వ.రా. 11-0ల12-37	**27** ఏకాదశి ఉ. 6-52 ధనిష్ట పూర్తి వ.ఉ. 8-3ల 9-49కు
గురు రా. కా. [illegible] 1-3[illegible] [illegible] ఉ. [illegible] [illegible] 2-[illegible]	సూ. ఉ. అ. మార్చి 2. 6-34-6-23 9. 6-29-6-25 16. 6-23-6-26 23. 6-17-6-28	**7** షష్ఠి రా. 2-10 భరణి ప. 9-25 వ.రా.9-28ల11-4కు	**14** త్రయోదశి ప. 1-15 మఖ రా. 1-5 వ.ప.1-55ల3-25కు	**21** షష్ఠి రా. 12-46 అనూరాధ సా.7-13 వ.రా. 1-0ల2-39కు	**28** ద్వాదశి ఉ. 8-56 ధనిష్ట ఉ. 6-17 వ.ప. 2-16ల 4-2కు
శుక్ర రా. కా. ఉ. 10-30 [illegible] ఉ. 8-24 [illegible] ప. 12-24	30. 6-13-6-29	**8** సప్తమి రా. 1-15 కృత్తిక ఉ. 9-31 వ.రా. 1-15ల 2-49	**15** చతుర్దశి ప. 10-52 పుబ్బ. రా. 11-26 వ.ఉ. 8-31ల10-0కు	**22** సప్తమి రా. 1-2 జ్యేష్ట సా. 7-59 వ. తె.4-17ల5-58కు	**29** త్రయోదశి ప. 11-2 శతభిషం ఉ.8-52 వ.ప. 3-55ల5-41కు
శని రా. కా. ఉ. 9-0 మృత్యు ఉ. 6-0	**2** శు.షా. రా. 11-0 పూ. భా. రా. 4-18 వ ఉ. 8-50ల 10-42	**9** అష్టమి రా.11-55 రోహిణి ప. 9-9 వ. ప. 2-35ల 4-8కు	**16** ○ పూర్ణి. ఉ. 8-35 ఉఫ.రా.9-57 శే.వ. ఉ.7-41 వ. తె.5-55	**23** అష్టమి రా.1-48 మూల రా. 9-16 వ. సా. 7-34ల 9-15	**30** చతు. ప.12-53 పూ. భా. ప.11-17వ. రా. 9-43 11-27 అ॥తిథి

"[illegible]నివేదన" వేదాంత పత్రిక

కార్యాలయము:- శ్రీ [illegible]శ్రమము, [illegible], చుండూరు పోస్టు, గుంటూరు జిల్లా.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము ప్రధాన కార్యస్థానము [illegible] మద్రాసు - 1	శ్రీ మాన్ ముద్రణాలయము శ్రీ [illegible]శ్రమము, [illegible], చుండూరు పోస్టు, గుంటూరు జిల్లా.

1955 మే 11 తే॥ మొ॥ మన్మథ - వైశాఖమాసము జూన్ 8 తే॥ వరకు.

చిత్రి [illegible]మాసము 20 మొదలు [illegible] వృషమాసము 26 వరకు

విశేషములు

13 అక్షయ తృతీయ తిరునా.
14 శ్రీ శంకర జయంతి
20 ఏకాదశి (సర్వేషాం)
22 [illegible] పుష్ప[illegible]ం.
23 శ్రీ నృసింహ జయంతి.
23 శ్రీనమ్మాళ్వార్ల తిరునక్షత్రం.
24 చంద్రగ్రహణం. స్పర్శ రా. 7-17 మోక్షకాలః రా. 10-42
27 వాస్తుకర్తరి త్యాగః.
3 హనుమజ్జయంతి.
5 సర్వేషామేకాదశి

ఆది రా. కా. సా. 4-30 [illegible] రా. 4-21		13 తదియ ప. 12-51 మృగశిర ప. 3-14 వ.రా. 11-8ల 12-52 చతుర్థీతిథిః	20 ఏకాదశి రా. 8-2 హస్త తె. 4-54 వ.ప. 1-34ల 3-8 సర్వేషాం	27 తదియ రా. 12-9 మూ. ప. 12-39 వ.ప. 10-54ల 12-39 వ.రా. 11-17ల 1-3	3 నవమి ప. 9-17 ఉ. భా. రా. 3-4 వ.ప. 12-5ల 1-45కు
సోమ రా. కా. ఉ. 7-30 [illegible] మ. 12-24 ప్రవః మ. 1-48		14 చవితి ప. 10-26 ఆర్ద్ర ప. 1-35 వ.రా. 12-44ల 2-14	21 ద్వాదశి సా. 7-0 చిత్త తె. 4-58 వ.ప. 12-56ల 2-32	28 చవితి రా. 2-12 పూ. షా. ప. 3-13 వ.రా. 12-6ల 1-52	4 దశమి ప. 9-23 రేవతి రా. 3-31 వ.ప. 3-18ల 4-56కు
మంగళ రా. కా. సా. 3-0 [illegible] ఉ. 8-24 ప్రవః ఉ. 1[illegible]-43		15 పం. ఉ. 8-0 షష్ఠి 5-31కు పు.ప. 11-55 వ.సా. 7-10ల 8-40	22 త్రయోదశి సా. 6-40 స్వాతి తె. 5-30 వ.ప. 10-41ల 12-19	29 పంచమి తె. 4-15 ఉ. షా. సా. 5-41 వ.రా. 10-16ల 12-2	5 ఏకాదశి ఉ. 8-58 అశ్విని రా. 3-29 వ.రా. 11-30ల 1-6
బుధ రా. కా. మ. 12-0 [illegible] మ. 11-36		16 సప్తమి రా. 3-8 పుష్యమి 10-16 వ.రా. 10-14 11-44	23 చతుర్దశి సా. 6-70 విశాఖ పూర్తి వ.ప. 11-22ల 1-3కు	30 షష్టి పూర్తి శ్రవణం రా. 8-23 వ.రా. 12-46ల 2-31	6 ద్వాదశి ఉ. 8-5 భరణి రా. 2-59 వ.వ. 12-53ల 2-47
గురు రా. కా. మ. 1-30 [illegible] ఉ. 10-0 ప్రవః మ. 2-48		17 అష్టమి రా. 12-55 ఆశ్లేష ఉ. 8-42 వ.రా. 8-2ల 9-33కు	24 ○ పూర్ణిమ రా. 7-9 విశాఖ ఉ. 6-49 వ.తె. 11-5ల 12-46	31 షష్టి ఉ. 6-3 తో సప్తమీతిథి. ధ. రా. 10-41 వర్జ్యంలేదు.	7 త్రయోదశి ఉ. 6-47 చతుర్దశి తె. 5-13 కృత్తిక రా. 2-7 వ.ప. 2-33ల 4-5కు
శుక్ర రా. కా. ఉ. 10-30 [illegible] ఉ. 8-24 ప్రవః మ. 12-24	11 పాడ్యమి సా. 5-4 కృత్తిక సా. 5-55 వ. ఉ. 6-23ల 7-55కు	18 నవమి రా. 10-57 మఖ ఉ. 7-21 వ.ప. 3-0ల 4-32కు	25 కు. పా. రా. 8-48 అనూరాధ ఉ. 8-24 వ.ప. 2-27ల 4-11కు	జూన్ 1 సప్తమి ఉ. 7-34 శతభిషం రా. 12-37 వ.ఉ. 6-28ల 8-12కు	8 ● అమా. రా. 3-14 రోహిణి రా. 12-54 వ.సా. 5-13ల 6-49
శని రా. కా. ఉ. 9-0 [illegible] ఉ. 6-0	12 విదియ ప. 3-5 రోహిణి 4-41 వ.ప. 9-6ల 10-37 తిథిద్వయం	19 దశమి రా. 9-17 పూ. ఉ. 6-35 ఉ. తె. 5-38 వ. ప. 1-10ల 2-42కు	26 విదియ రా. 10-18 జ్యేష్ఠ ప. 10-19 వ.సా. 6-2ల 7-47కు	2 అష్టమి ఉ. 8-39 పూ. భా. రా. 2-5 వ.ప. 7-25ల 9-7కు	సూ. ఉ. అ. మే 19. 5-42-6-49 26. 5-41-6-45 జూన్ 2. 5-41-6-47

"భక్తనివేదన" వేదాంతపత్రిక

కార్యాలయము :- శ్రీ [illegible] ఆశ్రమము. నడిగడ్డపాలెం, చుండూరుపోష్టు, - గుంటూరుజిల్లా.

శ్రీ [illegible] ప్రచారక సంఘము	శ్రీ మాన్ ముద్రణాలయము
[illegible]	శ్రీ [illegible] ఆశ్రమము, నడిగడ్డపాలెం,
[illegible] - మద్రాసు-1.	చుండూరుపోష్టు, గుంటూరుజిల్లా,

1957 జనవరి 31 తే॥ ముు॥ హేవిళంబి - మాఘ మాసము మార్చి 1 తే॥ వరకు

మకరమాసము 18 మొదలు కుంభమాసము 18 వరకు

ఆది రా. కా. సా. [illegible] [illegible]	విశేషములు 7 [illegible] 10 [illegible] ఏకాదశి. 11 [illegible] ఏకాదశి. 12 కుంభసంక్రమణం 25 [illegible] ఏకాదశి	**3** తదియ సా. 8-5 పూ. భా. రా. 9-[illegible] వర్జంలేదు	**10** దశమి ప. 9-21 మృగశిర రా. 12-41 వ. ఉ. 6-55ల8-28కు	**17** తదియ సా. 4-14 ఉఫ. ప. 2-4 వ.రా. 10-3ల11-34	**24** ద. రా. 11-51 మూ. ప.2-6 వ.12-25 2-7 వ.రా. 12-27ల2-10
సోమ రా. కా. ఉ. 7-30 [illegible] 12-24 [illegible] 1-48		**4** చవితి ప. 9-42 ఉ. భా. రా. 11-2 వ.ఉ. 7-29ల9-13	**11** ఏకాదశి ఉ. 7-45 ఆర్ద్ర రా. 11-29 వ. ఉ. 7-40ల9-11కు	**18** చవితి ప. 2-23 హస్త ప. 12-53 వ.రా.8-35ల10-7కు	**25** ఏకాదశి ప. 1-7 పూ. షా. ప. 3-56 వ.రా. 12-41ల2-26
మంగళ రా. కా. సా. [illegible] [illegible] ఉ. 9-24 [illegible] ఉ. 10-48	సూ. ఉ. అ. 2. 6-48-6-11 9. 6-45-6-16 16. 6-43-6-18 23. 6-39-6-22	**5** పంచమి ప.10-53 రేవతి రా.12-31 వ.ప.11-46ల1-28	**12** త్రయోదశి రా.3-46 పునర్వసు రా. 10-6 వ.ప. 10-47ల12-17	**19** పం. ప. 12-51 చిత్త ప. 11-59 వ.సా.5- 19ల 7-3 షష్ఠితిథిః	**26** ద్వా. ప. 2-48 ఉ. షా. సా.6-9 వ.రా. 10-34 12-20కూ.తి.
బుధ రా. కా. మ. 12-0 [illegible] 11-31		**6** షష్ఠి ప. 11-35 అశ్విని రా. 1-31 వ.రా.9-20ల11-0	**13** చతుర్దశి రా. 1-25 పుష్యమి రా.8-28 శే. వ. ఉ. 7-3కు	**20** షష్ఠి ప. 11-43 స్వాతి ప. 11-31 వ.సా. 5-6ల6-42కు	**27** త్రయోదశి ప. 4-48 శ్రవణం రా. 8-40 వ.రా. 1-6ల2-52కు
గురు రా. కా. మ. 1-30 [illegible] ఉ. 10-0 [illegible] మ. 2-48	**31** [illegible] సా. రా. 3-57 శ్రవణం ప. 1-38 వ.సా. 6-4ల7-50కు	**7** సప్తమి ప. 11-45 భరణి రా. 1-53 వ.ప. 11-17ల12-55	**14** ○ పూ. రా. 11-0 ఆ. సా.6-47 వ.ఉ. 8-21ల9-50 వ.5-56	**21** సప్తమి ప. 10-59 విశాఖ ప.11-26 వ.ప. 3-30ల 5-8కు	**28** చతుర్దశి సా. 6-56 ధనిష్ట రా. 11-19 వర్జంలేదు
శుక్ర రా. కా. ఉ. 10-30 [illegible] ఉ. 8-24 [illegible] మ. 12-24	ఫిబ్రవరి **1** విదియ [illegible]. 6-9 ధనిష్ట ప. 4-15 వ.రా. 12-13ల1-59	**8** అష్టమి ప.11-22 కృత్తిక రా. 1-33 వ.ప. 1-58ల3-31కు	**15** కృ. పా. రా. 8-32 మ.సా.5-6 శే.వ.ఉ. 7-25 వ.12-33ల2-3	**22** అష్టమి ప. 10-45 అనూరాధ ప.11-50 వ.సా.5-37ల7-17కు	మార్చి **1** ● అమా. రా. 9-2 శతభిషం రా.1-53 వ.ఉ. 7-16ల 9-2కు
శని రా. కా. ఉ. 9-0 [illegible] ఉ. 6-0	**2** తదియ పూర్తి శతభిషం సా. 6-43 వ.రా.1-49ల3-14కు	**9** నవమి ప. 10-36 రోహిణి రా.1-31 వ.సా. 5-40ల 7-14	**16** విదియ సా. 6-21 పూభ. ప. 3-27 వ.రా.10-14ల11-44	**23** నవమి ప. 11-3 జ్యేష్ట ఉ. 12-43 వ.రా. 9-11ల10-53	

భక్తినివేదన వేదాంతపత్రిక

కార్యాలయము :- శ్రీ రామకృష్ణాశ్రమము, నదీగ్రహారం, చుండూరుపోష్టు - గుంటూరుజిల్లా.

శ్రీ వివేకానంద ప్రచారక సంఘము ప్రధాన కార్యస్థానము 1??. ... - మద్రాసు-?	శ్రీ మానస ముద్రణాలయము శ్రీ రామకృష్ణాశ్రమము, నదీగ్రహారం, చుండూరుపోష్టు, గుంటూరుజిల్లా,

1956 జూన్ 8 తేది మొదలు మన్మథ - జ్యేష్ఠమాసము జూలై 8 తేది వరకు

వైకాశి వృషభమాసము 17 వరకు ఆనీ మిథునమాసము 25 వరకు

ఆది రా. కా. సా. 4-30 దుర్ము సా. 4-24	**8** ● అమా. ప. 10-15 రో. ఉ. 6-11 ప్ర. తె. 4- 33 వ. సా. 5-21 6-51	**10** పాడ్యమి రా. 10-18 ఆర్ద్ర రా. 9-51 వ. ఉ. 7-17ల 8-47కు	**17** నవమి ఉ. 7-58 హస్త ప. 1-1 వ. రా. 9-1ల 10-37	**24** కృ. పా. ప. 11-47 పూ. షా. రా. 10-31 వ. ఉ. 6-35ల 8-21కు	జూలై **1** అష్టమి రా. 9-7 ఉ. భా. ప. 10-39 వ. రా. 10-50ల 2-34
సోమ రా. కా. ఉ. 7-30 దుర్ము మ. 12-24 పునః మ. 2-48	విశేషములు 14 మిథునసంక్రమ ణము.	**11** త. రా. 3-3 పున. రా. 5-1? వ. ఉ. 9-1ల 10- 30 వ. రా. 3-36 5-5	**18** దశమి ఉ. 7-5 చిత్త ప. 12-59 వ. సా. 6-41ల 8-19	**25** వి. ప. 1-47 ఉ. షా. రా. 1-11 వ. ఉ. 7-24 ల 9-11 తృతీయతిథి.	**2** నవమి రా. 8-45 రేవతి ప. 11-13 వర్జ్యంలేదు
మంగళ రా. కా. సా. 3-0 దుర్ము ఉ. 8-24 పునః ఉ. 11-43	17 పశ్చిమనక్షత్రమిత కృత్తికాద్యం 6-43 19 సర్వేషా మేకాదశి. 21 [illegible]	**12** చవితి సా. 5-34 పుష్యమి సా. 6-29 వర్జ్యంలేదు	**19** ఏకాదశి ఉ. 6-41 స్వాతి ప. 1-26 వ. సా. 7-16ల 8-56	**26** తదియ ప. 3-47 శ్ర. రా. 3-46 శే. వ. ఉ. 7-23 శిలాన్యతిథి	**3** దశమి సా. 7-53 అశ్వని ప. 11-17 వ. ఉ. 7-16ల 8-52కు
బుధ రా. కా. మ. 12-0 దుర్ము మ 11-36	నక్షత్రము. 29 శుక్రమౌఢ్య నివృత్తి. 4 సర్వేషా మేకాదశి.	**13** పంచమి ప. 3-11 ఆశ్లేష సా. 4-55 వ. ఉ. 6-27ల 7-57కు వ. తె. 4-16 తిథిద్వయం	**20** ద్వాదశి ఉ. 6-46 విశాఖ ప. 3-33 వ. సా. 6-37ల 8-19	**27** చవితి సా. 5-38 ధ. పూర్తి వ. ఉ. 8-9ల 10-4 చతుర్థీతిథి	**4** ఏకాదశి సా. 6-35 భరణి ప. 10-55 వ. రా 10-32ల 2-5
గురు రా. కా. మ. 1-30 దుర్ము ఉ. 10-0 పునః మ. 2-43	సూ. ఉ. అ. జూన్ 9. 5-41-6-49 16. 5-41-6-51 23. 5-42-6-53 30. 5-44-6-54	**14** ష. ప. 1-5 మ. ప. 3-37 శే. ఉ. 5-47 వ. రా. 11-11 12-4 స॥తిథి.	**21** త్రయోదశి ఉ. 7-24 అనూరాధ ప. 3-49 వ. రా. 9-52ల 11-36	**28** పంచమి సా. 7-12 ధ. ఉ. 6-4 (పి. శ్రవ.) వ. ప. 1-52ల 3-30కు	**5** ద్వాదశి ప. 4-54 కృత్తిక ప. 10-9 వ. రా. 1-24ల 2-56కు
శుక్ర రా. కా. ఉ. 10-30 దుర్ము ఉ. 8-24 పునః మ. 12-24	జూలై. 5-45-6-55	**15** సప్తమి ప. 10-58 పూఫ. ప. 2-20 వ. రా. 9-17ల 10-50	**22** చతుర్దశి ఉ. 8-28 జ్యేష్ఠ సా. 5-43 వ. రా. 2-27ల 4-12	**29** షష్ఠి రా. 8-18 శతభిషం ఉ. 8-3 వ. ప. 2-51ల 4-33కు	**6** త్ర. ప. 2-54 రో. ప. 9-2 వ. ప. 2-19ల 3- 50 కు తిథిద్వయం.
శని రా. కా. ఉ. 9-0 దుర్ము ఉ. 6-0	**9** శు. పా. రా. 12-57 మృగశిర రా. 12-26 వ. ఉ. 6-9ల 7-40కు	**16** అష్టమి ఉ. 9-17 ఉ. ఫ. ప. 1-30 వ. రా. 9-44ల 11-18	**23** ○ పూర్ణిమ ప. 9-59 మూల సా. 7-59 వ. సా. 6-13ల 7-58	**30** సప్తమి రా. 8-59 పూ. భా. ప. 9-36 వ. సా. 7-40ల 9-21	**7** చ. ప. 12-41 మృ. ఉ. 7-41 వ. ప. 3-33ల 5-3 అమావాస్యతిథి

రాహుకాల దుర్ముహూర్తముల ప్రవేశము సూర్యోదయము గం. 6 కు అగునప్పటి దానినిబట్టి ప్రారంభము

"భక్తినివేదన" వేదాంతపత్రిక

కార్యాలయము:- శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరు పోస్టు, గుంటూరు జిల్లా.

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము	శ్రీమాన్ ముద్రణాలయము
ప్రధానకార్యస్థానము	శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం,
107. వరదాముత్తియప్పన్ వీధి మద్రాసు - 1	చుండూరు పోస్టు, గుంటూరు జిల్లా.

1957 జనవరి 1 తే॥ మొ॥ దుర్ముఖి - పుష్య మాసము జనవరి 30 తే॥ వరకు

మార్గశి ధనుర్మాసము 18 మొదలు శై మకరమాసము 17 వరకు

ఆది రా. కా. సా. 4-30 యమ. సా. 4-24	సూ. ఉ. అ. జనవరి 5.6-47-5-55 12 6-50-5-59 19.6-50-6-4 26.6-49-6-9	**6** పం. ప.4-27 శత.ప. 11-31 వ. సా. 6-30 8-15 పంచమీతిథిః.	**13** ద్వా. సా. 6-12 రో. సా.5-31 వ.ప.9-42 11-16వ10-5412-27	**20** పం.రా.1-12 పూ.ఫ. ఉ.7-26 ఉ.ఫ. తె.5- 58 వ.ప.2-11ల3-41	**27** ద్వా. ప.8-45 మూ. పూర్తి వ.ప. 1-42ల 3-25 వ. తె. 5-7 కు
సోమ రా. కా. ఉ. 7-30 యమ. మ. 12-24 పునః మ. 2-48		**7** షష్టి సా. 6-8 పూ.భా. ప. 1-43 వ.రా.12-3ల1-46కు	**14** త్రయోదశి ప. 4-38 మృగశిర ప. 4-36 వ.రా.12-34ల2-5కు	**21** షష్టి రా. 11-21 హస్త రా. 4-48 వ.ప. 1-57ల3-28కు	**28** త్ర. రా. 10-2 మూ. ఉ.6-50 శే. వ. ఉ. 6-50 వ.5-13ల6-57
మంగళ రా. కా. సా. 3-0 యమ. ఉ. 8-24 పునః ఉ. 10-48	**జన 1 వరి** శు. పాడ్యమి పూర్తి పూ. షా. రా. 1-20 వ.ప.9-42ల11-26కు	**8** సప్తమి సా. 7-22 ఉ. భా. ప. 3-34 వ.రా. 4-15ల 5-5?	**15** చతు. ప.2-43 ఆర్ద్ర ప.3-22వ.రా2-38ల 4-8కు తిథిద్వయం.	**22** సప్తమి రా. 9-49 చిత్త రా. 4-0 వ.ప. 12-32ల2-4కు	**29** చతుర్దశి రా. 11-41 పూ. షా. ఉ. 8-47 వ.సా. 5-33ల 7-18
బుధ రా. కా. మ. 12-0 యమ. మ. 11-36	**2** పాడ్యమి ఉ. 7-54 ఉ.షా.రా.3-42 వ. ప.10-7ల11-53.	**9** అష్టమి రా.8-12 రేవతి ప. 4-55 వర్జంలేదు	**16** ○ పూర్ణి. ప. 12-37 పునర్వసు ప. 1-55 వ.రా. 9-23ల10-53	**23** అష్టమి రా.8-38 స్వాతి రా. 3-35 వ.ప. 9-30ల11-4కు	**30** ● అమా. రా.1-45 ఉ. షా. ప. 11-5 వ.ప. 3-31ల5-17కు
గురు రా. కా. మ. 1-30 యమ. ఉ. 10-0 పునః మ. 2-48	**3** విదియ ప. 10-5 శ్రవణం తె. 6-21 వ.ఉ. 8-9ల 9-55కు	**10** నవ. రా. 8-27అశ్వ. సా.5-48 వ.ప.1-3? 3-39కువ.3-32 5-10	**17** కృ. పా. ప. 10-20 పుష్యమి ప.12-19 వ.రా. 12-13ల1-42	**24** నవమి సా. 7-55 విశాఖ రా. 3-37 వ.ఉ. 9-11ల10-47	**విశేషములు** 1 హూణసంవత్సరారంభః. 12 ముక్కోటిఏకాదశి.
శుక్ర రా. కా. ఉ. 10-30 యమ. ఉ. 8-24 పునః మ. 12-24	**4** తదియ ప. 12-17 ధనిష్ఠ పూర్తి వ.ప. 10-47ల12-34	**11** దశమి రా. 8-11 భరణి సా. 6-10 వ. తె. 6-7 కు	**18** ఏ.ఉ.7-59(పి.త. తె. 5-37ఆశ్లేష ప10-38 వ.రా. 9-49ల11-19	**25** దశమి సా. 7-40 అనూరాధ రా. 4-6 వ.ఉ. 7-41ల9-19కు	13 భోగ్యుత్సవః. 14 ఉ॥రాయణపుణ్య కాలః(ఉ॥నుండి) 18 తిరుమడిశైయాళ్వార తి॥త్రం.
శని రా. కా. ఉ. 9-0 యమ. ఉ. 6-0	**5** చవితి ప.2-26ధనిష్ఠ ఉ. 9-1 వ.ప.4-57ల 6-43కు శూన్యతిథిః.	**12** ఏకాదశి సా.7-25 కృత్తిక సా. 6-4 శే. వ. ఉ. 7-43 కు	**19** పంచమి రా. 8-18 మఖ ప. 9-10 వ.ప. 4-28ల5-58కు	**26** ఏకాదశి సా. 7-58 జ్యేష్ఠ తె. 5-8 వ.ప.9-56ల11-36కు	21 కూరత్తాళ్వార తిరునక్షత్రం. 26 సర్వేషామేకాదశీ 30 మహాత్మాగాంధి నిర్యాణదినం.

"భక్తి నివేదన" వేదాంత పత్రిక

కార్యాలయము :- శ్రీ వాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరు పోస్టు, గుంటూరు జిల్లా.

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము
ప్రధాన కార్యస్థానము
107, [illegible] మద్రాసు - 1

శ్రీ మాన్ ముద్రణాలయము
శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం,
చుండూరు పోస్టు, గుంటూరు జిల్లా.

1956 జూలై 9 తే॥ మొ॥ దుర్ముఖి-ఆషాఢమాసము ఆగస్టు 6 తే॥ వరకు.

ఆని మిథునమాసము 26 మొదలు ఆడి కటకమాసము 22 వరకు

ఆది రా. కా. సా. 4-30 దుర్ము. సా. 4-24		15 అష్టమి సా. 6-40 చి. రా. 8-52 శే. వ. ఉ. 6-28 వ. 2-23ల4-9	22 ○ పూ. రా. 1-11 పూ. షా. ఉ. 5-54 వ. ప. 2-46ల4-3 వ్యా॥ ఆప॥ నవీనోపాకర్మ.	29 షష్ఠి ఉ. 8-40 రేవతి సా. 7-8 వ. ఉ. 6-48ల8-27కు	5 చతుర్దశి సా. 7-52 పునర్వసు ప. 12-48 వ. రా. 8-14ల 9-43
సోమ రా. కా. ఉ. 7-30 దుర్ము. మ. 12-24 పునః మ. 2-43	9 శు. షా. ఉ. 7-50 (షి॥ ఉ. తె. 5-21) పు. రా. 2-49 వ. 11-59 1-28	16 నవమి సా. 6-13 స్వాతి 9-11 వ. రా. 2-5?ల4-37కు	23 కృ. షా. రా. 3-15 ఉ. షా. ఉ. 8-31 వ. ప. 12-57ల2-43కు	30 సప్తమి ఉ. 8-19 అశ్విని సా. 7-17 వ. ప. 3-16ల4-52కు	6 ● అమా. సా. 5-13 పుష్యమి ప. 11-7 వ. రా. 11-3ల12-33
మంగళ రా. కా. సా. 3-0 దుర్ము. ఉ. 8-24 పునః ఉ. 10-48	10 తదియ తె. 4-55 ఆ. రా. 1-11 వ. ప. 2-45ల4-15 పూర్వదే వనంబి తిరునక్షత్రం.	17 దశమి సా. 6-16 విశాఖ రా. 9-59 వ. రా. 2-12ల3-53కు	24 విదియ తె. 5-10 శ్ర వణం ప. 11-6 వ. ప. 3-30ల5-16ప ఆశ్వ లాయనోపాకర్మ	31 అష్టమి ఉ. 7-30 భరణి సా. 7-0 శే. వ. ఉ. 6-21కు	విశేషములు 16 కటకసంక్రమణం దక్షిణాయనం. (రవి 3-19) 18 సర్వేషామేకాదశి చాతుర్మాస్య వ్రతారంభః. 18 శ్రీహరినామ సంకీర్తన మహాక్రతు ప్రారంభము. 2 స్మార్తానామేకాదశి. 3 వైష్ణవానామేకాదశి.
బుధ రా. కా. మ. 12-0 దుర్ము. మ. 11-36	11 చవితి రా. 12-39 మఖ రా. 11-43 వ. ప. 12-27ల2-21కు	18 ఏకాదశి సా. 6-50 అనూ. రా. 11-19 వ. తె. 5-20 కు	25 తదియ పూర్తి ధనిష్ఠ ప. 1-30 వ. రా. 9-20ల11-4కు	ఆగస్టు 1 నవమి ఉ. 6-17 (పి. ద. తె. 4-51 కృ. సా. 6-21 వ. 6-41ల8-14	
గురు రా. కా. మ. 1-30 దుర్ము. ఉ. 10-0 పునః మ. 2-48	12 పం. రా. 10-39 పూ. ప. రా. 10-30 వ. ఉ. 7-19 8-50 వ. తె. 5-25	19 ద్వాదశి సా. 7-53 జ్యేష్ఠ రా. 1-6 వ. ఉ. 7-3 కు	26 తదియ ఉ. 6-39 శతభిషం ప. 3-34 వ. రా. 10-26ల12-8	2 ఏకాదశి రా. 2-49 రోహిణి సా. 5-16 వ. ప. 9-38ల 11-10	
శుక్ర రా. కా. ఉ. 10-30 దుర్ము. ఉ. 8-24 పునః మ. 12-24	13 షష్ఠి రా. 8-56 ఉ. ప. రా. 9-33 శే. వ. ఉ. 6-7 వ. వ. తె. 5-45కు	20 త్ర. రా. 9-20 మూ. రా. 3-16 వ. ఉ. 9-50 11-34 వ. 1-32 3-17	27 చవితి ఉ. 7-48 పూ. భా. సా. 5-15 వ. రా. 8-20ల4-15కు	3 ద్వాదశి రా. 12-32 మృగశిర ప. 3-57 వ. రా. 11-50ల1-20	
శని రా. కా. ఉ. 9-0 దుర్ము. ఉ. 6-0	14 సప్తమి సా. 7-36 హ. రా. 9-0 శే. వ. ఉ. 7-20కు వ. తె. 4-57	21 చతుర్దశి రా. 11-10 పూ. షా. పూర్తి వ. ప. 1-56 3-42కు	28 పంచమి ఉ. 8-29 ఉ. భా. సా. 6-27 వర్జంలేదు	4 త్రయో. రా. 10-12 ఆర్ద్ర ప. 2-27 వ. రా. 1-34ల3-3కు	సూ. ఉ. అ. జూలై 14. 5-49-6-54 21. 5-50-6-53 28. 5-53-6-51 ఆగస్టు 4. 5-56-6-48

రాహుకాల దుర్ముహూర్తముల ప్రవేశము సూర్యోదయము గం 6 కు అగునప్పటి దానినిబట్టి ప్రారంభము

"భక్తనివేదన" వేదాంతపత్రిక

కార్యాలయము :- శ్రీ వాసుదాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరుపోష్టు, - గుంటూరుజిల్లా.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము [illegible] [illegible] - మద్రాసు-1.	శ్రీమాన్ ముద్రణాలయము శ్రీ వాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరుపోష్టు, గుంటూరుజిల్లా,

1956 డిశంబరు 3 తే॥ మొ॥ దుర్ముఖి - మార్గశిర మాసము డిశంబరు 31 తే॥కు

కార్తిక వృశ్చికమాసము 18 మొదలు మార్గశిర ధనుర్మాసము 17 వరకు

ఆది రా. కా. సా. 4-30 [illegible]		**9** సప్తమి రా. 12-38 శతభిషం రా. 4-10 వ. ప. 9-38ల11-24కు	**16** చతుర్దశి రా. 2-45 కృత్తిక ప. 10-0 వ. రా. 1-34ల3-8కు	**23** షష్టి ప. 11-53పూఫ. రా. 11-10 వ. ఉ. 8- 11ల9-42స ప్త॥తిథిః.	**30** చతుర్దశి రా. 4-57 జ్యేష్ట రా. 9-39 వ. తె. 6-13 కు
సోమ రా. కా. ఉ. 7-30 గుళిక మ. 12-24 [illegible] మ. 2-48	**3** కృ. పా. ప. 1-25జ్యేష్ట ప. 2-8 వ. రా. 10-43 12-14 [illegible]తిథిః.	**10** అష్టమి రా. 2-25 పూ. భా. తె. 6-23 వ. ప. 4-37ల6-19కు	**17** ○ పూ. రా. 1-11 రోహిణి ప. 9-22 వ. ప. 2-45ల4-17కు	**24** సప్తమి ప. 9-48 ఉఫ. రా. 9-50 శే. వ. ఉ. 7-30 వ. తె. 5-52	**31** ● అ. తె. 6-13మూ. రా. 11-17 శే. వ. ఉ. 7-55 వ. 9-34 11-16
మంగళ రా. కా. సా. 3-0 గుళిక ఉ. 9-24 [illegible] ఉ. 10-48	**4** వి. ప. 2-38 మూ. ప. 3-52 వ. ప. 2-10 3-53 వ. 2-20ల4-4కు॥ [illegible]	**11** నవమి రా. 3-44 ఉ. భా. పూర్తి వ. రా. 4-37ల6-19కు	**18** కృ. పా. రా. 11-19 మృగశిర ప. 8-24 వ. ప. 4-21ల5-52కు	**25** అష్టమి ఉ. 7-55 (పి. న. తె. 6-11) హస్త రా. 8-46 శే. వ. ఉ. 7- 23 వ. రా. 4-32ల5-5	విశేషములు 13 సర్వేషామేకాదశి 15 ధనుర్మాస ప్రారంభః.
బుధ రా. కా. మ. 12-0 గుళిక మ. 11-36	**5** తి. ప. 4-18 పూ. షా. సా. 6-0 వ. రా. 2-49 4-35 తదియాతిథిః.	**12** దశమి రా. 4-33 ఉ. భా. ఉ. 7-58 వ. రా. 8-35ల10-16	**19** విదియ రా. 9-10 ఆర్ద్ర ఉ. 7-7 పున. తె. 5-44 వ. సా. 6-25ల 7-55	**26** దశమి రా. 4-59 చిత్త రా. 8-5 వ. రా. 1-36ల3-11కు	27 స్మార్తానామేకాదశి. 28 శ్రీవైష్ణవానామేకాదశి. 30 తొండరడిప్పొడియాళ్వారు తిరునక్షత్రం.
గురు రా. కా. మ. 1-30 గుళిక ఉ. 10-0 [illegible] మ. 2-48	**6** చవితి సా. 6-14 ఉ. షా. రా. 8-27 వ. రా. 1-45ల3-31కు	**13** ఏకాదశి రా. 4-54 రేవతి ప. 9-13 వ. తె. 5-40 కు	**20** తదియ సా. 6-53 పుష్యమి రా. 4-4 వ. ప. 1-11ల2-40కు	**27** ఏకాదశి రా. 4-12 స్వాతి సా. 7-46 వ. రా. 1-25ల3-1కు	సూ. ఉ. అ. నవం 3. 6-15-5-45 10. 6-19-5-41
శుక్ర రా. కా. ఉ. 10-30 గుళిక ఉ. 8-24 [illegible] మ. 12-24	**7** పంచమి రా. 8-23 శ్రవణం రా. 11-3 వ. రా. 3-30ల5-16కు	**14** ద్వాదశి రా. 4-40అ. ప. 9-57 శే. వ. ఉ. 7- 29 వ. రా. 8-32ల10-9	**21** చవితి ప. 4-31 ఆశ్లేష రా. 2-20 వ. ప. 3-57ల5-26కు	**28** ద్వాదశి రా. 3-55 విశాఖ సా. 7-55 వ. రా. 12-1 1-39కు	17. 6-22-5-40 24. 6-26-5-39 డిశెం 1. 6-31-5-36
శని రా. కా. ఉ. 9-0 గుళిక ఉ. 6-0	**8** షష్టి రా. 10-36 ధనిష్ట రా. 1-42 వర్జంలేదు	**15** త్రయో. రా. 3-56 భ. ప. 10-13 వ. రా. 10-6 11-41 శని త్రయోదశి	**22** పంచమి ప. 2-10 మఖ రా. 12-42 వ. ప. 1-32 3-2 కు తిథిద్వయం.	**29** త్రయోదశి రా. 4-12 అనూరాధ రా. 8-21 వ. రా. 2-23ల4-23కు	సూ. ఉ. అ. డిశెం 8. 6-33-5-41 15. 6-38-5-44 22. 6-41-5-47 29. 6-45-5-51

రాహుకాల గుళికహూర్తముల ప్రవేశము సూర్యోదయము గం. 6 కు అగునప్పటి దానినిబట్టి ప్రారంభము

"భక్తి నివేదన" పంచాంగపత్రిక

కార్యాలయము :- శ్రీ వాసుదేవాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరుపోష్టు, - గుంటూరుజిల్లా.

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము	శ్రీ మాస్ ముద్రణాలయము
ప్రధాన కార్యస్థానము 17. ... - మద్రాసు-1.	శ్రీ వాసుదేవాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరుపోష్టు, గుంటూరుజిల్లా,

1956 ఆగష్టు 7 తే॥ మొ॥ దుర్ముఖి-శ్రావణమాసము సెప్టెంబరు 4 తే॥కు

ఆడి కర్కాటకమాసము 23 మొదలు ఆవణి సింహమాసము 20 వరకు

ఆది రా. కా. సా. 4-30 గుర్మ సా. 4-24	సూ. ఉ. అ. ఆగష్టు. 11. 5-57-6-45 18. 5-59-6-39 25. 6-0-6-37 సెప్టెంబరు. 1. 6-2-6-31	**12** షష్టి ఉ. 6-32 స్వాతి తె. 4-49 వ.ప. 10-16ల11-53	**19** త్ర.ప.12-56 ఉ.షా. ప.3-46 వ.రా.8-11 ల 9-57 చతుర్దశితిథి. ఆళవందార్ తిరునక్షత్రం	**26** పంచమి రా.8-25 అశ్విని రా. 3-13 వ.రా.11-11ల12-48	**2** ద్వాదశి ఉ.7-50(పి. త్రయో. తె.5-29 పు. షా. 7-18 వర్జంలేదు
సోమ రా. కా. ఉ. 7-30 గుర్మ మ. 12-24 పునః మ. 2-48		**13** సప్తమి ఉ. 6-4 విశాఖ తె. 5-32 వ.ప. 10-35ల12-14	**20** చతుర్దశి ప. 2-58 శ్రవణం సా.6-22 వ.రా.10-47ల12-33	**27** షష్టి సా. 7-39 భరణి రా. 3-2 వ.ప.12-45ల2-44కు	**3** చతుర్దశి రా. 3-4 ఆశ్లేష సా. 5-38 వ.ఉ. 7-13ల8-43కు
మంగళ రా. కా. సా. 3-0 గుర్మ ఉ. 9-24 పునః ఉ. 10-48	**7** కు. షా. ప. 2-48 ఆ.ప.9-29 వ.రా.8- 14 9-44తిథిద్వయం	**14** అష్టమి ఉ. 6-5 అనూరాధ పూర్తి వ.ప.9-46ల11-28కు	**21** ○ పూర్ణిమ ప.4-52 ధనిష్ఠ రా. 8-52 వ. రా. 4-44 ల	**28** సప్తమి సా. 6-25 కృత్తిక రా. 2-24 వ.ప. 2-43ల4-47కు	**4** ● అమా.రా.12-46 మ.వ. 4-6 శే.వ.ఉ. 6-22వ.11-39ల1-10
బుధ రా. కా. మ. 12-0 గుర్మ మ 11-36	**8** వి.ప. 12-33 మ.ఉ. 7-59 వ.ప. 3-33 ల 5-34కు తృతీయాతిథి	**15** నవమి ఉ. 6-32 అనూరాధ ఉ. 6-57 వ.ప.12-57ల2-40కు	**22** కృ.పా.సా.6-30 శ. రా.11-2 శే. వ. ఉ. 6-28 కు వ. తె. 5-56	**29** అష్టమి ప. 4-48 రోహిణి రా. 1-24 వ.సా. 6-45ల 7-16	విశేషములు 8 ఆండాళ్ తిరున క్షత్రం. 10 బదరీ నారాయణ పెరుమాళ్ తిరు నక్షత్రం. 15 దశమభారతస్వా తంత్ర్యోత్సవః. 17 సర్వేషామేకాదశి 20 బదరి శ్రీనివాస పెరుమాళ్ తిరు నక్షత్రం. 21 హయగ్రీవోత్పత్తిః 23 అగస్త్యోదయం 44-6. 28 స్మా॥ కృష్ణాష్టమి. 29 వై॥కృష్ణజయంతి 1 సర్వేషామేకాదశి
గురు రా. కా. మ. 1-30 గుర్మ ఉ. 10-0 పునః మ. 2-48	**9** త.ప. 10-34 పూఫ. ఉ.6-34 ఉఫ. తె.5- 35 వ.ప. 1-34ల3-5	**16** దశమి ఉ. 7-40 జ్యేష్ఠ ఉ. 8-38 వ.సా. 5-21ల7-5కు	**23** విదియ సా. 7-24 పూ.భా. రా. 12-51 వ. ఉ. 7-3 కు	**30** న.ప. 2-54 మృ.రా. 12-8 వ. ఉ. 6-43ల 8-14కు తిథిద్వయం.	
శుక్ర రా. కా. ఉ. 10-30 గుర్మ ఉ. 8-24 పునః మ. 12-24	**10** చవితి ఉ. 8-50 హస్త తె. 4-54 వ.ప. 1-42ల3-19కు	**17** ఏకాదశి ప.9-9మూ. ప.10-46 వ.ప.9-1ల 10-45వ.9-20ల11-6	**24** తదియ రా. 8-28 ఉ. భా. రా. 2-7 వ.ప. 10-58ల12-39	**31** దశమి ప.12-44ఆర్ద్ర రా.10-40 వ.ఉ.8-1 9-31 ఏకాదశితిథిః	
శని రా. కా. ఉ. 9-0 దుర్ము ఉ. 6-0	**11** పంచమి ఉ. 7-27 చిత్త తె. 4-37 వ.ప.12-43ల2-23కు	**18** ద్వాదశి ప. 10-55 పూ. షా. ప. 1-9 వ. రా. 10-1ల11-47	**25** చవితి రా. 8-42 రేవతి రా. 2-56 వ.ప. 2-31ల4-10కు	సెప్టెంబరు **1** ఏకాదశి ప.10-23 పునర్వసు రా.8-0 వ.ప.9-50ల11-20కు	

"భక్తినివేదన" వేదాంతపత్రిక

కార్యాలయము:- శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరు పోస్టు, గుంటూరు జిల్లా.

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము	శ్రీ మాన్ ముద్రణాలయము
ప్రధాన కార్యస్థానము 107. [illegible] - 1	శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరు పోస్టు, గుంటూరు జిల్లా.

1956 నవంబరు 3 తే॥ మొ॥ దుర్ముఖి - కార్తీక మాసము డిశంబరు 2 తే॥ వరకు

[illegible] 18 మొదలు కార్తిక వృశ్చికమాసము 17 వరకు

ఆది రా. కా. సా. 4-[illegible] [illegible] సా. 4-21	**2** [illegible] ఉ. ప.12-45 అ. ప.12-5 అ. సా.6-48 5-20 ప్రతిపత్తిథి.	**4** విదియ రా.9-53 ఉత్తరాషాఢ తె.5-1 వ. ఉ.8-21ల9-59కు	**11** అష్టమి ఉ. 7-11 ధనిష్ఠ సా. 6-22 వ. రా. 2-17ల4-3కు	**18** పూర్ణి. ప. 12-27 కృత్తిక రా. 2-8 వ.ప. 2-18ల3-53కు	**25** అష్టమి రా.8-34మఖ ప.4-24 శే.వ.ఉ.6- 43వ.రా11-55 1-26
సోమ రా. కా. ఉ. 7-30 [illegible] ప. 11-24 [illegible] ప. 2-48	విశేషములు 5 ఆకాశదీపప్రారంభం. 6 [illegible]	**5** తదియ రా. 10-12 జ్యేష్ఠ పూర్తి వ.ప.11-2ల12-44కు	**12** నవమి ఉ. 9-14 శతభిషం రా. 8-46 వ.రా.3-44ల5-23కు	**19** కృ. పా. ప. 11-18 రోహిణి రా.1-23 వ.సా. 5-38ల 7-11	**26** నవమి సా. 6-23 పుష్య. ప. 2-56 వ.రా. 9-45ల11-17
మంగళ రా. కా. సా. 3-0 యమ ఉ. 9-24 [illegible] ఉ. 12-48	[illegible] తిరునక్షత్రం 10 [illegible] తిరునక్షత్రం. 11 పూర్వతీర్థాచార్యుల తిరునక్షత్రం.	**6** చవితి రా. 11-23 జ్యేష్ఠ ఉ. 6-40 వ.ప. 3-16ల4-59కు	**13** దశమి ప. 10-54 పూ.భా. రా. 10-51 వర్జ్యంలేదు	**20** విదియ ప. 9-44 మృగశిర రా. 12-18 వ.ఉ.6-44ల8-16కు	**27** దశమి ప. 4-30 ఉఫ. ప. 1-41 వ.రా. 9-44ల11-16
బుధ రా. కా. ప. 12-0 [illegible] ప. 11-34	12 [illegible] తిరునక్షత్రం. 14 సర్వేషామేకాదశి 15 [illegible]ద్వాదశి. 15 చాతుర్మాస్యవ్రత	**7** పం.రా.12-56 మూ. ఉ.8-29 వ.ఉ.6-45 8-29 వ.6-57ల8-42	**14** ఏకాదశి ప.12-12 ఉ. భా. రా. 12-29 వ.ప. 9-6ల10-48కు	**21** తదియ ఉ. 7-53 ఆరుద్ర రా. 10-55 వ.ఉ. 8-14ల9-44కు	**28** ఏకా.ప.2-56హ.ప. 12-42 వ.రా.8-29ల 10-3కు తిథిద్వయం.
గురు రా. కా. ప. 1-30 [illegible] ఉ. 10-0 [illegible] ప. 2-48	దీక్షాసమాప్తిః. 15 శ్రీహరినామసంకీర్తనమహోత్సవ సమాప్తిః. 13 తిరుమంగైయాళ్వారు	**8** షష్ఠి రా. 2-52 పూ. షా. ప. 10-41 వ.సా.7-31ల9-17కు	**15** ద్వాదశి ప. 1-2 రేవతి రా. 1-39 వ.ప. 1-4ల 2-45కు	**22** పంచమి రా. 3-38 పునర్వసు రా. 9-23 వ. 10-9ల 11-39 కు	**29** ద్వాదశి ప.1-40 చి. ప.12-5 వ.ప. 4-48 6-23 త్రయోదశితిథిః
శుక్ర రా. కా. ఉ. 10-30 [illegible] ఉ. 8-24 [illegible] ప. 12-24	తిరునక్షత్రం. 28 సర్వేషామేకాదశి 2 సూర్యగ్రహణం. ప. స్పర్శ 1-32 మోక్ష 3-6	**9** సప్తమి తె. 5-1 ఉ.షా. ప. 1-10 వ.సా. 5-36ల 7-22	**16** త్రయోదశి ప. 1-20 అశ్విని రా.2-19 వ.రా.10-13 11-52	**23** షష్ఠి రా. 1-13 పుష్యమి సా. 7-48 వర్జ్యంలేదు	**30** త్రయోదశి ప.12-52 స్వాతి ప. 11-53 వ.సా. 5-33ల 7-10
శని రా. కా. ఉ. 9-0 [illegible] ఉ. 6-0	**3** [illegible] రా. 9-[illegible] విశాఖ రా. 4-12 వ.ప.9-53ల11-20కు	**10** అష్టమి పూర్తి శ్రవణం ప. 3-41 వ.రా.8-14ల1-10కు	**17** చతుర్దశి ప. 1-8 భరణి రా. 2-27 వ.ప.11-59ల1-35కు	**24** సప్తమి రా. 10-49 ఆశ్లేష సా. 6-2 వ.ఉ. 7-38ల 9-7కు	డిశం **1** బరు చతు.ప.12-33 విశా. ప.12-8 వ.ప. 4-16 5-55కు అమాతిథిః.

రాహుకాల [illegible] ప్రవేశము సూర్యోదయము గం 6 కు అనుసరించి దానినిబట్టి ప్రారంభము

"భక్తినివేదన" వేదాంతపత్రిక

కార్యాలయము:- శ్రీ వాసుదేవాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరు పోస్టు, గుంటూరు జిల్లా.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము	శ్రీ మానస ముద్రణాలయము
ప్రధాన కార్యస్థానము 197, [illegible] వీధి మద్రాసు - 1	శ్రీ వాసుదేవాశ్రమము. నడిగడ్డపాలెం, చుండూరు పోస్టు, గుంటూరు జిల్లా.

1956 సెప్టెంబరు 5 తే॥ మొ॥ దుర్ముఖి-భాద్రపద మాసము అక్టోబరు 4 తే॥ వరకు.

ఆవణి సింహము 21 మొదలు పెరటాశి కన్యమాసము 19 వరకు

ఆది రా. కా. సా. 4-30 గుళ్మ సా. 1-24	విశేషములు 8 వినాయకచతుర్థి. 15 [illegible]	9 పం. సా. 6-19 స్వా. ప. 12-4 వ. సా. 6-27 8-5 ఋషి పంచమి.	16 ద్వాదశి రా. 3-26 శ్రవణం రా. 1-32 వ. తె. 5-57 కు	23 త. ఉ. 9-1 అ. ప. 10-45 వ. ఉ. 6-41 8-19 వ. రా. 8-20ల9-56కు	30 ఏకాదశి సా. 6-25 ఆశ్లేష రా. 1-43 వ. ప. 3-18ల4-49కు
సోమ రా. కా. ఉ. 7-30 గుళ్మ మ. 12-24 దుర్ము. మ. 2-48	16 కన్యాసంక్రమణము. (36-24) వామనజయంతి. 17 గురుమౌఢ్య నివృత్తిః.	10 షష్ఠి సా. 6-21 విశాఖ ప. 1-18 వ. సా. 5-29ల7-9కు	17 త్రయోదశి తె. 5-24 ధనిష్ఠ రా. 4-4 శే. వ. ఉ. 7-43	24 చవితి ఉ. 8-17 భరణి ప. 10-40 వ. రా. 10-25ల1-59	అక్టోబరు 1 ద్వా. ప. 4-3 మ. రా. 12-8 వ. ప. 12-55 2-25 యతీనాం మ॥యః
మంగళ రా. కా. సా. 3-0 గుళ్మ ఉ. 8-24 దుర్ము. ఉ. 10-13	20 మహాలయ పక్ష ప్రారంభః. 23 ఉండ్రాళ్ళతద్ది. 2 గాంధీజయంతి.	11 సప్తమి సా. 6-43 అనూరాధ ప. 2-23 వ. రా. 8-21ల10-3కు	18 చతుర్దశి పూర్తి శతభిషం పూర్తి వ. ప. 11-55ల 1-39	25 పం. ఉ. 7-5 (పి. మ. తె. 5-44) కృ. ప10-9 వ. రా. 1-33ల3-5కు	2 త్ర. ప. 1-49 పు. రా. 10-42 వ. ఉ7-39 9-9 వ. తె. 5-31 తి॥యం.
బుధ రా. కా. మ. 12-0 గుళ్మ మ. 11-36	5 శు. పా. రా. 10-46 పూఫ. ప. 2-44 వ. రా. 9-33ల11-10	12 అష్టమి సా. 7-46 జ్యేష్ఠ ప. 3-57 వ. రా. 12-39ల2-23	19 చతుర్దశి ఉ. 6-57 శతభిషం ఉ. 6-13 వ. ప. 1-6ల 2-49కు	26 సప్తమి రా. 3-49 రోహిణి ప. 9-16 వ. ప. 2-35ల 4-6కు	3 చతు. ప. 11-50 ఉఫ. రా. 9-33 శే. వ. 7-2 వ. తె5-39 అమాతిథిః
గురు రా. కా. మ. 1-30 గుళ్మ ఉ. 10-0 దుర్ము. మ. 2-48	6 విదియ రా. 9-3 ఉఫ. ప. 1-40 వ. రా. 9-48ల11-21	13 నవమి రా. 9-26 మూ. సా. 5-58 వ. ప. 4-14ల5-58 వ. 4-36	20 ○ పూర్ణిమ ఉ. 8-12 పూ. భా. ఉ. 8-4 వ. సా. 6-13ల 7-55	27 అష్టమి రా. 1-33 మృగశిర ఉ. 8-5 వ. ప. 3-59ల5-29కు	4 ● అమా. ప. 10-9 హస్త రా. 8-43 శే. వ. ఉ. 7-12 వ. తె4-34
శుక్ర రా. కా. ఉ. 10-30 గుళ్మ ఉ. 8-24 దుర్ము. మ. 12-24	7 తదియ సా. 7-40 హస్త ప. 12-54 వ. రా. 1-43 12-23 బలరామజయంతి.	14 దశమి రా. 11-15 పూ. షా. రా. 8-18 శే. వ. ఉ. 6-15 వ. 7-9	21 శు. పా. ఉ. 8-59 ఉ. భా. ఉ. 9-27 వ. రా. 9-54ల11-34	28 నవ. రా. 11-31 ఆర్ద్ర ఉ. 6-40 పున. తె. 5-9 వ. సా. 5-54ల7-24కు	సెప్టెంబరు. సూ. ఉ. అ. 8. 6-3-6-25 15. 6-4-6-17 22. 6-5-6-13 29. 6-6-6-7
శని రా. కా. ఉ. 9-0 గుళ్మ ఉ. 6-0	8 చవితి సా. 6-46 చిత్త ప. 12-38 వ. సా. 6-15ల7-51కు	15 ఏ. రా. 1-17 ఉ. షా. రా. 10-53 శే. వ. ఉ. 6-56 వ. 3-19ల5-15	22 విదియ ఉ. 9-14 రేవతి ప. 10-22 వర్జ్యం లేదు	29 దశమి రా. 8-51 పుష్యమి రా. 3-24 వ. ప. 12-34ల 2-3కు	

కట్నములు

[illegible] శాస్త్రుల్యులు శ్రీ. [illegible] గారి [illegible] కుమారుడగు చిరంజీవి వెంకట లక్ష్మీనరసింహాచార్యులు యొక్క 21 వ దివసోత్సవము, [illegible] నామకరణమహోత్సవము 31-12-55 న జరిపించిన సందర్భమున మన సంఘమునకు కట్నముగా రు 3-0-0 లు సమర్పించిరి. చిరంజీవిని శ్రియఃపతి ఆయురారోగ్యైశ్వర్యములతో సర్వదా కాపాడుగాక.

*　　*　　*

పరాకాల శాస్త్రుల్యులు అ. జి. రాజవీర వీరి కుమారుడు చిరంజీవి లక్ష్మీనరసయ్య గారి జనన సందర్భమున 26 వ దివసోత్సవము జరిపి మన సంఘమునకు రు 3-0-0 లు కట్నముగా సమర్పించిరి. చిరంజీవిని శ్రియఃపతి ఆయురారోగ్యైశ్వర్యములతో సర్వదా కాపాడు గాక.

*　　*　　*

[illegible] యస్. శేషాచార్యులు గారి కుమారుడు చిరంజీవి రంగాచార్యులు గారి కేశ ఖండన సందర్భమున సంఘమునకు రు 1-0-0 సమర్పించిరి. చిరంజీవిని శ్రియఃపతి సర్వదా కాపాడుగాక.

*　　*　　*

[illegible] శాస్త్రుల్యులు శ్రీమాన్ [illegible] గారి కుమారుడు చిరంజీవి వెంకట [illegible] గారి వివాహ సందర్భమున మన సంఘమునకు కట్నముగా రు 1-0-0 సమర్పించిరి. వధూవరులను శ్రియఃపతి సర్వదా కాపాడుగాక.

గీతా పరీక్షలు

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము ద్వారా జరుపబడు గీతాపరీక్షలు ఈసంవత్సరం జూన్ మొదటి ఆదివారం 3-6-56 తేదీన జరుపబడును. [illegible] రున్నచోట కేంద్రము.

పాఠ్య గ్రంథములు

13, 14, 15 అధ్యాయముల ప్రశ్నోత్తరావళి.

తాత్పర్యముతో వర్ణించవలసిన శ్లోకములు

13 అధ్యా:— 2, 3, 6, 7, 8, 9, 10, 11, 12, 14, 15, 15, 17, 18, 21, 22, 27, 31, శ్లో॥

14 అధ్యా:— 3, 4, 5, 9, 10, 11, 12, 13, 17, 18, 22, 23, 24, 25, 26, శ్లోకములు.

15 అధ్యాయము పూర్తిగా

ప్రశ్నోత్తరావళి పరీక్షార్థులకు ఉచితముగా పంపబడును.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము.
[illegible] శ్రమము, నడిగడ్డపాలెం,
[illegible] — గుంటూరు [illegible].

Regd. No. A, 195.
BHAKTINIVEDANA Nadigaddapalem, (Via) [illegible] Guntur Dt.

శ్రీ [illegible] శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ [illegible]
తిరుపతి.
చిత్తూరు
చిత్తూరు జిల్లా

Printed, Edited and Published by Sreeman T. K. Gopalacharyulu
at Srinian Press, Nadigaddapalem, Tsundurn P. O.

భక్తి నివేదన

★ (వేదాంత పత్రిక) ★

తనిపర్ణివము



సంపుటి ౧ | మన్మథ – కార్తీకము | సంచిక ౯


శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము.

శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరుపోస్టు — గుంటూరుజిల్లా.

—♦ మావద్ద దొరకు గ్రంథములు వగైరాలు ♦—

చిన్న స్తోత్రపాఠములు.	0-4-0
ముకుందమాల (మూలం)	0-2-0
స్తోత్రరత్నము ,,	0-2-0
శుక్ర వారోత్సవము	0-2-0
శ్రీలక్ష్మీస్తవము (తాత్పర్యముతో)	0-2-0
ప్రాతర్నిత్యానుసంధేయము (మూలం)	0-1-0
శ్రీవిష్ణుసహస్రనామస్తోత్రము	0-3-0
శ్రీవిష్ణుసహస్రనామస్తోత్రము	0-2-0
శ్రీవిష్ణుసహస్రనామావళి (శ్రీకృష్ణ, రామ, లక్ష్మీ, అష్టోత్తర శతనామములతో సహా)	0-3-0
రామాష్టోత్తరశతనామావళి	0-2-0
కృష్ణాష్టోత్తర శతనామావళి	0-2-0
లక్ష్మీ అష్టోత్తరశతనామావళి	0-2-0
గోదాష్టోత్తర శతనామావళి	0-2-0
శఠకోపాష్టోత్తర శతనామావళి	0-2-0
రామానుజాష్టోత్తర శతనామావళి	0-2-0
భజయతిరాజస్తోత్రము మూలము	0-1-0
,, ,, అర్థంతో	0-4-0
గోదా చతుశ్శ్లోకి టీకాతాత్పర్యము	0-2-0
అష్టశ్లోకి టీకాతాత్పర్యము	0-4-0
రామానుజకీర్తనలు	2-0-0
శ్రీయతిరాజకీర్తనలు	0-4-0
ప్రపన్న సంధ్యానుష్ఠానము	0-2-0
సంధ్యావందనము – త్రికాలములకు (శ్రీకృష్ణ [illegible])	0-1-0
గురుపరంపరాది	0-2-0
ప్రపన్న తిరువారాధన క్రమము పెద్దది	[illegible]
,, ,, చిన్నది	0-2-0
భగవద్గీత తాత్పర్యముతో	1-8-0
గీతాప్రశ్నోత్తరావళి ఒకటవ భాగము	1-0-0
,, రెండవ భాగము	1-0-0
[illegible] (ప్ర[illegible])	1-3-0

గీతార్థసంగ్రహము తాత్పర్యముతో	0-2-0
నూటయెనిమిది దివ్యతిరుపతులు	0-1-0
పూర్ణ శంగోలం	0-8-0
తిరుప్పల్లాండు	0-8-0
* పెద్దనిత్యానుసంధేయము	3-0-0
* పెద్దనిత్యానుసంధానము (టీకాతాత్పర్యములతో)	10-0-0
* చిన్న నిత్యానుసంధానం (తిరుప్పావై)	0-4-0
* తిరువాయిమొళి మూలం	2-0-0
* తిరువాయిమొళి టీకాతాత్పర్యం	10-0-0
శఠకోపగీతామృతము (ఆంధ్రపద్యములు)	1-2-0
తిరుప్పావై టీకాతాత్పర్యముతో	0-10-0
ముముక్షుప్పడి (మూలం)	0-2-0
ముముక్షుప్పడి (ఆంధ్రానువాదంతో సహా)	1-4-0
సారసంగ్రహము ,, ,,	0-6-0
[illegible] ,, ,,	0-8-0
నిగమనప్పడి ,, ,,	0-8-0
అర్థపంచకము ,, ,,	0-12-0
శ్రీమన్మంత్రత్రయార్థ వివరణము	0-12-0
* ఆచార్యసూక్తిముక్తావళి	4-0-0
సంహితలు	
[illegible] సంహిత	
[illegible] సంహిత	2-0-0
కపింజల సంహిత	2-0-0
[illegible]	1-2-0
శ్రీమద్భా[illegible]	1-0-0
[illegible]	0-8-0
కృష్ణకథా రహస్యము	0-6-0
గోపాల దండకము	0-4-0
శ్రీరామ తత్త్వము–మానవత్వము	0-2-0
[illegible]	0-2-0
[illegible]	0-2-0



శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ పిళ్ళై లోకాచార్యులవారు సాయించిన

తనిప్రణవము

ఆంధ్రానువాదసహితము

(అనువాదకులు)

శ్రీ శ్రీ శ్రీ శ్రీమన్నారాయణ [redacted]

[redacted]

[redacted]

తనిప్రణవ పరిచయము

ఇది శ్రీ పిళ్ళై లోకాచార్యులవారు సాయించిన అష్టాదశ రహస్యములలో నొకటి. వీరి రహస్యములలో మంత్రత్రయమును సంబంధించి "ముముక్షుప్పడి, యాదృచ్ఛికపడి, పరన్దపడి, శ్రియఃపతిపడి (ఇది మొదటి సముదాయము), తనిద్వయము, తనిచరమము, తనిప్రణవము (ఇది రెండవ సముదాయము) అనిప్రబంధములను సాయించిరి. ఇందు మొదట శ్రియఃపతిపడిని సాయించి అది సంస్కృత వాక్య బహుళ మగుటచే మందమతులకు సుగ్రాహ్యము కాదని తలంచి యాదృచ్ఛికపడిని సాయించి అది అతి సంగ్రహమగుటచే దాని వల్లను వారికి తగినంత జ్ఞానోదయము కలుగదని యెంచి విశేషార్థ వివరములతో పరందపడిని సాయించి అది అతి విస్తృత మగుటచే చివరకే దోషము లేనియు లేకుండునట్లు ముముక్షుప్పడిని రచించిరి. ఈ మొదటి నాలుగు రహస్యములలో ఒక్కొక్క రహస్యము మూడు మంత్రములను గూర్చియు వివరించుచున్నది. చివరమూడు ప్రబంధములు మాత్రము ఒక్కొక్క ప్రబంధ మొక్కొక్క మంత్రమును వివరించు చున్నవి.

మొదటి రహస్య సముదాయములోను ముముక్షుప్పడి మాత్రము తిరుమంత్రము, ద్వయము, చరమము అను క్రమములో వివరించినది. తక్కిన మూడును తిరుమంత్రము, చరమము, ద్వయము అను క్రమములో వివరించినవి. చివరి సముదాయములో తనిద్వయము, తనిచరమము, తని [illegible] [illegible] [illegible] [illegible]


[illegible]

శ్రీకృష్ణ పరమాత్మనే నమః

శ్రీమతే రామానుజాయ నమః

అస్మద్గురుభ్యో నమః

శ్రీపిళ్ళై లోకాచార్యులు వారు సాయించిన ద్రావిడమూలము



లోకాచార్యాయ గురవే కృష్ణపాదస్య సూనవే।
సంసారభోగి సందష్ట జీవజీవాతవే నమః॥

దావిడము

సకలవేద తాత్పర్యమాయ్, సకల శాస్త్రసంగ్రహమాయ్, సకల ఫలప్రదమాయ్, సకలమంత్రంగళిలుం అధికారమాన, తిరువష్టాక్షరమాన తిరుమంత్రత్తుక్కు, నమ్పూర్వాచార్యర్గళ్ "స్వరూపత్తై శొల్లిగిఱదెన్ఱుం, ప్రాప్యత్తై శొల్లిగిఱదెన్ఱుం, ఇరణ్డుపడి వ్యాఖ్యానం" ఎన్ఱరుళిచ్చెయ్దార్గళ్.

ఇమ్మంత్రత్తుక్కు, "ఓం" ఎన్ఱుం, "నమః" ఎన్ఱుం, "నారాయణాయ" ఎన్ఱుం, మూన్ఱు పదమాయిరుక్కుం.

ఆంధ్రము

సమస్తవేద తాత్పర్యమై, సమస్త శాస్త్రసంగ్రహమై, సమస్త ఫలప్రదమై, సమస్త మంత్రములలోను అధికారియైన దివ్యాష్టాక్షరియైన తిరుమంత్రమునకు మన పూర్వాచార్యులు "స్వరూపమును తెలుపుచున్నది" అనియు, "ప్రాప్యమును తెలుపుచున్నది" అనియు రెండు విధములుగ వ్యాఖ్యార్థములను తెలుపుచున్నారు.

ఈమంత్రము 'ఓం' అని, 'నమః' అని, 'నారాయణాయ' అనిమూడుపదములు గలదై యున్నది.

-: ద్రావిడము:-

ఇదిల్ ముదల్ పదం, ప్రణవమెన్ఱు తిరునామమాయ్ అకారమెన్ఱుం, ఉకారమెన్ఱుం మకారమెన్ఱుం, మూన్ఱుపదమాయిరుక్కుం.

ఇమ్మన్త్రత్తుక్కు నమ్బిళ్ళై యరుళిచ్చెయ్దతాత్పర్యం

1. ఆశ్రయియైయుం,
2. ఆశ్రయియినుడైయవైశద్యత్తైయుం
3. ఆశ్రయత్తైయుం
4. ఆశ్రయత్తినుడైయవైశద్యత్తైయుం
5. ఆశ్రయణీయ వైభవత్తైయుం,
6. ఆశ్రయణ ఫలత్తైయుం

శొల్లిగిఱదెన్ఱు

ఇఙ్గు ఆశ్రయి యెన్గిఱదు శేషత్వత్తై; ఇదుప్రథమాక్షరమాన అకారత్తిలే శొల్లిగిఱదు.

బ్రహ్మవాచియాన అకారత్తై శేషత్వవాచియాక్కినపడి యెన్నెన్నిల్. ఇప్పదం బ్రహ్మప్రధానమన్ఱియలే స్వరూపప్రధానమాగైయాలే

ఇఙ్గుబ్రహ్మవాచకం వందను — అన్న స్వరూపత్తుక్కు అంతరంగ నిరూపకమాన శేషత్వం ప్రతిసంబంధి సాపేక్షమాగైయాలే.

-: ఆంధ్రము :-

అందు మొదటి పదము ప్రణవమను దివ్యనామము గలదై అకారమనియు, ఉకారమనియు, మకారమనియు, మూడు పదములు గలదై యున్నది-

ఈ మంత్రమునకు నంబిళ్ళైగారు సాయించిన తాత్పర్యము.

1. ఆశ్రయిని,
2. ఆశ్రయి యొక్క విశదత్వమును,
3. ఆశ్రయమును,
4. ఆశ్రయము యొక్క విశదత్వమును,
5. ఆశ్రయించుట యొక్క వైభవమును
6. ఆశ్రయించుట వలన ఫలమును.

ఈమంత్రము తెలుపుచున్నది.

ఇచ్చట 'ఆశ్రయి' అనగా- శేషత్వము. ఇది మొదటి అక్షరమైన అకారమున చెప్ప బడుచున్నది.

బ్రహ్మను తెలుపు అకారమును శేషత్వమును తెలుపునదిగ ఏల చెప్పబడె ననగా:- ఈపదము బ్రహ్మను తెలుపుటయే ముఖ్యముగ గలది గాదు. స్వరూపమును తెలుపుటయే ప్రధానముగా గలది.

ఇచ్చట బ్రహ్మకు ఇది పేరుగవచ్చుటకు కారణము- ఆస్వరూపమునకు అంతరంగ నిరూపకమైన శేషత్వము- ప్రతిసంబంధి సాపేక్షితము గాన-

-: ద్రావిడము :-

ఇతిల్, విభక్తియిల్ శేషత్వంశొల్లిగిఱదు. పదన్దన్నాలే ప్రతిసంబంధియెశ్చొల్లుగిఱదు.

ప్రతిసంబంధి నే ష మి రు క్కుం బ డి యెన్నెన్నిల్. సకలజగత్కారణముమాయ్ సకలజగద్రక్షకము మాయ్, అఖిలహేయ ప్రత్యనీకముమాయ్, సమస్తకల్యాణగుణాత్మకము మాయ్, నిరుపాధిక సర్వశేషియుమాయ్, సలక్ష్మీకము మాయిరుక్కు వస్తువెన్ఱు, ఇవ్వక్షర స్వభావత్తాలుం, ధాతు స్వభావత్తాలుం, ఇన్దధాత్వర్థ స్వభావత్తాలుం, విభక్తి స్వభావత్తాలుం, ఇవ్వస్తు స్వభావత్తాలుం, శొల్లిత్తు.

సకలజగత్కారణత్వం ఇవ్వక్షరస్వభావత్తాలే శొల్లుగిఱదు. ఎజ్గనే యెన్నిల్ ఇస్ట బ్రహ్మవాచకమాన అకారం సకలవాచకజ్గళుక్కుం కారణమాగైయాలే వాచ్యమాన బ్రహ్మం సకల వాచ్యజ్గళుక్కుం కారణ మాగక్కడవదెన్ఱు. వాచ్య వాచక సంబంధత్తాలేశొల్లిత్తు.

ఇన్నుం ముమిన్వడత్తిలే కారణత్వ మను సంధిక్కుదొరు వళియుండు, ఎజ్గనేయెన్నిల్ వాచకంగళోడు వాచ్యంగళోడు వాశియఱ స్వవ్యతిరిక్త సమస్తత్తుక్కుం ఇవ్వాకార

-: ఆంధ్రము :-

ఇందు, విభక్తియందు శేషత్వము తెలుపబడుచున్నది- పదముచే ప్రతిసంబంధియే చెప్పబడుచున్నది.

ప్రతిసంబంధి యొక్క స్వరూపము ఎటుల యుండు ననగా:- సమస్తజగత్తులకు కారణమైనది; సమస్త జగత్తులకు రక్షకమైనదై- అఖిల హేయ, ప్రత్యనీకమైనది; సమస్త- కల్యాణ- గుణాత్మకమైనది; నిరుపాధిక- సర్వ- శేషియైనది; లక్ష్మీసహితమైనదై యుండు వస్తువు అని ఈఅక్షరము యొక్క స్వభావముచేతను; ధాతువు యొక్క స్వభావము చేతను; ఈధాతువు యొక్క అర్థస్వభావముచేతను; విభక్తి స్వభావముచేతను; ఈవస్తువు యొక్క స్వభావముచేతను; యిటుల తెలుపబడెను.

సకలజగత్కారణత్వము ఈఅక్షరస్వభావముచే చెప్పుట ఎటులయనగా:- బ్రహ్మకు వాచకమైన ఈఅకారము సమస్త వాచకములకు కారణము అగుటచే తద్వాచ్యమైన బ్రహ్మయు సమస్త వాచ్యములకున్ను కారణము కాగలదు అను వాచ్య - వాచక- సంబంధముచే చెప్పబడినది.

ఇంకను ఈస్థలమున కారణత్వమును అనుసంధించు నట్టి ఒక విధానమున్నది. ఎటులయనిన:- వాచకములతోటి వాచ్యములతోటి భేదములేకుండగ తనకంటె

-: ద్రావిడము :-

మాగిఱ వాచకమే కారణమాగ క్కడవ దెన్నార్ గళ్ – అనపడి యెన్నిల్ "ఇన్న కారమాగిర్కే నాన్" ఎన్ఱు అవ న్దానే యరుళిచ్చెయ్ గైయాలుం, ఇవ్వాచకం కారణమెన్గిఱవిడత్తిల్ వాచ్యజ్గళుక్కు కారణమెన్గిఱ నిషేధవిధి యిల్లామైయాలుం ఇవ్వాచకమే కారణమాగ నత్తిన్నలాం, ఇవ్వాచకప్రధానం శొల్లిత్తాయిత్తు.

ఇన్నముమివ్విడత్తిలే కారణత్వమను సంధిప్ప దొరువళి యుండు; ఎజ్గనేయెన్నిల్ ఇదు ఈశ్వరవాచకమాగై యాలుం, ఈశ్వరత్వమాగిఱదు, ఆపత్రక్షణం పణ్ణుగై యాలుం, అప్రదక్షిణత్తిల్ ప్రధానం, అకరణరాన చేతనరై సకరణరాక్కుగైయుం అసంస్థానరూప మానవచిత్తై సంస్థానరూప మాక్కుగైయుం, ఇత్తాల్ కారణత్వంశొల్లిత్తాయిత్తు.

ఈశ్వర నెన్ఱపోదే, జగత్కారణవస్తు వెన్ఱుతోన్ఱుమాల్ గళ్. ఇత్తాల్ వాచ్య లక్షణంశొల్లిత్తాయిత్తు. ఎజ్గనే యెన్నిల్, ఇవ్వాచ్యమాన ఈశ్వరత్వం మోక్షప్రద వస్తువుక్కన్ఱియ విల్లామైయాలుం, మోక్ష ప్రదత్వముళ్ళదు జగత్కారణ వస్తువుక్కే

-: ఆంధ్రము :-

యితరమైన సమస్తమైన వానిని కన్న ఈ అకారమును వాచకమే కారణము కాజాలియున్నది అనిన. ఎట్లన్నైన దనగా:— "ఈ అకారము గున్నాను నేను" అని ఆయనే సాయించుటచేతను, వాచకము కారణము అను నర్థము, వాచ్యములకు కారణము అను నిషేధవిధి లేకపోవుట చేతను, ఈవాచకమే కారణము కానవచ్చును అని అనవచ్చును. ఈవాచక ప్రధానము చెప్పబడినది.

ఇంకను ఈస్థలమున కారణత్వమును అనుసంధించునట్టి విధానమొకటి గలదు. ఎటుల యనిన:— ఇది ఈశ్వరవాచకమగుట చేతనున్ను; ఈశ్వరత్వమనగా— ఆపత్తుల నుండి రక్షించుటచేతను; అప్రదక్షిణలో ప్రధానము:— ఇంద్రియ రహితులైన చేతనులను ఇంద్రియ సహితులుగ చేయుట యున్ను, అవయవముల రహితులైన అచిత్తును అవయవముల సహితముగ చేయుట యున్ను, దీనిచే కారణత్వము చెప్పబడినది.

ఈశ్వరుడనుటచే, జగత్కారణ వస్తువు అని తెలిసినందుల అర్థమగుచున్నది. దీనిచే వాచ్యమును గూర్చి లక్షణము చెప్పబడినది. ఎటుల యనగా – ఈ వాచ్యమైన ఈశ్వరత్వము మోక్షము నను గ్రహించు వస్తువునకే తప్ప ఇతరమునకు లేకపోవుట

-: ద్రావిడము :-

యాగ్నైయుమాలుం. ఈశ్వరన్సర్వదే సకల జగత్కారణమెన్నార్గళ్.

ఇప్పడిప్రమాణోపపత్తిగళాలే, ఇవ్వకారత్తిల్ శొన్న కారణత్వత్తై, నమ్మాచార్యర్గళ్ స్థూలసూక్ష్మ రూపేణ పలవగై యాలుం అనుసంధిత్తు ఉపదేశిత్తుప్పోరువర్గళ్.

అవైగళావై యెన్నిల్ :- ఇక్కారణత్వన్దాన్:-

1. ఔపాధిక కారణత్వమెన్ఱుం.
2. నిరుపాధిక కారణత్వమెన్ఱుం
3. సద్వారకౌపాధిక కారణత్వమెన్ఱుం
4. అద్వారకౌపాధిక కారణత్వమెన్ఱుం
5. సద్వారక నిరుపాధిక కారణత్వమెన్ఱుం
6. అద్వారక నిరుపాధిక కారణత్వమెన్ఱుం.

1. ఔపాధిక కారణత్వమావదు :- పూర్వపూర్వ యుగఙ్గళిలే చేతనర్ శరీరఙ్గళాలే పణ్ణిన పుణ్యపాపఙ్గళ్ హేతువాగ సృష్టిక్కై.

2. నిరుపాధిక కారణత్వమావదు:- అనాదియాగ అచిదన్తర్గతరాయ్ అశరీరి

-: ఆంధ్రము :-

చేతను, మోక్షము ననుగ్రహించు యోగ్యత జగత్కారణ వస్తువునకు మాత్రమేయగుట చేతను ఈశ్వరుడు అనినపుడే జగత్కారణుడు అనిరి.

ఈవిధముగా ప్రమాణములచేతను ఉపపత్తులచేతను ఈ అకారమునందు తెలిపిన కారణత్వమును, మన పూర్వాచార్యులు, స్థూల సూక్ష్మరూపముగా అనేకవిధములుగా అనుసంధించి ఉపదేశించుచున్నారు.

అవి ఏవి యనగా:- ఈకారణత్వమునది.

1. ఔపాధిక కారణత్వమనియు,
2. నిరుపాధిక కారణత్వమనియు,
3. సద్వారకౌపాధిక కారణత్వమనియు,
4. అద్వారకౌపాధిక కారణత్వమనియు,
5. సద్వారక నిరుపాధిక కారణత్వమనియు,
6. అద్వారక నిరుపాధిక కారణత్వమనియు, ఉన్నది.

1. ఔపాధిక కారణత్వమన:- గతించిన యుగములలో చేతనులు శరీరములచే చేసిన పుణ్య- పాపములను కారణముల ననుసరించి సృజించుట.
2. నిరుపాధిక కారణత్వమన:- అనాదిగా అచిత్తునందు అంతర్గతులై

-: ద్రావిడము:-

గళాయ్ త్తిరిగిర చేతనర్క్కు నిరవధిక కృపై యాలే శరీరాదిగళై క్కొడుక్కై.

3. సద్వారక సోపాధిక కారణత్వ మావదు:—పుణ్యపాపఙ్గళై నిఱుత్తు అవత్తిన్ వழியే దేవాదిచతుర్విధ శరీరఙ్గళైయుం సృష్టిక్కై

4. అద్వారకసోపాధిక కారణత్వమావదు- పుణ్యలేశముడైయవర్గళుక్కుం, సహజ కారుణ్యత్తాలే విలక్షణసృష్టియై ప్పణ్ణియుం. పాపమేయానవర్గళైయుం సత్తాహానిపిఱక్కు మళవిల్, సంబంధమేపత్తు ఆగ వఙ్గీకరిత్తు ఆభిముఖ్యజనకమాన సృష్టియై ప్పణ్ణుగై,

5. సద్వారక నిరుపాధిక కారణత్వ మావదు - ఇప్పడి సృష్టిప్పదాగ ప్పరిస్ద ఈశ్వరర్, బ్రహ్మాదిగళై కారణమాక్కి క్కొణ్డుసృష్టిక్కై.

6. అద్వారక నిరుపాధిక కారణత్వ మావదు - కారుణ్యాదిగళే కారణ మాగ త్తానే సృష్టిక్కై,

ఇవ్వాకారత్తాల్ అప్పడి జగత్కారణత్వ ముఞ్చొన్నపోదే, ఇవనుడైయ సర్వస్మాత్పరత్వముం, అతిఏవ అఖిలహేయ ప్రత్యనీకత్వముం, అనుసంధేయం.

-: ఆంధ్రము :-

యుండి, శరీరరహితులై తిరుగుచున్నట్టి చేతనులకు నిరవధిక కృపచే శరీరాదుల నిచ్చుట;

3. సద్వారక సోపాధిక కారణత్వమనః - పుణ్యపాపములను చూచి, వాటి ననుసరించియే దేవాది నాలువిధములైన శరీరములను సృజించుట;

4. అద్వారక సోపాధిక కారణత్వమనః - లేశమంత పుణ్యముగలవారిని కూడ తన సహజమైన కారుణ్యముచే విలక్షణముగ సృజించియు, పాపముగల వారిని కూడ సత్తాహాని కలుగునట్టి స్థితిలో, వారలకు తనకు యున్న సంబంధమే పట్టుకొమ్మగా అంగీకరించి అభిముఖ్యమును కలిగించునటుల సృజించుట;

5. సద్వారక నిరుపాధిక కారణత్వమనః - [illegible] సృజించ దలచిన ఈశ్వరుడు బ్రహ్మాదులను కారణముగా జేసికొని సృజించుట;

6. అద్వారక నిరుపాధిక కారణత్వమనః - కారుణ్యాదులే కారణముగాగా తానే సృజించుట.

ఈ ఆకారముచే [illegible] జగత్కారణత్వమును చెప్పినప్పుడే, ఈయన [illegible] అందరికంటెను అధికుడై ఉండుటను, గనుకనే అఖిలహేయ

-: ద్రావిడము :- -: ఆంధ్రము :-

ప్రత్యనీకన్తైె ఉండుటను అనుసంధించుకొనవలయును.

ఉడైయ వర్కు త్తిరుక్కోట్టియూర్ నమ్బి, కారణత్వం, అరుళిచ్చెయ్యాచ్చెయ్ దే, "పెత్తత్తాయై యఱియామల్ పిఱన్దు వళరువార్పై పోలే యిఱే, కారణత్వం కాణామల్ కణ్ణనుసంధిక్కుం సర్వమతజ్ఞ ళెల్లాం" ఎన్ఱరుళిచ్చెయ్దారాం.

ఉడయవరులకు తిరుక్కోట్టియూర్ నంబిగారు కారణత్వమును తెలిపి "కన్నతల్లిని తెలుసుకొనకుండగ పుట్టి పెరుగునట్టి వారి వంటివే కదా - కారణత్వమును తెలుసుకొనకుండగ తదితరముల తెలుసుకొని అనుసంధించునట్టి మతము లన్నియును" అని సాయించిరి.

భట్టర్ సంజీయర్కు-న్నర్థ మరుళిచ్చెయ్యాచ్చెయ్ దే. "భగవత్కారణ నిరూపణం పణ్ణుమవనుక్కు, మోక్షత్తిలే యొఴియన్వయమిల్లై" ఎన్ఱరుళిచ్చెయ్దార్

భట్టరువారు సంజీయరుగారికి ఈ అర్థమును సాయించి, వెంటనే "జగత్కారణత్వమును నిరూపించునట్టి వానికి, మోక్షమునందే తప్ప తదితరములతో సంబంధము లేదు" అని సాయించిరి.

నమ్బిళ్లై, పిన్బళగియ పెరుమాళ్ జీయర్ మతత్తిలే యెళున్దరుళి యిరుక్కచ్చెయ్ దే "ఈశ్వర పరత్వత్తై యనుసన్ధిక్కైక్కు-నూనదు జగత్కారణత్వత్తై యనుసన్ధిక్కై" ఎన్ఱరుళిచ్చెయ్దారాం.

నంబిళ్లైగారు పిన్బళగియ పెరుమాళ్ జీయర్ గారి యొక్క మతమున వేంచేశి యుంటూ యుండగా "ఈశ్వరుని పరత్వమును అనుసంధించుట యనగా - జగత్కారణత్వమును అనుసంధించుట" అని సాయించిరట.

ఆచ్చాన్పిళ్లై, నడువిల్ త్తిరువీధిప్పిళ్లైయై "భగవద్గుణఙ్గళెల్లాం సేరవనుసంధిక్క లాన్దుఱై యేదు" ఎన్ఱు కేట్క "జగత్కారణత్వత్తై యనుసంధిక్కవే, ఎల్లాగుణఙ్గళై యు

ఆచ్చాన్ పిళ్లైగారు నడువిల్ తిరువీధి పిళ్లైగారితో "భగవంతుని గుణముల నన్నింటిని అనుసంధించ తగిన రేవు ఏది?" అని అడుగగా "జగత్కారణత్వమును

-: ద్రావిడము :-

మనుసన్ధిక్కలాం'' ఎన్ఱరుళిచ్చెయ్‌దారాం,

పిళ్లై యెజ్ఞళాళ్వార్,నడాదూరమ్మాళుక్కు ఇవ్వర్థమరుళి చెయ్యచ్చెయ్‌దే "జగత్కారణ నిరూపణాం పణ్ణినవనుక్కు, నిషిద్ధానుష్ఠానత్తిలన్వయమిల్లై'' ఎన్ఱరుళిచ్చెయ్‌దార్

అనన్తరం, జగత్కారణవస్తు వినుడైయ రక్షకత్వాఞ్చొల్లుగిఱపడియెన్నెన్నిల్, ఇదు "అవ-రక్షణే'' ఎన్గిఱధాతువై యుడైత్తాగైయాల్, శాబ్దమాగ చ్చొల్లిత్తు.

ఇన్నము మివ్విడత్తిలే రక్షకత్వ మనుసన్ధిప్పదోరు ప్రకారముణ్డు, ఎజ్ఞనేయెన్నిల్; జగత్కారణత్వాఞ్చొన్నపోదే రక్షకత్వము ఞ్చొన్నదాగలాం, ఆగిఱపడియెన్నెన్నిల్; "కుడత్తుకుక్కుడై యవర్గళై రక్షిక్కై క్కగుం ప్రయుక్తం'' ఎన్గిఱన్యాయత్తాలే.

జగత్తిల్ కుడత్తుకుక్కుడై యవర్గళెల్లాం రక్షిక్కక్కాణ్గళో వెన్నిల్; జగత్తిలుళ్ళార్ అన్యోన్య మస్నేహిగళుమాయ్ అస్వతంత్రరుమాయ్ అప్రాప్తరు మాగైయాలే రక్షిక్కమాట్టార్గళ్. ఇజ్ఞుజగత్కారణభూతన్ స్నేహియుమాయ్ స్వతంత్రనుమాయ్ కారుణికను మాయ్ ప్రాప్తను

-: ఆంధ్రము :-

అనుసంధించినచో అన్నిగుణములను అనుసంధిచవచ్చును''అని సాయించిరి.

పిళ్లైయెంగళాళ్వాన్ నడాదూరమ్మాళు గారికి ఈయర్థమును సాయించి వెంటనే "జగత్కారణత్వమును నిరూపించిన వారికి, నిషిద్ధానుష్ఠానముతో సంబంధముండదు *అని సాయించిరి.

అటుపిమ్మట జగత్కారణమైన వస్తువు యొక్క రక్షకత్వము తెలుపునట్టి విధమేదనిన:— ఇది "అవ - రక్షణే'' అను ధాతువును కలదగుటచే శబ్దతః చెప్పినది.

ఇంకను ఈస్థలమున రక్షకత్వమును అనుసంధించునట్టి విధాన మొకటి కలదు. ఎటు లనగా:— జగత్కారణత్వమును చెప్పినపుడే రక్షకత్వమును కూడ చెప్పిన దగుచున్నది. ఎటులనైన దనగా: -
"గర్భ సంబంధముగల వారిని రక్షించుట గుణ ప్రయుక్తమైనది'' అను న్యాయము ననుసారముగ.

జగత్తునందు గర్భ సంబంధముగల వారిందరిని రక్షించుచున్నారా యనిన: జగత్తునందున్నవారు పరస్పరము స్నేహరహితులుగాను, స్వాతంత్ర్య రహితులుగాను, యోగ్యతా రహితులుగాను ఉండుటచే రక్షించజాలరు. ఇచ్చట జగత్కారణ భూతుడు స్నేహము గలవాడై, స్వతం

-: ద్రా విడ ము :-

మాగై యాలే ఇవన్నైయుడైయ రక్షకత్తై ఎన్నై అన్యాయత్తుక్కు కుత్తై యిల్లై. సవ్విబ్భక్తి యివ్వర్థ మరుళి చ్చెయ్యచ్చెయ్‌ దే. "అయి త్తుప్పఅవిక్కు-వి ప్నిసడ హ్నం" ఎన్ఱరుళి చ్చెయ్‌దారిడే.

ఇన్నముమివ్విడత్తిలే రక్షకత్వమను సన్ధిప్ప నొరు వళియుణ్డు. ఎజ్గనేయెన్నిల్; ఇప్పదం విష్ణువాచకమాగైయాలుం, విష్ణువాగిఱాన్ - వ్యాపనశీలనాగైయాలుం, వ్యాప్తియావదు- స్వవ్యతిరిక్త సకలత్తినుడైయవుం, సత్తాసంరక్షణంజ్గళాగై యాలుం, రక్షణప్రకారత్తిల్ ప్రధానరక్షణ మిదువేయాగైయాలుం, ఇవ్వ్యాప్తియాలే వరుం రక్షకత్వత్తుక్కుం కుఱైయిల్లై యెన్నుంగళ్.

ఇన్నముమివ్విడత్తిలే రక్షకత్వమను సన్ధిప్పదొరువళియుణ్డు, ఎజ్గనే యెన్నిల్; ఇప్పద మీశ్వర వాచక మాగైయాలుం, ఈశ్వరత్వమావదు- సమస్తజగత్తుక్కుం ధారకనుమాయ్, నియన్తావుమాయిరుక్కై యాగైయాలుం, ఈశ్వరనెన్ఱపోదే రక్షకత్వత్తుక్కు కుఱైయిల్లై యెన్బర్‌గళ్ నమ్మూర్వాచార్యర్‌గళ్.

ఇవ్రక్షకత్వన్దాన్ (౧) ఔపాధిక రక్షకత్వమెన్ఱుం (౨) నిరుపాధిక రక్షకత్వమెన్ఱుం, ద్వివిధం.

-: ఆ ం ధ్ర ము :-

త్రుడై, కరుణగలవాడై, యోగ్యతాసహితుడై యుండుటచే ఈయనే తప్ప మరి రక్షకులు లేరు అను న్యాయమునకు బాధకము లేదు.

"నంబిళ్లైగారు ఈ అర్థము సాయించి"

ఇంకను ఈ స్థలమున రక్షకత్వమును అనుసంధించునట్టి ఒక విధానమున్నది. ఎటులననగా:- ఈ పదము విష్ణువాచకము గనుక. విష్ణువనగా- వ్యాపకశీలుడు. గాన వ్యాప్తియనగా తనకంటె అతిరిక్తమైన సమస్తమైన వానియొక్కయు సత్తాసంరక్షణము. గాన, రక్షించు విధానములలో ప్రధాన రక్షణము ఇదియే. గాన, ఈ విధముగా సిద్ధించునట్టి రక్షకత్వమునకు బాధకము లేదు.

ఇంకను ఈస్థలమున రక్షకత్వమును అనుసంధించునట్టి ఒక విధాన మున్నది. ఎటులయనిన:- ఈపదము ఈశ్వరవాచకము. గాన, ఈశ్వరత్వ మనగా - సమస్తజగత్తునకు ధారకుడై నియంతయై యుండుట. కావున, ఈశ్వరుడు, అనునపుడే రక్షకత్వమునకు బాధకము లేదు అందురు మన పూర్వాచార్యులు.

ఈరక్షకత్వము.

౧. ఔపాధిక రక్షకత్వ మనియు;

౨. నిరుపాధిక రక్షకత్వమనియు. రెండు విధములు.

-: ద్రావిడము :-	-: ఆంధ్రము :-
ఇదిల్ ఔపాధిక రక్షకత్వత్తాన్ (1) సద్వారకౌపాధిక రక్షకత్వ మెన్ఱుం, (2) సద్వారకౌపాధిక రక్షకత్వ ప్రకార మెన్ఱుం (3) అద్వారకౌపాధిక రక్షకత్వ మెన్ఱుం (4) అద్వారకౌపాధిక రక్షకత్వ ప్రకార మెన్ఱుం.	ఇందు ఔపాధిక రక్షకత్వము. 1. సద్వారకౌపాధిక రక్షకత్వమనియు, 2. సద్వారకౌపాధిక రక్షకత్వ ప్రకారమనియు, 3. అద్వారకౌపాధిక రక్షకత్వమనియు, 4. అద్వారకౌపాధిక రక్షకత్వ ప్రకారమనియున్ను,
నిరుపాధిక రక్షకత్వత్తాల్ (1) సద్వారక నిరుపాధిక రక్షకత్వమెన్ఱుం (2) సద్వారక నిరుపాధిక రక్షకత్వ ప్రకారమెన్ఱుం (3) అద్వారక నిరుపాధిక రక్షకత్వమెన్ఱుం (4) అద్వారక నిరుపాధిక రక్షకత్వ ప్రకార మెన్ఱుం పలవగైయాయిరుక్కుం.	మఱియు నిరుపాధిక రక్షకత్వము. 1. సద్వారక నిరుపాధిక రక్షకత్వమనియు, 2. సద్వారక నిరుపాధిక రక్షకత్వ ప్రకారమనియు, 3. అద్వారక నిరుపాధిక రక్షకత్వమనియు, 4. అద్వారక నిరుపాధిక రక్షకత్వ ప్రకారమనియున్ను అనేకవిధములుగ నుండును.
ఇదిల్ ౧. ఔపాధిక రక్షకత్వమావదు - ఎదిర్ తలైయిల్ అపేక్షైక్కు రక్షిక్కై.	ఇందు ౧. ఔపాధిక రక్షకత్వ మనగా:- ఎదుటివారి యపేక్ష యుండినను గాని రక్షించుట.
౨. నిరుపాధికరక్షకత్వమావదు-అపేక్షానిరపేక్షమాగరక్షిక్కై.	2. నిరుపాధిక రక్షకత్వ మనగా:- అపేక్షను అపేక్షించక యుండగనే రక్షించుట.
౧. (1) సద్వారకౌపాధిక రక్షకత్వమావదు - ఏదేనుమపేక్షిక్క ఏదేనుం	౧. (1) సద్వారకౌపాధిక రక్షకత్వ మనగా:- ఏదో అపేక్షించగా

-: ద్రావిడము :-

ఫలంకొడుక్కై యన్ఱిక్కే, అపేక్షానుసారమాగ రక్షకత్తుక్కు తగువిదమాగ ఫలం కొడుక్కై

(2) సద్వారకౌపాధిక రక్షకత్వ ప్రకార మావదు — తన్నై యపేక్షిత్తవర్ గళుక్కే యన్ఱిక్కే తన్ శరీరంగళాన బ్రహ్మ రుద్రాదిగళై యపేక్షిత్తవర్ గళుక్కుం అవర్ గళుక్కుళ్ళే నిన్ఱు అపేక్షితఫల ఙ్గళై క్కొడుక్కై.

(3) అద్వారకౌపాధిక రక్షకత్వమావదు — ఎదిర్ త్తలైయిల్ ఆభిముఖ్యం పత్తాశాగ అపూర్ణోపాయర్ గళుక్కుం పూర్ణఫలఙ్గళై క్కొడుక్కై,

(4) అద్వారకౌపాధిక రక్షకత్వ ప్రకార మావదు— తన్నిడత్తిల్ ఆభిముఖ్యమిన్ఱిక్కే కీళ్ చొన్న దేవతైగళ్ పక్కలిలే ఆభి ముఖ్యం పిఱక్కిలుం — అవర్ గళుక్కుళ్ళే నిన్ఱు అవర్ గళ పేక్షితఙ్గళై క్కొడుక్కై

౨. (1) సద్వారక నిరుపాధికరక్షకత్వ మావదు — ఫలసాపేక్షై యుడైయరాయ్ ఫలప్రదవిషయ మఱియాదవర్ గళుక్కుం అద్వేషమే పత్తాశాగత్తానే యఱిన్దు ఫల ప్రదానంబణ్ణుగై.

-: ఆంధ్రము :-

ము రేదో ఫలమిచ్చుట గాకుండగ, అపేక్షా ప్రకారములకు తగినటుల ఫలము నిచ్చుట.

(2) సద్వారకౌపాధిక రక్షకత్వ ప్రకార మనగా:— తనను అపేక్షించిన వార లకు మాత్రమే గాకుండగ, తన శరీరభూతులైన బ్రహ్మ, రుద్రుడు మున్నగువారిని యపేక్షించిన వార లకు కూడ వారలలో అంతర్యా మియై నిలిచి వార లపేక్షించిన ఫలముల నిచ్చుట.

(3) అద్వార కౌపాధిక రక్షకత్వ మనగా:— ఎదుట వారల యందలి ఆభిముఖ్యమే పట్టుకొమ్మగా స్వీక రించి పూర్ణోపాయకులు గాని వార లకు కూడ పూర్ణమైన ఫలముల నిచ్చుట.

(4) అద్వారకౌపాధిక రక్షకత్వ ప్రకార మనగా:—తనపట్ల ఆ భి ము ఖ్యము లే కుండగ ఇతరవరలో తెలిపిన (బ్రహ్మరుద్రాది) దేవతలపట్ల అభి ముఖ్యము కలిగినను వా ర ల లో అంతరాత్మయై నిలిచి వారల యభి మతముల నిచ్చుట.

౨. (1) సద్వారక నిరుపాధిక రక్షకత్వ మనగా;— ఫలమునం దపేక్ష గల వారలై ఫలప్రదుని విషయమెరుగ కుండగ యుండువారలకున్ను తనను ద్వేషించ కుండుటను మాత్రమే

-: ద్రావిడము :-

-: ఆంధ్రము :-

పట్టుకొన్నట్లుగా తాను తెలుసుకొనిన వారలకు ఫలప్రదానము చేయుట.

(2) సద్వారక నిరుపాధిక రక్షకత్వ ప్రకారమావదు – దుష్కర్మంగళుమాయ్ స్వరూప విరుద్ధజ్ఞళుమాన ఉపాయాన్తరజ్ఞళిలే మణ్డినవర్ గళుక్కుం ఉపాయపూర్తియైప్పిఅప్పెత్తు మోక్షప్రదానమ్పణ్ణుకై.

(2) సద్వారక నిరుపాధిక రక్షకత్వ ప్రకారమనగా:— దుష్కర్మములున్నా అయి, స్వరూప విరుద్ధములునన్నా అయిన యితర ఉపాయముల యందు ఆసక్తులయియున్న వారలకు నూతన ఉపాయపూర్తిని కలిగింపజేసి మోక్ష ప్రదానమును చేయుట.

(3) అద్వారక నిరుపాధిక రక్షకత్వమావదు – ఫలాపేక్షై యిల్లాదవర్ గళుక్కుం సమ్బన్ధమేపత్తాశాగ రుచియై విళైత్తుఫలత్తైక్కొడుక్కై.

3. అద్వారక నిరుపాధిక రక్షకత్వమనగా:— ఫలమునందపేక్షలేని వారలకున్ను వారలతో తనకుగల సంబంధమే పట్టుకొన్నట్లుగా గొని వారలకు తనవిషయమైన రుచిని కలిగింపజేసి ఫలము నిచ్చుట.

(4) అద్వారక నిరుపాధిక రక్షకత్వ ప్రకారమావదు – తనక్కు నిత్తై నిష్పన్నడివాన మోక్షప్రదానం పణ్ణుమిడత్తిల్ చేతనగతవ్యాపార సాపేక్షనాయిరుక్కైక్కుయన్ని క్కే చేతనవిషయ సాపేక్షనాయ్ క్కొడుత్తు మోక్షంకొడుక్కై.

4. అద్వారక నిరుపాధిక రక్షకత్వ ప్రకారమనగా:— తనకు సుస్థిర స్వరూపమైన మోక్ష ప్రదానము చేయునప్పుడు, చేతనుని గురించి కృత్యములు నపేక్షించు వాడై యుండక, చేతనుని విషయమై మాత్రమే అపేక్షించు వాడై మోక్షము నిచ్చుట.

ఇత్తాల్ చేతనగతమాన ఉపాయస్వీకారముం ఉపకారస్మృతియుం చైతన్యకృత్యమెన్ఱదాయిత్తు.

దీనిచే చేతనుడు ఈశ్వరుని ఉపాయముగ స్వీకరించుటయున్ను, ఆయన యందు ఉపకారస్మృతిని కలిగియుండుట

యున్ను, చైతన్యకృత్యములు అని తెలుప బడినది.

ఇత్తాల్ నిరుపాధిక రక్షకత్వత్తుక్కు లక్షణం శొల్లిత్తాయిత్తు — ఇన్దలక్షణమావదు — ఇప్పడిరక్షియాదవోది తన్ సత్తైయిల్లైయామ్పడి సొల్లియిరుక్కైయిరే.

దీనిచే ఈశ్వరుని నిరుపాధిక రక్షకత్వ మునకు లక్షణము చెప్పబడినది.

ఈలక్షణ మేమనగా :— ఈవిధముగా రక్షించునప్పుడు తనయొక్క ఉనికియే లేనంతు నటుల యుండుటయే.

ఆగ, ఇవ్వాగారత్తాల్ ఇవ్వాకారం రక్షకత్వత్తుక్కు స్వభావం విష్ణువాచకమాగై యాలే, స్వవ్యతిరిక్త సమస్తత్తుక్కుం సర్వ దేశ సర్వకాల సర్వావస్థైగళిలుం సర్వప్రకారత్తాలుం సర్వరక్షకనెన్ఱు నిర్ణయిత్తదాయిత్తు.

కాగా, ఈవిధానములన్నియు, ఈఅకారము రక్షకత్వమునకు స్వభావము విష్ణువాచకమై యుండుటయే. అని తెలుపుటచే తనకంటె అతిరిక్తమైన సమస్తమైనవాని కిన్ని సమస్తదేశముల యందును, సర్వకాలములయందును, సర్వావస్థలయందును, సర్వవిధములుగను, సర్వరక్షకుడు అని నిర్ణయించినదైనది.

ఇవ్విడత్తిల్ ఈశ్వరరక్షకత్వ ప్రయుక్త గుణాంగళ్ — (1) సర్వజ్ఞత్వ (2) సర్వశక్తిత్వ (3) పరమకారుణికత్వ (4) పరమోదారత్వ (5) ఆశ్రితవాత్సల్యత్వ (6) అశరణ్యశరణ్యత్వ (7) అనాలోచిత విశేషాశేష లోకశరణ్యత్వ (8) నిరుపాధిక సర్వస్వామిత్వ (9) శ్రియఃపతిత్వ (10) నారాయణత్వజ్ఞానాదిర సమస్త కల్యాణ గుణంగళిలుం అనుసంధేయం ఎన్ఱు శెయ్వానప్పవల్.

ఈ స్థలమున ఈ రక్షకత్వ ప్రియుక్తములైన (౧) సర్వజ్ఞత్వము (౨) సర్వశక్తిత్వము. (౩) పరమ కారుణికత్వము (౪) పరమోదారత్వము (౫) ఆశ్రితవత్సలత్వము. (౬) అశరణ్యశరణ్యత్వము. (౭) అనాలోచిత – విశేషాశేష లోక – శరణ్యత్వము. (౮) నిరుపాధికసర్వస్వామిత్వము. (౯) శ్రియః పతిత్వము. (౧౦) నారాయణత్వము. అను సమస్త కల్యాణ గుణములున్ను అను సంధేయములు.

ఏమిచేయును అనగా:—

-: ద్రావిడము :-	-: ఆంధ్రము :-
1. రక్షిక్కుంబోదు సర్వజ్ఞత్తైయుం అఱియవేణ్డుగైయాలే సర్వజ్ఞత్వఞ్చొల్లిత్తు.	(౧) రక్షించునపుడు సమస్తమును తెలుసుకొనవలెను గాన సర్వజ్ఞత్వము చెప్పబడినది.
2. అశక్తనుక్కు రక్షకత్వమిల్లామైయాలే సర్వశక్తిత్వఞ్చొల్లిత్తు.	(౨) శక్తిహీనునకు రక్షకత్వముండదు. గాన సర్వశక్తిత్వము చెప్పబడినది.
3. అకారుణికనుక్కు రక్షకత్వమిల్లామైయాలే పరమకారుణికత్వఞ్చొల్లిత్తు.	(౩) కరుణారహితునకు రక్షకత్వముండదు. గాన పరమకారుణికత్వము చెప్పబడినది.
4. లుబ్ధనుక్కు రక్షకత్వమిల్లామైయాలే పరమోదారత్వఞ్చొల్లిత్తు.	(౪) లుబ్ధునకు రక్షకత్వముండదు. గాన పరమోదారత్వము చెప్పబడినది.
5. దోషాసహనుక్కు రక్షకత్వమిల్లామైయాలే ఆశ్రితవాత్సల్యఞ్చొల్లిత్తు.	(౫) దోషములను సహించజాలని వానికి రక్షకత్వముండదు. గాన ఆశ్రిత వాత్సల్యము చెప్పబడినది.
6. తన్నైయొఴియ రక్షిప్పారిల్లామైయాలే అశరణ్యశరణ్యత్వఞ్చొల్లిత్తు.	(౬) తనుగాక మరితరులెవరు రక్షించువారు లేనందున అశరణ్య శరణ్యత్వము చెప్పబడినది.
7. శిలరై రక్షిక్కక్కడవోం, శిలరై రక్షియోం ఎన్నవొణ్ణామైయాలే అనాలోచిత విశేషాశేషలోక శరణ్యత్వఞ్చొల్లిత్తు.	(౭) కొందరిని రక్షింతును, కొందరిని రక్షించను అనజాలక పోవుటచే అనాలోచిత విశేషాశేష - లోక శరణ్యత్వము చెప్పబడినది.
8. రక్షిక్కై తన్ పేఱాగైయాలే నిరుపాధిక సర్వస్వామిత్వఞ్చొల్లిత్తు.	(౮) రక్షించుట తన పురుషార్థముగుటచే నిరుపాధిక సర్వస్వామిత్వము చెప్పబడినది.
9. రక్షిక్కుమ్బోదు శేరవిడువార్ వేణ్డుగైయాలే, శ్రియఃపతిత్వఞ్చొల్లిత్తు.	(౯) రక్షించునపుడు ఘటకులు కావలసియుండుటచే శ్రియఃపతిత్వము చెప్పబడినది.

-: ద్రావిడము :-

10. రక్షియాదపోదు తానిల్లామైయాలే, నారాయణత్వ ఙ్గొల్లిత్తు.

ఇప్పడి సర్వరక్షకన్, సమస్తకళ్యాణ గుణాత్మక నెన్డపోదే, కారణత్వోపయుక్త మాన అఖిలహేయ ప్రత్యనీకత్వఙ్గొల్లిత్తు.

అఖిలహేయ ప్రత్యనీకత్వ మావదు— తన్నైత్తవిర్‌న్దయ సకలచేతనాచేతనఙ్గళోడు తానిరుక్కచ్చెయ్‌దే, శిఱైక్కూట్టత్తిలే శిఱైయనోడే కూడచ్చిఱైయిలాను వర్తిక్కచ్చెయ్‌దేయుం, శిఱైయిల్ దుఃఖంపడైయిలానుక్కు వారాదాప్పోలే, శరీరత్తిల్ ఆత్మావోడే ఈశ్వరనుం వర్తియానిఱ్కచ్చెయ్‌దేయుం, ఆత్మావినుడైయ దుఃఖఙ్గళ్ ఈశ్వరనుక్కు వారాదిరుక్కై.

ఆగ, కారణత్వ రక్షకత్వోపయుక్తఙ్గళాగిఱ ఉభయలిఙ్గత్వము శొల్లిత్తు.

అనన్తరం, ఇప్పదం చతుర్థ్యన్తమాగైయాలే, నిరుపాధిక సర్వప్రకార సర్వశేషిత్వము శొల్లిత్తు.

ఇప్పదత్తిలే లక్ష్మీసంబంధ మనుసంధేయం, ఎజ్జనే యెన్నిల్:

-: ఆంధ్రము :-

(౧౦) రక్షించనప్పుడు తాను లేనివాడగుటచే నారాయణత్వము చెప్పబడినది.

ఈ విధముగా సర్వరక్షకుడు, సమస్త కల్యాణ గుణాత్మకుడు అనినపుడే కారణత్వమునకు ఉపయుక్తమైన అఖిల హేయ ప్రత్యనీకత్వము చెప్పబడినది.

అఖిల హేయ ప్రత్యనీకత్వమనగా:— తనయందుతప్ప మిగత సమస్త చేతనాచేతనములతోను తాను కలిసి యుంటూ యున్నప్పటికిన్నీ, చెఱసాలయందు ఖైదీతోకూడ రాజున్ను ఉంటూ యున్నప్పటికిన్నీ, చెఱసాలయందలి దుఃఖము రాజునకు సంభవించనటులనే, శరీరమునందు ఆత్మతోకూడ ఈశ్వరుడు ఉంటూ యున్నప్పటికిన్నీ, ఆత్మయొక్క దుఃఖములు సంభవించకుండగ యుండుట.

కాగా, కారణత్వము రక్షకత్వము అనువీని కుపయుక్తములైన ఉభయలింగత్వము చెప్పబడినది.

అటుపిమ్మట ఈ పదము చతుర్థీవిభక్త్యంతమైన దగుటచే నిరుపాధికమైన - సమస్త విధములైన - సర్వశేషిత్వము కూడ చెప్పబడినది.

ఈ పదమునందు లక్ష్మీసంబంధమును అనుసంధించుకొనవలెను. ఎటులయనిన:—

-: ద్రా వి డ ము :-

1. సకల ప్రమాణజ్గళుం, లక్ష్మి - ధర్మం, ఈశ్వరన్ - ధర్మి, ఎన్ఱు శొల్లుగైయాలుం.

(2). కీళ్ చ్చొన్న కారణత్వ రక్షకత్వజ్గళుం లక్ష్మి ప్రేరితజ్గళాగైయాలుం.

3. ఇవనుడైయ స్వరూపనిరూపకజ్గళాన సమస్త కళ్యాణ గుణజ్గళిలుం ప్రధానం— లక్ష్మిస్వరూపమాగైయాలుం.

4. ఇప్పద వివరణమాన నారాయణ పదత్తిల్, నారపదత్తిలే లక్ష్మి స్వరూపం వ్యక్తమాగ చ్చొల్లుగైయాలుం.

5. మేల్ చొల్లుగిఱ శేషత్వత్తుక్కు ప్రతిసంబంధియాన మిథునమాగ వేణ్డుగైయాలుం.

6 ఇవనుక్కు దేవతాన్తర వ్యావృత్తి లక్షణజ్గళిలే ప్రధానం. లక్ష్మిభర్తృత్వమాగైయాలే ఇవనుడైయ స్వరూపరూపగుణ విభూతిగళెల్లాం ఇవళోట్టై సంబంధత్తాలే నిఱంపెఱుగైయాలుం.

ఆగ ఇప్పడి యివనుడైయ స్వరూపం

-: ఆ ం ధ్ర ము :-

(౧) సమస్తమైన ప్రమాణములున్ను, 'లక్ష్మి - ధర్మము' 'ఈశ్వరుడు - ధర్మి' అని తెలుపుచున్నవి యగుటచేతను,

(౨) ఇదివరలో తెలుపబడిన - కారణత్వము - రక్షకత్వమున్ను లక్ష్మీ ప్రేరితములగుటచేతను;

(౩) ఈ యన యొక్క స్వరూపనిరూపకములైన సమస్త కల్యాణగుణములలోను ప్రధానము - లక్ష్మీస్వరూపమగుటచేతను;

(౪) ఈ పదము యొక్క వివరణమగుచున్న 'నారాయణ' అను పదమునందలి నారపదమున లక్ష్మీ స్వరూపము వ్యక్తముగ చెప్పుటచేతను;

(౫) ముందు తెలుపబోవు శేషత్వమునకు ప్రతిసంబంధి యగు మిథునమై యుండవలయు నగుటచేతను;

(౬) ఈ యనకు యితర దేవతలనుండి భేదమును తెలుపు లక్షణములలో ప్రధానము - లక్ష్మీభర్తృత్వమగుటచే, ఈయన యొక్క స్వరూప - రూప - గుణ - విభూతులన్నియును లక్ష్మితోగల సంబంధము చేతనే ప్రకాశించుచుండుటచేతను,

గనుక ప్రసిద్ధముగ ఈయన యొక్క

-: ద్రావిడము :-

పృథక్స్థితిపృథక్ నిర్దేశానర్హమాయుట్టిరా మైయాల్, ఇవ్విడత్తిలే ఈశ్వర యశిరాట్రి యాగాదైయ స్వరూపం అర్థమాగవను సన్థిక్క ప్రాప్తమాయిరుక్కు క్కుతవదు ఎన్ఱు పిళ్ళై యామాన్గ్నవసర్.

ఇన్నుమ్ శిలవాచార్యగళ్ ఇజ్జనేయ రుళిచ్చెయ్గవర్ గళ్, రాజన ఎన్నిల్, "పత్నికనుక్కు యాగ త్తిలే అన్వయమిల్లా దాప్పోలేయుం, ప్రధాన మహిషీ వ్యతిరేకేణ రాజావుక్కు అభిషేకమిల్లాదాప్పోలేయుం ఇవనుక్కు రక్షకత్వ శేషిత్వఙ్గళ్ లక్ష్మీవ్యతిరేకేణ విల్ల" ఎన్ను.

సజ్జీయర్. ఇవర్థము రుళిచ్చెయ్య నిర్ద్గే, "పిరాట్టిక్కు సత్తాసిద్ధి యీశ్వరనాలే. ఎమ్పెరుమానుక్కు నిరూపక సిద్ధిపిరాట్టియాలే" ఎన్ఱుమ్ యరుళిచ్చెయ్దదు.

ఆగ ఇప్పదత్తిల్, శేషత్వ ప్రతిసంబంధియాన శేషి. సకలజగత్కారణ భూతనాయ్ సర్వస్మాత్పరనాయ్, అతిపత అఖిల హేయ ప్రత్యనీకనాగ్, సర్వవిషయ సర్వప్రకార రక్షకనాయ్, సమస్తకళ్యాణ గుణాత్మక నాయ్, నిరుపాధిక సర్వ ప్రకార సర్వ శేషియాయ్, శ్రియఃపతి యాయిరుక్కు మెన్ఱ దాయ్త్తు.

-: ఆంధ్రము :-

స్వరూపము, ప్రత్యేక స్థితికిగాని. ప్రత్యేక నిర్దేశమునకుగాని అనర్హమైనదై మాత్రమే యుండుట చేతను, ఈ స్థలమున శ్రీమహాలక్ష్మీదేవియొక్క స్వరూపము అర్థతః అనుసంధించవలశినదై యున్నది అని నంబిళ్లైగారు సాయించుదురు.

ఇంకనూ కొందరాచార్యులు ఈ విధముగా సాయించుచుందురు. ఎటులయనిన:- భార్యారహితునకు యాగము చేయుటలో యోగ్యత లేనటువలెను; పట్టమహిషితోనే తప్ప రాజునకు పట్టాభిషేకముండనటువలెను ఈయనకు రక్షకత్వ-శేషిత్వములు లక్ష్మితోనేతప్ప మరేవిధముగను లేవు. అని

నంజీయరుగారు ఈఅర్థమును సాయించి "లక్ష్మీదేవికి సత్తాసిద్ధి సర్వేశ్వరునిచేతను, సర్వేశ్వరునికి నిరూపకసిద్ధి లక్ష్మీదేవి చేతను" అనిగదా సాయించియుండిరి-

కాగా, ఈ పదమునందు, శేషత్వమునకు ప్రతిసంబంధియైన శేషి, సకలజగత్కారణభూతుడై, అన్నింటికంటెను ఉత్కృష్టుడై, గనుకనే అఖిలహేయ ప్రత్యనీకుడై సమస్త విషయములకు అన్నివిధముల రక్షకుడై, సమస్త కల్యాణ గుణాత్మకుడై, నిరుపాధికముగ - సర్వ ప్రకారముల-సర్వశేషియై, శ్రియఃపతియై యుండును అని తెలుపబడినది.

-: ద్రావిడము :-

ఇవ్వాకారత్తిల్ మిథున శేషత్వత్తై చ్చొల్లుగిఱ చతుర్థీవిభక్తియై నిరూపిత్తవిడత్తిల్, లుప్తమాయక్కిడప్పదు లుప్తమెన్నదు – పంక్తిక్కిల్ ప్రక్కప్పడి. ఆనాల్ కట్టిన్దుపోన విభక్తియై, చతుర్థీ విభక్తియెన్తఱిన్ద పడియెన్నెన్నిల్: ఇదినుడైయ వివరణమాన నారాయణా పదత్తిలే చతుర్థీ నీక్కి–క్కిడక్కిఱపాలే, అదినుడైయ సంగ్రహమాన ఇదిలుం చతుర్థియాగక్కిడవదు.

ఇప్పడి చతుర్థ్యర్థమాన శేషత్వత్తై నిరూపిక్క వ్వడియెన్నెన్నిల్;

గృహక్షేత్ర గర్భదాస పుత్రాదివచ్ఛేషమెన్బార్గళ్. శిలర్ భార్యావచ్ఛేషమెన్బార్గళ్ శిలర్ శరీరవచ్ఛేషమెన్బార్గళ్.

ఇవైయిత్తనైయుం పార్త్తవిడత్తిల్ ఇదు తాదర్థ్య చతుర్థియాగైయాలుం, తాదర్థ్యత్తుక్కర్థం సమస్త స్వవ్యతిరిక్తత్తుక్కుం పృథక్ స్థితిపృథక్ నిర్దేశత్తుక్కు యోగ్యతై యిల్లైయెన్గైయాలుం, ఇఙ్గుచ్చొన్నగృహ క్షేత్ర గర్భదాస పుత్ర భార్యాశరీరఙ్గళుక్కు పృథక్ స్థితిపృథక్ నిర్దేశత్తుక్కు యోగ్యతై యుణ్డాగైయాలుం, ఇవ్వోన

-: ఆంధ్రము :-

ఈ అకారమునందు మిథున శేషత్వమును చెప్పునట్టి చతుర్థీవిభక్తిని నిరూపించునట్టి స్థలమున లుప్తమై యున్నది. లుప్తమనగా – అదేశమై లోపించినదని యర్థము. ఆయినచో లోపించిన విభక్తిని, చతుర్థీవిభక్తి యని తెలుసుకొనుట ఎట్లు అనగా:– దీనియొక్క వివరణమైన 'నారాయణ' అను పదమందు చతుర్థీవిభక్తి యుండుటచే, దానియొక్క సంగ్రహమైన దీనియందు కూడ చతుర్థీవిభక్తి యివ్వజాలియుండును.

ఈ చతుర్థీవిభక్తికి అర్థమైన శేషత్వ మెట్లుండుననగా:–గృహక్షేత్ర– భూమి– గర్భము – దాసులు – పుత్రులు వలె శేషమైయుండుననిరి.

కొందరు భార్యవలె శేషమై యుండుననిరి. కొందరు శరీరమువలె శేషమై యుండుననిరి

వీటినన్నింటిని పర్యాలోచన చేయుగా, ఇది తాదర్థ్య చతుర్థి యగుటచేతను, తాదర్థ్యమునకు అర్థము – తనకంటె వ్యతిరిక్తమైన సమస్తమునకును ప్రత్యేకమైన వేరుస్థితిగాని ప్రత్యేకమైన వేరు నిర్దేశమునకు గాని యోగ్యత లేదనుటచేతను, ఇచ్చట తెలిపిన గృహ – క్షేత్ర – గర్భ – దాస – పుత్ర – భార్యా – శరీరములకు

-: ద్రావిడము :-	-: అంధ్రము :-
మానననాన శేషత్వం అర్థమాగమాట్టాదు.	ప్రత్యేకముగ వేరుస్థితికిన్ని ప్రత్యేకముగ వేరునిర్దేశమునకున్ను యోగ్యత యుండుట చేతనున్ను, వీనితో సమానమైన శేష త్వము అర్థము కాజాలదు.
ఇనియుస్త తాదర్థ్య చతుర్థిక్కర్థం,- ధర్మి విషయధర్మమచ్ఛేషత్వ మేయాగక్కడవదు	ఇక తాదర్థ్య చతుర్థికి అర్థము:- ధర్మి విషయమైన ధర్మమువంటి శేషత్వమే కాజాలియున్నది.
ఇత్తాల్, అకారవాచ్యనాన పరబ్రహ్మం, సూక్ష్మ చిదచిద్విశిష్టనానపోదు కారణమాయుం, స్థూల చిదచిద్విశిష్టనాన పోదు కార్యమాయు మిరుక్కుమెన్ఱు సొల్లి దాయిత్తు.	నీనివలన, అకార వాచ్యుడైన పర బ్రహ్మ సూక్ష్మ చిదచిద్విశిష్టుడైనపుడు కారణము గానున్ను, స్థూల చిదచిద్వి శిష్టుడైనపుడు కార్యముగానున్ను ఉండును అని చెప్పినటులైనది.
ఇవ్వర్థమివ్విడత్తిల్ శొల్లిగిఱపడియెన్నెన్నిల్; స్వవ్యతిరిక్త సకలత్తినుడైయ ధర్మ త్వముం శొల్లవేణ్డుగైయాలే.	ఈఅర్థమును ఈస్థలమున చెప్పుట ఎటుల యనిన:- తనకంటె యితరములైన సమస్త మైన వాటియొక్క ధర్మత్వమున్ను యిచ్చట చెప్పుట చేతను.
ఆగ, చతుర్థీవిభక్తియాల్ - శేషత్వ సిద్ధియుం, శేషత్వలాభముం, శొల్లిత్తా యిత్తు.	కాగా చతుర్థి విభక్తియందు శేషత్వ సిద్ధియున్ను శేషత్వలాభమున్ను చెప్పబడి నది
ఇజ్ఞు శేషత్వసిద్ధి యావదు - పరాన వ్యావృత్తె, స్వానన్యవ్యావృత్తె, శేషత్వలాభమాగి అదు- భగవద్వ్యతిరిక్తసకలత్తుక్కు మిశ్శే షత్వ మొழிయ సత్తెయిల్లై యాయిరుక్కై	ఇచ్చట శేషత్వ సిద్ధియనగా:- ఇతరుల కనర్హుడైయుండుట; తన కనర్హుడై యుం డుట శేషత్వ లాభమనగా;- భగవంతుని కంటె యితరము లైన సమస్తమైన వాని కిన్ని ఈశేషత్వమే లేనిచో సత్తలేకుండ యుండుట.
ఆగ, అకారార్థం తీర్న్దదు.	కాగా అకారార్థము పూర్తియైనది -

-: ద్రావిడము :-

అనన్తరం, అవ్యయపదమాయ్ అవధారణార్థమాన ఉకారముం; కీళ్త్తాదర్థ్యసిద్ధమాన శేషత్వ లాభం - స్వలాభమో పరలాభమో, వెన్గిఱశఙ్కైయిలే, స్వలాభమన్ఱు, పరలాభమెన్గిఱదు. ఇవ్వవధారణార్థత్తుక్కు చొల్లుం ప్రమాణఙ్గళెల్లాం అవనుక్కే యెన్ఱిఱే కిడప్పదు.

ఇవ్విడత్తిలే తదీయశేషత్వముం అనుసన్ధిత్తుప్పోరువారు ముణ్డెన్ఱరుళిచ్చెయ్వర్గళ్. ఎఙ్గనేయెన్నిల్; ఇప్పదం (1) శేషత్వవైశద్య ప్రతిపాదక మాగైయాలుం, (2) ఇశ్శేషత్వత్తుక్కు వైశద్యం తదీయపర్యన్తమేయా యిరుక్కైయాలుం, (3) తదీయ శేషత్వ విధానం పణ్ణుమిడత్తిల్, ఇవ్వవధారణార్థ నిష్ఠ పక్కల్ కొళ్ళుం శేషత్వమే స్వరూప ప్రయుక్తమా యిరుక్కైయాలుం, (4) మేల్ ప్రతిపాదిక్కప్పడుగిఱ నమస్సు, శుద్ధ శేషత్వత్తుక్కు ఆశ్రయమాగ వేణ్డుగైయాలుం, (5) ఇప్పదన్దాన్ తదీయ శేషత్వ ప్రతిపాదకమాన మధ్యమపద సంగ్రహమాగైయాలుం, ఇవ్విడత్తిల్ తదీయ శేషత్వసూచనత్తుక్కు చెల్లుగైయిల్ చోద్యమిల్లై

-: ఆంధ్రము :-

అటుపిమ్మట అవ్యయపదమై, అవధారణార్థమైన ఉకారము వెనుక తాదర్థ్యముచే సిద్ధించిన శేషత్వలాభము - స్వలాభమా లేక పరలాభమా అను శంకయందు స్వలాభము కాదు పరలాభము అనుచున్నది. ఈ అవధారణకు చెప్పినట్టి ప్రమాణములన్నియు, ఆయనకొరకే అని చెప్పుచుంటున్నవి

ఈస్థలమునందే భగవచ్ఛేషులకు శేషత్వము అనుసంధించువారున్ను గలరు [illegible] సాయింతురు ఎట్ల యనిన:— ఈపదము.

1. శేషత్వము యొక్క వైశద్యమును ప్రతిపాదించునది గాను చేతను.
2. ఈ శేషత్వమునకు వైశద్యము భగవద్భక్తుల పర్యంతము అయి యుండుట చేతను;
3. తదీయ శేషత్వమును వివరించునపుడు ఈ అవధారణార్థసిద్ధమైన పర స్వీకరించు శేషత్వమే స్వరూప ప్రయుక్తమై యుండుట చేతను;
4. ముందు ప్రతిపాదింపబడు నమస్సు శుద్ధమైన శేషత్వమునకు ఆశ్రయము గావలసి యుండుట చేతను;
5. ఈపదము తదీయ శేషత్వమును ప్రతిపాదించునట్టి మధ్యమ పదమునకు సంగ్రహమై యుండుట చేతను, ఇచ్చట తదీయ శేషత్వము గోచరించు సూచనను చేయుటలో సంశయము లేదు,

-: ద్రావిడము :-

ఇప్పదం సంబంధ యాథాత్మ్యజ్ఞాన ప్రతిపాదకం ఎన్బార్గళ్. ఇప్పదత్తిల్ ప్రథమ చరమఙ్గళిలే జీవపరర్గళై చ్చొల్లి, నడువే అవధారణత్తై వైక్కైయాలే ఇదు సంబన్ధత్తై వెళియిడుగిఱదు.

ఆగ, అవధారణార్థమాన ఉకారత్తాలే- శుద్ధశేషత్వ లక్షణముం, శేషత్వపూర్త్తియుం, శేషత్వజ్ఞాన యాథాత్మ్యముం, శొల్లిత్తాయిఱ్ఱు.

అన్ఱియే, శిలవాచార్యర్గళ్. ఇవ్వర్థ ముత్తన్నైయుం - తాదర్థ్యసిద్ధమే యాయ్. అవధారణత్తై అర్థమాక్కి, ఇవ్వుకారం లక్ష్మీవాచక మెన్బార్గళ్,

ఆగ, ఉకారార్థం శొల్లిత్తు

అనన్తరం తాదర్థ్యసిద్ధముమాయ్. అవధారణసిద్ధముమాన శేషత్వత్తుక్కు, ఆశ్రయం శొల్లిగిఱదు. ప్రకృతేః పరనాయ్ జ్ఞానానన్దస్వరూపనాన ఆత్మావై.

ఇమ్మకారత్తిల్, ప్రకృతేః పరత్వముం జ్ఞానానన్ద స్వరూపత్వముం శొల్లిగిఱపడి యెన్నెన్నిల్; ఇమ్మకారత్తిల్ శొల్లిగిఱ ప్రమాణఙ్గళిలే ప్రకృతేః పరత్వం శొల్లిత్తు

-: ఆంధ్రము :-

ఈ పదము - సంబంధముయొక్క యాథాత్మ్య జ్ఞానమును ప్రతిపాదించునది. అని అందురు. ఈ పదమున మొదట సర్వేశ్వరుని, చివరజీవుని చెప్పి, మధ్యను అవధారణ యుండుటచే, ఇది సంబంధమును తెలుపుటలో తగినదై యున్నది.

కాగా, అవధారణార్థమైన ఉకారముచేత శుద్ధశేషత్వలక్షణ మున్ను, శేషత్వపూర్తియున్ను, శేషత్వజ్ఞానయాథాత్మ్యమున్ను, చెప్పబడినది.

అటులగాకుండగ, కొందరుపూర్వాచార్యులు, ఈ అర్థమంతయు తాదర్థ్య చతుర్థీ విభక్తివల్లనే సిద్ధించునదై, అవధారణత్వమునే అర్థముగా చెప్పి ఈఉకారము లక్ష్మీవాచకమనిరి.

కాగా, ఉకారార్థము పూర్తియైనది.

అటు పిమ్మట తాదర్థ్యముచే సిద్ధించినదై, అవధారణ సిద్ధమున్ను అయిన శేషత్వమునకు ఆశ్రియము ప్రకృతి కంటె పరుడై జ్ఞానానంద స్వరూపుడున్ను అయిన ఆత్మ అని చెప్పుచున్నది.

ఈ మకారమున, ప్రకృతి కంటె పరుడై యుండుటయు, జ్ఞానానంద స్వరూపుడై, యుండుటయు, ఎటుల చెప్పబడుచున్నది యనగా.

—: [illegible] :— —:శ్రీ భాష్యము:—

[illegible] వేదా [illegible]

[illegible]

[illegible] 2, శేషత్వజ్ఞాన ప్రతిబంధకమానస్వాహం [illegible] మమకార నివృత్తియుక్తం [illegible] చేతనస్య [illegible]

[illegible] ప్రకృతికంటె ఇది పరమైనదని [illegible] చెప్పబడినది, ఇందు [illegible] [illegible] చెప్పబడినది. [illegible] "మన- జ్ఞానే" అని జ్ఞానమాత్ర ప్రతిపా[illegible]కమై ఉండగా జ్ఞాతను (జ్ఞానమును [illegible] [illegible] యగునని వేదాంత సూత్ర[illegible]

[illegible] చేతనా[illegible] మైనదియుండగా, ఇచ్చట [illegible] చేతనత్వమును మాత్రమే ముఖ్యముగ [illegible]కారము ప్రయోగించుట ఏలయనగా:—

(౧) శేషత్వజ్ఞానము కలుగునది చేతను [illegible]

(౨) శేషత్వజ్ఞానమునకు ప్రతిబంధకమైన స్వాతంత్ర్య [illegible] నివృత్తి [illegible] చేతనునికి మాత్రమే యగుటచేతను, [illegible] శేషత్వజ్ఞానము [illegible] చేతనునికే [illegible] యగుటచేతను,

-: ద్రావిడము :-

2, ఆశ్రయియాయ్ ఆనన్దత్తై మున్దఱ చ్చొల్లిగిఱన్యాయత్తాలుం, అచిచ్చే షత్వము మివ్విడత్తిలే శొల్లిత్తాగ క్కడవదు.

ఇత్తాల్, అనన్యార్హ శ్శేషత్తాశ్రయం జ్ఞాన స్వరూప జ్ఞానగుణ కనాన వాత్మావెన్ఱ దాయ్త్తు; ఆశ్రయియాన శేషత్వత్తై ముద ల్శొల్లి ఆత్మావై చ్చొన్నపోదే, ఆశ్రయ మానజ్ఞానానన్దత్తై ప్పిన్బు శొల్లువానెన్నె న్నిల్

1. ఆశ్రయియాన శేషత్వత్తై యొழి యజ్ఞానానన్దం అనన్నేవవాయ్క్కి డక్కై యాలుం.

2. పుష్పత్తుక్కు పరిమళత్తాలే శ్లాఘ్య త్తైయానా ప్పోలే ఇవ్వాత్మా వుక్కుం ఔజ్జ్వల్యం శేషత్వత్తాలే యాగైయాలుం.

3. నెరుప్పుప్పట్ట వగత్తిలే యగప్పట్టు నిన్ఱవనై నీరై చ్చొరిన్దుకొణ్డుపుఱ ప్పడప్పడుత్తు మాప్పోలే, అహం కార మాగిఱ అగ్నిలిలే యగప్ప ట్టురువఴిన్దు కిడక్కిఱ వాత్మావై అడియానెన్ఱే యుణర్త్తిక్కొణ్డు అఱి యవేణ్డుగైయాలుం.

-: ఆంధ్రము :-

౨. ఆశ్రయియైన ఆనందమును మునుపట చెప్పినట్టి న్యాయాను సారముగ కూడ అచిత్తునంటి శేషత్వము కూడ ఈస్థలమునందు చెప్ప వచ్చును.

దీనివలన అనన్యార్హశేషత్వమునకు ఆశ్ర యము జ్ఞానమునే స్వరూపముగా కలిగియు న్నట్టియుజ్ఞానమునే గుణముగా కలిగియున్న ట్టియు ఆత్మయని చెప్పవచ్చును. ఆశ్రయియైన శేషత్వమును మునుపట తెలిపి ఆత్మను చెప్పినపుడే, ఆశ్రయమైన జ్ఞానా నందముల పిమ్మట ఏల చెప్పవలెననగా :-

1. ఆశ్రయియైన శేషత్వము లేనివో జ్ఞాన - ఆనందములు లేనివానితో సమానమై యుండుటచేతను;

2, పుష్పమునకు పరిమళముచే శ్లాఘ్య తగలుగు నటువలెనే ఈ ఆత్మను కూడ ఉజ్వలత్వము శేషత్వము చేతనే యగుటచేతను;

3. నిప్పంటుకొనియున్న యింటిలో చిక్కు కున్నవానిని నీళ్లతో ఆర్పునందును బయటకు తీసుకొని వచ్చునటులనే అహంకారమను అగ్నిలో పడియుండు నశించి పడియున్న ఆత్మను 'దాసుడు' అని తెలివి తెచ్చుకొని తెలుసుకొనవలసి యుండుటచేతను,

-: ద్రావిడము :-	-: ఆంధ్రము :-
4. తన్నుణ్ణై ప్పుశిప్పోలే ఉన్తరాయమాన స్వాత్మా నుభవమాత్రమాన కైవల్యమ్ పోలే నిరయాణ్గైక్కాగవుం.	4. తనపాలును తానే త్రాగు పశువు వలె మధ్యనున్న ఆత్మానుభవ మాత్రమేగల (కైవల్యమును) పొడు గోతిలో పడకుండుటకునున్న;
ఆగ, ఇప్పడి, ప్రసయిత్తాన శేషత్వత్తైయుడైయదాయ్, ఆశ్రయమాన జ్ఞానస్వరూప నాయ్ జ్ఞానగుణకనాన వాత్మావుక్కు సత్తైయిల్లామల్ పోనాల్, ఇన్ద అన్తరఙ్గమాన శేషత్వత్తైయే ముఱ్పడచ్చొన్నదు.	కాగా, ఈ విధముగా ఆశ్రయి యైన శేషత్వముతోనేహో, ఆశ్రయమైన జ్ఞానమును స్వరూపముగాగలిగి, జ్ఞానమును గుణముగాగల ఆత్మకు సత్త "ఉనికి" లేక పోవుటచేతను, ఈ అంతరంగికమైన శేషత్వామే మొదట తెలుపబడినది.
ఇన్దశేషత్వాశ్రయమాన ఆత్మావినుడైయస్వరూపం–	ఈ శేషత్వాశ్రియమైన ఆత్మయొక్క స్వరూపము.
1. స్వస్మై స్వయం ప్రకాశముమాయ్	1. తనకుతానే ప్రకాశముమై
2. ఆనన్దాత్మకముమాయ్.	2. ఆనందాత్మకముమై
3. సంకోచవికాస యోగ్యముమాయ్	3, సంకోచ వికాసయోగ్యముమై
4. అణువాయిరుక్కై యెన్నుమివైయుం;	4. అణువై యుండుననియు
స్వభావం–	స్వభావము:–
1. పరస్మై స్వయం ప్రకాశముమాయ్	1. ఇతరులకు స్వయం ప్రకాశముమై
2. ఆనన్ద జనకముమాయ్.	2. ఆనందమును కలిగించునదియై
3. సంకోచ వికాస యోగ్యముమాయ్	3. సంకోచవికాసములకు తగినదై
4. అవిభువాయిరుక్కై యెన్నుమివైయుమాం. ఇవైయెల్లాం ఉపబ్రహ్మణఙ్గళిలే కణ్డుకొళ్వదు.	4. విభువుకానిదై యుండునను విషయ మున్ను దీనియొక్క ఉపబృహ్మణముల యందు చూడవలసినది.
ఇగ్గుణఙ్గళ్ మత్తుమివ్వాత్మావుక్కుచ్చొల్లుంగుణఙ్గళెల్లావత్తుక్కుముప లక్షణం	ఈగుణములు, మరియు ఈ ఆత్మకు చెప్పు గుణములన్నింటికిన్ని ఉపలక్షణము.
ఇతిల్ ఏకవచనం, జాత్యేకవచనమాయ్ ప్రతిఘాత్మవర్గత్తైయుం శొల్లుగిఱదు. ఆగ,	దీనియందలి ఏకవచనము, జాత్యేకవచ మై మూడువిధములైన ఆత్మ వర్గమును

-: ద్రావిడము :-

ఇమ్మకారత్తాల్ ప్రకృతేః పరనాయ్, శేషత్వాశ్రయమాయ్, జ్ఞానానన్ద స్వరూపనాయ్, జ్ఞానగుణకనాన వాత్మావై చ్చొల్లుగిఱదు.

"మూన్ఱెత్తదనై" ఇత్యాదిప్పడియే, అక్షరత్రయాత్మక మాన ప్రణవత్తిల్, ప్రథమచరణజ్గళి నాలేజీ వపరర్ గళై చ్చొల్లి నడువే అవధారణత్తై చ్చొల్లుగైయాలే జీవపరర్ గళి రువర్క్కెయుం, "ఏకత్త్వం" ఎన్నలాయిరుక్క, పిరియచ్చొన్న పడియెన్నెన్నిల్

ఏకాక్షరమాన ప్రణవత్తై అక్షరత్రయాత్మకమాగ ప్రమాణజ్గళిల్ పిరిత్తాప్పోలే ఏకత్త్వమొ్బాలే యిరుక్కిఱ వివర్ గళై యుం ప్రమాణజ్గళాలే పిరిక్కక్కడవదిత్తనై.

ఇప్పడి, స్వస్వరూపత్తై భగవదపృథక్సిద్దవిశేషణ మెన్డిగుక్కైయే స్వరూపప్రాప్తం; ఇన్దజ్ఞానమే మోక్షవిషయయోగ్యం.

ఇత్తాల్ స్వరూప విషయాన్యథా ప్రతిపత్తినివృత్తి యెన్దదు, అపహార నివృత్తియై చ్చొన్నపడీ.

ఇత్తాల్ ఆత్మ సమర్పణం శొల్లిత్తాయ్ త్తురాజభణ్డా రత్తుళ్ళరత్తై యలేకళనృత్తొణ్డు ఉపకరిప్పారై ప్పోలేయిజే.

ఇత్తాల్ ప్రణయ చౌర్యమణ్ణిగియదెన్నుం బడియజే ఆత్మసమర్పణ ప్రకార మిరుక్కుమ్పడి.

-: ఆంధ్రము :-

తెలుపుచున్నది. కాగా, ఈమకారముచేత ప్రకృతికంటె పరుడై శేషత్వమునకు ఆశ్రయుడై జ్ఞాన – ఆనందముల స్వరూపముగా గలవాడై, జ్ఞానము, గుణముగా కలిగి యున్నట్టి ఆత్మను చెప్పుచున్నది.

"అక్షరత్రయాత్మకుడై నవాడు" అను నటువంటి అక్షరత్రయాత్మకమైన ప్రణవమునందు మొదటి చివర అక్షరములచే జీవుడు ఈశ్వరుడు ఇద్దరిని చెప్పి మధ్య అవధారణను చెప్పుటచే జీవుడు ఈశ్వరుడు ఇద్దరిని 'ఏకత్త్వము' అనతగియుండగా, వేరుగా చెప్పుటయేల యనగా:–

ఒకే అక్షరము అనతగిన ప్రణవమును మూడక్షరములుగ ప్రమాణముల యందు విడదీసినటువలెనే ఒకే తత్త్వమనతగినటుల యున్న వీరలను కూడా ప్రమాణములచే విడతీయవచ్చునుగదా!

ఈ విధముగా స్వస్వరూపమును భగవంతునికి అపృథక్ సిద్ధవిశేషణమని యుండుటయే స్వరూపప్రాప్తము. ఈజ్ఞానమే మోక్షవిషయమునకు యోగ్యము.

దీనిచేత – స్వరూపము విషయమున అన్యథా ప్రతిపత్తి లేకుండుట యనగా, అపహార నివృత్తిని చెప్పుటయని యర్థము.

దీనిచేత ఆత్మసమర్పణమును గురించి చెప్పుట—రాజుయొక్క కోశాగారమునుండి దొంగలించి ఉపకారము చేయుట వంటిది కదా.

దీనివలన, పాతదొంగతనము అంతమైనది అనునటువలెనే కదా ఆత్మయొక్క సమర్పణ ప్రకారము ఉండునది.

-: మూల విషయము :-

ఆనాల్, సమర్పణం పణ్ణుమ్పడి ఎన్నిల్ ఇరుక్కుం సంసారత్తిల్ క్రౌర్యత్తాలుం, పేఱ్ఱిల్ త్వరైయాలుం సమర్పణం పణ్ణియల్లాదు నిల్లాదిఱే చైతన్య స్వభావం.

ఆనాల్ స్వరూప విరోధియాన సమర్పణం పణ్ణినవన్, స్వరూపజ్ఞానం పిఱన్దాల్ ప్రాయశ్చిత్తం పణ్ణవేణ్డావో వెన్నిల్; వేణ్డా ఎఙ్ఙనేయెన్నిల్.

అన్యథా ప్రతిపత్తియాన ఆత్మాపహారం పణ్ణినవనుక్కు సర్వపాపఙ్గళుం పణ్ణినవనాయ్ ముడిగిఱాప్పోలే, యథావత్ప్రతిపత్తియాన ఆత్మసమర్పణం పణ్ణినవనుక్కు సర్వప్రాయశ్చిత్తఙ్గళుం కూడి సర్వప్రాయశ్చిత్తఙ్గళుం పణ్ణినవనాగక్కడవన్.

ఇప్పోదు స్వర్ణాపహారం పణ్ణినవన్ అపహరిత్త ధనత్తైక్కొణ్డు అత్తాలే తాన్ ఉణ్డాగైయాలే ప్రాయశ్చిత్తం పణ్ణలాం ఇఙ్గు కొడుత్తదు తన్నైయాగైయాలే ప్రాయశ్చిత్తం పణ్ణుగైక్కు తానిల్లామైయాలే, సర్వప్రాయశ్చిత్తముం, స్వరూప లాభముం, ఆత్మసమర్పణ విషయముం, ప్రమాణాన్తరఙ్గళిలే కణ్డుకొళ్వదు.

స్వరూప లాభమే పురుషార్థమాగైయాలే ఇవ్విడత్తిలే పురుషార్థ స్వరూపం శొల్లిత్తాయిత్తు.

-: ఆంధ్రము :-

అయినచో, ఆత్మసమర్పణము చేయ తగినదెటులయగును యనగా:-
ఉన్నట్టి సంసారమందలి కాఠిన్యతచేతను;
పురుషార్థమందలి త్వరచేతను;
ఆత్మసమర్పణము జేసినగాని నిలవదుగదా!
చైతన్యముయొక్క స్వభావము-

అయినచో, స్వరూపమునకు విరోధియైన ఆత్మసమర్పణమును చేసినవాడు, స్వరూపజ్ఞానము కలిగినచో ప్రాయశ్చిత్తముచేసుకోనవలదా యనగా:-అవసరము లేదు. ఎటుల యనగా,

అన్యథా ప్రతిపత్తియైన ఆత్మాపహారమును చేసినవాడు సమస్తపాపములను జేసి తననుకూడ నశింపజేసుకొను నటువలెనే, యథావత్ప్రతిపత్తియైన ఆత్మసమర్పణను జేసినవానికి సమస్త ప్రాయశ్చిత్తములు కూడి సర్వప్రాయశ్చిత్తములు చేసినట్టివాడే యగును.

అటువలెగాక, స్వర్ణమును అపహరించిన వాడు అపహరించిన ధనమును తీసుకొని దానివలన తానుమిగిలియుండుటచే ప్రాయశ్చిత్తమును చేసుకొనవచ్చును. ఇచ్చట ఇచ్చినది తనను యగుటచే ప్రాయశ్చిత్తమును చేయుటకు తానుఅనునట్టివాడు లేకపోవుటచేత, సమస్తప్రాయశ్చిత్తములును స్వరూప లాభమును, ఆత్మసమర్పణము అనువిషయమును యితర ప్రమాణగ్రంథములయందు చూచి తెలుసుకొనవలసినది.

స్వరూపలాభమే పురుషార్థమగుటచే ఈస్థలమున పురుషార్థస్వరూపము చెప్పబడినదినది.

-: ద్రావిడము :-

అగ ప్రణవత్తాల్ ఆత్మయాగం శొల్లి త్తలైక్కట్టిత్తు, ఆత్మ యాగం వస్తపడి యెన్నెన్నిల్, నిరుపాధిక దేవతా పరమాత్మా, నిరుపాధికయాజీవాత్మా, నిరుపాధికమన్త్రః, ప్రణవః నిరుపాధికయాగః ఆత్మలాభః ఎన్ఱు ప్రమాణాన్తరఙ్గళ్ శొల్లుగైయాలే.

అగ, పదత్రయాత్మకమాన ప్రణవత్తాల్ అకారవాచ్యమాన పరబ్రహ్మత్తుక్కు మకారవాచ్యమాన జీవస్వరూపం అనన్యార్హశేష మెన్ఱదాయిత్తు.

ఇని, మన్త్రశేషము మిప్పదత్తిలే వివృతం.

పిళ్లైలోకాచార్యర్ తిరువడిగళే శరణం.
జీయర్ తిరువడిగళే శరణం.
తనిప్రణవమ్ముత్తిత్తు

-: ఆంధ్రము :-

కాగా ప్రణవముచే - ఆత్మయాగము చెప్పి పూర్తిచేయబడినది, ఆత్మయాగము ఏలాగు అనుష్ఠించినదనగా:--

నిరుపాధికమైన దేవత పరమాత్మ;
నిరుపాధికమైన యాగకర్త జీవాత్మ;
నిరుపాధికమైన మంత్రము ప్రణవము;
నిరుపాధికమైనయాగము ఆత్మలాభము

అని యితర ప్రమాణ గ్రంథములు చెప్పుట వలన.

కాగా, పదత్రయాత్మకమైన ప్రణవముచే అకారవాచ్యుడైన పరబ్రహ్మకు మకారవాచ్యుడైన జీవస్వరూపము 'అనన్యార్హశేషత్వము' అని చెప్పబడినది.

మరియు మంత్రశేషము మధ్యమపదముచే వివృతమైయున్నది,

పిళ్లైలోకాచార్యర్ తిరువడిగళే శరణం
జీయర్ తిరువడిగళే శరణం
తనిప్రణవము
సమాప్తము.



వక్తవ్యము

శ్రీ యం. వి. వి. కె. రంగాచార్యుల వారి ఇంగ్లీషు గ్రంథములు [illegible] పెక్కు గ్రంథములు గవర్నమెంటుచే [illegible]పబడి సన్మానింపబడినవి.

1. The World-Song.
   Scientific Translation of Gita verse by verse P. P. 103 — 1-0-0
   శ్రీమద్భగవద్గీత ప్రతిశ్లోకమునకును అధునిక విజ్ఞానానుసారముగ ననువాదము.

2. The Twilight Song
   Aspects of Humanism in the Bhagavad Gita Ch. 12. P. P. 100 — 1-0-0
   (సంధ్యాగీతము) మానవ తత్వజ్ఞానానుసర వ్యాసములు.

3. The Dance of Atoms and the Song of Gods, C. 12 P. P. 200 — Rs 3-0-0
   పరమాణువుల నృత్యము–దివ్యగీతము.

4. Twilight of Faith and Reason P. P. 225 — Rs 4-0-0
   సంధ్యాసమయ విశ్వాసవిజ్ఞానము:– ఆళవందారు (యామునాచార్య) కృతిస్తోత్రరత్నమునకు ఆంగ్లానువాదము (సభాపూర్వ వ్యాఖ్య)

5. Thorough-fare in Thought-Traffic. Ch. 40. P. P. 425. — Rs. 5-0-0
   [illegible]

6. Ground work in Dialectics Ch. 18. P. P. 200 — Rs 3-0-0
   తాత్విక తర్క [illegible]

7. Mukundamala P. P. 100 — Rs [illegible]
   (ముకుందమాల) సవ్యాఖ్యా [illegible] భాష సభోధనము అచ్చులోనున్నది. త్వరలో వెలువడును.

In the tempule of Truth	1-0-0
The twilight of Humanism	0-2-0
Twilight in India	0-8-0
The Twilight Quest	0-8-0

ఈ పై 11 గ్రంథములు ఒకేసారి కొనువారికి సగము ధరలకు ఇవ్వబడును.

* * *

మంచి యజ్ఞోపవీతములు:– మాతృశ్రమములో, శ్రీరంగము, గుడివాడ, పాలపర్రు, అర్తమూరు, దేవాలయ కైంకర్య పరులచేతను శాస్త్రోక్తముగ తయారుచేయబడి, వేద పండితులచే ప్రతిష్ఠ చేయబడినవి.

మొదటిరకమువి	రెండుముడులవి,	0-5-0
రెండవరకమువి	,,	0-4-0
మూడవరకమువి	,,	0-3-0


(25 జతలకు తక్కువైనచో పోస్టులో పంపుటకువీలుగాదు) పోస్టుఖర్చులు వేరు.

♦ శ్రీచూర్ణము ♦

మంచి పచ్చికపుతో, ఆశ్రమములోటలోని నిమ్మకాయలతో, శాస్త్రోక్తముగ ఆశ్రమవాసులచే తయారు చేయబడి, పండితులచే యథావిధిగ ప్రతిష్ఠ గావింపబడినది. కుమారు తులం తూకం గలపొట్లము 1కి 0-1-0 (25 పొట్లములకు తక్కువైనచో పోస్టులో పంపుటకు వీలుపడదు.) పోస్టుఖర్చులు వేరు.

శ్రీ కవిరత్న గుదిమెళ్ళ రామానుజాచార్యుల వారి విరచితములు.

మురళీధరవిలాసము	0-8-0	విద్యార్థి [illegible]	[illegible]
ఆచార్యసంభావన	1-0-0	మాండవి	0-8-0
శబరి	0-8-0	ఋష్యమూకము	0-8-0
శరచ్చంద్రిక	0-8-0	భక్తరాము	0-8-0
గీతాసందేశము	0-8-0	రఘువీరేంద్ర ప్రస్తుతి	0-8-0
శ్రీరామకరావ్యము		పండితగోష్ఠి	1-0-0
శతకము	0-8-0	ద్వయమంత్రార్థము	0-4-0
గురుపత్రిక	0-8-0	[illegible]	0-4-0
పరమార్థదీపిక	0-8-0	[illegible]	0-4-0
[illegible]	0-8-0	[illegible]	0-8-0
[illegible]	0-4-0	[illegible]	0-8-0
[illegible]	0-8-0	[illegible]	0-8-0
[illegible]	0-8-0	[illegible]	0-8-0
[illegible]			0-8-0



శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము

107, వరదా ముత్తియప్పన్ వీధి, మదరాసు-1



శ్రీ విశిష్టాద్వైత ప్రచార శాశ్వతనిధి వాగ్దాన పత్రము.

ఏ. 12-12-1951 తేదీన మదరాసులోని సంఘకార్యాలయమున శ్రీ ఉ. వే. శ్రీమాన్ శ్రీపరాంకుశ మునిరామ భట్టరు అయ్యవార్లంగారి అధ్యక్షత క్రింద సమావేశమైన శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘ కేంద్ర కార్యకారిణీ సమితి చేసిన నాల్గవ తీర్మానము.

" శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంత ప్రచారము విరివిగా జరుగుటకు స్థిరమగు ఆర్థికావకాశము కల్పించుట అత్యంతావశ్యకము. ఇందు ప్రచారమున కవలంబింపవలసిన విధానములు:—

1. ముఖ్యముగ విద్యాప్రచారము జరుగవలసియున్నది. ఇవి శ్రీభాష్య-భగవద్విషయ-వేద-స్మార్తములలో పండిత పరీక్షల నేర్పరచి అందుత్తీర్ణులైన యోగ్యులగు పండితులందరకు జీవితాంతము వరకు సన్మానమును చేయుచుండుట.

2. ప్రచారకులను తయారుచేయు శిక్షణాలయములను నడుపుచుండుట.

3. వేదాంత విద్య నభ్యసించు విద్యార్థులకున్ను, అభ్యసింపజేయు పండితులకున్ను తగు ఆర్థిక సహాయమును చేయుచుండుట

4. పత్రికా ప్రచురణ; పుస్తక ప్రచురణ; విరివిగా జరుపుట మొదలగునవి.

ఇందులకై " శ్రీవిశిష్టాద్వైత ప్రచార శాశ్వతనిధి " అనుపేరున ఒక శాశ్వత నిధిని ప్రారంభించవలెననియు దానికై ప్రతి శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంతాభిమానియు తన నికర ఆదాయములో సంవత్సరము నకు రూపాయకు ఒక్క దమ్మిడీ చొప్పున ఈనిధికి శాశ్వతముగ విరాళమును సమర్పించు చుండవలసినదిగ కోరుచు తీర్మానించడమైనది. ఈనిధి కేవలము శ్రీభగవద్రామానుజులవారు సిద్ధాంతీకరించి ప్రచారము చేసిన శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంత ప్రచారమునకై మాత్రమే వినియోగించవలయును".

వాగ్దానము

పై తీర్మానమును నేను అంగీకరించుచు నేను నావార్షిక నికరాదాయము ననుసరించి సంవత్సరము (మాసము) ఒక్కంటికి రూ   అక్షరాల   చొ॥ శ్రీవిశిష్టాద్వైత ప్రచార శాశ్వతనిధికి విరాళమును శాశ్వతముగ సమర్పించు చుండుటకు వాగ్దానమును జేయుచున్నాను.

సంతకము.

పేరు

చిరునామా   గ్రామము   పోస్టు   తాలూకా   జిల్లా

విరాళమును సమర్పించు కాలవివరము.

"భక్తినివేదన" పత్రికానుబంధము



మ ద రా సు, గీ తా మం ది ర ము.

ఇచ్చట శ్రీ యతిరాజ సేవా మహిళామండలి వారిచే 107 వ దామోదర యప్పన్ వీధిలో స్థాపింపబడిన గీతా మందిరమున మన్మథనామ సంవత్సరము 9-9-55 వ తేదీ మొదలు 12-9-55 తేదీ వరకు 4 దినములు శ్రీకృష్ణజయంతీ మహోత్సవమును అత్యంత వైభవముగా జరిపించబడెను.

మందిరములో వేంచేసియున్న రాధాకృష్ణ పాల శిలా మూర్తులకు శ్రీకృష్ణ పరమాత్మ తన యష్టమహిషులతో క్రీడచేయుచునిని స్మరించునట్లు అలంకారము గావింపబడెను.

మొదటి దినము రాత్రి శ్రీకృష్ణ జననము వైభవముగా జరిపించి పక్కమంది స్త్రీలచే పెరియాళ్వార్ తిరుమొళి సేవ తో మంగళము జరిగెను. నిత్య ప్రతిదినము సాయంకాలము ఒక గంట అతి శ్రావ్యముగా సేవాకాల గోష్ఠి నడుపు చుండిరి.

మొదటి దినమునందు శ్రీమతి మునగంటి రంగనాయకమ్మ గారు, శ్రీమతి హాని హస్త సుబ్బమ్మగారు, శ్రీమతి సి. లక్ష్మీ నారాయణమ్మగారు శ్రీకృష్ణ చరిత్రలోని ప్రధాన ఘట్టములు హృద్యముగా ఉపన్యసించిరి.

మరియు శ్రీ ఉ. వే. శ్రీ కం. గోపాలాచార్యులుగారు మూడవ దినము గోపికా గీతా వ్యాఖ్యానమును, చివరిదినము రుక్మిణీకల్యాణమును స్వాపదేశ విశేషార్థములతో భాగవతము ననుసరించి యుపన్యసించిరి.

నాలుగవ దినము శ్రీ ఉ. వే. శ్రీమాన్ పి. సి. రాజ గోపాలాచార్యుల అయ్యంగార్ గారు శ్రీకృష్ణ జననమును గూర్చి పెక్కు ప్రమాణములతో అతి శ్రావ్యముగా నుపన్యసించిరి.

చివరిదినమున గీతామందిరమున నిత్య కాలక్షేపము గావించు చున్న శ్రీమాన్ ఇళంకలి శ్రీపార్థసారథయ్యగారు శ్రీకృష్ణ వైభవమును గూర్చి ఉపన్యసించిరి.

అనేకమంది స్త్రీలు పురుషులు యీ నాలుగు దినములు అత్యంతోత్సాహముతో నీ ఉత్సవములో పాల్గొనిరి.

-గీ తా శాం తి మ హో త్స వ ము-

గీతామందిర ప్రారంభోత్సవముతో పాటుగనే శ్రీ ఉ. వే. శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యులగారిచే ప్రారంభింప బడిన గీతోపన్యాసము 27-9-55 నాటికి ముగిసినది. అంతకుముందు 3 దినములు చరమశ్లోక విశేషార్థములు అతి విపులముగా నుపన్యసించిరి. ఆనాడు పరివర్తనైకాదశి యగుటచే ఉదయము 6 గంటలకే సమష్టి నామానుసంధాన విధానముగా సహస్రనామార్చన గావించి పిమ్మట 7 గం, మొదలు సాయంకాలము 7 గం వరకు ఒక్కొక్క గీతాధ్యాయ సారార్థమును ముందుగా నుపన్యసించుచు శ్లోకముల నన్నిటిని అందరిచే ననుసంధింప జేసిరి. చివరకు ప్రతి అధ్యాయాంతమున నివేదింపబడిన వివిధ ఫలాది ప్రసాదముల నందరకు వినియోగించిరి. ఆనాడు సుమారు 300 మంది స్త్రీలు, పురుషులును నిరాహారదీక్షతో అవిచ్ఛిన్నముగా గీతాపారాయణను గావించిరి.

మరునాటి ఉదయము (ద్వాదశి) 7 గంటలకు శ్రీస్వామి వారు గీతా అఖండోపన్యాసమును గావించి యోగి శ్రేష్ఠులు అనాడు చివర శ్లోకమునకు విశేషముగా అర్థమును సాగించి గ్రంథమును ముగించిరి. ఆనాడు కొన్ని వేల మంది వచ్చి తీర్థప్రసాదముల స్వీకరించిరి. మందిర కార్యదర్శినియగు శ్రీమతి మట్టుపల్లి చంద్రమ్మగారు మందిరమునకు సంబంధించిన కార్యనిర్వహణములోను ఇట్టి విశేష కార్యక్రమ నిర్వహణములోను చూపుచున్న శ్రద్ధ ఓరిమి నేర్పు వర్ణనాతీతము. శ్రియఃపతి ఆమెకు ఆయురారోగ్య భాగ్యముల నధికముగా ప్రసాదించి ఆమెచే నీ మందిరము నొక శాశ్వత ఆదర్శప్రాయమగు సంస్థగా నిర్వహింప చేయ వలెనని ఆశాసించుచున్నాము.

గీ తా ప రీ క్ష లు

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము వారిచే నిర్వహింపబడుచున్న గీతా పరీక్షలు గతనెల 18-9-55 వ తేదీని జరుప బడెను. మద్రాసు, మైలవరం, చావలి, కలింగపట్నంనుండి మాత్రమే 30 దరఖాస్తులు వచ్చినవి. 23 మంది మాత్రమే పరీక్షలో పాల్గొనిరి. అందు చెన్నపురిలో 8 మంది పరీక్ష నిచ్చిరి. వీరందరును మొదటి తరగతిలో నుత్తీర్ణులైరి. మొత్తము మొదటి తరగతిలో నుత్తీర్ణులైనవారు 11 గురు, 2 వతరగతిలో నుత్తీర్ణులైనవారు 7 గురు, మూడవతరగలో నుత్తీర్ణులైనవారు 5 గురు.

చావలి శ్రీమతి దాసరి శ్రీదేవమ్మగారు పరీక్షలో సర్వ ప్రథమముగా నుత్తీర్ణులైరి. మద్రాసులోను 10 సంవత్సరముల వయస్సుగల చిరంజీవులు సి. అమృతవల్లితాయారు, ప. సరళాదేవి అను బాలికలు కొద్ది సమయములో సాహిత్య కృషిని సంతను చేసి అతి శ్లాఘ్యముగా పరీక్షనిచ్చి మొదటితరగతిలో నుత్తీర్ణులైరి.

స్త్రీలలో గీతా ప్రచారము విరివిగా జరుగవలెనను ఆసక్తితో కృష్ణాజిల్లాలో శ్రీ శ్రీ శ్రీ మైలవరం రాణీగారున్ను, మద్రాసులో శ్రీమతి శ్రీనివాస చెట్టెమ్మగారును, చావలిలో శ్రీమతి దాసరి శ్రీదేవమ్మ గారున్ను, కలింగపట్నంలో శ్రీమాన్ డాక్టరు మ. వెం. రామ నరసింహాచార్యులు గారున్ను గావించుచున్న కృషి అవశ్య ప్రశంసనీయమైనది. అందరికిని అట్టి అధ్యవసాయ మున్నచో నీ గీతా ప్రచార మెంతయో అతిశయించెడిది. గీతాభిమానులు - వనితామతల్లులందరును తమ తమ గ్రామములలో నైనను యికముందు నుంచి నైనను కృషిచేసి ప్రతిగ్రామ మొక పరీక్షా కేంద్ర ముగా నేర్పడగలరని ఆశించుచున్నాము.

ఈ పరీక్షకు స్త్రీలు పురుషులు ఏ వయస్సులో నున్న వారైనను పాల్గొనవచ్చును. 5 గురు ఉన్నచోట ఒక పరీక్షా కేంద్రము ఏర్పరచబడును. నాలుగుమాసములకు 3 అధ్యాయముల చొప్పున పరీక్షలు జరుపబడు చుండును. ప్రతి పరీక్షకు ఆ 3 అధ్యాయములలోను 50 శ్లోకములను మాత్రము తాత్పర్యముతో వల్లించవలెను. ప్రశ్నోత్తరావళిలోని ప్రశ్నలే అడుగబడు చుండును. మూడు సంవత్సరములలో గీత యంతయును పరీక్ష నివ్వవచ్చును. పూర్తిగా పరీక్షలనిచ్చినవారికి 'గీతావిశారద' యని బిరుదు నొసంగబడును. మొత్తము 6 పరీక్షల మార్కులు కలిపి ఉత్తీర్ణులైనవారికి సువర్ణ పతకము బహూకరింపబడును.

అయా పరీక్షలు జరిపినప్పుడెల్లను మొదటి రెండవతరగతులలో నుత్తీర్ణులైనవారి కందరకును యథోచిత సన్మానములు, సర్టిఫికెట్లు యివ్వబడుచుండును. ఈ పరీక్షలకు తయారు చేసిన పండితులకును చివరి పరీక్షా సందర్భమున యథోచిత సత్కారమును చేయ ప్రయత్నించుచున్నాము. ఎవరే పరీక్షలోనైనను పాల్గొన వచ్చును. పరీక్షా రుసుము స్టాంపులలో 0-8-0 లు మాత్రము ఒక నెల ముందుగా కార్యాలయమునకు పంపవలెను. పరీక్షార్థులకు గీతా ప్రబోధము సగము వెలకే యివ్వబడును.

తిరిగి జనవరి నెలలో 8 వ తేదీ ఏకాదశి నాడు నాగను పరీక్షలు జరుపబడును. దానికి ప్రశ్నోత్తరావళి 2 వ భాగములోని 10, 11, 12 అధ్యాయములలోని ప్రశ్నోత్తరములను యీ 3 అధ్యాయములలోని యీక్రింది శ్లోకములను తాత్పర్యముతోను వల్లించవలెను.

10 వ అధ్యాయములో - 3, 9, 10, 11, 22, 25, 30, 32, 35, 37, 38, 41.

11 వ అధ్యాయములో - 7, 8, 12, 13, 15, 21, 26, 27, 32, 33, 34, 40, 41. 42, 44, 53, 54, 55.

12 వ అధ్యాయము పూర్తిగా.

ఈ సెప్టెంబరు పరీక్షలో మొదటి రెండుతరగతులలో నుత్తీర్ణులైనవారికి 11-10-55 వ తేదీని ఆ యా గ్రామములలో బహుమతి వితరణ మహోత్సవములను జరిపించి ఇతరుల కందరకు ప్రోత్సాహమిచ్చినట్లు ఏర్పాటు చేయబడినది.

ఈ పరీక్షలలో నుత్తీర్ణులైనవారికి ఉచిత బహుమతులు గీతావ్యాఖ్యానమును, ఆ గ్రామము శ్రీ ... శ్రీమాన్ బంధు ప్రముఖులగు కర్తవ్యనిష్ఠాగరిష్ఠ శ్రీ ... నాయకమ్మగారు ... శ్రీమతి ... సుమంగళి ... సువర్ణ ... పతకము ... గారికి !

11-10-55 వ తేదీని బహుమానములు ... గావింపబడెను.



శ్రీమతే రామానుజాయ నమః



బదరీనారాయణమందలి
శ్రీ శ్రీనివాస రామానుజ స్వామివార్ల

— శాశ్వతనిధి కైంకర్యమును సలుపుడు. —

శ్లో॥ ఆదౌ జగదాధార శ్శేషః । తదను సుమిత్రా నందన వేషః।
తదుపరి ధృతహాల ముసల విశేషః । తదనంతర మభవ ద్గురు రేషః॥

సాధు పరిత్రాణ-దుష్కృత వినాశన పురస్సరముగా ధర్మ సంస్థాపనార్థమై యుగ యుగముల యందును యవతరించు పరాత్పరుని ప్రభావము ప్రకాశించునది, తత్పరికరముల ప్రాదుర్భావముకూడ కలిగినపుడు మాత్రమే కదా. ఈ విధమైన కైంకర్యమును లీలావిభూతి యందును కూడ నిర్వహించుటకై ఆదిలో ఆదిశేషుడై జగత్తున కాధార భూతుడుగను, పిమ్మట శ్రీ రామావతారమున కైంకర్యమునకై రామానుజులుగను; తరువాత శ్రీకృష్ణావతారమున కైంకర్యమునకై బలరాములుగను; తదనంతరమున ఈ జగద్గురు రూపమునను యవతరించినవారెవరు? అనంతులు. వీరే భగవద్రామానుజులు.

శ్లో॥ తస్మిన్ గురురితిపదం భాతి । నాన్యత్ర-

గాన భగవద్రామానుజులవారు మాత్రమే మీకు, నాకు, మనకు; సర్వలోకములకు గురువై విరాజిల్లుచున్నారు.

వీరికి శ్రీ రంగనాథునియందును; తిరునారాయణపుర సంపత్కుమారుల యందును అమిత ప్రేమాదరణలు గలవు.

గాని వీరు శ్రీభాష్యమును "బ్రహ్మణి శ్రీనివాసే భవతు మమ పరస్మిన్ శేముషీ, భక్తిరూపా" అని శ్రీనివాసునికి భక్తిపురస్సరముగ కృతి నిచ్చిరి. దీనిద్వారా భాష్యకారులకు శ్రీనివాసుని విషయమున గల భక్తి ప్రపత్తులు సువ్యక్తమగుచున్నది.

గాన తత్త్వ హిత పురుషార్థముల కృపజేసి మన యుజ్జీవనమునకు కారణ భూతులైన భగవద్రామానుజుల వారిని వారి కత్యంతాభిమాన ప్రదేశమగు బదరీనారాయణమున, వారి ధ్యేయమూర్తియగు శ్రీనివాసులతో సహా మనసంఘముచే ప్రతిష్ఠింపబడినది.

ప్రతిష్ఠనైతే అపరిమిత వైభవముతో జరిగించిన మీరు తత్పోషణను కూడ అంత ఉత్సాహముతోను, ఆసక్తితోను, సుస్థిరముగను చేయవలదా? ఎపుడో చేయుదములే యని తామసింపవలదు. "గృహీత ఇవ కేశేషు మృత్యునా ధర్మ మాచరేత్" అనిగదా న్యాయము. గాన, ఓ మహాశయులారా! మీ యవకాశ శక్తుల ననుసరించి శ్రీ శ్రీనివాస రామానుజ శాశ్వతనిధికి సహాయపడి మీ కర్తవ్యమును పూర్తిచేయుడు, మీ బాధ్యతను నిర్వహించుడు.

బదరీనారాయణమున శ్రీ శ్రీనివాస రామానుజుల స్వామి వార్లకు శాశ్వతముగ సంవత్సరమున కొకపర్యాయము మీ గోత్రనామములతో ఆరాధనము జరుగుచుండుటకు శాశ్వత మూల

నిధి రు 275-0-0 లు మాత్రమే. ఇంత మొత్తమును సమర్పించుట కవకాశము లేనిచో రు 116-0-0 లను గాని లేక రు 58-0-0 లను గాని లేక రు 26-0-0 లను గాని మీ యుత్సాహము ననుసరించి సమర్పించ వచ్చును. ఇట్టివారందరి గోత్ర నామములు కూడ సంవత్సరమున కొక పర్యాయము చొప్పున ప్రతిసంవత్సరమునను కూడ బదరినారాయణ శ్రీ శ్రీనివాస రామానుజుల సన్నిధియందు విన్నవింప బడుచుండును. వీరందరికిని కూడ ప్రతిసంవత్సరమునను కూడ ఆరాధిత ప్రసాదము పంప బడుచుండును.

ఒకే పర్యాయము మొత్తము సొమ్మునంతను చెల్లింప నవకాశము లేనివారు 2. 4; 5; సంవత్సరములలో క్రమముగా కొంత కొంత మొత్తము చొప్పున చెల్లించు చుండవచ్చును.

(మరియు, వీరికి కట్టబోవు కోవిలకు యింకను ఎవరును వాగ్దానమును జేసియుండలేదు ఈ కైంకర్యము కొండమీది దీపమువలె జగత్ప్రకాశక మైనదియు; నిఖిల జగదుపకారక మైనదియును, అయియున్నది. గాన ఈ కోవిల నిర్మాణకైంకర్యమును చేయకలుగుట మహద్భాగ్యము. ఇట్టి అవకాశము సులభముగ జిక్కునదికాదు. ఎవరు ఈ కోవిల నిర్మాణ వ్యయమును సమర్పింతురో వారి పేరుతో శాశ్వతముగ కోవిలపై శిలాశాసనము ఏర్పాటు చేయబడి, అట్టివారి గోత్రనామములు పెరుమాళ్ళ సన్నిధిలో సదావిన్నవింప బడుచుండును. గాన అవకాశము-ఉత్సాహము గల దాతలు కైంకర్యమును చేయవలసినది.)

(తాత్కాలిక పూజలకు ఒకసారి కైంకర్యమునకుగాను రు 11-0-0 లు చెల్లించవలసియుండును,)

మరియు, బదరి నారాయణముననే అష్టాక్షరి మందిర మను పేరుతో గానమానుజకుటము కట్టబడుచున్నది. ఇందు ఒకగదిని మీ పేరుతో కట్టించుటకు రు 2600-0-0 లు అగును. ఆ గదిపై మీ పేరుతో శిలాశాసనము ఏర్పాటు చేయబడును.

మరియు కీర్తిశేషులగు మీ పెద్దల గోత్రనామములతో సంవత్సరమున కొకరోజు చొప్పున ప్రతిసంవత్సరమును శ్రీనివాస రామానుజుల వారి సన్నిధియందు విశేషార్చనారాధనాదికములు జరిపి, పిమ్మట బ్రహ్మకపాలమున మీరు తెలుపు గోత్రనామములతో శ్రీవైష్ణవ స్వాములచే పిండప్రదానమును శాశ్వతముగ జరిపించుచుండుటకుగాను ఒకే పర్యాయము రు 750-0-0 లు సమర్పించవలసియుండును. (మీరు నిర్ణయించురోజు వైశాఖశుద్ధము మొదలు కార్తీకశుద్ధము మధ్యలో మాత్రము అయి యుండవలె,)

(పిండప్రదానమును తాత్కాలికముగ ఒకసారి జరిపింపగోరువారు రు 25-0-0 లు సమర్పింపవలసి యుండును.)

ఇట్లు
కార్యదర్శి:— తె, కం. గోపాలాచార్యులు
కార్యాలయము:— శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము. శ్రీవాసుదాసాశ్రమం, నడిగడ్డపాలెం
(వయా) చుండూరు, గుంటూరు జిల్లా.

గమనిక:— మీరు చెల్లించు ప్రతి పైసకు కూడ సరియగు అచ్చురశీదును తీసుకొనుచుండ వలయును. గనుక మీని వివరములు మాకుచేరినట్లు తలంచరాదు.

ధనుర్మాసము — గీతా జయంతి

ఈ సంవత్సరము మార్గశిర శు ౨ శుక్రవారము (ది 16-12-1955 తేది) నుండి ధనుర్మాసోత్సవము ప్రారంభము.

మరియు

ఈ మార్గశిర శు ౧౧ శ్రీ ఆదివారము (ది 25-12-1955 తేది) నుండి గీతాజయంత్యోత్సవము ప్రారంభము. ఈ రెండు ఉత్సవములను సికిందరాబాదు హైదరాబాదులలో జరుపవలసినదిగ మన సంఘమును సికింద్రాబాదులోని శ్రీరామానుజ సిద్ధాంత ప్రచారక సంఘము వారు ఆహ్వానించి యున్నారు. ఈఆహ్వానమును మన సంఘాధ్యక్షులగు త్రిదండి శ్రీమాన్ శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి అంగీకరించి, తామున్ను, మన సంఘ కార్యదర్శిగారగు పండిత శ్రీమాన్ కె. కం. గోపాలాచార్యులు వారున్ను సికింద్రాబాదునకు విచ్చేయుటకు నిశ్చయించిరి.

దీపావళి వెళ్ళుటతోడనే మన ప్రచారశకటముపై (మోటారువ్యానుపై) బయలుదేరి జగ్గయ్యపేట, కంభంమెట్టు మీదుగా మధ్య మధ్య ప్రచారము చేయుచు సికింద్రాబాదునకు వేంచేయ సంకల్పించి యున్నారు.

ఈ మార్గమందు గల మన సంఘప్రచారకులు, అభిమానులు ఈ ప్రచార కార్యక్రమములో పాల్గొనవలసినదిగ గోరుచున్నాము.

కార్యాలయము:— ఇట్లు

శ్రీవాసుదాసాశ్రమం, శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము.

(వయా) చుండూరు, గుంటూరు జిల్లా. 10-11-55.

ఈ ప్రచారమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరములను విజయవాడ లోని నిడుముక్కలవారి రామానుజ కూటమునగల మన సంఘకార్యాలయముతో జరుపవలసినది.

శ్రీమతే రామానుజాయ నమః

ధనుర్మాసవ్రతము

ఈ సంవత్సరమున మార్గశీర్ష శు ౩ శుక్రవారము (ది 16-12-1955 తేది) ఉదయమున గం 10 లకు ధనుర్మాసము ప్రారంభ మగుచున్నది. ఆనాడు ధనుర్మాస ప్రవేశానంతరమున తిరుప్పావై మొదటి పాశురమును విన్నవించవలసి యుండును.

ప్రపన్నుల కందరికిని స్వరూప ప్రయుక్త ప్రధాన వ్రతవిశేషము ఈ ధనుర్మాస వ్రతము. ఆసేతు శీతాచల పర్యంతము భక్తులందరి చేతను అనుష్ఠింపబడు దీక్షా విశేషము ఈ ధనుర్మాస వ్రతము. భుక్తి-ముక్తుల నిచ్చునట్టియు; ఐహిక-ఆముష్మికానందముల నిచ్చునట్టియు అనుష్ఠాన విశేషము ఈ ధనుర్మాస వ్రతము. ముముక్షువుల కింతకంటెను సులభ-సులభతర-సులభతమ ఉపాయము లేదు. ఒక్క నెలమాత్రము సుఖముగ సంతోషముతో ఆచరించదగు వ్రతవిశేషము కదా యిది?

కాన భక్తులందరును తమ తమ విభవము - శక్తి - సామర్థ్యము - అవకాశముల ననుసరించి వైభవముగ ఈ వ్రత దీక్షను నెలదినములు జరుపవలసినది.

మీకు కావలసినచో:- తిరుప్పావై పుస్తకం చిన్నది 0-4-0, అర్థము తాత్పర్యముతో 0-10-0

గోదాదేవియొక్క పటము చిన్నది ఒకటి 0-0-6 మూడురంగులది 0-1-0

గోదాదేవియొక్క పటము 10-14 సైజు మూడురంగులది ఒకటి 0-4-0

గోదాకల్యాణ పటము కార్డుసైజు ఒకరంగుది 0-0-6 10-14 సైజు మూడురంగులది 0-4-0

గోదాష్టోత్తర శతనామావళి 0-2-0 శ్రీవిష్ణుసహస్రనామావళి రామ,కృష్ణ,లక్ష్మీ అష్టోత్తరశతనామావళులతో 0-3-0

పనికివచ్చు ప్రతిష్ఠచేసిన శ్రీచూర్ణము (తులం పొట్లం) 0-1-0

పోస్టు [illegible] వేరు. ముందు సొమ్ము పంపినవారలకు మాత్రమే పంపబడును.

ఏలూరు

ఈ పట్టణమందలి శ్రీవైష్ణవ సంఘ సమ్మేళ సమితియొక్క యాజమాన్యమున 17-10-55 తేది నుండి 6-11-55 వరకు శ్రీమణవాళమామునుల తిరునక్షత్రోత్సవము, నవరాత్రోత్సవములు శ్రీ జగన్నాథస్వామివారి దేవాలయమున అతివైభవముగ జరుపబడెను. శ్రీ ఉ. వే. శ్రీమాన్ పల్లాని చక్రవర్తుల జగన్నాథ తిరువేంగళాచార్యులు గారున్ను. శ్రీ ఉ. వే. శ్రీమాన్ ఆరవల్లి శోభనాద్రి నరసింహాచార్యులుగారున్ను ఆళ్వారాచార్యుల వైభవమును ఉపన్యసించిరి. అతివైభవముగ ఉత్సవములు జరిగినవి. చాల మంది భక్తులు పాల్గొనిరి. స్త్రీలలో ఉత్సాహమును కలిగించుటకై ప్రత్యేక స్త్రీశాఖను ప్రారంభించ ప్రయత్నింపబడుచున్నది.

చాగంటివారిపాలెంలో

-కవిగారి, కాలక్షేపగోష్ఠి-

నర్సారావుపేట తాలూకా, చాగంటివారిపాలెంలో మన సంఘ కవిగారైన శ్రీమాన్ కవిరత్న గుదిమెళ్ల రామానుజాచార్యులు గారు [illegible] రాత్రులలో దీక్షగా శ్రీమద్రామాయణము పారాయణమున్ను, మధ్యాహ్నము మంత్రార్థవివరణమున్ను, రాత్రి శ్రీమద్రామాయణ వైభవమున్ను కమ్మని కవితాధోరణిలో కాలక్షేపము గావించి సంఘోద్దేశమును సార్థకపరచినారు. వీరి కాలక్షేపగోష్ఠిలో పలువురు భక్తులు, గ్రామస్థులు, పరిసర ప్రాంతములవారు విచ్చేసిరి. ఈ మహత్తర కైంకర్యమును నిర్వహించినవారిలో ప్రధానులు శ్రీ మద్దిర రామనారాయణ రెడ్డిగారు. వారికిని, గ్రామస్థులకును, మన కవిగారికిని శ్రియఃపతి సమస్త శుభములు ప్రసాదించుగాక.



శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః

గీతాజయంతి

ఈ సంవత్సరమున మార్గశీర్ష శు ౧౧ శ్రీ ఆదివారము (ది 25-12-1955 తేదిని) గీతాజయంతి అయినది. కించిత్ జ్ఞాన-కించిత్ శక్తివంతులమగు మనయొక్క ఉజ్జీవము నిమిత్తమై ఈ కలియుగ ప్రారంభకాలమున అర్జునుని నిమిత్తమాత్రముగ జేసుకొని సాక్షాత్తు భగవానుడు శ్రీకృష్ణరూపముగా సాయించిన ఉపనిషత్సారమైన, ఉత్తమమైన, బ్రహ్మవిద్య భగవద్గీత. నొట్ట వేదాంతమును, అపసిద్ధాంత-అలసత్వములను ఖండించి, జ్ఞాన-కర్మాంగక-భక్తితో విరాజిల్లు కర్తవ్యనిర్వాహకులుగ తయారుచేయ సమకట్టిన సదుపదేశము భగవద్గీత. సన్న్యాసమనగా సంగపరిత్యాగమే గాని చాట పెయ్యటనముగాదని చాటించి మనలను కర్మవీరులుగ హెచ్చరించినది భగవద్గీత.

సుమారు అయిదువేల సంవత్సరముల క్రిందట భగవంతునిచే వెదజల్లబడిన భగవద్గీతావిత్తనము ఈనాడు అంకురించి, పల్లవిత మగుచున్నది. దాని పుష్పముల-ఫలముల యథేష్టముగ ననుభవించుట మన పాల బడినది.

గాన భక్తులందరును తప్పకుండగ గీతా జయంత్యుత్సవమును తమ తమ ఉత్సాహానుసారముగ జరుపవలసినది. గీతాజయంతినాడే శ్రీవైకుంఠ ఏకాదశి కూడ అయినది. గాన ఆనాడు గీతా ఏకాహము లేక గీతా అఖండపారాయణము జరుపవలసినది. అవకాశమున్నవారు గీతా జయంతికి ముందు గాని లేక వెనుకగాని ఈ ఉత్సవమును ప్రారంభించి 18 రోజులలో, లేక 9 రోజులలో లేక 7 రోజులలో లేక 3 రోజులలో లేక ఆనాడొక్క-రోజు మాత్రమో తప్పక జరుపవలసినది. అందు గీతా పారాయణము గీతోపన్యాసములు, గీతా పరీక్షలు, గీతోపదేశములను క్రమముగ జీవితములో ననుష్ఠించుటకై ప్రయత్నించుట, అందులకై దీక్షా-ప్రతినలు బూనుట, ఇత్యాది న్యాసనుష్ఠాన-ప్రచారాది కార్యక్రమములను జరుపవలసినది.

మీకు కావలసినచో:-

భగవద్గీత సరళమగు తెలుగుతాత్పర్యముతో పారాయణమునకు, అర్థమును గ్రహించుటకు వీలగునటుల, మంచి బైండుతో ప్రచురింపబడినది. ప్రతి 1కి రు 1-8-0

భగవద్గీతోపదేశహారము. భగవద్గీతపై విమర్శనాత్మక వ్యాసరాజములు.

త్రివర్ణముల గీతాచార్య పటముతో గలది. 1-8-0.

గీత ప్రశ్నోత్తరావళి మొదటి ఆరధ్యాయములు 1-0-0.

(సరళమగు తెలుగువచనములో అతి ముఖ్యవిషయములు వ్రాయబడినవి)

గీతా ప్రశ్నోత్తరావళి ద్వితీయ షట్కము 7, 8, 9, 10, 11, 12 అధ్యాయములు 1-0-0.

గీతాచార్యస్తుతి ప్రారంభాంతిమ శ్లోకములు, తాత్పర్యముతో 0-0-6.

ఇట్లు

తె. కం గోపాలాచార్యులు, కార్యదర్శి, శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము

కార్యాలయము:- శ్రీ వాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరుపోస్టు - గుంటూరుజిల్లా

పుస్తకాదులు నలయువారు ముందు సొమ్ము పంపించవలయును పోస్టు ప్యాకింగు ఖర్చులు వేరు.



శ్రీమతే రామానుజాయ నమః

సంతోషవార్త

శ్రీ హరినామ సంకీర్తన మహా క్రతువునకు జయ జయ జయ

ఈ క్రతువును జరుపవలయునని మాకు భగవంతుని ప్రేరణ కలిగిన వెంటనే కరపత్రముల ద్వారాను పత్రికల ద్వారాను సుహృజ్జనులందరికిని ఈ భగవదాజ్ఞను యందించితిమి. కొంతమంది ది 5-9-1955 నాటి నుండియును, మరి కొందరు తమకు కూడ భగవత్ప్రేరణ కలిగిన తేదినుండియును, మరికొందరు ది 16-10-55 తేదీ నుండియు ఈ క్రతువునందు దీక్షితులై శ్రీహరినామ సంకీర్తనను తమ ఓపికకొలదియు జేయుచున్నారు. సామాన్యముగ ఈ క్రతు కార్యక్రమమును విన్నవారిలో ఏకొద్దిమందియో తప్ప మిగత యందరును ఈ కార్యక్రమమున పాల్గొని యానందించుచునే యున్నారు. ఈ కార్యక్రమమున 6 సంవత్సరముల వయస్సుగల పిల్లలు లగాయతు 90 సంవత్సరములు నిండిన ముసలి వారు కూడ యుత్సాహముతో పాల్గొనుచున్నారు.

ఇందు స్త్రీ పురుషులు, బ్రాహ్మణులు - బ్రాహ్మణేతరులు, సంకరజాతులవారు మతాంతరులు కూడ; పాల్గొను చున్నారు. ప్రజా సామాన్యమున గల ఈ భక్తి శ్రద్ధలను, ఉత్సాహాతిశయములను జూచిన మాకే అత్యాశ్చర్యముగ యున్నది. ఇంతవరకు 234 గ్రామములలో 5086 భక్తులు శ్రీ క్రతువులో దీక్షితులై సంకీర్తన మొనర్చు చున్నటుల యింతవరకు మాకుత్తరములు వచ్చినవి. ఇంకను చాలమంది వివరములు, పేర్లు పంపెదమని వ్రాసినారేగాని యింకను అవి మాకందలేదు. ఇంకను చాలమంది ఇందుపాల్గొని సంకీర్తన మొనర్చు చున్నారని తెలియు చున్నది. భగవంతుడవకాశ మిచ్చినచో క్రతువు యొక్క సమాప్త్యనంతరమున వివరములు ప్రచురింతుము.

దేశములోగల జనసంఖ్యనుబట్టి ఈ జపము జేయుచున్నవారల సంఖ్యను జూచి దీనిని ప్రచురించుటలో మాకే సిగ్గుగయున్నది. గాని ఈ క్రతు కార్యక్రమమును గురించి ఒక్క పైస చందానైనను మేము కోరియుండలేదు; ఎవరును యిచ్చి యుండలేదు. ఇకముందు కోరుటయును లేదు. ధన సంబంధము లేకుండగనే ఈ క్రతువును జరుపవలెననియే సంకల్పింపబడినది. సంఘమువారు ఈ క్రతు కార్యక్రమమును గురించి ప్రచారము చేయుటకై ఎట్టిధనము కూడ లేదు. అందుచే ఏకొలదిగను కొలది కరపత్రములను అచ్చువేయించి చాల కొద్దిమందికి మాత్రమే అందజేసితిమి.

ఈ కరపత్రము నందిట్టి ప్రకటనను, ఈ కార్యక్రమమును తెలిసిన ప్రతివారును తప్పక ఈ క్రతువున దీక్షితులై శక్తికొలదియు శ్రీ హరినామ సంకీర్తనను తప్పక సలుపుచున్నారు. పూర్తిగ తెలియజేయ లేకపోవుట చేతనే గాని - ఈ నాటికి కూడ - యిప్పుడిప్పుడే తెలిసిన వారందరును కూడ ఈ నాటి నుండియే ప్రారంభించి మంత్రానుష్ఠానమొనర్చుచున్నారు. కొందరు రోజు ఒక్కింటికి 5010 పర్యాయములు వరకు జపించుచున్నారు.

ఈ క్రతువు విషయమై భక్తి శ్రద్ధలను కలిగియుండి, నిరవధిక ప్రచార మొనరించు చున్నట్టియు, స్వయముగ క్రతువున పాల్గొనుచున్నట్టియు మీకందరకును మా ధన్యవాదములు, మీ ఈ దీక్ష నిర్విఘ్నముగను, అఖండవైభవోపేతముగను జరుగునటుల శ్రియఃపతి యనుగ్రహించుగాక.

ఏ కారణము చేతనైనను సరియే ఇంతవరకు ఈ దీక్షను వహించక, ఇప్పటినుండియు పాల్గొనుటకు ఉత్సాహము గలవారందరు కూడ యిప్పుడుకూడ దీక్షను వహించ వచ్చును. ఎట్టి సందేహమున్ను లేదు. ఓపిక ననుసరించి, వెనుకటి సంఖ్యను క్రమముగా పూర్తిజేసుకొని లోటును పూడ్చుకొన వచ్చును. లేదా చేయగలిగినంత మాత్రమే చేయవచ్చును.

కాన భక్తులారా! ఇతోధిక ఉత్సాహముతో మీ దీక్షను సాగించుడు. ఏవిఘ్నములును మిమ్ముల దరిజేరజాలవు. మీ యాధ్యాత్మికశక్తి వృద్ధి నొందుచున్నది. తద్వారా భగవదనుగ్రహముచే విశ్వశాంతి వ్యాప్తమగు చున్నది. మీ సత్సంకల్ప మెన్నడును ఎన్నటికిని వృధా కాజాలదు. ఒక్క పర్యాయము ఆత్మావలోకన మొనరించుకొని జూడుడు. ఇదివరకటికంటెను ఇపుడు మీ యత్నములకు గలిగిన వృద్ధి మీకు గోచరించగలదు. ఇంతతో ఆగకుడు. ముందుకు సాగుడు. దీక్షాంతమువరకు మీ అభ్యాసమును విడకుడు. మీ దీక్షతోబాటు మీ పరిచితులను, బంధు మిత్రులను అందరిని కూడ యిప్పుడైనను ఈ దీక్షలో పాల్గొనుటకై ఆహ్వానించుడు-ప్రోత్సహించుడు.

ఇట్లు

తె. కం. గోపాలాచార్యులు కార్యదర్శి. శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము.

(చాలమంది జవాబులకై మాకుత్తరములు వ్రాయుచున్నారు. రిప్లై కార్డులనో లేక తపాలా బిళ్ళలనో పంపిన కాని జవాబులను వ్రాయజాలమని తెల్పు చున్నందులకు మా యశక్తిని క్షమింతురుగాక.)

గ్రంథప్రకటన

శ్రీ భగవద్రామానుజార్య గురుచరణ

—దివ్య సహస్రనామ స్తోత్రం—

ఈ దివ్యగ్రంథమును క్రొత్తపాళీయము నలంకరించిన శ్రీ ఉ. వే. శ్రీమాన్ శ్రీశైలాద్దంకి సముద్రాంక కోలాహల లక్ష్మీనృశింహకుమార వేంకటాచార్య స్వామి పాదులు ఘటికాచాలమున వేంచేసియున్న శ్రీ సుధావల్లిసమేత శ్రీ యోగనృశింహపెరుమాళ్ల తిరుముఖతః సుమారు 50 సంవత్సరముల క్రిందట సాయించియుండిరి.

ఇందు 1. భాష్యకారులు, 2. ఆళ్వారాచార్యులు, 3. నాలాయిరప్రబంధములు, 4. పంచవ్యూహములు, 5. మంత్రత్రయములు, 6. అష్టోత్తరశతదివ్యదేశములు, 7. భగవద్గీత, 8. శ్రీభాష్యాధికరణములు, 9. అకారాదిఅక్షరమాలిక, వీనివర్ణనలు, 10. పాదాది కేశాంత వర్ణనలు, 11. ఆళ్వారాచార్యుల అంగాంగి వర్ణనము, 12. పంచాచార్యత్వము, 13. 82 వార్తల వర్ణనము ఇత్యాదులు అతి సుందరముగ స్తోత్రరూపముగను, పూజకుపయోగించు ప్రత్యేక నామావళి క్రిందను సాయించిరి. దీనిని నెల్లూరు వాస్తవ్యులు శ్రీరంగనాయకుల పేటలోని శ్రీ ఉ. వే. శ్రీమాన్ తి. న. చ. తిరువేంకటాచార్య స్వామివారు అతిసుందరముగ ముద్రించి ప్రచురించిరి. వలయు వారికి ఎనిమిదణాల పోస్టుబిళ్లలను పంపినచో గ్రంథమును ఉచితముగ పంపగలరు.

THE GLORY OF THE TAMIL PRABANDHA

ఈ గ్రంథము కాంచిపురం శ్రీ ఉ. వే. శ్రీమాన్ ప్ర. భ. అణ్ణంగరాచార్యులు వారు అరవమున సాయించినదానికి శ్రీ ఉ. వే. శ్రీమాన్ ఎం. వి. వి. కె. రంగాచార్యులు గారు (కాకినాడ) ఇంగ్లీషులో అతిచక్కగ అనువాదము చేసి, వీరే దీనిని అతి సుందరముగ స్వయముగ అచ్చువేసి ప్రచురించిరి. ప్రతి శ్రీవైష్ణవులును చదివి ఆనందించవలసిన అతి ముఖ్యగ్రంథము.

భక్తినివేదన పత్రిక చందాదారులకు దీనిని సగము వెలకే యిచ్చుటకు గ్రంథకర్తగా రంగీకరించిరి. గ్రంథముయొక్క అసలుఖరీదు రు3-0-0. మాత్రము పోస్టుఖర్చులు వేరు.

బెంగుళూరు

మన సంఘ పండితులగు శ్రీ ఉ. వే. శ్రీమాన్ ఆగమ విశారద ఎస్. ఆర్. సంపత్కుమార భట్టరు స్వామివారు 12-10-55 తేదిని శృంగేరిమఠంలో "మోక్షప్రసిద్ధ్యము" అను విషయమును, ది 13-10-55 ఆర్య సంస్కృతిని గురించియు, ది 26-10-55 న బెంగుళూరులో శ్రీవైష్ణవులలో "అర్చావైభవమును" గురించియు, తుంకూరు గ్రామమున పాదుకావైభవము; శ్రీరామాయణ నవరత్నములు; భక్తి, అను విషయములను గురించియు ఉపన్యసించిరి. అనేక మంది భక్తులు యిందు పాల్గొని ఆనందించిరి. మరియు బెంగుళూరులో సాయిసమాజమువారి తరపున "శ్రీరామ" అను విషయమై ఉపన్యాసములు జరుప బడుచున్నవి.

బందరు

శ్రీ యతిరాజ సేవామహిళామండలి యందు 5 సంవత్సరములనుండి సభ్యురాలుగానున్న అరుమూరి రాజమ్మ గారు ఆమె జీవితమంతా భగవద్భాగవతాచార్య కైంకర్యమునందే గడిపిన వృద్ధ ముత్తైదువగారు. ఆమె పరమపదించునపుడు (రామానుజార్య దివ్యాజ్ఞాం వర్ధతాం అభివర్ధతాం) అని శ్రీ యతిరాజ సేవామహిళామండలి వృద్ధికొరకు ఆమె ఒక వంద రూపాయలు కైంకర్యము చేసినారు. ఆమె ఆత్మకు శాంతి కలుగుటకై శ్రీ యతిరాజ సేవామహిళా మండలి భక్తులందరూ భగవంతుని ప్రార్థించినారు.

శ్రీమతే రామానుజాయ నమః

ఈ సం॥ భాద్రపద నవమి పూర్వాషాఢ నక్షత్ర రాత్రి గం 11 లకు శ్రీమాన్ పండిత గోవర్ధనం రామానుజాచార్యులు గారు భగవద్ధ్యాన తత్పరతతో పరమపద మలంకరించిరి. వీరు శతాధిక వృద్ధులు. భగవద్విషయమును అనేకావృత్తులు అనేకమంది శిష్యులకు సాయించిరి. వీరి కుమారరత్నమగు శ్రీమాన్ నరశింహాచార్యులు గారున్ను, వీరి శిష్యులున్ను శ్రీ వారి వైదిక పరమవైదిక క్రియావిశేషములను అత్యంతభక్తిశ్రద్ధలతో నెరవేర్చిరి.

శ్రీవారి పరమపదోత్సవ సమయమున

శ్రీమాన్ వేదాంత విద్వాన్ అమరవాది వెంకట నరశింహాచార్యులు గారు

వ్రాసి చదివిన పద్యములు.

—♦ విషాదము ♦—

ధరణిని మీరు దివ్యయవతారము తాల్చితిరయ్య దాసులన్ పరమునజేర్చు
యర్థముల, భక్తిననన్యత మాన్తిగూర్చుచున్-
గురుపరమాభిమాన గతి, పాతము చూపితిరయ్య గుర్తుగాన్
పరమపదంబు జేరితిరి పాటియె? మమ్మిటు వీడ నెన్నిధీ॥

సీ॥ దాసులుగుందగ, దామోదరుడుమిమ్ము। తనదారిఁజేయుట। ధర్మమానే।
సుతుడు కు శ్యాలింప। సూరులు మోహింప। విరజనుదాటింప। వేడ్కయగునే।
వరగురు శ్రీసూక్తి। వైభవంబులమాన్పి। విభవ కాంతిని నివ్వ। విధి యిదౌనే।
నీలావిభూతి నీ। లాగు చీకటిపాలు। చేయంగ దలచుట। చెల్లనౌనె।
తే॥ సర్వతంత్ర స్వతంత్రత సరణిదౌనె। భక్తవాత్సల్యగుణముల భావమౌనె
మిముల మముబాప వేడ్కయే మిగులుగాదె సర్వగుణధుర్య రామాను జార్యవర్య॥

శ్లో॥ శాంతి ర్యాభయాత్ మేదినీ సన్యపూర్ణా।
దాసావళ్యః అంతిమోపాయ పూర్ణాః।
యుష్మత్పుత్రో దాస నేతృత్వ పూర్ణః।
మోక్షోపాయః త్వత్పదోపాయ పూర్ణః

చరమశ్లోకము

అబ్దేస్మిన్ మన్మథాఖ్యే వికతి దినమణౌ కన్యకాం మాసి భాద్రే,
పూర్వాషాఢర్క్షయుక్తే వ్యుదగయనగతే కృష్ణపక్షే నవమ్యాం।
శ్రీమాన్ శ్రీకృష్ణసూనుః దినకర దివసే కాశికౌశ్యాన్వవాయః।
భేజే విష్ణోః పదం తత్స్వగురు పదరతిః తత్ర రామానుజార్యః॥

కాశికాన్వయ సంజాతం, కృష్ణమార్యగురోస్సుతం।
రాఘవార్య కృపాపాత్రం, రామానుజ గురుం భజే॥



కట్నములు

విజయవాడకాపురస్థులు శ్రీమాన్ కూరపాటి రామారావుగారి భవనములో జరిగిన నవరాత్రోత్సవమున శ్రీ గురుపాదులు సమష్టిగా జరిపిన కార్యక్రమము.

ఉదయము:- విష్ణుసహస్రనామార్చన, లక్ష్మీ అష్టోత్తరం, కుమారషోడశి, శ్రీరంగగద్య.

సాయంత్రము:- లక్ష్మీ సహస్రనామార్చన, కృష్ణాష్టోత్తరం, శ్రీగుణరత్నకోశం. సుందరాకాండ. శరణాగతిగద్య, యీవిధముగా నవరాత్రోత్సవము జరిపించి చాత్తుమొర సందర్భమున మన సంఘమునకు కట్నం రు 2-0-0. లు సమర్పించిరి. వీరలను శ్రియఃపతి సకల శుభముల నొసంగి కాపాడుగాక.

♦ ♦ ♦

శ్రీమాన్ మాదంశెట్టి సీతారామయ్యగారు ఏకాదశీ ఉత్సవసందర్భమున మన సంఘమునకు సమర్పించిన కట్నం రు 1-0-0, వీరికి శ్రియఃపతి సర్వశుభముల నొసంగుగాక.

♦ ♦ ♦

ది 12-10-55 న శ్రీమాన్ వి. శ్రీరంగాచార్యులు గారు, ఆయుర్వేద రసాయనశాల, చౌరస్తా, మెయిన్‌రోడ్డు, వరంగల్ వారు తమ కుమార్తె నామకరణ మహోత్సవ సందర్భమున మనసంఘమునకు సమర్పించినకట్నం రు 1-0-0 శ్రియఃపతి వీరిని సర్వదా రక్షించుగాక.

♦ ♦ ♦

శుక్రవారోత్సవ సందర్భమున శ్రీరమాసేవా సమితి బ్రాహ్మణకోడూరు వారు పెరియపిరాట్టి తిరునక్షత్ర సందర్భమున మనసంఘమునకు కట్నముగా సమర్పించినది రు 10-0-0.

సంభావన

శ్రీమాన్ పండిత గోవర్ధనం రామానుజాచార్యులు నిజ భాద్రపద బహుళ ... పూర్వాషాఢ నక్షత్రం రాత్రి పరమపదించిన సందర్భమున మన సంఘమునకు రు 2-0-0 లు సంభావన సమర్పించిరి. శ్రియఃపతి వారి ఆత్మకు శాంతి ప్రసాదించుగాక.

Regd. No. A. 195
BHAKTINIVEDANA Nadigaddapalem, (Via) Tsunduru, Gunturu Dt.
Printed, Edited and Published by Sreeman T. K. Gopalacharyulu at Sriman Press, Nadigaddapalem, Tsunduru P. O.

భక్తినివేదన

★ (వేదాంతపత్రిక) ★

సంపుటి ౫ | సంచిక ౧
మన్మథ | వైశాఖం



సంపాదకులు:— టి. కె. గోపాలాచార్యులు. | సాలుచందా రూ 5-0-0.



శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము.

శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరుపోస్టు — గుంటూరుజిల్లా.

—॥ మావద్ద దొరకు గ్రంథములు వగైరాలు ॥—



చిన్న స్తోత్రపాఠములు.	0-4-
ముకుందమాల (మూలం)	0-2-0
స్తోత్రరత్నము ,,	0-2-0
శుకర వార్తోత్సవము	0-2-0
శ్రీలక్ష్మీస్తవము (తాత్పర్యముతో)	0-2-0
ప్రాతర్నిత్యానుసంధేయము (మూలం)	0-1-0
శ్రీవిష్ణుసహస్రనామవైభవము	0-3-0
శ్రీవిష్ణుసహస్రనామస్తోత్రము	0-2-0
శ్రీవిష్ణుసహస్రనామావళి (శ్రీకృష్ణ, రామ, లక్ష్మీ, అష్టోత్తర శతనామములతో సహా)	0-3-0
రామాష్టోత్తర శతనామావళి	0-2-0
కృష్ణాష్టోత్తర శతనామావళి	0-2-0
లక్ష్మీ అష్టోత్తరశతనామావళి	0-2-0
గోదాష్టోత్తర శతనామావళి	0-2-0
శఠకోపాష్టోత్తర శతనామావళి	0-2-0
రామానుజాష్టోత్తర శతనామావళి	0-2-0
[illegible]	0-1-0
గీతార్థసంగ్రహము తాత్పర్యముతో	0-2-0
నూటయెనిమిది దివ్యతిరుపతులు	0-1-0
పూర్ణ శంగోలం	0-8-0
తిరుప్పల్లాండు	0-8-0
* పెద్దనిత్యానుసంధేయము	8-0-0
* పెద్దనిత్యానుసంధానము (టీకాతాత్పర్యములతో)	10-0-0
* చిన్న నిత్యానుసంధానం (తిరుప్పావై)	0-4-0
* తిరువాయిమొళ్ళిమూలం	2-0-0
* తిరువాయిమొళ్ళి టీకాతాత్పర్యం	10-0-0
శఠకోపగీతామృతము (ఆంధ్రపద్యములు)	1-[illegible]-0
తిరుప్పావై టీకాతాత్పర్యములతో	0-10-0
ముముక్షుప్పడి (మూలం)	0-2-0
ముముక్షుప్పడి (ఆంధ్రానువాదంతో [illegible])	1-4-0
[illegible] ,, ,,	0-6-0
[illegible] ,, ,,	0-8-0
[illegible] ,, ,,	0-8-0

శ్రీహయవదన! ప్రసీద.

పత్రికా పాఠకులకు మనవి

పత్రికలో కొన్ని నెలలనుండి పరమకారుణికులైన శ్రీ పిళ్లైలోకాచార్యులవారు ప్రపన్న జనోజ్జీవనార్థమయి పరమకృపతో ప్రసాదించిన అష్టాదశ రహస్యములను ద్రావిడభాషనుండి మన శ్రీ త్రిదండి జియ్యర్ స్వామివారు ఆంధ్రములో అనువదించి ప్రచురించుచున్నారు.

ఈ విషయములో పాఠకులలో కొంతమందికి రుచివైవిధ్యమున్నట్లు వినుచున్నాము. కానీ; ముముక్షువులైనవారు, సదాచార్యుల నాశ్రయించి సమాశ్రయణపరులై మంత్రోపదేశమునొంది. జ్ఞాతవ్యాంశములను తెలుసుకొనవలసి వచ్చినప్పుడు. ద్రమిడ భాషలోనున్న అష్టాదశ రహస్య గ్రంథములను అవశ్యము అనుసంధించి తీరవలసినదే. ఇవి రహస్యగ్రంథములు. ఆచార్యుని సన్నిధిలో అనుసంధింపదగినవి. భాష దురవగాహమందురా? పాశ్చాత్యభాషకన్న ఏమంత దురవగాహము గాదే! మణులు ప్రవాళములు కలిపి గుచ్చి యెత్తినట్లు సంస్కృతపదములను, ద్రమిడ పదములను మేళవించి కలకండవంటి కమ్మని సమాసములతో గలగల ప్రవహించు గంగానదీ ప్రవాహమువంటి ధారతో అష్టాదశ రహస్య గ్రంథములయందు సూత్రవ్యాఖ్యానములద్వారా మన పూర్వాచార్యులను గ్రహించిన ద్రమిడభాష సేవించుచున్నచో.

చిత్తము చిగురించును. చదువుచున్నచో చవులూరుచుండును. భావానుసంధానముగా భాషను సేవించుచున్నవారు, పరమపదము నభిలషింపక భాగవతగోష్ఠిలో భగవద్విషయ కాలక్షేపము సేయ వాంఛింతురనుట అతిశయోక్తి కానేరదు.

మనసిద్ధాంతము మరియు ఉభయవేదాంతములలో నిండి నిబడీకృతమైయున్నది. తత్రాపి, విశిష్య, సంప్రదాయ రహస్యములన్నియు ద్రమిడభాషలోనే అందఱకందుబాటులో నున్నవి. మనకు ఆళ్వారాచార్యులు పూజ్యులు, వారి శ్రీ సూక్తులు శిరసావహింపదగినవి. ఆళ్వారాచార్య ప్రతిష్ఠలేని దేవాలయములు [illegible] తీర్థప్రసాదములే స్వీకరింపమే వారి శ్రీసూక్తులు సేవింపకున్నచో శ్రీ[illegible]చును.

ఇట్టి పరమ[illegible]మైన ద్రమిడ భాషలోనున్న అష్టాదశ రహస్యముల తత్త్వమంతయు పరమ భోగ్యముగా మన శ్రీ [illegible]య్యర్ స్వామివారు ఆంధ్రములో అనువదించి ప్రచురించుచుండ ముముక్షువులలో ఏకొందఱైనను ముఖ్యముగా సేవించి తరింపకపోరని మా విశ్వాసము.

మన సంప్రదాయజ్ఞులే కొందఱిండ్లలో పసిబిడ్డలకు, పాశ్చాత్యభాష ఉగ్గుపాలతో నూరి పోయించుచుండగా, అనాదినుండి, ఆచార్యపరంపరయా వచ్చుచున్న యీ ద్రమిడ వేదాంత సిద్ధాంత రహస్యము. ముముక్షువుల కవశ్యజ్ఞాతవ్యమని మేముద్ఘోషించుటలో సాహసమేమియో తెలియకున్నది.

ఆంధ్రులకు, ద్రామిడభాషతో పనియేమందురా!
ఆంధ్రులకు, పాశ్చాత్యభాషతో పనియేమని ప్రశ్నించవలసి వచ్చును.
అది లౌకికమైన – ఇది పారలౌకికము.
అది భుక్తికైన – ఇది పురుషార్థమునకు.
విజ్ఞానమున కందురా! వివాదమేలేదు.

ఆహా !! దురవగాహమై గంభీరమై, శాస్త్రీయమైన, మన వేదాంత సిద్ధాంతమును ఆంగ్లేయులే తమభాషలో ననువదించి ఆనందించుచుండ ఆంధ్రులమైన మనము శ్రీ [illegible] వేదాంత సిద్ధాంతములయందు బద్ధాంతఃకరణులమైన మనము ద్రవిడభాషలో రహస్యములను పేరుతో వ్రాసిన తత్త్వమేదియో తెలుసుకొనవలదా. భాషానభిజ్ఞులకీ పరమార్థము పంచిపెట్టవలదా! ఇందులకై శ్రమించుచున్న నివేదనను నిరాకరించుట ధర్మమా. నిన్న మొన్నటివఱకీపత్రిక వివిధవ్యాసములతో శాస్త్రీయచర్చలతో నారీవిభాగములతో ప్రశ్నోత్తరములతోనే వెలువడినది. ఇటీవల కొందఱు ప్రపన్నులు కోరినందున అష్టాదశ రహస్యము లాంధ్రములో అనువదింపబడి ప్రచురింపబడుచున్నవి.

ఇట్లే భగవద్గీతకూడ ప్రతిశ్లోకము ప్రతిపదార్థతాత్పర్యానుసంధానముగా ప్రతి అధ్యాయము ఆంధ్రములో అనువదింపబడియున్నది. ఇకనుండి పత్రికలో నిదికూడ వరుసగా ప్రచురింపబడుచుండును.

ప్రస్తుతకాలపరిణామము విపరీతముగా నున్నది. ప్రాకృత విషయవాసనల రెచ్చగొట్టు పత్రికలు విరివిగా వెలువడుచున్నవి. ఉన్నటులుండి బౌద్ధమతము వ్యాప్తిగా శాఖోపశాఖలతో సర్వదా సర్వత్ర విజృంభించుచున్నది. ఇట్టిపరిస్థితిలో భక్తినివేదన వంటి వేదాంతపత్రికలకు ఆర్తులు, జిజ్ఞాసువులు, అర్థార్థులు, జ్ఞానులు, ముముక్షువులు, బుభుక్షువులు, భక్తులు, ప్రపన్నులు, ఆచార్యనిష్ఠులు నానా వీరనేల ఆస్తికులందఱు చేదోడు వాదోడుగా స్వహస్త పరహస్తములతో ఆర్థికముగా అంతరంగికముగా అన్నివిధముల సహాయపడవలసి యున్నదనియే మా మనవి.

"నేననగా నెవ్వరు! ఇచటికి ఎట్లువచ్చితిని, ఎచటికిపోవుదును, ఆత్మతత్త్వమేమి. ఆత్మకీ సంసార బంధమెట్లువచ్చినది. ఈ ప్రకృతియేమి! భగవంతుడెవ్వడు, ఆయన ఎట్లుండును. ఆయన తత్త్వమేమి. ఆయనను జేరుటకు సాధనమేమి! యీజరామరణ రూపబాధా నివృత్తికి మార్గమేమి. మతమనగా నేమి. మంత్రమెందులకు, యీ ఊర్ధ్వపుండ్రమెందులకు, ఈ [illegible] పరిశోభిత శంఖచక్రాంకనము లెందుకు, ఈ తులసీమాలాధారణమేటికి, భక్తియనగానేమి. శ్రీవైష్ణవధర్మమేమి. ఈ తత్త్వజిజ్ఞాసతో నిర్వేదముగలవారికి మా నివేదన కొంతైనఉపకరింపక పోదు.

ఈ పత్రిక ఎప్పుడు వెలువడినను పై విషయములను, పురస్కరించుకొనియే అందును సంబంధించిన వ్యాసములను మీ కందించుచుండును. ఈ వైశాఖమాస పత్రికలో [illegible] పూర్తిఅయినది. ఇట్లే శ్రీవచన భూషణమునుకూడ శ్రీ జియ్యర్ స్వామివా రాంధ్రములో అనువదించిరి. పై మాసములనుండి వెలువడు పత్రికలలో గద్యపద్యాత్మకములైన వివిధవ్యాసములతో బాటు శ్రీవచన భూషణాంధ్రానువాదమున్ను సశేషముగా ప్రచురింపబడు చుండును.

ఇట్లు,
భవదీయ
నివేదన.

శ్రీమతే రామానుజాయ నమః

[illegible]

[illegible]

యాదృచ్ఛికప్పడి

—విలేఖరి:— శ్రీమన్నారాయణ—

—: తిరుమంత్రప్రకరణము :—

ద్రావిడము:—

1. యాదృచ్ఛిక భగవత్కటాక్షత్తాలే భగవదాభిముఖ్యం పిఱందు, సదాచార్యసమాశ్రయణం పణ్ణిన ముముక్షువుక్కు రహస్యత్రయముం అనుసంధేయం.

2. అదిల్, స్వరూపశోధనార్థమాగ ప్రవృత్తమాగైయాలే ప్రథమత్తిలే యనుసంధేయమాన తిరుమంత్రం, స్వరూపత్తైయుం, స్వరూపానురూపమాన పరమ పురుషార్థత్తైయుం ప్రతిపాదిక్కిఱదు.

3. అప్పరమ పురుషార్థత్తుక్కు అనురూపమాన చరమ సాధన స్వీకారత్తై విధిక్కిఱదు చరమశ్లోకం.

4. విహితోపాయపరిగ్రహత్తైయుం, స్వప్రకార పురుషార్థ ప్రకారత్తైయుం, ప్రతిపాదిక్కిఱదు ద్వయం.

ఆంధ్రము:—

1. యాదృచ్ఛికమైన భగవత్కటాక్షముచే భగవంతునియందు అభిముఖ్యముదయించి, సదాచార్యులను ఆశ్రయించిన ముముక్షువునకు మూడు రహస్యములున్ను, అనుసంధేయములు.

2. అందు, స్వరూపమును శోధించు నిమిత్తమై ప్రవృత్తమైనదగుటచే మొదట యనుసంధించుకొనవలసినతిరుమంత్రము, స్వరూపమును, స్వరూపమునకు అనురూపమైన పరమ పురుషార్థమును ప్రతిపాదించుచున్నది.

3. అట్టి పరమ పురుషార్థమునకు అనురూపమైన, చరమమైన సాధనముయొక్క స్వీకారమును విధించుచున్నది. చరమశ్లోకము.

4. విహితమైన ఉపాయముయొక్క పరిగ్రహమును, విశేషణ విశిష్టమైన పురుషార్థముయొక్క ప్రకారమును ప్రతిపాదించుచున్నది. ద్వయము.

—◆ తిరుమంత్రప్రకరణము ◆—

ద్రావిడము:—	ఆంధ్రము:—
5. అదిల్, తిరుమంత్రం ఎట్టు తిరువక్షరమాయ్, మూన్ఱుపదమాయ్ యిరుక్కుం.	5. అందు, తిరుమంత్రము ఎనిమిది దివ్యాక్షరములుగలదై, మూడు పదములనుగలదై యుండును.
6. అదిల్, ముదల్ పదమాన ప్రణవం, మూన్ఱు పదమాయ్ యిరుక్కుం.	6. అందు, మొదటి పదమైన ప్రణవము, మూడు పదములనుగలదై యుండును.
7. అదిల్, ప్రథమ పదమాన అకారం, సర్వదేశ సర్వకాల సర్వావస్థైగళిలుం సర్వప్రకారత్తాలుం సర్వాత్మాక్కళైయుం రక్షిత్తుక్కొండు పోరుకిఱ సర్వేశ్వరనుక్కు శేషం ఎన్గిఱదు.	7. అందు, మొదటిపదమైన అకారము, అన్ని దేశములయందును, అన్ని కాలములయందును, అన్ని అవస్థలయందును, అన్ని విధములుగను, అన్ని ఆత్మలను రక్షించుచుండు సర్వేశ్వరునికి శేషభూతములైనవి అని అనుచున్నది.
8. ఇరండాం పదమాయ్, అవధారణార్థమాన ఉకారం, వేఱొరువర్కు శేషం అన్ఱు ఎన్గిఱదు.	8. రెండవ పదమై, నిశ్చితార్థమును తెలుపు ఉకారము, మరి ఇతరులకు శేషభూతమైనది కాదు అని అనుచున్నది.
9. మూన్ఱాం పదమాయ్, ఇరుపత్తంజాం అక్షరమాయ్, జ్ఞానవాచియాయ్ ఇరుందుళ్ళ మకారం కీర్త్తిచ్చొన్న అనన్యార్హ శేషత్వత్తుక్కు ఆశ్రియం దేహాది విలక్షణమాన ఆత్మవస్తువు ఎన్గిఱదు.	9. మూడవపదమై, ఇరువదియైదవ అక్షరమై జ్ఞానమును తెలుపునదై యున్న మకారము — క్రింద తెలిపిన అనన్యార్హ శేషత్వమునకు ఆశ్రయము దేహాదులకంటె విలక్షణమైన ఆత్మవస్తువు అని అనుచున్నది.
10. ఇరండాం పదమాన నమస్సు, న-ఎన్ఱుం; మః-ఎన్ఱుం; ఇరండు పదమాయ్ ఇరుక్కుం.	10. రెండవ పదమైన నమస్సు, న — అనియును మః — అనియును; రెండు పదములుగలదై యుండును.
11. న-ఎన్ఱదు, అన్ఱు ఎన్ఱపడి.	11. న — అనగా, కాదు అని అర్థము.
12. మః-ఎన్ఱదు, ఎనక్కు ఎన్ఱపడి.	12. మః — అనగా, నాకు అని అర్థము.
13. ఇరండుం కూడ ఎనక్కు-అన్ఱు, ఎన్ఱపడి.	13. రెండునుగూడి నాకు కాదు, అని అర్థము.
14. 'ఎనక్కు అన్ఱు' ఎన్ఱ యుఱవదు, 'ఎనక్కు-నాన్ ఉరియన్ అల్లేన్' ఎన్ఱు యిరుక్కై.	14. "నాకు కాదు" అనిఅనగా, "నేను నాకు స్వతంత్రుడను కాను" అనియుండుట.

15. మూన్ఱాం పదమాన నారాయణపదం - సర్వశేషియాన నారాయణనుక్కు నిత్యకైంకర్యం పణ్ణవేణుం, ఎన్ఱు ప్రార్థిక్కప్పడిగిఱదు.

16. నారాయణన్ ఎన్ఱదు నారంగళుక్కు అయనం ఎన్ఱపడి.

17. నారంగళావన - నశియాద వస్తుక్కళిను డైయ తిరళ్.

18. అవై యావన - దివ్యాత్మ స్వరూపత్తై యొழிంద సర్వవస్తుక్కళుం.

19. అయన మెన్ఱదు - ఇవత్తుక్కు ఆశ్రయం ఎన్ఱపడి.

20. అంగన్ఱిక్కే ఇవై తన్నై ఆశ్రయమాగ ఉడైయన్ ఎన్నవుమాం.

21. ఇత్తాల్ - మేన్మైయుం, నీర్మైయుం, చొల్లిట్రాయ్త్తు.

22. ఇదిల్, చతుర్థి - సర్వదేశ సర్వకాల సర్వావస్థైగళిలుం, సర్వప్రకార కైంకర్యంగళైయుం కొండరుళవేణుం ఎన్ఱు ప్రార్థిక్కప్పడిగిఱదు.

23. ఆగ, సర్వరక్షకనాన సర్వేశ్వరనుక్కు అనన్యార్హ శేషభూతనాయ్, ఎనక్కు ఉరియనన్ఱిక్కే యిరుందుళ్ళనాన్, సర్వశేషియాన నారాయణనుక్కు నిత్యకైంకర్యం పణ్ణప్పెఱువేనాగ వేణుం ఎన్ఱు ప్రార్థితదాయ్త్తు.

15. మూడవపదమైన నారాయణ పదము - సర్వశేషియైన నారాయణునికి నిత్యమైన కైంకర్యమును చేయవలయును, అని ప్రార్థించునట్టు విధానమును చెప్పుచున్నది.

16. నారాయణఅనగా- నారములకు- అయనమైనది అని అర్థము.

17. నారములనగా- నశించనట్టి వస్తువులయొక్క సమూహములు.

18. అవిఏవి యనగా- దివ్యాత్మస్వరూపముగాక మిగిలిన సమస్త వస్తువులున్ను.

19. అయనము అనగా- వీనికి ఆశ్రయమైనది అని అర్థము.

20. అటులగాక- వీనిని ఆశ్రయముగ గలవాడు అని అనవచ్చును.

21. దీనిచే- పరత్వమున్ను, సౌలభ్యమున్ను, చెప్పబడినది.

22. ఇందు, చతుర్థి విభక్తి- సర్వ దేశ ముల యందును, సర్వకాలముల యందును, సర్వవిధ కైంకర్యములను స్వీకరించి కటాక్షించవలెనుఅని ప్రార్థించుటను దెలుపుచున్నది.

23. కాగా, సర్వరక్షకుడైన సర్వేశ్వరునకు అనన్యార్హ శేషభూతుడనై, నాకై పాటుబడకుండగ యుండునట్లు నేను, సర్వ శేషియైన నారాయణునకు నిత్యమైన కైంకర్యమును చేయునట్టి వాడనగుదునుగాక అని ప్రార్థించినదాయెను.

పిళ్ళైలోకాచారియర్ తిరువడిగళే శరణం.

యాదృచ్ఛికప్పడి - తిరుమంత్ర ప్రకరణము సమాప్తము.

ఈప్రకరణమున సూత్రములు 23.

ద్రావిడము:—	ఆంధ్రము:—
24. సర్వధర్మాన్ - కర్మజ్ఞాన భక్తిగళై సర్వప్రకారమాగ వుపదేశిక్క కేట్టు వర్జునన్, అవత్తిన్ అరుమైయాలుం, తన్ స్వరూపత్తుక్కు చ్చేరామై యాలుం, సాధ్యలాభనిమిత్తమాగ శోకిక్కన్ నాన్ మున్బుఉపదేశిత్తవత్తై సవాసనమాగ విట్టు, ఎన్నై యొరువనైయే ఉపాయమాగ పరిగ్రహి; నాన్ ఉన్నుడైయ సర్వవిరోధి కళైయుం పోక్కుగిఱేన్, నీ శోకియాదేకొళ్ ఎన్ఱు ఇవనుడైయ శోకత్తై నివర్తిప్పిక్కిఱాన్.	24. సర్వధర్మములను- కర్మజ్ఞానభక్తులను అనేకవిధములుగ ఉపదేశించగా విని అర్జునుడు, వానియొక్క దౌర్లభ్యముచేతను, తనస్వరూపమునకు తగనివై యుండుటచేతను తనయభీష్టసిద్ధికై దుఃఖించగా, నే నిదివరలో నుపదేశించిన వానిని వాసనాసహితముగ విడిచి, నన్నొకనినే యుపాయముగ పరిగ్రహింపుము నేను నీయొక్క సమస్త విరోధములను పోగొట్టుదును, నీవు దుఃఖించకుమా యని నీని యొక్క దుఃఖమును పోగొట్టుచున్నాడు.
25. సర్వధర్మాన్ - ఎల్లా ధర్మంగళైయుం.	25. సర్వధర్మాన్ అనగా అన్నిధర్మములను అని అర్థము.
26. కీళ్ఛొన్న సపరికరంగళాన వెల్లావుపాయంగళైయుం.	26. ఇదివరలో తెలిపిన సపరికరములైన అన్ని ఉపాయములను,
27. పరిత్యజ్య - రుచివాసనైగళోడే విట్టు.	27. పరిత్యజ్య అనగా "రుచితోను వాసనతోను విడిచి" అని అర్థము.
28. మాం-ఉన్ కార్యత్తిలే అధికరిత్తు క్కొండు నిఱ్కిఱ వెన్నై.	28. మాం అనగా నీకార్య నిర్వాహణమున భారము ను వహించి నిలచియున్న నన్ను అని అర్థము.
29. ఏకం ఒరువనైయుమే.	29. ఏకం అనగా ఒక్కనిని మాత్రమే అని అర్థము.
30. శరణం - ఉపాయమాగ.	30. శరణం. అనగా ఉపాయముగ అని అర్థము.
31. వ్రజ - అధ్యవసి.	31. వ్రజ అనగా అధ్యవసింపుమా అని అర్థము.
32. అహం - సర్వశక్తియననాన్.	32. అహం అనగా సర్వ శక్తివంతుడనైన నేను అని అర్థము.
33. త్వా - ఎన్నై యొళ్ళింద ఉపాయోపేయంగళై విట్టు ఇరుక్కిఱ వున్నై.	33. త్వా అనగా నన్నుతప్ప మిగత ఉపాయ ఉపేయములను విడిచి యున్న నిన్ను అని అర్థము.

34. సర్వపాపేభ్యః - ఎన్నైక్కిట్టుకైకొళ్ళ విరోధియాయ్ యిరుందుళ్ళవై యెల్లా వత్తిల్ నిన్రుం.

34. సర్వపాపేభ్యః అనగా నన్ను సమీపించుటకు విరోధభూతములై యున్నట్టి అన్నింటి నుండియు అని అర్థము.

35. మోక్షయిష్యామి-విడువిక్కక్కడవేన్.

35. మోక్షయిష్యామి అనగా విడుపించగలను, అని అర్థము.

36. మాశుచః - నీ శోకియాదేకొళ్.

36. మాశుచః అనగా నీవు దుఃఖించకుమా అని అర్థము.

37. ఆగ, సాంగమాన సర్వోపాయంగళైయుం సవాసనామాగ విట్టు, వాత్సల్యాది కల్యాణగుణ విశిష్టనాన వెన్నై యొరువనైయుమే నిరపేక్ష సాధనమాగ స్వీకరి - సర్వశక్తిత్వాది కల్యాణగుణ విశిష్టనాన నాన్, ఎన్నైయే యుపాయమాగ ప్పత్తియిరుక్కిఅవున్నై, సమస్త ప్రతిబంధకం గళిల్ నిన్రుం ముక్తన్ ఆక్కగ్గోన్. నీ శోకియాదేకొళ్, ఎన్రు అర్జునన్ శోకత్తై నివర్తిప్పిక్కిఱాన్.

37. గాన, అంగములతో సహా సమస్త యుపాయములను వాసనతో సహా విడిచి, వాత్సల్యాది కల్యాణ గుణ విశిష్టుడనైన నన్ను నిరుపేక్ష సాధనముగ అధ్యవసించుమూ, సర్వశక్తిత్వాది కల్యాణ గుణ విశిష్టుడనైన నేను, నన్నే ఉపాయముగ ఆశ్రయించి యున్నట్టి నిన్ను, సమస్త ప్రతిబంధకముల నుండియు, ముక్తునిగ జేయుదును. నీవు దుఃఖించకుమూ అని అర్జునుని యొక్క దుఃఖమును పోగొట్టుచున్నాడు.

పిళ్లైలోకాచారియర్ తిరువడిగళేశరణం

యాదృచ్ఛికప్పడి చరమశ్లోకప్రకరణము సమాప్తము.

ఈ ప్రకరణమున సూత్రములు 14. ఇప్పటికి మొత్తముసూత్రములు 37.



ద్రావిడము:—

38. ద్వయం, ఉపాయపరిగ్రహత్తైయుం, ఉపేయ ప్రార్థనత్తైయుం, ప్రతిపాదిక్కిఱదు.

39. ఇరండర్థత్తైయుం ప్రతిపాదిక్కైయాలే యిరండు వాక్యమాయిత్తు.

40. ఇరండు వాక్యమాగైయాలే ద్వయమెన్ఱు తిరునామమాయిత్తు.

41. ఇదిల్, పూర్వవాక్యం మూన్ఱు పదముం, ఉత్తరవాక్యం మూన్ఱు పదముం.

42. ఆగ, ఆఱుపదమాయ్ యిరుక్కుం.

43. ఇదిల్ ముదల్ పదం - పెరియ పిరాట్టియారుడైయ పురుషకార భావత్తైయుం' ఈశ్వరనుడైయ వాత్సల్యాది గుణ చతుష్టయత్తైయుం. దివ్యమంగళ విగ్రహ యోగత్తైయుం, శొల్లుగిఱదు.

44. ఇదిల్ శ్రీ శబ్దం (శ్రీయతే, శ్రయతే) ఎన్గిఱ వ్యుత్పత్తి ద్వయత్తాలుం, పెరియ పిరాట్టియారుడైయ మాతృత్వ ప్రయుక్తమాన బంధవిశేషత్తాలే ఇవర్గళ్ కుత్తం పారాతే, యెల్లార్క్కుం ఒక్క వాశ్రయణీయైయాయ్ యిరుక్కుం ఇరుప్పైయుం. పత్నీత్వమాగిఱ బంధవిశేషత్తాలే స్వరూప సిద్ధ్యర్థమాగవుం, 'చేతన రక్షణార్థమాగవుం ఈశ్వరనై, యాశ్రయిత్తు కొండిరుక్కుం ఇరుప్పైయుం శొల్లుగిఱదు.

ఆంధ్రము:—

38. ద్వయము, ఉపాయ స్వీకరణను, ఉపేయ ప్రార్థనను, ప్రతిపాదించు చున్నది.

39. రెండు అర్థములను ప్రతిపాదించుటచే రెండు వాక్యములైనవి.

40. రెండు వాక్యము లగుటచే ద్వయ మను దివ్యనామము కలగినది.

41. ఇందు, మొదటి వాక్యము మూడు పదములు గలది. రెండవ వాక్యము మూడు పదములు గలది.

42. గాన, (మొత్తము) ఆరు పదములుగలదై యున్నది.

43. ఇందు మొదటిపదము, లక్ష్మీదేవి యొక్క పురుషకారంభావమును, సర్వేశ్వరుని యొక్క వాత్సల్యాది గుణ చతుష్టయమును, దివ్య మంగళ విగ్రహముతో కూడుకొని యుండుటను తెలుపుచున్నది.

44. ఇందలి శ్రీ శబ్దము ఆశ్రయింపబడుచున్నది. ఆశ్రయించుచున్నది. అను రెండు వ్యుత్పత్తులద్వారా, లక్ష్మీదేవి తల్లియై యుండుటచే కలిగిన సంబంధవిశేషముచే ఈ చేతనుల యొక్క దోషములను పరిగణించకుండగ, అందరికిని సమానముగ ఆశ్రయించ తగినదై యుండునట్టి స్థితిని, సర్వేశ్వరునికి పత్నియై యుండుట వలన కలిగిన సంబంధ విశేషముచే తన స్వరూపసిద్ధికొరకును, చేతనుల రక్షణ కొరకును, సర్వేశ్వరుని ఆశ్రయించుకొని యుండునట్టి స్థితిని తెలుపుచున్నది.

45. మదుప్పాలే - ఈశ్వరనుక్కుం, పిరాట్టిక్కుం, ఉండాన నిత్యసంబంధత్తై చ్చొల్లుగిఱదు.

45. మతుప్ ప్రత్యయముచే సర్వేశ్వరునికిని లక్ష్మీదేవికిని గల నిత్యమైన సంబంధము చెప్పబడుచున్నది.

46. నారాయణ శబ్దం - పిరాట్టిదానే అపరాధం గళై యిట్టు అగత్తప్పార్త్తాలుం, (ఎన్నడి యార్ అదు శెయ్యార్‌-శెయ్‌దారేల్ నన్ఱు శెయ్‌దార్) ఎన్ఱు నోక్కక్కడవనాన ఈశ్వరనుడైయ వాత్సల్య స్వామిత్వ సౌశీల్య సౌలభ్యంగళై చ్చొల్లుగిఱదు.

46. నారాయణ శబ్దము - లక్ష్మీదేవియే అపరాధములను జూపి విశ్లేషింప జూచినను, (నా దాసులు అటులచేయరు, ఒకవేళ చేసినను మంచిని చేశినవారే యగుచున్నారు.) అని రక్షింపజాలిన సర్వేశ్వరుని యొక్క వాత్సల్య స్వామిత్వ సౌశీల్య సౌలభ్యములను తెలుపుచున్నది.

47. చరణ శబ్దం-స్వరూపగుణంగళిలుం కాట్టిల్ తానే కార్యం శెయ్యక్కడవదాన విగ్రహ వైలక్షణ్యత్తై చ్చొల్లుగిఱదు.

47. చరణ శబ్దము - సర్వేశ్వరుని యొక్క స్వరూపము - గుణములు కంటెను, తానే కార్యమును చేయ జాలిన దివ్యమంగళ వైలక్షణ్యమును తెలుపుచున్నది.

48. శరణం - ఉపాయమాగ.

48. శరణం అనగా ఉపాయముగ అని అర్థము.

49. ఉపాయమాగిఱదు- అనిష్టనివృత్తియైయుం, ఇష్టప్రాప్తియైయుం పణ్ణిత్తరుమదు.

49. ఉపాయమగునది - అనిష్టనివృత్తిని ఇష్ట ప్రాప్తిని చేకూర్చునట్టిది.

50. ప్రపద్యే - పత్తుగిఱేన్.

50. ప్రపద్యే అనగా ఆశ్రయించు చున్నాను అని అర్థము.

51. పత్తుగైయావదు - మానసాధ్యవసాయం.

51. ఆశ్రయించుట యనగా మానసికమైన అధ్యవసాయము.

52. శ్రీమతే - పెరియపిరాట్టియారోడే కూడి యిరుక్కిఱవనుక్కు.

52. శ్రీమతే అనగా లక్ష్మీదేవితో కూడు కున్నట్టి వానికొరకు అని అర్థము.

53. ఇత్తాల్ కైంకర్య ప్రతిసంబంధి మిథునం ఎన్నుమిడత్తై చ్చొల్లుగిఱదు.

53. ఈ పదముచే చేతనుని యొక్క కైంకర్యమును స్వీకరించునది లక్ష్మీనారాయణ రూపదంపతులు అను విషయము తెలుపబడుచున్నది.

54. నారాయణాయ - సర్వశేషియాయ్ యిరుక్కిఱవనుక్కు.

54. నారాయణాయ అనగా సమస్తమునకు శేషియైయున్నటు వాని కొరకు అనిఅర్థము.

55. ఇత్తాల్ - కైంకర్యం పణ్ణుకెక్కు వగుత్త విషయం ఎన్గిఱదు.

55. ఈ పదముచే కైంకర్యమును చేయుటను వలయుః సంబంధమును కలిగియున్న విషయము అని తెలుపబడుచున్నది.

56. ఇదిల్ చతుర్థి - దేశకాలావస్థా ప్రకార నియమ విధురమాన నిత్యకైంకర్య ప్రార్థనతె ప్రతిపాదిక్కిఱదు.

56. ఇందలి చతుర్థి విభక్తి - దేశము - కాలము స్థితి - విధానము అను వానియొక్క నియమ రహితమైన నిత్యమైన కైంకర్యముయొక్క ప్రార్థనను ప్రతిపాదించుచున్నది.

57. నమశ్శబ్దం - కీళ్ప్రార్థిక్కప్పట్ట కైంకర్యత్తిల్ విరోధి నివృత్తియై చొల్లుగిఱదు.

57. నమః అను పదము - చతుర్థి విభక్తిచే తెలుపబడిన కైంకర్య మందలి విరోధి యొక్క నివృత్తిని తెలుపుచున్నది.

58. కైంకర్యత్తుక్కు విరోధియాగిఱదు భోక్తృత్వ ప్రతిపత్తియుం, మదీయత్వ ప్రతిపత్తియుం.

58. కైంకర్యమునకు విరోధమైనది ఏది యనగ 'దీనికి నేనే భోక్తను' అని అనుకొనుటయు, 'ఇది నా కొరకే' అని అనుకొనుటయు నున్న.

59. ఆగ, శ్రియఃపతియాయ్, సర్వస్వామియాన నారాయణన్ తిరువడిగళై యే యభిమత సిద్ధిక్కుం, తద్విరోధ నివృత్తిక్కుం ఉపాయమాగ అధ్యవసిక్కిఱేన్; శ్రియఃపతి యాయ్, సర్వస్వామియాన నారాయణనుక్కు నిత్యకైంకర్యం పణ్ణప్పెఱువేన్ - నాగవేణుం; అదుక్కు విరోధియాన అహంకార మమకారంగళుం నివృత్తమాగవేణుం ఎన్ఱు ప్రకార సాధన స్వీకార పూర్వక స్వరూపాను - రూపమాన నిత్య కైంకర్య ప్రార్థనతె ప్రతిపాదిక్కిఱదు.

59. కావున, శ్రియఃపతియై, సర్వస్వామియైన నారాయణుని శ్రీపాదములనే యభిమతము సిద్ధించుటకును, తద్విరోధుల నివృత్తికని ఉపాయముగ [illegible] నున్నాను; శ్రియఃపతియై, సర్వస్వామియైన నారాయణునికి [illegible] నిత్య కైంకర్యము [illegible] అట్టి విరోధులైన అహంకార మమకారములు నశించవలయును అని [illegible] సాధనమును చేపట్టుటద్వారా స్వరూపానురూపమైన నిత్యమైన కైంకర్యము యొక్క ప్రార్థనను ప్రతిపాదించుచున్నది.

60. ప్రణవత్తాలే స్వరూపం శొల్లి, నమస్సాలే స్వరూపానురూపమాన వుపాయం శొల్లి, నారాయణ పదత్తాలే భోగవిశేషం శొల్లుగిఱదు.

60. ప్రణవముచే స్వరూపమును తెలిపి, నమః పదముచే స్వరూపానురూపమైన ఉపాయమును తెలిపి, నారాయణ పదముచే భోగ్యవిశేషమును తెలుపుచున్నది.

ద్రావిడము:— —ద్వయప్రకరణము— ఆంధ్రము:—

ద్రావిడము:—

61. ప్రణవత్తాలే అనన్యార్హ శేషత్వం చొల్లి, నమస్సాలే అనన్య శరణత్వం చొల్లి, నారాయణ పదత్తాలే అనన్య భోగ్యత్వం చొల్లుగిఱదు.

62. శేషత్వజ్ఞానం ఇల్లాదార్కు ప్రణవత్తిల్ అన్వయం ఇల్లై.

63. దేహాత్మాభిమానిగళుక్కు నమస్సిల్ అన్వయం ఇల్లై.

64. కైంకర్యత్తిల్ రుచి యిల్లాదార్కు నారాయణ పదత్తిల్ అన్వయం ఇల్లై.

65. శేషత్వజ్ఞానం ఇరుక్కుం బడియై ఇళైయ పెరుమాళ్ ఆచరిత్తుక్కాట్టినార్.

66. దేహాత్మాభిమానం అసహ్యం ఎన్నుమిడత్తై శ్రీభరతాళ్వాన్ ఆచరిత్తు క్కాట్టినార్.

67. కైంకర్యత్తిల్ నిష్ఠై యిరుక్కుం బడియై శ్రీశత్రుఘ్నాళ్వాన్ ఆచరిత్తు క్కాట్టినార్.

68. ఇవ్వర్థం నమ్మాళ్వారుం 'కణ్ణి్ శివందు' 'కరుమాణిక్క మలై' 'నెడుమాఱ్కడిమై' ఎన్గిఱ తిరువాయ్ మొழிగళిలే యరుళిచ్చెయ్ దరుళినార్.

ఆంధ్రము:—

61. ప్రణవముచే అనన్యార్హ శేషత్వమును తెలిపి, నమః పదముచే అనన్యశరణత్వమును తెలిపి, నారాయణ పదముచే అనన్యభోగ్యత్వమును తెలుపుచున్నది.

62. తాను శేషభూతుడనను జ్ఞానము లేనివారికి ప్రణవము వలన ఉపయోగము లేదు.

63. దేహమే ఆత్మయను అజ్ఞాన అభిమానము గల వారలకు నమః పదము వలన ఉపయోగము లేదు.

64. కైంకర్య మాచరించుటయందు రుచి లేని వారికి నారాయణ పదము వలన ఉపయోగము లేదు.

65. శేషత్వజ్ఞానముండు నట్టి విధానమును, లక్ష్మణస్వామివారు ఆచరించి జూపిరి.

66. దేహమే ఆత్మ యను అజ్ఞాన రూపమైన యభిమానము సహించ రానిదను విషయమును శ్రీభరతాళ్వార్లు ఆచరించి జూపిరి.

67. కైంకర్యము నందలి నిష్ఠయుండు విధానమును శ్రీ శత్రుఘ్నాళ్వార్లు ఆచరించిజూపిరి.

68. ఈ అర్థమును, నమ్మాళ్వార్లుకూడ 'కణ్ణి్ శివందు' (తిరు.) 'కరుమాణిక్కమలై' (తిరు) 'నెడుమాఱ్కడిమై' (తిరు. ౮-౧౦-౧.) అను తిరువాయ్ మొழிలయందు కృపతో సాయించి యున్నారు.

పిళ్ళైలోకాచారియర్ తిరువడిగళే శరణం.

యాదృచ్ఛికప్పడి ముగిసినది.

ఈ ప్రకరణమున సూత్రములు 30, మొత్తము సూత్రములు 68.

శ్రీ శ్రీ శ్రీ

గోదాస్తవము

ఇది అముద్రితము. దాదాపు 200 ల సంవత్సరములకుఁ బూర్వము శ్రీమరింగంటి అప్పలదేశికులు అను మహాకవులు రచించినారని తెలియఁ జేయుచు (వరంగల్) శ్రీమాన్ న. చ. రఘునాథాచార్యులుగారు మచ్చునకు ప్రకటనార్థమీ శ్లోకములు పంపినారు. కవనము కదళీపాకసదృశమై, గంభీరార్థప్రతిపాదకమై యున్నది.

1. ఆహూర్యస్యాః జనన మనఘం కాననే శ్రీతులస్యాః
వృద్ధిస్స్నేహప్రసరమృదులే విష్ణుచిత్తస్య పాణౌ
ప్రాక్సంవేశః కుసుమసదృశే రంగిణః పాదమూలే
బాలా మేలాసురభితతనూం మాల్యయుక్తాం ప్రపద్యే.

2. పృథ్వీ నితంబఫలకే విపులా త్వమఙ్ఘ్రోః। సర్వంసహా స్తనభరానమితే వలగ్నే ॥
కుంభిన్యథాపి గమనే ష్వచలాఽసి శీలే। గోదే తదత్ర భవతీహ భువోఽవతారః ॥.
[ఈ శ్లోకములో గోదాదేవి భూదేవి అపరావతారమని చమత్కారముగా సూచింపబడినది.]

3. త్వాం విష్ణుచిత్తతనయాం నభసి ప్రరూఢాం। కృష్ణాంకగామపి నిశాకమనీయరూపాం ॥
ధౌతాంశుకా మమలపాద సుభావతారాం। మన్యేఽహమంబ బుధమాతరమిందురేఖాం॥
[ఈ శ్లోకములో గోదాదేవిని చంద్రరేఖగా శ్లేషతో నిరూపించినారు.]

4. సంసార రథ్యాంతరళో య ఏషః। క్రీత స్త్వయా దేవి కటాక్షలక్ష్మ్యా ।
సఏవ నూనం హృదయంగమస్తే। ముక్తావళౌ నాయకతాం దధాతి ॥

5. పద్మాతిశాయి నయనం కరభోరుణీలం। ధమ్మిల్లగోచ్ఛ పికనస్తు గసాతిగేశీ ॥
ఏకైకతోఽవయవతః కిల దివ్యదేహః। దేవి! త్వమత్ర నితరాం మహిమాన్వితాఽసి.

6. కరే కమలకుట్మలం కబరమండలే మాలతీ। ముఖే తిలకరేఖికా మృదుగళేషు ముక్తాస్రజః॥
స్తనే చ మణికంచులీ కనకదామ మధ్యే కటౌ। కిడారవసనం పదే కటక మంబ సుభావనా॥.

7. జనని వయమమిథ్యావాదిన స్తథ్యమేతత్। భవతు నయనవీథీం తే వలగ్నం న లగ్నం॥
స్ఫురత ఇహ కుచాదేః పూర్వదేహస్యవృత్తే। తదిదమనుపపత్త్యా సర్వథా కల్పయామః॥.

8. ఉపేయుషీ వక్రగతిం ప్రకృత్యా। యా కృష్ణగోమండల పీయమానా ॥
నీలాంబరోత్పన్నభయోపపన్నా। కళిందకన్యా కిము తేఽలకాళిః ॥.

9. మమ మతిరుపదేశై ర్దేశికానాం న చస్యాత్। భగవతి నవిచిత్రం పాత్రదోషో బలీయాన్ ॥
అపి సరళపయోదానర్జితైర్వ్యర్షపాతై। రుదయ మిహ శిలాయాం నాంకురః కింకరోతి ॥.

10. తవ ప్రయాసస్తు కటాక్షమాత్ర। ముజ్జీవనం మే బత యావదాత్మ్యమ్ ॥
అజ్ఞస్య విజ్ఞాపన మేతదేవ। దేవి! త్వమేత ద్విదుషీ క్షమస్వ ॥.

శ్రీ ర స్తు.

శ్రీహయవదన స్సహాయః.

ఒక విజ్ఞాపన

భగవదాకస్మిక జాయమాన కృపాకటాక్షము ఎప్పుడు ఎవ్వరిమీద, ఏరీతిగా బ్రసరించునో తెలియదుగదా! శ్రియఃపతి చిద్విలాసము వాచామగోచరము.

ప్రస్తుతము పరమపవిత్రమైన బదరీనారాయణములో శ్రీ శ్రీనివాస రామానుజులవారి, ఆరాధనాకైంకర్యము 12-5-56 తేది నుండి ప్రారంభము. ఇందునిమిత్తమై మన సంఘాధ్యక్షులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జియ్యర్ స్వామివారున్ను, వారితోపాటుగా మనసంఘ ప్రధానకార్యదర్శి శ్రీమాన్ ఉ. వే. తె. కం. గోపాలాచార్య స్వామివారున్ను, బదరీ నారాయణమునకు వేంచేసియున్నారు.

ఆహా! ఎక్కడి! బదరీక్షేత్రము. ఎక్కడి ఆంధ్రదేశము. బదరిలో భగవత్కైంకర్య మొనర్చుటన్న పరమపదమునకు సోపానములు వేయుటవంటిది. పూర్వము బదరీయాత్ర పరమపదయాత్ర వలె నుండెడిదట. అట్టి పరమదుర్గమమైన బదరీక్షేత్రమిప్పుడు మన శ్రీ త్రిదండి జియ్యర్ స్వామివారి అష్టాక్షరీ క్రతునిర్వాహణ మూలకముగా ఆబాలగోపాలమునకు కడకు మూడుకాళ్ళుగల ముదుసలులకు గూడ [illegible] సుగమమై గోష్పదప్రాయమైనది.

ఇట్టి మహోపకార మొనర్చిన శ్రీజియ్యర్ స్వామివారికి మనము చేయదగిన ప్రత్యుపకృతియేమి?

మన శ్రీ [illegible] స్వామివారు ప్రస్తుతము తలబెట్టిన బదరీ కైంకర్యము, అత్యద్భుతము, అమానుషము, అనన్యసాధ్యము, అప్రతిమానము అనిర్వచనీయము. ఇంతదుష్కరకైంకర్యము ఎవరు చేయమనిరి? నిజమే! [illegible] ప్రపన్నకులలో నొకరగు శ్రీతిరుమంగయాళ్వారును చోరవృత్తితో శ్రీరంగదేవాలయము [illegible] ప్రాకారాదులు ఎవరు కట్టించమనిరి.

(రామదాసు) గోపన్నగారిని ఆరులక్షలు ఖర్చుపెట్టి భద్రాచలములో రామాలయమును ఎవరు కట్టించమనిరి.

ఇదంతా భగవత్కటాక్షము. ఇది అందరియందు ప్రసరింపదు. దీనికెవరో పరిణత మనస్కులుందురు. వారి [illegible] శ్రియఃపతి నిర్హేతుక జాయమాన కటాక్షము ప్రసరించును. ఇది [illegible] రమ్మన్న వచ్చునది [illegible] పొమ్మన్న పోవునది కాదు.

శ్రీ తిరుమంగయాళ్వార్ కైంకర్యనిష్ఠులు గనుకనే శ్రీహరి శ్రీదేవితో వారికి సేవ సాయించినాడు.

రామదాసుగారు కైంకర్యపరులు గనుకనే రామానుగ్రహము వారికి లభించినది. జటాయువు భగవత్కైంకర్యములో దెబ్బతిన్నందుననే శ్రీరామునిచే అనుత్తమలోక మందుకొన్నది.

కైంకర్యమునకన్న మించిన ఘనకార్యము మరేదియులేదు. ఆకలికన్న మెట్లో, ఆత్మకు కైంకర్యమట్టిది.

ఇట్టి కైంకర్య [illegible] శ్రీ [illegible] స్వామివారు [illegible] చలము [illegible] వేళకు [illegible] నున్నారు.

బదరీనారాయణములో శ్రీ శ్రీనివాస రామానుజుల విగ్రహప్రతిష్ఠ కేవలదైవేచ్ఛ చేతనే జరిగినది. ఇందులో శ్రీ జియ్యర్ స్వామివారు నిమిత్తమాత్రులు. బదరిలో అష్టాక్షరీక్రతువు జరుగుచున్న సందర్భమున అప్రయత్నముగ ఈ శ్రీనివాస రామానుజమూర్తులు వారంతటవారే అర్చామూర్తులుగ వేంచేసి "మాకీనాడిచ్చట నివసింప మనసుకలిగినది, నీవుదక్క మమ్మిచ్చట ప్రతిష్ఠించువారు లేరని" శ్రీజియ్యర్ స్వామివారికి కటాక్షమాత్రముతో నచ్చచెప్పి నాటిప్రతిష్ఠాకార్యక్రమము పూర్తిగావించుకొనిరి. కాని, ఆనాటినుండి వీరినిత్యపూజా విధానములు శాశ్వతముగా ఎట్లుసాగునా యనిచింత శ్రీ జియ్యర్ స్వామివారికి చిత్తములో ప్రవేశించినది. భగవంతుడంతవాడు వామనుడై యాచించి పరోపకారమొనర్పగా భగవత్కైంకర్యములో నేను మాత్రమేల యాచింపరాదని శ్రీ స్వామివారు భిక్షాకైంకర్యమున కుపక్రమించినారు.

"పరహితరతులగు దొరలకు అడుగుటయు ఒడలితోడవగుగదా."

బదరీనారాయణములో శ్రీ శ్రీనివాస రామానుజులవారి కొక కోవెలయు, అష్టాక్షరీమందిరమున్ను, శ్రీ స్వామివార్లకు శాశ్వతముగా నిత్యపూజా విధానము జరుపుటకు లక్షరూపాయిలు వసూలుచేసి ఒకబ్యాంకిలోవేసి అందుమీదవచ్చు వడ్డీతో ఆ కైంకర్యమును కొనసాగింపవలెనని దీక్షబూనినారు.

మనమందరము మీ కైంకర్యమందన్వయించియు జీవించుట అవశ్యకర్తవ్యము.

అర్థా గృహే నివర్తంతే శ్మశానేమిత్రబాంధవాః
సుకృతం దుష్కృతంచైవ గచ్ఛంత మనుగచ్ఛతి.

ద్రవ్యశుద్ధిగల దాతలందరు తమతమ శక్తికితగినట్లుగా యీ యుద్యమమునందు సహకరింప విజ్ఞాపనసేయుచున్నాము.

నాకించిత్కుర్వతశ్శేషత్వం.

కించిత్కారమైన కైంకర్యము చేయకున్నచో శేషత్వమే లేదుగదా.

"కైంకర్యత్తిల్ రుచి ఇల్లాదార్కు నారాయణపదత్తిల్ అన్వయం ఇల్లై" (కైంకర్యమందు రుచిలేనివారికి నారాయణ పదమందు అన్వయమే లేదుగదా!.

శ్రీ స్వామివారి శాశ్వతపూజా విరాళముల వివరములు యిందులో పొందుపరచుచున్నాము.

శాశ్వతారాధనకై మూలనిధి విరాళములు

1. రూ. 29-0-0 సమర్పించువారు సానుభూతిపరులు.
2. రూ. 58-0-0 సమర్పించువారు సహాయకులు (రెండు సంవత్సరములో సాలు 1 కి రూ. 27-0-0 లకు తక్కువ గాకుండగనైన వేయవచ్చును.)
3. రూ. 116-0-0 సమర్పించువారు శుభయదారులు [నాలుగు సంవత్సరములలో సాలు 1 కి రూ. 29-0-0 లకు తక్కువగాకుండగనైన వేయవచ్చును.]
4. రూ. 275-0-0 సమర్పించువారు పోషకులు [అయిదు సంవత్సరములలో సాలు 1 కి రూ. 58-0-0 లకు తక్కువ గాకుండగనైన వేయవచ్చును.]

5. రూ. 501-0-0 సమర్పించువారు రాజపోషకులు [అయిదు సంవత్సరములలో సాలు 1 కి రూ. 116-0-0 లకు తక్కువగాకుండగనైన నీయవచ్చును.]

6. రూ. 1001-0-0 సమర్పించువారు మహారాజపోషకులు [అయిదు సంవత్సరములలో సాలు 1 కి రూ. 232-0-0 లకు తక్కువగాకుండగనైన నీయవచ్చును.]

వీరందరి గోత్రనామములు ప్రతిసంవత్సరము ఒకరోజున శ్రీ స్వామివారి సన్నిధియందు విన్నవించబడి వీరికి తులసి ప్రసాదములు పోష్టులో పంపబడును.

ఒకసారి రు. 11-0-0 లు సమర్పించినచో ఆ ఒక్క సంవత్సరమునకు మాత్రము ఒక్కరోజున శ్రీ స్వామివారికి సమస్త కైంకర్యములను అనగా బాలభోగం, సహస్రనామార్చన, రాజభోగం, రాత్రి లక్ష్మీఅష్టోత్తర శతనామార్చన మొదలగు కైంకర్యములను జరిపించి ఆ ఒక్కసంవత్సరమునకు మాత్రము వారికి తులసి ప్రసాదము పంపబడుచుండును. మీసౌకర్యానుసారముగ కైంకర్యములో పాల్గొనవలసినది.

దాతలసౌకర్యార్థమై హృషీకేశములో శ్రీ జియ్యర్ స్వామివారి పేరున "ది నేషనల్ బ్యాంకు ఆఫ్ లాహోర్" అను బ్యాంకికాతా ఏర్పాటుచేయబడినది. చెక్కులు, హుండీలు పంపువారు ఆ బ్యాంకికి శ్రీ జియ్యర్ స్వామివారిపేర పంపవచ్చును. బాంకీ రశీదున్ను స్వామివారికి ముట్టిన రశీదున్ను ప్రసాదమున్ను దాతలకంపబడును.

మరియొక విషయము.

బదరీనారాయణములో పిండప్రదానమును జేయించుటను గురించి పదుగురు ప్రశ్నించుచున్నారు. ఈ విషయమునై మా సమాధానమును పృచ్ఛకులు గమనింతురుగాక.

బదరీనారాయణమున పితృదేవతల నుద్దేశించి పిండప్రదానము జరిపించుట అత్యంతముఖ్యము శాస్త్రసిద్ధము, శిష్టాచారసిద్ధమైయున్నది. దీనిని స్వయముగా తమంతటతామే జరిపింపవలయును. సంతానహీనులకును, సంతానమున్నను వారు స్వయముగా బదరికి వచ్చుటకు వీలులేని పరిస్థితులలోను మాత్రమే ఇతరులచే జరిపింపవచ్చును. ఏకారణము చేతనేమి ఇతరులచే పిండప్రదానము జరిపించినను తిరిగి తాము స్వయముగ బదరీనారాయణమునకు వెళ్ళుట తటస్థించినచో అప్పుడు తాము స్వయముగ మరల తమ పితృలకు పిండప్రదానము జరుపవచ్చును.

ఈ సంఘముద్వారా పిండప్రదానము జరిపింపదలచినవారు ముందుగా రు 25-0-0 లు తమ గోత్రనామ వివరములు పూర్తిగా వ్రాయుచు పంపవలెను. శ్రీ బదరీనారాయణమున, బ్రహ్మకపాలములో శ్రీ శ్రీనివాస రామానుజులవారి సన్నిధియందున్న శ్రీవైష్ణవులచే పిండప్రదాన విధి జరిపింపబడును. శ్రీ శ్రీనివాస రామానుజ స్వామివార్లకు సహస్రనామార్చన, భోగము కొద్దిమంది స్వాములకు తదీయారాధన జరుపబడి ప్రసాదము కైంకర్యపరులకు పంచిపెట్టబడును.

తదీయారాధన విశేషముగా జరుపబడవలెనన్నను, తిరువాయిమొళి సేవాకాలము జరుపబడవలెనన్నను, అధికముగా ఖర్చుభరించ వలసియుండును.

భవదీయ

నివేదన.

గీతా జయంతి మహోత్సవము

శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘ ఆదేశమును శిరసావహించి అచ్చటచ్చట గావింపబడిన గీతాజయంతి మహోత్సవ వివరములను యీక్రింద ప్రకటించుచున్నాము.

హైదరాబాదు - సికిందాబాదు నగరములు.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారకసంఘ శాశ్వతాధ్యక్షులైన శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారున్ను సంఘ కార్యదర్శులైన శ్రీ ఉ. వే. శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యులు గారున్ను ఈ గ్రామములో అత్యుత్సాహముతో పనిచేయుచున్న శ్రీ బదరీనారాయణ భక్తబృందము శ్రీరామానుజ సిద్ధాంత సంఘముల ఆహ్వానముపై యిచ్చటకు విచ్చేసి సికింద్రాబాదులోని కోనేరువీధిలోనున్న శ్రీ ఆంజనేయ దేవాలయము ముందున్న విడిదిలో బసచేసి 16-12-55 వ తేదీని ధనుర్మాసవ్రతమును ప్రారంభించి నెలదినములున్ను 25-12-56 వైకుంఠ ఏకాదశినాడు గీతాజయంతి మహోత్సవమును ప్రారంభించి, 18 దినములున్ను యీ క్రింద కార్యక్రమము ననుసరించి దిగ్విజయముగా జరిపిరి. నగరప్రజలు యావత్తు అత్యుత్సాహముతో నిందుపాల్గొని నిర్విఘ్నముగా కొనసాగించిరి.



25-12-55 వ తేది ఉదయమున కార్యక్రమము [illegible] ప్రాతఃకాల [illegible] ఉదయము గం. 7-0 ల నుండి 11-0 ల వరకు కోనేరువద్దనున్న [illegible] సంఘముల ఆధ్వర్యమున జరిగెను.

గం. 9-30 లకు సికింద్రాబాదు కోనేరువీధిలో నున్న శ్రీరామానుజ సిద్ధాంత సంఘమునందు [illegible] శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి [illegible] గీత మొదటి అధ్యాయము పారాయణము [illegible] గం. 11-0 లకు [illegible] స్వామివారి దేవాలయమున శ్రీ శ్రీ శ్రీ జీయర్ స్వామివారి అధ్యక్షతక్రింద శ్రీమాన్ గోవర్ధనంలాల్ [illegible] గారిచే శ్రీ గీతాజయంతి మహోత్సవము ప్రారంభింపబడెను. పిమ్మట శ్రీ గీతయందలి మొదటి అధ్యాయము సామూహికగా పారాయణము [illegible]పబడెను. పిమ్మట శ్రీ శ్రీ శ్రీ జీయర్ స్వామివారిచే శ్రీ గీత మొదటి అధ్యాయముయొక్క సారాంశము ఉపన్యసింపబడెను.

ఆనాటి సాయంకాలము సికింద్రాబాదు కోనేరు వీధిలోని శ్రీ [illegible] స్వామివారి దేవాలయమున గం. 6-0 నుండి గం. 8-0 ల వరకు శ్రీ శ్రీ శ్రీ జీయర్ స్వామివారి అధ్యక్షతక్రింద, శ్రీమాన్ శిష్టా సుబ్బారావుగారు ఎం. ఏ. శ్రీ విశిష్టాద్వైత ప్రచారకసంఘ కార్యదర్శి శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యులు గార్ల చేతను గీత మొదటి అధ్యాయముపై ఉపన్యాసములు గావింపబడెను.

26 వ తేదీనుండి 30 వ తేదీ వరకు వివిధప్రాంతములలో ప్రాతఃకాల కార్యక్రమమును శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయములలో సాయంకాల కార్యక్రమమును జరుపబడినవి.

31-12-55 తేదీ శనివారం భగవద్గీతలోని 7 వ అధ్యాయము:— అధ్యక్షులు : శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారు. ఉపన్యాసకులు : శ్రీ ఉ. వే. శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యులుగారు, శ్రీమాన్ ప్రతివాది భయంకర వేదాంతాచార్యులు గారు.

1-1-56 తేదీ ఆదివారం 8 వ అధ్యాయము:— అధ్యక్షులు : శ్రీమాన్ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి గారు, (ఇన్ఫర్ మేషన్ సర్వీస్, హైదరాబాదు). ఉపన్యాసకులు : శ్రీమాన్ డాక్టరు కె. రంగాచార్యులుగారు.

2-1-56 తేదీ సోమవారం 9 వ అధ్యాయము :— అధ్యక్షులు : శ్రీ శ్రీ శ్రీ శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారు. ఉపన్యాసకులు : శ్రీమాన్ విశ్వనాథశర్మగారు, (సాహిత్య శిరోమణి - భాషాప్రవీణ), శ్రీ ఉ. వే. శ్రీమాన్ వం. నరసింహాచార్యులుగారు, (యాదగిరి దేవస్థానం).

3-1-56 తేదీ మంగళవారం 10 వ అధ్యాయము :— అధ్యక్షులు : శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామానుజ జీయర్ స్వామివారు. ఉపన్యాసకులు : శ్రీమాన్ మల్లాది వీరరాఘవశాస్త్రి సోమయాజిగారు, శ్రీమాన్ పరాయితం కృష్ణమూర్తిశాస్త్రిగారు, (సెంటుమేరీ హైస్కూలు) శ్రీమాన్ బి. చంద్రగుప్తగారు.

4-1-56 తేదీ బుధవారం 11 వ అధ్యాయము :— అధ్యక్షులు : శ్రీమాన్ జాలూరి వీరేశలింగం గుప్తగారు. ఉపన్యాసకులు : శ్రీమాన్ ఖండవల్లి నరసింహశాస్త్రిగారు (సాహిత్య వ్యాకరణ శిరోమణి), శ్రీమాన్ పండిత అనుముల రాఘవశర్మగారు.

5-1-56 తేదీ గురువారం 12 వ అధ్యాయము :— అధ్యక్షులు : శ్రీ శ్రీ శ్రీ శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామిగారు. ఉపన్యాసకులు : శ్రీమాన్ పండితాలంకార అమరనాథశాస్త్రిగారు, శ్రీ ఉ. వే. శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యులుగారు.

6-1-56 తేదీ శుక్రవారం 13 వ అధ్యాయము :— అధ్యక్షులు : శ్రీమాన్ గౌరవనీయ శ్రీ కాశీనాథరావు వైద్యగారు, (అసెంబ్లీ స్పీకరు) ఉపన్యాసకులు : శ్రీమాన్ డాక్టరు శ్రీనివాసాచార్యులుగారు, (డైరెక్టరు, ఆర్కియాలజీ) శ్రీమాన్ [illegible] రామానుజాచార్యులుగారు, (న్యాయసాహిత్య విద్వాన్).

7-1-56 తేదీ శనివారం 14 వ అధ్యాయము :— అధ్యక్షులు : శ్రీమాన్ బలవంతరావు ఘాటే. ఉపన్యాసకులు : శ్రీమాన్ [illegible] నారాయణశాస్త్రిగారు, శ్రీమాన్ బి. వి. సీతారామశాస్త్రిగారు, శ్రీమాన్ బి. యస్. కేశవులుగారు.

శ్రీ లక్ష్మీనారాయణమందిరములోని కార్యక్రమము

8-1-56 తేదీ ఆదివారము 15 వ అధ్యాయము :— అధ్యక్షులు ; శ్రీమాన్ డాక్టరు కె. రంగాచార్యులుగారు. ఉపన్యాసకులు : శ్రీమాన్ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు, శ్రీమాన్ మరింగంటి శ్రీ రంగాచార్యులుగారు, (న్యాయ విద్వాన్).

9-1-56 తేదీ సోమవారము 16 వ అధ్యాయము :— అధ్యక్షులు : చివుకుల అప్పయ్యశాస్త్రిగారు. ఉపన్యాసకులు : శ్రీమాన్ కల్లూరి విశ్వనాథశాస్త్రిగారు, శ్రీమాన్ ఎస్. ఆర్. యోగిగారు, శ్రీమాన్ అచ్చి నరసింహాచార్యులుగారు.

10-1-56 తేదీ మంగళవారము 17 వ అధ్యాయము :— అధ్యక్షులు : శ్రీమాన్ ఎస్. యస్. రాఘవన్ గారు. ఉపన్యాసకులు : శ్రీమాన్ టిగురు వేంకట శేషయ్యగారు, శ్రీమాన్ పి. ఆనందరావుగారు.

11-1-56 తేదీ బుధవారము 18 వ అధ్యాయము:— అధ్యక్షులు : శ్రీమాన్ గౌరవనీయ డాక్టరు మేల్కోటే గారు, (పబ్లికువర్క్సుమంత్రి హైదరాబాదుస్టేట్) ఉపన్యాసకులు : శ్రీమాన్ సాధు శ్రీనివాసశాస్త్రిగారు, శ్రీ ఉ. వే. శ్రీమాన్ మాడభూషి వీరరాఘవాచార్యులుగారు (వ్యాకరణ శిరోమణి).

ప్రతిదినము సభాప్రారంభమునను, సమాప్తమునందును శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారు ఉపన్యసించు చుండిరి.

31-12-55 తేదీ శనివారము నుండి 11-1-56 బుధవారము వరకు కూడ ప్రతిదినమును ఉదయము గం. [illegible]-30 నుండి 8-30 వరకు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారు గోష్ఠితో కూడా శ్రీ భగవద్గీతను పారాయణము చేయుచుండిరి. [illegible] ప్రాంతమందే గం. 8-30

గం. 9-30 వరకు శ్రీభగవద్గీత సమష్టి పారాయణము, మరియు శ్రీభగవద్గీతోపన్యాసము జరుపుచుండిరి. ఈ కార్య క్రమమునందును కూడా స్త్రీ పురుషులెల్లరు పాల్గొనిరి.

తేదీలు		పురపరిక్రమణ జరుగు స్థలములు	ఉపన్యాస స్థలములు
31-12-55	శనివారము	బొలింపటాలం సికింద్రాబాదు	మాణిక్యప్రభు సమాజమువద్ద
1-1-56	ఆదివారము	బేగం బజారు హైదరాబాదు	సనాతన ధర్మమహాసభాభవనమువద్ద
2-1-56	సోమవారము	సీతారామబాగ్ ,,	సంస్కృత పాఠశాల
3-1-56	మంగళవారము	పీలుఖానా ,,	వైశ్యభవనమువద్ద
4-1-56	బుధవారము	ఇమాంబావి సికింద్రాబాదు	బోలాశంకర భజనమందిరంవద్ద
5-1-56	గురువారము	సుల్తానుబజారు హైద్రాబాదు	కృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయం
6-1-56	శుక్రవారము	ఆలగడ్డ బావి సికింద్రాబాదు	సిద్ధాశ్రమంవద్ద
7-1-56	శనివారము	సీతాఫలమండి సికింద్రాబాదు.	గాంధీ చౌక్
8-1-56	ఆదివారము	ఏటకిబస్తీ సికింద్రాబాదు	పికెట్టు ఆంజనేయ సమాజము
9-1-56	సోమవారము	హిమాయత్‌నగరం హైద్రాబాదు	శ్రీ శ్రీనివాసమంది [illegible]
10-1-56	మంగళవారము	గౌలీపురం దర్వాజా ,,	శ్రీ [illegible] చంద్రస్వామిసన్నిధి
11-1-56	బుధవారము కింగ్స్‌వే, మహాత్మాగాంధిరోడ్ సికింద్రాబాదు		శ్రీలక్ష్మీనారాయణ మందిరమున జరిగెను.

11-1-56 వ తేదీ మధ్యాహ్నం గం. 2-0 ల నుండి గం. 5-0 ల [illegible] అంతరిసేవను సమష్టిగా పారాయణ గావించబడుచుండగా శ్రీవాసుదేవ ద్వాదశాక్షరితో [illegible] చివరకు పూర్ణాహుతిని అతివైభవముతో పెక్కువేలజనము జయజయధ్వానములు [illegible] చుండగా పూర్తిచేసిరి.

12-1-56 వ తేదీ ఉదయం 11 గంటలకు శ్రీ లక్ష్మీనారా [illegible] మునుండి హుస్సేన్ సాగరమునకు అవభృథస్నానమునకై గొప్పఉత్సవముతో బయలువెడలి [illegible] జరిపించిరి.

13-1-56 వ తేదీ గోదాకల్యాణం, 14 వ తేదీ తిరువాప్పైశాత్తుమరియు, 15 వ తేదీన 1500 మంది బీదలకు అన్నసంతర్పణ జరుపబడినది. 17 వ తేదీని తిరుమంత్రార్థశాత్తుమరైయును అత్యంత వైభవముతో జరుపబడెను.

ఇచ్చట లక్ష్మీనారాయణ మందిరములో విచ్చేసియున్న శ్రీ శ్రీ శ్రీ [illegible] ముకు చెందిన చిరంజీవులు పి. రామలక్ష్మి, పి. హరికుమారి, యస్. శైవాధీశం [illegible] గల బాలికారత్నములు శ్రీ వారణాసి వెంకటనారాయణ శాస్త్రిలుగారిచే [illegible] అత్యంత శ్రావ్యముగాను, ఆకర్షకముగాను ప్రదర్శించి పెక్కువేలమంది ప్రజలను ఆకర్షించిరి.

యజ్ఞాచార్య చిలకమర్రి శ్రీనివాసాచార్యులు గారు, సముద్రాల నరసింహాచార్యులుగారు, శేషం రత్నమాచార్యులుగారు, కుంతీపురం జగన్నాథాచార్యులుగారు మున్నగువారు చాలఉత్సాహముతో పాల్గొని పనిచేసిరి.

ఒకరోజున శ్రీమాన్ కుంతీపురం జగన్నాథాచార్యులుగారి ఆహ్వానముపై శ్రీ జియ్యర్‌స్వామివారు డబ్బీపురం విచ్చేసి ప్రచారమొనర్చిరి.

శ్రీ యతిరాజ సేవామహిళామండలస్థాపన శుక్రవారోత్సవములు ప్రారంభము.

హైదరాబాదులో శీతారాంబాగ్‌లోను, వంగలకల్ మొట్టులో శ్రీకొండసల్ల ఆండాళమ్మగారి ప్రోత్సాహంతో శ్రీరామచంద్ర దేవాలయములోను, గౌలీగూడెంలో అప్పారావు దంపతుల ప్రోత్సాహముతోను శ్రీ యతిరాజసేవా మహిళామండలులు స్థాపించబడినవి. ఈ పై అన్నిస్థలములలోను శ్రీ జియ్యర్‌స్వామివారును, శ్రీ ఉ. వే. శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యులుగారున్ను విచ్చేసి శుక్రవారోత్సవములను ప్రారంభింపజేసిరి. క్రమముగా ఈ శాఖలు అభివృద్ధి నొందగలవని ఆశింపబడుచున్నవి.

సికింద్రాబాదులో శ్రీ ఉ. వే. శ్రీమాన్ ప్యార్లకపురి బట్టరు శ్రీరామాచార్యులువారి ప్రోత్సాహమున యిమాంబావుడి సత్రములోను, శ్రీ రంగనాయకులువారి కోవిలలోను, శ్రీమాన్ దేశంశెట్టి ఆళవందారయ్యగారి ప్రోత్సాహముతో కోనేరువీథిలోని, శ్రీరామానుజ సిద్ధాంత ప్రచారకసంఘ కార్యాలయములోను, శ్రీమాన్ రాజబహద్దూర్‌వారి ప్రోత్సాహముతో శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయములోను శుక్రవారోత్సవములు ఏర్పాటు చేయబడి ఉత్సాహముగా జరిపించబడుచున్నవి.

సికింద్రాబాదులో మన సంఘ ప్రచారములో శ్రీ లక్ష్మీనారాయణ కోవిలలోని శ్రీమాన్ దేవనాయకాచార్యులవారును, శ్రీ అధికారి స్వామివారున్ను, శ్రీమాన్ జి. సూర్యనారాయణగారు, శ్రీమాన్ ఆనందరావుగారు కోళయ్యగారు, నారాయణగారు, మున్నగుప్రముఖులున్ను, మరియు శ్రీమాన్ ము. గోవిందరాజయ్యంగారు, కం. వెం. నరసింహాచార్యులుగారు, దే. ఆళవందారయ్యనాయుడుగారు మున్నగు ప్రముఖులు చాలగట్టుపడి పనిచేసిరి.

బందరు శ్రీ యతిరాజ సేవామహిళామండలివారి

ధనుర్మాస మహోత్సవసందర్భమున తీసిన ఫొటో



బందరు.- శ్రీ యతిరాజ సేవామహిళామండలి వారు ఈ సంవత్సరము ధనుర్మాసమున తిరుప్పావు కాలక్షేపమునకు సేలం శ్రీ కాండ్యూరి లక్ష్మమ్మగారిని పిలిపించి. ఈ సంఘమునందు నెలరోజులు వారిచే తిరుప్పావు కాలక్షేపము చెప్పించిరి. నెలరోజులు కాలక్షేపము బందరు గొడుగు పేట నల్లగస్తా వేణుగోపాలస్వామి కోవెలయందు జరిగినది. అనేక విశేషార్థములతో తిరుప్పావును ఉపన్యాసరూపకముగా కడుసులభశైలిలో సాయించిరి. వారికి నెలదినములైన తర్వాత మహావైభవముగా చాత్తుమొరజరిపి. ఆ రోజున సన్మానపత్రము నూరు రూపాయలు ఆమెకు సంఘమువారు సమర్పించిరి.

శ్రీ వైష్ణవ స్వాములకు

ముఖ్యగమనిక

గోదావరి పుష్కరసందర్భములో రాజమండ్రికి వేంచేయు శ్రీ వైష్ణవస్వాములకు, వారి కుటుంబము లకు ఉచితముగా బసలు, సాపాటులు, వలయు సౌకర్యములు శ్రీ విశిష్టాద్వైత పరిచారక సంఘమువారు (రాజమండ్రిశాఖ) ఏర్పాటుచేయుచున్నారు.

వివరములకు:—

శ్రీమాన్ డాక్టరు సి. కృష్ణమాచార్యులు గారు.
కార్యదర్శి, శ్రీ విశిష్టాద్వైతపరిచారకసంఘము
4-27 వైగాసింరోడ్డు, రాజమండ్రి, తూ. గో. జి.

కట్నములు

పెంజండ్ర గ్రామం శ్రీ శృంగవరపు చంద్రమ్మ గారు మన సంఘమునకు పారితోషికముగా సమర్పించినది. రు. 2-0-0 లు.

శ్రీమాన్ తై. కం. రంగరామానుజా చార్యులు గారు, విశాఖపట్నం నుండి ధనుర్మాస మహోత్సవ సందర్భమున రు. 6-0-0 న్నూ, హరేరామక్రతు చాత్తుముగైసందర్భమున రు. 6-0-0 లున్నూ మన సంఘమునకు సమర్పించిరి. మొత్తం రు. 12-0-0 లు.

శ్రీమాన్ పురాణం శేషాచార్యులు గారు వారి కుమార్తె చి॥ సౌ॥ విజయలక్ష్మి 28-3-56 వివాహ సందర్భమున సంఘమునకు సమర్పించినది. రు. 2-0-0 లు.

యర్రబోయినపల్లి కాపురస్థులు శ్రీ న.చ. తిరువేంగళా చార్యులవారి పుత్రిక చి॥ సౌ॥ సూర్యకాంతంను ఇల్లాడ వాస్తవ్యులు శ్రీ ముకుంపై లక్ష్మీనరసింహాచార్యులు గారి ద్వితీయ పుత్రుడు చి॥ జగన్నాథాచార్యులు గార్కి యిచ్చి వివాహము జరిపిన సందర్భమున మన సంఘమునకు కన్యాదాత, ప్రతిగృహీతలు సమర్పించినది. రు 4-0-0లు.

బందరు కోజ్జిలిపేట వాస్తవ్యులు శ్రీ కొకిరపర్తి లక్ష్మీనరసింహారావుగారి ద్వితీయకుమారుడు చి॥నాగేశ్వరరావుకు 14-3-56న వివాహము జరపించిన సందర్భమున మన సంఘమునకు శ్రీ నండిపాటి రామయ్యగారి ద్వారా సమర్పించినది. రు. 5-0-0 లు.

శ్రీమాన్ కోటా మనవాళయ్యగారు 23-4-56న నెం. 6 సుబ్రమణ్యంలైను, దేవరాజ మొదలివీధిలోని వారి స్వగృహప్రవేశ సందర్భమున మన సంఘకట్నముగా సమర్పించినది. రు. 5-0-0 లు.

నూజివీడు వాస్తవ్యులు గోలి శెట్టి కనకవల్లితాయారమ్మగారి కుమార్తె శ్రీ ఆచంట రామారత్నం గార్కి శ్రీమంతము జరిపిన సందర్భమున సంఘకట్నం 2-0-0లు.

రహితాపురం కా. శ్రీ న. చ. వెం. న్య. రామకృష్ణమాచార్యులుగారి పుత్రిక చి॥ సౌ॥ అప్పలనరసమ్మను అన పర్తి కాపురస్థులు శ్రీమాన్ చిలకమర్రి రామచంద్రాచార్యులుగారి జ్యేష్ఠకుమారుడు చి॥ వెంకట రామ లక్ష్మీనరసింహాచార్యులుగార్కి యిచ్చి 15-4-56న వివాహము జరిగినసందర్భమున సంఘమునకు సమర్పించినది. రు5-0-0.

బొమ్మేపల్లి:- శ్రీమాన్ ఉప్పలి వెంకట రామానుజాచార్యులుగారు సత్యనారాయణ వ్రతసందర్భమున సంఘమునకు సమర్పించినది. రు. 2-0-0 లు.

శ్రీమాన్ గోపుశేషావతారంగారి ద్వితీయపుత్రుడు చి॥మారుతీమోహన్ ఆర్యాభూషణ మానవూ, [illegible] మురళీకృష్ణార్యకు అక్షరాభ్యాసము సందర్భమున తాము దంపతులు 78 దివ్యదేశములు సేవించి వచ్చినసందర్భ మున సంఘమునకు సమర్పించినది. రు. 10-0-0 లు.

శ్రీ వెంకట గోపాలం నాయుడుగారి [illegible] వివాహసందర్భమున. రు. 5-0-0 లు.

శ్రీ నేరెళ్ళ జగన్నాథం గుప్తగారు [illegible] వాస్తవ్యులు శ్రీ త్రిదండి రామానుజ జీయర్‌స్వామివారి [illegible] నిమిత్తం పంపినది. రు. 5-0-0 లు.

శ్రీ గుండ్ల [illegible] చి॥ శ్రీ [illegible] వెంకటసుబ్బయ్యగారి [illegible] కల్యాణమునకు 22-4-56 వివాహసందర్భమున రు 2-0-0.

[illegible] 5-5-56 తేది శ్రీ [illegible] రామానుజ నాయుడుగారు [తమయొక్క ప్రథమ పుత్రిక] సౌ॥ సౌ॥ అండాళ్ తాయారమ్మను శ్రీ వి. వెంకటేశ్వర్లుగారి ప్రథమ పుత్రుడు చి॥ ఆదినారాయణగారి కిచ్చి కన్యాదానము చేసిన సందర్భములోనూ [illegible] [illegible] శ్రీ అగ్రయ్యగారు [illegible] పుత్రిక చి॥సౌ॥ సీతాతాయారమ్మను [illegible] వెంకట గోపాల [illegible] ప్రథమ పుత్రుడు [illegible] కన్యాదానము చేసిన సందర్భములో కన్యాప్రతిగ్రహీత లిద్దరును మనసంఘమునకిచ్చినది. రు. 10-0-0 లు.

వీరందరికి శ్రియఃపతి సర్వదా కాపాడుగాక.

శ్రీరామాయణ తిథులు	0-2-0
రామాయణ గానము(వం. రంగాచార్యవిరచితం)	2-0-0
గోదాకళ్యాణము శ్లోకములు తాత్పర్యము	0-6-0
బ్రాహ్మణుల నేరమేమి	0-1-0
జీవాత్మతత్వము	0-1-0
బ్రహ్మకపాల శ్రాద్ధానంతరపిండప్రదాన విధానము	0-2-0
బదరీమహాత్మ్యము	0-4-0
బదరీమహాత్మ్యవైభవము ఆంధ్రానువాదము	0-8-0
విభీషణశరణాగతి (మందరవ్యాఖ్యానముతో)	3-0-0
శ్రీరామానుజచరిత్ర	0-2-0
రామానుజ గురువరణము	0-12-0
శ్రీవాసుదాస జీవిత నాటకము	1-0-0
భక్తరక్షు గాథ	0-6-0
[illegible] ప్రమశతకము	0-4-0
కుమారీహితచర్య	0-4-0
గురుపూజా విధానము	0-8-0
శ్రీవాసుదాసుస్తవము	0-8-0
శ్రీహరినామ మహిమామాలికము (తెలుగుతాత్పర్యముతో)	0-2-0
గోవింద దామోదర స్తోత్ర (తెలుగుతాత్పర్యముతో)	0-2-0
సతీహితచర్య	0-8-0
గోదాచతుశ్శ్లోకి 0-2-0 [illegible]	0-2-0
శ్రీభగవద్గీతాశ్లోకములు [illegible]	0-12-0
తిరుప్పావై [illegible]	[illegible]
స్తుతిమాలిక	0-8-0
శ్రీమంగళాద్రి నృసింహ [illegible]	[illegible]
సప్తఋషి [illegible]	0-2-0
* శ్రీవచనభూషణం [illegible]	1-8-0
* శ్రీవిష్ణుపురాణం (సంస్కృత మూలం)	3-0-0

సంస్కృత గ్రంథములు

కొండూరి విద్వాన్ రామానుజాచార్యులవారివిరచితములు

శ్రీవిశిష్టాద్వైతవైభవము(తాత్పర్యముతో)	1-0-0
హనుమద్వైభవము	0-8-0
రంగరాజ వైభవము	0-6-0
రంగనాయకీ వైభవము	0-6-0
శ్రీవిష్ణుపాదాది కేశాంతస్తుతి	0-2-0
సుదర్శన వైభవము	0-4-0

శ్రీమాజా భట్టరు అప్పలాచార్యులవారి విరచితములు

వేదాచారనిర్ణయము ౦-8-౦ ఆరషాదారవిచారిణీ ౦-6-౦

పటములు

మూడురంగులలో, చాల అందమైనవి.

స్వరూపములు (తెంగల తిరుమణికాప్పు లేక వడగల తిరుమణికాప్పు, శంఖుచక్రములు - గరుడ హనుమ ద్విశిష్టములు)

22అం. 8అం. 0-12-0 20అం. 8అం. 0-8-0

10అం. 4అం. 0-2-0

రామానుజ	14అం. 10అం.
ఆండాళ్	,,
మణవాళమామునులు	,,
యతిరాజసంపత్కుమారులు	,,
వేదాంతదేశికులు	,,
నమ్మాళ్వారులు	,,
శ్రీకృష్ణపారథ్యం	,,
శేషశాయి (రంగమన్నారు)	,,
గరుడాళ్వారు-గోదాసహిత శ్రీరంగనాయకులు	,,

పై 9 పటములలో ఏ ఒక్కటైనను 0-4-0

కాగితపు పటములు—చాల అందమైనవి.

గోదాదేవి	0-1-0	వేదాంతదేశికులు	0-1-0
నమ్మాళ్వార్లు	0-1-0	మణవాళమామునులు	0-1-0
యతిరాజులు	0-1-	శ్రీ వెంకటేశ్వరులు	0-1-0
బదరీపంచాయతనం			0-3-0

వహా:— ఒకరూపాయిలోపు పుస్తకములు వి.పి.పి. గా పంపబడవు. ముందుగనే సొమ్ము పంపినచో మాత్రమే బుక్కుపోస్టుగా పంపబడును. ఒకేపర్యాయము ఐదు రూపాయలకు మించిన ఖరీదుగల పుస్తకములు తెప్పించుకొను వారలకు రూపాయి 1కి రెండణాల వంతునను; ఒకే పర్యాయము పది రూపాయలకు మించిన ఖరీదుగల పుస్తకములు తెప్పించుకొను వారలకు రూపాయి ఒక్కంటికి నాలుగణాల వంతునను కమీషను ఇవ్వబడును (* ఈచిహ్నము గల వానికి కమీషను [illegible]) తెప్పించుకొనువారే పోస్టుఖర్చులు, ప్యాకింగు ఖర్చులు భరించవలయును

హిందూదేశము

ఆధ్యాత్మికదృష్టిగల శాంతిదేశము

గనుకనే హిందూదేశమున హత్యలు దొంగతనములు ఇతర దేశములయందు కంటెను తక్కువ.

100,000	ఒకలక్షమందిలో	1,407	నేరస్థులు	అమెరికాలో
,,	,,	980	,,	యునైటెడ్ కింగుడంలో
,,	,,	320	,,	ఫ్రాన్సులో
,,	,,	285	,,	సిలోనులో
,,	,,	154	,,	హిందూదేశములో

సా ర్వ నే ర ము లు

,,	,,	3-7	ఫ్రాన్సులో
,,	,,	5-9	సిలోనులో
,,	,,	4-2	అమెరికాలో
,,	,,	2-7	హిందూదేశములో

పె ద్ద దొం గ త న ము లు

,,	,,	364	అమెరికాలో
,,	,,	171	యునైటెడ్ కింగుడంలో
,,	,,	41	హిందూదేశములో

శ్రీమాన్ కవిరత్న గుదిమెళ్ళ రామానుజాచార్యులవారి

ప ద్య కా వ్య ము లు

శరద్రాత్రి	1- 0-0
మురళీధర విలాసము	0-12-0
విద్యా విలాసము	1- 0-0
మాండవి	0-12-0
శబరి (ద్వితీయ ముద్రణ)	0-12-0
ఋష్యమూకము	0-12-0
పండిత గోష్ఠి	1- 0-0
గీతా సందేశము	0- 8-0
చరమార్థదీపిక	0- 4-0
యతిరాజ విజయము (బుఱ్ఱకథ)	0- 4-0
బదరీయాత్ర (బుఱ్ఱకథ)	0- 2-0
సురప్రభ (నాటకం)	0- 8-0
శ్రీ కాకుళస్వామి శతకం	0- 4-0
శ్రీ చెయ్యూర్ స్వామివారి అష్టోత్తర శతనామావళి స్తోత్రం	0- 2-0
ద్వయమంత్రార్థము	0- 4-0
మధురగీతి	0- 4-0
పల్లాండు వైభవము	0- 8-0
[illegible]	0- 4-0

Regd. No. A. 195.
BHAKTINIVEDANA Nadigaddapalem, (Via) Tsunduru. Guntur Dt.

శ్రీమాన్ [illegible]

Tirupati P.O.

Printed, Edited and Published by Sreeman T. K. Gopalacharyulu
at Sriman Press, Nadigaddapalem, Tsunduru P. O.

భక్తినివేదన

★ (వేదాంతపత్రిక) ★






దుర్ముఖి జ్యేష్ఠమాసము | సంపుటి ౯ సంచిక 3

సంపాదకులు:— టి. కె. గోపాలాచార్యులు.

సాలుచందా రూ 5-0-0.



శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము.

శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరుపోస్టు — గుంటూరుజిల్లా.

—♦ మావద్ద దొరకు గ్రంథములు వగైరాలు ♦—

చిన్న స్తోత్రపాఠములు.	0-4-
ముకుందమాల (మూలం)	0-2-0
స్తోత్రరత్నము ,,	0-2-0
శుక్రవారోత్సవము	0-2-0
శ్రీలక్ష్మీస్తవము (తాత్పర్యముతో)	0-2-0
ప్రాతర్నిత్యానుసంధేయము (మూలం)	0-1-0
శ్రీవిష్ణుసహస్రనామవైభవము	0-3-0
శ్రీవిష్ణుసహస్రనామస్తోత్రము	0-2-0
శ్రీవిష్ణుసహస్రనామావళి (శ్రీకృష్ణ, రామ, లక్ష్మి, అష్టోత్తర శతనామములతో సహా)	0-3-0
రామాష్టోత్తరశతనామావళి	0-2-0
కృష్ణాష్టోత్తర శతనామావళి	0-2-0
లక్ష్మి అష్టోత్తరశతనామావళి	0-2-0
గోదాష్టోత్తర శతనామావళి	0-2-0
శఠకోపాష్టోత్తర శతనామావళి	0-2-0
రామానుజాష్టోత్తర శతనామావళి	0-2-0
యతిరాజస్తోత్రము మూలము	0-1-0
,, ,, అర్థంతో	0-4-0
గోదా చతుశ్శ్లోకి టీకాతాత్పర్యము	0-2-0
అష్టశ్లోకి టీకాతాత్పర్యము	0-4-0
రామానుజకీర్తనలు	2-0-0
శ్రీయతిరాజకీర్తనలు	0-4-0
ప్రపన్న సంధ్యానుష్ఠానము	0-2-0
సంధ్యావందనము - త్రికాలములది (శ్రీకృష్ణయజుర్వేదీయము)	0-1-0
గురుపరంపరా	0-2-0
ప్రపన్న తిరువారాధన క్రమము పెద్దది	0-4-0
,, ,, చిన్నది	0-2-0
భగవద్గీత తాత్పర్యముతో	1-8-0
గీతాప్రశ్నోత్తరావళి ఒకటవ భాగము	1-0-0
,, రెండవ భాగము	1-0-0
గీతోపదేశ సారము-(ప్రముఖవ్యాసములు)	1-8-0

గీతార్థసంగ్రహము తాత్పర్యముతో	0-2-0
నూటయెనిమిది దివ్యతిరుపతులు	0-1-0
పూర్ణ శంగోలం	0-8-0
తిరుప్పల్లాండు	0-8-0
* పెద్దనిత్యాను సంధేయము	8-0-0
* పెద్దనిత్యాను సంధానము (టీకాతాత్పర్యములతో)	10-0-0
* చిన్న నిత్యానుసంధానం (తిరుప్పావై)	0-4-0
* తిరువాయిమొళ్ళిమూలం	2-0-0
* తిరువాయిమొళ్ళి టీకాతాత్పర్యం	10-0-0
శఠకోపగీతామృతము (ఆంధ్రపద్యములు)	1-2-0
తిరుప్పావై టీకాతాత్పర్యముతో	0-10-0
ముముక్షుపడి (మూలం)	0-2-0
ముముక్షుప్పడి (ఆంధ్రానువాదంతో సహా)	1-4-0
సారసంగ్రహము ,, ,,	0-6-0
తనిప్రణవము ,, ,,	0-8-0
నిగమనప్పడి ,, ,,	0-8-0
అర్థపంచకము ,, ,,	0-12-0
శ్రీమన్మంత్రత్రయార్థ వివరణము	0-12-0
* ఆచార్యసూక్తిముక్తావళి	4-0-0
సంహితలు	
శ్రీపురుషోత్తమ సంహిత	
శ్రీపరమపురుష సంహిత	2-0-0
కపింజల సంహిత	2-0-0
సప్తగాథావ్యాఖ్యానము	1-2-0
శ్రీమద్రామానుజీయము	1-0-0
తత్త్వనిర్ణయము	0-8-0
కృష్ణకథా రహస్యము	0-6-0
గోష్ఠాల దండకము	0-4-0
శ్రీరామ తత్త్వము-మానవతత్త్వము	0-2-0
పండిత ఉపన్యాససార సంగ్రహము	0-2-0
పూర్వమీమాంసా దర్శనము	0-2-0

శ్రీహయవదన! ప్రసీద

శ్రీభగవద్రామానుజ-నవరత్నమాల

రచయిత :- కవిరత్న

శ్రీమాన్ గుదిమెళ్ళ రామానుజాచార్యులు, ముక్తిపల్లి అగ్రహారము.

జయ పాషండ మహీజదావదహనా! చార్వాక శైలాశనీ!
జయ బౌద్ధాంధ్యనిరాసవాసరమణీ! జైనేభకంఠీరవా!
జయ మాయామతవాది భోగిగరుడా! శ్రౌతాంతచూడామణీ
జయ శ్రీరంగజయ ధ్వజా! మునిబిడౌజా స్వామి! రామానుజా!.

పాషండ ద్రుమషండ దావదహన ప్రఖ్యాతి నార్జించి శ్రీ
ఘోషా నాయక రంగరాజ పదపద్మోపాంత దాసుండవై
కాషాయాంబరధారివై త్రిజగతీ కళ్యాణసంధాయివై
శేషాంశాప్తి జగద్గురుండ వగునిన్ సేవింతు రామానుజా! 2

శ్రీవైకుంఠమునందు స్వామి కరుణాసింధుండు కాననగలిన్
జీవుల్ దుఃఖము నొందు చుండఁగని లోఁ జింతింపఁ దచ్ఛాంతికై
నీవా నాడు త్రిపాద్విభూతి పదవీని శ్రేణికా మార్గమున్
దేవా! చూపితివంట నీ మహిమ నెంతే స్తోంతు రామానుజా 3

అవతారంబును దాల్చి భూతపురిలో నానూరివారింటఁ గే
శవసూనుండన తంజమాంబసుతితో సంసారమందుండి యా
దవు "గప్యాసము పుండరీకమ" ను వాదంబంగు నిర్జించి కాం
చనె శ్రీయామునకుం జిత్రాంగులిరహస్యార్థంబు రామానుజా 4

వరదాజ్ఞన్ మధురాంతకంబున మహాపూర్ణుండు పూర్వార్యుఁడా
దగ మేపారఁగఁ దప్తముద్ర తిరుమంత్రంబీయ ధన్యుండవై
గురుతాపీఠిక నెక్కి దాశరథినిన్ గూరేశునిన్ యాదవున్
గరుణన్ శిష్యులు గాగ నేలితి నమస్కారంబు రామానుజా 5

శ్రీరంగాలయ పాలనంబు గొని గోష్ఠీపూర్ణ మంత్రార్థమున్
ధారాళంబుగ లోకులందఱు వినన్ ద్యాగంబు గావించి దు
ర్వారప్రజ్ఞుఁడు యజ్ఞమూర్తి యెదురై వాదింపనోడించి పెం
పారన్ వానికొసంగి నావటగ చక్రాంకంబు రామానుజా 6

శ్రీశేషాచల మేగి రామచరిత శ్రీమద్రహస్యార్థమున్
శ్రీశైలేశ కృపాకటాక్షకలనన్ సేవించి "శ్రీభాష్యమున్"
దేశఖ్యాతిగ దెల్పి 'సంగ్రహమునన్' 'దీపంబునా' 'సారమున్'
ధీశక్తిన్ రచియించినావట శ్రుతుల్ దీపింప రామానుజా 7

ఆపై దిగ్విజయంబు సేయఁగ విశిష్టాద్వైత సిద్ధాంతమున్
స్థాపింపన్ బహుదేశముల్ గని ధనుర్దాసున్ గటాక్షించి ఢి
ల్లీపృథ్వీపతి పుత్రికారతి కళాలీలాత్మ సంపత్సుతున్
మా పుత్రా! యనిపిల్చినట్టి నిను సన్మానింతు రామానుజా 8

మీ కాషాయము, మీ త్రిదండమును, మీ స్మేరాంకురాస్యంబు మీ
శ్రీ కాంతాంఘ్రి సరోజదాస్యమును, మీ శ్రీభాష్యవైదుష్యమున్
మీ కళ్యాణగుణ ప్రభావమును స్వామీ! లక్ష్మణాచార్య! యిం
దాకల్పాంతము నిత్యమంగళము నిత్యశ్రీగ వర్ధిల్లుతన్. 9

[ఈ పద్యములు బందరు శ్రీ విశిష్టాద్వైత సిద్ధాంతప్రవర్తక సంఘమువారి ప్రోత్సాహముచే 10-4-56 తేదీ నాడు రచింపబడినవి.]

శ్రీమతే రామానుజాయనమః.

బదరి నారాయణ మందలి

శ్రీ శ్రీనివాస రామానుజస్వామివార్ల కైంకర్య ప్రకటన.

శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘ కార్యాలయము:- శ్రీవాసుదాసాశ్రమము నడిగడ్డపాలెం.
(వయా) చుండూరు, గుంటూరు జిల్లా.

బదరి నారాయణమున శ్రీ శ్రీనివాస రామానుజస్వామివారి ఆరాధనా కైంకర్యము **12-5-56** తేదీ నుండి ప్రారంభము. ఇందునిమిత్తమై శ్రీ శ్రీ శ్రీ శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారు బదరి నారాయణమునకు వేంచేసి యున్నారు.

శ్రీ శ్రీనివాస రామానుజ స్వామివార్ల తాత్కాలిక శాశ్వత అర్చనారాధన కైంకర్యములకై విరాళముల సమర్పింపదలచిన వారందరును శ్రీ శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామిపేరుననే బదరి నారాయణము. గార్వాలుజిల్లా అను చిరునామాకే పంపవచ్చును. మణి ఆర్డరు కూపనులో తమపేరు, గోత్రము, మిగత వివరములను విశదముగ తెలుపవలసినది.

మరియు, దాతల సౌకర్యార్థమై ఋషీకేశములో శ్రీ శ్రీ శ్రీ జీయర్ స్వామిపేరున "ది నేషనల్ బ్యాంకు ఆఫ్ లాహోర్" అను బ్యాంకిలో ఖాతా ఏర్పాటు చేయబడినది. చెక్కులు, హుండీలు పంపువారు ఆ బ్యాంకికి శ్రీ జీయర్ స్వామివారిపేరున పంపవచ్చును. వారికి బ్యాంకి రశీదున్ను, బ్యాంకినుండి మాకు సమాచారము అందిన వెంటనే మా నద్దనుండి రశీదున్ను మీకు పంపబడును. నిరుడు సంవత్సరమున విరాళమిచ్చినవారి కందరకును ప్రసాదము పోష్టుద్వారా పంపబడినది ఎవరికైన అందనిచో దయయుంచి మాకు తెలిపినచో తిరిగిపంపగలము ఈ సంవత్సరము పూజలు జరిగినపిమ్మట ప్రసాదములను పంపగలము.

మఱియొక విషయము.

బదరి నారాయణములో పిండప్రదానములు చేయించుటను గురించి చాలమంది అడుగుచున్నారు. ప్రత్యేక ఉత్తరముల వ్రాయుటకు వీలుకలుగుట లేదు. గాన పత్రికా ముఖమున తెలిపిన ఈ సమాధానమునే సర్వులందరు స్వీకరింతురుగాక యని కోరుచున్నాము. బదరి నారాయణమున పితృల నుద్దేశించి పిండప్రదానము జరుపించుట అత్యంత ముఖ్యము. ఇది శాస్త్రసిద్ధము. శిష్టాచారమునైయున్నది. దీనిని స్వయముగ సుమారులే జరుపవలయును. సంతాన విహీనులకును, లేక, ఉన్నను వారు స్వయముగ బదరి నారాయణమునకు వచ్చుటకు వీలులేని పరిస్థితులలోను మాత్రము ఋత్విజులచే చేయించవచ్చును.

ఏ కారణముచేతనేమి, ఇతరులచే పిండప్రదానము జరిగించినను, తిరిగి తాము స్వయముగ బదరి నారాయణమునకు వెళ్ళుట తటస్థించినచో అపుడు తాము స్వయముగ తిర్గి తమ పితరులకు పిండప్రదానమును జరుపించవచ్చును.

ఈ సంఘముద్వారా పిండప్రదానమును జరిపించకోరినవారు ముందుగనే రూ. 25-0-0 లను, పూర్తివివరములతో పంపవలసియుండును. బదరి నారాయణమున శ్రీ శ్రీనివాస రామానుజ స్వామివారి సన్నిధియందున్న శ్రీవైష్ణవులచే ఈ పిండప్రదానము జరిపించబడును. శ్రీ శ్రీనివాస రామానుజ స్వామివార్ల సహస్రనామార్చన, భోగము, ప్రసాదము కైంకర్యపరులకు. కొద్దిమంది స్వాములకు తదీయారాధన జరుపబడి పంపబడును. తదీయారాధన విశేషముగా జరుపబడవలెనన్నను. తిరువాయిమొళి సేవకాలము జరుపబడవలెనన్నను. అధికఖర్చును భరించవలసియుండును.

ప్రశ్నసములు

(మన్మథ అధిక భాద్రపదమాస సంచిక తరువాయి)

చార్వాకమత ఖండనము

శ్రీ వి. ప్ర. సం. ప్రధానకార్యదర్శి శ్రీమాన్ కె. కం. గోపాలాచార్యులు గారు.

అనుమానము ప్రమాణమనకతీరదు

ఏలన:—1. వ్యాప్తి జ్ఞానమునకు కారణము వహ్ని ధూమముల యొక్క ప్రత్యక్షము కాదు. వాటికి గల కార్యకారణభావమే ఏది యున్నచో నేది యుండునో, ఏది లేనిచో నేది యుండదో యా రెండింటికిని కార్యకారణ భావముండును. నిప్పు ఉన్ననే పొగయుండును కాని నిప్పులేనిచో పొగ యుండదుగాన నిప్పు కారణమున్ను పొగ కార్యమున్ను అగుచున్నది, ఇట్లైనది నిఖిలాగ్నులును నిఖిల ధూమములును కంఠోక్తిగా చెప్పించవలెననెడు నిర్బంధము లేదు.

2. 'అనుమానము-ప్రమాణము కాదు' అనెడు ప్రతిజ్ఞను నిర్వహించుటకు కారణము కలదా? లేదా? లేదందువా? ప్రతిజ్ఞ ప్రతిజ్ఞయేక నేరదు. కలదందువా? అనుమానమునకు ప్రామాణ్యము నంగీకరించినట్లే, పక్ష—సాధ్య హేతు నిర్దేశము లే గదా అనుమానమునకు ప్రధానాంగములు—

3. ఒకని మాటవలన నాని అభిప్రాయము నీకు విరుద్ధముగా నున్నదనియో అనుకూలముగా నున్నదనియో నిశ్చయించుకొనుచున్నావుగదా! ఇందు మూలమున కార్యముచే కారణము నూహించుకొనుచున్నట్లు కాలేదా? అర్థము నెఱింగి గదా ఒకడు శబ్దములను ప్రయోగించును. దానిచే శబ్ద ప్రయోగములో నర్థజ్ఞానము కారణమగుచున్నది గదా! ఇది యనుమానము కాదా?

4. కుండ కనుపించుటలేదు కావున కుండ లేదు'' అనుటచే ననుపలబ్ధిహేతుకమగు ననుమానము నంగీకరించినట్లగుచున్నది గదా! కుండ లేదనుటలో నదికనిపించకుండుట కారణముకదా!

ఇక ననుమానము నంగీకరించమనుట మాటకు మాత్రమే.

ఇట్లే శబ్దమునకును ప్రామాణ్యము నంగీకరించుచునేయున్నావు. నీవు ఉత్తర వార్తాపత్రికలచే నర్థమును నిర్ణయించుకొనుచున్నావు గదా! అది ఏ ప్రమాణముచేత? మీ సిద్ధాంతప్రవర్తకుడగు చార్వాకుడని నీకెట్లు తెలిసినది? అతడు లేకున్నను అతడు వ్రాసిన గ్రంథముల మూలమున నాయర్థములకు ప్రామాణ్యము నంగీకరించుచున్నావు గదా! ఇక శబ్దమునకు ప్రామాణ్యము నంగీకరించమనుట మాటకు మాత్రమేనా?

జీవసద్భావసమర్థనము

ప్రవృత్తికి సాధనము ఇష్టసాధనతా జ్ఞానము. ఈ వస్తువు లేక యూపని, నాయభీష్టమును నెరవేర్చును అని యెఱింగిన గాని ఆవస్తువునకు గాని ఆపనికిగాని మనమెందులకు ప్రవర్తింతుము? అప్పుడుపుట్టిన అప్పుడూడ తన తల్లిపాలను త్రాగుటకై పడుచు లేచుచు నెటికి నెటికి తనతల్లిపొదుగులో మూతిని పెట్టి పాలు త్రాగును. దానికి ఆ స్తన్యపానము తనయాకలిని తీర్చుటకు సాధనమను జ్ఞానము మునుముందుండవలెను గదా! లేనిచో సెలదానికై యంగప్రయత్నించును? ఈ

జ్ఞానము దానికెట్లు కలిగినది? ఈ జన్మలో ప్రత్యక్షాదులలో నేదైన నొకటి కారణమని ఎవ్వరైనను చెప్పగలరా? మరియేది? జన్మాంతరానుభవమే. జన్మాంతరమందలి యనుభవముచే గలిగిన సంస్కారము స్థిరమగునాత్మయందుండి జీవనాదృష్టముచే నుద్బుద్ధమై స్మృతిని కలిగించి ప్రవృత్తికి కారణమగుచున్నది. ఇట్లాత్మ కనాదిత్వమును నిత్యత్వమును సిద్ధించుచున్నవి. నీటిలో కరగిన ఉప్పును తెలిసికొనుటకు జిహ్వేంద్రియ మొక్కటియే కారణ మగునట్లు విశుద్ధమగు మనస్సొక్కటియే ఆత్మను చూచుటకు కారణమగుచున్నది. మనస్సునకట్టి యోగ్యత కలుగుటకు సాధనములు పతంజలి వ్రాసిన యోగశాస్త్రమున నెన్నియో కలవు. వాటినలవరచుకున్న యోగులు మన కాత్మాది పారలౌకిక పదార్థములన్నియు గలవని నిస్సంశయముగ చాటుచున్నారు. మనమా సాధనముల నలవరచుకొనిన మనముకూడ వాటిని చూడగలము.

కావుననే భారతము అశ్వమేధపర్వమునందలి పదిహేడవ అధ్యాయములో వ్యాస మహర్షి–

శ్లో॥ యథాంధకారే ఖద్యోతం లీయమానం తతస్తతః।
చక్షుష్మన్తః ప్రపశ్యన్తి తథాచ జ్ఞాన చక్షుషః॥
పశ్యన్త్యేవం విధం సిద్ధాః జీవం దివ్యేన చక్షుషా।
చ్యవన్తం జాయమానంచ యోనించాను ప్రవేశితమ్॥

అంధకారమున విలీనమైయుండు మిణుగురులను కనులు గలవారె ట్లచ్చటచ్చట చక్కగ గాంచుచున్నారో అట్లే జ్ఞాన నేత్రములకల సిద్ధులుకూడ తమ దివ్యనేత్రములతో శరీరమునుండి పోవుచున్నట్టియు, తిరిగి శరీరాంతమున ప్రవేశించుచున్నట్టియు జీవుని చక్కగా చూడగలుగుచున్నారు అని చెప్పెను.

ఇట్లే శ్రీకృష్ణభగవానుడు కూడ భగవద్గీతయందు పదిహేనవ అధ్యాయమున–

శ్లో॥ ఉత్క్రామన్తం స్థితం వాపి భుఞ్జానం వా గుణాన్వితం
విమూఢా నానుపశ్యన్తి, పశ్యన్తి జ్ఞానచక్షుషః।
శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః
గృహీత్వైతాని సంయాతి వాయుర్గంధానివాశయాత్

మూఢులు ఈ పాంచభౌతిక శరీరమునే ఆత్మగా దలంచుదురు. వారు సత్త్వాదిగుణములు గల దేహములో కలసియున్న ఈ ఆత్మను, శరీరమును విడుచునప్పుడుగాని, ఈ శరీరములో నున్నప్పుడుగాని, విషయముల ననుభవించునప్పుడుగాని ఈ శరీరముకంటె విలక్షణమైనదనియు, జ్ఞానస్వరూపమనియు, తెలుసుకొనజాలరు. అధ్యాత్మజ్ఞానము కలవారు మాత్రము తెలుసుకొనగలరు.

జీవుడు శరీరేంద్రియములను నియమించువాడై యున్నాడు. అతడు శరీరమును పొందునపుడు పూర్వశరీరమును విడిచిపోవునపుడు గాలి పుష్పాదులనుండి వాటి సుగంధములను పరిమళమును తీసుకొని పోవునట్లు ఈ శరీరమందలి ఇంద్రియములను భావసంస్కారములతో సహా తనతో తీసుకొనిపోవును. అని స్పష్టముగా సెలవిచ్చెను.

పరలోకములు గలవు.

పరలోకములు కలవని యుక్తులచే మన ప్రమాణ గ్రంథములయందు మనకు విశ్వాసము లేదుగాని పాశ్చాత్యులు వీటిని గూర్చి విశ్వసించి తగుసాధనములతో సమర్థించుచు పెక్కు గ్రంథములను ప్రకటించిరి. ఆ గ్రంథములతోనే మన మాసిద్ధాంతమును విశ్వసింతుము.

Dr James Thonson అనువాడు "The day after death" అను గ్రంథమునందు:– "పునర్జన్మ

సిద్ధాంతమనాది. ఇది భారతీయుల సొమ్ము. దీనిని వారినుండి ఈజిప్టుదేశస్థులును, వారినుండి గ్రీసు దేశస్థులును వారినుండి యూరోపియన్సును గ్రహించిరి.” అని వ్రాసెను.

Mrs Piper Lady అనునామె The New sevolution అని ఒక గ్రంథమును వ్రాసెను. అందు 12 వ పేజీలో—

“యూరప్పులో యుద్ధము వచ్చెను. అప్పుడు పరలోకములయందుండు ఆత్మలతో మాట్లాడు ఉపాయములు కనుగొనబడును.” అని వ్రాసెను.

ఇప్పుడవి అమెరికా యూరోప్ దేశములలో గలవు. ఆ పుస్తకమునందే 61, 62 పేజీలలో “ఆత్మ చేతిలో ప్రవేశించి ప్రామాణికములుగా మాట్లాడును” అని వ్రాసెను. The vision of Belshozor అను ఒక గ్రంథమున కేఫలిక్, భగవంతుని పాత్రలను మద్యపానమున కుపయోగించెను. అందుచే నాయొక్క మృత్యువు అచిర కాలములోనే కలుగునని ఒకచేయి గోడపై వ్రాసినట్లు వ్రాసెను.

C. Randal Edward అనునొక పాశ్చాత్య పండితుడు Fronter of the After Life అనునొక గ్రంథమును వ్రాసెను.

అందు 11 to 23 పేజీలలో—

నేను 23 సంవత్సరములనుండి రాత్రులయందు ఆత్మలతో మాట్లాడి నా యనుభవములను వ్రాయుచున్నాను. సూక్ష్మశరీరులగు ఆత్మలు పిలిచినతోడనే వెనుకటి స్థూలశరీరములతో వచ్చి మాట్లాడును. (లంకలో సీతకు అగ్నిపరీక్ష జరిగిన సందర్భములో బ్రహ్మాదులతోపాటు దశరథుడు స్వర్గమునుండి దివ్యశరీరముతో విమానములోవచ్చి శ్రీరామచంద్రునితో మాట్లాడెనని రామాయణములో కలదనిన మన నాగరికులు నవ్వుకొందురు. పాశ్చాత్యులది సత్యమని శిరసావహింతురు ఇది కాలమహిమ.)

Pondit Ramagopal Misra District Gollector gorakhpar 7 – 2 – 1930 వ తేదీ Sanathanist అనెడు పత్రికలో నిట్లు ప్రకటించెను.

A strange Proof of Rebirth—

“ఇది 3 నెలల క్రిందటివార్త పౌరారిలో రామచరణ మహారాజన్ యొక్క 2 సంవత్సరముల కుమారుడుప హారా గ్రామమువైపు పరిగెత్తుచుండెను. ఎందులకని ఆతనినడుగగా ఆ గ్రామములో గోపీబనియను దుకాణమున్నదనియు తాను దుకాణమునుండి సరుకులు తెచ్చుచుండగా పాముకరచి మరణించితిననియు తనకొకకొడుకు కూతురు భార్యయు గలరనియు, ఆ గ్రామములో తన యింట కొంతధనమును పూడ్చియుంచి తినని యుచెప్పెను. పరిక్షింపగా నివియన్నియు సత్యములయ్యెను.”

11-1-1837 రంగూన్ గెజిట్—

20-8-1934 న తేదీని దొంగలు District police Sopalintendedt ను చంపిరి. వెంటనే యాతడు పెగూ జిల్లాలో బర్మియా కుటుంబములో పుట్టెను. 3, 4 సంవత్సరముల వయస్సుననే ఆతడు న్యాయవిద్యా పారంగతుడయ్యెను. తన బంగాళాను చూపెను. తన స్నేహితుల పేరులను చెప్పెను. తన సమాధిని చూపెను. దొంగలు తనను చంపినరీతిని చెప్పెను.

కాశ్మీర ప్రాంతమున శాంతాదేవి చరిత్ర అధునాతనమేగదా! మన ప్రాంతీయులగు సుప్రసిద్ధ వక్త శ్రీయుత జొన్నలగడ్డ సత్యనారాయణగారు (Lechurer C. V. R. and S. V. R college విజయవాడ) ప్రత్యక్షముగా ఆమెను చూచి ఆమెతో మాట్లాడి వచ్చిన సంగతి అందరకు తెలిసినదే—

శ్రాద్ధములు

ఇట్లు శరీరముకంటె వేరుగా నిత్యమైన జీవు డొకడు కలడనియు, పరలోకము లున్నవనియు, వాటిని బోధించు శాస్త్రము ప్రమాణ మనియు నంగీకరించవలెను గాన ఆశాస్త్రోక్తవిధులన్నియు ననుష్ఠేయములేయనుట నిర్వివాదము. ఇక శ్రాద్ధముల విషయమై సంశయమేల?

శ్రాద్ధమనగా:-

ప్రేతాన్ పిత్రూంశ్చ నిర్దిశ్య భోజ్యం యత్ప్రియమాత్మనః
శ్రద్ధయా దీయతే యత్ర తచ్ఛ్రాద్ధం పరికీర్తితమ్ (భారతే)

శాస్త్రోక్తమైన పదార్థములలో తనకు మిక్కిలి ప్రియమైనవాటిని ప్రేతములను పితరులను ఉద్దేశించి శ్రద్ధతో నిచ్చుట సత్పాత్రమునకు సమర్పించుటయే శ్రాద్ధమనబడును.

వెనుకటి సమర్థనచే దేహముకంటె వేరుగా నొకయాత్మకలదని యంగీకరింపబడెను గాన నీయాత్మకు శరీర విమోచనానంతరము సంభవించు గతి విశేషములను విమర్శింతెము. అట్టి గతులీ యాత్మకు ముత్తెరంగుల బరంగుచున్నవి. అందు మొదటిది అర్చిరాదినా మోక్షప్రాప్తి. వారినుద్దేశించి పెట్టిన శ్రాద్ధముయొక్క ఫలము- పంపిన మనియార్డరు పుచ్చుకొనువాడు లేని యెడల తిరిగి పంపినవారికే చేరునట్లు -కర్తకేచేరును. పితృలోకము చంద్రలోకమున కుపరిభాగమున నుండు. పుణ్యాత్ములగు పితరులీ లోకమున దేవత్వమునుపొంది పుణ్యావసానమునరకు నుందురు. శ్రాద్ధములయందు వీరేయాహ్వానింపబడి వాయుశరీరములు ధరించి యలౌకిక శక్తితో విచ్చేసి భోక్తలగు బ్రాహ్మణులతో పాటుండి మధుమక్షికమువలె ఆహార సూక్ష్మాంశలను గ్రహింతురు. లోకమున పిశాచగ్రస్తులగువారు తమ శక్తికి మించిన యన్నమునుతినుట, నీరు ను త్రాగుట, పనులుచేయుట, మాటలాడుట మనము ప్రత్యక్షముగ చూచుచున్నాముగదా! అయిన వీరు పిశాచమువలె బహ్వాశనులు కారు. వీరికి దేవత్వము వచ్చునుగాన దేవతలవలె వీరును "న దేవా అశ్నన్తి న పిబన్తి ఏతదేవామృత సదృశం దృష్ట్వా తృప్యన్తి" దేవతలు తినరు త్రాగరు అమృతమువలె భోగ్యమగు దానిని చూచి తృప్తిని చెందుదురు. అని ఉపనిషత్తులలో చెప్పబడినట్లు చూచి ఆనందించునంతే గాని తిని తృప్తిచెందరు.

ఇక మూడవవారగు పాపాత్ముల [illegible] నరకమో యొక నీచజన్మము [illegible]. వీరేరూపము నందున్నారో దానికనుగుణమగు నాహారముగ మనమొసంగు పదార్థములను పరమాత్మ పరిణమింపజేసి చేరవేయుచుండును. విదేశములకంపిన ద్రవ్యమును [illegible] ఇక్కడ ఆదేశములోని నాణెములుగ మార్చబడి వారికందజేయబడుచుండునుగదా! ఈ విషయము దేవల స్మృతియందు-

శ్లో॥ దేవో యది పితా జాతః శుభకర్మానుయోగతః।
తస్యాన్నమమృతం భూత్వా దేవత్వేప్యనుగచ్ఛతి॥
గంధర్వే భోగరూపేణ పశుత్వే చ తృణం భవేత్।
శ్రాద్ధాన్నం వాయురూపేణ నాగత్వేప్యనుగచ్ఛతి॥
పానం భవతి యక్షత్వే రాక్షసత్వే తథామిషమ్।
దనుజత్వే తథా మద్యం ప్రేతత్వే రుధిరోదకమ్॥
మనుష్యత్వేన్నపానాది నానాభోగకరం భవేత్॥

పితరులు తాముచేసిన పుణ్యకర్మవలన దేవతలైనచో వారినుద్దేశించి మనచే నొసంగబడిన అన్నము అమృతమై వారికి [illegible] భోగ్యమగును.

అదియేగదా దేవతలకాహారము. శ్రాద్ధాన్నము వారు గంధర్వులైనచో భోగముగను, పశువులైనచో గడ్డిగను, పాములైనచో వాయురూపముగను యక్షులైనచో పానముగను, రాక్షసులైనచో మాంసముగను, దనుజులైనచో కల్లుసారాయిగను, ప్రేతలైనచో రక్తముగను, మనుష్యులేయైనచో అన్నము, పానము, వివిధభోగకరములుగను పరిణమింప జేయబడి వారికి అందచేయబడుచుండును–

బ్రాహ్మణుల కేల పెట్టవలెను?

– దివ్యపితరులు స్వయముగవచ్చి భుజింతురు. పై ప్రశ్న ఇతరజన్మల యందున్న పితరుల విషయమున సమంజసముగా యున్నది. ఉత్తరగాఫ మనియార్డరును ఆయా దేశమున దాఖలుచేసిననే చేరవలసిన స్థానమునకు చేరునట్లు ఇచ్చటను బ్రాహ్మణులకే పెట్టవలెనని శాస్త్రము విధించుచున్నది. భూమిపై దర్భలను పరచి వాటిపై పిండములనుంచి వాటిపై పుష్పములను తిలలను క్షీరము తేనె మొదలగు పదార్థములనుంచి అర్యమణాది పితృదేవతల నుద్దేశించిన మంత్రములనుచ్చరించి భగవద్వందనమును గావించుచున్నాము. ఈ మంత్రములవలన శరీరమునుండి పుట్టిన ఉష్ణశక్తియు, ఈ దర్భ మేళనవలన పుట్టిన విద్యుచ్ఛక్తియు నేకీభవించి అనుగునదర్భలుండుటచే నేలపాలుగాక సర్వేశ్వరునియందు లగ్నమైయున్న కర్తయొక్క మానసశక్తిద్వారా పరమేశ్వరునిచేరును. ఆ సర్వేశ్వరుడు సర్వజ్ఞుడుగాన ఆ ప్రేతయొక్క అప్పటిశరీరమున కనుగుణమగు ఆహారముగ దానిని పరిణమింపజేసి వారికందజేయుచుండును. రామాయణము నందును పద్మపురాణము నందును శ్రీరామచంద్రుడు లోకశిక్షకై తండ్రికి శ్రాద్ధముపెట్టినట్లును, కుంతీ భీష్మాదులు పాండురాజునకు శ్రాద్ధము పెట్టినట్లు మహాభారతమునందు ప్రమాణములు కలవు.

ఇట్లు శ్రద్ధతో శ్రాద్ధములాచరించినచో–

శ్లో॥ చిత్తంచ విత్తంచ నృణాం విశుద్ధం।
శస్తశ్చ కాలః కథితో విధిశ్చ ॥
పాత్రం యథోక్తం పరమాంచ భక్తిం।
నృణాం ప్రయచ్ఛన్త్య భివాంఛితాని ॥

పితరులు వీరికి పరిశుద్ధమగు చిత్తమును, పవిత్రమైన ధనమును, చక్కని జీవితమును, సత్పాత్రతను, అవిచ్ఛిన్నమైన భక్తిని ప్రసాదించి సకలాభీష్టములను సమకూర్తురు–

ఇక యజ్ఞయాగాదు లన్నియు శాస్త్రమున చెప్పబడిననూ విశ్వాసముతో నాచరింపబడుటచే ఆ చేయవలసిన విధానమంతయు అందుచెప్పబడి సక్రమముగా యాచరింపబడవలెను గాన ఏ విధమగు నాక్షేపణకును అవకాశము లేదు–

ఒకమార్గమున పులియున్నదని చెప్పినప్పుడు నిజముగ పులియున్నను ఆ మార్గమును పరిహరించి ప్రవర్తించుట యెట్లునిరపాయమో అట్లే భగవంతుడున్నాడు అక్రమప్రవర్తకుల శిక్షించునని చెప్పుచున్నప్పుడు ఆ మార్గమును పరిహరించి ప్రవర్తించుటయు బుద్ధిమంతుల లక్షణముగదా! భగవంతుడున్నచో సంతసించి సత్కరించును లేనిచో నిరుపద్రవమైన జీవితమును గడపినట్లగును–

కావున ఆస్తికులై వైదిక మార్గమున ప్రవర్తించి సకలశ్రేయములను బడయుట మానవుని కర్తవ్యము.



శ్రీసూక్తులు

(1) తన ఆచార్యుల యందు ప్రావణ్యము లేనివారు శ్రియఃపతియందు భక్తిచేసినను పరమపదమును లభించజాలరు.

(2) జ్ఞానానుష్ఠానములు చక్కగాగల ఆచార్యులను ఆశ్రయించిన యెడల శ్రియఃపతియే స్వయముగ పరమపదమును కృపజేయును.

(3) మీరు ఉజ్జీవించవలెనను తలంపుగల వారైన మీ ఆచార్య శ్రీపాదములయందు భక్తినుంచుడు. అపుడు శ్రీవైకుంఠము మీ చేతియందుండు ఉశిరిక పండువలె సులభమై యుండును.

(4) ఆచార్యులు చేసినయుపకారమును మీహృదయమందు తోచినయెడల వారిని వదలి యితర దేశమందుటకు ఇష్టముగలుగదు.

(5) ఆచార్యులీ లీలావిభూతి యందు వేంచేసి యుండువరకు శిష్యుడు ఏదోయొక విధమైన కైంకర్యము చేయుచునే యుండవలెను ఆచార్యులు తిరునాట్టు నలంకరించిన కైంకర్యము గ్రహించువారే లేకపోవుదురుగదా.

(6) ఆచార్యులు శిష్యుని ఆత్మస్వరూపమును ప్రేమతో రక్షించును. శిష్యుడు ఆచార్యుల తిరుమేనును ఆదరముతో రక్షింపవలయును ఇదియే శిష్యాచార్యసంబంధము.

(7) పూర్వాచార్యుల జ్ఞానానుష్ఠానములు చక్కగా తెలుసుకొని ఆచరించుచూ బోధించు ఆచార్యులనే ఆశ్రయించిన చేతనులు సుఖించుదురు.

(8) నిత్యవిభూతి యందపేక్షనుంచక సర్వవిధ కైంకర్యములు ఆచార్యులకు చేయుచున్న చేతన రక్షణబాధ్యత ఆచార్యులద్వారా సర్వేశ్వరుడే వహించును.

(9) కులక్రమాగత సదాచార్య సమాశ్రయణమే సత్సంప్రదాయమునకు సాధనము.

నరకప్రాప్తికి హేతువులు ఆరు

(1) అర్చారూపముతో సేవ సాయుచున్న శ్రియఃపతి స్వరూపమును శిలయని తలంచుట.

(2) ఉత్తారకులగు ఆచార్యులను మనుష్యులుగా తలచి తలచుట.

(3) శ్రీవైష్ణవులను జాత్యాదుల భేదములచే హెచ్చుతగ్గులుగా తలంచుట.

(4) సకలపాపములను హరించు భగవద్భాగవత శ్రీపాదతీర్థమును నీళ్ళని తలచుట

(5) పాపహరమగు సిద్ధోపాయమైన భగవన్నామమును సామాన్యశబ్దముగా తలంచుట.

(6) దేవాదిదేవుడైన శ్రియఃపతిని దేవతాంతరములతో సమానముగా తలంచుట.

ఈయారును నరకప్రాప్తి హేతువులు. ప్రపన్నులగు వారీయారు ప్రమాదముల నుండియు తప్పించుకొని ప్రవర్తించుట మోక్షప్రాప్తిసాధనము.

ప్రచార విభాగము.

"భక్తినివేదన" పత్రికానుబంధము

శ్రీ జీయర్ స్వామివారి హైదరాబాదకార్యక్రమ వివరములు

సికింద్రాబాదులో జనవరి 14 వ తేదీతో అతివైభవముగా, తిరుప్పావై శాత్తుమర ముగియగానే శ్రీబదరీ నారాయణ భక్తబృందము, శ్రీరామానుజసంఘమువారున్ను 15 వ తేదీని చర్మదారూపంగా వసూలు చేసిన సుమారు 4 బస్తాలు బియ్యమువండి బీదలకు అన్నదానమును గావించిరి. 17 వ తేదీ రాత్రి మహారాజ్ గంజ్ లోని శ్రీవైష్ణవ మార్వాడీ ప్రముఖుల ఆహ్వానముపై శ్రీశ్రీశ్రీ జీయర్ స్వామివారు తమపరివారముతో అచ్చట శ్రీరఘునాథజీ మందిరమునకు చేరియున్న ధర్మశాలకు విచ్చేసి విడిదిచేసిరి, అచ్చటి ప్రముఖులు ఘనమగు స్వాగతమిచ్చిరి. 18వ తేదీ నుండి 26 వ తేదీ వరకు శ్రీ జీయర్ స్వామివారచ్చటనే వేంచేసియుండి కార్యదర్శిగారైన శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యుల గారితో కలసి యీ క్రింది కార్యక్రమమును జరిపిరి.

ప్రతిదినము ఉదయం గం. 5 నుంచి గం. 6 ల వరకు శ్రీవిష్ణుసహస్రనామ పారాయణతో భక్తబృంద మండలితో కలసి నగరప్రదక్షిణమును, ఉదయం గం. 8-0 ల నుండి 10-0 ల వరకున్ను, రాత్రి గం. 8-0 ల నుండి 10-0 ల వరకు వివిధ వేదాంతోపన్యాసములు హిందీభాషలో గావింపబడుచుండెను. ఉదయము ఉపన్యాసానంతరము శ్రీశ్రీశ్రీ స్వామివారి సన్నిధిలో తీర్థప్రసాద వినియోగములు జరుపబడుచుండెను. శ్రీవైష్ణవ మార్వాడీలు స్త్రీలు, పురుషులు గెంపుతోపాటు సమృద్ధిగా స్వామిని నిక్కలిఆనందించుచుండిరి.

సీతారాంబాగ్ – హైదరాబాదు

17 వ తేదీని సీతారాంబాగ్ రాజాహానివారగు శ్రీమాన్ శ్రీలక్ష్మీనివాసజీ యొక్కయు అచ్చట నివసించుచున్న ప్రముఖ శ్రీవైష్ణవ భాగవత శిష్యులయొక్కయు ఆహ్వానముపై శ్రీ జీయర్ స్వామివారు సీతారాంబాగ్ వేంచేసి బసచేసి అచ్చటి పన్నీ భాగవత బృందముతో యీక్రిందకార్యక్రమమును నిర్వహించిరి.

ప్రతిదినము ఉదయం గం 8 ల నుండి గం 10 ల వరకు తెనుగు హిందీ భాషలలో తిరుమంత్రార్థ కాలక్షేపము రాత్రి గం 8 ల నుండి గం 10 ల వరకు శ్రీమద్రామాయణ కాలక్షేపము ఉభయ భాషలలో జరిపించిరి. ఉదయం కాలక్షేపానంతరము తీర్థప్రసాద గోష్ఠి జరుగుచుండెను.

ఇచ్చటకూడా ప్రతిదినం ఉదయం గం 5 ల నుండి గం 6 ల వరకు స్థానికులగు పెక్కురు శ్రీవైష్ణవస్త్రీలు పురుషులు బిడ్డలతో శ్రీవిష్ణుసహస్రనామ పారాయణచేయుచు కోవిలలోను మాడవీధులలోను తిరువీధ్యుత్సవము గావించబడెను. ఈ తిరువీధ్యుత్సవము అత్యద్భుతముగనుండినది. శ్రీ జీయర్ స్వామివారు ఇచ్చటనుండి వేంచేసిన పిమ్మటనుకూడ ఈతిరువీధ్యుత్సవమును ప్రతిదినము తెల్లవారుఝామున జరుపుచుండుటకు యిచ్చటి స్త్రీ పురుషులందరును ప్రతినబూని అటులనే జరుపుచున్నారు.

ఒకదినము యిచ్చటి సంస్కృత పాఠశాలలో అచ్చటి ఉపాధ్యాయుల విద్యార్థుల కోరికపై శ్రీ జీయర్ స్వామివారి అధ్యక్షత క్రింద శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యులుగారు సంస్కృతభాషలో విద్యార్థుల కర్తవ్యమును గూర్చి ఉపన్యసించిరి.

12-2-56 వ తేదీని శ్రీరామ పట్టాభిషేకము తిరుమంత్రార్థాత్సవముగై బ్రహ్మాండమైన వైభవముతో ఉదయం అచ్చట వేంచేసియున్న వరదరాజస్వామివారి సన్నిధిలో ఇచ్చటి స్వాముల బృందముచే జరుపబడెను. నగర శ్రీవైష్ణవ ప్రముఖులు [illegible] స్త్రీలు పురుషులు నాలుగువేలమంది వచ్చిరి. అందరకు తీర్థము బహువిధములగు

ప్రసాదవినియోగము పుష్కలముగా జరిపించ బడినది. సుమారు 6 వందల మంది శ్రీవైష్ణవులకును 6 వందలమందిఇతర భక్తులకును తదీయారాధన గావింపబడెను. శ్రీ జియ్యర్ స్వామివారిని మిక్కిలి గౌరవముతో సత్కరించిరి. ఇచ్చట భాగవతోత్తములందరు మిక్కిలు శ్రద్ధాభక్తులతో పనిచేసి బదరీ శాశ్వతనిధికి అత్యుత్సాహముతో విరాళముల నొసంగిరి.

ఈ కార్యక్రమము లో శ్రీ సీతారాంబాగ్ ధర్మకర్తలగు శ్రీమాన్ లక్ష్మీ నివాస్‌జీయున్న మరియు యిచ్చటి శ్రీవైష్ణవోత్తములగు:-

శ్రీ ఉ. వే. శ్రీమాన్ గొబ్బూరి నరసింహాచార్యులుగారు, శ్రీ శృంగారం నరసింహాచార్యులుగారు, శ్రీ పంచాంగం వెంకటవరదాచార్యులు గారు, శ్రీ పంచాంగం తిరువేంగళాచార్యులు గారు, శ్రీకొండూర్యారి నరశింహాచార్యులు గారు, శ్రీ కొండూర్యారి సుదర్శనాచార్యులుగారు, శ్రీ కొండూర్యారి మధుసూధనాచార్యులు గారు, శ్రీ భట్టరు లక్ష్మణాచార్యులు గారు, శ్రీ ఆకారం నరశింహాచార్యులు గారు, శ్రీ గొబ్బూరి వెంకటాచార్యులు గారు, శ్రీ పేదాల సింహాద్రిస్వామి గారు, శ్రీ ప్యారక రంగాచార్యులు గారు, శ్రీ గొబ్బూరు శేషాచార్యులు గారు, శ్రీ కొండూర్యారి నరశింహాచార్యులు గారు, (కిషన్‌గంజి) వీరందరు అత్యుత్సాహముతో పాల్గొనిరి.

నాంపల్లి - రామప్రతాపభవన్.

14-2-56 వ తేదీని హైదరాబాదులోని బేగంబజారులోనున్న మార్వాడీ శ్రీవైష్ణవ ప్రముఖులగు శ్రీమాన్ రామప్రతాప్ కన్నయలాల్ పీఠీగారి ఆహ్వానముపై శ్రీశ్రీశ్రీ జీయర్ స్వామివారు నాంపల్లి రైల్వేస్టేషనుకు ఎదురుగా నున్న శ్రీరామప్రతాప్ భవన్ అను పేరుగల శ్రీ కన్నయలాల్ గారి ధర్మశాలలో విడిగిచేసిరి. అచ్చట 5 దినములు శ్రీకన్నయ్యలాల్ శేట్ జీ ఆత్యాదరముతో శ్రీశ్రీశ్రీ స్వామివారికి ఆతిధ్యమునొసంగిరి. ప్రతిదినము సుమారు 50 మంది స్వాములకు తదీయారాధనజరుగుచుండెను. ఇచ్చట ఉదయము శ్రీవచనభూషణమున్ను రాత్రి వివిధ వేదాంత విషయములను శ్రీ జీయర్ స్వామివారు ఉభయభాషలలోను ఉపన్యసించుచుండిరి.

శుభవార్త

ఈ ధర్మశాలాధికారులగు శ్రీ రామప్రతాప్ కన్నయలాల్ పీఠీగారు శ్రీశ్రీశ్రీజీయర్ స్వామివారి ప్రోత్సాహముపై తమ ధర్మశాలలో ప్రతిదినము ఆగంతుకులైన శ్రీవైష్ణవులు మూగ్గురకు బసయిచ్చి సాపాటుపెట్టుటకు అంగీకరించి ఆనాడే ఆ కార్యక్రమమును శ్రీశ్రీశ్రీజీయర్ స్వామి వారి సముఖమున ప్రారంభించిరి.

చింతపల్లి.

18 వ తేదీ ఉదయమునకు శ్రీశ్రీశ్రీ జీయర్ స్వామివారు చింతపల్లి వాసులైన శ్రీమాన్ పాలేపల్లి శ్రీనివాస రావుగారి ఆహ్వానముపై అచ్చటకు వేంచేసి రెండురోజులుండి ఉదయం శ్రీవచనభూషణం రాత్రి పంచసంస్కారము లనుగూర్చియు ఉపన్యసించిరి. 20 వ తేదీని అచ్చటనుండి నల్లగొండకు బయలుదేరిరి.

శ్రీమతే రామానుజాయనమః.

శ్రీశ్రీశ్రీ శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి నైజాంస్టేటు సంచార కార్యక్రమ వివరములు.

శ్రీశ్రీశ్రీ స్వామివారు 18-2-56 వ తేదీ మధ్యాహ్నం హైదరాబాదు నందలి నాంపల్లిలో స్టేషనుకు ఎదురుగా శ్రీమాన్ రామప్రతాప్ కన్నయలాల్ పీఠీగారిచే నిర్మింపబడిన ధర్మశాలనుండి బయలుదేరి ఆనాటిరాత్రికి సుఖముగా ఇబ్రహీం పట్టణము చేరిరి. ఆరాత్రి యచ్చట చిన్న దేవాలయములో గ్రామస్థులు కొందరు సమావేశమైరి. శ్రీ స్వామి వారు శ్రీవైష్ణవమత విశేషము లనుపన్యసించుచు ఈ సంప్రదాయమునకు మూలస్థంభమనదగు ఆలయముమిట్టి

దుస్థితిలోనుండుట శోచనీయమనియు సాధ్యమైనంత త్వరలో జీర్ణోద్ధారణ గావించి దానిలాభమును పొందమనియు గ్రామప్రముఖులను హెచ్చరించిరి.

మరునాడు ఉదయమునకుచింతపట్లచేరిరి. అచ్చట శ్రీమాన్ పారేపల్లి శ్రీనివాసరావుగారు మిక్కిలి ఉత్సాహముతో స్వాగతమిచ్చి 2 దినములచ్చట శ్రీ స్వామివారిని వేంచేపుచేసుకొని గ్రామములోనున్న పామర జనమునుకూడా రప్పించి శ్రీస్వామివారిఉపన్యాసామృతము నాస్వాదింపచేసిరి.

20 వ తేదీని నల్లగొండ చేరదలంచి వేంచేయుచుండగా మధ్యేమార్గమగు పాలవాయివద్ద కారుచెడి 3 రోజులు అచ్చటనే ఆగిపోవలసివచ్చెను. కాని కుగ్రామమైనను చెంతనొకవాగు, తత్పరిసరమున నొకభక్తుని క్షేత్రము, అందొక గోశాల, ప్రశాంతవాతావరణము శ్రీస్వామివారి విశ్రాంతికై సర్వేశ్వరుడు కల్పించిన సదవకాశమనిపించెను పరిశాంత సత్కాలక్షేపమునకు చక్కని అవకాశమయ్యెను.

హైదరాబాదునుండి వచ్చిన శ్రీమాన్ వేములపల్లి రామచంద్రరాజుగారి సహాయమువలన కారుబాగుపడి 24 వ తేదీకి నల్లగొండ చేరగలిగితిమి.

మారాకముందుగా సూచింపబడకపోయినను భక్తాగ్రేసరులగు అచ్చటి కలెక్టరు శ్రీమాన్ కన్నయ్యగారు బాహ్యచిహ్నములనుబట్టియే భక్తబృందమని నిశ్చయించి, తామంతనే మున్ముందు వెన్నంటివిచ్చేసి తమ యాజమాన్యమున చక్కని కట్టుబాటులతో అత్యగ్రనీయమై యలరారుచున్న సువిశాలమగు దేవాలయమున తత్క్షణముననే విడిదియేర్పరచి మా యోగక్షేమములను విచారించుటకై మనోకగుమస్తాగారిని ఒకనౌకరును ఒప్పగించిరి. అచ్చట గ్రామస్థులు స్త్రీలు పురుషులు అత్యుత్సాహముతో ఉదయము సాయంత్రములయందు జరుగుకాలక్షేపగోష్ఠిలో పాల్గొనిరి. శ్రీస్వామివారచ్చటి స్త్రీల శ్రద్ధాభక్తులనుగాంచి శ్రీయతిరాజ సేవామహిళామండలిని స్థాపించి శ్రీకలెక్టరు మహాశయుల ధర్మపత్నిగారినే దానికి అధ్యక్షురాలుగా నియమించి శుక్రవారపూజా విధానమును వారిచే నాచరింపజేసి యిట్లే యవిచ్ఛిన్నముగా దేవాలయమున జరుపుచుండవలెనని ఆదేశించిరి. అచ్చట భక్తకుటుంబమునకు చెందిన శ్రీమతి శ్రీలక్ష్మీనరసమ్మగారు ఇదివరకే స్త్రీలలో మంచి భక్తిప్రబోధనము గావించుచుండుటచే ఆమెకే యీ కార్యనిర్వహణభారము నొప్పగించిరి. ఆమె తనచేతిగాజులుతీసి మలుపన్నమునిడక శ్రీస్వామివారిక సమర్పించి శ్రీస్వామివారి ఉద్యమమునందున్న తమ ఆదరమును వ్యక్తపరచిరి.

అచ్చట నుండగనే మరునాడు సమీపమునందున్న కొండమీద పెరుమాళ్ళసన్నిధిలో స్తంభప్రతిష్ఠ జరుగు చున్నట్లుతెలిసి సేవించుటకై విచ్చేసిరి. అచ్చటకు నారికేళంపల్లినుండి అతివిలక్షణమగు శ్రీవైష్ణవలక్షణములతో నొప్పుచున్న పద్మసాని సంఘమువారు వచ్చియుండిరి. వారు శ్రీస్వామివారిని సేవించగనే తస్మాత్త్వరతరం ప్రోక్తంతదీయారాధనం పరమ్ యన్నట్లు పెరుమాళ్ళ సేవనువిడి శ్రీస్వామివారిసేవలో తత్పరులై కదులంగడు శ్రద్ధాభక్తులతో శ్రీస్వామివారి ఉపన్యాసామృతమునవొకగంట కొలమూలలాడిరి.

అచ్చటినుండి 29 వ తేదీని బయలుదేరి సూర్యాపేటచేరి అచ్చట శ్రీగోపాలస్వామివారి కోవెలలో విడిది చేసిరి. అచ్చటి శ్రీవైష్ణవసంఘమునకు చెందిన శ్రీమాన్ మాష్టరు తిరువెంగళాచార్యులుగారును డాక్టరు అప్పలాచార్యులుగారు శ్రీస్వామివారికి స్వాగతమిచ్చి తమసమయము నంతను వారిసేవకే వినియోగించి రెండుదినములు చక్కని కాలక్షేపమును జరిపించుకొని వినిపించి ఆనందించిరి. అచ్చటి సినిమాహాలులో బదరీలో జరుపబడిన అష్టాక్షరీ మహాక్రతువు ఫిలుముప్రదర్శనము గావింపబడి అచ్చటనే ఆశ్రమవిశేషములు వివరింపబడెను. చివరదినమున శ్రీవైష్ణవ తదీయారాధనకూడ బ్రహ్మాండముగా జరిపించబడెను.

ఇచ్చటను శ్రీస్వామివారు శ్రీ యతిరాజ సేవామహిళామండలి నొకదానిని స్థాపించి శుక్రవారపూజా విధాన మునుగావించి ఇట్టికార్యములలో మిక్కిలి శ్రద్ధాభక్తులు సహజముగనే కలిగియున్న శ్రీమతి శ్రీ శ్రీ గోరంట అచ్చమ్మ తోటసానిగారికే కార్యక్రమ నిర్వాహణభారము నొప్పగించిరి.

అచ్చటనుండగనే 3వ తేదీని బండమీదచెందుపట్లలో గుట్టమీద పెరుమాళ్ళడోలాఉత్సవమునకై అచ్చటి స్వాములచే నాహ్వానింపబడి ఒకరాత్రి శ్రీ స్వామివారు అచ్చటకు వేంచేసి పెరుమాళ్ళకు మంగళాశాసనము గావించి భక్తులు మందిరములో నడచుకొనవలసిన విధులనుపన్యసించి ఆరాత్రికే తిరిగి బసకువిచ్చేసిరి.

మరునాటి మధ్యాహ్నం సూర్యాపేటనుండి బయలుదేరి నరసింహాపురం వేంచేసిరి. ఇచ్చట ప్రశాంతమైన దివ్యదేశమున్నది. ఇచ్చట శ్రీ మరంగంటి అప్పలదేశికులనెడు సిద్ధపురుషులు వేంచేసి యుండుటయే యీ స్థానమునకు ప్రాధాన్యము. ఆనాటిరాత్రి శ్రీశ్రీశ్రీ జీయర్ స్వామివారిచ్చట అనుష్ఠానమును గావించుకొని పెరుమాళ్ళకు మంగళాశాసనము సాయించి యిచ్చటకూడా నొక యతిరాజ సేవామహిళామండలిని స్థాపించి శుక్రవారపూజా విధానము నాదేశించిరి.

4వ తేదీ ఉదయమునకే కోదాడచేరి అచ్చట గోష్ఠప్రక్కనేయున్న శ్రీమాన్ నాగుబండి రంగయ్య గుప్తగారి ధర్మశాలలో విడిదిచేసిరి. ఈ ధర్మశాల శ్రీ రంగయ్యగారి హృదయమువలెనే విశాలముగాను ప్రశాంతముగాను ఉదారముగాను ఉన్నది. ఇచ్చటి స్వాములందరు అత్యాదరముతో విచ్చేసి ఉదయము గోష్ఠిలో సమ్మిళితులైరి.

5వ తేదీ శ్రీ స్వామివారు హుజూరునగరం వేంచేసి కోవెలలో విడిదిచేసిరి. ఇచ్చట శ్రీమాన్ ప్లీడరు బి. వి. రామారావుగారు చాలాఆదరించిరి. గ్రామమునకు ఆలయము దూరమగుటచే సామ్యమంగళలో కలసికొనుటకిచ్చట అవకాశము చిక్కలేదు.

ఇచ్చటినుండి 6వ తేదీ బూరుగుగడ్డ దేవాలయ కైంకర్యపరులగు శ్రీమాన్ బూరుగుగడ్డ సోదరుల ఆహ్వానముపై శ్రీ స్వామివారు బూరుగుగడ్డ వేంచేసిరి. గ్రామప్రముఖులందరును మేళతాళములతో ఘనముగు స్వాగతమిచ్చి తిరువీధి ఉత్సవమును జరిపించిరి. ఇచ్చట ఆలయము ఒక సమయమున గొప్పస్థితిలో నున్నట్లు కాన్పించుచున్నది. మిక్కిలి ప్రశాంతస్థలము కాని ప్రాయశః ఆలయములంతటను చాలాదుస్థితిలో నుండుట మిక్కిలి శోచనీయము. రాజావలంబన ప్రజావలంబన లేక మనసంప్రదాయ మూలస్తంభములే కూలుచున్నట్టిస్థితి ఆసన్నమై మిక్కిలి దుఃఖమును కలిగించినది. ఇచ్చట శ్రీమతి ఈడుపుగంటి గంగమ్మగారి సుపుత్రులగు సోదరీలు మిక్కిలిభక్తులు సరసులు వాస్కని ఏర్పాట్లుచేసిరి. ఎప్పటికైనను యీ ప్రశాంతమైన ఆలయము వీరివల్లనే ఉచ్ఛస్థితికి రాగలదని చూపుచున్నది. శ్రియఃపతి మా సంకల్పమునకు 'తథాస్తు' అనుగ్రహించుగాక! ఉపన్యాసమున కొంతమంది మహమ్మదీయులుకూడ హాజరగుట ఆశ్చర్యజనకమైనది.

అచ్చటినుండి ఆనాడే బేతవోలు వేంచేసిరి. అచ్చట సంస్థానంవారు శ్రీ వైష్ణవులు ఆదరించిరి. శ్రీమతి శ్రీ తడకమళ్ళ ఆండాళ్ళమ్మ దొరసానిగారు శ్రీ స్వామివారికి స్వాగతమిచ్చి మిక్కిలి ఆదరించి శ్రీవైష్ణవుల సమారాధనము భాగవతప్రతిపత్తిని ప్రకటించిరి. అచ్చట ఒకగంట సహస్రనామమునుండి శ్రీస్వామివారు ఆరాత్రికే (7వ తేదీ) కోదాడమీదుగా తమ్మర వేంచేసిరి.

ఇచ్చట కోవెల చక్కని బుషివాటికను బోలియున్నది. ఆ దేవాలయ ప్రధానార్చకులగు భక్తశిఖామణి శ్రీమాన్ నరహరి గోపాలాచార్యులుగారి హృదయమువలెనే ఆ ఆలయముకూడా మిక్కిలి ప్రశాంతముగానున్నది. వారి తండ్రిగారు వృద్ధులయ్యు ఇప్పటికిని ఆ దేవాలయ భారమును నిర్వహించుచునే యున్నారు. ఆ దేవాలయమును సందర్శించగా ఆ తండ్రి పుత్రుల శ్రద్ధాభక్తి సామర్థ్యములు ఆశ్చర్యమును కలిగించినవి. ఈ స్థలమే దివ్యస్థలమైనచో బంగారునకు వాసనయేగదా! శ్రియఃపతి త్వరలో దివ్యప్రబంధాను సంధానమును తిరువుళ్ళ పట్టునుగాక!.

అచ్చటినుండి 8వ తేదీకి ఖమ్మంమెట్టు వేంచేసిరి. అచ్చట శ్రీ వెంకటేశ్వరదేవాలయ ధర్మకర్తలు శ్రీ స్వామివారికి ఆలయమునందే చక్కని విడిది నేర్పాటు గావించిరి. అచ్చట శ్రీ స్వామివారు 4 దినములుండి రెండు సమయములయందును కాలక్షేపామృతముతో నచ్చటిభక్తబృందము నుజ్జీవింపచేసి మతాంతరులనుకూడ మెప్పించిరి. ఇచ్చట శ్రీమాన్ బూరుగుగడ్డ రామానుజాచార్యులుగారు, శ్రీమాన్ లంక వెంకటనరసయ్యగారు, శ్రీమాన్ గోవర్థనం వెంకటరామానుజాచార్యులుగారు శ్రీ స్వామివారి బదరీకైంకర్యమును గూర్చి గొప్పకృషినిసల్పిరగాని కొం పరిస్థితులంత తోడ్పడలేదు.

ఈ గ్రామమునకు ఉత్తరమునందు ఒక కొండపైనున్న నృసింహక్షేత్రము అచ్చటి పుష్కరిణియు సందర్శింపదగినవి.

ఇచ్చట 4 రోజులుండి 12 వ తేదీని శ్రీ జీయర్ స్వామివారు గూడూరు వేంచేసిరి. ఇచ్చట శ్రీమాన్ గోవర్ధనం నరసింహాచార్యులుగారు, శ్రీమాన్ గోవర్ధనం శఠగోపాచార్యులుగారు మిక్కిలి ఆదరించిరి. ఇచ్చట దేవాలయముననే విడిదిఏర్పరచిరి. గ్రామస్థులగు వైశ్యశిఖామణులు చూపిన శ్రద్ధాభక్తులు ప్రశంసనీయములు. ఇచ్చటకు యరజెర్లనుండి నూకలవారు రెడ్డిప్రముఖులు కూడా బండ్లమీద సకుటుంబముగా విచ్చేసి రెండుదినములు శ్రీస్వామివారి ఉపన్యాసములనువిని ఆనందించి ఆదరించిరి.

పిమ్మట 14 వ తేదీ మానుకోట వేంచేసి శ్రీ రామస్వామివారి కోవెలలో బసచేసిరి. ఈ దేవస్థానం అర్చక కైంకర్యం నిర్వహించుచున్న సోదరులు మిక్కిలి శ్రద్ధాభక్తితో ఆదరించిరి. వీరు ఆలయకైంకర్యములుకూడా చాలా శ్రద్ధతో నిర్వహించుచున్నారు. ఇచ్చట హెచ్చుప్రచారమునకు అవకాశంచిక్కలేదు. చిరంజీవి మురళీధరగిరెడ్డ యనెడు మార్వాడీ సోదరుడు గ్రామంలో మంచి ప్రసరణమును గావించెను గాని హెచ్చుమంది ఆకర్షింపబడతగిన అవకాశము లేకపోయెను.

15 వ తేదీ రాత్రికి అచ్చటినుండి చంద్రుగూడు వేంచేసిరి. ఇచ్చటి కోవెల చెప్పకయే భక్తశిఖామణులగు వారల యేలుబడిలో నున్నట్లు తెలియుచున్నది. చాలా చక్కని ఏర్పాట్లు చేయబడినవి. మంచిసన్నివేశము గొప్పగోపుర నిర్మాణము జరుగుచున్నది. దానివలన ఆలయమునకు మరింతవైభవము చేకూరగలదు. ఇది అచిరకాలముననే ప్రసిద్ధదివ్య దేశము కాదగిననూచనలున్నవి. ఆ రాత్రి మాత్రమచ్చటనుండి పెరుమాళ్ళకు మంగళాశాసనమాచరించి వేంచేసిరి.

16 వ తేదీ ఉదయము రాపర్తి వేంచేసి అచ్చట కోవెలఆవరణలో తిరువారాధనాదులు జరుపుకొని తమ ఉద్యమమునుగూర్చి ప్రజల కెరుకపరచి రాత్రికి కల్లెడ వేంచేసిరి.

(శ్రీవారు తమ యాత్రలో నెచ్చటనున్నను ప్రతిదినము ఉదయము భగవద్గీత ఒక అధ్యాయమందరిచేతను అనువదింపజేయుచు అందలి సారాంశమును సంగ్రహముగా నుపన్యసించుచునే సంచరించుచున్నారు.)

శ్రీ స్వామివారి ఆగమనమునకు భక్తాగ్రగణ్యులును బహుతరసాంప్రదాయ పరిజ్ఞాతలునువగు శ్రీమాన్ యర్రబల్లి వెంకటేశ్వరరావు దొరవారపరిమితోత్సాహోత్సాహములతో వారికోటలో విడిదిఏర్పరచి విశ్రమింపజేసిరి. మరునాడు (17 వ తేదీ) శ్రీ పుష్పశకటోత్సవ సమారాధన సమ్మానము గావించి శ్రీ స్వామివారిని తమ దివ్యభవనపరిభాగమున సుమారు గంటలో గీతాపారాయణ కాలక్షేపముల నేర్పరచిరి. గ్రామస్థులు పరిసర గ్రామవాసులు పెక్కుమంది విచ్చేసిరి. మధ్యాహ్నము 2 గంటలకు శ్రీ జీయర్ స్వామివారు శ్రీదొరవారి సన్మానముల నందుకొని మిక్కిలి ఆనందముతో నాశీర్వదించి 18 వ తేదీ రాత్రికి వరంగల్ వేంచేసిరి.

వరంగల్ స్వాగతం ఇచ్చుటకు పెక్కుమంది శ్రీస్వామివారికి గ్రామప్రవేశద్వారమునందే బ్యాండు మొదలగు మేళతాళములతో నెదురేగి ఆదరించి స్వస్తివాచన భజనాదులతో నగరమందలి శ్రీ లోకాచార్య స్వామివారిచే ప్రవర్తింపచేయబడుచున్న రామానుజకూటమునకు వేంచేపుచేసిరి. 19 వ తేదీనుండి యచ్చటి కార్యక్రమ మారంభ మాయెను. యథాప్రకారము ఉదయము తిరువారాధన గీతాపారాయణ ఉపన్యాసములు జరిగెను. అనేకముగా భక్తులచ్చటికి విచ్చేసిరి. మరునాటినుండి మరునాడు సమీపములో నేయున్న శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవాలయమునకు బసమార్చబడెను. మిక్కిలి విశాలమైన ఆ దేవాలయావరణలో ప్రతినిత్యము తీర్థగోష్ఠి కాగానే గీతాపారాయణోపన్యాసములును రాత్రి శ్రీ అప్పయ్యాగారి తోటలో గం. 7-0 ల మొదలు 9-30 ల వరకు ఉప న్యాసములును జరుగుచుండెడివి. నానాటికి స్వామివారిరాక నగరమంతయు వ్యాపించి తండోపతండములుగ ప్రజలు రాదొడంగిరి. మధ్యమధ్య అచ్చటి మార్వాడీభక్తుల సౌకర్యమునకై హిందీభాషలోకూడ ఉపన్యాసములు జరుగు చుండెను. అచ్చటి వైశ్యభక్తబృందము నేను నేనని వాదులాడి ప్రతిదినము శ్రీ స్వామివారిభిక్ష జరుపుచుండిరి.

ఇచ్చట శ్రీమాన్ ముడుంబై రామానుజాచార్యులుగారు వీరిసోదరులు సింగరాచార్యులుగారు శ్రీమాన్ ఓలేటి లక్ష్మీనరసింహాచార్యులుగారు శ్రీమాన్ కుక్కడపు లక్ష్మీనారాయణగారు శ్రీమాన్ నాళ్ళ నాగయ్యగారు మొదలగువారు మిక్కిలి శ్రద్ధతో కార్యక్రమము నంతను నడిపించిరి. శ్రీ నాగయ్యగారు ముఖ్యముగా శ్రీ స్వామి వారి భిక్షానిర్ణయములోను బదరీవిశాల ప్రోత్సాహసేకరణలలోను మిక్కిలి శ్రద్ధనువహించిరి. స్త్రీలసంఖ్య నానాటికి మితిమీరెను.

శ్రీ స్వామివారచ్చట చక్కగ నిర్వహింపబడుచున్న యీ దిగువ దేవాలయముల కాహ్వానింపబడి గొప్ప భక్తబృందమనుగమింప మేళతాళధ్వనులతోను స్వామిబృంద స్వస్తివాచకములతోను వేంచేసి పెరుమాళ్ళకు మంగళాశాసనముచేసి తీర్థపరిగ్రహమును గావించి ఉపన్యసించి విచ్చేయుచుండిరి.

నిర్వాహకులు.	దేవాలయములు.
శ్రీ డాక్టరు అనంతరామారావుగారు.	1. శ్రీ వెంకటేశ్వర దేవాలయము.
	2. కాశీబుగ్గ శ్రీ రంగనాయకుల దేవాలయము.
	3. శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయము.
శ్రీ తంయ్యాలవారు.	4. కొత్తకోవెలయనబడు శ్రీసీతారామస్వామిదేవాలయము
శ్రీ లోకాచార్యులవారు.	5. రామానుజకూటము.
శ్రీమాన్ నాళ్ళ నాగయ్యగారు మేనేజింగుట్రష్టీ.	6. శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవాలయము.
కమిటీలో ప్రధానులగు శ్రీమాన్ ముదుంబై రామానుజాచార్యులుగారు ఓలేటి లక్ష్మీనరసింహాచార్యులవారు మొదలగువారు.	7. సింహాద్రి బాగునందలి శ్రీ నృసింహస్వామివారి దేవాలయము.

సింహాద్రిబాగునందలి సంస్కృతపాఠశాలా ధ్యాపకులు, విద్యార్థులు, నిర్వాహకులు శ్రీ స్వామివారికి ఘనమగు స్వాగతమిచ్చిరి. ఆ పాఠశాల చూడగనే పురాణములలో చదివిన ఋషిఆశ్రమములు గురుకులములు స్మరింపబడుచుండును. ఇది మిక్కిలి ప్రశాంతమగు ఆశ్రమము. అధ్యాపకులు మిక్కిలి సమర్థులగు శ్రీ ఉ. వే. శ్రీమాన్ వేదాల తిరువెంగళాచార్యులుగారు, శ్రీ ఉ. వే. శ్రీమాన్ న. చ. రఘునాథాచార్యస్వామి ప్రభృతులు మిక్కిలి శ్రద్ధతో చక్కగ పాఠములను బోధించుచున్నారు. మేముచూచినంతవరకింత ప్రశాంతవాతావరణ మెచ్చటను విద్యార్థులకు గాన్పించలేదు. కాని కాలవశమున ప్రాచీన విద్యావిధాన మంతటను మృగ్యమై ఉదరపోషణ కుపయోగించు ప్రవచనమే జరుపవలసివచ్చుచుండుట కడుంగడు శోచనీయము.

ఇచ్చట శ్రీ స్వామివారిచే నొక శ్రీ విశిష్టాద్వైత ప్రచారకశాఖా సంఘమున్ను శ్రీ యతిరాజ సేవామహిళా మండలియు స్థాపింపబడెను. ఒక శుక్రవారము శుక్రవారపూజా విధానము అనుష్ఠింపచేయబడెను. ఆ నాడు కోవెల యంతయు ముత్తైదువులతో నిండిపోయి కన్నులపండువ గావించెను. సుమారు 5, 6, వందలమంది స్త్రీలు ఆ పూజలో పాల్గొనిరి. వెంటనే సంవత్సరము పొడుగునను శుక్రవారపూజలు జరిపించువారి నామధేయములు పూర్తిగావింపబడెను. ఈఉభయ సంఘసభ్యుల పేర్లు వేరుగా ప్రకటింపబడును. ఇచ్చట ప్రతిదినము విష్ణుసహస్రనామానుసంధానముతో ప్రభాతభేరీ ప్రారంభింపబడెను. ఇచ్చటకూడా బదరీక్షేత్రఫిల్మును ప్రదర్శింపబడెను. వందలాది ప్రజలా దృశ్యమును సందర్శించిరి.

ఇచ్చటనుండియే పురపాలకాధ్యక్షులగు శ్రీ హయగ్రీవాచార్యులుగారు మొదలగువారి ఆహ్వానముపై శ్రీ స్వామివారు హనుమకొండ వేంచేసి ఒకరాత్రి యచ్చటి విజ్ఞశ్రోతృ మండలమున గీతోపన్యాసమును గావించిరి. మరియొకదినమున అచ్చట ఒకానొక సమయమున గొప్పఉత్సవములను భోగరాగాదులను తిరువుళ్ళపట్టి ప్రసిద్ధము ఆ బడలికతో దీర్ఘవిశ్రాంతిని గొనుచున్న ఉడయవరుల కోవెలనున్ను అచ్చటనే సమీపముననున్న శ్రీ వరవరమునుల కోవెలనున్ను వేంచేసి మంగళాశాసనముచేసి వారిని తిరిగి జగద్రక్షణకై మేల్కొలిపి అధికారభారమును నిర్వహించు మన్న శ్రీహయగ్రీవాచార్యులుగారు మొదలగు వారిని తగుశ్రద్ధ వహించుమని ప్రోత్సహించి విచ్చేసిరి.

31 వ తేదీని అచ్చటినుండి కోరట్ల, ఏప్రియల్ 1 వ తేదీ రాత్రికి గోదూరు వేంచేసిరి. అచ్చట శ్రీమాన్ డింగిరి నరహరస్వామి అయ్యంగారు శ్రీజీయర్ స్వామివారికి హార్దికస్వాగత మొసంగిరి. ఆ మరునాడు సమీపగ్రామమగు కోరట్లలో శ్రీ యెంబెరుమానార్ల తిరునక్షత్ర మహోత్సవనిర్వహణమునకై భక్తుల ప్రోత్సహించుచు ప్రచారముచేయుచున్న శ్రీ శ్రీ శ్రీ యతిరాజ సంపత్కుమార జీయర్ స్వామివారుకూడా శ్రీ జీయర్ స్వామి రాకనెరింగి విచ్చేసిరి. ఆనాటి రాత్రియు ఆ మరునాటి ఉదయమందును శ్రీ జీయర్ స్వామివారు కాలక్షేపమును సాయించిరి.

అచ్చటినుండి 2వ తేదీ మధ్యాహ్నము బయలుదేరి ఆర్మూరున్ను అచ్చటినుండి రాత్రికి అంకాపురమున్ను వేంచేసిరి. ఇచ్చట శ్రీమతి గడ్డం వెంకటభూమా రెడ్డిగారి ధర్మపత్నిగారు అత్యంత భాగవత ప్రీతిపత్తియు విశేష సాంప్రదాయ విజ్ఞానమున్ను కలవారు. వీరు శ్రీ స్వామివారికి అత్యాదరముతో స్వాగతమిచ్చి ఆరాత్రి యచ్చట విడిదినికల్పించెను. ఆమె సన్మానమును స్వీకరించి శ్రీ స్వామివారు 3వ తేదీ వేకువనే బయలువెడలి నిజామాబాదులో చక్రంగుడి సమీపములోనున్న శ్రీశ్రీశ్రీ యతిరాజ సంపత్కుమార జీయర్ స్వామివారి మఠమున విజయంచేసిరి. అచ్చట ఆలయార్చన కైంకర్యాదులను శ్రద్ధాభక్తులతో నిర్వహించుచున్న శ్రీమాన్ డింగిరి చిన్నకృష్ణమాచార్య స్వామివారు శ్రీ స్వామివారి నాదరించి తమ కోడలు మొదలగు కొందరికి శ్రీవారిచే చక్రాంకణమును లభింపచేసిరి. ఆమధ్యాహ్నమచ్చటి మార్వాడీ ప్రముఖుల కీబదరీకైంకర్యమును గూర్చి తెలియజేసి 4వ తేదీరాత్రికి నాందేడు వేంచేసిరి.

అచ్చట శ్రీశ్రీశ్రీ దామోదర జీయర్ స్వామివారి కార్యకర్తలగు శ్రీమాన్ పండితలక్ష్మణాచార్య స్వామిగారు విశాలమగు ఆ మఠములో విడిదినికల్పించి రెండు దినములు శ్రీ స్వామివారిని నిర్బంధపూర్వకముగా నిలిపి మిక్కిలి ఆదరించిరి.

వీరిమఠనిర్వహణ పద్ధతి మిక్కిలి ఆదర్శప్రాయముగా నున్నది. దేవాలయము సర్వమతసాధారణము. కొన్ని మఠములలో సంస్కృత విద్యాలయము విద్యార్థులకు ఉచితభోజన విధానములును గలవు. ఈ మఠమున అంతమాత్రమే గాక హైస్కూలు విద్యాభ్యాసమున్న అంగ్లవిద్యార్థులకు యథోచితవైదిక విజ్ఞానమున్ను కొంతమంది వైష్ణవవిద్యార్థులకు బస, భోజనసౌకర్యములున్ను, అచ్చటనే ఉచితవైద్యశాలయుకూడా నడుపబడుచున్నవి. ఇంతటితో నైజాం ప్రాంతమువీడి శ్రీ స్వామివారు ఉత్తరప్రాంతములోని మధ్యప్రదేశమందలి యోత్మల్ పురమున 6వ తేదీ ప్రవేశించిరి. ఇదివరకు శ్రీ జీయర్ స్వామివారికి పరిచితులైన శ్రీ కన్హైలాల్ జీని అన్వేషించుచుండగనే మావేను వైష్ణవచిహ్నాల చేతను పిదప శ్రీ స్వామివారి పరవైదికచిహ్నాలచేతను ఆకర్షింపబడిన శ్రీ గోవర్ధనదాస్ గోకుల్ దాస్ పాసల్ అనెడు ఒక శ్రీవైష్ణవ బట్టలవ్యాపారి శ్రీకృష్ణపరమాత్మకు మాలాకారునివలె అపరిమితానందముతో స్వాగతమిచ్చి దగ్గరలో నున్న ఒకమార్వాడీ ధర్మశాలలో విడిదినేర్పరచి కావలసిన సదుపాయము లన్నిటినిచేసి పిమ్మట నగరప్రముఖ మార్వాడీ భక్తులకందరకు కబురంపెను. అందరును తీర్థప్రసాదములను స్వీకరించిరి, గీతాకాలక్షేపము జరిగెను. మధ్యాహ్నము మార్వాడీ నారీమండలి సమావేశమైనది. దానిని యతిరాజ సేవామహిళామండలిగా శ్రీ స్వామివారు పరివర్తనచేసి శుక్రవార సేవావిధాన మాచరింపచేసిరి. రాత్రి సత్సంగమండలీ నిర్వాహకులు శ్రీ స్వామివారిని తమ మండలికి వేంచేపుచేసుకొనిపోయిరి. అచ్చట కొద్దిసమయము ఉపన్యసించి ఆశీర్వదించి శ్రీ స్వామివారు బసకువేంచేసిరి, ఆనాడు రాత్రి 10 గంటల వరకు సభజరిగెను. శ్రీ కన్హైలాల్ జీజాజూ అనే పేరుగల శ్రీ స్వామివారి పూర్వ పరిచితులగు శేఠ్ శ్రీ స్వామివారిని సేవించిసన్మానించిరి.

7వ తేదీ ఉదయమచ్చటి నుండి వార్ధా - నాగపూర్, జబల్ పూర్ మీదుగా పయనించి 8వ తేదీ మధ్యాహ్నము 3 గంటలకు రీవా చేరిరి. అచ్చట ఇదివరలో పరిచితులగు మార్వాడీ బృందమువారు శ్రీ స్వామివారికి స్వాగతమిచ్చి తాత్కాలిక పూజలకై విరాళముల నొసంగిరి.

8వ తేదీ రాత్రికి రీవాచేరి అచ్చట లక్ష్మణబాగునందలి శ్రీ రాజగురు మహోదయుల ఆతిథ్యమును స్వీకరించిరి. ఇదియొక దివ్యమైన వృశ్చికనదీతీరమందలి దివ్యదేశము. ఇందు 18 ఆలయములు గలవు. ప్రతిఆలయమునకు అర్చక పరిచారకులు వేరు వేరుగా గలరు. దీనికి చేరి ఒక పాఠశాల కలదు. విద్యార్థులకు ఉచిత బస, భోజన, విద్యాభ్యాసము కలదు. పండితులు సమర్థులున్నారు. అందు ఒకరు దక్షిణదేశస్థులు. శ్రీ పెరుంబూదూరు నివాసులు. పండితులకును నివాసమచ్చటనే! శ్రీరాజగురుజీ జ్ఞానవృద్ధులు వయోవృద్ధులు.

ఇచ్చట శ్రీ స్వామివారికి చిరపరిచితులైన శ్రీ శ్రీ మొసలకంటి తిరుమలరావు గారు గవర్నరుగా నున్నారు. వారికి శ్రీస్వామి వారి రాక తెలియగనే సందర్శించిరి. శ్రీ స్వామివారే వారిని గవర్నరు వసతిగృహమున కలసి ఒక గంట మాట్లాడిరి. శ్రీగవర్నరు గారు శ్రీ స్వామివారి ఉద్యమమును మిక్కిలి ప్రశంసించి ఆంధ్రగౌరవమున కిది యొక నిదర్శన మని సెలవిచ్చిరి.

ఆనాటి రాత్రి శ్రీ రాజగురువువారితోను అధికారవర్గముతోను బదరీనారాయణము నందలి రామానుజకూట జీర్ణోద్ధారణభారమును సంఘమున కొప్పగించుటనుగూర్చి ప్రసంగించగా వారే ఆపనిని స్వయముగ చేయదలంచుచున్నట్లు సూచించిరి. అది మరియు మంచిదని శ్రీ స్వామివారు ప్రశంసించి 10 వ తేదీ సాయంకాలమునకు అలహాబాద్ వేంచేసి అచ్చట శ్రీ భరద్వాజాశ్రమమును సేవించి ఝూసీలోని శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారివారి ఆశ్రమమును సందర్శించి త్రివేణీస్నానమాచరించి రాత్రికి దారాగంజిలోని మహంతు శ్రీ గోవిందాచార్య స్వామిజీవారి మఠమున విడిదిచేసిరి. అచ్చట కార్యనిర్వాహకులు గానున్న శ్రీమాన్ సీతారామాచార్య పండిత్ జీవారు సకలసౌకర్యముల నొనగూర్చిరి. ఉదయము తిరిగి త్రివేణీస్నానమాచరించి బసకు వేంచేసి తిరువారాధన భిక్షాగులు నిర్వహించుకొని బయలుదేరి 11 వ తేదీ 4 గంటలకు లక్నో చేరిరి. మధ్యేమార్గమున శ్రీ మున్షీమహోదయుల రాజభవనము తటస్థించగా శ్రీ స్వామివారు గవర్నర్‌వారిని దర్శింపగోరిరి. అచ్చటి కార్యకర్తలు ముందుగ తెలిపబడినగాని ఆకస్మికముగ సందర్శించు నాచారములేదనిరిగాని శ్రీ గవర్నరుగారి కీవార్త తెలిసి వెంటనే శ్రీ స్వామీజీని లోపలకు వేంచేపుచేసుకొని ఆదరించి స్వాగతమిచ్చి అరగంటసేపు మాట్లాడిరి. సంస్కృత భాషాభివృద్ధికై ఆంధ్రప్రాంతమందు కూడా బాగుగా ప్రయత్నించమని శ్రీ స్వామివార్ని హెచ్చరించిరి. తమప్రాంతమున సంస్కృత పరీక్షలలో నుత్తీర్ణులైనవారికి కూడా ఇతర ఉద్యోగములనిచ్చి ప్రోత్సహించుచున్నట్లు శ్రీ మున్షీవారు సెలవిచ్చిరి. మా ఆంధ్రప్రాంతమునకు కూడా అట్టి ఏర్పాట్లు జరిగిన అచిరకాలమున సంస్కృత భాషాభివృద్ధి కాగలదని శ్రీ స్వామివారు సెలవిచ్చిరి. బదరీనారాయణమున ధర్మశాల నిర్మాణోద్యమమును గూర్చి విని మిక్కిలి ప్రశంసించిరి. తమరుకూడా ఒక మార్వాడీ మిత్రులద్వారా అచ్చట ఒక ధర్మశాల నిర్మాణోద్యమములో నున్నట్లు శ్రీ గవర్నరువారు సెలవిచ్చిరి.

ఈ ప్రాంతమున సీతా, రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నుల పేరులతో ప్రత్యేక ప్రత్యేక పట్టణములు కలవు. అన్నిటిగుండా మా ప్రయాణము జరిగినది.

11 వ తేదీ రాత్రికి బెరెల్లీ చేరితిమి. ఇచ్చట శ్రీమత్ జగద్గురు శ్రీ రామానుజాచార్య పీఠముకలదు. దానిని శ్రీశ్రీ మహంత్ రాఘవాచార్య స్వామిజీ మహారాజ్ వారు నిర్వహించుచున్నారు. వీరు మిక్కిలి సమర్థులు. వీరు పత్రికాధిపతులు, ప్రెస్సుకలదు. పట్టుదలతో శ్రీ వైష్ణవమత ప్రచారమును సాగించుచున్నారు.

ఆరాత్రికచ్చట విడిసి 12 వ తేదీ రాత్రికి హరిద్వారమున భీముగొడవద్ద భూపతివాలాలో శ్రీశ్రీ రామాచారి జీయర్ స్వామిజీవారి మఠమునకు వేంచేసి అచ్చట సాదరముగ విడిదిచేసిరి.

13 వ తేదీ అర్ధకుంభమేళమునకు పర్వదినమైనాడే. వేనవేలు ప్రజలు హరిద్వారము గంగాస్నానమునకై విచ్చేసిరి. ఎచ్చట చూచినను భజనమండిరములు, అన్నదాన సత్రములు ఉపన్యాసవేదికలు చిత్రవిచిత్రములుగా డేరాలతోనే ఏర్పాటు చేయబడినవి. కాషాయాంబరధారులగు సన్యాసిబృందములతో వీధులలంకరింపబడినవి.

సర్కారువారు అన్నివిధముల చక్కని ఏర్పాట్లు చేసియుండుటచే ఏ విషయములో కూడా యాత్రికులకు శ్రమగలుగలేదు. ధార్మికుల అన్నదానమునకు మితిలేదు. ఆధ్యాత్మికచర్చలంతటను వినవచ్చినవి. శ్రీ జగద్గురు స్వామివారి విడిది ప్రత్యేకమేర్పరచబడినది. ధార్మికప్రచారము నవారిముగా చేసిరి. గోవధనిషేధమును గూర్చి ప్రజలను హెచ్చుగ ప్రోత్సహించిరి. సన్యాసుల సమ్మేళన మొకటి జరిగించిరి. ఆ సమ్మేళనముద్వారా ఏవైదికమత సన్యాసియైనను అ ధర్మప్రచార మణగుటకును ధర్మప్రచారము వృద్ధియగుటకును పాటుపడవలసినదియే.

ఇచ్చట ఋషిగురుకుల మొకటి స్థాపింపబడి వైదికమర్యాదల నుల్లంఘించకుండగనే బ్రహ్మచారులకు విద్యాభ్యాస మొసంగుచున్నది. గంగఒడ్డుననే నెలకొల్పబడి రమణీయముగ నున్నది.

ఇచ్చట శ్రీ రామాచారి జీయర్‌స్వామివారి రామానుజకూటమున శ్రీ వైష్ణవసమ్మేళన మొకటి ఏర్పరచబడినది. అందులకై నానాప్రాంతములనుండి అనేకమంది మహంతులు పండితులు ప్రతినిధులు వేంచేసిరి. అందు మన శ్రీ జీయర్‌స్వామివారు కార్యదర్శియై 2 దినములుపన్యసించిరి. దేవాలయములను మఠములను సర్కారు స్వాధీనపరచుకొనదలంచుచున్న ఉద్యమమును ప్రతిఘటించవలెనని తీర్మానింపబడెను. 1 వ తేదీ ఉదయమునకు ఋషీకేశము ఆంధ్రాశ్రమమునకు వేంచేసి ఇచ్చట ఒకవారము విశ్రమించి పిమ్మట బదరీనారాయణమునకు వేంచేయదలంచుచున్నారు.

శ్రీహయగ్రీవాయనమః

రాజమండ్రిలో

శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘ సభలు

పవిత్రమైన గోదావరీపుష్కర ప్రారంభమునుండి 12 రోజులు ఇచ్చట శ్రీ కొప్పర్తి తులసీరామానుజ కూటములో శ్రీ విశిష్టాద్వైత ప్రచారకసంఘ యాజమాన్యమునను, శ్రీ యతిరాజ సేవామహిళామండలివారి యాజమాన్యమునను (రాజమండ్రిశాఖ) 22-5-56 తేదీ మొదలు 2-6-56 తేదీ వరకు వివిధప్రాంతములనుండి విచ్చేసిన విద్వాంసులచే విలక్షణముగా వేదాంతసభలు జరిపింపబడెను.

22-5-56 తేదీ శ్రీ గౌరవనీయ కల్లూరి చంద్రమౌళిగారిచే (దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు) శ్రీ పరాశరసుదర్శనభట్టర్ అయ్యావార్లంగారి అధ్యక్షతక్రింద సభప్రారంభింపబడెను. 1-6-56 తేదీనాడు స్థానిక శాఖా మాత్యులు శ్రీ గౌరవనీయ ఏ. బి. శ్రీ నాగేశ్వరరావుగారిచే ఈ సంఘస్థాపకులు అధ్యక్షులగు శ్రీ శ్రీ శ్రీ శ్రీమన్నారాయణ రామానుజజీయర్ స్వామివారి ఛాయాచిత్రము రామానుజకూటములో ఆవిష్కరింపజేయబడెను. (ఈ సందర్భములో సంఘకవిగారైన శ్రీ కవిరత్న గుదిమెళ్ళ రామానుజాచార్యులవారిచే పద్యరూపముగా స్వాగత పత్రము మంత్రిగారికి సమర్పింపబడెను.)

2-6-56 తేదీనాటి సభకు రాజమండ్రి సబ్ కలక్టరుగారైన శ్రీమాన్ వింజమూరి శ్రీనివాసాచార్యులుగారు అధ్యక్షతవహించిరి. పైనున్నగు సంఘమునకు అమూల్యమైన అమృతమువంటి సౌహార్దమునుచూపి సమయములో చక్కని సహాయమొనరించిరి.

ఈ సభకు ఆహ్వానింపబడిన పండితులు. 1. శ్రీమాన్ ఉ. వే. ఉపన్యాసకేసరి కో. కం. రంగాచార్య స్వామివారు (వరంగల్) 2. శ్రీమాన్ ఉ. వే. శ్రీపరాశర సుదర్శనభట్టర్ అయ్యావార్లంగారు (కోరుకొండ) 3. శ్రీమాన్ ఉ. వే. కవిరత్న గుదిమెళ్ళ రామానుజాచార్యులుగారు (ముక్తిపల్లి) 4. శ్రీమాన్ ఉ. వె. తి. పు. వెంకటాచార్యులుగారు (ఆశ్రవగం) 5. శ్రీమాన్ ఉ. వే. పె. సంపత్కుమారాచార్యులుగారు (సింహాచలం) 6. శ్రీమాన్ ఉ. వే. న. గోపాలాచార్యులుగారు (ఫుట్టగుంట) 7. శ్రీమాన్ గుదిమెళ్ళ వెంకటనరసింహాచార్యులు గారు (గొద్దనాపల్లి) 8. శ్రీమాన్ ఉ. వే. శ్రీ కవివర కలవగుంట శేషాచార్యులుగారు [తణుకు] 9. ముడుంబై వరాహ నరసింహాచార్యులుగారు బి. ఏ [రాజమండ్రి] 10. ఓ. కేటి జగన్నాథాచార్యులుగారు [రాజమండ్రి]

ప్రతిదినము మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు శ్రీ యతిరాజ సేవామహిళామండలి వారిచే వేదాంతసభలు జరిపింపబడెను. విదుషీమణులు ఉపన్యాసములిచ్చినవారు. శ్రీ మరింగంటి రంగనాయకమ్మగారు, శ్రీ తె. కం. మంగమ్మగారు, శ్రీ ముడుంబై రామానుజమ్మగారు, శ్రీ రామినీడి రామాయమ్మగారు, శ్రీ రామినీడి రాయలమ్మ గారు. ఈ సభలకు వచ్చిన విద్వాంసులను శ్రీ మరింగంటి రంగనాయకమ్మగారు వారి తల్లిగారగు శ్రీ తె. కం. సీతమ్మగారి జ్ఞాపకార్థముగా ఖద్దరు శాలువలు సత్కరించిరి. ఈ పుష్కరం 12 రోజులు ఆగంతుకులైన శ్రీవైష్ణవ స్వాములందరకు శ్రీ రామినీడి రాయలమ్మగారు శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయములో అఖండ తదీయారాధన జరిపిరి. పండితులను చందన కుసుమ వస్త్రతాంబూలాదులతో సత్కరించిరి. ఈసభానిర్వాహణములో ప్రముఖపాత్రను వహించినవారు శ్రీమాన్ డాక్టరు. అ. చి. కృష్ణమాచార్యులుగారున్ను, శ్రీ న. చ. శఠగోపాలాచార్యులవారు వీరిరువురు ఈ 12 దినములు తమ వృత్తులన్నియు మానుకొని పండితసభలు పరమవిలక్షణముగా జరిపించిరి. చివరరోజున దాదాపు 400 వందల శ్రీ వైష్ణవస్వాములకు రామానుజ కూటములో చక్కని తదీయారాధన జరిపిరి. పిదప బీదలకు అన్నదానములు జరిపించిరి. వీరిరువురకు, శ్రీ ముడుంబై వరాహనరసింహాచార్యులు బి. ఏ. గారున్ను, శ్రీ పరాశర సుదర్శనభట్టర్ అయ్యావార్లంగారున్ను చేదోడు వాదోడుగానుండి సభాకార్యక్రమమును సంతృప్తికరముగా జరిపించిరి. వచ్చిన పండితులను సంఘమువారు పరమానందకరముగా బహూకరించిరి.

సాంఘిక వార్తలు

హిందూపురం :— ఈ గ్రామములో శ్రీ ఉ. వే. ప్ర. శ్రీవిశిష్టాద్వైత సంవర్ధినీ సభా కార్యనిర్వాహకవర్గము వారు పంచాహ్నికదీక్షతో శ్రీభాష్యకార తిరునక్షత్రోత్సవము యథావిధిగా వైభవముగా జరిపిరి.

ఏలూరు :— శ్రీవైష్ణవ సంఘసంమేళనము శ్రీ ఆండాళ్ సేవాసంఘము. ఈ గ్రామములో పై సంఘమువారు ధనుర్మాస వ్రతము మిక్కిలి వైభవముగా జరిపిరి. ప్రతిదినము శ్రీమాన్ అనవిల్లి అళహసింగరాచార్యుల వారు తిరుప్పావుకాలక్షేపంగావించి భక్తుల నానందపరిచిరి. ఏప్రియల్ 14,15,16, తేదీలలో పై సంఘపు వార్షికోత్సవము శ్రీ భగవద్రామానుజ తిరునక్షత్ర సందర్భములో పరమవిలక్షణముగా జరిగెను. ప్రభాతసేవ, భగవద్గీతాపారాయణ పండితోపన్యాసములు, ఢిల్లీవిజయనాటికా ప్రదర్శనము, కవితాగోష్ఠులు, ప్రబంధసేవ యథావిధిగా జరిగెను. పండితసత్కారము గావింపబడెను. ఈ విషయములో శ్రీమాన్ న. స. రాఘవాచార్యులుగారున్ను, శ్రీమాన్ ఆరవిల్లి శ్రీరంగనాయకాచార్యులు గారున్ను, ఎంతయో కృషిసల్పిరి.

బందరు :— ఈ గ్రామములో శ్రీవిశిష్టాద్వైతసిద్ధాంత ప్రవర్తకసంఘమువారిచే ద్వితీయ వార్షికోత్సవము. అత్యంత వైభవముగా 7-4-56 తేదీ మొదలు, 11-4-56 తేదీ వరకు 5 రోజులు జరిపింపబడెను. ప్రఖ్యాతిపండితులచే వేదాంతోపన్యాసము లిప్పింపబడెను. కార్యనిర్వాహకవర్గము వారి విషయములో కలసికట్టుగా కృషిచేయుట మెచ్చతగినది. పండిత సన్మానము జరిగెను.

ఇచ్చటి శ్రీరామాలయములో 5 దినములు శ్రీ నమ్మాళ్వార్ తిరునక్షత్రమహోత్సవమును సంపత్కుమారపుర వాస్తవ్యులు శ్రీ ప్రపన్నభూషణ పోతిరెడ్డిసుబ్బారావు నాయుడుగారు, మహావైభవముగా జరిపించినారు.

సంపత్కుమారపురం:—ఈ గ్రామములో శ్రీ పోతిరెడ్డి నరసింహారావు నాయుడుగారు తమ గ్రామములో సీతాకళ్యాణోత్సవము. 5రోజులు పండితగోష్ఠితో పరమానందముగా సాగించిరి. వచ్చినపండితులను సత్కరించిరి.

బెంగుళూరు:— ఈ గ్రామమున శ్రీమాన్ ఎం. ఆర్. సంపత్కుమారభట్టర్ స్వామివారు గీతాజయంతినిధనుర్మాసోత్సవమును అత్యంత వైభవముతో జరిపి మనసంఘప్రచారమునకు వన్నెతెచ్చిరి.

మైలవరం :— ఈ గ్రామములో శ్రీ సూరానేని వరమంగాయమ్మగారు బహద్దూర్ జమీందారిణీవారు తమ సర్వస్వమర్పించి సాగించుచున్న శ్రీ శ్రీనివాస పెరుమాళ్ళ సన్నిధిలో గీతాజయంతిని. జేగీయమానంగా జరిపించిరి.

భద్రాచలం :— ఈ గ్రామములో బందరు శ్రీ మరింగంటి సీతమ్మగారి ప్రోత్సాహముతో శ్రీ యతిరాజ సేవామహిళామండలి క్రొత్తగా స్థాపింపబడెను. శ్రీ పాడిచేటి సీతమ్మగారు అధ్యక్షురాలుగా నుండిరి.

కళింగపట్నం:— ఈ గ్రామములో గీతామండలివారిచే 3 దినములు గీతాజయంతి కడువైభవముగా జరిపింపబడెను.

విశాఖపట్నం :— ఈ గ్రామములో శ్రీమతి తె. కం. అలివేలుమంగమ్మగారి పర్యవేక్షణలో ధనుర్మాసోత్సవము వైభవముగా జరిగెను. శ్రీమతి కె. ధనమ్మగారు ప్రతిసమావేశమునకు ధనుర్మాస వైభవమును పాశురార్థములను చక్కగా విశదీకరించి శ్రోతల నానందపరచిరి.

అత్తమూరు :— ఈ గ్రామములో శ్రీ యతిరాజ సేవామహిళామండలివారు శుక్రవారోత్సవాలు, ఏకాదశి పూజలు భక్తిశ్రద్ధలతో జరిపిరి.

రాజమహేంద్రవరము :— ఈ గ్రామములో శ్రీ యతిరాజ సేవామహిళామండలివారు ధనుర్మాసోత్సవమును అత్యంత వైభవముగాజరిపిరి.

స్థానికవార్తలు

బదరీ నారాయణములో ప్రస్తుతము శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజజీయర్ స్వామి వారు మరల మండలదీక్షతో అష్టాక్షరీజపము ప్రారంభించినారు.

ఆశ్రమములో క్రొత్తగా శ్రీకోదండరామాలయ నిర్మాణము జరుగుచున్నది. శ్రీజీయ్యర్ స్వామివారిచే శంఖుస్థాపన జరిపింపబడెను. ఇప్పటికి గర్భాలయమైనది.

హారేరామక్రతు రిపోర్టు గ్రంథరూపముగా ప్రచురింపబోవుచున్నాము.

ఆశ్రమములో అఖండ హరినామ మహాకీర్తనములు అవ్యాహతిముగా జరుగుచున్నది.

ఆశ్రమములో ప్రస్తుతము సంఘకార్యకలాపమంతయు మనసంఘ కవిగారైన శ్రీనివాస కిదాంబి గుడిమెళ్ళ రామానుజాచార్యుల ... చూచుచున్నారు.

కట్నములు

అవనిగడ్డ కొప్పుగడ్డుల సూపెరిటెండ్ రత్నమ్మగారనే యతిరాజమ్మగారి కుమార్తె శ్రీ॥ సూర్యనారాయణశర్మ అనే శ్రీ మన్నారాయణగారి వివాహ సందర్భములో శ్రీ తి. కొ. రా. అయ్యవార్లుగారి ద్వారా సంఘానికి సమర్పించినది. 4-0-0.

కొత్తూరు గ్రామవాస్తవ్యులు గుడ్ల సత్యనారాయణ తమ్ముడు లక్ష్మణమూర్తికి అనుదాలపల్లె గ్రామవాస్తవ్యులు పొట్లూరు వరశింహులుగారికుమార్తె వరలక్ష్మమ్మనుయిచ్చి అనుదాలపల్లె గ్రామంలో వేంచేశియున్న శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామివారి సన్నిధిని వివాహ మహోత్సవము జరిగిన సమయంలో సంఘమునకు సమర్పించిన కట్నం 2-0-0.

బూరుగుపల్లి డాక్టరు శెట్టిగారి విజయసారథిగారి మేనకోడలున్నూ, కొడియండూరి వెంకటరామానుజాచార్యులుగారి కోడలున్నూ కృష్ణవేణి తిరుకళ్యాణ మహోత్సవ కాలమందున సంఘమునకు సమర్పించినది రు. 2-0-0 లు.

మామిళ్ళగూడెం వాస్తవ్యులు శ్రీ గోవర్ధనం శ్రీనివాసాచార్యుల వారు శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘమునకు పైసాఖండుకుగాను సమర్పించిరి. 5-0-0.

ఖమ్మంమెట్టు వాస్తవ్యులు కోవెల రఘునాధాచార్యులుగారు (విద్యార్థి) ఇచ్చట పదియవక్లాసునందు ఉత్తీర్ణులైనందుకుగాను శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘమునకు సమర్పించినది. 2-0-0.

శ్రియఃపతి వీరందరకు ఆయురారోగ్యైశ్వర్యముల నొసంగి సర్వదా కాపాడుగాక.

సంభావనలు

కస్నెకల్లు గ్రామవాస్తవ్యురాలు శ్రీ కొలనుపాక శాంతమ్మగారు పాల్గుణశుద్ధ త్రయోదశిన పరలోకగతులైనారు. 13వ రోజు మన సంఘమునకు వీరి సంభావన సమర్పించినది. 2-0-0.

కొత్తూరు వాస్తవ్యులు వైశ్యరాజు దాలిరాజు పరంపదించిన సందర్భమున తన కుమారుళ్ళు రమణయ్యరాజు అప్పలరాజుగార్లు పత్రికకు సంభావన ఇచ్చినది. 2-0-0

మన్మథ సం॥ ఆశ్వయుజశుద్ధ చవితి బుధవారం సాయంత్రం 5 గంటలకు శ్రీమాన్ వంగపురం కృష్ణమాచార్యులుగారు ఆచార్య తిరువడిగల్ చేరినారు. వీరి కుమార్లు వం. నమ్మాళ్వార్లు, వం. లక్ష్మణాచార్యులు, వం. రంగాచార్యులుగార్లు వీరి పరమపదోత్సవ సమయమున శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘమునకు సంభావనగా సమర్పించినది. 2-0-0.

మొరకవీధి శ్రీ యర్రా సీతారామయ్యగారి పరమపదోత్సవమున రామినిడి వెంకటస్వామిగారు కలవగుంట శేషాచార్యులుగారి ద్వారా యిచ్చినది. 2-0-0.

వీరి ఆత్మలకు శ్రియఃపతి శాంతి ప్రసాదించుగాక.

బదరి నారాయణ మండలి

శ్రీ శ్రీనివాస రామానుజస్వామివార్ల శాశ్వతకైంకర్యపరుల నామధేయములు

శ్రీ గుండా సత్యమ్మగారు మామిళ్ళగూడెం 29-0-0.
,, తుమ్మా సుబ్బయ్యగారు కొల్లూరు 29-0-0.
,, యరమారెడ్డి లక్ష్మీనరసమ్మ గారు సల్లెళ్ళ
వాగ్దానం రు 116 లలో ఇపుడుసమర్పించినది 29-0-0.
,, బొడ్ల లింగయ్యగారు మానుకోట వాగ్దానం
చేసిన 116-0-0 లలో యిపుడుసమర్పించినది 58-0-0.
,, రామసహాయం కోదండరామారెడ్డి గారి
భార్య లక్ష్మమ్మ దొరసానిగారు పోచవరం
వాగ్దానం రు 116 లలో ఇపుడుసమర్పించినది 29-0-0.
,, మురళీధరగిరెడజీ మానుకోట వాగ్దానంచేసిన
రు 116 లలో యిపుడు సమర్పించినది 29-0-0.
,, రాపర్తిగ్రామ సంఘసభ్యులు మాడభూషణం
రంగాచార్యులుగారు రాపర్తి 29-0-0.
,, యరబల్లి వెంకటేశ్వరరావుగారు కల్లెడ 275-0-0.
,, ఓలేటి వెంకటనరసమ్మగారు వరంగల్ 29-0-0.
,, కుక్కడపు కనకలక్ష్మమ్మగారు వరంగల్ 58-0-0.
,, ఏలూరి సీతారామరావుగారు హనుమకొండ 29-0-0.
,, యానసాని కృష్ణమ్మగారి కుమార్డు కృష్ణ
మూర్తిగారు వరంగల్ 29-0-0.
,, పులిమాటి సుభద్రమ్మగారు వరంగల్లు 29-0-0.
,, కుక్కడపు కృష్ణమూర్తిగారు వరంగిల్ 29-0-0
,, పులిమాటి దుర్గమ్మగారి కుమారుడు
సంపత్కుమారం వరంగిల్ 29-0-0
,, ఓరుగంటి బాలకృష్ణంగారు వరంగల్ 29-0-0
,, వాళం నాగయ్యగారు వరంగల్లు 58-0-0
,, వేముల లక్ష్మీనరసింహంగారి కుమారుడు
రామకృష్ణంగారు వరంగల్లు 29-0-0
,, వేముల లక్ష్మీనారాయణగారి వైకుంఠంగారు
వరంగల్లు 29-0-0
,, జగన్నాథ్ పరశురామ్ బ్రహ్మప్రకాశ్ గారు 29-0-0
,, నేరళ్ళ యశోదమ్మగారి కుమారుడు
ధనుంజయగారు వరంగల్లు 29-0-0
,, అకనిపల్లి ఫుల్లయ్యగారి కుమారుడు వీరన్న
గారు మట్టెవాడ 29-0-0
,, పిన్నా పరమాత్మగారి భార్య లక్ష్మాంబ
గారు మట్టెవాడ 29-0-0
,, వేముల లక్ష్మీనారాయణగారి రత్నయ్యగారు 29-0-0

,, నేరెళ్ళ నాగభూషణంగారు వరంగల్లు 29-0-0
,, గంటె క్రిష్ణయ్యగారి కుమార్డు రంగయ్య
గోపాలంగారు వరంగల్లు 29-0-0
,, అకనేపల్లి రామన్న లక్ష్మన్న గార్లు వరంగల్లు 29-0-0
,, సుదర్శనరావుగారు పూజారిగారు వరంగల్లు 29-0-0
,, సోముల వరదరాజులుగారు వరంగల్లు 29-0-0
,, వజనపల్లి పద్మయ్యగారు వరంగల్లు 29-0-0
,, కందుకట్ల శంకరలింగం వైకుంఠంగారు 29-0-0
,, రేచర్ల లక్ష్మయ్యగారు వరంగల్లు 29-0-0
,, కుక్కటపు లక్ష్మీనారాయణగారు వరంగల్లు
వాగ్దానం రు 116 లలో ఇప్పుడుసమర్పించినది 58-0-0
,, పదినపల్లి జయలక్ష్మమ్మగారు వరంగల్లు 29-0-0
,, బచ్చు నారాయణ వెంకటేశంగారు వరంగల్లు 29-0-0
,, యాదా కళావతిగారు వరంగల్లు 29-0-0
,, అకినేపల్లి జగన్నాథంగారు వరంగల్లు 116-0-0
,, అమరవాది శ్రీరాములుగారు వరంగల్లు 29-0-0
,, యాదా వెంకటయ్యగారి కుమారుడు
వీరన్నగారు వరంగల్లు 29-0-0
,, రాచర్ల రాజలింగంగారు వరంగల్లు 29-0-0
,, ఫుల్లూరు రామయ్యగారు వరంగల్లు 29-0-0
,, జయలక్ష్మీనారాయణగారు బి.ఏ., యల్.బి.
అడ్వొకేట్ వరంగల్లు 29-0-0
,, గుముడవల్లి వెంకటమల్లయ్యగారు వరంగల్లు 29-0-0
,, గన్నా వీరయ్యగారు వరంగల్లు 29-0-0
,, గులిశెట్టి వరదయ్యగారు వరంగల్లు 29-0-0
,, యాదా నారాయణగారు వరంగల్లు 58-0-0
,, వేముల కనకమ్మగారు వరంగల్లు 29 0-0
,, గుముడవల్లి విశాలక్ష్మిగారు వరంగల్లు 29.0-0
,, చాంద్‌మల్ ఘాగ్గమల్‌జీగారు వరంగల్లు 29-0 0
,, అడ్డగూడి మల్లయ్యగారు వరంగల్లు 29-0-0
,, నోముల గోపాలంగారి భార్య రాములమ్మ
గారు వరంగల్లు 29-0-0
,, చేదిరాల సుశీలమ్మగారు వరంగల్లు 29-0-0
,, మార్వాడీ సమాజం వరంగల్లు 29-0-0
,, డింగరి నరహరిస్వామి అయ్యంగారు
గోధూరుపేట్టు 58-0-0
,, తాటికొండ పిల్లయ్యగారు గోధూరుపేట్టు 29-0-0

భక్తినివేదన

Regd No A 195

శ్రీమతే రామానుజాయ నమః



హరే రామ హరే రామ రామ రామ హరే హరే।
హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే॥

ద్వితీయ శ్రీహరినామ సంకీర్తన మహాక్రతువు

ప్రారంభము :- శ్రీ దుర్ముఖినామ సంవత్సర ఆషాఢశుద్ధ ఏకాదశీ బుధవారము 18-7-1956.

సమాప్తి :- శ్రీ దుర్ముఖినామ సంవత్సర కార్తీకశుద్ధ ద్వాదశీ గురువారము 15-11-1956.

అర్హత :- భగవంతుని యందు భక్తిగల మానవమాత్రులందరును, అన్ని వర్ణములవారును, అన్ని ఆశ్రమములలో నున్నవారును, అగు స్త్రీలు, పురుషులు, బాలురు, వృద్ధులును. ఇందు పాల్గొనునర్హత కలిగియున్నారు.

ఉద్దేశ్యము :— లోకకల్యాణము   స్థలము :— భక్తులందరి గృహములలోను.

రుసుము లేక దక్షిణ :— ప్రతిదినము, దినమునకు 108 పర్యాయములకు తక్కువ గాకుండగ తమశక్తి ఉత్సాహావకాశముల ననుసరించి చేయకలిగినంత హెచ్చున నిష్కామముగా భగవత్కైంకర్య బుద్ధితో భగవత్ప్రీత్యర్థమై—

హరే రామ హరే రామ రామ రామ హరే హరే।
హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే॥

అను మంత్రమును జపించి చివర "శ్రీ కృష్ణార్పణమస్తు" అని భగవంతున కర్పణము చేయుటయే.

ఫలితము :- భగవత్కృపా కటాక్ష పాత్రులగుటయే.

ప్రియభక్తులారా !

దుర్లభమైన మానవజన్మకు సార్థకతను ఫలితము భగవంతుని గుణసంకీర్తన మొనరించుటయే కదా ! ఇది భుక్తి ముక్తిదాయకము. సర్వపాపహరము సర్వసంపత్సిద్ధికరము. అనంతమగు భగవంతుని కల్యాణ గుణగణములలో—

"హరే రామ హరే రామ, రామ రామ హరే హరే।
హరే కృష్ణ హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హరే హరే॥"

అను నామసంకీర్తనము అత్యంత వైభవోపేతమైనది. మరియు కలియుగమున ప్రత్యేకము దీనియొక్క ప్రభావము వర్ణింపశక్యముకానిది.—

గాన బుభుక్షువులుగాని ముముక్షువులు గాని దీనిని సదా జపించుచుండుట సర్వశ్రేయోదాయకమైయున్నది.

సంవత్సరములో నతిపవిత్రమై పుణ్యవంతమై శ్రీహరి కతిప్రీతికరమైన మాసము చాతుర్మాసము. చాతుర్మాస్యమనగా ఆషాఢశుద్ధ ద్వాదశి మొదలు కార్తీకశుద

ద్వాదశివరకుగల నాలుగుమాసములున్ను, ఈ 120 రోజులున్ను, తప్పక ప్రతిమానవుడున్ను నిష్ఠతో శ్రీహరి నామములను స్మరించుచుండ వలెను. ఇదియే చాతుర్మాస్య వ్రతము. వ్రతములన్నింటిలోను సార్వత్రికమై శాశ్వతానంద పదవినీయగల వ్రతరాజ మీ చాతుర్మాస్యమే. దీనిని మానవులందరు కూడ చేయవచ్చును. చేయవలెను.

శ్లో॥ పాపీయాంసో దురాత్మాన స్సాధవో వా హరిప్రియాః
వ్రతం సమాచరే త్సమ్యక్ ప్రాప్తే మాసచతుష్టయే॥
బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యా శ్శూద్రా శ్చాపీతథా పరే।
పత్న్యశ్చ స్త్రీజనా స్సర్వే వ్రతస్థా విష్ణుతుష్టయే ॥
శ్లో॥ అభర్తా వా సభర్తా వా తథా కాషాయ ధారకాః ।
ఆవశ్యక మిదం భద్రం వ్రతం సమ్యక్ సమాచరేత్॥

చాతుర్మాస్యవ్రత సమయమగు నాలుగు మాసములను శ్రీ మహావిష్ణు ప్రీతికొఱకై పాపాత్ములేగాని, దురాత్ములేగాని, సాధువులేగాని, భగవద్భక్తులేగాని బ్రాహ్మణులేగాని, క్షత్రియులేగాని, వైశ్యులేగాని, శూద్రులేగాని తదితర యేజాతివారేగాని, కన్యలేగాని, సువాసినులేగాని, వితంతువులేగాని, సన్యాసులేగాని, అందరును ఈ వ్రతమును తప్పక చక్కగ నాచరించవలెను.

మరియు నారదమహర్షి తనపూర్వజన్మమున దాసీపుత్రుడైయుండి తన బాల్యమున తనతల్లితో పాటుగ చాతుర్మాస్యవ్రతమును చేయుచున్న యోగులకు శుశ్రూషలొనర్చి వారి భుక్తశేషమును భుజించుటచే మహాభక్తుడగు నారదుడు కాగలిగెనని శ్రీ మద్భాగవత ప్రథమస్కంధమున కలదు.

వర్ణాశ్రమ నియమముల ననుసరించి చాతుర్మాస్య వ్రతానుష్ఠానములలో భేదములుకలవు. కాని శ్రీ హరినామ సంకీర్తనము మాత్రము అన్నివర్ణస్థులకును అన్ని ఆశ్రమస్థులకును సమానమే. కావున బాగుపడకోరు ప్రతిమానవుడును చాతుర్మాస్యమున శ్రీ హరినామ సంకీర్తనమును తనశక్తి ఉత్సాహ అవకాశముల ననుసరించి నిష్ఠతో సలుపుట ముఖ్యము. అందుచే ప్రతిసంవత్సరమునను కూడ చాతుర్మాస్యమున ఈ క్రతువును దేశవ్యాప్తముగ సమిష్టి వ్యష్టిరూపమున జరిపించుచుండుటకు సంకల్పించబడినది.

ఈ సంవత్సరమున చాతుర్మాస్య వ్రతము ది. 18-7-1956 బుధవారము నుండి అంకురార్పణముతో ప్రారంభమై ది. 15-11-56 గురువారమున అవభృదోత్సవముతో సమాప్తమగు చున్నది.

భక్తాగ్రేసరులారా! మీరుకూడ ఈ వ్రతదీక్షను వహించి 120 దినములు శ్రీ హరినామ సంకీర్తన మొనరించి ఈ క్రతువున పాల్గొని ధన్యులుకావలెను. మీ బంధుమిత్రులను పరిచితులను యిందులకు ప్రోత్సహించవలెను.

ఈ క్రతువున పాల్గొని ఈ మంత్రమును జపించుచుండునంత మాత్రమున మీ రిదివరలో అనుష్ఠించుచుండు మంత్రజపముల వేటిని వదలవలదు. వాటితో పాటుగ దీనిని కూడ భగవద్గుణానుభవరూపముగ జపించుచుండ వలెను.

ఈ క్రతువున పాల్గొనువారు అనుసరించవలసిన నియమములు.

-: విశేష విధి :-

హెచ్చునిష్ఠతో విశేషవిధిని అనుసరించదలంచువారు.

(1) శ్రీ నారాయణ అష్టాక్షరీ మంత్రోపదేశమును బడయని వారు ఈ మంత్రమును మంత్రసిద్ధిగల బ్రాహ్మణునివలన ఉపదేశమును పొందవలయును. (ఇదివరలోనే సక్రమముగ ఉపదేశమును పొందియున్నగాని, నారాయణాష్టాక్షరీ ఉపదేశమును పొందియున్నగాని తిరిగి ఉపదేశమును పొందనవసరము లేదు.

(2) ప్రతిదినము ఉదయముననే స్నానమాచరించి [సువాసినులైనచో పర్వదినములు కానప్పుడు జుట్టుముడివిప్పి పసుపునీరు జల్లుకొని కంఠస్నానమాచరించిన చాలును. పర్వదినములలో శిరస్నానము చేయవలెను.] ఆరవేసిన మడిబట్టలను ధరించి తమ సంప్రదాయానుగుణమైన బొట్టును పెట్టుకొని తమ తమ నిత్యకర్మానుష్ఠానము నంతను క్రమప్రకారముగ చేసుకొని తమ అవకాశము ననుసరించి ఏకాంతస్థలమున నాసనముగ కూర్చుండి కన్నుమూసుకొని మనస్సున శ్రీమన్నారాయణుని ధ్యానించుచు దినము ఒక్కంటికి 108 పర్యాయములు తప్పక కాకుండగ [ఇంతకంటె ఎంత హెచ్చైనను మంచిదియే] దీనిని జపించవలెను.

మధ్యలో విఘ్నముకలిగినచో ఆ లోటును మిగత కాలములో పూర్తిచేసుకొనవచ్చును.

(3) సాత్వికాహారము, సత్సహవాసము, సద్గ్రంథపఠనము, భగవద్భాగవతసేవ, బ్రహ్మచర్యము, వీటిని పాటించవలెను.

(4) అవకాశమున్నచో ప్రతిదినము జపాంతమున ఒక గుప్పెడు బియ్యమును ఒకకాని డబ్బును తీసి "కృష్ణార్పణ"మని వేరేయుంచి జాగ్రత్త పెట్టుచుండవలెను. వ్రతసమాప్తమున ఈ బియ్యము, డబ్బులతో తదీయారాధనమును ఇంకను శక్తికొలది బీదలకన్నదానము గోపూజ సలుపవచ్చును.

అశౌచకాలములందు మానసికధ్యానమే గాని పైకి ఉచ్చరించరాదు.

పురుడు-మైలలు వచ్చినపుడును జపమును మాననవసరము లేదు. జపమును మానసికముగ చేయుచుండవచ్చును.

స్త్రీలు బహిష్టు అయిన రోజులలో కూడ జపమును మానవలసినది లేదు. మానసికముగ జపము చేయుచుండవచ్చును. [గాని పురుడు-మైల-బహిష్టు యిత్యాది అశౌచ సమయముల యందు తులసిమాలికను లెక్కకై వాడరాదు.)

(పై సమయము లందలి జపసంఖ్యను దీక్షానిర్ణీత సంఖ్యలో గణించకుండుట మంచిది.)

ఇంతవరకు మన సంఘము ద్వారా సమష్టి రూపమున అందరు ఏకత్ర కలిసి జరుపుచుట్టి క్రతువు లనేకములు వైభవముగా జరుపబడినవి. ఇపుడు ఎవరిమటుకు వారే తనుతమ స్వస్థలములలోనే యుండి ప్రత్యేక ప్రత్యేకముగ జరుపదగు వ్యక్తిగత క్రతువులో వర్ణ-ఆశ్రమ-జాతి-లింగ వయో భేదములు లేకుండగ అందరున్నూ ఋత్విక్కులుగ దీక్ష వహించి ఈక్రతువును నెరవేర్చవలసి యున్నది.

-: దీని మహాత్మ్యము :-

శ్లో॥ హరే ర్నామ హరే ర్నామ హరేర్నామైవ కేవలం।
కలౌ నాస్త్యేవ నాస్త్యేవ నాస్త్యేవ గతి రన్యథా॥

అని కలియుగములో శ్రేయః ప్రాప్తికై హరినామ సంకీర్తనము తప్ప వేరు గతిలేదు. దీనికంటె సులభము, సుగమము, సార్వజనీనము, సర్వ...ప్రదము అగు సాధనము మరొండులేదు. ఇది భక్తి-ముక్తిప్రదము. ఈ విషయమున మత భేదముగాని, సాంప్రదాయ భేదముగాని, సందేహ బీజములుగాని ఏకరాదు.

ఈ విషయము సకల ఋషి, ముని, మహాత్మ, భక్తజన సమ్మతమై యున్నది.

ఈ విధానము దేశమున ఆధ్యాత్మిక-ఆధిదైవిక-ఆధిభౌతిక బాధల నన్నిటిని నశింపజేసి దేశసౌభాగ్యమును ఆధ్యాత్మికోన్నతిని, అఖిలాభ్యుదయములను అభివృద్ధిపరచగలదు. సాంఘిక - ఆర్థిక - రాజకీయ - ఆధ్యాత్మిక శ్రేయస్సుల నన్నింటిని సమకూర్చగలదు. వ్యక్తిగతముగు వ్యాకులతలను నశింపజేసి సకల సంపదలను జేకూర్చగలదు.

ఈ సకలజన సంకీర్తన విధానము కలి సంతరణోపనిషత్తు నందు ప్రత్యేక కలికాల సాధన ప్రాయముగ ప్రతిపాదింపబడి యున్నది.

-: కార్య విధానము :-

"హరే రామ హరే రామ, రామ రామ హరే హరే
హరే కృష్ణ హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హరే హరే"

అను ద్వాత్రింశదక్షర మంత్రమును ఎవరిమటుకు వారు తమ తమ స్వస్థలములలోనే యుండి ఈ దుర్ముఖి సంవత్సర ఆషాఢశుద్ధ ఏకాదశి బుధవారము లగాయతు కార్తీక శు ౧౨ లు గురువారం వరకు అనగా (18-7-56 మొదలు 15-11-56 వరకు 120 రోజులు అగును. 120 రోజులలో మొత్తము పదునారు కోట్ల పర్యాయములు పురశ్చరణ చేయవలయును. అనగా ప్రతివ్యక్తియు ఎవరిమటుకు వారు రోజు ఒకటికి 108 పర్యాయములకు తక్కువ గాకుండు నటులను, 1008 పర్యాయములుగాని, యింకను అధికముగాని ఓపిక ఉత్సాహము సావకాశము ననుసరించి మొత్తము 120 దినములు వరుసగ జపము చేయవలయును.

(రోజు 1 కి 1008 పర్యాయములు చేయుటయే ముఖ్యపక్షము)

ఈ మంత్రజపమును, జపకర్తయొక్కయు ధర్మము యొక్కయు, విశ్వము యొక్కయు, అందరియొక్కయు, జనతా జనార్దనుని యొక్క కల్యాణము నిమిత్తమైన భగవద్భాగవదాజ్ఞా రూపమున, కృష్ణార్పణ బుద్ధ్యా, నిష్కామ బుద్ధితో చేయవలయును.

"చతుస్సాగర పర్యంతం గోబ్రాహ్మణేభ్య
శ్శుభం భవతు, సర్వే జనాస్సుఖినో భవంతు"

అని సంకల్పించి దీక్షవహించ వలెను. ప్రతిదినము జప ప్రారంభాంతము లందును యిటులనే సంకల్పముచేసి జరపించుచుండవలెను. జపాంతమున :-

"సర్వం శ్రీకృష్ణార్పణ మస్తు"యని నీటిని వదిలి పెట్టవలెను.

యిదివరలో ఎవరి వద్దను ఉపదేశమై యుండక యిపుడగుటకు కూడ వీలు లేనివారలు తామే స్వయముగ యీ మంత్రమును గ్రహించుకొని జపమాచరించ వచ్చును. నామ సంకీర్తనాత్మకముగ జపమును జేయవచును.

మంత్ర జపమును లెక్కించుట ఏదో రకమైన జపమాలిక ద్వారాగాని లేక వ్రేళ్ళపైగాని లేక తమ కనువైన మరొక విధముగాగాని జేయవచ్చును.

ఈ జపము ప్రతిదినము ఉదయముననే, జేయుచుండుట సర్వశ్రేష్ఠమైనది. అటుల సావకాశము లేనివారు ఉదయము మొదలుకొని రాత్రి పరుండు వరకు అవకాశముదొరకినపుడెల్ల జపము చేయవచ్చును

జపము చేయు నప్పుడు అక్షరములను తప్పులు లేకుండగ స్పష్టముగ ఉచ్చరించుచు మనస్సున భగవంతుని తమ కిష్టము-అలవాటైన రూపముతో దర్శించు కొను చుండవలయును.

ప్రతిదినము నిర్ణీతజపము పూర్తియైన పిమ్మట :- "సర్వం శ్రీకృష్ణార్పణ మస్తు" అని సాత్త్విక త్యాగమును చేయుచుండ వలయును.

జపమును ప్రారంభించు వారు ప్రారంభించిన వెంటనే తమపేరు, పూర్తి విలాసములతో రోజున కెంతెంత చొప్పున-మొత్తము ఎంతజపము చేయ సంకల్పించినదియు మాకు సూచించ వలసినదిగ కోరుచున్నాము. తిరిగి ప్రతినెలకు తెలుపుచుండిన మంచిది. ఉత్సాహముగా నుండును. కార్తీకశుద్ధ ౧౨ గురువారం నాటికి అనగా (15-11-56) పూర్తిజేసిన పిమ్మట మొత్తం తామెంత జపమును జేసినదియు మాకు తెలుపగోరుచున్నాము.

"హరే రామ హరే రామ, రామ రామ హరే హరే।
హరే కృష్ణ హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హరే హరే॥"

ఈ మొత్తము 32 అక్షరములను ఒకమారుపూర్తిగా ఉచ్చరించుట, ఒక ఆవృత్తిక్రింద లెక్కపెట్టవలెను. ఇటుల 108 పర్యాయములు ఆవృత్తులుచ్చరించుటకు 10 నిమిషములు పట్టును. యిందు 8 పర్యాయములను అస్పష్టోచ్ఛారణాది దోషపాట్లక్రింద తగ్గించుకొని 100 పర్యాయములక్రింద లెక్కకట్టుకొన వలయును. అనవసర దీర్ఘములుగాని, కుదింపులు గాని అపస్వరములుగాని, మిక్కిలి నెమ్మదిగాగాని, లేక మిక్కిలి తొందరగా గాని లేకుండ ఈమంత్రమును జపించవలెను. ఇటుల 1008 పర్యాయములు జపించుటకు రెండుగంటల కాలము కంటెను హెచ్చుపట్టదు. ఇంతకాలము ఒకేపర్యాయము యిందుకై వినియోగించు నవకాశము లేనివారు రోజు మొత్తములో అప్పుడప్పుడు చేయవచ్చును.

ఇంటిలో ఎంతమంది యున్న అందరునుగూడ ఈజపమును చేయవచ్చును. విద్యార్థులు-ఉద్యోగస్థులు అందరు జేయవచ్చును.

ఏరోజు పూర్తిచేసిన జపసంఖ్యను ఆరోజున ఒక కాగితముపై గుర్తువ్రాసుకొని చివరిరోజునకు మొత్తమును కూడి మాకు తెలుపవలసినది.

దీనికి హోమముగాని, తర్పణముగాని లేదు. గాని జపమంతయు పూర్తిఅయిన పిమ్మట తులసితో గాని, పుష్పములతో గాని భగవంతునికి సహస్ర నామార్చనను చేయవలసినది. మరియు పూర్తిచేసిన జపసంఖ్యను బట్టి పది వేల జపసంఖ్యకు ఒక బ్రాహ్మణునికి చొప్పున అన్నదానమును పాత్రను జరిపించ వలసినది. ఇదిగాక తమతమ శక్తి-ఉత్సాహం-అవకాశముల ననుసరించి బీదలకు అన్నసంతర్పణను, భూతదయను, (పశువులకు-పక్షులకు-జంతువులకు ఆహారమిచ్చుట) జరిపించవలసినది.

ఆఖరి దినమున జపము పూర్తియైన పిమ్మట బంధుమిత్రాదులతో కలసి గోష్ఠిగా భజనను గావించి సమాప్తిభజనను జరిపించవలసినది.

అవకాశమున్నవారు కార్తీక శు ౧౨ గురువారం [15-11-56 తేదిని] ఉదయమునకే అందరు కలసి సమీపమందలి దేవాలయమునకుగాని సమాప్తిభజనతో వెళ్ళి అచ్చట సేవ సమాచరించవలసినది. [[illegible] నులేదు.].

ఈ క్రమమున సామూహిక జపము చేయుటవలన గాని, క్రొత్తగ [illegible] గాని, [illegible] గాని, కాలము గాని, కలహముగాని, సహాయము గాని ఏమియు అవసరము లేదు. మనస్సున్న [illegible] చాలును. వ్యయము ప్రయాస లేనిది! ఫలమో అధికము!! అత్యద్భుతము!!! మా [illegible] కాలములో ఈ మంత్రము కాలమును [illegible], దేశమునకు, [illegible] [illegible] సర్వులకును శుభము కలుగునని. ఒక త్యాగము చేయుట వ్యాపకమేగా. ఇది [illegible]. గాన అందరును సామూహిక దీనిని నిర్విఘ్నముగను జయప్రదముగను జరుప గోరుచున్నాము.

శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి
ముకాం:- బదరీనాథ్ – గార్వాలజిల్లా. యు. పి.
శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘాధ్యక్షులు.

కార్యదర్శి, తె. కం గోపాలాచార్యులు.
కార్యాలయము:- శ్రీ వాసుదేవాశ్రమము,
నడిగడ్డపాలెము, చుండూరు(పో) గుంటూరు(జి)

ఈ కాగితములనన్ని బంధు మిత్రులకు కూడ అందజేయుడు. మా సాన్నిధ్యమున "శ్రీ హరినామ సంకీర్తన మహామండలిని స్థాపించి ప్రతిసంవత్సరమును ఈ కార్యక్రమము శాశ్వతముగ జరుగు నేర్పాటుల గావించుచున్నాము. మీకు సంఖ్యను బట్టి కాగితములు కావలసియున్నచో మాకే స్వయముగ వ్రాసి తెప్పించుకొనవచ్చును. ప్రతి 100 కి రూ. 2-0-0 చొప్పున మీకు కావలసిన వానికి ముందుగ సొమ్ము పంపినచో మీకు వానిని బుక్పోస్టుగ పంపగలము.

శ్రీరామాయణ తిథులు	0-2-0
రామాయణ గానము(వం. రంగాచార్యవిరచితం)	2-0-0
గోదాకళ్యాణము శ్లోకములు తాత్పర్యము	0-6-0
బ్రాహ్మణుల సేరమేమి	0-1-0
జీవాత్మతత్వము	0-1-0
బ్రహ్మకపాల శ్రాద్ధానంతరపిండప్రదాన విధానము	0-2-0
బదరీమహాత్మ్యము	0-4-0
బదరీమహాత్మ్యవైభవము ఆంధ్రానువాదము	0-8-0
విభీషణశరణాగతి (మందరవ్యాఖ్యానముతో)	3-0-0
శ్రీరామానుజచరిత్ర	0-2-0
రామానుజ గురువరణము	0-12-0
శ్రీవాసుదాస జీవితనాటకము	1-0-0
భక్తరఘునాథ	0-6-0
శ్రీభక్తకల్ప ద్రుమశతకము	0-4-0
కుమారీహితచర్య	0-4-0
గురుపూజా విధానము	0-8-0
శ్రీవాసుదాసుస్తవము	0-8-0
శ్రీహరినామ మహిమాశతకము (తెలుగుతాత్పర్యముతో)	0-2-0
గోవింద దామోదర స్తోత్రము (తెలుగుతాత్పర్యముతో)	0-2-0
స్త్రీహితచర్య	0-8-0
గోదాచతుశ్లోకి 0-2-0 82 [illegible]	0-2-0
భగవద్గీతాగీతము 0-8-0 రామానుజదర్శనము	0-12-0
తిరుప్పావైగుహ్యాయిరప్పడి	2-8-0
స్తుతిమాలికా	0-8-0
శ్రీమంగళాద్రి నృసింహస్తోత్రం	0-8-0
[illegible]బుక్షి వ్యాఖ్యానము	0-2-0
[illegible]వభూషణం సారసంగ్రహము	1-8-0
[illegible]పురాణం (సంస్కృత మూలం)	8-0-0

సంస్కృత గ్రంథములు

కొండూరి విద్వాన్ రామానుజాచార్యులవారివిరచితములు

శ్రీవిశిష్టాద్వైతవైభవము(తాత్పర్యముతో)	1-0-0
హనుమద్వైభవము	0-8-0
రంగరాజ వైభవము	0-6-0
రంగనాయకీ వైభవము	0-6-0
శ్రీవిష్ణుపాదాది కేశాంతస్తుతి	0-2-0
సుదర్శన వైభవము	0-4-0

శ్రీమాన్ భట్టరు అప్పలాచార్యులవారి విరచితములు

వేదాచారనిర్ణయము 0-8-0 అరసాచారవిచారిణీ 0-6-0

పటములు

మూడురంగులలో, చాల అందమైనవి.

స్వరూపములు (తెంగల తిరుమణికాపు లేక వడగల తిరుమణికాపు, శంఖుచక్రములు – గరుడ హనుమ ద్విశిష్టములు)

22అం. 8అం. 0-12-0 20అం. 8అం. 0-8-0

10అం. 4అం. 0-2-0

రామానుజ	14అం. 10అం.
ఆండాళ్ళు	,,
మనవాళమామునులు	,,
యతిరాజసంపత్కుమారులు	,,
వేదాంతదేశికులు	,,
నమ్మాళ్వారులు	,,
శ్రీకృష్ణసారథ్యం	,,
శేషశాయి (రంగమన్నారు)	,,
గరుడాళ్వారు–గోదాసహిత శ్రీరంగనాయకులు	,,

పై 9 పటములలో ప్రతియొక్కటైనను 0-4-0

కార్డు సైజుపటములు–చాల అందమైనవి.

గోదాదేవి	0-1-0	వేదాంతదేశికులు	0-1-0
నమ్మాళ్వార్లు	0-1-0	మనవాళమామునులు	0-1-0
యతిరాజులు	0-1-	శ్రీ వెంకటేశ్వరులు	0-1-0
బదరీపంచాయతనం			0-8-0

[illegible] ఒకరూపాయిలోపు పుస్తకములు వి.పి.పి. గా పంపబడవు. ముందుగనే సొమ్ము పంపినచో మాత్రమే [illegible] పంపబడును. ఒకేపర్యాయము అయిదు రూపాయలకు మించిన ఖరీదుగల పుస్తకములు తెప్పించువారికి [illegible] రూపాయికి [illegible] అణాల కమీషను; ఒకే పర్యాయము పది రూపాయలకు మించిన ఖరీదుగల పుస్తకములు [illegible] [illegible]

శ్రీమాన్ కవిరత్న గుదిమెళ్ల రామానుజాచార్యులవారి పద్యకావ్యములు

శరద్రాత్రి	1- 0-0
మురళీధర విలాసము	0-12-0
విద్యా విలాసము	1- 0-0
మాండవి	0-12-0
శబరి (ద్వితీయముద్రణ)	0-12-0
ఋష్యమూకము	0-12--
పండిత గోష్ఠి	1- 0-0
గీతా సందేశము	0- 8-0
చరమార్థదీపిక	0- 4-0
యతిరాజ విజయము (బుఱ్ఱకథ)	0- 4-0
బదరీయాత్ర (బుఱ్ఱకథ)	0- 2-0
గురుప్రభ (నాటకం)	0- 8-0
శ్రీకాళహస్త్రీశ స్వామి శతకం	0- 4-0
శ్రీ జియ్యర్ స్వామివారి అష్టోత్తర శతనామావళి స్తోత్రం	0- 2-0
ద్వయమంత్రార్థము	0- 4-0
మధురసూక్తి	0- 4-0
పల్లాండు వైభవము	0- 8-0
రఘుకులేంద్రస్తుతి	0- 4-0

గీతాపరీక్షల మార్పు

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘముద్వారా జరుపబడు గీతాపరీక్షలు ఈ సంవత్సరం జులై మొదటి ఆదివారము 1-7-56 తేదీన జరుపబడును. 5 గురున్నచోట కేంద్రము.

పాఠ్యగ్రంథములు

13, 14, 15 అధ్యాయముల ప్రశ్నోత్తరావళి.

తాత్పర్యముతో వర్ణించవలసిన శ్లోకములు

13 అధ్యా:- 2, 3, 6, 7, 8, 9, 10, 11, 12, 14, 15, 16, 17, 18, 21, 22, 27, 30. శ్లో॥

14 అధ్యా:- 3, 4, 5, 9, 10, 11, 12, 13, 17, 18, 22, 23, 24, 25, 26. శ్లోకములు.

15 అధ్యాయము పూర్తిగా.

ప్రశ్నోత్తరావళి పరీక్షార్థులకు ఉచితముగా పంపబడును.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము,
వాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం,
చుండూరుపోష్టు - గుంటూరుజిల్లా.


Regd. No. A. 195.
BHAKTINIVEDANA Nadigaddapalem, (Via) Tsunduru. Guntur Dt.

శ్రీమాన్ [illegible]

Printed, Edited and Published by Sreeman T. K. Gopalacharyulu
at Sriman Press, Nadigaddapalem, Tsunduru P. O.

భక్తినివేదన

(వేదాంతపత్రిక)





శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారు.

సంపుటి ౬ | దుర్ముఖి - ఆషాఢము | సంచిక ౪

సంపాదకులు:-
శ్రీ. వి. ప్రి. సం. ప్రధానకార్యదర్శి
తె. కం. గోపాలాచార్యులు.

సహాయసంపాదకులు:-
కవిరత్న
గుదిమెళ్ళ రామానుజాచార్యులు.

సాలుచందా రు 5-0-0.

ప్రకటన

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘాధ్యక్షులగు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజజీయర్ స్వామివారిచే ఆంధ్రములో అనువదింపబడిన :—

సంప్రదాయరహస్యగ్రంథములు—

1. ముముక్షుప్పడి — 'ఆంధ్రానువాదముతో' — రు 1-4-0 లు.
2. సారసంగ్రహము ,, రు 0-6-0 లు.
3. తనిప్రణవము ,, రు 0-8-0 లు.
4. నిగమనప్పడి ,, రు 0-8-0 లు.
5. అర్థపంచకము ,, రు 0-12-0లు.
6. తత్త్వత్రయము ,, రు 0-10-0లు.
7. యాదృచ్ఛికప్పడి ,, రు 0-8-0 లు.
8. శ్రీవచనభూషణం (అచ్చులోనున్నది)

ఈ గ్రంథములు పరీక్షకు పెట్టబడుచున్నవి. ఉత్సాహముగల పంచసంస్కార సంపన్నులైన స్త్రీ పురుషు లందరు వయస్సులో నిమిత్తము లేకుండ నాలుగు వర్ణములవారు ఈ పరీక్షలలో పాల్గొనవచ్చును. 3 నెలల కొక గ్రంథము పరీక్షకు పెట్టబడును. ఈపరీక్ష రెండు విధములుగానుండును.

1. సూత్రపరీక్ష. 2. సూత్రార్థపరీక్ష.

1. సూత్రపరీక్ష యనగా సూత్రములను తీక్ష్ణముగా వర్ణించి శుద్ధముగా సుశిక్షితముగా ఎక్కడ అడిగిన అక్కడ ధారావాహినిగా చెప్పగలిగి యుండవలెను. ఇది ముఖపరీక్షగా జరుగును.

2 సూత్రార్థపరీక్ష యనగా సూత్రములను కంఠస్థముచేసుకొని శ్రీ జీయర్ స్వామివారి ఆంధ్రానువాదమును లిఖితరూపముగా పరీక్ష ఈయగలిగి యుండవలెను. ఈపరీక్ష పత్రికాముఖముగా జరుగును.

ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారలకు సముచితపురస్కారములు. బహుమానములు ఇవ్వబడును. పరీక్షావిధానము, పాఠ్యగ్రంథపట్టికయును రాబోవు శ్రీరామానుజ పత్రికలో సూచింపబడును.

ముఖ్యగమనిక

రాజమండ్రిలో —

ఆగంతుకులైన, పరదేశిక శ్రీవైష్ణవస్వాములకు శ్రీ కొప్పర్తి వారి రామానుజకూటములో 3 రోజులపాటు ఉచితముగా బస, సాపాటులకై ఏర్పాట్లు చేయబడినవి.

ఈ రామానుజ కూట పునరుద్ధరణకై ద్రవ్యసహాయము చేయుదాతలు క్రింది అడ్రసు గల ఆఫీసునకు మాత్రమే పంపి సక్రమరసీదులు పొందవలెను.

శ్రీమాన్ డాక్టర్ C కృష్ణమాచార్యులు
4/27 వైగ్రారోడ్, రాజమండ్రి.

శ్రీహయవదన స్సహాయః

భక్తనివేదన

సంపాదకీయము

ఆషాఢము వచ్చినది. క్షీరాబ్ధిలో శ్రియఃపతి యోగనిద్రకై చేరినాడు.

శ్రీ త్రిదండి జియ్యర్ స్వామివారు చాతుర్మాస్య వ్రతదీక్ష స్వీకరించినారు.

హరినామసంకీర్తన మహాక్రతువారంభమైనది. ఆషాఢ శుద్ధ ఏకాదశినుండి కార్తీక శుద్ధ ద్వాదశివరకు (18-7-56 మొదలు 15-11-56 వరకు) మొత్తము 120 రోజులు అత్యంత భక్తి విశ్వాసములతో

హరే రామ హరే రామ రామ రామ హరే హరే।
హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే॥

అని అనుసంధించ వలసినదిగా ఆస్తికులను అర్థించుచున్నాము. ఈచాతుర్మాస్యము నాలుగు నెలలయినా రోజుకు కనీసము 108 పర్యాయములయినా హరేరామ మంత్రమును అనుసంధానించుటకు మానవునకు తీరికలేకున్న, ఇక తీరిక ఎప్పుడు? ఒకవంక భయంకర కాలకింకర దర్శనము, ఒకవంక బంధువులగోడు, ఒకవంక బైటపెట్టుడికి లాభములేదను అపశ్రుతి, ఒకవంక భరింపరాని మరణవ్యథ, ఒకవంక కఫవాతాదులతో గళబాధ ఇట్టి సమయములోనా హరియని ధ్యానించుట. అవసానకాలములో అనాయాసముగా హరి హరీయని ఆత్మను విడుచుట ఎంతవారికో! అంత భాగ్యము. అందరికు లభించునా! ఏమి? ఏల లభించదు? ఎట్లు లభించును.

ఇప్పుడు మన మీ హరినామ సంకీర్తన మహాక్రతువులో పాల్గొని శ్రీహరిని సేవింతుమేని అవసానదశలో "అహం స్మరామి-మద్భక్తం" "నాథ నీవు చేయలేనిస్మరణ నేనే చేయుదునని" అతడేవచ్చును. హరికన్న హరినామమే గొప్పని భగవంతునిపాదధూళికన్న, పరమదయానిధే పతితపావననామ, హరే యని ప్రార్థనసేయుమహాత్ముల పాదధూళిని శిరమునదాల్తువని యముడు కింకరులతో నన్నట్లు మనరామదాసు సాక్ష్యమిచ్చెనుగదా. ఆహా! హరినామ సంకీర్తనలో ఎంత మహత్వమున్నది.

ఈవిషయమునే తిరునామవైభవము, శ్రీరామనామవైభవము అనుపేరులతో మన శ్రీ జియ్యర్ స్వామివారు విపులముగా రెండువ్యాసములు కటాక్షించినారు. ఈవ్యాసములు శ్రావణ భాద్రపద మాస పత్రికలలో ప్రచురింపబోవుచున్నాము.

గతసంవత్సరము ఈ హరినామ సంకీర్తన క్రతువులో అన్వయించుడని ఆస్తికమహాశయులను మేము ఆహ్వానించినపుడు షుమారు 300 ల గ్రామములలో 8000 వేల మంది మామనవి నాదరించి జపదీక్షలో పాల్గొనిరి. జప పరులసంఖ్య చూచుకు పంపినవారు 5000 అయిదువేలు. జరిగిన జపసంఖ్య 20,000,0000 దాదాపు ఇరవైకోట్లు. పరమానందమైనది. వీరందరికు మాహృదయపూర్వక కృతజ్ఞతలు తెలయజేయుచున్నాము. లోగడ జపపరులు పంపిన రిపోర్టును ఒక గ్రంథముగా ముద్రించి ప్రచురింప బోవుచున్నాము.

ఈ సంవత్సరము అంతకన్న మిన్నగా హరినామ సంకీర్తన క్రతువులో అన్వయించుడని

ఈ – మనవి – చేయుచున్నాము

శా॥ చాతుర్మాస్యము చేరవచ్చె నిదె యాషాఢంబు క్షీరాబ్ధిలో
బ్రీతిన్ శ్రీహరి యోగనిద్రకొఱకై వేంచేసియున్నాడు మీ
రేతత్పుణ్య దినంబులందున "హరేకృష్ణేతి" సన్మంత్రమున్
జేతశ్శుద్ధిగ భక్తులార! జపముల్ జేయంగ బ్రార్థించెదన్.

మ॥ హరి రిత్యక్షరయుగ్మమాత్మనిడు వారా కాశికా గంగకున్
బరువెత్తన్ బనిలేమి; పుణ్యనదులున్ బ్రహ్మాంద్రి బృందావనల్
సరసీజోదరనామ సంస్మృతికథా సంధ్యాదళన్మల్లికా
సురభీభూతరసజ్ఞులౌ హితులతో జూడంగనీడౌదురే?

ఉ॥ ముప్పదిరెండు వర్ణములు ముత్తెములో యనఁ జేరి జాజులన్
గుప్పినరీతి మోదమొనగూర్చెడు శ్రీహరినామ మంత్రమున్
దప్పక నాల్గుమాసములు ధ్యానమొనర్చిన వారికెన్నఁడున్
ముప్పనగూడదిద్ది మునిపూజిత మీ క్రతు వాచరింపుడీ.

మ॥ హరినామక్రతువిద్ది ఋత్విజులు మీ రాత్మీయ గేహంబులో
బరమానందముగాఁ బురశ్చరణమున్ బాటించి సంసారదు
ర్భర బంధవ్యధమాపుమాపగ "హరే రామేతి" మంత్రంబు నం
దఱు దీక్షాపరులై యొనర్పుడను చక్యాంతంబు ప్రార్థించెదన్

మ॥ ఇది కృష్ణార్పణబుద్ధిఁ జేసి ఫలమున్ గృష్ణార్పణం బంచు నీ
ర్వదలంగావలె నూటయెన్మిది "హరే రామేతి మంత్రాన్వితుల్"
ముదమేపారగఁ జేయుగావలయు రేపుల్ మాపు నుత్సాహ సం
పద దీపింపగ వేయిసారు లనువౌ భాగ్యంబు సామాన్యమే

ఉ॥ బండెనుకట్టిలందుబడి ప్రాకృతదేహము భస్మరాశి కా
కుండఁగ ముందె మేలుకొని యోగములోఁ పరమాత్మ నిద్రలో
నుండెడువేళ నీక్రతువు నుత్తమబుద్ధి నొనర్చువారి కా
యండజశాయి మేలుకొనునప్పుడు చా[illegible] కృత[illegible]న్.

శ్రీమతే రామానుజాయ నమః

చాతుర్మాస్యమాహాత్మ్యము

శ్లో॥ ఆషాఢే తు సితే పక్షే । ఏకాదశ్యా ముపోషితః ।
చాతుర్మాస్యవ్రతం కుర్యాత్ । యత్కించి న్నియతో నరః॥

తా॥ ఆషాఢమాసమున శుద్ధ ఏకాదశియందు ఉపాసముండి, శాస్త్రమునందు తెలుపబడిననియమములలో అనుష్ఠించకలిగినన్ని నియమముల ననుష్ఠించుచు చాతుర్మాస్య వ్రతమును యాచరింపవలయును.

శ్లో॥ చతుర్థా గృహ్యవై మాసం । చాతుర్మాస్యవ్రతం నరః.
కార్తికే శుక్లపక్షే తు । ద్వాదశ్యాం తత్సమాపయేత్ ॥ 2

తా॥ ఆషాఢ శుద్ధ ఏకాదశి మొదలు నాలుగుమాసములును చక్కగా ఈ చాతుర్మాస్య వ్రతమును ననుష్ఠించి కార్తికమాస శుద్ధ ద్వాదశియందు ఈ వ్రతసమాప్తిని జేయవలయును.

శ్లో॥ క్షీరాబ్ధౌ శేషపర్యంకే । ఆషాఢ్యాం సంవిశేద్ధరిః।
నిద్రాం త్యజతి కార్తిక్యాం । తయోస్సంపూజయేత్సదా॥

తా॥ శ్రీ మహావిష్ణువు పాలసముద్రమున ఆషాఢమాసమున శేషపర్యంకముపై యోగనిద్రకై పవళించుచున్నాడు, మరల యాయన కార్తీకమాసమున యోగనిద్రనుండి లేచుచున్నాడు కావున ఈ రెండుమాసముల మధ్యయందును శ్రీహరిని పూజించవలయును.

శ్లో॥ సుప్తే త్వయి జగన్నాథే । జగత్సుప్తం భవేదిదం ।
విబుద్ధే త్వయి బుద్ధ్యేత । ప్రసన్నో మే భవాచ్యుత ॥ 4

తా॥ ఓ జగన్నాథా మీరు నిద్రించగా ఈ జగత్తంతయు నిద్రించును. మీరు మేలుకొనినచో ఈ జగత్తంతయు మేలుకొనును. ఓ అచ్యుతా నన్ను కటాక్షించుమా.

శ్లో॥ సుప్తే త్వయి జగన్నాథే । జగత్సుప్తం భవేదిదం ।
విబుద్ధే త్వయి బుద్ధ్యేత । తత్సర్వం సచరాచరం ॥

తా॥ ఓ జగత్పతీ, నీవు నిద్రించినచో ఈ జగత్తంతయు నిద్రించును. నీవు మేలుకొనినచో చరాచరాత్మకమగు ఈజగత్తంతయు మేలుకొన గలదు.

శ్లో॥ ఉత్తిష్ఠోత్తిష్ఠ గోవింద । త్యజ నిద్రాం జగత్పతే ॥
త్వయి సుప్తే జగన్నాథ । జగత్సుప్తం భవేదిదం॥

తా॥ ఓ గోవిందుడా ఓ జగన్నాయకా లెమ్ము నిద్రను విడువుము ఓ జగన్నాథుడా నీవు నిద్రించినచో ఈ జగత్తంతయు నిద్రించును.

శ్లో॥ ఉత్థితే చేష్టతే సర్వం । ఉత్తిష్ఠోత్తిష్ఠ మాధవ ।
ఇదం వ్రతం మయాదేవ । కృతం ప్రీత్యై తవ ప్రభో ॥

తా॥ ఓ శ్రియఃపతీ లే లెమ్ము, నీవు లేచినచో జగత్తంతయు తమ తమ పనులలో ప్రవర్తించగలదు ఓ ప్రభూ నీ ప్రీతికొరకై నాచే ఈ వ్రతమాచరింపబడినది.

శ్లో॥ న్యూనం సంపూర్ణతాం యాతు । త్వత్ప్రసాదా జ్జనార్దన
జగదాది ర్జగద్రూపో । జగదాది రనాదిమాన్ ॥
జగదాద్యో జగద్యోనిః । ప్రీయతాం మే జనార్దన ॥

తా॥ ఓ జనార్దనుడా, నీవు ఈ జగత్తునకు ప్రథముడవు, జగదాకారుడవు జగత్కారణుడవు, ఆదిపురుషుడవు నీ యనుగ్రహముచే ఏ లోపములున్నను అన్నియు సంపూర్ణములగుగాక నీవు జగత్తునకు మొదటివాడవు జగత్తునకు మూలభూతుడవు ఓ జనార్దనుడ నన్ను కటాక్షించుమా.

శ్లో॥ శ్రావణే వర్జయే చ్ఛాకం । దధి భాద్రపదే తథా ।
దుగ్ధ మాశ్వయుజే మాసి । కార్తికే ద్విదళం తథా ॥

తా॥ ఈ వ్రతమున శ్రావణమాసమున కూరగాయలను, భాద్రపదమాసమున పెరుగును ఆశ్వయుజమాసమున పాలను, కార్తికమాసమున పప్పు దినుసులను భుజించుట మానవలయును.

శ్లో॥ చాతుర్మాస్యే కృతైః పుణ్యైః । విశేషా త్ప్రీతిమశ్నుతే ।
అతః సర్వప్రయత్నేన । చాతుర్మాస్యం ముముక్షుభిః ॥

తా॥ చాతుర్మాస్యమున చేయు దానధర్మాదిపుణ్యకార్యములచే భగవంతుడు అత్యంతము ప్రీతిఁబొందును గావున ముముక్షువులందరును తప్పకుండగ చాతుర్మాస్య వ్రతమును ఆచరింపవలయును.

శ్లో॥ ఇమం కరిష్యే నియమం । నిర్విఘ్నం కురుమేఽచ్యుత ।
ఇదం వ్రతం మయాదేవ । గృహీతం పురత స్తవ ॥ 11

తా॥ ఓఅచ్యుతా । ఓ ప్రభూ, నీ యెదుట నీ వ్రతమును అనుష్ఠించు చున్నాను. ఈ నిష్ఠను నిర్విఘ్నముగ కొనసాగించుమా.

నియమములు

శ్లో॥ ఏకభుక్త మధశ్శయ్యా । బ్రహ్మచర్య మహింసనం ।
వ్రతచర్యా తపశ్చర్యా । కృచ్ఛ్ర చాంద్రాయణాదికం ।
దేవపూజా మంత్రజపో । దశైతే నియమాస్స్మృతాః ॥ 12

తా॥ 1 ఒక్కపూట భోజనము, 2 భూమిపై పరుండుట, 3. బ్రహ్మచర్యనిష్ఠలోనుండుట. 4. అహింసానుష్ఠానము, 5. వ్రతపరిపాలనము, 6. తపమొనరించుట, 7. కృచ్ఛ్రాదులసలుపుట, 8. చాంద్రాయణాదికముల నొనరించుట, 9. భగవదారాధనము సలుపుచుండుట, 10. భగవన్మంత్రముల జపించు చుండుట ఈ పదియు ఈ వ్రతముయొక్క ముఖ్యమైన నియమములు.

[స్కాంద పురాణాంతర్గత కార్తికపురాణమునుండి]

ఉద్ధృత పురుషః :—

శ్లో॥ మునే త్వదనుగృహీతోఽస్మి । త్వత్తోఽహంతు మహామతే ।
లబ్ధజ్ఞానోఽస్మి విప్రేన్ద్ర । ప్రసాదాత్తవ దర్శనాత్ ॥ 1
,, పితా భ్రాతా గురుస్త్వం హి । శిష్యోఽహం తవ సువ్రత ।
తం చాపి దుర్భగస్యాఽస్య స్థానభూతస్య సాంప్రతమ్ ॥ 2
,, క్వచ దుష్కృతపాపోఽహం । క్వ చేయం సద్గతిర్మమ ।
క్వచాహం కార్తికః పుణ్యం క్వనానాం దుష్కృతాలయః ॥ 3
,, క్వచ తేషాం దర్శనం చ । క్వాయం విష్ణుసన్నిధిః ।
సుకృతస్య ఫలం విప్ర । సత్యం ప్రాప్తం కిర్తనాః ॥ 4
,, పునశ్చ భయ నాహం ప్రీత్యా । కృపా చేత్ త్వ నే మయి ।
కథం కర్మాణి మనుష్యైః । క్రియంతే విధినా మునే ॥ 5
,, కథం తేషాం ఫలం తద్వ । త్క్రమం తదుపదేశనమ్ ।
కః కాలః కాని కర్మాణి కిమర్థం వా సమర్థ్యనేత్ ॥ 6
,, పునస్సమ్యక్ సమాచక్ష్వ । శ్రోతుమిచ్ఛామ్యహం శుభమ్ ।
తద్వాగ్వజ్రాయుధేనోత్పాతా । పాపపర్వతాః పపాత హ ॥ 7
,, పునః కర్మాణి మాం బ్రూహి । మహ్యం సి త్వం మునీశ్వర ॥

తా॥ విత్తపుడాతనికి నమస్కరించి, ఓ మునిచంద్రమా! నీదర్శనమువలన నేనుధన్యుడనైతిని. నాకు జ్ఞానోపదేశ మొనరించితివి. కావున నీకు నేను శిష్యుడను నీవునాకు జనకుడవు,గురుడవు, అన్నవు. నేఁజేసినపూర్వపుణ్యమువలనకదా యిట్టి కలియుగ లిటుస్థించినది. లేనిచో మహాపాపినై శుష్కతిరుగానమునను నీసేవ, నీదర్శనమేడ, సద్గతిగేడ, పుణ్యఫలప్రదాయియగు శ్రీ కార్తికమాసమేడ, పాపాత్ముడనగు నేనేడ, ఈ విష్ణుమందిరమున రాత్రుల స్థించు టేడ, ఇచ్చట వాహాత్మ్యముగు మీ సమావేశమేడ. ఇంకను నాయందనుగ్రహించి కర్మనుగూర్చి విస్తరించి వచింపుము. సత్కర్మలను మానవు లెట్లాచరింపవలయును? వాటి యుపదేశ మేరీతి? ఫలమెయ్యది? యేకాలమునందు నిత్యకర్మల నాచరింపవలయును. కర్మలన నెట్టివి? యేభావముతో వానిని జేయవలయును? శుభఫలదంబగు నీకర్మఫలప్రభావమును వినగోరుచున్నాను. నీ వాక్కనెడి వజ్రాయుధముచే నాపాప పర్వతము కూలబడినది. నా ప్రశ్నలకుచిత రీతి సమాధాన మీయ వేడుచున్నానని పలికె.

శ్లో॥ సాధు సాధు త్వయా పృష్టం । యస్నానాద్యుతమానవ ॥8
,, సర్వలోకహితార్థం తు । యత్త్వయోక్తమిదం శుభమ్ ।
శృణుష్వ సావధానేన । యత్పృష్టం తద్వదామ్యహమ్ ॥ 9
,, అనిత్యం దేహమాసాద్య । విస్మృత్యాత్మానముత్సుకః ।
న ద్వంద్వమాత్రతః క్వాపి । సర్వదేహస్య జాయతే ॥ 10
,, తస్మాత్సందేహభాజో యః । క్రమాత్కర్మప్రవర్తకః ।
తత్కర్మణా జ్ఞానసిద్ధి । జ్ఞానాదాత్మప్రకాశనమ్ ॥ 11
,, స్నానాదిసర్వకర్మాణి । త్వయి విహితాని చ ।
భక్త్యా సమాచరేత్కర్మ । దేహీ సమ్యగ్విధానతః ॥ 12
,, వర్ణాశ్రమవిభాగాదీ । న్నానిత్యకానుశ్యథావిధ ।
తేషాం యత్కర్మవిహితం । జ్ఞాత్వా పశ్చాత్సమాచరేత్ ॥13
,, స్నానేన రహితం కర్మ । హాస్త్విష్ఫలదం భవత్ ।
ప్రాతఃస్నానం ద్విజాతీనాం నిత్యం చ శ్రుతిచోదితమ్ ॥ 14
,, ప్రాతఃస్నానే విశేషస్తు । స్వర్గ్యం మాసత్రయోత్తమం ।
తులాసంస్థే దినకరే కార్తిక్యాం తు మహామతే ॥ 15
,, మకరస్థే రవౌ మాఘే వైశాఖే మేషగే రవౌ ।
మాసత్రయేషు పుణ్యేషు । ప్రాతఃస్నానం దినేదినే ॥ 16
,, యః కుర్యాత్స హి స్వర్గం ప్రయాతి పరమాంగతిమ్ ।
కాలస్తు మాసత్రయే వాస్య । తథా మాసత్రయం శుభమ్ ॥ 17
,, చాతుర్మాస్యే ... । కాలేషు విహితం చరేత్ ।
సోమసూర్యోపరాగే ... ॥ 18
,, కాలాంతరే ... । ... ఫలప్రదం ।
స్నానం సంధ్యా జపో హోమః ... సూర్యాభివాదనమ్ ॥19
,, అవశ్యం తత్ ద్విజాతీనాం । ... స్నానం న సమాచరేత్ ।
స యాతి రౌరవం ఘోరం । కర్మభ్రష్టో ... జాయతే ॥ 20
,, తస్మాత్కార్తికమాసస్య । యః కాలః పుణ్యదాయకః ।
న కార్తికసమో మాసః । న కాలః కార్తికాత్పరః ॥ 21
,, న వేదసదృశం శాస్త్రం । న తీర్థం గంగయా సమం ।
న విప్రేణ సమా జాతిః ... ॥ 22
,, న ధర్మేణ సమం మిత్రం । న ... సమం ।
న కార్తికసమో మాసః । న దేవః కేశవాత్పరః । 23
,, యః కుర్యాత్కార్తికే మాసి । స్నానాదికర్మవిధినః ।
క్రతుకోటిఫలం ప్రాప్య । స విష్ణోరాలయే వసేత్ ॥ 24

తా॥ అంగీరసుడు, ఓ విత్తప్రజా! నీవడిగిన ప్రశ్నలన్నియు సమంజసములు అందరికినుపకరించునవి. సదుత్తరముల నిచ్చుచుంటి నాలింపుము. మానవుడు అస్థిరంబగు నీశరీరమును స్థిరమనినమ్మి ఆత్మ జ్ఞానశూన్యుడగుచున్నాడు. భోగము శరీరములకేగాని ఆత్మకు లేదు. అట్టి ఆత్మజ్ఞానోద్భవనంబునకే ప్రపంచమందు సత్కర్మల నాచరింపవలయునని శాస్త్రములు చెప్పుచున్నవి. సత్కర్మలు ఫలదాయకములా, యను సంశయమందక భక్తి శ్రద్ధాన్వితులై సత్కర్మల నాచరించి వానిఫలమును పరమేశ్వరార్పిత మొనరించిన జ్ఞానముగలుగును. మానవుడు ఏజాతికెట్టికర్మలను వేదములు విధించినవో తెలిసికొని. విధివిధానమున తత్కర్మముల నాచరింపవలయును. బ్రాహ్మణున కరుణోదయ స్నాన మాచరింపక యేసత్కర్మల నాచరించినను వ్యర్థమగును. ప్రతిదిన మరుణోదయ కాలమునను స్నానము జేయ శక్తిలేని బ్రాహ్మణుడు కార్తీకమాసమున సూర్యుడు తులారాశియుందుండగాను, మాఘమాసమున సూర్యుడు మకరరాశియందుండగాను, వైశాఖ మాసమున సూర్యుడు మేషరాశియందుండగాను, నీ మూడుమాసములందైనను తప్పక ప్రాతస్స్నానము జేయవలయును. అట్లుచేసిన వైకుంఠవాసము సిద్ధించును. పై మూడు మాసములందును, చాతుర్మాస్య మందును, అరుణోదయ స్నానము ముఖ్యము. సూర్య చంద్ర గ్రహణముల యందును, ఇతర పుణ్యముల సమయమందును వేరొక కాలమున స్నానము చేయవచ్చును. ప్రాతఃకాలమున స్నానము జేసిన మానవుడు సంధ్యావందన జపహోమ సూర్యనమస్కారముల జేయవలయును. ఇట్లు చేయనివానిని కర్మభ్రష్టుడందురు. కార్తీకమున అరుణోదయ స్నానమాచరించిన వారికి చతుర్విధ పురుషార్థములును సిద్ధించును. కార్తీకమాసముతో సమానమైన మాసము వేదముతో తుల్యమైన శాస్త్రము, గంగకుసాటివచ్చుతీర్థము, బ్రాహ్మణులకు సమానమైన జాతి, భార్యతో సమానముగా సుఖమునిచ్చునది, ధర్మముతో సమానమగు స్నేహితుడు, శ్రీహరికెనవచ్చు దేవుడును లేవు. కార్తీక మాసమున విధ్యుక్తముగా స్నానాదుల నొనరించిన మానవుడు, కోటియాగముల ఫలమునొంది వైకుంఠమున కేగునని చెప్పుటయు, నావిత్తపుడు మరల నంగిరసునకిట్లనియె,

ఉద్భూతపురుషః—

శ్లో॥ చాతుర్మాస్యమితి ప్రోక్తం యత్త్వయా పూర్వకౌశ్చ యే।
కేన ప్రకాశితం సర్వం కిముద్దిశ్య సమాచరేత్ ॥ 25
కిం ఫలం కాగతిశ్చాఽద్య తత్సర్వం వక్తుమర్హసి।

తా. ఓ యంగీరస మహర్షి ! చాతుర్మాస్య వ్రతమననేమి? దాని నేయుద్దేశ్యముతో నాచరింతురు? ఇది వరకెవరైన నీవ్రతమాచరించినవారుకలరా? దాని ఫలితమేమి? విధాన మెట్టిది? నాకు విస్తరించి చెప్పుడని ప్రార్థించెను.

ఆంగీరసః :—

శ్లో॥ బంధుర్భవాన్మనుష్యాణాం యత్పృష్టం తత్సుఖప్రదం ॥ 26
తత్సర్వం తేఽభిధాస్యామి సావధానమనాశ్శృణు।
,, ఆషాఢే పూర్వపక్షస్య దశమ్యాం చ జనార్దనః ॥ 27
శేతే సుసుప్తిమ్యాజేన శ్రియా సాకం పయోనిధౌ।
,, కార్తీకే శుక్లపక్షే స్యాద్ద్వాదశీ హరిబోధినీ ॥ 28
చాతుర్మాస్యమితి ప్రోక్తం విష్ణుసుప్తిసుఖప్రదం।
,, సత్యం ధ్యాయతి తన్మధ్యే స వై యాతి పదం విభో ॥ 29
విష్ణుసుప్తిప్రదే యస్మిన్ పుణ్యే మాసచతుష్టయే।
,, యద్యదాచరతే యస్తు తత్సర్వం సఫలం భవేత్ ॥ 30
కారణం చాత్ర వక్ష్యామి పురా మే హరిణోదితమ్ ॥

తా॥ అంత యంగిరసుడు, ఓ విప్రోత్తమా ! నీవు సకలజనోపకారంబగు నుత్తమప్రశ్న నడిగితివి. కావున చెప్పుచున్నాను. చాతుర్మాస్య వ్రతమనగా నాలుగు మాసములు దీక్షతో నుండి చేయు వ్రతము. అదెప్పుడందువా, శ్రీ మహావిష్ణువు లక్ష్మితో కూడి ఆషాఢ శుద్ధ దశమి దినమున పాలసముద్రమునందు ఆదిశేషునిపై శయనించి కార్తీక శుద్ధ ద్వాదశినాడు నిద్ర నుండి లేచును. ఆ నాలుగుమాసములకే చాతుర్మాస్యమని పేరు. ఆ నాలుగుమాసములలో శ్రీ హరిప్రీతికై స్నాన,ధ్యాన,మంత్ర,జపములు మొదలగు నే సత్కార్యముల నొనరించినను పూర్ణఫలమునిచ్చునని యనును. నే నిందులకు శ్రీమన్నారాయణుని వలన వినిన కారణమును చెప్పెదను.

శ్లో॥ పురా కృతయుగే పుణ్యే। వైకుంఠే విష్ణుమందిరే ॥ 31
సేవ్యమానస్సురగణైః। కిన్నరోరగఖేచరైః।
,, వామాంకస్థితయా లక్ష్మ్యా సార్థం పంచముఖాసనే ॥ 32
ఉపవిష్టస్సేవ్యమాన। స్సర్వభక్తైస్సనకాదిభిః।
,, ఇతి స్థితే హరౌ తత్ర। నారదో భగవత్ప్రియః ॥ 33
ఆజగామ హరేర్లోకం। కోటిసూర్యప్రభాన్వితమ్।
,, తత్ర సింహాసనాసీనం। చతుర్బాహుం మనోహరమ్ ॥ 34
సాధు పద్మపలాశాక్షం। నారదస్సవ్యలోకయత్।
,, ననామ పాదయోస్తస్య। జాతహర్షాన్వితో మునిః ॥ 35
హరిర్దేవఋషిం దృష్ట్వా। నారదం సార్థవాసినం।
,, విహసన్ వాక్యమాహేద। న్నజానన్నివ కేశవః ॥ 36

తా॥ తొల్లి కృతయుగంబున విష్ణులోకమున గరుడ గంధర్వాది దేవతలచేత, దేవమునులచేత సేవింపబడు శ్రీ హరి లక్ష్మిసహితుడై సింహాసనమున గూరుచుండియుండగా నటకు నారదుండరుదెంచిపద్మనేత్రుండును చతుర్బాహుండును, కోటిసూర్యప్రభాసమానుండు నగు శ్రీహరికి సాష్టాంగనమస్కారమొనరించి చేతులు జోడించి నిండుసంతోషమున యుండెను. అంత శ్రీ మహావిష్ణువు నారదుని జూచి చిరునవ్వు నవ్వుచు నేమియు నెరుంగనివానిభంగి నిట్లనెను.

శ్లో॥ కుశలం తవ విప్రేన్ద్ర। యత్ర తత్ర గమిష్యసి।
ఋషీణాం సర్వధర్మాణి కిచ్చిత్ సాధూని నారద ! ॥ 37
,, సర్వోపద్రవహీనాని। నిహితాని మనీషిణాం।
మానవాస్సర్వధర్మేషు। నియుక్తాస్తే పృథక్పృథక్ ॥ 38
,, తత్సర్వం వద దేవర్షే। సదస్యస్మిన్మునీశ్వర।

తా॥ ఓ నారదా! నీవు నేమమా? నీవు చూచిన మహామునుల సత్కార్యానుష్ఠానములు విఘ్నములేకుండ సాగుచున్నవా? మానవులందరు వారి వారికి విధింపబడిన ధర్మములను తప్పక నిర్వహించుచుండిరా? ఏ విధమైన యుపద్రవంబులు నేకగలేవుగదా? ఇదంతయు ఈ నిండుసభలో విశదముగా నక్కాణింపుము నేను.

శ్లో॥ ఇత్థం హరేర్ముకుందస్య । వచశ్శ్రుత్వాస నారదః ॥ 39
హరిమాహ ప్రసన్నాత్మా । విహసన్విశ్వమంగళమ్ ॥

,, హరే దృష్టం మయా భూమౌ । గైర్విముక్తః త్రయీపథః ॥40
,, భగవన్మనయో వాఽపి । కేచిన్మానవసంగతాః ॥
సువిస్మృతో్యదితం కర్మ । ముక్తాస్స్యుః కేన తే ప్రభో ॥ 41

,, అభక్ష్యభక్షణరతాః । కేచిత్త్యక్తవ్రతాః పరే ।
కేచిదాచారసమ్పన్నాః । తథాఽహంకారవర్జితాః ॥ 42

,, కేచిత్సన్మార్గనిరతాః । కేచిన్నిందాపరాయణాః ।
తస్మాత్త్వాన్పాలయస్వ త్వం । భగవన్నృషిమండలమ్ ॥ 43

,, కురు శిక్షాముపాయేన । దేవ దేవ సుకర్మణా ।

తా॥ ఇట్లు మహా విష్ణువుయొక్క మాటలను విని నారదుడు చిరునవ్వుతో యిట్లనెను:— ఓ దేవ దేవా నీ వెరుంగని దీజగంబున నేదిగలదు? వినుము నన్ను వచింపు మనుటచేత చెప్పుచుంటిని. ప్రపంచమున కొందరు మునులు, మనుష్యులు కూడా స్వవిహిత కర్మములను మరచి చేయుటలేదు వారెట్లు ముక్తులగుదురో ఎఱుంగ లేకున్నాను. కొందరు భుజింపరాని పదార్థములను భుజించుచున్నారు. కొందరు సదాచారులుగను, మరికొందరు అహంకార రహితులుగను, వేరు కొందరు పరనిందా పరాయణులుగను యున్నారు. వారలను సత్కర్మల వలన సుకృతాత్ములనుగా నొనర్చి రక్షింపుము నెను.

శ్రుత్వా దేవఋషేర్వాక్యం । భగవాన్భక్తవత్సలః ॥ 44
పాలకస్సర్వలోకానా మేక ఏవ జనార్దనః ॥
హరిః ఖగేంద్రవాహస్య । సలక్ష్మ్యా భువమాగమత్ ॥ 45
,, యత్ర సాహస్రసంఖ్యాకం । మునీనాం మండలం విభుః ।
వృద్ధబ్రాహ్మణరూపేణ । సంచరన్సర్వమేదినీమ్ ॥ 46

తా॥ అంత జగన్నాటక సూత్రధారుడును, నిఖిల జగదాధారుడు నైన దామోదరుడు తన ణాము లక్ష్మీ దేవితో గూడ గరుడునెక్కి వేలకొలది మహర్షులున్న తావుగల భూలోకమునకు విచ్చేసి ముసలి బ్రాహ్మణ రూపముతో తిరుగాడు చుండెను,

శ్లో॥ సర్వజంతుహృదిస్థోఽపి । మాయానాటకవిగ్రహః ।
యత్ర యత్ర సుపుణ్యేషు క్షేత్రతీర్థగిరిష్వపి ॥ 47
,, విపినేష్వపి పుణ్యేషు । ఆశ్రమేషు విశేషతః ।
దృష్ట్వా కేచిద్ద్విజవరా । మానవా భక్తితత్పరాః ॥ 48
,, ఆతిథ్యం చక్రిరే కేచి । త్కేచిత్తం జహసుః ప్రజాః ।
న నమంతి తథా కేచి । త్కేచిన్మానవశం గతాః ॥ 49
,, కేచిద్గర్వవశం ప్రాప్తా । కామాంధాస్తత్ర కేచన ।
కేచిత్తత్తత్క్రియాలోకాః । కేచిదేకవ్రతాః పరే ॥ 50
,, కేచిత్తత్ర నిషిద్ధేషు । దినేష్వన్నపరాయణాః ।
హరివాసరవిభ్రష్టా । స్తథాఽన్యేష్వపి చ క్రియాః ॥ 51
,, కేచిదాచారసంపన్నాః । కేచిదాత్మని పాలసాః ।
తాన్దృష్ట్వా భగవాన్ విష్ణు । ర్ద్విజరూపీ జనార్దనః ॥ 52
,, ఉపాయం చిన్తయన్నాగా । త్స పునర్మునిమండలమ్ ।
నైమిశం సుమహారణ్యం పుణ్యం మునివరప్రియమ్ ॥ 53

తా॥ ఆ మాయామేయ రూపుండగు శ్రీమన్నారాయణుం డఖిలజన హృత్పద్మంబుల నున్నవాడైనను వారివారికిగల భక్తిని పరీక్షింపదలంచి భూలోకమందలి పుణ్యక్షేత్ర పుణ్యనగ పుణ్యాశ్రమ పుణ్యవనంబులందు వృద్ధబ్రాహ్మణరూపుడై సంచరించు చుండెను. ఆ రీతిగ తిరుగాడు నాభగవానునికి కొందరతి భక్తితో నతిథిపూజ లొనర్చిరి. వేరుకొందరు వృద్ధుడని తలంచి నగతాళిజేసిరి. మరికొందరీ ముసలి వక్కడు మ్రొక్కనే యని నూరకుండిరి. ఇకకొందరీ ముసలి బక్కబాపనయ్యతో మనమేల ప్రసంగించవలయునని గర్వపడిరి. వేరు కొందరు కామాంధకారమున నతనిని తేరిచూడరైరి. మరికొందరు తమ వ్యాపారముల జూచుకొనుచు నితని పరభక్తి నెత్తరైరి కొందరు వ్రతదీక్షలో, కొందరు నిషిద్ధదినములందు గూడ భుజించుటలోనూ యుండిరి. ఇకకొందరుహరివాసరమును (ఏకాదశి)త్యజించిరి. వేరుకొందరు సదాచారసంపన్నులుగను, మరికొందరు సదాచార వర్జితులుగను నుండిరి. శ్రీహరి నిట్టివారినందరనుగాంచి వీరి నెట్లు తరింపజేతునా యని నాలోచించుచు మునిజన ప్రీతికరంబగు నైమిశారణ్యంబున కరిగెను.

శ్లో॥ హిత్వా ద్విజవరం రూపం । పూర్వవత్ఖగవాహనః ।
కౌస్తుభాభరణ శ్రీమ । చ్ఛంఖచక్రవిరాజితః 54

,, సాకం స్వభక్తనికరై । స్సభార్యో జగదీశ్వరః ।
ఏవం జగన్మయం దృష్ట్వా । జ్ఞాన సిద్ధాదయోఽమలాః ॥ 55

,, సశిష్యాస్ససుతాః పుణ్యా । స్సర్వే విస్మితమానసాః ।
విష్ణుం వైకుంఠనిలయం । స్వాశ్రమే స్వాగతం హరిమ్ ॥ 56

,, అతసీపుష్పసంకాశం । విద్యుద్వర్ణపటావృతమ్ ।
కోటిసూర్యప్రభాభాసం । స్ఫురన్మకరకుండలమ్ ॥ 57

,, అనేకరత్నసంయుక్త । కిరీటేన విరాజితమ్ ।
అనేకాదిత్యసంకాశ । మమేయమమరేశ్వరమ్ ॥ 58

,, స్వయం ప్రసన్నమధ్యక్ష । మాద్యందృష్ట్వామునీశ్వరాః ।
జ్ఞానసిద్ధాదయస్సర్వే । మునయశ్శంసితవ్రతాః ॥ 59

,, హారేస్సమీపమాజగ్ము । స్సర్వేజాతిసుబుద్ధయః ।
ప్రణామం చక్రురనఘాః । పాదయోః పరమాత్మనః ॥ 60

,, ఆగతాశ్చ సముద్భూతా । స్తిష్ఠంతశ్చ పురోభువి ।
జ్ఞానసిద్ధాదయస్సర్వే । మునయః ప్రాంజలిస్థితాః ।
తుష్టువుస్తత్ర సంతుష్టా । స్సర్వజ్ఞం జగదీశ్వరమ్ ॥ 61

తా॥ శ్రీహరి యావృద్ధ బ్రాహ్మణ రూపమును విడిచి, శంఖ-చక్ర-గదా-పద్మ-కౌస్తుభ-వనమాలా ద్యలంకారాలంకృతుడై, లక్ష్మీదేవితోను, తనభక్తుల తోను విచ్చేసెను. ఆ సమయమునందున్న జ్ఞానసిద్ధాది మునిపుంగవులు, స్వయముగా తమ ఆశ్రమంబున కను గ్రహింప వచ్చిన అవిసెపూ కాంతివంటి కాంతిగలిగి, పీతాంబరధారుడై, కోటిసూర్యప్రభా భాసమానుడై, రత్నకిరీట కుండల కేయూర హారాదుల నలంకరించు కున్నవాడును, దేవదేవుండును, సుప్రసన్నహృదయుం డును, సచ్చిదానంద రూపుడునైన శ్రీమన్నారాయ ణుని దర్శించి పుత్రమిత్ర శిష్యులతో గూడ భక్తియు క్తముగా సాష్టాంగ నమస్కారమాచరించి దోసిలొగ్గి సర్వజ్ఞభగవానుని స్తుతించిరి.

ద్వితీయాధ్యాయము సమాప్తము.

ఓమ్

తృతీయాధ్యాయము.

జ్ఞానసిద్ధిః :-

శ్లో॥ విదురధిః విధిజ్ఞా వేదవేద్యం సుగుహ్యం
నిగమహృదయవాసం నిశ్చలం న క్రియం ।
హిమకరరవిశర్వ బహ్మముఖ్యైగ్న కేంద్రైః
స్తుతచరణయుగం త్వాం నౌమి భూయస్సురమ్యమ్॥ 1

,, భవాన్న వాచాం విషయోఽపి నిత్యం
భవార్చితాం ఘ్రిర్భవతీతి హంతా ।
భవార్ణవస్థైస్సతతం భవాద్యైః
స్తుత్యో భవద్భూధర భూతరూపైః॥ 2

,, భూతాని భూతాని తథైవసన్తి
భవ్యాని సర్వాణి చరాచరాణి ।
భవద్విభూతిః పరమా పరస్మా
త్పరో భవానీపతిపూజితాంఘ్రిః ॥ 3

,, త్వమీశ్వరో యన్నిఖిలం విభాతి
మాయామయం ప్రసక్షణికం ప్రమీశ ।
చరాచరం విశ్వమనేకబీజం
భూతైర్మహద్భిస్సహ మాయయా చ ॥

,, ఆదౌ తథాంతే చ భవాన్ సమగ్రం
విశ్వావతస్థః భవసీహ మధ్యే ।
అన్నస్య యజ్ఞస్య చ తన్మరాలే
చతుర్విధస్యాపి విచిత్రరూప ॥

,, సుప్త్వా త్వదీయం పరమం సుఖం తు
సంతీవ్య సచ్చిత్సుఖరూపమేతత్ ।
ప్రతీయతే యద్వ్యదిదం జగచ్చ
సుచన్ద్రికాయాం తు హారే పయోభిః ॥

,, ఆనందవారాన్నిధిరీశ్వరత్వం
త్వమేవ తద్వచ్ఛితి సర్వతోఽపి ।
సర్వాకరం సర్వపురాణసారం
త్వత్తస్సమస్తం త్వయి లీయతే చ ॥ 7

,, ఆత్మా జనానాం హృదయాంతరజన్య
స్సాక్షాత్త్వమీశోఽఖిలలోక వంద్యః ।
ద్రష్టుం న శక్తో మనసాఽపి యద్వ
న్న దృశ్యసే మాం సదృశాంత్వమత్ర ॥ 8

,, నమో నమస్తే శివ తే నమోఽస్తు
నారాయణస్త్వం కురు మాం కృతార్థమ్ ।
త్వద్దర్శనం మా విఫలం మమాస్తు
నమో మురారే పురుషాయ తుభ్యమ్ ॥ 9

,, త్వం మాం సదా పాహి సురేశ్వరస్త్వం
నమశ్చరేశాఖిలలోకవంద్య ।
ఏవం కృతేఽహం చ కృతః కృతార్థో
న తేఽపి కించిత్ప్రతియాతి నాశమ్ ॥ 10

,, కృపా నిదానంతు భవాన్ మహాత్మా
శోచ్యస్తథాఽహం చ భవార్ణవస్థః ।
సంశుద్ధపాపేశ్వర లోకవన్ద్య
సంసార సన్ధౌ పతితం మురారే ॥ 11

శ్లో॥ నమస్త్రైలోక్యనాథాయ ॥ నమస్త్రైలోక్యవాసినే ।
అనంతాయాదిబీజాయ । విష్ణవే వేధసే నమః ॥ 12

,, హంసాయ హంసపతయే । నమః పూర్ణసనాత్మనే ।
గుణాతీతాయ గురవే । నమస్తే కరుణానిధే ॥ 13

,, నిత్యానందసుధాబ్ధివాసనిధయే । స్వర్గాపవర్గాప్తయే
నానాభేదవివర్జితాయ సుతరాం । తేజస్స్వరూపాయ చ ॥
సాధుస్వబ్ధిగహృన్నివాసమహతే । స్వస్తిప్రదాయాత్మనే
గోవిందాయసురేశ్వరాయహరయే। కృష్ణాయతుభ్యంనమః ॥ 14

,, విశ్వోత్పత్తివిపత్తిరక్షిపతయే । వైకుంఠవాసాయ తే
వ్యాసాద్యైర్నతిపాదపద్మవిబుధై । రానమ్రితాశ్శంకరైః ।
స్తుత్వా తే పదభక్తినావమధికం । త్వారుహ్య జన్మార్ణవం
తీర్త్వాత్వాంసమమాపురార్తిహరణం। తేనోమయం తేహరే ॥ 15

,, నానాబోధసుతర్కవాక్యనిచయై । ర్నానాపురాణాగమైః
నానా శాస్త్రవిచారనీతిసహితై । ర్న త్వాం విదుర్మానవాః ।
త్వద్భక్త్యా చ నిరంజన ద్యుతిబలా। త్త్వత్పాదపద్మంహరే
పశ్యన్త్యాత్మవిశేష మీవసరితం । త్వద్భక్తిరత్యుత్తమమ్ ॥

తా॥ ఆ నైమిశారణ్యమునందున్న మునులలోనెల్ల నన్నివిధంబులచేతను పెద్దవాడై నజ్ఞానసిద్ధుడు ఓ పుండరీకాక్ష! వేదవేత్తలు నిన్ను వేదవేద్యుడని, వేదవ్యాసుడని, అద్వితీయుడని, సూర్యచంద్రనేత్రుడని వచింతురు. బ్రహ్మరుద్రేంద్రాదులు స్తుతింపదగిన నీపాదపద్మంబులకిదే వందనంబు. వాచ్యుడవైననీవు, అవాఙ్మానసగోచరుండవు. సంసారభయ పరిహారకుండవు. బ్రహ్మాది స్థావరాంతముగల ప్రాణికోట్లు నీ విభూతియేగాని అన్యము గాదు. అందుచే నిన్ను పరాత్పరుడని స్తుతింతురు. ఓ ప్రభూ! నీవీ పదునాల్గులోకముల యుత్పత్తిలయములను చేయువాడవు. ఓ చిదానందరూపా! నీవు సర్వాన్తర్యామివైయుండి జఠరాగ్నిరూపమున జనులచే తినబడిన చతుర్విధాన్నమును పచనముగావించి దేహములకు బలమొసంగువాడవు, ఓ పరతత్త్వరూపా! నీకిదే వేయివందనములు, ఓ పురాణపురుషా! ఓ మురారే! ఓ మాధవా! నీ దర్శనము నిష్ఫలము గారాదు. నన్ను కృతార్థునిజేయుము. నీవు దయార్ద్ర హృదయుండవు. నేనీ సంసార పంకిలమున బడి లేవ లేకుంటిని. నన్నుద్ధరింపుమా! చతుర్దశభువనాధారా! లోకరక్షకా! నీకివే వేలకొలదివందనములు. సకల జగన్నివాసుడవు, సకల జగదుత్పత్తిలయకారణుడవు, వ్యాసాది మునిపుంగవార్చితుండవు, అచ్యుతుండవు, వైకుంఠవాసుడవు నగు నీకిదే నమస్కారము. నిను భజించినవారు నీపాదంబులను నావనెక్కి సంసారసాగరమును తరించుచున్నారు. మానవు లెన్నిపురాణములు జదివినను యెన్నిశాస్త్రచర్చలు గావించినను నిను జూడజాలరు. నీ భక్తులకు మాత్రమే నీవు దృగ్గోచరుండవు.

శ్లో॥ హస్తీంద్రధ్రువపాలకాయవిభవే ॥ ప్రహ్లాద సంరక్షిణే
మార్కండేయవిభీషణోద్ధవపరి । త్రాత్రేయశస్సంపదే ।
త్వన్నామగ్రహణేన పాతకచయం । తూర్ణం చ నశ్యత్యహో
దిష్ట్యాయస్సకృదేవతే పదయుగం। ప్రాప్నోతితుభ్యంనమః ॥

,, కేశవాయ నమస్తేఽస్తు । నమో నారాయణాయ చ ।
గోవిందాయ నమస్తేఽస్తు । మాధవాయ చ విష్ణవే ॥ 18

,, మధుసూదనాయ దేవాయ । మహేశాయ మహామతే ।
త్రివిక్రమాయ నిత్యాయ । వామనాయ నమోఽస్తు తే ॥19
,, శ్రీధరాయ నమస్తేఽస్తు । హృషీకేశ తే నమః ।
నమస్తే పద్మనాభాయ । నమో దామోదరాయ చ ॥ 20
,, సంకర్షణ నమస్తుభ్యం । పాహ్యస్మాన్కరుణానిధే।

తా॥ ఓ గజేంద్రరక్షకా! ప్రహ్లాదవరదా! ధ్రువసంరక్షకా! మార్కండేయ విభీషణాది భక్తరక్షకా! ఏ మానవుండొక్కపరి నీ పాదపద్మంబులను సేవించునో వాడు సర్వపాతకనాశము నొందినవాడగును. ఓ కేశవా నమస్కారము, నారాయణా! నమస్కారము, మాధవా! నమస్కారము, గోవిందా! నమస్కారము, విష్ణో! నమస్కారము, మధుసూదనా! నమస్కారము, త్రివిక్రమా! నమస్కారము, వామనా! నమస్కారము, శ్రీధరా! నమస్కారము, హృషీకేశా! నమస్కారము, వాసుదేవా! నమస్కారము, ప్రద్యుమ్నా! నమస్కారము, పురుషోత్తమా! నమస్కారము, అధోక్షజా! నమస్కారము, నారసింహా! నమస్కారము, అచ్యుతా! నమస్కారము, జనార్దనా! నమస్కారము, ఉపేన్ద్రా! నమస్కారము, ఓ హరే! నమస్కారము, నన్ను కాపాడుము అని స్తుతించెను.

స్తుతస్త్విత్థం భగవాన్ । జ్ఞానసిద్ధినువాచ హ ॥ 21
శ్లో॥ ఈషత్స్మితాబ్జవదనో । విష్ణుర్గ్వైకుంఠవల్లభః

శ్రీ భగవాన్:—

తుష్టోఽహం జ్ఞానసిద్ధేఽద్య । వరం వరయ సువ్రత ॥ 22
శ్లో॥ త్వయా కృతేన స్తోత్రేణ । ప్రసన్నం చ మనో మమ ।

తా॥ అట్లు స్తుతించిన జ్ఞానసిద్ధునిజూచి శ్రీహరి యించుక చిరునవ్వుతో నిట్లనెను. ఓ జ్ఞానసిద్ధీ! నీ స్తోత్రవచనముల కే నెంత నలరితిని. ఏదేని వరము నీ యిచ్ఛవచ్చిననది కోరు కొమ్మనెను.

ఋషిః:—

త్వత్పదం దేహి గోవింద । కృపా చేదస్తి తే మయి ॥ 23
శ్లో॥ న కాంక్షయేఽహమధిక । మితోఽన్యం వరముత్తమమ్।

తా॥ అంత నా జ్ఞానసిద్ధి పరమాత్మ స్వరూపుడా! నాకు సర్వదా నీ పాదపద్మములందే మనసుండునటుల ననుగ్రహింపుము. అన్యమేదియైనను నాకక్కరలేదనెను.

శ్రీ భగవాన్:—

తథా భవిష్యతి మునే । శృణు చాన్యం సుఖప్రదమ్ ॥ 24
శ్లో॥ లోకే కేచిద్దురాచార । మాశ్రయంత్యల్పబుద్ధయః ।
కల్పయేఽహం వ్రతం తేషాం । శ్రుత్యుక్తమఘనాశకం॥ 25
,, శృణ్వంత్వత్ర స్థితాస్సర్వే । వాక్యం మే భూతశంకరం ।
అహమాషాఢమాసస్య ॥ దశమ్యాం శుక్లపక్షకే ॥ 26
,, నిద్రాం కరోమి విప్రేంద్ర । లక్ష్మ్యా సహ పయోనిధౌ ।
ఉద్బుధ్యేఽహం తథైవోర్జే । శుక్లద్వాదశవాసరే ॥ 27
,, మమసుప్తిప్రదే పుణ్యే । భూమ్యాం మాసిచతుష్టయే ।
యస్తు వ్రతాదిదానైశ్చ । భక్త్యామాముపాసతే ॥ 28
,, తేషాం పాపాని నశ్యంతి । సన్నిధిర్మే భవేచ్చిరం ।
న కుర్యాద్యది యో లోకే । వ్రతం మాసచతుష్టయం ॥ 29
,, మత్స్వప్తికారణే పుణ్యే । స యాతి నిరయాలయం ।
కుర్వన్తు మునయస్సర్వే । లోకే మద్భక్తిమాశ్రితాః ॥ 30
,, మదాజ్ఞయా మునిశ్రేష్ఠాః । వ్రతమిష్టార్థదాయకమ్ ।
న కరోతి యదా మూఢా । శ్చాతుర్మాస్య వ్రతంశుభమ్॥ 31
,, బ్రహ్మఘ్నగతిమాప్నోతి । కిమన్యైర్బహుభాషణైః ।
నిద్రాలస్యజడాద్యైశ్చ । దుఃఖజన్మజరాదిభిః ॥ 32
,, లాభాలాభైస్తథాఽన్యైశ్చ । న చాస్తి మమ తైర్భయమ్॥
యే మద్భక్తిపరా లోకే । యేవై సద్ధర్మవర్జితాః ॥ 33
,, తేషాం భక్తిపరీక్షార్థం । సుప్తివ్యాజముపాశ్రయేత్ ।
విహితాం యే మమాజ్ఞాం చ । యే కుర్వన్తి మమప్రియం॥ 34
,, తేషాం పాపాని నశ్యన్తి । మనోవాక్కాయజాని చ ।
స్తోత్రం యః పఠతే పుణ్య । మిదం సంధ్యాత్రయే నరః! 35
,, మద్భక్తిగచలా చాస్తు । స వైకుంఠే చిరంవసేత్ ।
ఇత్యుక్త్వా భగవాన్ కృష్ణః । సలక్ష్మ్యా క్షీరసాగరమ్ ॥ 36
,, ఆషాఢస్య దశమ్యాం తు । శుక్లాయాం ప్రయయౌ హరిః ।
శేతే సుధా నిధౌ కృష్ణః । ఫణితల్పే సుఖప్రదే ॥ 37

తా॥ అంతినా జగద్రక్షకుడు ఓ జ్ఞానసిద్ధీ! నీవుకోరిన వరమిచ్చితిని. వేరొకటి కోరుకొను మిచ్చెద. లోకమునందు చాలమంది దురాచారులై, బుద్ధిహీనులై యున్నారు. వారి పాపములుపాయుట కొక వ్రతమును కల్పించెదను. అది సర్వజన సుఖకరము, సుకరము. నేను ఆషాఢ శుద్ధదశమినాడు లక్ష్మీదేవితో గూడ

శేషశయ్యపై క్షీరసాగరమున సుఖనిద్రకై పరుందాను తిరిగి కార్తికశుద్ధద్వాదశినాడు సుఖనిద్రనుండి లేచి క్షీర సాగరమును విడతును. ఆ నాలుగు మాసముల కాల ములో నాకిష్టమైన చాతుర్మాస్య వ్రతము నొనరించు వారికి నిఖిల పాపంబులు నశించి సాయుజ్యము లభిం చును. ఆకాలమందా వ్రతమును చేయనివాడు నరక కూపమునబడును మీరందరా వ్రతమును నాచరింపుడు; ఇతరులచే నాచరింపజేయుడు. ఆ వ్రతము నాకాలములో జేయనివాడు బ్రహ్మజ్ఞానమునను దూరుడగును. చేసిన వారికి జన్మజరావ్యాధులవలన బాధలుండవు నా యందుభక్తి గలవారిని లేనివారిని పరీక్షించుటకు నిద్రా వ్యాజమున నేనట్లు శయనింతును. ఇప్పుడు నీవు సెరిం చినస్తోత్రమును త్రిసంధ్యలందు పఠించినవారు నాసన్నిధి నుందురు. విష్ణుభగవాను డట్లు మునులకాదేశించి శ్రీ దేవితోగూడ నా పాల సముద్రమునకేగి శేషువాన్పుపై పవ్వళించెను.

శ్లో॥ విష్ణువాక్యమిదం పుణ్యం । సుపుణ్యం మే మహామునే ।
సర్వవ్రతోత్తమానాం పుణ్యం । చాతుర్మాస్యం ఫలప్రదమ్ ॥ 38
,, పాపినాం సో దురాత్మానాం ... ।
వ్రతం సమాచరేత్సమ్యక్ । కృత్వా ప్రాప్తే ... ॥ 39
,, బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యా । శూద్రాశ్చాపి తథా పరే ।
పత్న్యశ్చ స్త్రీజనాస్సర్వే । ప్రాప్తా విష్ణుపదం గతాః ॥ 40
,, అభర్తా వా సభర్తా వా । విధవా కోమలా ... ।
అవశ్యమిదం భద్రం । వ్రతం సమ్యక్సమాచరేత్ ॥ 41
,, నాచరేద్యది యో మోహాత్ । తదా దేవగ్రహం శుభమ్ ।
బ్రహ్మఘ్నగతిమాప్నోతి । శుచిత్వం నైవ విద్యతే ॥ 42
,, మనోవాక్కాయ శుద్ధేన । సపర్యాం విష్ణవేఽన్వహం ।
యః కరోతి స ధన్యోఽభూ । త్సుప్తే దేవే జనార్దనే ॥ 43
,, యో న కుర్యాద్వ్రతం పుణ్యం । విష్ణోస్సుప్తి సుఖప్రదమ్ ।
సురాపగతిమాప్నోతి । కోటిజన్మస్వసంశయః ॥ 44
,, చాతుర్మాస్యవ్రతం పుణ్యం । తుష్టయే పరమాత్మనః ।
న కుర్యాద్యది వా మోహా । త్స గోఘ్నస్య గతింలభేత్ ॥45
,, వ్రతం సమాచరేన్నిత్యం । యేనకేనాపి మానవః ।
సోఽపి క్రతుశతంపుణ్యం । ప్రాప్య పశ్చాద్ధరింవ్రజేత్ ॥ 46
,, ఇత్యాకర్ణ్య హరేర్వాక్యం । చాతుర్మాస్యవ్రతం శుభమ్ ।
జ్ఞానసిద్ధాదయస్సర్వే । కృత్వావిష్ణుపదం యయుః ॥ 47

తా॥ ఓ జనకరాజేంద్రా! శ్రీహరి యానతిచ్చిన చాతుర్మాస్య వ్రతమును నీకెరింగించితిని అని వసిష్ఠ మహర్షి వచించెను. అంగిరసుడు విత్తపునకు జెప్పెను. ఈ వ్రతము నాచరించుటకు స్త్రీ పురుష భేదము గాని. శిష్ట దుష్టభేదముగాని లేదు. నాలుగువర్ణములలో నెవ రైనను జేయనచ్చును. సువాసిని, వితంతువు, యోగిని యెవరాచరించినను భగవత్ప్రీతికరమేయగును. ఈ వ్రత మాచరించినవాడు విష్ణుసాయుజ్యమునుపొందును. శక్తి యుండియు చేయనివాడు గోహత్య, స్త్రీహత్య. శిశు హత్య, బ్రాహ్మణ హత్యలను జేసిన పాపునికంటె నెక్కుడు పాపియగును, జ్ఞానసిద్ధాదులీ వ్రతమాచరించి ధన్యులై వైకుంఠమున నున్నవారు.



శ్రీహర్యష్టకము

(ఆంధ్రీకృతము) శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల వెంకటనరసింహాచార్యులుగారు, తాడిపత్రి.

1. శ్లో॥ హరిర్హరతి పాపాని దుష్టచిత్తైరపిస్మృతః
అనిచ్ఛయాపిసం స్పృష్టో దహత్యేవహిపావకః

క. హరినామము పఠియించిన
దురితంబుల బాపునెట్టి దుష్టులకైనన్
యెరిగియు నెరుగక యంటిన
మరికాలెడు యగ్నిరీతి మహిమాన్వితమై.

2. శ్లో॥ సగంగాస గయాసేతుః సకాశీస చపుష్కరం
జిహ్వాగ్రే వర్తతేయస్య హరిరిత్యక్షరద్వయం.

క. హరినామము పఠియించిన
నరులకు గంగాదినదుల స్నానఫలంబున్
ధరపుష్కర కాశీగయ
దరుగుచు సేవించుఫలము దిరముగ గల్గున్.

3. శ్లో॥ వారణాస్యాం కురుక్షేత్రే నైమిశారణ్య ఏవచ
యత్కృతం తేనయేనోక్తంహరిరిత్యక్షరద్వయమ్.

క. హరినామము పఠియించిన
కరమొప్పగ కాశియందు ఘనకురుభూమిన్
వరనైమిశాదులందున
నెరపిన సత్కృతులఫలము నేరకకలుగున్.

4. శ్లో॥ పృథివ్యాం యానితీర్థానిపుణ్యాన్యాయతనానిచ
తానిసర్వాణ్యశేషాణి హరిరిత్యక్షరద్వయమ్.

క. హరియను రెండక్షరముల
ధరగలిగిన పుణ్యతీర్థ దర్శనమెల్లన్
సరియగు దులదూచినను
స్థిరమతులై దలచుడింక ధారుణిజనముల్.

5. శ్లో॥ గవాంకోటి సహస్రాణిహేమకన్యా సహస్రకం
దత్తంస్యాత్తేనయేనోక్తం హరిరిత్యక్షరద్వయమ్

తే. గీ. కనకభూషలు ధరియించుకన్యకలను
గోగణంబులనెన్నియో కొదువలేక
కోటిదానంబుజేసిన సాటియౌను
హరినిదలచిన ఫలమునకరయగాను.

6. శ్లో॥ ఋగ్వేదోఽథయజుర్వేదఃసామవేదోప్యథర్వణః
అధీతస్తేన యేనోక్తంహరిరిత్యక్షరద్వయమ్

క. వరుసగ నాలుగువేదము
లరమర లేకుండజదువ లభియించుఫలం
బిరువుగ గల్గును నరులకు
హరినామము నుచ్చరింప హరిదయచేతన్.

7. శ్లో॥ అశ్వమేధైర్మహాయజ్ఞైః నరమేధైస్తథైవచ
ఇష్టంస్యాత్తేనయేనోక్తంహరిరిత్యక్షరద్వయమ్.

క. నరమేధ మశ్వమేధము
వరయజ్ఞములాచరించి వసుధన్ సుజనుల్
మరిబొందగల్గు ఫలముల
హరినామమె యిచ్చుచుండు ననిశము దలపన్.

8. శ్లో॥ ప్రాణప్రయాణపాథేయం సంసారవ్యాధినాశనం
దుఃఖాత్యన్త పరిత్రాణంహరిరిత్యక్షరద్వయమ్.

తే. గీ. ఘోరసంసారవ్యాధిశో గూలకుండ
దుఃఖమను యబ్ధిలోపల దూగకుండ
మరణయాతన జెందుచునుగ్గకుండ
నరులరక్షింప శ్రీహరి నామమొకటె

9. శ్లో॥ బద్ధఃపరికరస్తేన మోక్షాయ గమనంప్రతి
సకృదుచ్చరితంయేన హరిరిత్యక్షరద్వయం

తే. గీ. హరినిదలచిన యట్టియే నరుడుగాని
దురితములబాసి నరకంబుదూరబోక
మోక్షమార్గపు బత్యంబుమూటగట్టి
మోక్షమేజెందు శ్రీహరిసాక్షిగాను

10. శ్లో. హర్యష్టకమిదంపుణ్యం ప్రాతరుత్థాయయఃపఠేత్
ఆయుష్యంబలమారోగ్యంయశోవృద్ధిశ్రియావహమ్.

క. హర్యష్టకమను స్తోత్రము
పర్యంకము నుండిలేచి ప్రతిదినమందున్
కార్యంబుగ పఠియించిన
ధైర్యబున బొందుయశము ధనమున్ బలమున్

11. శ్లో. ప్రహ్లాదేనకృతంస్తోత్రం దుఃఖసాగర శోషణం
యఃపఠేత్ స నరోయాతి తద్విష్ణోఃపరమంపదం

క. ప్రహ్లాదముని విరచితమై
యాహ్లాదము నొందజేయు హరిస్తోత్రంబున్
ప్రహ్లాద వరదుదలచియు
యాహ్లాదముతో బఠింప హరిజేరనగున్.

ప్రచారవిభాగము "భ క్తి ని వే ద న" పత్రికానుబంధము

బదరీవార్తలు

1. శ్రీ శ్రీమన్నారాయణ రామానుజజీయర్ స్వామివారున్ను, శ్రీమాన్ ఉ. వే తె. కం. గోపాలాచార్య స్వామివారున్ను ఈసంవత్సరము బదరీనారాయణమున మన సంఘముద్వారా కట్టించవలసిన రామానుజకూట నిర్మాణనిమిత్తమై 11-5-56 తేది నాటికే బదరికి విచ్చేసిరి. 12-5-56 వ తేది ఉదయముననే శ్రీ బదరీనాథుని దేవాలయ కవాటోద్ఘాటనము చేయబడెను. అప్పటినుండి వీరిరువురును శ్రీబదరీనారాయణముననే శ్రీ శ్రీనివాసరామానుజుల సన్నిధిలో సేవచేసియున్నారు.

2 ఇచ్చట శ్రీశ్రీనివాస రామానుజుల నిత్య కైంకర్యము యథావిధిగా బాగుగాజరుగుచున్నది.

3 వీరిరువురు బదరిలో శ్రీరామానుజకూట నిర్మాణ మహోత్సవమునకు అంకురారోపణ చేసినారు.

4 బదరిలో శ్రీజియ్యరు స్వామివారు 40రోజులు అష్టాక్షరీ జపదీక్షను నిర్విఘ్నముగా పూర్తిజేసి ప్రసన్న హృదయముతో ఉల్లాసముగా సేవచేసి యున్నారు.



5 బదరినారాయణములో శ్రీమాన్ తె. కం. గోపాలాచార్య స్వామి వారు పండితులు, సాధువులు, సన్యాసులు గల సత్సంగగోష్ఠిలో అనేక పండిత ప్రశ్నలకు సముత్తరము లిచ్చుచు సంప్రదాయవిశేష వివరములతో వారమునకు 3 రోజులు భగవద్గీతా విశేషార్థములను 2 రోజులు శ్రీ మద్రామాయణ రహస్యార్థ విశేషములను సాయంకాలం 4 గం ల నుండి గం 6-30 ల వరకు హిందీలోను, సంస్కృతములోను ఉపన్యసించుచు అచ్చటివారి హృదయములు ఆకర్షిస్తూ చున్నారు. మరియు వీరిచ్చట తాత్కాలికముగా ఏర్పరుచబడిన పాఠశాలలో ఉన్నత విద్యార్థులకు సంప్రదాయ కాలక్షేపములు బోధించు చున్నారు. 6. బదరీనారాయణములోనే ఈ సంవత్సరము శ్రీ జియ్యర్ స్వామివారు చాతుర్మాస్య వ్రతదీక్ష జరుపసంకల్పించినారు. 7.బదరిలో వీరిరువురు బదరీనాథుని కోవెల తలుపులుమూయువరకు (అనగా ఆశ్వీజమాసాంతమువరకు) శక్యమైనంత రామానుజకూట నిర్మాణమును సాగించుచు సేవచేసియుందురు. శ్రీస్వామివార్లతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుప దలచినవారు బదరీనారాయణం, గర్వాల జిల్లా, యు. పి. అను అడ్రసుకు వ్రాయవలెను.

బదరిలో — మనభాగ్యవిశేషము

ఇది శ్రీ బదరీనాథుని పరిపూర్ణ వాత్సల్యవిశేషమా! ఇది శ్రీ శ్రీనివాసుని చిద్విలాసమా! ఇది శ్రీ భగవద్రామానుజుల పరమ విలక్షణమైన కృపాకటాక్షమా! ఇది శ్రీ జియర్ స్వామివారి అష్టాక్షరీ జపపరీక్షకు సాక్ష్యమా! ఇది శ్రీ గోపాలసూరి నిరంతర నిస్స్వార్థనిష్కామ పూర్వకవిహితభగవదారాధనా ప్రభావమా! ఇది ఆంధ్రుల అదృష్టమా! ఇది కైంకర్యపరుల సంకల్పబలమా! ఇది అష్టాక్షరీ క్రతునిర్వహణ మాహాత్మ్యమా! ఇది ఋత్విగ్వరేణ్యులుధారాగతము చేసిన తపశ్శక్తియా! ఏమైననేమి బదరీ నారాయణములో మన రామానుజ కూటమునకు అన్నివిధముల వసతిగల అనుకూలమైన స్థలము అనుకొన్నది లభించినది, ఇది మనభాగ్య విశేషము ఇది మనమానందింపదగిన యంశము, ఈ స్థల మెచ్చటందురా:-

శ్రీ బదరీనాథుని దేవాలయమునకు-అభిముఖముగా అలకనందానదికి-ఆవలతీరమున ఉష్ణగుండమునకు-సమీపములో ప్రస్తుతము నిర్మింపబోవు పట్టణమునకు-మధ్య క్రొత్తగా వేయు సేతువునకు-ప్రక్కన రోడ్డునకు-దరిగానున్నది. లోగడమన రామానుజకూటమునకు స్థలమిచ్చిన చోటు బదరిలో ప్రవేశించు మొదటిలో మొదటి వంతెనవద్ద పోలీసుఠాణా గరుడవిగ్రహమున్న స్థలమునకు ఎదురుగా నున్నది. ఈస్థలముకన్న ఇప్పుడు దానమిచ్చిన స్థలము మన రామానుజ కూటమునకు అత్యంతోపయుక్తముగా నున్నది. ఈస్థలము లభించుట శ్రీ బదరీనాథ శ్రీనివాస రామానుజుల నిర్హేతుక కటాక్షవిశేషమని చెప్పక తప్పదు.

ఇప్పుడు మనకు లభించిన ఈస్థలము, ఇప్పటి ఖరీదునిబట్టి చూచిన 10వేల రూపాయలగును. ఈస్థలము లోగడ స్థలదానముచేసిన ఆ సేట్‌గారి స్వాధీనములోనే యున్నది. ఈస్థలము ఎంతనుండి ఎంతఖరీదు కడిగినను సేట్ అంగీకరించలేదు. ఈస్థలమునకు ఎన్ని బేరములు వచ్చినను బదరీనాథుడు పడనీయలేదు ఏలపడనిచ్చును? ఈ స్థలమును పరిగ్రహించు మహాపురుషుడు వేంచేయునన్న కోసమేమో

భగవంతుడంతటివాడు వామనావతారమెత్తి బలిని యాచించినది స్థలమునే గదా.

దేవుడు యాచించినది - దేవతలకోరిక   మనస్వామియాచించినది - మనకోరిక

ఈస్థలరామణీయకమును జూచి మన శ్రీ జియ్యర్ స్వామివారు సేటుగారిని ఈ స్థలమును రామానుజకూట నిర్మాణార్థమై దానమిమ్మనికోరగా అమాంతముగ సేటుగారు. "సన్నిధిగారూ మానుండి లేచిపొమ్మందురా! ఏమి?" అని అడిగెను సరే. అట్లైన నీయిష్టమని స్వామివారనుచుండగా సేటుగారి చిత్తములో శ్రీబదరీనాథుడు చేరెనుకాబోలు స్వామీజీ! నీవు సత్యసంకల్పుడవు రమ్మని స్వాగతమిచ్చి సంతోషపూర్వకముగా స్వామి కోరిన స్థలమును సర్వంకృష్ణార్పణమని సాత్త్వికత్యాగము చేసెను శ్రీ జియ్యర్ స్వామివారి చిరకాల వాంఛాంకుర మీనాటికి అంకురించినది. ఇకనుత్తరలో పల్లవించి, పుష్పించి, ఫలించును. ఈస్థల ప్రదాతయగు సేటుగారి నామము శ్రీ వేద్ శంకరదత్త బహుగుణ ఈ సేట్‌గారి బహుగుణనామము ఈనాటికి బహుగుణగా విశ్వవిఖ్యాతిగాంచినది.

ఈ స్థలములో ప్రస్తుతము ఈసంవత్సరమునకు 16 గదులతో రామానుజకూటమును నిర్మించుటకును మిగతగదులు వచ్చేసంవత్సరమున పూర్తిచేయుటకును నిశ్చయింపబడినది. క్రింద రోడ్డువైపు గుమ్మములలో 4 గదులు, అలకనందవైపు గుమ్మములలో 4 గదులు, ఇట్లే పైన 8 గదులు. మొత్తం 16 గదులలో ప్రస్తుత రామానుజ కూటము తయారగుచున్నది – కంట్రాక్టు జరిగినది. ఒక్కొక్కగది కట్టుటకు 3 వేల రూపాయలు అంచనా వేయబడినది. ఇందులో 34 వేల రూపాయల పనిచేయుటకు శ్రీ శంకరదత్త సేటుగారికి కంట్రాక్టు నిర్ణయింపబడి అడ్వాన్సు ఈయబడనది. మిగతా 14 వేల రూపాయలపనిని మనమే స్వయముగా చేయించుటకు ఏర్పాటు చేయబడినది. ఈ పనిని దగ్గర యుండి పూర్తిచేయింపవలెనని శ్రీస్వామివార్లిద్దరును బదరీ నారాయణముననే యున్నారు.

వీరిద్దరు సంవత్సరములో ఈ సంవత్సరముననే ఈపనిని పూర్తిచేయు పట్టుదలతో నున్నారు. ఇప్పుడే బదరీనాథ్ దేవస్థానంవారు 3 లక్షలు ఖర్చుపెట్టి ఆంధ్ర ధర్మశాలకు ప్రక్కగా రెండు సత్రములు కట్టించుటకు పూనుకున్నారు. ఇప్పుడే గవర్నమెంటువారు మానావైపునుండి 8 మైళ్లు టిబెట్టు సరిహద్దులవరకు రోడ్డువేయుటకు పూనుకున్నారు. ఇట్లు దేవస్థానం, గవర్నమెంటు, పెద్దపనులు ప్రారంభించుటచే కూలీలు, రాయి, కలప, మొదలగునవి దుర్లభమగుటచే లోగడ గది 1కి రు 2000-0-0లగునని నిర్ణయించుకొన్నది చాలక మరియొక వెయ్యికావలసివచ్చినది. ముందు మరమ్మత్తులకు సున్నపు పూతలకు గదులోపలయు సామానులు కొనుటకు మరియొక రు 500-0-0 లు పట్టును. మొత్తంగదికి రు 3500-0-0 లు అగునని తేలినది. లోగడ గదికి రు 2000-0-0 లు విరాళమిచ్చిన యుదారహృదయులందరును 500 లు [illegible] వెయ్యి రూపాయలు మాత్రము విధిగా వెంటనే బదరికిపంపించవలెనని విజ్ఞప్తి చేయుచున్నాము. బదరీనారాయణమున రామానుజకూటములో గదిముఖద్వారముందు మీ [illegible] శాశ్వతముగా నిలచిపోవును.

ఈసంవత్సరము మద్రాసు, తిరుపతి, ఏలూరు ప్రాంతములనుండి స్పెషల్ రైళ్లలోను మరియు ప్రత్యేకముగను చాలమంది ఆంధ్రద్రావిడ యాత్రికులు బదరినారాయణమునచ్చి శ్రీనివాసరామానుజులను దర్శించుకొని వెళ్లిరి. [illegible] డాక్టరు కృష్ణమూర్తిగారు నృసింహజయంతి శ్రీ నమ్మాళ్వార్ల తిరునక్షత్రోత్సవములు వైభవముగా జరిపించిరి. సికిందరాబాద్ నుండి శ్రీరామచంద్రరాజు గారు, హైదరాబాదునుండి ఆరావముదయ్య గారు వచ్చి సేవించుకొని వెళ్లిరి.

సికింద్రాబాదునుండి శ్రీ గిరిధరిలాల్ గారి తల్లిగారైన భాషిబాయిగారు ఆమె విశేషభోగములతో వైభవముగ పూజజరిపించెను. వేణుగోపాలపురమునుండి శ్రీ కొల్లు పాపయ్య చౌదరిగారు వచ్చి శ్రీవైష్ణవులందరకు వివిధ భోగములతో సహా చక్కనితదీయారాధనతో శ్రీ స్వామివారి పూజ జరిపించిరి, ఇంకను ప్రొద్దుటూరు, కడప, కర్నూలు, విజయవాడ, రాజమండ్రి, కుంభకోణం, తంజావూరు, సేలం మొదలగు ప్రాంతములనుండి పెక్కుమంది యాత్రికులు వచ్చి పెరుమాళ్లను సేవించి అర్చనాదులు జరిపిరి.

బదరి నారాయణ మందలి శ్రీ శ్రీనివాస రామానుజస్వామివార్ల

శాశ్వతకైంకర్యపరుల నామధేయములు

శ్రీ డింగిరి నరసింహస్వామి అయ్యంగారు గోదూరు
వాగ్దానం 275-0-0 లో యిప్పుడిచ్చినది 58-0-0
,, తాటుకొండ గెల్లయ్యగారు గోదూరు
వాగ్దానం 58-0-0 లో యిప్పుడిచ్చినది 29-0-0
,, గడ్డం వెంకటభూమారెడ్డిగారవారు ఆరమూరు 115-0-0
,, కన్హైలాల్ శివాజీ యోత్మల్ 275-0-0
,, రామనివాస్‌జీ భట్టర్ C/o లాడూరాంజీ
యోత్మల్ 29-0-0
,, రామగోపాల్ మహేశ్వరీ గాగడ్
మధ్యప్రదేశ్ 29-0-0
,, జగన్నాథ్ రాంగోపాల్ మోర్ అగ్రవాలా
మధ్యప్రదేశ్ 29-0-0
,, సన్నపనేని రామానుజదాసుగారు కొర్నిపాడు 30-0-0
,, తాడేపల్లి సుగుణవతిగారు C/o గాంధి శ్రీరాములుగారు
విజయవాడ 29-0-0
,, రాచపూడి కాళిదాసుగారు పొన్నూరు 29-0-0
,, గుండా సత్తెమ్మగారు మామిళ్ళగూడెం 58-0-0
,, తుమల బసవమ్మగారు కొల్లూరు 29-0-0
,, పైడిపల్లి రాజయ్యగారు కలకోట యిదివరలో
యిచ్చిన 150-0-0 గాక తిర్గియిప్పుడిచ్చినది 125-0-0
,, అకలంకం వెంకటరంగాచార్యులుగారు
కొర్నిపాడు 29-0-0
,, వంకదారు సత్యనారాయణగారు ఏలూరు. 116-0-0
,, ఎ శేషయ్యగారు 12 అమ్మగంవీధి మద్రాసు 29-0-0

అష్టాక్షరి మందిరనిర్మాణమునకై శ్రీ యం. వి. వి. కె. రంగాచార్యులుగారు కౌకిసాడయిదివరలోయిచ్చినదిగాక యిపుడు తిరిగియిచ్చినది 250-0-0

శ్రీ ఛాత్రాజాణీగారు (యిదివరలోని 1500-0-0గాక)
తిర్గి యిపుడుసమర్పించినది 1000-0-0

తాత్కాలికపూజల వివరములు

శ్రీ మాదల కక్కయ్యగారు గోదూరు రు 11-0-0
,, మహంతు దాశరథి స్వామీజీ 11-0-0
,, లక్ష్మణాచార్యజీ గాడిపూరా నాందేడు. 11-0-0
,, టటర్యాసో సఖరాం,గో గవర్నమెంటు భాగెస్టు
కంట్రాక్టరు చోర్ భావనీ మక్ సార్ పోస్టు 11-0-0
,, ప్రేమసుఖదాస్ రామేశ్వరదాస్‌జీ హనుమాన్‌గంజి
కట్నీ మధ్య ప్రదేశ్ 11-0-0
,, ఒకభక్తుడు కేరాఫ్ ప్రేమసుఖదాస్ రామేశ్వర
దాస్‌జీ అగ్రివాలా హనుమాన్‌గంజి కట్నీ 11-0-0
,, సుఖదేవ్ ప్రసాద్ జీ కట్నీ హనుమాన్‌గంజి 11-0-0
,, రామానుజదాస్ హనుమాన్‌గంజ కట్నీ 11-0-0
,, సేఠ్ ముసద్దీ లాల్ జీ రాజాబజారు లక్నో 11-0-0
,, యం. వెంకటేశ్వరరావుగారు విజయవాడ 11-0-0

క్రొత్తసంవత్సరమున చేయించినవి.

శ్రీ సత్తినూరారెడ్డిగారు అనపర్తి 11-0-0
,, కర్రి అబ్బాయి గారిభార్య అమ్మాయి గారు
అర్తమూరు 11-0-0
,, కర్రి వీరారెడ్డిగారి భార్య వెంకమ్మగారు
అర్తమూరు 11-0-0
,, నల్లమిల్లి విస్సారెడ్డిగారిభార్య ముక్కయమ్మగారు
అర్తమూరు 11-0-0
,, డా. కృష్ణమూర్తిగారు (అలివేలుమంగమ్మ కృష్ణ
మూర్తి కౌసేనమ్మ, లక్ష్మీనారాయణ యశోదమ్మ
గారు) చామరాజు పేట బెంగుళూరు 2. 11-0-0

స్థానికవార్తలు

1. నడిగడ్డపాలెం ఆశ్రమములో క్రొత్తగా కోదండరామస్వామి వారి కోవెలతయారగుచున్నది. ఇప్పటికి గర్భాలయము పైన ది. ముఖమండపమునకు పునాదులు లేచినవి పనిజరుగుచున్నది.
2. బదరీ శ్రీనివాసరామానుజుల ఆరాధన నివిత్తము వివరము లొసంగిన మహానుభావులగు కైంకర్యపరులకు బదరిలో వారి గోత్రనామములతో పూజగావింపబడిన తులసీ ప్రసాదములు ఆశ్రమమునుండి పోస్టుద్వారా పంపబడుచున్నది.
3. భగవద్గీతా శ్లోకోత్తరావళి 3 వభాగం 16, 17, 18, అధ్యాయములు ముద్రణపూర్తి అయినది.
4. గతసంవత్సరపు హరినామ సంకీర్తన క్రతువిపోర్టు ఆషాఢంలో రు 1-0-0 తప్పకవగాని వివరములు పంపిన జపపరులకు అందింపబడును.
5. భక్తినివేదన చందాల వసూలు నిమిత్తమై మన సంఘ కార్య నిర్వాహకవర్గ సభ్యులగు శ్రీ విష్ణుముఠకల వీరరాఘవదాసు గారు మీప్రాంతములకు వచ్చుచున్నారు.
6. చందాదారులు జాబువ్రాయునపుడు పత్రికపైగల తమచందా నెంబరు తప్పక తెలుపుచుండవలెను.
7. తిరునక్షత్రముల "వైభవమును" గురించిగాని, పండుగల "ప్రయోజనము" ను గురించిగాని, పర్వదినముల ప్రభావమును గురించిగాని, అవశ్య జ్ఞాతవ్యములైన అనుష్ఠానములను గురించి గాని సంప్రదాయజ్ఞులైన సహృదయులు వ్యాసములు పంపిన చో పత్రికలో ప్రకటించగలము.
8. వ్యాసములు పంపువారు పేజీకొకవైపు మాత్రమే విడి విడిగా వ్రాసి పంపప్రార్థన.

ఒ క మ న వి

ప్రియ పాఠకమహాశయులారా !

మన సంఘప్రధాన కార్యదర్శులగు శ్రీమాన్ ఉ. వే. తె. కం. గోపాలాచార్య స్వామి వారు భగవద్గీతను గుఱించి చేయుచున్న కృషి మీ రెఱుంగనిది కాదు.

భగవద్గీతను బహుముఖముల శోధించి భగవద్రామానుజ భాష్యమును, తాత్పర్యచంద్రికను సమగ్రముగా సమీక్షించి సారమును సమీకరించి చక్కగా, సులభశైలిలో పండితపామర రంజకముగా వీరు భగవద్గీతను నాటకముగాను, ప్రశ్నోత్తరావళిగాను, గీతోపదేశహారముగాను, ప్రతిపదార్థ టీకా తాత్పర్యరూపముగాను, పత్రికావ్యాసములుగాను, శిష్యాచార్యపాత్రక్రమానుగుణముగాను, ఉపన్యాసములుగాను ఎన్నెన్నిరీతులగానో రచించిరి. ఇంకను గీతామృతపానమందు వీరికి తృప్తి తీరకున్నది. ఈసంవత్సరము రాబోవు గీతాజయంతికి గీతోపదేశహారము, 2 వ భాగము అత్యుజ్జ్వల వ్యాసములతో ప్రచురింప బద్ధకంకణులై యున్నారు.

1. విషాద యోగనామ నిర్వచనము
2. భగవంతుని పరిపూర్ణావతారమేది ?
3. 'అపర్యాప్తం' శ్లోకార్థోపన్యాసము (సంభాషణ)
4. 'నత్వేవాహం' శ్లోకార్థోపన్యాసము (సంభాషణ)
5. అర్చావతార వైభవము (యోగమార్గం)
6. రాజవిద్య
7. నవధాభక్తి, (రామాయణోదాహరణములతో సమన్వయము)
8. మన్మనాభవ శ్లోకార్థ పూర్ణోపన్యాసము.
9. పత్రం పుష్పం శ్లోకార్థోపన్యాసము.
10. భగవద్విభూతివిస్తరము (పురాణేతిహాసములతో సముద్ధరణము)
11. శ్రీకృష్ణుని సహజ రూపము
12. ద్వాదశాధ్యాయ పంచశ్లోకి
13. నీవు భగవత్ప్రియుడ వెట్లగుదువు?
14. నీ నిజరూపమెట్టిది?
15. నీ నిజస్థితికి ఋజుమార్గము.
16. చెరసాల విముక్తిమార్గము.
17. గుణత్రయ విభాగము (గీతలోని యావద్విభాగములు టేబిలుసారములో చూపబడును.)
18. సంసార వృక్ష స్వరూపము.
19. జీవుని పరలోకయాత్ర.
20. భగవన్మహిమ వర్ణనము,
21. నరక ద్వారములు.
22. ఆహార వివరములు.
23. త్రివిధ ప్రసాద విమర్శనము.
24. తపస్సు (సర్వసాధారణము)
25. ఓమ్. తత్. సత్. శబ్ద సమన్వయవిశేషము.
26. త్యాగస్వరూప నిష్కర్ష.
27. కారణ పంచకము.
28. వర్ణాశ్రమ ధర్మములు.
29. శాస్త్రిసారము, (చరమ శ్లోకముపై అపూర్వవిమర్శ)
30. గీతాప్రభావము
31. జీవకర్తృత్వవిచారము

ఈవిషయములతో గ్రంథము సుమారు రెండువందల పేజీలుండును. ఈ గ్రంథము గీతాతత్త్వ జిజ్ఞాసువులకు, గీతోపన్యాసకులకు, పండితులకు, పామరులకు, విద్యార్థులకు, స్త్రీలకు, కాలక్షేపపరులకు అత్యంతోపయుక్తముగా నుండుననుటలో ఆవంతయు సందేహములేదు.

ఈ గ్రంథ ముద్రణమునకు దాదాపు రు 500-0-0 లు కానగలవని అంచనా వేయబడినది. గీతాభిమానులెవరైనను ఈ గ్రంథముద్రణకు సాయపడుదురేని వారిఫోటో వేయించి వారిపేరుతో నిది యచ్చువేయించబడును. లేక ; గీతాభిమానులెవరైనను ఈ గ్రంథముద్రణకు రు 5-0-0 లు తక్కువకాని విరాళమును యం. ఒ. ద్వారా మా కార్యాలయమునకు పంపుదురేని వారినామావళి యిందు ప్రకటింపబడును. గీతాభిమానులీ గ్రంథ ప్రచురణకు తగురీతి ప్రోత్సహింతురు గాక యని మనవి చేయుచున్నాము.

ప్ర క ట న

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ ప్రధానకార్యదర్శులగు
శ్రీమాన్ ఉ. వే. తె. కం. గో పా లా చా ర్య స్వా మి వా రి
రచనలు

1. భగవద్గీతా ప్రశ్నోత్తరావళి:-

1 వ భాగం రు 1-0-0. - 1, 2, 3, 4, 5, 6, అధ్యాయ సమీక్ష.

2 వ భాగం రు 1-0-0. - 7, 8, 9, 10. 11, 12. అధ్యాయసమీక్ష.

3 వ భాగం రు 1-0-0. - 13. 14, 15, 16, 17, 18. అధ్యాయసమీక్ష.

సంప్రదాయానుగుణముగా భగవద్గీతాసారమును చక్కగా సమీకరించి పండిత పామర రంజకముగా రచింపబడిన మహోత్తమ గ్రంథము. ఇది సేవించిన వారికి గాని దీని మహిమ తెలియదు.

పై మూడుభాగములు ఒకేసారి తెప్పించుకొనువారికి రు 2-8-0 లకే యివ్వబడును. తెప్పించుకొనువారే పోస్టేజి భరించవలసి యుండును. ఈపుస్తకములు సంఘము తాలూకు విజయవాడ, బందరు, గుడివాడ, ఏలూరు, రాజమండ్రి వగైరా గ్రామాలలో నున్న పుస్తకవిక్రయశాఖలలోకూడ లభించును. ఈ గోపాలగీత "ప్రశ్నోత్తరావళి" 4 నెలల కొకసారి 6అధ్యాయముల చొప్పున పరీక్షాపాఠ్యగ్రంథముగా నిర్ణయింపబడి ప్రచారములో నున్నది.

2. ద ర్శ న ము లు. వెల రు 0-4-0.

దర్శనములనుగురించి శ్రీ గోపాలాచార్యస్వామివారు చక్కగా సులభశైలిలో పుస్తకముగా రచించిరి. దర్శన జిజ్ఞాసువు లీగ్రంథమును తప్పక సేవించి తీరవలెను.


Regd. No. A. 195.
BHAKTINIVEDANA Nadigaddapalem, (Via) Tsunduru. Guntur Dt.

శ్రీమాన్ [illegible]

Printed, Edited and Published by Sreeman T. K. Gopalacharyulu
at Sriman Press, Nadigaddapalem, Tsunduru P. O.

భక్తినివేదన

(వేదాంతపత్రిక)



సంపుటి ౬ | దుర్ముఖి-శ్రావణము | సంచిక ౫

సంపాదకులు:-

శ్రీ. వి. వి. సం. ప్రధానాచార్యదర్శి

తె. కం. గోపాలాచార్యులు.

సహాయసంపాదకులు:-

కవిరత్న

గుడిమెళ్ళ రామానుజాచార్యులు,

ప్రకటన

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘాధ్యక్షులగు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారిచే ఆంధ్రమున అనువదింపబడిన :—

—: సంప్రదాయరహస్యగ్రంథములు :—

1. ముముక్షుప్పడి — "ఆంధ్రానువాదము" — రూ 1-4-0 లు.
2. సారసంగ్రహము ,, రూ. 0-6-0 లు.
3. తనిప్రణవము ,, రూ 0-8-0 లు.
4. నిగమనప్పడి ,, రూ. 0-8-0 లు.
5. అర్థపంచకము ,, రూ. 0-12-0 లు.
6. తత్త్వత్రయము ,, రూ. 0-10-0 లు.
7. యాదృచ్ఛికప్పడి ,, రూ. 0-8-0 లు.
8. శ్రీవచనభూషణం(అచ్చులోనున్నది)

ఈ గ్రంథములు పరీక్షకు పెట్టబడుచున్నవి. ఉత్సాహముగల పంచసంస్కార సంపన్నులైన స్త్రీ పురుషు లందరు వయస్సుతో నిమిత్తము లేకుండ నాలుగు వర్ణములవారు ఈ పరీక్షలో పాల్గొనవచ్చును. 3 నెలల కొక గ్రంథము పరీక్షకు పెట్టబడును. ఈ పరీక్ష రెండు విధములుగా నుండును.

1. సూత్రపరీక్ష. 2. సూత్రార్థపరీక్ష.

1. సూత్రపరీక్ష యనగా సూత్రములను తూర్ణముగా వర్ణించి శుద్ధముగా సుశిక్షితముగా ఎక్కడ అడిగిన అక్కడ ధారావాహినిగా చెప్పగలిగి యుండవలెను, ఇది ముఖపరీక్షగా జరుగును.

2. సూత్రార్థపరీక్ష యనగా సూత్రములను కంఠస్థము చేసుకొని శ్రీ జీయర్ స్వామివారి ఆంధ్రానువాదమును లిఖితరూపముగా పరీక్ష ఈయగలిగి యుండవలెను. ఈ పరీక్ష పత్రికాముఖముగా జరుగును.

ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారలకు సంఘముతరఫున బిరుదములు, బహుమతులు ఇవ్వబడును.

గీతాపరీక్షలు

రాబోవు గీతాపరీక్షలు ఈ సంవత్సరం [illegible] 2-12-56 వ తేది ఆదివారమున జరుపబడును. [illegible] పరీక్షా రుసుము 0-8-0 లతో దరఖాస్తులు కార్యాలయమునకు పంపవలెను. [illegible] పాఠ్యక్రమము

ఈ పరీక్షను [illegible] గీతా [illegible] ప్రశ్నోత్తరావళి [illegible] 16, 17, 18 అధ్యాయములు [illegible] శ్లోకములు.

అధ్యా :- 16: 1-2-3-4-5-[illegible] శ్లోకములు. అధ్యా :- 17: 8-9-10-[illegible] 15-16-17-18-19-20-21-22 శ్లోకములు. [illegible] 44-46-55-56-59-61-62-64-65-66-[illegible]

గీత ప్రశ్నోత్తరావళి [illegible] వ్రాసిన బడయగలరు.

[illegible]

శ్రీమతే నారాయణాయ నమః

తిరునామము

శ్లో॥ వైకుంఠేతుపరేలోకే। శ్రియాసార్థంజగత్పతిః।
ఆస్తేవిష్ణురచింత్యాత్మా।భక్తైర్భాగవతైస్సహ॥

శ్రీమన్నారాయణుఁడు నిత్యముక్తానుభావ్యుఁడై (వాఙ్మనసాగోచరుఁడై) శ్రీవైకుంఠ దివ్యధామమున ప్రకాశించుచుండును.

ఆయనే పరబ్రహ్మము. బ్రహ్మయనగా "బృహతి బృంహయతి తస్మా దుచ్యతే పరం బ్రహ్మ" అని శ్రుతియు, బృహత్వాద్బృంహణత్వాచ్చ తద్బ్రహ్మేత్యభిధీయతే అని స్మృతియు స్వరూపేణ గుణైశ్చ యత్రాన వధికాతిశయం సోఽస్యముఖ్యార్థః॥ అని నిర్వచనమున్నుగలవు. అనగా ఆయన స్వరూపము గొప్పది. గుణములు గొప్పవి. ఆయన తన సంకల్ప మాత్రము చేతనే తన యాశ్రితులను తనంతవారినిగా జేయుగల శక్తిగలవాఁడును, అఖిల హేయ ప్రత్యనీకుఁడును, సమస్తకల్యాణ గుణాకరుఁడునై యున్నాఁడు. ఇట్టి పరంబ్రహ్మము తాను నిత్యముక్తానుభావ్యుఁడైయెనను బద్ధచేతనులను గూడ నంతరాత్మయై సదావిరాజిల్లు చున్నాఁడు. కర్మబద్ధుఁడగు నా జీవుఁడు తనకంతరాత్మయగు పరమాత్మ నెరుగజాలకను. ఉపాసించ జాలకను. తాపత్రయా విష్టుఁడై జననమరణ చక్రమునబడి పరితపించుచున్నాఁడు.

శ్లో॥ ఏవం సంసృతి చక్రస్థే। భ్రామ్యమాణేస్వకర్మభిః।
జీవే దుఃఖాకులేవిష్ణోః।కృపాకాప్యుపజాయతే॥

ఇటుల సంసార చక్రమునబడి క్రిందు మీదగుచు నపారదుఃఖములచే నాకులుఁడగుచు నశక్తుఁడు నజ్ఞానియు, నగు బద్ధచేతనునిపై నపారకారుణ్యవాత్సల్య నిధియగునా పరమపురుషుని నిర్హేతుక జాయమాన కటాక్షము, హాటాత్తుగ నొకానొకప్పుడు ప్రసరించుచుండును.

శ్లో॥ విచిత్రాదేహసంపత్తి రీశ్వరాయనివేదితుం।
పూర్వమేవకృతాబ్రహ్మన్ హస్తపాదాది సంయుతా॥

లోకములో నొకరైతు తనకొక జీతగాని నేర్పరచుకొని వాఁడు తనపనిని చక్కగా జేయుచు నానందమొందుటకై బట్టలు, కర్ర, లాంతరు మొదలగు సాధనముల నొసగి, భోజనాదులచే పాలించి పోషించినటుల, జగదీశ్వరుఁడు మూలప్రకృతిలో కరణకళేబర విధురుఁడై మ్రగ్గుచున్న నీ జీవునకు, తనకైంకర్యము జేసికొని అప్రాకృత దేహవిశిష్టుఁడై అష్టగుణావిర్భూతుఁడై తన సన్నిధిజేరి నిత్యముక్తులతో పాటు నిత్యానందమునొందుటకై సర్వశక్తి సంపన్నమును సర్వేంద్రియసాధనమును సమస్తవస్తు విలక్షణమును హస్తపాదాది సంయుతమునగు దేహసంపదను పూర్వమే యనుగ్రహించెను.

శ్లో॥ శృతిస్మృతిర్మమైవాజ్ఞా యస్తాముల్లంఘ్య వర్తతే।
ఆజ్ఞాచ్ఛేదీ మమద్రోహీమద్భక్తోపినవైష్ణవః॥
,, యశ్శాస్త్రవిధిముత్సృజ్య వర్తతేకామకారతః
నససిద్ధిమవాప్నోతి నసుఖం నపరాంగతిం॥
,, తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్య వ్యవస్థితౌ।
జ్ఞాత్వాశాస్త్రవిధానోక్తం కర్మకర్తుమిహార్హసి

సర్వేశ్వరుఁడు తానొసగిన దేహేంద్రియాదులనీ జీవుఁడు వ్యర్థపరచుట దురుపయోగపరచుట

గాని చేయక, సద్వినియోగముజేసి సద్గతి నొందుటకై, వేదవేదాంతములను. ధర్మశాస్త్రేతిహాస, పురాణాదుల రూపమునను తనయాజ్ఞ దేశాంతర కాలాంతరముల యందలి వారందరికిని చక్కగా తెలియునట్లు ననుగ్రహించియున్నాడు.

మరియు నెవ్వడు నాయాజ్ఞారూపములగు శ్రుతిస్మృతుల ననుసరింపడో, ఉల్లంఘించునో వాడు నా యాజ్ఞను భంగమొనర్చిన వాడగును. నాకు ద్రోహమొనరించిన వాడగును. నాయందు భక్తిగలవాడైనను వానిని నేనిష్టపడుటకు వీలు లేదు అని ఆయన ప్రతిజ్ఞజేసి, విధినిషేధ నిర్ణయమున శాస్త్రమే పరమప్రమాణము గావున ప్రతి మానవుడును శాస్త్రము ననుసరించియే నడచుకొనవలయునని విధించియున్నాడు. శాస్త్రమెన్నటికిని మనకు కష్టములను బోధింపదు. అది మాతాపితృ సహస్రముల కంటెను మిక్కిలి వాత్సల్యాతిశయముతో నుండునట్టిది.

శ్లో॥ మానం ప్రదీపమివ కారుణికో దదాతి ॥

చేతనులపై నపారకారుణ్యము గలవాడగుటచే భగవానుడు, చీకటిలో దీపము నిచ్చినట్టుల యుక్తాయుక్తజ్ఞాన శూన్యులగు చేతనులకు ప్రమాణములగు వేదములను శాస్త్రములను మనకు కటాక్షించి యున్నాడు

సారథియైన సంజయుడును మహారాజగు ధృతరాష్ట్రుడు నొకే గురువునొద్ద నొకే కాలమున నొకే విధముగ విద్యనభ్యసించిరి. ఐనను సంజయుడు చక్కని జ్ఞానభక్తి వైరాగ్యములు గలవాడాయెను. ధృతరాష్ట్రుడు కామక్రోధ, లోభ, మోహ, మదమాత్సర్యాదులకు నిలయమై, సర్వాత్మనాయంధుడై యహంకార మమకార దూషితుడై యుండెను. ఒకనాడు ధృతరాష్ట్రుడు సంజయుని బిలచి నీ జ్ఞానమునకును నాయజ్ఞానమునకును కారణమేమని ప్రశ్నించెను. అందులకు సంజయుడిట్లు సమాధాన మొసగెను.

శ్లో॥ మాయాం న సేవే భద్రం తే న వృథాధర్మమాచరే
శుద్ధభావం గతో భక్త్యా, శాస్త్రాద్వేద్మి జనార్దనమ్ ।

ఓ రాజా నేను కపటోపాయముల నెరుగను. నీకు మంగళమగు గాక, వృథాధర్మముల నాచరించను. అందువలన మనశ్శుద్ధిని, ఋజువర్తనను పొందగల్గితిని నా నిర్మల భక్తిభావమువల్లనే వానిచే శాస్త్రములయందు సంపూర్ణ విశ్వాసముగలిగి తద్వారా శాస్త్రప్రతిపాద్యుడగు శ్రియఃపతిని తెలిసికొనగల్గితిని.

ఇట్లు సమాన అనుభవ శిష్టాచారములవలన శాస్త్రములయందు పరమవిశ్వాసమునుంచి, ఎవి తెలిపిన విధముగ భగవత్స్వరూపాచార్య కైంకర్యములను యోగ్యతనెరిగి మానవుడొనర్చునో తప్పక తరించగలడని నిర్ధారణముగ చెప్పవచ్చును.

ఇట్టి కైంకర్యమును దాని స్వరూపమును వేదశాస్త్రజ్ఞుల ననుసరించి యాచరించవలసినదిగా నున్నది. కలియుగాదిని ధర్మసంస్థాపనకై యవతరించిన శ్రీకృష్ణపరమాత్మ ఆయా వేళాకాలముల యందలి మానవులకు వేదసారముగా నుపదేశించిన మాటలను.

"మన్మనా భవ మద్భక్తః"
"సతతం కీర్తయంతో మాం"
"పరస్పరంబోధయన్తః తుష్యన్తి చ రమన్తి చ"

నీ మనస్సును నా నామరూప జపధ్యానాదుల యందే ఎల్లప్పుడు నిల్పుము. నా భక్తులు ఎల్లప్పుడును నన్నే కీర్తించుచుందురు. భక్తులు పర

స్మరము నా గుణముల కీర్తించుకొనుచు ఆనందించుచుందురు. అనిగదా భగవానుడుపదేశించెను. ఇదెట్లు సాధ్యపడగలదు. భగవానుని తిరునామసంకీర్తన వలననే సాధ్యపడగలదు. ఇందులకు మనపూర్వుల సమ్మతిని పరిశీలింతము.

శ్లో॥ కృతే యద్ధ్యాయతో విష్ణుం త్రేతాయాం యజతో మఖైః।
ద్వాపరే౽ర్చయతోయుక్తా తత్కలౌ సంకీర్తనాద్భవేత్॥

కృతయుగమున శ్రీమహావిష్ణువును ధ్యానించుటవలన నే ఫలముగల్గునో త్రేతాయుగమున యజ్ఞయాగాదులచే నే ఫలముగల్గునో, ద్వాపరయుగమున భగవదర్చనవలన నే ఫలము గల్గునో, అట్టి మహాఫలితము కలియుగమున భగవన్నామసంకీర్తనమువలన గలుగునని చెప్పబడినది.

ఇవి ఆ కాలములలో నిమిత్తమాత్రములై పూర్ణఫలము నొసగు మోక్షసాధనములు.

శ్లో॥ హరేర్నామ హరేర్నామ హరేర్నామైవ కేవలమ్।
కలౌ నాస్త్యేవ నాస్త్యేవ నాస్త్యేవ గతిరన్యథా॥

కలియుగమున భగవన్నామ సంకీర్తనము కంటె ముక్తిని పొందుటకు మరియొక సాధనము మరియొకటిలేదు.

శ్లో॥ సుగమం భగవన్నామ జిహ్వా తద్వశవర్తినీ।
తథాపి నరకం యాంతి ధిక్ ధిక్ భగవద్విముఖాః॥

భగవన్నామ సంకీర్తనము సర్వసామాన్యమగు సులభోపాయము. ఎందువల్లననగా జిహ్వము నుచ్చరించుటకు భగవానుడు మన స్వాధీనములో నుంచినాడు. అట్టివాలుకను ఇతర విషయములలో నుపయోగించి ఈ నరులు నరకమున బడుచున్నారు. ఇట్టివారలు నరాధములు మాత్రమే ఛీ ఛీ ఇట్టివారి జన్మము వ్యర్థమేగదా!

శ్రీప్రహ్లాదుడు చెప్పినట్లు శ్రవణం కీర్తనం విష్ణోస్స్మరణం పాదసేవనం, అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మ నివేదనమ్మని ముక్తిసాధనమగు భక్తియొక్క అంగములలో భగవద్గుణ కీర్తనముకూడా నొక యంగముగా నిర్ణయింపబడినదిగాన మనకది ఆ రూపములో పరిగ్రాహ్యమనియే మన పూర్వాచార్యుల అభిప్రాయము గీతలోకూడ నామసంకీర్తనమును విధించినది భక్తికి అదికూడ నొకయంగమేయని మాత్రమే.

భగవంతుని తిరునామమును మనమేల స్మరించవలయును? మనల రక్షించుటకుండవలసిన షడ్గుణగుణములు ఆరు అవి యెవ్వనియందు పరిపూర్ణముగ గలవో అట్టి వానిని ఆశ్రయించి, స్మరించిననే గదా వానిని పొందగలము. ఆ యారు గుణములు పరిపూర్ణముగ గలవాడే భగవంతుడు.

శ్లో॥ జ్ఞానశక్తిబలైశ్వర్యవీర్యతేజాంస్యశేషతః।
భగవచ్ఛబ్దవాచ్యాని వినా హేయైర్గుణాదిభిః॥

జ్ఞానము – శక్తి – బలము – ఐశ్వర్యము – వీర్యము – తేజస్సు ఈ ఆరు కల్యాణగుణములును భ – గ – వ అను అక్షరములలో ఒక్కొక్కదానికి రెండు రెండు గుణములు చొప్పున అర్థము చివర నకారమునకు హేయగుణ రహితుడని అర్థము.

తిరునామసంకీర్తన మాహాత్మ్యము వేదములలో మిక్కిలియు కొనియాడబడి యున్నది. వానిలో కొన్నింటిని సంగ్రహముగ తెలుపుచున్నాము.

ఋ గ్వే ద ము న—

"ఓం పరం బ్రహ్మ జ్యోతి ర్మయం
నామ ఉపాస్యం ముముక్షుభిః ॥

మోక్షమును పొందగోరువారు జ్యోతిర్మయ మగు ఓం కారరూపుడైన పరబ్రహ్మ నామమును ఉపాసించవలయును.

"భూరి నామ వంద మానో దధీతి"

భగవంతుని నామమును అనవరతము స్మరించుట చేతను వందన మొనరించుట చేతను రక్షణ కలుగుచున్నది.

"ప్రియాం తే నామ సహురే గృణే మసి"

ఓ భగవంతుడా, నీ తిరునామమును మిక్కిలి ప్రీతితో స్మరించుచున్నాము.

య జు ర్వే ద ము న—

"రామనామ జపా దేవ ముక్తి ర్భవతి"

శ్రీ రామనామమును జపించుట వలననే ముక్తి కలుగుచున్నది.

"మర్తా మ ర్తమ్యతే భూరి నామ
ప్రణామహే విప్రాసో జాతవేదసః ॥

మరణించు స్వభావము గల విప్రులు నాశరహిత మగు నీ నామమును అనవరతము స్మరించు చుండుట ద్వారా అగ్నిహోత్రిని ప్రకాశించు చున్నారు.

"యో దేవానాం నామధా ఏక ఏవ"

దేవతలందరి యొక్క నామములు భగవన్నామమున పర్యాప్తమగుచున్నవి.

సా మ వే ద ము న—

సదాతనామ స్వయ శో వివచ్మి.

నా యొక్క కీర్తికొరకై సర్వదా నీ నామమును పలికెదను.

"పూయమానో భ్యార్షే గుహ్యం చారునామ"

భగవంతుడు సర్వశ్రేష్ఠుడు. ఆయన నామములు రహస్యమైనట్టివియు, అందమైనట్టివియును అవి తమను స్మరించువారిని పవిత్రములు గావించును.

అ థ ర్వ వే ద ము న:—

ఇంద్రస్య నామ గృహ్ణాంతి ఋషయః

ఋషులు ఇంద్రాంతర్యామియైన భగవంతుని నామమును స్మరణార్థమై స్వీకరింతురు.

క ఠో ప ని ష త్తు న:—

"సర్వే వేదా యత్పద మామనంతి ।
తపాంసి సర్వాణి చ యద్వదంతి ।
యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి ।
తత్తే పదగ్ం సంగ్రహేణ బ్రవీమ్యోమిత్యేతత్ ॥

సమస్త వేదములును ఏ స్వరూపమును స్మరించుచున్నవియో, సమస్త తపములును ఏ స్వరూపమును వర్ణించుచున్నవియో, దేనిని కోరి ఋష్యాదులు బ్రహ్మచర్యమును ననుష్ఠించుచున్నారో, అట్టి స్వరూపమును నీకు సంగ్రహముగ జెప్పుచున్నాను. అదియే ఓంకారము.

ప్ర శ్నో ప ని ష త్తు న:—

"ఏతద్వై సత్యకామ పరం చాపరంచ బ్రహ్మ
యదోంకార స్తస్మా ద్విద్వా నేతే నైవా
యతనే నైకతర మన్వేతి"

ఓ సత్యకాముడా, పరము అపరములను నీ రెండును పరబ్రహ్మాత్మకమైనవి. ఆ బ్రహ్మ స్వరూపమె ఓంకారము కావున విద్వాంసు డీరహస్యమును తెలుసుకొని, వీనిలో దేనిని ధ్యానించిన తదనుగుణ ఫలమును పొందగలడు.

మా ం డూ క్య ము న:—

"ఓ మిత్యేత దక్షర మిదం సర్వం"

ఓంకారమే ఈ పరిదృశ్యమానమైన సర్వ మునై యున్నది.

తై త్తి రీ య ము న:—

"ఓ మితి బ్రహ్మ ఓమితదగ్ం సర్వం"

ఓంకారమే పరబ్రహ్మము ఓం కా ర మే ఈ సర్వమునై యున్నది.

బృ హ దా ర ణ్యా క ము న:—

"త్రయం వా ఇదం నామ - రూప - కర్మ తేషాం నామ్నాం వాక్ ఇత్యేత దేషాముకమ్ అతోహి సర్వాణి నామాని ఉత్తిష్ఠతి ఏత దేషాం సామ ఏతద్ధి సర్వైర్నామభి స్సమమ్ ఏత దేషాం బ్రహ్మ ఏతద్ధి సర్వాణి నామాని బిభర్తి" ఈ జగత్తంతయు, నామము రూపము క్రియ అను వానిచే త్రయాత్మకమై యున్నది నామమున కధిష్ఠానమువాక్కు.

ఈ వాక్కునుండియే సమస్త నామములును ఉద్భవించుచున్నవి. ఇది అందరియొక్క పాపము లను నశింపజేయుచున్నది. ఇదియే సమస్త నామ ములచ్చు ఫలితమును ఇచ్చుచున్నది. ఇది అన్ని టికిని ఆధారభూతమైన బ్రహ్మము ఇదియేసమస్త నామములను భరించుచున్నది.

చా ం దో గ్య ము న:—

"నామ ఉపాస్వ"

తిరునామమును ఉపాసించుము.

"స యో నామ బ్రహ్మేత్యుపాస్తే"

నామమే బ్రహ్మము. అదియే పరబ్రహ్మ మని ఉపాసింపబడు చున్నది.

అ థ ర్వ ణో ప ని ష త్తు న:—

"జపాత్తేనైవ దేవతాదర్శనం కరోతి।
కలౌ నాన్యేషాం భవతి॥"

నామ జపము వలనను మాత్రమే దేవతా దర్శన మగుచున్నది. కలియుగమున మరి దేనికి నిట్టిశక్తిలేదు.

రా మ ర హ స్యో ప ని ష త్తు న:—

"యో మమ మంత్రం జపతి।
తస్య శుభకరోహం స్యాం॥"

ఎవడు నా మంత్రమును జపించునో వానికి నేను శుభమును కలిగింతును.

రా మో ప ని ష త్తు న:—

"యో మమ షణ్ణవతి కోటి నామానిజపతే।
న తేభ్యః పాపేభ్యః ప్రముచ్యతే॥"

ఎవడు నా నామమును 96 కోట్లు పర్యాయ ములు జపించునో అట్టివాడు వాని పాపముల నుండి విడువడగలడు.

ము క్తి కో ప ని ష త్తు న:—

"దురాచారరతోవాపి మన్నామ భజనాత్కపే।
సాలోక్య ముక్తి మాప్నోతి న తు లోకాంత
రాదికం॥"

ఓ కపిశ్రేష్ఠమా, నా నామభజనము వలన సాలోక్యముక్తిని పొందును - ఇతర లోకములకు వెళ్ళడు.

పురాణములన్నియు యించుమించుగ తిరు నామ మహిమనే తెలుపుచున్నవి.

శ్రీమద్భాగవతము - 6. 2. 10:-

శ్లో॥ సర్వేషామప్యఘవతామిదమేవసునిష్కృతం
నామవ్యాహరణంవిష్ణోర్యత స్తద్విషయామతిః॥

భగవన్నామమే సర్వపాపములకు ప్రాయ శ్చిత్తమై యున్నది. ఏలననగా భగవన్నామము చేసినవాని నెట్లురక్షింతునా యను నంతటి మమ కారము భగవంతునికి జనించును.

శ్రీమద్భాగవతము - 12. 13. 23:-

శ్లో॥ నామసంకీర్తనం యస్య సర్వపాపప్రణాశనం।
ప్రణామో దుఃఖశమన స్తం నమామిహరింపరం॥

ఎవనియొక్క నామసంకీర్తనము సర్వపాపములను నాశనము గావించునో ఎవనికి సమస్కరించిన దుఃఖము లన్నియు నశించునో అట్టి శ్రీహరికి నమస్కారము.

భవిష్యత్పురాణము:—

శ్లో॥ సర్వేషాం సాధనానాంవై శ్రీనామోచ్చారణం పరం।
వదంతి వేదమర్మజ్ఞా నిమగ్నా జ్ఞానసాగరే॥

సర్వ సాధనములలోను తిరునామోచ్చారణమే పరమసాధన మని జ్ఞానసాగరమున మునిగిన వేదమర్మజ్ఞులు తెలుపుచున్నారు.

శ్లో॥ యోగాదిసాధనేక్లేశందు స్తరంసర్వథామునే!
అత స్సులభ్యసన్మార్గం సంగచ్ఛే న్నామ సంస్మరన్॥

ఓమునీ, యోగము మున్నగు సాధనములలో క్లేశము గలదు. వానిని సాధించుట శక్యమైనపని గాదు. కావున తిరునామమును సంస్మరించుచు సులభమగు సన్మార్గమున బొమ్ము.

మత్స్యపురాణము:—

శ్లో॥ నామస్మరణ నిష్ఠానాం నామ స్మృత్వా మహాఘవాన్।
ముచ్యతే సర్వపాపేభ్యో వాంఛితార్థం చ విందతి॥

ఎంతటి మహాపాపాత్ముడైనను తిరునామ సంస్మరణమున నిష్ఠులైన వారలయొక్క నామమును స్మరించుటచే సమస్తపాపముల నుండియు విముక్తిని పొందును. తన యభీష్టములబొందును.

మార్కండేయపురాణము:—

శ్లో॥ భజన్నసతతంనామజిహ్వాయాంశ్రద్ధయాసహ
స్వల్పకేనైవ కాలేన మహామోదః ప్రజాయతే॥

నిరంతరము శ్రద్ధతో వాక్కున నామ సంకీర్తన మొనర్పుము. స్వల్పకాలముననే పరమానందము నొందగలవు.

శ్లో॥ ధర్మానశేష సంశుద్ధాన్ సేవంతే యే ద్విజోత్తమాః।
తేభ్యోఽనంతగుణం ప్రోక్తం శ్రేష్ఠం శ్రీనామకీర్తనం॥

బ్రాహ్మణులు సేవించునట్టి పరిశుద్ధమైన ధర్మము లన్నింటి కంటెను తిరునామ సంకీర్తనము అనేకరెట్లు శ్రేష్ఠమైనదని చెప్పబడుచున్నది

బ్రహ్మపురాణము:—

శ్లో॥ అప్యన్య చిత్తోఽశుద్ధోయః, సదా సంకీర్తయేద్ధరిం।
సోఽపి దోషక్షయా న్ముక్తిం లభే చ్చేది పతిర్యథా

భగవంతుని యందు చిత్తముంచక అన్యమనస్కుడై యుండినను. అపరిశుద్ధుడైయుండినను, శ్రీహరి నామ సంకీర్తన మొనరించినచో అట్టివాడుకూడ శిశుపాలుని వలెనే ముక్తిని పొందును.

శ్లో॥ పరాక చాంద్రాయణ తప్త కృచ్ఛ్రైః।
న దేహశుద్ధి ర్భవతీహ తాదృక్।
కలౌ సకృన్మాధవ కీర్తనేన।
గోవిందనామ్నా భవతీహ యాదృక్॥

కలియుగమున గోవిందయను నామముచే శ్రియఃపతి యొక్క నామమును సంకీర్తనము చేయుటవలన పాపము లన్నియు పోవును. శరీరము పరిశుద్ధమగును. సర్వపాప ప్రాయశ్చిత్త

రూపము లనబడు పరాకము - చాంద్రాయణము తప్తకృచ్ఛ్రములు మున్నగు నవేవియును కూడ యిందుకు సాటిగావు.

వ రా హ పు రా ణ ము:—

శ్లో॥ ఉచ్చరంతిసకృద్యే నైదుర్లభంచాకృతాత్మనాం॥
కలే యుగే హరే ర్నామ తే కృతార్థాః న సంశయః ॥

ఈ కలియుగమున శ్రీ హరినామము పాపులకు చాలదుర్లభము ఎవ్వరైనే అట్టితిరునామము నుచ్చరింతురో వారందరును కృతార్థులే యగుదురు. సంశయ మెంతయు లేదు.

శ్లో॥ నారాయణాచ్యుతానంత వాసుదేవేతి యో నరః ।
సతతం కీర్తయేద్భూమి, యాతి మల్లయతాం హిసః ॥

ఓ భూదేవి, ఏ నరుడు నారాయణ, అచ్యుత, అనంత, వాసుదేవ, యని నిరంతరము కీర్తించుచుండునో, అట్టివాడు నాసాయుజ్యమును పొందగలడు.

వా మ న పు రా ణ ము:—

శ్లో॥ విష్టయో వ్యతిపాత శ్చ యేఽన్యే దుర్నీతి సంభవాః ।
తే నామస్మరణా ద్విష్ణో ర్నాశం యాంతి మహీసుర ॥

విష్టి - వ్యతిపాతకములు - మరియు దుర్నీతి వలన సంభవించిన పాతకములుఇత్యాదులన్నియు విష్ణువుయొక్క నామస్మరణము వలన నశించును.

శ్లో॥ పృథివ్యాం యాని పుణ్యాని తీర్థా న్యాయతనాని చ ।
తాని సర్వా ణ్యవాప్నోతి విష్ణో ర్నామానుకీర్తనాత్ ॥

భూమిలోగల పవిత్ర పుణ్య తీర్థము లన్నిటికిని విష్ణునామ సంకీర్తనము వలననే అట్టి ప్రభావము గలవగుచున్నవి.

వి ష్ణు పు రా ణ ము:—

శ్లో॥ యన్నామ కీర్తనం భక్త్యా విలాయన మనుత్తమం ।
మైత్రేయాశేష పాపానాం ధాతూనా మివ పావకః ॥

ఓ మైత్రేయ, భక్తితోజేసిన నామసంకీర్తనము అగ్నిధాతువులను పరిశుద్ధ పరచినటుల అశేషపాపములను సంపూర్ణముగ పోగొట్టి పరిశుద్ధులుగజేయును.

ప ద్మ పు రా ణ ము:—

శ్లో॥ యత్ర యత్ర స్థితో వాపి సంస్మరే న్నామ ముక్తిదం ।
సర్వపాప విశుద్ధాత్మా స గచ్ఛే త్పరమాం గతిం ॥

ఎచ్చట నున్నప్పటికిని, ఎట్టిస్థితిలో నున్నప్పటికిని,ముక్తినొసంగిగలభగవన్నామమును సంస్మరించినచో సమస్త పాపములనుండియు విడువడి పవిత్రాత్ముడై పరమగతిని పొందగలుగుచున్నాడు.

శ్లో॥ మోహానలోల్లసజ్జ్వాలాజ్వాలల్లోకేషుసర్వదా
శ్రీ నామాంభోదర ఛాయాం ప్రవిష్టంనైవ దహ్యతే ॥

వశిష్ఠుడు భరద్వాజునితో, మోహమను అగ్నియొక్క మంటలు లోకములో ఎల్లప్పుడును దహించుచునే యుండును. గాని నామమను ఉదకము నాశ్రయించిన వానిని మాత్రము దహించజాలదు.

లింగపురాణము:—

శ్లో॥ ఆహో నామ మృతాలాపీ జన స్సర్వార్థ సాధకః।
ధన్యాద్ధన్య తమో నిత్యం సత్యం సత్యం వదామ్యహం॥

ఆహా! నామమను అమృతమును గ్రోలువాడు సమస్త ప్రయోజనములను సాధించగలడు. నేను చెప్పుచున్నది త్రికాలముల యందును సత్యము, అట్టివాడు ఎప్పటికి ధన్యతముడే.

శ్లో॥ నామ సంకీర్తనం విష్ణోః హేలయాకలిమర్దనం।
కృత్వా స్వరూపతాం యాతి భక్తియుక్తః పరం వ్రజేత్॥

శ్రీ మహావిష్ణుని నామసంకీర్తనము ఎగతాళిగ జేసినను కలియొక్క కల్మషమును పోగొట్టును. దానిని చేసినంతనే సారూప్యముక్తి గలుగగలదు. భక్తితో నాచరించుట వలన పరమపదప్రాప్తి గలుగును.

గురుడపురాణము:—

శ్లో॥ఉదయో భవేద్యదా వహ్నే స్తమసోభాస్కరోదయే।
తథైవ కలుషౌఘస్య నామసంకీర్తనా ద్ధరేః॥

అగ్నియొక్క ప్రకాశము వలనను, సూర్యోదయము వలనను చీకటియెట్లు నశించునో, అట్లే హరినామ సంకీర్తనము వలన పాపసమూహము నశించును.

స్కాందపురాణము:—

శ్లో॥ ఆధయో వ్యాధయో యస్య స్మరణాన్నామ కీర్తనాత్।
తదైవ విలయం యాంతి త మనంతం నమామ్యహం॥

ఎవనియొక్క నామ సంకీర్తనము వలన శారీరక – మానసిక రోగములు నశించుచున్నవో యట్టి యనంతుడగు పరమాత్మకు నమస్కరించుచున్నాను.

మహాభారతమున:—

శ్లో॥ నరకే పచ్యమానానాం నరాణాం పాప కర్మణాం।
ముక్తిః సంజాయతే తస్మాత్ నామసంకీర్తనా ద్ధరేః॥

పాపకర్మముల జేసిన నరులు నరకమున బాధల ననుభవించుచున్న వారైనప్పటికిని హరినామ సంకీర్తనము వలన ముక్తిని పొందుచున్నారు.

శ్రీరామాయణమున:—

శ్లో॥ యస్తు సందేహయుక్త స్స్యా త్తస్మినర్థే విమూఢధీః।
సందేహాత్మా న వై మర్త్యో నరకం ప్రాప్నుయా ద్ధ్రువం॥
తస్మిన్నచార్థవాదోయ మితి శంక్యో మనీషిభిః।
నామ్నో౽స్తి యావతీ శక్తిః పాపనిర్మాల నక్షమా॥
తావత్కర్తుం న శక్నోతి పాతకం పాతకీజనః॥

తా॥ భగవంతుని నామము పాపమును పూర్తిగ నిర్మూలించుటలో పరిపూర్ణ శక్తివంత మైనది. ఎంతటి పాపాత్ముడైనను నామస్మరణ నిర్మూలము గావించజాలని పాపమును చేయజాలడు. ఈ విషయమున సందేహము గలవారు తెలివిహీనుడన్నమాట. అట్టివాడు తప్పక నరకమును పొందగలడు. ఈ విషయమున ఎట్టి మేధావియుకూడ శంకించ బనిలేదు. ఇందు అతిశయోక్తి యేమియును లేదు.

శ్లో॥ ప్రాత ర్నిశి తథా సంధ్యా మధ్యాహ్నాదిషు సంస్మరన్ ।
నారాయణ మవాప్నోతి సద్యః పాపక్షయా న్నరః ॥

ప్రాతఃకాలమున, మధ్యాహ్నమున, రాత్రి యందు, సంధ్యాకాలముల యందు శ్రీహరి నామ సంకీర్తన మొనరించువాడు తన పాపముల నన్నింటిని పోగొట్టుకున్నవాడై ఈ శరీరావసాన మందే నారాయణుని సాన్నిధ్యమును పొంద కలుగును.

శ్లో॥ అజ్ఞానాదథవాజ్ఞానాదుత్తమశ్లోకనామయత్ ।
సంకీర్తన మఘుం ఫుంసో దహే దేధో యథానలః ॥

తా॥ తెలిసియె గాని తెలియకయే గాని ఎటులైనను సరియె శ్రీహరినామ సంకీర్తనము మానవునియొక్క పాపపుంజమును అగ్ని ఎండుకట్టెను భస్మ మొనర్చునటుల భస్మ మొనర్చును.

వ శి ష్ఠ రా మా య ణ ము:—

శ్లో॥ మన్నామ సంస్మరే ద్యస్తు సతతం నియతేంద్రియః ।
తస్మాత్ప్రియతమః కశ్చి న్నాస్తి బ్రహ్మాండ మండలే ॥

నిరంతరము యింద్రియములను నియమించి నా నామమును స్మరించిన వానికంటెను. ప్రియతముడు ఈ బ్రహ్మాండమున మరొక జనమును లేదు.

ప రా శ ర స ం హి త:—

శ్లో॥ కోటి జన్మార్జితం పాప మౌషధై శ్శాంతి మేతికిం ।
కీర్తనీయం పరం నామ భవవ్యాధే స్తదౌషధం॥

కోట్లకొలది జన్మములచే నార్జించిన పాపము ఔషధములచే శాంతించునా ? శాంతించదు. అందులకై శ్రీహరినామ సంకీర్తనమే చేయ తగినది. ఇదియే సంసారమగు వ్యాధికి పరమౌషధము.

హి ర ణ్యా గ ర్భ స ం హి త:—

శ్లో॥ అల్పేన నామ్నా కథమస్య పాప ।
క్షయో భవే దత్ర నశంకనీయం ।
తృణాదిరాశిం దహతేఽల్పవహ్నిః
తథా మహామోహమదాదినాశం ॥

స్వల్పమైన నామ సంకీర్తమువలన యింతటి పాపమెటుల నశించునా యని శంకింపబనిలేదు. గడ్డిమేటును కూడ అల్పమైన అగ్నికణము నశింపజేయు చున్నదిగదా. అటులనే నామ సంకీర్తనము మహామోహమును, మదాదులను నశింపజేయును.

స న క స ం హి త:—

శ్లో॥ సర్వేషాంసాధనానాం వై పరిపాకమిదంమునే।
యజ్జిహ్వాగ్రే పరంనామజపేన్నిత్యమతింద్రితం॥

ఓ ముని, జగవత్ప్రాప్తి సాధనములలో పరిపక్వము నొందిన సాధనమేది యనగ - జితేంద్రియులై జిహ్వాగ్రమున నిత్యము శ్రీహరినామమును జపించుటయే యైయున్నది.

తా ప నీ య స ం హి త:—

శ్లో॥ సర్వేషా మేవ దోషాణాం ప్రాయశ్చిత్తం పరం స్మృతం ।
అపమృత్యుప్రశమనం మూలవిద్యావినాశనం॥

నామసంకీర్తనవిధిః. సమస్తమైన దోషములకును పరమ ప్రాయశ్చిత్తమును, అపమృత్యువును పోగొట్టునదియును, మూలమగు అవిద్యను నశింపజేయునదియును, నామసంకీర్తనమే.

సు ద ర్శ న స ం హి త:—

శ్లో॥ దుఃఖాదికం సమం కృత్వా ద్వంద్వధర్మం విహాయ చ ।
భజే న్నిరామయం నామ చిత్త మాకృత్య సర్వతః ॥

సుఖదుఃఖాదులను సమము గావించి, ద్వంద్వ ధర్మములను వదలి, అన్నివిషయముల నుండియు చిత్తము నరికట్టి, నిరామయమైన నామమును భజించవలెను.

గ ర్గ స ం హి త:—

శ్లో॥ శ్రీకృష్ణ గోవింద హరే బ్రువంతః శ్లక్ష్ణయా గిరా।
అహర్నిశం హరౌ లగ్నా స్తేహి భాగవ తోత్తమాః॥

మధురమైన వాక్కులచే శ్రీకృష్ణ, గోవింద హరి అని పలుకుచు రాత్రింబగళ్ళు శ్రీ హరి యందు మనస్సును లగింపజేయువారలే భాగవ తోత్తము లనబడుదురు.

కా త్యా య న స ం హి త:—

శ్లో॥ నామ సంకీర్తనాజ్జాతపుణ్యంనోపచయంతియే।
నానావ్యాధి సమాయుక్తాః శతజన్మసు తే నరాః॥

ఏ నరులైతే శ్రీహరినామ సంకీర్తనముచే కలుగు పుణ్యమును విశ్వసింపరో అట్టివారు అనేక జన్మముల యందు వివిధరోగములచే బాధింప బడుచుందురు.

వి ష్ణు యా మ ల త ం త్ర ము:

శ్లో॥ మమ నామాని లోకేఽస్మిన్ శ్రద్ధయా యస్తు కీర్తయేత్।
తస్యాపరాధ కోటి స్తు క్షమా మ్యేవ న సంశయః॥

ఎవడీ లోకమున నా నామమును శ్రద్ధతో కీర్తించుచుండునో అట్టువాని యొక్క అపరాధ ములను కోటియైనను క్షమింతును. సంశయ మెంత మాత్రము లేదు.

మే రు త ం త్ర ము:—

శ్లో॥ న గంగాస్నాన మేతాద్య న్నకాశీగమనం తథా।
జగన్నాథేతి సంకీర్త్య నరః కైవల్యమాప్నుయాత్॥

గంగాస్నానము వలనగాని, కాశీయాత్ర వలనగాని శ్రీహరినామ సంకీర్తనము వలనకలుగు నంత ఫలము లభించదు. 'జగన్నాథ' యను నామోచ్చారణమున నరుడు ముక్తిని బొందును.

నా ర ద భ క్తి సూ త్ర ము:—

సూ:— సంకీర్త్యమానః శీఘ్రమే వావిర్భవ త్యను భావయతి చ భక్తాన్॥

సంకీర్తనముచే త్వరలోనే ప్రత్యక్షమగును. భక్తులను తన యనుభవమును కలిగింపజేయును.

యో గ ద ర్శ న ము:—

సూ:— తస్యవాచకః ప్రణవః, తజ్జపః తదర్థభావనం॥

భగవంతుని పేరు ప్రణవము దానిని జపించ వలెను. దాని యర్థమును మననము జేయ వలయును.

భ గ వ ద్గీ త. 9-14 :—

శ్లో॥ సతతం కీర్తయంతో మాం, యతంత శ్చ దృఢవ్రతాః।
నమస్యంత శ్చ మాం నిత్యం, నిత్యయుక్తా ఉపాసతే॥

ఎల్లప్పుడును నన్ను కీర్తించుచును, దృఢ వ్రతులై యింద్రియముల నిగ్రహించుచును, భక్తితో నమస్కరించుచును, నిత్యము నన్నే ధ్యానించుచు ఉపాసింతురు.

శ్లో॥ ఓ మిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్ మా మనుస్మరన్,
యః ప్రయాతి త్యజన్ దేహం స యాతి పరమాం గతిం.

బ్రహ్మస్వరూపమైన 'ఓం అను నీ యొక్క యక్షరమును పలుకుచు నన్ను స్మరించుచు దేహమును విడుచువాడు పరమగతిని పొందును.

ఆ ది పు రా ణ ము:—

శ్లో॥ ననామసదృశంజ్ఞానం ననామసదృశంవ్రతం।
ననామసదృశంధ్యానం ననామసదృశంఫలం।
ననామసదృశ స్త్యాగో ననామసదృశ శ్శమః।
ననామసదృశంపుణ్యం న నామ సదృశాగతిః॥

శ్రీ హరినామాను సంధానముతో సమానమైన జ్ఞానముగాని, వ్రతముగాని, ధ్యానముగాని, ఫలముగాని, త్యాగముగాని, శమముగాని, పుణ్యముగాని, గతిగాని లేదు.

శ్లో॥ నామైవపరమాముక్తిః నామైవ పరమాగతిః।
నామైవపరమాశాంతిః నామైవ పరమాస్థితిః।
నామైవ పరమాభక్తిః నామైవ పరమామతిః।
నామైవ పరమాప్రీతిః నామైవపరమాస్మృతిః।
నామైవకారణంజంతోః నామైవప్రభురేవ చ।
నామైవపరమారాధ్యో నామైవపరమోగురుః॥

నామమే పరమ ముక్తియు, పరమగతియు, పరమశాంతియు, పరమస్థితియు, పరమభక్తియు, పరమబుద్ధియు, పరమప్రీతియు, పరమస్మృతియునై యున్నది. నామమే జీవకారణము – నామమే ప్రభువు – నామమే అరాధింప తగినది. నామమే పరమగురువు.

శ్లో॥ నామయుక్తాన్ జనాన్ దృష్ట్వా స్నిగ్ధో భవతి యో నరః।
స యాతిపరమం స్థానం విష్ణునాసహమోదతే॥
తస్మా న్నామాని కౌంతేయ భజస్వ దృఢమానసః।
నామయుక్తః ప్రియోఽస్మాకం నామయుక్తో భవార్జున॥

ఓ అర్జునా, నామసంకీర్తనము జేయువారలను జూచుటచే ఎవనికి హృదయము ద్రవించునో అట్టివాడు పరమపదమును బొంది విష్ణువుతో యానందించును. కావున నీవు కూడ దృఢచిత్తుడవై నామమును భజింపుము. నామము బలుకువాడు నాకు ప్రియుడు. గావున నీవును నామసంకీర్తన మొనర్చుము.

వి ష్ణు ర హ స్య ము:—

శ్లో॥ సత్యం బ్రవీమి మనుజాః స్వయ మూర్ధ్వబాహుః।
విష్ణో ముకుంద నరసింహ జనార్దనేతి।
జీవన్ జప త్యనుదినం మరణే ఋణేవ।
పాషాణకాష్ఠసదృశాయ దదా మ్యభీష్టం॥

ఓ మానవులారా నేను స్వయముగ చేతుల నెత్తి ప్రమాణము జేయుచున్నాము, ఎవడైతే బ్రతికియుండగా విష్ణూ, ముకుందుడా, నరసింహా జనార్దనా, అని యనుదినము జపించునో, అట్టివానికి నేను ఋణపడి, వాడు మరణ సమయమున పాషాణమునలె మొద్దువలె నున్నప్పటికిని వాని కభీష్టముల నిచ్చుచున్నాను.

శ్లో॥ నారాయణేతి నరకార్ణవ తారణేతి
దామోదరేతి మధుహేతి చతుర్భుజేతి
విశ్వేశ్వరేతి విరజేతి జనార్దనేతి
క్వాస్తీహజన్మ జపతాం క్వకృతాంత భీతిః॥

ఎవడు నిరంతరము నారాయణా, నరకార్ణవతారణా, దామోదరా, మధుసూదనా, చతుర్భుజుడా, విశ్వేశ్వరా, విరజుడా, జనార్దనా అని జపించుచుండునో, అట్టివానికి మరిజన్మ లేదు. ఇక యమభీతి వాని కెక్కడ?

ఇ తి హా స స ము చ్చ య ము:—

శ్లో॥ స్వప్నేపి నామస్మృతి రాది పుంసః।
క్షయం కరో త్యాహిత పాపరాశేః।

పరియత్నతః కిం పున రాదిపుంసః ।
ప్రకీర్తితే నామ్ని జనార్దనస్య ॥

జగత్కారణుడైన జనార్దనుని నామసంస్మరణము స్వప్నమునందు జేసినను పాపరాశిని నశింపజేయుచుండగ ప్రయత్నపూర్వకముగ జేయుటను గురించి చెప్పవలసిన దేమియున్నది.

బృ హ న్నా ర దీ య ము:—

శ్లో॥ యన్నామశ్రవణేనాపి మహాపాతకినోఽపియే
పావనత్వం ప్రపద్యంతే కథం తుష్యామి
క్షుద్రధీః ॥

ఎవనియొక్క నామమును వినుట చేతనే మహాపాపాత్ముడే యైనను పవిత్రతను పొందగలుగుచున్నాడో, అట్టివానిని క్షుద్రబుద్ధిగల నేనేమని నుతింపగలను ?

శ్లో॥ వాసుదేవేతి మనుజ ఉచ్చార్య భవభీతితః ।
తన్ముక్తః పదమాప్నోతి విష్ణోరేవనసంశయః॥

వాసుదేవా, యని ఉచ్చరించిన మాత్రము ననే మానవుడు సంసారభయము నుండి విముక్తుడై విష్ణుపదమును పొందగలుగు చున్నాడు. సందేహము లేదు.

వై ది ను ము :—

శ్లో॥ సర్వ పాపప్రయుక్తోపి ధ్యాయ న్నిమిష
మచ్యుతం ।
పున స్తపస్వీ భవతి పంక్తిపావన పావనః ॥

తా॥ ఎట్టి పాపములతో కూడుకొన్నవాడైననప్పటికిని ఒకనిమిషము అచ్యుతుని ధ్యానించుచో తిరిగి తపోసంపన్నుడు కాగలడు. పంక్తిపావనుడు కాగలడు.

శ్లో॥ హిత్వాసకలపాపానిలబ్ధ్వాసుకృతసంచయం।
స పూతో జాయతే ధీమాన్ మురజిన్నామ
కీర్తనాత్ ॥

తా॥ మురయను రాక్షసిని సంహరించి లోకమును కాపాడిన సర్వేశ్వరుని యొక్క దివ్య నామములను కీర్తించుటచే సమస్త పాపములను పోగొట్టుకొనిన వాడై పుణ్యరాశిని పొందినవాడు పవిత్రుడై బుద్ధిమంతుడై జనించును.

శ్లో॥ స్తేన స్సురాపో మిత్రధ్రుక్ బ్రహ్మహాగురు
తల్పగః
స్త్రీరాజ పితృ హంతారో యేచ పాతకినోపరే
సర్వేషా మప్యఘవత మిద మేవ సునిష్కృతం।
నామ వ్యాహరణం విష్ణో ర్యత స్తద్విషయా
మతిః ।
న నిష్కృతై రుదితై ర్బ్రహ్మవాదిభి స్తథా।
విశుధ్య త్యఘవాన్ వ్రతాదిభిః.
యథా హరే ర్నామ పదై రుదాహృతైః
తదు త్తమశ్లోక గుణోపలంభకం ॥

ప్రబంధములలో నామ సంకీర్తనవిధి :—

పల్లాండు 5 పాశురమున.

తొండక్కుల త్తిలుళ్ళీర్ వందడి తొళుదు
ఆయిర నామం శొల్లి
కణ్డై క్కులత్తై తవిర్ందు.

భగవద్దాస్యకులాంతర్భూతులగు మీరులువచ్చి శ్రీపాదములకు నమస్కరించి, తద్వాచకములగు సహస్ర నామములను పఠించి అహంకార గ్రస్తమైన కులమును పోగొట్టుకొనగలరు. అని పెరియాళ్వార్లు పాడియుండిరి. మరియు "పాడుదుమే" అని ముప్పత్తాఱుపాశురంగళిలో "పాడి పఱై కొండు" అనియు తిరు ప్రబంధములలో పలుతావులలో నామసంకీర్తనమును విధించిరి.

తి రు వా య్ మొ ళి :-

3-8-1 కార్మేనిల్ పోల్వణ్ణన్ కణ్ణన్
ఎమ్మాన్ఱై చ్చొల్లప్పాడి వెళ్ళనుంపడియుం
తుళ్ళాతార్ ।
తమ్మాల్ కరుమమెన్ శొల్లీర్

ఓ భక్తులారా. నీలమేఘవర్ణుడై, మాస్వామియున్న శ్రీకృష్ణుని స్తుతించి, సంకీర్తన మొన

రించుచు, నృత్య మొనరించని వారి వలన ప్రయోజన మేమియు లేదు.

3-౫-౭ తిరుమాలై, పణ్ణోల్ తలై క్కొళ్ళప్పాడి
పఱందుం కునిత్తుం ఉళాతార్, మణ్ణుళులకిల్
పిఱప్పార్ వల్వినై మోతమలైందే॥

శ్రియఃపతిని గానముచే అధికముగా పాడుచు, తిరుగుచు, నృత్యముచేయని వారలు ఈ భూమికి బరువుచేటుగ నుందురు.

3-౫-౮ శీరితరన్ తొల్ పుకళ్ పాడి
కుంబిడు నట్టమిట్టాడి క్కోకుకట్టుండు ఉళా
తార్ తమ్బిఱప్పాల్ పయనేన్నె శాతుశనం
గళిడై యే

శ్రీధరుని అనాదియైన కీర్తిని గానము జేసి, నమస్కరించి, నాట్య మొనర్చుచు తన్మయులై వర్తించని వారివలన సజ్జనగోష్ఠికి ప్రయోజన మేమియు నుండదు.

3-౫-౯. వేతముదల్వనై ప్పాడి వీతికళ్ తోఱుం
తుళ్ళాదార్।
ఓతి యుణార్ న్దవర్ మున్నా ఎెన్ శెవిప్పార్
మనిశ రే॥

వేదవేద్యుడగు శ్రియఃపతిని గానము జేసివీధుల యందు నృత్యము జేయని వారు, అధ్యయనపరుల ఎదుట ఏమి జపింపగలరు. అట్టివారిని మానవులనుటకే వీలు లేదు.

3-౫-౧౦. వడ తిరువేఙ్గడ త్తెన్దై, పేర్ పల శొల్లి
పిత త్తి ప్పిత్తరెన్ఱె పిఱర్ కూఱ,
ఊర్ పలపుక్కుం పుకాదు ములోశర్ శిరిక్క
నిన్ఱాడి,
ఆర్వం పిరికిక్కుని పార్ అమరర్ తొ ప్పడు
వారే.

ఉత్తర తిరుమల యందు వేంచేశి యున్న శ్రియఃపతి యొక్క అనేకవిధములైన తిరునామములను గట్టిగా పాడి యితరులు పిచ్చివారని, లోకులు నవ్వునటులను, గ్రామములో నృత్య మొనర్చుచు అభినివేశముతో ఆడువారు నిత్యసూరులచే ఆదరింపబడుదురు.

5-2-4. పెరుమాన్ తన్నుడై ప్పూతంగళేయాయ్
కిడంగు మిరుందు మెఴుందుంకీతప్పలపలపాడి!
నడందుం పఱందుం కునిత్తుం నాటకం శెయ్
కిన్దనవే॥

సర్వేశ్వరుని యొక్క భక్తులు అంతటను కూడ పరుండినను, కూర్చుండినను, నిలుచుండినను అనేకములగు తిరునామములను గానము చేయుచు, నడుచుచు, పరుగెత్తుచు, గెంతుచు, నృత్య మొనర్చుచుందురు.

తొండరడిప్పొడియాళ్వార్లు తిరుమలై యనుతమ ప్రబంధములో 5 పాశురమున.

తణ్డుళాయ్ మాలై మార్బన్ తమర్గళాయ్
ప్పాడి యాడి।
తొండిపూణ్డుముదమున్ణా తొఘూంబర్ శోఱు
గక్కుమాఱే॥

చల్లని తిరుత్తుళాయ్ మాలికలను వక్షస్థలమున ధరించిన సర్వేశ్వరుని దాసులై తద్గుణములను పాడి, నృత్యము జేసి, దాసభూతులై గుణానుభవరూపామృతమును గ్రోలనివారు నీచులు, వారలు తండుల ధ్వంసను మాత్రమే యాశింతురుగదా.

పిరే తిరుప్పళ్ళియెళుచ్చి యను ప్రబంధమున 9 పాశురములో.

ఏదమిల్ తణ్ణుమై యొక్కుం మత్తళి,
యాళోకుఴల్ ముఴవ మోడిశై దిశై కెళ్ఴుమి,
కీడంగళ్ పాడినర్.

నిర్దోషమగు మృదంగము, వంటిటీగతాంబుర మద్దళము, వీణ, పిల్లనగ్రోవి వీనియొక్క ధ్వనితో రాగమములను అన్నిదిక్కులయందు అందరును గీతములను పాడుచున్నారు.

తిరుమంగై యాళ్వార్లు పెరియతిరుమొళిలో 1-1. పాశురమున.

పెరుం పదం తెరిందు

నాడినేన్ నాడి నాన్ కండు కొండేన్ నారా

యణా వెన్నుం నామం.

జ్ఞానాత్మకమైన పరమ పదమున్నదని తెలుసుకొని దానిని పొందుటకై వెతకి వెతికి చివరకు "నారాయణా"యను నామమే తత్సాధన మని తెలుసుకొంటిని.

1-7 పా శు ర ము న:—

నఱ్ఱారుర్ కాణ్ మిన్ పాడి నీరుయ్ మిన్

నారాయణా వెన్నుం నామం ॥

"నారాయణ" యని భగవన్నామ సంకీర్తన మొనరించి మీరు మంచి ప్రయోజనము పొందుడు. ఉజ్జీవింపుడు.

పొయ్గై యాళ్వార్లు ముదల్ తిరువన్దాదిలో 1.

శ్రూట్టినేన్ శొన్ మాలై.

ఇడరాళి నీంగుగవే యేన్జు ॥

సంసారరూప దుఃఖ సముద్రము నశించుటకై నామ సంకీర్తన రూపమాలికను సమర్పించుచున్నాను

శ్రీగోదాదేవిగూడ ఈ దేశకాలానుగుణమగు భగవన్నామ సంకీర్తనమే తరణోపాయమని తాను దానిననుసరించి ఫలితములు బొందుచు, మనకు తన ప్రబంధములద్వారా నుపదేశించియున్నది.

"ఇన్నిశైయాల్ పాడికొడుత్తాల్ చూడికొడుత్తాళ్" ఇంపైన రాగముతో భగవన్నామమును పాడుచు సమర్పించిన చూడికొడుత్త నాచ్చియార్లు అనియు.

"తొల్ పావై పాడి అరుళవల్ల పల్వళై యాయ్"

అనాదియైన భగవద్గుణ విశిష్టమైన తిరుప్పావై ను పాడి చేతనోజ్జీవనమార్గమును ప్రదర్శించిన పలుకంకణము గలదానా అని తిరునామసంకీర్తన విషయముగా నామెను ఉయ్యకొండార్లును కొండాడియుండిరిగదా ?

తిరుప్పావై గ్రంథమున నామె గోపికావ్యాజమున మనలను తిరునామ సంకీర్తనమునకు ప్రేరేపించుచున్నది.

2-పా॥ "పరమనడి పాడి నీరాడి"

పరమాత్ముని శ్రీపాదములనుపాడి తీర్థమాడి.

3-పా॥ "ఉత్తమన్ పేర్ పాడి, నాంగళ్ నీ రాడి నాల్ తీంగిన్ఱి నాడెల్లాంతింగళ్ ముమ్మారి పెయ్దు"

ఉత్తముడైన శ్రియఃపతి తిరునామమును పాడుచు మనము తీర్థమాడినచో లోకమంతియు దుర్భిక్షకాటకాదులు లేక సుఖించును.

5-పా॥ "దామోదరనై ... వాయినాల్ పాడి మన త్తినాల్ శిందిక్క"

దామోదరుడైన శ్రియఃపతిని నోరారా పాడుచు మనసారాధ్యానించినచో.

6-పా॥ "కేశవనై ప్పాడవుం నీ కేట్టేకిడత్తియో

కేశవుని పాడుచున్నను నీవు వినుచు పడుకొని యున్నావా.

8-పా॥ "దేవాది దేవనై చ్చెన్ఱు నాం శేవిత్తాల్ ...కొండు"

దేవాది దేవుని పాడి పురుషార్థమును లభించుకొని.

9-పా॥ "మామాయన్, మాదవన్ వైకుందన్ ఎన్ఱెన్ఱు నామం పలవుం నవిన్ఱు"

అత్యాశ్చర్య భూతుడును, శ్రియఃపతియు, శ్రీవైకుంఠనివాసియు, అని చక్కగా తిరునామములనేన్ని యోపాడి.

10-పా॥ "నారాయణన్ నమ్మాల్ పోత్త ప్పరై తరుం, నారాయణుడు మనచే పాడబడి పురుషార్థమునిచ్చును.

11-పా॥ "ముగిల్వణ్ణన్ పేర్పాడి"

నీ లమేఘవర్ణుడగు సర్వేశ్వరుని తిరునామ ముల పాడగా.

13-పా॥ "పొల్లావరక్కనై కిళ్లిక్కళైందానై కీర్తిమైపాడిప్పోయ్" దుష్టుడగు రావణుని అనాయాసముగా సంహారించిన సర్వేశ్వరుని కీర్తిని పాడుకొనుచూవెళ్ళి.

14-॥పా "పంగయక్కణ్ణానైప్పాడేలోర్"

పుండరీకాక్షుడగు శ్రీకృష్ణుని నామమునుపాడి

15-పా॥ "వల్లానైమాయనైప్పాడేలోర్"

సర్వశక్తిమంతుడును, చిత్రవిచిత్ర జ్ఞానియు నైన సర్వేశ్వరుని, సంకీర్తింపుముగాక.

16-పా॥ "తుయిలెళ్ప్పాడు వాన్ వందోమ్॥

మేలుకొలుపు పాడుటకై వచ్చితిమి.

18-పా॥ "నప్పిన్నాయ్, ఉన్ మైత్తునన్ పేర్ పాడ.

ఓ నప్పిన్నపిరాట్టీ నీ ప్రియుని తిరునామమును పాడుటకై.

21-పా॥ "పోత్తియాంవందోమ్"

భగవద్గుణములను కీర్తించుటకై వచ్చితిమి.

24-పా॥ "అడిపోత్తి"

భగవచ్ఛ్రీపాదముల కీర్తించి.

25-పా॥ "తిరుత్తక్క శెల్వముం శేవగముం యాంపాడి".

శ్రీదేవిగూడ నాశపడు నీ ఐశ్వర్యమును, వీరత్వమునుపాడి.

26-పా॥ "పల్లాండిశైప్పారేశుళ్"

మంగళమును పాడువారలను కటాక్షించుమా.

27-పా॥ "ఉందన్నైప్పాడి ప్పరై కొండు"

నీ తిరునామ సంకీర్తన మొనరించి పురుషార్థమును బొంది,

29-పా॥ "ఉన్ పొంతామరయడిమే పోత్తుం పొరుళ్ కేళాయ్"

బంగారపు కమలములబోలు నీ శ్రీపాదముల పాడుటలో మా ఉద్దేశ్యమును వినుమా:

30-పా॥ "కేశవనై ... చేయిళ్లియార్ శెన్ని రైంజి" కేశవుని గోపికలు సమీపించిపాడిరి.

ఈ విధముగ నాది మధ్యాంతముల యందంతటను భగవన్నామ సంకీర్తన మేమనకు తరణోపాయమని శ్రీగోదాదేవి సాయించియున్నారు.

పూర్వాచార్యుల శ్రీసూక్తులందును, తిరునామకీర్తన ప్రభావము స్పష్టముగా ప్రతిపాదింపబడినది.

తిరుమంత్రార్థము 14 సూత్రమున–

"వాచ్యప్రభావంబోలన్రు వాచక ప్రభావం. అవన్ దూర స్థనానాలుం ఇతుకిట్టునిన్రుఉతవుం ద్రౌపదిక్కు ఆపత్తిలేపుడపై ఉరందదు తిరునామమిరే"

సర్వేశ్వరుని ప్రభావముకంటెను, తిరునామ ప్రభావము గొప్పది. ఏలననగా సర్వేశ్వరుడు శ్రీవైకుంఠాది దూరదేశములలో నుండినను, ఈ తిరునామము స్మరించువాని దగ్గరలోనుండి కాపాడును. ద్రౌపతికి అవమానకరమగు నాపత్తునందు. వస్త్రములనిచ్చి మానరక్షణము గావించినది. తిరునామమేగదా!

శ్రీ వ శి ష్ట భ గ వా ను లు:—

"మహత్యాపది సంప్రాప్తే స్మర్తవ్యో భగవాన్ హరిః"

ఎంతగొప్పయాపద సంభవించినను శ్రీమన్నారాయణుని తిరునామమును సంస్మరించినచో నాయాపదనుండి రక్షింపబడగలరు అని ఉపదేశించిరి. ఆ ఉపదేశము ననుసరించియే ద్రౌపది.

శ్లో॥ శంఖచక్రగదాపాణే, ద్వారకానిలయాచ్యుత
గోవిందపుండరీకాక్ష, రక్షమాం శరణాగతామ్॥

ఓ శంఖచక్రగదాపాణీ, ఓ ద్వారకావాసా. ఓ అచ్యుతా, ఓ గోవిందా, ఓ పుండరీకాక్షా, నిన్నే రక్షకునిగా శరణుజొచ్చుచున్నాను. నన్ను

రక్షించుమూ. అని భగవన్నామమును సంస్మ రించెను.

శ్లో॥ గోవిందేతి యదాక్రందత్ కృష్ణామాందూర వాసినమ్ ।
ఋణంప్రవృద్ధమివమేహృదయాన్నాపసర్పతి॥

ఆ యార్తనాదము చెవినిబడినంతనే శ్రీకృష్ణ భగవానుడు, హస్తినాపుర సభాభవనమునుండి ఇంతదూరమున నున్న నన్ను ద్రౌపది, ఓగోవిందా యని దీనమగు నాదముతో పిలుచువరకు నూరకుంటినే పిలువకముందే రక్షింపనైతినే. ఈఋణము నెట్లీగగలను. అని యానాటివరకును తన హృదయమున బాధపడుచునే యున్నటు లున్నదిగదా శ్రీక గజేంద్రుని రక్షించినదియు భగవన్నామ సంకీర్తనమే గదా.

శ్లో॥ నక్రాక్రాంతే కరీం ద్రేముకులితనయనే
మూల మూలేతిఖిన్నే
నాహం నాహం న చాహం న చ పునరభూ
త్తాదృశో, మాదృశేషు
ఇత్యేవంత్యక్తహస్తే సపదిసురగణే
భావశూన్యే సమస్తే
మూలం యత్ప్రాదురాసీత్సదిశతు
భగవాన్మంగళం సంతతం నః ॥

కరీంద్రుడు మకరముచే పట్టుకొనబడినవాడై ప్రాణాపాయస్థితిలో నుండి ఓ జగత్సృష్టిస్థితి లయకారకా, ఈ శరణాగతుని రక్షింపుమూయని భగవదసాధారణ నామస్మరణ మొనరింపగా, సర్వాధికారులమని విర్రవీగు బ్రహ్మరుద్రేంద్రాదులందరను నా తిరునామము సమీపించి గజేంద్రుడార్తితో మొర పెట్టుచున్నాడు. త్వరగా మీరాతని సంరక్షించుడని ప్రేరేపించెను. అపుడు వారందరునూ మేము సోపాధికులమే గాని, స్వతంత్రులముగాము. సర్వేశ్వరేశ్వరుడగు శ్రీమన్నారాయణు డొక్కడే నిరుపాధిక స్వతంత్రుడు. సృష్టిస్థితిలయ కారకుడు. సర్వరక్షకుడు. ఈ చిరునామా మాదిగాదు. అనుచు నా గజేంద్రుని నిస్తంత్రీ సందేశమును శ్రీమన్నారాయణునకు తిప్పినైచిరి. పిమ్మట నిఖిలజగదేక కారణుడగు శ్రీమన్నారాయణుడు పరుగు పరుగునవచ్చి శ్రీ గజేంద్రుని గాపాడినది తిరునామ స్మరణవల్లనే గదా !

భక్తుడైన ప్రహ్లాదుని సంరక్షింప జేసినదేది? భగవన్నామాను సంధానమేగదా !

భగవన్నామ మాహాత్మ్యమును గూర్చి ముముక్షుప్పడి 17 సూత్రమునందిట్లు చెప్పబడినది.

"శ్లోల్లుం క్రమమొళియచ్చొన్నాలుం
తన్ స్వరూపం కెటనిల్లాదు.

భగవన్నామము చెప్పవలసిన క్రమమును విడచి చెప్పినను. తన స్వరూపమును విడువదు.

శ్లో॥ సాంకేత్యంపారిహాస్యంచస్తోభం హేళనమేవవా
వైకుంఠనామగ్రహణం.అశేషాఘహరంవిదుః॥

సాంకేత్యం॥ పుత్రాదులకు భగవన్నామము నుంచుట. ఉదా॥ కేశవదాసు. నారాయణదాసు మొదలైనవి. పారిహాస్యం॥ పరిహాసమునకై భగవంతుని నామము నుచ్చరించుట. ఉదా॥సాపాటు రాముడు. దరిద్రదామోదరుడు. యముబ్రహ్మ మొదలగు పరిహాస ప్రయోగములు గలవు. స్తోభం॥ నిరర్థకముగ భగవన్నామము నుచ్చరించుట. ఉదా॥ రామరామ, గోవిందగోవింద, కృష్ణకృష్ణ. హేళనము. ఎదుటివారిని ఎగతాళి జేయుటకు భగవంతుని నామము నుచ్చరించుట.

ఉదా॥ తామరచే బాధపడు వానిని ఒరీ తామరసాక్షా అని పిలచుట, బిచ్చమెత్తు వానిని ఒరీ ఉపేంద్రా, అని పిలచుట, మొదలగునవి.

ఆటుల నేయుద్దేశ్యముచే నైనను శ్రీమన్నారాయణుని తిరునామమును స్మరించుట సర్వ పాపక్షయకరమని పెద్దలు వచింతురు

శ్లో॥నాహంవసామివైకుంఠేనయోగిహృదయేరవా
మద్భక్తాయత్ర గాయంతి తత్రతిష్ఠామినారద॥

నేను శ్రీ వైకుంఠమున నిత్యముక్తులకు దర్శనమిచ్చుటకు మాత్రమే యుండును. యోగుల హృదయములందు వారు ధ్యానముజేయు సమయములందే యుందును. సూర్యమండల మందు ఉపాసకులు పాసనజేయు సమయము లందే యుందును. నాభక్తులు గానమొనరించు చోటుల యందు మాత్రము కదలక నెల్లప్పుడు నుందును.

అచ్చటనైనను భక్తులు గానముజేయు చుండు వరకేగదా యుండునది. భక్తులు మాత్రమెల్లప్పుడును గానము జేయుచుందురా వారికితర పనులులేవా? అనుచో–

గీత. 9 అ. 14. శ్లో॥
సతతంకీర్తయంతోమాం యతంతశ్చదృఢవ్రతాః
నమస్యంతశ్చమాంభక్త్యా, నిత్యయుక్తాఉపాసతే॥

నా భక్తులు ప్రేమతో వశ్యముతో నెల్లప్పుడును నన్నుగూర్చియే పాడుచుందురు. నాకు సంబంధించిన పనులనే యెల్లప్పుడును దృఢసంకల్పముతో జేయుచుందురు. నాకే నమస్కరించు చుందురు. నాతోనే యెల్లప్పుడును కూడియుండ గోరుచు నాత్మయున్నంత వరకు నా దాస్యమునే యభిలషించుచు నన్నుపాసించు చుందురు. అనియు.

గీత. 10 అ. 9 శ్లో॥
మచ్చిత్తామద్గతప్రాణా బోధయంతః పరస్పరమ్।
కథయంతశ్చమాం నిత్యం తుష్యంతిచరమంతిచ॥

నా భక్తులు నా యందే తమ మనస్సును లగ్నమొనర్చినన్ను విడిచి బ్రతుకలేని వారై తమ తమచే యనుభవింపబడిన నా కల్యాణగుణములను. నా యవతార దివ్య చేష్టితములను. నిత్యము నొకరితో నొకరు బోధించు కొనుచు పాడుకొనుచు సంతోషించుచు నాడుకొనుచుందురనియు భగవానుడు కటాక్షించెను గదా !

అనగా భక్తులు తమ జీవితము నంతను అను క్షణమును ఆఖరికి పీల్చుట–విడుచుటయును గూడ భగవత్కైంకర్య రూపముగనే జేయుదురు. భగవ ధ్యానము లేకుండగ ఒక క్షణముగూడ వారికి గడువదు.

“ఉణ్ణుం శోరుం పరుకునీరుం తిన్నుంవెత్తలయు మెల్లాం కణ్ణనే॥ అని నటుల భక్తులగు వారు భగవన్నామము చేతనే పొట్టనింపుదురు. భగవన్నామము చేతనే దాహమును శాంతింప జేసుకొందురు. భగవన్నామము చేతనే తమకు భోగ్యవస్తువులచే కలుగు తృప్తినంతను పొందుదురు. కొందరు వాచ్య వాచకముల కభేదమును చెప్పెదరు.

వాచ్యమనగా నొకవస్తువు. వాచకమనగా నా వస్తువును బోధించుపేరు. అని యర్థము. ఈ వాచ్యవాచకముల సంబంధము నెరిగినవారలకు వాచకము నుచ్చరించిన తోడనే వాచ్యము స్మృతిపథమున గోచరించును. వాచ్యమును జూచినతోడనే వాచకము స్ఫురించును.

అనగా ఘటము (కుండ) అను శబ్దమునకు ఆశబ్దముచే చెప్పబడు వస్తువునకునుగల సంబంధ మెరిగినవారలకు ఆ వస్తువును జూచిన వెంటనే దానిపేరగు శబ్దము స్ఫురించును. ఎదుట వస్తువు లేకున్నను శబ్దము నుచ్చరించుటగాని వినుటగాని సంభవించినపు డావస్తువు ఆకారవర్ణపరిమాణాది గుణవిశిష్టమై స్మృతిపథమున గోచరించును. అందువలననే ధ్యానయోగాదులందు మనసు

మననము జేయు మంత్రముయొక్క అధిష్ఠాన దేవతదర్శన సమానాకారమై సాక్షాత్కరించు చుండును. ఈ సాక్షాత్కారమే యభ్యాస విశేషముచే క్రమముగా విశదతరము విశదతమ మునై మన చిత్తమును తనయందే లగింపజేసి కొని తన్మయావస్థను గలిగించును. ఈ యవస్థ లలో మొదటి యవస్థను సవికల్పసమాధియనియు చివరి యవస్థను నిర్వికల్ప సమాధియనియు నందురు.

కొందరు మొదటి యవస్థ సాముదాయ కానుభవము గలదగుటచే నిర్వికల్ప సమాధి యనియు రెండవది వివిచ్య వివిధానుభవములు గలదగుటచే సవికల్పకమనియు నందురు. ఎటు లన్నను ధ్యానధారణ సమాధులకు గూడ సవి శేష విషయములగు భగవన్నామ శ్రవణ మనన ధ్యానములే కారణములను విషయము మాత్రము సిద్ధము. నిర్విశేషానుభవముగాని, జ్ఞానముగాని ఎచటను ఎప్పుడును ఎవ్వరికిని ఉండజాలదు.

ఇటుల వాచ్య వాచకములలో వాచ్యుడైన భగవంతుని కంటె వాచకమగు భగవన్నామమే అధికఫల ప్రదము. అందరకును, సుకరము సుల భము. స్వాభావికము. సర్వదేశ సర్వకాల సర్వావస్థాను కూలము, శీఘ్రఫల కారియునై యున్నది ఈ విషయమునే శ్రీ పెరియవాచ్చాం బిళ్ళైగారు గూడ తమ తిరుప్పావై వ్యాఖ్యాన మగు మువ్వాయిరప్పడి మూడవ పాశుర వ్యాఖ్యా నములో సుస్పష్టముగా వ్రాయించి యున్నారు ఆ శ్రీవాక్యముల నుదహరించెదను చూడుడు.

"అవన్దనక్కుం పిరక్కుం ఉండానవాసిపోలుం
అవన్దనక్కుం తిరునామత్తుక్కుమ్
కట్టుపోనాల్ లేఅవన్ కణిపోనాల్ లేతిరునామం
అవన్దనై ఇల్లైశెయ్‌కిరవర్ కళుం తిరునా
మంగొండు కార్యం కొళ్ళానిర్పర్ కళ్
అదావదు వ్యాధి పరిహారార్థమాక తిరు
నామసంకీర్తన త్రైవిధత్తాల్ అప్పోతే
అత్తైచ్చెయ్యానిర్పర్ కళ్
ఇనిమాతృఘాతుకనుక్కుంకై నోందాల్
"అమ్మే"
యెన్న ప్రాప్తియుండా యిరుక్కుమ్
తిరునామం శొల్లుగైక్కు యోగ్యతైసంపాది
క్కవేండా ఇతుతానే యోగ్యతయై
పణ్ణిక్కొడక్కవత్తు"

భగవంతునకు ఇతర చేతనునకు నెంతభేదము గలదో తిరునామమునకును భగవంతునకును అంత భేదాగలదు. భూమిలోనుండి త్రవ్వితీసిన బంగారపుముద్ద వంటివాడు భగవంతుడు. నగల క్రింద తయారు చేయబడిన బంగారమువంటిది భగవంతుని తిరునామము. భగవంతుడు లేకను నాస్తికులు గూడ నా భగవంతుని తిరునామ ముతో తమ పనులను సిద్ధిపజేసి కొందురు. ఎటులనగా వ్యాధినివారణార్థము భగవంతుని తిరునామస్మరణ చేయవలెనన్నచో నాస్తికులు గూడ వెంటనే అటుల చేయుచున్నారుగదా!

ఇక మాతృద్రోహియైన వానికి గూడ నేచేతి నొప్పియో గల్గినపుడు "అమ్మా" అని యనుట సంభవించును అటుల తిరునామము నుచ్చరించు టకు వేరే యోగ్యతలను సంపాదింప నక్కర లేదు. ఈ తిరునామమే అన్ని విధములగు యోగ్యతలను సంపాదించి యిచ్చును.

జీవితకాలమున సంతతదురాచారుడై నను ప్రాణముల విడచుసమయమున భగవన్నామ మును స్మరించినచో ముక్తిని పొందగల్గునుగదా! అంతకాలమున చేయబడిన యీ భగవ న్నామ స్మరణము జీవితమంతయు విసువక చేసిన దురాచారముల వలన గలిగిన సర్వపాపములను నిర్వీర్యములుగా నొనర్చి భగవత్సారూప్యమును

గల్గించుచుండగా మోక్షమునకై వేరొండు మార్గము వెదుకవలెనా?

మహాభక్తాగ్రేసరుడగు తులసీదాసు తిరునామసంకీర్తన మహిమను గూర్చి చెప్పినమాటలను గమనింపుడు. భగవంతుని నామమును విడువక జపము జేసినచో, సర్వపాపములను నశింపజేసి, భగవంతునితో మనలను సమానులనుగా జేయును.

మరియు ధర్మాంశసంభూతుడగు ధర్మనందనుడు మహాధర్మవేదియగు భీష్ములవారి నిట్లు ప్రశ్నించెను.

శ్లో॥ కిమేకం దైవతంలోకే కింవాప్యేకం పరాయణం
స్తువంతః కంకమర్చంతః ప్రాప్నుయుర్మానవాశ్శుభమ్ ॥

శ్లో॥ కోధర్మ స్సర్వధర్మాణాం భవతః పరమోమతః।
కింజపన్ముచ్యతే జంతుఃజన్మసంసారబంధనాత్ ॥

లోకములో ముఖ్యమైన దైవమెవరు పరమ ప్రాప్యమెవరు. ఎవరిని స్తుతించియు అర్చించియు మానవులు శుభమును బొందగలరు ధర్మములన్నిటిలో పరమధర్మముగా నీకేదియభిమతము దేనిని జపించినచో మానవుడు సంసారబంధము నుండి విముక్తుడు గాగలడు. ఈ ప్రశ్నమునకు ధర్మస్వరూపియగు భీష్మపితామహుడిట్లు సమాధాన మొసగెను.

శ్లో॥ జగత్ప్రభుం దేవదేవమనంతంపురుషోత్తమమ్
స్తువన్నామ సహస్రేణ పురుషస్సతతోత్థితః ॥

శ్లో॥ ఏష మే సర్వధర్మాణాం ధర్మోధికతమోమతః
యద్భక్త్యాపుండరీకాక్షం స్తవైరర్చేన్నరస్సదా

శ్లో॥ తస్యలోక ప్రధానస్యజగన్నాథస్య భూపతేః
విష్ణోర్నామ సహస్రంమే శృణుపాపభయాపహమ్ ॥

జగన్నాయకుడును దేవదేవుడును అనంతుడునగు పురుషోత్తముని సహస్ర నామములచే స్తుతించు మానవుడు జీవించగలడు.

అవ్యయుడును,నిర్వికారుడును,అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడునగు నా పురుషోత్తముని నిత్యము భక్తితో ధ్యానించునట్టియు నమస్కరించునట్టియు ఆరాధించునట్టియు పురుషుడు సర్వదుఃఖవినిర్ముక్తుడగును. పరబ్రహ్మయు, నిఖిలధర్మస్వరూపుడును. చరాచరములకు నామరూపముల ననుగ్రహించువాడును జగన్నాథుడును. పరమచేతనుడును సృష్టిస్థితిలయ కారకుడునగు పుండరీకాక్షుని నిత్యము భక్తితో స్తుతించుట అర్చించుటయే పరమ ధర్మమని నా నమ్మిక.

శ్రీమహావిష్ణువే సర్వశ్రేష్టమగు తేజస్సు, సర్వోత్కృష్టమగు తపస్సు. ఆయనే పరబ్రహ్మ పరమప్రాప్యుడు. పరమ పవిత్రుడు, నిత్యమంగళరూపుడు, దేవాదిదేవుడు, లోకప్రధానుడు, ఆ మహావిష్ణుని సహస్ర నామసంకీర్తనమే సర్వపాపములను పోగొట్టును.

శ్రీమహాభారతమున భగవన్నామ సంకీర్తన మహిమయెట్లు చెప్పబడెనో చూడుడు.

శ్లో॥ యఇదం శృణుయాన్నిత్యం యశ్చాపిపరికీర్తయేత్ ।
నాఽశుభం ప్రాప్నుయాత్కించిత్ సోఽముత్రేహచమానవః ॥

శ్లో॥ వేదాంతగో బ్రాహ్మణస్స్యాత్ క్షత్రియోవిజయీభవేత్ ।
వైశ్యోధన సమృద్ధస్స్యాత్ శూద్రస్సుఖమవాప్నుయాత్ ॥

శ్లో॥ ధర్మార్థీప్రాప్నుయాద్ధర్మమ్ అర్థార్థీచార్థమాప్నుయాత్ ।
కామానవాప్నుయాత్కామీ ప్రజార్థీచాప్నుయాత్ప్రజాః ॥

శ్లో॥ భక్తిమాన్ యస్సదోత్థాయ శుచి స్తద్గత
మానసః।
సహస్రం వాసుదేవస్య నామ్నామేతత్ప్ర
కీర్తయేత్॥

శ్లో॥ యశః ప్రాప్నోతి విపులం యాతిప్రాధాన్య
మేవచ।
అచలాంశ్రియమాప్నోతి శ్రేయఃప్రాప్నోత్య
నుత్తమమ్॥

శ్లో॥ నభయంక్వచిదాప్నోతి వీర్యం తేజశ్చవిందతి
భవత్యరోగోద్యుతిమాన్ బలరూపగుణాన్వితః॥

శ్లో॥ రోగార్తోముచ్యతేరోగాత్ బద్ధోముచ్యేత
బంధనాత్।
భయాన్ముచ్యేతభీతస్తు ముచ్యేతాపన్నఆపదః

శ్లో॥ దుర్గాణ్యతితరత్యాశు పురుషఃపురుషోత్తమమ్
స్తువన్నామ సహస్రేణనిత్యంభక్తిసమన్వితః॥

ఏ మానవుడు భగవన్నామమును నిత్యము వినునో పఠించునో అట్టివాడిహమందును ఎట్టి యశుభమునూ బొందడు. భగవన్నామ సంకీర్తనమువలన బ్రాహ్మణుడు వేదాంతార్థముల నెరుగును. క్షత్రియుడు విజయము గలవాడగును వైశ్యుడు ధనసమృద్ధి గలవాడగును. శూద్రుడు సుఖమును బొందును. ధర్మమును బొందగోరు వాడు ధర్మమును ధనమును గోరువాడు ధనమును కామమును గోరువాడు కామమును సంతానమును గోరువాడు సంతానమును బొందగల్గును.

భక్తిగలవాడై శుచియై భగవన్నామముల ధ్యానించువాడు విపులమగుకీర్తిని, గౌరవమును స్థిరమగు నైశ్వర్యమును ఉత్తమమైన శ్రేయస్సును బొందగల్గును. అట్టివాని కెన్నటికినీ భయముగలుగదు. వాడు వీర్యతేజముల బొందును. ఆరోగ్యవంతుడై కాంతి, బలము, రూపము మున్నగు గుణములు గలవాడగును. రోగపీడితుడు రోగములనుండియు బంధితుడు బంధనము నుండియు భీతుడు భయమునుండియు, ఆపదల నొందినవా డాపదలనుండియు, విముక్తుడగును. పురుషోత్తముని నిత్యము స్తుతించువాడెట్టి సంకటములనుండి యైననూ దాటగలుగును.

భగవన్నామ సంకీర్తనమున నింత మహిమ యున్నచో చేయువారల కాఫలితములు గలుగుటలేదే యని శంకగలుగవచ్చును. ఈ శంక న్యాయము సహజమునైనది. దీనికి సమాధాన మేమనగా భగవన్నామస్మరణము ఫలించుటకు మూడు ప్రధానకారణము లున్నవి. అవి సక్రమములుగను సంపూర్ణములుగను నున్నపుడు. ఫలితము సక్రమము సంపూర్ణమునై యుండును. కారణమును బట్టియేగదా కార్యస్వరూప ముండును.

ఆ కారణము లేవియనగా 1. యోగ్యమగు నుపదేశము. 2. అచంచల విశ్వాసము. 3. సక్రమానుష్ఠానము.

భగవంతుని నామమనగా భవబంధముల బాపునట్టి మంత్రవిశేషము. మంతారం త్రాయత ఇతిమంత్రః అని మననము జేయువారిని రక్షించునదే మంత్రము. మననమనగా యోగ్యులగు నాచార్యులవలన నుపదేశమును బొందిన విషయములను మహావిశ్వాసముతో సర్వదా స్మరించు చుండుట, అందువలననే మంత్రసిద్ధికి నియమము జెప్పబడినది.

శ్లో॥ యదృచ్ఛయాశ్రుతో మంత్రః ఛన్నేనాథ
చ్ఛలేనవా।
పత్రేక్షితో వావ్యర్థస్స్యాత్ ప్రత్యుతానర్థ
దోభవేత్॥

యథాలాభముగా వినబడినదిగాని ఇతరుల కుపదేశింపు నపుడు చాటునో మాటునో దాగి

వినబడినదిగాని లేక హెూసగించివిని నట్టిదిగాని ఉపదేశములేక పత్రముపై వ్రాయబడినది గాని యగు మంత్రము సిద్ధించదు. మరియు నది యాపద గలుగజేయును. గాన సదాచార్యు నాశ్రయించి వారి యనుగ్రహమును సంపాదించి ఉపదేశము నొందిన మంత్రమే సిద్ధించును.

ఏలననగా మంత్రసిద్ధి యనగా మంత్రము నందలి బీజాక్షరముల సంస్ఫుటీకరణము వలన గలిగిన శబ్దవిశేషము ఆధ్యాత్మిక శక్తిసంపన్నమై తదధిష్ఠాన దేవతను దర్శింపజేసి మననము జేయు వానిని తత్కటాక్ష పాత్రులుగ జేయుటయై యున్నది. ఇట్టి యాధ్యాత్మికశక్తి సహకమగు గురూపదేశము లేనిదే లభింపదు.

ఉపదేశమనగా నాధ్యాత్మికశక్తి పరిపూర్ణులై దేవతాకటాక్ష పాత్రులగు సదాచార్యులు మంత్ర శబ్దములద్వారా తమ యాధ్యాత్మిక శక్తిని శిష్యునందు సంక్రమింపజేయుట. ఉపదేశము లోని రహస్యము [illegible] శబ్దమా [illegible] తమ తపోబలముగా సంపాదించుటయెట్లు, తండ్రి తాతలు సంపాదించిన దాని గ్రహించుటయెట్లు, [illegible] లకో అట్టి తారతమ్యమే మంత్రసాధన మంత్రోపదేశములలో గలదు. బ్యాంకిలో ధనమును నిల్వజేసినవారు సంతకముజేసి యిచ్చునట్టి కాగితముగదా మనకు ధనమునిచ్చును. నిల్వజేసిన వాని సంతకములేని [illegible] కాగితముపై ముత్యములవంటి యక్షరములు ముద్రించిచూపిన మనకు ధనము వచ్చునా. అట్లులే దేవతాకటాక్ష పాత్రులగు సదాచార్యోపదేశమే మనకు మంత్ర ఫలితము నొసగునుగాని వేరువిధమగు మంత్రము ఫలితము నొసగజాలదు.

విశ్వామిత్రుడు కొన్నివేల వర్షములు జపించి సిద్ధింపజేసికొనిన మంత్రములను క్షణకాలములో శ్రీరామునకు సమర్పింపగలెను. వెంటనే ఆ మంత్రాధిష్ఠాన దేవతలన్నియు శ్రీరామునకు సాక్షాత్కరించి యభీష్టసిద్ధి ప్రదానమునకు సిద్ధముగానున్నట్లు తెలిపినవి. గాన మంత్రము సద్గురూపదిష్టమైననే ఫలితము నొసగజాలును,

మంత్రసిద్ధికి సద్గురూపదేశ మొకటియే చాలదు. శిష్యునకు దానియందు పరిపూర్ణమగు విశ్వాసముండవలయును. ఈ విషయమునే శ్రీ పిళ్లైలోకాచార్యులవారు ముముక్షుప్పడిలో నిటుల దెలిపిరి.

"తిరుమంత్రత్తినుడైయ శీర్మైక్కుం పోరుంబడి ప్రేమత్తోడే పేణియను సంధిక్క వేణుం"

"మంత్రత్తిలుం మంత్రత్తుక్కుళ్ళీడాన వస్తువిలుం మంత్రప్రదనాన ఆచార్యక్కా పక్కలిలుం ప్రేమం కనక్క ఉండానాల్ ఇమ్మంత్రం కార్యకరమావదు"

"సకల శాస్త్రంగళాల్ పిరక్కుం జ్ఞానం స్వయమనార్జితంబోలే తిరుమంత్రత్తాల్ పిరక్కుం జ్ఞానం పైతృకధనంబోలే"

తిరుమంత్రమును దాని వైభవమునకు దగినటుల ప్రీతితో నాదరించుచు ననుసంధించుకొనుచుండవలయును. మంత్ర విషయమునను మంత్రాధిష్ఠాన దేవతయందును మంత్రము నుపదేశించిన ఆచార్యులయందును ప్రేమ పూర్తిగ నున్నచో నా మంత్రము కార్యకారియగును. సకల శాస్త్రములవలన గలిగిన జ్ఞానము స్వార్జితము నంటిది. తిరుమంత్రమువలన గల్గుజ్ఞానము పిత్రార్జిత ధనమునంటిది.

ఈ వాక్యములొక తిరుమంత్రమునకు సంబంధించినవే గాదు. ఈ నియమములన్ని మంత్రములకును ముఖ్యముగా నుండవలసినవియే.

పాంచరాత్రాగమము నందు గూడ నీ విషయము చెప్పబడినది,

శ్లో॥ మంత్రేతద్దేవతాయాంచ తథా మంత్రప్రదేగురౌ।
త్రిషుభక్తిస్సదాకార్యాసాహి ప్రథమసాధనమ్॥

మంత్రమునందును మంత్రాధిష్ఠాన దేవతయందును మంత్రోపదేశకులగు నాచార్యులయందును సదాభక్తిగలిగి యుండవలెను. ఇట్లుండుటయే ఆ మంత్రసిద్ధికి ప్రధాన కారణము విశ్వాసమున్నపుడుగదా భక్తిగల్గును. గాన విశ్వాసము ముఖ్యమైనది. దీనికొక చిన్నకథను దాహరణముగ జెప్పెదము.

ముముక్షువగు నొక భక్తుడు ఒక మంచి సాధువునుగాంచి మోక్షము నొసగు మంత్రము నుపదేశింపుమని కోరెను. చాలకాలము శుశ్రూష నొనర్చిన మీదట నా సాధువతనికి శ్రీరామ మంత్రము నుపదేశించెను. అపుడాతడింతకాలము పరీక్షించి యీ చిన్నమంత్రము నుపదేశించెనే యని యాశ్చర్యపడుచు తనయింటికి పోవుచుండెను. దారిలో నొక బిచ్చగాడు శ్రీరామ శ్రీరామ శ్రీరామ యని పాడుచుండెను అపుడాతడు గురువు నాకీముష్టిమంత్రము నాకుపదేశించినది. దీనివలన ముష్టిదొరుకును గాని మోక్షమెట్లు దొరకునా యనుకొనుచు పోవుచుండెను. దారిలో నొక శవమును మోసికొని పోవువారు శ్రీరామ శ్రీరామ శ్రీరామ యనుచుండుట గాంచి గురువు తన కుపదేశించినది ముష్టిమంత్రమే గాక చావుమంత్రము గూడనై యున్నదని తలచి వెంటనే గురువు నొద్దకుబోయి, స్వామీ యింతకాలము మమ్మాశ్రయించి సేవజేసి నందులకు నాకు ఈ చిన్న ముష్టిమంత్రమును చావుమంత్రమును నుపదేశించితిరా యని కోపముతో నడిగెను.

అపుడు గురువు వీనిస్థితినిగాంచి "నాయనా నిన్ను పరీక్షించుటకై యీ చిన్న మంత్రము నుపదేశించితిని. నేడు నాకొక వ్రతమున్నది. రేపు నీకు మంచి పెద్దమంత్రము నుపదేశింతును. నేటి నా వ్రతమునకు కొన్ని సామానులు గావలసియున్నవి. నా వద్ద డబ్బులేదు ఒకరాయి మాత్రమున్నది. దీనిని బజారునకు తీసుకొని పోయి నాలుగు దుకాణములలో చూపి ఎవరెంత కడుగుదురో కనుగొనిరమ్ము. పిమ్మట నే జెప్పిన వారికమ్మి నాకుగావలసిన వస్తువులను దెచ్చి యిత్తువుగాని యని యొక సుందరమగు రాతిని వానిచేతికిచ్చెను. వాడా రాతిని యొక తమలపాకుల దుకాణదారునకు జూపెను. వాడు దాని నొక యణాకడిగెను. పిమ్మట వాడు దానినొక చిల్లరదుకాణదారునకు జూపెను. వాడు దానిని రెండణాలకడిగెను. పిమ్మట వాడు దానినొక వెండిబంగారు దుకాణదారునకు జూపెను. వాడది నగలలో వాడుట కుపయోగించునని పదిరూపాయల కడిగెను. పిమ్మట నాతడు దానినొక రత్నాల వర్తకునకు జూపెను. వాడు దానిజూచి యాశ్చర్యచకితుడై నాయనా ఇది నీకెట్టుల దొరకినది. ఇదయొక మహారత్నము. దీనివెల యింతయని నిర్ణయించలేము. అమూల్యము దీని ధరించగలవారు జగత్తులో చాలతక్కువ. వారైనను సరియగు ఖరీదు నిచ్చుకొనలేరు. అనెను. అపుడా శిష్యుడా రాతినిగొని గురువు నొద్దకు బోవుచు నిట్లుతలచెను ఈ రాయి అగపించుటకు చాలచిన్నది. ఒకడు దీనికి అణాఖరీదు గట్టెను. రెండవవాడు బేడఖరీదుగట్టెను. మరియొకడు పది రూపాయలు ఖరీదనెను మరియొకడు దీని నమూల్యమనెను. ఇందులకు కారణమేమి! ఇది ఈ రాతిలోని దోషముగాదు దీనిసంగతి తెలియక అందముగా బెట్టుకొనుట కొకడును, తూకమున కుపయోగించుట కొకడును, అమ్ముకొనుట కొకడును దలచిరేగాని దీని స్వరూప, స్వభావ, సామర్థ్యముల నెవ్వరు నెరుగరు. దీని నెరిగిన

వాడా రత్నాలవర్తకు డొక్కడే. అతడైన నిది గొప్పదని తలచెనేగాని యా గొప్పదనమును వివరించి చెప్పలేక పోయెను. ఈ విధముగనె గురువుగారు నా కుపదేశించిన మంత్రమును రత్నమే కాబోలును. నేను దాని నెరుగలేక నా వంటి తెలివిహీను లుపయోగించు కొను విధమునుజూచి దీని ప్రయోజన మింతియె గాబోలునని తలచితిని. యథార్థము నెరుగజాల నైతిని. అందులకే గురువు నాకీపనిని జ్ఞానోపదేశ రూపముగ నప్పగించెను. అని నేన తెలివిహీన తకు పశ్చాత్తాపపడి గురువుగారికీ విషయము నంతెను విన్నవించుకొని క్షమాపణ వేడుకొని యామంత్రమున మిక్కిలి విశ్వాసముతో జపించి తరించెను గావున నచంచల విశ్వాసమే మంత్ర సిద్ధికి కారణము.

ఇక మూడవ కారణము సక్రమానుష్ఠానము. ప్రతి మంత్రమున కొకవిధము గనుష్ఠాన ముండును దానినిగూర్చి నాచార్యునివలన నెరిగి వారుచెప్పిన చొప్పున ననుష్ఠించు చుండవలెను. అన్నమునువండి దాని ననుభవించు విధానమును జెప్పి దాని ప్రయోజనమునుజెప్పి మనకిచ్చినచో దానిని మనము చక్కగా నమిలి తిని యనుభవించి నపుడుగదా ఆకలిదీరి బలము గల్గును. అటులనే మంత్రమునకు గూడ జపము శాంతి అనుకూలా చరణ మొదలగు ననుష్ఠానములను గూడ నల వరచుకొనవలెను.

"మంత్రం యత్నేన గోపయేత్" అను న్యాయ మున కొన్ని మంత్రములను ప్రయత్న పూర్వక ముగ రహస్యముగ నుంచుకొనవలెను. గాని భగవన్నామముల నుచ్చైస్స్వరముతో శ్రావ్య ముగ గానము జేయవచ్చును. దానివలన మనో వాక్కాయములకు తన్మయతగల్గును. ధ్యేయము నందు రుచిగల్గును. అభ్యాసము ఫలించును.

ఈ పై దెలిపిన వానిలో తరతమభావములను బట్టియే తత్ఫలితము లుండును.

కూలికి భజనజేయువారును, కీర్తికాముకులై సంకీర్తన జేయువారలును, క్షుద్రఫలములకై యుపదేశము నొందువారును, ఆసక్తి, విశ్వా సము, ఆచరణలేనివారును, అనలుపదేశమునే బొందనివారును, వాటిఫలితములను బొందలేక పోవుటలో నాశ్చర్యమేమున్నది! విధివిహితా చరణము గలవారు సత్ఫలితముల బొందుదు రనుటకెట్టి సందేహమును లేదు.

జగత్తు నామరూపములతో గూడియున్నది. ఇది సత్యము. ఇది సత్యమైయున్న భగవంతుని రూపము సత్యమే. ఇది ధ్యేయమై శుభాశ్రయమై యుండుట సత్యమే. ఇదియే జపధ్యానాదుల కాశ్రయమై యుండుటయు సత్యమే. ముమ్మాటికిని సత్యమే. గాన నీ కలిబారినుండి విడివడ గోరువారలకు తిరునామసంకీర్తనమే సుగమము, సుకరము నిశ్చిత ఫలప్రదము సుశీఘ్రమోక్షము నని విన్నవించుకొను చున్నాను. శ్రీ శ్రీ శ్రీ.

ఇంతకంటెను ఈ కలియుగమున నుత్తారణ కింకొక సుకరమైన ఉపాయమేదియు లేదు. ఇది ముమ్మాటికిని సత్యము.

ముఖ్యముగ గమనింపవలసిన విషయము:-

నామసంకీర్తనము సర్వఫల ప్రదాయిగాని దీనిని జేయుచున్నాముగదాయని తదితరములగు వర్ణాశ్రమ ప్రయుక్త కర్తవ్య విధులను వేనిని మానరాదు, ఎవరైనసరియే ఈ తిరునామ సంకీర్తనముతోపాటు తమ తమ వర్ణాశ్రమాను కూలములైన నిత్య నైమిత్తిక కర్తవ్యవిధులను తప్పక చేసియే తీరవలయును. అట్టిస్థితిలో మాత్రమే తిరునామ సంకీర్త నము ఫలప్రదము కాగలదు.

ఓం తత్ సత్

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ వేంకటేశ ప్రపత్తిమాల

సీ॥ శ్రీదేవియొక ప్రక్క భూదేవియొక ప్రక్క
నిరతంబు సేవలు నిల్చిచేయ
రామానుజాచార్యు లమర తేజముతోడ
చెంగటకూర్చొని సేవచేయ
ముత్యాలసరులును మురిపెంపునగలును
కంఠదేశమునందు గ్రాలుచుండ
కౌస్తుభంబను మణి కమలకుమనికియౌ
యురమున నెలకొని మెఱయుచుండ

తే॥ గీ॥ కలియుగంబున పాపంపు కల్మషంబు
నొందియుండిన జనులను నుద్ధరింప
కంకణంబును దాల్చిన వేంకటేశ
యందుకొనుమయ్య మాదగు వందనంబు. ౧

తే॥ గీ॥ దేవకీపాదధూళిని దినము ఫాల
భాగమందున ధరియించు భాగవతులు
కరుణతో నీవుభక్తులగాచువిధము
చెవులపండువుగాగను జెప్పిరిందు. ౨

ఆ॥ వె॥ భక్తవరులు నీదుపాదపద్మములను
చిత్తను దలచి సేవచేయ
దురితమెల్ల బాపి శ్రీయు జేకూర్చువారి
గాచుచుందువయ్య కరుణతోడ. ౩

ఆ॥ వె॥ వేంకటేశ నిన్ను వేమారు భజియించి
ముక్తినంది లేని మూర్ఖబుద్ధి
నిన్ను జూడ లేము నీకృప లెంతొప్ప
లేము, నిన్ను జేర లేము నిజము. ౪

ఆ॥ వె॥ కమలనయన నమ్ము గాపాడి యీపాప
బంధనముల బాపు పరమ కరుణ
ననుచు వేడుభక్తజనమును రక్షించి
వఱలు వేంకటేశ వందనంబు. ౫

శ్రీ బద్దిరెడ్డి సుభద్రాలక్ష్మీదేవి.

ప్రచార విభాగము.

"భక్తినివేదన" పత్రికానుబంధము

సాంఘిక వార్తలు

రాజమండ్రి

ఇచ్చట శ్రీ వేణుగోపాలస్వామివారి యాలయములో శ్రీ ఉడయవరుల తిరునక్షత్ర మహోత్సవము రోజులు శ్రీ ఉ. వే. శ్రీమాన్ న్యాయవేదాంత విద్వాన్ శ్రీ గొడవర్తి రంగగోపాలాచార్య స్వామివారి అధ్యక్షతతో విలక్షణముగా జరిగినది. ఈ కైంకర్యమును శ్రీ గ్రంధి లక్ష్మీనారాయణగారు. శ్రీ జూపూడి వేంకటేశ్వరమ్మగారు. శ్రీ పువ్వాడ నరసింహారావుగారు ఆవానరాసి సోమరాజుగారు. శ్రీ ముడుంబై రామానుజమ్మగారు. శ్రీ రామినీడి రాయలమ్మగారు. శ్రీ సుబ్బాయమ్మగారు. అత్యంత భక్తిశ్రద్ధతో జరిపించిరి. ఉదయం శ్రీ స్వామివారికి పంచామృతస్నానము, సహస్రనామార్చన భోగము. మధ్యాహ్నం గం. 3ల నుండి గం. 6ల వరకు పండితుల ఉపన్యాస గోష్ఠి. రాత్రి గం. 7ల మొదలు గం. 10ల వరకు స్వాముల తిరువాయిమొళి సేవాకాలగోష్ఠి. 5వ రోజు శ్రీస్వామి వారికి మేళతాళములతో, స్వస్తివాచకములతో ప్రత్యేకముతో తిరువీధి మహోత్సవము, వైభవముగా జరిపింపబడెను.

శ్రీ బలభద్ర వెంకట్రావుగారు పండిత సత్కారముచేసిరి. ఇందులకు వసూలైన మొత్తం. జమ 208-6-0, ఖర్చు 288-14-3. ఈ మిగుల మొత్తమును ఉత్సవమును ప్రోత్సహించి యుత్సాహముగా జరిపించిన శ్రీమతిగారల పులిపాక వెంకటేశ్వర్లుగారు భరించిరి.

వీణవంక.

కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ తాలూకాలో యున్న వీణవంక గ్రామములో శ్రీ వేంకటేశ్వరాలయము శిథిలావస్థలో నుండగా దేవస్థానాచార్యులవారి ప్రోత్సాహముచే గ్రామాధికారులగు శ్రీపాడి సుధాకరరెడ్డి దొరవారు రూ. 20,000-0-0లు ఖర్చుపెట్టి ఆలయమునకు మంటపము, ప్రాకారము, గర్భశాల, రామానుజకూటము, రథము నిర్మించి మహత్తర కైంకర్యమొనరించిరి

తమ్మర.

ఈ గ్రామములో సాత్త్వికశిఖామణులు భగవద్విశేషజ్ఞులు అగు శ్రీమాన్ నరహరి గోపాలాచార్యస్వామి వారిచే విలక్షణముగా నిర్వహింపబడుచున్న శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానమునందు. శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ గారి ఆకస్మికాగమన విశేషముచే ఇటీవల రెండు సంవత్సరములుగా నిలచిపోయిన దివ్యప్రబంధానుసంధాన మహోత్సవములు పునరుద్ధరింపబడినవి. శ్రీమాన్ చింత్యాపట్నం నరసింహాచార్యులు గారున్ను, శ్రీమాన్ సంపత్కుమారుంబ జగన్నాథాచార్యులు గారున్ను ఈ కైంకర్యములో అన్వయించి వైభవముగా జరిపించిరి.

బెంగుళూరు

ఆగమవిశారద శ్రీమాన్ ఎం. ఆర్. సంపత్కుమార భట్టర్ స్వామివారు చిత్తూరుజిల్లా, లక్ష్మీపురం అగ్రహారంలో శ్రీ ప్రసన్న వరదరాజస్వామివారి బ్రహ్మోత్సవములో 21-5-56 మొదలు 25-5-56 [illegible] తరపున ఉపన్యాసములిచ్చి ప్రచారమొనర్చిరి.

కట్నములు

పెదకాకిగూడెం కాపురస్థులు కొరుమూరి వీరరాఘవులుగారి కుమార్తె చి॥ సౌ॥ వెంకట లక్ష్మీనాగమాణిక్యమ్మను బందరు వరదా శేషావతారంగారి కుమారుడు ॥చి శ్రీ ఆంజనేయరావు వకీచ్చి వివాహము చేసిన సందర్భమున శ్రీ చుండూరు రంగనాయకమ్మ, ముండలి పద్మావతమ్మ గార్లద్వారా సంఘమునకు సమర్పించినది. 5-0-0.

గొల్లపాలెం కాపురస్థులు శ్రీ మాఢాలి వెంకటేశ్వర్లుగారున్ను, బందరు కాపురస్థులు శ్రీ చుండూరు రంగనాయకమ్మగారున్న తమ అయ్యవార్లంగారి తిరునక్షత్ర మహోత్సవము జరిపిన సందర్భములో సంఘకట్నం క్రింద సమర్పించినది. 5-0-0

గాజువీడు కాపురస్థులు పూ[illegible] వెంకటలక్ష్మీ తాయారమ్మగారు, మనమని నామకరణమహోత్సవ సందర్భములో సంఘకట్నంగా సమర్పించినది. 5-0-0

శ్రీమాన్ N కన్నబాబుగారు సింహాచలము నుండి సంఘమునకు సమర్పించిన కట్నం. 1-0-0

విశాఖపట్నంలో శ్రీ ద్యాగం శ్రీనివాసమ్మగారు, భగవద్విషయ కాలక్షేప సందర్భములో సంఘకట్నంగా సమర్పించిన [illegible]. 3-0-0

శ్రీ ద్యాగం శ్రీనివాసమ్మగారు తమ కూతురుబిడ్డ చి॥ బర్రిరెడ్డి సుభద్రాలక్ష్మీదేవి ప్రపత్తిగాథ, పద్యములను రచించి వేంకటేశస్వామికి సమర్పించిన సందర్భములో సంఘకట్నంగా సమర్పించినది. 2-0-0

విశాఖపట్నంలో శ్రీమాన్ [illegible] భగవత్ కరం శ్రీనివాసాచార్యులుగారు తమ [illegible] జనకమణి సమాశ్రయణ సందర్భములో సంఘకట్నంగా సమర్పించినది. 2-0-0

శ్రీ భగవన్నామంగారు తమ మనమనికి శేషనారాయణ అని నామకరణము చేసిన సందర్భములో సంఘకట్నంగా సమర్పించినది. 1-0-0

నెల్లూరు వరాలుపేట భగవాన్ ప్రెస్ మేనేజరు శ్రీ కనుమూరి శ్రీనివాసాచార్యులుగారు. తమ తల్లిగారైన శ్రీ రాజరత్నమ్మగారు. పరమపదించిన సందర్భములో సంఘమునకు శ్రీ దాసరి ఆండాళమ్మగారి ద్వారా సమర్పించిన సంభావన. 5-0-0

ఈ రాజరత్నమ్మగారు వైష్ణవులు, మంచి ప్రపన్నులు విశేషించి భగవద్భాగవత కైంకర్యమందు ఉత్సాహముగల విలక్షణమైన వ్యక్తి.

ఈమె ఆత్మకు శ్రియఃపతి శాంతిని ప్రసాదించును గాక.

బదరి నారాయణ మంచిలి
శ్రీ శ్రీనివాస రామానుజస్వామివార్ల
మూలనిధి దాతల నామధేయములు

శ్రీ వంకదారు సత్యనారాయణగారు, ఏలూరు [శాశ్వతనిధి] 116-0-0

,, ఏ. శేషయ్యగారు 12 అన్నగారింటికి [illegible] 29-0-0

,, గుండా లక్ష్మీనరసమ్మగారు, విజయవాడ [శాశ్వతనిధి] 50-0-0

శ్రీ వంకమంచి నారాయణరావుగారు, స్థలసాటికి [illegible] - విజయవాడ [శాశ్వతనిధి] 11-0-0

,, సిద్దా [illegible]మ్మగారు, [illegible] విజయవాడ. [శాశ్వతనిధి] 11-0-0

,, [illegible] లక్ష్మమ్మగారు, [illegible] విజయవాడ [శాశ్వతనిధి] 10-0-0

,, గ్రంథి శ్రీరాములుగారు, [illegible] విజయవాడ [శాశ్వతనిధి] 29-0-0

శాశ్వత కైంకర్యదాతల నామధేయములు

శ్రీ కూనంనేని వెంకటప్పయ్యగారు, శ్రీ వాసుదేవాశ్రమం, [illegible] 11-0-0

,, [illegible] రామమోహనరావుగారు, [illegible] 11-0-0

,, [illegible] నేరవాల [illegible] [illegible] 11-0-0

శ్రీమాన్ డా॥ అప్పలాచార్యులు గారు, కంకిపాడు, సికింద్రాబాద్. 11-0-0

శ్రీమాన్ [illegible] రంగాచార్యులు గారు, [illegible] 12-0-0

,, ఎన్. సి. ఎస్. పార్థసారథి గారు, సికింద్రాబాద్ 11-0-0

,, ఎన్. సి. ఎస్. వెంకటాచార్యులు ,, 11-0-0

,, వంగిపురం వెంకటవరదాచార్యులుగారు, 11-0-0

,, కనుమూరి రాజరత్నమ్మ గారు, నెల్లూరు 11-0-0

,, గోపు శేషావతారంగారి భార్య భద్రము రాంబగారు, విజయవాడ 11-0-0

(ఈ 8 మొత్తములు శ్రీ దాసరి ఆండాళమ్మగారి ద్వారా [విశాఖపట్నం] సంఘమునకు చేర్చబడినవి.)

శ్రీ కొంకిమళ్ళ కృష్ణమూర్తిగారు, విజయవాడ 11-0-0

,, ముడుంబై రామనరసింహాచార్యులుగారు,

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీరామసేవ

శ్రీవాసుదాసస్వామివారి పరమపదోత్సవము

శ్రీవాసుదాసాశ్రమం - నడిగడ్డపాలెం



స్వస్తిశ్రీ దుర్ముఖి సం॥ర శ్రావణ బ॥ ౧౨-౧౩-౧౪ శని, ఆది, సోమ. వారములు (1956 ఆగస్టు 18, 19, 20.) తేదీలందు జరుగును. శ్రీవారి భాగవతాశ్రితులు, అభిమానులు తప్పక విజయము చేసి యేతత్కార్యక్రమమున పాల్గొన ప్రార్థించుచున్నాము.

శ్రీవాసుదాసాశ్రమం,
నడిగడ్డపాలెం
(వయా) చుండూరు గుంటూరుజిల్లా.

ఇట్లు,
విన్నవించు భాగవత దాసుడు
కూనంనేని వెంకటప్ప దాసు.

శ్రీముస ముద్రణాలయము, నడిగడ్డపాలెం.

శ్రీ బదరీనాథస్స్వామీయః

బదరీ సమాచారము

బదరీనారాయణములో పరమ విలక్షణముగా భగవత్ శ్రీనివాసరామానుజ స్వామివారల పూజా కైంకర్యములు యథావిధి జరుపబడుచున్నవి. శ్రీమదష్టాక్షరి మందిరనిర్మాణము కొఱకై మన సంఘాధ్యక్షులగు శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ జీయర్ స్వామివారున్ను, కార్యదర్శులగు శ్రీమాన్ ఉ. వే. తె. కం. గోపాలాచార్య స్వామివారున్ను రెండు నెలల క్రితమే అచటికి వేంచేసియున్నారు. మందిర నిర్మాణపు పనిని ప్రారంభించినారు.

కట్టడమునకు కావలసినరాయి సేకరింపబడు చున్నది. గుమ్మములు వగైరా తయారుచేయబడు చున్నవి ఈ సంవత్సరము సెప్టెంబరు నెలలోగా ఈ కట్టడపు పనిని పూర్తిచేయించు దీక్షతో వీరిరువురు అచ్చటనే వేంచేసియున్నారు.

శ్రీ బదరీనారాయణుని కృపచే ఈ సంవత్సరములో ఈ కట్టడము నిర్మాణపుపని పూర్తికావచ్చును.

గది ఒక్కొంటికి రు. 2000-0-0 లు గాక, ఎస్టిమేటు ప్రకారము రు. 1500-0-0 లు హెచ్చు అగునని మేము లోగడ సూచించిన విజ్ఞప్తిని అనుసరించి ఇప్పటికి మాకు తెలిసినంతవరకు శ్రీమతి తిరుమల భాగ్యలక్ష్మమ్మ అమ్మవార్లంగారు, పెంటపాడు (వీరు రు. 1500-0-0 లు పంపిరి.) శ్రీమాన్ ఉ. వే. ప్ర. భ. వేంకట నరసింహాచార్యుల అయ్యవార్లంగారు, పెంటపాడు శ్రీ రామనీడి రాయలమ్మగారు, రాజమండ్రి. శ్రీ జక్కంపూడి రత్తమ్మగారు పాలకొల్లు. వీరు తమ హెచ్చుమొత్తములను బదరికి పంపుచున్నట్లు తెలిపినందులకు వీరికి మా కృతజ్ఞత తెలియజేయు చున్నాము.

ఇట్లే తక్కిన కైంకర్యపరులును తమ హెచ్చుమొత్తములను బదరికి పంపుచున్నట్లు వార్త తెలియజేయగనే వారి తిరునామములు రాబోవుపత్రికలో ప్రకటింపబడును.

బదరీనారాయణమున ఈ సంవత్సరముననే మనసంఘ కార్యనిర్వాహకవర్గ సభ్యులగు శ్రీ ఉ. వే. శ్రీమాన్ త్రిదండి వేదాంతరామానుజ పాదుకాసేవక జీయర్ స్వామివారు. ఒక సాంగవేదాంత పాఠశాలను స్థాపించిరి.

అందు ప్రతినిత్యమున్ను, మనసంఘ కార్యదర్శిగారగు శ్రీ ఉ. వే. శ్రీమాన్ విద్వాన్ తె. కం. గోపాలాచార్యస్వామివారు ఉదయము గం. 8-0 మొదలు గం. 10-0 ల వరకు భగవద్విషయ కాలక్షేపమున్ను, మధ్యాహ్నము గం. 2-0 ల మొదలు గం. 4-0 ల వరకు ఆళవందారు అష్టశ్లోకి, వ్యాఖ్యానమున్ను, యతీంద్రమత దీపికా. మనుస్మృతి మొదలగు వాటిని పాఠరూపముగను మరియు గం 4-0 మొదలు గం. 6-0 ల వరకు ఉపన్యాసరూపముగనున్ను, 8 రోజులు భగవద్గీత. 4 రోజులు శ్రీమద్రామాయణమున్ను కాలక్షేపము సాగించుచున్నారు.

ఈమధ్య మన శ్రీ జీయర్ స్వామివారి జపదీక్ష నిర్విఘ్నముగ, వైభవముగ, పూర్తియాయెను. తద్విషయక శాంతియు, తదీయారాధనాదికములు విలక్షణముగా పూర్తియాయెను. శ్రీ జీయర్ స్వామివారు తాము సంకల్పించిన చాతుర్మాస్యదీక్ష సంపూర్తియగువరకు బదరీనారాయణములోనే వేంచేసియుందురు.

విశేష సూచన

ఈ సంవత్సరము శ్రావణ శుద్ధ సప్తమి (13-8-1956 తేదీ)న శ్రీ బదరీనారాయణుని తిరునక్షత్రోత్సవము మరియు శ్రావణ శుద్ధ సోమవారము [20-8-1956 తేదీ] శ్రీ శ్రీనివాస రామానుజ స్వామివారి బ్రహ్మోత్సవము. ఈ ఉత్సవకాలమునకు శ్రీ జీయర్ స్వామివారున్ను, శ్రీ తె. కం. గోపాలాచార్య స్వామివారున్ను అచ్చటనే ఈ సంవత్సరమున ఈ ఉత్సవముల వైభవముగా జరుపతలచిరని కోరుచున్నారు. ఈ రెండింటికిని కలిసిన రూ. 500-0-0లు అగునని అంచనా వేయబడినది. భక్తులందరు యిందులకు ఉదారముగ విరాళములనిచ్చి ఈ ఉత్సవములు జరిపించవలసినదిగ యిందుమూలమున కోరబడుచున్నారు. విరాళములు పంపించువారు, శ్రీ జీయర్ స్వామి - బదరీనారాయణము - గఢ్వాలుజిల్లా. అను చిరునామాకు మనియార్డరుగ పంపవలసినది.

శ్రీమతేరామానుజాయనమః.

శ్రీయతిరాజసేవామహిలామండలి శుక్రవారోత్సవములు, బందరు.

6 వ. సం. వార్షికసభలు :—

(శ్రీ దుర్ముఖినామ సంవత్సర ఆషాఢ శుద్ధ ద్వాదశి గురువారం అనగా 19-7-56 తేది నుండి 22-7-56 తేదీ వరకు బందరు చల్లరస్తా వేణుగోపాలస్వామివారి ఆలయమునందు. 6 వ. సం. వార్షికసభలు శ్రీమత్ తిరుమల భాగ్యలక్ష్మమ్మగారు (పెంటపాడు) అధ్యక్షతను జరిగినవి.)

19 వ. తారీకు గురువారం మధ్యాహ్నం 3 గం. నుండి శ్రీ దోరడ్ల జగన్నాథంగారు శ్రీమతి దోరడ్ల రత్నమాణిక్యంగారు. వారు దంపతులిద్దరు అతిభక్తితో తమయింటివద్ద నుండి రామానుజులవారి పటమును వూరేగింపు ఉత్సవమును జరిగించిరి. వారి యింటియందు స్వాములను పుష్పమాలాలంకృతులచేసి చందనతాంబూలాది సత్కారములను జరిపించిన తర్వాత మేళతాళములతో భాగవతోత్తములు వేదపఠనము చేయుచు ముందునడువ రామానుజుల వారి పటమును చలువపప్పరములో వేంచేపుచేసి తిరువీధుల బయలుదేరగా. భజయతిరాజం భజనలతో మహిళామణులు వెంటనడువ శంఖచక్ర ఛత్రచామర లాంఛనములతో సాయంత్రం 7 గం. వరకూ ఊరేగింపుచేసి యత్తుంబాదాలో వేంచేసియున్న భద్రాద్రిరాములవారి సన్నిధిలో రామానుజుల వారి పటమును వేంచేపుచేసిరి. 20 వ తారీఖు నుండి మూడురోజులు ఉదయం 7 గం. నుండి రాములవారి కోవెలయందు తిరువారాధన సేవాకాలం తీర్థప్రసాదములు అయిన తర్వాత 9 గం. నుండి పోటీపరీక్షలు జరిపించిరి.

పోటీపరీక్షలయందు శ్రీమతి కిడాంబి అండాళ్ళమ్మగారిచే వ్రాయబడిన సాంప్రదాయసుధానిధి యను పాటలపుస్తకములలో మొదటి భాగములో సింహాచలకవచములో నాలుగు రెండవ భాగములో కృతులవరుసలవి నాలుగుపాటలలోను పరీక్షించి సినిమాపాటలవరుసల పాడినవారిలో చి॥ తడకర్తి లక్ష్మీతాయారుకు ఫస్టుప్రైజు, భాగవతుల కమలమ్మకు సెకండు ప్రైజును, కృతుల వరుసలుపాడిన వారిలో, స్వరరాగతాళములతో పాడిన కొమాండూరు రామలక్ష్మికి (నరసాపురం) ఫస్టుప్రైజు, భాగవతుల కమలమ్మకు సెకండుప్రైజును. 21 వ తారీకున శ్రీరామానుజ నూర్తందాదిలో కంతేటి సరోజనికి ఫస్టుప్రైజు, మాకేపల్లి భూసమ్మకు సెకండుప్రైజును. వారణమాయిరంలో కంతేటి సరోజనికి ఫస్టుప్రైజు, మాకేపల్లి భూసమ్మ, గొప్పర్తి యతిరాజమ్మగార్లకు సెకండుప్రైజును, 22 వ తారీకున ముకుందమాల భాగవతుల సీతారామం ఫస్టుప్రైజు, చలకమర్రి పూర్ణసీతారామాచార్యులకు సెకండుప్రైజు, గొడవర్తి పుష్పరాజ్యలక్ష్మికి ఫస్టుప్రైజు, కంతేటి యతిరాజవల్లితాయారు సెకండుప్రైజు. ఆళవందారు స్తోత్రము. కరి వేదవల్లి ఫస్టు, కంతేటి సువర్చలాలక్ష్మి సెకండుప్రైజులుగా నిర్ణయించిరి.

కర్నాటిక్ సంగీతం పోటీపరీక్షలలో ప్రథమ ద్వితీయ బహుమతులు సభాధ్యక్షురాలైన శ్రీమత్ తిరుమల భాగ్యలక్ష్మమ్మగారు ప్రథమ బహుమతియును ద్వితీయ బహుమతి వారి మరదలుగారైన శ్రీమతి వింజమూరి జానికమ్మగారును యిచ్చిరి. ప్రతిసంవత్సరమును గూడ కర్నాటిక్ సంగీతపోటీ పరీక్షలకుగాను వారు 20 రూ. యిస్తామని వాగ్దానము చేసిరి. ఒక స్పెషల్ ప్రైజు, కంతేటి లీలాఅమృతసరోజినికి యిచ్చిరి. తతిమ్మావారికి సంఘమువారే ప్రైజులిచ్చిరి.

20 వ తేది శుక్రవారం సభాప్రారంభము. మధ్యాహ్నం 3 గం. నుండి తిరువారాధన రామానుజాష్టోత్రం, గోదాష్టోత్రం సేవాకాలం, మంగళాశాసనం, శరణాగతి గద్యపఠించిరి. 4 గం. నుండి శ్రీమత్ తిరుమల భాగ్యలక్ష్మమ్మగారి అధ్యక్షతను. సభాప్రారంభమై, చి॥ సౌ॥ శిష్టేపూడి శేషమ్మ ప్రార్థనతోను, అధ్యక్షురాలు తమ తొలిసూక్తుల నీ విధముగా సాగించిరి. ఈ శుభదినమునను మనమందరము సమావేశమగుట పరస్పరసంతోష దాయకమై యున్నది. కాని శ్రీమద్రామానుజ మతసిద్ధాంతము ఆసేతుశీతాచల పర్యంతము వ్యాప్తిచేసి ఫలితము చూపినపుడే యతిరాజసేవా మహిళామండలి యను సార్థకమగును అనియు ఆళ్వారాచార్యులు దక్షిణదేశమున యవతరించినను తన్మత ప్రచారమును చేయుటకు ఉభయవేదాంతములందు దిగ్దంతులవంటి పండితులు ఈ ప్రాంతమందు గూడా పూర్వకాలముండెడి వారనియు, వారు సభలు పత్రికలు పెట్టి ప్రచారము చేయలేదుగాని కొందరు శిష్యులను చేర్చుకొని వారిని పండితులను చేయుచుండెడి వారనియు, వచించిరి. మరియు వనకాలమందు మతధర్మములు సర్వవ్యాప్తమగుటకు సభలు

పత్రికలు అవసరమనితలచి 1920 సం. పెంటపాడులో రావుబహదూర్ శ్రీమత్తిరుమల వేంకట నరసింహాచార్యులయ్యవార్లంగారు వారి కుమారులు పండితసభలు వైష్ణవపత్రిక స్థాపించి మతప్రచారమునకు బీజావాపము చేసిరనియు శ్రీయతిరాజ సేవామహిళా సంఘస్థాపనకు కారకులైన శ్రీ శ్రీ శ్రీ శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారు స్థాపించిన సంఘములు గూడా అనేకచోట్ల పనిచేయుచున్నందులకు చాలా సంతోషముగా యున్నదనియు, రామానుజులవారిని గురించి ప్రస్తావించుటలో మనకందరకు భూరిదానము చేసిన తిరుమంత్రమును మనమందరము జపించుచుండిన ఆ దైవవరుల దానము సార్థకమగుననియు, పురుషకార వైభవమును గురించియు చేతనులకు యుక్తమార్గత కలుగవలెనన్న భగవద్భక్తియే ఆధారమనియు యింకా అనేక విషయములు సభికుల కానందము గల్గునట్లు ఉపన్యసించిరి.
తదుపరి కార్యదర్శిని నివేదికను, కార్యదర్శిని మరంగంటి సీతమ్మగారు సంవత్సరము పొడుగునా జరిగిన విషయములన్నీ సమగ్రముగా చదివిరి.

శ్రీమతి అమరవాది వెంకటనరసమ్మగారు (నరసాపురం) మహిళాసంఘమును గురించియును శ్రీమతి మరంగంటి రంగనాయకమ్మగారు (రాజమండ్రి) శ్రీమతి వింజమూరి తాయారమ్మగారు (కాకినాడ) వారు తమ ఉపన్యాసమును, (తదుపరి వ్రతమాలమునల విశేషః. తదనంతర మథవన్నగు శేషః) జగద్గురువైన రామానుజులు అవతరించి తిరుమంత్రమును పెదజల్లి జీవకోటికి ముక్తిప్రదానము చేసిరనియు యింకా అనేక విషయములు సభికులు తన్మయత్వము నొందునట్లు ఉపన్యసించిరి.

21 వ తేదీ శనివారం శ్రీమతితిరుమల భాగ్యలక్ష్మమ్మగారి అధ్యక్షతను సభ 3 గం॥లకు ప్రారంభము ప్రార్థన. శ్రీమతి పువ్వాడ శేషారత్నమ్మ అన్నపూర్ణమ్మగార్లు ఉ. వే. ప్ర. శ్రీమాన్ మరంగంటి లక్ష్మీనరసింహాచార్యులు వారిచే (ఆండాళ్ వైభవమును) గురించి. శ్రీమతి అమరవాది వెంకటనరసమ్మగారు (ఆచార్య వైభవమును) గురించి, శ్రీమతి మరంగంటి రంగనాయకమ్మగారు (తాయిమాతవస్థను గురించియు ప్రపన్నాభ్యుదయ పోతుకొట్టి సుబ్బారావు నాయుడు గారి కుమారులు కౌమార్తి రామానుజ చరిత్ర బుర్రకథయు జరిగినది.

22-7-56 తేదీ ఆదివారం. శ్రీమత్ తిరుమల, భాగ్యలక్ష్మమ్మగారి అధ్యక్షతను ప్రార్థన. శ్రీమతి న్యాయపతి లక్ష్మి (గుంటూర్ ఫస్టుఇయర్) శ్రీమతి అమరవాది వెంకటనరసమ్మగారు పురుషకార వైభవమును గురించి శ్రీవిశిష్టాద్వైత ప్రవర్తకసంఘం వారి ఆదివార సమావేశము ఆళ్వారాచార్యుల తిరునక్షత్రముగాన ఆళ్వారాచార్యుల వైభవము. శ్రీమాన్ అరికల్లి రంగాచార్యులవారు ఉపన్యసించిరి. పిమ్మట అభిలాషగల స్త్రీలందరకూ 5 నిముషములు మైకుయియ్యగా యీ క్రిందివారంతా ఉపన్యసించిరి.

శ్రీమతులు తడవర్తి చంటమ్మగారు, పోతేపల్లి భూషమ్మ, కందేటి తాయారమ్మ, సంగాని ఆండాళమ్మ, కొప్పర్తి ఉతిరాజమ్మ, కందేటి కళ్యాణి, కందేటి యతిరాజవల్లి, సంగాని సుభద్ర, వాసం సుందరమ్మ, ఆవల్లి గుత్తి వేదాద్రమ్మ, పాలేపల్లి తాయారమ్మ, కర్రా నాయకమ్మ, నల్లంగిఘుల్ గోపమ్మగార్లు ఉపన్యాసములు పాటలుపాడిరి.

తదుపరి అధ్యక్షురాలుగారికి స్వాగతపత్రం సమర్పణము చేసి అభినందించిరి. తర్వాత కార్యదర్శిని మరంగంటి సీతమ్మగారు మ్యునిసిపల్ కౌన్సిలరైనందుకు సంఘమువారు అభినందన పత్రము సమర్పించిరి. సంస్కృత పాఠశాలలో చదువు విద్యార్థినులు గూడా వారికి సన్మానపత్రములు సమర్పించి, పుష్పమాలాలంకృతుల చేసిరి. కార్యదర్శిని శ్రీమతి కందేటి తాయారమ్మగారు దీర్ఘసుమంగళిగను దీర్ఘాయువును పొందునట్లు భగవత్ ప్రార్థన చేసి సీతమ్మగారికి కుంకుమ భరిణ ఇచ్చిరి.

23 వ తేదీ సోమవారం శ్రీయతిరాజ సేవామహిళామండలి వారిచే గొడుగుపేట శ్రీ వేంకటేశ్వరాలయమున నడుపబడుచున్న సంస్కృతపాఠశాల ద్వితీయవార్షికోత్సవము శ్రీమతి తిరుమలభాగ్యలక్ష్మమ్మగారి అధ్యక్షతను జరిగెను.
ప్రార్థన పాఠశాల బాలికలచే, ఉపన్యాసములు ఉ. వే. ప్ర. శ్రీమాన్ యన్. టి. జి. వరదాచార్యులుగారు (నేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్) గారును, బ్రహ్మశ్రీ అవటపల్లి హనుమంతరావుగారు.

వేమూరి సీతారామశాస్త్రిగారు ఆంధ్రమహిళల ప్రాశస్త్యాన్ని గురించి ఉ. వే. ప్ర. శ్రీమాన్ కరి రామానుజాచార్యులుగారును ఉపన్యసించిరి. ఉ. వే ప్ర. శ్రీమాన్ శ్రీవచనభూషణం నరసింహాచార్యులుగారు అధ్యక్షురాలిని గురించియు పాఠశాలను గురించియు ఈ క్రింది విధముగా సంస్కృతమున ఉపన్యసించిరి.

(తర్వాత కార్యక్రమము ఫోటోలతోసహా రాబోవు సంచికలో ప్రకటించబడును.)

ఒకమనవి

ప్రియ పాఠకమహాశయులారా !

మన [illegible] శ్రీమాన్ ఉ. వే. తె. కం, గోపాలాచార్య భగవద్గీతను [illegible] మీరెరుంగనిది కాదు.

భగవద్గీతా [illegible] భగవద్రామానుజ భాష్యమును, తాత్పర్యచంద్రికను [illegible] సులభశైలిలో పండితపామర రంజకముగా వీరు భగవద్గీతను నాటకముగాను, ప్రశ్నోత్తరావళిగాను, గీతోపదేశహారముగాను, ప్రతిపదార్థ టీకా తాత్పర్యరూపముగాను, పత్రికా వ్యాసములుగాను, శిష్యాచార్యపాత్రక్రమానుగుణముగాను, ఉపన్యాసములుగాను ఎన్నెన్నిరీతులలగానో రచించిరి. ఇంకను గీతామృతపానమందు వీరికి తృప్తి తీరకున్నది. ఈ సంవత్సరము రాబోవు గీతాజయంతికి గీతోపదేశహారము. 2 వ భాగము అత్యుజ్జ్వల వ్యాసములతో ప్రచురింప బద్ధకంకణులై యున్నారు.

1. విషాద యోగ నామ నిర్వచనము
2. భగవంతుని పరిపూర్ణావతారమేది ?
3. 'అపర్యాప్తం' శ్లోకోపన్యాసము (సంభాషణ)
4. '[illegible]' శ్లోకోపన్యాసము (సంభాషణ)
5. [illegible]
6. రాజవిద్యా
7. నవధాభక్తి, ([illegible] సమన్వయము)
8. [illegible] శ్లోకోపన్యాసము
9. [illegible] శ్లోకోపన్యాసము
10. [illegible]
11. శ్రీకృష్ణుని [illegible]
12. [illegible]
13. [illegible]
14. [illegible]
15. [illegible]
16. [illegible]
17. గుణత్రయ విభాగము (గీతలోని యావద్విభాగములు టేబిలు ఫారములో చూపబడును.)
18. సంసార వృక్ష స్వరూపము.
19. జీవుని పరలోకయాత్ర.
20. భగవన్మహిమ వర్ణనము.
21. నరక ద్వారములు.
22. ఆహారవివరములు.
23. శరీయ ప్రసాద విమర్శనము
24. తపస్సు (సర్వసాధారణము)
25. ఓం. తత్. సత్. శబ్దసమన్వయ విశేషము.
26. త్యాగస్వరూప నిష్కర్ష.
27. కారణ పంచకము.
28. వర్ణాశ్రమ ధర్మములు.
29. శాస్త్రసారము, (చరమ శ్లోకముపై అపూర్వవిమర్శ)
30. గీతాప్రభావము.
31. జీవకర్తృత్వవిచారము.

ఈ విషయములతో గ్రంథము షుమారు రెండువందల పేజీలుండును. ఈ గ్రంథము గీతాతత్త్వ జిజ్ఞాసువులకు, గీతోపన్యాసకులకు, పండితులకు, పామరులకు, విద్యార్థులకు, స్త్రీలకు, కాలక్షేపపరులకు అత్యంతోపయుక్తముగా నుండుననుటలో ఆవంతయు సందేహము లేదు.

ఈ గ్రంథ ముద్రణమునకు దాదాపు రు. 500-0-0 లు కావలెనని అంచనా వేయబడినది. గీతాభిమానులెవరైనను ఈ గ్రంథ ముద్రణకు సాయపడుదురేని వారిఫొటో వేయించి వారిపేరుతో నిది యచ్చువేయించ బడును. లేక; గీతాభిమానులెవరైనను ఈ గ్రంథ ముద్రణకు రు. 5-0-0 లు తక్కువ కాని విరాళమును యం. ఓ. ద్వారా మా కార్యాలయమునకు పంపుదురేని వారి నామావళి యందు ప్రకటింపబడును గీతాభిమానులీగ్రంథ ప్రచురణకు తగురీతి ప్రోత్సహింతురు గాకయని మనవి చేయుచున్నాము.

ప్రకటన

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ ప్రధానకార్యదర్శులగు
శ్రీమాన్ ఉ. వే. తె. కం. గోపాలాచార్యస్వామి వారి
రచనలు

1. భగవద్గీతా ప్రశ్నోత్తరావళి:-

1 వ భాగం రు 1-0-0, - 1, 2, 3, 4, 5, 6, అధ్యాయ సమీక్ష.

2 వ భాగం రు 1-0-0. - 7, 8, 9, 10, 11, 12. అధ్యాయసమీక్ష.

3 వ భాగం రు 1-0-0. - 13, 14, 15, 16, 17, 18. అధ్యాయసమీక్ష.

సంప్రదాయానుగుణముగా భగవద్గీతాసారమును చక్కగా సమీక్షించి పండిత పామర రంజకముగా రచింపబడిన మహోత్తమ గ్రంథము. ఇది సేవించినవారికి గాని దీనిమహిమ తెలియదు. పై మూడుభాగములు ఒకేసారి తెప్పించుకొనువారికి రు 2-8-0 లకే యివ్వబడును. తెప్పించుకొనువారే పోస్టేజి భరించవలసి యుండును. ఈపుస్తకములు సంఘము తాలూకు విజయవాడ, బందరు, గుడివాడ, ఏలూరు, రాజమండ్రి నగరాల గ్రామములలో నున్న పుస్తకవిక్రయశాఖలలోకూడ లభించును. ఈ గోపాలగీత "ప్రశ్నోత్తరావళి" 4 నెలలకొకసారి 6అధ్యాయములు చొప్పున పరీక్షాపాఠ్యగ్రంథముగా నిర్ణయింపబడి ప్రచారములో నున్నది.

2. దర్శనములు. వెల రు 0-4-0.

దర్శనములనుగురించి శ్రీ గోపాలాచార్యస్వామివారు [illegible] సులభ శైలిలో పుస్తకముగా రచించిరి. దర్శన జిజ్ఞాసువులీ గ్రంథమును తప్పక సేవింప [illegible].

గీతా పరీక్షలు:- 16, 17, 18, , అధ్యాయములకు డిశెంబరు మొదటివారములో పరీక్షలు జరుపబడును. వివరములు తరువాత సంచికలో ప్రకటించబడును.

Regd. No. A. 195.
BHAKTINIVEDANA Nadigaddapalem, (Via) Tsunduru. Guntur Dt.

శ్రీమాన్ [illegible]

Printed, Edited and Published by Sreeman T. K. Gopalacharyulu
at Sriman Press, Nadigaddapalem, Tsunduru P. O.

భక్తినివేదన

(వేదాంతపత్రిక)



సంపుటి ౪	మార్గశీర్ష-భాద్రపదము	సంచిక ౬

సంపాదకులు:-
కె. శం. గోపాలాచార్యులు.

సహాయసంపాదకులు:-
కవిరత్న గుదిమెళ్ళ రామానుజాచార్యులు.

ప్రకటన

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘాధ్యక్షులగు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారిచే ఆంధ్రములో అనువదింపబడిన :—

—: సంప్రదాయ రహస్య గ్రంథములు :—

1. ముముక్షుప్పడి — "ఆంధ్రానువాదముతో" — రూ. 1-4-0 లు.
2. సారసంగ్రహము ,, రూ. 0-6-0 లు.
3. తనిప్రణవము ,, రూ. 0-8-0 లు.
4. నిగమనప్పడి ,, రూ. 0-8-0 లు.
5. అర్థపంచకము ,, రూ. 0-12-0 లు.
6. తత్త్వత్రయము ,, రూ. 0-10-0 లు.
7. యాదృచ్ఛికప్పడి ,, రూ. 0-8-0 లు.
8. శ్రీవచనభూషణం (అచ్చులోనున్నది)

ఈ గ్రంథములు పరీక్షకు పెట్టబడుచున్నవి. ఉత్సాహముగల పంచసంస్కార సంపన్నులైన స్త్రీ పురుషు లందరు వయస్సుతో నిమిత్తము లేకుండ నాలుగు వర్ణములవారు ఈ పరీక్షలో పాల్గొనవచ్చును. 3 నెలల కొక గ్రంథము పరీక్షకు పెట్టబడును. ఈ పరీక్ష రెండు విధములుగా నుండును.

1. సూత్ర పరీక్ష. 2. సూత్రార్థ పరీక్ష.

1. సూత్రపరీక్ష యనగా సూత్రములను క్షుణ్ణముగా వల్లించి శుద్ధముగా సుశిక్షితముగా ఎక్కడ అడిగిన అక్కడ ధారావాహినిగా చెప్పగలిగి యుండవలెను, ఇది ముఖపరీక్షగా జరుగును.

2. సూత్రార్థపరీక్ష యనగా సూత్రములను కంఠస్థము చేసుకొని శ్రీ జీయర్ స్వామివారి ఆంధ్రానువాదమును లిఖితరూపముగా పరీక్ష ఈయగలిగి యుండవలెను. ఈ పరీక్ష పత్రికాముఖముగా జరుగును.

ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారలకు సంఘముతరపున బిరుదులు, బహుమతులు ఇవ్వబడును.

సంప్రదాయరహస్య గ్రంథపరీక్ష

పాఠ్యగ్రంథము — అర్థపంచకము

ఈపరీక్ష ఈసంవత్సరము మార్గశిర శుద్ధ విదియ బుధవారము (5-12-56) జరుపబడును. నవంబరు నెలాఖరులోగా పరీక్షారుసుము రు 0-8-0 లతో దరఖాస్తులు మా కార్యాలయమునకు చేరవలయును.

అయిదుగురు అభ్యర్థులున్నచోట పరీక్షాకేంద్రము ఏర్పాటు చేయబడును.

పాఠ్యగ్రంథము అభ్యర్థులకు మాత్రము 0-8-0 ల వెలకు యివ్వబడును.

సంపాదకీయము

హిందూ సనాతన ధర్మముపై గొడ్డలిపెట్టు.

భూమండలమునగల ఖండాంతరములన్నిటిలోను మిక్కిలి ప్రసిద్ధినిగాంచినది మన భరత ఖండము. ఇందుకు నిదానమార్యుల ఆముష్మికాదరమే. భూలోకమును స్వర్గలోకము చేయగల శక్తి నొసంగు ఆథర్వణిక వేదవిధానములు, ఋగ్వేదమంత్రములు వైశేషికాది వైజ్ఞానిక దర్శనవిధులు మొదలగు పెక్కు సాధనములున్నను అవియన్నియు అల్పాస్థిర ఫలసాధనములని తృణీకరించి అనంత స్థిరఫలమగు నా ముష్మికమునే మన కూటస్థులగు ఋషిపుంగవులాదరించి తమ జీవితమునంతను ఇట్లే "స్వయంతీర్ణ్వాపరాన్ తారయతి"గా గడపిరి.

త్రిశంకును బొందితో స్వర్గమునకుపంపి సృష్టికి ప్రతిసృష్టిని గావించిన విశ్వామిత్రుడును, సముద్రము నవలీలగా నాచమనించిన అగస్త్యుడును, గంగనంతను పానముజేసి విడిచిన జహ్నువును, లోకభయంకరుడగు యముని గడగడనడకించిన బ్రహ్మచారియగు నచికేతుడును, నిమేషమాత్రమున అరణ్యమునంతను స్వర్గమొనరించిన భారద్వాజ మహర్షియు నల్పశక్తిమంతులా! వారేమిచేయ దలచిన చేయజాలరు?

అప్పటిమాటయేల యిప్పటికిని ఏ మందులును పనిజేయని పాముకాటువిషమును మంత్రశక్తిచే మటుమాయమొనరించు మంత్రప్రభావము ప్రత్యక్షసిద్ధమేగదా! ఇట్లెన్నియో మంత్రమహిమలను యీనాటికినిగాంచు మన మానాటి యతిమానుషశక్తి నేల యూహించజాలము.

అజ్ఞానాంధకారమునకు ప్రదీపజ్యోతియనదగు ఔపనిషదవిజ్ఞానముచే మనము నేర్చుకొను పాఠమిదియేకదా! అల్పవయస్కుడగు నచికేతుని యముడెంతటి భూలోకసుఖములతో లోభపెట్టినను ఆతడణుమాత్రమైనను చలించక ఆముష్మికమునే తన సర్వస్వయమునుగా నిశ్చయించలేదా! ఇదియేగదా మనపూర్వులు మనకు ఉగ్గుపాలతో నేర్పిననీతి. ఇదియేగదా! మన దేశగౌరవమునకు నిదానము. ఇదియేగదా మనము నిత్యము ముమ్మారు సంధ్యావందనమున అనుసంధించు పరవరకు సంబంధించిన అర్ఘ్యము, ఇదియేగదా మనజీవిత పరమావధి.

ఇట్లాముష్మికమునకును తదవిరుద్ధమగు నైహికజీవితమునకును నిదానము, శ్రుతిస్మృతీతిహాస పురాణాగమములచే బోధింపబడు సనాతనధర్మమే. ఇదియే మన దేశమునకు ప్రాణము. ఇట్టిసనాతన ధర్మమునకును దానిని బోధించు ఆర్యవిద్యలకును మూలస్థానము మన భారతదేశమొక్కటియే. ఈ సనాతనధర్మ మీనాటిదికాదు. సృష్ట్యాదినుండియు నేటివరకును ఆసేతుసీతాచలమీ ధర్మము వ్యాపించియే యున్నది.

ఎందరెందరు విధర్ములగు విదేశీయు లీర్ష్యాకలుషితహృదయులై మనగౌరవమును భంగపరచి తమ యతిశయము నిచ్చటస్థాపించనెంచి అందులకు ముఖ్యసాధనమీ సనాతనధర్మ నిర్మూలనమే యని నిశ్చయించి దానిపై పరోక్షాపరోక్షదాడు లెన్నిసల్పినను ఆకాలపు వీరనృపతులు వాచామగోచరమగు బలిదానములతో నీ ధర్మమును సురక్షితముగావించిరి. కాలక్రమమున మనకు శాసకులైన

తురుష్కులు బలాత్కారమున తమ మతమును మన తలగద్ద నొత్త పశుబలము నుపయోగించినను మనసనాతన ధర్మమునకంత యనర్థము తటస్థించలేదు. గాని హూణరాజ్యమున మాత్రము వారు పైకి మనధార్మిక స్వాతంత్ర్యరక్షణ కభయమిచ్చినను మూలచ్ఛేదమునకు చాపక్రింద నీరువలె చల్లగముంచనెంచి వారుచేసిన ప్రయత్నములు చాలవరకు సఫలతను పొందకపోలేదు. నాయకుల యాదేశానుసారముగ ప్రజలు గావించిన నిరుపమత్యాగమునకు దైవానుగ్రహముతోడ్పడ హూణశాసన మంతరించి భారతీయస్వాతంత్ర్య మారంభించిన తోడనే మన సనాతన ధర్మప్రచారమున కెంతయో చేయూతలభించునని యాసించితిమిగాని యదియొక్కపెట్టున విపరీతపరిణామమున కారణమయ్యెను. కాంగ్రెసు పరిపాలకులు తమది 'సెక్యులర్' రాజ్యముగా నుద్ఘోషించిరి. అనగా ధర్మహీనరాజ్యము లేక ధర్మనిరపేక్షరాజ్యమని దానియర్థము. ఇంకను స్పష్టముగా వివరించవలెనన్న నిది నాస్తికరాజ్యమని సారాంశము. ఈ సిద్ధాంతమును సార్థకపరచుటకు, రామాయణమును కాల్చినరాక్షసులవలె ధర్మశరీరమును చిత్రవధ గావించనెంచి ధర్మశాస్త్రమునందలి కన్యావివాహఘట్టము నొకసారియు, అస్పృశ్యస్పర్శప్రాయశ్చిత్తఘట్టము నొకసారియు, అస్పృశ్యాలయ ప్రవేశ ప్రాయశ్చిత్త ప్రక్రియావిధానము నొకసారియు రూపుమాపి సగోత్రవివాహనిషేధాది శాస్త్రములను దహించిరి.

ఇంతటితో తృప్తిచెందక మనపరిపాలకులు పరమకృపతో, వేదములను, వేదోపబృంహణములనుగాని దైవమునుగాని అంగీకరించక నాస్తికమతములలో నగ్రేసరమైన సనాతన ధర్మవిరోధమతముల నొకటి రెండింటిని మాత్రమవలంబించి తమదొక నూతనమతమును ప్రకటించుకొనెను. ఆ కాలపు మన ప్రభువులచేతను ఆచార్యులచేతను పరాస్తులై యిచ్చట తావుగానక బాహ్యదేశములను బట్టి ప్రాకులాడుచున్న బౌద్ధసిద్ధాంతములను మనదేశమున వ్యాపింపజేయ మొదలిడిరి. ఆకాలపు బౌద్ధులను ఆకాలపు రాజులను క్రొత్తవింత పాతరోతయను సిద్ధాంతము ననుసరించి కొందరనుసరించుటచే సనాతనమత ప్రవర్తకులగు నాచార్యపుంగవులు గట్టిగా కనులు తెరుచునంతలో మనదేశమునందు కొంతభాగము నలమికొనెను. అంతిమాక్రమముచే బాహ్యాభ్యంతరము లంటటను స్వదేశీ ప్రమాణకర్తలగు మనకాంగ్రెసు ప్రభువులు తమ సిద్ధాంతములకిది చక్కని యాలంబనమని గుర్తించి తమ యధికార ప్రారంభమునందే బుద్ధశిష్యుల అస్థిసంచయ ప్రదర్శనమునకు మనవారలను పలుసిక్కముల స్వనిమువాగ వసూలుచేసిన ధనరాసులనుండి లక్షలకొలది ధనమును ఖర్చుపరచిరి. సనాతన ధర్మమునకు మూలమగు నగ్రనాయకులీ కార్యక్రమమున దివారాత్రములు కృషిసలుపుచున్నారు. ప్రపంచమునందలి యన్నిభాషలలోను ప్రకటించి సంకల్పించిరి. ఈ నడుమనే సాగరనాగార్జునమున జరిపిన ౨౫౦౦ వ బుద్ధజయంతికి కొన్నిలక్షల ధనమును వ్యయముగ చేసిరి.

బుద్ధసిద్ధాంతమును మనదేశమున నెలకొల్పనెంచిన ప్రభువులు బుద్ధుని పేరుగా నాతనికి ప్రియమని పేరుభావించుచున్న అహింసాసిద్ధాంతమునకు సూచనగా మనపుణ్యదేశమున నాతని పేరుతో గోవధనిర్బంధచట్టము నుద్ఘోషించినను ఒకవిధమగు నుపకారమాతని పేరుతో జరిగినదైనను సంతసింతుము. అదిలేమిసరిగదా అహింసాసిద్ధాంతనెపమున పెక్కు పశుజంతుశిశువుల జేరదీసి విపరీత వాతావరణమున కాయుత్సవమున బలిగావించి పుణ్యమును మూటగట్టికొనినట్లు వినుచున్నాము. అహింసాసిద్ధాంతము బుద్ధునిసొమ్మని పెద్దభ్రమ. అందరు నాదరించు భగవద్గీతలో భగవానుడీ

సిద్ధాంతము నంతవిశదముగా నుపదేశించెనో సెలవీయగలరు. ఎట్లుండినను వీరికి గీత ప్రధానముగాని గీతోపదేశములు ప్రమాణముగావు గీతార్థములు ప్రమాణమైనచో ప్రప్రథమోపదేశమగు 'సంకరో నరకాయైవ' యనెడు భగవదాదేశమును వీరింత బాహాటముగా నుల్లంఘించగలరా! 'విద్యావినయ సంపన్నే బ్రాహ్మణేగవి హస్తిని' శునిచైవశ్వపాకేచ పండితా 'స్సమదర్శినః' యనునట్టి పవిత్ర శ్లోకమునకు దురర్థమును కల్పించి సేవ, భల్లము నొక్కటిచేయుటకుమాత్రమే వీరికి గీతప్రమాణము.

కొందరు శ్రీకృష్ణుడెవ్వరు? బుద్ధుడెవ్వరు? ఇద్దరు ఆ భగవంతుని యవతారమూర్తులేగదా! అట్టి బుద్ధునిసిద్ధాంతములను ప్రచారముచేసిన హానియేమి? యని ప్రశ్నింతురు. ఇందులకై సునిశిత విమర్శనూనవసరము. ఈ సిద్ధాంతము నిప్పటి బుద్ధానుయాయులే యంగీకరించరు.

మన ప్రాచీనాచార్యులు పలువురు బుద్ధుని యొక్క యవతారమునియే పాటించలేదు చూడుడు. శ్రీ అమ్మాళాచార్య పరినామధేయులగు శ్రీ మద్వరదార్యులు తమప్రాచీన యతిరాజవిజయ నాటకమునాది ప్రస్తావనయందొకశ్లోకములో భగవంతుని యవతారముల నన్నిటిని వర్ణించుటలో

శ్లో॥ బ్రహ్మద్రోహప్రసేణో ధృతిధరణిధరః తామ్యసంతేపదక్షః ।
ప్రహ్లాదాహ్లాదకారీ మథితబలిబలో భగ్నరాజన్యజన్యః ।
లక్ష్మ్యాలక్ష్యాకరహారీహాలహృత కలహోవల్లవోల్లాసకారీ ।
భావీపాపఘ్నశస్త్రః భవతు మధురిపుః శ్రేయసే భూయసే నః ॥

అని పరశురామ - బలరామ - కృష్ణావతారములనే పరిగణించిరిగాని బౌద్ధావతార ప్రసంగమే చేయలేదు. అట్లే శ్రీ భట్టరువారును శ్రీ రంగరాజస్తవము నందలి ఉత్తరశతకమున 'మీనతస్త్వాం' అనెడు 60 వ శ్లోకము మొదలు 73 వ శ్లోకమువరకు భగవదవతారము లన్నింటిని వర్ణించిరిగాని బుద్ధునొక యవతారముగానే పరిగణించలేదు.

'రామోరామశ్చ రామశ్చ కృష్ణః కల్కిరేవచ' యనియే వీరియవతార పరిగణన.

మరికొందరు భగవదవతారమే యనికొన్నను ధర్మకవచమును ధరించి దేవతలను వంచించు బలిష్ఠకవ[illegible] కవచమును ధరించి లోకమును హింసించుచున్న రాక్షసవర్గమును వంచించి వధించుటకైన తాత్కాలికావతారమే యని చెప్పుదురు. ఆయవతారమున బోధించినబోధ లాయసు రులకోసమే యుద్దేశింపబడెను. అవి సాత్త్వికమానవుల నుపయోగించవని కాకుండుటచే లోకమున వ్యాపించవలసినదేకాదు. వాటిని పండితులు ఖండించవలసిన అవసరము లేకుండెను. అట్లు బుద్ధునొక యవతారముగా భావించినను ఆ యవతారబుద్ధునకును యీ బుద్ధునకును మిక్కిలి వ్యత్యాసముకలదు

అవతారబుద్ధుడు ద్వాపరకలియుగసంధి సమయమున కీకటదేశములో అజనుడను వారికి పుత్రుడుగా జన్మించినట్లు భాగవతమునకలదు. ప్రకృతబుద్ధుడు నేపాలు దేశమున కపిలవస్తువనెడు నగరమున క్రీ. శ. ముందు 563 వ సంవత్సరమునందు శుద్ధోదనునకు సిద్ధార్థుడను పేరుతో జన్మించెను.

ఈ బుద్ధుని ప్రసంగము శ్రీమద్రామాయణమున అయోధ్యకాండలో భరతునితో రాముని తరలించుకొనిపోవుటకై ప్రోత్సహించిన జాబాలి నాస్తికమతోపన్యాసమును వినిన పిమ్మట ఆతని నిందించు శ్రీరాముని వాక్యములలోని యీ క్రిందివిధముగ కలదు.

యథాహిచోరస్సతథాహిబుద్ధః। తథాగతం నాస్తికమత్రవిద్ధి। తస్మాద్ధియశ్శక్యతమః ప్రజానాం న నాస్తికేనాభిముఖో బుధస్స్యాత్ ॥ (రామా. అయో - 109 సర్గ - 34 శ్లో)

ఈ శ్లోకమున "బుద్ధః - తథాగతః" అనుపేరులు "ధర్మరాజస్సుగతో బుద్ధో ధర్మరాజస్తథాగతః" అమరకోశమున యీబుద్ధుని పర్యాయనామములుగా పరిగణింపబడినవి. శ్రీరామచంద్రుడు త్రేతాయుగముననగదా నుండెను! ఈ బుద్ధుడెప్పటి వాడందురు? యుగాంతరగాథగా కొందరు సమర్థింతురు. ఏదియెట్లున్నను యీ శ్లోకమున మాత్రము శ్రీరామచంద్రుని ముఖమునుండి బుద్ధుని గూర్చియు, ఆతని సిద్ధాంతమును గూర్చియు నిందావాక్యములే వెలువడెను. ఈ శ్రీరాముని దైవమని భావించని హిందువుడు లేడుగదా !

ఇంతియేగాక యీ బుద్ధుని శిష్యులు వైభాషికులు, యోగాచారులు, సౌత్రాంతికులు మాధ్యమికులని నాలుగు విధములుగ గలరనియు, వీరు నలుగురును బుద్ధుని "సర్వం క్షణికం క్షణికం, సర్వం దుఃఖం దుఃఖం, సర్వం స్వలక్షణం స్వలక్షణం సర్వం శూన్యం శూన్యం" అనెడు నాలుగు ఉపదేశ వాక్యములను గ్రహించి నాలుగు తెగలుగానైరనియు అందు సర్వశూన్యవాదులే ముఖ్యశిష్యులనియు అదియే బుద్ధుని ముఖ్యోపదేశ సారమనియు ప్రతిపాదించి బ్రహ్మసూత్రములలో 2 వ అధ్యాయ 2 వ పాదములో 191 వ సూత్రము మొదలు 204 వ సూత్రమువరకు 14 సూత్రములలో ఈనాలుగు మతములను బ్రహ్మసూత్రవ్యాఖ్యాతలగు ఆచార్యులందరును విశేషముగా ఖండించిరి. దీనిచే మనకీ మతము వేదబాహ్యమనియు లోకవిరుద్ధమనియు, సనాతనధర్మమునకు గొడ్డలిపెట్టనియు సుస్పష్టము.

ఇట్లు వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్యుల దాడికి తాళజాలక యీ మతము మనదేశమందు పుట్టినను సనాతనధర్మ విరుద్ధమగుటచే వైదిక ధర్మము నెదుర్కొనజాలక ధర్మనిరపేక్షములగు విదేశములయందే పెరిగినది.

ఇట్టిమతము నిప్పుడు మనసర్కారువారు పునరుద్ధరించుటకు పూనికొనియున్నారు.

ప్రస్తుతము హూణశకమంతరించినను అప్పటికంటె నిప్పుడే క్రైస్తవమతము వెనుకటి కొంపొండు వడ్డీవలె దివారాత్రములు విశ్రాంతిలేక పెరుగుచున్నది. ఏ పల్లెలలో జూచినను క్రైస్తవ చర్చిలే గానవచ్చుచున్నవి. మహమ్మదీయ మతవ్యాప్తికిగూడ తిరిగి మంచియవకాశ మేర్పడినది. ఈ క్రైస్తవ, మహమ్మదీయ మతములు మన సనాతనమతమునకెంతవిరుద్ధములో అంతకొక గీటు వాసియైనను తీసిపోనిదీ బౌద్ధమతము. మతముక్కరలేని యీ పరిపాలకులకీ జీర్ణోద్ధారణచింత యెందులకు దయించెనో తెలియదు. ఈ మతస్వరూపము, ఇది మన వైదిక మతములకెట్లు వేరుపురుగైనది, దీనిని మన యాచార్యులెట్లు తమ భాష్యములలో ఖండించిరియు వేరొక వ్యాసమున ప్రకటించగలము.

ముఖ్యముగా శ్రీమద్వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్య బిరుదాంకితులును, నిత్యమును భగవత్సన్నిధియందు 'బౌద్ధధ్వాంత నిరాసవాసరపతి' యని యనుసంధించు మహాత్ములకిది అగ్నిపరీక్ష.

శ్రీమతేనారాయణాయ నమః

శ్రీ రామ నామ వైభవము

ఈ కలియుగమున భగవన్నామమే ప్రధాన కర్తవ్యమని మహనీయులు వక్కాణించుచున్నారు. ఈ భగవన్నామములు అసంఖ్యాకములుగా నున్నవి. వానిలో నేది శ్రేష్ఠమైనదో విచారింతము.

శ్రేష్ఠమనగా శీఘ్రఫలకారి, సుకరము, సులభతరము, సర్వజన సాధారణము, ప్రత్యవాయ రహితము, [illegible] అనుభవసమయానందదాయకమునై యుండుట యనియగము.

భగవానుడనంతగుణుడు. అనంతరూపుడు.

శ్లో॥ సంఖ్యాతుం నైవశక్యంతే [illegible] ।
అనంతా [illegible] ॥

భగవంతునికి ఎన్నో నామములును లేవు. కల్యాణగుణములనంతములు. వాని నన్నిటిని లెక్కించుట సాధ్యముగాదు. అవి చెప్పబడి యుండుటచే తత్ప్రతిపాదకములగు నామములు గూడ ననంతములు. వీటియన్నిటిలోను మొదటిదియు, ముఖ్యదియు, అఖిలదియు సకలవేదసారమైనదియు, భగవానుని సర్వనామములలో మూలకందమగు నదియు "ప్రణవము" అనబడు 'ఓంకార'ము[illegible].

శ్లో॥ [illegible] ।
[illegible] ॥

అని [illegible] ప్రమాణములచే [illegible] బడు వేదాంతగ్రంథములన్నియు భగవన్నామము లగుటలో సందేహము లేదు.

ప్రణవము సకలవేదసారమగుటచే దీనియుపాసనకు చాలనియమములు గలవు. దీనిమహిమ నెరుగదలచినచో "ప్రణవవైభవము" లని ప్రణవము, మొదలగు గ్రంథముల జూచునది.

ఈ ప్రణవమునకు ప్రతినిధి రామ నామము. ప్రణవోపాసనకు మొదటి సోపానము రామోపాసనముగాన ముందుగా రామనామ మాహాత్మ్యమును తెలుసుకుందము. దీనియందు శ్రేష్ఠతకు గావలసిన గుణములన్నియు పూర్తిగాగలవు.

(1) దేశసంబంధముచే తద్దేశకాలాదులుగూడ పవిత్రములై యాదరణీయములో అదిగదా గొప్పది. శ్రీరామ సంబంధముచే తదవతార భూమియగు నయోధ్యస్వయంపవిత్రమై యిన్ని యుగములు గడచినను మనలను పవిత్రవంతులనుగా జేయగలదై యున్నది. అందువలననే మోక్షదాయక సప్తక్షేత్రములలో మొదటిదిగా జెప్పబడుచున్నది.

శ్లో॥ అయోధ్యామథురామాయా కాశీకాంచీహ్యవంతికా।
పురీద్వారవతీచైవ సప్తైతా మోక్షదాయకాః ॥

అని పెద్దవారిచే స్మరింపబడుచుండెనుగదా ?

"దేవానాం పూరయోధ్యా, అనగా భగవానుడు సపరికరముగ సాక్షాత్తుగ నివసించు స్థానము శ్రీవైకుంఠము. అదియే అయోధ్య అని కొనియాడబడెను.

(2) శ్రీరాముని యాజ్ఞచే నిర్మింపబడిన సేతువు తిన దర్శనముచే సకలపాపమోచకమై సకలదురిత ప్రాయశ్చిత్తరూపమై సకలదురితాపహారిణియై వెలయుచున్నది.

శ్లో॥ సేతుం సేతుపతిం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే॥

అని స్మృతిసముచ్చయమున గలదు.

3. ఇక శ్రీరాముని సంబంధముచే తదవతార కాల మెటుల పవిత్రమయినదో చూడుడు.

శ్లో॥ చైత్రమాసేసితేపక్షే నవమ్యాంచపునర్వసౌ।
మధ్యాహ్నేకర్కటేలగ్నే జాతోరామస్స్వయంహరిః॥

చైత్రమాసే :—

1. దేవతలలో ప్రథముడు విష్ణువు. అందువలననే ఆయన జన్మసంబంధముచే చైత్రము మాసములలో ప్రథమమైనదిగా కీర్తింపబడుచున్నది.
2. దేవతలందరిలో విష్ణువే శ్రీమంతుడు శ్రియఃపతి ఆయన సంబంధము గలదగుటనుబట్టియే. శ్లో॥ "చైత్రశ్శ్రీమానయం మాసః" అని చైత్రమాసము శ్రీమంతమైనది.
3. "సదేవసోమ్య ఇదమగ్ర ఆసీదేకమేవాద్వితీయం" అనునట్లు ఈ ప్రపంచమంతయు సృష్టికి పూర్వమునందు సచ్ఛబ్దవాచ్యమై స్వగత, సజాతీయ, విజాతీయ భేదరహితమై ఏకశబ్దవాచ్యమగునటుల సచ్ఛబ్దవాచ్యుడగు శ్రీరామచంద్రుని జననసంబంధము గలదగుటచే చైత్రమాసము ఏకశబ్దముచే గణనీయమై తనవంటిది మరొకటిలేనిదై ప్రకాశించుచున్నది.
4. చిత్రానక్షత్రయుక్త పూర్ణిమగలదియేగదా చైత్రము. అట్టి పూర్ణచంద్రునితో నుపమితుడై తన్మూర్తీభూతుడగుటనే గాబోలు శ్రీరాముడుగూడ శ్రీరామచంద్రమూర్తియని ప్రసిద్ధిగాంచెను.

సితేపక్షే :—

1. శ్రీరాముడు భక్తులకైహికాముష్మికముల నిచ్చువాడనియు, ముముక్షువులకు భక్తిముక్తులనుగూడ తానే యిచ్చువాడనియు నిది తెలుపుచున్నది. భక్తియనునది సాత్త్వికజ్ఞానాకారమైనది. ముక్తికి ప్రధానమైనది యర్చిరాది మార్గము. వీటిరెంటిని నిచ్చు శ్రీరామ జననసంబంధముచే నాపక్షము సితపక్షమైనది, శ్రీరాముని రూపము నీలమైనను తదంతర్గతమగు నాత్మ అప్రాకృతమై అమృతమయమై జ్ఞానరూపమై జ్ఞానగుణకమై, శుద్ధసత్త్వమై పంచోపనిషన్మయమైన దగుటచే నవతారము గూడ సితపక్షమునందే గలిగెను. అందువలననే చేతనుల జననమరణములకు సితపక్షము యోగ్యమైనదిగ పరిగణింపబడుచున్నది.

నవమ్యాం :—

1. తిథులు పదునైదున్నను నవమీతిథి శ్రీరాముని జననసంబంధముచే గాబోలు నాయన వలె నెప్పటికి నిత్యమైనదై యున్నది. భగవాను డెన్నియవతారముల నెత్తినను నెటులన ప్రాకృతుడై వికారము లేనివాడై యుండునో అటులనే తొమ్మిదవ సంఖ్యయు నెన్నియావృత్తులైనను వికారాంతమును బొందనిదై యున్నది.
"జన్మకర్మచమే దివ్యం"
"నతస్య ప్రాకృతా మూర్తిః"
"అజోపిసన్నవ్యయాత్మా" అనిగదా భగవానునియవతార విశేషములు కీర్తింపబడుచున్నవి. అటులనే ఈ తొమ్మిదవ సంఖ్యయు నెన్నిమారులు కలసినను గుణించిననుగూడ వికార రహితమగుచున్నది చూడుడు.

9–2=18 (1–8=9)
9–3=27 (2–7=9)
9–4=36 (3–6=9)
9–5=45 (4–5=9)
9–6=54 (5–4=9)
9–7=63 (6–3=9)
9–8=72 (7–2=9)
9–9=81 (8–1=9)
9–10=90 (9–0=9)

2. కౌసల్యాదేవి యాచరించిన నవమీవ్రత మాహాత్మ్యమును సార్థకపరచుటకై భగవానుడు

శ్రీరాముడుగ నవమియందవతరించి దానిని సర్వాదరణీయము గావించెను.

పు న ర్వ సౌ :—

1. శ్రీరామ జనన సంబంధముచే నీ పునర్వసూ నక్షత్రము సర్వశుభములకు ఉపయోగకర మగు యోగ్యతను చెందినది, మరియు నూత నైశ్వర్యము నివ్వగలదగుచున్నది.

2. అవతారములలో నేడవదగు శ్రీ రామావ తార సంబంధము గలదగుటచే నీ పునర్వసు నక్షత్రములలో నేడవదిగా పరిగణితమైనది.

3. ఈ నక్షత్రము నందవతరించిన శ్రీరాముని చరిత్రము వాల్మీకిచే "వందేరామాయణా ర్ణవమ్" అన్నట్లు సప్తసముద్రములతో సరి పోల్చదగినటుల సప్తకాండలు గలదిగా రచిం పబడెను. కాండములనగా నీళ్ళనిగూడ నర్థ ముగలదు. సముద్రము లగాధములు అటులనే శ్రీరామాయణార్ణవములు నగాధములు.

4. మరియు నీ యేడుసంఖ్య కొన్ని విచిత్రము లను దెల్పుచున్నది. రామాయణమునసున్న యుద్ధవీరు లేడుగురు. 1. రామ. 2. లక్ష్మణ, 3. విభీషణ, 4. హనుమంతు లొక ప్రక్కన 5. రావణ, 6. కుంభకర్ణ, 7. ఇంద్రజిత్తు లొక ప్రక్కన. ఇతరు లనేకు లున్నను వీరలు ప్రధానులు ఈ విషయము రామా॥ బాల॥ 4 శ్లో॥ "కుంభకర్ణస్య నిధనం మేఘనాధనిబ ర్హణం రావణస్యవినాశంచ" అను శ్లోకమున సూచింపబడినది.

5. సప్తకాండములచే ప్రతిపాద్యుడై ప్రకాశించు చున్నవాడు శ్రీరాముడు. ఆయనచే సుపూ జితుడై బహూకృతుడై సప్తప్రాకారమధ్య మున ప్రకాశించు చున్నవాడు శ్రీరంగనా థుడు. వీరియారాధనచే, "ఏళెళుపిఱవిక్కుం ఉందనోడుత్తో మోయాంవోం" అన్నటుల సప్త సప్త జన్మలలో నాభగవానుని నిత్య కైంకర్యము దొరుకగలదు.

6॥ శ్లో॥ కలాసస్త్రాశయాః సప్త ధాతవస్సప్త తన్మలాః సప్తోపధాతతస్సప్త త్వచస్సమ్యక్ ప్రకీర్తితాః॥ అనునటుల సప్తసంఖ్యాక విశేషములతో కూడుకొనియున్న యీదేహసంబంధము ఏడవ నక్షత్రమున నవతరించిన వానిసేవవలన శాశ్వతముగ బోగలదు.

7. శ్రీరామచంద్రుని యవతారము ప్రధానము లగు దశావతారములలో నేడవదని యీ నక్షత్రసంఖ్య సూచింపబడుచున్నది.

మ ధ్యా హ్న :—

1. తేజస్సున మధ్యాహ్న మార్తాండునితో బోల్చదగినవాడై భక్తజన తమోవిధ్వంసన మొనర్చుచు "శ్రీరామదివాకరుడు" అను నామముచే ప్రసిద్ధిజెందుటకై మధ్యాహ్న మందవతరించెను.

2. శ్రీరామచంద్రుని యవతార సంబంధము గల దగుటచేతనే గాబోలు అప్పటి లగ్న మగు నభిజిల్లగ్నము ముహూర్తము లన్నిటిలోను శ్రేష్ఠతమమైనది.

3. మధ్యాహ్నమున తమస్సు విశేషముగ నశిం చునటుల నాకాలమందవతరించిన శ్రీరామ చంద్రునిచే స్వాశ్రితాజ్ఞానతమము నశించెను

క ర్కా టే ల గ్నే :—

1. ఈలగ్నము నాల్గవదియగుటచే దేవ మనుష్య స్థావర జంగమ ములకున్ను, మానవులలో బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులను నాల్గుజాతులకును బాల్య యౌవన కౌమార వార్ధకములను నాల్గవస్థలలో నున్నవారలకు బ్రహ్మచర్య గృహస్థ వానప్రస్థ సన్యాసాశ్ర మము లను నాల్గాశ్రమముల నున్న వారికినీ కర్మ, జ్ఞాన, భక్తి, ప్రపన్నా నుష్ఠాన పరుల

కును ధర్మార్థ కామ మోక్షము లను నాల్గు పురుషార్థముల నొసగునట్టి శ్రీరామ జననసంబంధముచే నీ లగ్నము మేషాది లగ్నములలో నాల్గవదై పరిగణింపబడుచున్నది.

4. రామనామాంకితమైన దగుటచేగదా శ్రీరామాయణమున కింతమహిమ గల్గినది.

"సముద్రమివరత్నాఢ్యం" అను నటుల నీ రామాయణార్ణవము రత్నములతో నిండినది. అందలి ప్రధానరత్నములు శ్రీ సీతారాములు గదా! మరియు శ్రీరామాయణము. రా॥ బా॥ కాం॥ 3 అ. 8 శ్లో.

"సర్వశ్రుతి మనోహరం" అనునటుల సర్వశ్రుతి మనోహరమైనది. సర్వేషాంశ్రుతేః మనశ్శ్చహారీ అందరిచెవికిని మనస్సునకును ఇంపైనది.

సర్వాసాం శ్రుతీనాం మనోహారీ, సర్వ వేదములలో మనోహరమైనది.

సర్వస్య భగవతః శ్రుతేః మనశ్శ్చహారీ భగవంతుని చెవికిని మనస్సునకు గూడ నింపైనది.

శ్రుతిః సర్వం యస్యసః సర్వశ్రుతిః అన్నియు చెవులుగలది అనంతుడు (లక్ష్మణుడు) తస్యమనోహారతీతి. ఆయన మనస్సునకింపైనది.

సర్వస్మిన్ రామే శ్రుతిః యస్యసః సర్వశ్రుతిః భరతః శ్రీరామునియందే అన్నిటినివిని పరిష్కరించు బాధ్యతనుంచినవాడు. భరతుడు. తస్య మనోహారతీతి వాని మనస్సునుగూడ నాకర్షించునట్టిది.

సర్వశ్రుతౌ భరతే మనోయస్య సః సర్వశ్రుతి మనాః శత్రుఘ్నః భరతునియందే మనస్సుగలవాడుగాన శత్రుఘ్నుడు, సర్వశ్రుతిమనాః అనబడును తంహారతీతి ఆయన నాకర్షించునది. ఇటుల శ్రీరామ సంబంధముచేతనే దేశ కాలములు తత్ప్రతిపాదకమగు ప్రబంధము గౌరవనీయములు గణనీయములునై ప్రకాశింపుచున్నవి.

(5) ఇంతియెగాక శ్రీనమ్మాళ్వార్లు తమ తిరువాయ్మొళ్ళి ప్రబంధమున 7-5-1 పాశురమున శ్రీరామచంద్రుని సాక్షాత్తుగా మోక్షప్రదాతగా దెలిపియున్నారు. మోక్షప్రదాత యగువాడేగదా "కారణంతుధ్యేయః" అని సకల జగదుపాదాన కారణమును ధ్యేయుడగుచున్నాడు.

"కత్పారి రామపిరాలియల్లాల్ మత్తుం కఱ్పరో
పుఱ్పాముదలాపుల్లెఱుం బాది యొన్నిన్ఱియే
నఱ్పాలయోత్తియిల్ వాழ்ந்தరాశరం ముత్తవుం
నఱ్పాలుక్కుయ్ త్తనన్ నాన్ముకనార్ పెఱ్ఱనాట్టుళే"

శబ్దము పలుకుటకుగాని అక్షరములు వ్రాయుట చదువుట నేర్చుటకు ప్రారంభించిన వారుగాని. అందుల కుపకారకుడగు శ్రీరామచంద్రుని తలచిగాని వ్రాసిగాని ప్రారంభింతురుగాని యితరుల నెవ్వరిని నేర్వజాలరు. ఏలననగా గాలికెగురు గడ్డిపోచమొదలుకొని నీచమగు చామవరకు నొక్కవస్తువునైనను విడువక శ్రీరామ సాన్నిధ్యముతో విరాజిల్లు నయోధ్యయందలి చరాచరములన్నిటిని చతుర్ముఖ బ్రహ్మసృష్టమైన యీ జగత్తునుండి శ్రీవైకుంఠధామమునకు జేర్చిన వాడుగదా శ్రీరాముడు.

(6) శ్రీతొండరడిప్పొడియాళ్వార్లు తిరుమాలై. 7 వ పాశురమున నిట్లు ప్రత్యక్షప్రతిజ్ఞ నొనర్చిరి.

"వ[illegible] శ[illegible] కొణ్డ[illegible]
[illegible] దేవదేవనాకు[illegible]"

అగస్త్య స్వాములారా నేను ప్రమాణముజేసి పల్కుచున్నాను వినుడు. ధనస్సుచే లంకను జయించిన శ్రీరాముడే దేవదేవుడు. ఇదియుమాత్రకే సత్యము కావలసినచో నా శిరస్సును నరకి చూడుడు. నా ప్రతిజ్ఞ నిజముగాన నేనుచావను.

(7) శ్రీ గోదాదేవియు "తిరుప్పావై" 12 వ పాశురమున.

“శిన త్రిశాల కాన్నెంగ్రాకోక్మా నైచ్ఛైత్ర।
మపత్తుక్కానియానైప్పాడవుం నీవాయ్ తిరవాయ్ ॥

తన యాశ్రితులకు గావించిన యపరాధముచే గలిగిన కోపముచే స్పృహణీయమైన లంకాపట్టణమునకు రాజైన రావణుని నశింపజేసి మన మనస్సుల నాకర్షించినది శ్రీరాముడేగదా! అట్టి శ్రీరామచంద్రుని పాడుచున్నను నోరు విప్పుటలేదే నోటారా పాడుమా. అని చెప్పుటచే శ్రీరామ చంద్రుడే అనిష్టనివారకుడు ఇష్టప్రాపకుడు నగు సర్వరక్షకుడని తెలుచున్నది

(8) ఉత్తమ బ్రాహ్మణ కుటుంబమున జన్మించినను కిరాతస్త్రీ సాంగత్యము వినష్మాలక సంగా నము గలిగి పతితుడైనను నారదుడుపదేశించిన శ్రీరామ మంత్రముచేతనే గదా వాల్మీకి మునిపుంగవుడై విరాజిల్లెను మరియు

4. శ్లో॥ వేదవేద్యేపరేపుం సిజాతేదశరథాత్మజే ॥
అనుసటుల వేదవేద్యుడగు శ్రీమన్నారాయణుడు దశరథతనయుడుగ నవతరించగా.

“వేదః ప్రాచేతసాదాసీత్సాక్షాద్రామాయణాత్మనా”
అనునటుల వేదస్వరూపమగు శ్రీమద్రామాయణమును రచించి ధన్యుడై.

శ్లో॥ కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమ్।
ఆరుహ్య కవితాశాఖాం వందేవాల్మీకికోకిలమ్ ॥

అనునటుల తాను రామరామా, యనుచు మధురముగ పాడుచు నిప్పటికిని మనచే మధురము నా రామనామమును పాడించుచున్నాడే. పతితులనుగూడ పావనుల నొనర్చి పరమ పవిత్రుల నొనర్చునది శ్రీరామ నామమేగదా?

(9) “కాశ్యాంతు మరణాన్ముక్తిః” అని కాశియందు మరణించిన ముక్తిగల్గుట యెట్లు శ్రీరామనామ మాహాత్మ్యము వల్లనే.

శివుడు మహావిష్ణువుచే వరమునొంది కాశియందు సదా రామనామ జపంబొనరించుచు, నచట మరణించిన వారిచెవిలో ప్రాణోత్క్రమణ సమయమున శ్రీరామ తారకమంత్రము నుపదేశించును. కాలభైరవుని త్రిశూలపుపోటుచే ప్రారబ్ధమునంత నాక్షణముననే యనుభవించి, శ్రీరామ తారకముచే నాగామిసంచిత కర్మలు నశింపగా, నిరంజనుడై, యాజీవుడు, శరీర వియోగ సమనంతరముననే పరమపురుషుని సామ్యమును బొందగలడని, శాస్త్రములు జెప్పుచున్నవి. గాన చేతనులకు ముక్తినొసగునది శ్రీరామనామమేగదా!

(10) తిరువయోధ్యయందలి చరాచరము లన్నిటికిని ముక్తినొసగుచు శ్రీరామచంద్రుడే స్వయముగా శ్రీవైకుంఠమునకు రమ్మనగా శ్రీరామనామ మాధుర్యవివశుడై “భావోనాన్యత్ర గచ్ఛతి” శ్రీరామనామ మాధుర్యమును వీడి నామానసమితరములపైకి పోదని చెప్పుచు శ్రీరాముని వెంట శ్రీవైకుంఠమునకు బోక శ్రీయాంజనేయు లిప్పటికిని గంధమాదన పర్వతమున శ్రీరామనామ జపమొనర్చుచున్నాడుగదా. మరియు.

శ్లో। యత్ర యత్ర రఘునాథకీర్తనం తత్ర తత్ర కృతమస్తకాంజలిమ్ ।
బాష్పవారి పరిపూర్ణలోచనం మారుతిం నమత రాక్షసాంతకమ్ ॥

అనినటుల శ్రీరామచంద్రుని సంకీర్తనము జరుగు ప్రతిచోటునను ఆనందబాష్ప ప్రపూరిత లోచనుడై శిరమున నంజలిఘటించి నిలచిన శ్రీయాంజనేయు నిప్పటికిని మహాభక్తులు కొందరు సాక్షాత్కరించుచున్నారుగదా! గంధమాదన పర్వతమునందలి గంధర్వ కిన్నర చారణాదులిప్పటికిని శ్రీరామనామమునే సతతము గానము జేయుచుందురని ప్రతీతిగలదు.

(11) కవిత్వమునేర్చిన ప్రతికవియు నిప్పటికిని ముందుగా శ్రీరామచంద్రుని స్మరించుట

యాచారములో నున్నది. సుప్రసిద్ధులగు ప్రాచీనకవుల జూడుడు. మహాకవియగు కాళిదాసు రఘువంశమును మహాకవియగు భవభూతి ఉత్తర రామచరితమును కవిశేఖరుడగు మురారి, యనర్ఘరాఘవమును కవికుల తిలకుడగు జయదేవుడు ప్రసన్నరాఘవమును ఇటులనే చాలమంది కవులు శ్రీరామచంద్రుని చరితమును వర్ణించి తరించిరి.

కవులందరు శ్రీరామచంద్రుని చరిత్రమునే యేలవర్ణింతురనుట కొక మహాకవి చెప్పిన శ్రీసూక్తులను వినుడు.

శ్లో॥ స్వసూక్తీనాం పాత్రం, రఘుతిలక మేకంకలయతాం।
కవీనాం కోదోషస్సతు, గుణగణానామవగుణః।
యదేతైర్నిశ్శేషైర పరగుణబద్ధైరివజగ
త్యసావేకశ్చక్రే సతతసుఖసంవాసవసతిః॥

లోకములోని కవులందరును శ్రీ రామచంద్రునే వర్ణించుటకు కారణము సమస్త సద్గుణము లా శ్రీరామచంద్రునే యాశ్రయించి యుండుటయేనట. సమస్త సద్గుణఖనియగు నా శ్రీరామనామము గాక మరియొండు ఆ రక మగునా!

(12) సంకేత రూపమునను ఆనుషంగిక రూపమునను రామనామోచ్చారణము సంభవించినను మోక్షము లభించునని పెద్దలు శ్రీసూక్తులు గీవ్వు.

శ్లో॥ వనేచరామో, వసుచాహరామో
నదీస్తరామో, న భయం స్మరామః।
ఇతీరయంతోపి, వనే చరాస్తే
ముక్తింగతా రామపదానుషంగాత్॥

కొందరు దొంగలు పరస్పర మొకచోటున గలసి యిట్లు మాటలాడుకొను చుండిరి.

వనేచరామః – వనములో తిరుగుదుము.
వసుచాహరామః – ధనమును దోచుకుందుము.
నదీస్తరామః – నదులను దాటుదుము.

నభయంస్మరామః– భయమునుతలచనేతలచము. ఇటులనాదొంగలు స్వార్థపరములగు మాటలాడుకొనుచున్నను, వారి మాటలలో నానుషంగికముగా రామనామము పలుకబడుటచే, వారలు ముక్తినొందిరని పెద్దలు దెల్పుచున్నారు. అజామీళుడను పాపాత్ముడు, తనయుంపుడగ త్రైకొడుకగు నారాయణుడను వానినిమరణసమయమున ప్రేమచే బిలచెను సంకేతరూపమగు నాభగవన్నామము మహాపాపియగు నాయజామీళుని సద్గతినొందించె నని పురాణములు నుడువుచున్నవి.

(13) పరిహాస రూపమున గాని నిందారూపమున గాని అర్థాంతర రూపమునగాని శ్రీ రామనామము నుచ్చరించినయది వ్యర్థముగాదు, ఓరిసాపాటురామ. డా. రారామా యింటికి.

(14) గోపన్న తనపెంపుడు చిలుకకు వినోదముగ రామనామము నేర్పుటచే తాను రామదాసయ్యెను. వ్యర్థముగ పలికినదైన నా చిలుక ముక్తినొందెను.

(15) మారీచుడు, కంసుడు, శిశుపాలుడు మొదలగువారు విరోధముచే భగవంతుని హేళన జేయుచు నామస్మరణజేయుటచే ముక్తిని బొందిరి.

(16) శ్రీ శంకరభగవత్పాదులు తమ యుపదేశ సన్మార్గమున

"గేయం గీతానామ సహస్రమ్ ।

ధ్యేయం శ్రీపతిరూప మజస్రమ్ ॥అని శ్రీపతి నామ సహస్రనామమ్ములను గానముజేయుడని యుపదేశించిరి.

(17) శ్రీ మహాభారతమున ధర్మాంశ సంభూతుడగు ధర్మరాజు పరమధర్మవేత్తయగు భీష్ములవారి నిట్లడిగెను.

శ్లో॥ కోధర్మస్సర్వధర్మాణాం భవతః పరమోమతః।
కిం జపన్ముచ్యతేజంతు, ర్జన్మసంసారబంధనాత్॥

ధర్మము లన్నిటిలో పరమధర్మమేది. దేనిని జపించుటచే నీప్రాణి జననమరణ రూపమగు సంసారబంధమును దాటగిలదు. అపుడు భీష్ములవారిట్లుజెప్పెను.

శ్లో॥ ఏష మేసర్వధర్మాణాం, ధర్మోఽధికతమో మతః ।
యద్భక్త్యాపుండరీకాక్షం, స్తవైరర్చేన్నరస్సదా ॥

భక్తిశ్రద్ధలతో సర్వేశ్వరుడగు శ్రీమన్నారాయణుని స్తోత్రముజేయుటే పరమధర్మము.

(18) కైలాసమున పార్వతియు పరమేశ్వరా అనంతములగు సర్వేశ్వరుని నామములలో ముఖ్యముగా సంకీర్తనజేయదగిన నామమేది, యని యడుగగా పరమేశ్వరుడు

శ్లో॥ రమంతేయోగినోఽనంతే, సత్యానందేచిదాత్మని ।
తేనరామపదేనాసౌ. పరబ్రహ్మోఽభిధీయతే ॥

శ్లో॥ శ్రీరామ రామ రామేతి, రమే రామేమనోరమే ।
సహస్రనామ తత్తుల్యం, రామ నామ వరాననే ॥

సచ్చిదానందస్వరూపుడగు పరబ్రహ్మయందు యోగులు రమింతురు. అందుచే నా పరబ్రహ్మ రాముడని చెప్పబడుచున్నాడు. భగవంతుని సహస్రనామములలో సమానమగునదీ రామ నామము. అందువలన నేనెప్పుడును రామనామ ధ్యానమునే జేయుచుందునని శ్రీరామనామ ప్రాముఖ్యమును జెప్పెను.

(19) బ్రహ్మకు బ్రహ్మత్వము. సృష్టికర్తృత్వము బృహత్త్వాది గుణవిశిష్టత రామశబ్దము ధరించుటచేతనే గల్గినది. "బ" యను నక్షరమునకు క్రింద నాధారముగ "ర" యనునక్షరమును. "హ" యను నక్షరమునకు క్రింది న్నాధారముగ "మ" యను నక్షరమును లేనిచో బ్రహ్మకు బ్రహ్మత్వమే లేదుగదా!

(20) పామరుడు మొదలు బ్రహ్మజ్ఞాని వరకు నందరు నుపాసించునది శ్రీరామమూర్తియే గదా. ఏలననగా శుభాశ్రయమై మనోహరమగు రూపమేగదా ధ్యేయమగును. "రమయతీతిరామః" అని అందరినీ ఆనందింపజేయువాడా శ్రీరామచంద్రుడే గదా?

అందువలననే శ్రీరామచంద్రు డరణ్యమునకు బోవునపుడు దశరథుడు.

శ్లో॥ రామం మేఽనుగతా దృష్టిరద్యాపివని వర్తతే ॥

నాదృష్టి శ్రీరామచంద్రుని వెంటబోయినది యికతిరిగి రాదనుచు దృష్టితోపాటు ప్రాణములనుగూడ శ్రీరామచంద్రుని వెంటబంపెను. ఇక ప్రజలో

శ్లో॥ రామేవనం ప్రవ్రజితేనగరం ప్రచచాలతత్ ॥
కింనుతేషాం గృహైఃకార్యం, కిందారైఃకింధనేనవా।
పుత్రైర్వాకిం సుఖైర్వాపి, యేనపశ్యంతిరాఘవమ్ ॥

శ్రీరామచంద్రుని దర్శనము లేనంతనే నగరమంతయు సంక్షోభించెను. గృహదారధనాదులుగాని సుఖములుగాని రామదర్శనము లేనియా ప్రజలకు సుఖకరములుగా లేదు. ఒక్కప్రజలే గాదు. పశుపక్ష్యాదులు తరుగుల్మాదులుగూడ శ్రీరామచంద్రదర్శనములేక, నానందమును బొందలేదు.

"పుంసాందృష్టిచిత్తాపహారిణమ్"

"పుంసాం మోహన రూపాయ" అనునటుల సర్వసమ్మోహనమూర్తిగదా శ్రీరామచంద్రమూర్తి. అథర్వణోక్తకృష్ణోపనిషత్తునందు జూడుడు.

"శ్రీమహావిష్ణుం సచ్చిదానందలక్షణం, రామచంద్రం దృష్ట్వాసర్వాంగసుందరం, మునయోవనవాసినో, విస్మితాబభూవుః, తంహోచుః నావద్యం అవతారాద్వైగుణ్యంతే ఆలింగామోభవంతమ్" ఇతి ॥

సచ్చిదానందరూపుడును, సర్వాంగ సుందరుడునగు శ్రీరామచంద్రమూర్తిని జూచి వనవాసులగు మునులందరును. ఆ దివ్యమంగళ విగ్రహము నాలింగనము జేసికొనగోరిరి.

మోహించి పెండ్లాడవచ్చిన శూర్పణఖను ముక్కుచెవ్వులగోసి యవమానించిరి. అపుడామె

తనయవమానము నన్నయగు రావణునితో మొరవెట్టుకొనబోయి. ఆ దివ్యమంగళ విగ్రహ స్మరణచే నీ క్రోధముల మరచి.

శ్లో॥ తరుణౌ రూప సంపన్నౌ, సుకుమారౌ మహాబలౌ ।
పుండరీక విశాలాక్షౌ, చీరకృష్ణాజినాంబరౌ ॥

అనుచు నామె యా దివ్యమంగళ విగ్రహ సౌందర్యమును నోరారజెప్పికొని మానసమున నపరిమితానందము నొందెనే! ఈ శూర్పణఖ జెప్పినశ్లోకమే నేటికిని దేవాలయములలో భగవానునకు వింజామరసేవ వేళ యనుసంధింపబడు చున్నది. త్రేతాయుగమున శ్రీరామచంద్ర దివ్య మంగళ విగ్రహ సందర్శనమున తమకుగల్గిన యామోహమును ద్వాపరమున గోపికలుగా నవతరించి శ్రీకృష్ణావతారము నొందిన యారాముని యాలింగనము జేసికొని మునులును, కుబ్జగా నవతరించి శూర్పణఖయు దీర్చుకొనిరి. ఇట్టి మనోహరమగు శ్రీరామమూర్తిగాక మరి యొకమూర్తి ధ్యేయమగునా?

(21) "కారణంతుధ్యేయః" అనువచనము వలన సకల జగత్కారణమగునదియే గదా ధ్యేయ మగుచున్నది. అన్నివస్తువులును స్వకారణ మందే లయమగునుగాన కారణమే లయమున కాధారమగుచున్నది. ప్రధానకారణమగునది దానిలయమువరకు ననువర్తించుచునే యుండును. ఇదియే స్థితియనబడును. దీనివలన సృష్టిస్థితిలయ కారణదైవమొక్కడే ముముక్షువులకు ధ్యేయుడని తెలియు చున్నది. ఇట్టివాడె దైవమని వాల్మీకి రామాయణ మున స్పష్టముగ గానవగును.

శ్లో॥ శ్రీవిష్ణోః ప్రథమేకాంతే, జగజ్జననహేతుతా ।
ద్వితీయేస్థితిహేతుత్వం, తృతీయేమోక్షదాయితా ॥
చతుర్థేగుణసంపత్తిః, పంచమేసర్వహంతృతా ।
షష్ఠేవేదాంతవేద్యత్వం, సప్తమేస్రష్టృహేతుతా ।
ఏవంవిష్ణోః పరంతత్వం, రామాత్మేతిసునిశ్చితమ్ ॥

సృష్టిస్థితిలయకారకుడగు శ్రీమహావిష్ణువు శ్రీరామమూర్తియనుట దీనివలన సిద్ధము. మరియు నీ విషయమే శ్రీమద్రామాయణమున.

బా ల కాం డ 1:—

శ్లో॥ ప్రజాపతి సమశ్శ్రీమాన్ ధాతారిపునిషూదనః ।
రక్షితాజీవలోకస్య ధర్మస్యపరిరక్షితా ।
విష్ణునాసదృశోవీర్యే సోమవత్ప్రియదర్శనః ।
కాలాగ్నిసదృశఃక్రోధేక్షమయాపృథివీసమః॥ అనియు

యు ద్ధ కాం డ 120-4 :—

శ్లో॥ అక్షరంబ్రహ్మసత్యంచ ... ప్రాంజలింరాఘవంస్థితం ।
కర్తాసర్వస్యలోకస్య శ్రేష్ఠోజ్ఞానవతాంవరః ।
త్రయాణాంత్వంహిలోకానా మాదికర్తాస్వయంప్రభుః ।
ప్రభవశ్చాప్యయశ్చత్వ ముపేంద్రోమధుసూదనః ।
శరణ్యంశరణం చ త్వామాహుర్దివ్యామహర్షయః ।
అహోమూర్తే ... భక్తిమంతోజయేనరాః ॥

అనియు స్పష్టముచేయబడెను.

అ యో ధ్యా కాం డ ము న :—

శ్లో॥ సహితోదైవైరుదీర్ణస్య రావణస్యవధార్థిభిః ।
అర్థితోమానుషేలోకే జజ్ఞే విష్ణుస్సనాతనః ॥

లోకకంటకుడగు రావణవధార్థము దేవతలు ప్రార్థింపగా శ్రీ మహావిష్ణువే మనుష్యలోకమున శ్రీరామచంద్రుడుగా నవతరించెనని చెప్పబడెను.

కి ష్కిం ధా కాం డ ము 64.అ. 73. శ్లో:—

శ్లో॥ హత్వాలోకానిమాన్సర్వాన్ త్రైలోక్యం సచరాచరమ్ ॥

చరాచరమగు నీ ప్రపంచము నంతను లయింప జేసెదనని శ్రీరామచంద్రుడే ప్రతిజ్ఞజేసెను. శ్రీరామచంద్రుడు సత్యపరాక్రముడు. సత్య వాక్పరిపాలకుడు గదా!

శ్రీరామాయణమున శ్రీరాముని పరత్వమును బయలుపరచినవారు ముగ్గురు స్త్రీలు. వీరిలో నొకతె బ్రహ్మచారిణి. ఇరువురు పూర్వాసువాసినులు. వారలే బోయయగు "శబరి: వానరి యగు" తార "రాక్షసియగు" మండోదరి" వీరిలో నొకతె మహాతపశ్శాలిని. ఇరువురు మహాపతి వ్రతాశిరోమణులును.

1 - శ బ రి :—

శ్లో॥ అద్యప్రాప్తాతపస్సిద్ధి స్తవసందర్శనాన్మయా ।
త్వయిదేవవరేరామ పూజితేపురుషర్షభ ॥
శ్లో॥ చక్షుషాతవసౌమ్యేన పూతాస్మిరఘునందన ।
గమిష్యామ్యక్షయాల్లోకాం స్త్వత్ప్రసాదాదరిందమ॥

ఓ శ్రీరామచంద్రా యాచార్యుని యాజ్ఞానుసారము పరాత్పరుడనగు నీ సందర్శనమునకై వేచియుండి దేవదేవుడగు నీ పూజవలన తరించితిని. నీ యనుగ్రహమువలన పునరావృత్తి రహితములగు లోకములకేగెదను అని శ్రీరామచంద్రుని పరాత్పరత్వమును వెల్లడించెను.

2. భక్తను జపింప క్రోధముచే శపింపనుద్యుక్తుడై వచ్చిన తార కిష్కింధాకాండ 24-31 శ్లో :—

శ్లో॥ త్వమప్రమేయశ్చ దురాసదశ్చ జితేంద్రియశ్చోత్తమ ధార్మికశ్చ ।
అక్షయ్యకీర్తిశ్చ విచక్షణశ్చ క్షితిక్షమావాన్ క్షతజోపమాక్షః ॥

శ్రీరామచంద్రుని పరత్వమును వెల్లడించెను.

3. యుద్ధకాండమున మండోదరి 114-4 శ్లో:—

శ్లో॥ వ్యక్తమేషమహాయోగీ పరమాత్మా సనాతనః ।
అనాదిమధ్యనిధనో మహతః పరమోమహాన్ ॥
తమసః పరమోధాతా శంఖచక్రగదాధరః ।
శ్రీవత్సవక్షానిత్యశ్రీ రజయ్యశ్శాశ్వతో ధ్రువః ।
మానుషంరూపమాస్థాయ విష్ణుస్సత్యపరాక్రమః ।
సర్వైః పరివృతో దేవై ర్వానరత్వముపాగతైః ।
సర్వలోకేశ్వరస్సాక్షా ల్లోకానాంహితకామ్యయా ॥

అని శ్రీరామచంద్రుని పరాత్పరత్వమును వెల్లడించెను.

(22) పద్మపురాణమున రామనామ మహాత్మ్యమునుగూర్చి చెప్పబడిన మాటలనుజూడుడు.

శ్లో॥ రకారాదీని నామాని శృణ్వతోమమపార్వతి ।
మనః ప్రసన్నతాంయాతి రామనామాభిశంకయా ॥
,, విష్ణోరేకైకనామైవ సర్వవేదాధికంమతం ।
తాదృశ్నామ సహస్రేణ రామనామ సమంస్మృతమ్ ॥
,, జపతస్సర్వవేదాంశ్చ సర్వమంత్రాంశ్చపార్వతి ।
తస్మాత్కోటిగుణంపుణ్యం రామనామ్నైవలభ్యతే ॥

మహాభక్తాగ్రేసరుడగు పరమేశ్వరుడు పార్వతితో రకారము మొదటగల నామమునువిన్నచో రామనామమను శంకతోనే నా మనస్సు సుప్రసన్నమగుననియు, సర్వదేవాధికములగు విష్ణుసహస్ర నామములతో రామనామమొక్కటే సమానమనియు, సర్వవేదములను సర్వమంత్రములను జపించిన దానికంటె రామనామజపము కోటిరెట్లు ఫలముగలదనియు చెప్పెను. ఇంతకంటె రామనామము మహత్తరమనుటకేమిగావలెను.

(23) అఖిలహేయ ప్రత్యనీకము ననంతకల్యాణ గుణాకరము పరిపూర్ణావతారమునగు నీయవతారమునకు బ్రహ్మమానస పుత్రుడును, యోగశక్తిచే సాక్షాత్కృతపరావర భగవత్తత్త్వయాథాత్మ్యవేదియు, మహావిరోధియగు విశ్వామిత్రునిచే.

శ్లో॥ అహంవేద్మిమహాత్మానం రామంసత్యపరాక్రమమ్ ।
వశిష్ఠోపిమహాతేజాః ॥

అని శ్రీరామ తత్త్వవేత్తగాన మహాతేజశ్శాలిగా ప్రశంసింపబడిన వశిష్ఠమహర్షి, శ్రీరాముడను నామధేయము నుంచెను.

బ్రహ్మర్షి సత్తముడగు నా మహానుభావుడు శ్రీరామ తత్త్వమును బాగుగ నెరిగినవాడగుట చేతనే యాపర ధాముని నిత్యకైంకర్య ప్రాప్తికై తన తపమునుగూడ వదలి, భగవానుని యవతారముచే పరమపవిత్రమగు నా వంశమునందలి ముప్పదియారు తరములకు వెనుకటివాడగు నిక్ష్వాకు మహారాజు నాటినుండియు దేవలకత్వ దూషితమనియు లెక్కింపక పౌరోహిత్య కృత్యమునకు తలయొగ్గి కాచుకొనియుండెను. అట్టి మహానుభావుడుంచిన నామ మాహాత్మ్యము నెరుగ నెవరితరము! ఆ వశిష్ఠునటుంచుడు ఆ దివ్య మంగళ విగ్రహమును సేవించిన ప్రతివారును

భావనాతిశయమగ్నులై రామ రామ రామ యనియే పల్కుదురు.

(24) సర్వవేదముల కాదికారణమగు ప్రణవ మంత్ర ప్రతినిధియే రామనామము ప్రణవము భగవంతుని పరిపూర్ణత్వమును ప్రతిపాదించునదైనను పరిమితాధికారికము శ్రీరామమంత్రమట్లుగాక భగవత్పరిపూర్ణత్వ ప్రతిపాదకమును సర్వసాధారణమునై యున్నది.

పరవాసుదేవుడు పూర్ణుడైనను పృథివీతలవాసులకు సులభుడుగాడు. శ్రీరామచంద్రుడు సర్వలోకజనసులభుడు ఇక నీ రామనామము శబ్దశక్తిలోగాని అర్థశక్తిలోగాని విశేషశక్తిలోగాని ప్రణవమునకు దీసిపోదు. ఈ విషయమున రెండు మూడు విశేషముల నుదాహరణ పూర్వకముగ ననుభవింతము.

ప్రణవము (ఓమ్) అ, ఉ, మ - అను మూడక్షరములతో నేర్పడినది, భగవచ్ఛాస్త్రమున.

శ్లో॥ అకారశ్చిత్స్వరూపస్య విష్ణోర్వాచక ఇష్యతే ।
ఉకారశ్చిత్స్వరూపాయాః శ్రియో వాచీత భావితః ।
మకారస్తు తయోర్దాస ఇతి ప్రణవలక్షణమ్ ॥ అనియు

బృహ్మసంహితలో:—

శ్లో॥ అకారేణోచ్యతే విష్ణుః సర్వలోకైక నాయకః ।
ఉకారేణోచ్యతే లక్ష్మీర్మకారో జీవవాచకః ॥

అనియు ప్రణవలక్షణము వివరింపబడినది.

దీనిలో "అకారము" "అకారో భగవాన్ నారాయణస్య ప్రథమాభిధానమ్" అనుటచే భగవంతుడగు నారాయణునకు మొదటిపేరు. "అకారార్థో విష్ణుః" "అకారేణోచ్యతే విష్ణుః" అకారమున కర్థము విష్ణువు. అకారముచే విష్ణువు చెప్పబడుచున్నాడు.

"అకారో వై సర్వా వాక్" అకారమన్ని శబ్దలకు మూలకారణమగుటచే సర్వకారణుడగు నారాయణుని దెలుపుచున్నది.

అవరక్షణే అనుధాతువువలన విష్ణువు సర్వరక్షకుడని చెప్పబడుచున్నది.

శ్లో॥ లక్ష్మ్యాసహహృషీకేశో దేవ్యా కారుణ్యరూపయా ।
రక్షకస్సర్వసిద్ధాంతే వేదాంతేపి చగీయతే ॥

కరుణామూర్తియగు లక్ష్మీదేవితో గూడిన నారాయణుడే రక్షకుడని సర్వసిద్ధాంతముల యందును వేదాంతముల యందును జెప్పబడుచున్నది.

"ఇతి లేచతుర్థియేరిక్కఫియుం"

"ఇత్తాల్ ఈశ్వరనుక్కు శేషమెన్నిరను"

"ఇదం శేషత్వం గుణాత్తాలేవందదు"

అకారము చివరిచతుర్థీ విభక్తి నచ్చి లోపించును. దీనిచే జీవుడు సర్వేశ్వరునకు శేషభూతుడని తెలుపబడుచున్నది. ఈ శేషత్వము సర్వేశ్వరుని కల్యాణగుణములచే గలుగును.

శ్లో॥ అకారార్థో విష్ణుర్జగదుదయరక్షా ప్రళయకృత్ ।
మకారార్థో జీవస్తదుపకరణం వైష్ణవమిదమ్ ।
ఉకారోఽనన్యార్హం నియమయతి సంబంధమనయోః
త్రయీసారస్త్ర్యాత్మా ప్రణవ ఇమమర్థం సమదిశత్ ॥

అకారమునకు సృష్టిస్థితిలయ కారకుడగు శ్రీ మహావిష్ణువర్థము. ఇది ప్రణవరూపము. ఇక రామనామ రూపమును విచారింతము.

ర – అ – మ = 'రామ' ఇందులో రకారము గూర్చి నీ యర్థములనే తెలుపుచున్నది.

సాంఖ్య, జ్యోతిష, మంత్రాదిశాస్త్రములలో అంకెలకు బదులు, అక్షరములు. అక్షరములకు బదులు, సంకెలు వాడుదురు. జగత్తునందలి తత్త్వముల ననుసరించి ఆయా యక్షరములు పలుకబడుచున్నవి. ఈ అక్షరశబ్దముల ననుసరించియే ఆ తత్త్వములు పుట్టినవిగాన ఆయా యక్షరములా తత్త్వములను జెప్పుచున్నవి. ఆయా యక్షర సంఖ్యవరుసను బట్టియే ఆయాతత్త్వముల గణన గల్గినదనియు గాన నాయా సంఖ్యను బట్టియే నాయా తత్త్వములవరుస సంఖ్యయు తెలుపబడు

చున్నదనియు వీరందరు. ఇందులకు శ్రీ విష్ణు పురాణమందీ ప్రమాణము గలదు.

శ్లో॥ నామరూపంచభూతానాం కృత్యానాంచప్రపంచనం
వేదశబ్దేభ్యఏవాదౌ దేవాదీనాంచకారసః॥

దేవాదులయొక్కయు సమస్త భూతముల యొక్కయు నామరూపములను కృత్యములను వేదశబ్దముల నుండియే భగవంతుడు గలుగ జేసెను.

శ్లో॥ భూతానిచకవర్గేణ చవర్గేణేంద్రియాణిచ।
టవర్గేణ తవర్గేణ జ్ఞానగంధాదయస్తథా॥
మనః పకారేణోక్తం స్యాత్ ఫకారేణత్వహంకృతిః।
బకారేణ భకారేణ మహాన్ ప్రకృతిరుచ్యతే॥
ఆత్మాయకారేణ పంచవింశః ప్రకీర్తితః॥

అనగా ॥

క,ఖ,గ,ఘ,జ, పంచభూతములు 1-2-3-4-5.

చ,ఛ,జ,ఝ,ఞ, పంచకర్మేంద్రియములు 6-7-8-9-10.

ట,ఠ,డ,ఢ,ణ, పంచజ్ఞానేంద్రియములు 11-12-13-14-15.

త,థ,ద,ధ,న, గంధాది పంచవిషయములు 16-17-18-19-20.

ప. మనస్సు	21	భ. మూలప్రకృతి	24
ఫ. అహంకారము	22	మ జీవుడు	25
బ. మహత్తత్వము	23	య కాలము	26
		ర పరమాత్మ	27

రిట్ క్షయే. అనుధాతువువలన నుత్పన్నమైన "ర" అను నక్షరము సంసారబంధమును క్షయింప జేయు సర్వేశ్వరుని దెల్పుచున్నది.

శ్రీరామచంద్రుడు సీతాదేవితో తనకుగల నిత్యసంబంధము నీ విధముగా దెలిపెను.

శ్లో॥ అనన్యా హిమయాసీతా భాస్కరేణయథాప్రభా॥

సూర్యునితో కాంతివలె సీతనాతో యవినాభావసంబంధము గలదై యున్నది.

ఈ విషయమునే సీతాదేవిగూడ యిటుల దెల్పెను.

శ్లో॥ అనన్యారాఘవేణాహం భాస్కరేణయథాప్రభా॥

సూర్యునితో కాంతివలెనేను శ్రీరామచంద్రునితో నవినాభావసంబంధముగల దానను. ఈ వాక్యములచే శ్రీరామచంద్రుడు సీతతో గూడు కొనియే రక్షకుడగుచున్నాడు. సీతసాన్నిధ్యమున లేనిచో శిక్షకుడగుచున్నాడు. ఈ విషయము శ్రీమద్రామాయణముననే గాన్పించునుచూడుడు శ్రీరామచంద్రుడు సీతసన్నిధి లేనపుడే తాటకిని వధించెను. సుబాహుని సంహరించెను. మారీచుని గొట్టెను.

మారీచుని జంపునపుడుగూడ సీత దగ్గరలేదు. అతని జంపుటకొరకె సీతను వదలి దూరమునకు బోయెనేమో. ఖరదూషణాదులయు రావణాదులయు వధయుగూడ సీత దగ్గరలేనపుడే జరిగెను. సీతసన్నిధి యుండుండుటచే మహాదోషియగు కాకాసురుడు బ్రతికెను. గాన సీతా విశిష్టుడగు రాముడే ధ్యేయుడు రక్షకుడు అని తెలుచున్నది. సీత శ్రీ మహాలక్ష్మియేగదా! రాముడు సృష్టిస్థితిలయ కారకుడనుట నిదివరకే నిరూపించి యున్నాము.

శ్లో॥ శుభేక్షణో రామోవిరామః (విష్ణుసహస్రనామము)
శుభేక్షణుడనగా స ఐక్షతబహుస్యాం ప్రజాయేయేతి॥

ఇత్యాద్యుపనిషత్సిద్ధసృష్టికర్తయని యర్థము. దీనివలన రకారముచే జగత్కారణుడును సర్వరక్షకుడును సర్వపాపక్షయకరుడునగు పరమాత్మ తెలుపబడుచున్నాడు.

"రముక్రీడాయాం"అను ధాత్వర్థముచే రాముడనగా క్రీడించువాడని యర్థము. ఆక్రీడనము లోక సృష్ట్యాదిరూపమేగదా! "లోకవత్తు లీలాకైవల్యం"అను బ్రహ్మసూత్రభాష్యమున కేవలయా లీలయాసృష్ట్యారంభ ప్రయోజనత్వం సంభవతీ

త్యర్థః. "లోకవత్" యథారాజ్ఞేకందు కాద్యారంభే అని వ్రాయబడినది. మహారాజు బంతులు మొదలగు వానితో నాడు నటులనే యవాప్త సమస్త కాముడగు భగవంతుడీలోక సృష్ట్యాదులతో క్రీడించుచున్నాడు. సృష్టించిన దానికి స్థితిలేనిదే క్రీడించుట సంభవింపదుగాన సృష్టి స్థితులకధిపతి శ్రీరామచంద్రుడే యని సంభవించినది. ఇక రామశబ్దమునకు విరామమను నర్థము గలదు. విరమించువాడనగా సంహరించువాడని యర్థము. దీనివలన లయకారణత్వము సిద్ధించినది.

శ్లో॥ సక్తైర్దాస్యముపాగతః ॥ (లక్ష్మణవాక్యము)

శ్లో॥ దాసోహం కోసలేంద్రస్య ॥ (హనుమద్వాక్యము)

ఈ వాక్యములచే ప్రణవమందలి లుప్తచతుర్థ్యర్థమగు భగవచ్ఛేషత్వము సిద్ధించుచున్నది. ఈ విధముగ కారణత్వము రక్షకత్వము. లక్ష్మీ నిత్యసంబంధము శ్రీరామచంద్రునకు గలవని "ర" కారమువలన దెలియుచున్నది.

ఇక ప్రణవమున ఉకారము లక్ష్మీవాచకమనియు, లేక జీవపరమాత్మలకున్న యనన్యార్హ సంబంధమును దెలుపునదనియు గద యందురు. అటులనే రామశబ్దమందలి "ఆ" కారముగూడ లక్ష్మీవాచకమైనదియు జీవపరమాత్మలకుగల యనన్యార్హ సంబంధమును దెల్పునదియు నగుచున్నది. ఎట్లులనగా "అ" కారమునకు విష్ణు వర్థము. దానికి స్త్రీ వాచకమగు "ఆ" కారమునకు లక్ష్మియర్థము. సీతలక్ష్మియను తీరి మిగిదా!

ఇచట శంకవిషయమును గమనింపవలెను. నారాయణస్యభార్యా "నారాయణీ" శంకరస్య భార్యా "శాంకరీ" యనునటుల "అ"స్యభార్యా "ఈ" అనిగానలయునుగాని "ఆ" అనియగుటకు వీలుగాదే? యన్నచో భార్యయను నర్థమున మాత్రమున్నే యగునుగాని సమాన స్వరూప స్వభావాదులను దెల్పునపుడు "ఆ" యనియే యగును. ఈశునిభార్యయను నర్థమున "ఈశానీ" యనియైనను. ఈశత్వము మొదలగు సమాన ధర్మములు గలదను నర్థమున "ఈశానా" అగును.

ఉదా॥ అస్యేశానా జగతోవిష్ణుపత్నీ ॥ శ్రుతి॥

శ్లో॥ ఈశానాం జగతోఽస్య వేంకటపతేః ॥

శ్లో॥ అస్యేశానాత్వమసి జగతః ॥

ఇట్టి ప్రయోగములు చాలగలవుగాన "ఆ" యనునది "అ"కార స్త్రీలింగ రూపమనుటకు సందియము లేదు.

ఇచట ప్రతిభాసించు నర్థవిశేషము లేమనగా! "అవ" అను ధాతువునకు 1 రక్షణ. 2 గతి, 3 హింస. అను మూడు ప్రధానార్థములుగలవు. దీనివలన.

1. "అ" జగద్రక్షకుడు.
2. "అ" సర్వజ్ఞుడు, సత్యసంకల్పుడు "యేగత్యర్థాః, తేబుధ్యర్థాః" గతియనగా బుద్ధియని యర్థము.
3- "అ" స్వాశ్రితదోషములను హింసించువాడు.

1- ఆ జగద్రక్షకురాలు. సీతోపనిషత్తు.

శ్లో॥ శ్రీరామసాన్నిధ్యవశాత్ జగదానందకారిణీ ॥
ఉత్పత్తిస్థితిసంహార కారిణీ సర్వదేహినామ్ ॥

2- "ఆ" సర్వజ్ఞురాలు సత్యసంకల్పురాలు.

శ్లో॥ ప్రశాంతిం శ్రియమారోగ్యంచ శృణ్వంతిం శృణ్వతీమపి ॥

3- స్వాశ్రితదోషములను హింసించునది.

శ్లో॥ ప్రణాశయిత్రీం పాపానాం దోషాణాం ॥

సమస్త దోషములను హింసించుచున్నది.

దీనివలన "ఆకారమునకు" లక్ష్మ్యపరావతారమగు సీత యర్థమని తేలుచున్నది.

శ్లో॥ అనన్యారాఘవేణాహమ్ ॥

ఇత్యాదులచే అనన్యార్హత్వముగూడ సిద్ధించుచున్నది.

ఇక ప్రణవమునకు చివరియక్షరము "మ" కారము రామశబ్దమునందలి చివరియక్షరమును మకారమే. ఈ రెండు మకారములకు నొకటియే యర్థము.

శ్లో॥ [illegible] ॥

ఇరువదియైదవదగు మకారముచే నిరువదియైదవతత్త్వమగు జీవుడు చెప్పబడును.

"మను" [illegible] "మన్యతే" అను ధాతువునుండి [illegible] "మ" శబ్దము జ్ఞానగుణకుడు "జ్ఞానస్వరూపుడు" [illegible] యం [illegible] "[illegible]" అని [illegible] [illegible]. ఇది ధాత్వాదిశబ్దములవలన సమర్థింపబడును [illegible] యున్నది.

ప్రణవమునకు, రామశబ్దమునకు నర్థైక్యమున్నను ఈ రెంటికిని కొన్ని ముఖ్యభేదములు గలవు.

1- ప్రణవోపాసనకు హీనజాతులస్త్రీలుగారు గాని రామనామోచ్చారణమునకు [illegible] నర్హులే.

2- ప్రణవవాచ్యుని యోగదృష్టిలో జూచినవారు, తెలిసినవారును లేరు [illegible] యతీంద్రియుడు శ్రీరామచంద్రుడు [illegible] త్రేతాకాలమున నీ [illegible] ప్రత్యక్షదర్శనము దర్శనమొసగెను.

శ్లో॥ [illegible] ।
[illegible] ॥

పరస్వరూపమెవ్వరికిని తెలియదు. అవతార రూపమందరిచే సేవింపబడును అని శ్రీవిష్ణుపురాణమున చెప్పబడినది.

3- మరియు ప్రణవార్థమును సర్వజనసంవిదితము జేయుటకే భగవంతుడు శ్రీరామావతార మెత్తెను.

భగవద్గీతలో భగవదవతార ప్రయోజనమును జెప్పెను.

శ్లో॥ పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం।
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥

ఈ శ్లోకభాష్యమున "క్షీణస్య వైదిక ధర్మస్య మదారాధన రూపస్య, ఆరాధ్యస్వరూప ప్రదర్శనేన స్థాపనాయ చ దేవ మనుష్యాది రూపేణ యుగే యుగే సంభవామి. నా యారాధనరూపమగు ధర్మము నశించునపుడు ఆరాధ్యుడనగు నన్ను జూపి యా ధర్మమును నిలబెట్టుటకై ప్రతి యుగమున నవతరించుచునని భగవానుడు జెప్పెను.

ఈ [illegible] వ్యాసాదులద్వారా తెలియించినను, ఆరాధ్యస్వరూప ప్రదర్శనమునకై తానే స్వయముగ రావలెనుగదా? అందువలననే ప్రణవవాచ్యుడగు శ్రీరామచంద్రుడు.

శ్లో॥ రూపౌదార్యగుణైః పుంసాం దృష్టిచిత్తాపహారిణమ్ ॥

అనునటుల నతిసుందరమూర్తియై యవతరించెను. మహర్షులుగూడ నా దివ్యమంగళవిగ్రహమును నాలింగనము జేసికొనగోరిరి. శాస్త్రీయానుష్ఠానమునకై యవతరించిన శ్రీరామచంద్రుడు [illegible] దేశకాల ప్రకృతివిరుద్ధముగ నుండునని నేను ద్వాపరయుగమున శ్రీకృష్ణావతార మెత్తెదను అపుడు మీరు గోపికలై యవతరించి యాలింగనము జేసికొందురు గాకయని మునులకు వరమిచ్చెను అప్పుడు మునులంతవరకు ధారణకై మాకు ప్రణవస్వరూపమును జూపుమని ప్రార్థించిరి జూపెను శ్రీరాముడు.

శ్లో॥ అగ్రతః ప్రయయౌ రామః మధ్యే సీతా సుమధ్యమా।
పృష్ఠతస్తు ధనుష్పాణిః లక్ష్మణోఽనుజగామ హ ॥

అనునటుల ముందు తానును, మధ్యయందు సీతయు, సీతవెనుక ధనుర్ధారియగు లక్ష్మణుడు నుండునటుల నేర్పరచినడచెను. అప్పుడు మునులు ప్రణవమున మొదటి యక్షరమునకు (అకారము

నకు) రాముడర్థమనియు, మధ్యమాక్షరమగు నుకారమునకు పురుషకార భూతురాలగు సీత యర్థమనియు చివరియక్షరమగు మకారమునకు గుణకృతదాసుడై "ప్రణవోధనుః" అను ప్రమాణము చెప్పిన ప్రణవార్థోపాసకుడగు జీవుడర్థమనియు దెలిసికొని. ఆశుభస్వరూపమునే తమ యుపాసనకు శుభాశ్రయముగ ధరించి తరించిరి. ఈ దివ్యస్వరూపమును స్మృతిపథమున ధరించిన వాల్మీకిమహర్షి "హా"అని గొప్పయాశ్చర్యము గలవాడయ్యెను.

ఇచట నొకవిచిత్రార్థము ద్యోతకమగుచున్నది. ప్రణవములోని మకారము సాల్మాత్రము రామశబ్దములోని "మకారము పూర్ణాక్షరము" అందువలన ప్రణవోపాసనవలన గలుగు శేషత్వస్వరూపము కంటె రామ మంత్రోపాసనవలనగల్గు శేషత్వస్వరూపమే సంపూర్ణమై ప్రకాశించునని తోచును. ఈవిధముగ రామనామము ప్రణవసమానమనియు, ప్రణవవాచ్యుడగు పరమాత్మయే రామశబ్దవాచ్యుడనియు ప్రణవమునందుగల మహిమాతిశయము రామనామమందు గలదనియు దెలియుచున్నది.

(35) వేదాంతజగమున తైత్తిరీయకారణ్యకమున నారాయణాను వాకమృక్షమున బూసినపూవు వంతిపుష్పము. దీనియందు "నారాయణ పరంబ్రహ్మ తత్త్వం నారాయణః పరః" అని నారాయణుడే పరతత్త్వమని నిర్ణయము జేయబడినది. ప్రణవార్థమును వివరించునదియే నారాయణ శబ్దము గానసే ముముక్షువులకును సన్యాసులకును నా రా య ణ మం త్ర మొక్కటియే శరణ్యముగ విధింపబడినది. అట్టి నారాయణ మంత్రార్థమునుగూడ రామ నామము వివరించుచున్నది.

నారాః, అయనం = నారాయణః.

రా = మః = రామః.

ఈ రెండు శబ్దములకును రిజ్ క్షయే అను ధాతువే ఉత్పత్తిస్థానము "ర" అనగా క్షయించునదియని యర్థము. "నర" యనగా క్షయములేనిదని యర్థము. దీనికి సమూహార్థమున అణ్ ప్రత్యయము ఆదివృద్ధిగల్గి "నారః"అను రూపమేర్పడెను. దాని బహువచన రూపము "నారాః"అనునది దీనికి నిత్యవస్తు సమూహమర్థము. అటులనే "ర" అనుదానికి నిషేధార్థమున "అ" అనునుపసర్గను జేర్పగా "రా" అగుచున్నది. దీనికి నిత్యవస్తుసమూహమే యర్థము అవియేవనగా, జ్ఞానానందామలత్వాది భగవత్స్వరూప నిరూపక ధర్మములును జ్ఞానశక్త్యాది నిరూపితస్వరూప ధర్మములును కాంతిసౌకుమార్యాది విశిష్టదివ్య మంగళ విగ్రహమున్ను కిరీటమకుటాది దివ్యాభరణములున్ను శంఖచక్రాది దివ్యాయుధములును. శ్రీభూనీళాదిదేవి మారులును, అనంత గరుడ విష్వక్సేనాది నిత్యసూరులును ఛత్రచామరాదులును. చండప్రచండాద ద్వారపాలకులును. కుముదకుముదాక్షాది గణాధిపతులును. ముక్తులును. నిత్యవిభూతియు గుణత్రయ విశిష్టమూలప్రకృతియు, బద్ధజీవులు. కాలము మహదాది వికారములును. అఖిలాండములును. అండాంతర్గతములగు పదార్థములును. అయియున్నవి. "అయనం" అనగా నాశ్రయమని యర్థము. "మ" అనునది కూడ నీశ్వరవాచకముగా నవాశ్రయమనియే యర్థము.

శ్లో॥ రాశబ్దో విశ్వవచనో మశ్చాపీశ్వరవాచకః।
విశ్వాధీనేశ్వరో యోహి తేనరామః ప్రకీర్తితః॥

లేక "మః" జీవులకొరకని యర్థము, అప్పుడు "రా" అనగా శాల, స్థానమనియర్థము. అనగా జీవకోటి కాధారమైన వాడని సిద్ధించునుగాన

నారాయణ శబ్దార్థమునే రామశబ్దము గూడ గలిగియున్నదన వచ్చును.

(26) విష్ణు దేవతాక మంత్రములలో నారాయణాష్టాక్షరి ప్రధానము. శివదేవతాకములలో శివ పంచాక్షరి ప్రధానము.

"ఓం నమోనారాయణాయ" అష్టాక్షరి.

"ఓం నమశ్శివాయ" పంచాక్షరి.

మంత్రములనగా సంపుటీకృత బీజాక్షరములు

ఈ సంపుటిలో నేదితగ్గినను ఆ మంత్రప్రభావమే మారును. ప్రతిమంత్రమందును ప్రాణబీజమనునది యుండును. ఆ బీజప్రభావము వలననే యా మంత్రము ప్రకాశించును. ఆ బీజములేని మంత్రము ప్రాణహీనమువలె పరిత్యాజ్యమగును. అట్టివాని దర్శనస్పర్శన శ్రవణమన నాదులు పనికిరావు. ప్రత్యుత ప్రత్యవాయజనకములగును. నారాయణాష్టాక్షరిలో "రా" అనునది ప్రాణబీజము అదిలేనిచో నామంత్రము "నాయనాయ" అనగా మోక్షమునకుగాదను విపరీతార్థము నిచ్చును. అటులనే శివపంచాక్షరిలో 'మః' అనునది ప్రాణము. అదిలేనిచో నా మంత్రము "నశివాయ" అమంగళము కొరకను విపరీతార్థము నిచ్చును. గాన నీ రెండు మంత్రములలోని ప్రాణబీజములనేరి దేవాదిదేవునకు "రామ" అను నామకరణము జేయబడెను.

(27) రామయను నామమునందలి రెండక్షరములకును పరస్పరము విచిత్రమగు ఆకర్షణశక్తి గలదు. దీనినిగురించి శ్రీమద్రామాయణమున నొకకథగలదు. నలుడు శ్రీరాముని వానరసేనలో శిల్పకళాధిపతి. ఇతడు విశ్వకర్మ అంశ సంభూతుడు. నీటిమీదవేసిన రాయి మునుగక తేలునట్లాతనికి వరముగలదు. ఆతడు రామాజ్ఞచే సముద్రమున సేతునిర్మాణమునకై రాళ్ళను వేయుచుండెను, అపుడు రాళ్లు బెండువలె తేలి ఒకచోనిలువక అటునిటుపోవుచుండెను. అపుడు హనుమంతుడాతనికి రామమంత్రము నుపదేశింపగా నాతడొకరాతిపై "రా"ను మరియొక రాతిపై "మా"ను వ్రాయగా నా రెండు రాళ్ళను పరస్పరాకర్షణగలవై కలుసుకుపోయెడివట దీనివలన నీ రెండక్షరములకును నద్భుతమైన యాకర్షణశక్తిగలదని తేలుచున్నది.

(28) "ర" అనునదగ్నిబీజము, "మ" అనునది లక్ష్మీబీజము. "శ్రియమిచ్ఛేద్హుతాశనాత్" అని యున్నదిగాన రామనామ జపముచే లక్ష్మీపురుషకార కటాక్షములచే సమస్త సంపదలు సంతానాదులు కలుగగలవు.

(29) శ్రీరామమంత్రమునకు 'రాం' ముఖ్యబీజము ఇది దీర్ఘాయుః ప్రదమని మంత్రశాస్త్రమున గలదు.

(30) "ర" అగ్నిబీజముగాన దానిని జపించుటచే మనపాపములన్నియు దహింపబడి తద్వాసనారుచులు బయటికిపోవును. మకారము బయటకు బోయిన నా పాపవాసనలు మరల లోపలకు రాకుండునటుల పెదవులను కవాటబంధనము జేయును.

శ్లో॥ రేఫోచ్చారణమాత్రేణ బహిర్నిర్యాంతిపాతకాః।
పునః ప్రవేశభీత్యాచ మకారస్తుకవాటవత్ ॥

అని యిట్లు శాస్త్రము జెప్పుచున్నది.

(31) "ర" అగ్నిబీజమగుటచేత జపము శత్రునాశకరమగుచున్నది. లక్ష్మీబీజమగు మకారము దాని వెంటనంటియుండి వీలగునంతవరకు శత్రువులను గూడ భగవదాశ్రితులుగ జేయును.

శ్లో॥ మకారస్యఋషిర్భర్గః ఛందోనుష్టుప్ప్రకీర్తితః।
రమాబీజమితిఖ్యాతం ధనదంచజయప్రదమ్॥

అనుశాస్త్రప్రమాణముచే ఆశ్రితులకు ధనమును జయమును గూర్చును. విభీషణుడు, కాకాసురుడు మొదలగువారు బాగుపడలేదా! ఇది తనమాటవినక భగవద్విముఖులగు వారిని నశింపజేయును. రావణాదులు సీతోపదేశమును వినకనేగదా నశించిరి.

(32) రామునికంటెను రామనామమె గొప్పదనుటకు శ్రీమద్రామాయణమున నొకవిచిత్రమగు కథగలదు. వనవాసమున సీతకు దాహము వేయగా పాతాళగంగకై రాముడు భూమిలోనికొక బాణమును వదలెను. నియోగింపబడిన రామబాణములు తమపని పూర్తిజేసికొనివచ్చి మరల రాముని యమ్ములపొదిలో జేరుట యాచారము. అటుల నాబాణము భూమిని బ్రద్దలుజేసి పాతాళగంగను పైకి జిమ్మునటుల జేసెను. ఆ బాణమున కొకకప్ప గ్రుచ్చబడి యుండుటచూచి రాముడు జాలిజెంది నీ వెవ్వరవని యడిగెను. అప్పుడాకప్ప స్వామీ నేనొక మహర్షిని శాపవశమున కప్పనైతిని. పూర్వజన్మమున నేను శ్రీరామమంత్రోపాసకుడను. ఆ వాసనచే నీజన్మమున గూడ శ్రీరామనామస్మరణం చేయుచుంటిని. "రామా" అని మంత్రార్థస్వామివగు నిన్ను ఉచ్చరించుటచే నా దుఃఖములన్నియు తొలగి శాశ్వతానందము గల్గునని తలంచితిని గాని నీ సాన్నిధ్యమున నాకీ బాణమువలన బాధయేగాని యానందము లేదు. ఇదివరలో నీనామస్మరణ జేయునపుడు కష్టములేని సుఖానందములనే [illegible]తినిగాన నీ [illegible] నీ నామమే సౌఖ్య[illegible] అని చెప్పెను.

(32) సాంఖ్యశాస్త్రప్రకారము రామశబ్దమునకు విచిత్రార్థముగలదు. సాంఖ్యమనగా సంఖ్యను ప్రధానముగా జేసికొని తెలుపబడు శాస్త్రమనియర్థము.

కాదినవ :– "క" మొదలు (1) క, (2) ఖ, (3) గ, (4) ఘ, (5) ఙ, (6) చ, (7) ఛ, (8) జ, (9) ఝ.

టాదినవ :– (1) ట, (2) ఠ, (3) డ, (4) ఢ, (5) ణ, (6) త, (7) థ, (8) ద, (9) ధ.

పాదిపంచ :– (1) ప, (2) ఫ, (3) బ, (4) భ, (5) మ.

యాద్యష్ట :– (1) య, (2) ర, (3) ల, (4) వ, (5) శ, (6) ష, (7) స, (8) హ.

ఈ యక్షరములను చెప్పవలసినచోట నీయంకెలను యీ అంకెలను చెప్పవలసినచోట యక్షరములను చెప్పవచ్చునని సాంఖ్యసిద్ధాంతము ఇందు [illegible] భేదములేదు. వేదాంత మంత్రశాస్త్రములందు సాంఖ్యశాస్త్రవినియోగ మధికముగ గలదు.

శ్లో॥ రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే।

అని [illegible] గలదు. దానికి [illegible] పరమాత్మను [illegible] జన్మ [illegible] అని [illegible] నవను [illegible] శరీరము, హృదయము అని యర్థములుగలవు.

"ఆత్మానం రథినం విద్ధి, శరీరం రథమేవతు, అని కఠోపనిషత్తులో భగవంతుని జేరుటకు శరీరమే రథమని తెలుపబడెను.

ఇట్టి శరీరాంతర్గతుడైన అంతర్యామి రూపమున పరాత్పరుని దర్శించుటచే నుపాసకుడు

జన్మరహితుడు గాగలడని తెలుపబడినది. ఈ వేదాంతార్థమునే సాంఖ్యపద్ధతిగూడ తెల్పుచున్నది.

"ర"అనగా '2' (కాద్యష్టకమున రెండవది)
"థ"అనగా '7' (టాదినవకమున నేడవది) } రథ—27

రథస్తం ఇరువదియేడవ సంఖ్యాబోధ్యమగు తత్త్వము అనగా పరమాత్మయని యర్థము. ఇట్టి పరమాత్మను దర్శించువానికి పునర్జన్మ లేదు.

"భిద్యతే హృదయగ్రంథిః ఛిద్యంతే సర్వసంశయాః ।
క్షీయంతే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే" ॥

హృదయాంతర్గతుడగు పరమాత్మను సందర్శించుటచే హృదయగ్రంధులు వీడును. సమస్త సంశయములు నశించును. సర్వకర్మలు నశించును. అని యుపనిషత్తులు చెప్పుచున్నవిగదా!

"శరీరమాద్యం ఖలుధర్మసాధనమ్" అని ఇట్టి ఆధ్యాత్మికాలౌకికపురుషార్థమునకు గూడ లౌకిక శరీరము సాధనమగుటచే వేదాంతార్థోపదేశమునను లౌకిక బాహ్యార్థములు దానిని బోధించు ననుష్ఠానములు నావశ్యకములై యున్నవి. అందువలననే దేవాలయములు ఆరాధనలు రథోత్సవాద్యుత్సవాచరణములు నేర్పడియున్నవి.

అటులనే యిచట రామ అనుశబ్దమునకు రా. 2మ. 5. 25 అని తెలియుచున్నది. 25 అనగా "మమైవాంశో జీవలోకే జీవభూతః" అనునట్లు భగవచ్ఛరీరభూతమగు జీవాత్మతత్త్వము సూచితమగుచున్నది. గాని యాథాత్మ్య జ్ఞానమే పరమాత్మ సాక్షాత్కారమునకు సాధనము.

"తందుర్దర్శంగూఢమనుప్రవిష్టం
గుహాహితం గహ్వరేష్ఠం పురాణం
అధ్యాత్మయోగాధిగమేన దేవం
మత్వాధీరోహర్షశోకౌ జహాతి"

అను కఠోపనిషద్వాక్యము ననుసరించియు ఆత్మ యాథాత్మ్య సాక్షాత్కారమే భగవత్సాక్షాత్కారమునకు ద్వారము. అనగా సాధనమని యర్థము.

దీనినిబట్టి చూచినచో రామనామ స్మరణమే భగవత్సాక్షాత్కార ప్రాప్తులకు సాధనమని తెలుచున్నది.

మరియు నీ రెండు, ఐదు. అనునంకెలను గలపినచో 2-5=7 ఏడగును. దీనిచే నేడవదగు నదితి దైవత్యమగు పునర్వసునందు ఊర్ధ్వలోక సప్తకము నధోలోక సప్తకమును సప్తవ్యాహృతులచే వ్యాపించియుండు విరాట్పురుషుడే, ఏడవయవతారమగు శ్రీరాముడుగ నవతరించెననియు, ఇట్టి భగవంతుని గాథను వాల్మీకిమహర్షి సప్తకాండములుగల శ్రీమద్రామాయణముగ రచించెననియు ఈతడే సప్తప్రాకారశోభితమగు శ్రీరంగమున శ్రీరంగనాథుడై యిప్పటికినీ వెలుగొందుచున్నాడనియు మరియు నక్షరసమామ్నాయమున అ[1] ఇ[2] ఉ[3] ణ్. ఋ ఌ[5] క్. ఏ[6] ఓ[7] ఙ్ అను క్రమములో నేడవదగు నోంకారమును దెల్పుచు రామశబ్దము ప్రణవార్థకము, ప్రణవస్వరూపము ప్రణవశక్తికమునని తెలుపుచున్నది.

ఇక నీ రెండంకెలను గుణకము జేసితిమా. 2-5=10 యగును. దీనిచే దశకంఠుని జంపుటకై దశరథసూనుడై రాముడవతరించె ననియు అవ తారకారణులగు వీరిలో దశరథునకు రెంటిని అనగా నిహపరములను భ క్తిముక్తులను ఇచ్చి నాడనియు రావణునకు ఐదును. అనగా పంచ త్వమును (మరణము) ఇచ్చెననియు సూచితమగు చున్నది.

సాధారణముగా గ్రహించినచో రామ అను దానికి 25 అనియు, "అంకానాం వామతోగతిః" అను న్యాయానుసారము గ్రహించినచో 52 ను, అగును. 25 నకు 27 కలపినచో 52 వచ్చును. అనగా 'ర'కార మిరువదియేడవ యక్షరముగాన నది యిరువదియేడవ తత్వమగు పరమాత్మను, 25 అనగా మకారము యిరువదియైదవ తత్వమగు జీవాత్మను సూచించును. ఈ రెంటికలయికచేతనే "అనేనజీవేనాత్మనాను ప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి" అను న్యాయమున ఈ జగత్తునకు నామరూపములు కలుగుచున్నవి. గాన రామ నామముచేతనే సృష్టిజరుగు చున్నదనియు, దాని యుపాసనచేతనే ముక్తికల్గుననియు సూచింపబడు చున్నది.

"యతోవాచో నివర్తంతే అప్రాప్యమన సాసహ" అని అవాఙ్మానస గోచరుడగు నాపర మాత్మ నామమహిమను తలచుటకైనను మనకు శక్తిగలదా?

శ్లో॥ యస్యమహిమార్ణవశీకరాణుః శక్యోనమాతుమపి శర్వపితామహాద్యైః॥

భగవంతుని మహిమ సముద్రమువంటిది. అందులోని చిన్నతుంపరనైనను బ్రహ్మరుద్రా దులేవర్ణించజాలరనిన మనమా మహిమనెరుంగ నెంతవారము.

మరియు నామ మహిమను.

శ్లో॥ యస్యాస్తేమహిమానమాత్మనఇవ।
త్వద్వల్లభోపి ప్రభుర్నాలం మాతుమియత్తయా॥

అనునటుల నా సర్వేశ్వరుడే వర్ణింపనేరడనిన నిక నితరులగతి నడుగవలెనా! ఐనను మనశక్తియుక్తుల ననుసరించి యీ రామనామ మహోదధియందలి రేణుమాత్రమునైన ననుభ వించుటకు నవకాశమిచ్చిన యీ శ్రీరామచంద్ర మూర్తికి ధన్యవాదము లర్పించుచు రామ రామ యనుచు రామనామస్మరణతో ముగింతము.

శ్రీ శ్రీ శ్రీ మంగళం మహత్.

విలేఖరి:- శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి.



ప్రచార విభాగము.

దుర్ముఖి-భాద్రపదము

సాలుచందా రు 1-4-0

బదరీనారాయణమున

ఇచ్చట శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘ యాజమాన్యమున రామానుజకూట నిర్మాణము జరుగుచున్నది సాధ్యమైనంతవరకు 16 గదులు పూర్తిచేయించవలెనని మనఅధ్యక్ష కార్యదర్శులు కృషిసలుపుచున్నారు.

ఇచ్చట శ్రీ త్రిదండి రామానుజపాదుకా జీయర్ స్వామిచే నెలకొల్పబడిన పాఠశాల సత్సంగములు చక్కగా నిర్వహింపబడుచున్నది. ఉదయము శ్రీ శ్రీ శ్రీ త్రిదండి సంపత్కుమార యతిరాజ జీయర్ స్వామివారి శ్రీభాష్యకాలక్షేపము. మధ్యాహ్నము నేపాల్ విద్యార్థుల యతీంద్రమత దీపికాపాఠము. శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామానుజపాదుకా జీయర్ స్వామివారి భగవద్విషయ కాలక్షేపమున్ను సాయంకాలం శ్రీమద్రామాయణ, గీతాకాలక్షేపములను శ్రీమాన్ కే. కం. గోపాలాచార్యస్వామిగారు నిర్విఘ్నముగా జరిగించుచున్నారు.

తపస్సంపన్నులగు సాధుపుంగవులీ గోష్ఠిలో శ్రద్ధతో పాల్గొనుచున్నారు. శ్రీ శ్రీ శ్రీ శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారు తమ చాతుర్మాస్యదీక్షను మంత్రదీక్షతో నిర్విఘ్నముగా సాగించుచున్నారు.

బదరీనాథుని సందర్శనమునకీ సంవత్సరం వచ్చినంతమంది యాత్రికులు ఇదివరకెప్పుడును రాలేదని యిచ్చటివారు తలంచుచున్నారు. ఇంతవరకు ఒకలక్షమందివచ్చి యుందురు. అంతవర్షములుగాని అంతచలిగానిలేక కాలమానము మిక్కిలి అనుకూలముగా నున్నది. శ్రీ అధ్యక్ష కార్యదర్శులు కార్తీకమాసమువరకు నచ్చటనేయుండి శక్యమైనంతవరకు రామానుకూటనిర్మాణమును పూర్తిచేయించిరాదలంచుచున్నారు.

ఇచ్చట ఒకనెలలోపుగనే హిమాలయమునవున్న నాలుగుజిల్లాల పండితసమావేశము నొక దానిని జరిపించవలెనని స్థానికసాధుపుంగవులు పండితప్రకాండులు ప్రయత్నించుచున్నారు.

ఆండాల్ తిరునక్షత్రము.

8-8-56 వ తేదీ బుధవారం శ్రీ ఆండాళ్ తిరునక్షత్రము బదరీధామమందలి శ్రీనివాసరామానుజకూటములో వేంచేసియున్న పెరుమాళ్ళ సన్నిధిలో అత్యంతవైభవముగా జరుపబడినది. ఉదయం గం. 8-0 లకు శ్రీ శ్రీ శ్రీ శ్రీమన్నారాయణ రామానుజజీయర్, శ్రీ శ్రీ శ్రీ సంపత్కుమార యతిరాజజీయర్, శ్రీ శ్రీ శ్రీ త్రిదండి వేదాన్తరామానుజ పాదుకాజీయర్, గోపాలాచార్యస్వామివార్లు ఉపనిషత్పారాయణము గావించుచు శ్రీ ఆండాళ్ తల్లికి అలంకార తిరుమంజనము సేవాకాలము అర్చనలు జరిపించిరి. సాయంకాలము గం. 6-30 లకు అర్చన ద్రావిడవేదాధ్యయనము భోగరాగాదులు తీర్థప్రసాద వినియోగములు జరుపబడినవి. సుమారు 50 మంది వైష్ణవులు పురుషులు స్త్రీలు వచ్చి సేవించి ఆనందించిరి.

శ్రీ బదరీనాథుని తిరునక్షత్రి మహోత్సవము.

10-8-56 వ తేదీ శుక్రవారం శ్రీ బదరీనాథుని తిరునక్షత్ర శుభదివసమగుటచే మన శ్రీ జీయర్ స్వామివారు మనసంఘముకు తరపున శ్రీబదరీనాథునకు కోవెలలో తిరుమంజనము అర్చనభోగములు జరిపించిరి. శ్రీలక్ష్మీసన్నిధిలోను క్షేత్రపాలదేవతాసాన్నిధ్యము నందునుకూడా అర్చనభోగాదులు జరిపించబడినవి. ఆ యా పరివారము శ్రీ వైష్ణవసాధు పుంగవులను శ్రీ బదరీశునికి నివేదింపబడిన లాడూప్రసాదమును యథోచితసన్మానములతో సత్కరించిరి.

బదరీ శ్రీ శ్రీనివాస పెరుమాళ్ళ బ్రహ్మోత్సవము.

10-8-56 వ తేదీ రాత్రి గం. 7 లకు శ్రీ జీయరుస్వాముల అధ్వర్యమున శ్రీ శ్రీనివాస రామానుజుల సన్నిధిలో 10 దినములు బ్రహ్మోత్సవమును జరిపించు సంకల్పముతో అంకురార్పణ జరుపబడినది. ఆనాడు శ్రీ పెరుమాళ్ళ సన్నిధిలో తిరుపల్లాండు ప్రబంధాధ్యయనము గావింపబడినది. ప్రతిదినము రాత్రి గం. 7 లకు మొదట ద్రావిడప్రబంధాధ్యయనము గావింపబడినది.

20 వ తేదీ చతుర్దశి సోమవారము శ్రీ శ్రీనివాసుల తిరునక్షత్రము మిక్కిలి వైభవముగా జరిగెను. ఉదయం ఉపనిషత్పారాయణతో శ్రీ పెరుమాళ్ళకు, తాయార్లకు, శ్రీ రామానుజులకు తిరుమంజనమున్ను సాయంకాలము ద్రావిడ ప్రబంధాధ్యయనము విశేషభోగనివేదన జరుపబడినది. ఈ ఉత్సవములోకూడా పెక్కుమంది ఉత్తరాది వైష్ణవులు పాల్గొనిరి. మరునాడు వైష్ణవులకు తదీయారాధన గావింపబడెను.

శ్రీ హయగ్రీవాయ నమః

సాంఘికవార్తలు

శ్రీ త్రిదండి జియ్యర్ స్వామివారి తిరునక్షత్ర మహోత్సవములు

శ్రీ వాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం.



శ్రావణశుద్ధ పౌర్ణిమనాడు తిరునక్షత్రము జరిపించుకొన్న శ్రీ త్రిదండి జీయర్ స్వామివారు.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారకసంఘ సంస్థాపకులగు శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జియ్యర్ స్వామివారి తిరునక్షత్రమహోత్సవము శ్రావణశుద్ధ పూర్ణిమనాడు. నడిగడ్డపాలెం శ్రీ వాసుదాసాశ్రమములో పరమవిలక్షణముగా జరిగెను.

ఈ మహోత్సవమునకు శ్రీవారి శిష్యులు పెక్కుర విచ్చేసిరి. ఉదయం శ్రీవారి ఛాయాచిత్రమునకున్ను, వారి శ్రీపాదుకలకున్ను పూజ గావింపబడెను. శ్రీ జియ్యర్ స్వామివారి అష్టోత్తర శతనామస్తోత్రమును శ్లోకరూపముగా రచించిన శ్రీమాన్ కవిరత్న గుదిమెళ్ళ రామానుజాచార్యులవారు స్వయముగా దగ్గరయుండి శ్రీవారి పూజావిధానమును సంతృప్తికరముగా చేయించిరి. కవిగారు శ్రీ జియ్యర్ స్వామివారి అష్టోత్తర శత నామస్తోత్ర శ్లోకములను అనుసంధానముచేసి పిదప శ్లోకార్థమును విశదీకరింపుచు మధ్య మధ్య శ్రీవారి అవతార ప్రయోజనమును, వారు నడిపిన మహాత్యాగ్యములను, వారి జ్ఞానానుష్ఠాన విశేషవైభవమును వివరించిరి. తదుపరి నామావళితో శ్రీవారి పాదుకలకు పుష్పపూజ గావింపబడెను. పూజానంతరము స్వాములకు సత్కారము జరిగెను. మధ్యాహ్నము విశేషభోగములతో పాయస భక్ష్యములతో చక్కని తదీయారాధన జరిగెను. ఈ ఆచార్య తిరునక్షత్ర మహోత్సవమునకు మండపేట, శ్రీరంగపురం, వలివేరు, బ్రాహ్మణకోడూరు. మున్నగు గ్రామములనుండి శ్రీవారి శిష్యులు విచ్చేసిరి. సాయంకాలము సమావేశమైన సభాగోష్ఠిలో కవిగారు శ్రీవారి జీవితచరిత్రలోని కొన్ని ఘట్టములను సభ్యులకిట్లు వినిపించిరి.

ఆచార్యనిష్ఠులగు సభ్యులారా ! స్వాగతము.

ఈ దినము సుప్రభాతము. ఆత్మసంబంధేం మనమందరము ఒకచోట సమావేశమగుటయే గొప్పవిశేషము. ఇచ్చట [illegible] కొరకు ? మనము దేహసంబంధులమా ! కాము. ఏలకొనగా. అష్టాక్షరీ మంత్రోపదేశమందిన వారిమగుటచే దేహాత్మభ్రాంతి మనకు నశించినది. ఈ పరస్పరశ్యమానమైన ప్రాకృతదేహ

మంతు పరమవిలక్షణమైన యాత్మయొకటున్నదనియు తదుజ్జీవన హేతుభూతమగు రహస్యత్రయము నాచార్య, అనుగ్రహించిరనియు తదాచార్య సంబంధరీత్యా మనమిచ్చట సమావేశమైతిమి. ఆచార్యవర్తియా, తరించుటలో అనుమానము లేదు.

శ్రీవారి జీవితచరిత్రలోని విశేషములను సేవింప నుపక్రమించినచో నదియొక మహాకావ్యము. ఈనాడు శ్రీవారి తిరునక్షత్ర మహోత్సవమగుటజేసి వారి గుణానుసంధానము శిష్యులకవశ్య ముపాదేయముగాన కించిన్మాత్రముగా ఆచార్యవైభము నెఱింగినంతవఱకు విన్నవించు చున్నాను.

శ్రీవారికి బాల్యాత్ప్రభృతి పరదుఃఖ దుఃఖిత్వమను గుణము ప్రధానముగా ప్రకృతిధర్మమై యున్నది. నిరుపేదలను జూచినవారి మనసు నీరగును. శ్రీవారు పూర్వాశ్రమములో నుండగా పాతగుడ్డలు సేకరించి స్వయముగా అతుకులన్నియు కుట్టి వస్త్రహీనులగు నిరుపేదలకు పంచిపెట్టెడువారు. బక్కచిక్కి, పాషాణహృదయుల చేతికత్తికెర గాబోవుచున్న గోవులను కాపాడి వాటిపోషణకు గడ్డిని ప్రోగుచేసి వీధులలో మేపుచుండెడివారు. గోపోషణనిధికి వీరుపడిన శ్రమను వాచామగోచరము. మురికిపేటలలోబడి మునిగితేలుచున్న నిమ్నజాతులకు ఆరోగ్యకరమైన గృహవసతులు కల్పించిరి.


బంగారము వంటి భరతఖండము పరుని చేతిలోబడి పాడగుచున్న దేశమును బాధతో విడుచేసిన నిష్కళంక నిస్స్వార్థ నిరుపమాన దేశసేవకు పాశ్చాత్యుల మొగములు తెల్లబడిపోయినవి.

స్వామివారు తమకు సహజ సిద్ధమైన పరోపకారగుణమును సంతానమునకుగూడ సంక్రమింప జేయుటకుగా కుమారులను డాక్టరులుగా తయారు చేయించిరి.

అనాహూతముగా అహర్నిశములు ఆగమాపేక్షింపక ఆసుపత్రిలోనున్న నిరుపేదలకు ఆరోగ్యసేవ చేయించవలెనని శ్రీవారి మనస్సంకల్పము.

ఇంతలో భగవత్ప్రేరణ ప్రారంభమైనది. పాతికేండ్లలోనే స్వామివారికి భార్యావియోగము సంక్రమించినది. భార్యావియోగానంతరము శ్రీవారు శిశువుల పోషణకుగా పడినబాధ పరమాత్మకే తెలియవలెను.

క్రమక్రమముగా శ్రీవారి చిత్తము ప్రాపంచిక సేవనుండి పారమార్థిక సేవకై మళ్ళినది.



శ్రీ ఖండలం స్వామివారు.
శ్రీ త్రిదండి జియ్యర్ స్వామివారికి, శ్రీ శె. కం. గోపాలాచార్య స్వామివారికి
పరమాచార్యులు.



శ్రీమాన్ ఉ. వే. న్యాయవేదాంత వాచస్పతి.
తె. కం. రామానుజాచార్య స్వామినారు.

శ్రీ త్రిదండి జియ్యర్ స్వామివారికి, శ్రీ తె. కం. గోపాలాచార్యులవారికి,
న్యాయవేదాంతము ననుగ్రహించిన ఆచార్యులు.

శ్రీవారికి "బహిఃప్రాణఇవాపరః" అన్నట్లు, ద్వితీయం హృదయ మన్నట్లు, బాల్యాత్ప్రభృతి సుస్నిగ్ధులగు శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యులవారు ప్రతికార్యమందు వాయువువెంట పరిమళమువలె బరువెత్తుచు చేదోడు వాదోడుగా నుండిరి. ఇదియే జననాంతర సౌహృదము.

"వ్యతిషజతి పదార్థానాంతరః కోపిహేతుః
న ఖలు బహిరుపాధీన్ ప్రీతయః సంశ్రయంతే"

తమ సర్వస్వభూతులగు శ్రీగోపాలాచార్యులవార సతీర్థ్యత్వముతో శ్రీవారు న్యాయవేదాంత వాచస్పతులగు శ్రీమాన్ తె. కం. రామానుజాచార్య స్వామివార నాశ్రయించి న్యాయవేదాంత విజ్ఞానము నార్జించిరి.



శ్రీ ఆచార్యసన్నిధిలో కార్యదర్శుల - శాస్త్రాభ్యాసము.

శ్రీవారు సంస్కృతములో వేదాంత విజ్ఞానమును సాధించిరిగాని సంప్రదాయ విజ్ఞానముగూడ సాధించవలెనని సంకల్పించిరి. ఉభయులుగా 40 దినములు కఠోరతపస్సు చేసిరి. మనస్వామివారు తమ మిత్రులగు శ్రీ గోపాలాచార్యుల వారితోగూడ 40 దినములు అగ్నిహోత్రులై కేవల క్షీరాహారులై కటిక నేల పవ్వళింపుచు జితేంద్రియులై, మౌనవ్రతమూని మహానియమానుష్ఠాన తత్పరులై "కృష్ణేతి మంగళం నామ" నుపాసించిరి.

అతిపుణ్య పరిశీలనము చేత ద్రావిడ వేదాంత విజ్ఞానమంతయు శ్రీవారలకు కరతలామలకమైనది.

అనాదికాలమునుండి గురువులకు శిష్యులకున్న సంబంధము శ్రీ రామానుజులు చూపినట్లు, ఆర్తమారులలో నున్న శ్రీవారికి, శ్రీగురువులకున్న గోపాలాచార్యులకు అనిర్వచనీయమైన స్నేహబంధమవ్యాపి పరమవిలక్షణముగా విరాజిల్లుచున్నది.

"ఏకం గురుకులం సుఖగమనం" అను ప్రమాణము, వీరికే చెల్లును.

ఇట్లుండ సంతతము సుస్థిరముగనుండి భగవద్భాగవతాచార్యుల నిర్హేతుక జాయమాన కటాక్షము: అమృత ప్రవాహమువలె వీరిపై ప్రసరించినది. పూర్వము యతిరాజులకు కూరేశులవలె నేటి మన యీ యతిరాజుల వారికిగూడ ఉద్దండ పండితులగు శ్రీమాన్ శే. కం. గోపాలాచార్య స్వామివారు చేదోడు వాదోడుగా నిలచియున్నారు.

ఒక నాడు, తమశరీరము, తమవిజ్ఞానము, తమసర్వస్వమును. మఠాభివృద్ధికై వినియోగింతుమని ప్రమాణంచేసిరి.

ఆహా! ఎవరి నెందులకు సృష్టించెనో!
ఎవనిచేత సేవని చేయించునో
ఆ శ్రియఃపతికే యెరుక.



మన కార్యదర్శుల శ్రీభాష్య ద్రవిడాగమ ప్రవచనం.

తదాది నేటివఱకు వీరు చేయుచున్న మతప్రచారము వాచామగోచరము.

1. శ్రీ విశిష్టాద్వైత పరిపాలక సంఘమును స్థాపించిరి. 2. శ్రీయతిరాజ సేవాకుటీశామండలి శాఖ నేర్పాటు చేసిరి. 3. యతిరాజ కషాశిబిరములు వేయించిరి. 4. ప్రాకృత దేవాలయములను దివ్యస్థలములుగ మార్చిరి.

5. ప్రతిమాసము పండితసభలను పెట్టించిరి. 6. భక్తినివేదనయను వేదాంతపత్రికను స్థాపించిరి. 7. ముద్రణాలయమును తెప్పించిరి. 8. సంప్రదాయ పుస్తకముల నచ్చొత్తించిరి. 9. మతాభివృద్ధికి గ్రంథములు రచించిరి. 10. భక్తిప్రపత్తులను ప్రచారము నొనరించిరి. 11. భగవద్గీతను ప్రశ్నోత్తరములుగా రచించి పరీక్షల నేర్పాటు చేసిరి. 12. భగవద్గీతకు ప్రతిప్రదార్థ టీకాతాత్పర్యమును రచించిరి 13. బ్రాహ్మణుల నేరమేమని ప్రశ్నించిరి. 14. దగ్యవనాలకు దర్శనమిప్పించిరి 15. వీధులలో విష్ణుసహస్రనామములను వేలగొంతులతో విన్పించిరి. 16. భజనల కౌగాజమని బజారులలో ప్రార్థించిరి. 17. అష్టాదశ రహస్యగ్రంథముల నాంధ్రీకరించిరి. 18. వృద్ధులయిన పండితులను ముంగుకు లాగిరి. 19. చక్రవాగపూజలకు శోభదెచ్చిరి. 20. ఏకాదశీ వ్రతమునకెన్నిక గల్పించిరి. 21. 108 సీతాకళ్యాణోత్సవములు చేయించిరి. 22. బ్రహ్మాండముగా పదునెనిమిది దినములు గీతాసంగీతోత్సవములు నిర్వహించిరి. 23. గీతామందిరమును స్థాపించిరి. 24. శ్రీ రామానుజ క్రతువును చేయించిరి. 25. భాష్యభగవద్విషయ పండితులకు బ్రహ్మోత్సవములు గావించిరి. 26. ప్రశాంత వాతావరణములో పరమనిభృతముగా విరాజిల్లుచున్న వాసుదాసాశ్రమములో వసతికల్పించిరి 27. ఇంతలో ఉన్నట్టులుండి శ్రీవారి చిత్తము బదరీ



మదరాసులో జరిగిన బ్రహ్మాండమైన పండితగోష్ఠికి స్వాగతమిచ్చుచున్న మనసంఘ కార్యదర్శులు.



శ్రీవారి ఆశ్రమస్వీకారం.

క్షేత్రమునకు మరలెను. అచ్చట 40 దినములు మన స్వామివారు అష్టాక్షరి నారిగర్భస్థానమున అత్యుత్సాహముతో ఆత్మశక్తిక అష్టాక్షరీ మంత్రమును తీవ్రదీక్షతో నుపాసించిరి. స్వామివారి తపోనిష్ఠకు బదరీనాథుడు ప్రసన్నుడైనాడు.

బదరీలో అష్టాక్షరీ క్రతువునకు ఆరంభించిరి. వెంటనే శ్రీవాన మామల జగద్గురు సీతసన్నిధిలో కాషాయత్రిదండములను స్వీకరించిరి.

అష్టాక్షరీ క్రతువునకు భిక్షాగామాత్ర మూపకరిమించినారు. వారు త్రొక్కని పల్లెలేదు. వారు సేవించని సన్నిధలేదు వారు కటాక్షించని మనుష్యుడు లేడు. 800 మంది పండితులను బదరీ క్షేత్రమునందు నిల్పి అష్టాక్షరీ జపదీక్ష నిప్పించిన అఘటితఘటనాసామర్థ్యము స్వామివారికే చెల్లును.



బదరీలో వేంచేసియున్న మనసంఘాధ్యక్ష కార్యదర్శులు.

32. పాశ్చాత్యులను గూడ బదరీ నాథుని సేవ నిప్పించవలెనని ప్రత్యేకముగా రైళ్ళు వేయించి రప్పించిన గమ్యగుణాళి.

33. బదరీలో భగవచ్ఛ్రీనివాస రామానుజులను [illegible].

34. [illegible] ఆగం [illegible] తమ బహిః ప్రాణభూతులను శ్రీగోపాలాచార్య స్వామి వారితో [illegible] ప్రతిష్ఠించుచే పల్లాంచు పల్లాంచుగా బదరీలో వేంచేసియున్నారు.

[illegible] మన [illegible] సుకృతి [illegible] తప్పరు.

శ్లో॥ శ్రీమన్నారాయణాచార్య
రామానుజయతిం భజే
యేన సంస్థాపితం భూయః
విశిష్టాద్వైత దర్శనం.

జై శ్రీ త్రిదండి జియ్యర్ స్వామిజీకి జై.

శ్లో॥ విశిష్టాద్వైత సిద్ధాంత
ప్రచారక విహారిణే
శ్రీమన్నారాయణాచార్య
యోగినే [illegible].

[illegible] ఘట్టమును కొంతకాలము చేసి [illegible] సమర్పించిరి.

సవరణ

బదరీ నారాయణమున ప్రస్తుతము మనము కట్టుచున్న భవనముగురించి స్థలమును గురించి లోగడ ఆషాఢ పత్రికలో ఉన్నగుండమున కెదురుగా అలకనంద కావలి [illegible] ప్రన సని పొరబాటుగా ప్రచురణ జరిగినది. ఆ పొరబాటును పాఠకులు [illegible] ప్రార్థన.

మందిర నిర్మాణస్థలము, అలకనందయొక్క పాతవం తెనను ఆనుకొనియున్న సమతల ప్రదేశములో మూర్తిమే. ఈ స్థలమున అంతగా చలిగాలి లేదు. మంచుభయము లేదు. నిర్బంధనములు లేవు. అన్నివిధముల నిది అనుకూలమైనది, పని సాగుచున్నది.

చా వ లి :— ఈ గ్రామములో శ్రీ యతిరాజ సేవామహిళా మండలివారు శ్రీ దాసరి శ్రీదేవమ్మగారి, భగవత్పూజా మందిరమున శ్రీ శ్రీ శ్రీ శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జియ్యర్ స్వామివారి తిరునక్షత్ర మహోత్సవమును. 23-8-56 వ తేది పూర్వాభాద్ర నక్షత్రమందు. అత్యంత భక్తి శ్రద్ధలలో మహావైభవముగా జరిపిరి.

ఆనాటి మహోత్సవమునకు సంఘకవిగారైన శ్రీమాన్ కవిరత్న గుదిమెళ్ళ రామానుజాచార్యుల వారిని, ఆహ్వానించిరి కవిగారు చావలి విచ్చేసి శ్రీవారి శిష్యులచే. శ్రీ జియ్యర్ స్వామివారి ఛాయాచిత్రమునకు, పాదుకల కున్ను, పూజ సత్కృస్తికరముగా చేయించిరి. కవిగారు ఉదయం పూజానంతరము శ్రీవారి చరిత్రలోని విశేషముల నుపన్యసించుచు మంత్రార్థమును విశదీకరించిరి. రాత్రి శిష్యాచార్య వైభవమును గురించియు పాదుకారాధనమును గురించియు వివరించుచు ఈ విషయములను సూచించు మాండవీ, శబరీ కావ్యములను కవిగారు కాలక్షేపము జేసిరి.

8-8-56 వ తేది శ్రీ ఆండాళ్ తిరునక్షత్రోత్సవమును గూడ ఈ చావలి శ్రీ యతిరాజ సేవామహిళామండలి వారు అత్యంత భక్తిశ్రద్ధా విశ్వాసములతో నిర్వహించిరి.

రా జ మ ం డ్రి :— శ్రీ యతిరాజ సేవామహిళామండలి కేంద్రసంఘ కార్యదర్శిని శ్రీమతి మరింగంటి రంగనాయకమ్మగారు, శ్రీ ఆండాళ్ తిరునక్షత్రమును, ఉత్సాహములో పట్టుదలగా పరమవిలక్షణముగా జరిపించిరి, స్థానిక మహిళామండలి వారుకూడ ఈ కైంకర్యమందన్వయించిరి. శ్రీమాన్ పు. తి. వెంకటాచార్యులుగారు. ఆండాళ్ చరిత్రను మధురముగా ఉపన్యసించిరి.

శ్రీ రా మ తీ ర్థ ం :— విశాఖపట్నం జిల్లా. శ్రీ రామతీర్థం గ్రామములో 17-8-56 వ తేది శ్రీమాన్ ఉ. వే. తి. ప. రామానుజ స్వామివారి తిరుమాళిగలో వారి ధర్మపత్నిగారైన శ్రీమతి రామప్రియ లక్ష్మీనరసమ్మ గారిచే శ్రీవరలక్ష్మీ శుక్రవారోత్సవము వైభవముగా జరిపింపబడెను. శ్రీస్తుతి శ్రీగారత్నకోశము కాంతాస్తోత్రములు మహిళామండలి వారిచే సమిష్టిగా పారాయణము చేయబడెను.

పిమ్మట శ్రీ తి కొ. కరి లక్ష్మీనరసమ్మ గారిచే పురుషకారవైభమును గురించి మృదుమధురముగా ఉపన్యసింపబడెను. ప్రతిదినము సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు శ్రీ రామస్వామివారి సన్నిధిలో శ్రీమద్రామాయణము కాలక్షేపము విలక్షణముగా జరుగుచున్నది. కవితావతంసులు శ్రీమాన్ కరి నారాయణచార్యులుగారు కమ్మనికంఠముతో సుగుణువందగా ఉభయవేదాంత మహోదధులగు శ్రీమాన్ తి. ప. రామానుజ స్వామివారు అర్థములను అరటిపండు ఒలిచి పెట్టినట్లు అనుగ్రహించుచుండగా వీనుల విందుగా వినువారి భాగ్యమే భాగ్యము.

మ ద రా సు : — ఇచ్చట గీతామందిరములో మదరాసు యతిరాజ సేవామహిళా మండలివారు శ్రీరామ పట్టాభిషేకోత్సవమును 5 8-56 వ తేదినాడు వైభవముగా జరిపించిరి. ఉదయం, సమిష్టిగా విష్ణుసహస్రనామ పారాయణమున్ను, మధ్యాహ్నం, శ్రీమాన్ ఉ. వే. ఆసూరి నరసింహాచార్య స్వాములవారిచే శ్రీరామజననమును గురించి యుపన్యాసమున్ను సాయంకాలను శ్రీమాన్ ఉ. వే. ఎళంకిలి శ్రీ పార్థసారధి అయ్యంగారిచే శ్రీరామపట్టాభిషేకోత్సవమును గురించి యుపన్యాసమున్ను, రాత్రి శ్రీకపులూరి వెంకటేశదాసు గారిచే మారుతీమహిమను గురించి హరికథా కాలక్షేపమున్ను పేదలకు బీదలకు అన్నదానమున్ను జరిగెను.

వి శా ఖ ప ట్న ం :— ఈ గ్రామములో శ్రీ ఆండాళ్ తిరునక్షత్రోత్సవమును శ్రీ ద్వారం శ్రీనివాసమ్మగారు శ్రీ క. ధనమ్మగారు, శ్రీమతి తెలికచర్ల కందాడ మంగతాయారమ్మగారు, శ్రీ దాసరి ఆండాళమ్మ గారు, శ్రీ రామినీడి రామయమ్మగారు పరమ విలక్షణముగా జరిపించిరి.

మేళతాళములతో తిరువీధి ఉత్సవము జరిగెను. ఈ ఉత్సవములో గీతా విశారద చూడమ్మ గారు గీతలోని 9 అధ్యాయమ్మునందలి అర్థమ్మును విపులముగా విశదీకరించి శ్రోతలనందరిని సంతోషపరచిరి. ఈ సమయములో సంఘమునకు 6-0-0 రూపాయలు కట్నము సమర్పించిరి.

1-7-56. గీతాపరీక్షల ఫలితములు.

చావలి - గుంటూరు జిల్లా.

శ్రీమతి దాసరి శ్రీదేవమ్మ	మొదటితరగతి.
,, తాడికొండ రామసుబ్బులు	రెండవతరగతి.
,, పురం లక్ష్మీనాంచారమ్మ	మూడవతరగతి.
,, కుంచే కోటేశ్వరమ్మ	మూడవతరగతి.
శ్రీ గోపాలం శ్రీవిఠల్	రెండవతరగతి.

ఏలూరు - గోదావరి జిల్లా.
కేరాఫ్ న. చ. రాఘవాచార్యులుగారు, రామచంద్రరావుపేట.

శ్రీమతి తె. కం. సీతమ్మ	మొదటితరగతి.
,, ముడుంబై చూడామణి	మూడవతరగతి.
శ్రీ టి. జి. కృష్ణమాచార్యులు	మూడవతరగతి.
శ్రీ బి. కె. వి. రామానుజాచార్యులు	మూడవతరగతి.

కళింగపట్నం - శ్రీకాకుళం జిల్లా.
కేరాఫ్ డాక్టరు మ. రా. నరసింహాచార్యులుగారు గీతామండలి.

శ్రీమతి మహేంద్రాడ లక్ష్మీనరసమ్మ	రెండవతరగతి.
,, పరమలె లక్ష్మీనారాయణమ్మ	రెండవతరగతి.
శ్రీ మహేంద్రాడ కోదండరామాచార్యులు	రెండవతరగతి.

ఒకటి, రెండు తరగతులలో ఉత్తీర్ణులైన వారికి బహుమతులు పంపబడును.

కృతజ్ఞతానుసంధానము

మదరాసులో నెం. 158 అన్నాపిళ్ళవీధి వాస్తవ్యులగు మహారాజరాజశ్రీ గ్రంధి నరశయ్య శ్రేష్టిగారు భక్తినివేదన వేదాంత పత్రికాభివృద్ధికై శాశ్వతచందాగా 116-0-0 నూటపదహార్లు బహూకరించినారు.

ఇందులకు కృతజ్ఞత తెలియజేయుచు శ్రియఃపతి శ్రీ శ్రేష్టిగారికి సకలశ్రేయస్సులు ప్రసాదించుగాక యని కోరుచున్నాము.

సంపాదకులు.

కట్నములు

నరసాపురం :- 16-7-56 వ తేదీ శ్రీమాన్ పీసపాటి లక్ష్మీనరసింహాచార్యులవారి 5 వ కుమారుడు యతిరాజ సంపత్కుమారులు నామకరణ సమయమందు చిరంజీవి నాయనమ్మగారు శ్రీ పీసపాటి తాయారమ్మగారు సంఘమునకు సమర్పించిన కట్నం 5-0-0.

విశాఖపట్నం :- శ్రీ ద్వారం శ్రీనివాసమ్మగారు శ్రీ ఆండాళ్ తిరునక్షత్రము వైభవముగా జరిపించి మహిళా సంఘము తరఫున సంఘమునకు సమర్పించిన కట్నం 3-0-0.

డిటో శ్రీమతి కె. ధనమ్మగారు ఆండాళ్ తిరునక్షత్రమహోత్సవ సందర్భములో సంఘమునకు సమర్పించిన కట్నం 3-6-0.

విజయవాడ :- శ్రీ నందిపాటి రామయ్యగారు మన శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జియ్యర్ స్వామి వారి యాత్రాఖర్చుల నిమిత్తం సమర్పించినది 5-0-0.

డిటో శ్రీ బండారుపల్లి రామయ్యగారు, మన శ్రీ త్రిదండి జియ్యర్ స్వామివారి యాత్రాఖర్చుల నిమిత్తం సమర్పించినది 5-0-0.

గొల్లప్రోలు :- శ్రీమాన్ ప్రతివాది భయంకరం వెంకటాచార్యులుగారు పైసాఫండు చందా నిమిత్తముగా సమర్పించినది 1-0-0.

తల్పూరి :- శ్రీ శతపతి రామనరసింహంగారు హరేరామ క్రతువునకుగా సమర్పించిన కట్నం 1-0-0.

గండిగుంట :- వల్లభనేని శ్రీమన్నారాయణగారి కుమారుడు చి|| జగన్మోహనరావుగారి వివాహకట్నం 3-0-0.

డిటో యలమంచిలి వెంకట సత్యవతమ్మగారు పంపిన హరేరామక్రతువు కట్నం 1-0-0.

చావలి :- శ్రీ యతిరాజ మహిళామండలివారు శ్రీకృష్ణజయంతి జరిపిన సందర్భమున మన సంఘమునకు సమర్పించిన కట్నం 1-0-0.

నేరడ :- శ్రీ పు. జానకీరామానుజ దాసుగారి పెద్దకుమారుడగు లక్ష్మీనృసింహదాసుకు 15-8-56 వ తేదీన కుమారుడు జన్మించినందున చిరంజీవి నామకరణ సందర్భమున భాగవత కైంకర్యమునకై మన సంఘమునకు సమర్పించిన కట్నం 2-0-0.

శ్రీయఃపతి వీరికి సకలశుభములు చేకూర్చుగాక.

సంభావనలు

గొల్లప్రోలు :— శ్రీమాన్ ప్రతివాది భయంకరం వెంకటాచార్యులుగారు తమ తల్లిగారైన శ్రీ వెంకటమ్మగారు పరమపదించిన సందర్భములో సంఘమునకు సమర్పించిన సంభావన 5-0-0.

బరంపురం :— 21-7-56 వ తేది అనాయాసముగా ధ్యానుసంధానముతో శ్రీ మంగు రంగనాయకమ్మగారు పరమపదించిన సందర్భములో శ్రీ చౌలపల్లి బుచ్చిలక్ష్మమ్మగారు సంఘమునకు సమర్పించిన సంభావన 5-0-0

విశాఖపట్నం :— శ్రీమతి గళ్ళ కమలమ్మగారు తమ తండ్రిగారి సంవత్సరీకం సందర్భములో సంఘమునకు సమర్పించిన సంభావన 2-0-0.

భగవానుడు వీరియాత్మలకు శాంతిని చేకూర్చుగాక.

విచారవార్త :—

చావలి గ్రామవాస్తవ్యులు శ్రీమాన్ మారేపల్లి కోటయ్యశాస్త్రిగారు 26-8-56 ఆదివారము పరమపదించిరని తెలుపుట కెంతయు విచారించుచున్నాము. వీరు చావలి గ్రామములో మనసంఘము తరఫున జరుగు గీతాపరీక్షలు కడు సమర్థతతో నిర్వహించుచుండెడివారు. వీరి ఆత్మకు శ్రియఃపతి శాంతిప్రసాదించుగాక.

స్థానిక వార్తలు

పడిగడ్డపాలెం శ్రీ వాసుదాసాశ్రమములో ఈనెల 18, 19, 20 తేదీలలో శ్రీ వాసుదాసదేశిక స్వామివారి పరమపదోత్సవములు 3 రోజులు మహావైభవముగా జరిగినవి. శ్రీవారి శిష్యులు పెక్కురు విచ్చేసిరి. ఆ మూడు దినములు శ్రీమాన్ కవిరత్న గుదిమెళ్ళ రామానుజాచార్యులవారు సాయంకాల సభాగోష్ఠియందు ఆచార్య వైభవమును విశదీకరించుచు అష్టాక్షరీద్వయం, చరమశ్లోకార్థములను అందరి హృదయముల కందునట్లుగా ఉపన్యసించిరి. వచ్చిన వారందరకు శ్రీ కూనంనేని వెంకటప్పయ్య దాసుగారు చక్కని ఆతిథ్యమిచ్చిరి. స్వాములను పిలిపించి తిరువాయిమొళ్ళి సేవా కాలము సేయించిరి. చాత్మరనాడు స్వాములను సంతృప్తికరముగా సత్కరించిరి.

ఇచ్చట, శ్రీ కోదండరామాలయ నిర్మాణము చురుకుగా సాగుచున్నది. ఇప్పటికి గర్భాలయమైనది. ముఖమంటపమైనది. పైన గోపురనిర్మాణమునకు ప్రయత్నము జరుగుచున్నది.

నరసింహస్తుతి

శ్రీమాన్ కే. టి. యల్. నరసింహాచార్యులుగారు.
సాహిత్యరత్న - భాషాప్రవీణ
ఘంటసాల.

1. మ|| నరసింహస్తుతి సేయు కావ్యము సువర్ణశ్లాఘ్యపద్యంబులన్
సరసంబౌకల కూజితంబుగల హంసశ్రేణులం గల్గి తా
నరుడా మానసశోభనిం బసగు నాయజ్ఞాతు సంకీర్తనం
బెరగానొప్పని కావ్యమీయిలను దాసేరీతి శ్లాఘ్యంబగున్.

2. చం|| నరగుణహీన మర్త్యులను వంచకబుద్ధుల గొల్వఁగాల మే
కరము వృథాగ పోవు కనుకన్ రఘురాముని దివ్యచేష్టితం
బెరుగగ పాపసంఘములె యేపరుగాన సుఖంబుగోరుచో
నరగుననిష్ఠ నీవు మనసా! హరిపాదము లాశ్రయింపుమా.

3. మ|| అరిషడ్వర్గము పారఁద్రోలి యిలనానందాస్పదున్ వెసన్ ద్రుంచి, యో
పరమేశా! ననుఁ బ్రోవుమా కరుణతో బారంబునం జేర్చుమా
భగవన్ నీపయి నిల్పినాడ మనసున్ నాస్పద ప్రభంజనుపై నా
కరమింపారఁగ [illegible] సదా [illegible] ! నారాయణా.

4. చం|| ఘనతరదుఃఖసంతతుల గిట్టిగ బాధలనొందుచుంటి [illegible]
మనమున నిల్పుటబ్బదు మహా గుణాకర! సౌఖ్యసంతతిన్
మునిగిన యప్డు కూడ నిను మోదముతోడ నుతించు భాగ్యమున్
ఘనముగ నాకు నిచ్చి కృపతో నను బ్రోవుమయా! దయామయా!.

5. ఉ|| బాలుడనైన యప్పుడును భక్తి ని నీపయి నిల్పనైతి. శ్రీ
లోలుడనైన యప్పుడిక లోకము నేగన జాలనైతి గా
యే లవలేశమైన పరమేశ్వర! నీపదభక్తి నిచ్చి న
న్నేలుము [illegible] శ్రీపతీ!.

బదరీనారాయణమండలి

శ్రీ శ్రీనివాసరామానుజ స్వామివారి శాశ్వత నిధి దాతల నామధేయములు.

శ్రీమాన్ మండలపు కోటయ్యగారు
కొర్నిపాడు, గుంటూరుజిల్లా 58-0-0
శ్రీమతి వెంపరాల రత్తమ్మగారు
C/o. కోటయ్యగారు,
పుల్లడిగుంట, గుంటూరుజిల్లా 58-0-0
శ్రీమాన్ కోటసుబ్బారాయుడుగారు
స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు 59-0-0
శ్రీమతి చెరుకూరి సీతారత్నమ్మగారు
పెదమద్దాలి (భగవన్నామముద్వారా) 25-0-0
శ్రీ గోడపూడి సుబ్బారావుగారు
C/o. శ్రీరామయ్యగారు కొర్నిపాడు
(సన్నపునేని రామానుజదాసుగారిద్వారా) 28-0-0
శ్రీమతి లక్ష్మీనరసయ్యమ్మారావుగారు
తిమ్మాపురం 500-0-0
,, చీదెళ్ళ కుటుమ్మగారి ద్వారా 29-0-0
,, చీదెళ్ళ కుట్టెమ్మగారి ద్వారా
మద్రాసు (తాత్కాలికం) 110-0-0
శ్రీ మన్నవ సత్యనారాయణగారు
C/o. అబ్బయ్యగారు, కొర్నిపాడు 58-0-0
శ్రీ మన్నవ అబ్బయ్యగారు
C/o. సుబ్బయ్యగారు (కొర్నిపాడు) 29-0-0
శ్రీ రామినేని లింగయ్యగారి భార్య
సుబ్బమ్మగారు (కొర్నిపాడు) 29-0-0
శ్రీ మాకినేని పాదరయ్యగారి భార్య
శేషమ్మగారు, కొర్నిపాడు 12-0-0
శ్రీ ఎం. సుగుణశీలేపిగారు, కస్తూరిబానగర్
10-1 క్రాసురోడ్డు, మద్రాసు-20 30-0-0

శ్రీ నేరెళ్ళ తిరుపతిరాయుడుగారు
C/o. కృష్ణయ్యగారు, కొర్నిపాడు 20-0-0
శ్రీ అకలంకం రంగాచార్యులుగారు, కొర్నిపాడు 25-0-0
శ్రీ కందాళం వెంకటకృష్ణమాచార్యులుగారు
మాధవరం 14-0-0
శ్రీ పురిపాళ్ళ వెంకటాచార్యులుగారు
C/o. జి. రామలింగేశ్వరరావుగారిద్వారా
రాజమండ్రి 20-0-0
శ్రీ చెరిపల్లి రామచంద్రయ్య, నేరెడ 29-0-0
శ్రీ గు. గో. వీరరాఘవాచార్యులుగారు
ఖమ్మంమెట్టు 29-0-0
శ్రీ తట్టా సీతమ్మగారు, నర్సాపురం 150-0-0
శ్రీ నందిపాటి నాగయ్యగారి కుమారుడు
వీరయ్యగారు, కొర్నిపాడు 58-0-0
శ్రీ ఎలమనేని సామ్రాజ్యమ్మగారు
కొర్నిపాడు 58-0-0
శ్రీ వి. సత్యవతిదేవిగారు, 10-1 క్రాస్‌రోడ్డు
మద్రాసు-20 వాగ్దానం 116లో వసూలు 50-0-0
శ్రీ వక్కలగడ్డ వెంకటేశ్వర్లుగారు కొర్నిపాడు 29-0-0
శ్రీ బొప్పన రాజేశ్వరమ్మగారు
ఉనికిలి, కృష్ణాజిల్లా 29-0-0
శ్రీ కొండపల్లి గోవిందరావుగారు
గోద్రియత్, నల్లగొండజిల్లా 24-0-0
శ్రీ మువ్వల వెంకటసుబ్బారావుగారు తమ
భార్య వెంకటలక్ష్మమ్మగారి పేరున యి॥ది 29-0-0
తమకుమార్తె పద్మావతమ్మగారి పేరున యి॥ది 29-0-0
శ్రీ జె. కృష్ణయ్యగారు, సికిందరాబాదు
వాగ్దానంలో వసూలు 10-0-0

తాత్కాలిక పూజలకు విరాళములనిచ్చిన దాతల నామధేయములు

శ్రీ కోట సుబ్బారాయుడుగారు
స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు 11-0-0
శ్రీ శతపతి రామనరసింహంగారు, తెల్లూరి 11-0-0
శ్రీ పట్నాల జగ్గారావుగారు, గొల్లప్రోలు 11-0-0
శ్రీ ఈయుణ్ణి వెంకటరంగాచార్యులుగారు
గొల్లప్రోలు 11-0-0

శ్రీ కందాళ లక్ష్మీనరసింహాచార్యులుగారు
గొల్లప్రోలు 11-0-0
శ్రీ శ్రీమత్తిరుమల బాబయ్యాచార్యులుగారు
గొల్లప్రోలు 11-0-0
శ్రీ శ్రీమత్త్రితివాది భయంకరం వెంకటా
చార్యులుగారు, గొల్లప్రోలు 11-0-0

శ్రీ మైలవరం రాణీగారి ద్వారా వారి నోడకోడలువల్ల	11-0-0
శ్రీ రాజా సీతమ్మగారు, ఉనికిలి, కృష్ణాజిల్లా	11-0-0
శ్రీ వెలుగూరి వెంకటసత్యనారాయణ మూర్తిగారు, రాజమండ్రి	11-0-0
శ్రీ గ్రంధి లక్ష్మీనారాయణగారు	11-0-0
శ్రీ గ్రంధి సుబ్బారావుగారు	11-0-0
శ్రీ బలభద్రం వెంకట్రాజుగారు	11-0-0
శ్రీ జూపూడి వెంకటేశ్వరమ్మగారు	11-0-0
శ్రీ జూపూడి రామానుజంగారు	11-0-0
శ్రీ కోదాటి వీరభద్రరావుగారు	11-0-0
శ్రీ శతపతి రామనరసింహంగారు	11-0-0
శ్రీ నేరెళ్ళ జగన్నాథం గుప్తగారు, చీరాల	11-0-0
శ్రీ ఆర్. రాధాకృష్ణయ్యగారు 6 కుమరప్ప మేస్త్రీవీధి, మద్రాసు-1.	11-0-0
శ్రీ పొత్తూరు కృష్ణవేణమ్మగారు 17 వరదాము త్తియప్పన్ వీధి, మద్రాసు-1.	11-0-0
శ్రీ చీమకుర్తి రాధాకృష్ణయ్యగారు 27 వరదాము త్తియప్పన్ వీధి, మద్రాసు-1.	11-0-0
శ్రీమతి చీదెళ్ళ కుట్టెమ్మగారు 17 వరదాము త్తియప్పన్ వీధి, మద్రాసు-1.	11-0-0
శ్రీమతి పువ్వాడ లక్ష్మీతాయారు దాసి 27 వరదాము త్తియప్పన్ వీధి, మద్రాసు-1.	11-0-0
శ్రీ పద్మనాభం శ్రీనివాసం గుప్తాగారు 141 వరదాము త్తియప్పన్ వీధి, మద్రాసు	11-0-0
శ్రీ పొన్నూరు లక్ష్మీనరసింహ్మలు శెట్టిగారు 141 వరదాము త్తియప్పన్ వీధి, మద్రాసు	11-0-0
శ్రీ ఏలూరు అలర్ మేల్ మంగతాయారమ్మగారు అరుణాచలం వీధి, మద్రాసు	11-0-0
శ్రీ సూరా కనకవల్లితాయారు 109 వరదాము త్తియప్పన్ వీధి, మద్రాసు	11-0-0
శ్రీ గుగ్గిలం ఆదినారాయణ శెట్టిగారు 108 వరదాము త్తియప్పన్ వీధి, మద్రాసు	11-0-0
శ్రీ నేరేళ్ళ సుబ్బయ్య గుప్తగారు, చీరాల	11-0-0
శ్రీ పల్లపోతు నరసింహంగారి కుమారుడు సుబ్బారాయుడు గారు, చీరాల	11-0-0
శ్రీ మువ్వల లక్ష్మయ్యగారు, చీరాల	11-0-0
శ్రీ వై. గంగనాయకులుగారు, చీరాల	11-0-0
శ్రీ తాటికొండ సుబ్బారాయుడు గారు, చీరాల	11-0-0
శ్రీ రామనుల్లు రంగనాయకులుగారు చిలకలూరిపేట	11-0-0
శ్రీ మద్దాల సుబ్రహ్మణ్యం గారు, చీరాల	11-0-0
శ్రీ కొత్త వెంకటకోటయ్యగారు, సిమునురాళ్ళ	11-0-0
శ్రీ పువ్వాడ గంగి నాయకులుగారి భార్య సీతారామమ్మగారు, చీరాల	11-0-0

శ్రీమదష్టాక్షరీ మందిర నిర్మాణమునకై విరాళముల నొసంగిన దాతల నామధేయములు.

శ్రీ మాన్ యం. వి. యి. కె. రంగాచార్యులుగారు అడ్వకేటు, కాకినాడ	250-0-0
శ్రీ మాన్ చేపల్లి పాపయ్యగుప్తగారు హైదరాబాదు	1,000-0-0

గమనిక :- బందరు శ్రీ యతిరాజసేవా మహామండలి సుప్రభాతోత్సవములు (గతసంచిక నిరువాయి) బ్లాకు తయారుకానందున రాబోవుసంచికలో ప్రచురించబడును.

భక్తినివేదన పాఠకులకు విజ్ఞప్తి

పాఠకమహాశయులారా :-

ఇంతవరకూ వారి వారి చందాలను సకాలమునకు చెల్లించి మాకు తోడ్పడుచున్న వారలకు మే మెంతయు కృతజ్ఞులము. శ్రియఃపతి ఆయురారోగ్యైశ్వర్యములతో సర్వదా మిమ్ముల కాపాడు గాక. మిగతా చందాదారులందరూ తమ బాకీలు చెల్లించి పత్రికనిర్వహణలో మాకుతోడ్పడ వల సినదిగా ప్రార్థిస్తున్నాము. లోగడ తమకు మణియార్డరుఫారములు పంపియున్నాము గూపత్రిక మీ చేతులకందిన వెంటనే బాకీలుచెల్లించి మాకుతోడ్పడవలసినదిగా ప్రార్థిస్తున్నాము. సంపాదకులు

ఒక మనవి

ప్రియ పాఠకమహాశయులారా !

మన సంఘప్రధాన కార్యదర్శులగు శ్రీమాన్ ఉ. వే. తె. కం, గోపాలాచార్య స్వామివారు భగవద్గీతను గురించి చేయుచున్న కృషి మీ రెఱుంగనిదికాదు.

భగవద్గీతను బహుముఖముల శోధించి భగద్రామానుజ భాష్యమును, తాత్పర్యచంద్రికను సమగ్రముగా సమీక్షించి సారమును సమీకరించి చక్కగా, సులభశైలిలో పండితపామర రంజక ముగా వీరు భగవద్గీతను నాటకముగాను, ప్రశ్నోత్తరావళిగాను, గీతోపదేశహారముగాను, ప్రతి పదార్థ టీకా తాత్పర్యరూపముగాను, పత్రికా వ్యాసములుగాను, శిష్యాచార్యపాత్రక్రమానుగుణము గాను, ఉపన్యాసములుగాను ఎన్నెన్నిరీతులగానో రచించిరి. ఇంకను గీతామృతపానమందు వీరికి తృప్తి తీరకున్నది. ఈ సంవత్సరము రాబోవు గీతాజయంతికి గీతోపదేశహారము. 2వ భాగము అత్యుజ్జ్వల వ్యాసములతో ప్రచురింప బద్ధ కంకణులై యున్నారు.

1. విషాద యోగసారము నిర్వచనము
2. భగవంతుని పరిపూర్ణావతారమేది ?
3. 'అపర్యాప్తం' శ్లోకార్థోపన్యాసము (సంభాషణ)
4. 'నత్వేవాహం' శ్లోకార్థోపన్యాసము (సంభాషణ)
5. అర్చావతార వైభవము (యేయథామాం)
6. రాజవిద్య
7. నవధాభక్తి, (రామాయణోదాహరణముతో సమన్వయము)
8. మన్మనాభవ శ్లోకార్థ పూర్వోపన్యాసము
9. పత్రం పుష్పం శ్లోకార్థోపన్యాసము
10. భగవద్విభూతివిస్తరము(పౌరాణికగాథలతో సమర్థనం)
11. శ్రీకృష్ణుని సహజ రూపము
12. ద్వాదశాధ్యాయ పంచశ్లోకి
13. నీవు భగవత్ప్రియుండ వెట్లగుదువు ?
14. నీ నిజరూపెట్టిది ?
15. నీ నిజస్థితికి ఋజుమార్గము
16. చిరకాల విముక్తిమార్గము
17. గుణత్రయ విభాగము (గీతలోని యావద్విభాగములు టేబిలు ఫారములో చూపబడును.)
18. సంసార వృక్ష స్వరూపము.
19. జీవుని పరలోకయాత్ర.
20. భగవన్మహిమ వర్ణనము.
21. నరకద్వారములు.
22. ఆహారవివరములు.
23. తరియ ప్రసాద విమర్శనము
24. తపస్సు (సర్వసాధారణము)
25. ఓమ్. తత్. సత్. శబ్దసమన్వయ విశేషము.
26. త్యాగస్వరూప నిష్కర్ష.
27. కారణ పంచకము.
28. వర్ణాశ్రమ ధర్మములు.
29. శాస్త్రసారము, (చరమ శ్లోకముపై అపూర్వవిమర్శ)
30. గీతాప్రభావము.
31. జీవకర్తృత్వవిచారము.

ఈవిషయములతో గ్రంథము షుమారు రెండువందల పేజీలుండును. ఈ గ్రంథము గీతా తత్త్వ జిజ్ఞాసువులకు, గీతోపన్యాసకులకు, పండితులకు, పామరులకు, విద్యార్థులకు, స్త్రీలకు, కాలక్షేప పరులకు అత్యంతోపయుక్తముగా నుండుననుటలో ఆవంతయు సందేహము లేదు.

ఈ గ్రంథ ముద్రణకుగాను దాదాపు రు 500-0-0 లు కావలెనని అంచనా వేయబడినది. గీతాభిమాను లెవరైనను ఈ గ్రంథముద్రణకు సాయపడుదురేని వారిఫొటో వేయించి వారిపేరుతో నిది యచ్చువేయించ బడును. లేక; గీతాభిమాను లెవరైనను ఈ గ్రంథ ముద్రణకు రు 5-0-0 లు తక్కువకాని విరాళమును యం. ఓ. ద్వారా మా కార్యాలయమునకు పంపుదురేని వారి నామా వళి యిందు ప్రకటింపబడును గీతాభిమాను లీగ్రంథ ప్రచురణకు తగినరీతి ప్రోత్సహింతురు గాక యని మనవి చేయుచున్నాము.

గీతా పరీక్షలు

రాబోవు గీతాపరీక్షలు ఈ సంవత్సరం కార్తీకబహుళ అమావాస్య 2-12-56 వ తేదీ ఆదివారమున జరుపబడును. నవంబరు నెలాఖరులోగా పరీక్షా రుసుము రు 0-8-0 లతో దరఖాస్తులు కార్యాలయమునకు పంపబడవలెను.

పాఠ్య క్రమము

ఈ పరీక్షకు ఈ క్రింది పాఠ్యక్రమము నిర్ణయింపబడినది. గీతాప్రశ్నోత్తరావళి 3 వ భాగమున 16, 17, 18 అధ్యాయములు పూర్తిగాను. తాత్పర్యముతో వల్లించవలసిన గీతాశ్లోకములు.

అధ్యా :- 16: 1-2-3-4-5-19-20-21-23-24 శ్లోకములు. అధ్యా:- 17: 8-9 10-14-15-16-17-18-19-20 21-22 శ్లోకములు.
అధ్యా:- 18: 5-6 7-8-9-14-1 -37-38-39-42- 43-44-46-55-56 59-61-62-64-6 -66-67-68-70-71-73-78 శ్లోకములు.

గీత ప్రశ్నోత్తరావళి 3 వ భాగము అచ్చు అయి సిద్ధముగా నున్నది. వలయు వారు కార్యాలయమునకు వ్రాసిన బడయుగలరు.

అడ్రసు: - శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము.
నడిగడ్డపాలెం, చుండూరు పోష్టు.
గుంటూరు జిల్లా.

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘమువారి క్రొత్త ప్రచురణలు.

శ్రీ త్రిదండి జీయర్ స్వామి వారి రచనలు.

తిరునామమైభవము	0-4-0
రామనామవైభవము	0-4-0

శ్రీ తె. కం. గోపాలాచార్యస్వామి వారి రచనలు.

దర్శనములు	0-4-0

భగవద్గీతా ప్రశ్నోత్తరావళి 1, 2, 3 భాగములు
ఒక్కొక్క భాగము 1-0-0
ఒకేసారి 3 భాగములు కొనువారికి 2-8-0
పరీక్షా నాగ్గదర్శకా తాత్పర్యములతో భగవద్గీత
1, 2 అధ్యాయములు 0-8-0
పుస్తకములు లేవు.

శ్రీ [illegible] రచనలు.

[illegible]	0-12-0	[illegible]	0-5-0
[illegible]	1-0-0	[illegible]	0-5-0
గీతా[illegible]	0-8-0	[illegible]	1-0-0
[illegible]			0-1-0
[illegible]	0-8-0	[illegible]	0-1-0
[illegible]			0-1-0
[illegible]			0-12-0

శ్రీ త్రిదండి [illegible] స్వామి వారి [illegible]
[illegible] 0-2-0

Regd. No. A. 195.
BHAKT NIVEDANA Nadigaddapalem, (Via) Tsunduru. Guntur Dt.

శ్రీమాన్ [illegible]

Printed, Edited and Published by Sreeman T. K. Gopalacharyulu
at Sriman Press, Nadigaddapalem, Tsunduru P. O.

భక్తినివేదన

(వేదాంత పత్రిక)



సంపుటి ౯ | దుర్ముఖి-ఆశ్వయుజము | సంచిక ౭

సంపాదకులు:-
శ్రీ వి. ప్రి. సం ప్రధానకార్యదర్శి
తె. కం. గోపాలాచార్యులు.

సహాయసంపాదకులు:-
కవిరత్న-
గుదిమెళ్ళ రామానుజాచార్యులు,

సాలుచందా రు. ౬—0—0

ప్రకటన

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘాధ్యక్షులగు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారిచే ఆంధ్రములో అనువదింపబడిన :—

—: సంప్రదాయ రహస్య గ్రంథములు :—

1.	ముముక్షుప్పడి	"ఆంధ్రానువాదములో"	రూ. 1-4-0 లు.
2.	సారసంగ్రహము	,,	రూ. 0-6-0 లు.
3.	తనిప్రణవము	,,	రూ. 0-8-0 లు.
4.	నిగమనప్పడి	,,	రూ. 0-8-0 లు.
5.	అర్థపంచకము	,,	రూ. 0-12-0 లు.
6.	తత్త్వత్రయము	,,	రూ. 0-10-0 లు.
7.	యాదృచ్ఛికప్పడి	,,	రూ. 0-8-0 లు.
8.	శ్రీవచనభూషణం (అచ్చులోనున్నది)		

ఈ గ్రంథములు పరీక్షకు పెట్టబడుచున్నవి. ఉత్సాహముగల సంప్రదాయ సంపన్నులైన స్త్రీ పురుషు లందరు వయస్సుతో నిమిత్తము లేకుండ నాలుగు వర్ణముల వారును ఈ పరీక్షలో పాల్గొన వచ్చును. 3 నెలల కొక గ్రంథము పరీక్షకు పెట్టబడును. ఈ పరీక్ష రెండు విధములుగా నుండును.

1. సూత్ర పరీక్ష. 2. సూత్రార్థ పరీక్ష.

1. సూత్రపరీక్ష యనగా సూత్రములను శ్రద్ధగా [illegible] సుస్పష్టముగా ఎక్కడ అడిగిన అక్కడ ధారావాహికముగా చెప్పగలిగి యుండవలెను. ఇది మౌఖికముగా జరుగును.

2. సూత్రార్థపరీక్ష యనగా సూత్రములను కంఠస్థము చేసికొని శ్రీ జీయర్ స్వామివారి ఆంధ్రానువాదమును లిఖితరూపముగా పరీక్ష ఈయగలిగి యుండవలెను. ఈ పరీక్ష వ్రాతమూల ముగా జరుగును.

ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారలకు సంఘముతరపున బిరుదులు, బహుమానములు ఇవ్వబడును.

సంప్రదాయరహస్య గ్రంథపరీక్ష

పాఠ్యగ్రంథము — అర్థపంచకము

ఈపరీక్ష ఈసంవత్సరము మార్గశిర శుద్ధతదియ బుధవారము (5-12-56) జరుపబడును. నవంబరు నెలాఖరులోగా పరీక్షా రుసుము రు 0-5-0 లతో దరఖాస్తులు మా కార్యాలయమునకు చేరవలయును.

అయిదుగురు అభ్యర్థులున్నచోట పరీక్షా కేంద్రము ఏర్పాటు చేయబడును.

పాఠ్యగ్రంథము అభ్యర్థులకు మాత్రము 0-8-0 ల వెలకు యివ్వబడును.

శ్రీరస్తు
శ్రీ హయవదన ప్రసీద

శ్రీరామాయణ మాహాత్మ్యము

ఈ సువర్ణనక్షత్రమాలిక

[బందరు రుస్తుంబాదాలో వేంచేసియున్న]
శ్రీ భద్రాద్రిరాములవారికిసమర్పింప బడినది.

శ్రీమాన్ కవిరత్న-
గుదిమెళ్ళ రామానుజాచార్యులవారు ముక్తిపల్లిఅగ్రహారము.

శ్రీమన్మత్స్యపురంబునందున శుభశ్రీమించు శ్రీజానకీ
రామా! మంగళనామ! నిర్జితరిపుగ్రామా! నవేందీవర
శ్యామా! నిస్తులకృపాకటాక్ష కలనా సంపూరితానేకస
త్కామా భక్తజనాభిరామ! తులసీదామా! నమస్తే నమః

౨

ప్రణుతింతున్ నిను, నీ సతీమణిని, నీబంధుత్వమున్, నీకృపా
గుణమున్, నీ యసమానరూపమును. నీకోదండదండంబు. ద
ద్గుణమున్ దత్కృత బాణసంపదను, దద్ఘాతత్రిలోకారి రా
వణవిఖ్యాతిని, నేను, మత్స్యపురి దేవా! రామచంద్రప్రభూ!

౩

అకలంకప్రభ! నీ మహత్వము విశిష్టాద్వైత సిద్ధాంత వ
ర్ధి సంఘంబు రచింపుమంచు నను ప్రోత్సాహింప నక్షత్రమా
లికగా వ్రాయనుపక్రమించితి హయగ్రీవానుకంపాస్ఫుర
త్సుకవిత్వాప్తి గ్రహింపు మత్స్యపురిబంధూ రామచంద్రప్రభూ!

౪

నగయున్ శ్రీపరజన్ బరంపదమె శ్రీసాకేతమయ్యెన్ బరా
త్పరుడే రాముడు శంఖ చక్రఘనులే భ్రాతల్ రమాదేవియే
ధరణీ పుత్రి సుధాంధులే వనచరుల్ ద్వారస్థుడే రావణుం
డగుయున్ దివ్యముగాదె మత్స్యపురిధామా! రామచంద్రప్రభూ!

౫

శేషాంశోద్భవుడైన లక్ష్మణుని విశ్లేషింపగాలేక సం
శ్లేషించెన్ వైకుంఠలీల యయున్ జేర్పంగ నేనాడు త
చ్ఛేషత్వంబును వీడకెప్పుడు మీ శేషిత్వ శేషత్వముల్
భాషల్ చాలవు తెల్ప మత్స్యపురి దేవా! రామచంద్రప్రభూ!

౬

విశ్వామిత్రుండౌ మున్ను-నేను మునినై విశ్వస్య మిత్రంబు నా
మ శ్వాసంబును దాల్చినాడనిగదా వేంచేసి యా తాటకన్
విశ్వద్రోహి సుబాహుగూల్చితివి నీ విఖ్యాతబాల్యప్రభల్
విశ్వద్ధేయములయ్యె మత్స్యపురివాసా రామచంద్రప్రభూ!

౭

అరయన్ బెండ్లికిఁ బోవుచుంటివనిగాదా వృద్ధులౌ దంపతుల్
చిరవిశ్లేషమునంద మాన్పి యొకచోఁ జేర్పించి పూజించినా
వరరే భార్య యయోనిజత్వ మెటులేన్ వ్యాపింపగా జానకీ
శ్వరనామంబునుగాంచె మత్స్యపురిదేవా! రామచంద్రప్రభూ!

౮

సుముహూర్తంబని మీరాఁ బెట్టెను వశిష్ఠుండస్త కాంతార కం
దముం ద్రవ్వింపంగ హేతువయ్యె నదె తత్వంబు గ్రహింపు రాజ్యభా
రము నీకేల? వనంబు సేరి తనుమాత్రత్రాణ సౌఖ్యంబుఁ జెం
దుము పొమ్మంచనె కైక మత్స్యపురిబంధూ! రామచంద్రప్రభూ!

౯

జనకాజ్ఞన్ శిరసావహించి సతియున్ సౌమిత్రియున్ వెంటరా
వనికిన్ యోగివలెన్ గమించితిగదా, పాలించి నిన్ గ్రక్కునన్
తనయుం డెట్లు లభించెఁ బాదుకలు తత్త్వంబట్టి వారిష్టమే
యని సూచించితిగాదె మత్స్యపురిధామా రామచంద్రప్రభూ

౧౦

భరతుండాశ్రమసీమఁ జేరగ భరద్వాజుండు తానెంత యో
కరమానందముజెంది వానికిమహా కైంకర్యమున్ జేసినా
డరయన్ కారణమేమి, జీవికిఁ దదీయారాధనంబే కదా
పరమార్థంబని యేమి! మత్స్యపురిదేవా! రామచంద్రప్రభూ!

౧౧

అనాడీ వభయంబొసంగుటను దా నాలించి వైరంబులో
బూనంబోకుము రాక్షసాగ్రమనుచు దోబ్రధింపగా సీత నా
ప్రాణంబైనను నిన్ను లక్ష్మణుని నేన్ వర్జింతుగాని ద్విజ
త్రాణం బాపనటంటి మత్స్యపురిధీరా రామచంద్రప్రభూ!

౧౨

మాయల్ చూచి భ్రమింపఁబట్టియొగదా మారీచమృగంబులు స
ద్భ్వాయున్ నిన్ సతి వీక్ష-భాగవతునిన్ దిట్టన్ గదా దానిచే
మాయా దానవుఁ డాహరించె భగవన్మాయన్ దరింపంగ లే
రా యెవ్వారునుగూడ మత్స్యపురిధీరా రామచంద్రప్రభూ!

౧౩

ఖగరాజన్ దివికంపితే దహన సంస్కారంబు గావించి నీ
భగవత్తత్వ మగమ్యగోచరము నీ వాల్లభ్య మవ్యాహతం
బగునయ్యా శబరీప్రసాద మెటు భోగ్యంబయ్యె నుచ్ఛిష్టమం
దగుపింపన్ బని లేదె? మత్స్యపురిధామా రామచంద్రప్రభూ!

౧౪

అవురా! మారుతి భిక్షురీతి నెదురై హస్తంబులన్ మోడ్చి ముం
దవనీపాలకులైన మీరు నిది యర్హంబౌనె? సన్న్యాసి కా
యవతారంబు చతుర్భుజాకృతియుతం బౌలాటి దేమైన నిం
దవలోకించెనొ యేమొ మత్స్యపురిధామా రామచంద్రప్రభూ!

౧౫

నను బాలించెనుగాని భాగవతునిన్ నా తమ్మునిన్ జూడలే
దని కోపించి దినేంద్రసూతి నకటా తన్నించితే వాలిచే
మునుముందాపయి లక్ష్మణాంకి సుదియో పూనంగ సుగ్రీవు పే
[illegible] సార్థకమంటి మత్స్యపురిధామా రామచంద్రప్రభూ!

౧౬

వాలిన్ నేలకు గూల్చి నీవతని చేబాణంబు నొప్పించి నీ
లీలల్ తారకు జూపి రాజ్యమున సుగ్రీవున్ బ్రతిష్ఠించి నీ
కేలా వచ్చెనొ గాని యుంగరము తత్క్రీడా వాయుసూనుండు తా
[illegible] వాల్చి గమించె మత్స్యపురిధామా రామచంద్రప్రభూ!

౧౭

పారావారము దాటి వాయుజుడు నీ భక్తుండు నీ రీతిగా
నార్తిన్ శాంతము ముందు తీసెను గదన్నా! రామదాసుండనం
చారంభించుటజేసి జీవునకు దాస్యంబే స్వరూపంబుగా
నోరా! తెల్పెనుగాదె మత్స్యపురిధామా రామచంద్రప్రభూ!

౧౮

ఒకనాడున్ దశకంఠదిక్కూర్తి వశుండై యుండగ నాచార్యుడా
త్మకు నుజ్జీవన హేతువైన భగవత్తత్వంబు వ్యాకుచ్చిన
ట్టికటా! జానకియున్ దశాననభయంబందగ శాఖాటుడా
మెకు నీ వార్తనిచ్చె మత్స్యపురి స్వామీ రామచంద్రప్రభూ!

౧౯

నీ కల్యాణగుణంబులన్నియును వర్ణింపన్ గదా సుందరం
బౌ కాండంబని పేరు వచ్చెనది లేకా వాయుసూనుండె తా
నా కాండంబున సుందరాకృతిచే నారీతిగా వచ్చెనో?
[illegible] బుద్ధి బందను కృపాళూ! రామచంద్రప్రభూ!

౨౦

[illegible] భవ'యంచు మారుతి భయంబున్ మాన్పు నీసాధ్వి రా
వణు "నష్టోభవ" యన్న నిల్చునటు తద్భారంబు నీమీద ని
ల్పెను మల్లింపు మనస్సటంచు నుడివెన్ వేధించు దైత్యాంగనా
జనమున్ జంపగ నీదు మత్స్యపురివాసా రామచంద్రప్రభూ!

౨౦

శ్రీ సీతాసతి కుంగరంబు నిడి తా-నీ క్షేమ వృత్తాంతముం జె
దాసుండౌ హనుమంతుడేయుంగ నితాంత ప్రీతినా స్వీకరిం
నా సర్వస్వమిదే యటంచు నిడి యానందంబుల [illegible]
నీ సౌశీల్యము నెంతు మత్స్యపురివాసీ రామచంద్రప్రభూ!

౨౧

నీ మాహాత్మ్యము నాలకించి దనుజ స్వీ [illegible]
శ్రీమంతుడు విభీషణుండిటకును [illegible]
నేమాత్రంబును దోష మించుక భయంబెట్టుగ [illegible]
నా మాటన్ మదినెంతు మత్స్యపురిధామా రామచంద్రప్రభూ!

౨౨

వారాశిన్ దరియింపలే దరిపురీ సాలంబులో [illegible]
దారా! మూలబలంబు రావణుని నీ వానంతు [illegible] జంపలే
దేరీతిన్ దలపెట్టి తాత్రితుసకం బీయంగ రాజ్యంబు నీ
ధీరత్వం బెద నెంతు బందరు కృపాబ్ధీ రామచంద్రప్రభూ!

౨౩

నీటన్ రాతిని దేల్చ నిలుచనగా నిక్కంబు [illegible]
స్నిట్టన్ శైలము శైలమట్టు లతికేళి నీ పేరుసూచింపగా
మాటల్ వ్రాయుమటంచు చెల్పుటగదా మాహాత్మ్యమౌ స్వామి [illegible]
యాటల్ సాగెనునాడు మత్స్యపురిధామా రామచంద్రప్రభూ!

౨౪

చేజిక్కెన్ గద రావణుండు కరుణా శ్రీమీర — "రాత్రించరా
ధాత్రిజా! పొమ్ము గణాగ్రణుండ" వను చోరా! మేల [illegible]
నే జన్మాంతర సౌ సాదంబాయిది తండ్రీ! యుగ్ర సామాన్య నీ
యోచింపన్ దగుగాని మత్స్యపురిబాబా! రామచంద్రప్రభూ!

౨౫

అవతారంబును దాల్చినందుకు దశాశ్యాదిసహాతంబు [illegible]
నవని భారము మాన్చినావు సతితో నానందమున్ [illegible]
వవలన్ సర్వజనుల్ నుతింపగ సమోధ్యాసీమ బాలించినా
విదె జోతల్ గ్రహియింపు మత్స్యపురివాసీ రామచంద్రప్రభూ!

౨౬

ఆయుష్యంబు శుభంబు వృద్ధి ధనధాన్యప్రాప్తి విద్యాయశ
స్సౌఖ్యయవోగ్యము జానకీవర పదాబ్జ ద్వంద్వ కైంకర్యముల్
శ్రీయుక్ క్షేమ మరోగతా విభవముల్ జేకూర్చు మాలించినన్
వ్రాయింపన్ పఠియింప నీ మహిమ దేవా రామచంద్రప్రభూ!

శ్రీమతే రామానుజాయ నమః

భగవంతుడు సర్వసముడు

జిజ్ఞాసువు :- శ్రీమతి చూడామణి.

ప్రశ్న:- భ. గీ. అ. 10 శ్లో॥ 4 లో "బుద్ధిర్జ్ఞాన మసమ్మోహః .... భవంతిభావా భూతానాం మత్త ఏవ" అని.

పైనచెప్పబడిన బుద్ధ్యాదులను నేనే అని కదా శ్రీకృష్ణపరమాత్మ సెలవిచ్చెను. మరియు ఆ అధ్యాయములోనే అ. 10 శ్లో॥ లో

"తేషాం సతతయుక్తానాం
భజతాం; ప్రీతిపూర్వకం
దదామి బుద్ధియోగం తం
యేన మాముపయాంతి తే"

"తేషా మేవా నుకంపార్థం।
అహ మజ్ఞానజం తమః।
నాశయా మ్యాత్మభావస్థో।
జ్ఞానదీపేన భాస్వతా"॥.

"నాతో నిత్య సంసర్గమును కోరుచున్నవారై నన్ను భజించుజ్ఞానులను నాయందుకోరిన ఆ విశదతమమైన సాక్షాత్కార జ్ఞానమును ప్రేమతో ఇచ్చుచున్నాను. దానిచేత వారు నన్ను పొందగలరు. నేను వారిని అనుగ్రహించుటకొరకు వారి మనస్సునకు గోచరించుచు నన్ను గూర్చిన జ్ఞానమనెడు ప్రకాశించుచున్న దీపముచే అజ్ఞానము వలన పుట్టిన విషయవాసనామయమను చీకటిని పోగొట్టుదును." అనియు—

మరియు ఇందులకు వ్యతిరేకముగ అ 9 శ్లో॥లో

"అవజానంతి మాం మూఢాః।
మానుషీం తను మాశ్రితం।
పరంభావ మజానంతః।
మమ భూత మహేశ్వరం"॥,

మూఢులైనవారు బ్రహ్మ-రుద్ర-ఇంద్రాదులకుకూడ యధిపతియైన నేను కరుణచే మానవ శరీరము ధరించినను నా యొక్క పరత్వమును తెలుసుకొన లేనివారై, నన్ను అనాదరించుచున్నారు.

"మోఘాశాః మోఘకర్మాణః।
మోఘజ్ఞానాః విచేతసః"॥

అట్టివారి కోరికలు వ్యర్థములే, వారికర్మములు నిరర్థకములే. వారి జ్ఞానము నిష్ఫలమే. వారు యదార్థజ్ఞానరహితులగుచున్నారు," అనియు—

మరియు అ. 16. శ్లో॥ 19 లో-

"తా నహం ద్విషతః క్రూరాన్।
సంసారేషు నరాధమాన్।
క్షిపా మ్యజస్ర మశుభాన్।
ఆసురీ ష్వేవ యోనిషు"॥

"ఆసురీం యోని మాపన్నాః।
మూఢా జన్మని జన్మని।
మా మప్రాప్యైవ కౌంతేయ।
తతో యాం త్యధమాం గతిం"॥

నన్ను ద్వేషించునట్టి క్రూరులు పాపులునగు నీ నరాధములను అశుభములైన అసుర జన్మముల యందే జన్మింపజేయు చుందును.

ఓ అర్జునా, వారు మరింత విపరీత జ్ఞానులై నన్ను ఏ జన్మములోను పొందజాలనివారై ఒకదానికంటె మరియొకటి నీచముగ నుండునట్టి అధమాధమ జన్మములను పొందుచుందురు.

అని ఈ విధముగను పరస్పర విరుద్ధముగ నుండునటుల తెలిపెను. ఆయన "సమోహం సర్వభూతేషు న మే ద్వేష్యోస్తి న ప్రియః" అని అందరియందు సమత్వబుద్ధిని కలిగి యుండి ఎవరి యందును ద్వేషముగాని ప్రీతిని గాని లేనట్టి నిష్పక్షపాతి గదా మరియు "గతిర్భర్తా ప్రభు స్సాక్షీ । నివాస శ్శరణం సుహృత్" అనునటుల సమస్తకల్యాణ గుణా కరుడు గదా నవవిధ సంబంధములచేతను కరుణించవలసిన, రక్షించ వలసిన బాధ్యత కలవాడుగదా జీవులందరకును మంచి బుద్ధినే యిచ్చి మంచిపనుల యందే ప్రవ ర్తింపజేసి అందరిని ఏల ముక్తులను గావించరాదు కొందరిని బద్ధులను చేయుటేల కొందరిని ముక్తు లను జేయుటయేల ?.

జ వా బు :-

అమ్మా! నీ కిట్టి జిజ్ఞాస కలుగుట మంచిదియే నిజముగ దీనికి జవాబును నీవు బాగుగ ఎరిగిన దియే నీ నిత్య జీవితానుష్ఠానములో విశ్వాస ములో నున్నదియే. అయినను లోకోపకార బుద్ధ్యా సర్వజన సువిదితము కొరకై అడిగితివి. నాకు తెలిసినంతవరకు తెలుప ప్రయత్నింతును. నీ ప్రశ్నలోనే యిందులకు జవాబునూడ యిమి డియే యున్నది, 'సంశయాత్మా వినశ్యతి' అని సాయించిన సర్వేశ్వరుడు స్వవచనములలోనే సంశయించుటను అనర్థము సియుచు గదా, కాని ఆయన ఉపదేశములు గంభీరములు పరిమితి గల అల్పజ్ఞులము మనకు వెంటనే యాథార్థము స్ఫురించుట గాని, స్ఫురించినను అందు విశ్వా సము జనించుట గాని, విశ్వసించి నను అనుష్ఠించ గల, అనుసరించగల ధైర్య – సాహసములు, ఉత్సాహ – ప్రేరేపణలు కలుగుటగాని దుర్లభ ములు. అవియు వాని కటాక్షసంజనితము లేకదా.

భారతయుద్ధానంతరమున బ్రహ్మచారియగు ఉదంకుడను నొక ఋషి శ్రీకృష్ణపరమాత్మని వద్దకువచ్చి యిట్టి ప్రశ్ననే వేసెను. "ఏమయ్యా! బుద్ధినిచ్చువాడవు నీవేగదా. పాండవులకు మంచి బుద్ధినిచ్చి నిన్నాశ్రయించు లాగునచేసి, నీవు వారిపక్షము వహించి వారి యోగక్షేమముల సమకూర్చనేల ? దుర్యోధనాదులకు దుష్టబుద్ధి నిచ్చి, వారు సమూలనాశన మగునటుల చేయ నేల ? నీ కింత విషమస్వభావము, పక్షపాతము కూడదు." అని అనెను. అందులకు శ్రీకృష్ణుడు అది వారి వారి కర్మానుగుణముగ జరుగును. నీ కింకను జ్ఞానానుభవములు కలుగలేదు. గురువు నాశ్రయించి, వారి యుపదేశానుసారముగ శాస్త్రాభ్యాస మాచరింపుము" అని సమాధాన మిచ్చి పంపివేసెను.

సర్వేశ్వరుడు సర్వసముడు ఆయనకు ఒకరిపై ద్వేషముగాని మరొకరిపై ప్రీతిగాని సహజముగ లేవు. ఈవిషయము మనము ప్రత్యక్షముగ నందును. ప్రతి అణువు నందును. దృగ్గోచర మగుచునే యున్నది. అనుభవములోనిది నమ్ముచునే యున్నది మాకును. ప్రతి ప్రాణికిని వాని వాని యనుభవమునకు కావలసిన దేహమును యింద్రి యములను విషయములను అనుగ్రహించి యున్నాడు. పిపీలికాది బ్రహ్మపర్యంతము ఎవరి స్వాతంత్ర్యము వారిదే. ఎవరనుభవము వారిదే. ఒకరి దానివలన మరియొకరి దానికి సంబంధము లేదు. సంకుచితత్వము లేదు.

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడును, అవాప్త సమస్త కాముడును, నిరస్త సమస్త సమాభ్యధిక సంభావనుడును నగు శ్రియఃపతికి ఈ సృష్టి – స్థితి – లయముల ప్రవృత్తికి కారణ మేమి? కేవలము లీలా మాత్రమేకదా. అంతను

వరకు అనుసరించవలసినట్టి కట్టుబాట్లను పాటించుచున్నప్పుడే కదా ఆటసాగును. అది ఆనందకారి యగును. మధ్యలో నిర్గుణత్వమును వహించిన గాని, వైషమ్యబుద్ధిచే పక్షపాతమాచరించినగాని ఆట రసము విరసము గాకుండునా? నిర్ణయించుకున్న నియమములను తానే ఉల్లంఘించునట్టి గాని ఉపేక్షించునట్టిగాని వ్యక్తి నాయకుడు కాగలడా? లేక అట్టివాని ఆట ఆదిలోనే అంతమొందకుండునా? కావుననే లీలారసము ననుభవించ గోరిన శ్రియఃపతి సృష్టి – పరిపాలన – ప్రళయ – మోక్షములకు కొన్ని నియమములను నిర్ణయించి వాని ననుసరించుటకు తాను కూడ కొన్ని నియమములను ఏర్పరచుకొనెను. అందు చేతనే ఉపనిషదర్థ రహస్యములను సమన్వయ పరచి వెల్లడిపరచిన వ్యాసమహర్షి బ్రహ్మసూత్రములలో "వైషమ్యనైర్ఘృణ్యేన సాపేక్షత్వాత్ తథాహి దర్శయతి" అని సూత్రీకరించెను.

అనగా భగవంతుడు ఎట్టి విషమభావమును ఎవరియందును కలవాడు కాడు. దయ, వాత్సల్యము సర్వజ్ఞత్వము, సర్వశక్తిత్వము, సర్వేశ్వరత్వము, సౌశీల్యము, సౌలభ్యము మున్నగు అనంత కల్యాణగుణముల పరిపూర్ణముగను, సహజముగను కలిగి యుండువాడే గాని యేమాత్రము లోపముగలవాడు కాడు. గనుకనే, జీవులకు వారి వారి కర్మానుగుణముగ ఫలితము ననుగ్రహించుచుండును. ఈ విషయమే–

"ఏష ఏవ సాధు కర్మ కారయతి"

"నాయమాత్మా ...... యమేవైష వృణుతే తేనలభ్యః తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వాం" ఎవడు తనయందు ప్రీతికలిగి యుండునో, అట్టివానియందు తాను ప్రీతిగలవాడై వానిని తన కటాక్షపాత్రునిగ జేసి పరమాత్మ వానికి తన స్వస్వరూపమును సాక్షాత్కరింప జేసి రక్షించును.

ఏ కర్మములు ఎట్టి ఫలితము లిచ్చునో తానే స్వయముగ శాస్త్రముల మూలముగ ఆజ్ఞయిచ్చి యున్నాడు. ఎవరు దేని నాచరింతురో తదనుకూలమగు ఫలమును వారిచే ననుభవింపజేయుచుండును. లీలకై సృష్టించుట, నియమముల నేర్పరచి శాస్త్రరూపముగ వానిని వెల్లడించుట వాని ద్వారా తదనుగుణమగు శిక్ష లేక రక్షణాదులనిచ్చి పరిపాలించుట, ఆట గాండ్రు అలసిసొలసినపుడు వలయు విశ్రాంతి రూపముగ ప్రళయాదులను కలిగించుచుండుట, ఆటయందు విరక్తికలిగి తనవద్దనే సుఖముగ కూర్చొని యానందించగోరి తనను ఆశ్రయించు వారలకు మోక్షము నిచ్చుచుండుటచే సర్వేశ్వరుని సర్వసమత్వమున్ను, కల్యాణగుణాకరత్వమున్ను తెలియుచున్నది.

ఆటగాండ్రగు, జీవులను, ఆటవస్తువులగు ప్రకృతిని సృజించుట, ఆట నియమములగు శాస్త్రాదుల నేర్పరచి వాటిని ప్రవర్తింపజేయుట ఆటకుకువలయు దేహేంద్రియబుద్ధి శక్తులను ప్రసాదించుట, సంసారరూపమగు ఆట నాడించుచుండుట, ఆటగాండ్రు అనుసరించు అనుష్ఠానమునుబట్టి వారి వారికి శిక్షణో లేక రక్షణో; పై తరగతియో లేక క్రింది తరగతియో; ఉత్తీర్ణతో లేక అనుత్తీర్ణతో దొంగ యనుటయో లేక దొర యనుటయో; పచ్చి యనుటయో లేక పండను టయో ఇత్యాది ఫలితములను కలిగించుచుండును. నియమ వ్యతిరేకులై శారీరక – మానసిక – ఆధ్యాత్మిక బాధలను పొందినవారలకు, శారీరక–మానసిక – ఆధ్యాత్మికములగు బాహ్యాంభ్యంతర ఔషధములనిచ్చి, కట్టుగట్టి చికిత్సల చేయుచుండును, అలసిపోయిన వారలకు విశ్రాంతి నిచ్చుచుండును. ఈకృత్యములయందు మాత్రమే భగవంతునియొక్క కర్తృత్వము.

ఇచ్చిన ఆటవస్తువులతో, వానిని సదుపయోగ పరచియో, దురుపయోగ పరచియో లేక ఉపయోగపరచకయో లేక పాడుచేసియో నడచుకొనుటయు, ఏర్పరచిన నియమములను అనుసరించి బాగుపడుటయో లేక అనుసరించక చెడిపోవుటయో, ఇట్లు వీటియందు మాత్రము ఆటగాండ్రగు జీవులదే కర్తృత్వము వీనిలోనూ తనే మిగత విషయములలో జీవునికి కర్తృత్వముగాని స్వాతంత్ర్యము గాని లేనే లేదు. ఉన్న జీవునికి స్వాతంత్ర్యము కలదు. ఈ స్వాతంత్ర్యము కర్తృత్వముకూడ భగవంతుడిచ్చిన ఈ దేహేంద్రియ బుద్ధులను బట్టియు, ఆయన కల్పించిన అవకాశములను బట్టియు, ఆయన ప్రసాదించు శిక్షణ రక్షణలను బట్టియు నడుచుకొనవలసినదేగాన వీని విషయములోకూడ నిరుపాధిక కర్తృత్వము భగవంతునిదే. గనుకనే-

"పరాత్తు తచ్ఛ్రుతేః" అని వ్యాసమహర్షి బ్రహ్మసూత్రములలో సూత్రించెను. అనగా:- జీవునియందు తోచెడి కర్తృత్వము భగవదధీనమైనది.

ఈ యర్థమే భ. గీ. 3 2 "ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః, అహంకార విమూఢాత్మా కర్తాహమితి మన్యతే" భగవదాజ్ఞచే ప్రకృతియొక్క సత్త్వరజస్తమో గుణములచే అనేకములుగ జరుగుచున్న కర్మములను గూర్చి అహంకారముచే నేను కర్తను కొను వాడు పూర్తిగ మూఢుడు సుమా.

"నాన్యం గుణేభ్యః కర్తారం"
"కార్యకారణ కర్తృత్వే"
"కారణం గుణసంగోస్య"
"తత్రైవం సతి కర్తారం"
"అధిష్ఠానం తథా కర్తా"

అని అనేకస్థలముల యందు ఈయర్థమే ప్రతిపాదింపబడి యున్నది.

జీవులు రెండు రకములుగ గదా యుందురు. బుభుక్షువులు. ముముక్షువులు. భగవంతుడు వీరల యాటకై తాను నూగు నియమములను ఏర్పరచుకొని వానిననుసరించి వీరల నాడించుచుండును.

1. ఉపేక్షకత్వం, 2. అనుమంతృత్వం, 3. ప్రయోజయితృత్వం.

1. ఉపేక్షకత్వమనగా:- జీవులు తమ [illegible] రుచి ననుసరించి భగవంతుడిచ్చిన వస్తువులతో ఆడుచుండగా ఉదాసీనుడై జూచుచుండుట.

విద్య నేర్పిన ఉపాధ్యాయుడు పరీక్షాపత్రముల వ్రాయుచుండు విద్యార్థి విషయమున తప్పులు వ్రాయుచున్నను కేవలసాక్షిమాత్రుడై చూచుచుండునట్టుల.

"సర్వస్య చాహం హృది సన్నివిష్టః"
"ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి"

ఇత్యాదులలో తెలిపినట్లు భగవంతుడు తాను జీవుల ప్రవృత్తి-భోగానుభవముల విషయమున ఏమియు చేయుచున్నను వాండే యనుభవించునని, ఉదాసీనుడై యుండును.

2. అనుమంతృత్వము:- జీవులు తమ రుచిననుసరించి ఆటయందు ప్రవర్తించుచుండగా మంచికిగాని, చెడుకుగాని వలయు నవకాశములను కల్పించి తాను అనుమతించి వారలను వారి ప్రవృత్తులయందు ప్రవర్తింపజేయుచుండుట.

ఇక పరీక్షార్థి తప్పు వ్రాయుచున్నను, ఒప్పు వ్రాయుచున్నను, వాని వ్రాతకు కావలసిన స్థలమును, కుర్చీలు, బల్లలు, కాగితములు, పెన్సిళ్ళు

వగ్గరాలను ఉపాధ్యాయుడు ఇచ్చుచుండు నటువంటిది. ఈ గుణ స్వభావములను బుభుక్షువుల విషయమున ప్రసరింపజేయును.

3. ప్రయోజయితృత్వము:- దేనియందును ప్రవృత్తిలేనివానికి సత్ప్రవృత్తిని కల్పించుట. అనగా పరమాత్మ విరక్తములైన ఈ ఆటపాటలయందు సంపూర్ణవిరక్తి గలవారై పరమాత్మయందు మాత్రమే అనురక్తిగలవారై ఆటలను మానివేసి చేతనులైనప్పటికిని అచేతనమువలె పరమాత్మయొక్క శరణాగతిని జేసినవారి విషయమై, అట్టివారలయొక్క యోగక్షేమ బాధ్యతలను తానే వహించి, తనను వారలు చేరగలుగుటకు వలయు జ్ఞానమును కటాక్షించి, వారలనుష్ఠించవలసిన పరమైకాంత్యానుష్ఠాన విశేషముల నుపదేశించి ఆజ్ఞాపించి, పరివర్తింపజేసి, వారిని అర్థవంతములజేసి ముక్తులుగావించును.

ఈ సగీతాభాషితములు స్వరూప స్థితి సంకల్పములు, అంతవంతములని తెలుసుకొని, వానిని నాశించక అనంతము స్థిరమునగు ఆనందదాయి స్వరూపానుకూలమగు ఆచార్య కైంకర్యము మాత్రమే కోరు విద్యార్థికి ఉపాధ్యాయుడు సర్వమును తానే కలిగింపజేసి వానిని తన సాన్నిధ్యమున నుంచుకొని తన సాయుజ్యము నిచ్చుట వంటిది. ఈ స్వభావమును కేవల ముముక్షువులందును పరమైకాంతుల విషయమున ప్రసరింపజేయును.

జ్ఞానమునిచ్చుట, దానినుపయోగించిన విధమునట్టి ఫలితమునిచ్చి యనుభవింపజేయుటలో కర్తృత్వము, స్వాతంత్ర్యము భగవంతునిదే గాని యిచ్చిన జ్ఞానము నుపయోగించుకొనుటలో మాత్రము భగవదధీనమైన కర్తృత్వ స్వాతంత్ర్యములు జీవునివే శాస్త్రప్రవర్తనవరకు బాధ్యత భగవంతునిదే గాని తదనుసరణలో మాత్రము బాధ్యత జీవునిదే.

విజ్ఞాన కోశ వికాసము కలుగు మానవజన్మ వరకుగల ఆ క్రింది జన్మము లన్నియు జీవునికి మైనారిటీ స్థితివంటివి. మానవజన్మ మెజారిటీ స్థితివంటిది. కనుకనే శాస్త్రములు మానవుని కొరకే నిర్మితములైనవి, అనిగదా మాత్రము, "శాస్త్రం ఫలం ప్రయోక్తరి" భగవంతునియొక్క ప్రయోజయితృత్వ స్వభావము ననుభవించ దలచినవారు మాత్రము, అనన్యాః భగవత్కైంకర్యమునే తప్ప మరెట్టి యితర ప్రయోజనములను కాంక్షించనివారై యుండవలయును, చింతయంతః :- భగవంతునే సదా ధ్యానించుచుండవలయును.

పర్యుపాసతే :- భగవంతుని స్వరూప-రూప-గుణ-విభూతులలో నెల్ల పరిపూర్ణోపాసకులై యుండవలయును.

నిత్యాభియుక్తాః :- సర్వకాల సర్వావస్థలయందును భగవత్సంబంధమును గలవారలై యుండవలయును.

తదితరులకు ఈ యనుభవము శక్యము కాదు. ఇట్టివారలయొక్క యోగక్షేమముల భగవంతుడే వహించును.

భగవంతుడిచ్చిన జ్ఞానమును ఈ విధముగా ఉపయోగించు కొనుటలో మాత్రము వాని స్వాతంత్ర్యము ఆపేక్షిక కర్తృత్వము ఎటుల నుండును? దాని ఉపయోగభేదముల ననుసరించి ఫలభేదము లేల కలుగవలయునని ప్రశ్నింతువేమో అందులకొక చిన్న ఉదాహరణను తెలిపెదవినుము.

ఒక రాజునకు ముగ్గురు కుమారులు కలరు. రాజు ముగ్గురియందును సమానమైన ప్రేమ కల

వాడు. ముగ్గురిని కూడ తనంతవారినిగ జేసి ఆనందించ గోరుచుండెను. ముగ్గురికి కావలసిన వస్తు వాహనములను పలక పుస్తకములను సమానముగనిచ్చి ముగ్గురిని శ్రద్ధగ చదివించుచుండెను. అందొకడు దుష్టసహవాసము కలవాడై పరులకు హాని యపకారముల కలిగించుచు తనకు కావలసిన వానిని దొంగతనమున సంపాదించుటయో లేక బలాత్కారముగ యితరులవి లాగుకొనుటయో లేక నీచులయాచించి సంపాదించుటయో జేయుచు మందబుద్ధియై ఇంద్రియలోలుడై ఆటపాటల యందే ఆసక్తిగలవాడై తిరుగుచుండెను.

రెండవవాడు మంచిగాని చెడ్డగాని ఎట్టి సహవాసము చేయనివాడై తనకు కావలసిన వానిని రాజకీయ ఉద్యోగస్థుల నడిగి తీసుకొనుచు మందబుద్ధి, బద్ధకస్థుడై చదువకయు, ఆటపాటలు చేయకయు యుండెను.

మూడవవాడు మంచిసహవాసము గలవాడు వినయ విధేయతలు గలవాడు, సామాన్య చదువును త్వరలో పూర్తిజేసి రాజకీయ విద్యయందే ఆసక్తి గలవాడై తనకు కావలసిన వానిని తల్లి తండ్రుల నేయడిగి తీసుకొనుచు సదా తల్లి తండ్రుల సేవా శుశ్రూషాదులయందే ఆసక్తిగలవాడై యుండెను.

ముగ్గురికిని మైనార్టీ తీరినది. మేజర్లు అయిరి. ఈ ముగ్గురును తనగర్భసంజనితులే. తనచే సమానముగా పెంచబడినవారలేగాని రాజ్యాధికారము వహించుటకు మాత్రము యోగ్యతలు ముగ్గురి యందును సమానముగ లేకుండెను. ఈముగ్గురిలో ఎవడు యోగ్యుడో రాజ్యకిరీటమునకు ఎవడు అర్హుడో రాజునకు తెలియును. గాని తానై అట్టి యోగ్యుని పట్టాభిషిక్తునిజేసి వేసినచో మిగిలిన వారు ఈర్ష చెందుదురు. లోకులుకూడ తనను పక్షపాతియందురు. మరియు తాను పట్టాభిషిక్తునిగ నిర్ణయించినవాడు. తీరా ఆ సమయమునకు నాతడు పట్టాభిషేకము వద్దనినచో? వానికిది యిష్టమో కాదో ముందు తెలుసుకొనుట మంచిదికాదా. మరియు [illegible] తాను మంచి యోగ్యతగ నిర్ణయించుకొనెనో ఆ యోగ్యత ఆ పదవిని పొందిన పిమ్మటకూడ మారకుండగ యుండునా లేదా యను విషయమును స్వానుభవమున న్యాయముగ ముందుగనే పరీక్షించి జూచుట మేలుకాదా. అని ఆలోచించి ముగ్గురిని పిలిపించెను. ముగ్గురికి మూడు రూపాయలిచ్చి నాయనలారా, మీకు మా కిచ్చిన ఒక్కొక్క రూపాయితోను మీరు [illegible] వస్తువులనుకొని, మీ గదులను నింపవలసినది. ఈ మూడు గదులును సమానమైనవిగానే ఎవరైతే తనకిచ్చిన రూపాయితో కొనిన వస్తువుచే గదిని పూర్తిగ నింపగలుగునో వానికి నా సింహాసనమును నా రాజ్యమును యిచ్చెదను" అని చెప్పెను.

మొదటివాడు [illegible] [illegible]యుట అను చుండుట అలవాటు, గ్రామములోని పెంటను తెచ్చి ప్రతిదినము ఆ ప్రాంతములో గ్రామ [illegible] పోయుచుండువాడు, "ఒక్క-రూపాయితో గదిని పూర్తిగ నింపగల ఏ వస్తువు వచ్చును. ఈ పెంట వ్యర్థాగా పారపోయుచున్నది. గాన ఈ బండివారికి కొన్నికరాయి యిచ్చినచో దానినివారు తోలుకొనివచ్చి గదిని నింపగలరు"ని అని ఆలోచించెను. [illegible] [illegible] కొన్ని బండి [illegible] రాజకుమారుని గదిలో పెంటను నింపుటకు [illegible] నిరి. ఒకరూపాయకు నాలుగుబండ్ల పెంటను తోలించి మొదటి రాజకుమారుడు తనగదిని నింపెను. గాని గది పూర్తిగ నిండలేదు. సగముమాత్రము నిండెను. గ్రామము లోని మురుగు పెంట యగుటచే అమిత దుర్గంధము ఆ గదియే గాకుండగ ఆ పరిసరములన్నియు అపరిశుభ్రములాయెను. ఆ రాజకుమారుని కేగాక

ఆ ప్రాంతీయుల ఆరోగ్యమునకు కూడ భంగకరముగ నుండెను. ఆ రాజకుమారునికే దుర్భరముగను, కష్టముగను యుండెను.

రెండవవాడు [illegible] తిరిగెను. చివరి కతనికి వట్టిగడ్డి మోపులు చవుకగ కనుపించెను. మోపు అర్ధరూపాయి చొప్పున రెండు మోపులను కొని అతను తనగదిని నింపెను. గాని ఆ గదియు పూర్తిగ నింపలేదు. సగముమాత్రమే నిండెను. దీనివలన దుర్గంధము గాని, ఆరోగ్యహాని గాని లేదు గాని ఉపయోగముకూడ లేకుండెను, ఆ రాజకుమారునికే అసంతృప్తికరముగను, ఆనంద రహితముగను యుండెను.

మూడవవాడు ఒక కాని పెట్టి ఒక ప్రమిద ఒక వత్తి దానిలో నూనెయును పోసెను. ఒక కాని పెట్టి అగ్గిపెట్టెను కొనెను. తన గదినంతయు పూర్తిగ [illegible] ఆ గదియంతయు చక్కగ ప్రకాశించుచు ఆగదికే గాకుండగ ఆ పరిసరములకే కాంతిని, ఉల్లాసమును, ఆనందమును కలుగజేయుచుండెను. [illegible] గది కాంతివంతమాయెను. [illegible] యుండెను.

మరునాడు రాజు యథాప్రకారము [illegible] పరీక్షించుటకై వచ్చెను. [illegible] సమీపమునకే వెళ్ళలేకపోయెను. [illegible] వెళ్ళెను గాని, ఆ [illegible] తనను కూడ [illegible]. మూడవవాని వద్దకు వెళ్ళెను. [illegible] కలిగెను, తాను ఆ గది లోనికి వచ్చి తనకుమారుని ఆనందముతో కౌగిలించుకొనెను. రాజే స్వయముగ ఆ మూడవ కుమారుని తీసుకొని వెళ్ళి తన సింహాసనమున గూర్చుండబెట్టుకొని అతనికి పట్టాభిషేకము నొనర్చి తానానందించి కుమారుని యానందింపజేసి మంత్రిసామంతుల నానందింప జేసెను.

ఇచ్చువాడు ఒకడే అయినప్పటికిని ఇవ్వబడిన వస్తువు ఒకరకమైనదే అయినప్పటికిని, అను భవింప జేయువాడు వకడే అయినప్పటికిన్ని వీటన్నిటి లోను మనకెట్టి స్వాతంత్ర్యము లేనప్పటికిన్ని ఆ వస్తువును మనము ఉపయోగించుట ననుసరించి ఫలితము రకరకములుగ కలుగుచుండును. ఇష్టమున్నను ఇష్టము లేకున్నను ఆ ఫలితానుభవముమాత్రము మనకు తప్పదు.

సృష్టించిన భగవంతుడు మానవమాత్రులందరకును కూడ దేహేంద్రియ మనో బుద్ధి ప్రాణ విషయముల సమానముగనే యిచ్చి యున్నాడు. వానిని సదుపయోగపరచి భగవంతుని తెలుసుకొని ఆయనకు మనకుగల నవవిధ సంబంధముల నెరిగి తజ్జనిత ఫలమనుకొనే ఆయన సాయుజ్యమును పొందగోరి సదా ఆయనను భజించుచుండినచో సర్వసముడగు ఆయనకుకూడ మనపై ప్రీతి కలిగి, తన సాయుజ్యమును పొందుటకు వలయు బుద్ధియోగమును కలుగ జేసి తానే ఉపాయభూతుడై తన సాయుజ్యమును తానే యిచ్చును.

లేక యిచ్చినవానిని దురుపయోగపరచితిమా పరమాత్మేతర క్షుద్ర విషయలంపటులమై విషయానుభవములనే యనుభవించుచు ప్రకృతిబద్ధుల మై యుందుము.

భగవంతుడు ఎవరేది కోరి,తదనుకూల యనుష్ఠానములను కలిగియుందురో వారల కట్టిదానినే యనుగ్రహించును. గనుకనే ఆయన సర్వస్వాతంత్రుండు, సర్వనియంత, అనంతకల్యాణగుణాకరుడు, ఎవరి యందును పక్షపాతము లేని సర్వసముడు.

భక్తినివేదన పాఠకులకు

విజ్ఞప్తి

పాఠకమహాశయులారా:-

తమకు లోగడ అనేకపర్యాయములు యీ పత్రిక నిర్వహణంలో మా యిబ్బందులను గురించి తెలుపుతూ తమ తమ చందాలు చెల్లించి మాకు తోడ్పడవలసినదిగా ప్రకటించి యున్నాము. మా ప్రకటనలను చూచిన అనేకమంది మాకు చందాలు పంపించి మాకు యీ పత్రికనిర్వహణంలో తోడ్పడినమాట యథార్థమే. అట్టివారికందరికిని మేమెంతయు కృతజ్ఞులము.

కాని యింకాఅనేకమంది చందాలను చెల్లించవలసియున్నారు. అట్టివారు యీ ప్రకటనానంతరమయినా వారిబాకీలు చెల్లించి మాకు తోడ్పడగలరని ఆశిస్తున్నాము.

మీరు సకాలమునకు చందాలు చెల్లించనందున అనవసరమైనయు ఖర్చులతో మా ఏజంటు మీదగ్గరకు రావలసివచ్చుచున్నది. అట్లు వచ్చినప్పుడైనను బాకీలు సరిగా చెల్లించక, మేము అంతబాకీలేమని కొందరూ, మేము ఎప్పుడో పంపినామని కొందరూ, మా లెక్కలు సరిగాలేవని కొందరూ, మేము సంఘమునకు యెంతో సహాయము చేసినాము మేముకూడా చందాలు చెల్లించవలయునా అనికొందరూ యీవిధముగా మా ఏజంట్లకు చెప్పుచున్నారు. సంఘాభివృద్ధికై పాటుపడుచున్న సంఘాభిమానులకు మేమెంతయు కృతజ్ఞులము, గాని అందువల్ల పత్రికచందాలు చెల్లించనిచో పత్రికనెట్లు ప్రచురించగలమో ఒకసారి ఆలోచించుడు, యీ పత్రికకూడా సంఘాభివృద్ధికై స్థాపించబడినదియేగదా? మీరంతా సరిగా చందాలు చెల్లించినచో పత్రికను యింకా ఎంతయో ఆకర్షణీయముగా ప్రచురించగలము, గాన సహృదయులగు పాఠకమహాశయులు, తమ చందాలు పూర్తిగా చెల్లించవలసినదిగా ప్రార్థిస్తున్నాము. సాధ్యమయినంతలో కొద్దిరోజులలో మా ఏజంటు మీ దగ్గరకు వచ్చెదరు. మీ చందాలు వారికిచెల్లించి, అచ్చురశీదు వారినుండి పొందవలసినదిగా ప్రార్థిస్తున్నాము. యీ దుర్ముఖి సంవత్సరము ఆఖరువరకు మీరు యివ్వవలసిన బాకీలు పూర్తిగా చెల్లించగలరనియు యీసారి మీదగ్గరకు వచ్చుచున్న మా ఏజంటును రిక్తహస్తములతో పంపరనియు ఆశిస్తున్నాము.


ఇట్లు,
సంపాదకులు.

శ్రీ[illegible]

దుర్ముఖి-ఆశ్వయుజము

సాలుచందా రు 1-4-0

బదరీ క్షేత్రములో నిర్మించుచున్న అష్టాక్షరి మందిరము



అదే బదరీక్షేత్రము - [illegible] - [illegible] పర్వతము - ఈ పర్వతప్రాంతమునందలి సమతల ప్రదేశమున [illegible] ఇదే అష్టాక్షరిమందిర ఛాయాచిత్రము.

[illegible] సమీపముననే [illegible] పైన మబ్బుపట్టినది. [illegible] పనివారందఱు అడ్డముగా నిలబడి యున్నారు. [illegible] గోచరించుచున్నది చూడుడు.

[illegible] కట్టియున్నట్లు కనిపించుచున్నవి. గుమ్మములు పెట్టి [illegible] పూర్తియైనట్లే యనవచ్చును. అడుగో చిత్రములో [illegible] స్వామివారు. అష్టాక్షరీమందిర నిర్మాణార్థమై [illegible] బదరీక్షేత్రము. మందిరమా - [illegible] నిర్మింపబడుచున్న [illegible].

బదరీకి విచ్చేసిన ప్రతిమానవుడు, వారము దినములైన నందుండి బదరీనారాయణ శ్రీనివాస రామానుజ మూర్తులను సేవించుకొనుచు పరమపవిత్రమైన అష్టాక్షరీమంత్రమును జపించి తరించవలెనని మనసంఘ అధ్యక్ష కార్యదర్శుల సంకల్పము.

అసూయాపరులెంత యాక్రోశించినను ఈ మహామహులు తలపెట్టిన అష్టాక్షరీమందిర నిర్మాణ కార్యక్రమము అవ్యాహతముగా జరిగిపోతీరును. ఇది రామానుజార్య దివ్యాజ్ఞ. అవ్యాహతపరాక్రమ - వర్ధతా మభివర్ధతా మని ప్రపన్నులు మంగళాశాసనము చేయుదురు గాక.

ఈ అష్టాక్షరీ మందిరనిర్మాణార్థమై తమ పవిత్రద్రవ్యమును దానమిచ్చిన వారలభాగ్యమే భాగ్యము. నిజముగావారు మహానుభావులు. శరీరములు — అస్థిరములనియు,

విభవములు — శాశ్వతములు కావనియు.

మృత్యువు — నిత్యసన్నిహితమై యుండుననియు

తలచి ధర్మసంగ్రహమునకై త్వరపడిన వారలు. పదార్థమును ఇహమందే దాచుకొన్న ధన్యాత్ములు. కొందరు బదరీలో అష్టాక్షరీ మందిరము కట్టుట లేదనియు, కట్టుచున్నట్లు మనకు తెలియదనియు ఇత్యాది కంఠదండములు కొన్ని పరోక్షా పరోక్షములందు మాకు వినవచ్చుచున్నవి. వైదికధర్మపరులలో ఇట్టికలహములు కల్పించువారున్నను పనిపాటలులేని వారి బాధపడలేక వారి నమ్మకమునకే స్వామియాత్రము పత్రికలో ప్రకటించవలసి వచ్చినది.

పరమపదములో భగవంతుడున్నాడని నమ్మకమేమి? మనమేమిచేయుదుము భగవన్నామము అనుసరించవలెనని నమ్మకమేమి? అన్నచో దానికి ప్రత్యక్షనిదర్శనమేమి చూపగలము? అన్నిటికి ప్రధానమైనది మహావిశ్వాసము. విశ్వాసమునకు సంశయాత్మ, ఎందులకు కొరగాదు.

సర్వవిధ సంబంధములు వదలుకొని సన్యాసులై సర్వేశ్వరునియందు భరమునిడి ప్రశాంతముగా కాలక్షేపము చేయవలసియున్న యీ సమయములో మనస్వామివారే నిర్వాహకులు. ఇంతకన్నా నిగ్రహముమంతని పరమాత్మను మన్నారో సర్వాంతర్యామియైన సర్వేశ్వరుడెఱుంగును.

సంఘమునందు అభిమానముంచి, స్వామియందు విశ్వాసముంచి, సర్వేశ్వరునియందు భక్తినుంచి బదరిలో నిర్మింపబడుచున్న అష్టాక్షరీ మందిరములోని గరుడకు దానముచేసిన వైదికధర్మపరులందరు తమ వైదికధర్మము సార్థకమైనంతత్వరలో పూర్తిచేయింతురని మరియొకసారి విన్నవించుచున్నాము.

అష్టాక్షరీమందిర నిర్మాణ వైదికధర్మపరులందరు కట్టించు నిమిత్తమై తమపేర్లు పత్రికలలో ప్రకటించియు, స్వయముగా మిమ్ము దర్శించియు, మా కర్తవ్యము మీకు విన్నవించుచున్నాము. మందిరము త్వరలో పూర్తిచేయించు పుణ్యమునుపొంది సుఖించుడని కోరుచున్నాము. ——

సాంఘికవార్తలు (ఏప్రిల్ నుండి)

ఏలూరులో

శ్రీవైష్ణవసంఘ సమ్మేళనమువారి యాజమాన్యమున ఈ గ్రామములో వెంకటనగరు శ్రీజనార్దనస్వామివారి ఆలయములో 28-5-56 వ తేదీ శ్రీ నమ్మాళ్వార్ తిరునక్షత్రము, 19-6-56 వ తేదీ శ్రీ పెరియాళ్వార్ తిరునక్షత్రము, 8-8-56 వ తేదీ శ్రీ ఆండాళ్ తిరునక్షత్రము, 29-8-56 వ తేదీ కృష్ణ తిరునక్షత్రము. జరుపబడినవి.

1. శ్రీమాన్ మాడభూషి గోపాలాచార్యులవారు పిఠాపురం, 2. శ్రీమాన్ రాఘవ రామానుజదాసు గారు గోకులబృందావనం, 3. శ్రీమాన్ కుమారపురం కృష్ణమాచార్యులుగారు ప్రణవార్థసార వ్యాఖ్యాత తిరుమాంకావలు, 4. శ్రీమాన్ ప్రతివాది భయంకరం వెంకటాచార్యులుగారు కొవ్వూరు. భగవద్విషయ కాలక్షేప వ్యాసములు కృపచేసినారు.

9-9-56 వ తేదీ నుండి ఈ సంఘ గౌరవాధ్యక్షురాలగు శ్రీమతి వండూరి అనందమ్మగారిచే మధుర గోప వ్యాసములద్వారా భగవత్ కాలక్షేపము జరిపింపబడు చున్నది.

శుక్రవార ఏకాదశి ఉత్సవములు శ్రీ జనార్దనస్వామివారి ఆలయమునందున్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయ కాలక్షేపమండపమందు, ఈ సంఘ అనుబంధసంఘమగు శ్రీ ఆండాళ్ సేవాసంఘము యాజమాన్యమున శుక్రవారోత్సవములు అత్యుత్సాహముతో ప్రపన్నులవల్ల జరిపింపబడుచున్నవి. ఈ సమాచారమంతయు కార్యదర్శులగు శ్రీమాన్ వలివేటి కవుల రాఘవాచార్యులుగారు తెలియజేయుచున్నారు. ——

సాంఘిక వార్తలు



ఉండుపు శ్రీ యతిరాజ ష్నేవమహిళామండలివారి ఆరవశుక్రవారోత్సవ వార్షికోత్సవసభలు.

బందరు.

(శ్రావణమాసపత్రిక తరువాయి)

శ్రీ యతిరాజ సేవామహిళామండలివారి ఆరవ శుక్రవారోత్సవ వార్షికోత్సవసభలు. తరువాత శ్రీమతి అమరవాది వెంకటనరసమ్మగారు సంస్కృతభాషా ప్రశస్తిని గురించి సంస్కృతములో ఉపన్యసించిరి. తరువాత కార్యదర్శిని శ్రీమతి మరింగంటి సీతమ్మగారు సంస్కృతభాషా ప్రశస్తినిగురించి ఉపన్యసించిరి. తదనంతరము పాఠశాల బాలికలు శాకుంతల నాటకములో ఒకఘట్టమును ప్రదర్శించిరి. శ్రీ కోపల్లి అచ్యుతరామయ్యగారు [illegible] నాటిక వేయించిరి. పరీక్షలలో ప్యాసైనపిల్లలకు సర్టిఫికెట్లు ఇచ్చిరి. నాటకం పిల్లలకు [illegible] పిల్లలకు బహుమతులిచ్చిరి. శ్రీ తంగిరాల జానకమ్మ అను విద్యార్థినికి అధ్యక్షురాలు శ్రీమతి [illegible] గారు, సంస్కృత విద్యాభ్యాసమునకై రూ 25 లు, బహుమతినిచ్చిరి [illegible] సంస్కృత విద్యాభ్యాసమునకు రూ 25 లు ఇచ్చెదమని వాగ్దానముచేసిరి. భగవద్గీత [illegible] సంఘ కార్యదర్శి శ్రీ వంకాయల రామకృష్ణారావుగారు రూ 2 లు [illegible] నకు శ్రీమతి కలవటపు రుక్మిణమ్మగారు రూ 15 లు [illegible] రూ. 10 లు శ్రీ విశిష్టాద్వైత సిద్ధాంత ప్రవర్తక సంఘమువారు రూ 10 లు [illegible].

సభల 8 రోజులు శ్రీమాన్ [illegible] ఉదయం 9 [illegible] 11 ల వరకు ఉపన్యసించి సభ్యుల నానందపరిచిరి.

సభానంతరము కార్యదర్శిని శ్రీమతి మరింగంటి సీతమ్మగారు [illegible].

ఈ సభకు [illegible] వచ్చిన [illegible] వాటి ఖర్చులు.

రు. 25-0-0 ల నుండి రు. 2-0-0 ల వరకు చందాలవల్ల వసూలు.	430-0-0	[illegible]	228-0-0
రు. 1-0-0 చందా ఇచ్చినవారు.	94-0-0	ప్రసాదాలకు	50-0-0
రు. 0-8-0 చందాలిచ్చినవారు 28 మంది.	14-0-0	[illegible] ఖర్చులు	50-0-0
రు. 0-4-0 చందాలిచ్చినవారు.	2-8-0	[illegible]	110-0-0
రు. 1-8-0 చందా ఇచ్చినవారు.	1-8-0	పైరీజులు	40-0-0
కిట్నాలవల్ల వసూలు.	92-0-0	మైకు	14-0-0
		ప్రెస్సు ప్రింటింగ్ ఖర్చులు	50-0-0
		ఫోటోకు	26-0-0
రాబడి	634-0-0	ఉత్తరాలు పోస్టేజి ఖర్చులు	15-0-0
ఖర్చు	618-0-0	ఇతరఖర్చులు	35-0-0
నిల్వ-	16-0-0	ఖర్చు	618-0-0

శ్రీ ఆండాళ్ తల్లి తిరునక్షత్రముకూడ ఈ మహిళామండలివారు 6-8-56 మొదలు 8-8-56 వరకు అధ్యక్షురాలగు శ్రీమతి శ్రీపతి సీతమ్మగారు, కార్యదర్శిని శ్రీమతి మరింగంటి సీతమ్మగారు, శ్రీమతి [illegible] గార్లు. 3 రోజులు పరమ విలక్షణముగా జరిపించిరి. ఈ మహోత్సవములో [illegible] జరిగినవి.

హిందూపురములో

ఇచ్చట శ్రీ వేణుగోపాలస్వామివారి సన్నిధిలో శ్రీ [illegible] వేదాంత ప్రవర్తక శ్రీ విశిష్టాద్వైత [illegible] సభా కార్యనిర్వాహకవర్గముచే శ్రీకృష్ణజయంతీ మహోత్సవము 29-8-56 మొదలు 11-9-56 వరకు అత్యంత శ్రద్ధాభక్తులతో జరుపబడెను. అలంకారములు హరికథలు పురాణములు విలక్షణముగా జరిగెను.

రాజమండ్రిలో - రమణీయమైన - రామానుజకూటము

రాజమండ్రిలో అజ్ఞాతముగానున్న శ్రీ కొప్పర్తివారి తులసీ రామానుజకూటము. ఆగంతుక శ్రీవైష్ణవస్వాములకు అదృష్టవశాత్తు అనుకోనకుండగ అందివచ్చినది.

శ్రీ వైష్ణవస్వాములు శ్రీ [illegible]తీర్థమనదగిన గోదావరిలో స్నానము అన్నివసతులతో, కలకలలాడుచున్న తులసీ రామానుజ కూటములో నివాసము, ప్రాతస్సంధ్యాస్నాన సాయం రాత్రులందు భగవద్భాగవత కాలక్షేపగోష్ఠి, తీర్థ ప్రసాదవినియోగములు 3 [illegible] ఇట్టి సౌకర్యము ఈనాడు రాజమండ్రిలో ఆగంతుక స్వాములకు లభించినదన్నచో ఇది అభినందింపదగిన యంశముకాదా! అసంస్కృతముగానున్న ఈ రామానుజకూట మప్పుడే అచ్చటి స్థానికప్రముఖుల వల్లను సంస్కరింపబడి అన్నివసతులుగలిగి ఆనందమందించుచున్నది.

ఈ తులసీ రామానుజకూట జీర్ణోద్ధరణ కైంకర్య నిర్వహణార్థమై 19-8-56 వ తేది సమావేశమైన పురప్రముఖుల సమావేశములో కార్యనిర్వాహక వర్గమువారు గౌరవ కార్యదర్శిగా శ్రీమాన్ ముడుంబై వరాహనరసింహాచార్య బి. ఏ. స్వామివారిని నియమించిరి. వారి పర్యవేక్షణలో శ్రీ తులసీ రామానుజకూటమున ఇప్పటికిజరిగిన కైంకర్యములు.

1. శ్రీ [illegible] వెంకటసత్యవతిగారు వారి అమ్మమ్మగారగు శ్రీ కే. శే. ముడుంబై రంగనాయకమ్మగారి స్మృతిచిహ్నముగా [illegible] హాలును సంపూర్ణముగా ఎత్తుచేయించి గచ్చుచేయించినారు ఇందుకయ్యిన ఖర్చు 101-0-0

2. శ్రీ [illegible] గారు శ్రీమద్రామానుజుల విగ్రహప్రతిష్ఠ కనుకూలముగా ఉండునట్లు సింహాసనము కట్టించినారు. ఖర్చు 101-0-0.

3. శ్రీ [illegible] గారు వరండా కంతయు గచ్చుచేయించినారు. ఇందుకుఖర్చు 116-0-0.

4. శ్రీ పుదుత్త కామేశ్వరమ్మగారు శ్రీ రామానుజకూటములో వసతులుగా వచ్చేవారికి స్నానపానాదుల సౌకర్యము నిమిత్తము బోరింగు వేయించినారు. ఇందులకుఖర్చు 200-0-0.

5. శ్రీ మానేపల్లి భద్రంగారు వరండా ప్రక్కగది వసారా రెండు గచ్చుచేయించినారు. ఖర్చు 50-0-0.

6. శ్రీ నోటి [illegible]గారు హాలుప్రక్కగదిని గచ్చుచేయించినారు. ఇందులకుఖర్చు 35-0-0.

7. [illegible] గచ్చుచేయించుటకు పూనుకొన్నవారు శ్రీ గ్రంధివారి కుటుంబమువారు ఇందుకు ఖర్చు అంచనా 116-0-0.

ఈ పనులన్నియును సంపూర్తిగా నెరవేరినవి. శ్రీ రామానుజకూటములో ఎలక్ట్రిక్ దీపాలు వేయించుటకు ప్రయత్నము జరుగుచున్నది. ఒక్కొక్క దీపానికి రు. 25 లు చొప్పున 11 మంది భక్తులు 11 తిరునామములు ఇచ్చినారు. ఇంకను 5 దీపాలు కావలసియున్నవి ఇందుకు 5 గురు భక్తులు కావలసియున్నారు.

—: ఈ దిగువ సామగ్రి ఇచ్చినవారు :—

1. శ్రీ నోటి సుబ్బారావుగారు 1 బిందె, 1 గరిటె. 2. శ్రీ గొల్లపూడి సీతారత్నంగారు 1 గిన్నె. 3. శ్రీ పెరుమాళ్ళ సూర్యకాంతంగారు 1 గిన్నె. 4. శ్రీ [illegible]గారు 1 మరచెంబు. 5. శ్రీ పుదుత్త కామేశ్వరమ్మగారు 1 వెండి శఠగోపము 1 పళ్ళెము సమర్పించుటకు వాగ్దానము చేసినారు.

—: కైంకర్యములకు వాగ్దానముచేసిన మరికొందరు భక్తులు :—

1. శ్రీ బలభద్ర [illegible]గారు, 2. వెలువూరి వెంకటసత్యనారాయణమూర్తిగారు, 3. శ్రీ వానరాశి సోమరాజుగారు, 4. శ్రీ [illegible]గారు, 5. శ్రీ అమ్మూరి సూర్యారావుగారు.

—: మ రి యొ క సం తో ష వా ర్త :—

ఇదివరలో ఈ రామానుజకూటమునకు మునిసిపాలిటీవారిచే విధింపబడిన పన్నును తీసివేయుటకుగా ప్రస్తుతం మునిసిపల్ చైర్మన్‌గానున్న శ్రీ [illegible] వీరభద్రరావుగారును తదితర మునిసిపల్ కవున్సిలర్లున్నూ వా[illegible] గావించిరని తెలుపుటకు ఎంతయో సంతసించుచున్నాము.

మరియు - ప్రతినిత్యము ఒక్కొక్కరి గోత్రనామములతో ఉదయం సహస్రనామార్చన గావించుటకున్ను సాయంత్రం సమిష్టి సహస్రనామ పారాయణము జరిపించుటకున్ను, సహస్రనామార్చన చేయించువారికి తీర్థప్రసాదము లిచ్చుటకున్ను అందులకు 3-8-0 రుసుము, ఏర్పాటుచేసి అందులో 1-0-0 రామానుజకూట శాశ్వతనిధికి తీయుటకుగా తీర్మానింపబడినది. ఈ కార్యక్రమమును శ్రీమాన్ పురిహోళ్ళ వెంకటాచార్యులుగారు 28-8-56వ తేది నుండి జరిపించుచున్నారు. ఇప్పటికి షుమారు 100 మంది భక్తశిఖామణులు పేర్లు ఇచ్చినారు. ప్రతిరోజు ఒక్కొక్కరు ఒక్కొక్క సహస్రనామపూజ చేయించుచున్నారు. ప్రతి శుక్రవారము శ్రీ మురింగంటి రంగనాయకమ్మగారు శుక్రవారోత్సవములు జరిపించుచున్నారు. ప్రతి ఆదివారం సాయంత్రము 5 గంటలకు బ్రాహ్మీభూతులైన సమావేశము జరుగుచున్నది. సుమారు 300 ల మంది వచ్చుచున్నారు. శ్రీ పురిహోళ్ళ వెంకటాచార్యులుగారు సుందరకాండ పురాణ కాలక్షేపము సాగించుచున్నారు.

శ్రీ తులసీ రామానుజకూటములో జరుగుచున్న నిత్యకార్యక్రమము ఉదయం శ్రీ విష్ణుసహస్రనామార్చన, శ్రీ లక్ష్మీశతనామస్తోత్రం, తిరువారాధన. మధ్యాహ్నం గం. 2 ల నుండి గం. 4 ల వరకు కాలక్షేపము. సాయంత్రం గం. 4 ల నుండి గం. 6 ల వరకు, గీత, సంస్కృతం, ద్రావిడం, పాఠాలు. శ్రీయఃపతి ప్రేమను వహించిన భక్తశిఖామణులందరకు ఆయురారోగ్యపుత్రాది రాజ్యబంధు సమృద్ధిసంగ నిత్యశ్రీర్నిత్య మంగళములు గా నిరంతరము కాపాడుగాక.

ఇచ్చట శ్రీ విశిష్టాద్వైత ప్రచారకసంఘమువారి తరఫున కృష్ణ జన్మనక్షత్రమహోత్సవము వైభవముగా జరిగెను. పెక్కురుభక్తులు విచ్చేసి అవతారఘట్టమును విని తీర్థప్రసాదములు స్వీకరించిరి. బాలభక్తబృందము వారిచే కృష్ణావతారము నాటకము ప్రదర్శింపబడెను.

ము. రంగాచార్యులు, ము. నరసింహాచార్యులు, చి. తాయారమ్మ, చి. సుబ్బలక్ష్మీగారలు వివిధపాత్రలు ధరించి ప్రేక్షకుల నానందపరిచిరి. ఈ కార్యక్రమము నంతయు శ్రీమాన్ న. చ. రఘునాథాచార్యులుగారు శ్రీమాన్ ము. కృష్ణమాచార్యులుగారు నిర్వహించిరి.

మ ద రా సు.

ఇచ్చట శిలామందిరములో శ్రీ యతిరాజ సేవాసమితి మండలివారి ఆధ్వర్యమున శ్రీమతి మాట్లపల్లి చంద్రమ్మగారిచే కణ్ణన్ తిరునక్షత్రమహోత్సవము 29-8-56 మొదలు 1-9-56 వరకు కడువైభవముగా జరుపబడెను. శ్రీమాన్ ఇళంకిలి పార్థసారథి అయ్యంగారు పురాణకాలక్షేపముచేసిరి, శ్రీమతి కుమారి. సుధామణిగారి వీణాగానము, కుమారి పి, అమృతవల్లి నాట్యము రాధాకృష్ణులను ద్వారకానాథ అలంకారము, అందరి హృదయములను రంజింపజేసెను. తిరుమొళి సేవాకాలము జరిగెను.

సి కిం ద్రా బా దు లో

ఇచ్చట శ్రీ బదరీనారాయణ భక్తబృందమువారు శ్రీ హరినామ సంకీర్తనమున, శ్రీ బదరీనారాయణ తిరునక్షత్రమహోత్సవమును. బదరీ శ్రీనివాస పెరుమాళ్ళ కళ్యాణమున్ను యథావిధిగా అష్టోత్తర స్నానమున్ను, శ్రీ కణ్ణన్ తిరునక్షత్రోత్సవమునున్ను శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి దేవాలయములో 4 దినములు మహావైభవముగా జరిపిరి. ఈ మహోత్సవ కార్యక్రమములో శ్రీ శ్రీ శ్రీ పెదజీయరు శ్రీ చిన్నజీయరు స్వాములు అను శ్రీ శ్రీ శ్రీ 1008 శ్రీ సీతారామ యతీంద్రులవారు అధ్యక్షతను వహించి మధురోపన్యాసములతో భక్తులను సభ్యుల నానందపరిచిరి. ఈ ఉత్సవసందర్భములో బదరీనారాయణ భక్తబృందమువారు శ్రీ విశిష్టాద్వైత ప్రచారకసంఘమువారికి నూర్లు కట్నముగా సమర్పించిరి.

ఇటీవల ఇచ్చటికి శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘమువారి పనిమీద విచ్చేసిన శ్రీమాన్ కందాళ్ళ కుడిమళ్ళ రామానుజాచార్యులవారు 8-9-56 వ తేది సాయంత్రం కోటసిబిధిలోనున్న శ్రీ రామానుజ సిద్ధాంత ప్రచారక సంఘము వారి ఆఫీసులో "భక్తిప్రపత్తులు" 9-9-56 వ తేది సాయంకాలము శ్రీ వెంకటేశ్వర స్వామివారి సన్నిధిలో "ద్వయమంత్రార్థము" 10-9-56 వ తేది మధ్యాహ్నం మారేడుపల్లిలో శ్రీ తేలుకుంట్ల బాలకృష్ణయ్యగారి యింటివద్ద సమావేశమైన మహిళాగోష్ఠిలో "మంత్రార్థము" ఉపన్యసించిరి.

(తరువాయి 2 వ పేజీలో)

బదరీనారాయణమందలి

శ్రీ శ్రీనివాసరామానుజ స్వామివారి శాశ్వత నిధి దాతల నామధేయములు.

శ్రీ ముటుకుల సుబ్బారావుగారి ధర్మపత్ని నరసింగమ్మగారు, నల్లగొండ 29-0-0
,, భవిరిశెట్టి సత్తెయ్యగారి రత్తయ్యగారి కుమార్తె బాపమ్మగారు, నడిగూడెం 58-0-0
,, గుడిమెట్ల సుందరవల్లభరంగాచార్యులుగారు సికింద్రాబాద్ 28-0-0
,, రామిడి [illegible] గారు, [illegible]పాడు 30-0-0
,, మన్నవ సత్యనారాయణగారు, కొర్నెపాడు 28-0-0
,, కొండ్రు వెంకటసుబ్బమ్మగారు, కొర్నెపాడు 15-0-0
,, ఎద్దపల్లి వెంకటేశ్వర్లుగారు, కొర్నెపాడు 15-0-0
,, సాంబశెట్టి నాగేశ్వరరావుగారు, కొర్నెపాడు 28-0-0
,, మినుకుల గంగయ్యగారు, కొర్నెపాడు 15-0-0
,, చిలకపాటి కృష్ణమాచార్యులుగారు ,, 28-0-0
,, మన్నవ వెంకటసుబ్బయ్యగారు, కొర్నెపాడు 28-0-0
,, చేపల్లి రామచంద్రయ్యగారు, [illegible] 29-0-0
,, పెనుగొండ వెంకటసుబ్బారావుగారు, జగ్గయ్యపేట 29-0-0
,, చెంబువరపు నాగేశ్వరరావుగారు ,, 29-0-0
,, కుందా సుబ్రహ్మణ్యంగారు, జగ్గయ్యపేట 29-0-0
,, డా. [illegible] తిరుమల అప్పలాచార్యులుగారు సూర్యాపేట 10-0-0

శ్రీ చిత్తలూరి లక్ష్మయ్యగారు, వేణుగోపాలపురం 26-0-0
,, ముడుంబై లక్ష్మీనరసింహాచార్యులుగారు బండమీదచందుపట్ల 29-0-0
,, అల్లూ మల్లయ్యగారు, వానపాములు 26 రూ. వాగ్దానంలో వసూలు 15-0-0
,, వేములపల్లి చినరామయ్యగారు, వానపాములు 26 రూ. వాగ్దానంలో వసూలు 15-0-0
,, బొబ్బా రామారావుగారు, అగినపర్రు 25-0-0
,, మైనేని రామానుజమ్మగారు, అగినపర్రు 25-0-0
,, కొనూరు దామోదరయ్యగారి భార్య శాంతమ్మగారు, కొత్తవరం 26-0-0
,, కొల్లి అప్పారావుగారు, అప్పికట్ల 25-0-0
,, గడ్డం గోపమ్మగారు, నల్లగొండ 29-0-0
,, కమ్మరగుంట జయలక్ష్మమ్మగారు, కృష్ణరాజపుప్పం 29-0-0
,, కూరపాటి సీతారామయ్యశ్రేష్ఠిగారి కుమార్తె శ్రీనివాసంశ్రేష్ఠిగారు, మద్రాసు 29-0-0
,, కుక్కుటపు రామయ్యగారి కుమారుడు పిచ్చయ్యగారు, పొదుగంజి 29-0-0

శాశ్వతిక పూజలకు విరాళములనిచ్చిన దాతల్ల నామధేయములు

శ్రీ వెలగాని సరస్వతమ్మగారు, వానపాముల రు. 11-0-0
,, నుగ్గేని రత్తమ్మగారు, చిన్నపారుపూడి 11-0-0
,, ఉప్పలపాటి విమలాదేవిగారు, గురజ 11-0-0
,, మొర్నాని లక్ష్మీకాంతమ్మగారు, గురజ 11-0-0
,, చెరుకూరి వరలక్ష్మమ్మగారు, కామరగొల్లు 11-0-0
,, యార్లగడ్డ అన్నపూర్ణమ్మగారు, గుడివాడ 11-0-0
,, కాజా శేషారత్నంగారు, అప్పికట్ల 11-0-0
,, యార్లగడ్డ రాఘవమ్మగారు, అప్పికట్ల 11-0-0
,, కోనూరి జానకీరామమ్మగారు, ఉయ్యూరు 11-0-0
,, చిగురుపాటి కనకమ్మగారు, ముదునూరు 11-0-0
,, కొల్లి అంబమ్మగారు, ముదునూరు 11-0-0
,, కొల్లి వెంకటరత్నంగారి భార్య మహాలక్ష్మమ్మగారు, ముదునూరు 11-0-0
,, కొండపూడి జ్ఞానప్రసూనాంబగారు, గండిగుంట 11-0-0

శ్రీ వల్లభనేని వీరభద్రయ్యగారు, గండిగుంట 11-0-0
,, యలమంచలి సత్యవతమ్మగారు, గండిగుంట 11-0-0
,, వల్లభనేని రుక్మిణమ్మగారు, గండిగుంట 11-0-0
,, చదలవాడ సంపూర్ణమ్మగారు, మేడూరు 11-0-0
,, యలమంచలి అచ్చమ్మ, వెంకాయమ్మగార్లు 11-0-0
,, [illegible]నేని కోటేశ్వరమ్మగారు, మేడూరు 11-0-0
,, బొబ్బా నారాయణంగారు, అగినపర్రు 11-0-0
,, కాజా దుర్గమ్మగారు కొత్తరం 11-0-0
,, కానూరి వెంకటరామయ్యగారి భార్య పున్నమ్మగారు, కొత్తరం 11-0-0
,, వీరపనేని సోమయ్యగారు (సమారాధన పూజ) వానపాముల 11-0-0
,, కొమ్మా కోటేశ్వరమ్మగారు, ముదునూరు 11-0-0
,, కోనూరి శేషమ్మగారు, అప్పికట్ల 11-0-0

శ్రీ కొల్లి వెంకటరామయ్యగారి భార్య రామానుజమ్మగారు, అప్పికట్ల 11-0-0
,, నాదెళ్ళ బసవమ్మగారు, అప్పికట్ల 11-0-0
,, బొండా మాణిక్యంగారి భార్య రత్తమ్మగారు, భీమవరం 11-0-0
,, ఒకభక్తురాలు, భీమవరం 11-0-0
,, మడిపల్లి వెంకటఆంజ శ్రీరామజీ, భీమవరం 11-0-0
,, గిరిగినిడి వెంకట్రావుగారు, భీమవరం 11-0-0
,, నల్లం సుబ్బారావుగారు, గునుపూడి భీమవరం 11-0-0
,, కొళి నారాయణమూర్తిగారు, గునుపూడి - భీమవరం 11-0-0
,, కంచర్ల రామకృష్ణమూర్తిగారి భార్య లక్ష్మమ్మగారు, భీమవరం 11-0-0
,, తిరుమాళ్ళ తాతయ్యగారి భార్య వెంకట నరసమ్మగారు, భీమవరం 11-0-0
,, నల్లం రత్నమణిగారు, గునుపూడి-భీమవరం 11-0-0
,, కురిశేటి నాగభూషణంగారి భార్య సత్యవతమ్మగారు, భీమవరం 11-0-0
,, గుండు కృష్ణావతారంగారు, భీమవరం 11-0-0
,, నల్లం శ్రీరామమూర్తిగారు, గునుపూడి భీమవరం 11-0-0
,, ఆర్. రాధాకృష్ణయ్యగారు, మద్రాసు 11-0-0
,, పొత్తూరు కృష్ణవేణమ్మగారు, మద్రాసు 11-0-0
,, చీమకుర్తి రాధాకృష్ణయ్యగారు, మద్రాసు 11-0-0
,, చీకిళ్ళ [illegible]మ్మగారు, మద్రాసు 11-0-0

శ్రీ పువ్వాడ లక్ష్మీతాయారమ్మగారు, మద్రాసు 11-0-0
,, పద్మనాభుని శ్రీనివాసగుప్తగారు, మద్రాసు 11-0-0
,, పొన్నూరు లక్ష్మీనరసింహులు శ్రేష్ఠిగారు మద్రాసు 11-0-0
,, ఏల్చూరు అలివేలుమంగతాయారమ్మగారు మద్రాసు 11-0-0
,, నూగా కనకవల్లితాయారమ్మగారు, మద్రాసు 11-0-0
,, గుగ్గిలం లక్ష్మీనారాయణశ్రేష్ఠిగారు, మద్రాసు 11-0-0
,, శ్రీరాం రాధాకృష్ణయ్యగారు, మద్రాసు 11-0-0
,, మాదిరెడ్డి శేషగిరినాయుడుగారు, మద్రాసు 11-0-0
,, నాళ్ళ ముత్యమయ్య, శ్రీ చాగనుండ్ల జగన్నాథం, బొడ్డుపు జయరామయ్యగార్లు తిరుపూరు 11-0-0
,, పసుమర్తి సత్యనారాయణమూర్తి, నూపపుష్ప రామారావు, ధారా విశ్వనాథం, కంటె సీతారామయ్యగార్లు, తిరుపూరు 11-0-0
,, స. చ. కన్నూరి రంగాచార్యులుగారు, తిరుపూరు 11-0-0

శ్రీమదష్టాక్షరీ మందిర నిర్మాణములకై విరాళములు నొసంగిన దాతల నామధేయములు.

శ్రీమతి సముల భాగ్యలక్ష్మమ్మగారు, హిందూపురం ఇదివరలో రు 2000-0-0 ఇచ్చిరి. అదిగాక ఇప్పుడు తిరిగి ఇచ్చినది. రు. 1500-0-0

కట్నములు

సికింద్రాబాద్:- శ్రీ బదరీనారాయణ భక్తబృందమువారు నామకరణ జరిపిన నవమి శ్రీ [illegible] మహోత్సవ సందర్భములో సంఘమునకు సమర్పించిన కట్నం 5-0-0.
సికింద్రాబాద్:- జియ్యర్ గారి శ్రీ [illegible] నరసింహాచార్యులుగారు తమ కుమారుని ఉపనయన సందర్భములో శ్రీమాన్ [illegible] నరసింహాచార్యులుగారి ద్వారా సంఘమునకు సమర్పించిన కట్నం 2-0-0.
విశాఖపట్నం:- శ్రీ ద్వారం శ్రీనివాసమ్మగారు పంపిన శుక్రవారోత్సవముల సందర్భమున రు 3-0-0.
విజయవాడ:- శ్రీ త్రిదండి జియ్యర్ స్వామివారి తిరునక్షత్రోత్సవ సందర్భములో శ్రీ మారంశెట్టి సీతారామయ్యగారు సంఘమునకు సమర్పించిన కట్నం 1-0-0.
ఎర్రబోయినపల్లి:- శ్రీమాన్ [illegible] నరసింహం రామానుజాచార్యులుగారు తమ కుమారుని నామకరణ మహోత్సవ సందర్భములో సంఘమునకు సమర్పించిన కట్నం 2-0-0.
నూజివీడు:- శ్రీ పోలిశెట్టి కనకపల్లి నాగమ్మగారు, శ్రీ జియ్యర్ స్వామివారి తిరునక్షత్ర మహోత్సవ సందర్భములో రు 1-0-0. కృష్ణజయంతికి రు 1-0-0. చిరంజీవి కుమారుని అన్నప్రాశనకు రు 2-0-0. కట్నములు మొత్తం 4-0-0


[illegible] సకల శ్రేయస్సులు చేకూర్చుగాక.

భక్తినివేదన

Regd No A 195

శ్రీమతే రామానుజాయ నమః

హరే రామ హరే రామ రామ రామ హరే హరే।
హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే॥



ద్వితీయ శ్రీహరినామ సంకీర్తన మహాక్రతువు

ప్రారంభము :- శ్రీ దుర్ముఖినామ సంవత్సర ఆషాఢశుద్ధ ఏకాదశీ బుధవారము 18-7-1956.

సమాప్తి :- శ్రీ దుర్ముఖినామ సంవత్సర కార్తీకశుద్ధ ద్వాదశీ గురువారము 15-11-1956.

అర్హత :- భగవంతుని యందు భక్తిగల మానవమాత్రులందరును, అన్నివర్ణములవారును, అన్ని ఆశ్రమములలో నున్నవారును, అగు స్త్రీలు, పురుషులు, బాలురు, వృద్ధులును, ఇందు పాల్గొను నర్హత కలిగియున్నారు.

ఉద్దేశ్యము :- లోకకల్యాణము స్థలము :- భక్తులందరిగృహములలోను.

రుసుము లేక దక్షిణ :- ప్రతిదినము, దినమునకు 108 పర్యాయములకు తక్కువ గాకుండగ తమశక్తి ఉత్సాహావకాశముల ననుసరించి చేయకలిగినంత హెచ్చుగ నిష్కామముగా భగవత్ప్రేమ బుద్ధితో భగవత్ప్రీతికొరకై -

హరే రామ హరే రామ రామ రామ హరే హరే।
హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే॥

అను మహామంత్రమును జపించి చివర "శ్రీ కృష్ణార్పణమస్తు" అని భగవంతున కర్పణము చేయుటయే.

ఫలితము :- భగవత్కటాక్ష పాత్రులగుటయే.

ప్రియభక్తులారా!

దుర్లభమైన మానవజన్మ నెత్తినందులకు ఫలితము భగవంతుని నామసంకీర్తన మొనరించ గలుగుటయే కదా! ఇది భుక్తి ముక్తిదాయకము. సర్వపాపహరము సర్వసంపత్సిద్ధికరము. అనంతమగు భగవంతుని కల్యాణ గుణగణములలో-

"హరే రామ హరే రామ, రామ రామ హరే హరే।
హరే కృష్ణ హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హరే హరే॥"

అను నామసంకీర్తనము అత్యంత వైభవోపేతమైనది. మరియు కలియుగమున ప్రత్యేకము దీనియొక్క ప్రభావము వర్ణింపశక్యము కానిది.-

కాన బుభుక్షువులుగాని ముముక్షువులు గాని దీనిని సదా జపించుచుండుట సర్వశ్రేయోదాయకమైయున్నది.

సంవత్సరములో నతిపవిత్రమై పుణ్యవంతమై శ్రీహరి కతిప్రీతికరమైన మాసము చాతుర్మాసము. చాతుర్మాస్యమనగా ఆషాఢశుద్ధ ద్వాదశి మొదలు కార్తీకశుద్ధ

ద్వాదశివరకుగల నాలుగుమాసములున్ను, ఈ 120 రోజులున్ను, తప్పక ప్రతిమానవుడున్ను నిష్ఠతో శ్రీహరి నామములను స్మరించుచుండ వలెను. ఇదియే చాతుర్మాస్య వ్రతము. వ్రతములన్నింటిలోను సార్వత్రికమై శాశ్వతానంద పదవినీయగల వ్రతరాజ మీ చాతుర్మాస్యమే. దీనిని మానవులందరు కూడ చేయవచ్చును. చేయవలెను.

శ్లో॥ పాపీయాంసో దురాత్మాన స్సాధవో వా హరిప్రియాః
వ్రతం సమాచరే త్సమ్యక్ ప్రాప్తే మాసచతుష్టయే॥
బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యా శ్శూద్రా శ్చాపితథా పరే।
పత్న్యయ స్త్రీజనా స్సర్వే వ్రతస్థా విష్ణుతుష్టయే ॥
శ్లో॥ అభర్తా వా సభర్తా వా తథా కాషాయ ధారకాః।
అవశ్యక మిదం భద్రం వ్రతం సమ్యక్ సమాచరేత్॥

చాతుర్మాస్యవ్రత సమయమగు నాలుగు మాసములను శ్రీ మహావిష్ణు ప్రీతికొఱకై పాపాత్ములేగాని, దురాత్ములేగాని, సాధువులేగాని, భగవద్భక్తులేగాని బ్రాహ్మణులేగాని, క్షత్రియులేగాని, వైశ్యులేగాని, శూద్రులేగాని తదితర యేజాతివారలేగాని, కన్యలేగాని, సువాసినులేగాని, వితంతువులేగాని, సన్యాసులేగాని, అందరును ఈవ్రతమును తప్పక చక్కగా నాచరించవలెను.

మరియు నారదమహర్షి తనపూర్వజన్మమున దాసీపుత్రుడైయుండి తన బాల్యమున తనతల్లితో పాటుగ చాతుర్మాస్యవ్రతమును చేయుచున్న యోగులకు శుశ్రూషలొనర్చి వారి భుక్తశేషమును భుజించుటచే మహాభక్తుడగు నారదుడు కాగలిగెనని శ్రీ మద్భాగవత ప్రథమస్కంధమున కలదు.

వర్ణాశ్రమ నియమముల ననుసరించి చాతుర్మాస్య వ్రతానుష్ఠానములో భేదములుకలవు. కాని శ్రీ హరినామ సంకీర్తనము మాత్రము అన్నివర్ణస్థులకును అన్ని ఆశ్రమస్థులకును సమానమే. కావున బాగుపడకోరు ప్రతిమానవుడును చాతుర్మాస్యమున శ్రీ హరినామ సంకీర్తనమును తనశక్తి ఉత్సాహ అవకాశముల ననుసరించి నిష్ఠతో సలుపుట ముఖ్యము. అందుచే ప్రతిసంవత్సరమునను కూడ చాతుర్మాస్యమున ఈ క్రతువును దేశవ్యాప్తముగ సమష్టి వ్యష్టిరూపమున జరిపించుచుండుటకు సంకల్పించబడినది.

ఈ సంవత్సరమున చాతుర్మాస్య వ్రతము ది. 18-7-1956 బుధవారము నుండి అంకురార్పణముతో ప్రారంభమై ది. 15-11-56 గురువారమున అవభృథోత్సవముతో సమాప్తమగు చున్నది.

భక్తాగ్రేసరులారా ! మీరుకూడ ఈ వ్రతదీక్షను వహించి 120 దినములు శ్రీ హరినామ సంకీర్తన మొనరించి ఈ క్రతువున పాల్గొని ధన్యులు కావలెను. మీ బంధుమిత్రులను పరిచితులను యిందులకు ప్రోత్సహించవలెను.

ఈ క్రతువున పాల్గొని ఈ మంత్రమును జపించుచుండునంత మాత్రమున మీ దినచర్యలో అనుష్ఠించుచుండు మంత్రజపముల వేటిని వదలవలదు. వాటితో పాటుగ దీనిని కూడ భగవద్గుణానుభవరూపముగ జపించుచుండవలెను.

ఈ క్రతువున పాల్గొనువారు అనుసరించవలసిన నియమములు.

-: విశేష విధి :-

సామాన్యవిధితో విశేషవిధిని అనుసరించవలయును.

(1) శ్రీ నారాయణ అష్టాక్షరీ మంత్రోపదేశమును బడయని వారు ఈ మాసములలో మంత్రనిష్ఠుల బ్రాహ్మణుల వలన ఉపదేశమును పొందవలయును. (ఇదివరలో నే [illegible] ఉపదేశమును పొందియున్నగాని, నారాయణాష్టాక్షరీ ఉపదేశమును పొందియున్నగాని తిరిగ ఉపదేశమును పొందనక్కరలేదు.

(2) ప్రతిదినము ఉదయముననే స్నానసంధ్యాదులాచరించి [సువాసినులైనచో [illegible] ముడిచిప్పి పసుపు [illegible] నాలుగు.* [illegible] [illegible] చేయవలెను.] [illegible] [illegible] ఏకాగ్రచిత్తులమున [illegible] కూర్చుండి కన్నులుమూసుకొని మనస్సున శ్రీమన్నారాయణుని ధ్యానించుచు దినము ఒక్కంటికి 108 పర్యాయములు తక్కువ కాకుండగ [ఇంతకంటె ఎంత హెచ్చైనను మంచిదియే] దీనిని జపించవలెను.

మధ్యలో విఘ్నముకలిగినచో ఆ [illegible] మిగిత కాలములలో పూర్తిచేసుకొనవచ్చును.

(3) సాత్త్వికాహారము, సత్సంగమును, సద్గ్రంథపఠనము, భగవద్భాగవతసేవ, బ్రహ్మచర్యము, వీటిని పాటించవలెను.

(4) అవకాశమున్నచో ప్రతిదినము జపాంతమున ఒక గుప్పెడు బియ్యమును ఒక కాని డబ్బును తీసి "కృష్ణార్పణ"మని వేరేగా ఉంచి జాగ్రత్త పెట్టుచుండవలెను. వ్రతసమాప్తమున ఈ బియ్యము, డబ్బులతో తదీయారాధనమును ఇంకను శక్తికొలది బీదలకన్నదానము గోపూజ సలుపవచ్చును.

అశౌచకాలములందు మానసికధ్యానమే గాని పైకి ఉచ్చరించరాదు.

పురుడు-మైలలు వచ్చినపుడును జపమును మాన నవసరము లేదు. జపమును మానసికముగ చేయుచుండ వచ్చును.

స్త్రీలు బహిష్ఠు అయిన రోజులలో కూడ జపమును మానవలసినది లేదు. మానసికముగ జపము చేయుచుండ వచ్చును. [గాని పురుడు-మైల-బహిష్ఠు యిత్యాది అశౌచ సమయముల యందు తులసిమాలికను లెక్కకై వాడరాదు.]

(ప్రతి సమయమున అందలి జపసంఖ్యను దీక్షానిర్ణీత సంఖ్యలో గణించకుండుట మంచిది.)

ఇంతవరకు మన సంఘము ద్వారా సమష్టి రూపమున అందరు ఏకత్రీకృతులై జరిపినట్టి క్రతువు లనేకములు వైభవముగా జరుపబడినవి. ఇప్పుడు ఎవరిమట్టుకు వారే తమతమ స్వస్థలములలోనే యుండి ప్రత్యేక ప్రత్యేకముగ జరుపదగు వ్యక్తిగత క్రతువులో వర్ణ-ఆశ్రమ-జాతి-లింగ వయోభేదములు లేకుండగ అందరున్ను ఋత్విక్కులుగ దీక్ష వహించి ఈ క్రతువును నిర్వర్తింపవలసి యున్నది.

-: దీని మహాత్మ్యము :-

శ్లో॥ హరేర్నామ హరేర్నామ హరేర్నామైవ కేవలం।
కలౌ నాస్త్యేవ నాస్త్యేవ నాస్త్యేవ గతిరన్యథా॥

అని కలియుగమునందు శ్రీహరి ప్రాప్తికై హరినామ సంకీర్తనము తప్ప వేరు గతిలేదు. దీనికంటె సులభము, సుగమము, సాధ్యజనితము, సర్వసంపత్ప్రదము అగు సాధనము మరొకటిలేదు. ఇది ధర్మశాస్త్ర సమ్మతము. ఈ విషయము మన మత భేదము గాని, సాంప్రదాయ భేదము గాని, సంశయ సందేహములు గాని లేకుండా చేయును.

ఈ విధానము సకల ఋషి, ముని, మహాత్మ, భక్త జన సమ్మతమై యున్నది.

ఈ విధానము జేయుట ఆధ్యాత్మిక-అధిదైవిక-అధిభౌతిక బాధల నన్నిటిని నశింపజేసి దేశ సౌభాగ్యమును ఆధ్యాత్మికోన్నతిని, అఖిలాభ్యుదయములను అభివృద్ధి పరచగలదు. సాంఘిక-ఆర్థిక-రాజకీయ-ఆధ్యాత్మిక శ్రేయస్సుల నన్నింటిని సాధించగలదు. వ్యక్తిగతముగ వ్యాకులతలను నశింపజేసి సకల సంపదలను జేకూర్చగలదు.

ఈ సకలజన సంకీర్తన విధానము కలి సంతరణోపనిషత్తు నందు ప్రత్యేక కలికాల సాధనోపాయముగ ప్రతిపాదింపబడి యున్నది.

-: కార్య విధానము :-

"హరే రామ హరే రామ, రామ రామ హరే హరే
హరే కృష్ణ హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హరే హరే"

అను ద్వాత్రింశదక్షర మంత్రమును ఎవరిమట్టుకు వారు తమ తమ స్వస్థలములలోనే యుండి ఈ దుర్ముఖి సంవత్సర ఆషాఢశుద్ధ ఏకాదశి బుధవారము లగాయతు కార్తీక శు ౧౨ లు గురువారం వరకు అనగా (18-7-56 మొదలు 15-11-56 వరకు 120 రోజులు అగును. 120 రోజులలో మొత్తము పదునారు కోట్ల పర్యాయములు పురశ్చరణ చేయవలయును. అనగా ప్రతివ్యక్తియు ఎవరి మట్టుకు వారు రోజు ఒకటికి 108 పర్యాయములకు తక్కువ గాకుండు నట్లును, 1008 పర్యాయములుగాని, యింకను అధికముగాని ఓపిక ఉత్సాహము సావకాశము ననుసరించి మొత్తము 120 దినములు వరుసగ జపము చేయవలయును.

(రోజు 1 కి 1008 పర్యాయములు చేయుటయే ముఖ్యపక్షము)

ఈ మంత్రజపమును, జపకర్తయొక్కయు ధర్మము యొక్కయు, విశ్వము యొక్కయు, అందరియొక్కయు, జనతా జనార్దనుని యొక్క కల్యాణము నిమిత్తమైన భగవదాజ్ఞా రూపమున, కృష్ణార్పణ బుద్ధ్యా, నిష్కామ బుద్ధితో చేయవలయును.

"సముద్రాసాగర పర్యంతం గోబ్రాహ్మణేభ్య
శ్శుభం భవతు, సర్వే జనాస్సుఖినో భవంతు"

అని సంకల్పించి దీక్షవహించ వలెను. ప్రతిదినము జప ప్రారంభాంతము లందును యిట్టులనే సంకల్పముచేసి జరపించుచుండవలెను. జపాంతమున :-

"సర్వం శ్రీకృష్ణార్పణ మస్తు"యని నీటిని వదిలి పెట్టవలెను.

యిదివరలో ఎవరి వద్దను ఉపదేశమై యుండక యిపుడగుటకు కూడ వీలు లేనివారలు తామేస్వయముగ యీ మంత్రమును వర్ణించుకొని జపమాచరించ వచ్చును. నామ సంకీర్తనాత్మకముగ జపమును జేయవచును.

మంత్ర జపమును లెక్కించుట ఏదో రకమైన జప మాలిక ద్వారా గాని లేక వ్రేళ్ళపైగాని లేక తమ కనువైన మరొక విధముగాగాని జేయవచ్చును.

ఈ జపము ప్రతిదినము ఉదయముననే జేయు చుండుట సర్వశ్రేష్ఠమైనది. అట్టుల సావకాశము లేని వారు ఉదయము మొదలుకొని రాత్రి పరుండు వరకు అవకాశముదొరకినపుడెల్ల జపము చేయవచ్చును

జపము చేయు నపుడు అక్షరములను తప్పులు లేకుండగ స్పష్టముగ ఉచ్చరించుచు మనస్సున భగవంతుని తన కిష్టము-అలవాటైన రూపముతో దర్శించు కొను చుండవలయును.

ప్రతిదినము నిర్ణీతజపము పూర్తియైన పిమ్మట :- “సర్వం శ్రీకృష్ణార్పణ మస్తు” అని సాత్విక త్యాగమును చేయుచుండ వలయును.

జపమును ప్రారంభించు వారు ప్రారంభించిన వెంటనే తమపేరు, పూర్తి విలాసములతో రోజున కింతెంత చొప్పున-మొత్తము ఎంతజపము చేయ సంకల్పించినదియు మాకు సూచించ వలసినదిగ కోరు చున్నాము. తిరిగి ప్రతినెలకు తెలుపుచుండిన మంచిది. ఉత్సాహముగా నుండును. కార్తీకశుద్ధ ౧౩ గురువారం నాటికి అనగా (15-11-56) పూర్తిజేసిన పిమ్మట మొత్తం తామెంత జపమును జేసినదియు మాకు తెలుపగోరు చున్నాము.

“హరే రామ హరే రామ, రామ రామ హరే హరే।
హరే కృష్ణ హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హరే హరే॥”

ఈ మొత్తము 32 అక్షరములను ఒకమారుపూర్తిగా ఉచ్చరించుట, ఒక ఆవృత్తిక్రింద లెక్కపెట్టవలెను. ఇటుల 108 పర్యాయములు ఆవృత్తులుచ్చరించుటకు 10 నిమిషములు పట్టును. యిందు 8 పర్యాయములను అస్పష్టోచ్చారణాది పొరపాట్లక్రింద తగ్గించుకొని 100 పర్యాయములక్రింద లెక్కకట్టుకొన వలయును. అనవసర దీర్ఘములుగాని, కుదింపులు గాని అపస్వరములుగాని, మిక్కిలి నెమ్మదిగాగాని, లేక మిక్కిలి తొందరగా గాని లేకుండ ఈ మంత్రమును జపించవలెను. ఇటుల 1008 పర్యాయములు జపించుటకు రెండుగంటల కాలము కంటె నూ హెచ్చుపట్టను. ఇంతకాలము ఒకేపర్యాయము యిందులకై వినియోగించు నవకాశము లేనివారు రోజు ముహూర్తములలో అప్పుడప్పుడు చేయవచ్చును.

ఇంటిలో ఎంతమంది యున్న అందరునందియు ఈజపమును చేయవచ్చును. విద్యార్థులు-ఉద్యోగస్థులు అందరు జేయవచ్చును.

ఏరోజు పూర్తిచేసిన జపసంఖ్యను ఆరోజున ఒక కాగితముపై గుర్తువ్రాసుకొని చివరిరోజునకు మొత్తమును కూడి మాకు తెలుపవలసినది.

దీనికి హోమముగాని, తర్పణముగాని లేదు. గాని జపమంతయు పూర్తియైన పిమ్మట తులసితో గాని, పుష్పములతో గాని భగవంతునికి సహస్ర నామార్చనము చేయవలసినది. మరియు పూర్తిచేసిన జపసంఖ్యను బట్టి పది వేల జపసంఖ్యకు ఒక బ్రాహ్మణునికి చొప్పున అన్నదానము మాత్రము జరిపించ వలసినది. ఇదిగాక నిజభక్తి-ఉత్సాహ-అవకాశముల ననుసరించి బీదలకు అన్నసంతర్పణము, భూతబలియు, (పశువులకు-పక్షులకు-జంతువులకు ఆహారమిచ్చుట) జరిపించవలసినది.

ఆఖరి దినమున జపము పూర్తియైన పిమ్మట బంధు మిత్రాదులతో కలసి గోష్ఠిభజన గావించి సమాప్తిభజనను జరిపించవలసినది.

అవకాశమున్న వారు కార్తీక శు ౧౩ లు గురువారం [15-11-56 తేదీన] ఉదయమున నే అందరు కలసి నదికిగాని చెరువునకుగాని సమష్టిభజనతో వెళ్ళి అవభృథ స్నాన మాచరించవలసినది. [ఇది చేయుటకు యోగ్యమైనను ప్రత్యేకసాయము లేదు.]

ఈ క్రమమున పాల్గొని జపించుటకు గ్రహముగాని, స్త్రీ త్యాగ జ్ఞానముగాని, శక్తిగాని, కాలముగాని, ధనము గాని, సహాయముగాని ఏమియు అవసరము లేదు. మనస్సున యున్నకోర్కె చాలును. వ్యయము ప్రయాసలు లేనిది! ఫలమో అధికము!! అత్యద్భుతము!!! మా యోగ్యులందరు కాలములో ఈ మంత్రము కాలమును బట్టి, దేశమును బట్టి, పాత్రమును బట్టి, ద్రవ్యమును బట్టి అనుష్ఠించుటకు, ఫలత్యాగము చేయుట న్యాయమునుకిదా. ఇది మాకోరిక. గాన అందరును పాల్గొని దీనిని నిర్విఘ్నముగను వైభవముగను జరుప గోరుచున్నాము.

శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి
మకాం:- బదరీనాథ్ - గార్వాలజిల్లా. యు. పి.
శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘాధ్యక్షులు.

కార్యదర్శి, కె. కం. గోపాలాచార్యులు.
కార్యాలయము:- శ్రీవాసుదాసాశ్రమము,
నడిగడ్డపాలెము, చుండూరు(పో) గుంటూరు(జి)

ఈ కాగితములనుమీ బంధు మిత్రులకు కూడ అందజేయుడు. మీ గ్రామములో “శ్రీహరినామ సంకీర్తన మహామండలిని స్థాపించి ప్రతిసంవత్సరమును ఈ కార్యక్రమము శాశ్వతముగ జరుగు ఏర్పాటుల గావింపుడు. మీకు యింకను యిట్టి కాగితములు కావలసియున్నచో మీరే స్వయముగ నచ్చువేయించుకొనుడు. లేదా 100 కి రూ. 2-0-0 చొప్పున మీకు కావలసిన వానికి ముందుగ సొమ్ముపంపినచో మీకు వానిని బుక్ పోస్టుగ పంపగలము.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము.

శ్రీవాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరుపోస్టు — గుంటూరుజిల్లా.

—॥ మావద్ద దొరకు గ్రంథములు వగైరాలు ॥—

చిన్న స్తోత్రపాఠములు.	0-4-0
ముకుందమాల (మూలం)	0-2-0
స్తోత్రరత్నము ,,	0-2-0
శుక్ర వారోత్సవము	0-2-0
శ్రీలక్ష్మీస్తవము (తాత్పర్యముతో)	0-2-0
ప్రాతర్నిత్యానుసంధేయము (మూలం)	0-1-0
శ్రీవిష్ణుసహస్రనామవైభవము	0-8-0
శ్రీవిష్ణుసహస్రనామస్తోత్రము	0-2-0
శ్రీవిష్ణుసహస్రనామావళి (శ్రీకృష్ణ, రామ, లక్ష్మీ, అష్టోత్తర శతనామములతో సహా)	0-8-0
రామాష్టోత్తర శతనామావళి	0-2-0
కృష్ణాష్టోత్తర శతనామావళి	0-2-0
లక్ష్మీ అష్టోత్తరశతనామావళి	0-2-0
గోదాష్టోత్తర శతనామావళి	0-2-0
శఠకోపాష్టోత్తర శతనామావళి	0-2-0
రామానుజాష్టోత్తర శతనామావళి	0-2-0
భజయతిరాజస్తోత్రము మూలము	0-1-0
,, ,, అర్థంతో	0-4-0
గోదా చతుశ్శ్లోకి టీకాతాత్పర్యము	0-2-0
అష్టశ్లోకి టీకాతాత్పర్యము	0-1-0
గానామృతకీర్తనలు	2-0-0
శ్రీయతిరాజకీర్తనలు	0-4-0
ప్రపన్న సంధ్యానుష్ఠానము	0-2-0
సంధ్యావందనము — త్రికాలములకు (శ్రీకృష్ణయజుర్వేదీయము)	0-1-0
గురుపరంపరాది	0-2-0
ప్రపన్న తిరువారాధన క్రమము పెద్దది	0-4-0
,, ,, చిన్నది	0-2-0
భగవద్గీత తాత్పర్యముతో	1-8-0
గీతాప్రశ్నోత్తరావళి ఒకటవ భాగము	1-0-0
,, రెండవ భాగము	1-0-0
గీతోపదేశ సారము—(ప్రముఖవ్యాసములు)	1-8-0
గీతార్థసంగ్రహము తాత్పర్యముతో	0-2-0
నూటయెనిమిది దివ్యతిరుపతులు	0-1-0
పూర్ణ శంగోలం	0-8-0
తిరుప్పల్లాండు	0-8-0
* పెద్దనిత్యానుసంధేయము	3-0-0
* పెద్దనిత్యానుసంధానము (టీకాతాత్పర్యములతో)	10-0-0
* చిన్న నిత్యానుసంధానం (తిరుప్పావై)	0-4-0
* తిరువాయిమొళ్ళిమూలం	2-0-0
* తిరువాయిమొళ్ళి టీకాతాత్పర్యం	10-0-0
శఠకోపగీతామృతము (ఆంధ్రపద్యములు)	1-2-0
తిరుప్పావై టీకాతాత్పర్యముతో	0-10-0
ముముక్షుపడి (మూలం)	0-2-0
ముముక్షుప్పడి (ఆంధ్రానువాదంతో సహా)	1-4-0
సారసంగ్రహము ,, ,,	0-6-0
తనిప్రణవము ,, ,,	0-8-0
నిగమనప్పడి ,, ,,	0-8-0
అర్థపంచకము ,, ,,	0-12-0
శ్రీమన్మంత్రత్రయార్థ వివరణము	0-12-0
* ఆచార్యసూక్తిముక్తావళి	4-0-0

సంహితలు

శ్రీపురుషోత్తమ సంహిత	
శ్రీపరమపురుష సంహిత	2-0-0
కపింజల సంహిత	2-0-0
సప్తగాథావ్యాఖ్యానము	1-2-0
శ్రీమద్రామానుజీయము	1-0-0
తత్త్వనిర్ణయము	0-8-0
కృష్ణకథా రహస్యము	0-6-0
గోపాల దండకము	0-4-0
శ్రీరామ తత్త్వము-మానవత్వము	0-2-0
పండిత ఉపన్యాససార సంగ్రహము	0-2-0
పూర్వమీమాంసా దర్శనము	0-2-0

శ్రీరామాయణ తిథులు	0-2-0
రామాయణ గానము (వం. రంగాచార్యవిరచితం)	2-0-0
గోదాకళ్యాణము శ్లోకములు తాత్పర్యము	0-6-0
బ్రాహ్మణులసేరమేమి	0-1-0
జీవాత్మతత్వము	0-1-0
బ్రహ్మకపాల శ్రాద్ధానంతరపిండప్రదాన విధానము	0-2-0
బదరీమహాత్మ్యము	0-4-0
బదరీమహాత్మ్యవైభవము ఆంధ్రానువాదము	0-8-0
విభీషణశరణాగతి (మందరవ్యాఖ్యానముతో)	3-0-0
శ్రీరామానుజచరిత్ర	0-2-0
రామానుజ గురువరణము	0-12-0
శ్రీవాసుదాస జీవితనాటకము	1-0-0
భక్తరఘునాథ	0-6-0
శ్రీభక్తకల్పద్రుమశతకము	0-4-0
కుమారీహితచర్య	0-4-0
గురుపూజా విధానము	0-8-0
శ్రీవాసుదాసుస్తవము	0-3-0
శ్రీహరినామ మహిమాశతకము (తెలుగుతాత్పర్యముతో)	0-2-0
గోవింద దామోదర స్తోత్రము (తెలుగుతాత్పర్యముతో)	0-2-0
సతీహితచర్య	0-8-0
గోదాచతుశ్శ్లోకి 0-2-0 32 వార్తలు	0-2-0
భగవద్గీతాగీతము 0-8-0 రామానుజదర్శనము	0-12-0
తిరుప్పావైమువ్వాయిరప్పడి	2-8-0
స్తుతిమాలికా	0-8-0
శ్రీమంగళాద్రి నృసింహస్తోత్రం	0-8-0
సప్తఋషివ్యాఖ్యానము	0-2-0
* శ్రీవచనభూషణం సారసంగ్రహము	1-8-0
* శ్రీవిష్ణుపురాణం (సంస్కృత మూలం)	8-0-0

సంస్కృత గ్రంథములు

కొంపల్లి విద్వాన్ రామానుజాచార్యులవారివిరచితములు

శ్రీవిశిష్టాద్వైతవైభవము (తాత్పర్యముతో)	1-0-0
హనుమద్వైభవము	0-8-0
రంగరాజ వైభవము	0-6-0
రంగనాయకీ వైభవము	0-6-0
శ్రీవిష్ణుపాదాదికేశాంతస్తుతి	0-2-0
సుదర్శన వైభవము	0-4-0

శ్రీమాన్ భట్టరు అప్పలాచార్యులవారి విరచితములు

వేదాచారనిర్ణయము 0-8-0 అరహాచారవిచారిణీ 0-6-0

పటములు

మూడురంగులలో, చాల అందమైనవి.

స్వరూపములు (తెంగల తిరుమణికాప్పు లేక వడగల తిరుమణికాప్పు, శంఖుచక్రములు - గరుడ హనుమ ద్వితీయములు)

22అం. 8అం.	0-12-0	20అం. 8అం.	0-8-0
10అం. 4అం.	0-2-0		
రామానుజ		14అం. 10అం.	
ఆండాళ్ళు		,,	
మనవాళమహామునులు		,,	
యతిరాజసంపత్కుమారులు		,,	
వేదాంతదేశికులు		,,	
నమ్మాళ్వారులు		,,	
శ్రీరంగనాథస్వామి		,,	
శేషశాయి (గంగమునాచ్చియారు)		,,	
గరుడాళ్వారు-గోదారంగమన్నారు } శ్రీరంగనాయకులు		,,	
పై 9 పటములలోని ఏ ఒక్కటైనను			0-4-0

నాలుగు రంగుల పటములు—చాల అందమైనవి.

గోదాదేవి	0-1-0	వేదాంతదేశికులు	0-1-0
నమ్మాళ్వార్లు	0-1-0	మనవాళమహామునులు	0-1-0
యతిరాజులు	0-1-0	శ్రీ వెంకటేశ్వరులు	0-1-0
బదరీపంచాయతనం			0-8-0

సరకు—ఒకరూపాయిలోపు పుస్తకములు వి.పి.సి. గా పంపబడవు ముందుగ సొమ్ము పంపినచో మాత్రమే బుక్కుపోస్టుగా పంపబడును ముందుగా అడ్వాన్సు పంపినచో మాత్రమే వి.పి. గా పంపబడును. ఒకేపర్యాయము అయిదురూపాయలకు మించిన ఖరీదుగల పుస్తకములు తెప్పించుకొనువారలకు రూపాయి 1కి రెండణాలవంతున, ఒకే పర్యాయము పది రూపాయలకు మించిన ఖరీదుగల పుస్తకములు తెప్పించుకొను వారలకు రూపాయి ఒక్కంటికి నాలుగణాల వంతునను కమీషనివ్వబడును (* ఈచిహ్నముగలవానికి కమీషను సేమియు ఈయ బడదు) తెప్పించు కొనువారే పోస్టుఖర్చులు, ప్యాకింగు ఖర్చులు భరింపవలయును.

ఒ క మ న వి

ప్రియ పాఠకమహాశయులారా !

మన సంఘప్రధాన కార్యదర్శులగు శ్రీమాన్ ఉ. వే. తె. కం, గోపాలాచార్య స్వామివారు భగవద్గీతను గురించి చేయుచున్న కృషి మీకు తెలియనిదికాదు.

భగవద్గీతను బహుముఖముల శోధించి భగద్రామానుజ భాష్యమును, తాత్పర్యచంద్రికను సమగ్రముగా పరిశీలించి సారమును సమీకరించి చక్కగా, సులభశైలిలో పండితపామర రంజకముగా వీరు భగవద్గీతను నాటకముగాను, ప్రశ్నోత్తరావళిగాను, గీతోపదేశహారముగాను, ప్రతి పదార్థ టీకా తాత్పర్యరూపముగాను, పత్రికా వ్యాసములుగాను, శిష్యాచార్యపాత్రక్రమానుగుణముగాను, ఉపన్యాసములుగాను ఎన్నెన్నిరీతులగానో రచించిరి. ఇంకను గీతామృతపానమందు వీరికి తృప్తి తీరకున్నది. ఈ సంవత్సరము రాబోవు గీతాజయంతికి గీతోపదేశహారము. 2 వ భాగము అమూల్యములు ఉపన్యాసములతో ప్రచురింప బద్ధకంకణులై యున్నారు.

1. [illegible] ఉపన్యాసము
2. భగవంతుని [illegible] ?
3. [illegible] ఉపన్యాసము (సంభాషణ)
4. [illegible] ఉపన్యాసము (సంభాషణ)
5. [illegible] (సంక్షేపము)
6. [illegible]
7. [illegible] (... సమన్వయము)
8. [illegible] ఉపన్యాసము
9. [illegible] ఉపన్యాసము
10. భగవద్గీత [illegible] (... సమర్థనం)
11. శ్రీకృష్ణుని సహజ [illegible]
12. [illegible]
13. నీవు భగవద్భక్తుండవు ఎట్లగుదువు ?
14. నీ విజయం ఎట్లు ?
15. నీ [illegible]
16. [illegible]
17. గుణత్రయ విభాగము (గీతలోని యావద్విభాగములు కేవలము ఫలములలో చూపబడును.)
18. సంసార వృక్ష స్వరూపము.
19. జీవుని పరలోకయాత్ర.
20. భగవన్మహిమ వర్ణనము.
21. నరకద్వారములు.
22. ఆహారవివరములు.
23. తలిచు ప్రసాద విమర్శనము
24. తపస్సు (సర్వసాధారణము)
25. ఓమ్. తత్. సత్. శబ్దసమన్వయ విశేషము.
26. త్యాగస్వరూప నిష్కర్ష.
27. కారణ పంచకము.
28. వర్ణాశ్రమ ధర్మములు.
29. చరమశ్లోకసారము, (చరమ శ్లోకముపై అపూర్వవిమర్శ)
30. గీతాప్రభావము.
31. జీవతత్త్వవిచారము.

ఈవిషయములతో గ్రంథము షుమారు రెండువందల పేజీలుండును. ఈ గ్రంథము గీతాతత్త్వ జిజ్ఞాసువులకు, గీతోపన్యాసకులకు, పండితులకు, పామరులకు, విద్యార్థులకు, స్త్రీలకు, కాలక్షేపపరులకు అత్యంతోపయుక్తముగా నుండుననుటలో అవంతయు సందేహము లేదు.

ఈ గ్రంథ ముద్రణకుగాను గాంధాపు రు 500-0-0 లు కావలెనని అంచనా వేయబడినది. గీతాభిమానులెవ్వరైనను ఈ గ్రంథముద్రణకు సాయపడుదురేని వారిఫొటో వేయించి వారిపేరుతో నిది యచ్చువేయించబడును. లేక; గీతాభిమానులెవ్వరైనను ఈ గ్రంథ ముద్రణకు రు 5-0-0 లు తక్కువకాని విరాళమును యం. ఓ. ద్వారా మా కార్యాలయమునకు పంపుదురేని వారి నామావళి యందు ప్రకటింపబడును గీతాభిమానులీ గ్రంథ ప్రచురణకు తగురీతి ప్రోత్సహింతురు గాకయని మనవి చేయుచున్నాము.

గీతాపరీక్షలు

రాబోవు గీతాపరీక్షలు ఈ సంవత్సరం కార్తీకబహుళ అమావాస్య 2-12-56 వ తేదీ ఆదివారమున జరుపబడును. నవంబరు నెలాఖరులోగా పరీక్షా రుసుము రు 0-8-0 లతో దరఖాస్తులు కార్యాలయమునకు పంపబడవలెను.

పాఠ్యక్రమము

ఈ పరీక్షకు ఈ క్రింది పాఠ్యక్రమము నిర్ణయింపబడినది. గీతప్రశ్నోత్తరావళి 3 వ భాగమున 16, 17, 18 అధ్యాయములు పూర్తిగాను, తాత్పర్యముతో వర్ణించవలసిన గీతాశ్లోకములు.

అధ్యా :- 16: 1-2-3-4-5-19-20-21-23-24 శ్లోకములు. అధ్యా:- 17: 8-9-10-14-15-16-17-18-19-20-21-22 శ్లోకములు.

అధ్యా:- 18: 5-6-7-8-9-14-15-37-38-39-42-43-44-46-55-56-59-61-62-64-65-66-67-68-70-71-73-78 శ్లోకములు.

గీత ప్రశ్నోత్తరావళి 3 వ భాగము అచ్చు అయి సిద్ధముగా నున్నది. వలయువారు కార్యాలయమునకు వ్రాసిన పడయగలరు.

అడ్రసు:- శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము
నడిగడ్డపాలెం, చుండూరు పోస్టు.
గుంటూరు జిల్లా.

శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘమువారి క్రొత్త ప్రచురణలు.

శ్రీ త్రిదండి జీయర్ స్వామి వారి రచనలు

తిరునామవైభవము	0-4-0
రామనామవైభవము	0-4-0

శ్రీ తె. కం. గోపాలాచార్యస్వామివారి రచనలు.

దర్శనములు	0-4-0
భగవద్గీతా ప్రశ్నోత్తరావళి 1, 2, 3 భాగములు ఒక్కొక్క భాగము	1-0-0
ఒకేసారి 3 భాగములు కొనువారికి	2-8-0
ప్రతిపదార్థ టీకా తాత్పర్యములతో భగవద్గీత 1, 2 అధ్యాయములు	0-8-0

పోస్టేజిఖర్చులు వేరు.

శ్రీ కవిరత్న రామానుజాచార్యుల వారి రచనలు

బ్రహ్మసూత్రకము	0-12-0	[illegible]	0-8-.
పండితగోష్ఠి	1-0-0	[illegible]	0-8-0
గీతాసందేశము	0-8-0	[illegible]	1-0-0
ద్వయమంత్రార్థము			0-4-0
మంగళాశాసనము	0-8-0	చరమార్థదీపిక	0-4-0
యతిరాజవిజయము			0-4-0
[illegible]విలాసము			0-12-0
శ్రీ త్రిదండి రామానుజ స్వామి వారి అష్టోత్తర శతనామస్తోత్రం			0-2-0

Regd. No A. 195.
BHAKTINIVEDANA Nadigaddapalem, (Via) Tsunduru. Guntur Dt.

శ్రీమాన్ [illegible]

Printed, Edited and Published by Sreeman T. K. Gopalacharyulu
at Sriman Press, Nadigaddapalem, Tsunduru P. O.



భక్తినివేదన

(వేదాంత పత్రిక)



7/11/56 బుధవారము

సాలుచందా రూ. 5-0-0

సంపుటి ౭	దుర్ముఖి - కార్తీకము	సంచిక ౮

సంపాదకులు:-	సహాయసంపాదకులు:-
శ్రీ వి. ప్ర. సం. ప్రధానకార్యదర్శి	కవిరత్న-
తె. కం. గోపాలాచార్యులు.	గుదిమెళ్ళ రామానుజాచార్యులు,

గీతాజయంతి

13—12—56

ఈ సంవత్సరం గీతాజయంతి మార్గశిర శుద్ధ ౧౧ ని గురువారం (13-12-56) తేదీ నాడు వచ్చినది. ఆ నాడు అందరు గీతాజయంతి జరుపవలసినది. అవకాశమున్నవారు గీతాజయంతి ముందుగానీ, వెనుకగానీ ఉత్సవములు ప్రారంభించి 18, రోజులలో లేక 9, రోజులలో లేక 7, రోజులలో లేక 3, రోజులలో లేక ఆనాడు ఒక్కరోజు మాత్రమో తప్పక జరుపవలెను. అఖండ గీతాపారాయణము, గీతోపన్యాసములు, గీతాపరీక్షలు, గీతోపదేశములను [illegible] ములో అనుష్ఠించుటకు ప్రయత్నించుట, అంగళ్ళ [illegible] టానుట ఇత్యాది ప్రచార కార్యక్రమములు జరుపవలసినది.

మీకు కావలసినచో :—

గీతా ప్రశ్నోత్తరావళి 1 వ భాగము	రు. 1-0-0
,, 2 వ భాగము	1-0-0
,, 3 వ భాగము	1-0-0
3 భాగాలు ఒకేసారి కొన్నచో (పోస్టేజిగాక)	2-8-0
గీత (తాత్పర్యములతో)	1-8-0
గీతోపదేశసారము (వ్యాసములు)	1-8-0
గీతామూలము	0-8-0
గీతార్థ సంగ్రహము	0-2-0
గీతాచార్యస్తుతి	0-0-6
శ్రీకృష్ణసాగర్యం [illegible]	0-1-0
గీత ప్రతిపదార్థ టీకా తాత్పర్యములతో 2 అధ్యాయములు మాత్రమే అచ్చైయున్నవి—	1-0-0

గీతోపదేశసారం (2 వ భాగము) ముద్రణలో నున్నది.

ధనుర్మాస వ్రతము

15—12—56

ఈ సంవత్సరము [illegible] మార్గశిర శుద్ధ [illegible] (15-12-56) వ తేది ప్రారంభము [illegible] ఈ వ్రతము స్వరూప [illegible]

[illegible] సులభ, [illegible] చేయరాదు.

[illegible] ముతో ఆచరించ [illegible]

[illegible] మాత్రమైన అంద [illegible] గాని, ఆముష్మిక ములో గాని, [illegible]

[illegible] :—

[illegible]	రు. 0-4-0
,, [illegible]	0-10-0
[illegible]	0- 2-0
[illegible]	0- 1-0
,, [illegible]	0- 4-0
[illegible]	0- 1-0
,, [illegible]	0- 4-0
[illegible] (శ్లోకములు [illegible])	0- 6-0
[illegible]	0- 0-6
[illegible]	3- 0-0
,, టీకా తాత్పర్యములతో	10- 0-0
[illegible]	8- 8-0

మన్మథ సంవత్సర

హరేరామ [illegible]

గత సంవత్సరంలో జరిగిన హరేరామ [illegible] అచ్చువేయు [illegible] అచ్చు వేయించి [illegible] రు 1-0-0 లు [illegible] కొన్ని ఇబ్బందుల వలన ఇంతవరకు కాలహరణము జరిగినది. కనుక మన్మథ సంవత్సర హరేరామ [illegible] పుస్తకము గురించి [illegible] గమనించ వలసినదిగా కోరుచున్నాము.

సంపాదకులు.



శ్రీమతే రామానుజాయ నమః

మాతాపితృ సేవ-మొదటి-సోపానము

ఆనాడు శ్రీరామనవమి. ఆశ్రమము లోని శ్రీకోదండరాముల సన్నిధిని చాలా వైభవముగ ఉత్సవము జరిగినది. చుట్టుపట్ల భక్తులు చాల మంది వచ్చిరి. ఉత్సవానంతరమున తీర్థప్రసాద గోష్ఠిన్నీ అందగను కొద్దిగ విశ్రమించి యుండిరి. ఇంతలో ఒక పాతిక సంవత్సరముల వయస్సుగల పడుచు కుఱ్ఱవాడు మేమున్నచోటుకి వచ్చెను. "స్వామిజీ ఎక్కడ ఉందురు? వారిని దర్శించవలెను" అని ఆత్రాతురతతో నడిగెను. "స్వామిజీ కుటీరములో వ్రాసుకొనుచున్నారు, నాలుగు గంటలకు కాలక్షేపమును సాయించుటకు యిక్కడికే వత్తురు. అప్పుడు వారిని దర్శింతువుగాని, అని మేమంటిమి. ఆ నవయువకుడు కొంచెముసేపాగి "ఏమి యిప్పుడే వారిని చూడవీలులేదా? నేను కొంచెము వారితో మాట్లాడవలెను" అనెను. "ఏమయ్యా అంతతొందర? కావలసినంత మాట్లాడుదువు గాని. కొంచెముసేపిలా వచ్చి కూర్చో, వారిప్పుడే యిక్కడనుంచి కుటీరమునకు వేంచేసిరి. ఇవ్వాళ శ్రీరామనవమి కదా గోష్ఠి యిప్పుడే పూర్తియైనది. చాలదూరము నుంచి చాల శ్రమపడి వచ్చినట్లున్నావు ప్రసాదం వడపప్పు పానకం యిదుగో, కొంచెము ఆరగించి, విశ్రాంతి తీసుకో" అని మేము ఒక చెంబుతో మంచితీర్థమును, ఒక గ్లాసుతో పానకము, ఒక ఆకులో వడపప్పు అతని ముందుంచితిమి. ఎట్టకేలకు బలవంతము మీద కూలబడి వాటిని ఆ యువకుడు ఆరగించ నారంభించెను. "అప్పుడండి నేను వీరిని చూచి మాటాడవలెనని ఎంతో ప్రయాసపడి వచ్చాను. తమకోసమని యింత కష్టపడి వచ్చినవానికి దర్శనమిచ్చి మాట్లాడక పోతే ఎలాగండి ఎప్పుడో వస్తారు కాచుకొని కూర్చోండి అంటే యిలావచ్చిన భక్తులంతా అన్నిపనులు మానేసి కాచుకొని కూర్చోవలసిందేనా?" అని ఆ యువకుడు తన పనితొందరను చికాకును వ్యక్తపరచెను.

"అయ్యా తమరు స్వామిజీని యిదివరలో ఎరుగుదురా?" అని నేనంటిని.

"అబ్బే లేదండి ఏదో ఈమార్గమును వెళుతూ వీరినిగురించి త్రోవలోవిని ఒకమాటు ఊరికే చూచి వెళుదామని వచ్చితి"నని ఆయన జవాబు పలికెను.

"ఈమాత్రానికేనా, ఇంతగడబిడ అయితే స్వామిజీతో మీకిదివరలో పరిచయము లేదన్న మాట. మీరాక విషయమై వారికి తెలియదన్న మాట. వారు మిమ్ములను ఫలానాప్పుడు రమ్మనమనిగాని, అసలు ఆహ్వానించడము గాని ఏమి జరగలేదన్నమాట" అని అంటిమి. వడపప్పు ఆకు ఖాళీ ఆయెను. మళ్ళీ కొంత వడపప్పును ఉంచితిమి. అదియు ఖాళీ అగుచుండెను. పానకము గ్లాసు ఒకటి ఖాళీయై రెండవమారు తిర్గి నింపబడెను.

"ఏమండి పానకములో బెల్లము ఎక్కువేసిరి. మిరియాలపొడి చాలదు; వడపప్పు ఏదో బాగానే యుంది గాని అంతపెద్ద పసందుగ లేదు. ఆశ్రమం గాదూ మరి. ఎవరికంత శ్రద్ధ, ఏదో కలిపికొట్టర కావేటిరంగా, అని చేసి పారేస్తారు. అని ప్రసాద

మును విమర్శించుచునే యుండెను. సోలడు నడ పప్పు శేరు పానకము అప్పటికి ఖాళీ అయెను.

ఇంతలోనే తదీయారాధన లోనికి పిలుపు వచ్చెను.

"అయ్యా, సాపాటు చేసుకొని మాట్లాడు కుందము రండి" అని లేచితిని. ఆయన కూడ లేచెను

"ఏమండీ నాలుగు గంటల దాకా స్వామిజీని కలుసుకొనుటకు వీలులేదా? ఇలాగైతే ఎలాగు నండీ. వచ్చిన వారంతా అన్ని పనులు మానేసు కొని కాచుకొని యుండవలసినదేనా? ఒక్కడే ఒకమాటు వారు కనుపిస్తే బాగుండునండీ, సాష్టాంగపడిన వెంటనే వెళ్ళిపోవచ్చును" అని అనెను.

నా కాయన తొందరప్రవర్తన విచిత్రముగ కనబడెను. జుట్టు జడలుగట్టి యుండెను. దాడి యుండెను. పైకి పరిపూర్ణవిరక్తుడు వలెనే యుండెను. గాని ప్రవర్తన మాత్రము అతని అపరిపక్వస్థితిని తెలుపుచుండెను.

"అయ్యా! ఇంతకు తమరేమి చేస్తుంటారు. తమ చరిత్రేమిటి?" అని అడిగితిని.

"నేనా చేసేదేముంది దొరికినచోట తినడము దేశాలు తిరుగుతుండడము. ఇక చరిత్రంటారా? బి. ఏ. మొదటి సంవత్సరం చదివాను. ఇంతలో స్వామి వివేకానంద, స్వామి రామతీర్థ పుస్తకములు చదివాను. దేవుడిని చూడాలని బుద్ధి పుట్టింది. చదువు మానేసి యిల్లువదిలి బయలుదేరాను ఎంతోమంది సాధువులను చూశాను. సన్యాసులను దర్శించాను. మహాత్ములని చెప్పబడే వారిని సందర్శించాను. కాని యింతవరకు ఫలితం మాత్రం శూన్యం, సుమారు ఇప్పటికి నేను 2, 3 డజన్ల మహాత్ములను చూశాను. కాని దేవుని మాత్రము ఏ మహానుభావుడు చూపించలేక పోయాడు. మఠాధిపతులను కూడ చూచాను సుమండీ, అంతా ఉట్టి డంబాచారం అట్టహాసం హడావిడితప్ప నాకేమి కనుపించలేదు. అని అతను తన గొప్ప కృషిని వర్ణిస్తూ తన చిన్న దాడిని దువ్వుచు ఉగ్రదృష్టితో తన ప్రయత్నవిస్తారమును స్మరించుకొనుచు సగర్వముగ పలికెను.

"తమకు అన్నదమ్ములు అక్కచెల్లెండ్రు ఉన్నారా" అని ప్రశ్నించితిని.

"అట్టి ఎవరూ లేరండీ. నేను ఏకాకినండీ" అని ఆయన జవాబిచ్చెను

"తల్లిదండ్రులు? భార్యాబిడ్డలు? అని నేను మరల నడిగితిని.

"తల్లిదండ్రులున్నారు. బాగా ముసలివారు. 60, 70 ఏండ్లు వయస్సుండును. నాకింకా బ్రహ్మచర్యభంగం కాలేదు." అని ఆయన వివరములు నొసగుచుండెను.

నేను: "తామిల్లువిడిచి ఎంతకాలమవుతుంది?"

ఆయన: "దాదాపు ఒక సంవత్సరమవుతుంది?"

నేను: "తామేమి సాధనములు చేసియున్నారు"

ఆయన: "సాధన చేయుటెందుకండి. ప్రత్యేకించి సాధనం ఏదీ చేయలేదు కాని దేవుడిని చూడాలని మాత్రం మహా తహతహ పడిపోతున్నాను"

నేను: "మీరిలా తిరుగుతుంటే మీ తల్లితండ్రు లంగీకరించారా?"

ఆయన: వారికిసంగతి తెలిస్తేగా! జీతముకు పుస్తకాలకు, బట్టలకు మామూలుగానే రూపాయలు పంపారు. అంతే అవి జేబులో వేసుకున్నా ఇంకా రెండు నెలలున్నాయి పరీక్షలు. పుస్తకాలు పెట్టె, పడక అన్నీ అక్కడే వదలిపెట్టాను. కట్టుగుడ్డలతో జై పరమేశ్వరా అని బయలుదేరా.

నేను: ఏకైక పుత్రుడవు బి. ఏ. చదువుతూ న్నావు. ఉద్యోగం చేస్తావు పెళ్ళిచేసుకుంటావు. సంపాదిస్తావు. సుఖపడతావు అని ఆశ పెట్టుకున్న

మునలి తల్లి తండ్రులేమై యుంటారో ఆలోచించావా ?

ఆయన: ఆ ఏమవుతారు. ఇలాంటివన్ని ఆలోచిస్తూంటే ఏ పని సాధించగలమండి. "యదహారేవ విరజేత్ తదహారేవ ప్రవ్రజేత్" అనిగదండీ యాజ్ఞవల్క్యు డన్నాడు.

నేను: అవును. నాయనా ఆ వాక్యానికి ముందు వెనుకకూడ పఠించితివా ?

"ఋణాని త్రీణ్యా పాకృత్య............"

అన్న మాటలను తిలకించితివా ?

ఆయన : అలాగున మీనమేషాదులు చూచుకుంటూంటే పని అవుతుందా ?,

నాకు చాల ఆశ్చర్యము విచారము కలిగినవి. అయ్యో యిట్టివారు ప్రపంచమున యింకను ఎంతమంది ఉన్నారో ? బుద్ధిఉన్నది, విద్యఉన్నది. ఉత్సాహమున్నది, సాహసమున్నది గాని స్థిరమముగలేదు. జ్ఞానమేగాని అనుష్ఠానములేదు, అవగాహనే గాని అనుచరణములేదు, ఆతురతయే గాని అనుకూలత లేదు. హడావిడేగాని ఓర్మి లేదు. ఆందోళనేగాని శాంతిలేదు. స్వేచ్ఛేంద్రియత్వమే గాని స్వాధీనేంద్రియత్వము లేదు. చంచలత్వమే గాని ఉపరతిత్వములేదు. ఆవేదనేగాని తితిక్ష లేదు. వ్యవసాయమేగాని అధ్యవసాయములేదు

నేను : నాయనా, మొదటి మెట్టగు మాతాపితృ శుశ్రూష లేదు. గురూపదేశములేదు. సన్న్యాసానుష్ఠానములు అసలే సున్న. శమదమాదులు శూన్యము. ఒక్క ఏడాదిలో పాతిక మంది మహాత్ముల సన్నిధికి వెళ్ళితినంటివే ? అచ్చట ఏమి సందర్శించితివి ? ఏమి గ్రహించ కలిగితివి ? మహాత్ముల యుపదేశము సంత బజారులోని కూరగాయలనుకుంటివా ? ఇచ్చటికివచ్చి పావుగంట కాలేదే. అందులోనే అనాహూతుడవు. సూచనగాని, నిర్ణయముగాని లేకుండగ అసమయమున వచ్చితివి. నీకే యనుష్ఠానము లేదు సరిగదా. కాలానుష్ఠానముల జరుపుకొనుచున్నవారు, తమ యనుష్ఠానముల మానుకొని నిష్ప్రయోజకుడవైన నీకు ఎదురొచ్చి యాహ్వానించలేదని రుసరుసలాడెదవే ? నీకు గాని వారికి గాని ఏ ప్రయోజనము లేకున్ననూ, నీ ప్రతీక్షలో వారిలేరని పదేపదే సణిగెదవే ? ఏ పనిలేని నీలాంటివారొచ్చినప్పుడెల్ల తమపనిని మానుకొని మిమ్మెల్ల సత్కరించు చుండుటేనా సర్వసంగ పరిత్యాగము చేసుకొని ఏకాకిగ సత్కాలక్షేపము చేయుచున్న సత్పురుషుల కర్తవ్యము ?

దేవుడిని చూడవలెనని ఆతురత పడుచున్నావు, మంచిదే. యోగ్యమైన కోరికయే, సాధించతగినదియె. సాధించగలవు, గాని దానికొరకై ఏమి సాధనానుష్ఠాన మొనర్చితివి ? ఏమి త్యాగము చేసితివి ?

అదేమన్నా వడపప్పు మింగడ మనుకుంటివా? లేక పానకము గుటక వేయుట యనుకుంటివా ?

వడపప్పుకైనను పెసలు తెచ్చి దంచి పప్పు చేయవలెను. నానబెట్టవలెను, మొత్తపడి పొట్టు ఊడిన పిమ్మట ఆ పొట్టును పారవేయవలెను. దానిలో శక్కర కలుపవలెను. దేవునికి నివేదించవలెను. పిమ్మటగ నా నోటిలో పోసుకొని, నమలి మింగవలెను. ప్రతి పనికిని బాగా కృషి సలుపవలెను. యోగ్యమగు కాలమువరకు నిరీక్షించి, దానికి పరిపక్వస్థితిని కలిగించవలెను. అటుపిమ్మట కదా అనుభవము.

అటులనే దేవునిగూర్చి కనుగొనవలెననినను, యోగ్యులగు గురువుల నన్వేషించి, వారి సేవా శుశ్రూషాదుల సల్పి వారి కటాక్షపాత్రుడవు కావలెను. పిమ్మట వారివలన శ్రవణమును పొందవలెను. తరువాత దాను మనన మొనర్చవలెను. అటుపిమ్మట నిధిధ్యాసనము జేయవలెను.

భగవద్భాగవతాచార్య కటాక్షముచే అది పరిపక్వమై మనస్సు విశుద్ధమై పరమాత్మయందు రక్తియు, పరమాత్మాతిరిక్తమందు విరక్తియు కలిగి అనన్యమైనభక్తి కలిగినచో అపుడు పరమాత్మ దర్శనము దర్శనమె కాదు, సల్లాపము సల్లాపమే కాదు, సాయుజ్యము కలుగగలదు.

ఇంతకును, నవమాసములు మోసి, నిద్రాహారములు మాని, కని, పెంచి, పెద్ద చేసి ప్రేమించు తల్లిమీదగాని, జన్మమునకు కారణుడై పోషించి, పెద్దజేసి, హితమును జెప్పు తండ్రిమీద గాని, భక్తి - విశ్వాసములు గాని, వినయ - విధేయతలు గాని, ఆదరణ - కృతజ్ఞతలు గాని లేని నీకు ఆచార్యలాభ మెక్కడిది. ఆచార్య కటాక్షము లేనిదే భగవత్కటాక్ష మెక్కడిది ?.

అయ్యో పిచ్చివాడా ? నేల విడిచిన సాము చేయుచున్నావు. నీటి బుడగను నావక్రింద భ్రమించుచున్నావు. నీడను జూచుకొని ఒగురు లెత్తుచున్నావు. నాయనా, సక్రమమైన మార్గమున సావధానుడవై వర్తించుము. నీ సదభిప్రాయము సఫలము కాగలదు సందేహము లేదు. అని ఆవేశముతో నంటిని. పాపము ఆ యువకు డేమనుకొనెనో గాని మరి కిక్కురు మనలేదు. ఇద్దరము వెళ్ళి సాపాటుచేసి వచ్చితిమి, మరి మా యిద్దరికిని ఎట్టి సంభాషణయు జరుగలేదు.

నాలుగు గంటలైనది. శ్రీ స్వామిజీ కాలక్షేపమునకు వేంచేసిరి.

ఆ నాడు శ్రీరామనవమి యగుటచే శ్రీరామచంద్రుని పితృభక్తిని గురించి స్వామి జీ సాయించిరి. శ్రీరాముని పితృభక్తికొక ఉదాహరణను తెలిపిరి.

పన్నెండు వత్సరములు నిండని బాలుడగు రాముడు లక్ష్మణునితో కూడ తండ్రి యాజ్ఞచే జడదారియగు విశ్వామిత్రముని వెంట పాదచారియై కొండలు గుట్టలు అడవులు నదులు దాటుచు పోవుచుండెను. మార్గమున తాటకను సంహరించ వలసివచ్చెను. అస్త్ర - శస్త్రముల నభ్యసించిన వెనువెంటనే 'హరి ఓం' అనుచు, అడవిలోనున్న సహస్రహస్త నటకరియైన ముసలిది తాటకతోనా ఉత్తమక్షత్రియుడు సూర్యవంశజుడు, విశ్వామిత్ర శిష్యుడగు తాను యుద్ధపాటవమును పరీక్షించుకొన వలసినది. శ్రీరామునికి తాటకపై శరప్రయోగము చేయుటకు సిగ్గుగను, అవమానముగను, సంకోచముగను నుండెను. విశ్వామిత్రుడు వెనుకనుండి శ్రీరాముని ముందుకు త్రోసి తాటకను శరముచే కొట్టుమని ప్రేరేపించుచుండెను. శ్రీరాముని మనసు డోలాయమానమై యుండెను. ఇంతలో తనను ముని వెంట పంపుచు తండ్రి చెప్పినమాట మనసున మెరసెను.

శ్లో॥ పితుర్వచననిర్దేశాత్ పితుర్వచనగౌరవాత్
వచనం కౌశికస్యేతి కర్తవ్య మవిశంకయా. ॥

నాయనా కౌశికుని ఆజ్ఞను ఏ మాత్రము శంకించకుండగ పాలించుమయా, అను తండ్రియాజ్ఞ మనోవీధిని స్ఫురించినంతనే ఇక క్షత్రియాభిమానము లేదు, ధర్మశాస్త్రగర్వ లేదు. వెనుక ముందు యాలోచన లేదు. పుణ్యపాప విచక్షణ లేదు. 'ధనాధన్' శరము విడుచుట, తాటక నేలకూలుట ఒకే పర్యాయము జరిగినవి.

ముందు రోజున రాజసభలో స్వయముగ పట్టాభిషేకమునకు నిశ్చయించిన తండ్రి, అదే రోజున కైకేయిద్వారా అంతఃపురము మూలలో అడవికి వెళ్ళుమని ఆజ్ఞయిచ్చిన వెంటనే కిక్కురు మనకుండగ భావమందుగాని, భాషయందుగాని రవ్వంతైన మార్పులేకుండగ తథాస్తు యని తండ్రియాజ్ఞను పాలించినవాడు యింగితజ్ఞుడగు కోసలేంద్రుడైన రాఘవేంద్రుడు కాడా.

నట్టడవిలోని తన కష్టములను జూచి లక్ష్మణ స్వామి కైకేయిని దూషించబోగా—

"న తేంబా మధ్యమా తాత, గర్హితవ్యా కథంచన"

"నాయనా లక్ష్మణా కైకేయిని మాత్రము ఎన్నడును దూషించకు సుమా." అని హెచ్చరించినవాడు శ్రీరామచంద్రుడు. అట్టి శ్రీరామ చంద్రమూర్తి యవతరించిన దేశములో జన్మించ కలిగిన భాగ్యవంతులము. ఆ పతిత పావనుని యాశ్రయించ కలిగిన ధన్యాత్ములము.

ఆ ఆపదోద్ధారకుని యాదర్శముగ పూజించ కలిగిన యదృష్టవంతులము. కాని యివన్నియు ఫలించకలిగినది మాత్రము ఆయన వలె మనము కూడ మన తల్లితండ్రుల సేవాశుశ్రూషాదులను చేయకలిగినపుడు మాత్రము. అటులగాక మాతృ పితృ – సేవా శుశ్రూషాది రహితులమై మరెంత కర్మిష్ఠులమైనను, జ్ఞానాధికులమైనను, భక్తిపరవశులమైనను, పరిపన్నాగేసరులమైనను నేల విడిచిన సాము వలె వ్యర్థములే.

ఈ విధముగ ఆనాటి కాలక్షేపము మాతృ – పితృ – సేవా శుశ్రూషమహిమను గురించి జరిగెను.

నాతో వచ్చిన ఆ నవయువకుడీ కాలక్షేపమును విని నిర్ఘాంతపడెను. స్వామిజీని కలుసుకొనకుండగనే నాతోపాటు అతను యివతలకవచ్చి "ఏమండీ, నా సంగతి వీరికి తెలియదే. నన్ను గురించే యివ్వాళ కాలక్షేపము చేసినట్టున్నారే" అని అతను నాతోననెను.

అటుపిమ్మట నేనతనితో యిటులంటిని.

పితృ–మాతృ భక్తికై మనము చరిత్రలో ధర్మవ్యాధుని మున్నగువారు, ఎంతోమందిని గురించి వినుచున్నాము. ఈ మధ్యలో నాకు కలిగిన అనుభవములలో రెండింటిని ఉదాహరణముగ తెలిపెదను వినుము.

ఒకనాడు రైలులో సెకండు క్లాసు పెట్టె నెక్కితిని. అందులో ఇదివరకె ఇద్దరు వ్యక్తులుండిరి. ఒకాయన యువకుడు, క్రాపింగు, బూటు, హేటు, కోటు, పంట్లాము శూన్యల లాటముతో అచ్చము దొరగారివలె నుండెను. రెండవ ఆయన కొంత వయస్సు మీరినవాడు. మోకాలుదిగని ఒక గోరంచు బిళ్ళకట్టుపంచ, భుజముమీద ఒకఅంగవస్త్రము చంకలో మరొక అంగవస్త్రము, చిన్న పిలకజుట్టు, చేతిలో జారీ చెంబు, ముఖమున చక్కని విభూతిరేఖలతో మూర్తీభవించిన వైదిక పూర్వాచార సుశ్రోత్రియ బ్రాహ్మణుడై యుండెను.

నేను రైలెక్కినప్పటికి వారిద్దరు ఎంతో సంతోషముతో సంభాషించుకొను చుండిరి. నేను ఎక్కిన తర్వాత వారి సంభాషణ ఆగిపోయెను. నేను వారిని పలుకరించలేదు. వారును నాతో మాట్లాడలేదు.

రైలు సామర్లకోట చేరినది. ఇంతలోకే మరొక యువకుడు దొరగారి వేషముతో ఈపెట్టె లోనికెక్కెను.

"నమస్కారమండీ, ఎక్కడికి ప్రయాణము" అని రెండవ యువకుడు అడిగెను.

మొదటి యువకుడు "విశాఖపట్టణం ట్రాన్సుఫరైనదండీ, చార్జితీసుకొనుటకు వెళ్లుచున్నాను" అనెను.

"ఓహో అలాగునా చాల సంతోషము. ఒక్కరే వెళ్ళుచున్నారేమి?" అని మొదటి ఆయన అడిగెను.

"అబ్బే ఏమీలేదు. యిల్లు అదీ చూచుకున్న తరువాత కుటుంబమును తీసుకొని వెళ్ళవచ్చును గదా అని ఆయన నేను మాత్రము వెళ్ళుచున్నాము" అని మొదటి యువకుడు ఎదుటి ముసలాయనను జూపించెను.

ఈ వైదికవేషుని జూచుటతోడనే ఆ రెండవ యువకునికి అసహ్యము, ఏవగింపు, ఆ నిరాదరణా భావమును వ్యక్తపరచుచు రెండవ యువకుడు "ఆయనెవరండి ?" అని అడిగెను.

మొదటి యువకుడు ఒక్కనిమిషము నిరుత్తరుడై. తొట్రుపాటుతో తడబడుచు చిన్న స్వరముతో "ఆయన మా వంటవాడు లెండి" అని పెదిమల చప్పరించుచు అనెను.

ఇంతలోనే పాపము ఆసక్తితో చిరునవ్వుతో వారి సంభాషణను ఆలకించుచున్న ఆ ముసలాయన నోటినుండి అప్రయత్నముగ "అరినీ..." అను హీన-దీన-స్వరముతో నిరాశతో మూడు అక్షరములు దానితో పాటు ఒకవేడి నిట్టూర్పు, దాని వెంటనే రెండు కన్నీటిబొట్లు ఆయన ముఖము మీద ప్రత్యక్షమయ్యెను.

ఇంతలోకే రైలు పిఠాపురం స్టేషనులో ఆగెను. "నేను తరువాత వస్తాననుచు ఆ ముసలాయన ప్రత్యుత్తరమునైన నపేక్షించకుండగ హఠాత్తుగ ఆ పెట్టెనుండి దిగిపోయెను. నేనుకూడ అచ్చటనే దిగవలసి యుండుటచే దిగిపోతిని. టికెట్టునిచ్చి గేటుదాటిన తర్వాత ఆముసలాయన నా జబ్బపట్టుకొని ఆ ప్రక్కకు తీసుకొనివెళ్ళి కంటినీరు పెట్టుకొనుచు రుద్ధకంఠముతో దీనతతో చెప్ప ప్రారంభించెను.

"అయ్యా, చూచారా, అంతా కాలమహిమ కాలమహిమేమిటి. చేతులారా చేసుకున్నది అనుభవించక తప్పదండి. తప్పదు తప్పదు ముమ్మాటికి తప్పదు" అనెను.

"అసలు సంగతేమిటండి" అని నేను నా అనవజ్ఞతను వెల్లడించితిని. ఆయన యిటులనెను. ఇంతకీ నాకర్మ, అసలు వాడు మంచివాడే. చిన్నప్పటినుంచి మంచి స్వభావమే. పన్నెండోయేటికే మంత్రపన్నాలు చెప్పించాను. యిక స్వాధ్యాయం ప్రారంభిద్దామనుకుంటున్నాను. అసలు మాది ఘనాంతస్వాధ్యాయ కుటుంబము, ఉట్టి స్వాధ్యాయంవల్ల లాభంలేదని నేను స్మార్తంకూడా చెప్పుకున్నాను. షోడశకర్మలు పూర్తిగ చేయిస్తాను. ఎందుకైనా మంచిదని మావాడికికూడా ముందు స్మార్తం మొదలు పెట్టాను.

ఒకనాడు డిప్టీకలెక్టరు గారింట్లో బారసాల చేయించడానికి వెళ్ళాను. ఆయనసేవ - ఆహోదా ఆ మర్యాద - ఆ కీర్తిప్రతిష్ఠలు - ఆ వైభవము ఆ హోషు - ఆ సబుందా - ఆ నౌకర్లు చాకర్లు ఆ కానుకలు అవన్నీ చూచేటప్పటికి మన అబ్బాయికూడా డిప్టీకలెక్టరైతే బాగుండు నని పించింది. ఒక్కడే పిల్లవాడు, అతిముద్దుగ గారాబముగ పెంచాము. ఆ పల్లెటూరులో పెద్దచదువులు లేవు. రెండేళ్ళు ప్రయివేటు చెప్పించి కాకినాడ కాలేజీలో చేర్పించాను. తల్లి చాదస్తురాలు అక్కడి ఆహారాయినీళ్ళు పడాగదు. మరి ఆనీళ్ళు ఈనీళ్ళు తాగేటప్పటికి జబ్బు చేసి, కుర్రవాడిని చేతులారా హాస్టలులో పడేశాము. మేము మా పల్లెటూరులోనే ఉండిపోయాము. కుర్రవాడు చాల తెలివైనవాడులెండి. పట్టా పుచ్చుకొనుటలో ప్యాసవుతూ పైకివచ్చాడు. కాలేజీ క్లాసులోకి వచ్చేటప్పటికి, వందలఖర్చు నెలలోకి మారింది. మా రాబడి కొద్దిపాటిది చాలలేదు. అప్పులు పెరిగాయి, ఇక లాభంలేదని సూచనచేసి వాడడిగినంత డబ్బు పంపిస్తూ చేశాడిని పాపము. వాడి తప్పులేదులెండి. మొదట పిలకజుట్టు ఉండేది. నాన్నా, పిలకశాస్త్రి అని కుర్రాళ్ళు ఆక్షేపిస్తున్నారన్నాడు. పోనిలే శాస్త్రానికి రెండు వెంట్రుకలు వెనకాల పెట్టుకొని ముందు క్రాపు పెట్టించుకో అన్నాను. స్కూలుఫైనలులోకి వచ్చేవరకు అలాగే ఉండేవాడు. ముఖాన్ని బొట్టుపెట్టుకునేవాడు. రెండుపూట్లు సంధ్యావందనము చేస్తూండే

వాడు పరీక్షరోజులలో అప్పుడప్పుడు నేనే పోనేలేరా? ఏదో టూకీగా అయిందనిపించుకొని పోయి బాగా చదువుకో, అదే చాదస్తముగ ముక్కుమూసుకొని కూర్చొంటు, ఉద్యోగము లోనికి వచ్చాక సావకాశముగ చేసుకొన వచ్చులే" అని వారించుచుండేవాడిని. క్రమంగా బొట్టుపోయింది, సంధ్యావందనము పోయింది, మడిపోయింది. ఆ స్కూలులాగు - కోటుతోనే అప్పుడప్పుడు తిండికి సిద్ధమవుతూండేవాడు. ఏదో పరీక్షరోజులు కాబోలు, వ్యవధితక్కువ కాబోలు. ఉద్యోగమొచ్చిన తర్వాత అని సావకాశముగ చేసుకోవచ్చునని అనుకునేవాడిని. బి. యె పస్టు క్లాసులో ప్యాసయ్యాడు. రివిన్యూబోర్డులో నాకు తెలిసిన నాయుడు గారొకరున్నారు. ఆయన కాళ్ళుపట్టుకొని బ్రతిమాలుకోగా రెండేళ్ళలో డిప్టీకలెక్టరులోకి వచ్చాడు "అయ్యా... ..." అని అనుచుండగానే ఆయన కంటినీరు ఆగలేదు. మాట ఆగిపోయినది. కొంచెము సేపటికి సంభాళించుకొని.

"నా ప్రారబ్ధం, నా ప్రారబ్ధం" కని పెంచి యింతస్థితిలోనికి తెచ్చిన వాడిని. ఈయన నా తండ్రి అని అనిపించుకోడానికేనా నోచుకోలేదే పోనివ్వండి. తండ్రి అనక్కరలేదు, గౌరవించనక్కరలేదు. దుడ్డు దుగ్గాణీలివ్వనక్కరలేదు నా అక్షయపాత్ర - నా స్వార్తపు ముక్కలే నాకున్నాయిచాలు - ఇవ్వాళ కాకపోతే రేపో రేపు కాకపోతే ఎల్లుండికో ఎలాగోలాగ ఋణాలు తీర్చుకుంటా కాని పితృ - మాతృ ఋణం తీరుస్తాడని కనిపెంచిన ముద్దులకొడుకు సాటి పెద్ద మనిషితో - వీడు మా వంట వాడన్నాడే! మామూలు బంధువనేనా చెప్పుకోవడానికి సిగ్గుపడ్డాడే; ఇక వీడివల్ల నేనా నాఆశలు తెల్లారునది" అని అనుచు పాపము, ఆ బ్రాహ్మణుడు యిక నిలబడలేకపోయెను.

నేను ఆయనను పట్టుకొని, ఒక బండిచేసి అందులో ఎక్కించుకొని "అయ్యా, శాస్త్రులు గారూ, ఎవరు చేతులారా ఏది చేసుకుంటురో, అదనుభవించక తప్పదండి. ఏదో డబ్బుఆశచే, కీర్తి - ప్రతిష్టలకో లోభపడి వంశపరంపరగా వచ్చు చదువు, సంధ్యలు మాన్పించి, ఈ బానిస చదువులకు పాల్పడినా, అవకాశమున్నంత వరకైనా, మన వేషభాషలు. కులాచారములు, సాంప్రదాయ పద్ధతులు విడవకుండా యుంటే ఏదో కొంతవరకైనా బాగుండేది. చెట్టు మొదలు చేతులారా తెగగొట్టి, అన్యజాతితో అంటుకట్టి, ఫలితాన్ని గురించి విచారిస్తే ఏమిలాభము. పెద్దలలోనే గనుక నిజముగ వంశ-కుల-సాంప్రదాయాచారములపై విశ్వాసము, పట్టుదల, అనుష్ఠానము ఉపదేశము శిక్షణఉంటే నవయువకులు ఎపుడూ యింత విపరీతముగ మారిపోరు. వారిలోను పూర్వుల బీజములున్నవి." అని అనుకొనుచు యింటికి చేరుకుంటిమి.

మాతృభక్తిని గురించి నేనెరిగిన వారినిగూర్చి తెలిపెద వినుము.

భర్త చిన్నతనముననే గతించుటచే, పొరిగింటిలో వంటపనిచేసి, తానప్పుడప్పుడు పస్తు పడియుండుచు అతి కష్టముపై ఒక పూర్వ సువాసినీస్త్రీ తన కొడుకును అతి గారాబముతో పెంచి పెద్దచేసి ఎం. ఏ. ఎ. యల్. వరకు చదువు చెప్పించెను. క్రమముగా బుద్ధిమంతుడగు ఆకొడుకు జిల్లాజడ్జి పదవి నధిరోహించెను. పెండ్లి ఆయెను పిల్లలు కలిగిరి. జడ్జి పదవిలో యున్నను ఆయన అతి నిరాడంబరుడు. అమిత మాతృభక్తి కలవాడు. ప్రతిదినము 4 1/2 గంటలకే కోర్టుపనిని ముగించుకొని, తనరాకకై మధ్యాహ్నము 3

గంటల నుండియు వీధిగుమ్మములో కాచుకొని కూర్చొనియున్న తన మాతృదేవత దర్శనమునకై పరుగు పరుగున యింటికి వచ్చుచుండెడివాడు. అరవై సంవత్సరముల వయస్సు దాటిన ఆ ముసలామెతో ముచ్చటలాడుచు ఆమెను తృప్తిపరచుటయే ఆయన సాయంకాల కార్యక్రమము. సాయంకాలము 4 3/4 గంటలలోపున కొడుకు యింటికి రాకపోయినచో ఆ ముసలామె పడు ఆందోళనకు పరిమితి లేకుండెడిది. ఉదయమున రాత్రి ఆయన తన ప్రక్కనే ఆమెకుకూడ పడ్డనచేయించి ఆమెతో కలిసి పండును. రాత్రి తాను స్వయముగ ఆమెకు ప్రక్కవేసి, కొద్దిసేపు పాదసంవాహనము చేయును. ఉదయమున లేచుట తోడనే ఆమెకు నమస్కరించును. ఆమెనువలయు ఉపచారముల నన్నిటిని ఆయన తానే స్వయముగ చేయును.

ఒకనాడు హైకోర్టు చీఫ్ జస్టిసు ఆఫీసు తనిఖీకై వచ్చెను. వీరిద్దరు బాల్యస్నేహితులు. ఆఫీసు తనిఖీ అగునప్పటికి సాయంకాలము ఆరుగంటలాయెను. పిమ్మట వీరిద్దరు కలిసి ఈ జడ్జిగారి యింటికి వచ్చిరి. పాపమాయనకు యింటికి వచ్చుటలో ఆలస్యమగుచున్నదనియు. తన తల్లి తనకై తల్లడిల్లుచుండు ననియు, బాధగనే యుండెను. యింటికి వెళ్ళుటకు తొందరపడుచునే యుండెను. గాని ఆఫీసుపనిచే యథాసమయమునకు యింటికి రాలేకపోయెను. యింటికి చేరునప్పటికి బాగుగ చీకటిపడెను. ఆయన తల్లి కళ్ళు కాయలుకాయునటుల చూచుచు వీధిగుమ్మములో, మధ్యాహ్నము 3 గంటల నుంచియు అటులనే కుమారుని రాకకై ఎదురుచూచు చుండెను. ఆమెపడు ఆందోళనను చెప్పతరముకాదు. ఎవరెంత బ్రతిమాలినను యింటిలోనికి రాలేదు. చివరకు ఆమె కుమారుడగు జడ్జియు, ఆయన స్నేహితుడగు చీఫ్ జస్టిసు, మరిద్దరు ముగ్గురు గుమాస్తాలు, బంట్రోతులు అందరు కలిసి వీరింటికి చేరిరి. వెంటనే జడ్జిగారు తన తల్లిగారి పాదములపై వ్రాలి నమస్కరించెను. వెంటనే ముసలామె కన్నీళ్లు కార్చుచు, "ఒరే నువ్వే యింత ఆలస్యము గాదా వస్తావు" అని ఆయన దవుడపై చెడేలున లెంప వాయించెను. హైకోర్టుజడ్జి - నడిబజారులో తనపై అధికారి సన్నిధిలో తన గుమాస్తాలు బంట్రోతుల ఎదుట తన తల్లియై అయితేమాత్రం పాదములకు నమస్కరించినప్పుడునూ, లెంపకాయ కొట్టిన సహించగలడా ?

కాని జడ్జిగారు మాత్రము, ఆవంతయు వికృతి చెందలేదు. నమ్రతతో "అమ్మా, క్షమించు, ఆఫీసు తనిఖీ జరిగింది. అందుకని ఆలస్యమైనదమ్మా - బుద్ధిపూర్వకంగా ఆలస్యం చేయలేదమ్మా - అయ్యో, ఎంతసేపటినుంచి కాచుకొని కూర్చొని బాధపడుచున్నావో, ఇంకెప్పుడూ ఆలస్యం చేయనమ్మా" అని అనుచు ఆమెను కౌగిలించుకొని, తన కండువాతో ఆమె కన్నీటిని తుడువ ప్రారంభించెను.

ప్రక్కను నివ్వెరబోయి, నిశ్చేష్టుడై చూచుచున్న చీఫ్ జస్టిసు గారితో "ఈమె మా అమ్మగారండి. మధ్యాహ్నం 3 గంటలనుంచీ యిలాగే వీధిగుమ్మంలో నాకోసం కాచుకొని కూర్చున్నం బంది. అయిదింటికల్లా నేను యింటికి రాకపోతే ఈనాటి ఆందోళన చెప్పతరంగాదు. పాపం యివ్వాళ చాలా బాధపడిందండి. పాపాత్ముణ్ణి" అనుచు ఆమెను లోనికి తీసుకొనిపోయెను. అప్పటి వారందరు ఆయన మాతృభక్తికి ఆశ్చర్యపడిరి. ఈ కాలములో కూడ యింకను యిట్టివారున్నారా ? అని అనుకొనిరి.

నాయనా, పితృమాతృభక్తి కలవారు అన్ని కాలములలోను, అన్ని దేశములలోను కూడ

ఉన్నారు. ప్రతిపనికి కాలములో హెచ్చుమంది యుండి యుండవచ్చును. యిప్పుడు తక్కువమంది యుండవచ్చును. అంతేగాని అసలు శూన్యము ఎన్నటికిని కాదు.

కొందరు మీరు భగవద్భక్తులము. భక్తులకు ప్రపంచముతో సంబంధములేదు. కాన ఈ తల్లి తండ్రుల సేవా శుశ్రూషాదులు మాకేల. ఇదియు మా భక్తినిష్ఠకు ఆటంకములు విరోధములు, అని తల్లి - తండ్రులను విడచి, స్వేచ్ఛావిహారులై తిరుగుచుందురు. ఇది సక్రమవిధానము కాదు.

శిలా కాష్ఠ లోహాదులలోను, అగ్ని - ఆదిత్య అంతరాత్మలలోను విశేషరూపముతో విరాజిల్లుచు భక్తుల యభీష్టములతీర్చు భగవంతుడు. ఈ తల్లి-తండ్రి స్వరూపములలో లేడా? ఉన్నాడు. కేవలము ఉండుటయేకాదు, మిగతవాటన్నిటి యందు కంటెను విశేష-అధికరూపముతో విరాజిల్లు చున్నాడు. సర్వవ్యాపకుడగు భగవంతుని భజించుటకును, పొందుటకును, ప్రసన్నుని గావించుకొనుటకును దేవాలయములు అగ్ని ఆదిత్య - అంతరాత్మాదులు ఎట్టుల విశేషసాధనములో అట్టులనే. అంతమాత్రమే కాదు. అంతకంటెను అత్యధిక విశేషరూపముగ పితృ-మాతృ స్వరూపములు సులభమగు, స్వరూపానురూపమగు సాధనములు.

జనసామాన్యమునకు తల్లి - తండ్రులున్ను, అందు స్త్రీలకు ప్రత్యేకముగ పతియు. భగవంతుని చేరుటకు ద్వారభూతులు. అనగా వీరలయందు ఎవరు భగవద్భావన కలిగియుండి తమ వినయ విధేయతల చేతను, సేవాశుశ్రూషాదుల చేతను, వీరిని ప్రసన్నుల గావించుకొందురో, అట్టివారల విషయమున వీరల యంతరాత్మయందు విరాజిల్లు భగవంతుడు వెంటనే ప్రసన్నుడగును. అసలు ద్వారమును విడిచి, సందుగొందులయందు తిరుగు వారలకును, వక్రమార్గములబట్టి సంచరించు వారలకును, గోడలు గెంతదలచు వారలకును విపరీతఫలితమే తప్ప కార్యసాఫల్యత కలుగనేరదు.

మట్టిద్రోణ నిరూపములోనున్న పరమాత్మ, అసలు ద్రోణునికి తెలియని రహస్యములను, తనకు సేవా శుశ్రూష చేసిన ఏకలవ్యునికి ఉపదేశించెను.

మట్టిద్రోణునిలోని పరమాత్ముడే అంతగ ప్రసన్నుడైనపుడు సచేతన గత పరమాత్ముడు యింకను సులభమునను, శీఘ్రముగను ఫలకారి యగుటలో సందేహమేమి?

తల్లి-తండ్రులు ప్రసన్నులైనచో పరమాత్మ ప్రసన్నుడగుటలో అణువంతయు సంశయము లేదు. గాన భగవంతుని భక్తుడు కాగోరువాడు, భగవంతుని కటాక్షమును పొందగోరు ప్రతిసాధకునికి ప్రధానకర్తవ్యము తన తల్లి-తండ్రులసేవా శుశ్రూషాదుల నొనరించి వారిని ప్రసన్నుల గావించు కొనుటయే. ఇది విడచుట నేలవిడిచి సాము చేయుటవంటిదే.

ఈ మహత్తర రహస్యార్థమునే శ్రీరామచంద్రుడు మనకు తన యవతారము ద్వారా యనుష్ఠించి చూపించెను.

ఇటుల మాటలాడుకొనుచు ఆ రాత్రి గడిపితిమి, ఉదయముననే ఆ నవయువకుడు వెళ్ళి పోయెను.



శ్రీ జానకీ స్తవము

శ్రీమాన్ నరహరి గోపాలాచార్యులుగారు _ తమ్మిర.

ధర్మవిరుద్ధ కృత్యములు దప్పక నెప్పుడు నాచరించుచుండు నా
కర్మము నల్పకల్పములు గాగణుతింపగ లేనట్టి యనే
నర్మిలి నాశ్రితార్తిహరణాసమ భవ్యభవత్కటాక్ష ది
వ్యోర్ములకున్ముఖుంజలిపి ప్రోమగదమ్మయి కేని జానకీ. 1

అరయగ గల్పభూరుహము హత్త్వమెఱింగనివాడుగూడ ద
త్పరిసరభూమి జేరుకొని తత్తద భీష్టము లెల్లగాంచి సు
స్థిరతర సౌఖ్యమొందినటు దీనుడనయ్యు భవత్పదాబ్జముల్
దరిశన మాచరించుకొని ధన్యుడనయ్యెదనమ్మ జానకీ. 2

పాతకకోట్ల సేయుచుల నశ్యము నిత్యము నెసగ్చుచుండు నా
చేతను నాభవత్పరతసేవనమింతయు నెంతనర్పగా
నీతరసంభవించదకు శ్రీసతి ! నాకుపకేని నీదుని
ర్హేతుకజానుమాన కృపయే శరణంబగునమ్మ జానకీ. 3

ఇతరుల కేరి కేపనికి నెందుననుం గొఱగానివాడు నం
బితకును మాతకెంతయును ప్రీతికరుండగునట్లునే, జన
త్పితరులుమీరు నాకితడు ప్రీతికరుండగు గాక హేతుకొం
చితకృపగల్గు వారగుటచేత నిరంతర, మమ్మ ! జానకీ. 4

పాటవ మొప్పగా సభల పాపములోసగు నొప్పజేయునట్
కోటి సముద్ర చేతముల గ్రోలి మునుపను సత్కృపాలు దృ
క్కోటి తగాలివీటి రఘుపుంగవు నొప్పినుచేసి మున్దుగా
కోపుకగొన్నట్టికడ గందుచుముడ్డనునమ్మ ! జానకీ. 5

కల్పములెన్ని యోగడచెగాని రయుకప్పుడు నేననల్ప సం
కల్పహుతాశులు నునోడి సంప్రమనోరథ రఘుప్రపుత్యసం
కల్పుని రామచంద్రుని యఘప్రవినాశుని జేరగోరవ
త్యల్పునహేతు మత్ప్రపంగటాక్షితుంజేయుగదమ్మ జానకీ 6

తనవిజగ్రహ్మ కర్మములు శాసనచింపగ నాలసట్టి గో
గిని తలిదండ్రుల కొట్లు కృపగొన్నందగ్రోచెదకి గట్టు పేర్కొనం
బను పనుగొనసిడియుడన్ని నిజగ్రహ్మ సులొనదంపం జా
లనివాను సంగ్రహింపగద లంపుగదమ్మ యుకేని జానకీ. 7

సుకనుదులుమాత్రము నహిలచి, శోకము బగ్గతిమంతదాని జ
మ్ముకొని పదేపదేవగ దయగా భవవార్ధి మునింగినట్టి నా
కిక భవదంఘ్రి సేవయును సక్కటినాకగు దిక్కటంచు నా
పిక గదముల్ మొగుడ్డంగృప వీక్షణ జేయుగదమ్మ జానకీ. 8

ఒకటిమగించుకొని మురియుచు, నేటువదించి, నేనుగా
నిగదిచరించి, గోమ్మ్మయోగ నిరోగాటన పాటకచ్రియా
వికటుడన్నిన నన్నమును దిద్రుగ మతియు నిజా కు హేతుక
ప్రకటదగూరగుణంబున కొగాఢ్యతనమ్ముని దమ్మ జానకీ. 9

ఒకపరమొక్క సాని నెప్పుడు మెదనంచను రాముజామ్ము నె
న్నక చేయుచుంటినయ్యో ఘటనాఘటన ప్రకటప్రసక్తి క
త్యక లుపసత్యనూక్తిక, వశ్రితగరుణర్తకట మహా
త్మకులిడు గౌరవంబతులితంబఖిలోత్తమమమ్మ జానకీ. 10

తల్లివి గాన నిఘగపు ధాత్రి పుత్రికగను నాప్పని నా
తెల్లదనాటు నెమ్మటుచు, తప్పక దీక్షగహింపుమమ్మ న
న్నెల్లప్రతోలుమమ్మ, నాయదనేగ్యగుగాంచి మదీయమానసో
త్ఫుల్లసరోజమున్వదలిపోక వసింపగదమ్మ జానకీ. 11

శ్రీరస్తు.

శ్రీహయవదనస్సహాయః - శ్రీమతే రామానుజాయ నమః.

సత్కథాకాలక్షేపము

శ్రీమాన్ కవిరత్న గుదిమెళ్ళ రామానుజాచార్యులు   ముక్తిపల్లి అగ్రహారము.



ప్రథమాధ్యాయము

అస్మదుపాస్యదైవమగు శ్రీహయగ్రీవస్వామికి— అంజలిగావించి
"ఉభయవేదాంతముల ననుగ్రహించిన"
శ్రీమత్పండిత వేంకటరంగదేశిక శిఖామణిని— మనసాస్మరించి
"శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ"
జియ్యర్ స్వామివారి శ్రీపాదరేణువును— శిరసావహించి
"న్యాయవేదాంత విద్వాన్"
శ్రీ గోపాలసూరి పదద్వయికి— ప్రణుతించి
భగవద్భాగవతాచార్యులను— ప్రస్తుతించి
సత్కవీంద్రులను— సన్నుతించి

"సత్కథాకాలక్షేపము" అను సత్కృతిరచన కుపక్రమించుచున్నాను.

మాయావాదులను మదపుటేనుఁగులకున్న మిథ్యావాదములనే కుంభములను భేదించి తత్త్వసూక్తులను ముత్యములను వెలికిదీయించి, తత్కాంతిచే సర్వస్థలమును శుభ్రీకృతముగాఁజేసి సత్త

ర్క_ములను నఖరములుగలిగి వేదాంతశైలము నాశ్రయించిన శ్రీరామానుజ కేసరి, విశ్వవ్యాప్తముగా వీరవిహారముచేసి విజయమందుకొన్న విషయమును వినియుంటిరిగదా. ఆ విషయమునే విన్నవించెద నవధరింపుడు.

ఈ పరిదృశ్యమానమైన చతుర్దశభువనాత్మకమగు బ్రహ్మాండ భాండమునకన్న, పరమవిలక్షణముగా పరమపదమను దివ్యదేశమొకటున్నది. అది అప్రాకృతము. అది ప్రకృతిమండలమునకు సప్తావరణలకు, నావలయున్నది. దీనికే వైకుంఠమనిపేరు దీనినే త్రిపాద్విభూతియందురు. ఇదియే నిత్యవిభూతి. ఇటకుఁజేరిన ముక్తులకుఁ బునరావృత్తిలేదు.

ఈ పరమపదప్రాంతమందే విరజానది ప్రవహించుచున్నది. అది సంసారదావదగ్ధులైన జీవులకుఁ దాపహారిణి. అదిసాక్షాత్ కమలాపతి కరుణాయా ప్రవాహరూపేణ – ప్రవహించుచున్నది. ఈవిరజానదిలో స్నానమాడిన నాత్మకు – అంటియున్న సూక్ష్మశరీరము సహవాసనగా వదలిపోయి పంచోపనిషన్మయమైన దివ్యవిగ్రహమువచ్చును. అచ్చటకి ఐరమ్మదమను పేరుగల సరస్సున్నది. దాని ప్రక్కనే అశ్వత్థతరువున్నది. ఆ చెట్టునీడయందే పంచశతసంఖ్యగల అప్సరసలు. అమృత విగ్రహములతో నానందముగా విహరించు చుందురు.

ఆ పరమపదమందే, అనంతగరుడ విష్వక్సేనాదు లుందురు. వారేనిత్యులు వారికి ఒకనాడు కూడ సంసార సంబంధమను దోషములేదు. సర్వదా భగవదనుభవములో మునిగి తేలుచుందురు. వీరు పరమపదనాథునకు ప్రధాన మంత్రులుగానుండి భగవంతుఁడాజ్ఞనిచ్చినచో సృష్టిస్థితి సంహారములు కూడ చేయగలశక్తి గలవారై యుందురు.

వీరితోఁబాటు ముక్తులనువారు మరికొందరు కలరు. వీరు భగవదనుగ్రహముచేఁ బ్రకృతి సంబంధమైన దోషమును బోగొట్టుకొని భగవత్స్వరూపరూపగుణ విభవాదుల ననుభవించి తదనుభవమువలన గలిగిన ప్రీతిచే సర్వేశ్వరుని నానాస్తుతించుచు నానందమనుభవించు చుందురు.

ఆ వైకుంఠమందలి మేడలు, మంటపములు, గోపురములు, ప్రాకారములు అన్నియు, నవరత్నమయములే, అచ్చట బంగారు వృక్షములుగల ఉద్యానవనము లున్నవి. అచ్చట చంద్రకాంత మణులతో వినిర్మితములైన విమానములున్నవి. ఆ విమానము లలో వేలకొలఁది దివ్యాప్సరలు విహరించుచుందురు. అచ్చట కోటిసూర్యుల కాంతిపుంజముతో గొట్టవచ్చినట్లు తోరణములున్నవి. అచ్చటున్న పురుషులు సహ సచంద్ర సుఖాసీనులు. అచ్చటున్న వాపీకూపతటాకములన్నియు అమృతమయములే ఆసరస్సులలో బంగారుపద్మము లున్నవి. ఆనగరము అనంతము, శాశ్వతము, దివ్యము నిత్యానంద సుఖ పదము, అజేయము. నిర్మలము శుద్ధము.

అచటికి బ్రహ్మాదులుకూడ పోజాలరు. అది భగవద్భక్తులకు మాత్రమే పొందదగినది.

ఆనగర మధ్యభాగమందొక మహనీయమైన మంటపమున్నది. అచ్చట వేయిస్థంభము లున్నవి. అది దివ్యచందన కుంకుమ వాసనలతో నెప్పుడు ఘుమ ఘుమలాడు చుండును. ఆ మంటపమున్న పరమాత్మ కమిత ప్రీతి. ఆ ప్రదేశమంతయు దివ్యరత్నములచేఁ దేజరిల్లుచుండును. ఆ మంటపముచుట్టు కోటిసూర్యప్రకాశముతో నవరత్నమయమైన ప్రాకారమున్నది. ఆ మంటపములో నిత్యము, నిత్యులు, ముక్తులు, శ్రీకృష్ణుడసియుందురు.

ఆ మంటపమందలి మధ్యభాగములో మహాబలశాలియగు శేషుఁడున్నాడు. ఆయనకు సహస్ర ఫణములున్నవి. ఆయన తెల్లగానున్నాడు. ఆయన పరమాత్మపరుండటకు వీలుగా పడగలు పైకియెత్తి శరీరమునంతయు జుట్టుగాఁజుట్టినాడు. ఆచుట్టమీఁద- శంఖచక్ర గదాధరుడు, ఇందీవరదళశ్యాముడు పద్మపత్ర నిభేక్షణుఁడు, కందర్పకోటి లావణ్యుఁడు, జగన్మోహన విగ్రహుఁడు, కోటిసూర్య ప్రతీకాశుఁడు, కోమలావయవోజ్జ్వలుఁడు, కేయూరహారకటకనూపురాద్యలంకృతుఁడు, దివ్యచందనలిప్తాంగుఁడు, పీతాంబరధరుడు, యువకుడు, శ్రీభూదేవీసమువేతుఁడు, పరమేశ్వరుఁడు, నిత్యముక్తానుభావ్యమాణుడగుచు వేంచేసియున్నాడు.

ఇట్టి పరమాత్మకు నిర్హేతుకముగా నొకచింతగలిగినది.

అయ్యో? ప్రపంచములో ప్రాణులెంత బద్ధసంసారులై బాధపడుచున్నారు. వీరికీబాధ లెన్నడు నశించును. కలుపుతీయుట కిచ్చిన కత్తులో గన్నులు పొడుచుకొనుచున్నారే. మంచికిచ్చిన దేహమును మన్నుపాలు చేయుచున్నారే. పాంచభౌతికమై, అనిత్యమై, సుఖదుఃఖానుభవ పరికరమైన దేహమునే, ఆత్మగా దలంచుచున్నారే. ఇదియేమిపాపము! ఆత్మ లేచిననాడు, ఆ దేహమును చూడగలరా! తాకగలరా! జంతుచర్మమైనను పాదరక్షలకు బనికివచ్చునేమోగాని పాపిష్టి మానవశరీర మెందులకుఁ బనికిరాదుగదా. అది అశుద్ధాస్పదముగదా. అజ్ఞాన, అన్యథాజ్ఞాన, విపరీతజ్ఞానములను పుట్టించుట కాదేహమేగదా మూలము. విషయానుభవమే పురుషార్థమనుకొని, అసేవ్యులను సేవించుచు, భూతహింసగావించుచు, పరదార పరద్రవ్యాపహారులై, భగవద్విముఖులై, సంసార వర్ధకులై యుండిరిగదా. ఈ చేతనులను దిద్దుబాటు చేయుటయెట్లు, ఏ విధముగా వారికీ పరమపదము లభించును, దీనికుపాయమేమా! యని చింతించుచున్న శ్రియఃపతినిజూచి శయ్యాభూతుడగు శేషుఁడు చేతులు జోడించి—

స్వామీ! నిత్యపరిపూర్ణులగు మీకీ విచారమేమి! విశేషజ్ఞులకు గూడ విచారముండునా! పరమపదముననున్న పరమాత్మకే యింత చింతయున్న బద్ధులకింకెంత చింతయుండ వలయును. సర్వజ్ఞులు, సర్వశక్తిమంతులు సంకల్పించినచో సర్వబ్రహ్మాండమును నిమిషములో నిత్యవిభూతికిఁ దెప్పించగలుగుగదా ఎందులకీవిచారము. మీ విచారకారణము వినిపింపుడని విన్నవింపగా

ఆ మాటవిని సర్వేశ్వరుఁడు నాయనా! భోగిరాజా! నాకు చింతగాక శాంతియేమున్నది. అటుచూడుము. ఆ భూలోకములో నెందఱు సంసారాగ్నిలోఁబడి వ్యపగతప్రాణాత్ములగుచున్నారో చూడుము. వీరు ఎన్నడు మన్మనస్కులై, మద్భక్తులై మద్యాజులై మన్నమస్కులై, తరింతురు.

"సంకల్పించినచో సంసారులను నిమిషమాత్రములో నిత్యవిభూతికి జేర్పగలవంటివి"- నిజమే. అంతశక్తి సామర్థ్యములు నాకున్ననుండుగాక. నాయనా! ఎంతమాటంటివి. అట్లయినచో బద్ధులకు భక్తులకు భేదమేమున్నది. నాకు శక్తియున్నదని నా కట్టుబాట్లు నేనే కాదనవచ్చునా! శ్రుతి స్మృతులు, నాయాజ్ఞారూపములు, వాటి నుల్లంఘించినవాడు నాయాజ్ఞాచ్ఛేది ద్రోహియని నేనేచెప్పి నేనే వాటిని కాదనవచ్చునా!

ఆడెడిది చదరంగమైనను, ఆటపావులు చేతనున్నవిగదా యని మనయిష్టానుసారమాడవచ్చునా అట్లాడిన నన్యుఁడంగీకరించునా ఎప్పుడు ఏనుగును జరుపవలెనో! ఎప్పుడు గుఱ్ఱమును కదలించవలెనో!

ఎప్పుడు బంతును ప్రక్కకు తీయవలయునో. ఆటలోని సారస్యము తెలియుండగదా ఆట ఆడవలెను. అప్పుడేగదా ఆటలో ఆనందము కలిగించును.

బద్ధచేతనులు బాగుపడుదురని ప్రపంచమును సృష్టించితిని మైనపుటుండలో బంగారు రేణువుల వలెనున్న ఆత్మలకు కరణకళేబరాదులను కటాక్షించితిని. నా సేవచేసి నా యొద్దకు జేరుకొందురని పురుషార్థసాధనకు ముందుగా దేహమునిచ్చితిని. అందులకు దగిన బుద్ధినిచ్చితిని. మంచిచెడ్డలు నిర్ణయించుకొనుటకు శాస్త్రప్రదానము చేసితిని.

నాలుకతో నన్ను గీర్తించమంటిని, మనసులో నన్ను ధ్యానించమంటిని, చేతులతో నన్ను పూజించమంటిని, చెవులతో నాకథలాలకించమంటిని, కన్నులతో నన్ను జూడమంటిని. పాదములతో నా యాలయమునకు ప్రదక్షిణించమంటిని ముక్కుతో నా పాదతులసిని ఆఘ్రాణించమంటిని శిరముతో నన్ను మ్రొక్కుమంటిని. ఒక్కటిచేసిరా! లేదు. ఇంతియుపదేశము బూడిదలోబోసిన పన్నీరైనది. చివరకు నేనే శ్రీదేవితోడ చేతనులకు జెప్పిచూతమని ప్రపంచమునకు ప్రయాణమైతిని. చెప్పుకున్న సిగ్గు. నా మొగమును జూచినవారొకరును లేరైరి. జగత్కారణ పురుషుడనుగదా యొకరైనను నన్ను సత్కరింపరైరి. శ్రీవైకుంఠమునుండి చేతనరక్షణార్థమై క్షితికిజేరిన శ్రీనివాసుడనని భావింపరైరి. రాముడనిన రాజకుమారుడనిరి, కృష్ణుడనిన గోపకుమారుడనిరి—

ఔరా! ఎంతమూఢులు.

ఈ బద్ధుల నుద్ధరించుట నా వలననిక గాదని యూరకుంటిని. అయినను ఊరకొనలేక విష్వక్సేనాదులను, శంఖచక్రాదులను గూడ భూలోకమున కంపితిని. కాని యేమంత ఫలితము లేకపోయెను. ఇకఁ గర్తవ్యమేమాయని చింతించుచున్నాను. భూలోకమున బద్ధసంసారులు పడుబాధలు చూడలేకుండనున్నాను. ఊరకుండమన్న ఉల్లమొల్లకున్నది. శేషా! దిన దినమీచింత నన్ను దినివేయుచున్నది. ఏమిచేయు మందువు. నా హృదయమునకు శాంతి లేకున్నది.

భోగిరాజా! మరియొకమాట. నీవు చాల బుద్ధిమంతుడవు, మంచి ప్రాజ్ఞుడవు. నీవు తలంచుకొన్నచోఁ బ్రజల నుద్ధరించగలవు. నీ శక్తిసామర్థ్యముల నెరుంగుదును నీ వొకసారి భూలోకము దాక బోయివత్తువా! నీవలననైన కొందఱు బద్ధులు బాగుపడుదురేమో! పోయి ప్రయత్నించి చూడుము. నీవు తలచుకొన్న నెరవేర్పగలవు. నీకన్న సమర్థుడు ప్రపంచములో మరియొకడు లేడు. పోయి భూలోకమునవతరింపుము. ఇది కడసారి ప్రయత్నము నాయనా! నా మాట కాదనకుమని పలికి యూరకుండెను.

ఆ మాటవిని శేషుడు స్వామీ! నీవు మహాత్ముడవు. ఈ లోకములను సృష్టించి, పోషించి, లయింపజేయువాడవు ఈ ప్రపంచమంతయు నీవలనగదా, యావిర్భవించినది. పరమేశ్వరా, నీ మాయచేగదా యీ చరాచర ప్రపంచమంతయు మోహితమైయున్నది. నీ మాయచాటునకు నీ కటాక్షముకన్న దిక్కేమున్నది ప్రభూ! నీకసాధ్యమైనపని నాకు సాధ్యమా. అయినను నీ కృపాప్రవాహము నిర్మలమై నాపై ప్రవహించుచుండగా గాదననేల! నీ దాసుడనగు నన్ను లోకరక్షణకు నియోగించితివి. ఈకీర్తి నాకు దెప్పించవలెనని కాబోలు. నీ సంకల్పము. శ్రియఃపతీ! నీ చిత్తానుసారముగా జేసెదను బద్ధచేతనులను వీలగునంతవఱకు బాగుచేసెదను. ఏ యుపాయముచేతనైననేమి

భూలోకజనులను ముక్తులగావించి వైకుంఠమునకు జేర్పై చెదను. నీకృపయుండవలెనుగాని స్వామీ నిత్యవిభూతికి లీలావిభూతికి నిచ్చెనలు వేయుంచెద నిదేమాడుము.

ప్రభూ మరియొక విన్నపము.

నీ విభూతిద్వయాధిపత్యము నేడే నాకీయవలెను. ఇకనుండి మోక్షమిచ్చు నధికారము నాకే యుండవలెను. ఇందులకు మీరు సమ్మతించి మీ రెండు విభూతులయందుగల పెత్తనము నాకిత్తురేని నేనీక్షణమే భూలోకమునకు బోవుటకు సంసిద్ధుడగా నున్నాను. అని విన్నవింపగా—

శ్రియఃపతి – సంతసించి – నాయనా! ఇంతకన్న నాకింకఁగావలసిన దేమున్నది. కుమారుడు పెరిగి పెద్దవాడై బుద్ధిమంతుడై ప్రయోజకుడై చేతికక్కరకు వచ్చెనేని తండ్రికింతకన్న గావలసినదేమున్నది. ఇదిగో మోక్షాధికారమ్ముద తీసుకొనుము. ఇకనుండే నీవేయుభయవిభూతి నిర్వాహకుడవు. నీ యాజ్ఞ అవ్యాహత పరాక్రమమై దినదిన ప్రవర్ధమానమై సర్వదేశ సర్వకాలములందు సర్వత్ర సర్వదా తేజరిల్లుగాక. పొమ్ము భూలోకమందవతరించుము. నీయాజ్ఞకడ్డులేదు. నీవెవరిని నిత్యవిభూతి కంపినను నేపడ్డుపెట్టను. నీ మాట నేను కాదనను. నిన్నుకాదని నేనెవరికి మోక్షమీయను. నీకిష్టుడే నాకిష్టుడు. నీ మాటయే నామాట. నీ మతమే నా మతము. నీ మంత్రమే నా మంత్రము. నిన్ను ధ్యానించినను నన్ను ధ్యానించినట్లే. నీవేనేను నీకునాకు భేదములేదు. నన్నుకాదని నిన్నాశ్రయించినను నా కానందమే. ఆశ్రితుల విషయములో నీవు శరణాగతిచేసినను, సంతసింతును. నీవారు నావారని భేదములేదు. నిత్యవిభూతికి నందఱు రావచ్చును. బద్ధులెల్లన బాగుపడుటయే నాకు గావలయును. నీకన్న ముందుగ భూలోకమునకు కొందఱను బంపితిని. వారందఱు పంచసంస్కార సంపన్నులై హరిపరాయణులై, విజ్ఞానవంతులై ప్రజారక్షణాత్పరులై యున్నారు. కాని అజ్ఞాన మోహితులైన జనులను జ్ఞానోపదేశముచే ద్రిప్పగల సామర్థ్యము, వారికి లేకపోయినది. అందుకనియే నిన్ను బంపవలసివచ్చినది. అసలే వారు జడులు, భగవంతుడన్నను, భాగవతులన్నను బగసాధింతురు. అట్టివారిని బట్టుకొని, యజ్ఞములు చేయుడు, యాగములు చేయుడు, తపముచేయుడు, ధర్మములు చేయుడు. అని బాధపెట్టకు సుమా వారు సూక్ష్మములో మోక్షమందుకొను మార్గమేదో ఆలోచించుము. హరికన్న ఆచార్యుడు చాలునని పించుము. ఆచార్యసేవయే ఆఖరి మెట్టనిపించుము. ఆచార్యుఁడే – ఆత్మకు – ఉద్ధారకుఁడు. వానిసేవయే అంతిమోపాయమని సిద్ధాంతముచేసి చెప్పుము. బద్ధసంసారి భక్తుఁడైనట్లుగా సాక్ష్యమునకై వాని భుజములందు ముద్రలు వేయించుము. వాని మోమున పుండ్రము పెట్టించుము. వానిచేత భగవద్భాగవతాచార్యదాసుడ ననని పించుము. వాని చెవిలో తిరుమంత్ర ముపదేశించుము వానిచేఁ బ్రతిదినము భగవదారాధనము చేయించుము, చాలును. ఈ పంచసంస్కారములు బద్ధచేతనులకు చేయించితివా తప్పక వారినెల్ల నుద్ధరించెదను.

ఈ పంచసంస్కార దీక్షాప్రదానముతో నీ లోకమెల్ల దరించవలెను. ఈనాడు అనాడనకుండ తరతరములవారు తరించునట్లుగా ఈ పంచసంస్కార దీక్షాప్రదాన మాసేతశీతాచలము దాక అవ్యాహతముగా జరిగితీరవలెను. ఇందులకు అర్హులైన, ఆచార్యులను, ఏర్పాటుచేయుము. భోగిరాజా, యింకఁబోయిరమ్ము.

అని సెలవీయఁగా– ఫణిరాజు ప్రపన్నాత్ముడై భగవత్పాదార విందములకుఁ బ్రదక్షిణ పూర్వకముగా నమస్కరించి భగవదాజ్ఞను శిరసావహించి ప్రజారక్షణమందు మనస్సునుంచి భూలోక మందవతరించుటకు, సంకల్పించెను.

శ్రీ హయగ్రీవాయ నమః

సంపాదకీయము

'మాభీః'- భయములేదు - యమకింకర రహస్యము బైటబడినది. యముడు గానీ - యమ యాతనలుగానీ, యమకింకరులుగానీ, ఇక శ్రీవైష్ణవులను ఏమియు జేయజాలరు.

ఎప్పుడో, ఎక్కడో, పాశహస్తుడై భూలోకమునకు బోవుచున్న తన కింకరుని వెనుకకు పిలచి చెవిలో యముడు చెప్పిన పరమరహస్యమును పరమకృపయా పరాశరభగవానులు బయటపెట్టినారు ఎక్కడ - విష్ణుపురాణములో - కనుకనే అది పురాణరత్నమైనది. మనకు మూడు రత్నములున్నవి.

ఒకటి మంత్రరత్నము - ద్వయమంత్రము.

రెండు స్తోత్రరత్నము - ఆళవందార్ స్తోత్రము.

మూడు పురాణరత్నము - శ్రీవిష్ణు పురాణము.

విష్ణుపురాణములోని మాట - విలువగలరత్నాల మూట - భగవతత్త్వమంతయు బహు ముఖముల చర్చించి నిష్పక్షపాతముగా నిగ్గుతేల్చిన సాత్త్వికపురాణము - యముడు కింకరుని చెవిలో ఏమని చెప్పెను ? శ్రీవైష్ణవుల జోలికి పోకుమని చెప్పెను. చెవిలో చెప్పవలసి వచ్చినగత్యంతరస్థితి ఏమి వచ్చినది. బిగ్గరగా చెప్పిన విష్ణుశబ్దము చెవికిసోకి నరకములోనున్న పాపులు పరమపదమునకు బరవు తెత్తురని. భయము, అదియుకాక చెవిలోచెప్పిన మాటయందు విశిష్టవిశ్వాసముండును గదా. ఈ రహస్యమెట్లు పొక్కినది. యముడు కింకరునితో అనగా వాడు కళింగదేశీయుడైన జాతిస్మరుడను బ్రాహ్మణునకు జెప్పెను. ఆ బ్రాహ్మణుడు. భీష్మునకు జెప్పెను. ఆ భీష్ముడు నకులునకు జెప్పెను. ఇట్లు పరంపరయా ఈ రహస్యము బైయిటపడినదని పరాశరమహర్షి మైత్రేయునకు జెప్పెను. వీరిరువురి సంభాషణద్వారా ఈ రహస్యము మనదాక వచ్చినది.

ఆ రహస్యత్రయముకన్న ముందు - ఈ రహస్యమే మనము తెలిసుకొనవలసి యున్నది. శ్రీవైష్ణవులకిక యమభయము లేదు. విష్ణుభక్తులైన గుండెపై చేయివేసుకొని నిశ్చింతగా నుండ వచ్చును. శ్రీవిష్ణువేసర్వాత్మనా సేవ్యుడని నమ్మికొనియున్నవారే శ్రీవైష్ణవులు. ఈ రహస్యమును తెలుసుకొనియే కాబోలు కులశేఖరులు-

ఓరి మందబుద్ధీ ! యమయాతనలు తలచి భయపడితివా భయములేదు. యముడు నిన్నేమిచేయునురా! మనస్వామి శ్రియఃపతి లేడటరా ఇకనైన అలస్యములేకుండ ఒకసారి నారాయణా అని పిలుతువేని భక్తసులభుడై వచ్చి భయములేదని వెన్నుతట్టును - అని చెప్పెను.

ఒరే కింకరుడా! విష్ణుభక్తులమీద చెయివేసితివా! విష్ణుదూతలువచ్చి విరగబొడుతురు, వేయి యంచులుగల విష్ణుచక్రము వెంటబడును. జాగ్రత్త అజామిళుని విషయములో జరిగిన అవమానము చాలదా, అట్టివారిమీద నాకేఅధికారములేదే. నీ కెక్కడిదిరా! భూలోకములో ఎవరు "కమల నయనా వాసుదేవా, విష్ణూ! ధరణీధరా! అచ్యుతా! శంఖచక్రధారీ! యని నోరార నారాయణుని ధ్యానింతురో అట్టివారికి నూరామడ దూరములో తొలగిపొమ్ము. వారే శ్రీవైష్ణవులు, వారికే ఆమాట నోటవచ్చును. అన్యులకురాదు. నారాయణాయని అననివారిని నానాయాతనలతో నా చెంతకు లాగుకొనిరమ్ము. వారికే నేను ప్రభువును. ప్రపన్నులకు కాదు. వారిని విడువుము. బిడ్డ పేరుతో నారాయణాయని పిలిచినాసరే, నీవు వారిని తాకరాదు. ఇది నాఆజ్ఞ. నాయాజ్ఞ మీరితివా, నరకములో నిన్నేత్రోయించి నలిపిచంపెదను. జాగ్రత్త పోయిరమ్మనెను. చూచితిరా శ్రీవైష్ణవ శ్రీ - ఈ రహస్యము నికనైన తెలిసుకొని విష్ణుభక్తులమై తరింతుముగాక.

ప్రచారవిభాగము.

దుర్ముఖి–కార్తికము

విడిచందా రు 1-4-0

సందేశము

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘముయొక్క ఆదేశము ననుసరించి విశ్వకల్యాణమునకై జరుపబడిన శ్రీ హరినామ సంకీర్తన మహాక్రతువున దీక్షితులై దానిని సక్రమముగను, వైభవముగను జరిపిన సోదర సోదరీమణుల కందరకును మా మంగళాశాసనములు, విశ్వకల్యాణములోనే వ్యక్తిసౌభాగ్యముకూడ యిమిడియున్నది. లౌకికాలౌకిక శ్రేయస్సులకును, ఐహికాముష్మికానందములకును శ్రీ హరినామ సంకీర్తనము తప్ప వేరుమించిన మంచిసాధనము మరిలేదు. అన్ని ఉపాయములు, అన్ని మార్గములు అన్ని సంప్రదాయములు, ఇందు ఇమిడియే యున్నవి.

ప్రతి సంవత్సరమును చాతుర్మాస్యములలో జరుపబడు ఈ మహాక్రతువులో అందరును తప్పక దీక్షవహించి వైభవముగ దీనిని జరుపుచు లోకకల్యాణమును, తద్ద్వారా తమ కల్యాణమును నొనగూర్చ వలసినదిగ గోరుచు శ్రియఃపతిని అందరికిని యిట్టి అవకాశ ఉత్సాహముల నిచ్చుగాక యని ప్రార్థించు చున్నాము.

శ్రీమన్నారాయణ రామానుజ జీయర్.

శ్రీ హయగ్రీవాయ నమః

కార్తీక శుద్ధ ఏకాదశి

ఇది పరమ విలక్షణమైన హరివాసరము. దీనినే- ఉత్థానఏకాదశి, ప్రబోధఏకాదశి, బోధనఏకాదశి అని వ్యవహరింతురు. ఇవికాక ఈ ఏకాదశికి కైశిక ఏకాదశియని మరియొక పేరున్నది. కార్తీక శుద్ధ ఏకాదశినాడు ఉపవాసముండి జాగరణతో కమలానాథుని కైశికగానముతో స్తుతించు వారికి మోక్షము కరతలామలకమని చెప్పబడుచున్నది. కైశికస్వరముతో గానము చేయలేనివారు, కార్తీక శుద్ధ ఏకాదశినాడే కైశికమాహాత్మ్యకథను పఠించినను విన్నను చాలును. అంతఫలము లభించును.

మన సంప్రదాయములో రెండే వ్రతములు. ఒకటి ఏకాదశి వ్రతము, రెండు ధనుర్మాస వ్రతము. ఈ రెండు వ్రతములను నియతిగా ఆచరించువారే మహాత్ములు, వారే కృతకృత్యులు వారికి మృత్యువన్న భయములేదు, వారికి కఫవాతాదులతో కంఠావరోధము కలుగదు. గర్భ నరకమురాదు.

శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘమువారి ఆదేశము ననుసరించి ఆషాఢశుద్ధ ఏకాదశి మొదలు, కార్తీకశుద్ధ ఏకాదశి వరకు హరేరామ మంత్రము నవిచ్ఛిన్నముగా అనుసంధించు చున్నట్లు మాకు వర్తమానములు వచ్చుచున్నవి. ఎవరెవరెంత జపము చేసినది సంఖ్యగూడ పంపుచున్నారు. చాల సంతోషము. వారందఱికి మా అభినందనములు.

ద్వాదశినాడు, అవభృథస్నానము, గోపూజలు, సహస్రనామార్చనలు, తదీయారాధనలు, బీదలకు అన్నదానములు వీటితో ఈ హరేరామక్రతువు సమాప్తమగును.

ఈ చాతుర్మాస్యములో హరేరామ మంత్రమును, అనుసంధించుటకు అవకాశము లేనివారెవరైన నున్నచో ఈ కార్తీకశుద్ధ ఏకాదశినాడైన ఉపవాసముండి, జాగరణతో హరేరామ మంత్రమును జపించుచు, ఈ కైశికమహాత్మ్యకథను విన్నచాలును. కృతార్థులు కాగలరు.

ఈ కైశికమాహాత్మ్యము. వరాహపురాణములో నున్నది. శ్లోకరూపముగానున్న, ఆ యధ్యాయములోని కథాసారమిది.

దక్షిణదేశములో సిద్ధాశ్రమమను పేరుగల, తిరుక్కురుంగుడియను దివ్యదేశమొకటున్నది. 108 దివ్యదేశములలో నదియొకటి. ఆ పుణ్యక్షేత్రమందు చండాలుడొకడుండెను. అతడు భగవద్భక్తుడు, జన్మాంతర సంస్కారముచే నతనికి సర్వేశ్వరునిపై చక్కని భక్తిశ్రద్ధలు గలిగినవి. అతడు ప్రతిదినము భగవంతుని గానము చేయుటకుగా గుడికిపోయి దూరమందే నిలచి హరికీర్తనలు పాడి వచ్చుచుండెను, ఇట్లుండగా ఒకనాడు కార్తీకశుద్ధ ఏకాదశి వచ్చెను. ఆనాడు ఆ చండాలుడు ఉపవాసముండి జాగరణతో. భగవంతుని గానము చేయుటకు గుడికిపోవుచుండెను. ఆమార్గములో ఆకలిచే బాధపడుచున్న బ్రహ్మరక్షస్సొకటి ఆ చండాలుని మ్రింగవచ్చెను. అతడు ప్రపన్నశిఖామణి యగుటచేత శరీరమందాశలేనప్పటికి యీ పవిత్ర హరివాసరమందు భగవంతుని కీర్తించకనే ప్రాణములు

బలియిచ్చుటకు ఇష్టములేక మనసులో గొంత వ్యసనపడి భగవత్సన్నిధిలో గానముచేసి వెంటనే తిరిగివచ్చి నీ కాహారమయ్యెదను, అంతవరకు నాకు అవకాశమిమ్మని వేడుకొనెను. బ్రహ్మరక్షస్సు నమ్మకములేక నీవు మరల నత్తువని నాకు నమ్మకమేమియని ప్రశ్నించెను.

నేను మరల నీచెంతకు రాకపోతినేని—

అసత్యమాడినవాడు, పరదారరతుడు, వయసులోనున్న భార్యను విడిచిననాడు, పంక్తిలో పక్షపాతముగా పదార్థములుంచువాడు. దానమిచ్చిన భూమిని తస్కరించినవాడు, అమావాస్యనాడు పితృతర్పణముచేసి స్త్రీ సంగమము చేసినవాడు, చెసినమేలును మరచినట్టివాడు. ఇచ్చెదనని యాశ పెట్టి యీయనివాడు, ఇద్దరుభార్యలుండగా ఒకతెను భూషించి, ఒకతెను ద్వేషించువాడు. షష్టి, అష్టమి, చతుర్దశి, అమావాస్యతిథులలో, స్నానముచేయక భుజించువాడు, పంచపాతకములు చేసినవాడు, సామాన్యదేవతలను సర్వేశ్వరునితోసాటిగా చెప్పువాడు, వీరందరు ఏ అధోగతికి పోదురో, అట్టి దుర్గతికి నేను పోదునని ప్రమాణముచేసెను. బ్రహ్మరక్షస్సు నమ్మకముకలిగి అతనిని విడిచి పెట్టెను. వెంటనే యతడు భగవత్సన్నిధిలో గానముచేసి ప్రతిజ్ఞాప్రకారము బ్రహ్మరక్షసు చెంతకు చేరి ఇదిగో వచ్చితిని. నా శరీరమును ఆహారముగా తీసుకొని నీ యాకలిదీర్చుకొమ్మనెను.

అంత బ్రహ్మరక్షసు, నీవు బ్రతుకదలచినచో నీ గానఫలమును నాకిమ్మనెను. అందులకాత డంగీకరించలేదు. పోనీ గీతఫలమంత కాకపోయినను సగమైననిమ్మని బ్రహ్మరక్షస్సనెను. వీలులేదని చండాలుడనెను. ఆహా! ఏమిభక్తుడు, ప్రాణదానమునకైన నంగీకరించెనుగాని, భగవద్గానఫల మీయకున్నాడే యని బ్రహ్మరక్షసు, చండాలు నిట్లుబ్రతిమాలెను,

నాయనా! నా మీద దయయుంచుము. నేను పూర్వజన్మములో సోమశర్మయనే బ్రాహ్మణుడను. కులగోత్ర మర్యాదను కూలద్రోసి, మంత్రతంత్రములను పాటించక భ్రష్టుడనై యాగము చేయ దలపెట్టితిని. యాగములో అర్థలోభమేర్పడినది. అన్నిటికి అక్షతలే సమర్పించితిని ఆదోష మప్పుడే నాకుతగిలి కొట్టినది. యాగము పూర్తికాకుండగనే అయిదవనాడు కడుపులో శూలవచ్చినది. ఆరవనాడు చచ్చితిని. ఆ యాగదోషముచే బ్రహ్మరక్షసు నయితిని. నా బాధదీర్చుము, నా శాపము పోగొట్టుము. నీవు మహానుభావుడవు, భగవద్భక్తుడవు, హరివాసరవ్రతుడవు. నా బ్రహ్మరక్షఃపీడను తొలిగించుము, పోనీ నీ గానఫలమంతయు నీకున్నమానెగాని, ఈ నాడు నీవు భగవత్సన్నిధిలో గానముచేసిన ఒకకీర్తనఫలమైన నాకు దానమిమ్మని ప్రార్థించెను, ఆచండాలుడు దయార్ద్రుడై ఆనాడు కార్తీకశుద్ధ ఏకాదశినాడు భగవంతుని కీర్తించిన ఒకకీర్తనలోని ఫలమును బ్రహ్మరక్షసుకు దాన మిచ్చెను. వెంటనే ఆ బ్రహ్మరక్షసు శాపవిముక్తుడై బ్రహ్మరక్షశ్శరీరమును వదలి సద్వంశములో బుట్టి మహాభక్తుడై ఏకాదశి వ్రతనిష్ఠుడై తుదకు పరమపదముచేరెను.

సంగ్రహముగా కైశికమహాత్మ్యమను సత్కథ యిది. కనుక కార్తీకశుద్ధ ఏకాదశినాడందరు యథాశక్తిగా నుపవాసముండి, జాగరణతో అహర్నిశములు, హరేరామ మంత్రమును, అనుసంధానముచేయుచు, మనలను బట్టుకొన్న ప్రకృతిబంధమను బ్రహ్మరక్షసును గూడ వదలించుకొనుడని వినయపూర్వకముగా మనవి చేయుచున్నాము.

శ్రీ బదరీనారాయణాయ నమః.   శ్రీమతే రామానుజాయ నమః.

శ్రీ యతిరాజసేవా మహిళామండలి బందరువారి శుక్రవారోత్సవ ఆరవవార్షికోత్సవము

అ ధ్య క్షో ప న్యా స ము

శ్రీ మ త్తి రు మ ల భా గ్య ల క్ష్మ మ్మ.

శ్రీరామచంద్రః శ్రితపారిజాతః । సమస్త కళ్యాణగుణాభిరామః ।
సీతాముఖాంభోరుహ చంచరీకః । నిరంతరం మంగళ మాతనోతు ॥

భగవద్భాగవతాచార్య కైంకర్యనిష్ఠులగు సోదర సోదరీమణులారా !

శ్రీ యతిరాజసేవా మహిళామండలి క్రమాభివృద్ధిని గాంచుచు నారవ వార్షికోత్సవము జరుపుకొనుచున్న దినగా యతిరాజు మన సంఘసేవను స్వీకరించి, కటాక్షించినట్లు భావింపవలెను. భగవద్భాగవతానుగ్రహమునకై వార్షికోత్సవము పేర ఈ శుభదినమున మనమందరము సమావేశమగుట పరస్పర సంతోషకరము.

శ్రీ మద్రామానుజ మత సిద్ధాంతము ఆసేతుశీతాచల పర్యంతము వ్యాప్తి చెందవలెను. అందుకు ఏ మాత్ర మయిన కృషిచేసి, ఫలితము చూచినపుడే "యతిరాజసేవా మహిళామండలి" యను మన సంఘనామము సార్థకమగును. లేకున్న సేతిబీరకాయవంటిది యగును. కావున సార్థకనామమునకై మనమందరము ప్రయత్నింతము.

శ్రీ విశిష్టాద్వైత మతప్రచారమునకై ఆళ్వారాచార్యులు అందరును [illegible] యవతరించి రనుకొన్నను. తన్మత ప్రచారమును చేయుటకు సమర్థులైన సంఘములు [illegible] పూర్వము నుండియు లేకపోవుటకు మార్గము లేదు. ఉభయవేదాంతములందును నిష్ణాతులవంటి పండితులు [illegible] ఆంధ్రప్రాంత మందుగూడ నుండెడివారు. కాని వారు పల్లెటూళ్ళయందు, పత్రికల [illegible] ప్రచారము చేసినట్లు కాన్పింపదు. వారు కొంతమంది శిష్యులను చేసుకొని, వారిని పండితులను చేయుటతోనే కాలము గడిపినారు, మతధర్మములు సర్వవ్యాప్తములగుటకు, సభలు, పత్రికలు ముఖ్యావసరములనిదలచి 1920 సంవత్సరమున పెంటపాడులో రావు బహద్దూర్ శ్రీమత్తిరుమల వేంకట నరసింహాచార్యులయ్యవార్లంగారు, వారి సోదరులును, పండితోత్తములును, శ్రీవైష్ణవ పత్రికను స్థాపించి, యాంధ్రప్రాంతమున మతప్రచారమునకు దీక్షావహులైరి. నాటికి నేటికి శ్రీవైష్ణవ పత్రిక నిరంతరాయముగ వెలువడుచు, ఆంధ్రదేశమందే గాక, చెన్నపురి, శ్రీరంగం, మైసూరు, హైదరాబాదు, బరంపురం మున్నగు నితర భాషాప్రాంతములను గూడ పోయి వారిచే నాదరింపబడుచు, మతప్రచారము చేయుచున్నది. ఇట్లే జగదాచార్య సింహాసనాధిపతులైన శ్రీ కాం చీ, ప్ర. భ. అణ్ణంగరాచార్య స్వామివారును, రామానుజ పత్రికాద్వారమున, సద్గ్రంథ ప్రచురణముద్వారమున మతప్రచారమునకు మిక్కిలి కృషిచేయుచున్నారు. ఇక మన యతిరాజసేవా మహిళాసంఘ స్థాపనకు కారకులైన శ్రీ శ్రీ శ్రీ శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి కృషి మనకందరకు తెలిసిన విషయమే. శ్రీ జీయర్ స్వామివారు శ్రీ విశిష్టాద్వైత మతప్రచారక సంఘమును దానిని స్థాపించి, మతప్రచారము చేయుచు స్త్రీలను గూడ మత ప్రచారమున నిమగ్నలను చేయించిన గాని కొఱత తీరదని తలచి, శ్రీ యతిరాజసేవా మహిళాసంఘముల నక్కడక్కడ స్థాపించుటకు ప్రోత్సహించిరి. వారి ప్రబోధమున [illegible] సంస్థాపింపబడి యందు యతిరాజసేవా మహిళామండలి మతప్రచారము చేయుచున్నది. హైదరాబాదు ప్రాంతముగూడ నిట్టివి వెలయుచున్నవి. రాజమండ్రి, విశాఖపట్టణము, [illegible] మున్నగు ప్రాంతములలో గూడ ఈ సంఘములు పని చేయుచున్నందులకు మిక్కిలి సంతోషింపవలసి యున్నది.

ప్రస్తుతము మన కుపకారకులైన శ్రీ రామానుజుల వారినిగూర్చి కొంచము ప్రస్తావించుకొనుట ధర్మము. శ్రీమద్రామానుజుల మహిమార్ణవమును తరచుట మన కశక్యము. వారి వంశముల [illegible] వారి మహిమయు ననంతమే. బ్రహ్మసూత్రములకు ప్రతిమతాచార్యులును భాష్యములను వ్రాసిరి. అందు శ్రీభాష్యమునకే యుగ్రస్థానము లభించినది. ఇతరులు సమన్వయింపలేని పరస్పరవిరుద్ధములైన శ్రుతులను, ఘటకశ్రుతులతో సమన్వయించి. విశేషార్థములను వివరించి శ్రీమన్నారాయణ పరత్వమును వీరు స్థిరపరచిరి. వీరి మహిమకు తార్కాణమొక్కటి చాలును.

మరియు వీరి యౌదార్యము నింతయని చెప్పుటకు వీలుకానిది. చేతనులందరు తరించుటకు భగవన్మంత్రములలో సర్వశ్రేష్ఠమయిన అష్టాక్షరీ మహామంత్రమును "మంత్రం యత్నేన గోపయేత్" అని చెప్పబడినను, గోప్యము

చేయక భూరి దానమును చేసిరి. ఆ తిరుమంత్రమును మనమందరము నిత్యము జపించుచుండిన ఉడైయవరుల దానము సార్థకమగును.

తిరుమంత్రము సర్వేశ్వరుని సమస్త కళ్యాణగుణములను దెల్పును. అందుత్తమమయినది ఆశ్రితవాత్సల్యము. ఆశ్రితవాత్సల్యము భగవానునకధికమని భగవద్గీతను జూచి మనము తెలిసికొనగలము. మన పూర్వులందరును ఇట్టి నమ్మకమే గలవారై శ్రియఃపతి నారాధించి, నిర్భరులై తరించిరి. మనపెద్దలాచరించిన ధర్మమునే మనముగూడ నాచరింపవలసియున్నది. "శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్ స్వభావనియతం కర్మకుర్వన్నాప్నోతి కిల్బిషమ్" అని గీతాచార్యులు సాయించియున్నారు. ఇట్లే తిరుప్పావులో "మేలైయార్ శెయ్వనగళ్" అని ఆండాళ్ సాయించియున్నారు. శ్రీమన్నారాయణుని ఆశ్రితవ్యామోహమును గూర్చి, ఆండాళ్ తిరుప్పావులో 'మాతే' అని గోపికలు సంబోధించినట్లు సాయించినారు.

సర్వేశ్వరుని యనుగ్రహము సంపాదించుటకు లక్ష్మీపురుషకారమావశ్యకము. "ఇవళ్ సన్నిధియాలే కాకంతలపెత్తదు. అదిల్లామైయాలే రావణన్ ముడిందాన్" అని యీ యర్థమునే మనపూర్వాచార్యులు నిర్ధారణచేసిరి.

పరాత్పరుడు సర్వస్వతంత్రుడు, సర్వాధికారి. చేతనుడస్వతంత్రుడు, దోషభూయిష్టుడు. కావున "నక్షమామి" యని వీనిని త్రోసివేయవచ్చును. అట్టియెడ లక్ష్మీదగ్గరనేయుండి చేతనుని రక్షింపజేయుటయందు పట్టుదల గలిగియుండును. కావున శ్రీ మహాలక్ష్మీ విశిష్టులైన శ్రీమన్నారాయణునే మనముపాసింపవలెను. ఆ కారణముననే దేవాలయములో భగవంతుని సేవించుటకుముందు తాయారు సన్నిధిని సేవించుట పెద్దలయాచారము.

ఈ లీలావిభూతిలో చేతనునకొక యుత్తమార్థతకలుగవలెనన్న భగవద్భక్తియే యాధారము. గొప్పసమర్థులైన చేతనులు సమస్తసంపదలను సంపాదించుకొనవచ్చును. కాని భగవద్భక్తియను నిధినిమాత్రము సంపాదించుకొనుట కష్టము. అది భగవదనుగ్రహసాధ్యమే. భగవదనుగ్రహము కలుగుటకు వానినే సేవింపవలెను. శ్రియఃపతిని సేవింపవలెనన్నెడి బుద్ధి అర్థపంచకజ్ఞానమువలన కాని కలుగదు. అర్థపంచకజ్ఞానమువలన భగవద్భక్తి కలుగును. శ్రీ భగవద్గీతయందు సాయించబడిన కర్మ, జ్ఞాన, భక్తియోగాదులొకదానికొకటి సహాయకారులు. శ్రీమన్నారాయణుని ప్రపత్తిచేయుట సర్వోత్కృష్టమను సద్యస్సాధనము. దీనినే గీతాచరమశ్లోకముపదేశించుచున్నది.

భగవంతుని యేరూపమునందు ప్రపత్తిచేయుట అని ప్రశ్నించిన అర్చావతారమందే ప్రపత్తిచేయుట సర్వసులభము.

"అర్చావతారస్, పరవ్యూహ విభవంగళ్ పోలన్నిక్కే । కణ్ణాలే కాణలాంబడి యిరుక్కుమ్, ఇవైయెల్లామ్ ।
నమక్కు వంశగుమాళ్ పక్కలిలే కాణలామ్ ॥

అనియు సాయించిరి. కావున అర్చావతారమందే ప్రపత్తిచేయవలెను. చేతనోజ్జీవనార్థమై శ్రీమదష్టాక్షరీ మహామంత్రమును పునశ్చరణ చేయుచు శ్రీ బదరికాశ్రమమున వేంచేసియున్న శ్రీమన్నారాయణుని యర్చాస్వరూపమును సేవించిన యర్చావతార వైభవము వ్యక్తమగును. అట్టి శ్రీమన్నారాయణుని బదరీకాశ్రమమునకు బోయి సేవించిన మహనీయులెందరో గలరు. అట్టివారందరు ధన్యతములు.

శ్రీ రామానుజ సిద్ధాంతమునుండి మనము ముఖ్యముగా నేర్చుకొనవలసిన గుణమొకటి గలదు. అది పరసమృద్ధి, అనగా అనూయలేకుండుట. దీనినే మన పూర్వాచార్యులు "భగవద్భాగవతాచార్య కైంకర్యనిష్ఠర్, శ్రీవైష్ణవర్ గళ్. ఏత్తమురింది ఉకందిరుక్కాగుమ్" అని సాయించియున్నారు. దీనికి శ్రీమణవాళ మహామునులు విశేషముగా వ్యాఖ్యానము సాయించియున్నారు.

ఇందళిత్తిలే తామరైపూత్తాప్పోలే, ఇవ్విభూతియిల్ సిలరుండావదే; నిప్పులతో నిండిన కుంపటియందు తామరపుష్పము పూచిన విధమున కలిదోషములతో నిండిన యీ లీలావిభూతిలోగూడ ఉత్తములచ్చటచ్చట నుందురు. అట్టివారిని చూచి సంతోషించుట మనవిధి. ఎవరయిన మంచిపనిచేయుటకు తలపెట్టి, దానిని నిర్వహించుటకు వారు సకలశ్రమలు పడుచుండుట చూచి, వారికి సహాయపడవలెను గాని, దోషములెన్నుట ధర్మముగాదు. బందరులో ఈ శ్రీ యతిరాజసేవా మహిళామండలివారు చక్కగ మతప్రచారము చేయుచున్నారు. వీరి సత్కార్యమునకు సంతసించి ఆస్తికాగ్రేసరులైన పురప్రముఖులందరును యథోచిత సహాకారమును చేయుదురుగాకయని నామనవి.

రామానుజ, అను తిరునామమును సర్వకాల సర్వావస్థలయందు అనుసంధానముచేయుటకు చేతనుడు దీక్ష వహింపవలెను. శ్రీ తిరువరఙ్గత్తముదనార్ సాయించిరి. కావున మనమాచతురక్షరిని దీక్షతో జపించుచుండిన ఇహపరములయందు మనకెట్టిలోపము గలుగదని విన్నవించుచు నేనింతటితో విరమించుచున్నాను.

సాంఘికవార్తలు

బదరికాశ్రమములో వాతావరణము మారినది. ఈ పరిస్థితిలో మనసంఘ అధ్యక్షోపాధ్యక్షులు, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జియ్యర్ స్వామివారును, శ్రీమాన్ ఉ. వే. విద్వాన్ తె. కం. గోపాలాచార్యస్వామివారును బదరిలో 20-10-56 తేది బయలుదేరి మధ్య పాండుకేశ్వరములో 2 రోజులు ఆగి, 27-10-56 వ తేది నాటికి జోషీమఠం మకాములో ప్రస్తుతము వేంచేసియున్నారు. పాండుకేశ్వరములోను, జోషీమఠములోను, కోవెల కట్టుటకున్న రామానుజ కూటమునకు ప్రయత్నము చేయుచున్నారు. ఇంకను పూర్తిసఫలత చేకూరలేదు. 2, 3 రోజులు ఇచట నేయుండి సిద్ధఋషీకేశమునకు వేంచేయుదురు. బహుశా ఋషీకేశములోకూడ 10 రోజులకన్న ఎక్కువ ఉండరు. వారితో ఉత్తరప్రత్యుత్తరములు జరుపువారు, ఆంధ్రాశ్రమం హృషీకేశం, డేరాడూన్ జిల్లా, యు. పి. అని వ్రాయవలెను. శ్రీవారు అచటికి వేగమే శ్రీముఖములు కటాక్షించగలరు.

ఒక వార్త

"సత్కాలక్షేపము" అను పేరుతో శ్రీ ఆళ్వార్ ఆచార్య చరిత్రలు, కమ్మని కథాశైలిలో మనకవి గారు వచనకావ్యముగా వ్రాయుచున్నారు. ప్రతిమాసము భక్తినివేదనలో ఒకఅధ్యాయమును చొప్పున ప్రచురింపబడును. ప్రస్తుతము భగవద్రామానుజులవారి చరిత్ర ప్రారంభింపబడెను. ప్రథమాధ్యాయము మా పత్రికలో ప్రకటించియున్నాము.

కొత్తలపర్రి గ్రామములో

శ్రీమాన్ ఉ. వే. తెం. కం. సమానరామానుజాచార్య స్వామివారు, అష్టాక్షరి క్రతువును ఆరంభించినారు. శ్రీ స్వామివారు అష్టాక్షరి మంత్రమును, ఆరుమాసములలో లోకకల్యాణార్థముగా జపము చేయుచున్నారు. ఈదీక్ష, కార్తీకశుద్ధ పూర్ణిమలో పూర్తియగును. శ్రీయఃపతి నిర్విఘ్నముగ చేయు శక్తినిచ్చుగాక.

విచారవార్త

పూడివాడ గ్రామవాస్తవ్యులగు శ్రీ కొమర్ల వేంకటదాసుగారు, పరమపదించినారన్న వార్తను విచారించితిమి. వీరు భగవద్భక్తులు, మంచిపెద్దలు, ఆలయ ప్రతిష్ఠాపకులు. భాష్యకారుల సమాజమును స్థాపించి పలుముఖములుగా విశిష్టాద్వైత సిద్ధాంతమును విశ్వవ్యాప్తముగా ప్రచారము చేసినారు. వీరియాత్మకు శ్రీయఃపతి శాంతిని ప్రసాదించుగాక.

కట్నములు

బందరు— శ్రీ [illegible] బ్రహ్మోత్సవ వార్షికోత్సవ సందర్భములో సంఘమునకు సమర్పించిన కట్నం— 5-0-0.

నూజివీడు— శ్రీమతి [illegible] దసరాలో నవరాత్రోత్సవమును చక్కగా జరిపిరి. [illegible] శరణాగతిగద్య పారాయణ [illegible] లక్ష్మీస్తవం, స్తోత్రరత్నం [illegible] జరిగినవి. [illegible] కాలక్షేపం జరిగినది. ఈ సందర్భములో సంఘమునకు సమర్పించిన కట్నం— 2-0-0.

విశాఖపట్నం— శ్రీ [illegible] వెంకటనరసమ్మగారు సింహాచలములో శ్రీ [illegible] స్వామివార్లవద్ద విజయదశమినాడు [illegible] జరిపించి సంఘమునకిచ్చిన కట్నం— 3-0-0.

వీరికి శ్రీయఃపతి సకలశుభములనిచ్చుగాక.

సంభావనలు

అప్పికట్ల— శ్రీ [illegible] పరమపదించిన సందర్భములో శ్రీ యలమంచిలి భగవన్నామంగారి ద్వారా సంఘమునకు సమర్పించిన సంభావన— 2-0-0.

[illegible] శాంతిని చేకూర్చుగాక.

బదరీనారాయణమందలి

శ్రీ శ్రీనివాసరామానుజ స్వామివారి శాశ్వత నిధి దాతల నామధేయములు

అష్టాక్షరీమందిర నిర్మాణ విరాళములు

శ్రీమాన్ ప్రతివాది భయంకరం వెంకట నరసింహాచార్యులుగారు - పెంటపాడు 1000-0-0
(లోగడ సమర్పించిన 2000-0-0 లు గాక)
శ్రీ రామిడి రాయులమ్మగారు - రాజమండ్రి 1000-0-0
(లోగడ సమర్పించిన 2000-0-0 లు గాక)
శ్రీ చల్లపా రాణీగారు - చల్లపా, 1000-0-0
(లోగడ సమర్పించిన 2500-0-0 లు గాక)
శ్రీ చిత్తూరి వీరరాఘవులు శ్రేష్ఠిగారు మద్రాసు 1000-0-0
శ్రీ యం. వి. వి. కే. రంగాచార్యులుగారు 250-0-0
(లోగడ సమర్పించిన 1000-0-0 లు గాక)

శాశ్వత పూజలకు విరాళములనిచ్చిన దాతల నామధేయములు

శ్రీ రావు లక్ష్మీనర్సయమ్మా రావుగారు తిమ్మాపురం 511-0-0
(లోగడ సమర్పించిన 500-0-0 లు గాక)
శ్రీ పురిటిగంటి గంగనాయకమ్మగారు రాజమండ్రి 100-0-0
శ్రీ దాచేపల్లి పాపయ్యగుప్తగారి సతీమణి హైదరాబాదు 275-0-0
శ్రీ దాచేపల్లి పాపయ్యగారి కుమారుడు ,, 275-0-0
శ్రీ [illegible] లక్ష్మీజీవమ్మగారు - ముదునూరు 58-0-0
శ్రీ చిన్నకోట కృష్ణవేణమ్మగారు - విజయవాడ 35-0-0
శ్రీ విష్ణుమొలకల వీరరాఘవయ్యా దాసుగారు చావలి 29-0-0
శ్రీ యార్లగడ్డ శేషయ్యగారి భార్య ముత్యమ్మగారు పెదమద్దాలి 25-0-0
శ్రీ చెలికాని సీతాయమ్మగారు - బొబ్బిలి 20-0-0
శ్రీ ములంపూరి సుగుణబాయమ్మగారు-అరుగోలు 26-0-0
శ్రీ గుండా సత్యవతమ్మగారు - కంభంమెట్టు 29-0-0
శ్రీ చెరుకుపల్లి రామచంద్రయ్యగారు 29-0-0

తాత్కాలిక పూజలకు విరాళములనిచ్చిన దాతల నామధేయములు

శ్రీ [illegible] సీతారామమ్మగారు-విజయవాడ 11-0-0
శ్రీ [illegible]-విజయవాడ 11-0-0
శ్రీ [illegible] ,, 11-0-0
శ్రీ [illegible] వెంకట[illegible]గారు - విజయవాడ 11-0-0
శ్రీ కొంపల్లి శేషాచార్యులుగారు - విజయవాడ 11-0-0
శ్రీ [illegible] సుబ్ర[illegible]గారు - విజయవాడ 11-0-0
శ్రీ [illegible]గారు - విజయవాడ 11-0-0
శ్రీ చిర్నేని సీతాదేవిగారు - విజయవాడ 11-0-0
శ్రీ ఇనగంటి లక్ష్మీ వెంకాయమ్మగారు-విజయవాడ 11-0-0
శ్రీ కోటగిరి సీతమ్మగారు,
శ్రీ ఇనగంటి శ్రీదేవమ్మగారు,
శ్రీ కోటగిరి లలితమ్మగారు
శ్రీ మైలవరం రాణీగారి ద్వారా } 11-0-0
శ్రీ [illegible] పుల్లయ్యమ్మగారు విజయవాడ 11-0-0
శ్రీ యం. [illegible] తాయారమ్మగారు-బందరు 11-0-0
శ్రీ కైతేపల్లి సత్తెమ్మగారు - మైలవరం 11-0-0
శ్రీ విష్ణుమొలకల రామయ్యగారు - చావలి 11-0-0
శ్రీ శృంగారం కృష్ణమాచార్యులుగారు- కాకినాడ 11-0-0
శ్రీ మొవ్వా నాగభూషణంగారు - ముదునూరు 11-0-0
శ్రీ పోలవరపు అప్పయ్యగారి భార్య శేషమ్మగారు ముదునూరు 11-0-0
శ్రీ కొల్ల లక్ష్మీతులసమ్మ శ్రీ కొల్ల శేషయ్యగారు - ముదునూరు 11-0-0
శ్రీ యార్లగడ్డ అంజమ్మగారు - పెదమద్దాలి 11-0-0
శ్రీ యార్లగడ్డ బసవమ్మగారు - పెదమద్దాలి 11-0-0
శ్రీ ఉద్దుత్త కామేశ్వరమ్మగారు - రాజమండ్రి 11-0-0
శ్రీ కోటగిరి లక్ష్మీ వెంకాయమ్మగారు 11-0-0
శ్రీ కుదిమళ్ళ రాజ్యలక్ష్మమ్మగారు 11-0-0
శ్రీ సీతాపతి రామనరసింహంగారు 11-0-0
శ్రీ కారుమూరి శేషమ్మగారు - చుండూరు 11-0-0
శ్రీ గుదేటి సీతారామమ్మగారు - చుండూరు 11-0-0
శ్రీ కొల్లూరి నారాయణగారు - పెదపులివర్రు 15-0-0

శ్రీ కనుపర్తి జీవరత్నంగారు - మద్రాసు	11-0-0
శ్రీ ముద్వ గోపాలస్వామిరావుగారు - మద్రాసు	11-0-0
శ్రీ విమలాదేవిగారు - మద్రాసు	11-0-0
శ్రీ ఇనగంటి రాజగోపాలరావుగారు - మద్రాసు	11-0-0
శ్రీ నరసింహారావుగారి జనానా ఆనందమ్మా రాణీగారు - పెదమట్టుపల్లి	11-0-0
శ్రీ విజయలక్ష్మీదేవిగారు (ఉయ్యూరురాణీగారు)	11-0-0
శ్రీ లక్ష్మీవెంకయమ్మారావుగారు (మీర్జాపురం రాణీగారు)	11-0-0
శ్రీ రావు సూరయమ్మారావుగారు - మద్రాసు	11-0-0
శ్రీ వానమామలై వరమంగైగారు - మద్రాసు	11-0-0
శ్రీ అలివేలు మంగమ్మగారు (బొబ్బిలి కుమారరాణీగారు)	11-0-0
శ్రీ లక్ష్మీదేవిగారు (ఉయ్యూరు బంగళా)	11-0-0
శ్రీ విమలాదేవిగారు (ఉయ్యూరు బంగళా)	11-0-0
శ్రీ సూరయ్యమ్మారావుగారు - మద్రాసు	11-0-0
శ్రీ [illegible] రఘురామకృష్ణారావుగారు	11-0-0
శ్రీ పూసపాటి రాధాదేవిగారు - మద్రాసు	11-0-0
శ్రీ మలరాజు ధాత్రీదేవిగారు - మద్రాసు	11-0-0
శ్రీ రాజా [illegible] సుభద్రాదేవిగారు	11-0-0
శ్రీ కోటగిరి లలితమ్మగారు శ్రీ కడ్లపట్ల చిన్నమ్మగారి కుమార్తె	11-0-0
చిల్లరగా జమవచ్చిన సొమ్ము	19-8-0
మొత్తం వసూలు-	217-8-0

బహిరంగ సంఘమునకు సొమ్ము-	200-0-0
[illegible] సంఘమునకు-	4-3-0
	204-3-0
శ్రీ [illegible] నిల్వ-	13-5-0

బరంపురములో

శ్రీ శుక్రవారోత్సవ కైంకర్యసమితివారు 10-8-50 వ తేదీన శుక్రవార వార్షికోత్సవమును జరిపిరి. శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో పెరుమాళ్ళకు శ్రీ [illegible] తిరుమంజనోత్సవమును [illegible] సమర్పించిరి. సాయంత్రం శ్రీ తి. వె. సం. స. కుమార వేంకటాచార్యుల అధ్యక్షతన [illegible] వైభవమును మధురముగా ఉపన్యసించిరి. శ్రీ గుణరత్నకోశము, లక్ష్మీస్తవము [illegible] - "అర్చావతార" సన్నిధిలో అనుసంధానము చేసి తీర్థప్రసాదములు స్వీకరించిరి. ఈ సంఘములో శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘమునకు రు. 2-0-0 లు కట్నముగా సమర్పించిరి.

చందాదారులకు - ముఖ్యగమనిక

శ్రీ పులుసు హనుమారెడ్డిగారిని భక్తినివేదన చందాల వసూలు నిమిత్తమై పంపినాము. నైజాం ప్రాంతమునకుగూడ వచ్చెదరు. చందాదారులు వారివద్ద అచ్చు రశీదు తీసుకొని చందాపైకము వారిపరంగా ఇవ్వవలసినదిగా కోరుచున్నాము.

సంపాదకులు.

గ్రంథ విక్రయశాఖ

తిరునామ వైభవము	0- 4-0
శ్రీ రామనామ వైభవము	0- 4-0
దర్శనములు	0- 4-0
ముముక్షుప్పడి (ఆంధ్రానువాదముతో)	1- 4-0
సారసంగ్రహము ,,	0- 6-0
తనిప్రణవము ,,	0- 8-0
అర్థపంచకము ,,	0-12-0
నిగమనప్పడి ,,	0- 8-0
యాదృచ్ఛికప్పడి ,,	0- 8-0
తత్త్వత్రయము ,,	0-10-0
తిరుప్పల్లాండు ,,	0- 8-0
ముముక్షుప్పడి (మూలం)	0- 2-0
సంధ్యావందనము (త్రికాలములది)	0- 1-0

కవిగారి కావ్యములు

మాండవి - పద్యాలు (3 వ ముద్రణ)	0-10-0
శబరి ,, (2 వ ముద్రణ)	0-10-0
ఋష్యమూకము (,,)	0-12-0
శరద్రాత్రి	1- 0-0
ఖండితగోష్ఠి	0-10-0
ద్వయమంత్రార్థము	0- 4-0
చరమార్థదీపిక	0- 4-0
కవితావిహారము	0-2-0
మంగళాశాసన వైభవము	0-8-0
యతిరాజ వైభవము	0- 4-0
శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ యతిరాజ అష్టోత్తరశతనామస్తోత్రం	0- 2-0
గీతాసందేశము	0- 8-0

*బదరీయాత్ర (బుర్రకథ), మధురసూక్తి, అష్టాక్షరి, గురుప్రభ, శ్రీకౌసల్యస్వామి శతకము, విద్యావిలాసము, ధనుర్మాసము, సుగతీగధ విలాసము, ఈ పుస్తకాలు స్టాకులో లేవు.

పరమపురుషసంహిత, పురుషోత్తమసంహిత, కపింజల సంహితలు స్టాకులో లేవు.

విష్ణుపురాణం (సంస్కృతమూలం)	3-0-0
శ్రీవిశిష్టాద్వైత వైభవము (తాత్పర్యములతో)	1-0-0
విభీషణశరణాగతి (మందరము)	3-0-0

ఆళ్వార్, ఆచార్య పటములు, తిరుమణికొప్పులు తులసిమాలలు, తిరుమణి, శ్రీచూర్ణము, మంచిరకములు ఉన్నవి.

గీతోపదేశహారము

[రెండవ భాగము]

శ్రీ తె. కం. గోపాలాచార్య ప్రణీతము

-:ఇందులోనున్న విషయములు:-

ఈ గ్రంథముద్రణకు రు. 500-0-0 లు కావలెను. గ్రంథము రమారమి 200 పేజీలుండును. గీతాభిమానులెవరైన రు. 5-0-0 లు తక్కువకాని విరాళము పంపగోరుచున్నాము. ఈ మొత్తము ఉదారులెవరైన ఒకరే భరింతురేని వారి ఫొటో వేయించివారి పేరుతోనిది యచ్చు వేయింపబడును. ఇది గీతాతత్త్వార్థులకు చింతామణి.

గీతాపరీక్షలు

రాబోవు గీతాపరీక్షలు ఈ సంవత్సరం కార్తీక బహుళ అమావాస్య 2-12-56 వ తేదీ ఆదివారమున జరుపబడును. నవంబరు నెలాఖరులోగా పరీక్షా రుసుము రు 0-8-0 లతో దరఖాస్తులు కార్యాలయమునకు పంపబడవలెను.

పాఠ్యక్రమము

ఈ పరీక్షకు ఈ క్రింది పాఠ్యక్రమము నిర్ణయింపబడినది. గీతప్రశ్నోత్తరావళి 3 వ భాగమున 16, 17, 18 అధ్యాయములు పూర్తిగాను, తాత్పర్యముతో వల్లించవలసిన గీతాశ్లోకములు.

అధ్యా :- 16: 1-2-3-4-5-19-20-21-23-24 శ్లోకములు. అధ్యా:- 17: 8-9-10-14-15-16-17-18-19-20-21-22 శ్లోకములు.

అధ్యా:- 18: 5-6-7-8-9-14-15-37-38-39-42-43-44-46-55-56-59-61-62-64-65-66-67-68-70-71-73-78 శ్లోకములు.

గీత ప్రశ్నోత్తరావళి 3 వ భాగము అచ్చు అయి సిద్ధముగా నున్నది. వలయువారు కార్యాలయమునకు వ్రాసిన బంపగలరు.

రహస్య గ్రంథ పరీక్షలు

పాఠ్యగ్రంథము - అర్థపంచకము

ఈ పరీక్ష ఈ సంవత్సరము, మార్గశిరశుద్ధ తదియ బుధవారము 5-12-56 వ తేదీ జరుపబడును.

నవంబరు నెలఆఖరులోగా పరీక్షారుసుము 0-8-0 తో దరఖాస్తులు పంపవలెను. 5 గురు అభ్యర్థులున్నచోట పరీక్షాకేంద్రము ఏర్పాటు చేయబడును. పాఠ్యగ్రంథము అభ్యర్థులకు మాత్రము 0-8-0 వెల కివ్వబడును.

1. మాత్రపరీక్షకు - మూలముశ్లిష్టముగా సుశిక్షితముగా నోటికివచ్చి యుండవలెను.

2. మూలార్థపరీక్షకు - శ్రీ [illegible] స్వామి వారి ఆంధ్రానువాదము ననుసారముగా కావలెను.

ఈ పరీక్షలలో పంచసంస్కార సంపన్నులు మాత్రము పాల్గొనవలెను. నాలుగు వర్ణములవారు. వయస్సులో చిన్న పెద్దలైన స్త్రీలు, పురుషులు అందరు ఈ పరీక్షకు రావచ్చును. దరఖాస్తులో పేరు, ఊరు, కులము, గోత్రము, ఆచార్యుల పేర్లు [illegible] వ్రాయవలెను.

అధ్యక్షులు :-

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము

నడిగడ్డపాలెం, చుండూరు పోస్టు, (వయా) తెనాలి, గుంటూరుజిల్లా.

Regd. No. A. 195.
BHAKTINIVEDANA Nadigaddapalem, (Via) Tsunduru. Guntur Dt.

శ్రీమాన్ [illegible]

Printed, Edited and Published by Sreeman T. K. Gopalacharyulu

భక్తినివేదన

(మాసపత్రిక)



సంపుటి [illegible]	దుర్ముఖి-మార్గశిరము	సంచిక [illegible]

సంపాదకులు:-	సహాయసంపాదకులు:-
శ్రీ వి. ప్ర. సం. ప్రధానకార్యదర్శి	కవిరత్న-
తె. రం. గోపాలాచార్యులు.	గుదిమెళ్ళ రామానుజాచార్యులు,

సంతోషవార్త

మనసంఘ అధ్యక్ష కార్యదర్శులగు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారున్ను, శ్రీమాన్ ఉ. వే. విద్వాన్ తె. స. గోపాలాచార్య స్వామివారున్ను, బదరీనుండి ఋషీకేశమునకు క్షేమముగా జేరుకొని ప్రస్తుతము ఆంధ్రాశ్రమములో వేంచేసి యున్నారు.

ఇచ్చటనుండి ప్రయాగ, కాశీ, అయోధ్య, నైమిశారణ్యము, గోరఖ్‌పూర్, చంపా, కలకత్తా, పూరీ జగన్నాథములలో ఆగుచు, ప్రచారము నొనర్చుచు బరంపురము చేరి అచ్చట నుండి త్వరలో ఆంధ్రదేశమునందు [illegible] సంచరింపనున్నారు

తమ తమ గ్రామములకు శ్రీ వారలను ఆహ్వానింపదలచినవారు ముందుగా ముందు మా కార్యాలయమునకు తెలిపినచో సరియగు ప్రోగ్రాము ననుసరించి [illegible] కొని రమ్మని కోరినవారి అందరి గ్రామములకు శ్రీవారు రాగలరని తెలియజేయు చున్నారు.

స్వామిజీని సందర్శింప కోరువారందరు. ఈ సదవకాశమును వినియోగించుకొన కుందురుగాక.

మరియొకవార్త

మనసంఘ కార్యదర్శులగు శ్రీమాన్ ఉ. వే. విద్వాన్ తె. స. గోపాలాచార్య స్వామివారు. గీత, రామాయణములను [illegible] వ్యాసములను రచించియున్నారు. ఈ వ్యాసములు గీతా రామాయణములనభ్యసింప కోరువారలకు, ఉపన్యాసకులకు, కాలక్షేపరులకు, విద్యార్థులకు, ఆస్తికులందరకు ఎంతయో ఉపయోగకరముగా నుండును. గీతావ్యాసములు, ఈ మార్గశిరమాస పత్రికనుండి ఫాల్గుణమాస పత్రిక వరకు ప్రకటించుచుందుము. తరువాత చైత్రమునుండి 2 మాసములవరకు రామాయణ వ్యాసములను తనిశ్లోక వివరణవిశేషములతో ప్రకటించు చుందుము

భక్తినివేదన పత్రిక భక్తులపాలిటి పారిజాతము.

శ్రీ హయగ్రీవాయ నమః

శ్రీ కృష్ణావతారమే - పరిపూర్ణావతారము

(శీర్షిక)

న్యాయవేదాన్త విద్వాన్ శ్రీమాన్ తిం. కం. గోపాలాచార్య స్వామివారు

శ్లో॥ పరిత్రాణాయ సాధూనాం ।
వినాశాయ చ దుష్కృతామ్ ।
ధర్మసంస్థాపనార్థాయ ।
సమ్భవామి యుగే యుగే॥గీత.4అ.8శ్లో.

తాత్పర్యము : శిష్టరక్షణకొఱకును, దుష్టశిక్షణకొఱకును ధర్మమును నెలకొలుపుట కొఱకును తానవతరించుచుందునని శ్రీ భగవానుడానతిచ్చెను. ఇట్టియవతారములను పరిగణించుచు శ్రీభట్టరువారు శ్రీరఙ్గరాజ స్తవమున.

శ్లో॥ ఆస్తాం తే గుణరాశివద్గుణపరీవాహాత్మ
నాం జన్మనాం । సఙ్ఖ్యా...

రంగనాథా! నీగుణములెట్లసఙ్ఖ్యాకములో అట్లే ఆగుణప్రకాశకద్వారములగు నీ యవతారములును అసంఖ్యాకములేయని సాయించిరి.

ఈ య వ తా ర ము లు :—

శ్లో॥ అంశాంశోంశ స్తథావేశః ।
కలాః పూర్ణాః ప్రకథ్యతే ।
వ్యాసాద్యైశ్చ స్మృత ష్షష్ఠః ।
పరిపూర్ణతమ స్స్వయమ్ ॥

అనెడు ప్రమాణానుసారముగా,

అంశావతారములు
అంశాంశావతారములు
ఆవేశావతారములు
కళావతారములు
పూర్ణావతారములు
పరిపూర్ణావతారములు

అని యారువిధములుగా పరిగణింపబడినవి.

వీటివివర మీక్రిందిశ్లోకములచే స్పష్టమగుచున్నది.

శ్లో॥ కార్యాధికారం కుర్వన్త ।
స్తదంశా స్తే ప్రకీర్తితాః ।
తత్కార్యభావం కుర్వన్త ।
స్తదంశాంశాః ప్రకీర్తితాః ॥
ఏషా మన్తర్గతో విష్ణుః ।
కార్యం కృత్వావినిర్గతః ।
నానావేశావతారాంశ్చ ।
విద్ధి రాజన్ ! మహామతే !! ॥
ధర్మం విజ్ఞాయ కృత్వాయః ।
పునరన్తరధీయత ।
యుగే యుగే వర్తమానః ।
సోఽవతారః కలా హరేః ॥

చతుర్వ్యూహో భవే ద్యత్ర ।
దృశ్యన్తే చ రసానవ ।
అతః పరంచ వీర్యాణి ।
స తు పూర్ణః ప్రకథ్యతే ॥
యస్మిన్ సర్వాణి తేజాంసి ।
విలీయన్తే స్వతేజసి ।
తం వదన్తి పరేసాక్షా ।
త్పరిపూర్ణతమం స్వయమ్ ॥
పరిపూర్ణతమ స్సాక్షా ।
చ్ఛ్రీకృష్ణో నాన్యఏవహి ॥

ఉపాసకుల ననుగ్రహించుటకును, జగత్సృష్ట్యాది వ్యాపారములకును పరిగ్రహించిన శ్రీవాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న అనిరుద్ధఅవతారములంశావతారములు. ఇవి మూడనియు నాలుగనియు రెండు పక్షములు కలవు. (మూడను పక్షమున వాసుదేవులను పరవాసుదేవులుగా పరిగణించి సంకర్షణాదులు మువ్వురే వ్యూహములని యెఱుంగవలెను.) అందు శ్రీ వాసుదేవావతారము షడ్గుణపూర్ణమైనది. తక్కిన సంకర్షణాది మూడవతారముల యందును షడ్గుణములున్నను ఆ యవతారము లోకోపకార ప్రత్యేకకార్యమునకై వచ్చిన వగుటచే ఆయాకార్యముల కావశ్యకములగు రెండు రెండు గుణములు మాత్రమే ఆ యా యవతారములలో ప్రకాశించుచుండును. ఈ విషయమును శ్రీ కూరేశులు శ్రీ వరదరాజస్తవమున యీ క్రింది విధముగ సాయించిరి.


గుణైష డ్భిస్త్వేతైః ప్రథమతరమూర్తి స్తవబభౌ।
తత స్తిస్ర స్తేషాం త్రియుగయుగళైర్హి త్రిభిరభూః।
వ్యవస్థాయా మైషా నను వరద! స్వావిష్కృతివశాత్।
భవాన్ సర్వత్రైవత్వగణితమహామఙ్గళగుణః॥ 16శ్లో

ఓవరద రాజస్వామీ ! నీ పరమపదనిలయ పరవాసుదేవమూర్తి జ్ఞానబలైశ్వర్యవీర్య తేజములనెడు షడ్గుణములతో ప్రకాశించుచున్నది. నీసంకర్షణాది మూడు మూర్తులును ప్రత్యేకముగా జ్ఞానశక్తులు, బలైశ్వర్యములు, వీర్యతేజస్సులనెడు రెండు రెండు గుణములతో ప్రకాశించుచున్నవి. ఈ విభాగమును మూలముగ ఉపాసకుల ననుగ్రహించనెంచిన నీ సంకల్పమే కాని వేరు కాదు. నీ వంతటను అసంఖ్యాత కల్యాణగుణ విశిష్టుడవై యే యుందువు.

వ్యూహవాసుదేవులును పరవాసుదేవులును సమాన యోగక్షేమములు కలవారే యగుదురు. అనగా పరవాసుదేవులెట్లు షడ్గుణ పరిపూర్ణులో, ఎట్లు నిత్యముక్తానుభావ్యులో అట్లే వ్యూహవాసుదేవులును అగుచున్నారు. ఈ వ్యూహగుణ కార్యవిభాగమును శ్రీ భట్టరు శ్రీ రంగరాజస్తవమున ఉత్తరశతకములో నీ క్రిందివిధముగా సాయించిరి

శ్లో॥ షాడ్గుణ్యా ద్వాసుదేవః పర ఇతి భగవాన్
స త్వం భోగ్యో బలాద్యాత్ ।
బోధాత్సఙ్కర్షణ స్త్వం హరసి వితనుషే శాస్త్ర
మైశ్వర్యవీర్యాత్ ।
ప్రద్యుమ్న స్సర్గ ధర్మౌ నయసి చ భగవాన్
శక్తి తేజో నిరుద్ధో ।
బిభ్రాణః పాసి తత్త్వం గమయసి చ తథా వ్యూహ్య
రఙ్గాధిరాజ !! ॥

ఓ రంగనాథా ! నీవు షడ్గుణ పరిపూర్ణుడవై పరవాసుదేవుడను పేరుతో నిత్యముక్తులచే ననుభవింపబడుచున్నావు. పరస్పరము సహకరించు జ్ఞానశక్తులతో రుద్రుని (జీవతత్త్వము) నధిష్ఠించి సంకర్షణుడవై సంహారశాస్త్ర ప్రదానకృత్యముల నిర్వహించుచున్నావు. ఇట్టి ఐశ్వర్యవీర్యములతో చతుర్ముఖుని (మనస్తత్త్వము) నధిష్ఠించి ప్రద్యుమ్నుడవై సృష్టి-ధర్మనిర్వహణ కార్యము



లను (మనశ్చతుష్టయ ప్రభృతి శుద్ధవర్గసృష్టిని) నిర్వహించు చున్నావు. అట్టి శక్తి తేజస్సులతో ననిరుద్ధుడవై స్వయముగనే రక్షణ మోక్షణ తత్వ జ్ఞానప్రదాన – కాలసృష్టి – మిశ్రసృష్టులనెడు కృత్యములను నిర్వహించు చున్నావు. అని సాయించిరి.

ఈ విషయమునే అహిర్బుధ్న్య సంహిత యందును–

శ్లో॥ బలేన హరతీ దంస। గుణేన నిఖిలంమునే ।
జ్ఞానేన తనుతే శాస్త్రం। సర్వసిద్ధాన్తగోచరమ్॥
ఐశ్వర్యేణ గుణేనాసౌ। సృజతే తచ్చరాచరం।
వీర్యేణ సర్వధర్మాణి। ప్రవర్త్తయతి సర్వశః॥
శక్త్యాజగదిదం సర్వం। అనన్తాండం నిరన్తరం।
బిభర్త్తి పాతి చ హరిః। మణి సాను రివాణుకమ్॥
తేజసానిఖిలంతత్వమ్।జ్ఞాపయత్యాత్మనోమునే!

అని చెప్పబడెను.

– అంశాంశావతారములు –

ఈ నాలుగు అంశావతారముల నుండియు ప్రత్యేకము ద్వాదశ మాసములకును, ద్వాదశాదిత్యులకును అధిష్ఠానదేవతలైనట్టియు, ద్వాదశోర్ధ్వపుండ్రస్థానములలో నుండునట్టి కేశవాదిద్వాదశవ్యూహాన్తరము లుద్భవించినవి. అవియే అంశాంశావతారములనబడును. అందు కేశవ–నారాయణ–మాధవ అనెడు ముగ్గురు వ్యూహమూర్తులు వాసుదేవుని నుండియు, గోవింద – విష్ణు – మధుసూదన యనెడు ముగ్గురువ్యూహమూర్తులు సంకర్షణనుండియు త్రివిక్రమ – వామన – శ్రీధర యనెడు ముగ్గురు వ్యూహమూర్తులు ప్రద్యుమ్ను నినుండియు, హృషీకేశ – పద్మనాభ – దామోదర యనెడుముగ్గురు వ్యూహమూర్తులు అనిరుద్ధునినుండియు నుద్భవించిరి.

వ్యూహములు.	వర్ణము.	ఆయుధములు.
కేశవ	బంగారురంగు	నాలుగుచక్రములు
నారాయణ	శ్యామవర్ణము	నాలుగు శంఖములు
మాధవ	ఇంద్రనీలకాంతి	నాలుగు గదలు
గోవింద	చంద్రకాంతి	నాలుగు ధనుస్సులు
విష్ణు	పద్మకింజల్కకాంతి	నాలుగు నాగళ్ళు
మధుసూదన	పద్మవర్ణము	నాలుగు రోకళ్ళు
త్రివిక్రమ	నిప్పురంగు	నాలుగు ఖడ్గములు
వామన	లేతసూర్యకాంతి	నాలుగువజ్రాయుధములు
శ్రీధర	తెల్లతామరవర్ణము	నాలుగుపట్టిసాయుధములు
హృషీకేశ	మెరుపురంగు	నాలుగు సమ్మెటలు
పద్మనాభ	సూర్యకాంతి	పంచాయుధములు
దామోదర	అర్ధ్రపురుగురంగు	నాలుగు పాశములు

- ఆవేశావతారములు -

విభవావతారములు (కళావతారములు) ముఖ్యములనియు, గౌణములనియు రెండు విధములు. ముఖ్యములనగా - సాక్షాద్భగవదవతారములు, గౌణములనగా- ఆవేశావతారములు. ఈ యావేశావతారములు కూడ స్వరూపావేశావతారములు, శక్త్యావేశావతారము లని రెండు విధములు. స్వరూపావేశమనగా సాక్షాత్తుగా తన స్వరూపముతో నావేశించుట అది పరశురామ కపిల-దత్తాత్రేయాది చేతనుల శరీరములలో తన యసాధారణ దివ్యమంగళ విగ్రహముతో కూడ నావేశించుట.

శక్త్యావేశావతారములనగా- ఆ యా పనులు నిర్వహించవలసిన సమయములలో బ్రహ్మ రుద్రాది చేతనులయందు తన శక్తిమాత్రముతో స్ఫురించుట, ఈ యావేశావతారములు రామ-కృష్ణాది మనుష్యత్వము, మత్స్య - కూర్మాది తిర్యక్త్వము వలె నిచ్ఛచేతనే వచ్చినవిగాని, స్వరూపతః వచ్చినవికావు. ఇందు ముఖ్యావతారములే ముముక్షువుల కుపాస్యములు గాని బ్రహ్మ-రుద్ర-పావక- వ్యాస- పరశురామ- అర్జున- విత్తేశాది గౌణావతారము లహంకార యుక్తములగు చేతనులధిష్ఠానముగా కలవగుటచే బుభుక్షువుల కుపాస్యములు, గాని ముముక్షువుల కుపాస్యములు కావు.

- కళావతారములు -

వాసుదేవాది ముఖ్యవ్యూహములయందుండు జ్ఞాన-శక్తి - బలై- శ్వర్య- వీర్య- తేజస్సులనెడు షడ్గుణములతో పూర్ణమై-

శ్లో॥ శృంగారం క్షితినందినీవిహరణే। వీరం ధనుర్భంజనే।
హాస్యం శూర్పణఖాముఖే। భయమఘే బీభత్స
మాయోధనే॥
కారుణ్యం బలిభోజనే ఽద్భుతరసం సింధౌ
నగస్థాపనే।
రౌద్రం రావణమర్దనే। మునిగణే శాంతం వపుః
పాతునః॥

అనినట్లు శ్రీరామావతారమున సీతాదేవితో విహరించుతరి శృంగారరసమున్ను, శివధనస్సును విరచినపుడు వీరరసమున్ను, శూర్పణఖ ముక్కు-చెవులు కోయించిన సందర్భమున హాస్యరసమున్ను, పాపము నాచరించుటలో భయానకరసమున్ను, యుద్ధరంగమున బీభత్సరసమున్ను, కాకాసురుని విషయమున దయారసమున్ను, సముద్రమున పర్వతములతో సేతువును బంధించుటలో అద్భుతరసమున్ను రావణసంహారమున రౌద్రరసమున్ను, మునీశ్వరులయెడ శాంతరసమున్ను, ప్రకాశించినట్టుల నవరసభరితమై పరాక్రమైకతాన మగు నవతారములు పూర్ణావతారములు.

- పరిపూర్ణావతారములు -

పైన చెప్పబడిన పూర్ణావతార లక్షణములచే భరితమై సకలావతార బీజములను గన బీజమున విలీనముగా నిముడ్చుకొనియుండు శ్రీకృష్ణావతారము పరిపూర్ణావతారముగ పరిగణించబడినది.

ఈ లక్షణ మీ కృష్ణావతారమున నెంతవరకు సమన్వయ మగుచున్నదో స్థాలీపులాక న్యాయముగ నొకింత పరికింతము.

శ్రీకృష్ణావతారమున జ్ఞానశక్త్యాది సద్గుణ పూర్తికై బాలలీలలు, భారతయుద్ధములే ప్రబల సాక్ష్యములు. నవరస భరితమనుటకై యుదాహ-

గణముల నెత్తి జూపుట దినాకరునకు దీప దర్శన ప్రాయము. ఇక నితరావతార తేజము లింకెట్లి నిడియున్నవను విషయము విమర్శసాధ్యమగుటచే వివరించవలసి యున్నది గాన దానినిమాత్రి మీ వ్యాసమున సంగ్రహముగ పొందు పరచు చున్నాను,

శ్లో॥ మత్స్యః కూర్మో వరాహశ్చ। నారసింహశ్చ
వామనః

రామోరామశ్చ ... ఇవి కృష్ణావతారమునకు పూర్వావతారములు ఈ యవతారములయందలి ప్రధానకృత్యములీ కృష్ణావతార చేష్టలతో నెంత వరకేకీభవించుచున్నవో చూతము.

– మత్స్యావతారము –

తన ప్రియభక్తుడగు బ్రహ్మదేవుని నిధియగు వేదములను సోమకాసురు డపహరింపగా నా బ్రహ్మ తానజ్ఞానాంధకారములో మునిగి కింకర్తవ్యతామూఢుడనై తినని మొరబెట్టగా శ్రీమన్నారాయణుడు మత్స్యావతారమునెత్తి సముద్రమున మునిగియున్న సోమకాసురునిసంహరించి వేదములనుదెచ్చి బ్రహ్మకిచ్చి యాతని యజ్ఞానాంధకారమును బాపి యాతనిచే కర్తవ్యనిర్వహణము గావింపించెను.

-: శ్రీకృష్ణావతారము :-

శ్రీకృష్ణుడును తన ప్రియభక్తుడగు నర్జునుడు అస్థానస్నేహకారుణ్యాసురులు తన సహజ వివేక శౌర్యపరాక్రమముల నపహరింప తానజ్ఞానాంధకారమున మునిగి కింకర్తవ్యతా విమూఢుడై శ్రీకృష్ణుని పాదపద్మముల కొరిగి-

శ్లో॥ కార్పణ్యదోషోపహత స్వభావః।
పృచ్ఛామిత్వాం ధర్మసమ్మూఢచేతాః।
యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితం బ్రూహితన్మే।
శిష్యస్తేహం శాధిమాం త్వాంప్రపన్నమ్॥

అని మొరబెట్టగా శ్రీకృష్ణపరమాత్మ తాను స్వయముగ కౌరవసేనాసాగరమున దిగి గీతాఖడ్గముచే నా యస్థానస్నేహ కారుణ్యాసురుల చెండాడి కర్తవ్యజ్ఞానము నుపదేశించి.

శ్లో॥ కచ్చిదేతచ్ఛ్రుతం పార్థత్వయైకాగ్రేణచేతసా।
కచ్చిదజ్ఞానసమ్మోహః ప్రణష్టస్తే ధనఞ్జయ॥

అర్జునా! నిశ్చలచిత్తుడవై నాయుపదేశము నంతను సమగ్రముగ వింటివా? నీ యజ్ఞానాంధకారము పటాపంచలై పోయినదా? యని ప్రశ్నింపగా నాతడు చేతులు జోడించి.

శ్లో॥ నష్టోమోహః స్మృతిర్లబ్ధా త్వత్ప్రసాదాన్మ
యాచ్యుత।
స్థితోఽస్మిగత సందేహః కరిష్యేవచనం తవ॥

మహాత్మా! నీ యనుగ్రహముచే నా యజ్ఞానమడుగంటినది. జ్ఞానోదయమైనది. నా సంశయములు తీరినవి. నేనిక నాకర్తవ్యమును నీయాజ్ఞానుసారముగ నిర్వహింతునని విన్నవించెను.

-: కూర్మావతారము :-

ఈ యవతారమున తనభక్తులగు దేవతలకు రక్కసులవలన నిరంతరము కలుగుచున్న యనర్థములను బాపుటకై యమృతము నుదయింపజేయ గోరి మందరాద్రిచే సముద్రమును మథించుతరి యా పర్వతము తన సహజగౌరవము (బరువు) చే మునుగుచుండ దేవతలు చేయునదిలేక శ్రియఃపతిని ప్రార్థింపనాతడు కూర్మావతారమునెత్తి పర్వతము నుద్ధరించి తనభక్తులయభీష్టము నెరవేర్చెను.

-: శ్రీకృష్ణావతారము :-

ఈ యవతారమందును అమృత (ముక్తి) ప్రాప్తికి ప్రతిబంధకమై, జన్మకర్మ ఫలప్రదమగుటచే ననర్థాపాదకమైన ఇంద్రయాగ మనెడు కామ్యకర్మల నరికట్టి దేవతారాధన రూపమగు నిష్కామకర్మయోగముచే నమృతప్రాప్తిని బడ

యుజేయ సంకల్పించగా దేవేంద్రుడలిగి రాళ్ళ వర్షమును గురిపించి తనభక్తులగు గోపకులను పీడింగించిన యాపదబాపుటకై -

శ్లో॥ ఇత్యుక్త్వైకేనహస్తేన,కృత్వాగోవర్ధనాచలం।
దధారలీలయా కృష్ణః । ఛత్రాకమివ బాలకః॥

ఇట్లు శ్రీకృష్ణుడు గోపకులతో కొన్ని మాటలను పలికి యొకచేతి గోవర్ధన పర్వతమును బాలుడొక గొడుగునెత్తినట్లు వలీలగనెత్తి దానిచే వారియాపదను బాపి తనభక్తుల యాభీష్టమును నెరవేర్చెను.

-: వ రా హా వ తా ర ము :-

ఈ యవతారమున తన భార్యయగు భూదేవి హిరణ్యాక్షునిచే పీడింపబడి తనను ప్రార్థింపగా శ్రీమన్నారాయణుడు వ రా హా వ తా ర మును ధరించి యారాక్షసుని సంహరించి భూమిని తన ముఖమునందుంచుకొని యుద్ధరించెను.

-: కృ ష్ణా వ తా ర ము :-

ఇందును తన భార్యయగు భూదేవి రాజవేషముతో నున్న రాక్షసప్రముఖులచే పీడింపబడి.

శ్లో॥ గౌర్భూత్వా శ్రుముఖీ ఖిన్నా । రుదంతీ కరుణం విభోః ।
ఉపస్థితాన్తికే తస్మై వ్యసనం సమవోచత ॥

గోరూపమును ధరించి పరమపురుషుని సన్నిధిని కన్నీరు మున్నీరుగా హృదయము కరుగునట్లేడ్చుచు తనదుఃఖము నెఱిగింపగా నాదరమున యపుడు,

శ్లో॥ వసుదేవ గృహీ సాక్షాత్ భగవాన్ పురుషోత్తమః। జనిష్యతే...

భగవంతుడు వసుదేవనియింట శ్రీకృష్ణుడై యవతరించి యా రాక్షసరాజులనందర జంపి నీ వెతల మాన్పునని బ్రహ్మద్వారా తెలిపి యన్లుగావించెను.

[illegible] యాలోని [illegible] పలుకు లాలించి శ్రీకృష్ణుని [illegible]-

[illegible]॥ మన్నేలికే ఛలి [illegible]?
[illegible] [illegible] పుకి విూ
[illegible] [illegible] ।
[illegible]! మన్నేలికే [illegible] లేదే॥

[illegible] మందలింపగా - [illegible]-

అమ్మా! నన్నుతినంగ [illegible] ।

నమ్మ [illegible] మాటలు [illegible] నన్నిప్పు
[illegible] నా
రిమ్మ [illegible] వుటించి [illegible] కాదేని వ మది
యాస్యగం
ధమ్మాఘ్రాణముచేసి నాన [illegible] ద స్త్రైన
దండింపవే॥

యని పలికి తననోరు తెరచి [illegible]-

శ్లో॥ సా తత్ర దదృశే విశ్వం జగత్ స్థాస్నుచఖం [illegible]॥

యనునట్లు స్థిరచరాత్మకమగు ప్రపంచమునంతను తన ముఖమున జూపి [illegible]-

ప॥ [illegible] న్న [illegible] యుతరపుకొల్ప
[illegible] మా [illegible]
[illegible] యున్న దానను, యశోదాదేవి
గానే [illegible]

యని విస్మయమునంది [illegible] ముఖమున [illegible] మాట కిది యొక యుదాహరణముగదా!

-: న్ర సిం హా వ తా ర ము :-

ఇందు తనభక్తుడగు ప్రహ్లాదుని యనేకరీతుల హింసించు హిరణ్యకశిపునకు-

"నావంటి [illegible] యదు [illegible] ఉచ్చియను బురుపుమాగు [illegible] నవోదు

పె శుక్కన్న పన్నిపోతే ఉరిగినానాయిత్తు పొన్న నాకైయాతే” నాలుక కొట్టుకొనుచున్న దవడలును, నుదుటనేత్రములును, మూడపట్టున కనుబొమలును గల భయంకర నృసింహాకారముగొనవతరించినప్పుడు హిరణ్యుడగుటచే కాల్చినపందివలె కరిగిపోయెను. అనినట్లు తనభయంకరాకారమును జూపి వానినిజంపి అమూలముగా లోకమునకు తన యస్తిత్వమును జాటి తన భక్తునకభయ మొసంగెను.

శ్రీ కృ ష్ణా వ తా ర ము

ఇందును తన భక్తులగు పాండవులను

శ్లో॥ లాక్షాగృహానల విషాన్న సభాప్రవేశైః।
ప్రాణేషు విత్తనిచయేషుచనః ప్రహృత్య

అనుపట్లనేకవిఘ్నముల హింసించు కౌరవులకును తనభయంకర విశ్వరూపమును జూపించి భయపెట్టెను. తన శంఖారావమును వినిపించి గుండెలవియజేసెను. రణరంగమున ప్రధానవీరుడగు నర్జునుని సారథ్యమును మిషగాబూని కౌరవసేననంతను 'మయైవైతే నిహతాఃపూర్వమేవ' యన్నట్లు నిరన్వయము వినాశమునుగావించి పాండవులకభయమొసంగి కాపాడెను.

– వా మ నా వ తా ర ము –

ఇందును తన భక్తుడును దేవపరిముఖుడునునగు దేవేంద్రుని గాపాడుటకై తానొక పొట్టి బ్రాహ్మణాకృతిని ధరించి బలిచెంతకేగి భిక్షనొసంగుమని ప్రార్థించి యాతనిని వంచించి తనభక్తుని యభీష్టమును నెరవేర్చెను.

– కృ ష్ణా వ తా ర ము –

ఇందును ధర్మరాజు రాజసూయాధ్వర నిర్వహణమునకై రాజుల నందరజయించి ధన సంచయము గావించి జరాసంధుని మాత్రముజయింపజాలక తనను ప్రార్థించగా పాండవుల యభీష్టమును నెరవేర్చుటకై ఒకఉపాయము నన్వేషించి ధర్మజునితో

“అర్జునుండు, పవనోద్భవు, డేనును
బ్రాహ్మణాకృతిన్ జని రణభిక్ష వేడిన
వశం వదుడై యతడిచ్చు కోరికల్”

అని తాను భీమార్జునులతో పాటుగ నొకబీద బ్రాహ్మణవేషమును పరిగ్రహించి జరాసంధుని చెంతకేగి రణభిక్షనొసంగ ప్రార్థింప, నాతడియ్యకొని భీమునితో ద్వంద్వయుద్ధమునకు తలపడెను. ఆ యుద్ధమున వాడెంతకు చావకున్న భీమునకు చీల్చి చంపు మాయోపాయము నుపదేశించి యాతనిని చంపించి తన భక్తుడగు ధర్మరాజు నభీష్టమును నెరవేర్చెను.

– ప ర శు రా మా వ తా ర ము –

ఈ యవతారమున నిష్కారణముగ తన తండ్రి యగు జమదగ్నిని హింసించిన కార్తవీర్యార్జునునిపై కోపముతో నాతనిని మాత్రము చంపుటచే తృప్తిని చెందక యాతని జాతికి చెందిన రాజుల నందర నన్వేషించి యన్వేషించి జంపి వారి రాజ్యముల నన్నిటిని తాను స్వాధీనపరచుకొని చివరకు కశ్యప ప్రజాపతి పాలుగావించెను.

– శ్రీ కృ ష్ణా వ తా ర ము –

ఇందును తన తండ్రియగు వసుదేవుని నిష్కారణముగ చెరసాలయందుంచి పీడించిన కంసునిపై కోపముతో నాతనిని చంపుటచే తృప్తిని చెందక నాతనికి సంబంధించిన రాజుల నందరను తాను స్వయముగ కొందరను భారతసమర నెపమున కొందరను సంహరించి వారిరాజ్యములను పాండవాధీనము గావించెను.

– శ్రీ రా మా వ తా ర ము –

ఇందు భావి రాక్షస సంహారమునకు స్త్రీవధయే (తాటకా సంహారమే) యంకురార్పణమై

నట్లు కృష్ణావతారమునను పూతనా సంహారమే యయ్యెను. శ్రీరామావతారమున-

శ్లో॥ సప్త సప్త చ వర్షాణి దణ్డకారణ్య మాశ్రితః।
అభిషేకమిమం త్యక్త్వా జటాజినధరో వస॥

రామా! నీవే అభిషేకమును వదలి పదునా లుగుసంవత్సరములు నారచీరలను ధరించి దండ కారణ్యమున నివసింపుము అని శాసించిన తల్లి యగు కైకేయి యాజ్ఞను శిరసా వహించి

శ్లో॥ వసభువి తనుమాత్రత్రాణ మాజ్ఞాపితం మే
సకల భువనభారః స్థాపితో వత్స మూర్ధ్ని
తదిహ సుకర తాయాం మాన మోస్త్ర గ్ర తా
యాం।
మయి పతతి గరీయా నంబ! తే పక్షపాతః॥

అమ్మా నీకు నాయందు భరతుని కంటెను హెచ్చు ప్రేమకలదుగదా! చూడుము నా కడ వికేగి నాశరీరమును మాత్రమే కాపాడుకొను కార్యము నొప్పగించి 'రాజ్యం స్వహస్త ధృతదణ్డ మివాతపత్రం రాజ్యం నామ మహో వ్యాధిః' అనెడు దుస్సహరాజ్యనిర్వహణ భారమునంతయు బిడ్డయగు భరతుని శిరమున నిడితివి. యని సంత సించుచు తల్లి, తోడు వద్దన్నను వినక ఆమె యా జ్ఞను నిర్వహించెను.

శ్రీకృష్ణావతారము నందును తా బుట్టిన తోడనే -

తమద్భుతం బాలక మమ్బుజేక్షణం।
చతుర్భుజం శంఖగదాద్యుదాయుధం।
పీతామ్బరం సాంద్రపయోద సౌభగం॥ ...

అనునట్లు తన యప్రాకృతదివ్యరూపమును జూపి తల్లి సేవించి సంతసించి కంసునివలన భయముచే -

శ్లో॥ ఉపసంహార విశ్వాత్మన్నదోరూపమలౌకికమ్॥

ప్రభో! నీ యీ యప్రాకృతరూపము నుప సంహరింపుము యని ప్రార్థింప, నంటనే ఆమె యాజ్ఞను పాటించుచును బభూవ ప్రాకృతశ్శిశుః అనునట్లు సామాన్యమానవశిశువుగా మారెను.

శ్రీరామావతారమున నన్నుదగిన యఘటితఘటన జలమార్గనిర్మాణము (సేతుబంధనము)

ఈ కృత్యము శ్రీకృష్ణావతారమున పుట్టిన నాడే గావించెను.

తన తండ్రియగు వసుదేవునకు తనను గోకుల మందుంచుమని యాజ్ఞాపించెను. అతడట్టి యాత నిని వెంటపెట్టుకొని యేగుచుండ శ్రీరామావ తారమున లక్ష్మణుడనుగమించినట్లు, శేషో ఽన్వగా ద్వారి నివారయన్ ఫణైః॥ కురియుచున్న వర్షబిందువులు శ్రీకృష్ణునిపై పడకుండ తన సహస్రఫణములతో కాపాడుచు శేషుడనుగ మించెను.

సముద్రమువలె భయంకరముగ యమునానది

శ్లో॥ మఘోని వర్షత్యసకృద్యమానుజా।
గమ్భీరతోయౌఘ జవోర్మి ఫేనిలా।
భయానకావర్త శతాకులా నదీ।
మార్గం దదౌ సిన్ధురివ శ్రియఃపతేః॥

మేఘములు వర్షించుచుండ నీటిచే కూలంకష మై నురగల గ్రక్కుచు సుళ్ళుగలదై భయ మును గొలుపు సుడిగుండములతో చెలరేగి ప్రవ హించుచు శ్రీకృష్ణునకు మార్గమిచ్చెను. వసు దేవునకు దగ్గనే శ్రీరామచంద్రునకు సముద్ర మొసగినట్లు దారియొసంగగా యమునానదిని దాటినయుగా వారు సుగమముగ నావలియొడ్డును జేరిరి. కావున జలమార్గనిర్గమ మీ యవతారము నందును కొరతపడలేదు.

శ్రీరామావతారమున తన భార్యనపహరించి పీడించుచున్న రావణుని సంహరించి యాతని

రాజ్యమున నాతని సోదరుడగు విభీషణునభిషే కించినట్లే –

శ్రీకృష్ణావతారమున తన భార్యయగు భూదేవిని పీడించుచున్న దుర్యోధనాది దుష్టవర్గమును సంహరించి వారి రాజ్యమున వారి సోదరుడగు ధర్మరాజు నభిషేకించెను.

ఇట్లు సకలావతార చేష్టలును శ్రీకృష్ణావతారమున ప్రాదేశమాత్రము జూపి తానే యాకృత్యముల నా యా యవతారములలో చేసితినని ఋజువుపరచెను గాన శ్రీకృష్ణావతారము పరిపూర్ణావతారమని లక్షితమగుట స్థాలీపులాకన్యాయముగ గనపడుచున్నది. బుద్ధిమంతులిట్లనేక సందర్భములలో నీ సత్యమును బలపరచుచుండిరి –

ఈ రహస్యమును శ్రీ మదాంధ్ర భాగవతమున శ్రీ పోతనామాత్యులు రెండర్థములిచ్చు ఈ క్రింది సీసపద్యములో సదస్యమును గావించిరి.

యశోద శ్రీకృష్ణుని దుడుకుచేష్టల నుగ్గడించి మందలించు సందర్భమున –

తోయంబులోనుండి తొలగవు సొచ్చెదు (మత్స్య)
తలచెదు గట్టిన దరలనెత్తి, (కూర్మ)
మంటితో నాటలు మానవు గోరాడెదు (వరాహ)
ఉన్నత స్తంభంబులొనర యొదు (నరసింహ)
అన్యులనల్పంబు నడుగంగ బోరెదు (వామన)
రాచవేటల చాల రవ్వ తెచ్చెదు (పరశురామ)
అలయవు నీళ్ళకు నడ్డంబుగట్టెదు (శ్రీరామ)
ముసలిపై హారివృత్తి మొనయుజూచెదు (బలరామ)
అంబరంబు మొలకు నడుగవు తిరిగెద (బుద్ధ)
వింతకల్కితనము లేలపుత్ర (కల్కి)
నిన్ను వంప ప్రాల్పనే నేరననియొ నీ
విట్లు క్రిందు మీదు నెఱుగకునికి. మరియు

ఇతరావతారములలో నారయజాలని బ్రహ్మలక్షణ సమన్వయ మీ యవతారమున తానే స్వయముగ గావించిన రహస్యమొకటి తప్పక యెఱుంగదగినది.

భృగువు తన తండ్రియగు వరుణుని బ్రహ్మలక్షణము నెఱింగింపమనివేడ నాతడు –

యతో వా ఇమాని భూతాని జాయన్తే।
యేనజాతానిజీవన్తియత్ప్రయన్త్యభిసంవిశన్తి॥

తద్బ్రహ్మ యని సృష్టిస్థితిలయకారకుడును, మోక్షప్రదుడునగువాడే బ్రహ్మ యని యుపదేశించెను.

శ్రీకృష్ణావతారము సౌలభ్యమునకు పరాకాష్ఠయగుటచే తనను దైవమని గ్రహింపజాలక తనభక్తులు కాక ప్రజలు చెడుదురను భయముతో శ్రీకృష్ణపరమాత్మ పదే పదే తన పరత్వమును ప్రకటించు నతిమానుషచేష్టలను చేయుచునే యుండెను. అందులకనేక యుదాహరణములు కలవు. ప్రస్తుత మీ బ్రహ్మలక్షణమును సమన్వయ పరచిన ఘట్టముల నారయుదము.

–: సృ ష్టి క ర్తృ త్వ ము :–

బ్రహ్మగోవత్సములను గోపబాలకులను అపహరింపగా తా నామాయ నెఱింగి శ్రీకృష్ణుడు వెంటనే తన సంకల్పముచే –

కరముల్ పాదములున్ శిరంబులవలగ్నంబుల్
గుణంబుల్ భుజాం।
తరముల్ ముక్కులు గన్నులున్ శ్రవణముల
దంతాదులక్ దండకాం।

బరసిగ్వేణు విషాణభూషణ వయోభాషా
గుణాఖ్యానత!
త్వరతల్ వీడ్వడకుండ దాల్చె విభుడావత్సా
ర్భకాకారముల్ ॥

అనునట్లుగా తు, చ, తప్పక సదేవిధముగ తనసే సృష్టించుకొని -

కం॥ మరలుపు మనియెడు కర్తయు
మరలించు కుమారకులను మరలెడు క్రేవుల్
పరికింపదానవ్నై హరి
మరలంజని లీలతోడ మందకునధిపా!.

వ్యవహారము నిచ్చట సాగించుచు తాను బ్రహ్మవేషముతో నాతనికంటె ముందుగ బ్రహ్మలోకమునకేగి ద్వారపాలకులతో "నావేషమునే ధరించి యొకృష్ణుడిదే వచ్చుచున్నాడు. మోసపోక నాతనిని లోనికిరానీయక నిలిపివేయు" డని చెప్పిపోయి తానాతని సింహాసనము నధిరోహించెను. ఇంతలో తనపనిని తీర్చుకొని బ్రహ్మదేవుడే తెంచుసరికి తన ప్రతీహారులే తన కర్థచంద్ర ప్రయోగములు గావించదొడంగుట జూచి నిజమారసి యాభగవానుని లీలకచ్చెరు వొంది ముగ్ధుడై యాకృష్ణునిపాదములబ్డై బడి ప్రార్థింపగా నాతడు ప్రసన్నుడై 'చూచితివా నాస్పష్టిచాతుర్యము. ఒకదానిని పోలినవస్తువు నింకొక దానిని నీవు సృష్టింపనేరవు నానేర్పును చూచుము. సృష్టికర్తవు.నీవా? నేనా? నేనొసంగిన యధికారముచే నన్నే వంచింప నెంచితివా? యని పాఠమును బోధించెను.

-: స్థితి కర్తృత్వము :-

దేవేంద్రుడే తమ రక్షకుడని గోపకులాతని నారాధింపదొడంగిరి. శ్రీకృష్ణుడదిజూచి అహో! వీరలు నా రహస్యము నెఱుంగరే దాని నివుడు వీరలకెఱింగించి వీరినీశుద్రిపురుషార్థ ప్రదములగు కామ్యకర్మనుండి మరలించవలెను.

శ్లో॥ గామావిశ్యచభూతాని ధారయామ్యహ
మోజసా ॥

నేనేగదా భూమిలో ప్రవేశించి నా శక్తిచే సకలభూతముల వహించువాడను.

"తపామ్యహ మహం, వర్షం నిగృహ్ణామ్యు
త్సృజామిచ"

వేడినిచ్చి తపింపజేయువాడను, వర్షము నక్కట్టువాడను వర్షము నొసంగువాడను నేనే.

'అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం
దేహ మాశ్రితః।
ప్రాణాపాన సమాయుక్తః పచామ్యన్నం
చతుర్విధమ్ ॥

నేను జఠరాగ్నినై సకలభూతముల గర్భము నందుండి వారుతినిన ఖాద్య - చోష్య - లేహ్య పేయములనెడు నాలుగు విధములైన యాహారములను ప్రాణాపాన వాయువులతోకూడి జీర్ణము గావింతును.

'యదాదిత్యగతం తేజో జగద్భాసయ తేఽఖిలం।
యచ్చన్ద్రమసి యచ్చాగ్నౌ తత్తేజోవిద్ధి
మామకమ్ ॥

పగలు జగత్తునంతను వెలుగొందించు సూర్యకాంతియు, రాత్రి వెలుగొందించు చంద్రకాంతియు, రెండువేళలయందును కాంతినొసంగు నగ్నికాంతియు నా కాంతియే.

పుష్ణామి చౌషధీ స్సర్వాస్సోమో భూత్వా
రసాత్మకః ॥

రసమయుడగు చంద్రుడనై సకలఓషధులను పోషించువాడను నేనే.

కాని యీ రహస్యము నీ పామరులెట్లు విశ్వసింతురు. వీరికి రహస్యము నొకింత యెఱుకపరతు నని సంకల్పించి –

'సకలాభీరులు వీడె కృష్ణుడననై జంబైన రూపంబులో ।
నకలంకస్థితినుండి శైలమిదె మీరర్చింప రండంచుతా ।
నొక శైలాకృతిదాల్చి గోపులతో నొండొండ పూజించిగో ।
పకదత్తాన్నములాహరించె విభుడా పర్వత్యేత శైలాకృతిన్ ॥
వినుడీ శైలము కామరూపిఖలులన్వేధించు నాజ్యాన్నముల్ ।
మన మెప్పించిన నాహరించె మనలన్మన్నించె జిత్తంబులో ।
ననుకంపాతిశయంబొ నే సెమనపై నంచున్ సగోపాలుడై ।
వనజాక్షుండు నమస్కరించె గిరికిా వందారు మందారుడై ॥

ఇట్లు తనపూజనరికట్టిన కోపాలేశమున శ్రీకృష్ణుని తత్వమును మరచి దేవేంద్రుడు.

కం. గురుదేవహీను బాలుని
గిరిభూజ ప్రముఖవాసు కృష్ణుఃనీసుం ।
బరిణామశీలు గుణగణ
విరహితు జేపట్టి యింద్రుడువిడిచిరిగొల్లల్ ॥

అని యలిగి పుష్కలావర్తక మేఘంబులకు వారిపై రాళ్ళవానగురిపింప వాజ్ఞయొసంగనవి యేడహోరాత్రములు ప్రళయవర్షమును వర్షింప వారు శ్రీకృష్ణుని శరణజొచ్చిరి. అంతనాతడు వారికభయమిచ్చి ఆ గోవర్ధనమునేయెత్తి గాపాడెను. యిక దేవేంద్రుడు చేయునది లేక కన్నులు తెరచి –

ఓ సర్వేశ ! భవన్మహాత్వమున నాయుద్యోగ మిట్లయ్యెనీ ।
దాసుని నన్ను గృతాపరాధు గరుణా దర్శింపవే మాధవా ॥

యని ప్రార్థించెను. అంత నాదయామయుడు ప్రసన్నుడై 'నా యాజ్ఞనేయుచుండుము నీ యధికారంబునందు నిలువు సురేంద్ర శ్రీయుతుండవై మదింపకు, శ్రేయంబులుగల్గు పొమ్ము సితకరిగమనా!! యని క్షమించివిడిచెను.

బాణాసురుడు రుద్రునిరక్షకునిగా నమ్మి శ్రీకృష్ణుని కపచారము గావింప నాతనితో యుద్ధము సిద్ధించెను. ఆ యుద్ధమున రుద్రుడు సపరివారముగా నా కృష్ణునకోడెను. శ్రీకృష్ణుడు బాణాసురుని చేతులన్నియు ఖండించెను. అంత నీశ్వరుడా తని తత్వంబునెఱింగి తన భక్తుని కాపాడమని వేడెను.

ఇట్లనేక సందర్భములలో తన రక్షణకర్తృత్వమును జూపుటయేగాక తన ముఖమున జగముల జూపి ప్రళయకాలము నందిట్లే జగత్తుల నాయుదరంబున నుంచి కాపాడెదనని జూపెను.

–: సం హా ర క ర్తృ త్వ ము :–

బాణాసురయుద్ధ సందర్భమున కానే సంహారకర్తనని గర్వించు మృత్యుంజయు నోడించియు, బాల్యమునుండియు స్వయముగ చిత్రవిచిత్రముగ

రాక్షస సంహారములను గావించుచు చివరకు భారతసమరమున సమష్టి సంహారమునకు గడంగి తన విశ్వరూపమున నాకార్యక్రమమునుజూపుచు-

శ్లో॥ కాలోఽస్మిలోకక్షయకృత్ప్రవృత్తః।
లోకాన్ సమాహర్తు మిహప్రవృత్తః॥

అనియు –

శ్లో॥ మయైవైతే నిహతాః పూర్వమేవ।
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్॥

అనియు నేను లోకుల న్యాయన్యాయమును లెక్కించి యవసానము కాగానే లోకములను సంహరించుటకు ప్రవర్తించితిని ఈ కౌరవసేనా ప్రముఖులనందరను చచ్చుటకు నేనిదివరకే సంకల్పించి యుంచితిని నీ వీసంహారమును కొత్తగ కర్తవై చేయుచున్నానని భ్రమింపకుము. నీవు నిమిత్తమాత్రమే గాని నీవు లేకున్నను వీరు జీవింపరని తన సంహారకర్తృత్వమును స్పష్ట పరచెను.

–: మో క్ష ప్ర ద త్వ ము :–

శరణాగతులగు పూతనాదులకును, భక్తులగు ముచికుందాదులకును మోక్షమునిచ్చుటచే నాతని భగవద్గీతలో కాననే మోక్షప్రదత్వ విషయమును –

శ్లో॥ మామేవ యే ప్రపద్యన్తే।
మాయామేతాం తరన్తి తే॥
తత్ప్రసాదాత్పరాం శాంతిం।
స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్।
మన్మనాభవ మద్భక్తో
మద్యాజీ మాం నమస్కురు।
మామేవైష్యసి యుక్త్వైవ।
మాత్మానం మత్పరాయణః।
మామేవైష్యసి సత్యంతే।
ప్రతిజానే ప్రియోసి మే।
మామేకం శరణం వ్రజ।
అహంత్వా సర్వపాపేభ్యో।
మోక్షయిష్యామి మా శుచః।
మా ముపేత్య పునర్జన్మ।
దుఃఖాలయ మశాశ్వతం।
నాప్నువంతి మహాత్మానః।
సంసిద్ధిం పరమాం గతాః।
పునర్జన్మ న విద్యతే।

ఇత్యాది వాక్యములచే స్పష్టపరచెను.

కావుననే శ్రీకృష్ణ భగవానుని గూర్చి –

శ్లో॥ అనత్రారాస స్వ... సనిసిజనయనస్యసర్వే లోభద్రాః।
స్పష్టానన్య... పథ నశో గోపగోపికా ముక్తై॥

సత్యశ్రీకృష్ణని ... ఉపాసనాప్రకారముల ననుసరించనిదే ... పశువులకు, పక్షులకు, గోపికలకు ముక్తి నిచ్చుటకు శ్రీకృష్ణుడు గాక నెవరు సమర్థులున్నారు? అని ... మరియు –

'అవసన సమ...' అను మనుస్మృతి సూక్తి ననుసరించి అచేతన ప్రకృతిసృష్టియగు నీటి నాధారముగా జీవించుచేతన సృష్టికి నిదర్శనమైన మత్స్యమై, ఆ నీటిని విడిచినను అంతర్వరలో

మృతిని బొందక నేలపై కొంతసంచరించగల కూర్మమై, కేవలము భూమిపై సంచరించుచు నీటిపై యభిమానమును వీడని వరాహమై, మృగ-మానవ మధ్య సంధిని సూచించు నరసింహమై, కేవలమానవత్వముతో నలరారినను అవయవపూర్తి లేక ప్రారంభావస్థను సూచించు వామనుడై మానవత్వపూర్తియున్నను రాజస గుణాభిమానియై యనుపాస్యుడగు పరశురాముడై అవయవసౌందర్యముతో బాటు సత్త్వగుణపూర్తి గలుగుటచే నుపాస్యుడగు శ్రీరామచంద్రుడైనను ఏకపత్నీవ్రతుడగుటచే సౌలభ్యపూర్తిలేని లోటును తీర్చుటకై రాజ్యాధికారము లేక సర్వాంగ సుందరుడై -

ఎన్నటికైన యోగివిభులెవ్వని పాదపరాగ
మింతయున్ ।
కన్నులఁగానరట్టి హరికౌగిట జేర్చుచు జెట్ట
బట్టుచున్ ।
తన్నుచు గ్రుద్దుచు న్నగుచు దర్దయుపై బడి
గూడియాడుచున్ ।
మన్ననసేయు వల్లవకుమారుల భాగ్యము
ఇంతయొప్పునే ॥

అనునట్లు సౌలభ్యపరాకాష్ఠకు తావళమగు శ్రీకృష్ణావతారమునకు మించిన యవతారమిక యేది ?.

మరియు -

అథర్వణీ కృష్ణోపనిషత్తునందీ కృష్ణావతార రహస్యమొక యద్భుతరీతిగా వర్ణింపబడినది.

వనవాసులగు మునులు సర్వాంగసుందరుడగు శ్రీరామచంద్రుని సేవించి యాతని నాలింగనము చేయగోరగా నాతడు వారలతో 'నేనేక పత్నీవ్రతుడనై వనవాసదీక్షలో నున్నాను. మీరును వైరాగ్యధనులై ఋషులైయున్నారు. కావున నిదిసమయముకాదు. మరియొక యవతారమున నేను బహుపత్నీవ్రతుడనగు శ్రీకృష్ణునిగా నవతరింతును. అత్తరి మీరలు గోపికలై యవతరించి మీకోర్కెల దీర్చుకొనగలరని చెప్పెను.

ఆ విధముగనే బ్రహ్మ రుద్రేంద్రాదులును ప్రార్థించిరి. వారికిని -

'అజ్ఞసఙ్గంకరిష్యామి భవద్వాక్యంకరోమ్యహం'

అని శ్రీరామచంద్రు డుత్తరమొసగెను.

కావుననే శ్రీకృష్ణావతారమున -

నందుడు	పరమానందము
యశోద	ముక్తినిలయము
గోపికలు, గోపులు	ఋషులు
చేతికర్ర	బ్రహ్మదేవుడు
పిల్లనగ్రోవి	రుద్రుడు
ఊరేడుకొమ్ము	ఇంద్రుడు
గోకులము	వైకుంఠము
చెట్లు	తాపసులు

రాక్షసులు	లోభ-క్రోధ-భయాదులు	కంసుడు	పాపి
బలరాముడు	అనంతులు	సుదాముడు	శేషము
చాణూరుడు	ద్వేషము	ఉద్ధవుడు	దినము
ముష్టికుడు	మాత్సర్యము	సర్వప్రుడు	గోలు
కువలయాపీడము	దర్పము		
రోహిణి	దయా		
సత్యభామ	భూదేవి		
అఘాసురుడు	మహావ్యాధి		

ఇట్టి మహనీయ శ్రీకృష్ణావతారమే లోకహితార్థము అగునని వ్యాజముగా నెంచుకొని ప్రతిపాదించినది గీత యగుటచే నీని ప్రామాణ్యమునకిక ప్రమాణాంతరములేల ?.



శ్రీమతే రామానుజాయ నమః



దుర్ముఖ - మార్గశిరము

సాలుచందా రు 1-4-0

బదరీమందిరనివేదిక

శ్రీ విశిష్టాద్వైత ప్రచారకసంఘమువారిచే బదరినారాయణమందు నిర్మించబడుచున్న అష్టాక్షరి నిలయమును గూర్చిన నివేదిక.

మేము 5-5-1956 తేది ఉదయమున బదరి నారాయణమునకు బయలుదేరితిమి. 11-5-1956 తేది మధ్యాహ్నమునకు క్షేమముగా బదరి నారాయణమునకు చేరితిమి. 12-5-1956 తేదిని గం. 9-0 కు కోవెల తలుపులను తెరచిరి. హనుమాన్ చట్టిదాటిన తరువాత కాంచన గంగవద్ద ఒకఫర్లాంగు మాత్రము మంచుమీద నడువవలెను వచ్చినదే తప్ప మరెచ్చటను కూడ ఈ సంవత్సరమున మంచులేదు. బదరి నారాయణమున కూడ ఈ సమయమున చలి ప్రారంభము కాలేదు. 15-5-56 తేది నుండి కొద్దిగా చలి ప్రారంభమైనది అయినను ఈ సంవత్సరమున చలి చాల తక్కువేనని అచ్చటివారనిరి. ఒక్కొక్క సంవత్సరమున ఈ సమయములో చలి భరించరానంత హెచ్చుగా నుండునట.

మేము బదరి నారాయణమునకు చేరిన ఘడియనుండి మన అష్టాక్షరినిలయ నిర్మాణమునకై తగినస్థలమునకై అన్వేషణమును ప్రారంభించితిమి. ఇదివరలో నందప్రయాగ నివాసియగు సేఠ్ శ్రీ శంకరదత్తు బహుగుణ అను ఆయన మనకు స్థలమును ఉచితముగ యిచ్చియుండెను. అది కొంచెము దూరమధికమనియు, వ్యావహారిక చిక్కులు కొలదిగ కలదియని తెలియుటచేతను ఆ స్థలమును వదలివేసితిమి. అది వలదని ఆ సేఠ్ గారికి తెలిపివేసితిమి. అందుచే క్రొత్త స్థలమునకై ప్రయత్నముల మొదలిడితిమి. గ్రామములోయున్న పెద్దలందరితోను, కంట్రాక్టరు లందరితోను, బ్రోకర్లతోను స్థలము కావలయునని చెప్పితిమి. నారాయణ పర్వతముపై మంచుభయము, చలిగాలిబాధలేని విశాలస్థలము లేకుండెను. ఒకపండా తనస్థలమును విక్రయించుటకు అంగీకరించెను. అది దాదాపు 1500, గజాల చతురముండును. అందు ఒకపాతయిల్లు కొన్ని దుకాణపుకొట్లు యుండెను. కొట్లవలన సాలునకు 3, 4 వందల రూపాయలు అద్దెవచ్చుచున్నవి. మొత్తము అన్నియును కలిపి ఎనుబదివేలరూపాయల ఖరీదు చెప్పెను. అంతఖరీదు మద్రాసు, బొంబాయి వంటి నగరములలో కూడ యుండదు. నారాయణ పర్వతముపై అన్ని ప్రయత్నములను జేసి ఎచ్చటను తగినస్థలము దొరకక పోవుటచే నరపర్వతముపై ప్రయత్నముల మొదలిడితిమి. ఉష్ణకుండమునకు ఎదురుగ అలకనందకు అవతలప్రక్కన మంచిమైదానమున్నది. అందు హెచ్చుభాగము దేవాలయమువారిదియు, గవర్నమెంటుది అయియుండెను. ప్రయివేటు వ్యక్తులకు కొలదిగమాత్రమే స్థలముండెను. అందు ఒక పెద్దస్థలము వ్యావహారిక పేచీలలో నున్నది. మరొకదానిని గజము 1 కి రు. 25-0-0 ల చొప్పున ధర చెప్పెను. ఆ స్థలములో నీటిఊట యుండుటచే స్థలమంతయు చెమ్మగ యుండెను. అందుకట్టుయిల్లు బలముగలదై యుండదనియు, ఎప్పుడుకూడ క్రిందచెమ్మ ఊరుచుండుననియు మిత్రులు సలహానిచ్చిరి. మరియు ఖరీదు చాలజాస్తియై యుండెను. అందుచే ఆ స్థలమును వదలివేసితిమి. మరికొన్ని స్థలములు అమిత మెరకపల్లములుగలవై యిల్లుకట్టుటకు అనువుగ లేకుండెను. మరికొన్ని స్థలములకు గంగవల్లను, చలిగాలివల్లను భయముగలదై యుండెను. దేవాలయము యొక్కయు, ప్రభుత్వము యొక్కయు స్థలముల నిప్పుడెవరికిని వారీయదలచు కొనలేదు. దేవాలయమునకు సంబంధించిన కట్టడములను, ప్రభుత్వమునకు సంబంధించిన కట్టడములను అందుకట్టెదరట. వానికిపోను ఏమైనస్థలము మిగిలినచో అప్పుడు దానిని వారికిష్టమైన ప్రత్యేకవ్యక్తుల కిచ్చెదరట. ఇదంతయు అగునప్పటికి 3, 4 సంవత్సరములు పట్టవచ్చును. అప్పటివరకు వేచియున్నను మనకు అనువగుస్థలము తప్పక లభించగలదను నమ్మకమేది? అందుచే అచ్చటకూడ స్థలము లభించలేదు.

అలకనంద పైనున్న పాతవంతెనవద్ద సరస్వతిలో హాస్పటలుకు ఎదురుగ అన్నివిధములు అనువైన స్థలమున్నది. అది సేట్ శ్రీ శంకరదత్తుబహుగుణగారిది. దానిని యిదివరలో ఎంతోమంది యివ్వమని అడిగిరి. ఈసంస్థవారే 2, 3 సంవత్సరముల క్రిందట శంకరమఠనిర్మాణము నిమిత్తమై శ్రీ శివశాస్త్రి స్వామివారుకూడ ఆ స్థలము నివ్వమనిరట. కాని సేఠ్ ఆ స్థలము తనకు చాలముఖ్యమైనది గాన ఈయననిరట. పైగా దాని నిచ్చినచో తాను [illegible] నుండియే వెళ్ళి పోవలసివచ్చునని కూడ అనిరట. మాకు ఆ స్థలము నచ్చినది. గాని సేఠ్ ను అడిగినను లాభము లేదని మొదట ఊరకుంటిమి. అన్నిప్రయత్నములు నిష్ఫలమైన పిమ్మట ఒకనాడు సాహసించి సేఠుగారిని ఆ స్థలమిచ్చినచో అచ్చట శ్రీ అష్టాక్షరినిలయమును తప్పక వెంటనే కట్టుదుమని అడిగితిమి. సేఠుగారు నిరాకరింపలేదు. ఆలోచించి చెప్పెదననిరి. శ్రీ బదరీశుని కృపావిశేషముచే ఆనాటి సాయంకాలమే ఆ స్థలమిచ్చుటకు అంగీకరించుచు ఆయన మాకు కబురు చేసెరి. మర్నాడు ఆయనే స్వయముగ మావద్దకువచ్చి మేము కోరినస్థలమును తాను తమ్ముగారి [illegible] ఉచితముగనివ్వ నిశ్చయించుకుంటినని తెలిపిరి. అందు అష్టాక్షరి నిలయమును తానే స్వయముగ కంట్రాక్టుపని తీసుకొని కట్టుదుమనియు చెప్పిరి. మేమును అందులకు అంగీకరించితిమి. కాని అందు కట్టవలసిన భవనముల [illegible] అయన అడిగిన దానికిని మేము చెప్పిన దానికిని 12 వేల రూపాయలు తేడా వుండెను. అందుచే మేము [illegible] కంట్రాక్టును అంగీకరించలేదు. మరితర కంట్రాక్టరులను పిలిపించి మాట్లాడితిమి. గాని [illegible] స్థలమునిచ్చుటకు శ్రీ సేఠుగారు అంగీకరించలేదు. అందుచే మేము ఆ స్థలమునుకూడ వదులుకొంటిమి. గాని శ్రీ [illegible] కృపావిశేషముచే శ్రీ సేఠుగారు 10 రోజులు గడచిన పిమ్మట తిరిగివచ్చి [illegible] స్థలమును తప్పక దానముచేయ నిర్ణయించుకుంటినని మేము చెప్పిన మొత్తమునకే శ్రీ అష్టాక్షరి నిలయమును [illegible] ఆ స్థలమును ఉచితముగ నిచ్చుటకును అంగీకరించిరి. కంట్రాక్టు షరతులన్నియు మనకు అనుకూలముగ నిర్ణయింపబడినవి. ఇదంతయు జరుగుటకు జూలై గడచినది. అనగా ఈపనిజరుగుటకు సుమారు 1 1/2 మాసము పట్టినదన్నమాట.

బదరినాథ్, అచ్చటి దేవస్థానకమిటీయొక్క పరిపాలనక్రింద నున్నది. ఆ కమిటీయొక్క ఉత్తర్వులేనిదే అచ్చట ఎవరు ఏవిధమైన కట్టడమును కట్టరాదు. అందుచే మేముకూడ మనము కట్టదలచిన "అష్టాక్షరినిలయము" యొక్క ప్లానును వేయించి అధికారుల యంగీకారమునకై 1956 జూలై మొదటివారములో దరఖాస్తు పెట్టితిమి. వారి అంగీకారము లభించుట చాలకష్టమై యుండెను. ఇందుల కన్నియో కారణములు గలవు. ఏమైతేనేమి, జూలై 30 తేదికి శ్రీ బదరినాథుని కృపావిశేషముచే కట్టడమునకు అధికారులవద్దనుండి అంగీకారపత్రము లభించెను.

వెంటనే కూలీలకై ప్రయత్నించితిమి. ఇదివరలోనే కొందరు కూలీలకు కొన్నివందల రూపాయలను అడ్వాన్సుగనిచ్చి అకట్టుకొని యుంటిమి. గాని వారందరును యితరుల పనులలో [illegible]

ఈ ప్రాంతములో కూలీలు లేరు. ఉన్నగానీ తమతమ [illegible] ఇతరుల కూలిపనుల జేయుదురు. క్రింది గ్రామములనుండి కూలీలను తెచ్చుకొనవలెను. ఒక మామూలుకూలీకి రోజు 1 కి సామాను రూ. 2-8-0 కూలి, మేస్త్రీకి కనీసము రోజు 1 కి రూ. 5-0-0 కూలి [illegible]. వీరు రోజుకు నాలుగు గంటలు పనిచేసినచో అది అత్యధికమనియే చెప్పవచ్చును. [illegible] పనిచేసినను [illegible]. అందును ఈ సంవత్సరమున యిచ్చటపనులు అపరిమితముగ పెరిగినవి. [illegible] ఎనిమిదిమైళ్ళ వరకు ప్రభుత్వమువారు రోడ్డు వేయుచున్నారు. మరియు అలకనంద [illegible] వైపున ఒక చిన్న [illegible] ప్రభుత్వమువారే వేయుచున్నారు. కోవిలకు ఎదురుగా లక్షఎనుబదివేలు ఎస్టిమేటుపై దేవస్థానంవారే ఒక భవనమును కట్టించుచున్నారు. మరియు అలకనందవైపున క్రిందినుండి పైవరకు మెట్లు కట్టించుచున్నారు. నగరమువైపు అలకనందకు రాతిగట్టు మిగిలిపోయిన దానిని పూర్తిచేయించు చున్నారు.

రీవా రామానుజకూటము వారు తమ ఒక పాతయిల్లును పడగొట్టి క్రొత్తదానిని కట్టించుచున్నారు. త్రిదండి స్వామి పన్నెండువేలతో తమ కుటీరమును నిర్మించుచున్నారు. పి. డబ్లు. డి. వారు ముప్పదివేలతో తమ వసతిగృహమును కట్టించుచున్నారు.

ఈ పనులన్నియు దాదాపు వేయిజనాభాకలిగి మొత్తము సంవత్సరములో మూడు మాసములు మాత్రమే కట్టడపుపని జరుపుటకు అవకాశమున్న కూలీలులేనట్టి బదరినారాయణమునందలి విషయములు.

ఇదిగాక మానాలో ముప్పదివేల రూపాయలతో ఉన్నకొత్త స్నానపు జ్యోతిర్మఠము, పిప్పలికోటనుండి టిహ్రీవరకు కొన్నిలక్షల రూపాయలతో రోడ్డునిర్మాణము, పాండుకేశ్వరము, శ్రీనగరువద్ద కొన్నిలక్షల రూపాయలతో అలకనందపై పెద్దపెద్ద వంతెనలను ప్రభుత్వమువారు నిర్మించుచున్నారు. ఇవిగాక యిచ్చట రీసెటిల్‌మెంటు జరుగుచుండుటచే భూములుగల కూలీలందరు ఆ హడావడిలో నిమగ్నులై యుండిరి. ఇన్నితొందరపనుల వలన అడ్వాన్సు తీసుకున్న కూలీలే వెంటనే రాలేకపోయిరి. చివరకు 10 ఆగష్టున, క్రొత్తస్థలములో మన అష్టాక్షరి నిలయమునకు శంఖుస్థాపన జరుపబడి 15 ఆగష్టున పని ప్రారంభించబడినది. సుమారు 30 మంది పనివారలనుబెట్టి చరచర పనిని సాగించ ప్రారంభించితిమి.

ఇంతకు ఒకనెలక్రిందటనే రాయిని తెప్పించి సిద్ధపరచి యుంచితిమి. మరి గుమ్మములు, కిటికీలు వగైరాలను తయారు చేయించుచుంటిమి. అక్టోబరు 5 తేది వరకు పని చురుకుగా జరిగినది. అక్టోబరు 6 తేదినుండి కొలదిగ వానలు ప్రారంభమైనవి. కూలి దండుగైనను సరియేయని వానలలోకూడ పనిని నిలుపకుండగ చేయించుచునే వచ్చితిమి. అక్టోబరు 7 రాత్రి హఠాత్తుగ రెండురోజులు విడువకుండగ మంచుపడినది, సుమారు 50 సంవత్సరముల నుండియు విడువకుండగ ప్రతిసంవత్సరము బదరినివాసము చేయుచుండువారుకూడ, తామెప్పుడు యింతమంచు పడుటను ఎరుగమని చెప్పిరి. మైదానముపై సుమారు మూడడుగుల ఎత్తువరకు మంచుపడినది. ఈ మంచుపడిన పిమ్మటకూడ సుమారు 15 రోజులవరకు మేము బదరినారాయణములోనే యుంటిమి. అప్పటికిని పడినమంచు పూర్తిగకరుగలేదు. మరియు చలియు అసాధారణముగ పెరిగిపోయినది. అందుచే క్రిందినించివచ్చిన మేస్త్రీలందరు వెళ్ళిపోయిరి. స్థానికులైన కూలీలుకూడ తమ పశువులను, భార్యాబిడ్డలను తీసుకొని తమ క్రింది మకాములకు వెళ్ళిపోయిరి. అత్యవసర కర్మచారులుతప్ప మిగత వారందరు కొండదిగి వెళ్ళిపోవుటచే గ్రామమంతయు నిర్మానుష్యముగనై పోయినది.

అప్పటికి మన అష్టాక్షరి నిలయముయొక్క క్రింది అంతస్థుగోడలు, గుమ్మములు, కిటికీలు అలమార్లు అమర్చుటవరకు పనియైనది. ఈ మంచువలన గాని, వానలవలన గాని, ఈ గోడలకు ఏవిధమైన నష్టము కలుగలేదు. ఇంతవరకు అయినపనితో దీనిని ఈ సంవత్సరమునకు నిలుపుచేసి యుంచుట చాలమంచిదనియు, పునాదులు కట్టుబడి గట్టిపడుననియు, ఏమైనలోటుపాట్లున్నచో యిప్పుడే తెలిసి, సర్దుకొనుటకు వీలుండుననియు, యింజనియరు, పనివారలు తెలిపిరి. భగవంతుడు ఏ పనియైనను మనమంచికే కల్పించునని అనుకొనుచు మేముకూడ అంతటితో పనిని నిలుపుజేసి క్రిందికి వచ్చుటకు నిశ్చయించుకొంటిమి. ఇప్పటివరకు జరిగిన కట్టుబడిపని సంతృప్తికరముగనే యున్నది. ఇంజనియరు 2 అడుగుల పునాదిచాలునన్నను, మేము 3 అడుగులపునాదిని వేయించితిమి. పునాదిలో గోడ 24 అంగుళములు చాలునన్నను మేము 28 అంగుళములు పెట్టించితిమి. పునాదిలో చాలవెడల్పుగల పెద్దపెద్దరాళ్ళను వేయించితిమి.

భవనముమీద కప్పుక్రింద వేయుటకున్న రేకులు యిచ్చట దొరకుట దుర్లభముగనున్నది. రెండుసంవత్సరముల నుండి ఎన్నో విశ్వప్రయత్నములనుజేసి, విఫలమనోరథులైనవారు చాలమందికలరు. మేమును మూడుమాసముల క్రిందటనే దరఖాస్తు చేసితిమి. ఎన్నోరిమైండరులను పంపితిమి. జబాబేలేదు. గాని ఈ కట్టడము కట్టుసమయములో ఈ ప్రాంతీయ, కమీషనరు మరియు డిప్టికమీషనరు ఇద్దరు బదరినాథుని దర్శనమునకై వచ్చిరి. వారిని నేనువెళ్ళి కలుసుకొని టిన్నురేకుల గురించి అడిగితిని శ్రీ బదరీశుని కటాక్షముచే డిప్టికమీషనరు వెంటనే డిస్ట్రిక్టు సప్లై ఆఫీసరుతో ఫోనులోమాట్లాడి మనకువలయు టిన్నురేకులను శాంక్షను చేయించెను. మరియు 4 చెట్లనుకూడ సగము రేటునకు శాంక్షను చేసెను.

ఈ ధర్మశాలను మొదట 16 గదులతోనే కట్టుటకు ప్రారంభించితిమి గాని కొంతపని జరిగిన తరువాత, యిచ్చటి యింజనియరు, పనివారలును, మిగత 8 గదులనుకూడ యిప్పుడే దీనితో కలిపియే కట్టినచో పని కట్టుదిట్టముగా యుండుననియు, పనిలోకూడ కలిసివచ్చుననియు సలహానిచ్చిరి. అందుచే మిగత ఎనిమిదిగదులను కూడ అనగా మొత్తము 24 గదులను (క్రింద 12 గదులు, పైన 12 గదులు) కట్టించుటకే నిశ్చయించుకొని తదనుగుణముగనే పనిని సాగించితిమి.

మొదట ఈ ధర్మశాలను నిర్మించు సంకల్పము కలిగినపుడు యిచ్చటి కంట్రాక్టరును అడుగగా, గది ఒక్కటి రెండువేల రూపాయలలో అగునని చెప్పెను. అతని మాటపై మేముకూడ దాతలతో గది 1 కి 2000-0-0 చొప్పున చెప్పితిమి. వారును అటులనే విరాళములనిచ్చిరి. తీరా పని ప్రారంభించునప్పటికి పరిస్థితులు కొలదిగమారినవి. అనగా

కాలీలు చేట్లు పెరిగినది. మరియు భూమిని సరియగు లెవలు సరిచేయుటకు రెండువేలు సహాయా పంచుటచే రెండు వేలు మొత్తము 4 వేలు రూపాయలు అనుకోనిఖర్చు అవసరముగ ఖర్చు అయినది. మరియు నిర్మింపబడినది కేవలము సామాన్యకట్టుబడి ఎట్టిమేటు మాత్రమే. అందులో గిలాబాలుగాని, వెల్లలుగాని, వసారాలు గాని, మేడమెట్లుగాని పర్చిచరుగాని, మరియు కావలసిన అత్యావసరవస్తు సామగ్రిగాని, నిగిడ్పినట్టి ఖర్చులుగాని, సుప్రారంభమునకగు ఖర్చులుగాని ఏవియు చేరియుండలేదు. సరియగు యనుభవము మాకు లేకుండుటచే నేమును నిశ్చయించి మొదట ఆలోచించజాలకపోతిమి. వీటన్నిటి మదింపు చేయగా గది ఒక్కొంటికి కనీసము మూడువేలు ఖర్చు కాగలదని. మరియు మంచినీటివసతి, ప్రహరిగోడ, పాయఖానాలు, వేరే ఏర్పాటు చేయవలసియున్నవి, మరియు ప్రతిసంవత్సరమును దీనికి వెల్లలు వేయుటయును, ఏవైన చిన్నచిన్న మరమ్మత్తులు వచ్చిన చేయించుటయును గది ఒక్కొంటికి రూ 500-0-0 లను వేరే శాశ్వతఫండుగ బ్యాంకిలోనుంచి దానిపైవచ్చు వడ్డీతో చేయించుచుండుటయును నిశ్చయించుకొంటిమి. ఈ విధముగ గది ఒక్కొంటికి మొత్తము రూ 3500-0-0 వరకు అయినది. ఈ విషయమును దాతల కందరికిని తెలియజేసితిమి. చాలమంది దాతలు ఈ విషయములను గ్రహించి, పూర్తిమొత్తము రూ 3500-0-0 యిచ్చుటకు అంగీకరించిరి. కొందరు సొమ్మునంతను పూర్తిగ నిచ్చివేసిరి. కొందరు త్వరలో పంపుచున్నట్లుల తెలిపియున్నారు. మరికొందరు ఆలోచించి తెలిపెదమనిరి. అందరు పూర్తివిరాళములు త్వరలో నిత్తురనియే ఆశించుచున్నాము. గావున ఈ మాసములో తిరిగి పనిని ప్రారంభింపజేసి సెప్టెంబరు మాసమునకు పూర్తిచేయదలచుచున్నాము.

ఇదిగాక ఈ ధర్మశాలచెంత దీని ప్రక్కనే సత్సంగ – సదావర్తముల కొరకు సిద్ధహాలును 30' అ 80' అ. పరిమాణముతో కట్టుటకు నిశ్చయింపబడి అధికారుల అంగీకారమును పొందవలసియున్నది. ఈ హాలు నిర్మాణమునకు సుమారు ముప్పదివేల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడినది.

మరియు ఈ క్షేత్రము అష్టాక్షరి మంత్రమావిర్భవించిన పుణ్య – పవిత్రస్థాన మగుటవలన, యిచ్చట అష్టాక్షరి మంత్ర జపానుష్ఠానముల జేసుకొను సత్పురుషుల కొరకై ఎనిమిది గదులు వేరుగ నిర్మించుటకు సంకల్పమున్నది. ఒక్కొక్కగదికి కనీసము రెండున్నర వేలు రూపాయలు చొప్పున ఎనిమిది గదులకు ఇరువదివేల రూపాయలు కాగలదని అంచనా వేయబడినది,

ఈ రెండుపనులు క్రమశః జరుగవలసినవై యున్నవి. శ్రియఃపతి ఏమిసంకల్పించి యున్నాడో, ఈ సంవత్సరమున యిక నిచ్చట ఏపనియు జరుపవీలులేదుగాన తిరిగి గావున ఈ మాసములో యిచ్చటికి వచ్చుటకు నిశ్చయించుకొని శ్రీ జీయర్ స్వామివారితోసహా నేమందరము బదరినారాయణమున 20-10-56 తేదిని బయలుదేరి, మార్గమధ్యములో ముందుసంవత్సరపు పనికైవలయు యేర్పాటులను జేసుకొనుచు 5-11-56 తేది మధ్యాహ్నమునకు ఋషీకేశము నకు కులాసాగా జేరితిమి.

కె. కం. గోపాలాచార్యులు.
కార్యదర్శి,
శ్రీ విశిష్టాద్వైత ప్రచారిణి సంఘము.

బదరీవార్తలు

ఇచ్చట శ్రీ కృష్ణాష్టమికి యాత్రికులు వచ్చుట తుందగించుటయు పెక్కుమంది యిచ్చటనుంచి దిగువునకు వెళ్ళిపోవుటయు రివాజుగాని యీ సంవత్సరము ఆటుపిమ్మటకూడ అనేకమంది యాత్రికులు వచ్చుచునే యుండుటచే నగరమంతయు హెచ్చుగా ఖాళీకాలేదు.

శ్రీ కృష్ణ జన్మాష్టమి

ఈనాడు మందిరమున రాత్రి 11 గంటలకు ముందు మండపములో డోలాయందు శ్రీ ఉద్ధవమూర్తిని వెంచేపుచేసి ఉత్సవము జరుపుదురు. అంతకుమించి విశేషఉత్సవస్తోమమేమియు లేదు.

రామానుజ కూటమున వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి శ్రీ శ్రీనివాస రామానుజుల సన్నిధిలో మాత్రము అనాటి సాయంకాలమున శ్రీ త్రిదండి జీయర్ స్వామివారిచే శ్రీమద్భాగవతమునందలి శ్రీ కృష్ణావతార ఘట్టము చిన్ని హిందీలో ఉపన్యసింపబడెను. శ్రీమాన్ గోపాలాచార్యులుగారు అవతార శ్లోకములకు మాత్రము విశేషార్థములను ఒకగంట ఉపన్యసించిరి. పెక్కుమంది శ్రీ వైష్ణవభక్తులు స్త్రీలు పురుషులు పాల్గొనిరి. పిమ్మట నిత్యానుసంధానము సేవగావింపబడెను. రాత్రి పెక్కు భోగములు పెరుమాళ్ళకు ఆరగింపుచేయబడి గోష్ఠిజరుపబడెను.

పూర్వదినాల ప్రకారము శ్రీ రామానుజకూటము మహంతుగారు గ్రామప్రముఖులందరకు విరివిగా లాడూ ప్రసాదమును మిఠాయిలు వినియోగపరచిరి. అనాడే రామానుజకూటమున వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామిని సుందరముగా నలంకరింపబడిన ఉయ్యాలలో వేంచేపుచేసిరి. ఆనాడు రాత్రి శ్రీ బదరీనాథుని అర్చకులు శ్రీ రావల్ సాహెబ్ రామానుజకూటమునకు పరివారముతో విచ్చేసి పెరుమాళ్ళకు మంగళాశాసనమును గావించి శ్రీ మహంతు మహాశయులు సన్మానములను స్వీకరించి విచ్చేసిరి. అట్లు మూడుదినములు ప్రతిరాత్రియందును 2, 3 గంటలు భజన కీర్తనాది కాలక్షేపములు జరుపబడెను.

వా మ న ద్వా ద శి

భాద్రపద శు॥ ద్వాదశినాడు ఉదయం 10 గంటలకు మందిరమున భోగరాగాదులు జరుపబడి బదరీనాథుని తల్లిగా పరిగణింపబడుచున్న మాతామూర్తియని పిలువబడు దేవి వేంచేసియున్న మానా పరిసర మందిరమునకు శ్రీ ఉద్ధవుజీ శ్రీ రావల్ జీతో వేంచేసిరి. ఆనాడు మందిరమున నిత్యము నివేదింపబడు భోగమంతయు ఆ యాలయమువద్దనే వండబడును. అచటికి శ్రీ రావల్ సాహెబ్ అభిషేకమును గావించి ఆ భోగమంతయు నివేదించును. ఆరాధనయంతయు బదరీనాథునిసన్నిధిని జరుపబడును. గ్రామప్రముఖులు పెక్కుమంది అచ్చటికి వెళ్లెదరు. పర్వతీయ వేశ్యలగానము గావింపబడును. శిష్టాచారములలో నచ్చటికి వెళ్లెదు ఆచారములేదు. సాయంకాలమునకు అందరు శ్రీ ఉద్ధవజీతో తిరిగి ఆలయమునకు వేంచేయుదురు.

న వ రా త్రు లు

రామానుజ కూటమున మన పెరుమాళ్ల సన్నిధిలో మొదటిదినము తాయార్లకు ఉపనిషత్పారాయణాదులతో తిరుమంజనము జరిపిన పిమ్మట ప్రతిదినము సాయంకాలము అష్టోత్తరశతనామ శ్రీచూర్ణార్చన శ్రీగుణరత్నకోశ శిరియ తిరుమడల్ నిత్యానుసంధాన అనుసంధానము గావింపబడుచు విశేష ప్రసాదము ఆరగింపు సమర్పింపబడి తీర్థ ప్రసాద వినియోగములు జరుపబడెను. మహార్నవమికిని విజయదశమికిని హెచ్చుగా ఆరగింపుజరుపబడెను.

వి ప రీ త స ం ఘ ట న ము

ఈ సందర్భమునందే ఆశ్వీజ శుద్ధ విదియగా శనివారం 6-10-56 రాత్రి కొలదిగా మబ్బు వర్షము ప్రారంభించినది. ఆవర్షము ఆదివారము ఉదయం గం 8 లకు మంచువర్షముగా మారినది, అనగా నీటి బిందువులకు బదులుగా మల్లె పువ్వులవలె మంచుముక్కలు ప్రారంభించెను. ఆ వర్షము అట్లే అవిచ్ఛిన్నముగా సోమవారము సాయంకాలమువరకు కురిసెను. సోమవారం ఉదయమున వీధి మొదలుకొని అంతటను తెల్లగా 1 1/2 అడుగు మంచుతో నిండియుండెను. సోమవారం సాయంకాలమునకు 3 అడుగులవరకు మంచు పడెను. ఆ మంచు పైననే సంచారము గావించవలసి వచ్చెను. ఆ పిమ్మట 13-10-56 శనివారము వరకు సూర్యదర్శనములేదు. నీటివర్షము కురియుచునే యుండెను. బజారులలోను చిన్న సందులలోను రెండు వైపుల యిండ్లకప్పులనుండి పర్వతాకారముగ పడిన మంచుచే దారులు మూతబడెను. ఇట్టి మంచువర్షము నీ సమయములో ఎన్నడును ఎరుగమని శతవృద్ధులుకూడ చెప్పుచుండిరి. గొర్రెలు పశువులు గుర్రములు మనుష్యులు నష్టపడిన విచిత్రసంఘటనలు జరిగెను. చలికి అంతులేదు. ఇట్లున్నను ఉష్ణగుండస్నానము, దేవదర్శనము, రామానుజకూటమున కాలక్షేపము, పెరుమాళ్ల ఉత్సవమునకు మాత్రము విఘ్నముజరుగలేదు. ప్రతియింటి కప్పుపైనను గజము మంచు ఆవరించియుండెను. చూచుటకు ఆశ్చర్యము, భయము కలుగజొచ్చెను. ఈ మంచువర్షము బదరీ ఉత్తరమున మానాపైపు హెచ్చుగానుండెను. దక్షిణమున మూడు మైళ్లవరకు ఉండెను. ఒక్కొక్క సమయమున శిఖరముల నుండి రాళ్లురప్పలతో జారిపడుచుండు మంచుప్రచండధ్వని ప్రళయము వచ్చుచున్నదో అను భయమును పుట్టించుచుండెను. పర్వతములు కొంతభాగము కూలుటచే దారులన్నియు చెడిపోయెను. బస్సులు నిలిచిపోయెను. పదిరోజు

లగుసరికి నడుచుటకునీలుగా మంచుకరగి దారులేర్పరచబడినవి. అంతట సప్తాహ ప్రజలందరును [illegible] విడిచి స్వగ్రామములు చేరుకొన జొచ్చిరి. చలి అధికమగుట్చేను. పనివారు [illegible] పనులన్నియు నిలచిపోవును. అందుచే మేముకూడా అక్టోబరు 20 వ తేదీని బదరీలో బయలుదేరి 21 పాండుకేశ్వరమునందు 22 [illegible] తిరిగి బయలుదేరి 23 జ్యోషీమఠం చేరి ముందు దారులు సరిలేక 29 వరకు [illegible] మునందే శ్రీ త్రిదండిస్వామివారిచే నిర్మింపబడిన పరకాల మఠమున విడిసి 30 వ తేదీని తిరిగి అచ్చటినుండి [illegible] మున్నగు దారుల [illegible] క్షేమముగా 6-11-56 వ తేదీకి ఋషీకేశము ఆంధ్రాశ్రమమునకు చేరుకొంటిమి. [illegible] 15 దినములుండి నిలంచు చున్నాము. సుమారు 15 దినములు టపా నిలచిపోయినది. [illegible] నష్టపడినవి. కర్ణప్రయాగ దేవప్రయాగ దాటిన తరువాత 3, 4, [illegible] అప్పుడు బస్సులు మారవలసి వచ్చెను.

రామానుజ పుష్ప కైంకర్యము

చిరకాలమునుండియు ఇచ్చట రీవా రాజగురువుగారి రామానుజకూటమునుండి [illegible] శ్రీ [illegible] 14 పుష్పమాలలు సమర్పించు రివాజుకలదు. ఆ కైంకర్య నిర్వహణమునకు [illegible] 4 వైష్ణవ [illegible], 2 వైష్ణవ [illegible] ప్రతిఫలాపేక్ష లేక తమ నిత్య [illegible] రామానుజకూటమునుండి [illegible] నెలనుండి [illegible] పూట స్వీకరించుచు యీ కైంకర్యమును నిర్వహించుచుందురు. నాలుగు కైంకర్యములో [illegible] 3 రోజులకొకసారి పర్వతాగ్ర ప్రాంతములకేగి తులసి పుష్పములను తెచ్చి [illegible] పుష్పములతో మాలికలను కట్టుచు కాలక్షేపము చేయుచుందురు. ఈ స్త్రీలు తిరిగి సాయంకాలము [illegible] భోగమునకై వినియోగింపబడు బియ్యము పప్పు వగైరాలను బాగుచేసి [illegible] ప్రతిఫలమును ఆశించరు.

ఈ మంచుకురియుటకు ఒక నెలముందునుండియు పర్వతాగ్రములందుండు పుష్పములు లభించక 11 మైళ్ళు పాండుకేశ్వరము 19 మైళ్ళు జోషీమఠము వెళ్లి 4 రోజులకొకసారి పుష్పములను తెచ్చుచుండిరి. మంచుపడుటకు 2 రోజులు ముందుగా రామానుజకూటమునందలి 70 సంవత్సరముల వయస్సుగల యీ కైంకర్యపరుడగు [illegible] జోషీమఠము వెళ్లి తన ఖండీ ([illegible]) నిండుగ పుష్పములు కోసి నింపుకొని బదరికి బయలుదేరెను. [illegible] బదరీలకు [illegible] భయంకరముగాపడి చెడిపోయెను. బదరికి 3 మైళ్లనుండి [illegible] మంచు [illegible] తిరుగు [illegible] తులుకూడా ఆ దారిని తిరుగుటకు భయపడుచుండిరి. [illegible] దారి [illegible] కప్పబడియు [illegible] ప్రక్కలు చేయుచుండెను. ఆ సమయములో యీ [illegible] శ్రీ బదరీనాథునకు కోసిన పుష్పాలు [illegible] భగవన్నామానుసంధానమును చేసుకొనుచు 2 రోజుల కతికష్టములో బదరీ రామానుజకూటమునకు [illegible] తలుపులు [illegible] అని భయపడి [illegible] తలుపులు [illegible] ఇట్టి దుర్గమ సమయములో కూడా యీ [illegible] శ్రీ [illegible] పుష్ప కైంకర్యమును నిర్వహించుట ఆశ్చర్యము కలిగించినది

వేదాంత కాలక్షేపములు

ఈ 5 మాసముల పరిమితిలో శ్రీ మాన్ [illegible] గారిచే [illegible] కాలక్షేప గ్రంథముల వివరములు. గ్రంథములు

1. తిరుమంత్రార్థము - 10 మంది నేపాలు విద్యార్థులు - కొందరు శ్రోతలు మాయిలు (స్త్రీలు) కొందరుపురుషులు
2. తత్త్వ దీపము (మంత్రత్రయ సంస్కృత వ్యాఖ్యానము) శ్రీ త్రిదండి స్వామివారు.
3. అష్టశ్లోకి సవ్యాఖ్యానము, నేపాల్ విద్యార్థులు.
4. ఆళవందార్ స్తోత్రము సవ్యాఖ్యానము నేపాల్ విద్యార్థులు.
5. యతీంద్రమతదీపిక - " "

6. యతిరాజవిజయము. శ్రీ త్రిదండి స్వామి, ఇతరభక్తులు విద్యార్థులు.
7. పరమవైదిక సిద్ధాంత సంగ్రహము. „ „
8. శ్రీమద్రామాయణోపన్యాసములు పూర్తిగా (ప్రతిశ్లోక విశేషములతో) } గ్రామపండితులు - సాధువులు - శ్రీ త్రిదండిస్వామి పురప్రముఖులు - విద్యార్థులు.
9. భగవద్గీత 9 అధ్యాయము (సంప్రదాయాది వ్యాఖ్యానవివరణములతో) } „ „
10. భగవద్విషయము 5 పదులు శ్రీ త్రిదండి స్వామివారు.
11. శ్రీ భాష్యము 2 అధ్యాయములు శ్రీ నైజాం యతిరాజ సంపత్కుమార జీయర్ స్వామివారు.
12. తిరుప్పావైవ్యాసదేశము పూర్తిగా „ „

శ్రీ శ్రీ శ్రీ నిజామాబాద్ సంపత్కుమార యతిరాజ జియ్యర్ స్వామివారు. శ్రీ భాష్యచాత్తుమొరై ఋషీకేశం ఆంధ్రాశ్రమములో కార్తీకశుద్ధ ద్వాదశి గురువారంనాడు, వైభవముగా జరిపించుకొని తమ స్వస్థానమునకు వేంచేసినారు. ఈ సందర్భములో సంఘమునకు రు 5-0-0 లు సత్కరించిరి.

సాంఘికవార్తలు

నడిగడ్డపాలెం — శ్రీ వాసుదాసాశ్రమము

ఇచ్చట కార్తీక శుద్ధ ఏకాదశి ద్వాదశీ తిథులలో శ్రీ హరేరామ క్రతు విరమణోత్సవము మహావైభవముగా జరిగినది. పరిసరప్రాంతముల నుండి పలువురుభక్తులు విచ్చేసిరి. ఏకాదశినాడు ఆశ్రమములో ఆగంతకులైన భక్తులకు శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామానుజాచార్యుల వారు కైశికీ మాహాత్మ్యము పురాణకాలక్షేపము గావించిరి. పిదప హరినామ సంకీర్తనతో జాగరణము చేసిరి. ద్వాదశినాడు ఉదయము శ్రీ కోదండరామస్వామి సన్నిధిలో సహస్రకలశాభిషేకము జరిగినవి. వారు వారు జపముచేసి పంపిన జప పత్రికలన్నియు శ్రీ స్వామిసన్నిధిలో సమర్పింపబడి పూర్ణాహుతిగను కర్పూరనీరాజనములతో సత్కారము గావింపబడెను. అటుపిమ్మట అఖండతదీయారాధన జరిగెను. దాదాపు 4, 5. వందలమంది స్త్రీ పురుషులు సాపాటుచేసిరి.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము వారి ఆదేశమును అనుసరించి ఈ దిగువ గ్రామములలో హరేరామమంత్రమును అనుసంధానము చేసినట్లుగా ఆశ్రమమునకు తెలియబరచిరి.

మంగళగిరి, చినగొంచెపూడి, రేపల్లె, తెనాలి, మాచర్ల్కాపురం, దుంపగడప, దొండపాడు, గోనపీడు, యల్లమంద, విజయవాడ, గుంటూరు, చీరాల, వాసపాములు, ఒంగోలు, ఖమ్మంమెట్టు, కాకినాడ బూర్గుగడ్డ, కోలవెన్ను, కళింగపట్నం, కనిగిరి, నాగసపల్లి, అల్లిపురం, అర్తమూరు, చెరుకూరు, బరంపురం, సిద్ధిసేనిగూడెం, మధిర, ధవళేశ్వరం, భట్టిప్రోలు, కొవ్వూరు, పెదపూడి, చుండూరు, నడిగడ్డపాలెం ఆశ్రమం, మైలవరం. చల్లకంబ, టోలిచౌకి, చాపరం. పలగిర్లపల్లి. కొండపట్నం గజ్జలకొండ, పరుచూరు, మదరాసు, వరదన్నపేట, ఏలూరు, రాజమండ్రి. చినగూడూరు, సూర్యాపేట, గుండవోలు, మాధవరం, ఉక్కుంబ, కంభం, పెదఅవుటపల్లి, సికిందరాబాద్, తిమ్మాపురం, చావలి, కోణికి, పసలి, ఉనికిలి, కొల్లూరు, అగినపర్రు, ఉమామహేశ్వరం, అనకోపల్లి, హైదరాబాద్, నూజవీడు, [మరికొందరు ఊరు పేరు వ్రాయక తమ పేరు, జపసంఖ్య మాత్రమే వ్రాసిరి.] వీరందరికి శ్రియఃపతి సమస్త సన్మంగళములు ప్రసాదించుగాక.

మరియు ఇచ్చట శ్రీ వాసుదాసాశ్రమములో శ్రీ కోదండరామస్వామి వారి ఆలయనిర్మాణము పూర్తి అయినది. అందుకు సంబంధించిన మంటప, గోపుర, ప్రాకారాదులు కూడ పూర్తి అయినని. ప్రతిష్ఠా మహోత్సవమునకు వలయు పనులు ప్రారంభింపబడినవి.

వేణుగోపాలపురం (కృష్ణా జిల్లా)

ఇచ్చట కార్తీక శుద్ధ ఏకాదశి ద్వాదశి తిథులలో చాతుర్మాస్య వ్రతసమాప్తి శ్రీ [illegible] కొల్లు పాపయ్యగారి ద్రవ్యసహాయముతో శ్రీ కోదండరామస్వామి వారిసన్నిధియందు [illegible] జరిగెను. గీతా, సహస్ర కోటిదళపూజలు జరిగెను. బీదలకు అన్నదానముతో పాటు వస్త్రదానము కూడ జరిగెను. అఖండమైన భాగవత తదీయారాధన కూడ జరిగెను. ఆనాడు 10 బస్తాల బియ్యం అన్నదానము జరిగెను.

విజయవాడ

ఇచ్చట కార్తీక శుద్ధ ఏకాదశినాడు, హరినామ నామ సంకీర్తన చాతుర్మాస్య శ్రీ [illegible] తిరుమఘునార్ సన్నిధిలో పరమవిలక్షణముగా జరిగెను. సీతాపారాయణాలు, గోపూజలు ఆనాడు కొనసాగెను [illegible] శ్రీవిజయసారథి తాయారమ్మగారు షుమారు 4 మాసములనుండి శ్రీ భాగవతం కాలక్షేపములు సాగించే సందర్భమున శ్రీ రుక్మిణీ కల్యాణఘట్టము వచ్చినందున రాత్రి 8 గంటలకు [illegible] జరిపి, సంఘమునకు రు 30-0-0 లు కట్నము శ్రీ మోతంశెట్టి శీతారామయ్యగారి ద్వారా సమర్పించిరి.

నరదన్నపేట

ఇచ్చట కార్తీక శుద్ధ ఏకాదశినాడు శ్రీమాన్ పులిజాల నృసింహాచార్యులుగారిచేత శ్రీ [illegible] పురాణ కాలక్షేపమున్ను, ద్వాదశినాడు భోగములు శ్రీ సీతారామస్వామి వారి సన్నిధిలో సహస్రనామార్చనలు వైభవముగా జరిగెను.

మాధవరము

ఇచ్చట కార్తీక శుద్ధ ఏకాదశినాడు శ్రీ సీతారామస్వామివారిసన్నిధిలో శ్రీ [illegible] ప్రచారకసంఘము తరఫున పండితగోష్ఠి జరిగినది. శ్రీమాన్ తి. పు. వెం. జగన్నాథాచార్యులుగారు, శ్రీమాన్ [illegible] వెంకట కృష్ణమాచార్యులుగారు, శ్రీమాన్ [illegible] లక్ష్మణాచార్యులుగారు, శ్రీమాన్ [illegible] వెంకటాచార్యులు గారు, శ్రీ [illegible] సబ్ మేజిస్ట్రేట్ గారు వీరందరు వేదాంతవిషయములను గురించి విశదముగా ఉపన్యసించి సభ్యులను సంతోషపెట్టిరి.

రాజమండ్రి

ఇచ్చట శ్రీ కొప్పర్తివారి తులసీ రామానుజకూటములో కార్తీక శుద్ధ ఏకాదశినాడు ఏకాహము అత్యంత వైభవముగా జరిగినది. ఉదయం గం 7,1/2 లు మొదలు 9 1/2 వరకు తిరువారాధన 9 1/2 నుండి 10 1/2 వరకు సహస్ర నామపూజలు, 10 1/2 మొదలు 1 1/2 వరకు గీత 9 వ అధ్యాయము సవిస్తరపారాయణము 1 1/2 నుండి 2 1/2 వరకు హరేరామ నామసంకీర్తనము, 2 1/2 మొదలు 5 గంటలవరకు గీత 9 వ అధ్యాయము సవిస్తరపారాయణము, సాయంత్రం 6 1/2 నుండి 7 గంటలవరకు తిరువారాధన, రాత్రి 7 మొదలు 8 1/2 వరకు విష్ణుసహస్రనామ సవిస్తరపారాయణ 8 1/2 నుండి [illegible] గం 4 ల వరకు హరేరామ నామసంకీర్తనము 4 మొదలు 6 వరకు [illegible]. అనుసంధానములు, 6 గంటలకు అందరూ కలసి గోదావరి స్నానము, తిరుమంజనం తిరువారాధన, [illegible], 10 గంటలకు తీర్థ ప్రసాదముల వినియోగములు జరిగెను. ఈ కార్యక్రమమునకు కార్యదర్శి శ్రీమాన్ [illegible] నరసింహాచార్యులు గారున్ను, జాయింటు కార్యదర్శి శ్రీమాన్ తి. పు. వెంకటాచార్యులుగారున్ను స్థానికులగు శ్రీ మరింగంటి గంగనాయకిమ్మగారును శ్రద్ధగా జరిపించిరి.

సింహాచలం

ఈ క్షేత్రములో శ్రీరామతీర్థం ఉభయ వేదాంత ప్రవర్తకసంఘమువారి నవమ వార్షికోత్సవములు 8 రోజులు పరమవిలక్షణముగా జరిగినవి. పండితగోష్ఠికి అధ్యక్షస్థానము శ్రీమాన్ డా. జె. మహావిద్వాన్ జగదాచార్య కాంచీ ప్రతివాది భయంకరం అణ్ణంగరాచార్యస్వామివారు అలంకరించిరి. శ్రీమహిళాగోష్ఠికి అధ్యక్షస్థానము శ్రీమతి [illegible] భాగ్యలక్ష్మమ్మ అమ్మవార్లంగారు (పెంటపాడు) అలంకరించిరి. పెక్కురు పండితులు విద్యాంసులు విదుషీమణులు ఉపన్యసించిరి.

కొ తా ల ప ల్లి

శ్రీ మదష్టాక్షరీ మహామన్త్ర క్రతువు (యజ్ఞము) పశ్చిమగోదావరి జిల్లా, తణుకు తాలూకా, కొతాలపల్లి గ్రామంలో నాలాయిర దివ్యస్థలమై, స్వయంవ్యక్తమై విరాజిల్లుచు వేంచేసియున్న శ్రీ కేశవస్వామివారి సన్నిధిలో తాడిపత్రి గ్రామవాస్తవ్యులగు శ్రీమాన్ ఉ. వే. తె, కం. కుమార రామానుజాచార్య స్వామివారు లోకకళ్యాణార్థముగా యీ ఆశ్వయుజ శు ౧ మీ (5-10-1956) లగాయతు కార్తీక శు ౧౦ మీ (13-11-56) వరకు 40 రోజులు ప్రుదయం గం 7 లు లగాయతు మధ్యాహ్నం 2 గం వరకు శ్రీ మదష్టాక్షరీ మహామన్త్రమును జపమాచరించుచు మధ్యాహ్నం 2 గం లగాయతు 4 గం వరకు తిరుమన్త్ర, ద్వయ, చరమ శ్లోకములకు మణిప్రవాళ వ్యాఖ్యాఅరుబదములతో పండితపామరు లెల్లరకు సుబోధకముగా సులభశైలితో కాలక్షేపము సాయించిరి. కార్తీక శుద్ధ ౧౧ శీ (14-11-1956) రోజుప్రుదయం క్రతువు (పూర్ణాంగ) హోమమునకై అగ్ని ప్రతిష్ఠాపనచేసి హోమము ప్రారంభించబడి ఋత్విగ్వరేణ్యులైన శ్రీమాన్ ఉ. వే. ప. కం. అప్పగొండమాచార్యస్వామివారి ఆజ్ఞాధికముతో ఓమ్ నమోనారాయణాయస్వాహా అను మంత్రరాజముచే సహస్రాహుతులున్ను, శ్రీ ఉ. వే. ముడుంబై వెంకటాచార్య స్వామి వారిచే విష్ణుపురాణము, శ్రీ ఉ. వే. వంగిపురం లచ్చుమ్మాచార్ల స్వామివారిచే శ్రీభాష్యము, శ్రీ ఉ. వే. వంగిచిలరం బులిశేషాచార్య స్వామి వారిచే శ్రీమద్రామాయణాంతర్గత సుందరాకాండ. శ్రీ ఉ. వే. ముడుంబై గోపాలకృష్ణమాచార్య స్వామి వారిచే శ్రీ భగవద్గీత, శ్రీ ఉ. వే. కల్లండిగిళ్ ధర్మాచార్య స్వామివారిచే ఉపనిషత్తులు, శ్రీ ఉ. వే. వాడపల్లి రాఘవాచార్యస్వామి వారిచే సహస్రనామస్తోత్రము పారాయణలున్ను, శ్రీ ఉ. వే. వాడపల్లి కృష్ణమాచార్య స్వామి వారిచే శ్రీ. భూ సమేతులైన శ్రీ కేశవస్వామివారి సన్నిధిలో సహస్రనామ, శ్రీ లక్ష్మీఅష్టోత్తరశత పూజలున్ను అతి వైభవముగా జరుపబడి పిమ్మట ఆదివారము (18-11-56) పూర్ణాహుతి గావించబడెను. గ్రామంలోనిభక్తులు, చుట్టుప్రక్కల గ్రామములనుండి వచ్చిన పెక్కుమంది భక్తులు పూర్ణాహుతిద్రవ్యములతో విచ్చేసి, సదరుహోమమును జయప్రదము గావించిరి. ఋత్విగ్వరేణ్యులకున్ను, పండితులకున్ను తగుసన్మానములొసర్చి "ఆరాధనానాం సర్వేషాం తదీయారాధనం పరం" అను శాస్త్రవచనానుసారము భాగవతోత్తములెల్లరకు తదీరాధన అతివైభవముగాజరిగి శ్రీ మదష్టాక్షరీ మహామన్త్రయజ్ఞము పూర్తిగావించబడినది. ఈ ఉత్సవములకు అయిన మొత్తము ఖర్చులు రు 247-8-6.

భక్తులవల్లజరిగిన సహాయము మొత్తము 120-8-0.

అధిక ఖర్చు 127-0-6.

యీ అధిక ఖర్చు మొత్తమున్ను శ్రీ తె. కం. కుమార రామానుజాచార్యులు గారే స్వంతముగా భరించినారు.

రా జ మ ం డ్రి

11-11-56 వ తేదీని శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘము యాజమాన్యమున శ్రీ కొప్పర్తివారి రామానుజకూటములో శ్రీమాన్ ముడుంబై వెంకటరంగ అణహరాచార్య స్వామివారి అధ్యక్షతన సర్వసభ్యసమావేశము జరిగినది. సుమారు నాలుగువందలమంది విచ్చేసిరి. ఆసమావేశములో యీ క్రింది కార్యనిర్వాహకవర్గమును ఎన్నుకొనిరి.

అధ్యక్షులు:- శ్రీ ముత్తంగి జగ్గారావుగారు. ఉపాధ్యక్షులు:- శ్రీ ముడుంబై వెంకటరంగ అణహరాచార్యులుగారు. ప్రధానకార్యదర్శి :- శ్రీ ముడుంబై వరాహనరసింహాచార్యులు గారు. సహాయకార్యదర్శి :- శ్రీ తి. పు. వెంకటాచార్యులు గారు. కోశాధికారి:- శ్రీ గ్రంధి లక్ష్మీనారాయణగారు. సభ్యులు:- శ్రీ వోలేటి వెంకట జగన్నాథాచార్యులుగారు, అ. చి. క్రిష్ణమాచార్యులు గారు, వాసరాశి సోమరాజు గారు, ఆతూకూరి సూర్యారావు గారు, నోట సూర్యం గారు, బలభద్ర వెంకట్రాజుగారు, వెలువూరి వెంకట సత్యనారాయణ మూర్తి గారు, రామినీడి రాయలమ్మ గారు, మరంగంటి రంగనాయకమ్మ గారు, వుడత్తు కామేశ్వరమ్మ గారు.

శ్రీ రామానుజకూటం విషయంలో చందాలు ఎవరైనా పంపదలచినచో, యీ క్రింది ఎడ్రసుకు పంపవలెను. శ్రీ గ్రంధి లక్ష్మీనారాణ, కోశాధికారి, శ్రీ కొప్పర్తిరామానుజకూటం, కూరగాయలమార్కెట్టుసందు, రాజమండ్రి.

శ్రీ రా మా ను జ కూ ట ము యొ క్క వి ష య ము

ఈ రామానుజకూటమును కాకినాడ వాస్తవ్యులైన కీ॥ శే॥ శ్రీ కొప్పర్తి నరసింహా రావుగారు స్వహస్త పరహస్తములతో ధనమును సేకరించి అనంతపురమను పేర 600 గజముల స్థలమును కొని, ఆగంతకులైన శ్రీవైష్ణవస్వాముల

ఉపయోగార్థము నిర్మించిరి. యీ విషయము రామానుజకూటములో స్థాపించిన శిలాశాసనమువలన వ్యక్తమగుచున్నది. వారితరువాత వారికుమారులగు శ్రీ అనంతరామారావు గారు దీని పరంపరాభివృద్ధిని [illegible] నిర్వహించి 1952 వ సంవత్సరమున శ్రీ. వి. ప్ర. సంఘ ప్రధాన కార్యదర్శులగు శ్రీ. శ్రీ [illegible] స్వామివారికి లిఖితపూర్వకముగా వప్పగించిరి. అప్పుడు శ్రీ స్వామివారు ఒక కమిటీని ఏర్పాటుచేసి [illegible] ఆకమిటీకి వప్పగించిరి. ఆకమిటీకి అధ్యక్షులైన శ్రీ ముత్తంగి జగ్గారావు గారు అప్పట్లో యీ రామానుజకూటమునకు సుమారు రు 1500 లు వెచ్చించి, శ్రీ ఆత్మూరి సూర్యారావు గారి సహకారముతో [illegible] మరమ్మత్తులు చేయించిరి. ఆ మరమ్మత్తులను శ్రీ వాసరాజు సోమరాజు గారు కూడా [illegible] చేసిరి. [illegible] వైష్ణవేతరులు జులుం వుపయోగించి యీరామానుజ కూటమును [illegible] దీని [illegible] సాగించిరి. పిదప మున్న జరిగిన పుష్కరము సందర్భములో శ్రీ కలెక్టరు గారి సహాయమున మరల యీ రామానుజకూటమును [illegible] స్వాధీనపరచు కోవడం జరిగినది. అప్పుడు శ్రీ ఆ. చి కృష్ణమాచార్యులు గారు, ముడుంబై వరాహ నరసింహాచార్యులు గారు, శ్రీ శఠ గోపాచార్యులు గారు, శ్రీ తి. పు. వెంకటాచార్యులు గారు, శ్రీ వ. వ. పార్థసారథిస్వామి గారు [illegible] వారు దీని విషయములో చాలా శ్రమజేసి తిరిగి మళ్లీ యితరులచేతులోనికి [illegible] తర్వాత 4-8-56 వ తేదీని, శ్రీ వి. ప్ర. సంఘ ప్రధాన కార్యదర్శిగారైన శ్రీ [illegible] స్వామివారు యీ రామానుజకూటం యొక్క నిర్వాహకత్వమును శ్రీ ముడుంబై వరాహనరసింహాచార్యులు గారికి లిఖిత పూర్వకముగా బదరికాశ్రమమునుండి ఒక ఆజ్ఞాపత్రమును పంపించినారు. ఆ ఆజ్ఞాపత్రమును [illegible] శ్రీ ముడుంబై వరాహ నరసింహాచార్యులుగారు 19-8-56 వ పుర ప్రముఖుల సందరను ఆహ్వానించి రామానుజకూటముయొక్క అభివృద్ధికి అందరమూ సమిష్టిగా పాటుబడవలయుననియు, ప్రస్తుతములో [illegible] నివాసయోగ్యముగా ఉండదనియు, అందుచేత [illegible] విన్నవించిరి. ఆ సుముహూర్తబలముచేత ఆ రామానుజకూటములో నున్న ప్రదేశమంతయు [illegible] ప్రదేశమును గచ్చుచేయించుటకు వాగ్దానములుచేసి పనులను పూర్తిచేసినారు. యీ [illegible] పత్రికలో ప్రచురించితిమి. తర్వాత కొళాయివిషయములో అయిన ఖర్చంతయు శ్రీ [illegible] గారు యిచ్చిరి. ఎలక్ట్రిక్ దీపములు ఒక్కొక్కరు ఒక్కొ దీపము చొప్పున 19 దీపములు వేయించిరి. ఈకార్యక్రమము నంతయు సక్రమముగా నిర్వహించినవారికి శ్రియఃపతి ఆయురారోగ్యైశ్వర్యముల నొసంగుగాక. ఇదిగాక [illegible] ముఖ్యమగు నొక విషయమును ముచ్చటించవలసి వచ్చినది.

ఈ రామానుజకూటములో జరిగిన పనులన్నియు జరుగుటకు [illegible] పురిశెట్ల వెంకటాచార్య స్వామివారి అమోఘమైన కృషియే కారణము. వారు [illegible] పంచిపెట్టి వారి వల్ల చందాలను వసూలుచేసి, యీ రామానుజకూటముయొక్క పునరుద్ధారణమునకు ఎంతయో శ్రమచేసి దీనికొక చక్కని రూపమును సరిదిద్దినారు. శ్రీ ముత్తంగి జగ్గారావుగారు వెచ్చించిన ధనముగాక, శ్రీ వెంకటాచార్యులు గారి కృషివ కారమువల్ల వసూలైనధనము సుమారు రు 1000-0-0 లు వుండును. ఇంత అచిరకాలములో వారి పలుకుబడిని వినియోగించి రామానుజకూటమును పునరుద్ధరించిన శ్రీ వెంకటాచార్య స్వామివారికి శ్రియఃపతి సకల శ్రేయస్సుల నొసంగుగాక,

సం తత్సత్

గీతా విశారదా పరీక్షలు

ఉద్దేశ్యము:- }
యోగ్యత :- }

గీత 18 అధ్యాయములు పూర్తిగా పరీక్షనిచ్చినవారికి గీతా ప్రవచనమునకు అవసరమగు వ్యాసంగమునకై యీ పరీక్షలు ఏర్పరచబడినవి. గీత, 1, 2, పరీక్షలలో మాత్రము పాల్గొననివారికి 3 నెలలకొక పరీక్షచొప్పున జరిపి వారికికూడ పైపరీక్షకవకాశ మీయబడును. ఇది ఆరుమాసముల కొకటిచొప్పున రెండు పరీక్షలుండును. పరీక్షలో రెండు ప్రశ్నపత్రములును, ఒకమౌఖిక పరీక్షయు నుండును. ఒక ప్రశ్నపత్రము గీతలోను రెండవ ప్రశ్నపత్రము హిందూమతము, దర్శనములు, గీతోపదేశసారము మౌఖికపరీక్షకు గీతోపదేశసారములో నొక ప్రశ్నించిన ఉపన్యాసమీయవలయును. అడిగిన శ్లోకములు అడిగినరీతిగ

ఒప్పగింప వలెను. ఇట్లు రెండు పరీక్షలలోను ఉత్తీర్ణులైనవారికి 'గీతావిశారదా' యను బిరుదము, యోగ్యతాపత్రము బినుదినులగల బంగారుపతకము బహూకరింపబడును. మొదటితరగతిలో నుత్తీర్ణులైనవారు (వారంగీకరించినచో) ప్రచార నిమిత్త పరిగ్రహింపబడి నియమిత వేతనముతో ప్రవచనమునకు గాని, ప్రచారమునకుగాని వినియోగింప బడుదురు.
పాఠ్యక్రమము:— ఈ పరీక్షలు 6 మాసముల కొక పరీక్ష జరుపబడును. 18 అధ్యాయములు గీతా పరీక్షలనిచ్చి ఉత్తీర్ణులైనవారికే రెండుల కట్టులు. మొదటి పరీక్షకు— గీత మూలం 9 అధ్యాయములు (ప్రతిపదార్థ) తాత్పర్యములతో, గీతోపదేశసారము మొదటిభాగము పూర్తిగా, చార్వాక-జైన-బౌద్ధ-సాంఖ్య-యోగ-వైశేషికదర్శనములు-సనాతనధర్మము సగముభాగము, కొన్ని స్తోత్రములు అర్థముతో (ముకుంద ఆళ్వా) రెండవ పరీక్షకు— గీత మూలం 9 అధ్యాయములు పైవలె నే గీతోపదేశసారం రెండవభాగము పూర్తిగా ద్వైతాద్వైత విశిష్టాద్వైత దర్శనములు సనాతనధర్మము పూర్తిగా కొన్ని స్తోత్రములు (అతిమానుష-శ్రీగుణరత్న-శ్రీరంగరాజ. కొన్ని ఎన్నిక శ్లోకములు ప్రతిపదార్థ-తాత్పర్యవ్యాఖ్యానములతో)

హాస్టేనాముద్రణ విరాళాలు

విజయవాడ. శ్రీ సంగనామసంకీర్తన మండలి శ్రీమాతంశెట్టి సీతారామస్వామిగారి ద్వారా సంపాదించిన రు	30-0-0
నరసాపురం. శ్రీరామానుజసేవామహిళామండలివారు	10-0-0
సింధియం. కనుమర్లపూడి శాలి శేషమ్మగారు	5-0-0
తిమ్మాపురం. శ్రీ రాఘవ లక్ష్మీనరసమ్మగారు	3-0-0
ఉక్కులం. శ్రీనాదెండ్ల నారాయణమూర్తి గారు	1-4-0
ఉనమాన పేరిశ్రాం. శ్రీ వెంకటసుబ్బయ్యగారు	1-0-0
మైలవరం. శ్రీ నారాసేని వరసుంగయ్యమ్మారావు (మాలపురం రాణీగారు)	10-0-0
గుంటూరు. శ్రీ వెన్నెలకంటి సత్యనారాయణగారు	4-0-0
గుండుగొలను. శ్రీ పొట్టిగింటం సీతమ్మ గారు	2-0-0
అనకాపల్లి. శ్రీ కొలిశెట్టి కృష్ణవేణమ్మగారు	2-0-0
హైదరాబాదు. గోపాలరావుపట్వారీ గారు	11-0-0
ఉక్కులి. శ్రీ కొమరాక్షి ప్రసాద్ గారు	1-8-0
చినగొంతేపూడి. శ్రీగొట్టిపాటి శేషగిరిరావుగారు	1-0-0
మంగళగిరి. శ్రీ మాచిరెడ్డి సుందరమ్మ గారు	2-0-0
నాసరం. శ్రీ తంగుతూరి సత్రసాలీగారు	2-7-0
విశాఖపట్నం. శ్రీ యా. సె. మహిళామండలివారు	3-0-0
బగాడుగడ్డ. శ్రీ వెంకటాచార్యులు గారు	2-0-0
దొండపాడు. శ్రీ పాట్లూరి శకుంతలమ్మగారు	10-0-0
మేచరాజపల్లి. సగ్గపల్లి శ్రీనివాసాచార్యులుగారు	1-0-0
యల్లమంద. శ్రీ వల్లూరు వెంకటేశ్వర్లుగారు	1-0-0
,, శ్రీ పసుపాటి హనుమాయమ్మగారు	1-0-0

గీతోపదేశసార ద్వితీయముద్రణ విరాళాలు

కళింగపట్నం. శ్రీ గీతామండలివారు	5-0-0
హైదరాబాద్. శ్రీ యం. శేషమ్మగారు	5-0-0
,, శ్రీ కె. ఆర్. ఆచార్యగారు	5-0-0

బదరీనారాయణమండలి

శ్రీ శ్రీనివాస రామానుజ స్వామివారి శాశ్వతనిధి దాతల నామధేయములు

అష్టాక్షరి మందిర నిర్మాణ వివరము

శ్రీమాన్ కొప్పరం వీరరాఘవులు శ్రేష్ఠిగారు, మద్రాసు. లోగా సమర్పించిన వెయ్యి రూపాయిలు గాక

ఇప్పుడుసమర్పించినది రు 1000-0-0

శాశ్వతపూజావిరాళాలు

శ్రీ సుగ్రీవు శివయ్యగారు, మార్కాపురం	101-0-0
శ్రీ చలువాది వెంకటసుబ్బమ్మగారు. మార్కాపురం	26-0-0
శ్రీ ముశం సీతారామయ్య గారు నేరడ	29-0-0
శ్రీ పులిపాటి జానకిరామయ్యగారు, నేరెడ	29-0-0
శ్రీ ఆనందపు రంగయ్యగారు, నేరెడ	29-0-0
శ్రీ ముశం వెంకటనరశయ్య గారు, నేరెడ	50-0-0
శ్రీ నూనె లక్ష్మీనరసయ్య గారు నడిగూడెం	58-0-0
శ్రీ మాడభూషణం నృసింహాచార్యులు గారు, బృందావనపురం	18-0-0

కట్నములు

నూజవీడు. శ్రీయతిరాజ సేవామహిళామండలి వారు ఒక సంవత్సరం శుక్రవారోత్సవములు జరిపి శ్రీ మాతంశెట్టి రాధాదేవిగారిద్వారా సమర్పించిన సంఘకట్నం 6-0-0

రాజమండ్రి. శ్రీ కోటా శ్రీనివాసయ్య గారు, కుమారుని వివాహ కట్నం 1-0-0

స్థలాభావముచే సత్కథా కాలక్షేపము ద్వితీయాధ్యాయము యీసంచికలో ప్రచురించలేదు, తరువాయి సంకలో ప్రచురించబడును.

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ యతిరాజ సేవా మహిళాశ్రమము - లేక (శిక్షణాశిబిరము)

పేరు:- శ్రీయతిరాజేత్యాది-

ఉద్దేశ్యములు-

(1) బ్రహ్మచర్య దీక్షతో పరిశాంతాధ్యాత్మిక జీవితమును గడపదలంచు స్త్రీలకు తగిన నివాస కాలక్షేపాదులను ఏర్పాటుచేయుట. (2) అట్టివారిలో యోగ్యులగు స్త్రీలకు ప్రవచనప్రచారములకు వలయు సంస్కృత- ద్రావిడ-గ్రంథములను క్రమముగ ప్రవచనము చేయించుట, ఉపన్యాసము, పురాణప్రవచనము నలగనచుట, హిందీ మొదలయిన భాషాంతర పరిచయమును కలిగించుట. (3) స్వావలంబనమున నుపయోగించు (In Door) గృహాభ్యంతర వృత్తులను యోగ్యతానుసారముగ నేర్పుట. (4) ఆయా యవస్థలకు తగిన నిత్యాచార వ్యవహారములకు వలయు గ్రంథములను అధ్యయనముచేయించుట. (5) సదాచారసంపత్తి నలవరచుట ముపలగునవి. (6) అర్హులగు స్త్రీలకు పరోపకారమునకు వలయు జ్యోతిష- ముహూర్త-వైద్యాది విజ్ఞానము నొసంగుట.

యోగ్యతలు- నియమములు- 1. ఇందు వశింపగోరువా[illegible] సంసారపరలై యుండవలయును. 2. [illegible] 3. [illegible] ఉండరాదు. 4. సన్నిహిత బంధువుల సమ్మతిని బడసి రావలెను. 5. [illegible] మయినంత వరకు తగినకొలము [illegible] 6. [illegible] లను తామే నిర్మించికొని తమ భోజనాది ఖర్చులను తామే భరింపవలెను. 7. [illegible]

కార్యక్రమ విధానము:- సామాన్యదినకార్యక్రమము:-

1. బ్రాహ్మముహూర్తమున లేచి [illegible] 2. కాల కృత్యములు- స్నానానుష్ఠానములను తీర్చుకొనుట. 3. [illegible] యణాదులు జరుపుట. 4. పాఠప్రవచన [illegible] 5. భోజన పరిసంగము. 6. విశ్రాంతి. 7. చేతిపనులు (శాస్త్రాధ్యయనము చేయువారికివి ఐచ్ఛికము). 8. ప్రవచనము. 9. పురాణశ్రవణము (శాస్త్రాధ్యయనపరుల కైచ్ఛికము) 10. తోటపని. 11సాయంకాలానుష్ఠానము. 12. సమష్టి ప్రార్థన. 13.భోజనము. 14. వ్యాసంగము. 15 విశ్రాంతి.

విశేషకార్యక్రమము:-

శాస్త్రాధ్యయనము చేయువారికి ఉదయము ప్రవచనసమయమున వేదాన్త ప్రవచనము, మధ్యాహ్నము ప్రవచన సమయమున సంస్కృత-ఆంధ్రకావ్య పఠనము, శాస్త్రపఠనము, భాషాన్తరపరిచయము, ఐచ్ఛిక సమయములలో వ్యాసంగము, అనధ్యయనములలో వీరికి ఉపన్యాస పరిచయము, వ్యాసరచనాభ్యాసము, పరిసర గ్రామములలోని స్త్రీలలో సదాచార సత్సంప్రదాయ ప్రచారము.

ఏ ప్రాంత వాసులయినను ఇట్టిఆశ్రమములను నెలకొల్పసంకల్పించినచో కార్యాలయమునకు తెలిపిన, వాటి నిర్మాణమునకు వలయు సలహాల నిచ్చుటకు ఒక అర్హులను పంపగలము. నిర్మాణానంతరము కూడా నిత్యకార్యక్రమమును నిర్వహించుట కచ్చట నెవరినైనను ప్రాజ్ఞులగు స్త్రీలను ఒక నెలయుండి తరఫీగునిచ్చుటకు ఒక పండితుని గాని ఒక విదుషీమణినిగాని పంపగలరు. నిరంతర మాశ్రమమునందుండి కార్యక్రమమును నిర్వహించుట కవసరమగుచో ఒక విదుషీమణిని స్థిరముగ నచ్చటనుండుట కేర్పాటు చేయబడును. కార్యాలయమునుండి పంపబడు వారికి (తాత్కాలికముగ గాని స్థిరముగ గాని) రాకపోకల ఖర్చులు, వారికి ఉచితమైన భోజనసదుపాయము, బస వస్త్రాదులు స్థానికఆశ్రమవాసులే భరించవలెను. వేరుగ వేతనాదు లవసరములేదు. ప్రతి ఆశ్రమమునకు సంఘముచే నియుక్తమైన ప్రచారకులు నెలకొక వారం వచ్చి సదుపదేశ సత్కాలక్షేపాదులు జరుపుచుందురు. ఈ ఆశ్రమము లన్నియు సంఘ ఆదేశముల ననుసరించి నడుపబడుచు సంఘనిరీక్షణలోనే ఉండవలెను.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము,

శ్రీ వాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరు పోస్టు.

ప్రకటన:— వేదాంతప్రవచనము

అధికారసంపన్నులై ఉభయ (సంస్కృత - ద్రావిడ) వేదాంతములను క్రమముగ నధ్యయనముచేయుచున్న వారికి భోజనము, పుస్తకములు, బట్టలు, యిచ్చి శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘమువారు సంఘకార్యదర్శులైన శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యులగారిచే ప్రవచనము చెప్పించుట కేర్పాటు చేసియున్నారు.

[illegible] వారు సంచారకార్యములో నున్నారు. గాన వారున్న చోటునకు తమ [illegible] వారివద్ద [illegible] చేయుచు ప్రవచనము గావించవలెను. [illegible] స్థిరనిధముగ వారిఖర్చులన్నియు సంఘము ద్వారా [illegible] సంఘమునకు తోచినచో యిచ్చటికే సంవత్సరమునకు [illegible] సంఘముద్వారా యివ్వబడును.

[illegible] యోగ్యతలను, తెలుపుచు యీ క్రింది [illegible].


ఇట్లు:
శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘము
శ్రీ వాసుదేవాశ్రమము
నడిగడ్డపాలెం.
[illegible] పోష్టు, గుంటూరుజిల్లా.


ముఖ్య గమనిక

[illegible] పత్రిక చందా 1-4-0 రూపాయి [illegible] ప్రచారవిభాగ పత్రిక పంపవలెనని 1-4-0 చందా చెల్లించి కోరు వారికి [illegible] పంపబడును.

ఈ [illegible] ప్రచారవిభాగ పత్రిక చేరిన 10, 15 రోజులలోగా ప్రచారవిభాగపత్రిక [illegible] నడిగడ్డపాలెం కార్యాలయమునకు తెలియజేయవలెను.

అట్లు తెలియజేయనివారికి ఈ ప్రచారవిభాగ పత్రిక ఇకనుండి పంపబడదు.





భక్తినివేదన

(వేదాంత పత్రిక)



[illegible] రు. 5/-

2/1/57 బుధవారము

సంపుటి ౭	[illegible] — పుష్యం	సంచిక ౧౦

సంపాదకులు:-	సహాయసంపాదకులు:-
శ్రీ వి. ప్రి. సం. ప్రధానకార్యదర్శి తె. కం. గోపాలాచార్యులు.	కవిరత్న- గుదిమెళ్ళ రామానుజాచార్యులు,

శుభాగమనము

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘమునకు శాశ్వతాధ్యక్షులగు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి పరమహంస పరివ్రాజకాచార్య శ్రీమన్నారాయణ రామానుజ జియ్యర్ స్వామివారున్ను, వారితోపాటు సంఘ ప్రధానకార్యదర్శులగు శ్రీమాన్ ఉ. వే. విద్వాన్ తె. కం. గోపాలాచార్య స్వామివారున్ను ఋషీకేశం ఆంధ్రాశ్రమమునుండి తమ స్వంత మోటారుమార్గమున విహార యాత్ర చేయుచున్నట్లుగా శ్రీముఖములు కృపచేసియున్నారు.

ఇచ్చటనుండి ప్రయాగ, గయ, కాశీ, నైమిశారణ్యము, గోరఖ్‌పూరు, ప్రయాగ, కలకత్తా, అయోధ్య, పూరీ జగన్నాథములలో ఆగును పర్యటించుచున్నను బదరీనుండి బయలుదేరి అచ్చటనుండి త్వరలో ఆంధ్రప్రాంతమంతయు పర్యటనచేయుదురని తెలియుచున్నది. ఈ సందర్భమును పురస్కరించుకొని స్వామిజీ శుభాగతికి ఎదురు చూచుచున్న వారందరు, తమ తమ గ్రామములకు శ్రీవారలను ఆహ్వానింపదలచినచో ఆ విషయము ముందుగా, మా కార్యాలయమునకు తెలియజేయవలెను.

అట్లు తెలియజేసిన పిమ్మట సరియగు ప్రోగ్రాము ముందుగానే నిర్ణయించుకొని, రమ్మని కోరినవారి అందరి గ్రామములకు శ్రీవారు దయచేయుదురని ఇందుమూలముగా తెలియజేయుచున్నాము.

ముఖ్యగమనిక

ప్రస్తుతము మేము పత్రికలో ప్రకటించుచున్న "న్యాయవేదాంత విద్వాన్" శ్రీమాన్ ఉ. వే. తె. కం. గోపాలాచార్య స్వామివారు రచించిన "శ్రీ ఉపదేశహార" ద్వితీయభాగములో

1. అర్చావతార వైభవము, 2. నవవిధభక్తులు, 3. సామాన్యశాస్త్రార్థము.

ఈ మూడు వ్యాసములను అందరికి అందుబాటు అగునట్లుగా పుస్తకము ఒక అణా ఖరీదులో సూక్ష్మముగా చూచి చదువుకొనుటకు ఉన్నట్లులో కొన్ని 1/8 పుస్తక రూపముగా ముద్రించుటకు నిశ్చయించినాము.

ఒక్కొక్క వ్యాసము పుస్తక రూపముగా 500 కాపీలు ముద్రించుటకు రు. 35-0-0 లు అగును. అందులకుగా గీతాభిమానులెవ్వరైనను ఈ వ్యాస ముద్రణలకు పెలుగా రు. 35-0-0 లు పంపుదురేని వారిపేరుతో ఒక వ్యాసము పుస్తకముగా 500 కాపీలు ముద్రించి 400 కాపీలు అచ్చు వేయించిన వారికిచ్చి 100 కాపీలు మాత్రమే సంఘము తీసుకొనును. ఆ 400 ప్రతులుకూడా మేమే ప్రచారములో విక్రయించి ఆ సొమ్మును దాతలకే ఇవ్వగలము. అపేక్ష గలవారు వెంటనే మాకు తెలియజేయవలెను.

శ్రీమతే రామానుజాయ నమః

అర్జున విషాదయోగము

న్యాయవేదాంత విద్వాన్ శ్రీమాన్ తె. కం. గోపాలాచార్య స్వామివారు.

గీత యోగశాస్త్రము యోగమనగా -

నిఘం-యోగ స్సన్నహనోపాయధ్యానసఙ్గతి యుక్తిషు ।

అనెడు కోశానుసారముగ ఉపాయమని యర్థము.

శాస్త్రమనగా- శాసించునది. కావున యోగశాస్త్రశబ్దమునకు ఉపాయముల నుపదేశించు గ్రంథమని యర్థము. గీత అధ్యాత్మశాస్త్రమగుటచే మోక్షోపాయముల నుపదేశించు శాస్త్రమగుటవలన దీనికి యోగశాస్త్రమని ప్రసిద్ధికలదు ఆ ఉపాయములు కొన్ని సాక్షాదుపాయములును కొన్ని పరంపరోపాయములగును నుండును. కావుననే ప్రతి యధ్యాయమునకును యోగమని పేరుంచబడినది. ఆ యా యధ్యాయములలో తెలుపబడిన ముఖ్యవిషయములే ఆ యధ్యాయమునకు పేరుగా వ్యవహరింపబడుచు నదియే యుపాయమగుచున్నదిగాన కర్మయోగము, జ్ఞానయోగము, ఆత్మసంయమయోగము మొదలగు పేరులు సార్థకములగుచున్నవి.

ఇట్లన్ని యధ్యాయములకు నా యా పేరులు సార్థకములగుచున్నవిగాని ప్రథమాధ్యాయమున కుంచబడిన 'విషాదయోగము' అనెడు పేరెట్లు సార్థకమగుచున్నదో విమర్శించ వలసియున్నది. ఏలననగా -, విషాదమనగా దుఃఖముగదా సరియే ఆ యధ్యాయమున అర్జునుని దుఃఖము వర్ణింపబడినదిగాన దానికాపేరుంచుట సమంజసమేకాని ఇతరాధ్యాయ విషయములెట్లు మోక్షోపాయములగుచున్నవో అట్లు దుఃఖమెట్లుపాయమగునో ఆరయవలయును. దుఃఖమవసాదమగుటచే మోక్షోపాయమగు భక్తికి అనవసాదమంగమగుటచే నిదివిపరీతముగాన హేయమగునుగాని ఉపాదేయము కానేరదుగదా! అది దుర్బల హృదయులకే జనించును. కావుననే భగవానుడు

క్లైబ్యం మాస్మగమః పార్థ! నైతత్త్వయ్యుపపద్యతే ।

క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరన్తప ॥

యని ప్రారంభమునను మాశుచస్సంపదందైవీమభిజాతోసి పాణ్డవ! యని మధ్యయందును మాశుచః యని యుపదేశావసానమందును హెచ్చరించెను. ఇట్టివిషాద మిక నెట్లు యోగము(మోక్షోపాయము)గా వ్యవహరింపబడును? ఇది నిజముగా నొక విమర్శనార్హరహస్యమే చూతము.

వేదశిరస్సులగు ఉపనిషత్తులును, సాత్త్విక పురాణశ్రేష్ఠమగు శ్రీమద్భాగవతమును విమర్శింపగా బ్రహ్మవిద్యాప్రాప్తికిని బ్రహ్మసాక్షాత్కారప్రాప్తికిని విషాదమే ప్రధానకారణముగ గాన్పించుచున్నది.

ఛాందోగ్యోపనిషత్తునందలి చతుర్థాధ్యాయప్రారంభమున నొకకథగలదు. ఆ కథ పైనచెప్పబడిన సిద్ధాంతమును స్పష్టపరచుచున్నది.

పూర్వము 'పుత్రు'డను నొక రాజుండెను. ఆతనికి 'జనశ్రుతి' యను నొక కుమారుడుకలడు. ఆతని పుత్రుడు 'జానశ్రుతి' యని పిలువబడుచుండెను. ఆతడు ధార్మికుడు. అతిథులకు శ్రద్ధాభక్తులతో నాతిథ్యమొసంగుచుండుటచే 'బహుదాయీ' 'బహుపాక్య' (తనయింటను హెచ్చుగ నన్నమును వండించువాడు) అని పిలువబడుచుండెను. ఆతడు తన యన్నమును తినని వాడు

గాని తన బట్టను కట్టనివాడుగాని తాను కల్పించిన నీడయందు నిలువనివాడుగాని యుండరాదని తలంచి యన్నిదిక్కులయందున్న గ్రామ నగర మార్గారణ్యముల యందుకూడ ననాథులగు బాటసారులను గాలి చలి యెండ వానలనుండి కాపాడుటకై యన్నము నీరు పడకపచ్చడములతో నిండియుండు ధర్మశాలల నిర్మించెను.

ఇట్లుండ నొక వేసవినాడు రాజపుంగవుండు తన ప్రాసాదాగ్రభాగమున వెన్నెలలో మంచముపై చల్లగాలికి పవళించియుండగా నాతని యన్నదానముచే ప్రసన్నులగు ఇంద్రాగ్నులా రాజునకు వేదాంతజిజ్ఞాసను కలిగించి యాతని జీవితమును సార్థకపరచనెంచి రెండు హంసల రూపములను దాల్చి యాతని సమీపమునుండి యెగుర జొచ్చెను. అందు వెనుకహంస, ముందు హంస నాతురతతో బిలచి ఓ హంసరాజమా? నిలువుము నిలువుము. క్రింద పరున్న రాజును జూచితివా? ఆత డన్నదానముచే ఘనమగు కీర్తి నార్జించిన జానశ్రుతి సుమా! ఆయన తేజము ఆకాశమునందంతటను వ్యాపించినది. నీవాతని తేజఃపుంజమునబడితివేని సమసి పోయెదవు. అట్టివారిపైనుండి దాటిపోరాదు. నిలువుమని గద్దించెను. అదివిని ముందుహంస అవహేళనగా-ఏమీ! నీ వీతనికేమి మాహాత్మ్యముకలదని శకటముక్రింద కూర్చొని యున్న బ్రహ్మజ్ఞానియగు రైక్వునివలె ప్రశంసించుచున్నావు? మీదనుండి యెగిరినచో దహించు మహాప్రభావము బ్రహ్మజ్ఞానికుండును గాని యదిలేని ఈజానశ్రుతికేమి ప్రభావముకలదు? ఈతని యన్నదాన ప్రభావమా? నన్ను దహించునది యనిపరిహాసించెను. అదివిని యా వెనుకహంస అట్లులనా! ఆ రైక్వుడెవడు? ఎచ్చటనుండును! ఏమిచేయుచుండును? సవిస్తరముగ జెప్పుమని ప్రశ్నించెను. అందులకా ముందు హంస లోకమున మానవులుచేసిన సత్కర్మలున్ను, మానవులకుండు విజ్ఞానమున్ను ఆ రైక్వుడాచరించిన కర్మలలోను, ఆతని విజ్ఞానములోను విలీనమగును గాని వాటిని దాటిపోనేరవు. అట్టి మహానీయుడా రైక్వుడు. ఆతడొక నిర్జనప్రదేశమున నొక బండిక్రింద పిచ్చివానివలె [illegible]గోకుకొనుచు కూర్చొనియుండునని చెప్పెను. దేవతానుగ్రహముచే సకల పక్షిభాషలను నెఱుగగల యా జానశ్రుతి యా సంవాదమును విని తనకు బ్రహ్మజ్ఞానము లేకుండుటచే నిట్లా హంసచే పరిభవింపబడుటకు దుఃఖించి యతికష్టముతో శేషించిన రాత్రిని గడిపి తెల్లవారగనే క్షత్త యనబడు తన కింకరుని రైక్వమహాత్ముని వెదుక బంపెను. ఆతడు నదీపులినారామారణ్యప్రదేశాది స్థలములన్నియు తిరిగి తిరిగి తుదకొకచో నట్టి విలక్షణములుగల పురుషుని గాంచి యాతని సమీపించి మహాత్మా తామేనా రైక్వులని ప్రశ్నించి యాతడే యని యెఱింగి యావార్తను రాజునకెఱింగించెను. అంత నారాజు-

గురుశుశ్రూషయా విద్యా పుష్కలేన ధనేనవా।
అథవా విద్యయా విద్యా చతుర్థో నోపలభ్యతే॥

యనునట్లు గురుశుశ్రూషగావించి విద్యనభ్యసించుట ఉత్తమోత్తమమైన రాచకార్య నిమగ్నుండనగు నాకట్టియవకాశము లేదుగాన పుష్కల ధనము నర్పించి నే నీతనినుండి బ్రహ్మవిద్యను బడయుదునని నిశ్చయించుకొని ఆరువందల గోవులను సుందరమగు నవమాల్య కంఠాభరణమును ఉత్తమాశ్వములు బూన్చిన ఉత్తమ రథమును గొనిపోయి 'మహాత్మా! వీటిని పరి

గ్రహించి నాకు తా ముపాసించుచున్న దేవతను గూర్చి స్పష్టముగా నుపదేశింపవలెనని ప్రార్థించెను.

రైక్వమహర్షి తన యోగమహిమచే నీతడు బ్రహ్మజ్ఞానము లేమింజేసి హంసలు తననవాద రించుటవలన దుఃఖించి వెంటనే దానిని సంపా దింపనే తెంచెనని యెఱింగి యీతనికి బ్రహ్మ విద్యాగ్రహణ యోగ్యతయున్నను చిరకాలసేవ గావించు నవకాశము లేకున్నచో శక్తికొలదియు ధనము నర్పించనిచో బ్రహ్మవిద్య స్థిరముగ నెల కొననేరదని తలంచి యీతని ననుగ్రహించుటకై యీరాజుతో నీటినన్నిటిని నీవేయుంచుకొనుము. నేను బ్రహ్మచారిని. నాకిల్లా? వాకలియా? నేను వీటినెట్లు రక్షించుకొనగలను? నాయవసరములను దీర్పజాలని యీ యల్పధనముచే నీకెట్లు బ్రహ్మ విద్యస్థిరముగనుండు'నని పలికెను. అంత నారాజా మునికి వివాహార్థమై తనకన్యకను నివాసమున కచ్చటి గ్రామమును వేయిగోవులను సమ ర్పించెను.

రైక్వుడు వాటి నంగీకరించి –

"ఆజహారే మాశ్శూద్రానేనైన ముఖేనాలాప యిష్యథా"

వీటి నిట తెమ్ము యీ కానుకలమూలమున నానుండి బ్రహ్మోపదేశమును బడయగలు గుదువ'ని పలికెను.

ఇచ్చట రాజగు జానశ్రుతిని చతుర్థవర్ణస్థు డుగా 'శూద్ర'యని యీ మంత్రించుట ప్రకరణ విరుద్ధమగుటచే ననుచితమగుచున్నది. కావున 'శుచ-శోకే' (దుఃఖించుట) యను ధాతువునుండి 'శుచేర్ద్రశ్చ'యను సూత్రముచే నిష్పన్నమగు శబ్దమగుటచే ఓదుఃఖించువాడా"యని యర్థమును జెప్పవలెను. దీనిచే తననుండి బ్రహ్మవిద్యోపదేశ మును బడయుటకు ముఖ్యసాధనము లీ ధనాదులు కావనియు నాతని పరితాపమే యనియును, ఉప దేశింపబడినది దృఢముగ నుండుటకు తనమహిమ నెఱింగింపవలెను. గాన హంసలు గావించిన యవ మానముచే దుఃఖించి వెంటనే బ్రహ్మవిద్యోప దేశమున కుపక్రమించిన సంగతిని తనయోగ మహిమచే నెఱుంగుటను సూచించుటయును గావింపబడినవి. కావున బ్రహ్మవిద్యాప్రాప్తికి ముఖ్యసాధనము విషాదమే యగుటచే నదియు నొకయోగమేయనుట నిర్వివాదము.

ఇట్లే బ్రహ్మసాక్షాత్కారమునకు గూడ దుఃఖమే ఉపాయమనెడు రహస్యము శ్రీమద్భా గవతమున సూచింపబడెను.

శ్రీకృష్ణపరమాత్మ యొక శరత్పూర్ణిమరాత్రి యందు –

శ్లో॥ అధరే వినివేశ్య వంశనాళం।
వివరాణ్యస్య సలీల మఙ్గుళీభిః।
ముహురన్తరయన్ముహుర్వివృణ్వన్।
మధురం గాయతి మాధవో వనాన్తే॥

పిల్లనగ్రోవిని తన యధరమందుంచుకొని పూరించుచు దాని రంధ్రములను విలాసగా తన వ్రేళ్ళతో మూయుచు తెరచుచు యమునానదీ తీరపు వనమధ్యభాగమున నిలచి మధురముగా పాడుచు గోపస్త్రీలనందర నాహ్వానించి –

శ్లో॥ అఙ్గనామఙ్గనామన్తరే మాధవో ।
మాధవం మాధవం చాన్తరే చాఙ్గనా ।
ఇత్థమాకల్పితే మణ్డలే మధ్యగః ।
సఞ్జగౌ వేణునా దేవకీనన్దనః ॥

ఇద్దరు గోపస్త్రీలమధ్య నొక కృష్ణునిను మండలమధ్యమునందొక కృష్ణునిగాను కల్పించుకొని తన యంగస్పర్శచే వారల నానందపరవశుల గావించి రాసక్రీడ సలుపుచుండ వారికాయానందము న్యస్తకమగుటనుగాంచి ఉద్ధవ (ఒడలెఱుంగని యానందము) కూడ నవసాదము (అట్టిసుఖము) వలె భక్తివిరోధియగుటయు, తానంతర్థానమగుటచే వారల ప్రేమ యినుమడించుటయు నెఱింగి యొక్కపెట్టున నంతర్థానమయ్యెను. అంతి నాగోపిక లాతనిని వెదకి వెదకి విసిగివేసారి ఆ వియోగ దుఃఖోపశాంతికై తదీయచేష్టల ననుకరించి యనుకరించి యిక ఓపికలులేక గోపికలు —

శ్లో॥ రురుదు ర్విస్వరా రాజన్ ।
కృష్ణదర్శనలాలసాః ॥

శ్రీకృష్ణుని సేవించవలెననెడు నాశతో నానావిధస్వరములతో గట్టిగ నేడ్వసాగిరి. అడవిని శ్రీకృష్ణపరమాత్మ యిక దాగియుండజాలక —

శ్లో॥ తాసామావిరభూచ్ఛౌరిః ।
స్మయమాన ముఖామ్బుజః ।
పీతామ్బరధరః స్రగ్వీ ।
సాక్షాన్మన్మథ మన్మథః ॥

తనముఖమున చిఱునగవు తొలుకాడ పీతాంబర వనమాలాది తన సహజాలంకారములతో మన్మథునకు మన్మథుడై వారికి సాక్షాత్కరించెను. ఇచ్చట నాతని సాక్షాత్కారమునకు కుపాయమా గోపికల విషాదమే గదా!

మరియు చంటిబిడ్డ తనకింపైనన్న యాట వస్తువులతో నాడుకొని యవిహారముగా నొల్లి పోయినప్పుడు తన చేతిలోనున్నవగు వాటినా [illegible] యుగ్మిగిలి యిక తనకశక్యమై [illegible] రాగము. అంతవరకు తన పనితో నిమగ్నుడైన తల్లి ఆ యేడ్పువినగనే చేయుచున్న పనిని విడిచి పరిగెత్తివచ్చి బాలుని [illegible]. కావున విషాద మనగా స్వప్రయత్ననివృత్తి యనగా తన యుద్యమమును చాలించుకొనుట. అపుడే భగవంతుడు మనలను ఆ తల్లివలె స్వయముగ పరిగెత్తివచ్చి రక్షించును. గాన "భగవత్ప్రాప్తి ప్రతిబంధక స్వప్రవృత్తి నివృత్తిః" భగవంతుని ఉద్యమము, నాటగాకగను తన ప్రయత్నమును విడుచుటయే శరణాగతి యని లక్షణముగాన విషాదమిట్టి శరణాగతిలో పర్యవసించినది గాన యీ దీనికిమించిన ఉపాయ మేమున్నది. ఇది బ్రహ్మాస్త్రమే.

మరియు యిట్టివిషాదము కలిగిన నేగాని ఉపదేశింపరాని మహత్తర వేదాంత రహస్యార్థములీ గీతయందు కలవనియు నీ విషాదశబ్దము చెప్పుచుండుటచే నీ యధ్యాయమునకీ నామనిర్ణయము మిక్కిలి సమంజసమే యగును.

'అపర్యాప్తం' శ్లోకార్థోపన్యాసము

ఐదారుగురు పండితులు కూర్చుండి యిష్టాగోష్ఠి జరుపుచుందురు. శిష్యుడు గీతాగ్రంధమును చేబూని తనవైపు గురువుగారుచూడవలెనని పెడముఖముగా 'ధర్మక్షేత్రే…' యని కూని రాగమును తీయుచుండును.

గురువు:- ఏమిరా! ఇక్కడ తారాడుచున్నావు, వాళ్ళంతా చదువుకొంటూంటే వెళ్ళి చదువుకో.

శిష్యుడు:- ఒక్క సందేహంవచ్చిందండి వాళ్ళెవళ్ళకి తెలిసిందికాదది.

గురువు:- కావ్యాలన్నీ వెలగబెట్టారు, ఇప్పుడు కౌముదికూడా మిడుకుచున్నారు. సాహిత్యార్థంగా మొదటి అధ్యాయములోనే సంశయాలా? ఏదిశ్లోకాలయ్యాయో లేదో?

శిష్యుడు:- ఆ పదో శ్లోకములోనేనండి.

గురువు:- ఆ 'పర్యాప్త' శ్లోకమా ఏమిటి. ఊఁ. చదువు. గొప్పశ్లోకం దొరికింది!

శి. అపర్యాప్తం తదస్మాకం బలం భీష్మాభిరక్షితం।
పర్యాప్తం త్విదమేతేషాం బలంభీమాభిరక్షితం॥

గురువు:- సరే! బాగావిను.
భీష్మాభిరక్షితం = భీష్మునిచే సంరక్షింపబడిన అస్మాకం బలం = మన సేన, అపర్యాప్తం = అపరిమితము.

శిష్యుడు:- 'తత్' అండి.

గురువు:- బలానికి విశేషణం చేయరా ఏముంది.

శిష్యుడు:- గురువుగారూ! ఉండండి. దుర్యోధనుడు తన సేనలోనుండియే మాట్లాడుచున్నాడుగదా! ఎదురుగా దగ్గరనేయున్న తన సేనను 'తత్ బలం' అనవచ్చునా అండీ?

గురువు:- (ఆలోచించి) ఊహూఁ - ఏదీపుస్తకం. (కొంతసేపుచూచి) ఓరే! 'పర్యాప్తం' అనేశబ్దం కర్తరి క్త ప్రత్యయాన్వితము. తెలిసిందా. అంటే సమాపకం అనగా నాశన సమర్థమైనది అన్నమాట. 'అపర్యాప్తం' అంటే నాశనము చేయజాలనిది, అని అర్థం చెప్పుకో. ఈ మాటు చూడు 'భీష్మాభిరక్షితం అస్మాకం బలం' అనగా భీష్మునిచే రక్షింపబడిన మన సైన్యమును, తత్ = ఆ పాండవ సైన్యము, అపర్యాప్తం = నాశనము చేయజాలనిది, భీమాభిరక్షితం ఏతేషాం బలం = భీముని చే రక్షింపబడిన పాండవ సైన్యమును, ఇదం = యీ మనసైన్యము పర్యాప్తం = నాశనము చేయచాలినది అని చెపితే చక్కగా సరిపోతుంది. పో.

శిష్యుడు:- గురువుగారూ! పాండవ సైన్యాన్ని ఒకసారి పరోక్షంలోనున్నట్లు 'తత్' అని, ఒకసారి అపరోక్షములోనున్నట్లు 'ఏతేషాంబలం' అని చెప్పవచ్చునా అండి. అదీగాక- పాండవ సైన్యాన్ని తత్ అనడానికి అదిదుర్యోధనుడికి పరోక్షంకాదే. ఏమంటే- 'దృష్ట్వాతు పాండవానీకం,' 'పశ్యైతాం పాండు పుత్రాణాం,' 'ఏతేషాం బలం' అని యీ విధంగా ప్రత్యక్షముగా నున్నట్లు చెప్పాడుగదా ! పోనీయండి అది ఎల్లాఉన్నా స్వరసంగావచ్చే అర్థాన్ని విడిచిపెట్టి యిలా అర్థం చెప్పవచ్చునా అండి.

గురువు:- ఏమిటిరా! చెప్పినట్లు చదవక వేపుక తింటున్నావు. పో. చెప్పినట్లు వర్ణించు.

ఒక పెద్దలు:- అదేమిటండీ శాస్త్రులుగారూ- ఆ కుర్రాణ్ణి అల్లాగదిమేస్తారేం పాపం! ఆ భీముణ్ణి యిక్కడికి యీ భీష్మణ్ణి అక్కడికి తోసేసి పాఠభేదం కల్పించండి అన్నీ కుదురుతాయి. భీమాభి రక్షితం తద్బలం అస్మాకం బలంప్రతి అపర్యాప్తం. అంటే భీమునిచేరక్షింపబడే ఆ పాండవబలము మనబలమునుగూర్చి చాలదు.

భీష్మాభిరక్షితం ఇదంబలం ఏతషాం బలం ప్రతి పర్యాప్తం. అని సరిగా అతికినట్లుసరిపోతుంది.

మరియొక పెద్దలు:— అబ్బే, అందరూ లోకంలో చదివే పాఠాన్ని మార్చడం అంత సరసంగా లేదు. ఇంకా ఆ పాఠాన్ని అల్లాగే ఉంచి పాఠక్రమంకన్న అర్థక్రమం ప్రబలం గనుక ఇక్కడి భీష్మ పదాన్ని అక్కడికి అక్కడిభీమ పదాన్ని యిక్కడికీ అన్వయించడము గాని, ఇక్కడి 'అపర్యాప్తం తత్' అక్కడికి, అక్కడి 'పర్యాప్తం త్విదం' ఇక్కడికీ అన్వయించడం గాని చేయండి బాగుంటుంది. చక్కని అర్థం కుదరాలంటే దూరాన్వయం అంగీకరించాలి మరి.

ఇంకొక పండితులు:— సరే! బాగుంది! 'నీ ఎడం చెయ్యి తియ్యవయ్యా నా పుర్రచెయ్యి పెడతాను అన్నట్లుంది మీ యోజన. ఇంకా కావాలంటే ఒక్కొక్క పాదాన్ని రెండు వాక్యాల క్రింద విడగొట్టండి. ఎల్లాగంటారా- 'అపర్యాప్తం తత్' (అనగా ఆ పాండవుల సైన్యము అసమర్థమైనది) ఎందుకనగా - అస్మాకం బలం భీష్మాభిరక్షితం = మన బలమును సమర్థుడగు భీష్ముడు కాపాడు చున్నాడు గనుక. పర్యాప్తం త్విదం = మన బలము సమర్థమైనది. ఎందుకనగా- ఏతేషాం బలం భీమాభిరక్షితం = ఈ పాండవులబలము ఆయనకంటెదుర్బలుడగుట భీముని చే కాపాడ బడుచున్నది గనుక అంటే టక్కున సరిపోతుంది.

వేరొక పండితులు:- ఇదేం అన్వయమండీ ప్రతిజ్ఞకి ఆ హేతువు క్రమంగా కుదరాలా? అక్కర లేదా! అపర్యాప్తం తత్ - కుతః - భీమాభిరక్షితత్వాత్ - పర్యాప్తం త్విదం - కుతః - భీష్మాభిరక్షితత్వాత్ - అని పాండవబలము భీముని చే కాపాడబడుచున్నది గనుక అసమర్థమైనదనీ, మనబలము భీష్మునిచే కాపాడబడుచున్నది గనుక సమర్థమైనదని చెపితే స్వరసంగా ఉంటుంది గాని యిక్కడి హేతు వక్కడా అక్కడి హేతు విక్కడానా? ఏ బలాన్ని ఎవడు రక్షిస్తూఉంటే వాడు ప్రబలుడో దుర్బలుడో దానిసామర్థ్య అసామర్థ్యానికి కారణ మౌతాడుగాని వేరొకడెల్లాఅవుతాడు పోనీ యీ హేతువు నక్కడా ఆ హేతువు నిక్కడా అన్వయిస్తామంటే వెనుక మీరాక్షేపించిన దూరాన్వయ దోషం రానే వచ్చింది.

అందుకు నా మాటవిని మన రామానుజా చార్యుల్ని కూడా అడగండి. ఆయనేం చెపుతాడో ఏమయ్యా! కుదరక కొట్టుకు చస్తూవుంటే బెల్లంకొట్టినరాయిలాగ మాట్లాడవేం

రామానుజాచార్యులు:- (చిరునవ్వుతో) కానీయడి మీరు మహా పండితులు మీ ముందు నేనా చెప్పడం ఆంజనేయులు ముందా కుప్పిగంతులు, అయినా పెద్దలడిగారు తోచింది చెప్పడం ధర్మం. అయితే వినండి) అయ్యో! రామా! రాజబాటవిడచి దొంగలగుడిసెలో దూరతారేం పాపమయ్యా!

దుర్యోధనుడు స్వయముగా భీమునిచే రక్షింపబడే పాండవ సైన్యాన్ని భీష్మునిచే రక్షింపబడే తన సైన్యాన్ని చూచి తమర్ని గెలువడానికి పాండవబలం సరిపోతుందని వాళ్లని గెలవడానికి తన బలం సరిపోదని తనగురువు గారికి మనవి చేసుకొని దుఃఖిస్తున్నాడు. అందుకు అర్థం యిల్లా చెప్పాలి. తత్ ఆ కారణంవల్ల భీష్మాభిరక్షితం అస్మాకం బలం అప

ర్యాప్తం చాలకున్నది. భీమాభిరక్షిత ఇదం ఏతేషాం బలం పర్యాప్తం = చాలియున్నది అనిచెపితే సరిపోతుంది.

అందరూ కలిసి:- భేష్! ఆచార్యులుగారూ! అబద్ధాలికి అయ్యవార్లంగారే సరి. మొత్తం మీద అయ్యవార్లతనం కాపాడుకున్నావయ్యా! లెక్కపెట్టుకో ఎన్ని అబద్ధాలు సవరించాలో.

1. తత్ - బలం అని యీ రెండు పదాలకు విశేషణ విశేష్యభావం స్వరసంగా కనిపిస్తూఉంటే దాన్ని చెడగొట్టటం.
2. ఆ కారణంవల్ల అనడానికి ఇంతకుపూర్వం తన బలసామర్థ్యానికి పరబల అసామర్థ్యానికి కారణాలేమైనా చెపితేగదా.
3. భీష్మద్రోణాదులు అండగా వుండగా తనబలం దుర్బలం అని ఎల్లా అనుకుంటాడు.
4. ఎప్పుడు పట్టినా తనబల సామర్థ్యాన్నే దుర్యోధనుడు చెప్పడం రివాజు. అతడు పిరికిపంద కాదు ఏడనడానికి. ధృతరాష్ట్రునితో 'నభేతవ్యం మహారాజ నశోచ్యాభవతా వయం సమర్థాస్మ పరాజ్ జేతుం బలినస్సమరే విభో॥ అనిచెప్పలేదూ?
5. రెండవరోజుయుద్ధారంభములో ఇల్లాగే రాజులతో చెప్పాడు.

అపర్యాప్తం తదస్మాకం బలం పార్థాభిరక్షితం।
పర్యాప్తంత్విదమేతేషాంబలం పార్థివసత్తమాః॥

అక్కడ అర్థం ఎల్లాచెప్పారు. 'పార్థాభిరక్షితం తద్బలం అస్మాకం అపర్యాప్తం' అనేచెప్పాలిగాని 'అస్మాకం బలం' అనిచెపితే కుదురుతుందామరి. అల్లాగే యిక్కడకూడాను తెలిసిందా అయ్యవార్లంగారూ.

రామానుజాచార్యులు:- తెలియకేం మీ తెలివితక్కువ స్పష్టంగా తెలిసింది. ఈ ఆక్షేపణలేమయినా సారంగా ఉన్నాయా? మీపాండిత్యం ఎంత సారమైందో ఇవీ అల్లాగే వున్నాయి. ముందు నేనొక ప్రశ్న అడుగుతాను దానికి సమాధానం మీరందరు ఆలోచించి చెప్పండి:-

తనసేన 'భీష్మాభిరక్షితం' అని దానికి ప్రతికోటిగా పాండవసేన భీమాభిరక్షితం అన్నాడుగదా భీష్మునికి జోడీగా భీముని ఎందుకు వేశాడో కాస్త చెప్పండి శాస్త్రిలుగారూ? భీష్ముల్లాగ భీముడు సేనాపతా? కాదు. ధృష్టద్యుమ్నుడే సేనాపతి. భీష్మునితో సమానపౌరుషముకలవాడనా? కాదు - ఆమాట భీష్ముడే చెప్పాడు. 'శక్తోహం ధనుషైకేన నిహన్తుం సర్వపాండవాన్' అని. శత్రుబలానికి అధిపతిఅనా-కాదు. ఆ అధిపతి ధర్మరాజే. భీష్ముల్లాగ ఆ బలంలో ప్రధానుడనా-కాదు. అల్లాంటివాడు అర్జునుడే, మరెందుకు చెప్పినట్లో సెలవియ్యండి?

అందరును:- అదీ మీరే సెలవీయండి.

రామా:- అది ఎందుకంటే-తమలో ఒకణ్ణి అయినా మిగల్చకుండా దుంపనాశనం చేస్తానని ప్రతిజ్ఞచేసినవాడు భీముడు, అందుకుతగ్గ సాహసం, బలం అన్నీ వున్నాయికూడాను. పాండవుల్ని తలపువ్వు వాడకుండా కాపాడాలనే అభిమానముకలవాడు భీష్ముడు. అందుకు ఆయనకు పోటీగా యీయన్ని తగిలించాడు. కాబట్టిశత్రుభయం పూర్తిగా కనిపిస్తుంది, దుర్యోధనుడికి స్వబల పరబల సామర్థ్యాసామర్థ్యాలకి కారణం వెనుక చెప్పలేదన్నారే, కళ్ళు తెరచి గ్రంథం చూడండి.

తన బలంకంటె పాండవబలం నాలుగు అక్షౌహిణీలు తక్కువగదా వాళ్లసేనను చూచి 'మహతీం చమూం' అని ఎందుకు గుండె బాదుకున్నాడు ? ఇదిపరబలాన్ని వర్ణించడం కాదూ! 'తవశిష్యేణ ధీమతా' అని ప్రతినాయకుడైన ధృష్టద్యుమ్నుణ్ణి వర్ణించడము కాదూ! 'అత్రశూరా మహేష్వాసాః భీమార్జున సమాయుధి' 'సర్వఏవమహారథాః' అని వాళ్లంతా భీమార్జునులలాగే ఉన్నారనడం అందరూ మహారథులే అనడం షుమారు యిరవై మందిని పేర్లుపెట్టి వర్ణించడం ఇదంతా పరబలసామర్థ్యానికికారణంకాదూ! తనసేనన్నైనావర్ణించేడా సేనాపతినైనా వర్ణించాడా. ఏమీలేదు. పైగా తనసేనలో ప్రధానులు ఏడుగురిపేర్లు మాత్రమే చెప్పాడు. వాళ్లనైనా సవ్యంగాచెప్పాచ్చా. అమంగళంగా 'మదర్థే త్యక్తజీవితాః' అన్నాడు. ఏమిటండీ! శుభం పలకరా మంకెన్నా అంటే పెళ్లికూతురు ముండన్నాట్ట. వీటికన్నిటికేంగాని అయ్యా! 'తస్య సంజనయన్ హర్షం'అంటాడే సంతోషం పుట్టించవలసి వచ్చిందంటే అంతవరకు ఏం చేస్తున్నాడన్నమాటండి. అందుకే శ్రీభాష్యకారులు 'అంతర్విషణ్ణః అభవత్' అన్నారు. పైగాచూడండి-'సఘోషోధార్తరాష్ట్రానాం హృదయాని వ్యదారయత్' ఆ శంఖధ్వని దుర్యోధనాదులగుండెల్నే బద్దలుకొట్టిందట. దాని శిఖాగొయ్యా ఏం ఏమంటారు. తత్ అంటే అందువల్ల అనడం బాగుందంటారా? తత్ అని పాండవబలానికి విశేషణం చేయడానికి అదేమైనా వీడికి పరోక్షములోఉందా 'దృష్ట్వాతు, పశ్యైతాం ఏతేషాం' అని ఎదురుగా చూపిస్తూఉంటేను.

భీష్మద్రోణాదులు కాపాడుతూంటేమాత్రం వాళ్లెల్లా చచ్చిపోతారో ఆ ఉపాయం తను ఎరుగును కనుక పాండవులకి తెలుస్తే బ్రతకనిస్తారా అని భయం ఉండకూడదూ. 'నభేతవ్యం మహారాజ' అని చెప్పాడుకాడాఅంటే అప్పుడల్లా చెప్పొచ్చు. ఇప్పుడు దృఢంగా బంధించిన వ్యూహాన్ని, అనేక మహాభటుల్తో నిండిన శత్రుపక్షాన్ని చూచేటప్పటికి భయం, దుఃఖం పొర్లిపొంగనూవచ్చు. ఎరగడా ఏమి వాళ్ళబలాన్ని తన దుర్బాలాన్ని, గోగ్రహణం చూచాడుకాడా స్వగ్రహణం (గంధర్వులచే) చూచాడుకాడా అవేం మరుపువచ్చేఘట్టాలా? 'అకారా దీనినామాని అర్జున త్రస్తచేతసః' అన్నది యీమొగాడేగా మొదటి రోజున చెప్పినట్లే రెండవ రోజున చెప్పాలని రాజశాసనంఏమిటి? రెండవరోజున తన పక్షంలోనున్న రాజులికి తన ధైర్యము చూపించి ఓదార్చడానికి అల్లా చెప్పవచ్చు. దానికేం, ఇదంతా ఆలోచించే 'దృష్ట్వాతు' అన్నదగ్గిర 'తు' వేశాడు. వ్యాసుడు వెర్రివాడుకాడు ఏం ఏమంటారు? సరిపోయిందా?

అందరూకలసి :— శభాష్ - యీ నేర్పు మీకే యిచ్చాడయ్యా భగవంతుడు. ఎన్ని చదువుకుంటే ఏం ప్రయోజనం- ఆచార్యులుగారూ పెద్దలకి పదివేల వందనాలు. మాబాగా సమర్థించావయ్యా. పోయివస్తాం.



శ్రీరస్తు.

శ్రీహయవదనపరబ్రహ్మణే నమః - శ్రీమతే రామానుజాయ నమః.

సత్కథాకాలక్షేపము

శ్రీమాన్ కవిరత్న గుదిమెళ్ల రామానుజాచార్యులు. ముక్తిపల్లి అగ్రహారము.



ద్వితీయాధ్యాయము

సకలవిద్యావాహినులకు – జన్మశైలమై

"పునరపిజననం, పునరపిమరణం,

పునరపిజననీ జఠరేశయనం,"

అనురీతిగా నంతులేని సంసార మరుకాంతారమందు

నడచి నడచి పరిశ్రాంతులైనవారికి – విశ్రాంతి వృక్షమై.

నీవే దేవుడవు నేనే దేవుడను మనకన్న మరియొక దేవుఁడెందున్నాఁడని మాయావాదములతో

మనసుచెడగొట్టు కుమతుల మతమను కాళరాత్రికి –బాలసూర్యుఁడై.

వేదాంతవార్ధికి – పూర్ణచంద్రుఁడై,

విజయ ప్రకర్షతో, విశ్వవిఖ్యాతిగాంచిన, శ్రీయతిరాజులను మనము మరల మరియొక సారి మనసార స్మరించుకొందము.

పూర్వసముద్రమునకుఁ బశ్చిమదిక్కుగా మూఁడామడల దూరములో భూతపుర మను పుణ్యక్షేత్రమొకటున్నది. ఇది పూర్వము "అరుణారణ్య" మను పేరుగల పురాణ ప్రసిద్ధమైనస్థలము. ఒకనాడు శంకరుడు కైలాసమునదిగంబరుఁడై, నాట్యముచేయుచుండగా భూతములుచూచి నవ్వెనట,

అందులకాగ్రహించి శివుడు, మీరధోలోకమున బడియుండుడని శాపమిచ్చెను. అప్పుడాభూతములు శాపశాంతికై "అరుణారణ్య" క్షేత్రమందు పెక్కు సంవత్సరములు తపముచేయగా శ్రీమన్నారాయణుడు ప్రత్యక్షమై మీకు శివానుగ్రహము కలుగును పొండని పలికి — నేనిచ్చోట నివసింప బోవుచున్నాను, మీరీ క్షేత్రమును బురముగామార్చి నాకొక దేవాలయమును నిర్మింపుడని యాన తీయగా వెంటనే భూతములట్లు గావించెను. అందులకే దీనికి భూతపురమని పేరువచ్చినది.

ఇదియే ప్రస్తుతము మదరాసునగరమునకు ఇరువదినాల్గుమైళ్లదూరములోనున్న శ్రీపెరుంబూదూరను పుణ్యదేశము. ఇచ్చట భావికాలములోఁ బర్యంక భూషుడగు శేషుడు ప్రభవించునని, భావించి భక్తవాత్సల్యముతో భగవంతుడు భార్యాసమేతుడై శ్రీకేశవస్వామిపేరుతో ముందుగనే భూతపురమున కాపురము పెట్టెను.

ఆ భూతపురిలో భూదేవి కటాక్షము పూర్తిగయున్నది. భూదేవియందు గలసవతి మచ్చరముతో శ్రీదేవి చేసెడు చిద్విలాసము చిత్రాతిచిత్రముగా నున్నది. భూనాయకులను మించిరి ధననాయకులు.

అత్తయందుగల ఈర్ష్యచే అడుగుపెట్టినది శారద—ఎచ్చట జూచినను శారదా చరణ శింజానమంజు మంజీరఝుళం ఝుళారావములే వినవచ్చెను. ధననాయకులను మించిరి విద్యానాయకులు ఇట్లు శ్రీభూ శారదల దివ్య కటాక్ష సంపదచే భూతపురమునఁ పాడిపంటలు, భోగ భాగ్యములు, సిరిసంపదలు, భక్తిశ్రద్ధలు, దాన ధర్మములు, జ్ఞానానుష్ఠానములు, విద్యాబుద్ధులు విశేషముగా బెరిగెను.

అందు బ్రాహ్మణులు ఆదిలో వేదమునభ్యసించిరి వేదములోనేమున్నది మేదః ఛేదమే గదా! యని తార్కికులైరి.

తర్కములో నేమున్నది—లింగపరామర్శ—వ్యభిచార విచారము, కుండ, గుడ్డ, కట్టె, కపాలము, ఇవియేగదా! యని వైయాకరణులైరి.

వ్యాకరణములో నేమున్నది. ఎంత ధాతువృష్ఠి యున్నను కళత్రము నపుంసకమే గదా యని విరక్తిఁజెంది వేదాంతులైరి.

వేదాంతులైనప్పటినుండి విషయచర్చ. అర్థవిచార మారంభమైనది దానితో విసుగెత్తిపోయినది-తత్త్వము తెలలేదు.

"శాస్త్రజ్ఞానం బహుక్లేశం బుద్ధేశ్చలన కారణం"—అనియు
"అనంత శాస్త్రం బహువేదితవ్యం—అనియు
అల్పశ్చ కాలో బహవశ్చవిఘ్నాః" అనియు.

"ఉపదేశాత్ హరింబుధ్వా" - బాగుపడుటే పురుషార్థమనుకొని, యోజించి, పంచసంస్కారసంపన్నులై, మంత్ర మంత్రార్థ మాధుర్యమును మనసారననుభవించి, ముముక్షువులై, భక్తిప్రపన్నులై, జ్ఞానానుష్ఠానములు గల సదాచార్యులై, పరమ భాగవతోత్తములై, తుదకుశ్రీవైష్ణవశ్రీగలవారైయుండిరి.

జన్మపరంపరనువలె శాస్త్రపరంపరను వీరుచవిచూచిరి. వీరువేదమును సుస్వరముగా విను పింపగలరు. తర్క-వాదములో "కోవాచక్షురుదంచయేత్తని" వాదింతురు. వ్యాకరణశాస్త్రములో - గురుకులక్లిష్టులు. మీమాంసాభిలాషయున్న మెతుకేముట్టరు. అచ్చటున్నకవులురససిద్ధులు, ఆంతర తమస్సును బోగొట్టగలరు. - కేవలము బాహ్యాంధకారమును నిర్మూలించువాడు కపియేగదాయని వెక్కిరింతురు. మరియు గాయకులు, పౌరాణికులును, జ్యోతిష్కులు, ఐతిహాసికులు. పెక్కురుగలరు. దివ్యప్రబంధముల దివ్యగానములో నాభూతపురి దివ్యదేశమై దశ దిశలం దేజరిల్లినది.

ఇట్లుండగా - ఆ భూతపురిలో శ్రీకేశవయజ్వాయను ఒక శ్రీవైష్ణవస్వామియుండెను. ఆయ నది హారీతగోత్రము. ఇంటిపేరు ఆసూరివారు. ఆయనభార్య కాంతిమతి, ఆయన మంచి ప్రాజ్ఞుడు. బాగుగాం చదువుకొన్నాడు. వేద వేదార్థములను విశదీకరింపగలడు. సర్వ శాస్త్రముల సారమును జక్కగా గ్రహించినాడు. సకాలములో స్నాన సంధ్యాదినిష్ఠలు జరుపుకొనును, ఆడువారితోనైన అబద్ధమాడడు. ధర్మములోనున్న సామాన్యవిశేషములను గుర్తించగలడు. కంటికి గనిపించినదెల్లం కావలెనని కాంక్షింపడు. కోపములేదు-అసూయ యెట్లుండునో తెలియదు. దిన దినము దేవతలను, ద్విజులను, గురువులను పూజించుచుండును, ద్వాదశీవ్రతనిష్ఠుడు. స్థిరమైనబుద్ధిగలవాడు. మితముగా మాటాడును, మితముగాసాపడును. ఆయన ఒక శుచిగల శ్రీమంతుడు. ఒకపుణ్యారాశి. అహర్నిశము హరి హరీ యనిధ్యానించుచుండును. ఆ భార్యాభర్తలిరువురు బహుకాలము ప్రకృతిధర్మములోనే యుండిరి. కాని వారికి సంతానము కలుగలేదు. సంతానములేకున్న సంతాపమేగదా! సంతాన చింతతో పాపమా సతీపతులిరువురు సదమద మగుచుండిరి. సుతులు లేనివారికి గతులు లేవని విచారించిరి. పున్నామనరకమును పుత్రుడేగదా దాటించును. కుమారుడు లేకున్న పుట్టియేమి గిట్టియేమి; యని కుందసాగిరి.

ఇప్పుడు ముద్దుపెట్టుకొన్న పుత్రుడేగదా రేపు మొద్దులెత్తును! ఎందుకీ కాళ్లబందాలు - ఎందుకీ ఉరిత్రాళ్లు - బిడ్డలజంజాటమువద్దు బాబో! యని ఒకడనును, ఎవరిరుచివారిది. అందులకే "భిన్నరుచిర్హిలోకః" భూతపురములో ఆ పుణ్యదంపతులు పుత్రార్థమై మ్రొక్కని దేవుడు లేడు.- పుట్టలోనున్న భోగిరాజైన పుత్రుడుగాబుట్టిన జాలునని పుట్ట పుట్టకు మ్రొక్కిరి. చూచినవారు వీరు పుత్రార్థులుగాని మోక్షార్థులుకారనిరి. నిజమే ఇహము జూచుకొని గదా పరమునకు బ్రాకులాడుట భుక్తి కలిగినకదా ముక్తి దొరుకుట. ఇంతలో నొకనాడు చంద్రగ్రహణము వచ్చినది. చంద్రోపరాగ సమయములో సముద్రస్నానముచేసి స్వామిని ప్రార్థించినచో సంతానము కలుగునని సంబరపడిరి.

వశిష్ఠుడంత మహాతపస్వి వంశపరంపరా పురోహితుడుగా నున్నను- సుమంత్రుడంతటి దీర్ఘదర్శి మంత్రిగానున్నను. కరతలామలకముగా కాలత్రయవర్తమానమును గటాక్షింపగల మహర్షులు పరిసరమం దెందరున్నను - దశరథుడంతటి మహారాజునకు పుత్రకామేష్టివలన గాని పుత్రులు కలుగలేదు. అప్రాకృతదివ్యతేజస్సు అపత్యరూపముగా అవతరించవలెనన్నచో నెవరైన నిన్నిశ్రమలు పడవలసినదే.

ఆనాటి చంద్రగ్రహణ సమయములో స్నానమాడుటకై సముద్రమునకు సతీపతులు బయలుదేరిరి. సముద్రములో స్నానమాడిరి, జపముచేసిరి, దాన ధర్మములు చేసిరి, పిదప కైరవిణిలో గూడ స్నానమాడిరి. పార్థసారథిని సేవించి ప్రణామపూర్వకముగా పుత్రభిక్ష పెట్టుమని ప్రార్థించిరి. బిడ్డలులేకున్న పితృదేవతలు విలపింతురనిరి. ఏడాది శోకసారిద్యైన నిన్ని నీళ్లిచ్చెడువారు లేకున్న నింకేమిగతియని ఏడ్చిరి. పుత్రభిక్ష పెట్టకున్న నీకుబోమని మొండుపట్టు పట్టిరి. పుత్ర కాంక్షతో పుత్రకామేష్టినిగూడ జేసిరి. పుత్రకామేష్టికి పార్థసారథి ముదమొందినాడు. ఒకనాడు వాత్సల్యశరధియగు పార్థసారథి వారిస్వప్నములో సాక్షాత్కరించి సంతానభిక్ష పెట్టినాడు.

కాంతిమతి కేశవార్యుల కలలు నిజమైనవి. స్వామి స్వాప్నిక వరప్రదానముతో వారు బ్రహ్మానంద భరితులై భూతపురికి దిరిగివచ్చిరి. కొన్నినాళ్ళకు గాంతిమతికి గర్భచిహ్నములు కానిపించినవి. స్వప్నము సత్యమనుట కింతకన్న సాక్ష్య మింకేమిగావలయును. గర్భములో జగదాధారుడగు శేషుడు కదలుచున్నందున కాంతిమతి సర్వాత్మనా కాంతిమతియయ్యెను.

ఇంతలో వసంతఋతువువచ్చినది వసంతశోభలో ప్రకృతికి వైభవము వచ్చినది. స్వామి పూజకు తిరుత్తుళాయితో బాటు మల్లెపూలుకూడా వచ్చినవి. పంభోధిక గోష్ఠికి - దధ్యోదన ప్రసాదములో మామిడిముక్కలు కనుపించినవి. చందనగోష్ఠి యెంతజరిపినను స్వేదములు వద్దనుటలేదు. చిరుచెమటలకు చేతిలో తాటియాకు వీవనలు కావలసివచ్చినవి. కొబ్బరిబోండాలు గుత్తులు గుత్తులై కోరిక లూరింపసాగినవి పరిణామరమణీయములైన వాసరములు వచ్చినవి.

అది పింగళినామ సంవత్సర వైశాఖ శుద్ధ పంచమీ గురువారము మధ్యాహ్నసమయము కర్కాటకలగ్నము ఆర్ద్రానక్షత్రము అనగా ఇప్పటికి 930 సంవత్సరాలనాటిమాట (క్రీ శ 1017) ఇట్టి పరమవిలక్షణమైన శుభముహూర్తమున -

కౌసల్యయందు - రామునివలె. దేవకి యందు - శ్రీకృష్ణునివలె.

అదితియందు - వామనునివలె. రోహిణియందు - బలరామునివలె.

కాంతిమతియందు - శేషుడు దివ్యతేజస్సంపన్నుడై కుమారుడుగా అవతరించెను.

వెంటనే.- శ్రీరంగములో గంటమ్రోగెను. — కుముతులమదిలో మంటరేగెను.

అప్రాకృత దివ్యతేజస్సుతో నవతరించిన కుమారునిజూచి కాంతిమతి అత్యాశ్చర్యముతో ఉత్ఫుల్లనయనయై అంతులేని ఆనంద మనుభవించెను. కుమారుడు ఉదయభాస్కరుని వలె నున్నాడు. కేశవసూరి కుమారుని జూచి ధన్యోస్మి అనుకున్నాడు. బ్రాహ్మణులకు గోభూ హిరణ్యాదానములు చేసెను. ఇంటింటికి చెరుకుముక్కలు పంపెను. శ్రీరామజననముచే అయోధ్య, శ్రీకృష్ణ జననముచే మధుర విశ్వవిఖ్యాతి వహించినట్లు కాంతిమతి కుమార జననముతో భూతపురి పుణ్యదేశమయ్యెను. కాంతిమతికి కుమారుడు కలిగినాడని భూతపురిలో ప్రజలెల్ల సంతోషముతో తైలాభ్యంగన స్నానములు, గంధచూర్ణోత్సవములు గావించిరి. వెంటనే శ్రీకేశవసూరి తన బావమరది యగు శ్రీశైల పూర్ణులు తిరుమలలోనుండగా వారికీ వర్తమానము తెలియ బరచెను. తనకు భాగినేయుడు లభించెననువార్త విని శ్రీశైల పూర్ణులు చిత్తములో జెప్పరానంత సంతోషముచిందులాడ హుటాహుటిగా

తిరుమలనుండి శ్రీ పెరుంబూదూరునకు విచ్చేసెను. వచ్చి మేనల్లుని బారజూచెను. మీనమేషములు లెక్కించెను. మీదివృత్తాంతము గ్రహించెను. చెల్లెలుచేసిన పూజ ఫలించినదనుకొనెను. "కౌసల్యా శుశుభే తేన పుత్రేణామిత తేజసా" అన్నట్లుగా ఈ కుమారునిచే కాంతిమతికాంతివహించెననుకొనెను, ఇతడు సామాన్యుడు కాడు ఇదేదో యొక యమానుషమైన దివ్య తేజము. ఈ తేజమేదియో గాదు మన శఠగోపమునికి సాక్షాత్కరించిన దీ తేజమే. "కండోంకండోం" అని కలవరించినది వీనిని గురించియే, ఆహా! ఎన్నాళ్ల కెన్నాళ్లకీ తేజస్సు సాక్షాత్కరించినది. భవిష్యత్తులో నొకమహాపురుషుడు ప్రభవించును. వాని ప్రభావముచే గలిపురుషుడు కాలికి బుద్ధిచెప్పును. అతడు జగదాచార్యుడు విశిష్టాద్వైత సిద్ధాంతమును విశ్వవిఖ్యాతి కెక్కించును. వేలకొలదిబద్ధులను విష్ణుభక్తులుగ మార్చును ఎవరాతడు? అదుగో! ఆ మహాత్ముడే ఆహా! ఏమి శ్రీవైష్ణవ శ్రీ వైలక్షణ్యము. ఆ ముద్దుమొగము – ఆ క్రెంజిగురుమోవి– ఆ దయారసమొలుకు కన్నులు– ఆ నిద్దపుచెక్కులు– ఆ పసుపునిగ్గులు దేలెడు మేను– ఆ తెల్లని యజ్ఞోపవీతము– ఆ చిన్నినగ– ఆ కాషాయము– ఆ త్రిదండము– ఆ ఊర్ధ్వపుండ్రము అదిగో వానివెంట భాగవతగోష్ఠి– "పొలిఘ పొలిఘ" యని శఠారి శాంతిపాఠము పాడినది వీని కొరకేగదా. భక్తామృతమై, విశ్వజనానుమోదమైన శఠగోపవాఙ్మయ మసత్యమౌనా?.

నాయనా! భోగిరాజా! మోక్షాధికారముద్రతో భూమిపై నవతరించితివా! తిరువాయిమొళ్ళి నీ దివ్యావతారమును దెలుపకున్న మాకేమి తెలియును. నీ వవతరించి నిత్యవిభూతికి నిచ్చెనలు వేయింతువనియు, నీ పదాశ్రితులు, తృణీకృత విరించాది నిరంకుశ విభూతులు కాగలరనియు నీ యవతారరహస్యము నే నాడో కరతలామలకముగా గని శఠారాతి కలికిసందేశమిచ్చెను. ఏ స్వరూపమును భావనాదృష్టిలోభావించి వకుళాభరణయోగి కండోం కండోం పొలిఘ పొలిఘ యని పరమానంద మొందెనో ఆస్వరూపచ్ఛాయ నీ నాడు వీక్షించుభాగ్యము కలిగినది. ఎంత యదృష్టము.

ఆదిలో జగదాధారుడవైన శేషుడవు, తదను సుమిత్రానందన వేషుడవు.
తదుపరి ధృతహాలముసల విశేషుడవు, తదనంతర ముఖితోషిత భాషుడవు.

భాష్యరచనచే భాషాదేవిని తోషింపజేయనున్నావు. అని నిర్నిమేషదృష్టితో, కాంతిమతీ కుమారుని కన్నారగాంచుచు కన్నులనిండ నీరు స్రవించుచుండ తన్మయుడై, తదేక ధ్యానముతో స్వరములో గాద్గదికము కనుపించుచుండగా శరీర మాపాదతలమస్తకము పులకింపగా నాశిరస్కుడై మనస్సులో నేమేమియో భావించుచున్న శ్రీశైల పూర్ణుని జూచి కాంతిమతి యాశ్చర్యముతో అన్నా! ఏమిట్లుంటివనెను. ఆ మాటతో శ్రీశైలపూర్ణులు బాహ్యస్మృతి గలవారై కన్నీరు దుడుచుకొనుచు చెల్లెలా కాంతిమతీ! నీవు ధన్యాత్మురాలవమ్మ! నీ జన్మతరించినది. నీ పూజపండినది. నీ తపముసిద్ధించినది. విశేషించి నీ కిప్పుడేమియు వివరింపలేను గాని నీకడుపున నొక మహాభోగి పుట్టినాడమ్మా ఇతడు సాక్షాత్తు కుండలియే. బ్రతికి బట్టగట్టినచో భాష్యము వ్రాయగలడు చూడుమా రెండుచేతు లెట్లుకలుపుచున్నాడో దాసోహ మనుచున్నాడు. ఇతనితత్వము తప్పక శేషత్వమేనమ్మా ఈ కన్ను చెవిదాకయున్నది. నీకుమారుడు కంటితోనే వినగలడు ఇతడు బగబట్టినచో ప్రతివాదులను బ్రతుకనీయడు ఏమైనను నీ కుమారుని నడక చాలగూఢము. విమతులు కనిపించినచో విషము గ్రక్కును. తలమీద విష్ణుపాదములున్న ట్లున్నవితల్లీ తప్పక నీతనయుడు విష్ణుభక్తుడే! ఇతడు గతజన్మలో విష్ణు

వును వివిధరీతుల సేవఁజేసి శేషత్వమును స్థిరబరచుకొన్న శ్రీమంతుడు అని చెప్పుచుండగా కాంతిమతీదేవి అత్యాశ్చర్యముతో అన్నా! నీవనుచున్నదేమో నాకుఁదెలియుట లేదనెను.

అమ్మా! ఇది నీకిప్పుడు తెలియదులే: నిజము నిలకడమీద నీకే తెలియును. ఇది నీ కర్మమగు భాషకాదమ్మలెమ్మని వెళ్లిపోయెను. పండ్రెండవనాడు పరమ విలక్షణముగా బారసాల జరిగెను. బంధువులు పెక్కురు వచ్చిరి పిల్లవానికి తిరునామకరణము శ్రీశైలపూర్ణులచేజేయింప తల్లిదండ్రులు నిర్ణయించుకొనిరి, బిడ్డకు పేరుపెట్టుమని శ్రీశైలపూర్ణులను బిలచిరి, ధన్యోస్మి యనుకొని శ్రీశైలపూర్ణులు శిశువునకు క్షీరముద్రలుగా శంఖచక్రాంకణములుచేసెను. పేరుపెట్టెను ఏమని:–

"రా మా ను జ" యని–

"రామానుజ" ఇదియేమి పేరని కాంతిమతి కన్నప్పగించెను. ఏమమ్మా అట్లుసూచెదవు? నీకుమారునకు రామానుజనామము రమణీయముగా లేదా! "రామానుజ" అనగా ఏమనుచుంటివి? ఈ పేరు విన్నచో పాషండులు పరుగులెత్తుదురు. బౌద్ధులగుండెలు బ్రద్దలగును చార్వాకులుసర్వాక్షులగుదురు. మాయావాదులు మాయమగుదురు. జైనులు జారుకొందురు. నాస్తికులాస్తికులౌదురు,

ఆ రామానుజుడు (లక్ష్మణుడు)–అనంతావతారమైన	మీరామానుజుడు–అనంతావతారమే
ఆ రామానుజునకు – శేషత్వమున్న	మీరామానుజునకు – శేషత్వమున్నది
ఆ రామానుజుడు – భాష్యకర్తయైన (మహాభాష్యము)	
మీరామానుజుడు – భాష్యకర్తయే (శ్రీభాష్యము)	
ఆ రామానుజుడు (కృష్ణుడు) –ఆచార్యుడైన	మీరామానుజుడు – ఆచార్యుడే
ఆ రామానుజుడు – గీతచెప్పిన	మీరామానుజుడు – గీతార్థముచెప్పును
ఆరామానుజునకు – అర్జునుడేశిష్యుడైన	మీరామానుజునకు – అందఱుశిష్యులే
ఆ రామానుజుడు – మోక్షాధికారియైన	మీరామానుజుడు – మోక్షాధికారియే
ఆ రామానుజుడు – యామునతీర్థావగాహియైన	మీరామానుజుడు– యామునతీర్థావగాహియే
ఆ రామానుజుడు – సాధుబృందావనచరుడైన	మీరామానుజుడు – సాధుబృందావనచరుడే
ఆ రామానుజుడు – సత్యభామాసమేతుడైన	మీరామానుజుడు – సత్యభామాసమేతుడే
ఆ రామానుజుడు – నరకధ్వంసియైన	మీరామానుజుడు – నరకధ్వంసియే
ఆ రామానుజుడు – అఘారియైన	మీరామానుజుడు – అఘారియే
ఆ రామానుజుడు – యశోదయాయుక్తుడైన	మీరామానుజుడు – యశోదయాయుక్తుడే
ఆ రామానుజుడు – లీలామానుషవిగ్రహుడైన	మీరామానుజుడు – లీలామానుషవిగ్రహుడే
ఆరామానుజుడు – యోగీశ్వరుడైన	మీరామానుజుడు – యోగీశ్వరుడే
ఆ రామానుజుడు – విశ్వంభరుడైన	మీరామానుజుడు – విశ్వంభరుడే
ఆ రామానుజుడు – యాదవరక్షకుడైన	మీరామానుజుడు – యాదవరక్షకుడే
ఆ రామానుజుడు – మంత్రరాజప్రకాశకుడైన	మీరామానుజుడు – మంత్రరాజప్రకాశకుడే
ఆ రామానుజుడు – సాక్షాత్తుహరియైన	మీరామానుజుడు – సాక్షాత్తుహరియే

ఇతడు భాగినేయుడగుట నాభాగ్యమని చెప్పి యూరకుండెను.

"తిరుప్పావు"

ఆంధ్రానువాదము

శ్రీమాన్ ఉ. వే. న. చ. నరసింహాచార్యుల అయ్యవార్లంగారు, పెన్నాడ అగ్రహారము.

ఆండాళ్ ప్రసాదించిన తిరుప్పావై ఆంధ్రానువాదము

తనియన్ - శ్లో॥ నీళాతుంగ

శా॥ హేలంగొప్పున బూలదాల్చి మునుదానివ్వంగ నాసక్తుడై
నీళాతుంగకు చాద్రితీరములనే నిద్రించు చున్నట్టి గో
పాలుం గృష్ణుని నిద్రలేపి హరిగో భాషించి పారమ్యముల్
లీలం బల్కిని బొందుగోద నొకచేరీతిన్ భజింతున్మదిన్.

అన్నవయల్:— చం॥ అనయుంబంచలు సంచరించు పొలమందావిల్లి బుత్తూరిలో
జననంబందుచు భక్తి రంగపతిపై సల్పెందిరుప్పావు నా
ఘన సద్గ్రంథము పాడి పూలశిగవేగందాల్చి యర్పించి దా
ననుసంధింపుడి యట్టిగోదయను నయ్యాండాళ్ మహాదేవినిన్.

శూడికొడుత్త:— ఉ॥ శ్రీవిభుడైన శేషగిరి శేఖరుదేవిగనిన్ను గూర్పుమం
చీవునుకాముబాడవొకో యిట్టులె మేము కృతార్థులౌనటుల్
కావుము గోదహస్తముల కంకణముల్ ధరియించి శ్రీ తిరు
ప్పావు నొసంగు సత్కనకవల్లి మముం భవదీయదాసులన్.

మార్గళిత్తింగళ్:— ఉ॥ నేరుగ మార్గశీర్షమున నిర్మలపూర్ణిమస్నానమాడుచో
వారిదనీలదేహుడును పద్మదలాక్షుడు నందసూనుడిం
పారుయశోదబాలుడగు నా యదుసింహము స్వీయసత్కృపన్
కోరికలెల్ల గూర్పడొకో కూర్పడె ముక్తిని యెల్లవారికో
వారిజనేత్రలార యెడబాయక రండిక నీరమాడగన్

వైయత్తు:— చం॥ నెరపుదుమమ్మ సువ్రతము నేర్పరులార వినుండు మాస్థితిన్
వరుసగస్నానముల్ సలిపి పద్మదళాక్షునిపాడి యాడుచున్
సరవిత్యజింతు మంజనము చందనమున్ సుమమాలలన్నియున్
పెరుగును పాలు నేయియును వీడుదుమమ్మరో సత్యమాడుచున్
త్వరగను దానధర్మముల దన్పుచునుందుము సర్వజీవులన్.

ఓంగివులకళంద:— చం॥ హరి తిరునామముం దలచియందరముఞ్ వ్రతమాచరించుచో
కురియును వానగొప్పగను కోరికమీరఫలించు సస్యముల్
కొరతలులేక నావులును కుండలనించును పాలతోడ స
త్వరముగ నెల్లసౌఖ్యములు వర్ధిలు కృష్ణుని పూర్ణసత్కృపన్.

ఆళిమళక్కణ్ణా:— చం॥ హరిసమవర్ష్మముంగొనుచు నబ్ధినునుంగుచు తత్కరంబులన్
వరలెడు శంఖచక్రముల భాతినిగర్జనలన్ నహించుచున్
మెరయుచు శౌరి శార్ఙ్గమరిమీదనుజిమ్ము శరాలరీతిగా
కురియగరాదె వర్షమును కోరికమీరగ వానదేవుడా.

మాయనై:— చం॥ వర యమునా నివాసి యయి నెల్లనృపేశ్ నడిగొల్లపల్లెలో
పరగయశోదగర్భమును బాసిలజేయ జనించు కృష్ణునిన్
సరగునస్నానమాడుకొని సన్నిధికేగుచు పూజసల్పుచున్
చరణములన్ సుమంబులిడి సన్నుతిసేయుచు బుద్ధినిల్పుచో
దొరగక నిప్పునంబడినదూదివలె న్మనమాపకుండునే.

పుళ్లుంశిలుంబినకాణ్:— చం॥ సరగునకూసె పక్షులును సన్నిధిశంఖరవంబు వీనులన్
జొరదొకొ పూతనం దునిమిచోప్పడ నాశకటంబు గూల్చి సా
గరమున యోగనిద్రగొను కంజదలాక్షుని యోగిపుంగవుల్
హరి హరి యంచు బాడరొకొ యాధ్వని నీ చెవినంట లేదొకో
నెరిమది మాకు చల్లబడె నెచ్చెలినీవును నిద్రవీడుమా.

కీశుకీశు:— చం॥ కిలకిలమంచు పక్షులును కేకలువెట్టుచు కూయుచుండినన్
గలగలయంచుగోపికలు కవ్వములతో దధిజల్కుచుండినన్
కలకలమంచు మేమునిట కంజదలాక్షుని బాడుచుండినన్
తలుపునుదీయకన్ తెలివితక్కువ చానరో నిద్రగొంటివా.

కీళ్వానం:— చం॥ తెలతెలవారె గేదెలును తిర్గుచునున్నవి మేతమేయుచున్
పొలతులగూడినిన్ బిలువ పొందుగ జేరుచు నీదువాకిటన్
నిలిచితిమమ్మ యందరము నేర్పున బాడుచు సేవజేయుచో
బలియగు కృష్ణమూర్తి మన బాధలదీర్పడె యాదరింపడే
తలుపునుదీయకిప్పటికి తన్విరో నిద్దురబోవుచుంటివా.

తూమణిమాడత్తు:— చం॥ సదనమునందు దీపములు చక్కఁగ వెల్గఁగ ధూపమంతటన్
మదికినిహాయిగూరుపగ మంచమునందున బవ్వళించునో
వదినరో తల్పుదీయుమిక ప్రక్కనెయుండెడి యత్తగార చి
న్నది పవళింపనీకయిన న్యాయముగాదొకో నిద్రలేపగా
పదములబాడినం జెవుడ ప్రజ్ఞదొరంగినదా చలింపదే

నోత్తు :— చం॥ తలుపును మూసికొన్న నికతన్విరో మాటకునైన నోచమే
బలియగు రాముచేత మును ప్రాణముబాసిన కుంభకర్ణుడున్
బలమగు నిద్ర నీకిడెనె బాగుగనున్నది యిప్పుడైననున్
తలుపునుదీయుమా వడిగ తంద్రనువీడి చరింపుమా చెలీ,

కత్తుక్కఱవై :— ఉ॥ పన్నుగ గోవులంబిదుక బాహుబలంబుననొప్పి యొప్పుగా
వన్నెయు వాసియుంగలుగు వల్లవవంశమునందు బుట్టుచున్
సన్నుతబర్హి నింగెలుచు చక్కనిచానరో సన్నితంబినీ
చిన్నలు పెద్దలందరును చేరుచువాకిట పాడుచుండగా
కన్నెరో యెట్లుమూతవడె కన్నులు నీకును తల్పుతీయకన్.

కనత్తిళంగన్నెరుమై:— ఉ॥ కారుటిబర్రెపాలొలుక కర్దమమయ్యెను ముంగిలంతయున్
చేరిరి నెత్తిపైహిమము చింపుచునున్నను నీదువాకిటన్
వారకరామనామముల బాడుచు వేగము కన్నెలెల్లరున్
ఊరదియంతమేల్కొనిన నోపికనిద్దుర మానవే చెలీ,

పుళ్ళిన్వాయ్ కీండానై :— చం॥ హరిసుగుణంబులం దలచి యందరుగూడను పాడియాడుచున్
తరుణులు నిర్ణయస్థలముదాపున చేరిరి యిప్పుడే వెసన్
గురువును నస్తమించెవడి కోమలి శుక్రుడుపైకివచ్చెనన్
సరసిజనేత్రలంగలిసి స్నానముసేయక నిద్రగొంటివా

ఉంగళ్ :— చం॥ ఉదుగకనీదు బావికడనుత్పలముల్ ముకుళించెకంటివే
తడయక దేవతార్చనకు తాపసులందరు నేగిరప్పుడే
వడిగను నిద్రలేపుదనటు ప్రజ్ఞలుగొట్టుచు పండుకొంటివా
బిడియము లేనిదానయిక వేగమునిద్రను మేలుకోగదే.

ఎల్లేయిళంగిళియే:— చం॥ చిలుకలకొల్కి లేవవు విచిత్రము, యింకను నిద్రగొందువా,
పిలువకుడమ్మయారకను వేగమువచ్చుచునున్నదాననో
కలికియెరుంగ మొక్కొనిను, గాంచనె నేనును మీపరిస్థితిన్
పలుకులకేమి యందరును వచ్చిరె, వచ్చిరి యెంచిచూడుమా
జలజదళాక్షుబాడుటకు శయ్యనువీడుము చాలు చాలికన్.

నాయకనాయ్‌నిన్న:— విం॥ పలికెనురమ్మటంచు హరి వాద్యమునిత్తునటంచు నిన్ననే
పొలతులమయ్య గొల్లెపలెబుట్టినవారము సుప్రభాతముఁ
జలజదలాక్షుఁగూర్చి వడిసల్పగవచ్చితిమయ్య నీవునున్
తలపడకడ్డుసెప్పకను తల్పునుదీయుముద్వారపాలకా.

అంబరమే:— ఉ॥ కోరినవారికన్నియును గూర్చునుదారుడనంద మేలుకో
నారులకెల్ల మాళిమణి నావిలసిల్లు యశోద మేలుకో
నేరుగలోకముల్ గొలుచు నీరజపాదుడ నిద్రమేలుకో
మీరుచు పైడిపాదములమెట్టెను నో బలదేవ మేలుకో
చేరితిమయ్య మీకడకు చెచ్చెర నెట్టులనుగ్రహింతురో.

ఉందుమదకళిత్తన్:— చం॥ కరమున బంతినింగొని సుగంధమునించెడు కొప్పుదానవే
మొరసెడునందగోపునికి ముద్దులకోడల కూసెకోయిలల్
తరుణిరో నీళ నీవిభుని దాపున జేరితిమమ్మపాడగా
కరమునకంకణంబులును ఘల్లనునట్టుల తల్పుదీయుమా.

కుత్తువిళక్కేరియ:— చం॥ అగరువిధూపముం బరవనంతట దీపము వెల్గుచుండగా
మిగులమనోహరంబయిన మెత్తనిపాన్పున పవ్వళించుచున్
మగువకుచంబులన్వీడని మన్మథ మన్మథ పల్కవేమి నీ
మగనిత్యజింపనేరవొకొ మానిని నీళనిమేషమేనియుఁ
తగదిటులుంట నీకికను తల్లిరో మమ్ముల కంటజూడుమా.

ముప్పత్తు:— ఉ॥ పారుచునెల్లదేవతల బాధల దీర్పగలట్టి ధీరుడా
వైరుల సంహరింపగల బాహుబలాఢ్యుడ నిద్రమేలుకో
సారసనేత్ర హేమకలశ స్తని బింబఫలాధరోష్ఠిమా
కోరికదీర్చు నీమగని గూర్పుము లెమ్మ కటాక్షముంచుమా

ఏత్తుకలంగళ్:— ఉ॥ నేరుగ పెక్కుకుండలను నింపెడు క్షీరముగల్గునాల నే
మారకబిందునందుని కుమారుడ సర్వగుణప్రపూర్ణుడా
వైరులుభీతినొంది వడిత్వత్పదసన్నిధిజేరి మ్రొక్కెడు నో
రారనుతించు నట్టులగ నాశ్రయమొందితిమయ్య మేమునున్

అంగణ్:— ఉం॥ అందరురాజులున్ వశమునందుచు నీపదమాశ్రయించిన
ట్లిందరమేము నీసవిధమెట్టులో చేరితిమయ్య కాన నీ
సుందరమైన కన్గనను జూచినమా వ్యసనంబులన్నియున్
చిందరవందరై చనవె చెచ్చెర సూర్యహిమాంశునేత్రుడా.

హారి:— ఉ॥ కేసరి కొండవీడి తన కేసరముల్ విదిలించి నల్దెసల్
రోసముతోడ ధీరత నిరూఢిగ జూచుచు వచ్చునట్లుగా
వాసగృహంబువీడి యిటవచ్చి మనోహరమైన నీదు సిం
హాసనమందు గూర్చొనుచు నారయుమా మముకంట్లజూడుమా.

అన్నివ్వలగమళందాయ్:— ఉ॥ ఆతరిలోకముల్ గొలుచు నంఘ్రియుగంబుకు మంగళంబు వి
ఖ్యాతిగ దానవుం దునిమినట్టి యశస్సుకు మంగళంబగున్
చేతుల శైలమున్నిలుపు శ్రీపతి నీకగు మంగళంబు స
ర్వాతిగు రావణుం గెలిచినట్టి బలంబుకు మంగళంబు మే
మీ తరినిక్ భజించుటకు నియ్యెడ జేరితి మాదరింపవే.

ఒరుత్తిమగనాయ్:— చం॥ ఒక తెకు పుత్రుడై యుదయమొందుచు నా నడిరేయియందె వే
రొక తెను జేరి పెర్గుచును నొయ్యన కంసునిగుండె బల్లెమై
ప్రకట పరాక్రముండవయి వర్తిలు నీదరిమాకు లోపమే
సకలము నిత్తువంచెరిగి సన్నిధి జేరితిమయ్య కృష్ణుడా.

మాలే:— చం॥ తళతళలాడు శంఖమును తప్పకమంగళదీప మీవలెన్
పెళ పెళ మ్రోగు వాద్యమును వేగముగా ధ్వజ మీవలెన్ సుమా
అల నియమాంగముల్ గొలిని యందరు పెద్దలు కోరినట్టివే
వలయును మాకుకొత్తయొకొ పద్మదలాక్ష యనుగ్రహింపుమా.

కూడారై :— ఉ॥ అంగదకంకణంబులును నాపయికమ్మలు కర్ణపుష్పముల్
కంగునమ్రోగు నందియలు గజ్జెలుదాల్చుచు క్రొత్తచీరెలున్
పొంగలి నేయికారునటుపోసి భుజించెదమయ్య వేగమే
రంగని నిన్ను గూడుచును రమ్యముగా విహరింతు మాళ ను
ప్పొంగి బహూకృతిన్ వడిగ పొందుదు మేము జనుల్ నుతింపగన్.

కరవగల్.— చం॥ అరుగుచు నాలవెంబడిని యావనమందె భుజింతుమయ్య య
మెరుగని వెర్రిగొల్లలము యిచ్చట నీవుదయించుటంగదా
సరసిజనేత్ర నిన్నిటను స్వల్పపుమాటల బిల్చియుందు మం
తరమున కిన్కబూనకను తప్పక కోరికదీర్చుమా హరీ.

తిత్తుంశిరుకాశే:—

చం॥ దినమరుణోదయంబునను తీరిని గోపుర నిన్ను జేరి చ
క్కని భవదంఘ్రి పద్మముల గాంచుచు మంగళమూడుపాడుచు న్మొ
య్యన మము వీడగావలవదబ్జ విలోచన యింక మాదటన
చని ఫలమున్ లభించుకొని సాగెడివారము గాముకష్ణ మా
మనసున వేరుకోరికల నూర్ని మముం కృపజూడుమూ హరీ.

వంగక్కడల్ :—

ఉం॥ హరిగని గోపుకలో వెనుక నాడిన పాడినగీత సంతియున
గురులగు విష్ణుచిత్తులను గూతురుగా విలసిల్లి భక్తితో
నరవమునందు గోదయును నాదర భావముతోడ గొల్వ వా
శురముల మూప్పదిం దలప నొప్పను ముక్తియు సర్వసౌఖ్యముల్.

'భక్తినివేదన' పత్రికాప్రశంస

'వికళాకవి' శ్రీమాన్ కొడకండ్ల వేంకటరంగాచార్యులు గారు, తిమ్మసముద్రం

'భక్తి నివేదన' పత్రిక
ముక్తిద; శరణాగత భవ మోచనులకు స
ద్భక్తిద; శక్తిదము; పుణ్య
రక్తిన్ దరియింత్రు పాపరహితులు దీనన్. 1

భక్తులకు ముక్త సత్రము;
శక్తులకున్ బరమపథము; శశ్వత్సుఖ స
ద్వ్యక్తికి సూత్రము; పర
భుక్తులకున్ స్తోత్ర పాత్ర భోజనమిదియే. 2

మౌక్తిక మణిమాల, భవ వి
రక్తులు ధరియింత్రు దీని, రక్తిదరింపన్;
సక్తత, ఘనసంసార వి
రక్తులుదరియింత్రు, పరులు, పరమ పదపథుల్. 3

భుక్తికి ముక్తికి సాధన,
భక్తి ప్రపత్తుల కిది పరసూపాయం:
బుక్తి నచింప, నశక్తుల్
శక్తులు యను రక్తులవుచు శరణాగతులై.

భక్త్యా దేశికుల జదువుడు;
ముక్త్యుపాసనము, గీనిమూలప్యాసము; స్వ
చ్ఛక్త్యుపాయమై నొసగుడు
సూక్త్యారాధకులు ధన, వచో, హిత, తుష్టిన్. 5

సృష్టిని శ్రేష్టతములగు వి
శిష్టాద్వైతులు తరింత్రు; శ్రీవిష్ణుకృపా
దృష్టిని దివ్యతనొందు, వి
శిష్టాద్వైతప్రచార సిద్ధాంత సభన్. 6



శ్రీ శ్రీ శ్రీ వాసుదాసదేశికస్వామివారి
జయంతీ మహోత్సవాహ్వానపత్రిక.

శ్రీవాసుదాసాశ్రమము – నడిగడ్డపాలెం. చుండూరు పోష్టు, – గుంటూరు జిల్లా.



స్వస్తి శ్రీ దుర్ముఖినామసంవత్సర మాఘ శుద్ధతదియ 2-2-57 శనివారము మొదలు వరుసగా 3 రోజులు నడిగడ్డపాలెం శ్రీవాసుదాసాశ్రమములో శ్రీ శ్రీ శ్రీ వాసుదాసదేశిక స్వామివారి జయంతీమహోత్సవములు జరుగును. 4-2-57 మాఘశుద్ధ చవితి సోమవారము నాడు శ్రీ వాసుదాససద్గురుస్వామివారి జయంతిమహోత్సవము జరుగును. కాన శ్రీవాసు దాసదేశిక స్వామివారి భక్తులు, అభిమానులు విచ్చేయ ప్రార్థన. ఇట్లు

ఆశ్రమనిర్వాహకులు, కూనంనేని వెంకటప్పదాసు.

శ్రీరస్తు

శ్రీరామచంద్ర శ్రితపారిజాతః, సమస్త కళ్యాణగుణాభిరామః
సీతాముఖాంభోరుహ చంచరీకో నిరంతరం మంగళమాతనోతు.

శ్రీకోదండరామస్వామివారి - నూతనాలయవిగ్రహ ప్రతిష్ఠామహోత్సవ-ఆహ్వానపత్రిక

శ్రీవాసుదాసాశ్రమము - నడిగడ్డపాలెం.



స్వస్తిశ్రీ దుర్ముఖినామ సంవత్సర మాఘ శుద్ధ 3 శనివారం (2-2-1957) మొదలు మాఘ శుద్ధ ౭ బుధవారము (6-2-57) వరకు 5 రోజులు పంచాహ్నిక దీక్షతో గుంటూరుజిల్లా తెనాలితాలూకా నడిగడ్డపాలెం శ్రీవాసుదాసాశ్రమములో శ్రీ విశిష్టాద్వైత ప్రచారకసంఘ కార్యనిర్వాహకులగు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి పరమహంస పరివ్రాజకాచార్య శ్రీమన్నారాయణ రామానుజ జియ్యర్ స్వామివారి ఆధ్వర్యములో నూతనముగా నిర్మింపబడిన శ్రీ కోదండ రామస్వామివారి ఆలయ, విగ్రహ, ప్రతిష్ఠా మహోత్సవములు జరుగును.

సుముహూర్తము

6-2-57 వ తేది మాఘ శుద్ధ ౭ షష్ఠి బుధవారము (మీనలగ్నము) ఉదయం గం. 8-30 లకు, ఆలయ, యంత్రప్రతిష్ఠ మూలవిగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ శిఖరప్రతిష్ఠలు జరుగును.

కాన భక్తులందరు విచ్చేయ ప్రార్థన.

శ్రీవిశిష్టాద్వైతప్రచారకసంఘము
ప్రధాన కార్యదర్శి:-
శ్రీమాన్ ఉ. వే. తె. కం. గోపాలాచార్యస్వామివారు
సహాయకార్యనిర్వాహకుడు:-
శ్రీ,మాన్ కవిరత్న గుదిమెళ్ళ రామానుజాచార్యులు గారు.

ఇట్లు
భగవద్భాగవతాచార్య - దాసానుదాసుడు
కూనంనేని వెంకటప్పదాసు
శ్రీవాసుదాసాశ్రమ నిర్వాహకులు.

గీతాపరీక్షల వివరములు

ఈ పరీక్షలు సంవత్సరమునకు 3 మూడుసారులు జరుగును.
ఒకొక్క పరీక్షకు వరుసగా 6 మూడు అధ్యాయములు పాఠ్యగ్రంథము.
మొదటిపరీక్ష — ఏప్రియల్ నెల ఆఖరు ఆదివారము.
రెండవపరీక్ష — ఆగష్టు నెల ఆఖరుఆదివారము.
మూడవపరీక్ష — డిశెంబరు నెల ఆఖరి ఆదివారము.

తగినంత అవసరము వచ్చినప్పుడు ఒక వారం వెనుక ముందులకు మార్చబడి తెలుపబడును. ఆనాటికి ప్రబల ప్రతిబంధకముల వలన హాజరుకాజాలని స్త్రీలకు వెంటనే వచ్చెడు ఆదివారమున వేరొక ప్రశ్నపత్రమిచ్చి పరీక్షజరుపుటకు ఏర్పాటుచేయబడును.

గీతాప్రశ్నోత్తరావళి మొదటిభాగము మొదలు 3 అధ్యాయములు చొప్పున ఒక్కొక్క పరీక్షకు క్రమముగా పరీక్షింపబడును. తాత్పర్యముతో వర్ణించవలసిన శ్లోకములు ఒక్కొక్కపరీక్షకు ఎన్నికశ్లోకములు మొదటినుండియు క్రమముగా 50 చొప్పున నుండును. ఒకే ప్రశ్నపత్రముండును. బహుమతులు వీలైన సందర్భములలో ఒకటి, రెండుతరగతులలో ఉత్తీర్ణులైనవారికి మాత్రమే ఇచ్చే ఏర్పాట్లు చేయబడగలవు. అందరకును తాత్కాలిక యోగ్యతాపత్రములు ఇవ్వబడును.

గీతావిశారదా పరీక్షలు

18 అధ్యాయములను పరీక్ష ఇచ్చినవారికి మాత్రమే అర్హతగలదు. ఇదివరకు 3 పరీక్షలకు హాజరుకాజాలనివారలకు ఒక్కసారిగాని రెండుసారులుగాని ఆపరీక్షలు పూర్తిచేసుకొనుటకు మార్చి ఆఖరు ఆదివారము జూన్ ఆఖరు ఆదివారము అవకాశము కల్పించ బడును. వారు 2 నెలలు ముందుగా కార్యాలయమునకు తాము ఏఅధ్యాయములలో పరీక్షనీయదలంచుకొన్నది తెలియజేయ వలయును. లేక వారికి వీలైన మరియొకసమయమును కోరినచో ఆలోచించి అంగీకరింపబడగలదు.

ఈ గీతా పరీక్షల నన్నింటిని నిర్వహించుటకు "గీతాపరీక్షా నిర్ణాయక సమితి" ఒకటి ఈ క్రిందిమహాశయులతో ఏర్పాటు చేయబడినది.

అధ్యక్షులు:— శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారు, శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘ శాశ్వతాధ్యక్షులు.

కార్యదర్శి:— శ్రీమాన్ ఉ. వే. న్యాయవేదాంత విద్వాన్ తె. కం. గోపాలాచార్య స్వామివారు, శ్రీవిశిష్టాద్వైత ప్రచారకసంఘ ప్రధానకార్యదర్శి.

సభ్యులు:— శ్రీమాన్ ఉ. వే. విద్వాన్ నెలుగు రామానుజాచార్యులుగారు
(ముగ్గుళ్ళ అగ్రహారము)

,, శ్రీమాన్ ఉ. వే. విద్వాన్ నిడమఱ్ఱి కందాడ గోవిందరాజభాష్యకాచార్యులుగారు,
(సింహాచలం సంస్కృత పాఠశాల,)

పరిభాషాధ్యాపకులు:— శ్రీమాన్ ఉ. వే. కవిరత్న గుదిమెళ్ల రామానుజాచార్యులుగారు.
రహస్యగ్రంథ పరీక్షలకును - వీరే నిర్వహింతురు.

ఏప్రియల్ నెలలో జరుగబోవు 1, 2, 3 అధ్యాయములలో తాత్పర్యములతో వల్లించవలసిన శ్లోకముల వివరములు రాబోవుసంచికలో ప్రకటించబడును.

శ్రీమాన్ ఉ· వే· న్యాయవేదాంత విద్వాన్ తె· కం· గోపాలాచార్య స్వామివారి

గీతాప్రశ్నోత్తరావళి	1 వ భాగము	1-0-0	(గీతలో) అర్చావతారవైభవము		అచ్చులోనున్న
,,	2 వ భాగము	1-0-0	,, సాధుపరిత్రాణము		,,
,,	3 వ భాగము	1-0-0	,, నవవిధభక్తులు		,,
గీతోపదేశహారము	మొదటి భాగము	1-8-0	గీతా టీకా తాత్పర్యములతో	1-8-0	
,,	రెండవభాగము అచ్చులోనున్నది.		గీత ప్రతిపదార్థటీకాతాత్పర్యములతో (2 అధ్యాయములు మాత్రమే సిద్ధముగానున్నది)	1-0-0	

గీత నాటకము (అచ్చులో నున్నది)

సంప్రదాయాను గుణ్యముగా గీతాసారమంతయు ఈ విధముగా పుస్తక రూపముగా ముద్రించబడు చున్నవి. వలయువారు మా కార్యాలయమునకు వ్రాయవలెను.

శ్రీ హయగ్రీవాయ నమః

శ్రీ వైకుంఠఏకాదశి – ఉత్తరద్వారదర్శనము.

ఈ ఏకాదశిని, వైకుంఠ ఏకాదశి యనియు, ముక్కోటి ఏకాదశి యనియు, పగనుపద ఏకాదశి యనియు, స్వర్గద్వారోత్సవ మనియు, అధ్యయనోత్సవ మనియు కూడ వ్యవహరింతురు.

ఈ నాడు అర్చావతారముగా నున్న భగవంతుడు ఉత్తరద్వారమున దర్శనమిచ్చును. ఉత్తరద్వారమున స్వామిని దర్శించు వారీనాడు ఉత్తమలోకమునకు పోదురని శాస్త్రసిద్ధాంతము. ఈ సంవత్సర మీ ముక్కోటి ఏకాదశి శ్రీరంగములో మార్గశిర శుద్ధ ఏకాదశినాడే జరిగినది, మనకుమాత్రమీ ఏకాదశి పుష్య శుద్ధ ఏకాదశి 12-1-56 వ తేదీ నాడయినది.

ఈ నాడు ఉత్తర ద్వారదర్శనము ఉత్తమమైనదనుటకు కారణము శ్రీప్రశ్న సంహితలో ఇట్లున్నది. ప్రళయార్ణవమందు భగవంతుడు వటపత్రముపై శయనించి తన నాభికమలమందు బ్రహ్మను సృష్టింపగా నతడు అహంకారగ్రస్తు బడెనట. వెంటనే భగవంతుని కర్ణమునుండి ఇద్దరు రాక్షసులు ఉద్భవించి బ్రహ్మను జంపబోగా భగవంతుడు బ్రహ్మను జంపవద్దు, మీకేమివరము కావలెనో కోరుకొను డిచ్చెదననెను. అందులకా రాక్షసులాగ్రహించి నీకే వరములిత్తుము

కోరుకొనుమని భగవంతుని ఎదురించిరి. అందులకా శ్రియఃపతి ఇంత అహంకారము మీకున్నందున మిమ్ము జంపి మరల రాక్షసులుగానే పుట్టింతునసెను. పిదప ఆ రాక్షసులకు భగవంతునకు ఒక నెలరోజులు యుద్ధము జరిగెను. యుద్ధములో రాక్షసులు చంపబడిరి. భగవంతుని కళ్యాణ గుణముల నెరిగిన రాక్షసులు అవసానదశలో మాకు పరమపదములో నిత్యవాసము చేయవలెనని యున్నది. మా ప్రార్థన సార్థకము చేయుమని భగవంతుని వేడుకొనిరి. అంగులకా శౌరి దయాసముద్రుడు గనుక సమ్మతించి, ధనుశ్శుద్ధ ఏకాదశినాడు ఉత్తరద్వారమును తెరిపించి తద్వారా రాక్షసులను పరమపదమందు చేర్పించెను. ఆ పరమపదములో ఆదిశేషునిపై వేంచేసి నిత్యసూరులలోనుండు భగవంతుని దివ్యమంగళ విగ్రహమును సేవించి పరమానందము చెంది ఆ రాక్షసులు పరమాత్మతో స్వామీ ఈనాడు నీవు మాకు అనుగ్రహించిన యీ ఉత్తరద్వార ప్రవేశము సంవత్సరమున కొకసారి నీవు అర్చావతారముగ వేంచేసియున్న సన్నిధులలో ఉత్సవము జరుగునట్లుగా వరమీయవలయును. మరియు ఈ ధనుశుద్ధ ఏకాదశినాడు ఎవరు నీ సన్నిధిలో ఉత్తరద్వారము ద్వారా నిన్ను సేవింతురో వారు ఎంతపాపిష్ఠులైనను వారి అందరకు పరమపదము ప్రసాదింపవలయునని వేడుకొనిరి.

భక్తవాత్సల్యముగల భగవంతుడందుల కనుమతించెను. కాన భక్తులందరు వైకుంఠ ఏకాదశినాడు ఉత్తరద్వారముద్వారా భగవంతుని సేవించి తరింతురుగాక యని కోరుచున్నాము.

నా ఆశ్రమ యాత్ర

యస్. టి. జి. యల్. పెరుమాళ్లాచార్యులు, బందరు.

చాలా కాలమునుండి శ్రీ వాసుదాససద్గురు స్వామివారి ఆశ్రమమును అచ్చట నెలకొల్పబడిన శ్రీ విశిష్టాద్వైత సిద్ధాంత ప్రచారక సంఘమువారి ఆఫీసును శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ జియ్యర్ స్వామివారు వేంచేసియున్న యాపవిత్రకుటీరమును దర్శించవలెననే అభిలాష మెండుగా నుండెను. పెన్నిధి పెరటిలోనున్నను దురదృష్టవంతునకు గోచరముకానట్లు నాకా ఆశ్రమసందర్శనభాగ్యము లభించనందులకు ఎంతో ఆవేదనపడినాను.

ఒకరోజున ఉదయం గం. 6-0 లకు తెనాలి నుండి మదరాసుకుపోయే రైలుమార్గములో 2వ స్టేషను చుండూరులో రైలుదిగితిని. ఆశ్రమమార్గమును గురించి ఆ స్టేషను మాష్టరుగారైన శ్రీ వెంకటేశ్వర్లుగారిని అడుగగా వారు చాలా అప్యాయతకనుపర్చి ఒకమనిషిని సహాయమిచ్చి ఆశ్రమమునకు పంపిరి. ఆశ్రమప్రభావమక్కడే తగిలినది. ఆశ్రమానికి సమీపించినపుడు ఆ పరిసరప్రాంతముల యొక్క ప్రకృతిశోభ చెప్పుటకు అలవగాకున్నది.

ఆశ్రమప్రాంతములో తుంగభద్రయను పేరుగలఏరు ఇరువంకల అరటితోటలు, నారింజతోటలు, నిమ్మతోటలు, టెంకాయచెట్లు ఎంతటి చీకాకుగల మనస్సుగలవారికైనా ప్రశాంతత కనిపించు తీరును.

ఆశ్రమములోకి పోయితిని, హరేరామ హరేరామ రామరామ హరేహరే, హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే. అని గుణానుసంధానము వినిపించినది. ప్రక్కనే సన్నిధియున్నది. అచ్చటనుండి స్వాముల ప్రాతఃకాల ప్రబంధగోష్ఠిగానము వినిపించినది. పోయి సేవించితిని. ప్రక్కనే శ్రీ భక్తినివేదనా పత్రికా సహాయసంపాదకుల ఆఫీసు. ఆ గదిలో శ్రీ కవిరత్నముగారు యేదో ఆవల పత్రికావ్యాసము కాబోలు వ్రాసుకొనుచున్నారు. వారిని సేవించి నాప్రవర చెప్పుకొని దాసోహమర్పించి ఆశ్రమదర్శనార్థమై వచ్చితినని విజ్ఞాపనచేయగా కవిగారు ఆదరపూర్వకముగా స్వాగతమీయగా వారింట స్నానసంధ్యాద్యనుష్ఠానములు తీర్చుకొని వారితో ఆశ్రమము చూచుటకై వెళ్ళితిని.

నాయనా! ఈ ఆశ్రమము ఒకప్పుడు శ్రీ వాసుదాసదేశిక స్వామివారికి తపోనిలయము. తరువాత శ్రీ శ్రీమన్నారాయణ రామానుజ జియ్యర్ స్వామి వారిచ్చటికి వేంచేసి ఈ ఆశ్రమప్రశాంతతకు ఆనందించి ఇందే తమకుటీరము నిర్మించుకొని శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ కార్యాలయమును, ముద్రణాలయము స్థాపించినారు. ఇదిగో ఇదే శ్రీ జియ్యర్ స్వామివారి పర్ణకుటీరము. ఇదిగో ఇదే ముద్రణాలయము. ఇదిగో ఈ సంఘముద్రణముల బీరువాలు ఇవిగో ఈ బీరువాలోని శ్రీకోశములన్నియు, అమూల్యమైనవి. ఇది పుస్తకభాండాగారము. ఇట్లనుచుండగనే ఒకమహానుభావుడు నిరాడంబరవ్యక్తి కనిపించెను. వీరెవరని అడిగితిని. వీరే ఈ ఆశ్రమమునకు మూలకందం. వీరిపేరు శ్రీ కూనం నేని వెంకటప్పదాసుగారు, సదాచార్యులను వెదికి సాధించి తమ ఆశ్రమములో ఆశ్రయమిచ్చిన ధన్యజీవి. ఇచ్చట 30 సంవత్సరములనుండి రాత్రింబవలు హరేరామ మంత్రమును అనుసంధానముచేసి చేయించుచున్న పుణ్యపురుషుడు. ఇదిగో ఇది క్రొత్తగా కట్టుచున్న శ్రీ కోదండరామాలయము ఆలయప్రతిష్ఠ మాఘమాసములో జరుగును.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము వారు

డిశంబరు నెలలో జరిపిన అర్థపంచక పరీక్షా ఫలితాలు

సూత్ర పరీక్షా ఫలితాలు

బందరు.

1	శ్రీ కంతేటి సరోజిని	మొదటి తరగతి
2	,, కంతేటి తాయారమ్మ	మొదటి తరగతి
3	,, మానేపల్లి భూషమ్మ	రెండవ తరగతి
4	,, చక్రవర్తుల సింగమ్మ	రెండవ తరగతి
5	,, తుంగల వెంకటేశ్వర్లు	మూడవ తరగతి

ఏలూరు.

1	శ్రీ పాలెపు అన్నపూర్ణమ్మ	రెండవ తరగతి
2	,, మట్టపల్లి అనసూయమ్మ	మూడవ తరగతి
3	,, కొండూరి వెంకటనాంచారమ్మ	మూడవ తరగతి

సూత్రార్థ పరీక్షా ఫలితాలు

1	శ్రీ తెలికచర్ల కందాడై సీతమ్మ	మొదటి తరగతి
2	,, మట్టపల్లి అనసూయమ్మ	మొదటి తరగతి
3	,, ఆరవిల్లి ఉత్తరకుమారి	రెండవ తరగతి
4	,, మాకేటి శేషారత్నం	రెండవ తరగతి
5	,, పాలెపు అన్నపూర్ణమ్మ	రెండవ తరగతి
6	,, నల్లాని చక్రవర్తుల సీతమ్మ	రెండవ తరగతి
7	,, నలాని చక్రవర్తుల రామానుజమ్మ ఆనే నప్పిన్న పిరాట్టమ్మ	రెండవ తరగతి
8	,, తుంగల వెంకటేశ్వర్లు (వేకనూరు)	రెండవ తరగతి
9	,, చిలకమర్రి రామానుజమ్మ	మూడవ తరగతి

హైదరాబాద్.

1	శ్రీ పేదాల వేణుగోపాలాచార్యులు	రెండవ తరగతి
2	,, స. శ్రీనివాసాచార్యులు	మూడవ తరగతి

మొదటి తరగతిలో ఉత్తీర్ణులైన వారికి బహుమతులు యోగ్యతాపత్రములున్ను, రెండవ తరగతిలో ఉత్తీర్ణులైనవారికి యోగ్యతాపత్రములును పంపబడును.

కేవల పుస్తకాపేక్షతో స్వయంకృషిగా సూత్రములు ఎంత ఆనువుగా అప్పగించినను ద్రావిడభాషా నభిజ్ఞత చేత తప్పులు అనివార్యకమానవు. ఏశబ్దము, ఎట్లు ఉచ్చరించవలెనో, ఏ పదము ఎక్కడను ఆపవలెనో పరీక్షార్థులు అనుభవజ్ఞులైన పెద్దల సమక్షములో కొంతశిక్షణ పొందుట మంచిది.

సూత్రార్థపరీక్షలో ఉత్తీర్ణులైనవారు, ప్రచారమునకో, ప్రవచనమునకో, ఉపన్యాసములకో, సంఘమువారిచే అవసరమైనప్పుడు ఆహ్వానింపబడుచుందురు.

రాబోవు పరీక్షాపాఠ్యగ్రంథము మాఘమాస పత్రికలో ప్రకటింపబడును.

శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జియ్యర్ స్వామివారిచే

ఆంధ్రములో అనువదింపబడిన అష్టాదశ రహస్యగ్రంథములు.

ముముక్షుప్పడి	(ఆంధ్రానువాదము)	1-4-0	శ్రీవచనభూషణం (ఆంధ్రానువాదము)	అచ్చులోనున్నది
సారసంగ్రహము	,,	0-6-0	ప్రపన్న పరిత్రాణము ,,	,,
తనిప్రణవము	,,	0-8-0	ప్రమేయశేఖరము ,,	,,
నిగమనప్పడి	,,	0-8-0	నవవిధసంబంధము ,,	,,
అర్థపంచకము	,,	0-12-0	సంసారసామ్రాజ్యము ,,	,,
తత్త్వత్రయము	,,	0-10-0		
యాదృచ్ఛికప్పడి	,,	0-8-0	నవరత్నమాలై ,,	,,

సాంఘిక వార్తలు

—: తాడిపత్రి :—

ఈ గ్రామములో శ్రీ [illegible] ఉ. వే. శ్రీ. కం. కుమారరామానుజాచార్య స్వామివారు. తమ తిరుమాళిగలో 5-12-56 వ తేదినుండి "శ్రీ [illegible] ఘనార్భాస వ్రతయాగోత్సవము" పరమ విలక్షణమైన దీక్షతో ప్రారంభించి [illegible] ప్రతిదినం తిరువారాధన సేవాకాలము తీర్థప్రసాదగోష్ఠి తిరుప్పావు కాలక్షేపము. శ్రీ అష్టాక్షరీ మంత్రజపానుష్ఠానము. తిరుమంత్రార్థ కాలక్షేపము. భజనలు పండితగోష్ఠి ఉపన్యాసములు జరుగుచున్నవి [illegible] అష్టాక్షరీ జపదీక్షలోనుండగా [illegible] సంకల్పముకలిగినది. ఆసంకల్పము సఫలముచేయుటకు వీరు ప్రతిజ్ఞ [illegible]. ఆ ప్రతిజ్ఞ ఇది.

ఈ అష్టాక్షరీ [illegible] సేవతో ప్రతి సన్నిధిస్థలములోను ప్రతి భక్తస్థలాదులలోను జరిపి సంఘస్థాపనోద్దేశమును చాటుచు పండితసభలు చేయించుచు భక్తినివేదన పత్రికాభివృద్ధికై మూలనిధిని సేకరించుచు విశిష్టాద్వైత సిద్ధాంత ప్రచారార్థమై [illegible] చేయుచున్నానని ప్రతిజ్ఞచేసినట్లు మాకుతెలిసి బ్రహ్మానందభరితులమైతిమి. సర్వం భగవద్భాగవతాచార్య [illegible] పూర్వకముగా సంఘాభివృద్ధికి సంకల్పించిన యీ స్వామివారిదీక్షకు [illegible] సహాయులుగా నుండగలందులకు కోరుచున్నాము.

—: రాజమండ్రి :—

ఈ గ్రామములో శ్రీ యతిరాజ సేవామహిళా మండలి కార్యదర్శిని శ్రీ ముడుంబై రామానుజమ్మగారు [illegible] శ్రీ [illegible] నిర్మించుచున్న ఆలయమునకు శ్రీలక్ష్మీదేవి (ఉత్సవవిగ్రహమును) ఆశ్రమనిర్వాహకులకు శ్రీ [illegible] సంకటుస్వామి దాసుగారు కోరగా వారు శ్రీ మహిళామండలివారిని ప్రోత్సహించి శ్రీ రామి [illegible] సమర్పించి తక్కినవారికికూడ ప్రోత్సాహముచూపి అప్పటి [illegible] రు. 50-0-0 లు [illegible] చేయించిరి. అదిచాలదని తిరిగివారే స్వంతముగా లోగడ ఇచ్చినదిగాక మరల రు. 10-0-0 లు [illegible] సమర్పించిరి. శ్రీ ముడుంబై రామానుజమ్మగారు ప్రస్తుతంలో స్వరూపసంప్రదాయ గ్రంథముల [illegible]. మనసంఘమువారు ఏదితలపెట్టినను వీరు ఎంతో ఉత్సాహంగా ఆర్థికముగాను ఆధ్యాత్మికముగాను చేదోడు వాదోడుగా సహాయపడుచుందురు. వీరు లోగడ కవిగారిచే యతిరాజ విజయమను బుర్రకథను వ్రాయించి [illegible] ఆంధ్రదేశములో పెక్కుచోట్ల ప్రదర్శనమిప్పించి విశిష్టాద్వైత సిద్ధాంతమును [illegible]. ప్రస్తుతం మనసంఘ కవిగారిచే తిరుప్పావు నాటకము వ్రాయించి గోదాకల్యాణములో ప్రదర్శింపజేయ ఉత్సాహపడుచున్నారు. వీరి కుటుంబమునకు శ్రియఃపతి సమస్తసన్మంగళములు ప్రసాదించుగాక.

—: ఏలూరు :—

శ్రీ [illegible] స్వామివారి సన్నిధిలో శ్రీ వైష్ణవసంఘ సమ్మేళనమువారు 2-11-56 వ తేది మొదలు 19-11-56 వరకు ఆళ్వారాచార్య తిరునక్షత్ర మహోత్సవములు మహావైభవముగా జరిపించిరి. శ్రీమతి నందూరు ఆనందమ్మగారున్ను శ్రీమాన్ అరవిల్లి శ్రీరంగాచార్య స్వామివారున్ను ఇంక ఇతర పండితులున్ను ఉపన్యాస కాలక్షేపముల ద్వారా సభ్యులను సంతోషపరచిరి. ఈ సంఘమునకు అధ్యక్షులు శ్రీమాన్ కందాళ పార్థసారథిగారు బి.ఏ., బి.ఏ.యల్ అడ్వొకేటు [illegible] ప్రధానకార్యదర్శి శ్రీమాన్ [illegible] చక్రవర్తుల రాఘవాచార్యులుగారు రిటైర్డు తాలూకా శిరస్తాదార్ [illegible] సంయుక్త కార్యదర్శి శ్రీమాన్ అరవిల్లి శ్రీరంగాచార్యులుగారు ఈ సంఘమునకు గౌరవాధ్యక్షురాలు శ్రీమతి నందూరి ఆనందమ్మగారు ఈ సంఘమువారు కాలక్షేపములు పండితసభలు గీతాపరీక్షలు సంప్రదాయ గ్రంథపరీక్షలు [illegible] సమగ్రతతో నిర్వహించుచున్నారు.

—: వరంగల్ :—

ఇచ్చట శ్రీమాన్ ముడుంబై సింగరాచార్యులవారి నిర్వహణలో శ్రీ మద్భగవద్గీతా ప్రచారక సేవాదళం వారిచే గీతాజయంతి ఉత్సవములు 4 రోజులు అత్యంతవైభవముగా జరిపింపబడినవి.

—, బందరు :—

ఈ గ్రామములో శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంత ప్రవర్తక సంఘమువారి ఆధీనమున సభాకార్యక్రమము 10-12-56వ తేది శ్రీ కొప్పర్తి పుల్లయ్య శ్రేష్ఠిగారి ఇంట సమావేశమైన సందర్భములో శ్రీమాన్ కనిగల్ప గుడిమెళ్ళ రామానుజాచార్యులుగారు ద్వయమంత్రార్థమును గురించి ఉపన్యసించిరి. ఆ సందర్భములో శ్రీ పుల్లయ్య శ్రేష్ఠిగారు శ్రీ వాసుగా సాశ్రమములో నూతన దేవాలయమునకు సింహద్వారపు తలుపులు చేయించవలసినదిగా రు. 100-0-0 లు కైంకర్యార్థముగా సత్కరించిరి. వచ్చిన విద్వాంసులను యథోచితముగా చందనతాంబూల సంభావనాది సత్కారములతో బహూకరించిరి.

బదరీనారాయణమందలి
శ్రీ శ్రీనివాస రామానుజ స్వామివారి
శాశ్వతనిధి దాతల నామధేయములు

జీతవోలు - సూర్యాపేట తాలూకా నల్లగొండజిల్లా. శ్రీ మంత్రిప్రగడ వెంకట్రామ నరసమ్మగారి విరాళము రు. 116-0-0

రఘునాథపురం - హైదరాబాద్ శ్రీమతి సావరిబాయిగారు లోగడ సమర్పించిన రు. 225-0-0 లు గాక ఇప్పుడు తిరిగి సమర్పించిన విరాళం 50-0-0

తాత్కాలిక పూజలు

ఏలూరు - శ్రీ రావిపాటి లక్ష్మీనరసమ్మగారు రు. 11-0-0

విజయవాడ - శ్రీ చెలిది పుల్లమ్మ అనే పేర్ల నాగరత్తమ్మ గారు 11-0-0

విజయవాడ-శ్రీ రామకృష్ణ రామానుజదాసుగారు 11-0-0

ధూళిపూడి - శ్రీ తటవర్తి భాష్యకారనారాయణ గుప్తగారు 11-0-0

నరసాపురం-శ్రీ తట్టా సీతమ్మగారు 11-0-0

భీమవరం - శ్రీ వెంకట శివరామకృష్ణయ్యగారు 11-0-0

భీమవరం - శ్రీ రత్తమ్మ అనే యతిరాజమ్మగారు 11-0-0

బాపట్ల - శ్రీ లింగమల్లి ఆండాళమ్మగారు 11-0-0

హారేరామ్ కత్తు విరాళాలు

ఖమ్మంమెట్టు - శ్రీ మహిళా సంఘమువారు శ్రీకొల్లిపల్లి కనకమ్మ, శ్రీవాసికర్ల లక్ష్మమ్మగార్లద్వారా సంఘమునకు సమర్పించిన విరాళం 11-0-0

గోసవీడు - శ్రీ మహిళా సంఘమువారు సంఘమునకు సమర్పించిన విరాళం 5-2-0

వలివేరు - శ్రీ సరస్వతమ్మగారి ద్వారా సంఘమునకు సమర్పించిన విరాళం 4-8-0

గుడివాడ - శ్రీజనార్దన స్వామివారి సన్నిధిలో అఖండ గీతాపారాయణమునుచేసి శ్రీ మహిళా సంఘమువారు సంఘమునకు సమర్పించినవిరాళం 2-0-0

చావలి - శ్రీ యతిరాజసేవా మహిళా మండలి వారు, పెనివలి - శ్రీ యతిరాజ సేవా మహిళా మండలివారు ఈ ఉభయులు కలసి సమర్పించిన విరాళం 29-1-0

చావలి - శ్రీ గాజుల వెంకటరంగమ్మ సమర్పించిన విరాళం 1-0-0

చావలి - శ్రీ గాజుల రామానుజమ్మగారు సమర్పించిన విరాళం 1-0-0

మార్కాపురం - శ్రీ సుగ్రీవు శివయ్య గారు సమర్పించిన విరాళం 4-0-0

కట్నములు

విజయవాడ - శ్రీ ఉదయగిరి కృష్ణారావుగారు తమ కుమారుని వివాహమహోత్సవ సందర్భములో సంఘమునకు సమర్పించిన కట్నం 11-0-0

తుంగుర్రు - శ్రీదొంగవీరన్న అనే నారాయణ దాసుగారు తమకుమారునికి చి॥ వెంకటరమణ అను నామకరణము చేసిన సందర్భములో శ్రీ ఉ. వే. రాఘవాచార్యుల అయ్యవార్లంగారిద్వారా సంఘమునకు సమర్పించిన కట్నం 2-0-0

విశాఖపట్నం - శ్రీ మురుబోయిన గంగి నాయకమ్మగారు తిరుప్పావై ఆళ్వార్ తిరునక్షత్రము రోజున భగవద్విషయ మహోత్సవము శ్రీ పెరియ స్వామివారి వద్ద జరిపించిన సందర్భములో సంఘమునకు శ్రీ దాసరి ఆండాళమ్మగారి ద్వారా సమర్పించిన కట్నం 3-0-0

గూడవల్లి - శ్రీ కోనేరు కనకమ్మగారు తమ మనుమడు నవకుమార్ నామకరణ సందర్భములో సంఘమునకు సమర్పించిన కట్నం 1-0-0

శ్రియఃపతి వీరికి సమస్త శుభములు ప్రసాదించుగాక.

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీయతిరాజసేవామహాశ్రమము - లేక (శిక్షాశిబిరము)

పేరు:— శ్రీయతిరాజేత్యాది—

ఉద్దేశ్యములు:—

(1) బ్రహ్మచర్య దీక్షతో ప్రశాంతాధ్యాత్మిక జీవితమును గడపదలంచు శ్రీలకు తగిన నివాస కాలక్షేపాదులను ఏర్పాటుచేయుట. (2) అట్టివారిలో యోగ్యులగు శ్రీలకు ప్రవచనప్రచారములకు వలయు సంస్కృత-ద్రావిడ-గ్రంథములను క్రమముగ ప్రవచనము చేయించుట, ఉపన్యాసము, పురాణప్రవచనము నలవరచుట, హిందీ మొదలయిన భాషాంతర పరిచయమును కలిగించుట. (3) స్వావలంబనమున కుపయోగించు (In Door) గృహాభ్యంతర వృత్తులను యోగ్యతాను సారముగ నేర్పుట. (4) ఆ యా యవస్థలకు తగిన నిత్యాచార వ్యవహారములకు వలయు గ్రంథములను అధ్యయనము చేయించుట. (5) సదాచారసంపత్తి నలవరచుట మొదలగునవి. (6) అర్హులగు శ్రీలకు పరోపకారమునకు వలయు జ్యోతిష- ముహూర్త-వైద్యాది విజ్ఞానము నొసంగుట.

యోగ్యతలు – నియమములు :—

1. ఇందు వశింపగోరువారేవర్ణ జాతికి చెందియున్నను పంచసంస్కారపరులై యుండవలయును. 2. శాకాహారులై యుండవలెను. 3. బాహ్యప్రపంచముతో నేవిధమైన లౌకిక లావాదేవీ లుండరాదు. 4. సన్నిహిత బంధువుల సమ్మతిని బడసి రావలెను. 5. ఒకసారి ఆశ్రమములో ప్రవేశించిన పిమ్మట సాధ్యమయినంత వరకు తగినకారణము లేనిదే ఆశ్రమజీవితమును విడచిపోరాదు. 6. సమర్థులైనవారు తమ వసతిగృహములను తామే నిర్మించుకొని తమ భోజనాది ఖర్చును తామేభరించ వలెను. 7. ఆశ్రమ నియమముల నుల్లంఘించరాదు.

కార్యక్రమ విధానము – సాముదాయిక కార్యక్రమము :—

1. బ్రాహ్మీముహూర్తమున లేచి నియతసమయమున నియతదేశమున భగవత్ప్రార్థన గావించుట, 2. కాలకృత్యములు, స్నానానుష్ఠానములను తీర్చుకొనుట. 3. ప్రార్థనామందిరమున సమష్టి ప్రార్థన గీతా-రామాయణ పారాయణాదులు జరుపుట. 4. పాఠప్రవచన గోష్ఠిలోనన్వయించుట. 5. భోజన ప్రబంధము. 6. విశ్రాంతి. 7. చేతిపనులు (శాస్త్రాధ్యయనము చేయువారికివి ఐచ్ఛికము) 8. ప్రవచనము. 9. పురాణశ్రవణము (శాస్త్రాధ్యేతృల కైచ్ఛికము) 10. తోటపని. 11. సాయంకాలానుష్ఠానము, 12. సమిష్టి ప్రార్థన. 13. భోజనము. 14. వ్యాసంగము. 15. విశ్రాంతి.

విశేషకార్యక్రమము :—

శాస్త్రాధ్యయనము చేయువారికి ఉదయము ప్రవచనసమయమున వేదాంతప్రవచనము, మధ్యాహ్నము ప్రవచన సమయమున సంస్కృత-ఆంధ్రసాహిత్య ప్రవచనము, శాస్త్రప్రవచనము, భాషాంతరపరిచయము, ఐచ్ఛిక సమయములలో వ్యాసంగము, అనధ్యయనములలో సిరికి ఉపన్యాస పఠనము, వ్యాసరచనాభ్యాసము, పరిసర గ్రామములలోని శ్రీలలో సదాచార సత్సంప్రదాయ ప్రచారము.

ఏ ప్రాంత వాసులయినను ఇట్టి ఆశ్రమములను నెలకొల్పసంకల్పించినచో కార్యాలయమునకు తెలిపిన, వాటి నిర్మాణమునకు వలయు సలహాల నిచ్చుటకు ఒక ఆర్కిటెక్టును పంపగలము. నిర్మాణానంతరము కూడా నిత్యకార్యక్రమమును నిర్వహించుట కచ్చట నెవరున్నను ప్రాజ్ఞులగు శ్రీలను ఒక నెలయుండి శిక్షణనిచ్చుటకు ఒక పండితుని గాని ఒక విదుషీమణిని గాని పంపగలము. నిరంతర మాశ్రమమునందుండి కార్యక్రమము నిర్వహించుట కవసరమగుచో ఒక విదుషీమణిని స్థిరముగ నచ్చటనుండుట కేర్పాటు చేయబడును. కార్యాలయమునుండి పంపబడు వారికి (తాత్కాలికముగ గాని స్థిరముగ గాని) రాకపోకలఖర్చులు, వారికి ఉచితమైన భోజనసదుపాయము, బస వగైరాలు స్థానికఆశ్రమ వాసులే భరించవలెను. వేరుగ వేతనాదు లవసరములేదు. ప్రతిఆశ్రమమునకు సంఘముచే నియుక్తమైన ప్రచారకులు నెలకొక వారం వచ్చి సదుపదేశ సత్కాలక్షేపాదులు జరుపుచుందురు. ఈ ఆశ్రమము లన్నియు సంఘ ఆదేశముల ననుసరించి నడుపబడుచు సంఘనిరీక్షణలోనే ఉండవలెను.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము,
శ్రీ వాసుదాసాశ్రమము, నడిగడ్డపాలెం, చుండూరు పోస్టు.